అ
మ
ర
కో
శ
ము

అమరకోశము

గురుబాలప్రబోధికావ్యాఖ్యతో

శ్రీ జయలక్ష్మి పబ్లికేషన్స్
హైదరాబాదు

అమరకోశము

గురుబాల ప్రబోధికా సహితము

వావిళ్లప్రతికి పునర్ముద్రణ

శ్రీ జయలక్ష్మీ పబ్లికేషన్స్

హైదరాబాదు.

2006

అమరకోశము
గురుబాలప్రబోధికా సహితము

ప్రతులు - 1000

ప్రకాశకులు :
శ్రీ జయలక్ష్మీ పబ్లికేషన్సు,
2-22-311/97, వెస్ట్రన్ హిల్సు,
కూకట్‌పల్లి, హైదరాబాదు-500 072.
ఫోన్ : 23050986

డిస్ట్రిబ్యూటర్స్ :
శ్రీ గోపాల్ పబ్లికేషన్స్,
3-3-860, ఆర్యసమాజ్ మందిర్ ఎదురు సందులో,
కాచిగూడా చౌరస్తా, హైదరాబాదు - 500 027.
ఫోన్ : 24658101

మూల్యం : రూ. 300

ముద్రణ :
శ్రీ కళాంజలి గ్రాఫిక్స్,
విఠల్‌వాడి,
హైదరాబాదు - 29.

పీఠిక

అమరకోశం సంస్కృత భాషలో రచింపబడ్డ నిఘంటువులలో ప్రసిద్ధమైనదీ, ప్రామాణికమైనదీ మాత్రమే కాదు ప్రాచీనమైనది కూడా. దీని అసలు పేరు 'నామలింగానుశాసనము'. అయినా ఇది గ్రంథకర్త పేరుతోనే అమరకోశంగా ప్రచారాన్ని పొందింది. సంస్కృతభాషను అభ్యసించగోరే ప్రతి విద్యార్థీ అమరకోశం అంతో యింతో కంఠస్థం చేసే ఉంటాడంటే అతిశయోక్తి కాదు. ఇది సంగ్రహమూ, సమగ్రమూ, సులభంగా కంఠస్థం చేయదగ్గదీ అవటమే దీని విస్తృతప్రచారానికి కారణం.

అమరకోశానికి పూర్వం నిఘంటువులు :

నిరుక్తానికి తర్వాతా అమరకోశ రచనకు పూర్వమూ కొన్ని నిఘంటువులు ఉండేవని వానిలోనుండి ఆ యా వ్యాఖ్యలలో పేర్కొనబడిన ఉద్ధరణాలవల్ల తెలుస్తోంది కాని ఆ గ్రంథాలు లభించటం లేదు. ఆ నిఘంటుకర్తలు ఏడుగురు.

1. వ్యాడి - ఈయన 'ఉత్పలిని' అనే నిఘంటువును రచించాడు. హేమచంద్రాచార్యుడు తన అభిధానచింతామణి అనే కోశానికి తానే రచించిన టీకలో ఉత్పలినీ నిఘంటువునుంచి పలు ఉద్ధరణలు ఇచ్చాడు. టీకాసర్వస్వం, రామాశ్రమీ వ్యాఖ్యల్లో వ్యాడిగ్రంథంలోనుంచి ఉద్ధరణలు కనిపిస్తాయి.

2. కాత్యుడు - ఈయన 'నామమాల' అనే నిఘంటువును రచించాడు. ఈ కోశంలో పర్యాయశబ్దాలు, నానార్థకశబ్దాలు కూడా ఉన్నాయి. క్షీరస్వామి వ్యాఖ్యలో కాత్యగ్రంథోద్ధరణలు పలుచోట్ల అగపడతాయి.

3. భాగురి - ఈయన త్రికాండకోశకర్త. ఈయన కూడా మూడు కాండల్లోనే నిఘంటు రచన చేసినాడు. సాయణుడు తన మాధవీయధాతువృత్తిలో భాగురి వర్షాభూశబ్దాన్ని హ్రస్వాకారాంతంగా కూడా సూచించినట్లు పేర్కొన్నాడు. "నానార్థార్ణవసంక్షేప" మనే కోశాన్ని రచించిన కేశవస్వామి భాగురిని ప్రస్తావించాడు. ఈయన నిఘంటువు పర్యాశబ్దకోశం.

4. రత్నకోశ నిఘంటువు - కర్త తెలియదు. 'ఇది లింగభేదాన్ని అనుసరించి పరిచ్ఛేదాలుగా విభజింపబడ్డ పర్యాయశబ్దకోశం' అని టీకాసర్వస్వకర్త సర్వానందుని వచనం.

5. అమరదత్తుడు - ఇతని కృతి 'మాల'. దీనికి పూర్తిపేరు అమరమాల కాగా ప్రసిద్ధి అనామైకదేశమైన "మాల" గా ఏర్పడి ఉండవచ్చు. సర్వానందుడు తన టీకాసర్వస్వంలో పలుచోట్ల దీనినుంచి ఉద్ధారాలు ఇచ్చాడు. హలాయుధుడు రచించిన అభిధానరత్నమాలకు ఇదే ఆధారం. ఇది ఒక సమానార్థకకోశం.

6. వాచస్పతి - ఈయన రచించిన కోశం శబ్దార్ణవం. ఇందులో సమానార్థకశబ్దాలు సంకలనం చేయబడ్డాయి. పర్యాయశబ్దాలు విస్తృతంగా పేర్కొన్న నిఘంటువు ఇది.

7. ధన్వంతరి - ఈయన పేరుతోనే ప్రసిద్ధమైన ధన్వంతరి నిఘంటువు వైద్యశాస్త్రీయమైనది. ధన్వంతరి విక్రమాదిత్యుని ఆస్థానంలో ఉండిన నవ రత్నాలలో ఒకరుగా ప్రసిద్ధికలవాడు. ఇతడుకూడా అమరసింహునికంటె

ప్రాచీనుడే అనటానికి రెండాధారాలు. ఒకటి ఆ తొమ్మిదిమందిని పేర్కొన్న ధన్వంతరిక్షపణకామరసింహ....' ఇత్యాదిశ్లోకంలో ధన్వంతరి మొదట పేర్కొనబడటం. రెండవది అమరసింహుడు వనౌషధివర్గకొరకు ధన్వంతరికోశంపైనే ఆధారపడినట్లు క్షీరస్వామి పేర్కొనటం.

"అమరం నెమరువేస్తే కావ్యాలెందుకు కాలరాయనా?" 'అష్టాధ్యాయీ జగన్మాతాఽ మరకోశో జగత్పితా' అనేవీ "అమరం చదవనివానికి నే నమరను" అని సరస్వతీవచనంగా ఉన్న ప్రచారమూ అమరకోశపు జనాదరణకు అద్దం పడతాయి. దీని వైశిష్ట్యాన్ని పురస్కరించుకొనే వ్యాఖ్యాతృచక్రవర్తి మల్లినాథుడు తన వ్యాఖ్యల్లో పలుసందర్భాల్లో అమరకోశంనుండి అనేక ఉద్ధరణ లిచ్చాడు. అమరకోశానంతరం వెలువడ్డ నిఘంటువులు దాదాపు అన్నింటికీ అమరకోశం మార్గదర్శక మయింది.

అమరసింహుని కాలము

అమరసింహుని కాలం విషయంలో విమర్శకుల అభిప్రాయాలు ఈ ప్రకారంగా ఉన్నవి.

1. విమర్శకుల అభిప్రాయం -

"ధన్వంతరి క్షపణకామరసింహశంకు వేతాలభట్టఘటకర్పర కాలిదాసాః,
ఖ్యాతో వరాహమిహిరో నృపతేః సభాయాం రత్నాని వై వరరుచిర్నవ విక్రమస్య".

ఈ శ్లోకం ప్రకారం అమరసింహుడు విక్రమార్కుని ఆస్థానంలోని నవరత్నాలలో ఒకరన్నమాట. చరిత్రలోని విక్రమార్కనామధేయులు పలువురిలో యీయన ఎవరైనదీ తెలియదు. శకకర్తయైన విక్రమార్కుడే యీయన కావలసివస్తే క్రీ.పూ. ప్రథమశతాబ్దికి చెందినవాడవుతాడు అమరసింహుడు. ఈ శ్లోకం జ్యోతిర్విద్యాభరణంలో కనిపిస్తున్నది.

2. మాక్సుముల్లర్ అభిప్రాయం-క్రీ.వె. ఆరవశతాబ్దికి చెందిన గుణరాతుడనే బౌద్ధుడు చైనాభాషలోనికి అమరకోశాన్ని అనువదించటంవల్ల అమరసింహుడు ఆఅవశతాబ్దికి పూర్వవర్తి.

3. Dr. R.G. భండార్కర్ అభిప్రాయం - కాశికావృత్తికి వ్యాఖ్యానం కాశికావివరణపంచిక (న్యాసం)లో అమరకోశంలోని యీ శ్లోకభాగం ఉట్టంకించబడినది.

"తంత్రం ప్రధానే సిద్ధాంతే (3-3-186)

న్యాసగ్రంథకర్త జినేంద్రబుద్ధి క్రీ.వె. 8వ శతాబ్దికి చెందినవాడు. కాబట్టి అమరకోశం దీనికంటె ప్రాచీనము.

4. Dr. V. రాఘవన్ అభిప్రాయం - అభినవశాకటాయనుడు రచించిన 'శబ్దానుశాసన' గ్రంథానికి వ్యాఖ్య 'అమోఘవృత్తి'లో అమరకోశప్రసక్తి ఉన్నది. శబ్దానుశాసనం క్రీ.శ. 814-867 నడుమ రచింపబడింది. కాబట్టి అమరసింహుడు తత్పూర్వుడు.

5. Prof K.G. ఓకాగారి అభిప్రాయం - అమరసింహుడు బౌద్ధుడైనా పాణినీయవ్యాకరణాన్నే అనుసరించి 'సభా రాజామనుష్యపూర్వా' అనే పాణినిసూత్రానికి వివరణగా "శాలార్థాపి పరా రాజా మనుష్యార్థా దరాజకాత్' (అ-3-5-27) అనే శ్లోకార్థానిచ్చాడు, చంద్రగోమి విరచితమూ పానిసూత్రం కంటె సరళమూ, సుగమమూ అయిన 'ఈశ్వరాదరాజ్ఞః సభా' అనే చాంద్రవ్యాకరణసూత్రాన్ని ఎరిగి ఉంటే పాణినీయాన్ని అనుసరించేవాడు కాదు. దీన్ని బట్టి, ఇటువంటి మరికొన్ని ఉదాహరణలను బట్టి అమరసింహునికి తరువాతవాడే చంద్రగోమి అని స్పష్టమౌతుంది. కాబట్టి అమరసింహునికాలం 5వ శతాబ్దికి పూర్వమే.

6. కీత్ పండితుని అభిప్రాయం - గుణరాతుడు చైనాభాషలో అమరకోశాన్ని అనువదించటం ఆధారంగా క్రీ.శ. 6వ శతాబ్దికి తర్వాతివాడు అమరసింహుడు కాదనేది నిర్వివాదాంశం. కాబట్టి ఆయన 4వ శతాబ్దికి చెందినవాడుకావచ్చు. అంతకంటె ప్రాచీనత సందేహాస్పదం.

అమరసింహుడు బౌద్ధుడా!

అమరసింహుడు బౌద్ధుడనటానికి ఆధారంగా అమరకోశంలోని 'యస్య జ్ఞానదయాసింధోః' ఇత్యాది మంగళాచరణశ్లోకాన్ని పేర్కొంటున్నారు కొందరు వ్యాఖ్యాతలు, విమర్శకులున్నూ.

1. అమరకోశ ప్రాచీన వ్యాఖ్యాతలలో ఒకరైన క్షీరస్వామి తన అమరకోశోద్ఘాటన వ్యాఖ్యలో పైశ్లోకాన్ని బుద్ధపరంగానూ, సముద్రపరంగానూ వ్యాఖ్యానించి చివరకు -

గ్రంథారంభే-భీప్సిత సిద్ధిహేతుం జిన మనుస్మృత్య ... ఇత్యాదివాక్యాన్ని పేర్కొన్నాడు. దీనిని బట్టి క్షీరస్వామి అమరసింహుని బౌద్ధునిగానే నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

2. సర్వానంద విరచిత టీకాసర్వస్వ వ్యాఖ్యయిచ్చిన వివరణంలో-

"బౌద్ధదర్శన విద్వేషిణ ఇహ ప్రవృత్తి ర్న స్యా దతో-త్ర బుద్ధపదోపాదానం కృతం కవినా." అని యున్నది. దీనిని బట్టి యీ వ్యాఖ్యాత కూడ అమరసింహుడు బౌద్ధుడనే విశ్వసించినట్లు స్పష్టమౌతుంది. బౌద్ధమతాన్ని ద్వేషించేవారు యీ గ్రంథాన్ని గౌరవించరనే భయంతో బుద్ధుని పేరు లేకుండా కేవలం తత్పరములైన విశేషణాలతోనే మంగళాచరణం చేసినాడని యీ వ్యాఖ్యాత భావించాడు.

3. ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నారు షోలాపూర్‌దాస్ రావ్‌జీ సఖారామ్ దోనీ. వారు తాము ప్రకటించిన అమరకోశపు పీఠికలో పలుయుక్తులతో అమరసింహుడు జైనుడని సమర్థించారు. లేఖక ప్రమాదాల వల్ల అమరకోశపు శ్లోకాలు కనీసం వంద దొరకటం లేదనీ, 'యస్య జ్ఞాన ...' ఇత్యాది ప్రథమశ్లోకానికి ముందీ రెండు శ్లోకాలు ఉండవలసి యున్నవనీ వారి అభిప్రాయం.

"జినస్య లోకత్రయవందితస్య ప్రక్షాళయేత్ పాదసరోజయుగ్మం.
నఖప్రభాదివ్యసరిత్ప్రవాహైః సంసారపంకం మయి గాఢలగ్నమ్"

నమః శ్రీశక్తినాథాయ కర్మారాతివినాశినే.
పంచమ శ్చక్రిణాం యస్తు కామస్తస్మై జినేశినే.

ఈ విధంగానే 'సురలోకో ... ఇత్యాది శ్లోకానంతరం గ్రంథకర్త మహావీరాది తీర్థంకరులు, జైనసిద్ధాంత సమ్మత దేవీదేవతల పర్యాయాలు ఎనుబదిన్నర శ్లోకాలలో నిబంధించారనీ, ద్వితీయకాండలో కూడా ఇట్టివి 10, 11 శ్లోకాలు ఉండేవనీ, అవన్నీ లేఖకదోషంవల్ల లభించటం లేదనీ పీఠికలో పేర్కొన్నారు. అయితే యిందులో (జినస్య లోక ... ఇత్యాది ప్రథమశ్లోకం వాదీభసింహుని 'గద్యచింతామణి' అనే జైనగ్రంథంలోనూ కనిపిస్తున్నది. రెండవశ్లోకం మాత్రం మరెక్కడా కనిపించటంలేదు.

అమరపద వివృతి వ్యాఖ్యానకర్త లింగయసూరి, అమరపదపారిజాతకర్త మల్లినాథుడు మున్నగు వ్యాఖ్యాతలు 'యస్య జ్ఞాన' శ్లోకవ్యాఖ్యలో మధ్యమార్గాన్ని అవలంబించారు. లింగయసూరి దేవపరంగా విశేషణాలకు అర్థం చెపితే, మల్లినాథుడు-సశైవానాం శివః, వైష్ణవానాం విష్ణుః, జైనానాం జినః, బౌద్ధానాం బుద్ధః అని సాధారణీకరణం చేశాడు.

సుధావ్యాఖ్యాకర్త భానుజీదీక్షితుడు మాత్రం అమరసింహుడు జైనుడనే క్షీరస్వామి అభిప్రాయాన్ని ఖండిస్తూ -

"స్వామీ తు 'జిన మనుస్మృత్య' ఇది స్మరణలక్షణం మంగళమాహ తన్న. జినవాచకపదస్యాత్రాదర్శనాత్. సామాన్యశబ్దానాం జినలక్షణ విశేషపరత్వేన వ్యాఖ్యానస్య వైదికానా మనుచితత్వాత్, అమరకర్తు ర్జైనత్వే ప్రమాణాభావాచ్చ" అని నిస్సంకోచంగా వెల్లడించాడు.

క్షీరస్వామి 'జిన మనుస్మృత్య' అని జినస్మరణరూపమైన మంగళమే "యస్య జ్ఞాన ..." అనే శ్లోకం చేత చెప్పబడిందన్నారు' అది సరికాదు. ఆ శ్లోకంలో ఎక్కడా జినుని తెలిపే పదం ప్రయోగించబడలేదు. వైదికుడైనవాడు సామాన్యవాచకశబ్దానికి జినపరమైన విశేషార్థం చెప్పుతూ వ్యాఖ్యానించటం ఉచితం కాదు. అమరసింహుడు జైనుడని నిర్ధారణ చేయటానికి ప్రమాణమేమీ లేదు కనుక", అని పై వ్యాఖ్య భావం.

ప్రొఫెసర్ A.A. రామనాథన్‌గారు తమ అమరకోశపీఠికలో పై విషయాన్ని ప్రస్తావిస్తూ అమరసింహుడు బౌద్ధుడు కావలసివస్తే వైదికవిషయాలకు సంబంధించిన సువిశదమైన జ్ఞానం ఆయనకు ఉండేదికాదని పేర్కొంటూ, అమరసింహుని వైదిక పరిభాషా పారీణతకు నిదర్శనంగా అమరకోశంలోని యీ క్రింది భాగాలు పేర్కొన్నారు -

1. యూపాగ్రం తర్మ. ప్రణీతః సంస్కృతో_నలః, సమూహ్యః పరిచయ్యాపచయ్యావగ్నౌ ప్రయోగిణః (2-7-29)

2. పర్యేషణా పరీష్టిశ్చ ... సని స్త్వధ్యేషణా. (2-7-32)

3. పాతే బ్రహ్మాంజలిః ... (2-7-39)

4. స్వాధ్యాయః స్యాజ్జపః సుత్యాభిషవః సవనం చ సా

సర్వైనసా మపధ్వంసి జప్యం త్రిష్వఘమర్షణమ్. (2.7-47)

5. అంగుల్యగ్రే తీర్థం దైవం స్వల్పాంగుల్యోర్మూలే కాయమ్ (2-7-50)

6. ధ్రువోపభృ జ్జుహూ ర్నా తు స్రువో భేదాః స్రుచః స్త్రియః.
ఉపాకృతః పశురసౌ యోఽభిమంత్ర్య క్రతౌ హతః
పరంపరాకం శసనం ప్రోక్షణం చ వధార్థకమ్. (2-7-25,26)

వైదికకర్మలకు సంబంధించిన సూక్ష్మవిషయం కూడ చక్కగా తెలిసిన అమరసింహుడు హిందువే అయి ఉండాలి. అయితే అమరకోశ రచనాకాలానికి ఆయన బౌద్ధుడుగా మారి యుండవచ్చు.

బౌద్ధుడైన గుణరాతుడు అమరకోశాన్ని చీనాభాషలోనికి అనువదించటం కూడా అమరసింహుడు బుద్ధమతానుయాయి అని విశ్వసించేందుకు అవకాశాన్ని కల్పించినది.

అమరకోశ విభాగ పద్ధతి

అమరకోశంలో సంకలితం చేయబడ్డ సంస్కృత శబ్దాలు మూడు కాండలుగా విభజింపబడ్డాయి. ఇందులో ప్రథమకాండంలో స్వర్గ, వ్యోమ, దిక్, కాల ధీ, వాక్, శబ్దాది, నాట్య, పాతాళ, భోగి, నరక, వారి వర్గలని మొత్తం 12 వర్గలున్నాయి. ద్వితీయకాండంలో పృథ్వీ, పుర, శైల, వనౌషధి, సింహాది, మనుష్య, బ్రహ్మ, క్షత్రియ , వైశ్య, శూద్ర వర్గలనే పది వర్గలున్నాయి. తృతీయకాండంలో విశేష్యనిఘ్న, సంకీర్ణ, నానార్థ, అవ్యయ, లింగాది సంగ్రహవర్గలనే 5 వర్గ లున్నాయి.

అమరకోశాన్ని కాండలుగా విభజించటానికి నిఘంటువే మార్గదర్శకమయింది. కాండవిభాగం నిఘంటువుల కంటె పూర్వమే ఉన్నట్లు కనిపిస్తుంది. తైత్తిరీయసంహిత మున్నగు వైదికగ్రంథాలలో అధ్యాయాలు కాండలుగానే విభజింపబడి ఉన్నాయి

ప్రతికాండా వర్గలుగా విభజింపబడింది. ఆ వర్గలు కూడా ఒక క్రమాన్ని అనుసరించి పొందుపరచబడ్డాయి. రెండు మూడు వర్గలకు సంబంధించిన శబ్దాల విషయంలో ప్రాధాన్యాన్ని బట్టి స్థానం నిర్ణయించబడింది.

అమరకోశ రచనా సంవిధానం :

అమరసింహుడు తన నిఘంటు నిర్మాణానికి ప్రాచీన నిఘంటువులూ, వ్యాకరణాది శాస్త్రగ్రంథాలు క్షుణ్ణంగా పరిశీలించాడు. ప్రాచీన నిఘంటువులలో కొన్ని (ఉత్పలిన్యాదులు) అతివిస్తృతా లవటం వల్లా, కొన్ని (నామమాలాదులు) లింగనిర్దేశం చేయబడక పోవటం వల్లా వాని ప్రయోజనం సంకుచితమైనట్లు గమనించా డాయన. తన గ్రంథం సంక్షిప్తంగా ఉంటూనే సమగ్రంగా, లింగబోధకంగా కూడా ఉండే విధంగా వర్గవిభాగంతో మూడు కాండలుగా నిఘంటువును రచించాడు.

లింగనిర్ణయం :

సామాన్యంగా రూపాన్ని బట్టి శబ్దముయొక్క లింగాన్ని నిశ్చయించవచ్చు. అయితే కొన్ని శబ్దాలకు రూపాన్ని బట్టి లింగం నిశ్చయించే అవకాశం ఉండదు. వాని విషయంలో ఈ నిఘంటువులో లింగనిర్దేశం చేయబడినది. ఇందులకై పుంలింగశబ్దమైతే " నా, పుమాన్, పుంసి" అనే

శబ్దాలతోనూ, స్త్రీలింగశబ్దమైతే "స్త్రీ, స్త్రియాం" అనే శబ్దాలతోనూ, నపుంసక శబ్దమైతే 'అవ్యయమ్, నపుంసకమ్, క్లీబమ్' శబ్దాలతోనూ, ఈ మూటికి చెందని సుబంతశబ్దమైతే 'అవ్యయ' శబ్దంతోనూ నిర్దేశింపబడినది. ఏదైనా శబ్దం పుంస్త్రీలింగాలు రెంటిలోనూ ఉంటే అది 'ద్వయోః' అనే శబ్దంతోనూ, పుంనపుంసక లింగాలలో ఉంటే 'అస్త్రియామ్' అనే శబ్దంతోనూ, మూడు లింగాలతోనూ ఉంటే 'త్రిషు' అనే శబ్దంతోనూ నిర్దేశం చేయబడింది. అనేక సందర్భాలలో సాహచర్యాన్ని బట్టి అనగా లింగం స్పష్టంగా ఉన్న శబ్దానికి ప్రక్కనే పేర్కొనటాన్ని బట్టి సందిగ్ధలింగం కల శబ్దపులింగం తెలుసుకోవాలి. అలా తెలిపే వీలులేకుంటే లింగం స్పష్టంగా నిర్దేశించటం జరిగింది. ఏ శబ్దానికైనా ఒక లింగం నిషేధింపబడితే తక్కిన రెండు లింగాలూ దానికి ఉన్నాయని అర్థం.

ఇందులో ద్వంద్వసమాసం భిన్నలింగాల శబ్దాలకు చేయబడలేదు. అలా చేస్తే ఏ శబ్దం ఏ లింగానికి చెందిందీ తెలియదు కదా. కొన్ని శబ్దాలకు 'ఏకశేష' సమాసం చేయబడ్డా వానికి లింగబోధ కలిగేందుకు మార్గాంతరం కల్పించబడింది. ఈ విధమైన ప్రణాళిక ననుసరించటం వల్ల అమరకోశం సుగమమయింది.

అమరకోశం - జనప్రియత్వం

అమరకోశం తనకు పూర్వం, తరువాత రచింపబడ్డ నిఘంటువుల నడుమ మహోజ్జ్వలమై నాటికీ - నేటికీ ప్రకాశించే కోశరత్నం. దీనికీ సంస్కృతప్రచారానికీ శాశ్వతంగా అవినాభావసంబంధం ఏర్పడింది. అమరం పలికినంతమేరకూ తక్కిన నిఘంటువులు మూగపోయాయి. అమరంలో లేని శబ్దాలను మాత్రం పేర్కొని తక్కిన నిఘంటువులు తమ అస్తిత్వాన్ని నిలుపుకోవలసి వచ్చింది. దేశవిదేశాల్లో దీని అనువాదాలూ వ్యాఖ్యానాలూ

వెల్లివిరిసాయి. ఈనాటికీ ప్రతివిద్యార్థీ 'యస్య జ్ఞానదయాసింధోః' అని మొదలుపెట్టి అమరంతోనే సంస్కృతాధ్యయనాన్ని ప్రారంభిస్తున్నాడు. ఈ విధంగా అమరసింహుడు సంస్కృతజగతిలో అజరామరు డయ్యాడు.

అమరకోశానికి వ్యాఖ్యలు :

అమరకోశానికి అరవైకి పైబడ్డ వ్యాఖ్యానాలున్నా అందులో నేటికీ వాడుకలో ఉన్నవి -

1) క్షీరస్వామికృత అమరకోశోద్ఘాటనము
2) భానుజీదీక్షితుని రామాశ్రమి
3) సర్వానందుని టీకాసర్వస్వం
4) లింగయసూరికృత అమరపతవివృతి (లింగాభట్టీయము)
5) మల్లినాథుని అమరపద పారిజాతము

తెలుగువారికి ఈ వ్యాఖ్యానాల నుండి ఏర్చికూర్చిన పదవ్యుత్పత్తులను ఆంధ్రానువాదంతో సహా అందజేసిన వ్యాఖ్య ఈ గురుబాల ప్రబోధిక. దీన్ని కూర్చినవారు తాళ్లపాక తిరువేంకటార్యులు. పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల మనుమడు. (ఈయన కాలం 1515-1565 గా విమర్శకులు పేర్కొంటున్నారు). 1859వ సంవత్సరంలో ముద్రితమైన ఈ గ్రంథంలోని ఈ క్రింది ఉపక్రమశ్లోకాలు పై విషయాన్ని తేటతెల్లం చేస్తున్నవి-

"శ్రీ వేంకటేశేన సరోజజాతా సేయం సరోజాలయలాలనీయా,
ఇతీవ సత్యం హృదయారవిందే నివేశితా మాం కమలాలయా ఽ వ్యాత్.
అసితాసితనీహార గిరివిఖ్యాతనామవాన్,
తాళ్లపాకాణ్ణయాచార్యో వేంకటేశపదాంచితః,

తతో ఽథ తిరుమలగురు ర్గురుబుద్ధిసమానధీః,
భారద్వాజాన్వయపయః పారావారకళానిధిః.
తదాత్మజః శ్రీ తిరువేంకటాఖ్యో విబుధాగ్రణీః,
ఋగ్వేదసరసీహంసో మిత్రహంససరోరుహః,
ఆలోక్య దీక్షితీయాదిటీకా బాలప్రబోధికామ్,
టీకా మమరసింహస్య రచయ త్యాంధ్రభాషయా."

గ్రంథాంతగద్యం వల్ల కూడా ఈ విషయం స్పష్టమౌతుంది -

"ఇతి శ్రీభారద్వాజాన్వయ పయః పారావారకళానిధి తిరువేంకటార్య బుధవర్య విరచితాయాం లింగాభట్టీయ టీకాసర్వస్వాది మిశ్రితాయాం గురుబాల ప్రబోధికాఖ్యాయాం అమరకోశవ్యాఖ్యాయాం తృతీయః కాండః.

శ్రీభారద్వాజాన్వయ పయఃపారావారచంద్ర తిరువేంకటార్య బుధవర్య విరచితంబును, లింగాభట్టీయ టీకాసర్వస్వాది మిశ్రితంబును నగు గురుబాలప్రబోధిక యను నమరకోశవ్యాఖ్యానమునందు తృతీయకాండము సంపూర్ణమాయెను".

ఈ గ్రంథపరిష్కరణకు పూర్వావస్థలో తాళ్లపాక తిరువేంకటార్యుల గ్రంథశైలికి ఒక మచ్చుతునక-

విష్ణుశబ్దం మొదలుకొని నలుభైయింటి దనకాను విష్ణువుపేళ్ళు. విశ్వం వేవేష్టి వ్యాప్నోతీతి విష్ణుః. విశ్వమును వ్యాపించియుండేవాడు గాంగాను విష్ణువు. విషు వ్యాప్తౌ. నరస్యేదం నారం వపుః. అవతారేషు నారం వపు రయతీతి నారాయణః. నరసంబంధమైన శరీరము నారము. అవతారాలయందు నరశరీరమును బొందేవాడు గాంగాను నారాయణుడు.

'అయ గతౌ'. నారం జలమయం స్థానం యస్య నారాయణః. నార మనంగా ఉదకము. ఉదకమే స్థానముగా గలవాడు గాంగానైనా నారాయణుండు. నరసమూహో నారం తస్య అయనం స్థానమితి నారాయణః. నరసమూహం నారము. అందుకు స్థానము గాంగానైనా నారాయణుండు.'

(పుట 26, కాగితపు వ్రాత ప్రతి సంఖ్య M D 1712, Govt Oriental Manuscript Library, Madras)

సరస్వతి తిరువేంగడాచార్యులుగారు ఈ శైలిని పండిత సాహాయ్యంతో పరిష్కరించి 1859 లో ప్రచురించారు. ఇందులో అమరకోశాదర్శమనే పేరుతో గ్రంథాదిలోనే అమరకోశంలోని పదాల ఆకారాది పట్టికలు ప్రతికాండకూ వేర్వేరుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బింబాలనే పేర్లలో ఇవ్వబడ్డాయి. తదనంతర ముద్రణలో ఆ పదాలు అర్థసహితంగా కూడా ఈయబడ్డాయి.

తరువాత ఈ గ్రంథాన్నే పలుమార్లు ప్రచురిస్తూ వచ్చిన వావిళ్లవారు అందులో తాళ్లపాక తిరువేంకటార్యుల పేరుగాని, సరస్వతి తిరువేంగడాచార్యుల పేరుగాని సూచించలేదు సరికదా తాళ్లపాకవారు రచించినవిగా పైన చూపబడ్డ ప్రారంభశ్లోకాలూ, గ్రంథాంతగద్యా పదసూచిలోని పదాలకు అర్థాలూ కూడా ఎందువల్లనో తొలగించారు. ఇంతకంటే ఇందులో చెప్పుకోదగ్గ మార్పేమీ కనపడదు.

చిరకాలంగా అందుబాటులో లేని ఈ గ్రంథం ఈనాడు తిరిగి ఆంధ్ర పాఠకమహాశయులకు అందుబాటులోనికి వస్తున్నది. ఆంధ్ర సంస్కృత పండితులు, విద్యార్థులూ, సంస్కృతాభిమానులూ ఈ గ్రంథాన్ని ఎప్పటివలె ఆదరిస్తారని విశ్వసిస్తున్నాను.

ච. వేం. శేషాచార్యులు

విషయసూచిక

ప్రథమకాండము

శ్రీరస్తు

నామలింగానుశాసన మను శ్రీమదమరసింహవిరచితం బైన

అమరకోశము

సంస్కృతాంధ్రవ్యాఖ్యానసహితము

ప్రథమకాండము

లింగయసూరివిరచితా పదవృత్తిః

LS/ APV

శివం హరిం విధాతారం తత్పత్నీస్తత్సుతాన్ గురూన్,
నత్వా సమస్తప్రత్యూహశాన్తయే మంగళాయ చ.
పదవాక్యప్రమాణజ్ఞైః క్షీరస్వామ్యాదిసూరిభిః,
కృతాన్ గ్రన్థాన్ సమాలోచ్య బాలానాం సుఖబుద్ధయే.
యత్కృతం సురసింహేన నామలింగానుశాసనమ్,
తత్రస్థాయాః పదావళ్యా వివృతిర్వక్ష్యతే మయా.

అవ:—అథ సకలశాస్త్రాభిజ్ఞః అమరసింహాఖ్యో మహాప్రాజ్ఞః లోకోపకారాయ నామలింగానుశాసనాఖ్యం గ్రన్థం చికీర్షుః ప్రారిప్సితస్య గ్రన్థస్యావిఘ్నపరిసమాప్తయే ఇష్టదేవతానమస్కారరూపం మంగళమాదావాచరతి.

TTV/ GBP

గురుబాలప్రబోధిక యను తెనుఁగుటీక.

అవతరణిక.—సకలశాస్త్రాభిజ్ఞుం డగునమరసింహుం డను మహాపండితుఁడు లోకోపకారముకొఱకు నామలింగానుశాసన మను గ్రంథమును జేయ నారంభించువాఁడై ప్రారంభించుగ్రంథము నిర్విఘ్నముగాఁ బరిసమాప్తి నొందుటకొఱకు నిష్టదేవతానమస్కారరూపమైన మంగళమును జేయుచున్నాఁడు:—

స్వర్గవర్గము

AK

*మూ. యస్య జ్ఞానదయాసిన్ధోరగాధస్యానఘా గుణాః,
సేవ్యతామక్షయో ధీరాః † స శ్రియై చామృతాయ చ. ౧

---

* ఇది మూలశ్లోకములకు గుఱుతు. † 'శ్రియే' అని భాంబాయిపాఠము.

యస్యేతి. హేధీరాః=హే పణ్డితాః, జ్ఞానదయాసిన్ధోః=జ్ఞానకృపాసముద్రస్య, అగాధస్య = గంభీరస్య, యస్య = దేవస్య, గుణాః, అనఘాః=పాపరహితాః, అక్షయః = నాశరహితః, సః = దేవః, శ్రియై = సంపదే, అమృతాయ = మోక్షాయ చ, సేవ్యతాం, సముద్రపక్షే-గుణాః=రత్నాకరత్వాదయః, అక్షయః-అస్య = విష్ణోః, క్షయః=నివాస ఇత్యర్థః. శ్రియై=లక్ష్మ్యై, అమృతాయ=సుధాయై, సేవ్యతా మిత్యన్వయః.

అర్థము. హే ధీరాః=ఓవిద్వాంసులారా! జ్ఞానదయాసిన్ధోః=జ్ఞానమునకును దయకును ఆశ్రయభూతుఁడైన, అగాధస్య=గంభీరుఁడైన, యస్య=ఏ దేవునియొక్క, గుణాః = గుణములు, అనఘాః=రాగాదిదోషములు లేనివో, అక్షయః=నాశరహితుఁడైన, సః=ఆదేవుఁడు, శ్రియైచ=సంపదకొఱకును, అమృతాయ చ=మోక్షముకొఱకును, సేవ్యతాం=సేవింపఁబడుఁగాక. ఇది పరమాత్మపర మైనయర్థము. సముద్రపక్షమందు-యస్య=ఏ, అగాధస్య=లోఁతైన, సిన్ధోః = సముద్రునియొక్క, గుణాః=రత్నాకరత్వాదిగుణములు, అనఘాః = నిర్దోషములైనవో, అక్షయః-అ=విష్ణువునకు, క్షయః = నివాసమైన, సః=ఆసముద్రుఁడు, శ్రియై చ=లక్ష్మీదేవికొఱకును, అమృతాయ చ=అమృతముకొఱకును, సేవ్యతాం=సేవింపఁబడుఁగాక. అనఁగా పూర్వకాలమునందు దేవతలు సముద్రమును సేవించి లక్ష్మీదేవిని, అమృతమునుం బడసినట్టు భగవంతుని సేవించువారలు ధర్మార్థకామము లనెడి త్రివర్గసంపదను మోక్షమునుం బొందుదు రని తాత్పర్యము.

టీకాసర్వస్వం-శ్లో. ప్రత్యూహాపర్వతతటీవప్రక్రీడాధురంధరమ్, వందేఽన్తరాయకదలీభంజనం కుంజరాననమ్. బర్హిణబర్హాపీడః సుషిరపరో బాలవల్లవో గోష్ఠే, మేదురముదిరశ్యామలరుచిరవ్యాద్దేవ గోవిందః. అథ టీకాసర్వస్వం దశటీకావిత్కరోత్యమరకోశే, యద్యపి సంత్యతిగుణినః శ్రమస్తథాప్యత్ర మమ హి మతాఖర్యాత్. లలితం రౌతి పికశ్చేద్వాగ్యామం యాతు కిం కాకః. తత్రాదౌ భగవతః సేవాయాః పరోపదేశేన ప్రారీప్సితప్రత్యూహశమనాయ ధర్మమార్జయన్నాహ. యస్యేత్యాది. హేధీరాః సేవ్యతామిత్యనేన ధైర్యశాలిన ఏవ సేవితుం శక్నువంతీతి తాన్ సంబోధయతి. యస్య గుణాః, అనఘాః-రాగాదిపాపరహి

తాః, తథా చాజయ్యకోశే-అఘశబ్దో భవే త్పాపే దుఃఖవ్యసనయోరపీతి. గుణాః మైత్రీశమాదయః జ్ఞానదయాసిన్ధోరితి; జ్ఞానం=సమస్తవిధపరిజ్ఞానం; దయా=పరదుఃఖప్రహాణేచ్ఛా; తాభ్యాం సిన్ధుః. 'ప్రకృత్యాదిభ్య ఉపసంఖ్యాన' మితి తృతీయా. 'తృతీ' యేతి యోగవిభాగా త్సమాసః. సిన్ధుశబ్దో విపులాధారత్వ ఉపచరితః. సిన్ధుసామ్యమేవాహ—అగాధస్యేతి - అగాధస్యాన్యై రనధిగతదయాపారత్వాత్ అపరిచ్ఛేద్యగాంభీర్యస్య; అక్షయః పరహితాపాదనేషు నాస్తి క్షయో నాశో యస్యేత్యక్షయః. సిన్ధుపక్షే వ్యక్త ఏవ ప్రయోజనానను ప్రదర్శనేన ప్రేక్షావత్ప్రవృత్తేః ప్రయోజనం దర్శయతి 'శ్రియైచామృతాయ' చేతి. శ్రియై=త్రివర్గసంపదే. తదుక్తం వ్యాడినా. 'లక్ష్మీ సరస్వతీ ధాత్రీ త్రివర్గసంపద్విభూతిశోభాసు, ఉపకరణవేషరచనావిశేషేషు చ శ్రీ రితి ప్రథి' తేతి. అమృతాయ=మోక్షాయ. చకార ఉభయప్రాధాన్యద్యోతనార్థః. సిన్ధురపి సురాసురైః శ్రియై=లక్ష్మ్యై; అమృతాయ=పీయూషాయ సేవితః. అత్ర చానుక్తోఽపి శబ్దార్థో జ్ఞానదయాదిభిః స్పష్టం ప్రతీయత ఇతి ప్రసాదనామాయమర్థగుణః. తదుక్తం సరస్వతీకణ్ఠాభరణే—'యత్తు ప్రాకట్యమర్థస్య ప్రసాదః సోఽభిధీయత' ఇతి. అయముదయతి ముద్రాభంజనః పద్మినీనా ముదయగిరివనాలీబాలమన్దారపుష్పమ్, విరహవిధురకోకద్వన్ద్వబన్ధుర్విభిన్దన్ కుపితకపికపోలక్రోడతామ్రస్తమాంసి. అత్రానుక్తోఽపి సూర్య ఉదయతీతి పద్మముద్రాభంజకత్వాదినా ప్రతీయతే. బౌద్ధదర్శ విద్వేషిణ ఇహ ప్రవృత్తిర్న స్యాదిత్యతోఽత్ర బుద్ధపదోపాదానం న కృతం కవినా. రూపకం చ కావ్యాలంకారః. తదుక్తం దండినా—'ఉపమైవ తిరోభూతభేదా రూపకముచ్యతే, యథా బాహులతా పాణిపద్మం చరణపల్లవ' ఇతి.

అవ.—ఇష్టదేవతాయై నమస్కృత్య ప్రేక్షావత్ప్రవృత్తయే చికీర్షితస్య గ్రన్థస్య నామ్నా సహ ప్రయోజనమాహ:—

అర్థము. ఇష్టదేవతకు నమస్కరించి చదివెడివారికి రుచి గలుగుటకై తాను జెప్పెడిగ్రంథమునకు పేరును ప్రయోజనమును జెప్పుచున్నాఁడు:-

* సమాహృత్యాన్యతంత్రాణి సంక్షిప్తైః ప్రతిసంస్కృతైః,
సంపూర్ణముచ్యతే వర్గైర్నామలిఙ్గానుశాసనమ్. ౧

అన్యతంత్రాణి = వరరుచివాగురివామనాదికృతాః త్రికాణ్డ్యుత్పలినీప్రభృతీన్ గ్రన్థాన్; సమాహృత్య; సంక్షిప్తైః=పరిహృతానావశ్యకైః; ప్రతిసంస్కృతైః=ఏకార్థవాచిపర్యాయపదైః, వర్గైః=పరస్పరసంబన్ధిపర్యాయపదసమూహైశ్చ; సంపూర్ణం, నామలింగానుశాసనం = నామలింగానుశాసనాఖ్యో గ్రన్థ ఉచ్యతే.ఉత్పలిన్యాదీనా మసంక్షిప్తత్వాత్, నామమాలాదీనాం లింగహీనత్వాత్, అమరమాలాదీనా మసంపూర్ణత్వాత్. అన్యేషాం కేషాం చిద్వర్గహీనత్వాచ్చ సర్వగుణసంపత్త్యా సర్వోత్కృష్టత్వాదస్మిన్నేవ గ్రన్థే ప్రేక్షావతాం ప్రవృత్తి రితి ప్రయోజనం సూచితమ్.

అర్థము. అన్యతంత్రాణి - వరరుచివాగురివామనాదులు రచించిన త్రికాండి ఉత్పలిని మొదలైన గ్రంథములను, సమాహృత్య=సంగ్రహించి, సంక్షిప్తైః=సంక్షేపింపఁబడిన, ప్రతిసంస్కృతైః = పర్యాయపదముల చేతను లింగనిర్ణయాదులచేతను శోధింపఁబడిన, వర్గైః=తమలో సంబంధము గలపర్యాయపదములయొక్క సమూహములచేత, సంపూర్ణం= నిండియున్న, నామలిఙ్గానుశాసనమ్ = నామలింగానుశాసన మనెడు గ్రంథము, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది. అసారవర్జనాద్వర్గాః, * వృజీవర్జనే. అసారములను వర్జించుటవలన వర్గ లనంబడును. నమ్యతే అభిధీయతేఽర్థో నేనేతి నామ* ణము ప్రహ్వత్వే శబ్దే. అర్థము దీనిచేతఁ జెప్పఁబడును గనుక నామము. లింగ్యంతే వ్యజ్యంతే జీప్ టాబాదిభిః స్త్రీత్వాదయో యేన తల్లింగం *లిగి గతౌ. దీనిచే స్త్రీత్వాదులు జీప్టాబాదిప్రత్యయములవలన నెఱిఁగింపఁబడును గనుక లింగము. అనుశాస్యతే అనేనేతి అనుశాసనం * శాసు అనుశిష్టౌ. ఏతయో రనుశాసనం నామలింగానుశాసనమ్. ఈనామలింగములు దీనిచేత శిక్షింపఁబడును గనుక నామలింగానుశాసనము. ఉత్పలిన్యాదులు సంక్షిప్తములు కాకపోవుటవలనను, నామమాలాదులు లింగాదివిహీనము లౌటవలనను, అమరమాలాదులు అసంపూర్ణము లౌటవలనను, గోలోమ్యాదులు వర్గువులు లేనివౌటవలనను ఈగ్రంథము సంక్షేపింపఁబడి ప్రతిసంస్కృతములై సవర్గువులు గలిగి సంపూర్ణమై సర్వగుణసంపద్యుక్తమైయుండుటవలనను నిది

యన్నిటికంటె నుత్కృష్టమైనది గాన దీనియందు బుద్ధిమంతులకు ప్రవృత్తి గలుగు నని ప్రయోజనము చెప్పఁబడెను.

టీ. ఇదానీ మభిధిత్సిత ముపన్యస్యతి సమాహృత్యేత్యాది-నామలింగానుశాసనముచ్యతే, *ణము ప్రహ్వత్వే శబ్దే ఇత్యస్మాత్ నమ్యతే అభిధీయతే నేనేతి నామ-లింగ్యతే టాబాదిభిర్వ్యజ్యత ఇతి లింగం స్త్రీపున్నపుంసకం-తయో రనుశాసనం శాస్త్రం - అనుశిష్యతేఽనేనేతికరణవ్యుత్పత్త్యా - స్వకపోలరచితత్వవ్యుదాసాయ సమాహృత్యాన్యతంత్రాణీత్యుక్తం. అన్యతంత్రాణి - వ్యాడివరరుచిప్రభృతీనాం, సమాహృత్య ఏకీకృత్య, అతఏవ సంపూర్ణమిదం - యతస్త్రికాణ్డ్యుత్పలిన్యాదీని నామతంత్రాణి - వ్యాడివరరుచిప్రణీతానితు లింగమాత్రతంత్రాణి. వర్గై రితి ఇత్థంభూతలక్షణే తృతీయా - వర్గైర్లక్షితమిత్యర్థః - ప్రకరణం వర్గః. ప్రకరణబద్ధం చ సుఖగ్రాహ్యం భవతి వర్గానేవ విశినష్టి-సంక్షిప్తైః ప్రతిసంస్కృతై రితి స్తోకేన భూయోఽభిధానం - సంక్షేపః. సూక్తిరచనా-ప్రతిసంస్కారః. అథవా హారిప్రియావత్ ప్రతిసంస్కారః. అయమర్థః-హారిరితి విష్ణోర్నామాత్ర నోక్తం తదనుశ్రీపర్యాయే హారిప్రియేత్యుక్తం. తేన హారిరప్యస్య నామేత్యుక్తం భవతి.

అవ.—నను ప్రతిపదం లింగభేదోక్త్యా న సంక్షేపః. అనుక్త్యా న సంపూర్ణః ఇత్యాశంకాయాం తత్పరిహారార్థం త్రిభిః శ్లోకై ర్యత్ర తదుపపద్యతే తథోచ్యతే సంజ్ఞయేత్యాహ.—

అర్థము. ఓయీ నామములకు లింగనిర్ణయము సెప్పునపుడు ప్రతిపదమునకు లింగనిర్ణయము చేసిన సంక్షేపము గాదు. చేయకుండిన గ్రంథము సంపూర్ణముఁ గాదు. అని శంక రాఁగా, తత్పరిహారార్థమై మూఁడు శ్లోకములచేత నీగ్రంథమందుఁ జెప్పెడి గుఱుతులను సంజ్ఞారూపమునఁ దెలుపుచున్నాఁడు:—

* ప్రాయశో రూపభేదేన సాహచర్యాచ్చ కుత్రచిత్
స్త్రీపున్నపుంసకం జ్ఞేయం తద్విశేషవిధేః క్వచిత్. 3

ప్రాయశ ఇతి-ప్రాయశః = ప్రాయేణ, రూపభేదేన = పదానాంవిసర్గస్త్రీప్రత్యయతదభావరూపభేదేన, స్త్రీపున్నపుంసకం, జ్ఞేయమిత్యన్వయః. కుత్రచిత్ రూపభేదేన అజ్ఞేయలింగస్థలే సాహచర్యాత్ =జ్ఞాత

లింగపదసాహచర్యాత్, పూర్వవత్ జ్ఞేయమిత్యర్థః. క్వచిత్ రూపభేదసాహచర్యాభ్యాం జ్ఞేయలింగస్థలే-తద్విశేషవిధేః తత్తల్లిఙ్గత్రయవిశేషవిధేః స్త్రియాం, పుంసి, నపుంసకే, ఇతి విధేరిత్యర్థః. పూర్వవత్ జ్ఞేయమిత్యనేనాన్వయః. రూపభేదశ్చ త్రేధా - నామ్నాం నామవిశేషణానాం నామపరామర్శిసర్వనామశబ్దానాం చేతి. 'కౌమోదకీ గదా ఖడ్గో నందక' ఇత్యత్ర తత్తన్నామ్నాం రూపభేదేనైవ తత్తల్లింగనిర్ణయః. 'గండకపోలౌ తత్పరా హాను'రిత్యత్ర హానుపదవిశేషణీభూతతత్పరాపదస్త్రీలిఙ్గరూపభేదేన హానుశబ్దస్య స్త్రీలిఙ్గతానిర్ణయః. 'కుతూఃకృత్తిః స్నేహపాత్రం సైవాల్పాకుతుపః పుమా'నిత్యత్ర సేతినామపరామర్శి సర్వనామశబ్దరూపభేదేన కుతూశబ్దస్య స్త్రీలిఙ్గతానిర్ణయః. 'అశ్వయుగశ్వినీ' 'భానుః కరః' 'వియద్విష్ణుపద' మిత్యత్ర అశ్వయుగ్భాను వియచ్ఛబ్దాదీనాం సందిగ్ధలిఙ్గత్వాద్రూపభేదజ్ఞాపితలిఙ్గాశ్వినీకరవిష్ణుపదసాహచర్యాత్తత్తల్లిఙ్గనిర్ణయః. విశేషవిధి శ్చతుర్షు స్థలేషు. రూపభేదేన లిఙ్గాజ్ఞానస్థలే, సాహచర్యేణ లిఙ్గాజ్ఞానే, తేనభిన్నలిఙ్గతాజ్ఞానే, బహులిఙ్గతాజ్ఞాపనేచ 'వల్లరీ మంజరీ స్త్రియా'విత్యత్ర ఇన్నంతత్వేన సంశయే రూపభేదేనస్త్రీత్వానిర్ణయాత్ స్త్రియామితి విశేషవిధిః. ద్వితీయే 'స్త్రియః సుమనసః పుష్ప' మిత్యత్ర పుష్పపదసాహచర్యాత్సుమనస ఇత్యత్ర న స్త్రీలిఙ్గతానిర్ణయః. తదర్థం స్త్రియ ఇతి విశేషవిధిః. తృతీయే 'ఖనిః స్త్రియా మాకరః స్యా దిత్యత్ర ఆకరశబ్దసాహచర్యేణ ఖనిశబ్దస్య పుంలిఙ్గతాజ్ఞానే తదపవాదత్వేన స్త్రియా మితి విశేషవిధిః. చతుర్థే - 'విటంకం పున్నపుంసకం' 'తటం త్రిషు' 'అశనిర్ద్వయోః' ఇత్యాదిషు అనేకలిఙ్గతాజ్ఞాపనార్థం విశేషవిధిః. యద్యపి రేణురిత్యత్ర రూపభేదేన నిర్ణయ ఏవ తథాపి ద్వయోరిత్యేకలిఙ్గతాజ్ఞాననివృత్త్యర్థం విశేషవిధిః.

అర్థము. ప్రాయశః=తఱుచుగా, రూపభేదేన = శబ్దములయొక్క స్త్రీప్రత్యయాదులు మొదలైనరూపభేదములచేత, స్త్రీపున్నపుంసకం = స్త్రీలింగ పుంలింగ నపుంసకలింగములు, జ్ఞేయం=తెలియఁదగును. కుత్రచిత్ =ఒకానొకదిక్కున, సాహచర్యాత్ =ఎఱుఁగఁబడిన లింగము గల పదముయొక్క, సాన్నిధ్యమువలన లింగము తెలియఁదగినది. క్వచిత్ =(ఎక్కడ రూపభేదసాహచర్యములవలన లింగము దెలియఁబడదో) అక్కడ,

తద్విశేషవిధేః-తత్ = ఆమూఁడులింగములయొక్క, విశేషవిధేః = ఇది యీలింగ మని చెప్పుటవలన లింగము తెలియఁదగినది. రూపభేదము త్రివిధము. 1. నామరూపభేదము, 2. నామవిశేషణరూపభేదము, 3. నామపరామర్శి సర్వనామరూపభేదము అని, 1. నామరూపభేద మెట్లనిన— 'కౌమోదకీ గదా' 'ఖడ్గో నందకః' అనుచోట - ఆయానామముల కాయారూపభేదములచేత లింగ మెఱుఁగఁబడుచున్నది. 2. నామవిశేషణరూపభేద మెట్లనిన—'గండకపోలౌ తత్పరాహానుః' అనుచోట-హానుశబ్దమునకు విశేషణమైన 'తత్పరా' అనెడుశబ్దముయొక్క స్త్రీలింగరూపముచేత హానుశబ్దము స్త్రీలింగ మని తెలియఁబడుచున్నది. 3. నామపరామర్శిసర్వనామరూపభేద మెట్లనిన—'కుతూః కృత్తిః స్నేహపాత్రం సైవాల్పా కుతుపః పుమాన్' అనుచోట 'సైవ' అనెడి నామపరామర్శి సర్వనామశబ్దముచేత 'కుతూః' అనెడుశబ్దము స్త్రీలింగ మనియెఱుఁగఁబడుచున్నది. 'అశ్వయుగశ్వినీ' 'భానుః కరః' 'వియద్విష్ణుపదం' ఇచ్చట అశ్వయుగ్భాను వియచ్ఛబ్దములు మూఁడులింగములలో నొకవిధముగా నుండును గనుక రూపభేదముచేత లింగమెఱుంగ రాదు. అశ్వినీ కర విష్ణుపదశబ్దములసాహచర్యమున నాయాలింగము లని తెలియఁదగినది. విశేషవిధి నాల్గువిధములు గలది. 1. రూపముచేత లింగ మెఱుఁగరాని దిక్కునఁ జెప్పునదియు, 2. సాహచర్యమునఁ దెలియరానిదిక్కునఁ దెలుపునదియు, 3.సాహచర్యలింగాపవాదకంబును, 4. అనేకలింగవిధాయకంబును అని. 1.రూపముచే లింగమెఱుఁగ రానిదిక్కున నెట్లనిన—'వల్లరీ మంజరీ స్త్రియా' అనుచోట వల్లరీ మంజరీశబ్దములు నకారాంతంబు లని సంశయము తోఁచుచున్నది. కనుక 'స్త్రియా' అనెడి విశేషవిధిచేతఁ దెలియఁ జెప్పఁబడెను. 2. సాహచర్యమువలనఁ దెలియరానిదిక్కునఁ జెప్పెడి విశేషవిధి యెట్లనిన—'స్త్రియః సుమనసః పుష్పః' ఇక్కడ సుమనశ్శబ్దమునకు పుష్పపద సాహచర్యమువలన లింగమెఱుఁగ రాదు. కనుక, 'స్త్రియః' అనెడు విశేషవిధిచేతఁ జెప్పఁబడెను. 3. సాహచర్యలింగాపవాదకమయిన విశేషవిధి యెట్లనిన:—'ఖనిః స్త్రియామాకరః స్యాత్' ఇక్కడ ఆకరశబ్దసాహచర్యమువలన ఖనిశబ్దము పుల్లింగము గాఁగా దాని నపవాదించి

'స్త్రియాం' అని విశేషవిధి చెప్పఁబడెను. అనేకలింగవిధి యెట్లనిన— 'విటంకం పున్నపుంసకం' ఇక్కడ విటంకశబ్దము పున్నపుంసకలింగముల యందు విధించుటవలన అనేకలింగవిధి.

అవ.—నను రూపభేదేన లిఙ్గనిర్ణయ ఇత్యుక్తం తదయుక్తం. సమాహారద్వంద్వే నానాలిఙ్గానామపి పదానాం సమాసాన్తే నపుంసకలిఙ్గతావశ్యంభావాత్, సమాసాన్తర్గతానాం పదానాం లిఙ్గానిర్ణయాత్, ఇతరేతరద్వన్ద్వేచ 'పరవల్లింగం ద్వంద్వతత్పురుషయో,' రితిపరలింగేన సమాసాన్తర్గతపూర్వపదలింగానామశ్రవణాత్, భిన్నలింగానామపి ఇతరేతరద్వన్ద్వసద్భావాత్, పూర్వవదశ్వ బడబావితి విశేషవిధినా పరలింగప్రతిషేధేనోత్తరపదలింగానిర్ణయాత్, 'మాతా చ పితా చ పితరా' వితి ద్వంద్వైకశేషలుప్తమాతృశబ్దాదీనాం లింగానిర్ణయాచ్చేత్యాశంకాయాం తత్పరిహారార్థమాహ:—

అర్థము. ఏదైన నొకలింగనిర్ణయము రూపభేదముచేఁ దెలియవలయు ననిన నది సమాసావయవములకుఁ గూడదు. అది యెట్లనిన, సమాహారద్వంద్వమందు ఏలింగమైనను కడపట నపుంసకము గావలయుఁ గనుకను ఇతరేతరద్వంద్వసమాసమందును 'పరవల్లింగం ద్వంద్వతత్పురుషయోః' అని పరశబ్దలింగమువలె సమాసాంతర్గతపదముల కెల్ల లింగ మెఱుఁగ వచ్చునన్నను భిన్నలింగములకు సమాసము గలదు గనుకను, 'పూర్వవదశ్వబడబౌ' అను నివి మొదలైనవిశేషవిధులచేత పరలింగమునకుఁ బ్రతిషేధ మున్నది గనుకను, 'మాతాపితరౌ' అను నివి మొదలైన ద్వంద్వైకశేషములలో లుప్తమైనమాతృశబ్దము మొదలైన శబ్దములకు లింగము దెలియరాదు గనుకను, ఇట్టిశంకలు రాఁగా వానిం బరిహరింపుచున్నాఁడు:—

* భేదాఖ్యానాయ న ద్వన్ద్వో నైకశేషో న సఙ్కరః,
కృతోఽత్ర భిన్నలిఙ్గానామనుక్తానాం క్రమాదృతే. ౪

భేదాఖ్యానాయేతి - అత్ర భేదాఖ్యానాయ అనుక్తానాం భిన్నలిఙ్గానాం ద్వన్ద్వ ఏకశేషశ్చ న కృతః క్రమా దృతే సంకరశ్చ న కృత ఇత్యన్వయః. అత్ర శాస్త్రే భిన్నలిఙ్గానాం శబ్దానాం సమాహారేతరేతరయోగద్వన్ద్వో వా ఏకశేషశ్చ వా న క్రియతే. కింత్వభిన్నలిఙ్గానా

మేవ. భిన్నలిఙ్గానాం తేన భేదజ్ఞాపనాసంభవాద్భేదాఖ్యానాయ న తేషాం తత్సమాస ఇతి భావః. యథా 'ద్యోదివౌ ద్వే' 'స్వర్గనాకత్రిదివత్రిదశాలయాః' 'జనుర్జననజన్మా' నీత్యాదిష్వభిన్నలింగానామేవ ద్వంద్వః. 'నాసత్యావశ్వినౌ దస్రౌ' 'జీమూతౌ మేఘపర్వతౌ' ఇత్యత్ర అభిన్నలిఙ్గానామేవైకశేషః. నను భిన్నలిఙ్గానామపి 'అప్సరోయక్షరక్షోగన్ధర్వకిన్నరాః' ఇత్యాదిషు ద్వన్ద్వో దృష్ట ఇత్యత్రాహ.—'భిన్నలిఙ్గానామనుక్తానా' మితి. అన్యత్రోక్త్యాప్రసిద్ధలింగానాం తు ద్వంద్వః క్రియత ఏవ. కృతేఽపి న దోష ఇతి భావః. 'స్త్రియాం బహుష్వప్సరసః' 'యక్షైకపింగైలబిల' 'యాతురక్షసీ' ఇత్యాదిషు తేషాముక్తలిఙ్గత్వాన్న బాధక మితి భావః. 'మాతాపితరౌ పితరౌ' 'శ్వశ్రూశ్వశురౌ శ్వశురౌ' ఇత్యేకశేషేఽపి జనయిత్రీ ప్రసూర్మాతేత్యాదిభిరుక్తలింగత్వాన్నోక్తదోషః. నను భిన్నలిఙ్గానాం సమాసే వా కాణ్డేవా వర్గేవా సాఙ్కర్యమయుక్తమ్. తథాసతి తదర్థం విశేషవిధిభిర్గ్రంథగౌరవం స్యాత్. నేష్టాపత్తిః సంక్షేపప్రతిజ్ఞావిరోధాత్ రత్నకోశాదిష్వివ ఏకైకలిఙ్గతయా కాణ్డత్రయోక్త్యాలాఘవమస్తి. ఏకహేలికయా లిఙ్గజ్ఞానసౌకర్యాదిత్యత్రాహ.—క్రమాదృతే సంకరో న కృత ఇతి. స్వర్వ్యోమదిక్కాలాదీనాం తత్తన్నామకవర్గైః ప్రతిపాద్యతయా క్రమేణ తత్తద్వస్తువాచకపర్యాయపదానాం తత్తద్వస్తుసంబంధప్రతిపాదకపర్యాయపదానాం చ ప్రతిపాద్యతావశ్యంభావే చ స్వర్గాదిపర్యాయే ద్యోదివాదిపదానాం హరిహరనామనిరూపణావసరే తత్సంబంధిలక్ష్మీగౌర్యాదీనాం పర్యాయనామభిః ప్రతిపాదనస్యావశ్యకతయా లిఙ్గసాఙ్కర్యస్యాపరిహార్యత్వాత్. అన్యథా తత్తన్నామ్నాం పరిజ్ఞానం నస్యాత్. అతః క్రమేణ తత్తద్వర్గేతత్తద్వస్తూనాం తత్తత్సంబంధినాం ప్రతిపాదనం సాఙ్కర్యేణ వినా నోపపద్యత ఇతి క్రమాదృతే సఙ్కరో న కృత ఇత్యుక్తం. గ్రన్థాన్తరేషు భిన్నలిఙ్గానామేకార్థవాచకపర్యాయపదానాం స్థలాంతరే నిర్దాపణేన ఏకత్రైవ సర్వపర్యాయపదైరనాయాసేన తత్తద్వస్తుజ్ఞానం న స్యాత్. తతః సాఙ్కర్యాన్నహి దోషః. సాఙ్కర్యే క్రమస్య హేతుత్వాత్. తస్య చాభిమతత్వాత్. కించ సాఙ్కర్యేఽపి క్రమేణైవ. సాఙ్కర్యం సుఖపరిజ్ఞానాయ. 'ముత్ప్రీతిః ప్రమదో హర్ష' ఇత్యా

దిషు ఏకార్థవాచకత్వేఽపి ముత్ప్రీతిశబ్దయోః స్త్రీలిఙ్గయోరేకత్ర క్ర
మేణ నిరూపణానంతరం పుంలిఙ్గయోః ప్రమదహర్షపదయో రనంతరం
క్రమేణ నిరూపణం. అన్యథా హర్షోముత్ప్రీమదః ప్రీతిరిత్యపి వక్తుం
శక్యత్వాత్, అతః క్రమాదృతే క్రమేణ వినా సాఙ్కర్యం నోచ్యత
ఇతి నిష్కృష్టార్థః.

అత్ర=ఈగ్రంథమందు, భిన్నలింగానాం=శమలోతాము భిన్న
లింగము లైనశబ్దములయొక్క, భేదాఖ్యానాయ=లింగభేదములు జెప్పుట
కొఱకు, ద్వంద్వః=ద్వంద్వసమాసమును, ఏకశేషశ్చ = ఏకశేషసమాస
మును, న కృతః=చేయఁబడలేదు. అభిన్నలింగముల కైనచో ద్వంద్వైక
శేషములు సేయఁబడును.—అది యెట్లనిన 'ద్యోదివౌ ద్వేస్త్రియాం' 'స్వర్గ
నాకత్రిదివత్రిదశాలయాః' 'జనుర్జనన జన్మాని' ఇవిమొదలైన స్థలముల
యందు ద్వంద్వసమాసము 'నాసత్యావశ్వినౌ' 'జీమూతౌ మేఘపర్వ
తౌ' ఇవి మొదలైనదిక్కుల నేకశేషసమాసమును. ఓయీ భిన్నలింగ
ములకును ద్వంద్వైకశేషములు సేయఁబడెనే అ దెట్లనిన, 'విద్యాధ
రోఽప్సరోయక్షరక్షోగంధర్వకిన్నరాః' ఇవి మొదలైనదిక్కులయందు
ద్వంద్వంబును, 'శ్వశ్రూశ్వశురౌ శ్వశురౌ' ఇవి మొదలైనదిక్కులందు
నేకశేషంబును జెప్పఁబడియున్న వని శంక గలుగఁగా తత్పరిహారా
ర్థమై 'అనుక్తానాం' అను విశేషణము చెప్పఁబడినది. స్థలాంతరమందు
లింగము చెప్పఁబడనిశబ్దములకే ద్వంద్వైకశేషములు సేయఁబడవు.
'స్త్రియాం బహుష్వప్సరసః' 'యక్షైకపింగైలబిలశ్రీదపుణ్య జనేశ్వ
రాః' ఇవి మొదలైనస్థలములయందు లింగము చెప్పఁబడిన అప్సరోయ
క్షాదిశబ్దములకును, 'శ్వశ్రూశ్వశురౌ' ఈమొదలగుశబ్దములకును ద్వం
ద్వైకశేషము సేయవచ్చును. ఓయి భిన్నలింగము లైనశబ్దములకు శం
కసేయ నేల? శంక చేసినను విశేషవిధులు మొదలైన సంజ్ఞలచేత గ్రంథ
గౌరవము గలుగును. అర్థము దెలిసికొనుటకుఁ గష్టము గనుక రత్నకోశా
దులవలె స్త్రీలింగ పుంలిగ నపుంసకలింగకాండములు ప్రత్యేకములుగా
నొనర్చిన నీప్రయాసము లేదని శంక కలుగఁగా తత్పరిహారార్థమెచెప్పు
చున్నాఁడు. 'క్రమాదృతే సంకరో న కృతః' అని. క్రమాదృతే=ప్రస్తా
వము లేక, సంకరః=సంకరసమాసము, న కృతః=చేయఁబడదు. ప్రస్తా

వము గలిగిన యెడల సంకరము సేయఁబడును. ఈగ్రంథమునందు
స్వర్వ్యోమదిక్కాలాదు లైనవర్గలయందు నర్యైసంబంధివస్తువులును
నర్యైవస్తువులకుఁ గలపర్యాయపదము లన్నియునాప్రస్తావములయందే
చెప్పవలయు. అది యేమి యనిన, ఆయాప్రస్తావమున నొక్కొక్క
దిక్కుననే యన్ని పేళ్లు దెలియుటకై స్వర్గాదిపర్యాయములయందు ద్యో
దివాదిశబ్దములును హరిహరప్రస్తావమునందు లక్ష్మీగౌర్యాది నామము
లును జెప్పుటయుఁ గాన లింగసాఙ్కర్యము గలిగెను. క్రమము లేని
సంకరము సేయఁబడదు. క్రమముగలచోటునను యథాసంభవముగా
నాయాస్థలములయందు సంకరము లేక త్రిలింగములు చెప్పఁబడును.
అది యెట్లనిన—'ముత్ప్రీతిః ప్రమదో హర్షః ప్రమోదామోదసమ్మదాః,
స్యాదానందథురానందః శర్మశాతసుఖాని చ' ఈమొదలైన తావుల
యందు నేయేలింగము లాయాప్రస్తావములయందే చెప్పఁబడెఁగాని
గణపాఠమువలె నీవల నావలఁ జెప్పఁబడలేదు. రత్నకోశాదులయందును
పుంలింగాది క్రమంబున కాండము చెప్పెద నని ప్రతిజ్ఞ సేసినను 'స్వర్గ
స్త్రిదివస్త్రివిష్టపంక్లీబే' అని రత్నకోశమందును, 'క్లీబేత్రివిష్టపం స్వర్గ
స్త్రిదివశ్చ సురాలయః' అని యమరమాలయందును, ఆయాస్థలముల
యందే తలుచుగా సంకరము కానఁబడుచున్నది. కావున ప్రసంగమున
వచ్చినసంకరమును పరిహరింప రాదు గనుక, స్వర్వ్యోమదిక్కాలాది వర్గ
క్రమముననే స్త్రీలింగాదులఁ జెప్పునది సుకరము. రత్నకోశాదులవలె
ప్రతికాండము పర్యాయపాఠమైనఁ దెలియునది కష్టము.

అవ. నను సాఙ్కర్యే తత్తల్లింగజ్ఞానాయ తత్తద్విశేషవిధ్యవశ్యం
భావే గ్రంథగౌరవమపరిహార్యం స్యాదిత్యాశంక్య లఘుభిస్సంజ్ఞా
విశేషైః విశేషవిధౌ గ్రంథగౌరవం నాస్తీత్యభిప్రేత్యాహ.—

అర్థము. విశేషవిధులయందును 'స్త్రీపున్నపుంసకం' అని చెప్పిన నధిక
మగును గనుకవ్యవహారలాఘవార్థమై కొన్నిసంజ్ఞలను జేయుచున్నాఁడు.

*
త్రిలిఙ్గ్యాం త్రిష్వితి పదం మిథునే తు ద్వయోరితి,
నిషిద్ధలిఙ్గం శేషార్థం త్వాంతాథాది న పూర్వభాక్. ౪

త్రిలిఙ్గ్యామితి.—త్రయాణాంలిఙ్గానాం సమాహారస్త్రిలిఙ్గీతస్యాం
జ్ఞాప్యాయాం 'త్రిషు' ఇతి పదం ప్రయుజ్యతే యథా 'తటంత్రిషు' ఇతి

మిథునశబ్దః స్త్రీపుంలింగపరః. తజ్జ్ఞాపనే ద్వయోరితి పదం ప్రయుజ్యతే. యథా 'అశనిర్ద్వయో' రితి. యద్యపి ద్విత్రిశబ్దయోః సామాన్యతః సఙ్ఖ్యేయవాచకత్వం తథాప్యస్మిన్ శాస్త్రే లింగవిశేషవాచకత్వేన సంజ్ఞావిధానాత్తాభ్యాం లింగభేదనిర్ణయో యుక్తః. సఙ్ఖ్యేయవస్తుసఙ్ఖ్యా వాచకతావివక్షాయాం సఙ్ఖ్యాపరత్వమేవ స లింగపరత్వం యథా. 'అర్ధరాత్రనిశీథౌ ద్వా' వితి. నిషిద్ధం లిఙ్గం యస్య తత్పదం నిషిద్ధలిఙ్గం శేషార్థం శేషయోర్నిషిద్ధేతరయోః లింగయోరర్థః ప్రయోజనం ప్రయోగరూపం యస్యతదిత్యర్థః. యద్వా నిషిద్ధం చ తల్లిఙ్గం చేతి కర్మధారయః శేషార్థం ఇతరలింగార్థం తథా చ ఏకస్మిన్ శబ్దే ఏకలిఙ్గనిషేధస్తదితరలిఙ్గసద్భావార్థ ఇతి భావః. త్వన్తాథాదీతి—తుశబ్దోఽన్తే యస్య తత్త్వన్తం-అథశబ్దఆదిర్యస్యతదథాది-త్వన్తంచ అథాది చ త్వన్తాథాది పద మితి శేషః నపూర్వభాక్ న పూర్వేణ గ్రంథేన సంబధ్యత ఇత్యర్థః. త్వన్తం లిఙ్గవాచకపదంచే దుత్తరపద లిఙ్గజ్ఞాపకం, యథా 'అన్తర్ధావ్యవధాపుంసి త్వన్తర్ధి' రిత్యత్రపుంసిత్వితిత్వన్తం అన్తర్ధిపదలిఙ్గవిధాయకం. 'శోభా కాన్తిర్ద్యుతి శ్ఛవిః, 'అవశ్యాయస్తు నీహార' ఇత్యత్ర అవశ్యాయశబ్దస్య నీహారపదసంబంధిత్వేన తత్పర్యాయతా; న పూర్వపదపర్యాయత్వం. 'ఏతస్య కలికా గంధఫలీ స్యాదథ కేసరే' ఇత్యత్ర అథాదిః కేసరశబ్దః స్వార్థమేవ వకుళవఞ్జుళశబ్దయోరతిదిశతి, న గంధఫల్యాదేః. త్వన్తనామపదస్య కశ్చిదన్యోఽస్తి విశేషః 'దారాస్స్యాత్తు కుటుంబి' నీత్యత్ర, త్వన్తం 'స్యా' దితి క్రియాపదం న తు దారా ఇతి పదం. తథాపి అన్వయేన త్వన్తం సత్ దారా ఇతి పదం కుటుంబినీ స్యాదిత్యుత్తరేణ సంబద్ధం సత్ పత్నీవాచక మజని. 'దినాహనీ వాతు క్లీబే దివస వాసరౌ' విత్యత్ర వాత్వితి త్వన్తం క్లీబవిశిష్టం సత్ దివసవాసరయోరేవ లింగ వికల్పబోధకం, న దినాహ్నోః 'అనుక్రోశో ఽ ప్యథో హాసః' 'పోతాధానమథో ఝషా' ఇత్యాదిష్వథశబ్దపర్యాయాథోశబ్దాదేరపి శబ్దస్య పూర్వేణాన్వయః. 'పుంస్యేవాంధుః ప్రహిః కూప ఉదపానం తు పుంసి' వేత్యత్రతు శబ్దః నపూర్వపదపర స్యయతాముదపానపదస్య నిషేధతి తదర్థకత్వాత్. కింతు పుంసి వేత్యుత్తరేణాన్వితం సత్ పుంలింగతాభావవైషమ్యమేవ బోధ

యతి. తచ్చ రూపభేదేనైవ సిద్ధ్యతి. పుంస్యేవేతి నియమ ఏవ వ్యావర్తతే. యథా కథంచిదుత్తరేణైవాన్వయ ఇతి న ప్రతిజ్ఞావిరోధః. ఏవం లఘుసంజ్ఞయైవ లింగజ్ఞానాత్సాఙ్కర్యేఽపి నగ్రంథగౌరవమితిభావః.

అర్థము. త్రిలింగ్యాం=మూఁడులింగములయందు నని చెప్పఁదగిన దిక్కున, 'త్రిషు' అని చెప్పఁబడును. అది యెట్లనిన—'తటం త్రిషు' స్త్రీపుంలింగములను 'మిథున' మని చెప్పుదురు. ఆమిథున మని చెప్పవలసిన దిక్కున 'ద్వయోః' అని చెప్పఁబడును. అది యెట్లన్నను—'అశనిర్ద్వయోః' ద్విత్రిశబ్దములు సామాన్యముగా సంఖ్యేయవాచకములు గాని స్త్రీలింగపుంలింగాది విశేషవాచకములు గావు. అయినను ఈగ్రంథమందు లింగ వాచకములుగానే సంజ్ఞలు చేసినాఁడు గనుక ద్విత్రిశబ్దములు లింగవాచకము లని తెలియునది. ఈప్రకారమే యీగ్రంథమందెల్లసంజ్ఞలు అక్కడక్కడఁ జెప్పఁదగినవస్తువులఁ జెప్పినదిక్కున ద్విత్రిశబ్దములు లింగపరములు గావు. అది యెట్లనిన 'అర్ధరాత్రనిశీథౌ ద్వౌ' అనెడుదిక్కున ద్విశబ్దము అర్ధరాత్రనిశీథశబ్దములకు విశేషణమైయున్నది గనుక లింగవాచకముగాదు. నిషిద్ధలింగం = నిషేధింపఁబడిన లింగ పదము, శేషార్థం = నిషేధింపఁబడని కడమలింగములయందుఁ గల దని చెప్పఁబడును. అది యెట్లనిన— 'ద్వీపోఽస్త్రియామంతరీపం' ఇక్కడ 'అస్త్రియా' మని స్త్రీలింగమును మాత్రము నిషేధించినందున పున్నపుంసకలింగము లౌ నని చెప్పఁబడుచున్నది గనుక గ్రంథలాఘవము. ఇఁకను సులభముగా నర్థము దెలియుటకొఱకు సంజ్ఞలఁ జేయుచున్నాఁడు. 'త్వంతాథాది న పూర్వభాక్' త్వంతాథాది = తుశబ్దము అంతమందుఁ గలశబ్దమును, అథశబ్దము = ఆదియందుఁ గలశబ్దమును, న పూర్వభాక్ = పూర్వపదముతో సంబంధింపదు. ఆపూర్వపదముతో సంబంధింపనిపదములు మూఁడువిధములు. నామపదమును, లింగపదమును, అర్థపదమును. అందు నామపద మెట్లనిన:—'శోభా కాంతిర్ద్యుతి శ్ఛవిః అవశ్యాయస్తు నీహారః' ఇక్కడ తుశబ్దము అంతమందుఁగల అవశ్యాయపదము తననామమునే చెప్పును గాని శోభాదిపదములను జెప్పదు. లింగపద మెట్లనిన—'అంతర్ధావ్యవధాపుంసి త్వంతర్ధిః' ఇక్కడ 'పుంసి తు' అనెడు త్వంతమైనలింగపదము అంతర్ధిశబ్దమునే చెప్పును

గాని అంతర్ధావ్యవధాశబ్దములను జెప్పదు. అర్థపద మెట్లన్నను, 'శాపే త్వభిషంగః' ఇక్కడ త్వన్తమైన శాపశబ్దము అభిషంగ శబ్దమునకు అర్థము గాని ప్లవగశబ్దమునకు అర్థము గాదు. అథాదియైననామపద మెట్లనిన—'ప్రాలేయం మిహికా చాథ హిమానీ హిమసంహతిః' ఇక్కడ అథాదియైనహిమానీశబ్దము హిమసంహతినే చెప్పును గాని ప్రాలేయమిహికాశబ్దములను జెప్పదు. అథాదియైనలింగపద మెట్లనిన—'భార్యా జాయాథ పుంభూమ్ని దారాః' ఇక్కడ అథాదియైనపుంభూమ్ని అనెడులింగపదము దారశబ్దమునే చెప్పును గాని భార్యాజాయాశబ్దములను జెప్పదు. అథాదియైన అర్థపద మెట్లనిన, 'ఏతస్య కలికా గంధఫలీ స్యా దథ కేసరే వకుళో వంజుళః' ఇక్కడ అథాదియైనకేసరశబ్దము తనయర్థమును వకుళవంజుళశబ్దములకుఁ జెప్పును గాని గంధఫలీశబ్దమునకుఁ జెప్పదు. త్వంతమైన నామశబ్దమునకు మఱియొకవిశేషము గలదు. అది యెట్లనిన—'దారాః స్యాత్తు కుటుంబినీ' అనుచోటున 'స్యాత్తు' అని క్రియాంతమం దుండెడు తుశబ్దము. ఆ క్రియాన్వితమైనదారశబ్దము నాకర్షింపుచున్నదై ఆదారశబ్దమునకు పూర్వపదముతోడిసంబంధమును జెప్పక ఉత్తరమైనకుటుంబినీపదముతో సంబంధమును జెప్పుచున్నది; గనుక దారకుటుంబినీశబ్దములు పత్నీవాచకము లాయెను. త్వంతమైనలింగపదమున కింకొకవిశేషము గలదు. ఏమనిన, 'ఘస్రో దినాహనీ వా తు క్లీబే దివసవాసరౌ' ఇక్కడ త్వంతమైన వాశబ్దము క్లీబవిశిష్టమగుచున్నదై దినాహన్శబ్దములను జెప్పక దివసవాసరములకే విధాయకమాయెను. అథశబ్దపర్యాయమైన అథోశబ్ద మాదియందుఁ గలపదమును పూర్వపదముతోడ సంబంధింపదు. అది యెట్లనిన—'అనుక్రోశో ఒప్యథో హసః' 'పోతాధానమథో ఝుషాః' అనుచోట అథశబ్దాదియైనశబ్దము పూర్వపదముతో సంబంధింపదు. 'పుంస్యేవాంధుః ప్రహిః కూప ఉదపానం తు పుంసి వా' అనెడుదిక్కున తుశబ్దము ఉదపానశబ్దమునకు పుంలింగత్వమును నిషేధించుచున్నది. అక్కడ ఉదపానశబ్దమునకు రూపభేదముచేతనే పుంలింగనిషేధము గలుగుచుండఁగా తుశబ్దము వ్యర్థమై 'సిద్ధే సత్యారంభో నియమార్థః' అనెడు న్యాయమువలన

నియమార్థ మగుచున్నది. ఆనియమ మే మనిన, ఉదపానశబ్దము పూర్వపదముతోడ సంబంధింపదు. 'పుంసివా' అనెడుపదముతోడనే సంబంధించును. కూపశబ్ద మన్ననో 'పుంస్యేవ' అనెడు పూర్వనియమముతోడనే సంబంధించును గాని 'పుంసివా' అనుదానితోడ సంబంధించదు. అని యీ ప్రకారముగా నీగ్రంథవ్యవహార మెఱుఁగుటకొఱకు సంజ్ఞలు చేయఁబడెను.

ఈగ్రంథమునందు మూఁడులోకములను జెప్పవలయుఁ గనుకనందు సర్వశ్రేష్ఠము స్వర్గమాటవలన మొదట స్వర్గము చెప్పఁబడెను. తర్వాత తదాశ్రితు లయినదేవసామాన్యులును, గణదేవతలును, దేవతావిశేషములలో యథాశ్రేష్ఠముగా బ్రహ్మవిష్ణురుద్రేంద్రులును సపరివారముగాఁ జెప్పఁబడిరి. ఇంద్రుఁడు పూర్వదిక్పతిగాన నాపర్యాయముననే ఇంద్రాగ్నియమనిర్ఋతివరుణవాయుకుబేరులు చెప్పఁబడిరి. వారిపరివారపరికరములును జెప్పఁబడెను. ఆవెనుక దిక్ప్రస్తావమున నాకాశమును, ఆకాశాధిపతి యైనచంద్రుఁడును, నక్షత్రగ్రహములును, గ్రహాధిపతి యైనసూర్యుఁడును చెప్పఁబడిరి. సూర్యుఁడు కాలకర్త గనుక నాప్రసంగమున ప్రత్యూషాదికాలను, ప్రళయకాలమును చెప్పఁబడెను. ఆపిమ్మట మనుఋషిప్రముఖులు సృష్టికి ధర్మాదులు కారణ మనిరి గనుక నవియును జెప్పఁబడెను. పిదప తద్జ్ఞానహేతువు లైన బుద్ధ్యాదులును, బుద్ధిప్రస్తావమున విషయాదులును, ప్రస్తావమున వచ్చినశబ్దాదులును, నృత్తగీతవాద్యాదులును, దిక్ప్రసంగమున నధోదిక్కైనపాతాళమును, తన్నివాసు లైననాగాదులును, పాతాళసంబంధమైన సముద్రమును, జలమును, జలచరము లైన మత్స్యాదులును, పద్మాదులును జెప్పఁబడెను. ఈరీతిగ స్వర్గపాతాళలోకములను ప్రథమకాండమునందుఁ జెప్పి ద్వితీయకాండమునందు సర్వాధారమైనభూమియును, తదాశ్రితము లైనపురగ్రామగృహాశబరాలయాదులును, శబరాలయము గిరివనసంశ్రయము గనుక పర్వతవనాదులును, తత్సంబంధము లైనయోషధ్యాదులును, తదాశ్రయము లైన సింహవ్యాఘ్రమృగపక్ష్యాదులును, సర్వప్రాణిముఖ్యులైన మనుష్యసామాన్యులును, అందు వర్ణక్రమముగా బ్రహ్మక్షత్రియవైశ్య శూద్రసంకరులును సపరికరముగాఁ జెప్పఁబడిరి. ఆతర్వాత

నీరెండు కాండములయందుఁ జెప్పఁబడినపదార్థములే ప్రకారాంతరమున సుకృత్యాద్యులైన విశేష్యనిఘ్నశబ్దములును, పదార్థసంబంధము లైన కర్త్రాదులును, నానార్థములైన నాకాదిశబ్దములును, అవ్యయములైన ఆజాదులును, లింగప్రతిపాదికం బైన లింగాదిసంగ్రహవర్గమును జెప్పఁబడెను. ఇది యీగ్రంథముయొక్క విషయసంక్షేపము.

అవ.—ఉపోద్ఘాతానన్తరం చికీర్షితం గ్రంథమారభతే స్వరవ్యయమిత్యాదినా.—

* స్వరవ్యయం స్వర్గ నాక త్రిదివ త్రిదశాలయాః,
సురలోకో ద్యో దివౌ (ద్వే) (స్త్రియాం) (క్లీబే) త్రివిష్టపమ్.

స్వర్-అవ్యయం, స్వర్ శబ్దము అవ్యయము స్వర్యతే స్తూయత ఇతి స్వః= పొగడఁబడునది గనుక స్వర్ అనఁబడును. *స్వః శబ్దోప తాపయోః, స్వర్గాదిశబ్దసాహచర్యమువలనఁ గలిగెడి పుంలింగ సందేహనివృత్తికొఱకు 'అవ్యయమ్' అని విశేషవిధి చెప్పఁబడెను. శ్లో. సదృశం త్రిషు లింగేషు సర్వాసు చ విభక్తిషు, వచనేషు చ సర్వేషు యన్న వ్యేతి తదవ్యయమ్. లింగసంఖ్యాకారకేషు న వ్యేతి వివిధరూపం న గచ్ఛతీత్యవ్యయమ్. లింగవిభక్తివచనాదులయందుననేక రూపముల నొందక ఏకరూపముగా నుండును గనుక అవ్యయము. అవ్యయత్వేఽపి స్వర్గనామత్వా దత్ర నిరూపితమ్. స్వర్ శబ్దము అవ్యయమైనను స్వర్గనామ మగుటవలన నిచ్చటఁ జెప్పఁబడెను. అవ్యయ వర్గమందుఁ జెప్పఁదగిన యీశబ్దము నిచ్చటఁ జెప్పుట మంగళార్థ మని కొందఱు. ౧. సుష్ఠు - అర్జ్యతేఽస్మిన్నితి స్వర్గః = ఇచ్చట లెస్సగా సుఖ మనుభవింపఁబడును గనుక స్వర్గము. * అర్జ అర్జనే. ౨. నాకః; కం సుఖం తన్న భవతీత్యకం తన్నాస్త్యత్రేతి నాకః. కము అనఁగా సుఖము అది గానిది అకము - అనఁగా దుఃఖము, ఆదుఃఖ మిచ్చట లేదు గనుక నాకము. ౩. త్రిదివః తృతీయో దివో లోకః త్రిదివః— మూఁడవలోకముగనుక త్రిదివము. హరిహర బ్రహ్మాఖ్యాస్త్రయో దీవ్యంతి క్రీడంత్యత్రేతి వా త్రిదివః - విష్ణుశివబ్రహ్మలు ఇచ్చటఁ గ్రీడింతురు గనుకనైనను త్రిదివము. ౪. త్రిదశానామాలయః త్రిదశాలయః. దేవతలకు నివాసస్థానము గనుక త్రిదశాలయము. ౫. సురాణాం లోకః

సురలోకః. సురలోకము గనుక సురలోకము. ౬. స్వర్గశబ్దము మొదలు సురలోకశబ్దమువఱకు-అకారాంత పుంలింగములు. ద్యోదివ్ శబ్దములు స్త్రీలింగమందు వర్తించును. ద్యౌః, ఓ. దివ్. వ. దీవ్యంత్యస్యామితి ద్యౌః. దివ్. చ. ఇందుఁ గ్రీడింతురు కనుక ద్యౌః; దివ్ అనఁబడును.౭. ౮. తృతీయం విష్టపం=భువనం - త్రివిష్టపమ్. అ-న. మూఁడవలోకము గనుక త్రివిష్టపము. ఈ ౯ స్వర్గముపేళ్లు.

* అమరా నిర్జరా దేవా స్త్రిదశా విబుధా స్సురాః;
సుపర్వాణః సుమనస స్త్రిదివేశా దివౌకసః. ౭
ఆదితేయా దివిషదో లేఖా అదితినందనాః,
ఆదిత్యా ఋభవోఽస్వప్నా అమర్త్యా అమృతాంధసః. ౮
బర్హిర్ముఖాః క్రతుభుజో గీర్వాణా దానవారయః,
బృందారకా దైవతాని (పుంసి వా) దేవతాః (స్త్రియామ్.) ౯

అమరాః-న మ్రియంత ఇత్యమరాః.చావనివారు గనుక అమరులు. మృజ్ ప్రాణత్యాగే. మరః మరణమ్ పచాద్యచ్. నాస్తి మరో యేషామితివా అమరాః. మరః=మరణము, యేషాం=ఎవరికి, నాస్తి=లేదో, తే=వారలు-అమరులు. ౧. నిర్జరాః-న విద్యతే జరా యేషాం తే. ముదిమి లేనివారుగనుక నిర్జరులు. జౄష్ వయోహానౌ. నిరస్తా జరాయైస్తే-ఎవర్ల చేత ముదిమి తిరస్కరింపఁబడెనో వారు నిర్జరులు. జరాయాః నిష్క్రాంతాః-ముదిమివలన విడువఁబడినవారు. ౨. దేవాః - దీవ్యంతీతి దేవాః - క్రీడించువారు గనుక దేవులు. దివ్ క్రీడాదౌ. ౩. త్రిదశాః-ఉత్పత్తి స్థితివినాశాత్మికా స్తిస్రో దశా వయోవస్థా యేషాం తే త్రిదశాః. తదతిరిక్తవయోవస్థా నాస్తీత్యర్థః. అమరా స్సదా పంచవింశతివార్షికా ఇత్యస్తి ప్రమాణమ్. ఉత్పత్తిస్థితినాశములనెడు మూఁడవస్థలు గలిగిన వారు గనుక త్రిదశులు-అనఁగా నుత్పత్తిస్థితినాశకాలములయం దెల్లప్పుడు నిరువదియైదేండ్లవయస్సు గలవారివలె నుందురు గనుక నీయుత్పత్త్యాద్యవస్థలు దప్పఁ దక్కిన వయోవస్థలు లేనివారని తాత్పర్యము. త్రిదశపరిమాణం వయో యేషాం తే-ముప్పదియేండ్లకు లోఁబడిన వయస్సు గలవారు గనుక త్రిదశులు. ౪. విబుధ్యంత ఇతి విబుధాః-విశేషముగా నెఱింగినవారు గనుక విబుధులు. బుధ అవగమనే. ౫.సు

రంతీతి సురాః-ఐశ్వర్యశాలినః. ఐశ్వర్యయుక్తులు గనుక సురలు. సుర ఐశ్వర్యే. సుష్ఠు రాజంత ఇతి వా సురాః - లెస్సగాఁ బ్రకాశించువారు. రాజృ దీప్తౌ. భక్త్యా దత్తం హవిరాదికం సుష్ఠు రాంతి గృహ్ణంతీతి వా సురాః-భక్తిచే నిచ్చినహవిరాదులను లెస్సగా గ్రహించువారు. రా ఆదానే. శుభం రాంతి బ్రువంతీతి వా సురాః-శుభమును జెప్పెడువారు. రై శబ్దే-సముద్రమథనోద్భవా సురా యేషా మస్తీతివా సురాః-సముద్రమందుఁ బుట్టిన అమృతము గలవారు. తదుక్తం 'సురాప్రతిగ్రహాద్దేవాస్సురా ఇత్యభివిశ్రుతా' ఇతి. సుష్ఠువాంఛితం ఫలం రాంతి దదతీతి వా సురాః - లెస్సగా వాంఛితఫలము నిచ్చువారు. రా దానే.

౬. అమరాదిశబ్దములు ౬ అకారాంతపుంలింగములు. సుపర్వాణః. నాంతః. పు. సుష్ఠు. పూరయంతి కామాన్ పాలయంతీతి వా సుపర్వాణః-లెస్సగా నభీష్టముల నిండించువారు-లేక-పాలించువారు గనుక సుపర్వులు. పౄ పాలనపూరణయోః. శోభనం పర్వచరితం యేషాం తే-మంచి చరిత్రముగలవారు. శోభనాని పర్వాణ్యంగుళ్యాదిగ్రంథయో యేషాం తే - మంచిఅంగుళ్యాదిగ్రంథులు గలవారు. శోభనాని పర్వాణ్యుత్సవా యేషామితి వా-శుభకరము లైన యుత్సవములు గలవారు. ౭. సుమనసః-సాంతః-పు. సుష్ఠు మన్వత ఇతి సుమనసః - లెస్సగా నెఱిఁగినవారు గనుక సుమనస్సులు. మన జ్ఞానే. శోభనం మనో యేషాం తే - మంచి మనస్సు గలవారు. ౮ త్రిదివేశాః-త్రిదివస్య ఈశా స్త్రిదివేశాః-స్వర్గమునకుఁ బ్రభువులు. ౯. దివౌకసః స-పు. దివ్ దివం వా ఓకః స్థానం యేషాం తే - స్వర్గము స్థానముగాఁ గలవారు. దివశబ్దము అకారాంతంబును గలదు. శ్లో. 'న శోభతే తేన హి నో వినా పురం మరుత్వతా వృత్రవధే యథా దివం' అని అనిరుద్ధచరిత్రమునందు దివశబ్దము అకారాంతముగఁ బ్రయోగింపఁబడియున్నది. ౧౦. అదితేయాః. అదితేరపత్యాని ఆదితేయాః-అదితికొడుకులు. ౧౧. దివిషదః. ద-పు. దివి సీదంతి వర్తంత ఇతి దివిషదః - స్వర్గమునం దుండువారు. షద్ల విశరణగత్యవసాదనేషు. ౧౨. లేఖాః. గ్రీవాహస్తపాదే ప్రశస్తా లేఖా యేషాం తే లేఖాః - కంఠహస్త పాదములయందు మంచిరేఖలు గలవారు. లిఖ్యంతే ధ్యానార్థం పటాదౌ వా లేఖాః - ధ్యానముకొఱకు

పటాదులయందు వ్రాయఁబడువారు. లిఖ విలేఖనే. ప్రాణినాం శుభాశుభ ఫలం లిఖంతీతి వా-ప్రాణుల శుభాశుభ ఫలమును వ్రాసెడువారు. లిఖ అక్షరవిన్యాసే. ౧౩. అదితేర్నందనాః అదితినందనాః-అదితిదేవిపుత్రులు. ౧౪. ఆదిత్యాః. అదితే రపత్యాని ఆదిత్యాః-అదితికొడుకులు. ౧౫. ఋభవః-ఉ-పు. ఋతేన సత్యేన భవంతీతి ఋభవః, సత్యముతోఁ బుట్టినవారు. ఋః=అదితిః తస్యాం భవంతీతివా ఋభవః, ఋ అనఁగా అదితిదేవి. ఆమెవలన జనించినవారు. ౧౬. అస్వప్నాః నాస్తి స్వప్నో నిద్రా యేషాం తే - నిద్రలేనివారు. ౧౭. అమర్త్యాః న మ్రియంత ఇత్యమర్త్యాః - చావనివారు. మృఙ్ ప్రాణత్యాగే. ౧౮. అమృతాంధసః-స-పు. అమృత మంధోఽన్న మేషాం తే-అమృతము అన్నముగాఁ గలవారు. ౧౯. బర్హిర్ముఖాః. బర్హిరగ్నిర్ముఖం యేషాం తే-అగ్ని యే ముఖముగాఁగలవారు. (అనఁగా నగ్నియందు హోమముచేయఁబడిన హవిరాజ్యాదులవలనఁ దృప్తిఁజెందువారు). ౨౦. క్రతుభుజః-జ-పు. క్రతౌ భుజంత ఇతి క్రతుభుజః-యజ్ఞమందు భుజించువారు. భుజ పాలనాభ్యవహారయోః. ౨౧. గీర్వాణాః. గీరేవ శాపలక్షణా వాణో బాణో యేషాం తే వబయో రభేదః - శాపరూప మైనవాక్కు బాణముగాఁ గలవారు. గిరం వేదశాస్త్రాదిరూపాం వణంతి వ్యాకుర్వంతీతి గీర్వాణాః-వేదశాస్త్రాదిరూప మైనవాక్కును వివేచించి చెప్పువారు. వణ క్వణ శబ్దే. ౨౨. దానవానా మరయః-దానవారయః. ఇ-పు. దానవులకు శత్రువులు. ౨౩. బృందారకాః. శోభనం బృందం యేషాం తే-మంచిసమూహము గలవారు. ౨౪. దైవతాని. అ-న్న. దేవతాః. ఆ. సీ. దేవా ఏవ దేవతాః దేవతాఏవ దైవతాని-దేవులే దేవతలు; దేవతలే దైవతములు. 'పుంసి వా' అనెడి విశేషవిధిచేత దైవతశబ్దము పుంలింగమును గలదు. ఈ ౨౫. దేవత పేళ్లు.

* ఆదిత్య విశ్వ వసవ స్తుషితా భాస్వ రానిలాః,
మహారాజిక సా ధ్యాశ్చ రుద్రాశ్చ (గణదేవతాః). ౧౦

ఆదిత్యాః-ఆదిత్యులు పన్నిద్దఱు-ఇంద్రుఁడు, ధాత, పర్జన్యుఁడు, త్వష్ట, పూష, అర్యముఁడు, భగుఁడు, వివస్వంతుఁడు, విష్ణువు, అంశుమంతుఁడు, వరుణుఁడు, మిత్రుఁడు-అనువారలు. ౧. విశ్వే. శ్రాద్ధా

గ్రే విశంతీతి విశ్వే - శ్రాద్ధాగ్రమందుఁ బ్రవేశించువారు. విశ ప్రవేశనే. - వారలు పదుగురు. వసుబంధులు, క్రతుదక్షులు, కాలకాములు, ధురివిరోచనులు, పురూరవార్ద్రవులు అనువారలు. ౨. వసవః, ఉ-పు. ఆహత్య వసంతీతి వసవః-కూడుకొని యుండువారు. వస నివాసే-వారలెనమండ్రు. ఆపుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, అధ్వరుఁడు, అనిలుఁడు, ప్రత్యూషుఁడు, అనలుఁడు, ప్రభాసుఁడు అనువారలు. 3. తుషితాః. తుష్యంతీతి తుషితాః-సంతోషించువారలు. తుష తుష్టౌ. వారు ముప్పదియాఱుగ్వురు. ౪. భాస్వరాః ప. ఆభాస్వరాః. భాసంతఇతి భాస్వరాః-అంతటప్రకాశించువారు. భాసృ దీప్తౌ-వారు అఱువదినలువురు. ౫. అనిలాః.అనన్యంతే ప్రాణ్యంతే లోకా ఏభి రిత్యనిలాః-వీరిచే లోకములు ప్రాణయుక్తములుగాఁ జేయఁబడును గనుక అనిలులు, అన ప్రాణనే. ఇలాయాం న చరంతీతి వా - భూమియందు సంచరించనివారు. వారు ౪౯ండ్రు. ౬. మహారాజికాః. మహతీ రాజిః పఙ్క్తి- ర్యేషాం తే-అధిక మైన పఙ్క్తి గలవారు. వారు ౨౨౦. మహారాజశబ్దో యేషాం తే-మహారాజు లనెడిశబ్దము గలవారు. ౭. సాధ్యాః. సాధ్యంతే ఆరాధ్యంత ఇతి సాధ్యాః-ఆరాధింపఁ బడువారు. సాధ్యం సిద్ధిర్యేషా మస్తీతివా-సిద్ధి గలవారు. రాధ సాధ సంసిద్ధౌ. వారు ౧౨రు. మనుఁడు, హనుమంతుఁడు, విష్ణువు, ధర్ముఁడు, నారాయణుఁడు మొదలగువారు. ౮. రుద్రాః రోదయంత్యసురానితిరుద్రాః - దుష్టుల దుఃఖింపఁజేయువారు. రుదిర్ అశ్రువిమోచనే. రుజం దుఃఖం ద్రావయంతీతివా-దుఃఖమును బోఁగొట్టువారు. ద్రా కుత్సాయాం గతౌ. రుతం వేదాత్మకం శబ్దం కల్పాదౌ రువంతీతి వా-కల్పాదియందు వేదస్వరూపమైనశబ్దమును బలుకువారు. రుశబ్దే-వీరు ౧౧ ద్రు. అజుఁడు, ఏకపాదుఁడు, అహిర్బుధ్న్యుఁడు, త్వష్ట, రుద్రుఁడు, హరుఁడు, శంభుఁడు, త్ర్యంబకుఁడు, అపరాజితుఁడు, ఈశానుఁడు, త్రిభువనుఁడు అనువారలు ఈ ౯ గణదేవతలపేళ్లు.

* విద్యాధరోఽప్సరో యక్ష రక్షో గంధర్వ కింనరాః,
పిశాచో గుహ్యక స్సిద్ధో భూతోఽమీ దేవయోనయః. ౧౧

విద్యాధరః. విద్యాయాః గుటికాఞ్జనాదివిషయిణ్యాః ధరాః ధారకాః-గుటికాంజనాదివిద్యలను ధరించినజీమూతవాహనుఁడు మొదలయినవారు. ఈశబ్దము స్థలాంతరమందుఁ జెప్పఁబడనిది గనుక లింగభేదము దెలియుటకై సమాసముగాఁ జెప్పక జాతివివక్షచే 'విద్యాధరః' అని యేకవచనముగాఁ జెప్పఁబడెను. అప్సరఃప్రభృతిశబ్దములు స్థలాంతరమందు లింగభేదము దెలియునట్లు చెప్పఁబడియున్నవి గనుక నిచ్చట ద్వంద్వసమాసముగాఁ జెప్పఁబడినవి. ౧. అద్భ్యస్సరన్తీతి అప్సరసః-నీటివలనఁ బుట్టినవారు అప్సరసలు. ఊర్వశీప్రభృతులు. ౨. యక్ష్యంతే పూజ్యంతే యక్షాః-పూజింపఁబడువారు. యక్షులు కుబేరాదులు. యక్ష పూజాయాం. 3. రక్ష్యన్తేభ్యో రక్షాంసి - రక్ష పాలనే. వీరినుండి జంతువులు కాపాడఁబడును గాన రక్షస్సులు. విభీషణాదులు. ౪. సౌరభం గన్ధం అర్వన్తి గన్ధర్వాః - సువాసనను పొందువారు. అర్వ గతౌ - గంధర్వులు. హాహాహూహూప్రభృతులు. ౫. అశ్వముఖత్వా త్కుత్సితా నరాః కింనరాః-గుఱ్ఱపుమోము గలవారుగాన ఏవగింపఁదగినవారు కిన్నరులు. ౬. పిశాచాదిశబ్దములు ఇతరస్థలమందుఁ జెప్పఁబడనివి గనుక విద్యాధరశబ్దమువలె లింగభేదము దెలియుటకై జాతివివక్షచేత నేకవచనముగాఁ జెప్పఁబడినవి. పిశిత మశ్నంతీతి పిశాచాః-మాంసమును భుజించువారు - కుబేరానుచరులు. అశ భోజనే. ౭. గుహ్యకః. నిధీ న్గూహంతీతి గుహ్యకాః - నిధులఁ గాచువారు. గుహూ సంవరణే. ప్రాయేణ గుహ్యం కుత్సితం కాయంతి వదంతీతి వా-తఱుచుగాఁ గుత్సితముం బలికెడువారు. మాణిభద్రుఁడు మొదలైననిధిపాలకులు. కై శబ్దే. ౮. సిద్ధః. అణిమాదిసిద్ధిర్యేషామస్తీతి సిద్ధాః-అణిమాదిసిద్ధి గలవారు. విశ్వావసు ప్రభృతులు. ౯. భూతః. భవన్తి ఇష్టం ప్రాప్నువంతీతి భూతాః-బాలగ్రహాదయః - ఇష్టము నొందెడిబాలగ్రహాదులు. భూ ప్రాప్తౌ. ౧౦. అమీ దేవయోనయః-దేవా ఏవ యోనిరుత్పత్తిస్థానం యేషాం తే; అమీ=వీరు, దేవయోనయః=దేవతలే యుత్పత్తిస్థానముగాఁగలవారు. అనఁగా దేవతలవలనఁ బుట్టినవారు. ఈ ౧౦. దేవతాభేదముల పేళ్లు.

* అసురా దైత్య దైతేయ దనుజేంద్రారి దానవాః,
శుక్రశిష్యా దితిసుతాః పూర్వదేవాః సురద్విషః. ౧౨

అసురాః. న విద్యతే సురా యేషాం తే-అమృతము లేనివారు. సురేభ్యోఽన్యే వా-దేవతలు గానివారు. యజ్ఞభాగాన్నిరస్యంత ఇతి

వా - యజ్ఞభాగమువలనఁ ద్రోయఁబడినవారు. అసు క్షేపణే. అసూన్ ప్రాణాన్ రాంతి గృహ్ణంతీతివా-ప్రాణములఁ గొనువారు. రా ఆదానే. ౧. దైత్యాః. దైతేయాః. దితేరపత్యాని దైత్యాః. దైతేయాశ్చ - దితికొడుకులు. ౨. ౩. దనుజాః. దానవాః, దనోర్జాతా దనుజా. దానవాశ్చ - దనువనెడిస్త్రీవలనఁ బుట్టినవారు. దైత్యదానవులకు భేదము గలిగియున్నను అసురత్వసామాన్యముచేత నభేదకథనము. ౪. ౫. ఇంద్రస్యారయః ఇంద్రారయః-ఇ. పు. ఇంద్రునికి శత్రువులు. ౬. శుక్రస్య శిష్యాః శుక్రశిష్యాః-శుక్రునికి శిష్యులు. ౭. దితేః సుతాః దితిసుతాః-దితికొడుకులు. ౮. పూర్వం దేవపదేస్థితాః పూర్వదేవాః-పూర్వకాలమందు దేవపదమునందున్నవారు. ౯. సురాన్ ద్విషంతీతి సురద్విషః-ష-పు. దేవతలను ద్వేషించువారు. ద్విష అప్రీతౌ. ఈ ౧౦ రాక్షసుల పేళ్లు

* సర్వజ్ఞః సుగతో బుద్ధో ధర్మరాజ స్తథాగతః,
సమంతభద్రో భగవా న్మారజి ల్లోకజి జ్జినః. ౧౩
షడభిజ్ఞో దశబలోఽద్వయవాదీ వినాయకః,
మునీంద్రః శ్రీఘనః శాస్తా మునిః-

సర్వజ్ఞః. సర్వంజానాతీతి సర్వజ్ఞః - సమస్తము నెఱింగినవాఁడు. జ్ఞా అవబోధనే. ౧. సుగతః. శోభనం గతం జ్ఞానమస్య సుగతః-మంచి జ్ఞానము గలవాఁడు. సుష్ఠు అపునరావృత్త్యా మోక్షం గతః- లెస్సగా పునరావృత్తిలేక మోక్షమును బొందినవాఁడు. ౨. బుద్ధః. సర్వం క్షణికం బుధ్యతే బుద్ధః-సమస్తమును క్షణికముగాఁ దలంచువాఁడు. బుధ అవగమనే. ప్రశస్తా బుద్ధి ర్యస్య సః బుద్ధః-మంచి బుద్ధి గలవాఁడు. ౩. ధర్మరాజః. ధర్మస్య సత్యాహింసాదేః రాజా-సత్యము అహింస మొదలుగాఁ గలధర్మములకు రాజు. ౪. తథాగతః. యథా పునరావృత్తి ర్నభవతి తథా మోక్షం గతః - ఎట్లు పునరావృత్తి గలుగదో అట్లు మోక్షమునొందినవాఁడు. తథా సమ్యగ్గతంజ్ఞాన మస్యేతి తథాగతః - మంచిజ్ఞానముగలవాఁడు. యథామునయో మోక్షం గతా స్తథామోక్షం గత ఇతివా - మునులెట్లు మోక్షమును బొందిరో అట్లు మోక్షమును బొందినవాఁడు. ౫. సమంతభద్రః. సమంతతః పుణ్యసంభారాత్ జ్ఞాన

సంభారాచ్చ భద్రః శ్రేష్ఠః - పుణ్యసంభారమువలనను జ్ఞానసంభారమువలనను శ్రేష్ఠుఁడు. సమంతం సంపూర్ణం భద్రం మంగళమస్యేతి వా-సంపూర్ణమైనశుభము గలవాఁడు. ౬. భగవాన్. త-పు. శ్లో. "మాహాత్మ్యస్య సమగ్రస్యధైర్యస్య యశస శ్శ్రియః, జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ" ఇత్యుక్తభగోఽస్యాస్తీతి. భగవాన్-సంపూర్ణమైనమాహాత్మ్యము, ధైర్యము,కీర్తి,సంపద, జ్ఞానము, వైరాగ్యము అనునివి ౬ భగ మని చెప్పఁబడును అది గలవాఁడు. ౭. మారం మన్మథం జయతీతి మారజిత్ -త. పు. మన్మథుని జయించినవాఁడు. మారాన్ కామక్రోధాదీన్ జయతి వా-కామక్రోధాదులను జయించినవాఁడు. బౌద్ధాస్తు స్కంధమారః క్లేశమారో మృత్యుమారో దేవపుత్ర మారశ్చేతి చతురో మారానాహుః. తాన్ జయతీతివా-బౌద్ధులచేఁ జెప్పఁబడెడు స్కంధమారాదుల జయించినవాఁడు. ౮. లోకజిత్ లోకం తపసాజయతీతి-లోకమును తపస్సుచే జయించినవాఁడు. ౯. జినః. జయతి భవం జినః-సంసారమును జయించెడివాఁడు. జి జయే. ౧౦. షట్ అభిజ్ఞాః యస్యసః షడభిజ్ఞః-దివ్యదృష్టి, దివ్యశ్రోత్రము, పూర్వనివాసానుస్మృతి, పరచిత్తజ్ఞానము, అప్రత్యక్షవిషయజ్ఞానము, వియద్గమనాగమనవ్యూహాదిలక్షణమైనబుద్ధి అనునీయాఱుఅభిజ్ఞలు గలవాఁడు. ౧౧. దశబలః. దశ బలాని బుద్ధ్యాదీని యస్యసః-బుద్ధి, క్షాంతి, వీర్యము, ధ్యానము, జ్ఞానము, కృప, శీలము, బలము, దానము, ఉపేక్ష అనెడు పదిబలములు గలవాఁడు. ౧౨. అద్వయం జీవాత్మపరమాత్మనోరభేదం వదతీతి అద్వయవాదీ-న-పు. జీవాత్మపరమాత్మలకు నభేదమును జెప్పెడువాఁడు. వద వ్యక్తాయాం వాచి. ౧౩. వినాయకః. సర్వాన్ వినయతి హిత మనుశాస్తీతి వినాయకః - ప్రాణులకు హితమును బోధించువాఁడు. ణీఞ్ ప్రాపణే. ౧౪. మునీంద్రః. మునీనా మింద్రః శ్రేష్ఠః - మునులలో శ్రేష్ఠుఁడు. ౧౫. శ్రీఘనః. శ్రియా యోగవిభూత్యా ఘనః పూర్ణః - యోగసంపదచేత నధికుఁడు. ౧౬. శాస్తా. ఋ-పు. దుష్టాన్ శాస్తి శిక్షతీతి శాస్తా-దుష్టులను శిక్షించువాఁడు. శాసు అనుశిష్టౌ. ౧౭. మునిః ఇ-పు. సర్వధర్మాణాం మననాన్మునిః - సర్వధర్మముల నెఱుంగుటవలన ముని. మన అవబోధనే. ఈ ౧౮ బుద్ధదేవుని పేళ్లు.

* శాక్యమునిస్తు యః. ౧౪
స శాక్యసింహ స్సర్వార్థసిద్ధ శ్శౌద్ధోదనిశ్చ సః,
గౌతమ శ్చార్కబంధుశ్చ మాయాదేవీసుతశ్చ సః. ౧౫

శాక్యమునిః ఇ-పు. శాకవనవాసిత్వాచ్ఛాక్యః. శాక్యశ్చాసౌ మునిశ్చ శాక్యమునిః. శాకవృక్షప్రతిచ్ఛన్నం వాసం యస్మాచ్చ చక్రిరే, తస్మాదిక్ష్వాకువంశ్యాస్తే శాక్యా ఇతి భువి స్మృతాః. శాకవనమం దుండువాఁడు. శకదేశేషు జాతో మునిః-శకదేశములయందుఁ బుట్టిన ముని. ౧. శాక్యసింహః. శాక్యేషు సింహః శ్రేష్ఠః - శాక్యులలో శ్రేష్ఠుఁడు. ౨. సర్వార్థసిద్ధః. సర్వార్థేషు సిద్ధో నిష్పన్నః - అన్నిపనుల యందుఁ గృతార్థుఁ డైనవాఁడు. 3. శౌద్ధోదనిః. ఇ-పు. శుద్ధం న్యాయ పరిశుద్ధం ఓదనం భుఙ్క్తే- శుద్ధోదనః, తస్యాపత్యం శౌద్ధోదనిః-న్యాయ పరిశుద్ధ మైనఅన్నమును భుజించువానికొడుకు. ౪. గౌతమః. గౌతమస్య శిష్యా శ్శాక్యా గౌతమా ఇత్యుచ్యతే, తద్వంశావతీర్ణత్వా ద్బుద్ధోఽపి గౌతమః-గౌతమమునిశిష్యులు గనుక శాక్యులు గౌతములు. ఆ వంశమందుఁ బుట్టినవాఁడు. ౫. అర్కవంశత్వాత్ అర్కబంధుః. ఉ-పు. సూర్యవంశమున జనించుటవలన అర్కబంధువు. ౬. మాయాదేవ్యాస్సుతః మాయాదేవీసుత - మాయాదేవికొడుకు. ఈ ౭ శాక్యమునిపేళ్లు.

* బ్రహ్మాత్మభూః సురజ్యేష్ఠః పరమేష్ఠీ పితామహః,
హిరణ్యగర్భో లోకేశ స్స్వయంభూ శ్చతురాననః. ౧౬
ధా తాబ్జయోని ర్ద్రుహిణో విరిఞ్చిః కమలాసనః,
స్రష్టా ప్రజాపతి ర్వేధా విధాతా విశ్వసృ డ్విధిః. ౧౭
(శతానన్ద శ్శతధృతి ర్విరిఞ్చోఽజో విరిఞ్చనః.)

బ్రహ్మా. న-పు. బృంహతి వర్ధయతి ప్రజా ఇతి బ్రహ్మా-ప్రజలను వృద్ధిఁబొందించువాఁడు. బృహి వృద్ధౌ. ౧.ఆత్మభూః. ఊ-పు. ఆత్మనా భవతీ త్యాత్మభూః-తనంతటఁ బుట్టినవాఁడు. ౨. సురాణాం జ్యేష్ఠః సురజ్యేష్ఠః - దేవతలలోఁ బెద్దవాఁడు. 3. పరమే ఉత్కృష్టే పదే బ్రహ్మలోకాఖ్యే తిష్ఠతీతి పరమేష్ఠీ - న-పు. ఉత్కృష్టస్థానమం దుండెడువాఁడు. ష్ఠా గతినివృత్తౌ. ౪. పితామహః. పితౄణాం పితా - పితౄణా మపి

జనయి తేత్యర్థః. పిత (తండ్రు)లఁ బుట్టించినవాఁడు. ౫. హిరణ్యగర్భః. హిరణ్మయో గర్భో యస్యసః హిరణ్యగర్భః - హిరణ్యమయ మైన గర్భము గలవాఁడు. హిరణ్యం గర్భే యస్యేతి వా-గర్భమందుహిరణ్యము గలవాఁడు. ౬. లోకేశః. లోకానాం చతుర్దశలోకానా మీశః-పదునాల్గులోకములకు ప్రభువైనవాఁడు. ౭. స్వయంభూః. ఊ-పు. స్వయం భవతీతి స్వయంభూః-తనంతటనే పుట్టినవాఁడు. భూ సత్తాయాం. ౮. చతురాననః. చత్వారి ఆననాని యస్య సః-నాలుగుముఖములు గలవాఁడు. ౯. ధాతా. ఋ. పు. సర్వం దధాతీతి ధాతా - సమస్తమునుధరించినవాఁడు. డుధాఞ్ ధారణపోషణయోః. ౧౦. అబ్జయోనిః. ఇ-పు. అబ్జం విష్ణునాభికమలం యోని రుత్పత్తిస్థానం యస్యసః-విష్ణునాభికమలమే ఉత్పత్తిస్థానముగాఁ గలవాఁడు. ౧౧. ద్రుహిణః. ద్రుహ్యతి హింసత్యసురేభ్యో ద్రుహిణః-అసురులకు హింసచేయువాఁడు. ద్రుహ జిఘాంసాయాం. ౧౨. విరించిః-ఇ-పు. విరచయతి భూతాని విరించిః-భూతములను సృజించు వాఁడు. విభిః హంసైః రిచ్యతే ఉహ్యతఇతి వా-విశబ్దము పక్షి వాచకము గనుక హంసలచేత వహింపఁబడువాఁడు. ౧3. కమలాసనః. కమలం ఆసనం యస్య సః-కమలము ఆసనముగాఁ గలవాఁడు. ౧౪. సృజతీతి స్రష్టా. ఋ-పు. సృజించువాఁడు. సృజ విసర్గే. ౧౫. ప్రజానాం పతిః, ప్రజాపతిః. ఇ-పు. ప్రజలకుఁ బ్రభువు. ౧౬. విధతి సృజతీతి వేధాః-స-పు. సృజించువాఁడు. విధ విధానే. ౧౭. విదధాతి సర్వం విధాతా-ఋ-పు. సర్వముఁ జేయువాఁడు. డు ధాఞ్ ధారణపోషణయోః. ౧౮. విశ్వం సృజతీతి విశ్వసృట్ - జ-పు. విశ్వమును సృజించువాఁడు. సృజ విసర్గే. ౧౯. విదధాతీతి విధిః-ఇ-పు. సర్వముఁ జేయువాఁడు. ఈ ౨౦. బ్రహ్మపేళ్లు.

* విష్ణు ర్నారాయణః కృష్ణో వైకుంఠో విష్టరశ్రవాః,
దామోదరో హృషీకేశః కేశవో మాధవః స్వభూః. ౧౮
దైత్యారిః పుండరీకాక్షో గోవిందో గరుడధ్వజః,
పీతాంబరోఽచ్యుతః శార్ఙ్గీ విష్వక్సేనో జనార్దనః. ౧౯
ఉపేంద్ర ఇంద్రావరజ శ్చక్రపాణి శ్చతుర్భుజః,
పద్మనాభో మధురిపు ర్వాసుదేవ స్త్రివిక్రమః. ౨౦

దేవకీనందన శ్శౌరిః శ్రీపతిః పురుషోత్తమః,
వనమాలీ బలిధ్వంసీ కంసారాతి రధోక్షజః. ౨౧
విశ్వంభరః కైటభజి ద్విధుః శ్రీవత్సలాంఛనః,
[గదాగ్రజో ముంజకేశో దాశార్హో దశరూపభృత్].

విష్ణుః. ఉ-పు. విశ్వం వేవేష్టి వ్యాప్నోతీతి విష్ణుః - విశ్వమును వ్యాపించియుండువాఁడు. విష్ల వ్యాప్తౌ. ౧. నారాయణః. నరస్యేదంనారం అవతారేషు నారం వపురయత ఇతి నారాయణః-నరసంబంధమైన శరీరము నారము. అవతారములయందు నరశరీరమునుబొందువాఁడు. అయ గతౌ. నారా ఆపః అయనం స్థానం యస్యసః-నారమనఁగా జలము అది స్థానముగాఁ గలవాఁడు. నరసమూహో నారం తస్యాయనమితి వా, తదయనమస్యేతివా-నరసమూహమునకు స్థానమయినవాఁడు. లేక నరసమూహము నివాసముగాఁగలవాఁడు. రా శ్శబ్దః అయంతే నిర్గచ్ఛంతే యస్మా త్సనారాయణః. రాయణాదన్యః అరాయణః, అరాయణోనభవతీతి నారాయణః-శబ్దగమ్య ఇత్యర్థః-ఎవనివలన శబ్దములు బయలువెడలుచున్నవో అతఁడు రాయణుఁడు. రాయణుఁడు గానివాఁడు అరాయణుఁడు. అరాయణుఁడు గానివాఁడు నారాయణుఁడు. అనఁగా శబ్దగమ్యుఁడనుట. రై శబ్దే. ౨. కృష్ణః. సర్వంకరోతీతి కృష్ణః - అన్నిటిని జేయువాఁడు. డుకృఞ్ కరణే. దైత్యాన్ కర్షతీతి వా-దైత్యులను నలిపివేయువాఁడు.కృష్ణ విలేఖనే-కృష్ణవర్ణత్వాద్వా-కృష్ణవర్ణుఁడు గనుకకృష్ణుఁడు. ౩. వైకుంఠః. కస్మింశ్చిన్మన్వంతరే వికుంఠాయాంమాతరి జాతత్వాద్వైకుంఠః - ఒకానొకమన్వంతరమున వికుంఠ యనుతల్లియందు నవతరించెఁ గావున వైకుంఠుఁడు. ౪. విష్టరశ్రవాః. స-పు. విష్టరే ఇవ శ్రవసీ కర్ణౌ యస్య సః-దర్భముడివంటి చెవులు గలవాఁడు. విష్టరే అశ్వత్థతరౌ శ్రూయత ఇతివా-అశ్వత్థవృక్షమునందు వినఁబడువాఁడు. విష్టరాకారో రోమావర్తః శ్రవసి యస్యసః - విష్టరాకారమైనరోమావర్తము చెవియందుగలవాఁడు. విష్టరంవ్యాపనశీలం శ్రవః కీర్తిర్యస్యసః-వ్యాపనశీలమైన కీర్తిగలవాఁడు. ౫. దామోదరః. ఉదరే దామయస్యేతిదామోదరః-ఉదరమందు తులసిమాలిక గలవాఁడు. దామ్నా ఉదరే మాత్రా బద్ధః-బాల్యమందు యశోదచేత పలుపున నుదరమందుఁ గట్టఁబడిన

వాఁడు. ౬. హృషీకేశః. హృషీకాణా మింద్రియాణామీశః-ఇంద్రియములకు నీశ్వరుఁడు. ౭. కేశవః. శోభనాః కేశాః యస్యసః-మంచివెండ్రుకలు గలవాఁడు. కేశిన మసురం హతవానితి-కేశి యనునసురుని జంపినవాఁడు. కశ్చ ఈశశ్చ కేశౌ, తావస్మిన్ స్త ఇతి వా. తదుక్తం. శ్లో. క ఇతి బ్రహ్మణో నామ ఈశోఽహం సర్వదేహినాం, ఆవాం తవాంగే సంభూతౌ తస్మాత్కేశవనామవానితి హరివంశే-బ్రహ్మరుద్రులు ఈయనయందు జనించిరిగనుక కేశవుఁడు. కశ్చ అశ్చ ఈశశ్చ కేశాః, తే సంత్యస్మిన్నితి కేచిత్ - బ్రహ్మవిష్ణురుద్రులు ఈయనయం దుండుటవలనఁ గేశవుఁ డని కొందఱు. ౮. మాధవః. మాయాః లక్ష్మ్యాః ధవః - లక్ష్మీదేవికిభర్త. యదోర్జ్యాయా న్పుత్రో మధుః, తద్వంశజత్వా న్మాధవః - యదువనెడివాని పెద్దకొడుకు మధుఁడు; అతనివంశమునఁ బుట్టినవాఁడు. మధూయతే శత్రూనితివా-శత్రువులఁ గంపింపఁ జేయువాఁడు. ధూఞ్ కంపనే. ౯. స్వభూః. ఊ-పు. స్వే నాత్మనా జాయత ఇతి స్వభూః-తనంతఁదానే పుట్టినవాఁడు. ౧౦. దైత్యానామరిః దైత్యారిః-ఇ-పు. దైత్యులకు శత్రువు. ౧౧. పుండరీకాక్షః. పుండరీకే ఇవ అక్షిణీ యస్య సః-తెల్లదామరవంటి కన్నులు గలవాఁడు. పుండరీకం హృత్కమలం అక్ష్ణోతి వ్యాప్నోతీతివా - హృదయకమలమును వ్యాపించియుండువాఁడు. అక్షూ వ్యాప్తౌ. ౧౨. గోవిందః. భూమిం ధేనుం స్వర్గం వేదం వా విన్దతి ఇతి గోవిందః - భూమిగాని, గోవునుగాని, స్వర్గమునుగాని, వేదమును గాని పొందెడువాఁడు. ౧౩. గరుడధ్వజః. గరుడః ధ్వజః యస్య సః - గరుత్మంతుఁడే ధ్వజముగాఁగలవాఁడు. ౧౪. పీతాంబరః. పీత మంబరం యస్యసః - పచ్చనివలువ గలవాఁడు. ౧౫. అచ్యుతః. నాస్తి చ్యుతం స్ఖలనం స్వపదా ద్యస్యసః - తన చోటునుండి భ్రంశము నొందనివాఁడు. ౧౬. శృంగస్య వికారః శార్ఙ్గం ధనుః. తదస్యాస్తీతి శార్ఙ్గీ - న. పు. శార్ఙ్గ మనెడివిల్లు గలవాఁడు. ౧౭. విష్వక్సేనః. విష్వ క్సమంతతః వ్యాప్తా సేనా యస్య సః - అంతట వ్యాపించినసేన గలవాఁడు. ౧౮. జనార్దనః. సముద్రమధ్యవర్తినో జననామ్నోఽసురా నర్దితవానితి జనార్దనః-సముద్రమధ్యమం దుండెడు జనులనెడు నసురులఁ బీడించినవాఁడు. ప్రళయకాలే జనా న్సర్వానపి అర

యతీతి వా జనార్దనః - ప్రళయకాలమం దెల్లజనులను బీడించువాఁడు. అర్దపీడనే. ౧౯. ఉపేంద్రః. ఇంద్ర ముపగతః అనుజత్వా దుపేంద్రః-ఇంద్రునికి తమ్ముఁడుగనుక ఉపేంద్రుఁడు. ఇంద్రరక్షణాయ తత్సమీపే స్థితో వా-ఇంద్రుని రక్షించుటకై అతనియొద్ద నున్నవాఁడు. ఇంద్రలోకా దుపరితిష్ఠతీతి వా ఉపేంద్రః-ఇంద్రలోకమునకంటె పైలోకమందుండువాఁడు. ౨౦. ఇంద్రస్య అవరజః. ఇంద్రావరజః-ఇంద్రునికిఁ దమ్ముఁడు. ౨౧. చక్రపాణిః. ఇ-పు. చక్రం పాణౌ యస్యసః - చక్రము హస్తమునందుఁ గలవాఁడు. ౨౨. చతుర్భుజః. చత్వారో భుజా యస్యసః - నాలుగుభుజములు గలవాఁడు. ౨౩. పద్మనాభః. పద్మం నాభౌ యస్యసః-పద్మము నాభియందు గలవాఁడు. ౨౪. మధో రసురస్య రిపుః మధురిపుః - ఉ - పు. మధు వనెడిరాక్షసునికి శత్రువు. ౨౫. వాసుదేవః. వసుదేవ స్యాపత్యం పుమాన్ - వసుదేవుని కుమారుఁడు. వసంత్యస్మిన్ జగంతీతి వాసుః - వాసుశ్చాసౌ దేవశ్చ వాసుదేవః - అన్ని జగములు తనయందుఁ గలదేవుఁడు. వస నివాసే. జగతి వస త్యయమితివా - జగమున నంతట నుండుదేవుఁడు. తదుక్తం. శ్లో. వస త్యాత్మా జగత్యత్ర తస్మి న్వసతి వా జగత్, స వాసుదేవ ఇత్యాది. ౨౬. త్రివిక్రమః, బలిబంధనకాలే త్రిషు లోకేషు త్రయో విక్రమాః పాదన్యాసాః యస్య సః - బలిబంధనకాలమందు మూఁడులోకములను మూఁడడుగులచేఁ గప్పినవాఁడు. క్రము పాదవిక్షేపే. ౨౭. దేవక్యాః నందనః దేవకీనందనః - దేవకీదేవికొమారుఁడు. ౨౮. శూర ఇతి వసుదేవస్య పితా తస్య గోత్రాపత్యం శౌరిః - ఇ. పు. శూరుఁడనఁగా వసుదేవునితండ్రి, అతని మనుమఁడు. ౨౯. శ్రీపతిః. ఇ - పు. శ్రియః లక్ష్మ్యాః పతిః-లక్ష్మీదేవికి భర్త. ౩౦. పురుషే షూత్తమః పురుషోత్తమః - పురుషులయందుత్తముఁడు. ౩౧. వనమాలీ. న. పు. శ్లో. ఆపాదపద్మం యా మాలా వనమాలేతి సా మతా, ఇతి కళిఙ్గః. సా అస్యాస్తీతి వనమాలీ-పాదములదాఁక వ్రేలెడు పుష్పమాలిక గలవాఁడు. ౩౨. బలిధ్వంసీ. న-పు. బలినం ధ్వంసితుం శీలమస్యేతి-బలి నణఁచినవాఁడు. ధ్వంసు అవస్రంసనే. ౩౩. కంసారాతిః. ఇ - పు. కంసస్య అరాతిః - కంసుని శత్రువు. ౩౪. అధోక్షజః, అధఃకృతాని అక్షాణీంద్రియాణి యస్మిన్ కర్మణి తదయథా తథా

జాతః. తదుక్తం. శ్లో. 'యస్యేంద్రియం ప్రమథితుం ప్రమదా న శక్తా' ఇతి-ఇంద్రియములను అధఃకరించి జనించినవాఁడు. అధోక్షాణాం జితేంద్రియాణాం జాయతే ప్రత్యక్షీభవతీతి వా అధోక్షజః-జితేంద్రియులకు ప్రత్యక్ష మగువాఁడు. అధఃకృతం అక్షజం ఇంద్రియజన్యజ్ఞానం యేనేతి వా - ఇంద్రియజన్యజ్ఞానమును అధఃకరించినవాఁడు. ౩౫. విశ్వంభరః. విశ్వం బిభర్తీతి విశ్వంభరః-విశ్వమును భరించినవాఁడు. ౩౬. కైటభజిత్. త-పు. కైటభమసురం జితవాన్ - కైటభుఁ డనెడియసురుని జయించినవాఁడు. జి జయే. ౩౭. విధుః ఉ-పు. విధ్యతి ప్రత్యర్థిన ఇతి విధుః-శత్రువులను వ్యథపెట్టువాఁడు. ౩౮. శ్రీవత్సలాంఛనః. శ్రీవత్సోనామ వక్షఃస్థలే మహాపురుషలక్షణో రోమావర్తవిశేషః సఏవ లాఞ్ఛనం యస్యసః - వక్షస్స్థలమందు మహాపురుషలక్షణమైన శ్రీవత్స మనెడు మచ్చ గుఱుతుగాఁ గలవాఁడు - ఈ ౩౯ విష్ణుదేవుని పేళ్లు.

* వసుదేవోఽస్య జనక స్సఏవ వానకదుందుభిః. ౨౨

అస్య=ఈ కృష్ణదేవునియొక్క, జనకః=తండ్రి, వసుదేవః = వసుదేవుఁడు, సఏవ=ఆవసుదేవుఁడే, ఆనకదుందుభిః = ఆనకదుందుభి యనఁబడును. వసుదేవః. వసుభి ర్ధనై ర్దీవ్యత ఇతి వసుదేవః-ధనములచేఁ బ్రకాశించువాఁడు. ౧. ఆనకదుందుభిః. ఇ-పు. అస్య జన్మకాలే దేవతాభి రానకాశ్చ దుందుభయశ్చ వాదితా ఇత్యానకదుందుభిః - ఇతని జన్మకాలమున దేవతలచేత ఆనకములును, దుందుభులును వాయింపఁబడినవి. ౨. వసుదేవుని పేళ్లు.

* బలభద్రః ప్రలంబఘ్నో బలదేవోఽచ్యుతాగ్రజః,
రేవతీరమణో రామః కామపాలో హలాయుధః. ౨౩
నీలాంబరో రౌహిణేయ స్తాలాంకో ముసలీ హలీ,
సంకర్షణ స్సీరపాణిః కాళిందీభేదనో బలః. ౨౪

బలభద్రః. బలేన భద్రః శ్రేష్ఠః - బలముచేత శ్రేష్ఠుఁడు. ౧. ప్రలంబఘ్నః. ప్రలంబ మసురం హతవాన్ - ప్రలంబుఁ డనురాక్షసుని జంపినవాఁడు. ౨. బలేన దీవ్యతీతి బలదేవః-బలముచేతఁ బ్రకాశించువాఁడు. ౩. అచ్యుతాగ్రజః. అచ్యుత స్యాగ్రజో జ్యేష్ఠః-అచ్యుతునికి అన్న. ౪. రేవతీరమణః. రేవత్యాః రమణః పతిః-రేవతీదేవికి భర్త. ౫.

రామః. రమయతి మోదయతి రూపసంపదేతి రామః - రూపసంపద చేత సంతోషింపఁజేయువాఁడు. రము క్రీడాయాం. ౬. కామపాలః. భక్త కామాన్పాలయతీతి కామపాలః - భక్తులకోరికలను దీర్చువాఁడు. కామం స్మరం పాలయతి ఆత్మజత్వాత్కామపాలః - కొమారుఁడగుట వలన మన్మథునిఁ బాలించువాఁడు. ౭. హలాయుధః. హలం లాంగలం ఆయుధం యస్య సః - నాఁగేలు ఆయుధముగాఁ గలవాఁడు ౮. నీలాంబరః. నీల మంబరం వాసో యస్యసః-నల్లనివలువ గలవాఁడు. ౯. రౌహిణేయః. రోహిణ్యా అపత్యం-రోహిణీదేవికొడుకు. ౧౦. తాలాంకః. తాల వృక్షాకృతి రంకో ధ్వజో యస్యసః - తాళవృక్షాకార మైనధ్వజము గలవాఁడు. ౧౧. ముసల మాయుధ మస్యాస్తీతి ముసలీ. న-పు. రోఁకలి ఆయుధముగాఁ గలవాఁడు. ౧౨. హల మస్యాస్తీతి హలీ. న-పు. నాఁగలి యాయుధముగాఁ గలవాఁడు. ౧౩. శత్రూన్ ప్రళయే జనాన్వాసంకర్షతీతి సంకర్షణః-శత్రువులను లేక ప్రళయమందు సర్వజనులఁగాని సంహరించువాఁడు. ౧౪. సీరపాణిః. ఇ-పు. సీరం లాంగలం పాణౌ యస్య సః- నాఁగేలు హస్తమందుఁ గలవాఁడు. ౧౫. కాళిందీం యమునాం హలేన భినత్తీతి కాళిందీభేదనః-హలముచేతఁ గాళిందీనదిని భేదించినవాఁడు. ౧౬. బల మస్యాస్తీతి బలః-బలము గలవాఁడు. ఈ ౧౭ బలదేవుని పేళ్లు.

* మదనో మన్మథో మారః ప్రద్యుమ్నో మీనకేతనః,
కందర్పో దర్పకోఽనంగః కామః పంచశరః స్మరః. ౨౫
శంబరారి ర్మనసిజః కుసుమేషు రనన్యజః,
పుష్పధన్వా రతిపతి ర్మకరధ్వజ ఆత్మభూః. ౨౬
(శృంగారయోనిః శ్రీపుత్రః శూర్పకారాతి రిత్యపి,)
బ్రహ్మసూ ర్విశ్వకేతుః స్యాత్ -

మదనః. మదయతీతి మదనః-మదింపఁజేయువాఁడు. మదీ హర్షగ్లేపనయోః. ౧. మననం మత్ చేతనా తాం మథతీతి మన్మథః - బుద్ధిని గలియఁబెట్టువాఁడు. మంథ విలోడనే ౨. మారయతి విరహిజనం మారః-విరహిజనులను జంపువాఁడు. మృజ్ ప్రాణత్యాగే. ౩. ప్రకృష్టం ద్యుమ్నం బలమస్య ప్రద్యుమ్నః-ప్రకృష్ట మైనబలము గలవాఁడు. ౪. మీనకేతనః. మీనః కేతనం ధ్వజో యస్య సః-మత్స్యము టెక్కెము

గాఁ గలవాఁడు. ౫. కందర్పః. కం కుత్సితేఽవ్యయం. కుత్సితో దర్పో యస్యసః కందర్పః-కుత్సిత మైనదర్పము గలవాఁడు. కం సుఖం తద్వత్సు దర్పో యస్యసః-సుఖవంతులయందు దర్పించువాఁడు. కే బ్రహ్మణ్యపి దృప్తవాన్ కందర్పః-బ్రహ్మమీఁదనుగూడ దర్పించినవాఁడు. ౬. దర్పయతీతి దర్పకః-గర్వింపఁజేయువాఁడు. ౭. అనంగః. న విద్యతే అంగం యస్య సః - శరీరములేనివాఁడు. ౮. కామః. కామ్యతే అనేన కామః - వీని చేత కోరఁబడును. ౯. ఉన్మాదన తాపన శోషణ స్తంభన సమ్మోహనాఖ్యాః పంచశరాః యస్యసః పంచశరః - ఉన్మాదన తాపన శోషణ స్తంభన సమ్మోహనము లను నైదుబాణములు గలవాఁడు. ౧౦. స్మరః. స్మరయత్యుత్కంఠయతీతి స్మరః - కాముకులను కామినులను తొందర పెట్టువాఁడు. స్మృ ఆధ్యానే. ౧౧. శంబరారిః. ఇ-పు. శంబరస్యాసురస్యారిః - శంబరుఁడనెడిరాక్షసునకు శత్రువు. ౧౨. మనసి జాయత ఇతి మనసిజః-మనస్సునందుఁ బుట్టెడువాఁడు. ౧౩. కుసుమేషుః. ఉ-పు. కుసుమాన్యేవ ఇషవో యస్యసః - పుష్పములే బాణములుగాఁ గలవాఁడు. ౧౪. అనన్యజః. మనసోఽన్యస్మాన్న జాయత ఇత్యనన్యజః, మనస్సునకంటె నన్యస్థలమందుఁ బుట్టనివాఁడు. ౧౫. పుష్పధన్వా. న-పు. పుష్పం ధను రస్య పుష్పధన్వా-పుష్పములు ధనుస్సుగాఁ గలవాఁడు. ౧౬. రతేః పతిః రతిపతిః - రతీదేవికి భర్త. ౧౭. మకరధ్వజః. మకరో ధ్వజో యస్య సః-మకరము ధ్వజముగాఁ గలవాఁడు. ౧౮. ఆత్మని మనసి భవతీ త్యాత్మభూః. ఊ-పు. మనస్సునఁ బుట్టువాఁడు. ఆత్మనా స్వయమేవ భవతీతివా-తనంతటనే పుట్టువాఁడు. ౧౯. బ్రహ్మ తపః బ్రహ్మాణం వా సువతి చాలయతీతి బ్రహ్మసూః-తపస్సునుగాని బ్రహ్మనుగాని కలఁతపెట్టువాఁడు. ౨౦. ఋశ్యకేతుః. ఉ-పు. ఋశ్యో మృగవిశేషః కేతుర్యస్య సః-ఋష్య మనుమృగము టెక్కెముగాఁ గలవాఁడు. విశ్వకేతుః - అనుపాఠమునందు-విశ్వవ్యాపీ కేతు ర్ద్యుతిర్యస్యసః - విశ్వవ్యాపక మైనతేజస్సు గలవాఁడు. ఈ ౨౧ మన్మథుని పేళ్లు.

* అనిరుద్ధ ఉషాపతిః.

అనిరుద్ధః న నిరుధ్యతే పరై రిత్యనిరుద్ధః - పరులచేత నడ్డగింపఁబడనివాఁడు. రుధిర్ ఆవరణే. ౧. ఉషాపతిః, ఇ-పు, ఉషా బాణసుతా,

తస్యాః పతిః-బాణాసురునికూఁతు రైన ఉషకు మగఁడు. ఈ ౨ అని రుద్ధుని పేళ్లు.

* లక్ష్మీః పద్మాలయా పద్మా కమలా శ్రీ ర్హరిప్రియా. ౨౭
(ఇందిరా లోకమాతా మా రమా మఙ్గళ దేవతా,
భార్గవీ లోకజననీ క్షీరసాగరకన్యకా.)

లక్ష్మీః. ఈ-సీ. లక్ష్యతే సర్వో౽నయేతి లక్ష్మీః - ఈమెచేత సర్వము చూడఁబడుఁగాన లక్ష్మి. లక్ష దర్శనాంకనయోః. ౧. పద్మాలయా. పద్మ మాలయో యస్యాస్సా-పద్మమే ఇల్లుగాఁగలది. ౨. పద్మమస్యాః కరే౽స్తీతి పద్మా-పద్మము హస్తమందుఁ గలది. 3. కమలమస్యా అస్తీతికమలా-కమలము చేతియందు గలిగినది. ౪. శ్రీః. ఈ-సీ. శ్రయతి హరిమితి శ్రీః-విష్ణువు నాశ్రయించునది. శ్రిఞ్ సేవాయాం. ౫. హరేః ప్రియా హరిప్రియా-హరికి ప్రియురాలు. ౯. అధికపాఠము. ఇందిరా లోకమాతా మా క్షీరాబ్ధితనయా రమా-ఇందతీ తీందిరా-పరమైశ్వర్య యుక్తురాలు. ఇది పరమైశ్వర్యే. లోకానాం మాతా లోకమాతా- ఎల్లలోకములకు తల్లి. మా. అస్యైవ నామ్న ఏకదేశగ్రహణం మేతి- లోకమాత యనునామమునందే మా అని యేకదేశగ్రహణము. క్షీరాబ్ధేస్తనయా క్షీరాబ్ధితనయా-పాలకడలికూఁతురు. రమతఇతి రమా- క్రీడించునది. రము క్రీడాయామ్. ఈ ౯ లక్ష్మికి నామములు.

* శంఖో లక్ష్మీపతేః పాంచజన్యః-

పాంచజన్యః. సముద్రే తిమిరరూపచారిణః పంచజనాఖ్యస్యాసురస్య అస్థిజత్వా త్పాంచజన్యః-సముద్రమందు తిమిరరూపుఁడై సంచరించుచున్న పంచజనుఁ డనెడు రాక్షసునియొక్క అస్థివలనఁ బుట్టినది. ఈ ౧ విష్ణుశంఖము పేరు.

* చక్రం సుదర్శనః,

సుదర్శనః. అ. పు. భక్తైః సుఖేన దృశ్యత ఇతి సుదర్శనః - భక్తులచేత సుఖముగాఁ జూడఁబడునట్టిది. శోభనం దర్శన మస్యేతి వా.

* కౌమోదకీ గదా.

కౌమోదకీ. ఈ-సీ. కుం=భూమిం, మోదయతి=హర్షయతీతి కుమోదకో విష్ణుః తస్యేయం కౌమోదకీ - భూమిని సంతోషింపఁజేయు విష్ణుని సంబంధమయినది. ఈ ౧ విష్ణునిగద పేరు.

*ఖడ్గో నందకః

నందయతి దేవా నితి నందకః - దేవతలను సంతోషపెట్టునది. ఈ ౧ విష్ణునిఖడ్గము పేరు.

*కౌస్తుభో మణిః. ౨౮
(చాప శ్శార్ఙ్గం మురారేస్తు శ్రీవత్సో లాఞ్ఛనం మతమ్.)

కౌస్తుభః కుంస్తోభత ఇతి కుస్తుభో హరిః, తస్యాయం కౌస్తుభః- భూమిని నిలిపిన విష్ణునిసంబంధమైనది. స్తుభ స్తమ్భే. కుం స్తుభ్నాతి వ్యాప్నోతీతి కుస్తుభ స్సముద్రః-తత్ర భవతీతివా కౌస్తుభః-సముద్రమందుఁ బుట్టినది. ఈ ౧ విష్ణువుయొక్క మణిపేరు. విష్ణువుధనుస్సు శార్ఙ్గము. పుట్టుమచ్చ శ్రీవత్సము.

* గరుత్మాన్ గరుడ స్తార్క్ష్యో వైనతేయః ఖగేశ్వరః,
నాగాంతకో విష్ణురథ స్సుపర్ణః పన్నగాశనః. ౨౯

గరుతః పక్షా అస్య సంతీతి గరుత్మాన్. త-పు. ఱెక్కలు గలవాఁడు. ౧. గరుద్భిః డయత ఇతి గరుడః-ఱెక్కలచేత నెగసెడివాఁడు. డీఙ్ విహాయసా గతౌ. గిరతి సర్పానితివా-సర్పములను భక్షించువాఁడు. గౄ నిగరణే. ౨. తృక్షస్య ఋషే రపత్యం. తార్క్ష్యః - తృక్షుఁడను మునికొడుకు. 3. వినతాయా అపత్యం వైనతేయః-వినతకొడుకు. ౪. ఖగానా మీశ్వరః ఖగేశ్వరః - పక్షుల కీశ్వరుఁడు. ౫. నాగానా మంతకః నాగాంతకః-సర్పములకు నాశకుఁడు. ౬. విష్ణోః రథః విష్ణురథః - విష్ణువునకు వాహనమైనవాఁడు. ౭. శోభనాని పర్ణాని పక్షా యస్యసః సుపర్ణః - మంచిఱెక్కలు గలవాఁడు. ౮. పన్నగా అశనం యస్య సః పన్నగాశనః-సర్పము లన్నముగాఁ గలవాఁడు. ఈ ౯ గరుత్మంతుని పేళ్లు.

* శంభు రీశః పశుపతి శ్శివ శ్శూలీ మహేశ్వరః,
ఈశ్వర శ్శర్వ ఈశాన శ్శంకర శ్చంద్రశేఖరః. 30
భూతేశః ఖండపరశు ర్గిరీశో గిరిశో మృడః,

మృత్యుంజయః కృత్తివాసాః పినాకీ ప్రమథాధిపః. ౩౧
ఉగ్రః కపర్దీ శ్రీకంఠ శ్శితికంఠః కపాలభృత్,
వామదేవో మహాదేవో విరూపాక్ష స్త్రిలోచనః. ౩౨
కృశానురేతా స్సర్వజ్ఞో ధూర్జటి ర్నీలలోహితః,
హరః స్మరహరో భర్గ స్త్ర్యంబక స్త్రిపురాంతకః. ౩౩
గంగాధరోఽంధకరిపుః క్రతుధ్వంసీ వృషధ్వజః,
వ్యోమకేశో భవో భీమః స్థాణూ రుద్ర ఉమాపతిః. ౩౪
(అష్టమూర్తి రహిర్బుధ్న్య శ్చ మహాకాలో మహానటః.)

శంభుః. ఉ-పు. శం సుఖం భవ త్యస్మాత్ శంభుః - శ మ్మనఁగా సుఖము. అది యీయనవలనఁ గలుగుఁగాన శంభువు. భూసత్తాయాం. శం ప్రాప్తవానితి వా, పరమానందరూపో నిత్యం విద్యత ఇత్యర్థః - సుఖరూపి యై యుండువాఁడు. భూ ప్రాప్తా వాత్మనేపదీ. ౧. ఈష్టే ఈశః - ఐశ్వర్యయుక్తుఁడు. ఈశ ఐశ్వర్యే. ౨ పశూనాంజీవానాం పతిః పశుపతిః. ఇ-పు. పశువులనఁగా ప్రమథులు, జంతువులు, వానికిప్రభువు. పశవః క్షేత్రజ్ఞాః తేషాం పతిః త్రాతా సంసారబంధనాత్ - పశువు లనఁగా జీవులు, వారిని సంసారబంధమువలన రక్షించువాఁడు. ౩. శివః. శామ్యతి పరమానందరూపత్వా న్నిర్వికారో భవతీతి శివః - బ్రహ్మానందస్వరూపుఁడును నిర్వికారుండును గనుక శమించియుండువాఁడు. శేరతే సజ్జనమనాం స్యస్మి న్నితి వా-ఇతనియందు సజ్జనమనస్సు లుండును. శేతే సజ్జనమనస్స్వితి వా - సాధువులమనస్సులయందు శయనించియుండువాఁడు. శీఙ్ స్వప్నే. శివం కల్యాణం తద్యోగా ద్వా-శివ మనఁగా శుభము దానితోఁ గూడినవాఁడు. శివప్రదత్వా ద్వా-శుభముల నిచ్చువాఁడు. ౪. శూలమస్యాస్తీతిశూలీ. న-పు. శూలమనెడి ఆయుధము గలవాఁడు. ౫. మహేశ్వరః. మహాంశ్చాసా వీశ్వరశ్చ - శ్రేష్ఠుఁడైనయీశ్వరుఁడు. ఈశ ఐశ్వర్యే. ౬. ఈష్ట ఇ తీశ్వరః-ఐశ్వర్యయుక్తుఁడు. (ప్రభుత్వము గలవాఁడు) ౭. శర్వః. ప్రళయేభూతానిశృణాతి హినస్తీతి శర్వః-ప్రళయమందు భూతములను హింసించువాఁడు. శౄహింసాయాం. ౮. ఈష్టే ఈశానః - ఐశ్వర్యముగలవాఁడు. ౯. శం సుఖం కరోతీతి శంకరః-సుఖమును గలుగఁజేయువాఁడు. డు కృఞ్ కరణే. ౧౦. చంద్రశేఖరః.

చంద్రః శేఖరః శిరోభూషణం యస్య-చంద్రుఁడు శిరోభూషణముగాఁ గలవాఁడు. ౧౧. భూతేశః. భూతానాం ప్రమథానా మీశః-ప్రమథగణములకు నీశ్వరుఁడు. ౧౨. ఖండపరశుః. ఉ-పు. ఖణ్డయతీతి ఖణ్డః ఖణ్డః పరశు ర్యస్య సః ఖణ్డపరశుః-ఖండించెడు గండ్రగొడ్డలి గలవాఁడు. ఖండపర్శుః అని రూపాంతరము. ఖండ భేదనే. ఖండః ఖండితః పరశురిత్యసురోఽనేనేతి వా - పరశు వనెడు రాక్షసుఁడు ఇతనిచే ఖండింపఁబడెను. కదాచిత్ఖండితోఽస్య పరశురితి వా - ఒకానొకప్పుడు ఈయనపరశువు ఖండితమాయెను. ౧౩. గిరేః కైలాసస్యేశః గిరీశః-కైలాసమున కీశ్వరుఁడు. ౧౪. గిరౌ శేతే గిరిశః - కైలాసమందు శయనించువాఁడు. శీఙ్ స్వప్నే. ౧౫. మృడతి సుఖయతి భక్తా నితి మృడః - భక్తుల సుఖింపఁజేయువాఁడు. స్వయం సుఖీ వా - తాను సుఖము గలవాఁడు. మృడ సుఖనే. ౧౬. మృత్యుం జయతీతి మృత్యుంజయః - మృత్యువును గెలిచినవాఁడు. జి జయే. ౧౭. కృత్తి శ్చర్మ వాసోఽస్య కృత్తివాసాః. స - పు. చర్మము వస్త్రముగాఁ గలవాఁడు. ౧౮. పినాక ఇతి ధను రస్యాస్తీతి పినాకీ. న - పు. పినాక మనెడివిల్లు గలవాఁడు. ౧౯. ప్రమథానా మధిపః ప్రమథాధిపః-ప్రమథగణములకు నధిపుఁడు. ౨౦. ఉగ్రత్వా దుగ్రః - భయంకరుఁడు. ౨౧. కపర్దోఽస్యాస్తీతి కపర్దీ. న - పు. కపర్ద మనెడిజటాజూటము గలవాఁడు. ౨౨. శ్రీకంఠః. కాలకూటభరణజా శ్రీ శ్శోభా కంఠే యస్య సః - కాలకూటమును భరించుటవలనఁ గలిగినశ్యామశోభ కంఠమందుఁ గలవాఁడు. ౨౩. శితిః కృష్ణవర్ణః కంఠో యస్యసః శితికంఠః - నల్లనికంఠము గలవాఁడు. శితిః కంఠే య స్యేతి వా - కంఠమున నలుపు గలవాఁడు. ౨౪. కపాలం బిభర్తీతి కపాలభృత్. త-పు కపాలమును భరించినవాఁడు. భృఞ్ భరణే. ౨౫. వామః శ్రేష్ఠ స్స చాసౌ దేవశ్చ వామదేవః-శ్రేష్ఠుఁడైనదేవుఁడు. వామపార్శ్వే ధృతా దేవీయస్య సః - ఎడమప్రక్కను ధరింపఁబడినభార్యగలవాఁడు. వామయా దీవ్యతీతి వా-స్త్రీచేఁ బ్రకాశించువాఁడు. దివ్ క్రీడావిజిగీషావ్యవహారద్యుతి స్తుతిమోదమద స్వప్న కాంతిగతిషు. వక్రత్వా ద్వామస్స చాసౌ దేవశ్చేతి వా-వక్రత్వము గలదేవుఁడు. ౨౬. మహాం శ్చాసౌ దేవశ్చ మహాదేవః - శ్రేష్ఠుఁ

డైనదేవుఁడు. ౨౭. విరూపాణి రవిచంద్రాగ్ని రూపత్వా త్త్రివిధాని అక్షీణి-యస్య సః విరూపాక్షః-సూర్యచంద్రాగ్ని రూపము లగుటవలన మూఁడువిధము లైనకన్నులు గలవాఁడు. ౨౮. త్రీణిలోచనాని యస్య సః త్రిలోచనః-మూఁడుకన్నులు గలవాఁడు. ౨౯. కృశాను రగ్నిః రేతో యస్య సః కృశానురేతాః. స-పు. అగ్నిరూప మైనరేతస్సు గల వాఁడు. ౩౦. సర్వం జానా తీతి సర్వజ్ఞః-సర్వము నెఱింగినవాఁడు. జ్ఞా అవబోధనే. ౩౧. ధూ ర్భారభూతా జటిః జటా యస్యేతి ధూర్జటిః ఇ-పు. భారమైనజడలు గలవాఁడు. ౩౨. నీలలోహితః. జుహ్వతో బ్రహ్మణో లలాటస్వేదజం తేజోఽగ్నౌ నిపత్య నీలం స ల్లోహిత మభూత్. తతోఽయం జాత ఇతి నీలలోహితః-బ్రహ్మహోమము చేయు నపుడు లలాటస్వేదమువలనఁ గలిగిన తేజము అగ్నియందుఁ బడి నీల వర్ణమై పిమ్మట రక్తవర్ణ మాయెను. అందువలనఁ బుట్టినవాఁడు గనుక నీలలోహితుఁడు. నీలః కంఠే లోహితః కేశే ష్వస్యేతి వా-కంఠమందు నీలవర్ణంబును కేశములయందు రక్తవర్ణంబును గలవాఁడు. ౩౩. హరతి ప్రళయే సర్వమితి హరః-ప్రళయకాలమున సర్వమును హరించువాఁడు. భక్తానా మార్తిం హర తీతి వా - భక్తులపీడను హరించువాఁడు. హృఞ్ హరణే. ౩౪. స్మరం మన్మథం హరతీతి స్మరహరః - మన్మ థుని సంహరించినవాఁడు. ౩౫. భర్జతే కామకాలా దీనితి భర్గః - కామకాలాదులను కాలపాశమును బొందించినవాఁడు గనుక భర్గుఁడు. భృజీ భర్జనే. ౩౬. త్రీణి అంబకాని లోచనాని యస్య సః త్ర్యంబకః- మూఁడుకన్నులు గలవాఁడు. త్రయాణాం లోకానామంబకః పితా- ముల్లోకములకుఁ దండ్రి. ౩౭. త్రిపురాణా మంతక స్త్రిపురాం తకః - త్రిపురములకు నాశకుఁడు. ౩౮. గంగాయాః ధరః గంగాధరః- గంగను ధరించినవాఁడు. ౩౯. అంధక స్యాసురస్య రిపుః. ఉ - పు. అంధకాసురునికి శత్రువు. ౪౦. క్రతుం దక్షయజ్ఞం ధ్వంసితుం శీల మస్యేతి క్రతుధ్వంసీ. న-పు. దక్షయజ్ఞమును జెఱిచినవాఁడు. ధ్వంసు అవస్రంసనే. ౪౧. వృషో ధ్వజో యస్య సః వృషధ్వజః -వృషభము ధ్వజముగాఁ గలవాఁడు. ౪౨. వ్యోమ్ని కేశాః యస్య సః వ్యోమ కేశః-ఆకాశమున నిండియున్నతలవెండ్రుకలు గలవాఁడు. ౪౩. భవః.

భవతి భవతేవా సర్వమితి భవః - అంతయుఁ దాన యగువాఁడు. ౪౪. బిభే త్యస్మాత్ త్రైలోక్యం భీమః-ముల్లోకము లితనివలన భయపడును గనుక భీముఁడు. ఞి భీ భయే. ౪౫. ప్రళయేఽపి తిష్ఠతీతి స్థాణుః-ప్రళయ మందునుండువాఁడు. ష్ఠా గతినివృత్తౌ. ౪౬. రోదయతి శత్రూన్ రుద్రః- శత్రువులను దుఃఖపెట్టువాఁడు. స్వయం రురో దేతివా. రుదిర్ అశ్రు విమోచనే, ఏకదా బ్రహ్మోనురోధేన ప్రాప్తజన్మపరిగ్రహోఽసౌరురో దేతి పురాణప్రసిద్ధిః-ఒకానొకప్పుడు బ్రహ్మవలన జన్మమును బొందినవాఁడై దుఃఖించెను గనుక రుద్రుఁడు. రుదం రోదనం ద్రావయ తీతివా-దుఃఖ మును బోఁగొట్టువాఁడు. ద్రు గతౌ. ౪౭. ఉమాయాః పతిః ఉమా పతిః-పార్వతీదేవికి భర్త. ఈ ౪౮. శివుని పేళ్లు.

* కపర్దోఽస్య జటాజూటః

అస్య=ఈశివునియొక్క, జటాజూటః=జటాసమూహము, కపర్దః= కపర్దమని, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది. కపర్దః. కేన సుఖేన జలేన వా పరం పూర్తిం దదాతీతి కపర్దః-సుఖముచే నిండించునది. పర్వ పూరణే. ఈ ౧ శివుని జటాజూటము.

* పినాకోఽజగవం ధనుః,

పినాకః. త్రిపురదాహకాలే శరజ్వాలాజాలై ర్నాకం పిహితవాన్ పినాకః. తదా మేరుధనుస్స్యాత్ - త్రిపురదహనకాలమందు శరజ్వాలల చేత స్వర్గమును గప్పినది గనుక పినాకము. ౧. అజగవాస్థివికారత్వా దజగ వం. అ-న. అజగవముయొక్క అస్థివికారమైనది. ఈ ౨ శివుని విల్లుపేళ్లు.

* ప్రమథాః స్యుః పారిషదాః

ప్రమథ్నంతి శత్రూన్ ప్రమథాః - శత్రువులను మథించువారు. మంథ విలోడనే. ౧. పరిషది సాధవః పారిషదాః. తే చండీశ్వరనందిమహా కాళభృంగ్యాదయః - సభయందు సాధువులు. వారు చండీశ్వరప్రభృ తులు. ఈ ౨. ప్రమథగణముల పేళ్లు.

* బ్రాహ్మీత్యాద్యాస్తు మాతరః. ౩౫

(బ్రాహ్మీ మాహేశ్వరీ చైవ కౌమారీ వైష్ణవీ తథా,
వారాహీ చైవ చేంద్రాణీ చాముండా సప్తమాతరః.)

బ్రాహ్మ్యాద్యాః మాతరః. రుద్రపరిచర్యాశీలాః. మాంతి పరిచ

ర్యాం మాతరః. ఋ-సీ. శివునికి పరిచర్యలు సేయువారు. మాఙ్ మానే వర్తనేచ. తాస్సప్త. [బ్రహ్మసంబంధినీ బ్రాహ్మీ, మహేశ్వరసమ్బన్ధినీ మహేశ్వరీ, కుమారసమ్బన్ధినీ కౌమారీ, విష్ణుసంబన్ధినీ వైష్ణవీ, వరాహస్యేయం వారాహీ, ఇంద్రసంబన్ధినీ ఇంద్రాణీ, చాముండనామాసురసంహారిణీ చాముండా, వీనియర్థము స్పష్టము.] ఈ ౭ క్రమముగా బ్రాహ్మీమొదలగు శక్తులపేళ్లు.

* విభూతి ర్భూతి రైశ్వర్య మణిమాదిక మష్టధా,
(అణిమా మహిమా చైవ గరిమా లఘిమా తథా,
ప్రాప్తిః ప్రాకామ్య మీశత్వం వశిత్వం చాష్టభూతయః.)

విశేషేణ భవతీతి విభూతిః, భూతిశ్చ. ఇ-సీ. విశేషముగాఁ గలుగునట్టిది. ౧. ౨. ఈశ్వరస్యభావ ఐశ్వర్యం. అ-న. ఈశ్వరభావము. ౩. సా భూతి రణిమాదిభేదే నాష్టధా - ఆయైశ్వర్యము అణిమాదిభేదముచేత నెనిమిదివిధములు. అణిమా అణుత్వం సూక్ష్మతయా యా లభ్య తే సా అణిమా, మహత్త్వేన మహిమా, గురుత్వేన గరిమా, లఘుత్వేన లఘిమా, యయా ఇష్టప్రాప్తి స్సా ప్రాప్తిః, ఇచ్ఛయా నిర్విఘ్నసంచారశక్తిర్యేన తత్ప్రాకామ్యం, సర్వాతిశాయిత్వ మీశత్వం, స్వాధీనేంద్రియత్వం వశిత్వం. ఇవి అష్టైశ్వర్యములు.

* ఉమా కాత్యాయనీ గౌరీ కాళీ హైమవ తీశ్వరీ. ౩౬
శివా భవానీ రుద్రాణీ శర్వాణీ సర్వమంగళా,
అపర్ణా పార్వతీ దుర్గా మృడానీ చండి కాంబికా. ౩౭
(ఆర్యా దాక్షాయణీ చైవ గిరిజా మేనకాత్మజా.)

ఉమా. ఆ-సీ. ఉ ఇత్యనేన సంబోధ్య మా ఇత్యనేన తపసో మాత్రా నిషిద్ధత్వాదుమా. ఉ=ఓబిడ్డా, మా=వలదు. అని యిట్లు తల్లిచేఁ దపస్సువలన నిషేధింపఁబడెను గనుక ఉమ. అవతీత్యుమా-రక్షించునట్టిది. అవరక్షణే.౧.కతి అయనాని మోక్షమార్గా స్సంతీతి విచారయతీతి కత్యయనః. తస్యగోత్రాపత్యంకాత్యాయనీ-మోక్షమార్గంబు లెన్నిగల వని విచారించువాఁడు కత్యయనుఁడు. ఆఋషిగోత్రమందేఁ బుట్టినది.౨.గౌర

వర్ణత్వాద్గౌరీ ఈ-సీ. గౌరవర్ణము గలది. ౩. కాళవర్ణత్వాత్కాళీ-నీలవర్ణముగలది. ౪. హిమవత అపత్యం స్త్రీ హైమవతీ - హిమవంతునికూఁతురు. ౫. ఈశ్వరస్య పత్నీ ఈశ్వరీ. ఈ-సీ. ఈశ్వరునిభార్య. ౬. శివం మంగళ మస్యా అస్తీతి శివా - శుభము గలది. శివస్య పత్నీతివా శివా-శివునిభార్య. ౭. భవస్య పత్నీ భవానీ భవునిభార్య. ౮. రుద్రస్య పత్నీ రుద్రాణీ - రుద్రునిభార్య. ౯. శర్వస్య పత్నీ శర్వాణీ. ఈ. సీ. శర్వునిభార్య. ౧౦. సర్వాణి మంగళాని యస్యా స్సా సర్వమంగళా - సమస్తమైన శుభములు గలది. ౧౧. తపసి పర్ణానామ ప్యనశనా దపర్ణా-పర్ణములైన భక్షింపక తపం బొనర్చినది. అపగత మృణం యస్యేతివా-పోఁగొట్టఁబడిన ఋణము గలది. ౧౨. పర్వత స్యాపత్యం స్త్రీ పార్వతీ. ఈ. సీ. పర్వతమునకుఁ గూఁతురు. ౧౩. దుఃఖేన గంతుం శక్యతే దుర్గా - కష్టముచే నెఱుఁగఁదగినది. దుర్గం వనగిరిరూప మావాసో యస్యా స్సా - వనాదిదుర్గము స్థానముగాఁ గలది. ౧౪. మృడస్య పత్నీ మృడానీ. ఈ సీ. మృడునిభార్య. ౧౫. చండతి కుప్యతీతి చండికా - కోపము గలది. చడి కోపనే. చండాసురమథనాద్వా-చండాసురునిఁ జంపినది. ౧౬. జగన్మాతృత్వా దంబికా-లోకములకుఁ దల్లి. అంబతే జనయతి సర్వ మంబికా - సమస్తమును జనింపఁజేయునది. అంబ జననే. ౧౭. [శ్రేష్ఠత్వా దార్యా - శ్రేష్ఠురాలు. దక్షస్యాపత్యం దాక్షాయణీ - దక్షునికూఁతురు. గిరే ర్జాతా గిరిజా - పర్వతమువలనఁ బుట్టినది. మేనకాయాః ఆత్మజా మేనకాత్మజా- మేనకకూఁతురు.] ఈ ౧౭ పార్వతీదేవి పేళ్లు.

* వినాయకో విఘ్నరాజ ద్వైమాతుర గణాధిపాః,
అ ప్యేకదన్త హేరమ్బ లంబోదర గజాననాః. ౩౮

వినయతి శిక్షయతి దుష్టాన్ విఘ్నాంశ్చేతి వినాయకః- దుష్టులను విఘ్నములను శిక్షించువాఁడు. ణీఞ్ ప్రాపణే. విగతో నాయకః ప్రభుర్యస్య స్వతంత్రత్వాత్ - స్వతంత్రుఁడౌటవలనఁ దనకు నితరప్రభువు లేనివాఁడు.౧. విఘ్నానాం రాజా విఘ్నరాజః - విఘ్నములకు రాజు. ౨. ద్వయో ర్మాత్రో రుమాగంగయో రపత్యం ద్వైమాతురః-గంగాపార్వతులకు నిద్దఱికినిఁ గుమారుఁడు.౩.గణానాం ప్రమథాదీనామధిపో గణాధిపః - ప్రమథాదిగణములకు నాయకుఁడు ౪. కార్తికేయాత్పూ

టిత్త్వైకదంతత్వా దేకో దంతో యస్య స ఏకదంతః - కుమారస్వామిచే నొకదంతము పెఱికివేయఁబడెను గనుక నేకదంతుఁడు. ౫. హే రుద్ర సమీపే రంబతే తిష్ఠతీతి హేరంబః - రుద్రునియొద్ద నుండువాఁడు. బుు గతౌ. హేరతే వర్ధయతి భక్తానితివా-భక్తుల వృద్ధిఁబొందించువాఁడు. హేవృద్ధౌ. ౬. లంబ ముదరం యస్య సః లంబోదరః-వ్రేలెడి బొజ్జగలవాఁడు. ౭. గజస్యేవ ఆననం యస్య సః గజాననః - ఏనుఁగు మొగము వంటి మొగముగలవాఁడు. ఈ ౮ వినాయకునిపేళ్లు.

* కార్తికేయో మహాసేన శ్శరజన్మా షడాననః,
పార్వతీనందన స్స్కంద స్సేనానీ రగ్నిభూ ర్గుహః. ౩౯
బాహులేయ స్తారకజి ద్విశాఖ శ్శిఖివాహనః,
షాణ్మాతుర శ్శక్తిధరః కుమారః క్రౌంచదారణః. ౪౦
(భృంగీ భృంగిరిట స్తుండినందినో నందికేశ్వరే,
కర్మమోటీ తు చాముండా చర్మముండా తు చర్చికా.)

కృత్తికానా మపత్యం కార్తికేయః - షట్కృత్తికలకొడుకు. ౧. మహతీ సేనా యస్య సః మహాసేనః-గొప్పదండు గలవాఁడు. ౨. శరాఖ్యే తృణే జన్మ యస్య సః శరజన్మా. న-పు. తెల్లునందు జన్మించినవాఁడు. శరే జలే వా జన్మ యస్య సః - ఉదకమందు జన్మించినవాఁడు. ౩. అగ్నిపత్నీనాం షణ్ణాం స్తన్యపానార్థం షట్ ఆననాని యస్య సః షడాననః - అగ్ని భార్యలైనషట్కృత్తికల స్తన్యపానముఁ జేయుటకై యాఱుముఖముల ధరించినవాఁడు. ౪. పార్వత్యాః నందనః పార్వతీనందనః - పార్వతీదేవికొడుకు. ౫. స్కందయతి శత్రూన్ శోషయతీతి స్కందః-శత్రువుల శోషింపఁజేయువాఁడు. దేవస్త్రీదర్శనాదీశ్వర రేతసః స్కందతీతి స్కందః-దేవస్త్రీదర్శనమువలన వదలిన యీశ్వరరేతస్సువలనఁ బుట్టినవాఁడు. స్కదిర్ గతిశోషణయోః. ౬. దేవసేనాం నయతి ప్రాపయతి సేనానీః. ఈ-పు. దేవసేనను నడిపించువాఁడు. ణీఞ్ ప్రాపణే. ౭. అగ్నేర్భవతీ త్యగ్నిభూః. ఊ-పు. అగ్నివలనఁ బుట్టినవాఁడు. ౮. గూహతి పరాయుధేభ్య ఆత్మసైన్యం గోపాయతీతిగుహః-తనసైన్యమును రక్షించుకొనువాఁడు. గుహూ సంవరణే. ౯. బహులానాం కృత్తికానా మపత్యం బాహులేయః-కృత్తికలకొడుకు. ౧౦. తారకం జితవాన్ తారకజిత్. త-పు. తారకాసురుని జయించినవాఁడు. జి జయే. ౧౧. విశాఖానక్షత్రే జాతః విశాఖః-విశాఖనక్షత్రమందుఁ బుట్టినవాఁడు. వినా పక్షిణా మయూరేణ శాఖతి వ్యాప్నోతీతి విశాఖః - పక్షియైననెమిలిచేతఁ దిరుగువాఁడు. శాఖృ శ్లాఖృ వ్యాప్తౌ. ౧౨. శిఖిమయూరో వాహనం యస్య సః శిఖివాహనః-నెమిలి వాహనముగాఁ గలవాఁడు. ౧౩. షణ్ణాం మాతౄణా మపత్యం షాణ్మాతురః-ఆర్వురుతల్లులకొడుకు. ౧౪. శక్తేర్ధరశ్శక్తిధరః - శక్తి యనునాయుధమును ధరించినవాఁడు. ౧౫. సదా బాలత్వాత్ కుమారః - ఎల్లప్పుడు బాలుఁడుగా నుండువాఁడు. కుత్సితాన్ మారయతీతి వా-కుత్సితుల సంహరించువాఁడు. మృఙ్ ప్రాణత్యాగే. కౌ పృథివ్యాం మారయతి మన్మథవ దాచరతీతి వా - భూమియందు మన్మథునివలె సుందరుఁడైనవాఁడు. కౌ పృథివ్యాం మాం లక్ష్మీం రాతి దదాతీతి వా-భూమియందు సంపద నిచ్చువాఁడు. రాదానే. సదా బ్రహ్మచారిత్వా ద్వా - ఎల్లప్పుడు బ్రహ్మచారి గనుక కుమారుఁడు. ౧౬. క్రౌంచాఖ్యం పర్వతం దారితవాన్ క్రౌంచదారణః - క్రౌంచపర్వతమును వ్రక్కలించినవాఁడు. దౄ విదారణే. ౧౭. కుమారస్వామిపేళ్లు. (భృంగీత్యాదయో నందీశ్వరనామాని. కర్మమోటీత్యాదయః పరిచారికానామాని-భృంగి మొదలైనవి నందీశ్వరునికిఁ బేళ్లు. కర్మమోటి మొదలైనవి శివపరిచారికలపేళ్లు.)

* ఇంద్రో మరుత్వా న్మఘవా బిడౌజాః పాకశాసనః, ౪౧
వృద్ధశ్రవాః సు(శు)నాసీరః పురుహూతః పురందరః.
జిష్ణు ర్లేఖర్షభ శ్శక్ర శ్శతమన్యు ర్దివస్పతిః, ౪౨
సుత్రామా గోత్రభి ద్వజ్రీ వాసవో వృత్రహా వృషా.
వాస్తోష్పతి స్సురపతి ర్బలారాతి శ్శచీపతిః, ౪౩
జంభభేదీ హరిహయ స్స్వారా ణ్ణముచిసూదనః.
సంక్రన్దనో దుశ్చ్యవన స్తురాషా ణ్మేఘవాహనః,
(ప్రాచీనబర్హి రహిహా పృతనాషా ట్పులోమజిత్.)
ఆఖండలః సహస్రాక్ష ఋభుక్షాః-

ఇందతీ తీంద్రః-పరమైశ్వర్యయుక్తుఁడు. ఇది పరమైశ్వర్యే, ౧. మరుతో దేవాః అస్య సంతీతి మరుత్వాన్. త-పు. దేవతలు గలవాఁడు.

౨. మహ్యతే పూజ్యతే మఘవా. న-పు. పూజింపఁబడువాఁడు. మహ పూజాయాం. ౩. మఖః యాగోఽస్యాస్తీతి మఖవాన్. త-పు. యాగము గలవాఁడు. ౩ వేష్టీతి విడం. వబయోరభేదా ద్బిడంవ్యాపనశీలం ఓజో యస్య సః బిడౌజాః. స-పు. వ్యాపనశీల మైనతేజస్సు గలవాఁడు. బిడతీతి బిడం శత్రుభేదక మాక్రోశనం వా ఓజో యస్య సః శత్రువులభేదించునట్టి, లేక ఆక్రోశింపఁజేయునట్టి తేజస్సుగలవాఁడు. బిడ ఆక్రోశభేదనయోః. ౪. పాకం వృత్రాసురభ్రాతరం శాసితవాన్ పాకశాసనః-వృత్రాసురునిసోదరుఁ డైనపాకాసురునిఁ జంపినవాఁడు. పాకం గర్భం శిక్షితవాన్-గర్భమును శిక్షించినవాఁడు. శాసు అనుశిష్టౌ. ౫. వృద్ధం శ్రవః కీర్తిర్యస్యసః వృద్ధశ్రవాః. స-పు. ప్రవృద్ధమైన కీర్తిగలవాఁడు. వృద్ధైః శ్రూయత ఇతివా-వృద్ధులచే వినఁబడువాఁడు. వృద్ధేభ్యః శ్రవః హితశ్రవణం యస్య సః - వృద్ధు లైనబృహస్పత్యాదులవలన హితము వినువాఁడు. శ్రు శ్రవణే. ౬. శోభనం నాసీరం యస్య సః సునాసీరః-శ్రేష్ఠమైన సేనాగ్రభాగముగలవాఁడు. శవర్ణాదిపాఠమునందు శునంతీతి శునాః, శున గతౌ. శునా స్సీరా లాంగలాని యేన సః-వరప్రదుఁడైన యెవనిచేత నాఁగేళ్లు కదులుచున్నవో అతఁడు శునాసీరుఁడు-శునా స్సమృద్ధా స్సీరా యేనేతి వా - ఎవనిచేత నాఁగేళ్లు సమృద్ధములగుచున్నవో అతఁడు. శునాసీరౌ వాయుసూర్యౌ వస్యస్త ఇతి వా-వాయుసూర్యులు గలవాఁడు. ౭. పురు ప్రభూతం హూతం యజ్ఞేష్వాహ్వానం యస్య సః పురుహూతః-యజ్ఞములయందుఁ బ్రచురమైన పిలుపు గలవాఁడు. పురు భూయిష్ఠం హూయతే యజ్ఞేషు-యజ్ఞములయందు మిక్కిలి పిలువఁబడువాఁడు. హు దానాదనయోః. పురునామాన మసురం హతవానితివా - పురువనెడిరాక్షసునిఁ జంపినవాఁడు. ౮. పురాణి అరీణాం దారయతీతి పురందరః - శత్రుపురముల వ్రక్కలించినవాఁడు. దౄవిదారణే. ౯. జయశీలో జిష్ణుః.ఉ-పు. జయించుశీలము గలవాఁడు. జి జయే. ౧౦. లేఖానాం దేవానా మృషభః లేఖర్షభః-దేవతలలో శ్రేష్ఠుఁడు. ౧౧ శక్నోతి దుష్టజయ ఇతి శక్రః-దుష్టజయమందు శక్తుఁడు. శక్ల శక్తౌ. ౧౨. శతం మన్యవో యస్య శతమన్యుః-ఉ.పు. నూఱు క్రతువులు గలవాఁడు. ౧౩. దివః పతిః దివస్పతిః. ఇ-పు. స్వర్గమునకుఁ

ప్రభువు. ౧౪. సుష్ఠు త్రాయతఇతి సుత్రామా. న-పు. లోకముల లెస్సగా రక్షించువాఁడు. త్రైఙ్ పాలనే. ౧౫. గోత్రాన్ పర్వతాన్ భినత్తీతి గోత్రభిత్. ద-పు. పర్వతముల భేదించినవాఁడు. భిదిర్ విదారణే. ౧౬. వజ్రోఽస్యాస్తీతి వజ్రీ. న-పు. వజ్రాయుధము గలవాఁడు. ౧౭. వసూని రత్నాన్యస్య సంతీతి వాసవః - రత్నములు గలవాఁడు. ౧౮. వృత్రం హతవాన్ వృత్రహా. న-పు. వృత్రాసురునిఁ జంపినవాఁడు. హనహింసాగత్యోః. ౧౯. వర్షతీతి వృషా. న-పు. వర్షించువాఁడు. వృషు సేచనే. ౨౦. వాస్తోః గృహక్షేత్రాదేః పతి రధిదేవతా వాస్తోష్పతిః-గృహక్షేత్రాదులకు నధిదేవత. ౨౧. సురాణాం పతి స్సురపతిః-దేవతలకుఁ బ్రభువు. ౨౨. బలాఖ్యస్యాసురస్య అరాతి ర్బలారాతిః-బలాసురునికి శత్రువు. ౨౩. శచ్యాః పతి శ్శచీపతిః. ఇ-పు. శచీదేవికి భర్త. ౨౪. జంభాఖ్య మసురం భినత్తీతి జంభభేదీ. న-పుః. జంభాసురుని భేదించినవాఁడు. భిదిర్ విదారణే. ౨౫. హరయో హరితవర్ణాః హయాః యస్య సః హరిహయః-పచ్చనిగుఱ్ఱములు గలవాఁడు ౨౬. స్వః స్వర్గేరాజత ఇతి స్వారాట్. జ-పు. స్వర్గమందుఁ బ్రకాశించువాఁడు. రాజృ దీప్తౌ. ౨౭. నముచిం సూదితవాన్ నముచిసూదనః-నముచి యనురాక్షసుని హింసించినవాఁడు. సూద హింసాయాం. ౨౮. సంక్రందయతి రిపూనితి సంక్రందనః-శత్రువుల మొఱపెట్టించువాఁడు. కది క్రది ఆహ్వానే రోదనే చ. ౨౯. దుస్సహ శ్చ్యవనోనామ మునిర్యస్య స దుశ్చ్యవనః. చ్యవనోహి అశ్విభ్యాం స్వవృద్ధతా మపోహ్య తాభ్యాం యజ్ఞభాగం కల్పితవాన్, త మింద్రః కోపా ద్ధంతుం వజ్రాయుధం కరేణ గృహీత్వా తస్య తేజసా స్తబ్ధబాహు రభూదితి పౌరాణికీ కథా. తతో దుశ్చ్యవన ఇతి భావః-తనవజ్రాయుధమునకు సాధ్యుఁడుగానిచ్యవనముని గలవాఁడు. చ్యవనముని స్వార్శ్వైద్యులవలనఁ దనవృద్ధత్వముఁబాపికొని, వారలకు యజ్ఞభాగముఁ గల్పించెను. అంతట నింద్రుండు కోపంబున చ్యవనమునిం జంపుటకై వజ్రాయుధమునెత్తి యాఋషిప్రభావముచే స్తబ్ధబాహుం డయ్యె నని పురాణకథ గలదు గావున దుశ్చ్యవనుఁడు. ౩౦. తురం శత్రువేగం సహత ఇతి తురాషాట్. హ-పు. శత్రువేగమును సహించువాఁడు. షహ మర్షణే. ౩౧. మేఘా గజరూపధారిణ

ఐరావతాదయో వాహనం యస్య స మేఘవాహనః - గజరూపధారులైనమేఘములు వాహనముగాఁ గలవాఁడు. మేఘా నావిశ్య వర్షతీతివా- మేఘములం బ్రవేశించి వర్షించువాఁడు. ౩౨. ఆఖండయతి అరీన్ భినత్తీతి ఆఖండలః - శత్రువుల ఖండించువాఁడు. ఖడి ఖండనే. ౩౩. సహస్ర మక్షీణి యస్యసః సహస్రాక్షః- వేయికన్నులు గలవాఁడు. ౩౪. ఋభూన్ దేవాన్ క్షిపతి కర్మసు ప్రేరయతీతి ఋభుక్షాః. స-పు. తస్య తు పథిమథ్య్భుక్షామాదితి ఆకారః. అంతాదేశేన పంథాఇతివద్రూపం- దేవతలఁ బనులయందుఁ బ్రేరేపించువాఁడు. క్షిప ప్రేరణే. ఈ ౩౫. ఇంద్రునిపేళ్లు.

* తస్య తు ప్రియా. ౪౪

పులోమజా శచీంద్రాణీ

పులోమ్నో మునే ర్జాతా పులోమజా-పులోముఁ డను ముని వలనఁ బుట్టినది. పురూణి లోమాని యస్య పులోమా. తస్మా జ్జాతేతివా-విస్తారమైనరోమములు గలవాఁడు పులోముఁడు. అతనికూఁతురు. జనీ ప్రాదుర్భావే. ౧. శచతి హంసవద్గచ్ఛతీతి శచీ-హంసవలె నడచునది. శచి శ్వచి గతౌ. ౨. ఇంద్రస్య పత్నీ ఇంద్రాణీ. ఈ-సీ. ఇంద్రుని భార్య. ఈ ౩. శచీదేవిపేళ్లు.

* నగరీ త్వమరావతీ,

అమరా అస్యాం సంతీ త్యమరావతీ. ఈ-సీ. దేవత లిందు నివసించియుందురు. ౧. ఇంద్రనగరి అమరావతి యనంబడు.

* హయ ఉచ్చైశ్శ్రవాః

ఉచ్చైః శ్రవసీ యస్య సః ఉచ్చైశ్శ్రవాః. స-పు. ఉన్నతములైన చెవులు గలది. ఉచ్చైః శ్రవః కీర్తి ర్యస్య-ఉన్నత మైనకీర్తి గలది. ౧. ఇంద్రాశ్వము ఉచ్చైశ్శ్రవ స్సనంబడును.

* సూతో మాతలిః

మతాని సూతకర్మాణి లాతి గృహ్ణాతీతి మతలః, తస్యాపత్యం మాతలిః. ఇ-పు. సారథి కర్మలయందుఁ గలమతముల గ్రహించినవాఁడు. మతలుఁడు, వానికొడుకు మాతలి. లా ఆదానే. ౧. ఇంద్రునిసారథి మాతలి యనంబడును.

* నందనం వనమ్. ౪౫

నందయతీతి నందనం. అ-న. సంతోషింపఁ జేయునట్టిది. టు నది సమృద్ధౌ. ౧. ఇంద్రునివనము నందన మనంబడును.

* స్యాత్ ప్రాసాదో వైజయంతః

ప్రశస్తాః వైజయంత్యః పతాకా అస్మిన్ సంతీతి వైజయంతః. ౧. ప్రశస్తము లైనటెక్కెములు గలది. ఇంద్రునిమేడ వైజయంత మనంబడును.

* జయంతః పాకశాసనిః,

ఇంద్రునికొమారుఁడు జయంతుఁ డనంబడును. జయతి శత్రూనితి జయంతః - శత్రువుల జయించువాఁడు. జి. జయే. సౌందర్యేణ సర్వానభిభవతీతివా - సౌందర్యముచే నందఱిని బరిభవించువాఁడు. ౧. పాకశాసనస్యాపత్యం పాకశాసనిః. ఇ-పు. ఇంద్రునికొడుకు. ౨.

* ఐరావతోఽభ్రమాతంగై రావణాభ్రమువల్లభాః. ౪౬

ఇరా ఆప స్సంతి యత్ర స ఇరావాన్ సముద్రః, తత్రజాతః, ఐరావతః-ఇరము లనఁగా జలములు, అవిగలవాఁడు సముద్రుఁడు, అందుఁ బుట్టినది. ౧. అభ్రే మాతంగః అభ్రమాతంగః - ఆకాశమం దుండెడి యేనుఁగు. అభ్రాత్మకోవా మాతంగః- మేఘస్వరూపమైనయేనుఁగు. ౨. ఐరావణః. ఇరా హాలా తత్ప్రిధానం వన మిరావణం, తత్ర జాతః-కల్లు గలవనము ఇరావణము, అందుఁ బుట్టినది. ౩. అభ్రమునామ్నీ హస్తిన్యాః వల్లభః అభ్రమువల్లభః-అభ్రమువనెడి ఆఁడుయేనుఁగునకుఁ బతి. ఐరావతశబ్దము మొదలు-౪-ఇంద్రుని యేనుఁగుపేళ్లు.

* హ్రాదినీ వజ్ర మస్త్రీ స్యా త్కులిశం భిదురం పవిః,
శతకోటి స్స్వరు శ్శంబో దంభోళి రశని ర్ద్వయోః. ౪౭

హ్రాదతే శబ్దాయతఇతి హ్రాదినీ. పా. హ్రాదనీ. ఈ-సీ. హ్రాదోఽస్యాఅస్తీతివా - మ్రోయుచుండునట్టిది. హ్రాద అవ్యక్తే శబ్దే. ౧. వ్రజతి యాతి న ప్రతిహన్యత ఇతి వజ్రం-అడ్డము లేక పోవునట్టిది. వ్రజ గతౌ. అస్త్రీతి కాకాక్షిన్యాయేన ఉభాభ్యాం సంబధ్యతే. తేన వజ్రకులిశశబ్దయోః పుంలింగ మప్యస్తి. కులిశో మమ వక్షసీతి భట్టిః. ౨. కుల్యతే సంతన్యతే కీర్తి రనేన కులిశం. అ-న్న. కీర్తిని వృద్ధిఁబొందించునట్టిది. కుల సంతానే. కుం పృథివీం లేశయతీతి వా - భూమిని స్వల్ప

ముగాఁ జేయునట్టిది. లిశ అల్పీభావే. కులౌ హస్తే శేతే తిష్ఠతీతివా - హస్తమున నుండునట్టిది. కులీన్ పర్వతాన్ శ్యతి పక్షచ్ఛేదేన తనూ కరోతీతివా - పర్వతములఱెక్కలు ఛేదించి స్వల్పముగాఁ జేయునది. శోతనూకరణే. ౩. భినత్తి శత్రుబలమితి భిదురం. అ-న. శత్రుసైన్యమును భేదించునట్టిది. భిదిర్ విదారణే. ౪. పునాతి వైరమితి పవిః- వైరశుద్ధిని జేయునట్టిది. వైరశుద్ధి యనఁగాఁ బగదీర్చుకొనుట. పూఙ్ పవనే. ౫. శతం కోటయో ధారా యస్య సః శతకోటిః. ఇ-పు. నూరంచులు గలది. ౬. స్వరతి శబ్దాయతే ఉపతాపయతి పరానితి వా స్వరుః. ఉ-పు. మ్రోయునట్టిది, లేక శత్రువులఁ దపింపఁజేయునట్టిది. స్వృ శబ్దోపతాపయోః. శోభనా న్యరాంసి ధారా అస్యేతి వా - అరుస్సులనఁగా అంచులు, మంచియంచులు గలది. ౭. శం శుభ మస్యాస్తీతిశంబః- శుభము గలిగినట్టిది. శత్రూన్ శమయ తీతివా-శత్రువుల నణఁచునట్టిది. శమ ఉపశమే. ౮. దంభా దాటోపా ల్లీయతఇతి దంభోళిః. ఇ-పు.ఆటోపమువలననే లయింపఁజేయునట్టిది. దభ్నాతి ఖేదయత్యరీనితి వా-శత్రువులను దుఃఖపెట్టునది. దంభహింసాయాం. ౯. (అత్ర రూపభేదేన జ్ఞాతలింగస్య శంబశబ్దస్య సాహచర్యా త్స్వరుదంభోళిశబ్దయోః పుంలింగయోః జ్ఞాతలింగస్వరుశబ్దసాహచర్యాత్పవిశతకోటిశబ్దయోః పుంలింగతా జ్ఞేయా. ఏవమన్యత్రాపి పరంపరయా సాహచర్యాల్లింగభేదో జ్ఞేయః.) అశనిః. ఇ-ప్న. అశ్యతే భుజ్యతే త్రైలోక్య మనేనేత్యశనిః-ముల్లోకము దీనిచే భుజింపఁబడుచున్నది. అశ భోజనే. ఈ ౧౦ వజ్రాయుధము పేళ్లు.

* వ్యోమయానం విమానోఽస్త్రీ-

వ్యోమ్ని యానం గమనం దేవానాం యేన తద్వ్యోమయానం - దేవతలకు ఆకాశమందు గమనము దేనిచేతఁ గలుగునో అది. యా ప్రాపణే. ౧. విశేషేణ మాంతి వర్తంతే దేవా అస్మిన్నితి విమానః. అ-ప్న. దీనియందు దేవతలు విశేషముగా నుందురు. మాఙ్ మానే వర్తనేచ. వినా పక్షిణా మాన ముపమానం గమనే యస్యేతి వా-గమనమందు పక్షితో సాదృశ్యము గలది. ఈ ౨. దేవరథము పేళ్లు.

నారదాద్యా స్సురర్షయః.

నారదాదులు సురర్షు లనంబడుదురు. నారం నరసమూహం ద్యతి

భినత్తి కలహప్రియత్వాన్నారదః.కలహప్రియుఁ డౌటవలన నరసమూహమును భేదించువాఁడు. దో అవఖండనే. నారం నరాణాం ధర్మం దదాతి ఉపదిశతీతి వా - మనుష్యులకు ధర్మము నుపదేశించువాఁడు. డుదాఞ్ దానే. తదాద్యా స్తుంబురుభరతదేవాదయః - ఇతఁడు మొదలైనవారు దేవఋషులు. సురాశ్చతే ఋషయ శ్చ సురర్షయః. ఇ-పు. దేవతలైనఋషులు. సురాణాం ఋషయ ఇతి. వా - దేవతలయొక్క ఋషులు. ఈ ౧ దేవఋషి పేరు.

* స్యా త్సుధర్మా దేవసభా-

సుధర్మా. న-సీ. ప. ఆ-సీ. శోభనో ధర్మోఽస్యామితి సుధర్మా - ఆకారాంతశబ్దేన సాహచర్యాద్వా, ఆకారాంతత్వేన రూపభేదాద్వా స్త్రీత్వం - మంచిధర్మము గలది. ౧. సహితా భాంతి సర్వేఽప్యస్యామితి సభా. దేవానాం సభా దేవసభా - ఇందుఁ గూడుకొని ప్రకాశింతురు గనుక సభ. దేవతలయొక్క సభ దేవసభ. భా దీప్తౌ. ఈ ౨ దేవసభ పేళ్లు.

* పీయూష మమృతం సుధా. ౪౭

పీయత ఇతి పీయూషం-పానము చేయఁబడునది. పీఙ్ పానే. ౧. న మృతా భవం త్యనేనేత్యమృతం-దీనిచేత మృతులు గారు. ౨. సుఖేన ధీయతే పీయత ఇతి సుధా-సుఖముగాఁ బానముచేయఁబడునది. ధేట్ పానే. ఈ ౩ అమృతము పేళ్లు.

* మందాకినీ వియద్గంగా స్వర్ణదీ సురదీర్ఘికా,

మంద మకతి కుటిలం గచ్ఛతీతి మందాకినీ. ఈ - సీ. మెల్లగా కుటిలగమనముచేఁ బోవునది. అక అగ కుటిలాయాం గతౌ. ౧ వియతి గంగా వియద్గంగా - ఆకాశమందుండెడి గంగ. స్వః స్వర్గే నదీ స్వర్ణదీ. ఈ-సీ. స్వర్గమందుండెడి నది. ౩. సురాణాం దీర్ఘికా సురదీర్ఘికా-సురల యొక్క నడబావి. ఈ ౪ ఆకాశగంగ పేళ్లు.

* మేరు స్సుమేరు ర్హేమాద్రీ రత్నసాను స్సురాలయః. ౪౮

మీనాత్యసురానితి మేరుః. ఉ-పు. అసురులహింసించునది. మీఙ్ హింసాయాం. మినోతి క్షిపతి శిఖరై ర్జ్యోతీంషీతి మేరుః-శిఖరములచే నక్షత్రాదుల వహించునట్టిది. డు మిఞ్ ప్రక్షేపణే. ౧. సుష్ఠు మినోతీతి సుమేరుః. ఉ - పు. మేరుశబ్దమునకుఁ గలయర్థమే సుమేరుశబ్దమునకు

నూహ్యంబు. ౨. హేమమయోఽద్రిర్హేమాద్రిః. ఇ - పు. బంగారు కొండ. ౩. రత్నమయాః సానవో యస్య సః రత్నసానుః. ఉ - పు. రత్నమయములైన చఱులుగలది. ౪. సురాణా మాలయ స్సురాలయః- సురలకు స్థానము. ఈ ౫ మేరుపర్వతముపేళ్లు.

* పంచైతే దేవతరవో మందారః పారిజాతకః,
సంతానః కల్పవృక్షశ్చ పుంసి వా హరిచందనమ్. ౫౦

మదంతి మోదంతే అనేనేతి మందారః-దీనిచేత సంతోషింతురు. మది స్తుతి మోద మద స్వప్న కాంతి గతిషు. మంద్యతే స్తూయత ఇతివా-స్తోత్రము చేయఁబడునది. ౧. పారోఽస్తీతి పారీ. పారముదక మస్మిన్నస్తీతివా పారీ సముద్రః, తస్మాజ్జాతః పారిజాతః స ఏవ పారిజాతకః-సముద్రమువలనఁ బుట్టినది. ౨. సమ్యక్తనోతి వాంఛితమితి సంతానః-లెస్సగా నభీష్టము నిచ్చునట్టిది. తను విస్తారే. ౩. కల్పయతి వాంఛితమితి కల్పః, సచాసౌ వృక్షశ్చ కల్పవృక్షః-వాంఛితఫలములఁ గల్పించు వృక్షము. క్లృప క్లృప్తౌ. ౪. హరి మింద్రం చందయతి ఆహ్లాదయతీతి హరిచందనం. అ-న్న. ఇంద్రుని సంతోషింపఁజేయునట్టిది. చది ఆహ్లాదే. పుంసివా. ఆశబ్దము పుంలింగమును గలదు. ఏతే=ఈ, పంచ=అయిదును, దేవతరవః=దేవవృక్షము లనఁబడును. ఈ ౫. క్రమముగా దేవవృక్షములపేళ్లు.

* సనత్కుమారో వైధాత్రః-

సనత్ సనాతనో బ్రహ్మా తస్య కుమారః సనత్కుమారః-బ్రహ్మకుఁ గుమారుఁడు. సనత్ నిత్యం కుమారావస్థత్వాద్వా - ఎల్లప్పుడు కుమారావస్థయం దుండువాఁడు. ౧. విధాతు రపత్యం వైధాత్రః - విధాత కొమారుఁడు. ఈ ౨ బ్రహ్మకొడుకుపేళ్లు.

*
స్వర్వైద్యా వశ్వినీసుతౌ,
నాసత్యా వశ్వినౌ దస్రా వాశ్వినేయౌ చ తా వుభౌ. ౫౧

స్వః స్వర్గే వైద్యౌ స్వర్వైద్యౌ-స్వర్గమునందుండు వైద్యులు. ౧. అశ్వరూపధారిణ్యా స్సూర్యపత్న్యాస్సంజ్ఞాయా స్సుతౌ అశ్వినీసుతౌ-అశ్వరూపమును ధరించిన సంజ్ఞయనుపేరు గలసూర్యుని భార్యకు సుతులు. సూర్యునిభార్య యగుసంజ్ఞాదేవి యశ్వరూపధారిణి యై వీరలం గనె నని కథ గలదు. ౨. న విద్యతే అసత్యం యయో

స్తౌ నాసత్యౌ - అసత్యము లేనివారు. ౩. అశ్విన్యాం జాతౌ అశ్వినౌ-అశ్వరూపము గలసంజ్ఞాదేవియందుఁ బుట్టినవారు. అశ్వినీనక్షత్రే జాతా వశ్వినౌ-అశ్వినీనక్షత్రమందుఁ బుట్టినవారు. ప్రశస్తాః అశ్వాః అనయోః సన్తీతి అశ్వినౌ సదా అశ్వారూఢత్వాత్-గుఱ్ఱములు గలవారు. ౪.దస్యతః క్షిపతో రోగానితి దస్రౌ. దసు ఉపక్షయే - రోగములను క్షయింపఁజేయువారు. ౫. అశ్విన్యా అపత్యే ఆశ్వినేయౌ-అశ్వినీదేవికొడుకులు. ఈ ౬ అశ్వినీదేవతలపేళ్లు; వీరిద్దఱు అమడలు.

* స్త్రియాం బహు ష్వప్సరసస్స్వర్వేశ్యా ఉర్వశీముఖాః,
(ఉర్వశీ మేనకా రంభా ఘృతాచీ చ తిలోత్తమా.)

అద్భ్యః సరంతీతి అప్సరసః. స-సీ. బ. జలమందుఁ బుట్టినవారు. అపసారయంతి స్ఖాలయంతి ధైర్యా త్సర్వా నిత్యప్సరసః అందఱిని ధైర్యమువలన స్ఖలింపఁజేయువారు. ఆప్యంతే ప్రాప్యంతే పుణ్యకృద్భిరితి వా-పుణ్యముచేసినవారిచేఁ బొందఁబడువారు. స్త్రియాం - స్త్రీలింగమందు. బహుషు - బహువచనమునందే ఈశబ్దమునకు ప్రయోగనియమము. ౧. స్వః స్వర్గే వేశ్యాః స్వర్వేశ్యాః - స్వర్గమందుండెడువేశ్యలు.౨. ఉర్వశీ. ఈ-సీ. ఉరు అధికం వష్టి ప్రకాశత ఇతి ఉర్వశీ. వశ కాంతౌ-మిక్కిలి ప్రకాశించునది. [పా. ఊర్వశీ. నారాయణస్య ఊరౌ ఉషితా ఊర్వశీ.] వస నివాసే - విష్ణువుతొడలయందున్నది. నారాయణస్య ఊరో ర్భవత్వాద్వా - విష్ణువుతొడలయందుఁ బుట్టినది. సా ముఖం ఆది ర్యాసాం తాః రంభాతిలోత్తమాదయః - ఆపె మొదలుగాఁ గలవారు దేవవేశ్యలు. ఈ ౧ ఉర్వశి మొదలగు నచ్చరలపేరు.

* హాహా హూహూశ్చైవమాద్యా గంధర్వాస్త్రిదివౌకసామ్. ౫౨

హాహాహూహూ ఇత్యాలాపానుకారాన్నామద్వయం. ఏకనామేతి కేచిత్. అవ్యయమితి శ్రీభోజరాజః.గానకాలే హా ఇతి శబ్దం జహాతి బహి ర్నిస్సారయతి, ఉచ్చారయతీతి యావత్ హాహాః. ఆ.పు. ఓహాక్ త్యాగే-గానము చేయునప్పుడు హా యనుశబ్దమును పలికెడువాఁడు. హూ ఇతి హ్వాయతీతి హూహూః. ఊ. పు. హ్వేఞ్ స్పర్ధాయాం-హూ యని పాడెడువాఁడు. ఏవమాద్యా స్త్రిదివౌకసాం దేవానాం గంధర్వా

ఇత్యుచ్యంతే-వీరు మొదలగువారు దేవగంధర్వులు. గానంధర్మః యేషాం తే గంధర్వాః. పు. అర్వ పర్వ శర్వ గతౌ - గానమే ధర్మముగాఁ గలవారు, గంధర్వులనియును గలదు. ఈ ౧ దేవగాయకులకు పేరు.

* అగ్నిర్వైశ్వానరో వహ్నిర్వీతిహోత్రో ధనంజయః,
కృపీటయోని ర్జ్వలనో జాతవేదా స్తనూనపాత్. ౫౩
బర్హిశ్శుష్మా కృష్ణవర్త్మా శోచిష్కేశ ఉషర్బుధః,
ఆశ్రయాశో బృహద్భానుః కృశానుః పావకోఽనలః. ౫౪
లోహితాశ్వో వాయుసఖ శ్శిఖావా నాశుశుక్షణిః,
హిరణ్యరేతా హుతభు గ్దహనో హవ్యవాహనః. ౫౫
సప్తార్చి ర్దమునా శ్శుక్ర శ్చిత్రభాను ర్విభావసుః,
శుచి రప్పిత్తమ్-

అగతి కుటిలం ఊర్ధ్వం వా గచ్ఛతీ త్యగ్నిః. ఇ-పు. అగ కుటిలాయాం గతౌ-ఊర్ధ్వముగా నైనను కుటిలముగా నైనను జ్వలించువాఁడు. ౧. విశ్వానరస్య ఋషే రపత్యం వైశ్వానరః-విశ్వానరుఁ డను ఋషికి కొడుకు. ౨. వహతి ప్రాపయతి హవ్యమితి వహ్నిః. ఇ-పు. వహ ప్రాపణే-హవ్యమును దేవతలకుఁ జేర్చువాఁడు. ౩. వీతిః అశనం హోత్రం హవిః యస్యసః వీతిహోత్రః - వీతి యనఁగా అశనము. హోత్ర మనఁగా హవిస్సు. ఆయశనమే హవిస్సుగాఁ గలవాఁడు. హోత్రస్య హవిషో వీతి రశ్వ ఇవ వహనాద్వా-హవిస్సును గుఱ్ఱమువలె మోచికొనిపోయి దేవతల కిచ్చువాఁడు. వీతయః అశ్వాః హోత్రం హవ్యమశ్వమేధే యస్య సః - అశ్వమేధమునందు గుఱ్ఱములు హవిస్సుగాఁ గలవాఁడు. ౪. ధనంజయతీతి ధనంజయః. జి జయే-ధనమును జయించువాఁడు. ౫. కృపీట ముదకం యోనిః కారణం యస్య సః కృపీటయోనిః. ఇ. పు. కృపీట మనఁగా ఉదకము; అది కారణముగాఁ గలవాఁడు. కృపీట స్యాంభసో యోనిః - ఉదకమునకు నుత్పత్తిస్థానము. ౬. జ్వలతీతి జ్వలనః, జ్వల దీప్తౌ-జ్వలించుఁవాఁడు. ౭. జాతాః వేదాః యస్మాత్సః జాతవేదాః. స - పు. ఇతనివలన వేదములు పుట్టినవి. జాతేజాతే విద్యత ఇతి వా జాతవేదాః. విద సత్తాయాం - పుట్టినదేహమునం దెల్లనుండువాఁడు. జాతం శుభాశుభం వేత్తీతివా, విద జ్ఞానే-పుట్టినశుభాశుభ

ములనెఱుంగువాఁడు. వేదో హిరణ్య మస్మాజ్జాత ఇతివా-హిరణ్యము వీనివలనఁ బుట్టినది. ౮. తనూం న పాతయతి ధారయతీతి తనూనపాత్. త. పు-పత్లృగతౌ - శరీరమును నిలుపువాఁడు. ఇంధనం వినా స్వతనుం నపాతీతివా. పా రక్షణే-ఇంధనము లేక తన్ను రక్షించుకొనఁ జాలనివాఁడు. ౯. బర్హిః. స - పు. బృంహతి వర్ధతే ఆజ్యాదినేతి బర్హిః. బృహి వృద్ధౌ-ఆజ్యాదులచేత వృద్ధిఁబొందువాఁడు. శుష్మా. న-పు. శోషయతి జలమితి శుష్మా, శుష శోషణే - ఉదకమును శోషింపఁజేయువాఁడు. ప. బర్హిశ్శుష్మా. న-పు. బర్హిషో దర్భాః శుష్మ బలమస్యేతి బర్హిశ్శుష్మే త్యేకంవా పదం-దర్భలు బలముగాఁ గలవాఁడు. ౧౦. ౧౧. కృష్ణం వర్త్మ మార్గో యస్యసః కృష్ణవర్త్మా-న - పు. నల్లనిజాడ గలవాఁడు. ౧౨. శోచీంషి జ్వాలాః కేశాః యస్య సః శోచిష్కేశః-శోచిస్సు లనఁగా జ్వాలలు; అవి కేశములుగాఁ గలవాఁడు. ౧౩. ఉషసి ప్రభాతే బుధ్యతే జ్వలతీత్యుషర్బుధః. బుధ అవగమనే-ప్రభాతకాలమునందు జ్వలించువాఁడు. ౧౪. ఆశ్రయ మశ్నాతీ త్యాశ్రయాశః. అశ భోజనే-ఆశ్రయమునే భక్షించువాఁడు. ఆశ్రయాశీతివా పాఠః. ౧౫. బృహంతః భానవో యస్య సః బృహద్భానుః. ఉ. పు. అధికము లయినకిరణములు గలవాఁడు. ౧౬. కృశ్యతి తనూకరోతి స్వసంబద్ధమితి కృశానుః. ఉ - పు. కృశ తనూకరణే-తన్నంటినదానినిఁ గృశింపఁజేయువాఁడు. కృశోఽప్యతివర్ధతే కృశానుః-కృశుఁడైనను వృద్ధిఁబొందువాఁడు. ౧౭. పునాతీతి పావకః. పూఞ్ పవనే-పవిత్రమును జేయువాఁడు. ౧౮. అనంతి జీవంత్యనేన లోకా ఇత్యనలః. అన ప్రాణనే - ఇతనిచేత లోకములు జీవించుచున్నవి. కాష్ఠాదిభి రలం పర్యాప్తి ర్నాస్త్యస్యేతివా - కాష్ఠాదులచేత చాలుననుట లేనివాఁడు. ౧౯. లోహితవర్ణాః అశ్వాః యస్యసః లోహితాశ్వః - ఎఱ్ఱనిగుఱ్ఱములు గలవాఁడు. [పా. రోహితో మృగః సఏవ అశ్వో యస్యసః రోహితాశ్వః - రోహితమృగము వాహనముగాఁ గలవాఁడు.] ౨౦. వాయోః సఖా వాయుసఖః - వాయువునకు సఖుఁడు. వాయు స్సఖా యస్యేతి వాయుసఖా ఇతిపాఠః. ఇ. పు. వాయువు మిత్రుఁడుగాఁ గలవాఁడు. ౨౧. శిఖా జ్వాలా అస్య సంతీతి శిఖావాన్. త. పు. జ్వాలలు గలవాఁడు. ౨౨ ఆసమంతాత్ శోషయితు మిచ్ఛతీత్యా

శుశుక్షణిః. ఇ. పు. అంతట శోషింపఁజేయనిచ్ఛగలవాఁడు. ఆశు శోష యితు మిచ్ఛతీత్యాశుశుక్షణిః - త్వరగా శోషింపఁజేయనిచ్ఛయించు వాఁడు. ౨3. హిరణ్యం రేతో యస్యసః హిరణ్య రేతాః. స.పు. హిరణ్య మే రేతస్సుగాఁ గలవాఁడు. ౨౪. హుతం భు క్తే హుతభుక్. జ.పు. భుజ పాలనాభ్యవహారయోః-హుతమును భుజించువాఁడు. ౨౫. దహ తీతి దహనః. దహ భస్మీకరణే-దహించువాఁడు. ౨౬. హవ్యం వహతీతి హవ్యవాహనః.వహ ప్రాపణే-హవిస్సును వహించువాఁడు. హవ్యే హవ్య విషయే వాహతే వా, వాహృ ప్రయత్నే - హవ్యవిషయమై ప్రయ త్నము చేయువాఁడు.౨౭.సప్త అర్చింషి కాళీ, కరాళీ, మనోజవా, ధూమ వర్ణా, స్ఫులింగినీ, విశ్వపదాదినామ్న్యః జిహ్వారూపాః జ్వాలా యస్య సః సప్తార్చిః. స. పు. జిహ్వారూపములైన కాళి, కరాళి మొదలయినయేడు జ్వాలలు గలవాఁడు. ౨౮. దామ్యతిగ్లాపయతీతి దమునాః. స.పు. దము గ్లానౌ-గ్లానిని బొందిచువాఁడు. ౨౯. శోచయతీతిశుక్రః. శుచ శోకే- శోకింపఁజేయువాఁడు. శుక్రంతేజః అస్యాస్తీతివాశుక్రః-శుక్రమనఁగా తేజస్సు, అదిగలవాఁడు. శుచం రాతీతివా శుక్రః. రాదానే-శత్రువులకు దుఃఖము నిచ్చువాఁడు. శుక్రం రుద్రరేతోఽస్మిన్నితివా - రుద్రరేతస్సు ఇతనియందుఁ గలదు. 3౦. చిత్రాః భానవో యస్యసః చిత్రభానుః. ఉ. పు. అనేకవిధకాంతులు గల జిహ్వారూపము లయినకిరణయిలు గల వాఁడు. 3౧. విభా ప్రభా వసు ధనం యస్య సః విభావసుః. ఉ. పు. కాంతి ధనముగాఁ గలవాఁడు. 3౨. శోచయతీతి శుచిః. ఇ. పు. శుచ శోచనే-దుఃఖింపఁజేయువాఁడు. శుచిత్వాచ్ఛుచిః-శుచియైనవాఁడు. 33. ...హం జలస్య దాహకత్వా త్పిత్తమివ అప్పిత్తం - జలమును పిత్తము వలె శోషింపఁజేయువాఁడు. ఈ 3౪. అగ్ని పేళ్లు.

* ఔర్వస్తు బాడబో బడబానలః. ౫౬

ఉర్వస్య ఋషే రపత్యం ఔర్వః - ఉర్వుఁ డనుమునికి కొడుకు. ఉర్వతీత్యౌర్వః. ఉర్వీ తుర్వీ ధుర్వీ దుర్వీ హింసాయాం-హింసించునది. ౧. బడబాయాం భవః బాడబః, బడబానలశ్చ-బడబ యనఁగా ఆఁడు గుఱ్ఱము, దానిముఖమునందుండునది బాడబము. ౨. బడబానలమును. ఈ 3 బడబాగ్ని పేళ్లు.

* వహ్నే ర్ద్వయో ర్జ్వాలకీలా వర్చి ర్హేతి శ్శిఖా స్త్రియాం,

జ్వాల కీలౌ, ద్వయోః స్త్రియాం పుంసి చ వర్తేతే. జ్వలతీతి జ్వా లః. ప్స. జ్వల దీప్తౌ - జ్వలించునది. ౧. కీలతి పశ్వాదిగతిం నిరుణద్ధీతి కీలః. ప్స. కీల బంధనే-పశ్వాదులయొక్క గతిని నిరోధించునది. ౨. అర్చ్యత ఇత్యర్చిః. స-స్న. అర్చపూజాయాం - అర్చింపఁబడునది. 3. హినోతి ఇత స్తతో గచ్ఛతి-వర్ధతే వా, హేతిః. ఇ-స్త్రీ. హిగతౌ వృద్ధౌ చ- ఇట్టట్టుచలించునది; లేక వృద్ధిఁబొందునది. హన్యతే అనయేతి హేతిః. హన హింసాగత్యోః - దీనిచేతఁ హింసింపఁబడును. ౪. శాఖతే వ్యాప్నోతీతి శిఖా. శాఖృ వ్యాప్తౌ-వ్యాపించునది. ౫.ఇచ్చట అర్చి హేతిశిఖాశబ్దము లు మూఁడును స్త్రీలింగమునందు వర్తించు నని చెప్పుట ప్రాయికము.'జ్వా లాభాసోర్న పుంస్యర్చిః' అని అర్చిశ్శబ్దమునకు పుంలింగముమాత్రము నిషే ధింపఁబడియున్నదిగనుక నపుంసకంబును గలదు. ఈ ౫ అగ్నిజ్వాలలపేళ్లు.

* త్రిషు స్ఫులింగోఽగ్నికణః-

స్ఫూత్కారేణ లింగతి గచ్ఛతీతి స్ఫులింగః. త్రి. లిగి గతౌ-స్ఫూత్ కారముచేతఁ బోవునది. స్ఫులతీతి స్ఫులింగః. స్ఫుల సంచలనే-చలించు నది. ౧. అగ్నేః కణః అగ్నికణః - అగ్నియొక్క లేశము. ఈ ౨ మిణుఁ గుఱులపేళ్లు.

సంతాప స్సంజ్వర స్సమౌ. ౫౭

సమ్య క్తాపయతీతి సంతాపః. తప సంతాపే - మిక్కిలి తపింపఁ జేయునది. ౧.సమ్యక్ జ్వరయతీతి సంజ్వరః. జ్వర రోగే-మిక్కిలి పీడించు నది. ఈ ౨ వేఁడిమిపేళ్లు.

* (ఉల్కా స్యా న్నిర్గతజ్వాలా భూతి ర్భసిత భస్మనీ,
క్షారో రక్షా చ దావ స్తు దవో వనహుతాశనః)

ఉల్కా. నిర్గతజ్వాలా అజ్వాలా సాగ్నిరుల్కా - మంటలేని నిప్పు. భూతి, భసిత, భస్మ, క్షార-రక్షాశబ్దములు బూడిదెపేళు. దావ దవశబ్ద ములు కార్చిచ్చుపేళ్లు.

* ధర్మరాజః పితృపతి స్సమవర్తీ పరేతరాట్,
కృతాంతో యమునాభ్రాతా శమనో యమరా డ్యమః. ౫౮
కాలో దణ్డధరః శ్రాద్ధదేవో వైవస్వతోఽంతకః,

యథాపరాధదండదానేన ధర్మస్య రాజా ధర్మరాజః - అపరాధమునకుఁ దగినట్లు శిక్షించుటచేత ధర్మమునకు రాజు. ౧. పితౄణాం కవ్యవాహనాదీనాం పతిః పితృపతిః. ఇ-పు. పితృదేవతలయిన కవ్యవాహనాదులకు పతి. ౨. సమం వర్తితుం శీలమస్యేతి సమవర్తీ. న. పు. వృతు వర్తనే - అందఱియందును పక్షపాతము లేక సమముగా వర్తించు స్వభావము గలవాఁడు. 3. పరేతాః మృతాః తేషాం రాట్ప్రేతరాట్. జ-పు. పరేతులనఁగా మృతిఁ జెందినవారు వారికిఁ బ్రభువు. ౪. కృతః అంతో వినాశో యేన సః కృతాంతః-ఇతనిచే వినాశము చేయఁబడును. ౫. యమునానద్యాః భ్రాతా యమునాభ్రాతా. ఋ. పు. యమునానదికి తోడఁబుట్టినవాఁడు. ౬. శమయతి ప్రాణిన ఇతి శమనః. శము ఉపశమనే - ప్రాణులను శమింపఁజేయువాఁడు. ౭. యమనాత్ యమాః ప్రజాసంయమోపాయమాః మృత్యుప్రభృతయోఽస్య కింకరాః. యము ఉపరమే. తేషు రాజత ఇతి యమరాట్. జ. పు. రాజృదీప్తౌ-ఇతని కింకరులైన మృత్యువు మొదలైనవారు ప్రజలనియమించువారు గనుక యములనంబడుదురు. వారికి రాజు. ౮. యమయతీతి యమః. యము ఉపరమే-దండించువాఁడు. యమునయా సహ యమళత్వేన జాతత్వాద్యమః - యమునతోఁగూడ కవగాఁ బుట్టినవాఁడు. ౯. కలయతి ధర్మాధర్మాణామాయుషో వా సంఖ్యానం కరోతీతి కాలః, కల శబ్దసంఖ్యానయోః-ధర్మాధర్మములనైనను ఆయువునైనను లెక్కపెట్టువాఁడు. ౧౦. కాలదండాఖ్యస్య దండస్య ధరః దండధరః. దండంధారయ తితీవా, ధృ ధారణే-కాలదండమనెడి దండమును ధరించినవాఁడు. ౧౧. శ్రాద్ధస్య దేవః శ్రాద్ధదేవః - పితృకర్మమునకు దేవుఁడు. ౧౨. వివస్వత స్సూర్యస్యఅపత్యం వైవస్వతః - సూర్యుని కొడుకు. ౧3. అంతం నాశంకరోతీత్యంతకః, డు కృఞ్ కరణే - నాశము జేయువాఁడు. ఈ ౧౪ యముని పేళ్లు.

* రాక్షసః కౌణపః క్రవ్యాత్క్రవ్యాదోఽస్రప ఆశరః. ౫౯
రాత్రించరో రాత్రిచరః కర్బురో నికషాత్మజః,
యాతుధానః పుణ్యజనో నైరృతో యాతు రక్షసీ. ౬౦

రక్ష ఏవ రాక్షసః - రక్షస్సే రాక్షసుఁడు. ౧. కుణప శ్శవః తద్భక్షణాత్కౌణపః-కుణపమనఁగా శవము. దానిని భక్షించువాఁడు. పా. కోణపః-దిశోః కోణం పాతీతి కోణపః. దక్షిణ పశ్చిమదిక్కుల మూలలను రక్షించువాఁడు. ౨. క్రవ్యం మాంస మత్తీతి క్రవ్యాత్. ద. పు. క్రవ్యాదశ్చ. అదభక్షణే - క్రవ్యమనఁగా మాంసము, దానిని భక్షించువాఁడు గనుక క్రవ్యాత్తు. క్రవ్యాదుఁడును. 3, ౪. అస్రం రక్తం పిబతీత్యస్రపః. పాపానే - రక్తమును పానము చేయువాఁడు. పా. అశ్రపః, శ్రపయతి మాంసాదిక మిత్యశ్రపః. శ్రాపాకే - మాంసాదులను పచనము సేయక భక్షించువాఁడు. పా. అసృక్పః. అసృక్ పిబతీ త్యసృక్పః-నెత్తురు ద్రావువాఁడు. ౫. ఆశృణాతి హిన స్తీత్యాశరః. శౄ హింసాయాం-హింసించువాఁడు. పా. అసురః-అసూన్ రాతీ త్యసురః, అసురఏవ ఆసురః. రా ఆదానే-ప్రాణముల నపహరించువాఁడు-అసురుఁడు, వాఁడే ఆసురుఁడు. ౬. రాత్రౌ చరతీతి రాత్రించరః, రాత్రిచరశ్చ. చర గతిభక్షణయోః - రాత్రియందు సంచరించువాఁడును భక్షించువాఁడును గనుక రాత్రించరుఁడు, రాత్రిచరుఁడును. ౭. ౮. కర్బురవర్ణత్వాత్కర్బురః-చిత్రవర్ణము గలవాఁడు. ౯. నికషతి హిన స్తీతి నికషా రాక్షసమాతా, తస్యాః ఆత్మజః నికషాత్మజః. కషహింసాయాం-నికష యనురాక్షసస్త్రీకి కొడుకు. ౧౦. యాతునామధీయతే అస్మిన్నితి యాతుధానః. డు ధాఞ్ ధారణపోషణయోః - యాతు వనెడి నామము ధరించినవాఁడు. ౧౧. విరుద్ధలక్షణయా పుణ్యవాన్ జనః పుణ్యజనః-విపరీతలక్షణచేత పుణ్యము గలవాఁడు. ౧౨. నిరృతే ర్దిక్పాలస్య అపత్యం నైరృతః-నిరృతి యనెడి దిక్పాలునికొడుకు. ౧3. యాతయతి వ్యథయతీతి యాతు. ఉ-న. వ్యథపెట్టెడివాఁడు. ౧౪. రక్షశ్శ్యాత్మానమేవేతి రక్షః. స-న. రక్షపాలనే-తన ప్రాణము రక్షించుకొనువాఁడు. రక్ష్యతేఽనేన విదగితి రక్షః-ఇతనిచేత విదిక్కు రక్షింపఁబడుచున్నది. ఈ ౧౫ నిరృతిపేళ్లు.

* ప్రచేతా వరుణః పాశీ యాదసాంపతి రప్పతిః,

ప్రకృష్టం చేతః యస్య సః ప్రచేతాః. స-పు. మంచి మనస్సు గలవాఁడు. ౧. వృణోతి వరా నముం లోక ఇతి వరుణః. వృఞ్ వరణే-జనము ఇతనిని వరము లడుగుచున్నది. వృణోతి అరీన్ పాశైరితి వా వరుణః - పాశములచేత శత్రువులఁ గట్టువాఁడు. ౨. పాశోఽస్యాస్తీతి పాశీ. న. పు. పాశము ఆయుధముగాఁ గలవాఁడు. 3. యాదసాం

జలజంతూనాం పతిః-యాదసాంపతిః. ఇ. పు. యాదస్సు లనఁగా జలజంతువులు. వానికి పతి. అలుక్సమాసము. ౪. అపాం పతిః అప్పతిః. ఇ. పు. అప్పులనఁగా జలము, దానికి పతి. ఈ ౫ వరుణునిపేళ్లు.

* శ్వసనః స్పర్శనో వాయు ర్మాతరిశ్వా సదాగతిః. ౬౧
పృషదశ్వో గంధవహో గంధవా హాని లాశుగాః,
సమీర మారుత మరు జ్జగత్ప్రాణ సమీరణాః. ౬౨
నభస్వ ద్వాత పవన పవమాన ప్రభంజనాః,
(ప్రకంపన శ్చాతిబలో ఝంఝావాత స్సవృష్టికః.)

శ్వసంత్యనేన ప్రాణిన ఇతి శ్వసనః. శ్వస ప్రాణనే - ఇతనిచేత ప్రాణులు బ్రతుకుదురు. ౧. స్పృశతీతి స్పర్శనః. స్పృశ సంస్పర్శనే-స్పృశించువాఁడు. ౨. వాతీతి వాయుః. ఉ-పు. వా గతిగంధనయోః-విసిరెడువాఁడు. ౩. మాతరి ఆకాశే శ్వయతి వర్ధత ఇతి. మాతరిశ్వా.న-పు. టు ఓశ్వ గతివృద్ధ్యోః-ఆకాశమునందు వృద్ధిఁబొందువాఁడు. ౪. సదా గతిః గమనం యస్య సః సదాగతిః. ఇ. పు. సర్వదా సంచరించువాఁడు. ౫. పృషత్ మృగవిశేషః అశ్వః యస్య సః పృషదశ్వః-పృషత్తనఁగా నానావర్ణమృగము, అది వాహనముగాఁ గలవాఁడు. పృషంతి జలబిందవః అశ్వా అస్యేతివా-జలబిందువులు వాహనముగాఁ గలవాఁడు. పృషతామశ్వ ఇతివా - జలబిందువులకు వాహనమైనవాఁడు. తద్యుతగతిత్వాదశ్వత్వనిరూపణం-వానిని మోసికొనిపోవుటవలన అశ్వత్వనిరూపణము. ౬. గంధస్య వహో గంధవహః; గంధం వహతీతి గంధవాహః, వహ ప్రాపణే - గంధమును వహించువాఁడు. ౭. ౮. అనంత్యనేనేత్యనిలః, అన ప్రాణనే-ఇతనిచేత బ్రతుకుదురు. ౯. ఆశు గచ్ఛతీత్యాశుగః. గమ్లృ గతౌ - శీఘ్రముగాఁ బోయెడివాఁడు. ౧౦. సమ్యక్ ఈరతి గచ్ఛతీతి సమీరః. ఈర గతౌ - లెస్సగా సంచరించువాఁడు. ౧౧. మరుదేవ మారుతః. వక్ష్యమాణం బగుమరుచ్ఛబ్దమునకుఁ గలయర్థమే మారుతశబ్దమునకును. ౧౨. కుపితేన అనేన మ్రియతే లోక ఇతి మరుత్. త. పు. మృజ్ ప్రాణత్యాగే - కుపితుఁడైన యితనిచేత లోకము మృతిఁ బొందింపఁబడును. ౧౩. జగతాం ప్రాణః జగత్ప్రాణః - జగత్తునకు ప్రాణమైనవాఁడు. జగత్ - ప్రాణః ఇతి భిన్నపదం వా, గచ్ఛతీతి

జగత్. త-పు. గమ్లృ గతౌ-సంచరించువాఁడు. ప్రాణంత్యనేన ప్రాణః, అన ప్రాణనే-ఇతనిచేత ప్రాణులు బ్రతుకుదురు. ౧౪. సమ్యక్ ఈరితుం గంతుం శీలమస్యసమీరణః.-ఈరగతౌ-లెస్సగా సంచరించుస్వభావము గలవాఁడు.౧౫. నభగకారణత్వాన్నభో౽స్యాస్తీతి నభస్వాన్.త-పు. ఆకాశము ఉత్పత్తిస్థానముగాఁగలవాఁడు. ౧౬. వాతీతి వాతః. వా గతిగంధనయోః-వీచుచుండెడువాఁడు. ౧౭. పునాతీతి పవనః, పవమానశ్చ, పూఞ్ పవనే-పవిత్రముఁ జేయువాఁడు గనుక పవనుఁడు, పవమానుఁడును. పవతీతివా పవనః, పవమానశ్చ. పవ గతౌ-సంచరించువాఁడు. ౧౮. ౧౯. ప్రభంజతి వృక్షశాఖాదికమితి ప్రభంజనః. భంజొ ఆమర్దనే-వృక్షశాఖాదులను విఱుగఁగొట్టువాఁడు. ఈ ౨౦ వాయువు పేళ్లు. (ఇవి బాహ్యవాయునామములు.)

* ప్రాణో౽పాన స్సమాన శ్చోదాన వ్యానౌ చ వాయవః. ౬౩
(హృది ప్రాణో గుదే౽పాన స్సమానో నాభిసంస్థితః,
ఉదానః కణ్ఠదేశస్థో వ్యాన స్సర్వశరీరగః.
నాగశ్చ కూర్మః కృకరో దేవదత్తో ధనఞ్జయః,
వాగ్ద్వారే నాగ ఆఖ్యాతః కూర్మ ఉన్మీలనే స్మృతః.
కృకరాచ్చ క్షుతం జ్ఞేయం దేవదత్తా ద్విజృమ్భణం,
న జహాతి మృతం వాపి సర్వవ్యాపీ ధనంజయః.)
శరీరస్థా ఇమే-

ప్రకర్షేణ ,అనంత్యనేనేతి ప్రాణః. ప్రాణశబ్దము మొదలు వ్యానశబ్దము వరకు నొకధాతువు. అన ప్రాణనే-దీనిచేత లెస్సగా బ్రతుకుదురు. ప్రకర్షేణ బహిరానయతి శ్వాసాదీ నితివా ప్రాణః - ప్రకర్షముగా శ్వాసాదులను బయల వెడలించునది, ణీఞ్ ప్రాపణే. ౧. అధోవిణ్మూత్రాదిత్యాజనా దనంత్యనేనే త్యపానః-దీనిచేత విణ్మూత్రములు మొదలైనవి అధోముఖములై ప్రాణులు జీవించును. అధో మలాన్నయతీతి అపానః - విణ్మూత్రాదుల నధోభాగము నొందించునట్టిది. ౨. సమ్యగనం త్యనేన సమానః-దీనిచేత లెస్సగా బ్రతుకుదురు. సర్వత్ర అసృగాది నయతీతి వా సమానః- దేహమం దంతట నెత్తురు మొదలైనవానిఁ బొందించునది. ౩. భాషణాదిసామర్థ్యజననాత్ ఊర్ధ్వ మనంత్యనేనే త్యుదానః-మాటలా

డుట మొదలైనసామర్థ్యము గలుగఁజేయుటవలన నూర్ధ్వప్రదేశంబున దీని చేత బ్రతుకుదురు. ఉత్ ఊర్ధ్వమానయతి శబ్దాదీనితివా ఉదానః-శబ్దాదుల నూర్ధ్వమునకుఁ దెచ్చునట్టిది. ౪. విశేష మనంత్యనేన వ్యానః-దీని చేత విశేషముగా బ్రతుకుదురు. వినయతీతి వ్యానః - శరీరమందంతట నుండునది. ఇమే = ఈప్రాణాదిశబ్దములు ౫. శరీరస్థాః = శరీరమందుండెడివాయువులపేళ్లు. ఈవాయువు లుండెడిప్రదేశములు. హృది ప్రాణః, గుదే అపానః, సమానో నాభిసంస్థితః, ఉదానః కంఠదేశస్థః, వ్యానః సర్వశరీరగః - ప్రాణము హృదయమునందుండి గర్భమునం దన్నాదులఁ బ్రవేశింపఁజేయుచుండును. అపానము గుదస్థానమునందుండి విణ్మూత్రరేతస్సుల నధోముఖంబు నొందించును. సమానము నాభియం దుండి అన్నాదుల జీర్ణము నొందించును. ఉదానము కంఠస్థానమునం దుండి భాషణాదులఁ బుట్టించును. వ్యానము సర్వశరీరమునం దుండి స్వేదాసృఙ్మేహాదులఁ బుట్టించును.

రంహ స్తరసీ తు రయః స్యదః,
జవః-

రంహ త్యనేన రంహః. స-న. రహి గతౌ - దీనిచేత జనము గమనయుక్తమౌను. ౧. తర త్యనేన తరః. స. న. తౄ ప్లవనతరణయోః - దీనిచేత జనము తరించుచున్నది. ౨. రయ త్యనేనేతి రయః. రయ గతౌ - దీనిచేత జనము గమనయుక్తమౌను. 3. స్యందతే అనేనేతి స్యదః. స్యందూ ప్రస్రవణే - దీనిచేత గమనయుక్తమౌను. ౪. జవ త్యనేనేతి జవః. జు గతౌ - జనము దీనిచేత పరుగిడును. వాయుధర్మత్వా త్తదనంతరనిరూపణం. ఈ ౫ గమనవేగము పేళ్లు.

* అథ శీఘ్రం త్వరితం లఘు క్షిప్ర మరం ద్రుతమ్. ౬౪
సత్వరం చపలం తూర్ణ మవిలమ్బిత మాశు చ,

శిః శయనం జిఘ్రతి హరతీతి శీఘ్రం. శీఙ్ స్వప్నే; ఘ్రా గంధోపాదానే-శయనమును హరించునది. శీఘ్రంతే ఽయేన తచ్ఛీఘ్రం. శీఘ్రు వ్యాప్తౌ-దీనిచేత వ్యాపింతురు. ౧. త్వరం త్యనేనేతి త్వరితం. ఞి త్వరా సంభ్రమే-దీనిచేత సంభ్రమింతురు. ౨. లంఘ్యతే అనేనేతి లఘు. ఉ-న. అఘి లఘి గత్యాక్షేపే - దీనిచేత లంఘింపఁబడును. 3. క్షిప్యంతే అనే

నేతి క్షిప్రం. క్షిప ప్రేరణే-దీనిచేత ప్రేరేపింపఁబడుదురు. ౪. ఇయర్త్యనేనేత్యరం. ఋ గతౌ-దీనిచేత నడతురు. ౫. ద్రవం త్యనేనేతి ద్రుతం. ద్రు గతౌ-దీనిచేత పరుగెత్తుదురు. ౬. త్వరయా సహ వర్తత ఇతి సత్వరం-త్వరతోఁ గూడినది. ౭. చోప త్యనేనేతి చపలం. చుప మందాయాం గతౌ - దీనిచేత జనము చపలమౌను. ౮. త్వర త్యనేనేతి తూర్ణం. ఞి త్వరాసంభ్రమే, తురతేఽనేనేతి తూర్ణం. తుర త్వరణే-దీనిచేత జనము త్వరితమౌను. ౯. న విలంబ్యతే అనేన అవిలంబితం. లబి అలంబనే-దీనిచేత విలంబము లేకయుండును. ౧౦. అశ్నుతే అనేనేత్యాశు. ఉ-న. అశూ వ్యాప్తౌ-దీనిచేత వ్యాపింతురు. ఈ ౧౧ తొందరపేళ్లు.

* సతతానారతాశ్రాన్త సన్తతావిరతానిశమ్. ౬౫
నిత్యానవరతాజస్రమపి-

సంతన్యతేఽనేనేతి సతతం. తను విస్తారే-దీనిచేత విస్తరింపఁజేయఁబడుచున్నది. ౧. న విద్యతే ఆరతం విరామో యస్మిం స్తత దనారతం, ఆరతమనఁగాఁ దెఱపి, అది లేనిది. ౨. న విద్యతే శ్రాంతిః యస్మిం స్తదశ్రాంతం-దీనియందు విశ్రాంతి లేదు. న శ్రామ్య త్యత్ర అశ్రాంతం. శ్రము తపసి ఖేదేచ-దీనియందు బడలిక లేదు. 3. సంతన్యతేఽనేనేతి సంతతం-దీనిచేత విస్తరింపఁజేయఁబడుచున్నది. ౪. న విద్యతే విరతిర్విరామో యస్మిం స్తద విరతం-విరతి యనఁగాఁ దెంపు, అది లేనిది. ౫. నాస్తి నిశావిచ్ఛేదకాలః యస్మిం స్తదనిశం-రాత్రిపగలు నను భేదము లేనిది. ౬. నియతం భవతీతి నిత్యం-నియతమైనది. ౭. న విద్యతే అవరతం విరామో యస్మిం స్తత దనవరతం-అవరతమనఁగా నెడతెగుట, అది లేనిది. ౮. నజస్యతే నవిచ్ఛిద్యత ఇత్యజస్రం. జసు ఉపక్షయే-విచ్ఛేదము లేనిది. ఈ ౯. ఎడతెగని యునికికిఁ బేళ్లు.

* అ థాతిశయో భరః,
అతివేల భృశాత్యర్థాతిమాత్రోద్గాఢ నిర్భరమ్. ౬౬
తీవ్రైకాన్త నితాన్తాని గాఢ బాఢ దృఢాని చ,

అతిశేతే అనేనేత్యతిశయః. శీఙ్ స్వప్నే-అన్నియు దీనిచేత నతిశయింపఁబడును. ౧. బిభర్తీతి భరః. భృఞ్ భరణే-అన్నిటిని భరించునట్టిది. ౨. వేలా మర్యాదా తా మతిక్రాంత మతివేలం-మర్యాద నతిక్రమించినది. 3. బిభర్తీతి భృశం. భృఞ్ భరణే-భరించునట్టిది. ౪. అర్థం

విషయ మతిక్రాంత మత్యర్థం - మితిమీఱినది. ౫. మాత్రం స్తోక మతిక్రాంత మతిమాత్రం - అల్పమును మించినది. ౬. ఉద్గాహతే ప్రాదుర్భవతీతి ఉద్గాఢం. గాహూ విలోడనే - ఉన్నతమై తోఁచునట్టిది. ౭. నిశ్శేషో భరో యస్మిన్ తన్నిర్భరం-ఇందు సమస్తమైన భరము నిశ్శేషమైయుండును. ౮. తీవతీతి తీవ్రం. తీవ స్థౌల్యే - అధికమై యుండునది. ౯. ఏకః అంతః నిశ్చయో యత్ర తదేకాంతం-ముఖ్యమైన నిశ్చయము గలది. ౧౦. నితరాం తామ్యతీతి నితాంతం. తము గ్లానౌ కాంక్షాయాం చ-మిక్కిలి కాంక్షించునట్టిది. ౧౧. గాహతే గాఢం. గాహూవిలోడనే - కలియఁబెట్టునది. ౧౨. బాహతే బాఢం - బాహృప్రయత్నే-యత్నము చేయఁబడునట్టిది. ౧౩. దృహతీ దృఢం. దృహ వృద్ధౌ-ప్రకాశించునట్టిది. ఇవి ౧౪. అతిశయ మైనక్రియకు నామములు.

* క్లీబే శీఘ్రా ద్యసత్త్వే స్యా త్త్రిష్వేషాం భేద్యగామి
(సత్త్వగామి) యత్. ౬౭

శీఘ్రాదయో దృఢాంతాశ్శబ్దాః అసత్త్వే గుణవాచిత్వే క్రియావిశేషణత్వేవా క్లీబే నపుంసకలింగ ఏవ స్యుః - శీఘ్రశబ్దము మొదలు దృఢశబ్దపర్యంతము గల శబ్దములు క్రియావిశేషణములును, గుణవాచకములును నైనప్పుడు నపుంసకలింగములు. క్రియావిశేషణత్వేయథా— శీఘ్రం భుఙ్క్తే=త్వరగా భుజించుచున్నాఁడు. సతతం గచ్ఛతి=ఎల్లప్పుడు నడచుచున్నాఁడు. క్షిప్రంకరోతి=త్వరగాచేయుచున్నాఁడు. ఇత్యాదులు. గుణవృత్తిత్వే యథా - అశ్వస్యశీఘ్రం=అశ్వముయొక్కవడి. తూలస్య లఘు=దూదియొక్క చులకన మొదలైనవి. అత్రఅతిశయభరశబ్దా తు పుంలింగావేవ. గంధస్య అతిశయః పుష్పాణాం భర ఇత్యాది త్రిష్వేషాం భేద్యగామియత్, ఏషాం శీఘ్రాదిపదానాం మధ్యే యత్ శబ్దస్వరూపం భేద్యగామి (సత్త్వగామి) విశేష్యగామి - తత్త్రిషు లింగేషు భవతి-ఈ శీఘ్రాదిపదములలో నేది విశేష్యలింగమును బొందునో, అది 3 లింగములయందును వర్తించును. తద్యథా—శీఘ్రః అశ్వః=వడిగలగుఱ్ఱము, క్షిప్రా జరా=త్వరగా నల్లుకొనునట్టి ముదిమి, సతతం సుఖం = ఎడలేని సుఖము మొదలైనవి.

* కుబేర స్త్ర్యమ్బకసఖో యక్షరా డ్గుహ్యకేశ్వరః,
మనుష్యధర్మా ధనదో రాజరాజో ధనాధిపః. ౬౮
కిన్నరేశో వైశ్రవణః పౌలస్త్యో నరవాహనః,
యక్షైకపి జ్గైలబిల శ్రీద పుణ్యజనేశ్వరాః. ౬౯

కుత్సితం బేరం శరీరం యస్య సః కుబేరః - బేరమనఁగా శరీరము, కుత్సిత మైనశరీరము గలవాఁడు. ౧. త్ర్యంబకస్య శివస్యసఖా త్ర్యంబకసఖః - శివుని సఖుఁడు. ౨. యక్షేషు రాజతే యక్షరాట్. జ-పు. రాజృ దీప్తౌ - యక్షులకుఁ బ్రభువై ప్రకాశించువాఁడు. 3. గుహ్యకా నిధిగోపకాః తేషామీశ్వరః గుహ్యకేశ్వరః-గుహ్యకులు నిధిరక్షకులు, వారికిఁ బ్రభువు. ౪.మనుష్యాణాం ధర్మ ఇవ ధర్మః ఆచారో యస్య సః మనుష్యధర్మా. న. పు.మనుష్యులయొక్క ఆచారమువంటి ఆచారము గలవాఁడు. ౫. ధనం దదాతీతి ధనదః. డుదాఞ్ దానే-ధనము నిచ్చువాఁడు. ధనం దయతే రక్షతీతివా ధనదః. దేఙ్ రక్షణే - ధనమును రక్షించువాఁడు. ౬. రాజ్ఞాం యక్షాణాం రాజా రాజరాజః-జక్కులఱేఁడు. ౭. ధనస్య అధిపః ధనాధిపః-ధనమునకు అధిపతి. ౮. కిన్నరాణా మీశః కిన్నరేశః-కిన్నరులకుఁ బ్రభువు. ౯. విశేషేణ శృణోతీతి విశ్రవాః, తస్యాపత్యం వైశ్రవణః-విశేషముగా వినెడువాఁడు గనుక విశ్రవస్సు, అతనికొడుకు వైశ్రవణుఁడు. ౧౦. పులస్త్యస్య గోత్రాపత్యం పౌలస్త్యః-పులస్త్యునివంశమునందుఁ బుట్టినవాఁడు. ౧౧. నరో వాహనం యస్య సః నరవాహనః - నరుఁడు వాహనముగాఁ గలవాఁడు. ౧౨. యక్ష్యతే పూజ్యత ఇతి యక్షః. యక్ష పూజాయాం-పూజింపఁబడువాఁడు. యక్షజాతిత్వా ద్వా యక్షః - యక్షజాతియందుఁ బుట్టినవాఁడు. ౧౩. ఏకం చక్షుః గౌరీశాపాత్పింగళవర్ణంజాతం యస్య స ఏకపింగః - పార్వతీదేవిశాపమువలన పచ్చనైనయొకకన్ను గలవాఁడు. ౧౪. ఇలబిలాయాః స్త్రియా అపత్యం ఐలబిలః - ఇలబిల యనెడుస్త్రీయొక్కకొడుకు. లడయోరభేదాత్ ఇడబిట్ భ్రాతా అస్యేతి ఐడబిడః-ఇడబి ట్టనెడితమ్ముఁడు గలవాఁడు.౧౫.శ్రియం దదాతీతి శ్రీదః-సంపద నిచ్చువాఁడు.౧౬.పుణ్యజనాః యక్షా వా రాక్షసా వా, తేషా మీశ్వరః పుణ్యజనేశ్వరః-యక్షులుగాని రాక్షసులుగాని పుణ్యజను లనంబడుదురు. వారల కీశ్వరుఁడు. ఈ ౧౭ కుబేరునిపేళ్లు.

* అస్యోద్యానం చైత్రరథం-

చిత్రరథో నామ గంధర్వరాజః తేన నిర్మితం చైత్రరథం - చిత్రరథుఁ డనుగంధర్వరాజుచేత నిర్మింపఁబడినది. ౧. కుబేరుని యుద్యానము.

* పుత్రస్తు నలకూబరః,

నలస్యేవ కూబరో రథావయవో యస్య సః నలకూబరః - నలుని యొక్క రథావయవమువంటి రథావయవము గలవాఁడు. నలే కమలే కూయతే కీర్త్యత ఇతి నలకూః లక్ష్మీః. కూ శబ్దే. తయా ప్రీయతే అభిలష్యతేవా నలకూబరః. ప్రీఙ్ తర్పణే కాంతౌచ-నలమనఁగా కమలము. అందు కీర్తింపఁబడునట్టిది లక్ష్మి, ఆమెచేతఁ గోరఁబడువాఁడు. ౧. కుబేరునికొడుకుపేరు.

* కైలాసః స్థానమ్-

కేళీనాం సమూహః కైలం తేన ఆస్యతే స్థీయత ఇతి కైలాసః. ఆస ఉపవేశనే - కేళిసమూహము కైలము, దానిచేత నుండఁబడునది. కే శిరసి శివయో ర్లాసో నృత్య మస్మిన్నితి వా కైలాసః - శిఖరభాగమందు పార్వతీపరమేశ్వరులనాట్యము గలది. కేలయో ర్జలభూమ్యోః ఆసనం స్థితి ర్యస్య కేలాసః స్ఫటికం - తస్యాయం కైలాసః-జలభూములయందుండునది గనుక కేలాసము; అనఁగా స్ఫటికము, దానిసంబంధమైనది. ౧. కుబేరుని దేశము.

* అలకా పూః-

అలయతి భూషయతి స్వస్థాన మిత్యలకా. అల భూషణపర్యాప్తిశక్తివారణేషు - తా నుండుచోటు నలంకరించునది. ౧. కుబేరుని పట్టణము.

* విమానస్తు పుష్పకమ్. ౨౦

పుష్పమివ పుష్పకం - పుష్పమువలె నుండునది. ౧. కుబేరుని విమానము.

* స్యాత్కింనరః కింపురుష స్తురంగవదనో మయుః,

కించిన్నరః కిన్నరః - ఇతనిశరీరము కొంచెము నరాకారమై యుండును. కుత్సితో నరో వా కిన్నరః - అశ్వముఖవత్త్వము విజాతీయము గనుక కుత్సితమైననరుఁడు. ౧. కించి త్పురుషః కింపురుషః - ఇంచుకంత పురుషాకృతి గలవాఁడు. ౨.తురంగస్యేవ వదనం యస్య సః తురంగవదనః-గుఱ్ఱముయొక్క ముఖమువంటి ముఖముగలవాఁడు. ౩. మయతే వినిమయత ఇతిమయుః. ఉ-పు. మేఙ్ ప్రణిధానే-కామరూపి గనుక రూపవినిమయము చేసికొనువాఁడు. ఈ ౪ కిన్నరులపేళ్లు.

*నిధి ర్నా శేవధిః-

నితరాం ధీయతే అస్మిన్నితి నిధిః. ఇ-పు. డుధాఞ్ ధారణపోషణయోః-మిక్కిలి రక్షింపఁబడునది. ౧. శేవం స్థాప్య ధనం ధీయతే అస్మిన్నితి శేవధిః. ఇ-పు. శేవమనఁగా స్థాప్యధనము-అది దీనియందు ఉంపఁబడును. నా=పుల్లింగము. ఇది కాకాక్షిన్యాయముచేత నిధి శేవధిశబ్దములు రెంటియందును అన్వయించుచున్నది. ఈ ౨ నిధిపేళ్లు.

* భేదాః పద్మశఙ్ఖాదయో నిధేః. ౨౧

(మహాపద్మశ్చ పద్మశ్చ శఙ్ఖో మకర కచ్ఛపౌ,
ముకున్ద కున్ద నీలాశ్చ వరశ్చ నిధయో నవ.)

పద్మశంఖాదయో నిధే ర్భేదాః. పద్మశంఖాదులు నిధిభేదముల నామములు. పద్యతఇతి పద్మః. పద్ల గతౌ సేవాయాం చ - సేవింపఁబడునది. ౧. దుఃఖం శమయతీతి శంఖః. శము ఉపశమనే-దుఃఖమును శమింపఁజేయునది. ౨. మహాంశ్చాసౌ పద్మశ్చ మహాపద్మః - గొప్పదైన పద్మము ౩. మకర ఇవ గ్రహీతు మశక్యత్వా న్మకరః - మొసలివలె గ్రహింప నశక్యమైనది .౪. కూర్మవత్ స్థితత్వా త్కచ్ఛపః - కూర్మమువలె నుండునది.౫.కమనీయత్వా న్ముకుందః. కుఁదశ్చ-ఒప్పుచుండునదిగనుక ముకుందము, కుందమును. ౬,౭ నితరాం ఈడ్యతే నీలః. ఈడ స్తుతౌ-మిక్కిలి కొనియాడఁబడునది. ౮. వ్రియత ఇతి వరః. వృఞ్ వరణే-వరింపఁబడునట్టిది. ౯. పా. చర్చ్యతఇతి చర్చా, చర్చ అధ్యయనే - స్మరింపఁబడునది. ఇవి నవనిధు లనంబడును.

వ్యోమవర్గము

౧ ద్యో దివౌ ద్వే స్త్రియా మభ్రం వ్యోమ పుష్కర మమ్బరమ్,
నభోఽన్తరిక్షం గగన మనన్తం సురవర్త్మ ఖమ్. ౧

* వియద్విష్ణుపదం వా తు పుంస్యాకాశ విహాయసీ,
(విహాయసో౽పి నాకో౽పి ద్యురపి స్యాత్తదవ్యయం. ౨
తారాపథ శ్శబ్దగుణో మేఘద్వారం మహాబిలమ్.)

ద్యౌః. ఓ-సీ. దివ్. వ-సీ. దీవ్యతీతి ద్యౌః, దివ్ చ. దివ్ క్రీడా ద్యౌ-ప్రకాశించునది. ౧. ౨. న భ్రమతి అమూర్తత్వాత్ అభ్రం. భ్రము చలనే-అమూర్తమైనందున చలింపనిది. న భ్రాజత ఇత్యభ్రం. భ్రాజృ దీప్తౌ - అమూర్తమైనందున ప్రకాశింపనిది. ౩. విశ్వం వ్యయతి సంవృణోతీతి వ్యోమ. న. వ్యేఞ్ సంవరణే - విశ్వమును వ్యాపించునది. విశేషేణ అవత్యవకాశదానేనేతి వ్యోమ. అవ రక్షణే - విశేషముగా అవకాశ మిచ్చి రక్షించునది. ౪. పుష్ణాత్యవకాశమితి పుష్కరం. పుష పుష్టౌ-అవకాశమును పోషించునది. పుష్క ముదకం రాతీతి వా. రా దానే-ఉదకము నిచ్చునది. ౫. అంబతే శబ్దాయత ఇత్యంబరం. అబి శబ్దే-శబ్దగుణక మగుటవలన మ్రోయుచుండునది. ౬. మేఘై ర్నభాతీతి నభః. స. న. భా దీప్తౌ-మొయిళ్లచేతఁ బ్రకాశింపనిది. ౭. అంతః ఈక్ష్యతే జగదస్మిన్నిత్యంతరిక్షం. ఈక్ష దర్శనే-దీనిలోపలను జగత్తు చూడఁబడును. అంత ఋక్షాణి సంత్యస్మిన్నిత్యంతరిక్షం-నక్షత్రము లిందుఁ గలవు. ౮. గచ్ఛంత్యనేన దేవా ఇతి గగనం. గమ్లృ గతౌ - దీనిమార్గమువలన దేవతలు పోవుదురు. గచ్ఛత్యత్ర ఖగజాతిరితివా - పక్షిజాతి యిచ్చట సంచరించును. ౯. న విద్యతే అంతో యస్యతత్ అనంతం-అంతము లేనిది. ౧౦. సురాణాం వర్త్మ సురవర్త్మ. న-న. సురలయొక్క మార్గము. ౧౧. ఖనతి జ్ఞానమితి ఖం. నీరూపత్వాద్దుర్జ్ఞేయమిత్యర్థః. ఖను అవదారణే-రూపము లేనిది కనుక బుద్ధిచేతఁ దెలియఁగూడనిది. ౧౨. వియచ్ఛతి నోపరమత ఇతి వియత్. త. న. యము ఉపరమే - ఎడతెగకయుండునది. ౧౩. విష్ణోః పదం విష్ణుపదం-విష్ణువునకు స్థానము. ౧౪. ఆసమంతాత్ కాశంతే సూర్యాదయః అత్రేత్యాకాశం. అ. న. కాశృదీప్తౌ - దీనియందంతటను సూర్యాదులు ప్రకాశింతురు. ఆసమంతాత్ కాశత ఇతివా-అంతట ప్రకాశించునది. ౧౫. విశేషేణ హాయతి గచ్ఛతి సర్వమస్మిన్నితి విహాయః. స. న. ఓహాఙ్ గతౌ - దీనియందు విశేషముగా నన్నియు సంచరించును. జిహీతే సర్వం

విహాయః, ఓ హాఙ్ గతౌ - సర్వము దీనిఁ బొందును. ౧౬. అభ్రశబ్దాది సర్వం క్లీబం. ఆకాశవిహాయశ్శబ్దౌ పుంలింగేచ - ఇచ్చట ఆకాశవిహాయ శ్శబ్దములకు రెంటికి వా పుంసి అనుటవలన పక్షాంతరమందు పుల్లింగంబును గలదు. ఈ ౧౬ ఆకాశముపేళ్లు.

దిగ్వర్గము

* దిశస్తు కకుభః కాష్ఠా ఆశాశ్చ హరితశ్చ తాః,

దిశంత్యవకాశమితి దిశః. శ-సీ. దిశ అతిసర్జనే అతిసర్జనందానం-అవకాశమునిచ్చునవి. ప్రాచీయం దక్షిణేయమిత్యతిదిశ్యంత ఇతివా - ప్రాగ్దక్షిణాది భేదములచేత వ్యపదేశింపఁబడునవి. ౧. కేనసూర్యేణస్కభ్నంతి ద్యోతంత ఇతి కకుభః. భ-సీ. సూర్యునిచేత ప్రకాశించునవి. కం ఉదకం వాయుంవా స్కభ్నంతి విస్తారయంతీతి కకుభః కుభి ద్యుతౌ విస్తారేచ-ఉదకమునైనను గాలినైనను విస్తరింపఁజేయునది. ౨. కాశంతే ప్రకాశంత ఇతి కాష్ఠాః. కాశృ దీప్తౌ - ప్రకాశించునవి. ౩. ఆసమంతాత్ అశ్నువత ఇత్యాశాః. అశూ వ్యాప్తౌ - వ్యాపించియుండునవి. ౪. హరంతి తమాంసి హరితః. త-సీ. హృఞ్ హరణే-తమస్సులను హరించునట్టివి. హర్యతే అభి రప్రతీతి రితి హరితః-వీనిచే నజ్ఞానము హరింపఁబడును. ౫. తా ఇతి తచ్ఛబ్దసాహచర్యాత్ దిగ్వాచకాః పంచ స్త్రీలింగాః. 'తాః' అనెడితచ్ఛబ్దసాహచర్యమువలన నీదిగ్వాచకశబ్దములు ౫ స్త్రీలింగములు. ఈ ౫ దిక్కులకు పేళ్లు.

* ప్రాచ్యవాచీ ప్రతీచ్యస్తాః పూర్వదక్షిణపశ్చిమాః. ౧
ఉత్తరా దిగుదీచీ స్యాత్ -

ప్రాక్ ప్రథమం అంచత్యస్యాం రవి రితి ప్రాచీ. ఈ-సీ. ప్రథమమున సూర్యుఁడు ఈదిక్కునఁ బొడమును గనుక ప్రాచి. ౧. అవాగంచతి దక్షిణాయనే నాస్యాం రవి రిత్యవాచీ. ఈ-సీ. సూర్యుఁడు దక్షిణాయనముచేత నీదిక్కునఁ దోఁచును. అవ మధ్యాహ్నే అంచ త్యస్యాం రవి రిత్యవాచీ-మధ్యాహ్నమున సూర్యుఁడు దీనిఁ బొందును గనుక అవాచి. ౨. ప్రతీచీ. ఈ-సీ. ప్రతి పశ్చాద్దివసావసానే అస్యాం అంచతి

సూర్యోఽ_స్తమేతీతి ప్రతీచీ, అఞ్చు గతిపూజనయోః - సాయంకాల మందు సూర్యుఁడు ఈదిక్కున న_స్తమించును గనుక ప్రతీచి. ౩. ఉత్ ఊర్ధ్వ మంచత్యస్యా ము_త్తరాయణేన రవిరిత్యుదీచీ - దీనియందు సూర్యుఁడు ఉ_త్తరాయణముచేత నూర్ధ్వముగాఁ బొందును. ౪. ప్రాచీ, అవాచీ, ప్రతీచీ, ఉదీచీ ఇతి పూర్వదక్షిణ పశ్చిమో_త్తరదిశాం క్రమేణ నామాని-ప్రాచి, అవాచి, ప్రతీచి, ఉదీచి అను నివి క్రమముగా తూర్పు, దక్షిణము, పడమర, ఉ_త్తరము ఈదిక్కులకు పేళ్లు. పూర్వదక్షిణ పశ్చిమాః, పూర్వత్వాత్పూర్వా- మొదటిదిక్కు. దక్షతే వర్ధతే దక్షిణా, దక్ష వృద్ధౌ - వృద్ధిబొందునట్టిది. పశ్చా ద్భవా పశ్చిమా - వెనుకదిక్కు- ఉ_త్తరతి మేర్వాదిభ్య ఇత్యు_త్తరా. తౄ ప్లవన తరణయోః- మేర్వాదులను దాఁటియుండునది. ఇవి ౪. క్రమముగా ౪ దిక్కులకుఁ బేళ్లు.

* దిశ్యం తు త్రిషుదిగ్భవే,

(అవాగ్భవ మవాచీన ముదీచీన ముదగ్భవమ్,

ప్రత్యగ్భవం ప్రతీచీనం ప్రాచీనం ప్రాగ్భవం త్రిషు.)

దిశి భవం దిశ్యం - దిక్కులయందుఁ బుట్టినది దిశ్య మనంబడును. త్రిషు లింగేషు వ_ర్తతే. (అవాక్ దక్షిణస్యాం భవఁ అవాచీనం-దక్షిణ దిక్కునఁ బుట్టినది. ఉదక్ ఉ_త్తరస్యాం భవం ఉదీచీనం - ఉ_త్తరదిక్కునఁ బుట్టినది. ప్రత్యక్ ప్రతీచ్యాం భవం ప్రతీచీనం - పశ్చిమమునఁ బుట్టినది. ప్రాక్ ప్రాచ్యాం భవం ప్రాచీనం - తూర్పునఁ బుట్టినది. ఏతే త్రిషు వ_ర్తంతే - ఇవి మూఁడులింగములయందును వ_ర్తించును.)

* ఇన్ద్రో వహ్నిః పితృపతి ర్నైరృతో వరుణో మరుత్. ౨
కుబేర ఈశః పతయః పూర్వాదీనాం దిశాం క్రమాత్,

ఇంద్రాదయ ఈశాంతా అష్టౌ శబ్దాః క్రమాత్ పూర్వాదీనాం దిశాం విదిశాం చ పతయః-ఇంద్రుఁడు, అగ్ని, యముఁడు, నిరృతి, వరుణుఁడు, వాయువు, కుబేరుఁడు, ఈశానుఁడు వీరలెనమండ్రు వరుసగా తూర్పు మొదలైనయెనిమిది దిక్కులకు పాలకులు.

* ఐరావతః పుణ్డరీకో వామనః కుముదోఽఞ్జనః. ౩
పుష్పద_న్త స్సార్వభౌమ స్సుప్రతీకశ్చ దిగ్గజాః,

ఇరా ఆపః అస్మిన్ సంతీతి ఇరావాన్ సముద్రః. తస్మిన్ జాతః ఐరావతః - సముద్రమునందుఁ బుట్టినది. ౧. పుండరీకవర్ణత్వా త్పుండరీకః - తెల్లదామరవంటి కాంతి గలది. పుణతి శోభత ఇతి వా పుండరీకః, పుణ శుభకర్మణి చ - ప్రకాశించునట్టిది. ౨. వామనత్వా ద్వామనః- పొట్టిదిగనుక వామనము. వామం వల్గు శరీర మస్యా_స్తీతి వా వామనః- అందమైన శరీరము గలది. ౩. కుం పృథ్వీం మోదయతీతి కుముదః ముద హర్షే-భూమిని సంతోషింపఁజేయునట్టిది. కుముదవర్ణత్వా త్కుముదః - తెల్లగలువవంటివన్నె గలది. ౪. అంజనాభత్వా దంజనః - కాటుకవన్నె గలది. అన_క్తి గచ్ఛతి ప్రకాశతేవా అంజనః. అంజూ వ్య_క్తిమ్రక్షణకాంతిగతిషు - లెస్సగా నడుచునదైనను ప్రకాశించునదైనను, అంజనము. ౫. పుష్పవత్ప్రకాశమానౌ దంతౌ యస్యసః పుష్పదంతః - పుష్పములవలె ప్రకాశించునట్టి దంతములుగలది. ౬. సర్వభూమ్యాం విదితః సార్వభౌమః - సమ_స్తభూమియందు నెఱుఁగఁబడినది. ౭. శోభనాః ప్రతీకా అవయవా యస్యసః సుప్రతీకః - మంచి అవయవములు గలిగినది. దిక్షు గజాః దిగ్గజాః - దిక్కులయం దుండుగజములు. ఈ ౮ వరుసగా నష్టదిగ్గజముల పేళ్ళు.

* కరిణ్యోఽభ్రముః కపిలా పిఙ్గళానుపమాః క్రమాత్. ౪
తామ్రపర్ణీ శుభ్రద_న్తీ చాఙ్గనా చాఞ్జనావతీ,

నభ్రమతి స్వం వల్లభం హిత్వా కుత్రచి న్న గచ్ఛతీ త్యభ్రముః. ఉ-నీ. భ్రముచలనే-తనమగనివిడిచి కదలనిది. అభ్రేషు మాతివ_ర్తతఇత్యభ్రముః. మాఙ్ మానే వ_ర్తనేచ - మేఘములయందుండునది. ౧. కపిలవర్ణత్వాత్కపిలా - కపిలవర్ణముగలిగినది. కామ్యత ఇతి కపిలా-కోరఁబడునది. ౨. పింగళవర్ణత్వా త్పింగళా-పింగళవర్ణము గలిగినది. ౩. న విద్యతే ఉపమా యస్యాస్సా అనుపమా-తనకు సాటిలేనిది. ౪. తామ్రపర్ణాఖ్యౌషధీసాహచర్యాత్తామ్రపర్ణీ. ఈ-నీ. తామ్రపర్ణ మనెడి ఓషధితోఁగూడినది. ౫. శోభనౌదంతౌ యస్యాస్సా శుభ్రదంతీ. ఈ-నీ. చక్కని దంతములు గలది. ౬. శోభనాన్యంగాని యస్యాస్సా అంగనా - మంచి అవయవములు కలది. ౭. అంజనగిరిసదృశత్వా దంజనవర్ణత్వాద్వా అంజనా - అంజనపర్వతసమాన మౌటవలననైనను కాటుకవన్నె గల

దాటవలననైనను అంజన. ౭. అంజనాకారో వర్ణోఽస్యా అస్తీత్యంజనావతీ - కాటుకవంటి దేహకాంతి గలది. ఈ ౮ వరుసగా నష్టదిగ్గజముల భార్యలపేళ్లు.

* క్లీబావ్యయం త్వపదిశం దిశోర్మధ్యే విదిక్ స్త్రియామ్. ౫

దిశోర్మధ్యం అపదిశం క్లీబం అవ్యయం చ-ఇది నపుంసకమును, అవ్యయమును, దిక్కులయొక్కమధ్యము. ౧. దిగ్భ్యాం విగతా విదిక్-శ-స్త్రీ. రెండుదిక్కులవలన విగతమైనది. విశిష్టా దిక్ విదిక్-విశిష్టమైన దిక్కు. ఈ ౨ ను ఆగ్నేయము మొదలగు మూలలపేళ్లు.

* అభ్యన్తరం త్వన్తరాళం-

అభ్యంతరాంతరాళశబ్దౌ అష్టదిఙ్మధ్యవాచకౌ. ఉపచారాత్కేవలమధ్యవాచకౌ చ. ఈశబ్దములు ౨ అష్టదిఙ్మధ్యవాచకములు. ఉపచారముచేత కేవలమధ్యవాచకములును, అంతర మవకాశ మభిగతం అభ్యంతరం-అవకాశము గలిగినది. ౧. అంతరమవకాశం లాతీత్యంతరాళం-లా దానే-అవకాశము నిచ్చునది.

* చక్రవాళం తు మండలమ్,

చక్రవాళమండలశబ్దౌ మండలాకారదిక్సమూహనామనీ. దిఙ్మండల మిత్యాదిప్రయోగః. ఉపచారా దన్యత్రాపి మండలాకారవస్తువాచకౌ చ - చక్రవాళమండల శబ్దములు మండలాకారదిక్సమూహవాచకములు, ఉపచారమున కేవలమండలాకారవస్తు వాచకములును. చక్రస్యేవ వాళః సంవరణ మస్యేతి చక్రవాళం. వల సంవరణే - చక్రము వంటి వలయము గలిగినది. చక్రాకారేణ వాలతే వర్తతే చక్రవాళం-చక్రాకారముగా నుండునది. ౧. మండయ త్యలంకరోతీతి మండలం, మడిభూషాయాం - అలంకరించునది. ౨.

* అభ్రం మేఘో వారివాహః స్తనయిత్ను ర్బలాహకః. ౬
ధారాధరో జలధర స్తటిత్వా న్వారిదోఽమ్బుభృత్,
ఘన జీమూత ముదిర జలము గ్ధూమయోనయః. ౭

అపః బిభర్తీ త్యభ్రం, భృఞ్ భరణే - ఉదకమును భరించునది. నభ్రంశం త్యాపోఽస్మాది త్యభ్రం, భ్రంశ గతౌ-ఉదకములు దీనినుండి క్రిందపడవు - అనఁగా దీనియందు లేకపోవు. అపో రాతీ త్యభ్రం, రా దానే-ఉదకమునిచ్చునది. అభ్రతిగచ్ఛతీత్యభ్రం, అభ్రగతౌ - సంచరించునది. ౧. మేహతీతి మేఘః, మిహ సేచనే-తడుపునది. ౨. వారి వహతీతి వారివాహః, వహ ప్రాపణే - జలమును వహించునది. ౩. స్తనయతీతి స్తనయిత్నుః ఉ-పు. స్తన గదీ దేవశబ్దే - మ్రోయునది. ౪. బలం న జహాతీతి బలాహకః, ఓహాక్ త్యాగే, వబయో రభేదాత్ వలాహకః-బలమును విడువనిది. ౫. జలాధారాణాం ధరః ధారాధరః, ధృఞ్ ధరణే - జలధారలను ధరించునది. ౬. జలస్య ధరః జలధరః - జలమును ధరించునది. ౭. తటితః అస్య సంతీతి తటిత్వాన్. త-పు. మెఱుపులు గలది. ౮. వారి దదాతీతి వారిదః, డు దాఞ్ దానే - ఉదకము నిచ్చునది. ౯. అంబు బిభర్త త్యంబుభృత్, త-పు. భృఞ్ భరణే - ఉదకమును భరించునది. ౧౦. హంతి తాపమితి ఘనః - తాపమును బోఁగొట్టునది. వాయునా హన్యత ఇతి వా ఘనః, హన హింసాగత్యోః-వాయువుచేత కొట్టఁబడునది. ౧౧. జీవన ముదకం మూయతే బధ్యతేఽత్ర జీమూతః, మూఙ్ బంధనే-ఉదకము దీనియందు బంధింపఁబడును. ౧౨. మోదంతే అనేన కృషీవలా ఇతి ముదిరః, ముద హర్షే - దీనిచేత పైరుపెట్టుకాఁపులు సంతోషింతురు. ౧౩. జలం ముంచతీతి జలముక్. చ-పు. ముచ్ఌ మోక్షణే - ఉదకమును విడుచునది. ౧౪. ధూమః యోనిః కారణం యస్య సధూమయోనిః - ఇ-పు. ధూమము కారణముగాఁ గలిగినది. ఈ ౧౫ మబ్బుపేళ్లు.

* కాదమ్బినీ మేఘమాలా-

క ముదక మాదదత కదంబాః మేఘాః. తేఽత్ర సంతీతి కాదంబినీ. ఈ-స్త్రీ. జలమును పుచ్చుకొనునవి గనుక కదంబము లనఁగా మేఘములు-అవి గలిగినది. కదంబాః వృక్షాః పుష్ప్యం త్యస్యామితి కాదంబినీ - ఇది గలిగినప్పుడు కడపచెట్లు పుష్పించును. కాదంబాః కలహంసా అస్యాం సంతీతి వా - హంసలు గలిగినది. ౧. మేఘానాం మాలా మేఘమాలా-మేఘములయొక్కవరుస. ఈ ౨ మేఘపంక్తిపేళ్లు.

* త్రిషు మేఘభవేఽభ్రియం,

అభ్రే భవం అభ్రియం, తచ్చ త్రిషు లింగేషు వర్తతే - మేఘము వలనఁ బుట్టినది. ఈ ౧ మేఘమందుఁ బుట్టినదాని పేరు.

* స్తనితం గర్జితం మేఘనిర్ఘోషో రసితాది చ. ౭

స్తనతీతి స్తనితం, స్తన దేవశబ్దే - మ్రోయుచుండునది. ౧. గర్జతీతి గర్జితం గర్జ శబ్దే - గర్జించునది. ౨. మేఘానాం నిర్ఘోషః మేఘనిర్ఘోషః - మేఘములయొక్క అతిధ్వని. ౩. రసతి శబ్దాయతే రసితం. రస శబ్దే - మ్రోయుచుండునది. ౪. ఆదిశబ్దేన గర్జనాదయః - మేఘగర్జితనామాని. ఈ ౪. ను ఆదిశబ్దముచేత గర్జనశబ్దాదులును ఉఱుముపేళ్లు.

* శంపా శతహ్రదా హ్రాదిన్యైరావత్యః క్షణప్రభా,
తడిత్సౌదామనీ విద్యుచ్చంచలా చపలా అపి. ౯

భయంకరత్వాచ్ఛం సుఖం పిబతీతి శంపా - భయమును గలిగించునదిగాన సుఖమును మ్రింగివేయునది. పా పానే. ౧. శతధా హ్రాదతే శతహ్రదా. హ్రాద అవ్యక్తే శబ్దే - అనేకవిధములుగా అస్ఫుటమై మ్రోయుచుండునది. ౨. హ్రాదోఽస్యా అస్తీతి హ్రాదినీ. ఈ-సీ. అవ్యక్తశబ్దము గలిగినది. ౩. ఇరా ఆపః సన్త్యస్య ఇరావాన్ - మేఘః - తస్మిన్ ఇరావతి భవా ఐరావతీ. ఈ-సీ. ఇరావంతము మేఘము. అందుఁ బుట్టినది. ౪. క్షణం ప్రభా యస్యాః సా క్షణప్రభా - క్షణమాత్రము ప్రకాశించునది. ౫. ప్రభయా తమాంసి తాడయతీతి తడిత్. త - సీ. తడ ఆఘాతే-అంధకారమును పోఁగొట్టునది. ప్రభయా నయనాని తాడయతీతి తడిత్ - కాంతిచేత కన్నుల మూయింపఁజేయునది. ౬. సుదామ్నా ఐరావతేన సహావర్తత ఇతి సౌదామినీ. ఈ-సీ. సుదామ మనఁగా నైరావతము, దానితోఁ గూడియుండునది. సుదామ్నా అద్రిణా ఏకదిక్ సౌదామినీ - సుదామ మనెడిపర్వతముతోఁ గూడ నొకదిక్కునందుండునది. సుదామవద్దీర్ఘాకారోఽస్యా అస్తీతి వా - దండవలె దీర్ఘాకారము గలది. ౭. విశేషేణ ద్యోతత ఇతి విద్యుత్. త. సీ. ద్యుత దీప్తౌ - మిక్కిలి ప్రకాశించునది. ౮. చంచతీతి చంచలా. చంచ గతౌ - కదలునది. ౯. చోపతీతి చపలా. చుప మందాయాం గతౌ - మెల్లఁగాఁ బోవునది. ఈ ౧౦. మెఱుపుపేళ్లు.

* స్ఫూర్జథు ర్వజ్రనిర్ఘోషే-

స్ఫూర్జతీతి స్ఫూర్జథుః. ఉ - పు. టు ఓ స్ఫూర్జా వజ్రనిర్ఘోషే- మిక్కిలి మ్రోయునది. ౧. వజ్రస్య నిర్ఘోషః వజ్రనిర్ఘోషః-వజ్రాయుధము

యొక్క మ్రోఁత. పా. వజ్రనిష్పేష ఇతి వజ్రనిర్ఘాత ఇతిచ పాఠః. ఈ ౨ వజ్రపుమ్రోఁతపేళ్ళు.

* మేఘజ్యోతి రిరంమదః,

మేఘస్య జ్యోతిః మేఘజ్యోతిః. స.న. మేఘసంబంధమైన అగ్ని. ౧. ఇరయా జలేన మాద్యతి దీప్యత ఇతి ఇరంమదః మదీహర్షగ్లేపనయోః. ఇర యనఁగా జలము. దానిచేత వృద్ధిఁబొందునట్టిది. ఈ ౨ వజ్రాగ్ని పేళ్లు.

* ఇంద్రాయుధం శక్రధనుః-

ఇంద్రస్య ఆయుధం ఇంద్రాయుధం. ఇంద్రుని యాయుధము. ౧. శక్రస్య ధనుః శక్రధనుః. స-న. శక్రునిధనుస్సు. ౨. మేఘప్రతిఫలిత నానావర్ణస్య ధనురాకారేణ దృశ్యమానస్య సూర్యరశ్మే ర్నామనీ-ఇది మేఘమునం బ్రతిఫలించి, నానావర్ణమై ధనురాకారముగా నగపడుచున్నసూర్యరశ్మి. ఈ ౨ ఇంద్రుని ధనుస్సుపేళ్లు. ౧౦

* తదేవ ఋజు రోహితమ్.

తదేవ ఋజు రోహిత మిత్యుచ్యతే - ఆయింద్రధనుస్సు చక్కఁగానుండునేని రోహిత మనంబడును. రోహతీతి రోహితం. రుహ బీజజన్మని ప్రాదుర్భావే చ-ప్రాదుర్భవించునది. రోహితవర్ణత్వాద్వా రోహితం రక్తవర్ణము గలది. ఈ ౧ చక్కని యింద్రధనుస్సు

* వృష్టి ర్వర్షం.-

వర్షతీతి వృష్టిః ఇ - సీ. వర్షం చ. వృషు సేచనే - తడుపునట్టిది గనుక వృష్టి, వర్షము. ఈ ౨ వానపేళ్లు.

* తద్విఘాతే వగ్రహావగ్రహౌ సమౌ,

తద్విఘాతే వృష్టివిఘాతే వగ్రహావగ్రహశబ్దౌ వర్తేతే. అవగృహ్ణాతి ప్రతిబధ్నాతి వర్ష మితి వగ్రహ అవగ్రహశ్చ గ్రహ ఉపాదానే-వర్షమును ప్రతిబంధించునట్టిది గనుక వగ్రహము, అవగ్రహమును. ఈ ౨ ను గ్రహావిరోధముచేత సంభవించిన వర్షప్రతిబంధము. వానకఱవుపేళ్లు.

* ధారాసంపాత ఆసారః-

ధారాణాం సంభూయ పతనం ధారాసంపాతః - ఉదకధారలు కూడి యెడతెగక పడుట. ౧. ఆసమంతా త్సరతీ త్యాసారః, సృగతౌ

అంతటఁ బడునట్టిది. ౨ జడివానపేళ్లు.

* శీకరోఽమ్బుకణాః స్మృతాః. ౧౮

శీకతే సించతీతి శీకరః. శీకృ సేచనే - తడుపునది. శీతం కరోతీతి వా శీకరః - శీతమును జేయునది. ౧. స్మృతాః, వాయునా ఇతస్తతః ప్రేరితాః అమ్బుకణాః శీకరాః-గాలిచే నిటునటు విసరఁబడిన వానచినుకులు శీకరములు. ౨. నీటితుంపురులు.

* వర్షోపలస్తు కరకా-

వర్షస్య ఉపలః వర్షోపలః-వానయొక్క శిల. ౧. కృణోతి హినస్తి సస్యమితి కరకా. స్వ. కృఞ్ హింసాయాం పయిరులను చెఱచునది. కీరతే వాయునా భువీతి కరకా. కౄవిక్షేపే-వాయువుచేత వెదచల్లఁబడునది. అయం పుంలింగేచ వర్తతే-ఇది పుంలింగమందును గలదు. 'వర్షోపలస్తు కరకా కరకోఽపిచ దృశ్యతే' ఇతి రభసః. ౨ వడగండ్లు.

* మేఘచ్ఛన్నేఽహ్ని దుర్దినమ్,

మేఘచ్ఛన్నేఽహ్ని దుర్దినశబ్దో వర్తతే - మొయిళ్లచేఁ గప్పఁబడిన దినము దుర్దిన మనంబడును, దుష్టం దినం దుర్దినం - దుష్టమైనదినము. ౧ మబ్బుపట్టినదినము.

* అన్తర్ధా వ్యవధా పుంసి త్వన్తర్ధి రపవారణమ్. ౧౨
అపిధాన తిరోధాన పిధానాచ్ఛాదనాని చ,

అన్తర్ధీయతే అనయా అన్తర్ధా, వ్యవధీయతే అనయా వ్యవధా, డు ధాఞ్ ధారణపోషణయోః - పదార్థము దీనిచేత వ్యవహితముగా ధరింపఁబడును. ౧. ౨. అంతః ధీయతే అనేన అంతర్ధిః. ఇ-పు. దీనిచేత పదార్థము కానఁబడదు. ౩. అపవార్యతే అనేనేత్యపవారణం, వృఞ్ వరణే-దీనిచేత పదార్థము కప్పఁబడును. ౪. అపిదధాతీత్యపిధానం-మిక్కిలి మఱుఁగుపఱచునది. ౫. తిరో దధాతీతి తిరోధానం-అడ్డమగునది. ౬. పిదధాతీతి పిధానం - మఱుఁగగునట్టిది. ౭. ఛాదయతీతి చ్ఛాదనం ఛద అపవారణే కప్పునది. ౮. ముసురుకొనుట.

* హిమాంశు శ్చన్ద్రమాశ్చన్ద్ర ఇన్దుః కుముదబాన్ధవః. ౧౩
విధు స్సుధాంశు శ్శుభ్రాంశు రోషధీశో నిశాపతిః,
అబ్జో జైవాతృక స్సోమో గ్లౌ ర్మృగాఙ్కః కళానిధిః. ౧౪

* ద్విజరాజ శ్శశధరో నక్షత్రేశః క్షపాకరః,

హిమాః శీతాః అంశవో యస్య సః హిమాంశుః. ఉ. పు. చల్లని కిరణములు గలవాఁడు. ౧. చంద్రేణ కర్పూరేణ మీయతే ఉపమీయత ఇతి చంద్రమాః. స. పు. మాఙ్ మానే. చంద్ర మనఁగా కర్పూరము. దానితోఁ బోల్పఁబడువాఁడు. ౨. చందయతీతి చంద్రః. చది ఆహ్లాదనే - సంతోషింపఁజేయువాఁడు. ౩. ఉనత్తి తుషారకరైరితి ఇందుః. ఉ. పు. ఉందీ క్లేదనే-మంచుకిరణములచేత తడిపెడువాఁడు. ౪. కుముదానాం బాంధవః కుముదబాంధవః - కలువలకు చుట్టము. ౫. దేవా విధం విశేషేణ ధయంతి పిబంతీతి విధుః. ఉ. పు. ధేట్పానే-వేల్పు లీతని మిక్కిలి పానము చేయుదురు. ౬. సుధారూపా అంశవో యస్య సః సుధాంశుః, ఉ-పు. అమృతరూపములైనకిరణములు గలవాఁడు. ౭. శుభ్రాః అంశవో యస్యసః శుభ్రాంశుః. ఉ-పు. తెల్లనికిరణములుగలవాఁడు. ౮. ఓషధీనామీశః ఓషధీశః-వరి మొదలగు నోషధులకుఁ బ్రభువు. ౯. నిశాయాః పతిః నిశాపతిః. ఇ. పు. రాతిరికి ఱేఁడు. ౧౦. అప్సుజాతఃఅబ్జః. జనీ ప్రాదుర్భావే-నీటియందుఁ బుట్టినవాఁడు. ౧౧. ఓషధీః జీవయతీతి జైవాతృకః జీవప్రాణధారణే - పైరులను బ్రతికించువాఁడు.౧౨.సూతే అమృతమితిసోమః, షూఙ్ ప్రాణిప్రసవే-అమృతమును బుట్టించినవాఁడు. సూయత ఇతివా సోమః-ప్రతిపక్షమునందును బుట్టింపఁబడువాఁడు. ౧౩. ప్రతిమాసం గ్లాయతిక్షయతీతిగ్లౌః. ఔ. పు. గ్లైమ్లైహర్షక్షయే-ప్రతిమాసము క్షయించువాఁడు. ౧౪. మృగః అంకో యస్య సః మృగాంకః-మృగము చిహ్నముగాఁ గలవాఁడు. ౧౫. కళానాం నిధిః కళానిధిః. ఇ. పు. కళల కునికిపట్టు. ౧౬. ద్విజానాం బ్రాహ్మణానాం రాజా ద్విజరాజః-పుడమివేల్పులఱేఁడు. ౧౭. శశస్య ధరః శశధరః-కుందేటిని ధరించినవాఁడు. ౧౮. నక్షత్రాణామీశః నక్షత్రేశః - చుక్కలఱేఁడు. ౧౯. క్షపాం కరోతీతి క్షపాకరః. డు కృఞ్ కరణే-రాత్రిని జేయువాఁడు. ౨౦ చంద్రునిపేళ్లు.

* కలా తు షోడశో భాగో-

చంద్రస్య షోడశో భాగో యః సః కలేత్యుచ్యతే-చంద్రుని పదియాఱవభాగము కళ యనంబడును. కల్యతే సంఖ్యాయత ఇతి కలా, కలసం

ఖ్యానే-లెక్కపెట్టఁబడునది. ౧ చంద్రునిలోని పదియాఱవపాలు.

* బిమ్బోఽస్త్రీ మణ్డలం త్రిషు. ౧౫

బింబతి విస్తారం ప్రాప్నోతీతి బింబః. పు. బింబ ఆభోగే-విస్తారమును జెందునది. బింబతి ప్రకాశత ఇతివా బింబః, బింబ గతి ప్రజననకాంత్యసనఖాదనేషు - ప్రకాశించునది. ౧. మండయతి భూషయతీతి మండలం. త్రి. మడిభూషాయాం-అలంకరించునది. ౨. సూర్యచంద్రుల మండలములు.

* భిత్తం శకలఖణ్డే వా పుంస్యర్ధః-

భిద్యత ఇతి భిత్తం, భిదిర్ విదారణే-వ్రక్కలింపఁబడునది. ౧. శక్యతే భేత్తుమితి శకలం! పు. శక్ శక్తౌ-భేదింపశక్యమైనది. ౨. ఖండ్యత ఇతి ఖండం. పు. ఖడి ఖండనే-త్రుంచఁబడునది. ౩. అర్ధతి భేదం గచ్ఛతీత్యర్ధః. పు. అర్ధగతౌ-భేదమును బొందునది. ఋధ్యతే ఛిద్యతే సముదాయోఽనేనేతి అర్ధః, ఋధు వృద్ధౌ-దీనిచేత సముదాయము విభజింపఁబడును. ౪. తునుకపేళ్లు.

* అర్ధం సమేఽంశకే,

అర్ధం. న. ౧ సగముపాలు.

ఈఅర్ధశబ్దము శకలమును జెప్పునప్పుడు పుల్లింగము. సగమును జెప్పునపుడు న. లిం.

* చన్ద్రికా కౌముదీ జ్యోత్స్నా-

చంద్రోఽస్త్యస్యామితి చంద్రికా-చంద్రయుక్తమైనది. ౧. కుముదానామియం కౌముదీ, తద్వికాసహేతుత్వాత్ -కలువలు పుష్పించుటకు హేతువైనది గనుక కౌముది. ౨. జ్యోతి రస్యామస్తీతిజ్యోత్స్నా-ప్రకాశము గలిగినది. ౩. వెన్నెలపేళ్లు.

* ప్రసాదస్తు ప్రసన్నతా. ౧౬

ప్రసీదదీతి ప్రసాదః. షద్ విశరణగత్యవసాదనేషు. ప్రసన్నస్య భావః ప్రసన్నతా-ప్రసన్నమగుట ప్రసాదము. ప్రసన్నతయు. ఈ ౨ను నైర్మల్యముపేళ్లు.

* కళఙ్కాఙ్కౌ లాంఛనం చ చిహ్నం లక్ష్మ చ లక్షణమ్,

(పాఠిః కేతు ర్ధ్వజో లిఙ్గం నిమిత్తం వ్యఞ్జనం పదమ్,

* ప్రజ్ఞానం చాప్యభిజ్ఞానం లలామం చ లలామ చ.)

కల్యతే జ్ఞాయతే అనేనేతి కళంకః, కల సంఖ్యానే-దీనిచేత పదార్థం బెఱుంగఁబడును. ౧. అంక్యతే అనేనేత్యంకః, అకి లక్షణే - దీనిచేత పదార్థము లక్షింపఁబడును. ౨. లాంఛ్యతే లక్ష్యతే అనేనేతి లాంఛనం లాఛిలక్షణే-పదార్థము దీనిచేత లక్షింపఁబడును. ౩. చహతీతి చిహ్నం, చహ పరికల్కనే-ఎఱిఁగించునది. చహ్యత ఇతి చిహ్నం - ఎఱుఁగఁబడునది. ౪. లక్ష్యతే అనేనేతి లక్ష్మ. ౫ న-న-లక్షణంచ,లక్షదర్శనాంకనయోః-౬ పదార్థము దీనిచేతఁ జూడఁబడును. ఈ ౬ గుఱుతుపేళ్లు.

* సుషమా పరమా శోభా-

సుష్ఠు సమం సర్వ మస్యా స్సుషమా-దీనికి సర్వము లెస్సగ సమమైయుండును. ౧. శ్రేష్ఠమైనకాంతి.

* శోభా కాన్తి ర్ద్యుతి శ్ఛవిః- ౧౭

శోభయతీతి శోభా, శుభ శుంభ శోభార్థే- ప్రకాశింపఁజేయునది. ౧. కామ్యత ఇతి కాంతిః. ఇ-స్త్రీ. కము కాంతౌ - ఇది కోరఁబడుచున్నది గనుక కాంతి. ౨. ద్యోత ఇతి ద్యుతిః. ఇ-స్త్రీ. ద్యుత దీప్తౌ- ప్రకాశించునది. ౩. ఛ్యతి నాశయత్యంధకారమితి-ఛవిః. ఇ - స్త్రీ. ఛో ఛేదనే అంధకారమును పోఁగొట్టునది. చ్యతి నాశయత్యశోభా మితివా-అశోభను పోఁగొట్టునది. ౪. శోభాసాహచర్యాత్కాంత్యాదయః స్త్రీలింగాః-శోభా శబ్దముతోడికూటమివలన కాంత్యాదిశబ్దములు ౪. స్త్రీలింగములు. ౪ కాంతిపేళ్లు.

* అవశ్యాయస్తు నీహార స్తుషార స్తుహినం హిమమ్,
ప్రాలేయం మిహికా చ-

అవశ్యాయతే శైత్యం సంపద్యత ఇత్యవశ్యాయః, శ్యైఙ్ గతౌ - శైత్యమును బొందునది. ౧. నితరాం హ్రియతే అగ్నినా నీహారః, హృఞ్ హరణే-అగ్నిచేత మిక్కిలి హరింపఁబడునది. ౨. తప్తం తోషయతీతి తుషారః, తుషతుష్టౌ - తాపము నొందినవాని సంతోషింపఁజేయునది. ౩. తోహతి అర్దయతి పద్మమితి తుహినం, తుహిర్ అర్దనే - పద్మమును బీడించునది. ౪. హంతి తాపమితి హిమం, హన హింసాగత్యోః - తాపమును బోఁగొట్టునది. ౫. ప్రళయా చ్ఛరదంతా దాగతమితి ప్రాలేయం-

ప్రళయ మనఁగా అంతము. శరత్కాలాంతమున వచ్చునది. ౬. మేహతి భువనమితి మిహికా, మిహ సేచనే-భూమిని దడుపునది. పా. మహికా మహ్యతే రాగిభిరితి మహికా, మహ పూజాయాం - కాముకులచేత పూజింపఁబడునది. పా. హిమికా, హినోతి వర్ధతే హిమికా. హి గతౌ వృద్ధౌ చ - వృద్ధిఁబొందునది. ఈ ౭ మంచుపేళ్లు.

* అథ హిమానీ హిమసంహతిః. ౧౮

మహ ద్ధిమం హిమానీ. ఈ-సీ. అధికమైనమంచు. ౧. హిమస్య సంహతిః హిమసంహతిః. ఇ - సీ. మంచుసమూహము. ౨ దట్టమైనమంచు.

* శీతం గుణే-

శీతం గుణవాచి క్లీబం - శీతశబ్దము గుణమును జెప్పునపుడు. న. చలి (చలువ) పేరు.

* తద్వదర్థా స్సుషీమ శ్శిశిరో జడః,
తుషార శ్శీతల శ్శీతో హిమ స్సప్తాన్యలిఙ్గకాః. ౧౯

శ్యాయతే శీతం. శ్యైఙ్ గతౌ - వ్యాపించునది. ౧. తద్వదర్థాశ్శీతగుణవద్వస్తువాచకాః, సుషీమాదయ స్సప్త అన్యలింగకాః విశేష్యలింగాః-ఆశీతగుణముగలపదార్థమును జెప్పెడు సుషీమశబ్దము మొదలగు ౭ శబ్దములు విశేష్యలింగము గలవి. సుష్ఠు సీమా మర్యాదా యస్య సుషీమః-చక్కని హద్దుగలది. పా. సుశీమః, సుష్ఠు శ్యాయత ఇతి సుశీమః ఇతితాలవ్యపాఠోఽప్యస్తి - లెస్సగా వ్యాపించునది. ౧. శినోతి పద్మశోభా మితి శిశిరః-శిఞ్ నిశాతనే-పద్మములకాంతిఁ జెఱుచునది. ౨. జలత్యపవారయతీతి జడః, లడయోరభేదాత్ జలఅపవారణే-ధైర్యమును నివారించునది. 3. తుష్టం తోషయతీతి తుషారః, తుష తుష్టౌ-తప్తుఁడైనవానిని సంతోషింపఁజేయునది. ౪. శీతం లాతిదదాతీతి శీతలః, లాదానే - శీతము నిచ్చునది. ౫. శ్యాయతే శీతః శ్యైఙ్ గతౌ - వ్యాపించునది. ౬. హినోతి వర్ధత ఇతి హిమః, హిగతౌ వృద్ధౌ చ-వృద్ధిఁబొందునది.౭ఈ ౭ చల్లనివస్తువు పేళ్లు.

* ధ్రువ ఔత్తానపాదిః స్యాత్-

ధ్రువతీతి ధ్రువః, ధ్రువ స్థైర్యే-స్థిరమైనవాఁడు. ౧. ఉత్తానపాదస్య అపత్యం ఔత్తానపాదిః - ఉత్తానపాదునికొడుకు. ఈ ౨ ధ్రువుని పేళ్లు.

* అగస్త్యః కుమ్భసమ్భవః
మైత్రావరుణిః-

అగం వింధ్యం స్త్యాయతి స్తంభయతి త్యగస్త్యః. స్త్యైశ ష్ట్యైశ శబ్దసంఘాతయోః-అగ మనఁగా పర్వతము వింధ్యపర్వతము. దాని నణఁచినవాఁడు. అగస్తి రితిపాఠాంతరం. ౧. కుంభే సంభవో యస్య సః కుంభసంభవః-కలశమునందుఁ బుట్టినవాఁడు. ౨. మిత్రావరుణయో రపత్యం మైత్రావరుణిః. ఇ. పు. మిత్రావరుణులకొడుకు. ఈ 3 అగస్త్యుని పేళ్లు.

* అస్యైవ లోపాముద్రా సధర్మిణీ. ౨౦

అస్యైవ అగస్త్యస్యైవ సధర్మిణీ పత్నీ లోపాముద్రేత్యుచ్యతే-ఈయగస్త్యునిభార్య లోపాముద్రయనంబడును. లోపయతి యోషితాం రూపాభిమానమితి లోపా. ముద్రయతి స్రష్టు స్సృష్టిమితి ముద్రా. లోపా చాసౌ ముద్రా చ లోపాముద్రా - స్త్రీలయొక్క రూపాభిమానమును లోపింపఁజేయునదియు, బ్రహ్మసృష్టిని ముద్రింపఁజేయునదియును గనుక లోపాముద్ర. ముదం రాతీతి ముద్రా, రా ఆదానే. సా న భవతీత్యముద్రా, విరహే పతిశుశ్రూషాలోపే అముద్రా అసంతుష్టా లోపాముద్రా-ముద్ర యనఁగా సంతోషముగలది. భర్తృవిరహకాలమునందు పతిశుశ్రూష లేమిచేత సంతసములేనిది గనుక లోపాముద్ర. ౧. సమానః ధర్మః అస్యా అస్తీతి సధర్మిణీ - పతితోడ సరియైన ధర్మముగలది. ౧ అగస్త్యునిభార్య.

* నక్షత్రమృక్షం భం తారా తారకాప్యుడు వా స్త్రియామ్,

నక్షరతీతి నక్షత్రం, క్షర సంచలనే-నశింపనిది గనుక నక్షత్రము. న క్షీయత ఇతి వా నక్షత్రం. క్షి క్షయే-నశింపనిది. ౧. ఋక్షతి తమో నాశయతీతిఋక్షం. ఋక్షహింసాయాం చీఁకటిని బోఁగొట్టునది. ఋక్షతీతి ఋక్షం, ఋక్షగతౌ - సంచరించునది. ౨. భాతీతి భం, భా దీప్తౌ-ప్రకాశించునది. 3. తరంత్యనయా నావికా ఇతి తారా. తారకా చ.స్న. తౄప్లవనతరణయోః - దీనిచేత నావికులు తరింతురు. ౪. ౫. ఉడ్డీయత ఇత్యుడు. ఉ. స్న. డీఙ్ విహాయసా గతౌ-ఆకాశమందు సంచరించునది. ౬. ఉడు వా స్త్రియాం. ఉడుశబ్దో వికల్పేన స్త్రీలింగే వర్తతే. పక్షే నపుంసకలింగేచ. తారకాఽపీత్యపిశబ్దేన తారకాశబ్దస్యాపి వాస్త్రియామి

త్యనేనాన్వయః. పక్షేక్లీబత్వం చ ఉడుశబ్దసాహచర్యాత్. తదుక్తం-ద్వి త్రైరోర్వ్యమ్ని తుషారబిందుమధురచ్ఛాయైః స్థితం తారకైరితి-ఉడు శబ్దమునకు స్త్రీనపుంసకలింగములు గలవు. తారాతారకాశబ్దములకు ఉడుశబ్దమునకువలె లింగములు గలవు. ఈ ౬ సాధారణముగా నన్ని చుక్కలకుఁ బేళ్లు.

* దాక్షాయణ్యోఽశ్వినీత్యాదితారాః-

అశ్వినీత్యాదితారా దాక్షాయణ్య ఇత్యుచ్యంతే - అశ్విన్యాది రేవత్యంతనక్షత్రములు దాక్షాయణు లనంబడును. దక్షస్య ప్రజాపతే రపత్యాని స్త్రియః దాక్షాయణ్యః-దక్షప్రజాపతియొక్క కొమార్తెలు. ౧ అశ్విని మొదలు ౨౭ నక్షత్రములకుఁ బేళ్లు.

* అశ్వయుగశ్వినీ. ౨౧

అశ్వం యునక్తి రూపేణ బధ్నాతీ త్యశ్వయుక్. జ. సీ. యుజిర్ యోగే - రూపముచేత అశ్వసామ్యమును బొందునది. ౧. అశ్వరూప యోగా దశ్వినీ. ఇ. సీ. అశ్వమువంటిరూపము గలది. ౨. అశ్విని పేళ్లు.

* రాధా విశాఖా-

రాధ్నోతి కార్యమనయా రాధా, రాధ సంసిద్ధౌ - దీనిచేఁ గార్యము సిద్ధించును. ౧. విశాఖతే కాంత్యా వ్యాప్నోతీతి విశాఖా శాఖృ వ్యాప్తౌ - కాంతిచేత వ్యాపించునది. ౨ విశాఖ పేళ్లు.

పుష్యే తు సిధ్యతిష్యౌ-

పుష్ణాతి అభిలషితమితి పుష్యః. పుష్యంత్యస్మి న్నర్థాఇతి వా పుష్యః, పుష పుష్టౌ - కోరికను వృద్ధిఁబొందించునది. ౧. సిధ్యం త్యస్మి న్నర్థా ఇతి సిధ్యః-దీనియందు ప్రయోజనములు సిద్ధించును గనుక సిధ్య ము. పా. సాధ్నోతి వాంఛిత మితి సిధ్యః - కోరికను సాధించునది. ౨. తుష్యం త్యస్మి న్నర్థసిద్ధయే ఇతి తిష్యః, తుష తుష్టౌ - దీనియందు కార్యసిద్ధికొఱకు సంతోషింతురు. త్వేషత ఇతి వా తిష్యః త్విష దీప్తౌ- ప్రకాశించునది. 3. పుష్యనక్షత్రము పేళ్లు.

* శ్రవిష్ఠయా,

సమా ధనిష్ఠా-

శ్రూయతే శుభకర్మణీతి శ్రవిష్ఠా, శ్రు శ్రవణే - శుభకర్మము

నందు మంచి దని వినఁబడునది. ౧. ధనతి ధనం కరోతీతి ధనిష్ఠా, ధన ధాన్యే-సంపదను జేయునది. ౨. ధనిష్ఠ పేళ్లు.

* స్యుః ప్రోష్ఠపదా భాద్రపదాః స్త్రియః. ౨౨

ప్రోష్ఠో గౌః. తస్యేవ పాదాయాసామితి ప్రోష్ఠపదాః. ఆ. సీ. ప్రోష్ఠ మనఁగా నెద్దు, దానిపాదములవంటి పాదములు గలవి. భద్రం పదం యాసాం తాః-శుభకరములైన పాదముగలవి. ఈ ౨ పూర్వభాద్ర ఉత్తరాభాద్రల పేళ్లు.

* మృగశీర్షం మృగశిర స్తస్మి న్నే వాగ్రహాయణీ,

ఆకృత్యా మృగస్యేవ శీర్షం యస్య తత్ మృగశీర్షం, మృగశి రశ్చ. స. న. ఆకృతిచేత మృగముయొక్క శిరమువంటి శిరముగలిగినది. ౧. ౨. అగ్రే హాయనోఽస్యాః ఆగ్రహాయణీ. ఈ. సీ. మృగశీర్షయు క్పూర్ణిమాయాః సంవత్సరాదౌ నవధాన్య హవిర్యాగహేతుత్వాత్- మృగశీర్ష నక్షత్రముతోఁగూడిన పున్నమయందు సంవత్సరమునకు మొదట నూతనధాన్యముచేత హవిర్యాగము చేయుటవలన ఆగ్రహాయణి యనఁగా అగ్రమందు హాయనముగలిగినది. ఆగ్రహాయనాః నవవ్రీహ యః అస్యాం సంతీతి ఆగ్రహాయణీ - నూతన ధాన్యములు ఇందుఁ గలవు గనుక ఆగ్రహాయణి. ఈ 3 మృగశీర్షము పేళ్లు.

* ఇల్వలా స్తచ్ఛిరోదేశే తారకా నివసన్తి యాః. ౨3

తస్య మృగశీర్షస్య శిరోదేశే యాస్తారకా నివసంతితాః ఇల్వలా ఇత్యుచ్యంతే-మృగశీర్షనక్షత్రమునకు మీఁద నున్న నక్షత్రములు ఇల్వల లనంబడును. ఇలంతి గచ్ఛంచి నక్షత్రాణాం మూర్ధ్నితి ఇల్వలాః. సీ. ఇలప్రేరణే - నక్షత్రములమీఁద సంచరించునవి - శివబాణేన ఇల్యంతే ప్రేర్యంతే ఇల్వలాః - శివుని బాణముచేత ప్రేరేపింపఁబడునవి. పా. ఇన్వ కాః-మృగశీర్షపై నుండు చిన్న చుక్కలకు పేళ్లు.

* బృహస్పతి స్సురాచార్యో గీష్పతి ర్ధిషణో గురుః,
జీవ ఆఙ్గిరసో వాచస్పతి శ్చిత్రశిఖండిజః. ౨౪

బృహతాం దేవానాం వేదమన్త్రాణాం వా పతిః బృహస్పతిః, ఇ. పు. దేవతలును వేదమంత్రములును బృహత్తు లనంబడును. వారలకైనను వానికైనను ప్రభువు. ౧ సురాణాం ఆచార్యః సురాచార్యః-దేవతల

కాచార్యుఁడు. ౨. గిరాం పతిః గీష్పతిః-వాక్కులకు పతిః 3 ధిషణాబుద్ధిరస్యాస్తీతి ధిషణః-మంచిబుద్ధి గలవాఁడు. ౪. సర్వార్థాన్ గృణాతీతి గురుః. ఉ. పు. గౄశబ్దే-సర్వార్థములను వచించువాఁడు. ౫. జీవయతి దేవానితి జీవః. జీవప్రాణధారణే-దేవతలను బ్రతికించువాఁడు. జీవ్యతే మృతోఽనేనజీవః - చచ్చినవాఁడు ఈయనవలన బ్రతుకును. ౬. అంగిరసః అపత్యం ఆఙ్గిరసః-అంగిరస్సుకొడుకు. ౭. వాచాం పతిః వాచస్పతిః - వాక్కులకు పతి. ౮. అంగిరా ఏవ చిత్రశిఖండీ తస్మాజ్జాతః చిత్రశిఖండిజః - చిత్రశిఖండి యనఁగా నంగిరస్సు, వానికొడుకు. ౯. బృహస్పతి (దేవగురువు) పేళ్లు.

* శుక్రో దైత్యగురుః కావ్య ఉశనా భార్గవః కవిః,

శుక్లవర్ణత్వా చ్ఛుక్రః - శ్వేతవర్ణము గలవాఁడు. రుద్రశుక్రద్వారేణ నిర్యాతత్వాద్వా శుక్రః - రుద్రునిరేతస్సు వలనఁ బుట్టినవాఁడు. శుచం దుఃఖం రాతి దేవేభ్య ఇతి వా శుక్రః రాదానే-దేవతలకు దుఃఖము నిచ్చువాఁడు. ౧. దైత్యగురుః. ఉ-పు. దైత్యులకు గురువు. ౨. కవే రపత్యం కావ్యః-కవి యనుఋషికొడుకు. 3. వష్టి ఇచ్ఛతి దైత్యశ్రేయ ఇత్యుశనాః. స పు. వరకాంతౌ - అసురులశ్రేయస్సు నిచ్ఛయించువాఁడు. ౪. భృగోరపత్యం భార్గవః-భృగుసంతతియందుఁ బుట్టినవాఁడు. ౫. కవయతి చాతుర్యేణ వర్ణయతీతి కవిః. ఇ-పు. చాతుర్యముచేత వర్ణించువాఁడు. ౬. శుక్రునిపేళ్లు.

* అఙ్గారకః కుజో భౌమో లోహితాఙ్గో మహీసుతః. ౨౫

అంగతి గచ్ఛతీత్యంగారకః, అగి గతౌ-సంచరించువాఁడు. అంగాని ఆరయతి పీడయతీతి వా, ఆర పీడనే-శరీరములను పీడించువాఁడు. అంగారవర్ణత్వాదంగారకః - నిప్పువంటివర్ణము గలవాఁడు. ౧. కౌ పృథివ్యాంజాతః కుజః, జనీప్రాదుర్భావే-భూమియందుఁబుట్టినవాఁడు. ౨. భూమేరపత్యం భౌమః - భూమికొడుకు. 3. లోహితమంగం యస్య సః లోహితాంగః - ఎఱ్ఱనిశరీరకాంతిగలవాఁడు. ౪. మహ్యాః సుతః మహీసుతః - భూమికొడుకు. ౫. అంగారకునిపేళ్లు.

* రౌహిణేయో బుధ స్సౌమ్యః-

రోహిణ్యాః. అపత్యం రౌహిణేయః - రోహిణీదేవికొడుకు. ౧.

బుధ్యతే సర్వమితి బుధః-బుధ అవగమనే-సర్వము నెఱింగినవాఁడు. ౨. సోమస్యాపత్యం సౌమ్యః-చంద్రునికొడుకు. 3 బుధుని పేళ్లు.

* సమౌ సౌరి శనైశ్చరౌ,

(శనిమన్దౌ పఙ్గు కాళౌ ఛాయాపుత్రోఽసితోఽర్కజః,)

సూరస్యాపత్యం సౌరిః - పా. సౌరో వా-సూర్యునికొడుకు. ౧. శనై ర్మందం చరతీతి శనైశ్చరః, చర గతిభక్షణయోః-మెల్లఁగా సంచరించువాఁడు. ౨. (శనిః, మన్దః, పఙ్గుః, కాళః, ఛాయాపుత్రః, అసితః, అర్కజః) ఏతాన్యపిశనైశ్చరనామాని-ఈ ౨ శనైశ్చరునిపేళ్లు.

* తమస్తు రాహుస్స్వర్భానుస్సైంహికేయో విధుంతుదః. ౨౬

సూర్యాచంద్రమసౌ అనేన తామ్యత ఇతి తమః. అ. పు. తము గ్లానౌ - ఇతనిచేతసూర్యచంద్రులువ్యథనుబొందుదురు. ప. తమస్కారిత్వాత్తమః. స. న. తమస్సును జేయువాఁడు. తమ ఆకృతి రస్య తమః-స. న. చీఁకటిరూపముగాఁగలవాఁడు. రహతి భుక్త్వా త్యజతిసూర్యాచంద్రమసా వితి రాహుః. ఉ. పు. రహత్యాగే-సూర్యచంద్రులను కబళించివిడుచువాఁడు. ౨. స్వః స్వర్గే భాతీతిస్వర్భానుః. ఉ. పు. భాదీప్తౌ-స్వర్గమునందు ప్రకాశించువాఁడు 3. సింహికాయాః అపత్యం సైంహికేయః-సింహిక హిరణ్యకశిపునిచెల్లెలు, ఆమెకొడుకు. ౪. విధుం తుదతీతి విధుంతుదః, తుద వ్యథనే-విధు వనఁగా చంద్రుఁడు వానిని వ్యథఁ బెట్టువాఁడు. ఈ౫ రాహువు పేళ్లు. (కేతుః. శిఖీ. ౨. కేతువుపేళ్లు.)

* సప్తర్షయో మరీచ్యత్రి ముఖాశ్చిత్రశిఖణ్డినః,

సప్తఋషయః మరీచ్యత్రిముఖాః చిత్రశిఖండిన ఇత్యుచ్యంతే. మరీచిః, అత్రిః, అంగిరాః, పులస్త్యః, పులహః, క్రతుః, వసిష్ఠశ్చేతి సప్తైతే ఋషయః-మరీచి, అత్రి, అంగిరస్సు, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు, వసిష్ఠుఁడు-వీరలేడుగురును చిత్రశిఖండు లనంబడుదురు. చిత్రాశ్శిఖండాః చూడావిశేషాః ఏషాంసంతీతిచిత్రశిఖండినః. న. పు. చిత్రములైనజటావిశేషములుగలవారు. ౧. సప్తఋషులపేళ్లు.

* రాశీనా ముదయో లగ్నం-

రాశీనాం మేషాదీనాముదయోలగ్నమిత్యుచ్యతే మేషాదిరాసుల

యొక్కయుదయము లగ్నమనంబడును. రాతి దదాతి కాలాదిఫలమితి రాశిః. ఇ. పు. కాలాదిఫలమునిచ్చునది. లగతి గ్రహైస్సంబధ్నాతీతి లగ్నం. లగే సంగే-గ్రహములతో సంబంధించునది. లగ్నముపేరు.

* తే తు మేషవృషాదయః. ౨౭

తే తుమేషవృషాదయోద్వాదశ - అవి మేషము మొదలుగాఁగలవి.

* సూర సూ ర్యార్య మాదిత్య ద్వాదశాత్మ దివాకరాః,
భాస్క రాహస్కర బ్రధ్న ప్రభాకర విభాకరాః. ౨౮
భాస్వ ద్వివస్వ త్సప్తాశ్వహరిద శ్వోష్ణరశ్మయః,
వికర్తనార్కమార్తండమిహిరారుణపూషణః. ౨౯
ద్యుమణి స్తరణి ర్మిత్ర శ్చిత్రభాను ర్విరోచనః,
విభావసు ర్గ్రహపతి స్త్విషాంపతి రహర్పతిః. ౩౦
భాను ర్హంస స్సహస్రాంశు స్తపన స్సవితా రవిః,
(కర్మసాక్షీ జగచ్చక్షు రంశుమాలీ త్రయీతనుః,
ప్రద్యోతనో దినమణిః ఖద్యోతో లోకబాన్ధవః.
సురోత్తమో ధామనిధిః పద్మినీవల్లభో హరిః,)

సరతి చరతీతి సూరః, సృ గతౌ - సంచరించువాఁడు. పా. సూర శబ్దశ్శూరఇతి తాలవ్యాదిరప్యస్తి. తదుక్తమాశ్చర్యమంజర్యాం. 'నిత్య ముదయవానపి శూరశ్చక్రవర్త్యపి తరణిరివ తీక్ష్ణకరతాపితభువనవలయ ఇతి' సూరశబ్దము శవర్ణాదియునుగలదు. ౧. సువతి ప్రేరయతి వ్యాపా రేష్వితి సూర్యః-షూఙ్ ప్రేరణే-వ్యాపారములయందుఁబ్రేరేపించువాఁ డు. ౨. ఇయర్తి గచ్ఛతీతి అర్యమా. న. పు. ఋగతౌ-గమనయుక్తుఁడు.౩ అదితేరపత్యం ఆదిత్యః - అదితికొడుకు. ౪. ద్వాదశ ఆత్మానః మూర్తయః యస్య ద్వాదశాత్మా. న. పు. పండ్రెండువిధములైనమూర్తులుగల వాఁడు. ౫. దివా దినం కరోతీతి దివాకరః-దినమును జేయువాఁడు. దివా అహని ప్రాణినశ్చేష్టావతఃకరోతీతి దివాకరః-పగలు జీవులను వ్యాపార వంతులుగాఁ జేయువాఁడు. ౬. భాసం కరోతీతి భాస్కరః-కాంతినిగలుగఁ జేయువాఁడు. ౭. అహః కరోతీత్యహస్కరః-అహస్సును జేయువాఁడు. ౮. అన్యతేజః బధ్నాతి ప్రతిబధ్నాతీతి బ్రధ్నః-ఇతరతేజస్సులను నిరో ధించువాఁడు. బధ్నాతి తిమిరంబ్రధ్నః. బధబంధనే-తిమిరము నడ్డపెట్టు

వాఁడు. ౯. ప్రభాం కరోతీతి ప్రభాకరః-ప్రశస్తమైన కాంతినిఁ జేయు వాఁడు. ౧౦. విశేషేణభాం కరోతీతి విభాకరః-మిక్కిలి కాంతినిఁ గలుగఁ జేయువాఁడు. ౧౧. భాసః అస్య సన్తీతి భాస్వాన్. త. పు. కాంతులుగల వాఁడు. ౧౨. వివస్తే ప్రభయా ఆచ్ఛాదయతీతి వివస్వాన్. వస ఆచ్ఛా దనే-కాంతిచేత నన్నిటినిఁ గప్పెడువాఁడు. ౧౩. సప్త అశ్వాః యస్య సః సప్తాశ్వః-ఏడుగుఱ్ఱములు గలవాఁడు. సప్తనామకః అశ్వో యస్యేతి వా సప్తాశ్వః-సప్తయనెడు ఒకగుఱ్ఱము గలవాఁడు. ౧౪. హరితః హరిద్వర్ణా అశ్వాః యస్య హరిదశ్వః-పచ్చనికాంతి గలగుఱ్ఱములు గలవాఁడు.౧౫. ఉష్ణాః రశ్మయో యస్య ఉష్ణరశ్మిః. ఇ.పు. ఉష్ణములైన కిరణములు గల వాఁడు. ౧౬. వికృన్తతి తమ ఇతి వికర్తనః. కృతీ ఛేదనే - తమస్సును పోఁగొట్టువాఁడు. విశ్వకర్మణా వికృత ఇతి వా వికర్తనః-పూర్వ మితఁడు సహింపఁగూడనితేజస్సుగలవాఁడై యుండఁగా విశ్వకర్మచేత నితనికాంతి సానపట్టి తగ్గించఁబడినది. ౧౭. అర్చ్యత ఇత్యర్కః, అర్చపూజాయాం- పూజింపఁబడువాఁడు. ౧౮. మృతండస్యాపత్యం మార్తండః-మృతండుఁ డను వానికొడుకు. పా. మార్తాండః. మృతం బ్రహ్మాండం జీవయతీతి మార్తాండః-నశించిన బ్రహ్మాండమును బ్రతికించువాఁడు. ౧౯. మేహతి మేఘరూపీ విశ్వం సించతీతి మిహిరః, మిహ సేచనే-తాను మేఘరూపియై ప్రపంచమును తడిపెడువాఁడు. ౨౦. ఇయర్తి గచ్ఛతీత్యరుణః ఋగతౌ. సంచరించువాఁడు. ౨౧. పుష్ణాతీతి పూషా. న.పు. పుష పుష్టౌ-పోషించు వాఁడు. ౨౨. దివః ఆకాశస్య మణిః ద్యుమణిః. ఇ. పు. ఆకాశమునకు మణివంటివాఁడు. ౨౩. తరంత్యనేన తమఇతి తరణిః ఇ-పు. తౄప్లవన తరణయోః - అంధకారము నితనిచేతఁ దరింతురు. తరతి నభ ఇతి వా- ఆకాశమును దాటువాఁడు. ౨౪. సర్వభూతేషు మేద్యతి స్నిహ్యతీతి మిత్రః. ఞి మిదా స్నేహనే-సర్వభూతములయందు స్నేహయుక్తుఁడు. ౨౫. చిత్రాః భానవో యస్యసః చిత్రభానుః. ఉ.పు. నానావర్ణములైన కిరణములుగలవాఁడు. ౨౬. విశేషేణరోచతే ప్రకాశత ఇతి విరోచనః. రుచ దీప్తౌ-విశేషముగాఁ బ్రకాశించువాఁడు. ౨౭. విభా ప్రభైవ వసు ద్రవ్యమస్య విభావసుః. ఉ. పు. కాంతియే ధనముగాఁగలవాఁడు. ౨౮. గ్రహాణాం పతిః గ్రహపతిః. ఇ.పు. గ్రహములకుఁ బ్రభువు. ౨౯.త్విషాం

ప్రభాణాం పతిః, త్విషాంపతిః. ఇ.పు. కాంతులకు పతి. అలుక్సమాసము. ౩౦. అహ్నాం పతిః అహర్పతిః. ఇ. పు. పగటికిఁ బ్రభువు. ౩౧. భాతీతి భానుః, ఉ.పు. భా దీప్తౌ-ప్రకాశించువాఁడు. ౩౨. హంతి తమ ఇతి హంసః హన హింసాగత్యోః-తమస్సును బోఁగొట్టువాఁడు. ౩౩. సహస్రమంశవో యస్యసహస్రాంశుః. ఉ.పు. వేయికిరణములు గలవాఁడు. ౩౪. తపతీతి తపనః, తపసంతాపే-తపింపఁజేయువాఁడు. ౩౫. సుపతి సుప్తం ప్రేరయతీతిసవితా. ఋ. పు. షూ ప్రేరణే-సుప్తుని ప్రేరేపించువాఁడు.౩౬. రూయతే స్తూయత ఇతిరవిః. ఇ. పు. రుశబ్దే-నుతింపఁబడువాఁడు. ౩౭. కర్మణః సాక్షీ కర్మసాక్షీ. న.పు. కర్మలకు సాక్షి. జగతశ్చక్షురివ జగచ్చక్షుః. స.పు. జగత్తునకు నేత్రమువంటివాఁడు. అంశుమాలాః కిరణరాజయః అస్య సంతీతి అంశుమాలీ. న.పు. కిరణసమూహముగలవాఁడు. త్రయీ త్రయోవేదా ఏవ తనుర్యస్య త్రయీతనుః. ఉ. పు. మూఁడువేదములే శరీరముగాఁ గలవాఁడు. ప్రకృష్టం ద్యోతతే ప్రద్యోతనః-విశేషముగాఁ బ్రకాశించువాఁడు. దినస్యమణిః-దినమణిః. ఇ. పు.పగటికి రత్నమువంటి వాఁడు. ఖేద్యోతతే. ఖద్యోతః,ద్యుత దీప్తౌ-ఆకాశమందుఁ బ్రకాశించు వాఁడు. లోకస్యబాంధవో లోకబాంధవః - లోకమునకుఁ జుట్టము. సురేషు ఉత్తమ స్సురోత్తమః-దేవతలయందు శ్రేష్ఠుఁడు. ధామ్నాం నిధిః ధామనిధిః - కాంతులకు గనియైనవాఁడు. పద్మిన్యాః వల్లభః పద్మినీవల్లభః - తామరతీఁగకుఁ బ్రియుఁడు. తమోహరతీతి హరిః-చీఁకటిని బోఁగొట్టువాఁడు). ౩౭ సూర్యునకుఁ బేళ్లు.

* మాఠరః పిఙ్గలో దణ్డ శ్చణ్డాంశోః పారిపార్శ్వకాః. ౩౧

సూర్యస్య దయాళుత్వా ద్రక్షోవరప్రదానశంకయా ఇంద్రాదయ స్తన్నికటే విఘ్నం కుర్వన్తో వర్తంతే. తత్ర యమాగ్నిరుద్రాః క్రమేణ మాఠరపిఙ్గళదణ్డా ఇత్యుచ్యన్తే - సూర్యుఁడు దయాళువు గనుక రాక్షసులకు వరమిచ్చు ననుసందియముచేత నింద్రాదులు విఘ్నదేవతలై నామాంతరములతో సూర్యుని సమీపముల నుందురు. అందు యమాగ్నిరుద్రులు వరుసగా మాఠరపింగళదండు లనంబడుదురు. మఠతి నివసతి సూర్యసమీపే మాఠరః, మఠ నివాసే - సూర్యసమీపమున నివసించువాఁడు. ౧. పింగళవర్ణత్వా త్పింగళః - పింగళవర్ణము

గలవాఁడు. ౨. దండకారిత్వా ద్దండః-దండించువాఁడు. ౩. పరిపార్శ్వమేవ పారిపార్శ్వం తత్ర వర్తంతే పారిపార్శ్వకాః - పార్శ్వలయందంతటనుండువారు. పా. పారిపార్శ్వం గచ్ఛంతీతి పారిపార్శ్వగాః-ప్రక్కలయం దంతట సంచరించువారు. ఈ ౩ ను నామాంతరధారులై సూర్యునకుఁ బరిచర్యసేయు నింద్రాదులు ౧౮ మంద్రలోఁ గ్రమముగా ముఖ్యులకు ముప్వురకుఁ బేళ్లు.

* సూర్యసూతోఽరుణోఽనూరుః కాశ్యపి ర్గరుడాగ్రజః,

సూర్యస్య సూతః సూర్యసూతః - సూర్యునిసారథి. ౧. ఋచ్ఛతీత్యరుణః. ఋ గతౌ-గమనయుక్తుఁడు. అరుణవర్ణత్వాదరుణః-ఎఱ్ఱనికాంతి గలవాఁడు. ౨. న విద్యతే ఊరూ యస్య స అనూరుః. ఉ. పు. తొడలు లేనివాఁడు. ౩. కశ్యపస్య అపత్యం కాశ్యపిః. ఇ. పు. కశ్యపప్రజాపతి కొడుకు. ౪. గరుడస్య అగ్రజః - గరుడునికి అన్న. ౫ సూర్యసారథి యగు ననూరునిపేళ్లు.

* పరివేషస్తు పరిధిః-

పరితః పరితో విష్యతే-అనేన పరివేషః. విష్ఌ వ్యాప్తౌ-అంతట వ్యాపించునది. పరివేశ ఇతి పాఠాంతరం. ౧. పరితో దధాతీతి పరిధిః. ఇ. పు. డు ధాఞ్ ధారణపోషణయోః - అంతట నావరించునది. ౨. పరివేషశబ్దసాహచర్యా త్పరిధిశబ్దః పుల్లింగః - పరివేషశబ్దము తోడ్పాటు వలనఁ బరిధిశబ్దము పుంలింగము. ౨. పరివేషముపేళ్లు.

* ఉపసూర్యక మణ్డలే. ౩౨

సూర్యసమీపే ప్రతికృతిత్వేన వర్తత ఇత్యుపసూర్యకం-సూర్యసమీపమునం దుండునది. ౧. మణ్డయతీతి మణ్డలం. మడిభూషాయాం-అలంకరించునది. ౨ ప్రతిసూర్యునిపేళ్లు. పూర్వోక్తాని చత్వార్యపి నామాని పరివేషస్యైవేతి కేచిత్ - పరివేషశబ్దము మొదలు ౪ శబ్దములు పరివేషమునకే పేళ్లని కొందఱు.

* కిరణోస్ర మయూ ఖాంశు గభస్తి ఘృణి ఘృష్టయః,
భానుః కరో మరీచిః స్త్రీపుంసయో ర్దీధితిః స్త్రియామ్. ౩౩
(ద్వయోస్తు గౌ ర్న పుం స్యర్చి స్తేజో ధామ మహో విభా.)

కిరతి తమ ఇతి కిరణః, కౄ విక్షేపే - తమస్సును పోఁగొట్టునది.

౧. వసంత్యత్రాప ఇతి వస్రః, వసనివాసే-దీనియందు జలము లుండును. ౨. మినోతి ప్రక్షిపత్యంధకారమితి మయూఖః, డు మిఞ్ ప్రక్షేపణే-అంధకారమును బోఁగొట్టునది. 3. అశ్నుతే వ్యాప్నోతీ త్యంశుః.ఉ.పు. అశూ వ్యాప్తౌ-వ్యాపించునది. ౪. గోక్షేయవర్గః. తం బభస్తి దీపయతీతి గభస్తిః. ఇ.పు. భసభర్త్సనదీప్త్యోః-వస్తువులను జూపునది. ౫.జిఘుర్త్యస్మా జ్జలమితి ఘృణిః ఘృష్టిశ్చ. ఇ. పు. ఘృ క్షరణదీప్త్యోః-దీనివలన జలము జాఱును గనుక ఘృణి. ఘృష్టియు. జిఘర్తి ప్రకాశత ఇతివా - ప్రకాశించునది. పా. ధృష్ణోతి ప్రగల్భత ఇతి ధృష్ణిః. ఇ.పు. ప్రగల్భమైనది.౬. ౭. కిరణశబ్దేన సహ ద్వంద్వసమాసాద్గభస్తిఘృణి ఘృష్టిశబ్దాః పుంలిఙ్గాః. భాతీతి భానుః. భా దీప్తౌ - ప్రకాశించునది. ౮. కృణాతి తమ ఇతి కరః, కృఞ్ హింసాయాం - తమస్సును హింసించునది. కీర్యతే భువీ తివా కౄవిక్షేపే-భూమియందు వెదఁజల్లఁబడునది. కరోతి వృష్టిమితివా కరః, డు కృఞ్ కరణే - వర్షమును గలుగఁజేయునది. ౯. మ్రియంతేక్షుద్ర జంతవస్తమాంసి వా అనేనేతి మరీచిః. ఇ. పు. మృజ్ ప్రాణత్యాగే-దీని చేత క్షుద్రజంతువులుగాని అంధకారముగాని నశించును. మరీచిశబ్దః స్త్రీపుంసయోర్వర్తతే. ౧౦. దీధీతే దీప్యత ఇతిదీధితిః. ఇ.సీ. దీధిఙ్ దీప్తి దేవనయోః-ప్రకాశించునది. ఈ ౧౧ కిరణముల పేళ్లు.

* స్యుః ప్రభా రుగ్రుచిస్త్విడ్భాభాశ్ఛవి ద్యుతి దీప్తయః,
రోచి శ్శోచి రుభే క్లీబే-

స్త్రియా మిత్యస్య ప్రభాదిష్వపి సంబంధాత్ ప్రభాదిశబ్దా అపి స్త్రీలిఙ్గాః. ప్రభాశబ్దము మొదలు ౧౧ సూర్యకాంతిపేళ్లు. ప్రకర్షేణ భాతీతి ప్రభా-మిక్కిలి ప్రకాశించునది. ౧. రోచతే రుక్. చ. సీ. రుచిశ్చ. ఇ.సీ. రుచ దీప్తౌ-ప్రకాశించునది గనుక రుక్కు, రుచియు. ౨, 3. త్వేషతే త్విట్. ష. సీ. త్విష దీప్తౌ-కాంతియుక్తమైనది. ౪. భాతీతిభా. ఆ. సీ. భా దీప్తౌ-ప్రకాశించునది. ౫. భాసతేభాః. స.సీ. భాసృ దీప్తౌ-ప్రకాశించునది. ౬. ఛ్యతి తమ ఇతి ఛవిః. ఇ. సీ. ఛో ఛ్ఛేదనే-అంధకారమును బోఁగొట్టునది. ౭. ద్యోతతే ద్యుతిః. ఇ.సీ. ద్యుత దీప్తౌ-ప్రకాశించునది. ౮. దీప్యతే దీప్తిః. ఇ. సీ. దీపీ దీప్తౌ-ప్రకాశింపఁజేయునది.౯.రోచత ఇతి రోచిః-.స. న. రుచ దీప్తౌ-ప్రకాశించునది.౧౦. శోచయతీతి శోచిః. స.న

శుచ శోకే-తీవ్రమైనది గనుక దుఃఖపెట్టునది. ౧౧. రోచిశ్శోచిశ్శబ్దౌ నపుంసకలింగౌ. ఈ ౧౧ కాంతిపేళ్లు.

* ప్రకాశో ద్యోత ఆతపః. 3౪

ప్రకాశతే ప్రకాశః, కాశృదీప్తౌ-ప్రకాశించునది. ౧. ద్యోతతే ద్యోతః, ద్యుతదీప్తౌ - ప్రకాశించునది. ౨. ఆ సమంతాత్తపతీత్యాతపః, తప సంతాపే- అంతటఁ దపించునది. ఈ 3 ఎండపేళ్లు.

* కోష్ణం కవోష్ణం మన్దోష్ణం కదుష్ణం త్రిషు తద్వతి,

1. కించి దుష్ణం కోష్ణం-కవోష్ణం 2. కదుష్ణం. చ. 3. మన్దం చ. తత్ ఉష్ణం చ మన్దోష్ణం-కొంచెము వేఁడియైనది. ౪. కోష్ణాదయశ్శబ్దాః గుణవాచిత్వే నపుంసకలింగాః-గుణవద్వస్తువాచిత్వే త్రిలింగాః యథా-కోష్ణా ఆపః. కోష్ణ స్సూర్యః. కోష్ణం భస్మ. ఏవం కోష్ణాదిశబ్దములు ౪ గుణవాచకములైనప్పుడు నపుంసకలింగములు. గుణముగల పదార్థమునకు వాచకములైనప్పుడు త్రి. ఈ ౪ కొంచెము వేఁడిమిపేళ్లు.

* తిగ్మం తీక్ష్ణం ఖరం తద్వత్ -

తేజయతీతి తిగ్మం తీక్ష్ణం చ. తిజ నిశాతనే-మిక్కిలి వేఁడియైనది. ౧, ౨. ఖమింద్రియం రాత్యభిభవతీతి ఖరం. రా దానే-ఇంద్రియక్షోభమును గలిగించునది. తద్వత్. ధర్మే క్లీబత్వం. ధర్మిణి త్రిషు - తిగ్మాది శబ్దములు గుణవాచకములైనప్పుడు నపుంసకములు. గుణముగల పదార్థమునకు నామములైనప్పుడు త్రిలింగములు. వేఁడిమిపేళ్లు.

* మృగతృష్ణా మరీచికా 3౫

మృగాణాం తృష్ణా అస్యామితి మృగతృష్ణా-మృగములకు దీని యందు ఆశ గలదు. ౧. మ్రియంతే అనయా క్షుద్రజంతవో మృగావా మరీచికా-మృజ్ ప్రాణత్యాగే-క్షుద్రజంతువులైనను మృగములైనను దీనిచేత మృతిఁజెందును. మరీచిరివ మరీచికా-కిరణమువలె తోఁచునది. మృగతృష్ణా మరీచికాశబ్దములు ౨ ఎండమావులపేళ్లు.

కా ల వ ర్గ ము.

* కాలో దిష్టోఽప్యనేహాఽపి సమయోఽపి-

కల్యతే సంఖ్యాయతే అనేనకాలః. కలసంఖ్యానే-దీనిచేత లెక్క

పెట్టఁబడును. కాలయతి ప్రేరయతీతి వా కాలః. కల కిల క్షేపే-ప్రేరే పింపఁజేయునది. ౧. దిశ్యతే సుఖదుఃఖాదికమనేనేతి దిష్టః. దిశ అతి సర్జనే- దీనిచేత సుఖదుఃఖాదు లీయఁబడుచున్నవి. దిశంతి వ్యాప్రియం తేఽత్ర దిష్టః-దీనియందు జనులు వ్యాపారయుక్తులగుదురు. ౨. నాహంతి నాగచ్ఛతి నాహన్యతే ఇతి వా అనేహా, స. పు. హానహింసాగత్యోః- నశించనిది. న ఈహతే అనేహా, ఈహ చేష్టాయాం-చేష్ట లేనిది. 3. సమ్యగయతే సమయః. అయగతౌ - లెస్సగా నెఱుఁగఁబడునది. ఈ ౪ సామాన్యకాలమునకుఁ బేళ్లు.

* అథ పక్షతిః,

ప్రతిప ద్ద్వే ఇమే స్త్రీత్వే-

పక్షస్య మూలం ప్రారంభః పక్షతిః - శుక్ల కృష్ణ పక్షములయొక్క ప్రారంభము. ౧. ప్రతిపద్యతే చంద్రస్య ఉదయః క్షయో వా అస్యాం ప్రతిపత్, ద. స్త్రీ. పద్ల గతౌ - దీనియందు చంద్రునియొక్క ఉదయము గాని క్షయముగాని తెలియఁబడును. ౨ పాడ్యమికిఁ బేళ్లు.

* తదాద్యా స్తిథయో ద్వయోః. ౧

* ఉత్సాహో వ్యవసాయ స్స్యాత్-

ఉద్గతం సహనం ఉత్సాహః. షహ మర్షణే ప్రయాసము నోర్చుట. ౧. వ్యవసీయత ఇతివ్యవసాయః. షోఽన్తకర్మణి-విశేషముగానిశ్చయించుట వ్యవసాయము. పా. అధ్యవసాయః. ౨. మహాకార్యవిషయమైన యుద్యోగముపేళ్లు.

* స వీర్య మతిశక్తిభాక్. ౨౯

వీరే సాధు వీర్యం - వీరునియం దుండునది. ౧. మిక్కిలి దృఢమైన యా యుత్సాహము పేరు.

* కపటోఽస్త్రీ వ్యాజ దమ్భోపధయ శ్ఛద్మ కైతవే,
కుసృతి ర్నికృతి శ్శాఠ్యమ్-

కం బ్రహ్మాణమపి పటతీతి కపటః. అ. ష్ఠ. పట గతౌ-బ్రహ్మనుగూడ పొందునది. కే శిరసి పటవదాచ్ఛాదకః కపటః. శిరస్సునఁ బటమువలెఁ గప్పియుండునది. ౧. వ్యజ్యతే అనేనేతి వ్యాజః. అజ గతిక్షేపణయోః. దీనిచేత ప్రేరేపింపఁబడును. ౨. దభ్నోతి హీనస్త్రీతి దంభః దమ్భు దమ్భనే. పీడించునది. 3. ఉప సమీపే ధీయత ఇత్యుపధిః. ఇ. పు. డు ధాఞ్ ధారణపోషణయోః. సమీపవస్తువునందుంచఁబడునది. ౪. ఛాద్యతే స్వరూపమనేనేతి ఛద్మ. న. న. ఛద అపవారణే. దీనిచేత స్వరూపము గప్పఁబడును. ౫. కితవస్యకర్మ కైతవం. కితవుఁడనఁగా ధూర్తుఁడు; వానివ్యాపారము కైతవము. ౬. కుత్సితా సృతిర్గతిః కుసృతిః. ఇ. సీ. సృ గతౌ. కుత్సితమైన నడత. ౭. నికృష్టం కృణాతి హీనస్త్రీతి నికృతిః. ఇ. సీ. కృఞ్ హింసాయాం-నీచముగా హిం

సించునది. ౯. శఠస్యభావః శాఠ్యం. శఠునియొక్క భావము. ౯. కపటము పేళ్లు.

* ప్రమాదోఽనవధానతా. 3౦

శక్తుండై యుండియు చేయఁదగినకార్యము చేయకుండుట ప్రమాదము. ప్రకృష్టో మదః ప్రమాదః. మదీ హర్షగ్లేపనయోః. ప్రకృష్టమైన మదము ప్రమాదము. ౧. అనవధానస్య భావః అనవధానతా. అవధానము లేనివానియొక్క భావము అనవధానత. ఈ ౨ ప్రమాదము పేళ్లు.

* కౌతూహలం కౌతుకం చ కుతుకం చ కుతూహలమ్,

కుత్సితం పాపం తూలయతీతి కౌతూహలం. కుతూహలం చ. తూల నిష్కర్షణే - కుత్సితమైన పాపమును బయలుపఱచునది. ౧-౪. కుత్సితం తోజయతి హినస్తీతి కుతుకం. కుతుకమేవ కౌతుకం. తుజ హింసాయాం - కుత్సితమును జెఱుచునది కుతుకము. కుతుకమే కౌతుకము. ఈ 3 అపూర్వవస్తువును గోరుటపేళ్లు.

* స్త్రీణాం విలాస బిబ్బోక విభ్రమా లలితం తథా.
హేలాలీలే త్యమీ హావాః క్రియాః శృఙ్గారభావజాః, 3౧

స్త్రీణాం శృంగారభావరతిజనితాః విలాసాదిక్రియాః భావా ఇత్యుచ్యన్తే. స్త్రీలయొక్క శృంగారభావమైనరతివలనఁ బుట్టిన విలాసాది క్రియలు భావము లనంబడును. భూయంగతే రాగిణోఽత్ర భావాః. భూ సత్తాయాం. దీనియందు కాముకు లగుదురు. పా హయాయంతే రాగిణోత్ర హావా ఇతి వా.పాఠః. హు దానాదనయోః - దీనిచేత కాముకులు స్వవశముగాఁ జేయఁబడుదురు. ౧. విశేషేణ లసనం విలాసః. లసశ్లేషణక్రీడనయోః ప్రియునియొక్క దర్శనముచేతనైన కటాక్షభ్రూవబయోరభేదః. విపూర్వకో వా గతిగంధన యోరితి ధాతుః. విపు అనఁగా గతివిశేషము; అదిగలది. సాపరాధుఁడైనప్రియునికథ వినునపుడు ఇంచుకంత యనాదరము బిబ్బోకము. ౧. విశేషేణ భ్రమః. విభ్రమః. భ్రము. అనవస్థానే. విశేషమైనచలనము విభ్రమము. త్వరచేత భూషణాంగవిన్యాసరూపమైయొప్పునది. ౧. లలతీతి లలితం. లల విలాసే సుకుమారాంగవిన్యాసరూపమైయొప్పునది. ౧. హేలనం హేలా హిల భావ

కరణే. సంభోగమందలి యభిప్రాయము హేల. ౧. లీలనం లీలా. లీశ్లేషణే. సంశ్లేషము లీల. ౧. ఇతిశబ్దస్య ఆద్యర్థకత్వాద్విచ్ఛిత్తి కిలికించిత కుట్టమితాదయో గృహ్యన్తే - ఇతి శబ్దము ఆద్యర్థకముగావున విచ్ఛిత్తి కిలికించిత కుట్టమితాదులును గ్రహింపఁబడుచున్నవి.

* ద్రవకేలిపరీహాసాః క్రీడాలీలా చ నర్మ చ. 3౨

ద్రవతి చిత్తమనేన ద్రవః. ద్రు గతౌ. దీనిచేత మనస్సు కఱఁగును. ౧. కిలం త్యనేనేతి కేలిః - ఇ. పు. కిల క్రీడాయాం. దీనిచేఁ గ్రీడింతురు. ౨. పరితఃహాసంత్యత్రేతి పరీహాసః. హాసే హసనే. దీనియందు నవ్వుదురు. ౩. క్రీడనం క్రీడా. క్రీడృ విహారే. విహరించుట. ౪. లయనం లీలా. లీశ్లేషణే. సంశ్లేషణము లీల. ౫. నృణాతి రత్యతిశయం ప్రాపయతీతి నర్మ. న. నృనృ నయే. రత్యతిశయమును బొందించునది. ఈ ౬ స్త్రీపురుషులు పరస్పరము చేసికొనునట్టి పరిహాసము పేళ్లు.

* వ్యాజోఽపదేశో లక్ష్యం చ-

పరద్రోహమే ఫలముగాఁ గలది కపటము. తనప్రయోజనమునకై యొకటి నుద్దేశించి మఱియొకటి సేయుట వ్యాజము. వ్యజ్యతే క్షిప్యతే అనేనేతి వ్యాజః. అజ గతిక్షేపణయోః. దీనిచేత అరిష్టము పోఁగొట్టఁబడును. ౧. అపదిశ్యతే అత ద్రావేణే త్యపదేశః. దిశ అతిసర్జనే. అనేనేతి ఉద్దేశించిన పదార్థము దీనిచేత విడువఁబడును. ౨. లక్ష్యతే అనేనేతి లక్ష్యం. పా. లక్షం. లక్షదర్శనాంకనయోః. దీనిచేత ప్రయోజనము కానఁబడును. ఈ 3 వ్యాజము పేళ్లు.

* క్రీడా ఖేలా చ కూర్దనమ్,

క్రీడనం క్రీడా. క్రీడృ విహారే. క్రీడించుట క్రీడ. ౧. ఖేలనం ఖేలా. విహరించుట. ౨. కూర్దః కూర్దనం. కుర్ద ఖుర్ద గుర్ద గుద క్రీడాయామేవ. క్రీడించుట కూర్దనము. ఈ 3 కందుకాదిక్రీడపేళ్లు.

* ఘర్మో నిదాఘ స్స్వేద స్స్యాత్ -

జిఘ ర్తీతి ఘర్మః. ఘృ క్షరణదీప్త్యోః. కాఱునది. ౧. నితరాం దహతీతి నిదాఘః. దహ భస్మీకరణే. మిక్కిలి పీడించునది. ౨. స్విద్యతే అనేనాఙ్గమితి స్వేదః. దీనిచే నొడలు చెమర్చును. ఈ 3 చెమటపేళ్లు. 33

* ప్రళయో నష్టచేష్టతా.

ప్రలీయంతే క్రియా అత్రేతి ప్రళయః - దీనియందు క్రియలు లీనమౌను. ఈ ౧ హర్షాదులవలన దేహచేష్టలు మాలియుండుట పేరు.

* అవహిత్థాకారగుప్తిః-

అనురాగాది జనితమోహాత్ చక్షురాదివికార ఆకారః.తస్య లజ్జా భయాదినా గోపన మవహిత్థేత్యుచ్యతే - అనురాగాదులవలనఁ బుట్టిన గగ్గురుపాటు మొదలైన యవయవవికారము ఆకారము. దానిని లజ్జా భయాదులచేతఁ గప్పుట అవహిత్థ యనంబడును. అవహీయతే గోప్యతే ఆకారః అనయే త్యవహిత్థా. ఓ హాక్ త్యాగే. దీనిచేత నాకారము గోపనము చేయఁబడును. పా. అవహిద్ధం. అని కొందఱు. ఈ ౨ ఆకారగోపనము పేళ్లు.

* సమౌ సంవేగ సంభ్రమౌ,

సం విజ్యతే అనేనేతి సంవేగః. ఓ విజీ భయచలనయోః. దీనిచేఁ జలింపఁబడును గనుక నైనను, వెఱవఁబడును గనుక నైనను సంవేగము. ౧. సం భ్రమ్యతే అనేనేతి సంభ్రమః. భ్రము చలనే. దీనిచేఁ జలనము గలుగును. ఈ౨ హర్షాదులవలననైన పనులయందలి త్వరపేళ్లు. పరసైన్య దర్శనాదులవలనఁ బుట్టిన తారతమ్యవిచారము పేళ్లని కొందఱు.

* స్యా దాచ్ఛురితకం హాస స్సోత్ప్రాసః-

ఉత్ప్రాస్యతే ఉత్క్షిప్యతే అనేనేత్యుత్ప్రాసః. తేన సహ వర్తత ఇతి సోత్ప్రాసః, ఆచ్ఛురితకమిత్యుచ్యతే. ఉత్ప్రాసమనఁగా నెత్తిపొడుచుట; దానితోఁగూడిననవ్వు ఆచ్ఛురితక మనంబడును. ఆ సమంతాచ్ఛురితీత్యాచ్ఛురితకం. ఛుర చ్ఛేదనే. అంతటఁ గోయునది. ఈ ౧ ఇతరులకు రోషము గలిగించునవ్వు పేరు.

* స మనాక్ స్మితమ్. 3౮

సః హాసః మనాక్ ఈషచ్చేత్ స్మితమిత్యుచ్యతే. ఆనవ్వు అల్పమైనచో స్మిత మనంబడును. స్మీయతే స్మితం. ష్మిఙ్ ఈషద్ధసనే. ఇంచుకంత నవ్వుట స్మితము. కపోలవికాసమాత్రముగలది స్మితము. (సాశ్రుశరీరం కంపం అతిహసితం - బాష్పశరీరకంపములతోఁ గూడినది అతిహసిత మనంబడును.) చిఱునగవు పేరు.

* మధ్యమః స్యా ద్విహసితమ్-

స్మితాతిహసితయోర్మధ్యమః విహసితం. చిఱునవ్వునకును పెద్దనవ్వునకును మధ్యమైన నవ్వు విహసిత మనంబడును. విశేషేణ హసనం విహసితం. హసే హసనే. విశేషముగా నవ్వుట విహసితము.

* రోమాఞ్చో రోమహర్షణమ్,

రోమ్ణామంచనం రోమాంచః. అంచు గతిపూజనయోః. రోమములు గగ్గురుపొడచుట రోమాంచము.౧. రోమాణి హృష్యంత్యనేన రోమహర్షణం. హృష తుష్టౌ. దీనిచేత రోమములు ప్రకాశించును. ఈ౨ గగ్గురుపొడచుటపేళ్లు.

* క్రన్దితం రుదితం క్రుష్టమ్-

క్రన్దనం క్రన్దితం. క్రది ఆహ్వానే రోదనే చ. రోదించుట. ౧. రోదనం రుదితం. రుదిర్ అశ్రువిమోచనే. దుఃఖముచేత కన్నీరు జాఱవిడుచుట. ౨. క్రోశనం క్రుష్టం. క్రుశ ఆహ్వానే రోదనే చ. ఏడ్చుట క్రుష్టము. ఈ 3 రోదనముపేళ్లు.

* జృమ్భస్తు త్రిషు జృమ్భణమ్. 3౯

జృంభంతే అనేనేతి జృంభః. అ. త్రి. జృంభణం చ. జభ జృభి గాత్రవినామే. దీనిచేత దేహము సంకోచవికాసాదులఁ బొందును. ఈ ౨ ఆవులింతపేళ్లు.

* విప్రలమ్భో విసంవాదో-

విప్రలంభనం విప్రలంభః. డులభష్ ప్రాప్తౌ. విపరీతముగా నర్థము బొందుట విప్రలంభము. ౧. విసంవదనం విసంవాదః. వద వ్యక్తాయాం వాచి. విపరీతముగాఁబలుకుట. ఈ౨ విపరీతముగాఁబలుకుటపేళ్లు.

* రిఙ్ఖణం స్ఖలనం సమే,

రింఖో రింఖణం. రిఖిగతౌ. పా. రింగణం. జాఱుట రింఖణము, రింగణమును. ౧. స్ఖలితం స్ఖలనం. స్ఖల సంచలనే. చలించుటస్ఖలనము.ఈ ౨ జాఱుటకుఁ గాని స్వధర్మమును వదలుటకుఁ గాని పేళ్లు.

* స్యా న్నిద్రా శయనం స్వాప స్స్వప్న స్సంవేశ ఇత్యపి. 3౬

నియతం ద్రాన్తి ఇంద్రియాణ్యత్రేతి నిద్రా. ద్రా కుత్సాయాం గతౌ. దీనియందు నింద్రియములు నియతముగా నుపహతములౌను. ౧. శేతే శయనం. శీఙ్ స్వప్నే. నిద్రించుట శయనము. ౨. స్వపితం స్వాపః;

స్వప్నశ్చ. ఞిష్వప్ శయే. శయనించుట స్వాపము, స్వప్నంబును. ౩, ౪. సంవిశం తీంద్రియాణ్యత్రేతి సంవేశః. విశ ప్రవేశనే. ఇంద్రియములు దీని యందు ప్రవేశించును. ఈ ౫ నిద్ర పేళ్లు.

* తన్ద్రీ ప్రమీలా-

అత్యంత మింద్రియాణి ద్రాంత్యత్రేతి తంద్రీ. ఈ. సీ. ద్రాకుత్సా యాం గతౌ. దీనియందు ఇంద్రియములు మిక్కిలి యుపరతములౌను. ౧. ప్రమీలం తీంద్రియాణ్యత్రేతి ప్రమిలా. మీల నిమీలనే. ఇంద్రియములు దీనియందు మిక్కిలి మూయఁబడును. ఈ ౨ కునికిపాటు (అత్యన్త శ్రమాదులచే నన్నియవయవములు స్వాధీనము తప్పియుండుట) పేళ్లు.

* భ్రకుటి ర్భ్రుకుటి ర్భ్రూకుటిః స్త్రియామ్,

భువోః కుటిః కుటిలతా భ్రకుటిః, భ్రుకుటిః, భ్రూకుటిశ్చ. కుట కౌటిల్యే. కనుబొమ్మల కుటిలత్వము భ్రకుటి, భ్రుకుటి, భ్రూకుటియు. ఈ ౩ బొమముడి పేళ్లు.

* అదృష్టి స్స్యా దసౌమ్యేఽక్ష్ణి-

రోషాదసౌమ్యా దృష్టిరదృష్టిః-రోషముచేత క్రూరమైన దృష్టి. విరుద్ధా దృష్టిరదృష్టిః - విరుద్ధమైన దృష్టి అదృష్టి. ఈ ౧ రోషముచేత క్రూరమైన చూపు పేరు.

* సంసిద్ధిప్రకృతీ సమే. ౩౭

స్వరూపం చ స్వభావశ్చ నిసర్గశ్చ-

సమ్యక్ సిద్ధిః సంసిద్ధిః. ఇ. సీ. షిధు గత్యాం. పదార్థమును లెస్సగా పొందునది. ౧. ప్రకృష్టం కరోతీతి ప్రకృతిః. ఇ. సీ. డు కృఞ్ కరణే. పదార్థమును ప్రకృష్టముగాఁ జేయునది. ౨. సమే. అనెడు విశేషణముచేత సంసిద్ధిప్రకృతిశబ్దములు స్త్రీలింగములు. స్వస్య రూపం స్వరూపం-తనయొక్క రూపము స్వరూపము. ౩. స్వస్య భావః. స్వభావః-తనయొక్క భావము స్వభావము. ౪. నిసృజ్యతే అనేనేతి నిసర్గః. సృజ విసర్గే. పదార్థము దీనిచేత మిక్కిలి సృజింపఁబడును. ఈ ౫ స్వభావము పేళ్లు.

*

* కమ్పః- అథ వేపథుః,

వేపనం వేపథుః. టు వేపృ కంపనే. కంపించుట వేపథువు. ౧. కంపనం కంపః. కపి కిఞ్చిచ్చలనే. చలించుట కంపము. ఈ ౨ వణఁకు పేళ్లు.

* అథ క్షణ ఉద్ధర్షో మహ ఉద్ధవ ఉత్సవః. ౩౮

క్షణుతే హినస్తి దుఃఖమితి క్షణః. క్షణు హింసాయాం. దుఃఖమును చెఱుచునది. ౧. ఉద్ధృష్యం త్యనేనేత్యుద్ధర్షః. హృష అలీకే. దీనిచేత సంతోషింతురు. ౨. మహ్యతే జనైరితి మహః. అ. పు. మహ పూజాయాం. జనులచేతఁ బూజింపఁబడును. ౩. ఉత్ ధునోతి దుఃఖమి త్యుద్ధవః. ధూఞ్ కంపనే. దుఃఖమును పోఁగొట్టునది. ౪. ఉత్సూతే సుఖమితి ఉత్సవః. షూఙ్ ప్రాణిగర్భవిమోచనే. సుఖమును బుట్టించునది. సువతి ప్రేరయతి జనానితివా ఉత్సవః. షూ ప్రేరణే. జనులను ప్రేరేపించునది. ఈ ౫ ఉత్సవము పేళ్లు.

పాతాళవర్గము

* అధోభువన పాతాళ బలిసద్మ రసాతలమ్,

నాగలోకః-

అధః స్థితం భువన మధోభువనం-క్రిందనుండు లోకము. ౧. పతంత్యస్మిన్ పాపా త్పాతాళం. పత్ ౢ గతౌ. పాపమువలన దీనియందుఁ బడుదురు. ౨. బలేరసురస్య సద్మ నివాసః బలిసద్మ. న. న. బలిచక్రవర్తికి నివాసము. ౩. రసాయాః భూమేః తల మధోభాగః రసాతలం - భూమియొక్క అధోభాగము. ౪. నాగానాం సర్పాణాం లోకః నాగలోకః- సర్పములయొక్క లోకము. ఈ ౫ పాతాళలోకనామములు.

* అథ కుహరం సుషిరం వివరం బిలమ్. ౧

ఛిద్రం నిర్వ్యథనం రోకం రన్ధ్రం శ్వభ్రం వపా సుషిః,

కుం భూమిం హరతీతి కుహరం. హృఞ్ హరణే. భూమిని హరించునది. కుత్సితం కృత్వా హరతీతి కుహరం-పదార్థమును కుత్సితముగాఁ జేసి హరించునది. కుహాతి విస్మాపయతి తమసా వా కుహరం. కుహ విస్మాపనే. తమస్సుచేత విస్మయమును జేయునది. ౧. సుష్ఠు స్యతి గతిమితి సుషిరం. షో అన్తకర్మణి. మిక్కిలి గతిని జెఱుచునది. ౨. విగతః వరః వారణమస్యవివరం. వృఞ్ వరణే. అడ్డము లేనిది. ౩. బిల్యతే భిద్యత ఇతి బిలం. బిల భేదనే.

ఛేదింపఁబడునది. ౪. ఛిద్యత ఇతి ఛిద్రం. ఛిదిర్ ద్వైధీకరణే. ఛేదింపఁబడునది. ౫. నిశ్చయేన వ్యథనం భయమత్ర నిర్వ్యథనం. వ్యథ భయచలనయోః. దీనియందు నిశ్చయముగా భయము గలదు. ౬. లోచతే ప్రకాశత ఇతి రోకం. రుచ దీప్తౌ. ప్రకాశించునది. రోచతే అనేన వస్త్వాదికమితి రోకం-దీనిచేత వస్త్వాదులు ప్రకాశించును. ౭. రణతి వాయునేతి రంధ్రం. రణ శబ్దే. వాయువుచేత మ్రోయునది. ౮. శోభనమభ్రమాకాశ మస్మిన్నితి శ్వభ్రం. బయలు దీనియందు లెస్సగాఁ గలదు. ౯. ఉప్యతే క్షిప్యతే తృణాదికమత్రేతి వపా. టు వపి బీజసంతానే. తృణాదులు దీనియందు పెట్టఁబడును. ౧౦. సుష్యతి ప్రమాదపతితానితి సుషిః. ఇ. సీ. షుౘ్ స్తకర్మణి. ప్రమాదమువలనఁ బడినవారిని హింసించునది. ౧౧. వపాసాహచర్యాత్సుషిశబ్దః స్త్రీలింగః - వపాశబ్దసాహచర్యముచేత సుషిశబ్దము స్త్రీలింగము. ఈ ౧౧ రంధ్రము పేళ్లు.

* గర్తావటౌ భువి శ్వభ్రే-

గిరతి సర్పాదికమితి గర్తః. గౄ నిగరణే. సర్పాదులను దిగమ్రింగునది. ౧. అవతి సర్పాదికమిత్యవటః. అవ రక్షణే. సర్పాదులను తనయందు రక్షించునది. ఈ ౨ భూమియందుండు బొక్క పేళ్లు.

* సరన్ధ్రే సుషిరం త్రిషు ౨

సుషిరశబ్దో రంధ్రవద్వస్తు వాచకత్వే త్రిలింగః - సుషిరశబ్దము రంధ్రముతోఁ గూడినవస్తువును జెప్పునపుడు మూఁడులింగములయందును వర్తించును.

* అన్ధకారోఽస్త్రియాం ధ్వాన్తం తమిస్రం తిమిరం తమః,

అంధం హతదృష్టిశక్తికం లోకం కరోతీత్యంధకారః. అ. ప్న. డుకృఞ్ కరణే. లోకులను అంధులఁగాఁ జేయునది. ౧. ధ్వనంత్యత్ర మార్గమపశ్యంత ఇతి ధ్వాన్తం. ధ్వన శబ్దే. మార్గమును గాననివారలై దీనియందు మొఱపెట్టుదురు. ౨. తమయతి లోకం తమః. స. న. తమ ఏవ తమిస్రం. తము గ్లానౌ. లోకమును గ్లానిఁ బొందించునది. ౩, ౪. తిమ్యత్యనుష్ణత్వాత్తిమిరం. తిమ ష్టిమ ఆర్ద్రీభావే. ఉష్ణము లేక ఆర్ద్రమైయుండునది. తిమ్యంతే కాముకహృదయాన్యనేనేతివా తిమిరం-దీనిచేత కాముకహృదయము లార్ద్రములుగాఁ జేయఁబడును. ఈ౫ చీఁకటిపేళ్లు.

* ధ్వాన్తే గాఢేఽన్ధతమసమ్-

అంధం కరోతీత్యంధం. అంధం చ తత్తమశ్చ అంధతమసం. అ. న. లోకము నంధముగాఁ జేయునట్టి తమస్సు. ఈ ౧ గాఢాంధకారముపేరు.

* క్షీణేఽవతమసమ్-

అవహీనం తమః అవతమసం. అ. న. అల్పమైనతమస్సు. ఈ౧ క్షీణమైన చీఁకటిపేరు.

* తమః. 3

విష్వక్సంతమసమ్-

విష్వక్సర్వతః వ్యాప్తం తమః సంతమసం. అ. న. అంతట వ్యాప్తమయిన తమస్సు సంతమసము. సంతత మవిచ్ఛిన్నం తమః సంతమసం. అవిచ్ఛిన్నమయినతమస్సు సంతమసము. ఈ ౧ అంతట వ్యాపించిన చీఁకటిపేరు.

భోగివర్గము

* నాగాః కాద్రవేయాః-

నాగకాద్రవేయశబ్దౌ మానుషాకారేషు ఫణాలాంగూలాదియుక్తేషు దేవయోనిషు భోగిషు వర్తేతే. నాగకాద్రవేయశబ్దములు పడిగలు తోఁకలు గలిగి, మనుష్యరూపులును దేవయోనులును నైన పాములపేళ్లు. నగే పర్వతే చందనతరౌ వా భవాః నాగాః. అ. పు. పర్వతమునందుఁ గాని చందనవృక్షమునందుఁ గాని పుట్టినవి. పద్భ్యాం నాంగంతీతి వా నాగాః. అగి గతౌ. పాదములచేత సంచరింపనివి. ౧. కద్ర్వాః అపత్యాని కాద్రవేయాః. అ. పు. ఈ ౨ కద్రువుకొడుకులపేళ్లు.

* తదీశ్వరః,

శేషోఽనన్తో-

శేతే హరిరస్మిన్నితి శేషః. శీఙ్ స్వప్నే. హరి యితనిమీఁద శయనించును. కల్పాంతేఽపి శిష్యత ఇతివా శేషః - కల్పాంతమునందును మిగిలియుండువాఁడు. ౧. న విద్యతే అంతో నాశో యస్య సః అనంతః - నాశము లేనివాఁడు. ఈ ౨ నాగులకు రాజైన ఆదిశేషునిపేళ్లు.

* వాసుకిస్తు సర్పరాజః-

వసు రత్నం కే శిరసి యస్య సః వసుకః, తస్యాపత్యం వాసుకిః.

౩. పు. వసు వనఁగా రత్నము, అది శిరస్సునఁ గలవాఁడు వసుకుఁడు, వానికొడుకు వాసుకి. వసతి పాతాళ ఇతి వాసుకిః. వస నివాసే. పాతాళ మందుండువాఁడు. ౧. సర్పాణాం రాజా సర్పరాజః - సర్పములకు ఱేఁడు. ఈ ౨ వాసుకిపేళ్లు.

* అథ గోనసే. ౪

తిలిత్స స్స్యాత్ -

గోరివ నాసా యస్య సః గోనసః - గోవునాసికవంటి నాసికగలది. ౧.తిలతి చరతీతి తిలిత్సః.తిల గతౌ. చరించునది. ఈ ౨ కొండచిలువపేళ్లు.

అజగరే శయు ర్వాహస ఇత్యభౌ-

అజం ఛాగం గిరతీత్యజగరః. గౄ నిగరణే. మేఁకను మ్రింగునది. న జాగ ర్తీత్యజగరః. జాగృ నిద్రాక్షయే. ఎప్పుడును మేలుకొననిది. అజః నిత్యః గరః అస్య వా అజగరః - నిత్యమైనవిషము గలిగినది. ౧. శేతే అత్యర్థం శయుః. ఉ. పు. శీఙ్ స్వప్నే. మిక్కిలి నిద్రించునది. ౨. వాతీతి వాయుః, తేన హసతీతి వాహసః. హసే హసనే. వా యనఁగా వాయువు, దానిచేత సంతోషించునది. వాహం గమనం స్యతీతి వాహసః. షోఽన్త కర్మణి. గమనమును జెఱుచునది. ఈ 3 పెనుబాముపేళ్లు.

* అలగర్దో జలవ్యాళః-

అలం గిరతి భేకా నిత్యలగర్దః. గౄ నిగరణే. మిక్కిలి కప్పలను మ్రింగునది. పా. అరగర్ధః. అరః శీఘ్రగః గర్ధః కాంక్షావాన్. గృధు అభికాంక్షాయాం. అరశ్చాసౌ గర్ధశ్చే త్యరగర్ధః. అరమనఁగా శీఘ్రముగాఁ బోవునది; గర్ధమనఁగా కాంక్షించునది; కనుక అరగర్ధము. రల యోరభేదాత్. పా. అళివద్గర్దతీత్యళిగర్దః. గర్ద శబ్దే. కర్కటకమువలె నఱచునది. పా. నిర్విషతయా న జగ దర్దయతీతి అజగర్దః. అర్ద పీడనే. విషములేని దౌటచే జగత్తును బీడింపనిది. ౧. జలే వ్యాళః జల వ్యాళః-ఉదకమందుండెడి సర్పము. ఈ ౨ నీరుకట్టుపాముపేళ్లు.

* సమౌ రాజిల డుణ్డుభౌ. ౫

రాజిః రేఖా అస్మిన్నస్తీతి లాజిలః - రేఖలు గలిగినది. ౧. డుండ తీతి డుండుభః. డుడి మజ్జనే. అణఁగియుండునది. ఈ ౨ ఇరుదలశిఖండిపేళ్లు.

* మాలుధానో మాతులాహిః-

మాలుభిర్ధీయతే పోష్యత ఇతి మాలుధానః. డు ధాఞ్ ధారణ పోషణయోః. మాలు లనఁగా నీచులు; వారిచేఁ బోషింపఁబడునది. ౧. మాతులానామ ఓషధిః తస్యాం స్థితః అహిః,మాతులాహిః - మాతుల యనెడి యోషధియందుండుసర్పము. ఈ ౨ ఉమ్మెత్తలోనుండెడి ముఱ్ఱులఁ బాముపేళ్లు.

* నిర్ముక్తో ముక్తకఞ్చుకః,

కంచుకేన ముక్తః నిర్ముక్తః. ముచ్ఌ మోక్షణే. కుబుసముచే విడువఁబడినది. ౧. ముక్తః కంచుకోఽనేన ముక్తకఞ్చుకః - విడువఁబడిన కుబుసము గలది. ఈ ౨ అప్పుడు కుబుసము విడిచిన పాముపేళ్లు.

* సర్పః పృదాకు ర్భుజగో భుజంగోఽహి ర్భుజంగమః. ౬
ఆశీవిషో విషధర శ్చక్రీ వ్యాళ స్సరీసృపః,
కుణ్డలీ గూఢపా చ్చక్షుశ్శ్రవాః కాకోదరః ఫణీ. ౭
దర్వీకరో దీర్ఘపృష్ఠో దన్దశూకో బిలేశయః,
ఉరగః పన్నగో భోగీ జిహ్మగః పవనాశనః. ౮
(లేలిహానో ద్విరసనో వ్యాళః కుమ్భీనసో హరిః,)

సర్పతీతి సర్పః. సృప్ఌ గతౌ. చరించునది. ౧. పర్దతీతి పృదాకుః. ఉ. పు. పర్ద కుత్సితేశబ్దే. కుత్సితముగాఁ బలుకునది. ౨. భుజం కుటిలం గచ్ఛతీతి భుజగః; భుజంగః; భుజంగమశ్చ. గమ్ఌ గతౌ. కుటిలముగాఁ బోవునది గనుక భుజగము, భుజంగము, భుజంగమము. 3,౪.౫. అంహతీత్యహిః. అహి గతౌ. చరించునది. ౬. ఆశిషి దంష్ట్రాయాం విషమస్యాస్తీ త్యాశీవిషః-ఆశీస్సు అనఁగా కోఱ, అందు విషము గలది. ఆశీశ్శబ్ద ఈకారాంతోఽప్యస్తి. "ఆశీమివ కలామిందోః" రితి రాజశేఖరః. ౭. విషస్య ధరః విషధరః - విషమును ధరించునది. ౮. శిరసి చక్ర యోగాచ్చక్రీ. న. పు. శిరస్సునందు చక్రము గలిగినది. చక్రం మండలాకారతా, అస్యాస్తీతివా చక్రీ - మండలాకారమై యుండునది. ౯. దష్టుం వ్యడతీతి వ్యాడః. ళడయోరభేదాత్. వ్యాళః. అడ ఉద్యమనే. కఱున నుద్యమించునది. ౧౦. కుటిలం సర్పతీతి సరీసృపః. సృప్ఌ గతౌ. కుటిలముగాఁ బోవునది. ౧౧. కుండలాకారం వపురస్యేతి కుండలీ. న. పు. కుండలాకారమైన శరీరముగలది. ౧౨. గూఢాః పాదాః యస్య సః

గూఢపాత్. ద. పు. కానరాని పాదములుగలది. ౧౩. చక్షుర్భ్యాం శృణోతీతి చక్షుశ్శ్రవాః. స. పు. శ్రు శ్రవణే. కన్నులవలన వినునది. చక్షుషీ శ్రవణే యస్యేతి వా-కన్నులే చెవులుగాఁ గలిగినది. ౧౪. కా ఈషత్ అకం కుటిలగతికం ఉదరమస్యేతి కాకోదరః - ఇంచుకంత కుటిలగతియైనకడుపుగలది. కాకస్యేవ ఉదరమస్యేతి వా కాకోదరః- కాకిపొట్టవంటి పొట్టగలది. ౧౫. ఫణా అస్యాస్తీతి ఫణీ. స. పు. పడిగగలిగినది. ౧౬. దర్వ్యాకారత్వాత్ఫణా దర్వీ, సైవ ప్రహరణాదౌ కరోఽస్యేతి దర్వీకరః - తెడ్డువంటి ఆకారముగలిగినది గనుక పడిగదర్వి యనంబడును. ఆపడిగ హస్తముగాఁ గలిగినది. ౧౭. దీర్ఘం పృష్ఠం అస్యేతి దీర్ఘపృష్ఠః- దీర్ఘమైన వీఁపుగలిగినది. ౧౮. కుత్సితం దశతీతి దందశూకః. దంశ దశనే. కుత్సితముగాఁ గఱచునది. ౧౯. బిలే శేత ఇతి బిలేశయః. శీఙ్ స్వప్నే.బిలమునందు నిద్రించునది. ౨౦. ఉరసా గచ్ఛతీత్యురగః. గమ్ఌ గతౌ. ఉరస్సుచేత సంచరించునది. ౨౧. పద్భ్యాం న గచ్ఛతీతి పన్నగః- పాదములచేతఁ బోవనిది. పన్నం పతితం యథాతథా గచ్ఛతీతి పన్నగః- పడినట్లుగాఁ బోవునది. ౨౨. భోగస్సర్పశరీరం తదస్యాస్తీతి భోగీ. న. పు. భోగమనఁగా సర్పశరీరము; అది గలిగినది. ౨౩. జిహ్మం వక్రం గచ్ఛతీతి జిహ్మగః. గమ్ఌ గతౌ. వక్రముగాఁ బోవునది. ౨౪. పవనః అశనం యస్య సః పవనాశనః - వాయువు ఆహారముగాఁ గలిగినది. ఈ ౨౫ సామాన్యముగా సర్పము పేళ్లు.

* త్రిష్వాహేయం విషాస్థ్యాది-

అహేః భవం ఆహేయం. త్రి. అహియందుఁ బుట్టినది. ఈ ౧ పాముయొక్క విషము, అస్థి, చర్మము మొదలైనవానిపేళ్లు.

* స్ఫటాయాం తు ఫణా ద్వయోః,

స్ఫుటతీతి స్ఫటా. పా. స్ఫుటా. స్ఫుటిర్ విశరణే.విస్తీర్ణమైనది. ౧. ఫణత్యనయా ఫణా. స్ప. ఫణ గతౌ. సర్పము దీనిచేఁ బోవును. ఈ ౨ పడిగపేళ్లు.

* సమౌ కఞ్చుక నిర్మోకౌ-

కంచతే బధ్యతే అనేనేతి కంచుకః. కచి దీప్తిబంధనయోః. దీనిచేత సర్పశరీరము బంధింపఁబడును. ౧. నిర్ముచ్యత ఇతి నిర్మోకః. ముచ్ఌ

మోక్షణే.విడువఁబడినది. ఈ ౨ పాముకుబుసముపేళ్లు.

* క్ష్వేళస్తు గరళం విషమ్. ౯

క్ష్వేళతే మోహయతీతి క్ష్వేళః. ఞి క్ష్విదా స్నేహనమోహనయోః.మోహమును బొందించునది. ౧. గిరతి జీవం గరళం. గౄ నిగరణే. ప్రాణమును మ్రింగునది. ౨. దేహం వేవేష్టీతి విషం. విష్ఌ వ్యాప్తౌ. దేహమును వ్యాపించునది. ౩. పుంసి క్లీబే చేత్యస్య పూర్వేణ విషశబ్దేనాన్వయాత్ విషశబ్దః పుల్లింగేఽపీతి కేచిత్ - పుంసి యనెడు శబ్దమునకు విషశబ్దముతో నన్వయమగుటచేత ఆశబ్దమునకు పుంలింగముం గలదని కొందఱు. ఈ ౩ సామాన్యముగా విషనామములు.

* పుంసి క్లీబే చ కాకోల కాలకూట హలాహలాః,
సౌరాష్ట్రిక శ్శౌక్లికేయో బ్రహ్మపుత్ర ప్రదీపనః ౧౦
దారదో వత్సనాభశ్చ విషభేదా అమీ నవ,

కాకవత్కృష్ణవర్ణత్వాత్కాకోలః. కాకివలె నల్లనై యుండునది. కా ఈషత్ కోలతి సంస్త్యాయతీతి కాకోలః.కుల సంస్త్యానే.ఇంచుక కూడి వ్యాపించునది. ౧. కాలస్య వర్ణస్య కూటః కాలకూటః - కృష్ణవర్ణమునకుస్థానము. కాలం యమమపి కూటయతి కాలకూటః.కూటపరిదాహే. యమునిఁగూడ పీడించునది. తిర్యగ్రేఖ బుద్బుదాకార ఘనబిందువ్యాప్త పృథుమాలినామకాసురరక్తజన్యవిషనామ - ఇదం అహిచ్ఛత్రమలయకోంకణశృంగిబేరపురాదిషూత్పద్యతే - అడ్డగీఱలుగలిగి నీటిబుగ్గలవంటి పెద్ద బొట్లచేత వ్యాపించఁబడినదై దేవాసురయుద్ధమందు పృథుమాలి యను నసురునినెత్తురువలనఁ బుట్టినది. ఇది అహిచ్ఛత్రము మలయము మొదలైన దేశములయందుఁ బుట్టును. ౧. హలతి జఠరం విలిఖతి నలిఖతి చ హలాహలః. హల విలేఖనే. కపుడులో నొకపర్యాయము చీల్చుచున్నట్టును, ఒకపర్యాయము లేనట్టు నుండునది. తాళపత్రసంస్థాన నీలగోస్తనాకృతిగుచ్ఛవృక్షదాహక విషనామ. ఇదం హిమవత్పర్వత కిష్కింధాకోంకణదేశ దక్షిణసింధ్వాదిషు భవతి-తాటాకువంటి యాకృతి గలిగి నల్లనై గోస్తనాకృతియైన గుత్తులు గలిగి సమీపమందుండెడు వృక్షముల దహించునది; ఇది హిమవత్పర్వత కిష్కింధాదులయందుఁ బుట్టును. ౧. సురాష్ట్ర దేశేభవః సౌరాష్ట్రికః-సౌరాష్ట్రదేశమునఁ బుట్టు

నది. ౧. శుక్లదేశేభవః శౌక్లికేయః-శుక్లదేశమందుఁ బుట్టినది. ౧. బ్రహ్మణః పుత్రః బ్రహ్మపుత్రః- బ్రహ్మవలనఁ బుట్టినది. ఏష కపిలవర్ణో మలయాద్రిభవః- ఇది కపిలవర్ణమై మలయాద్రియందుఁ బుట్టినది. ౧. ప్రదీపయతీతి ప్రదీపనః. దీపీ దీప్తౌ.మిక్కిలి దీప్తముగాఁజేయునది. ఏష రక్తవర్ణోఽంజనాద్రిభవః. ఇది ఎఱ్ఱవన్నెగలదై అంజనాద్రియందుఁ బుట్టునది. ౧. దరదదేశేభవః దారదః-దరదమను దేశమునఁ బట్టినది. దరదేనాగవిశేషేభవః దారదః-దరదమనుపామునందుఁ బుట్టినది. ౧. వత్సస్యేవ నాభిరస్య వత్సనాభః - వత్సముయొక్క నాభివలె నుండునది. సింధువారసమపత్రవృక్షవిశేషభవః తత్సంబంధివాయుర్జ్వరప్రదః-వావిలాకువంటిఆకులు గలిగిన వృక్షమందుఁ బుట్టునది. దీనియందుఁ బుట్టిన వాయువుయొక్క స్పర్శముచేత జ్వరము పుట్టును. స్థావరవిషభేదముల పేళ్లు.

* విషవైద్యో జాఙ్గలికో-

విషవిద్యాం వేత్తీతి విషవైద్యః-విషమును దించువిద్యను దెలిసినవాఁడు ౧. జాంగలం విషవిద్యాం వేత్తీతి జాంగలికః.పా.జాంగులికః. జాంగల మనఁగా విషమును దించుమంత్రము; దాని నెఱింగినవాఁడు.౨. విషము దించునట్టి వైద్యుని పేళ్లు.

*

వ్యాళగ్రాహ్యహితుణ్డికః. ౧౧

వ్యాళం గృహ్ణాతీతి వ్యాళగ్రాహీ. న. పు. పా. వ్యాళగ్రాహః- గ్రహ ఉపాదానే.పామును బట్టువాఁడు. ౧. అహి తుణ్డేన జీవతీత్యహితుణ్డికః-సర్పముఖముచేత బ్రతుకువాఁడు. ఈ౨పాములఁ బట్టువాని పేళ్లు.

నరకవర్గము

* స్యాన్నారకస్తు నరకో నిరయో దుర్గతిః స్త్రియామ్,

నృణాతి ప్రాపయతి పాపినస్స్వసమీపమితి నరకః. నరక ఏవ నారకః-నృ నయనే. పాపిష్ఠులను తనసమీపమును బొందించునది గనుక నరకము;నరకమే నారకము.నరాః కాయంత్యస్మిన్నితి వా నరకః; సఏవ నారకః. కైశబ్దే-నరులు దీనియందు మొఱపెట్టుదురు. ౧, ౨. అయః శుభావహో విధిః-సనిర్గతః.అస్మాదితి నిరయః-అయమనఁగా శుభావహావిధి. అది దీనివలన నిర్గతమాను.3.దుష్టాగతిః దుర్గతి.ఇ.స్త్రీ.దుష్టమైనగతి. ఈ ౪ నరకము పేళ్లు.

౨ తద్భేదా స్తపనావీచి మహారౌరవ రౌరవాః. ౧

సఙ్ఘాతః కాలసూత్రం చేత్యాద్యాః-

పాపినః తాపయతీతి తపనః. తప సంతాపే. పాపులను దపింపఁజేయునది.౧.తరంగస్స్వల్పయోర్వీచిరితిరుద్రః.నాస్తి సుఖస్యస్వల్పోఽప్యత్ర అవీచిః. ఇ. పు. వీచి యనఁగా స్వల్పము. సుఖముయొక్క లేశమైన దీనియందు లేదు గనుక అవీచి. అవంత్యస్మాదితి వా అవీచిః. అవ రక్షణే. దీనివలన తమ్ము రక్షించుకొందురు. అవీచిశబ్దః తపనాదిసాహచర్యా త్పుంసి; స్త్రియామప్యస్తి. తథా చామరమాలాయాం—'విశేషాస్స్యురవీచిః స్త్రీ'తి. అవీచిశబ్దము తపనాదిశబ్ద సాహచర్యమువలనఁ బుంలింగమందును, అమరమాలయనెడు నిఘంటువునందు స్త్రీలింగముగాఁ జెప్పుటవలన స్త్రీలింగమందును వర్తించును. ౧. మహాన్ రౌరః రవః అత్రేతి మహారౌరవః; రౌరవశ్చ - మిక్కిలి భయంకరమైన ధ్వనిగలిగినది. ౧. సంహన్యన్తేఽత్రేతి సంఘాతః. హన హింసాగత్యోః. దీనియందు మిక్కిలి హింసింపఁబడుదురు. ౧. పా. సంహ్రియంతే పాపినోఽత్ర సంహారః. హృఞ్ హరణే. పాపులు దీనియందు సంహరింపఁబడుదురు. ౧. కాలాన్యయోమయాని సూత్రాణ్యస్మిన్నితి కాలసూత్రం-ఇనుముతీఁగలు దీనియందుఁ గలవు. ౧. ఆద్యశబ్దేన తమిస్రాంధతమిస్రావయో గృహ్యంతే. ఆద్యశబ్దముచేత తమిస్రాంధతమిస్రాశాల్మలీత ప్తవాలుకాదులు గ్రహింపఁబడుచున్నవి. ఈ ౬ నరకభేదముల పేళ్లు.

* సత్త్వాస్తు నారకాః,

ప్రేతాః-

నరకే భవాః నారకాః. అ. పు. నరకమున నుండువారు. ౧. ప్రకర్షేణ నరక మిత్రాః ప్రేతాః. ఇణ్ గతౌ - ప్రకృష్టముగా నరకమును బొందినవారు. క్షుత్పిపాసాదిభిః భృశం ప్రాప్తా హ ప్రేతాః. ఆప్ఌ వ్యాప్తౌ.క్షుత్పిపాసాదులచేత మిక్కిలి పొందఁబడినవారు. ఈ ౨ నరకమునందుండు జంతువుల పేళ్లు.

*

వైతరణీ సిన్ధుః-

విగతం తరణమత్ర వైతరణీ. తౄ ప్లవనతరణయోః. దీనియందు దాఁటుట లేదు. వితరణేన గోదానాదినా తీర్యత ఇతి వైతరణిః- గోదానా

దులచే దాఁటఁబడునది. విరుద్ధం తరణం వితరణం, తదస్యామ స్తీతి వైతరణీ-కష్టమైనదాఁటుటగలది. వితరణౌ అసూర్యే పాతాళే భవా వైతరణీ. సూర్యుఁడు లేనిది గనుక వితరణి పాతాళము; అందుఁ బుట్టినది వైతరణి. ఈ ౧ నరకమందున్న నదిపేరు.

*

స్యా దలక్ష్మీ స్తు నిరృతిః. ౨

లక్ష్మీర్న భవతీత్యలక్ష్మీః. ఈ. సీ. సంపత్తు గానిది అలక్ష్మి. ౧. ఋతేస్సన్మార్గాన్నిష్క్రాంతా నిరృతిః - సన్మార్గమువలనఁ బాసినది. ఈ ౨. నరకసంబంధమైన యభాగ్యముపేళ్లు.

* విష్టి రాజూః-

వేవేష్టీతి విష్టిః. ఇ. సీ. విష్ఌవ్యాప్తౌ. వ్యాపించునది గనుక విష్టి. విశతి నరకమనయా వా విష్టిః. విశ ప్రవేశనే. దీనిచేత జనము నరకమును ప్రవేశించును. ౧. ఆ సమంతాద్దుఃఖం జనయతీత్యాజూః. ఊ. సీ. జనీప్రాదుర్భావే. అంతట దుఃఖమును బుట్టించునది. ఆజూషతే నరక మనయేతివా ఆజూః. జుషీ ప్రీతిసేవనయోః. దీనిచేత నరకమును బొందుదురు. ఈ ౨ జీతమీయక కొలువుచేయించుకొనుటపేళ్లు. భద్రకరణముపేళ్లని కొందఱు. బలాత్కారముగా నరకమున ద్రొబ్బుటపేళ్లని కొందఱు.

*

కారణా తు యాతనా తీవ్రవేదనా,

కృణాతీతి కారణా. కౄ హింసాయాం. బాధించునది. ౧. యాంతి నాశమనయేతి యాతనా. యా ప్రాపణే. దీనిచేత నాశమును బొందుదురు. యాతయతీతి వా యాతనా. యతీ ప్రయత్నే. ఉపద్రవించుటకై ప్రయత్నము చేయించునది. ౨. తీవ్రా చ సా వేదనా చ తీవ్రవేదనా. తీవ్రమైనవేదన. ఈ ౩ అతివేదనపేళ్లు.

* పీడా బాధా వ్యథా దుఃఖ మామనస్యం ప్రసూతిజమ్. ౩
స్యాత్కష్టం కృచ్ఛ్ర మాభీలం త్రిష్వేషాం భేద్యగామి యత్,

పీడ్యంతే అనయేతి పీడా. పీడ అవగాహనే. దీనిచేత జనులు పీడింపఁబడుదురు. ౧. బాధ్యంతే అనయేతి బాధా. బాధృ విలోడనే. దీనిచేఁ గలియఁబెట్టఁబడుదురు. ౨. విథ్యంతే అనయేతి వ్యథా. వ్యథ భయచలనయోః. దీనిచేఁ జనులు భయపడుదురు లేక చలింతురు గనుక

వ్యథ. ౩. దుష్టాని ఖాని ఇంద్రియాణ్యత్రేతి దుఃఖం- దీనియందు ఇంద్రియములు దుష్టము లౌను. దుర్నిందితం ఖనతి వా దుఃఖం. ఖను అవదారణే. దుష్టముగా ఖేద పెట్టునది. ౪. మానసే సాధు మానస్యం. త న్న భవతీ త్యమానస్యం - మానసమునం దొప్పునది మానస్యము. అదిగానిది అమానస్యము. పా. అమనసో భావః ఆమనస్యమితివా - దుష్టమైన మనస్సుయొక్క భావము ఆమనస్యము. ౫. ప్రసూతౌ జాతం ప్రసూతిజం. జనీ ప్రాదుర్భావే. ప్రసూతియందుఁ బుట్టినది. ౬. కష్యతి హినస్తీతి కష్టం. కష హింసాయాం. హింసించునది. ౭. కృంతతీతి కృచ్ఛ్రం. కృతీ చ్ఛేదనే. ఛేదించునది. ౮. ఆసమంతాత్ భయంలాతీత్యాభీలం. లాదానే. అంతట భయము నిచ్చునది. ౯. పీడాదిషు దుఃఖాదయః అభేదోపచారాత్ యదా విశేష్యనిఘ్నాః తదా త్రిషు లింగేషు వర్తన్తే. యథా కష్టా సేవా. కష్టో భృత్యభావః. కష్టం వ్యాకరణం. ఇతి లింగభట్టాదయః. పీడాదిశబ్దేషు యద్యద్విశేష్యగామి తత్సర్వం త్రిషు లింగేషు వర్తత ఇతి టీకాసర్వస్వకారాదయః - పీడాది శబ్దములలో అభేదోపచారము వలన విశేష్యనిఘ్నము లగుదుఃఖాదిశబ్దములు లింగత్రయమందును వర్తించును. కష్టా సేవా ఇత్యాదు లుదాహరణములు. పీడాదులు ౬ మనఃపీడకును, కష్టాదులు 3 శరీరపీడకును పేళ్లు. ఈ ౯ దుఃఖమునకే పేళ్లని కొందఱు.

వారివర్గము

* సముద్రోఽబ్ధి రకూపారః పారావార స్సరిత్పతిః,
ఉదన్వా నుదధి స్సింధు స్సరస్వా న్సాగరోఽర్ణవః. ౧
రత్నాకరో జలనిధి ర్యాదఃపతి రపాంపతిః,

సమ్యగునత్తి చంద్రోదయాదితి సముద్రః. ఉదీ క్లేదనే. చంద్రోదయమువలన మిక్కిలి క్లేదమును బొందునది. అనఁగా వృద్ధిఁ బొందునది. సమంతాన్ముదం రాతీతి వా సముద్రః. రా దానే. అంతట సంతోషము నిచ్చునది. ముద్రయా సహితస్సముద్రః - ఈశ్వరాజ్ఞతోఁ గూడుకొనియుండునది. ౧. ఆపః ధీయంతే అస్మిన్నిత్యబ్ధిః. ఇ. పు. డుధాఞ్ ధారణపోషణయోః. జలములు దీనియందు ధరింపఁబడును. ౨. మర్యా

దయా న కుం పృథివీం పృణాతీత్యకూపారః. పృ పాలనపూరణయోః- మర్యాదచేతను భూమిని నింపనిది. అకుత్సితం పారమస్య అకూపారః-కుత్సితముగాని దరిగలిగినది. అవిద్యమానా కుః పృథ్వీ పారేఽ స్యేతి వా అకూపారః - దీని ఆవలిదరియందు భూమి లేదు. ౩. పారమావృణోతి పారావారః. వృఞ్ వరణే. దరినిగప్పునది. అనఁగాఁ దరిలేని దనుట. పా. పార మపారమస్య పారాపారః. అపారమైనతీరము గలిగినది. "సతమాస్సతమాలతయాపారాపారాయ యస్సదా వోఽదావ" ఇతిహారిప్రబోధే సందిష్టయమకం. ౪. సరితాంపతిః సరిత్పతిః. ఇ. పు. నదులకుఁ బ్రభువు. ౫. ఉదక మస్మి న్నస్తీత్యుదన్వాన్. త. పు. ఉదకము గలిగినది. ౬. ఉదకం ధీయతే అస్మిన్నిత్యుదధిః. ఇ. పు. డు ధాఞ్ ధారణపోషణయోః. ఉదకము దీనియందు ధరింపఁబడును. ౭. స్యందతే సింధుః. ఉ. పు. స్యందూ ప్రస్రవణే. ప్రవహించునది. ౮. సరో నీరే తటాకే చేతి రుద్రః. తదోఽస్యాస్తీతి సరస్వాన్ త. పు. సరస్సనఁగా నుదకము అది గలిగినది. ౯. సగరపుత్రైః ఖాతస్సాగరః - సగరపుత్రులచేఁ ద్రవ్వఁబడినది. ౧౦. అర్ణాంసి సంత్యస్మిన్నిత్యర్ణవః - జలములు గలిగినది. ౧౧. రత్నానామాకరః రత్నాకరః - రత్నములకెల్ల గనియైనది. ౧౨. జలాని నితరాం ధీయంతేఽస్మిన్నితి జలనిధిః. ఇ. పు. డుధాఞ్ ధారణపోషణయోః. జలములు దీనియందు మిక్కిలి ధరియింపఁబడును. ౧౩. యాదసాం జలజంతూనాంపతిః యాదఃపతిః. ఇ. పు. యాదస్సు లనఁగా జలజంతువులు. వానికి పతియైనది. ౧౪. అపాంజలానాంపతిః అపాంపతిః. ఇ. పు. జలమునకు పతియైనది. ఈ ౧౫ సముద్రము పేళ్లు.

* తస్య ప్రభేదాః క్షీరోదో లవణోద స్తథాపరే. ౨

క్షీరోదలవణోద శబ్దములును, తథాపరే అన్నందున, దధ్యుద, ఘృతోద, ఇక్షూద, సురోద, స్వాదూదశబ్దములును ప్రత్యేకముగా సముద్రభేదములు. క్షీరమివ ఉదకం యస్యసః క్షీరోదః-పాలవంటినీళ్లు గలిగినది. ౧. లవణమివ ఉదకం యస్యసః లవణోదః-లవణమువంటి ఉదకముగలిగినది. ఈరీతిని దధ్యుదాదిశబ్దములకు అర్థము తెలియఁదగినది.

* ఆపః స్త్రీభూమ్ని వార్వారి సలిలం కమలం జలమ్,
పయః కీలాల మమృతం జీవనం భువనం వనమ్. ౩

* కబన్ధ ముదకం పాథః పుష్కరం సర్వతోముఖమ్,
అమ్భోఽర్ణస్తోయ పానీయ నీర క్షీరామ్బు శంబరమ్. ౪
(కృపీటం కాణ్డ మస్త్రీ స్యాజ్జీవనీయం కుశం విషమ్.)
మేఘపుష్పం ఘనరసం-

ఆప్నువం తీత్యాపః. ఆప్ఌ వ్యాప్తౌ. వ్యాపించునవి. పకారాంత స్త్రీలింగనిత్యబహువచనము. ౧. అపవారయతి నిమ్నోన్నతమితి, వాః. ర. స్త్రీ. వారి చ, ఇ.న. వృఞ్ వరణే. నిమ్నోన్నతములను గప్పునది. వార్ శబ్దో రేఫాంతః స్త్రీలింగః పూర్వసాహచర్యాత్; ఉత్తరసాహచర్యాత్ క్లీబే చ. ౨, ౩. సరతీతి సలిలం. సృ గతౌ. రలయోరభేదః. ప్రవహించునది. సలతీతి సలిలం. షల గతౌ - పోవునది. ౪ కామ్యతే తృషార్తైరితి కమలం. కము కాంతౌ. దప్పిగొన్నవారిచేఁ గోరఁబడునది. ౫. జలతి జడీభవతీతిజలం. జల ఘనే - జడీభవించునది. ౬. పయత ఇతి పయః స - న. పయ గతౌ. ప్రవహించునది. పీయత ఇతి వా పయః. పా పానే. పానము చేయఁబడునది. ౭. కీలాన్ జ్వాలాన్ అలతి వారయతీతి కీలాలం. అల భూషణపర్యాప్తి శక్తివారణేషు. అగ్నిజ్వాలలను వారించునది. కీల్యతే బధ్యత ఇతివా కీలాలం. కీల బంధనే. బంధింపఁబడునది. ౮. న మ్రియంతే అనేనేత్యమృతం. మృఙ్ ప్రాణత్యాగే. దీనిచేత మరణమును బొందరు. ౯. జీవంత్యనేనేతి జీవనం. జీవ ప్రాణధారణే. దీనిచేత బ్రతుకుదురు. ౧౦. భవతి సర్వమనేనేతి భువనం. భూ సత్తాయాం. దీనివలన నన్నియుఁ గలుగును. ౧౧. వన్యతే యాచ్యత ఇతివనం. వను యాచనే. అడుగఁబడునది. వనతీతివా వనం. వన సంభక్తౌ. లెస్సగాఁ గూడియుండునది. ౧౨. కం శరీరం బధ్నాతీతి కబంధం - శరీరమును నిలుపునది. పా. కమంధమితిపాఠే కం, అంధం ఇతి నామద్వయం. కామ్యత ఇతి కం. కము కాంతౌ. కోరఁబడునది. అనంత్యనేనేత్యంధం. అన ప్రాణనే. దీనిచేత బ్రతుకుదురు. ౧౩. ఉనత్తీతి ఉదకం. ఉందీ క్లేదనే. ద్రవమై యుండునది. ౧౪. పీయతే పాథః. స-న. పా పానే. పానము చేయఁబడునది. పాతి భూతానీతి పాథః. పా రక్షణే. భూతములను రక్షించునది. ౧౫. పోషయతీతి పుష్కరం. పుష పుష్టౌ. పోషించునది. ౧౬. సర్వతః ముఖాన్యస్య సర్వతోముఖం.

ప్రవహించునప్పుడు అంతట ముఖములు గలది. ౧౭. అమతి గచ్ఛతీత్యంభః. స-న. అమ గత్యాదిషు. పోవునది. ౧౮. ఋణాతీత్యర్ణః. స. న. ఋ గతౌ. పోవుచుండునది. ౧౯. తాయతే పాలయతీతి తోయం. తాయృ సంతానపాలనయోః-రక్షించునది. ౨౦. పీయత ఇతి పానీయం పా పానే.పానము చేయఁబడునది. పాతుం యోగ్యమితి వా పానీయం-పానము చేయఁదగినది. ౨౧. నిమ్నమీర్తే నీరం. ఈర గతౌ. పల్లమును బొందునది. నయతి సుఖమితి నీరం. ణీఞ్ ప్రాపణే. సుఖమును బొందునది. ౨౨. క్షీయతే క్షీరం. క్షి నివాసగత్యోః. ప్రవహించునది. ౨౩. అంబతే అంబు. ఉ. న. అబి రబి లబి శబ్దే. ప్రవహించునప్పుడు ధ్వనియుక్తమై యుండునది. ౨౪. శంబయతీతి శంబరం. పా. సంబయతీతి సంబరం. షంబ సంవరణే; శంబ చ. ఆవరించునది. శంవృణోతీతి శంబరం. వృఞ్ వరణే. సుఖముచేతఁ గప్పునది; వబయోరభేదః. ౨౫. మేఘానాం పుష్పం మేఘపుష్పం-మేఘములకు పుష్పము వంటిది. ౨౬. ఘనస్య రసం ఘనరసం. అ. న. మేఘముయొక్క రసము. ఈశబ్దము పుంలింగంబును గలదు. 'పుంలింగస్స్యాద్ఘనరసస్సాంద్రనిర్యాసయోరి'తి రుద్రః. ఈ ౨౭ ఉదకము పేళ్లు.

*

త్రిషు ద్వే ఆప్య మమ్మయమ్,

అపాం వికారః ఆప్యం; అమ్మయం చ. త్రి. జలముయొక్క వికారము ఆప్యము, అమ్మయంబును. ఈ ౨ జలవికారము పేళ్లు.

* భఙ్గ స్తరఙ్గ ఊర్మి ర్వా స్త్రియాం వీచిః-

భజ్యతే స్వయమేవ భంగః. భఞ్జో ఆమర్దనే.తనంతట నశించునది. ౧. తరతీతి తరఙ్గః. తౄ ప్లవనతరణయోః. దరి చేరునది. ౨. ఋచ్ఛతి గచ్ఛతీత్యూర్మిః. ఇ. ప్న. ఋ గతౌ. చరించునది. ఊర్మిశబ్దః పుంలింగే స్త్ర్యపి. తథా చ వామనభట్టః. "పుంలింగస్త్రీలింగా మరీచిమణి యష్టిముష్టయో వీచిః, కోటిరపి పాటలిరపి శాల్మలీ తరణీ శ్రేణ్యాశ్చ య" ఇతి. ౩. వాతీతి వీచిః. ఇ. ప్న. వా గతిగంధనయోః. చరించునది. విస్మయం చినోతీతి వా వీచిః. చిఞ్ చయనే. విస్మయమును జేయునది. వీచిశబ్దః. వా స్త్రియామితి కేచిత్. ఈ ౪ కరుళ్ల పేళ్లు.

*

* మహా త్సూల్లోల కల్లోలౌ-

ఉత్ ఊర్ధ్వం లోడతీత్యుల్లోలః.లోడృ ఉన్మాదే. లడయోరభేదః. పైకి లేచునది. ౧. కలతే శబ్దాయతే కల్లోలః. కల అవ్యక్తే శబ్దే. అవ్యక్తముగా మ్రోయునది. కల్యతే జలమనేనేతి కల్లోలః. కల కిల క్షేపే.దీనిచేత జలము చల్లఁబడును. ఈ ౨ గొప్ప కరుళ్ల పేళ్లు.

* స్యా దావర్తోఽమ్భసాం భ్రమః,

ఆవర్తతే చక్రవద్భ్రామ్యతీత్యావర్తః. వృతు వర్తనే-చక్రమువలెఁ దిరుగునది. ఈ ౧ నీళ్లసుడి పేరు.

* పృష న్తి బిన్దుపృషతాః పుమాంసో విప్రుషః స్త్రియః. ౬

పర్షంతి సించంతీతి పృషంతి.త.న. బహువచనము. పృషు సేచనే. తడుపునవి. ౧. బిందంతీతి బిందవః. ఉ. పు. బ. బిది అవయవే. జలముయొక్క అవయవములు బిందువులు. ౨. పర్షంతి సించంతీతి పృషతాః. అ. పు. బ. తడుపునవి. విగతః ప్రుట్ దాహః ఆభ్య ఇతి విప్రుషః.ష.స్త్రీ. బ. ప్రుషు ప్లుషు దాహే. దీనివలన దాహము నివర్తించును. ౪. పృషదాదిశబ్దానాం బహువచననిర్దేశః ప్రాయికః. 'పృషతో బిందురిష్యత' ఇత్యమరమాలాయా మేకవచనదర్శనాత్. ఈ ౪ ఉదకబిందువుల పేళ్లు.

* చక్రాణి పుటభేదాః స్యుః-

చక్రమనఁగా వాఁక. భూమిని వ్రక్కలించి నీళ్లూరివచ్చెడుబుగ్గ పేళ్లని కొందఱు. చక్రాకార ఏషామస్తీతి చక్రాణి. అ. న. చక్రమువంటి యాకారము గలిగినవి. పా. వక్రత్వాద్వక్రాణి. వఙ్కు కౌటిల్యే. వక్రమైనయాకారము గలవి. ౧. పుటం సంశ్లిష్టం భిందంతీతి పుటభేదాః. భిదిర్ విదారణే. లెస్సగా గట్టియై కూడియున్నస్థలమును భేదించునవి. ఈ ౨ నదీవక్రము పేళ్లు.

*

భ్రమాశ్చ జలనిర్గమాః,

భ్రమతి జలమేభిరితి భ్రమాః. భ్రము చలనే. జలము దీనిచేతఁ బోవును. ౧. జలాని నిర్గచ్ఛంత్యేభ్య ఇతి జలనిర్గమాః - జలము వీనివలన బయలు దేరుచున్నది. ౨. కొందఱు చక్రాదిశబ్దములు ఈ ౪ ను జలమార్గము పేళ్లందురు. నీళ్లు పోవుటకుఁ గట్టినతూము దోనె మొదలైనవాని పేళ్లు.

* కూలం రోధశ్చ తీరం చ ప్రతీరం చ తటం త్రిషు. ౭

కూలతీతి కూలం. కూల ఆవరణే-నదిని గప్పియుండునది. ౧. రుణద్ధి జలమితి రోధః. స. న. రుధిర్ ఆవరణే-జలమును నిలుపునది. ౨. తరంత్యనేనేతి తీరం. తౄప్లవనతరణయోః-దీనిచేఁ దరింతురు. తీరయతి సరిత్తరణకర్మాత్రేతి వా తీరం. పార తీర కర్మసమాప్తౌ - దీనియందు నదీతరణ వ్యాపారము సమాప్తమగును. 3. తీరమేవ ప్రతీరం-తీరమే ప్రతీరము. తీరశబ్దస్య ప్రేత్యుపసర్గయోగః ఉపసర్గాంతరనివృత్తిజ్ఞాపకః - తీరశబ్దమునకు ప్ర అనెడు ఉపసర్గయోగము తక్కిన యుపసర్గములతో యోగము లేదని యెఱింగించుచున్నది. ౪. తటతీతి తటం. త్రి. తట ఉచ్ఛ్రాయే-ఉన్నతమయినది. ఈ ౫ దరిపేళ్లు.

* పారావారే పరార్వాచీ తీరే-

పరంచ అర్వాక్చ పరార్వాచీ, తే తీరే పారావారే ఇత్యుచ్యేతే. పార అవారశబ్దములు వరుసగా, ఈవలిదరికిని ఆవలిదరికిని పేళ్లు. పార్యతే తరణకర్మాత్ర పారం-దీనియందు దాఁటెడు వ్యాపారము ముగియును.౧. న విద్యతే వాః జల మత్ర అవారం - దీనియందు జలము లేదు. పా. అపారమిత్యపి పారముగానిది అపారము. ౧.

* పాత్రం తదన్తరమ్.

పీయత ఇతి ప్రాతం. పా పానే-పానముచేయఁబడునది. ఈ ౧ ఆ రెండుదరులనడుము పేరు.

* ద్వీపో౽స్త్రియా మన్తరీపం యదన్త ర్వారిణ స్తటమ్. ౮

వారిణో౽న్తః వారిమధ్యే యత్తటం, తస్మిన్ ద్వీపాంతరీపశబ్దౌ పర్తేతే-ద్వీపాంతరీపశబ్దములు౨నీళ్ల నడుమనున్న దిన్నె పేళ్లు.ద్విర్భాగతాః ఆపః అస్మిన్నితి ద్వీపః. అ. పు. దీనియందు జలము రెండుభాగములుగా నిరుప్రక్కల ప్రవహించును. ౧. అపా మంతః మధ్య మంతరీపం - జల మధ్యము అంతరీపము. అంతర్గతా ఆపః అస్మిన్నితివా-దీనియందు జలము అంతర్గతమై యుండును. ఈ ౨ లంక పేళ్లు.

* తోయోత్థితం తత్పులినమ్.

తోయే క్షీణే సతి ఉత్థితం దృశ్యం తత్ పులినమిత్యుచ్యతే.

నీళ్లు తీసినతర్వాతఁ గనఁబడుదిన్నె పులిన మనంబడును. పులః మహత్త్వమ స్యాస్తీతి పులినం. పుల మహత్త్వే-ఆధిక్యము గలిగినది.

* సైకతం సికతామయమ్,

సికతాః అస్య సంతీతి సైకతం; సికతామయంచ-సికతమనఁగా ఇసుక;అది గలిగినది సైకతము, సికతామయమును. ఈ౨ఇసుకదిన్నె పేళ్లు.

* నిషద్వరస్తు జమ్బాలః పఙ్కో౽స్త్రీ శాదకర్దమౌ. ౯

నిషీదంతి వరాహాదయో౽త్రేతి నిషద్వరః. షద్ ౢ విశరణగత్యవసాదనేషు-వరాహాదులు దీనియం దుండును.౧.జమతి గ్రసతే గతిం వస్తువా జంబాలః. జము ఝము జము ఝము అదనే-గతినిగాని వస్తువునుగాని కబళించునది. ౨. పంచతే విస్తారమాపద్యత ఇతి పంకః అ. పు. పచి విస్తారే-విస్తారమును బొందునది. 3. శీయతే పాదో౽త్ర శాదః. శద్ ౢ శాతనే-పాదము దీనియందు కృశించును. ౪. కృణోతీతికర్దమః. కృఞ్ హింసాయాం-పీడించునది.కర్దతి కుత్సితశబ్దం కరోతీతివాకర్దమః. కర్దకుత్సితే శబ్దే-కుత్సితశబ్దమును జేయునది. ఈ ౫ అడుసు పేళ్లు.

* జలోచ్ఛ్వాసాః పరీవాహాః-

ప్రవృద్ధం జలముచ్ఛ్వసితియైస్తే జలోచ్ఛ్వాసాః. అ. పు. అధికమయిన జలము వీనిచేత ఊఱును. జలస్య ఉచ్ఛ్వాసా ఇవ జలోచ్ఛ్వాసాః. శ్వస ప్రాణనే-జలములకు నిట్టూర్పువంటివి. ౧. పరివహతి జలం యైస్తే పరీవాహాః. అ పు. అధికమైనజలము. ఈమార్గములచేత ప్రవహించును. ఈ ౨ అలుఁగుల పేళ్లు.

* కూపకా స్తు విదారకాః,

స్వల్పాః కూపాః కూపకాః. అ. పు. అల్పములైననూతులు. ౧. విదార్యంతే విదారకాః. అ. పు. దౄ విదారణే-త్రవ్వఁబడునవి. ఈ ౨ చెలమలు పిల్లనూతులు మొదలైనవాని పేరు.

* నావ్యం త్రిలిఙ్గం నౌతార్యే-

నావా తార్యం నావ్యం. అ. త్రి. ఓడచేత దాఁటఁదగినది. ఈ ౧ ఓడలచే దాఁటఁదగిన నద్యాదుల పేరు.

* స్త్రియాం నౌ స్తరణి స్తరిః. ౧౦

నయతీతి నౌః. ఔ. స్త్రీ. ణీఞ్ ప్రాపణే - పదార్థమును గట్టును

బొందించునది. నుద్యత ఇతివా నౌః. ణుద ప్రేరణే-ప్రేరేపింపఁబడునది. ౧. తరంత్యనయా నదీమితి తరణిః. ఇ. సీ. తరిశ్చ. ఇ-సీ. పా. తరీ. ఈ-సీ. 'తరీషు తత్రత్యమఫల్గుభాండ' మితి మాఘః. దీనిచేత తరింతురు గనుక తరణి, తరియు, ఈ 3 ఓడలపేర్లు.

* ఉడుపంతు ప్లవః కోలః-

ఉడవః ఆపః తాభ్యః పాతీ త్యుడుపం. పా రక్షణే. ఉడుపు లనఁగా ఉదకములు; వానివలన రక్షించునది. ౧. ప్లవంత్యనేనేతి ప్లవః. ప్లవగతౌ-దీనిచేత దాఁటుదురు. ౨. కోలతి సంస్త్యాయతి కోలః. కుల సంస్త్యానే-తేలుచుండునది. ఈ 3 తెప్పపేర్లు.

* స్రోతోఽమ్బుసరణం స్వతః,

స్వతః అంబుసరణం స్రోత ఇత్యుచ్యతే - తనంతట పాఱుచున్న ప్రవాహము స్రోతస్సనంబడును. స్వతః సరతీతి స్రోతః. స. న. సృగతౌ-తనంతటఁ బోవునది. ౧. తనంతటపాఱుదానిపేరు.

* ఆతర స్తరపణ్యం స్యాత్-

ఆతరంత్యనేనేతి ఆతరః. తౄప్లవనతరణయోః-దీనిచేత దాఁటుదురు.౧. పణ్యం మూల్యం తరస్య తరణస్య పణ్యం తరపణ్యం-దాఁటుటకు మూల్యము తరపణ్యము. ఈ ౨ ఓడనడుపువానికిచ్చెడుకూలిపేర్లు. కేవు.

* ద్రోణీ కాష్ఠామ్బువాహినీ. ౧౧

ద్రవత్యస్యాం జలమితి ద్రోణీ. ఈ.సీ. ద్రుగతౌ-దీనియందు జలము కాఱిపోవును. ౧. అంబు వహతీత్యంబువాహినీ; కాష్ఠకృతా అంబువాహినీ కాష్ఠాంబువాహినీ. ఈ. సీ. కాష్ఠముచేఁ జేయఁబడిన అంబువాహిని. ఈ ౨ దోనెపేర్లు.

* సాంయాత్రికః పోతవణిక్-

సముదితానాం యాత్రా సంయాత్రా ద్వీపాంతరగమనం; సా ప్రయోజనమస్య సాంయాత్రికః. సంయాత్ర యనఁగా ద్వీపాంతరగమనము; అది ప్రయోజనముగాఁ గలవాఁడు. ౧. పవతే వాతేఽనేనేతి పోతః యానం. తత్ప్రధానః వణి క్పోతవణిక్. జ. పు. పోతమనఁగా కలము; అది ప్రధానముగాఁ గలవర్తకుఁడు. ఈ ౨ ఓడబేరగానిపేర్లు.

* కర్ణధారస్తు నావికః,

'కర్ణః శ్రోత్రమరిత్రం" చేతి భట్టః. కర్ణమరిత్రం ధరతీతి కర్ణధారః. ధృ ధారణే-కర్ణమనఁగా నోడనడిపెడుతెడ్డు; వానిని ధరించినవాఁడు. ౧. నావా తరతీతి నావికః-ఓడచేత దాఁటువాఁడు. ఈ ౨ ఓడనడిపెడువానిపేర్లు.

* నియామకాః పోతవాహాః-

నియచ్ఛంతి పోతం నియామకాః. అ. పు. యమ ఉపరమే-కలమును నియమించువారు. ఈ ౧ ఓడకంబముమీఁదనుండి కలమునడిపెడువానిపేర్లు.

* కూపకో గుణవృక్షకః. ౧౨

కాయతీతి కూపకః. కై శబ్దే. పతాకముచేత నించుకంత ధ్వనిగలిగినది. ౧. గుణేన రజ్జ్వా బద్ధో వృక్షః గుణవృక్షకః-త్రాడుచేతఁ గట్టబడిన వృక్షము గుణవృక్షకము. ౨. ఓడమీఁదఁ బెక్కుముగట్టెడి స్తంభముపేర్లు.

* నౌకాదణ్డః క్షేపణిస్స్యాత్ -

నౌకాయాః ప్రేరణదండో నౌకాదండః - నావను తోయుకఱ్ఱ. ౧. క్షిప్యతే నౌ రనయేతి క్షేపణిః. ఇ. స్త్రీ. క్షిప ప్రేరణే. దీనిచేత నోడ ప్రేరేపింపఁబడును. పా. క్షేపణీ. ఈ ౨ ఓడనడపుగడపేర్లు.

* అరిత్రం కేనిపాతకః,

ఋచ్ఛతి నౌరనేనేత్యరిత్రం. ఋ గతౌ. దీనిచేత నావ నడుచును. ౧. కే జలే నిపాత్యన్తే నావః అనేనేతి కేనిపాతకః.పత్ ౡ గతౌ. జలమందు ఓడలు దీనిచేత గడపఁబడును. ఈ ౨ ఓడనడుపుతెడ్డుపేర్లు.

* అభ్రిః స్త్రీ కాష్ఠకుద్దాలః-

అభ్రయతి లవణాదికమిత్యభ్రిః. ఇ. సీ. అభ్ర గతౌ - లవణాదికమును బొందించునది. ౧. కాష్ఠేన కృతః కుద్దాలః కాష్ఠకుద్దాలః-కఱ్ఱతోఁ జేయఁబడినగుద్దలి. ఈ ౨ లవణాదులు త్రవ్వునట్టి మ్రానిగుద్దలిపేర్లు.

* సేకపాత్రం తు సేచనమ్. ౧౩

సేకః సేచనం తస్య పాత్రం-నీళ్లు చల్లుటకు పాత్రము. ౧. సిచ్యతే అనేన నౌకాజలమితి సేచనం. షిచిర్ క్షరణే - ఓడలో నీళ్లు దీనిచేతఁ జల్లఁబడును. ఈ ౨ ఓడలోఁ జొచ్చిననీళ్లను వెళ్లఁజల్లెడిపాత్రముపేరు.

* యానపాత్రం తు పోతః-

యానాయ పాత్రం యానపాత్రం - గమనమునకు యోగ్యమైన పాత్రము. ౧. పూయతే కాలక్రమేణేతి పోతః. పూయీ విశరణే- కాల క్రమమున ప్రక్కలై పోవునది. ఈ ౨ నడచునట్టి కలమను నోడపేళ్లు.

*

అబ్ధిభవే త్రిషు సముద్రియమ్,

సముద్రే భవం సముద్రియం. అ. త్రి. సముద్రమునందుఁ బుట్టినది. సముద్రియా ఆపః; సముద్రియో ముక్తామణిః; సముద్రియం లవణం. అని మూఁడులింగములయందును వర్తించును. ఈ ౧ సముద్రమునఁ బుట్టిన వస్తువుపేరు.

* క్లీబేఽర్ధనావం నావోఽర్ధే-

అర్ధం నావః అర్ధనావం - నావలో సగము అర్ధనావము. ఈ ౧ ఓడలో సగముపేరు.

*

అతీతనౌకేఽతిను త్రిషు. ౧౪

నావ మతిక్రాంత మతిను. ఉ. త్రి. నావ నతిక్రమించునది. ఈ ౧ ఓడ నతిక్రమించిన వస్తువుపేరు.

* త్రిష్వాగాధాత్ -

గాధశబ్దమువఱకుఁ గలశబ్దములు 3 లింగములయందు వర్తించును.

*

ప్రసన్నోఽచ్ఛః-

ప్రసీదతీతి ప్రసన్నః. షద్ ౡ విశరణగత్యవసాదనేషు - ప్రకృష్టముగా మనస్సును బొందునది ౧. న ఛ్యతి దృష్టిమిత్యచ్ఛః. ఛో ఛేదనే-దృష్టిని బీడించునది. ఈ ౨ నిర్మలమైన వస్తువుపేళ్లు.

*

కలుషోఽనచ్ఛ ఆవిలః,

కలతి మనః క్షిపతీతి కలుషః. కల కిల క్షేపే-మనస్సును బీడించునది. ౧. న అచ్ఛః అనచ్ఛః - అచ్ఛముగానిది. ౨. ఆ సమంతాద్బిల్యత ఇత్యావిలః. బిల భేదనే. వబయోరభేదః. అంతట భేదింపఁబడునది. ఈ 3 కలఁగినదానిపేళ్లు.

* నిమ్నం గభీరం గమ్భీరమ్.

ఖననాయ నితరాం మ్నాయతే అభ్యస్యత ఇతి నిమ్నం. మ్నా అభ్యాసే-త్రవ్వుటకు మిక్కిలి యభ్యసింపఁబడునది. ౧. గమనే భియం

రాతీతి గభీరం, గంభీరం చ. రా దానే-చొచ్చునపుడు మిక్కిలి భయము నిచ్చునది. ఈ 3 లోఁతైనదానిపేళ్లు.

*

ఉత్తానం తద్విపర్యయే. ౧౫

ఊర్ధ్వం తన్యతే ఉత్తానం. తను విస్తారే. ఊర్ధ్వమందు విస్తరింపఁ జేయఁబడునది. ఈ ౧ లోఁతుకానిదానిపేరు.

* అగాధ మతలస్పర్శే-

నాస్తి గాధః ప్రతిష్ఠా అస్య అగాధం. గాధృ ప్రతిష్ఠాలిప్సయో ర్గ్రంథే చ. ప్రతిష్ఠలేనిది అగాధము. ౧. నాస్తి తలస్పర్శః అధస్స్పర్శః అస్మిన్ అతలస్పర్శః - అడుగుముట్టుట లేనిది. ౨. మిక్కిలిలోఁతైనదాని పేళ్లు.

*

కైవర్తే దాశధీవరౌ,

కే జలే వర్తన్త ఇతి కేవర్తాః మత్స్యాదయః. తేషామయం హంతా కైవర్తః-జలమునందు వర్తించునట్టివిగనుక కేవర్తములు అనఁగా మత్స్యాదులు; వానిం జంపెడువాఁడు. కస్య జలస్య ఈః లక్ష్మీః తయా వర్తః వర్తనం యస్యసః కైవర్తః-జలలక్ష్మిచేత వర్తనముగలవాఁడు. ౧. విక్రయేణ మత్స్యాన్ దాశతి దదాతి దాశ్నోతీతివా దాశః. దాశృ దానే; దాశ్ అవఖండనే; దాశ హింసాయాం. విక్రయముచేత మత్స్యాదుల నిచ్చువాఁడుగాని ఖండించువాఁడుగాని పీడించువాఁడుగాని దాశుఁడు. పా. సాంతోఽప్యస్తి. "కైవర్త భృత్యయోర్దాస" ఇతి రుద్రః. ౨. ధత్తే మత్స్యాదీనితి ధీవరః. డు ధాఞ్ - ధారణపోషణయోః - మత్స్యాదులను ధరించువాఁడు. ఈ 3 చేపలఁ బట్టుజాలరివానిపేళ్లు.

* ఆనాయః పుంసి జాలం స్యాత్ -

ఆనీయంతే మత్స్యా అనేనేత్యానాయః. ణీఞ్ ప్రాపణే-దీనిచేత మత్స్యములు అంతట లాగఁబడును. ౧. జాలవద్గవాక్షవ త్తిష్ఠతీతి జాలం-గవాక్షమువలెనుండునది. జలే క్షిప్యత ఇతి వా జాలం-జలమున వేయఁబడునది. ఈ ౨ వలపేళ్లు.

*

శణసూత్రం పవిత్రకమ్,

శణ ఆదానం తస్యసూత్రం శణసూత్రం - మత్స్యాదుల నీడ్చెడు సూత్రము శణసూత్రము; ఇదిసకారాదియుఁ గలదు. శణమయం సూత్రం

శణసూత్రం జనుముచేతఁ జేయఁబడినసూత్రము. ౧. నిర్మత్స్యేన జలం పునాతీతి పవిత్రకం. పూఞ్ పవనే-మత్స్యములఁబోఁగొట్టి యుదకమును పవిత్రముగాఁజేయునది. "శణసూత్రమయం రాజ్ఞో వైశ్యస్యావికసూత్రకం" అని మనువుచేఁ జెప్పఁబడినదిగనుక పవిత్రకము. ఈ ౨ వలత్రాటిపేళ్లు.

* మత్స్యధానీ కువేణీ స్యాత్-

మత్స్యాః ధీయంతేఽత్ర మత్స్యధానీ. ఈ. సీ. డు ధాఞ్ ధారణపోషణయోః. మత్స్యములు దీనియందు వేయఁబడును. ౧. కుత్సితం వేణంతే మత్స్యా అస్యామితి కువేణీ. ఈ. సీ. వేణృ గతౌ. మత్స్యములు దీనియందు కుత్సితముగా సంచరించును. ఈ ౨ చేపలబుట్టపేళ్లు.

*

బడిశం మత్స్యబన్ధనమ్. ౧౬

బలినః మత్స్యాన్ శ్యతీతి బడిశం. శో తనూకరణే. బలముగల మత్స్యములను కృశముగాఁ జేయునది. లడయోరభేదః. ౧. మత్స్యాః బధ్యంతే అనేనమత్స్యబంధనం. బన్ధ బంధనే. మత్స్యములు దీనిచే బంధింపఁబడును. పా. మత్స్యాః విధ్యంతే యేన తత్ మత్స్యవేధనం వ్యధ తాడనే. మత్స్యములఁ బీడించునది. ఈ ౨ గాలముపేళ్లు.

* పృథురోమా ఝషో మత్స్యో మీనో వైసారిణోఽణ్డజః,

విసార శ్శకులీ చ-

ముఖదేశే పృథూని రోమాణ్యస్య పృథురోమా. న. పు. ముఖమునందు పొడుగురోమములుగలది. మత్స్యసామాన్యమునకు పేరుగనుక నీపృథురోమశబ్దము రోమములేని మత్స్యమునందును వర్తించును. ౧. ఝషతి హినస్తి బాలమత్స్యానితి ఝషః. ఝష హింసాయాం. పిల్ల చేఁపలను జంపి తినునది. ౨. మాద్యతి మాంసజిఘృక్షయా మత్స్యః. మదీ హర్షే. మాంసమును హరించునిచ్ఛచేత హర్షించునది. ౩. మీయతే ధీవరేణమీనః. మీఞ్ హింసాయాం. జాలరివానిచేత హింసింపఁబడునది. మినోతి క్షిపతి జలమితి వా మీనః. డుమిఞ్ ప్రక్షేపణే. జలముచల్లు గనుక విసారి. విసారియే వైసారణము. ౫. అండాత్ జాయతఇత్యండజః. జనీప్రాదుర్భావే. గ్రుడ్డువలనఁ బుట్టునది. ౬. విచిత్రం సరతీతి విసారః. సృ గతౌ. విచిత్రముగాఁ జరించునది. ౭. మత్స్యానాం కవచప్రాయా

స్థూలా త్వక్ శకులః, తదోఽస్యాస్తీతి శకులీ. న. పు. పా. శకలీ-మత్స్యములకు కవచప్రాయమై స్థూలమైయుండుచర్మము శకులము; అది గలిగినది శకులి. ఈ ౮ సామాన్యముగా మత్స్యములపేళ్లు.

అథ గడక శ్శకులార్భకః. ౧౭

గడతి సించతీతి గడకః. గడ సేచనే. నీళ్లు చల్లునది. ౧. శకులస్య అర్భకః శకులార్భకః-చేఁపపిల్ల శకులార్భకము. శకుల అర్భక ఇవ శకులార్భకః-పిల్లవంటిమీను శకులార్భకము. ౨. మీనుపిల్లలపేళ్లు. జెల్లలపేళ్లని కొందఱు.

* సహస్రదంష్ట్రః పాఠీనః-

సహస్రం దంష్ట్రాః అస్య సహస్రదంష్ట్రః-వేయికోఱలు గలిగినది. ౧. పాఠీం పృష్ఠ మున్నయతీతి పాఠీనః-పాఠి అనఁగా వీఁపు; దాని నెత్తికొని యుండునది. భక్ష్యతయా శాస్త్రే పఠ్యత ఇతివా పాఠీనః. పఠ వ్యక్తాయాం వాచి. శాస్త్రములయందు భక్ష్యముగాఁ బఠింపఁబడినది. ఈ ౨ వేయికోఱలు గలమీనుపేళ్లు.

*

ఉలూపీ శిశుకస్సమౌ,

ఉత్ ఊర్ధ్వం లుంపతి భ్రమతీతి ఉలూపీ. లుప్లృ చేదనే. ఊర్ధ్వముగా భ్రమించునది. ౧. చాపల్యాచ్ఛిశురివ శిశుకః - చాపల్యమువలన శిశువువంటిది. ఈ ౨ శిశువువలె చపలమైన ఉఁసమీనుపేళ్లు.

* నడమీన శ్చిలిచిమః.

నడాఖ్యే తృణే మీనః నడమీనః-నడమనుతృణవిశేషమునందు సంచరించుమీనము. ౧. చీయతే లీయతే చిలిచిమః. చిఞ్ చయనే. లీఙ్ శ్లేషణే. అణఁగుచుండునది. ఈ ౨ త్రాలుగసువునఁ దిరుగు మీనుపేళ్లు.

*

ప్రోష్ఠీ తు శఫరీ ద్వయోః. ౧౮

ప్రోష్ఠీ శఫరీ ద్వయం భక్షయితు రంతరుదరదాహకమత్స్యనామనీ-ప్రోష్ఠీ శఫరీశబ్దములు భక్షించినవానికి పైత్యముఁ జేసెడిమీనుపేళ్లు. ప్రోషతి ·పి త్తకృత్త్వాతో ప్రోష్ఠీ. ఈ. సీ. ప్రుష దాహే. పైత్యకారి యగుటవలన దహించునది. ప్రకృష్టః ఓష్ఠః అస్యా ఇతివా ప్రోష్ఠీ-పెద్దపెదవి గలిగినది- ౧. శఫాన్ గతిసాధనావయవాన్ రిణాతి పీడయ

తీతి శఫరీ. ఈ. స్త్రీ. రి గతిశోషణయోః. శఫములనఁగా గొరిసెలు, వానిని శీఘ్రగమనముచేతఁ బీడించునది. ౨. మత్స్యవిశేషము పేళ్లు.

* క్షుద్రాణ్డమత్స్యసఙ్ఘాతః పోతాధానమ్-

అణ్డాదచిరనిర్గతా మత్స్యాః అణ్డమత్స్యాః, క్షుద్రాశ్చ తే అణ్డమత్స్యాశ్చ క్షుద్రాణ్డమత్స్యాః, తేషాం సఙ్ఘాతః=క్షుద్రాణ్డమత్స్యసంఘాతః - క్షుద్రములును, అండమువలన నప్పుడు నిర్గతంబులును నైన మత్స్యములయొక్క గుంపు క్షుద్రాణ్డమత్స్యసంఘాతము. ౧. పోతాః మత్స్యపోతాః ఆధీయంతే అస్మిన్నితి పోతాధానం. డు ధాఞ్ ధారణపోషణయోః. మీనుపిల్లలు దీనియందుండును. ఈ ౧ మీనుపిల్లల గుంపు పేళ్లు.

*

అథో ఝషాః,
రోహితో మద్గుర శ్శాలో రాజీవ శ్శకుల స్తిమిః. ౧౯
తిమింగిలాదయశ్చ-

రోహితత్వాత్ రోహితః-ఎఱ్ఱనై యుండునది. ౧. జలే మజ్జతీతి మద్గురః. టుమస్జ్ మజ్జనే. జలమందు మునిఁగియుండునది. ౧. శలతిశీఘ్రం గచ్ఛతీతి శాలః. శల ఆశుగమనే. శీఘ్రముగాఁ బోవునది. అడుబుమీను. ౧. రాజిః పఙ్క్తి రస్త్యస్య రాజీవః - మత్స్యములవరుస గలిగినది. కొలువాసములనుమీను. ౧. శక్నోతిగంతుం శకులః. శక్ల శక్తౌ. వేగిరముగాఁ బోవుటకు శక్తమయినది. బేడిసమీను. ౧. తిమ్యతీతి తిమిః. ఇ. పు. తిమ ష్టిమ ఆర్ద్రీభావే. ఆర్ద్రమైయుండునది. నూఱుయోజనముల నిడుపుగలమీను. ౧. తిమింగిలతీతి తిమింగిలః. గౄ నిగరణే. తిమిని మ్రింగునది. ౧. ఆదిశబ్దముచేత తిమింగిలగిలాదులును గ్రహింపఁబడుచున్నవి. తదుక్తం రామాయణే— 'తిమింగిలగిలోఽప్యస్తి తద్గిలోఽప్యస్తి రాఘవ' ఇతి. ఈ ౭ ను వేర్వేఱుగా నొక్కొకమత్స్యవిశేషము పేళ్లు.

*

అథ యాదాంసి జలజన్తవః,

యాన్తీతి యాదాంసి. స. న. నిత్యబహువచనము. యా ప్రాపణే. చరించునవి. యతన్తే బాలమత్స్యాన్ హంతుమితివా యాదాంసి. యతీ ప్రయత్నే. బాలమత్స్యములను హింసించుటకొఱకు యత్నము చేయునవి. ౧. జలే జంతవః. జలజంతవః ఉ. పు. జలమందలి జంతువులు. ఈ ౨ జలజంతువుల పేళ్లు.

* తద్భేదా శ్శింశుమారోద్ర శఙ్కవో మకరాదయః. ౨౦

శిశూన్ మారయతీతి శింశుమారః. మృఙ్ ప్రాణత్యాగే. శిశువులను జంపునది. పా. శిశుమార ఇత్యపి కేచిత్. మొసలి. ౧. ఉనత్తీత్యుద్రః. ఉందీ క్లేదనే. క్లేదపెట్టునది. నీరుపిల్లి. ౧. శంకతే అస్మాల్లోకః శంకుః. ఉ. పు. శకి శంకాయాం. దీనిచేత లోకము శంకించును. నీరుపంది. ౧. ప్రాణికబళనే ముఖం కిరతీతి మకరః. కౄ విక్షేపణే. ప్రాణులను కబళించునప్పుడు ముఖమును విదిలించునది. మాయాం కరోతీతి మకరః. డుకృఞ్ కరణే. మాయను జేయునది. చొరమీను. ౧. ఆదిశబ్దముచే జలహస్త్యాదులు గ్రహింపఁబడుచున్నవి. జలజంతువుల భేదముల పేళ్లు.

* స్యా త్కులీరః కర్కటకః-

కౌ భూమౌ లీయత ఇతి కులీరః-భూమియం దణఁగియుండునది. ౧. కృణోతి జననీం కర్కటః. కృఞ్ హింసాయాం. పుట్టినప్పుడు తల్లిని జంపునది. ఈ ౨ ఎండ్రకాయ పేళ్లు.

*

కూర్మే కమఠకచ్ఛపౌ,

కుత్సితః ఊర్మి ర్వేగః అస్యకూర్మః - ఊర్మియనఁగా వేగము; కుత్సితమైన వేగము గలది. 'ఊర్మిః స్త్రీపుంసయో ర్వీచ్యాం ప్రకాశే వేగభంగయో' రితి రభసః. కం జలం ఊర్వతీతి వా కూర్మః. ఊర్వీ హింసాయాం. జలమును జెఱుచునది. ౧. కే ఉదకే మఠతీతి కమఠః. మఠ నివాసే. జలమునందు వసించునది. యజ్ఞార్థం కామ్యత ఇతివా కమఠః. కము కాంతౌ. యజ్ఞార్థమై కాంక్షింపఁబడునది. ౨. కచ్ఛేన పుచ్ఛేన పిబతీతి కచ్ఛపః. పా పానే. పుచ్ఛముచేత పానము చేయునది. కచ్ఛమనూపదేశం క్షుద్రజంతుభక్షణేన పాతీతి వా కచ్ఛపః-జలప్రాయప్రదేశమును క్షుద్రజంతుభక్షణముచేత రక్షించునది. ఈ ౩ తాఁబేటి పేళ్లు.

*

గ్రాహోఽవహారో-

గృహ్ణాత్యేవ నముంచతి ప్రాణిన ఇతి గ్రాహః. గ్రహ ఉపాదానే. ప్రాణులనుబట్టి విడువనిది. ౧. అవహరతీత్యవహారః. హృఞ్ హరణే. ప్రాణులను హరించునది. ఈ ౨ లతాకారముగాఁ జుట్టుకొని ప్రాణిహింసఁ జేయుమత్స్యము పేళ్లు.

*

నక్రస్తు కుమ్భీరః-

న క్రామతీతి నక్రః. క్రము పాదవిక్షేపే. భూమియందు పాదవిక్షేపము చేయనిది. ౧. కుంభినో గజా॰ గ్రాతీతి కుంభీరః. గ్రా ఆదానే. గజములను గ్రహించునది. ఈ ౨ ఏనుఁగును బట్టి యీడ్చుకొనిపోవు జలజంతువు పేళ్లు.
*

అథ మహీలతా. ౨౧

గణ్డూపదః కించులకో-

మహ్యాం లతేవ తిష్ఠతీతి మహీలతా-భూమియందు లతవలె నుండునది. ౧. గండవః శరీరగ్రంథయః తఏవ పాదాః అస్య గండూపదః-గండు లనఁగా శరీరమున నున్న బుడుపులు; అవి పాదములుగాఁగలది. ౨. కించిచ్చలతీతి కించులకః-ఇంచుకంత చలించునది. ఈ ౨ ఎఱ్ఱపేళ్లు.
*

నిహాకా గోధికా సమే,

నిజహాతి స్థలమితి నిహాకా. ఓహాక్ త్యాగే. భూమిని విడచి నీళ్లయందుండునది. ౧. గుధతీతి గోధికా. గుధ పరివేష్టనే. చుట్టుకొని యుండునది. ఈ ౨ నీరుడుముపేళ్లు.
* రక్తపా తు జలూకాయాం స్త్రియాం భూమ్ని జలౌకసః.

రక్తం పిబతీతి రక్తపా. పా పానే. రక్తమును బానము చేయునది. ౨౨
౧. జల మోకః స్థానం యస్యాస్సా జలూకా; జలౌకసశ్చ. స. స్త్రీ. జలమే స్థానముగాఁ గలిగినది గనుక జలూకము; జలౌకస్సును. జలౌకశ్శబ్దము సకారాంత స్త్రీలింగనిత్యబహువచనము. ఈ 3 జలగపేళ్లు.
* ముక్తాస్ఫోట స్త్రియాం శుక్తిః-

ముక్తాః స్ఫుటంత్యస్మాదితి ముక్తాస్ఫోటః. స్ఫుట వికసనే. ముత్యములు దీనివలన వికసించును. ౧. శోకంత్యత్రేతి శుక్తిః. ఇ-స్త్రీ. శుక గతౌ. ముత్యములను బుట్టించునది. ఈ ౨ ముత్యపుచిప్పపేళ్లు.
*

శజ స్స్యాత్కమ్బు రస్త్రియాః,

శామ్యత్యశుభమనేనేతి శంఖః - అశుభములు దీనిచేత శమించును. శం సుఖం ఖవతి జనయతీతి శంఖః. ఖను అవదారణే. సుఖమును బుట్టించునది. ౧. కామ్యతే శుభార్థిభిరితి కంబుః. ఉ-పు. కము కాంతౌ. శుభార్థులైనవారిచేత కాంక్షింపఁబడునది. ఈ ౨ శంఖముపేళ్లు.
* క్షుద్రశఙ్ఖా శ్శఙ్ఖనఖాః-

క్షుద్రాశ్చ తే శంఖాశ్చ క్షుద్రశంఖాః. అ. పు. క్షుద్రములైన

శంఖములు. ౧. శంఖాః నఖా ఇవ శంఖనఖాః - నఖములవంటి శంఖములు. ఈ ౨ గుల్లలపేళ్లు.
*

శమ్బూకా జలశుక్తయః. ౨౩

శామ్యతి దుఃఖం శంబూకాః. పు. దుఃఖమును శమింపఁజేయునది. 'శ్లో. శంబూకపిణ్యాకమధూకభేకా' ఇత్యమరమాలాయాం. 'శంబూకాభిస్సహ పరిచయా న్నీయతే పామరీభి' రితి కాళిదాసః. ౧. జలమాత్రాశ్శుక్తయః జలశుక్తయః-జలసామాన్యమునం దెల్లఁబుట్టునవి. ఈ ౨ కప్పచిప్పలపేళ్లు.
* భేకే మణ్డూక వర్షాభూ శాలూర ప్లవ దర్దురాః,

బిభేతి సర్పాద్భేకః. ఞిభీ భయే. సర్పమువలన భయపడునది. ౧. మండతే శోభతే తటాకాదౌ మండూకః. మడి భూషాయాం. తటాకాదులయం దొప్పునది. ౨. వర్షాసు భవతీతి వర్షాభూః. ఊ. పు. భూ. సత్తాయాం. వర్షాకాలమునఁ బుట్టునది. 3. శలతి ఉత్ప్లుత్య గచ్ఛతీతి శాలూరః. శలగతౌ. గంతులు వేయుచు చరించునది. పా. సాదిరప్యస్తి. 'పరిసరశ్రుకలాసస్వేదసాలూరసర్పాః' ఇతి ప్రయోగాత్. ౪. ప్లవతే ప్లవః. ప్లుఙ్ గతౌ. గంతులు వేయుచుఁ బోవునది. ౫. శబ్దేన కర్ణౌ దృణాతీతి దర్దురః. దౄ విదారణే. శబ్దముచేత చెవులను వ్రక్కలించునది. ఈ ౬ కప్పపేళ్లు.
* శిలీ గణ్డూపదీ -

శిలతీతి శిలీ. ఈ. స్త్రీ. శిల గతౌ. పోవునది. శిలతి మృదమితి శిలీ. శిల ఉంఛే. మృత్తును భక్షించునది. ౧. గండూపదస్యస్త్రీ గండూపదీ. ఈ. స్త్రీ. గండూపదముయొక్క స్త్రీ గండూపది. ఈ ౨ ఆఁడుఎఱ్ఱపేళ్లు.
*

భేకీ వర్షాభ్వీ -

భేకస్య స్త్రీ భేకీ - భేకముయొక్క స్త్రీ భేకీ. ౧. వర్షాభ్వాః స్త్రీ వర్షాభ్వీ. ఈ. స్త్రీ. వర్షాభువుయొక్క స్త్రీ వర్షాభ్వీ. ఈ ౨ ఆఁడుకప్పపేళ్లు.
* ౨౪

కమఠీ ఢులిః.

కమఠస్య స్త్రీ కమఠీ - కమఠముయొక్క స్త్రీ కమఠి. ౧. ఢులతీతి ఢులిః. పా. డులిః. ఇ. స్త్రీ. ఢుల ఉత్క్షేపే. జలమును జల్లునది. ఈ ౨ ఆఁడు తాఁబేటిపేళ్లు.
* మద్గురస్యప్రియా శృఙ్గీ -

మద్గురస్య జలాంతర్మకరస్య ప్రియా శృంగీత్యుచ్యతే - శృంగీశబ్దము మద్గురమను మీనుయొక్క పెంటిపేరు. శృణాతీతి శృంగీ. ఈ. సీ. శౄ హింసాయాం. హింసించునది. ౧. ఆఁడుమద్గురముపేరు.

* దుర్నామా దీర్ఘకోశికా,

దుష్టం నామ నమన మస్యా దుర్నామా. ఆ. సీ. ణము ప్రహ్వత్వే శబ్దేచ. దుష్టమైన నమనము గలిగినది. దుర్నిందితం నామ అస్యా ఇతి దుర్నామా. న. సీ. దుష్టమైన నామము గలది. ౧. దీర్ఘకోశాత కాయకారణాత్ దీర్ఘకోశికా-నిడుపు బీరకాయవంటి దేహముగలది. ఈ ౨ ఏనుఁగుజలగపేళ్లు.

* జలాశయో జలాధారః-

జలమాశేతేఽత్ర జలాశయః. శీఙ్ స్వప్నే. జలము దీనియందుండును. ౧. జలస్య ఆధారః జలాధారః-జలమునకు స్థానము. ఈ ౨ నీరుండెడు తావుపేళ్లు.

*

తత్రాగాధజలే హ్రదః. ౨౫

హ్రాదతే కల్లోలైర్హ్రదః. హ్రాద అవ్యక్తే శబ్దే. కల్లోలములచే నవ్యక్తముగా మ్రోయునది. ఈ ౧ అగాధజలాశయముపేరు.

* ఆహావస్తు నిపానం స్యా దుపకూపజలాశయే,

ఆహూయంతే పశవోఽత్రేత్యాహావః. హ్వేఞ్ స్పర్ధాయాంశబ్దే చ. దీనియందు పశువులు పిలువఁబడును. ౧. నియతం పిబంతి జలం పశవోఽత్ర నిపానం. పా పానే. నియతముగాఁ బశువులు దీనియందు పానము చేయును. ఈ ౨ పశ్వాదులు నీరు ద్రావుటకై నూతియొద్దనుంచఁబడిన తొట్టి మొదలగువానిపేళ్లు.

* పుం స్యేవాన్ధుః ప్రహిః కూప ఉదపానంతు పుంసివా. ౨౬

జనాః అనేన అనంతీ త్యంధుః. ఉ. పు. అన ప్రాణనే. జనులు దీనిచేత బ్రతుకుదురు. ౧. ప్రకృష్టం హ్రియతే జలమస్మాదితి ప్రహిః. ఇ. పు. హృఞ్ హరణే. ప్రకృష్టముగా జలము దీనివలన గ్రహింపఁబడును. జలం ప్రజహాతీతి వా ప్రహిః. ఓహాక్ త్యాగే. మిక్కిలి జలము నిచ్చునది. ౨. కుత్సితాః కోర్వా ఆపః అస్మిన్నితి కూపః - కుత్సితములైన యుదకములుగాని భూమిసంబంధములైన యుదకములుగాని దీనియందుఁ గలవు.

౩. ఉదకం పీయతే అస్మాదుదపానం. అ. ప్న. ఉదకము దీనివలనఁ బానముచేయఁబడును. ఈ ౪ నూతిపేళ్లు.

* నేమి స్త్రికాస్య-

నీయతే జల మనేనేతి నేమిః. ఇ. సీ. ణీఞ్ ప్రాపణే. దీనిచేత జలము పొందింపఁబడును. ౧. త్రయః అవయవాః అస్య త్రికా - మూఁడవయవములు గలిగినది. త్రికాశబ్ద సాహచర్యమువలన నేమిశబ్దము స్త్రీలింగము. ఈ ౨ నూఁతియందు నీళ్లెత్తుటకు సమీపముననుంచిన రాట్నము ఏతము మొదలైన దారుయంత్రముపేళ్లు.

* పీనాహో ముఖబన్ధన మస్య యత్,

పినహ్యతే ఇష్టకాభిరితి పీనాహః. ణహ బంధనే. ఇటికెలు మొదలైనవానిచేతఁ గట్టఁబడినది. ఈ ౧ హంసపాది మొదలగు నూతివాయికట్టు పేరు.

* పుష్కరిణ్యాం తు ఖాతం స్యాత్-

పుష్కరం జలం తద్యోగాత్పుష్కరిణీ. ఈ. సీ. పుష్కరమనఁగా జలము; అది గలిగినది. ౧. ఖన్యత ఇతి ఖాతం. ఖను అవదారణే. త్రవ్వఁబడునది. ఈ ౨ నలుచదరముగాఁ ద్రవ్వఁబడినబావిపేళ్లు.

* అఖాతం దేవఖాతకమ్. ౨౭

న ఖన్యత ఇత్యఖాతం - మనుష్యులచేఁ ద్రవ్వఁబడనిది. ౧. దేవైః ఖన్యత ఇతి దేవఖాతం - దేవతలచేఁ ద్రవ్వఁబడినది. ఈ ౨ దేవతలచేతఁ ద్రవ్వఁబడినపుణ్యతీర్థములపేళ్లు.

* పద్మాకర స్తటాకోఽస్త్రీ-

పద్మానాం ఆకరః పద్మాకరః - పద్మములకు ఉనికిపట్టు. తటాన్యకతీతి తటాకః. అ. ప్న. అక అగ కుటిలాయాం గతౌ. గట్టును కుటిలముగాఁ బొందియుండునది. పా. తడతీతి తడాగః. తడ ఆఘాతే. గట్టును గొట్టునది. ఈ ౨ తామరలుగల చెఱువుపేళ్లు.

* కాసార స్సరసీ సరః,

కాసత ఇతి కాసారః. కాసృ శబ్దే. మ్రోయునది. కం జలం ఆసరత్యత్ర కాసారః. సృ గతౌ. జలము దీనియందుఁ బొందును. ౧. సరతి ప్రవహతీతి సరః. స. న. సరసి చ. ఈ. సీ. సృ గతౌ. ప్రవహించునది

సరస్సు, సరసియును. ఈ ౩ కొలనిపేళ్లు. పద్మాకరాదులు ౫ ను ఏకార్థములని కొందఱు.

* వేశన్తః పల్వలం చాల్పసరః-

విశంతి మహిషాదయః అత్ర వేశంతః. విశ ప్రవేశనే. మహిషాదులు దీనియందుఁ బ్రవేశించును. ౧. పలంతి మహిషాదయోఽత్ర పల్వలం. పల గతౌ. మహిషాదులు దీనియందు చలించును. ౨. అల్పం చ తత్ సరశ్చ అల్పసరః. స. న. అల్పమైనసరస్సు. ఈ ౩ పచ్చికపడియలపేళ్లు.

* వాపీ తు దీర్ఘికా. ౨౮

ఉప్యన్తే పద్మాదయః అత్ర వాపీ. ఈ. సీ. టు వప్ బీజసన్తానే. పద్మాదులు దీనియందు మొలవఁబెట్టఁబడును. వారి పీయతేఽత్ర వాపీ. పా పానే. దీనియందు జలము పానముచేయఁబడును. ౧. దీర్ఘైవ దీర్ఘికా-దీర్ఘమైనది. ఈ ౨ నడబావిపేళ్లు.

* ఖేయం తు పరిఖా-

ఖన్యత ఇతి ఖేయం. ఖను అవదారణే. త్రవ్వఁబడునది. ౧. పరితః ఖన్యత ఇతి పరిఖా-అంతటఁ ద్రవ్వఁబడునది. ఈ ౨ అగడ్తపేళ్లు.

* ఆధార స్త్వమ్భసాం యత్ర ధారణమ్,

ఆధ్రియతే జలమత్ర ఆధారః. ధృ ధారణే. జలము దీనియందు ధరింపఁబడును. ఈ ౧ కట్టగట్టి నీళ్లు నిలిపియున్న మడుఁగుపేరు.

* స్యా దాలవాల మావాల మావాపః-

ఆలూయతే ఖన్యత ఇత్యాలవాలం. లూఞ్ ఛేదనే. త్రవ్వఁబడునది. ౧. ఆవలతె జలమత్రేత్యావాలం. వల సంచలనే. ఉదకము దీనియందుఁ గొంచెము కదలుచుండును. ౨. ఆసమంతాదుప్యతే న్యస్యతే జలమత్ర ఆవాపః. టు వప్ బీజసంతానే. దీనియందు నీళ్లు అంతట నిలుపఁబడును. ఈ ౩ చెట్టుపాదిపేళ్లు.

* అథ నదీ సరిత్.

తరఙ్గిణీ శైవలినీ తటినీ హ్రాదినీ ధునీ, ౨౯
స్రోతస్వినీ ద్వీపవతీ స్రవన్తీ నిమ్నగాపగా. ౩౦
(కూలంకషా నిర్ఝరిణీ రోధోవక్రా సరస్వతీ)

నదతీతి నదీ. ఈ. సీ. ణద అవ్యక్తేశబ్దే. మ్రోయునది. ౧. సరతీతి

సరిత్. త. సీ. సృగతౌ. ప్రవహించునది. ౨. తరంగాః అస్యాం సంతీతి తరంగిణీ - అలలు గలిగినది. ౩. శైవలమస్యా అస్తీతి శైవలినీ-నాచుగలిగినది. ౪. తటమస్యా అస్తీతి తటినీ-దరులు గలిగినది.౫. హ్రాదః అవ్యక్తశబ్దః అస్యామస్తీతి హ్రాదినీ-అవ్యక్తశబ్దము గలిగినది.౬. ధునోతి వాతేన ధునీ. ధూఞ్ కంపనే. వాయువుచేతఁ గంపించునది. ౭. స్రోతః అస్యా అస్తీతి స్రోతస్వినీ - తనంతటఁ బ్రవహించునది. ౮. ద్వీపాః అస్యాం సంతీతి ద్వీపవతీ - ద్వీపములు గలిగినది. ౯. గిరిభ్యః స్రవతీతి స్రవంతీ. స్రు స్రవణే. పర్వతమువలన స్రవించునది. ౧౦. తరంగిణ్యాదిశబ్దములు. ఈ. సీ. నిమ్నం గచ్ఛతీతి నిమ్నగా. గమ్ఌ గతౌ. పల్లమునుగూర్చి పోవునది. ౧౧. అపాం సమూహః ఆపం, తేన గచ్ఛతీ త్యాపగా-ఉదకసమూహము ఆపము; దానిచేతఁ బోవునది. ఈ ౧౨ నదులపేళ్లు.

* గఙ్గా విష్ణుపదీ జహ్నుతనయా సురనిమ్నగా,
భాగీరథీ త్రిపథగా త్రిస్రోతా భీష్మసూరపి. ౩౧

హరిచరణాత్ గాం భూమింగతా గంగా. గమ్ఌగతౌ. హరిపాదమువలన భూమిని బొందినది; హరోత్తమాంగాద్భూమింగతా గంగా-హరశిరస్సువలన భూమిని బొందినది. ౧.విష్ణుపదోద్భవా విష్ణుపదీ. ఈ. సీ. విష్ణుపాదమునఁ బుట్టినది. ౨. జహ్నోస్తనయా జాహ్నవీ - జహ్నుమహామునియొక్క చెవియందుఁ బుట్టినది. ౩. సురాణాం నిమ్నగా సురనిమ్నగా-సురలయొక్క నది. ౪. భగీరథేన రాజ్ఞా భూలోకమవతారితేతి భాగీరథీ. ఈ. సీ. భగీరథుఁడను రాజుచేత భూలోకమునకుఁ దేఁబడినది. ౫.స్వర్గమర్త్యపాతాళమార్గేషు త్రిషు గచ్ఛతీతి త్రిపథగా. గమ్ఌగతౌ. స్వర్గమర్త్యపాతాళమార్గములయందు మూఁటియందును బోవునది. ౬. త్రీణి స్రోతాంసి యస్యాస్సా త్రిస్రోతాః. స. సీ. మూఁడుప్రవాహములు గలది. ౭. భీష్మం సూత ఇతి భీష్మసూః, ఊ. సీ. షూఙ్ ప్రాణిప్రసవే. భీష్ముని గన్నది. ఈ ౮ గంగానదిపేళ్లు.

* కాళిన్దీ సూర్యతనయా యమునా శమనస్వసా,

కళిందపర్వతాజ్జాతా కాళిందీ. ఈ. సీ. కళిందపర్వతమువలనఁ బుట్టినది. ౧. సూర్యస్య తనయా సూర్యతనయా-సూర్యునికూఁతురు. ౨. యమేన సహ జాతా యమునా - యమునితోఁ గూడఁ బుట్టినది,

౩. శమనస్య యమస్య స్వసా శమనస్వసా. ఋ. సీ. యమునిచెల్లెలు. ఈ ౪ యమునానదిపేళ్లు.

* రేవా తు నర్మదా సోమోద్భవా మేఖలకన్యకా. ౩౨

రేవతే రేవా. రేవృ ప్లవగతౌ. దాఁటులతోఁ బోవునది. ౧. నర్మ కేళిం దదాతీతి నర్మదా. డుదాఞ్ దానే. నర్మమనఁగా క్రీడ, దాని నిచ్చునది. ౨. సోమవంశజేన పురూరవసా భువం ప్రత్యవతారితా సోమోద్భవా - సోమవంశమునఁ బుట్టిన పురూరవుఁ డనురాజుచేత భూమికిఁ దేఁబడినది. ౩. మేఖలపర్వతప్రభవత్వాన్మేఖలకన్యకా - మేఖల పర్వతమునఁ బుట్టుటవలన మేఖలకన్యక. ఈ ౪ నర్మదానదిపేళ్లు.

* కరతోయా సదానీరా-

ఈశ్వరకరతోయాజ్జాతా కరతోయా - ఈశ్వరునిహస్తమువలనఁ బుట్టినది. ౧. సదా నీరమస్యామితి సదానీరా - ఎల్లప్పుడు జలము దీని యందుఁగలదు. ఈ ౨ గౌరీవివాహకాలమున ధారపోయునపు డీశ్వరుని హస్తమువలనఁ బుట్టిననదిపేళ్లు.

* బాహుదా సైతవాహినీ,

లిఖితనామ్నః ఋషేః ఛిన్నబాహ్వోః బాహుదానాత్ బాహుదా - లిఖితుఁ డను ఋషి శంఖుఁ డనుఋషియాశ్రమమునందు అతఁడు లేనపుడు ఫలములను భక్షించినయపరాధముకొఱకు అతనియాజ్ఞ వలన ప్రద్యుమ్నుఁ డనురాజుచేతఁ జేతులఁ గోయించుకొని తనయందు స్నానము సేయఁగా, నాలిఖితఋషికి బాహువుల నిచ్చినది గనుక బాహుద. బహుదేన కార్తవీర్యార్జునేన అవతారితా బాహుదా - బహుప్రదుఁడైన కార్తవీర్యార్జునునిచే భూమికిఁ దేఁబడినది. ౧. సిత మంబు వహతీతి సితవాహినీ; సితవాహిన్యేవ సైతవాహినీ. ఈ. సీ. తెల్లనిజలమును వహించునది సైతవాహిని. ఈ ౨ బాహుదానదిపేళ్లు.

* శతద్రుస్తు శితద్రు స్స్యాత్-

పుత్రశోకార్తం కణ్ఠే శిలాం బధ్వా ప్రవిష్టం వసిష్ఠం దృష్ట్వా శతధా ద్రుతా శతద్రుః. ఉ. సీ. పుత్రశోకదుఃఖితుఁడై కంఠంబున ఱాయి గట్టుకొని తనయందు దుమికిన వసిష్ఠునిఁ జూచి నూఱు పాయలుగాఁ బ్రవహించినది. ౧. శితం తీక్ష్ణం ద్రుతా శితద్రుః. ద్రు గతౌ. తీవ్ర

ముగాఁ బ్రవహించునది. ఈ ౨ వసిష్ఠునికి వెఱచి నూఱుపాయలై ప్రవహించిన నదిపేళ్లు.

* విపాశా తు విపాట్ స్త్రియామ్. ౩౩

పుత్రశోకాత్పాశైర్బద్ధ్వా ప్రవిష్టం వసిష్ఠం పాశాద్విమోచితవతీ విపాశా. విపాట్ చ. శ. సీ. పుత్రశోకమువలనఁ బాశబద్ధుఁడై తన యందుఁ బ్రవేశించిన వసిష్ఠుని పాశములవలన విడిపించినది. ఈ ౨ విపాశానదిపేళ్లు.

* శోణో హిరణ్యవాహ స్స్యాత్-

శోణతీతి శోణః. శోణృ వర్ణగత్యోః. ప్రవహించునది. శోణవర్ణత్వాద్వా శోణః-ఎఱ్ఱనికాంతిగలది. ౧ హిరణ్యం వహతీతి హిరణ్యవాహః. వహ ప్రాపణే. హిరణ్యమును వహించునది. ఈ ౨ శోణనదము పేళ్లు.

* కుల్యాల్పా కృత్రిమా సరిత్,

కోలతి సంస్త్యాయతీతి కుల్యా. కుల సంస్త్యానే. వ్యాపించునది. ౧ మనుష్యులచేతఁ ద్రవ్వఁబడిన చిన్న కాలువపేరు.

* శరావతీ వేత్రవతీ చన్ద్రభాగా సరస్వతీ. ౩౪

(గోదావరీ భీమరథీ కృష్ణా వేణీ చ గౌతమీ.)

కావేరీ-

శరాఖ్యః తృణవిశేషః అస్యామతి శరావతీ. ఈ. సీ. శరమనఁగా తెల్లు; అది గలిగినది. ౧. వేత్ర యోగా ద్వేత్రవతీ. ఈ. సీ. ప్రేఁపతీఁగెలు గలది. ౧. చంద్రభాగాభ్యాం శైలాభ్యాం ప్రభవతి చంద్రభాగా-చంద్రభాగము లనెడుపర్వతములవలనఁ బుట్టినది. చంద్రస్య భాగతోన్యస్తా చంద్రభాగా - చంద్రునియొక్క భాగమునఁ బుట్టిన దని కొందఱు. పా. చాంద్రభాగా. ౨. సరాంసి అస్యాం సన్తీతి సరస్వతీ. ఈ. సీ. సరస్సులు దీనియందుఁ గలవు. ౩. కవేరపర్వతాత్ప్రభవతీతి కావేరీ. ఈ. సీ. కవేర మనెడు పర్వతమునఁ బుట్టినది. కవేరస్య రాజ్ఞోఽపత్యం స్త్రీ కావేరీ- కవేరుఁ డనురాజుకూఁతురు. ఈ ౫ ను వేర్వేఱునదులపేళ్లు.

* సరితోఽన్యాశ్చ-

అన్యాశ్చ-ఇతరములైన కృష్ణ, వేణి, గోదావరి, సరయువు మొదలైనవియు సరిత్తు లనంబడును.

* సంభేద స్సిన్ధుసంగమః,

సంభిద్యన్తే సంగచ్ఛన్తే నద్యోఽత్ర పరస్పరమితి సంభేదః. భిదిర్ విదారణే. నదులు పరస్పరము దీనియందు సంగతములౌను. ఈ ౧ నదులతో నదులుగాని, నదులు సముద్రముతోఁ గాని కూడుటపేరు.

* ద్వయోః ప్రణాలీ పయసః పదవ్యామ్-

ప్రణల త్యంభోఽనయా ప్రణాలీ. ఈ.ప్ర.ణలగతౌ. దీనిచేత జలము పోవును. ప్రణల్యతే బధ్యత ఇతి ప్రణాలీ. ణల బంధనే. పాషాణాదుల చేతఁ గట్టఁబడునది. గోముఖసూత్రము మొదలైన జలమార్గము పేరు.

త్రిషు తూత్తరా. ౩౫

ఉత్తరా = ఈముందు చెప్పఁబడు దావికసారవశబ్దములు, త్రిషు= మూఁడులింగములయందును వర్తించును.

* దేవికాయాం సరయ్వాం చ భవే దావిక సారవౌ,

దేవికాయాం భవో దావికః - దేవికానదియందుఁ బుట్టినది. ౧. సరయ్వాం భవస్సారవః - సరయూనదియందుఁ బుట్టినది. ౨. వరుసగా దేవికానదియందును సరయూనదియందును బుట్టినవస్తువులపేళ్లు.

* సౌగన్ధికం తు కహ్లారం-

సుగంధః ప్రయోజన మస్య సౌగంధికం - సుగంధము ప్రయోజనముగాఁ గలిగినది. ౧. కే జలే హ్లాదతే కహ్లారం - జలమందు సంతోషించునది. ఈ ౨ ఇంచుక యెఱుపును మిక్కిలి పరిమళమును గలిగియుండు కలువపేళ్లు.

*

హల్లకం రక్తసంధ్యకమ్. ౩౬

హ్లాదయతీతి హల్లకం. హ్లాదీ సుఖే చ. సంతోషమును జేయునది. హల్లతి భ్రమరో వా అత్ర హల్లకం. హల్లభ్రమణే. దీనియందు తుమ్మెద తిరుగును. ౧. సంధ్యావద్రక్తం రక్తసంధ్యకమ్ - సంధ్యవలె రక్తవర్ణమైనది రక్తసంధ్యకము. ఇవార్థమునందు కప్రత్యయము. ఈ ౨ చెంగలువపేళ్లు.

* స్యా దుత్పలం కువలయం-

ఉత్ ఊర్ధ్వం పలతి గచ్ఛతీ త్యుత్పలః. పల గతౌ. ఊర్ధ్వమును బొందునది. ౧. కౌ వలత ఇతి కువలయం. వల సంవరణే. భూమియందుఁ జుట్టుకొనియుండునది. కుత్సితో బహిర్వలయః పత్రసంవేష్టనమత్రే

తివా కువలయం - కుత్సితమైనపత్రవలయము గలిగినది. ౨. ఉత్పలకువలయశబ్దములు సామాన్యముగా నుత్పలవాచకములైనను విశేషము లైన నీలోత్పలాదులయందును వర్తించును. కువలయమిందీవరం చ నీలాబ్జం" అని అమరమాలయందును, "కువలయదళశ్యామోఽప్యంగందధత్పరిధూసరం" అని మాలతీమాధవీయమందును నీలోత్పలవాచకముగాఁ బ్రయోగింపఁబడియున్నది. ఉత్పలశబ్దము పద్మకుముదముల రెంటియందును వర్తించును. 'అరవిందం మహోత్పలం' అని పద్మవాచకముగా ముందు చెప్పఁబడుచున్నది. కేవలమైన ఉత్పలశబ్దము ఇందీవరాదులఁ జెప్పినట్లు పద్మమును జెప్పదు. అది యెట్లనిన:—ధాన్యశబ్దము సామాన్యముగా సకల ధాన్యవాచకమైనను కేవల ధాన్యశబ్దము కలమాదులం జెప్పినట్లు ముద్గాదులం జెప్పదు. ఈ ౨ సామాన్యముగాఁ గలువపేళ్లు.

*

అథ నీలామ్బుజన్మ చ,

ఇన్దీవరం చ నీలేఽస్మిన్-

అంబుని జన్మ అస్యేత్యంబుజన్మ; నీలం చ తత్ అంబుజన్మ. న. న. నీటియందు జన్మము గలిగినది అంబుజన్మము; నీల మైన అంబుజన్మము నీలాంబుజన్మము. ౧. ఇన్దతీతి ఇన్దీ ర్లక్ష్మీః, తయా ప్రియత ఇతి ఇన్దీవరం. వృఙ్ వరణే. ఐశ్వర్యయుక్తురాలు గనుక ఇంది యనఁగా లక్ష్మి; ఆమెచేత వరింపఁబడినది. ఇంద్రియాణి వృణోతీతి వా ఇందీవరం. వృఞ్ వరణే. ఇంద్రియములను సంతోషముచేతఁ గప్పునది. ఈ ౨ నల్లకలువపేళ్లు.

*

సితే కుముదకైరవే. ౩౭

కౌ మోదత ఇతి కుముదం. ముద హర్షే. భూమియందు మోదించునది. ౧. కే రాతీతి కేరవః హంసః; తస్యేదం ప్రియమితి కైరవం - జలమందుఁ బలుకునది గనుక కేరవమనఁగా హంస; దానికిఁ బ్రియమైనది. ఈ ౨ తెల్లకలువపేళ్లు.

* శాలూక మేషాం కన్ద స్స్యాత్-

శలతే శాలూకం. శల సంవరణే. చుట్టుకొనియుండునది. ఈ ౧ కలువ మొదలైనవానిదుంపపేరు.

*

వారిపర్ణీ తు కుమ్భికా,

వారిణి పర్ణయోగాత్ వారిపర్ణీ. ఈ. సీ జలమందు పర్ణములు

గలిగినది. ౧. కేన జలేన ఉభ్యత ఇతి కుంభికా. ఉభ పూరణే. జలము చేతఁ బూర్ణమగునది. ఈ ౨ నాఁచుపేళ్లు.

* జలనీలీ తు శైవాలం శైవలః-

జలే నీలీవభాతీతి జలనీలీ-జలమందు నీలివలె నుండునది. ౧. జలే శేతేశైవాలం శైవలం చ. శీజ్ స్వప్నే. జలమం దుండునది. పా. శేవల మనియుఁ బాఠము గలదు. "అఘటయ న్మదనస్య సరోగృహే శరదసావభిషేక మహోత్సవం, రుచిరరూప్యసితైరివ సారసైస్సకలశే కలశే వలమానకే" ఈ ౨ పాఁచిపేళ్లు.

* అథ కుముద్వతీ. ౩౮

కుముదిన్యామ్-

కుముదాన్యస్యాస్సంతీతి కుముద్వతీ. ఈ. సీ. కుముదినీ చ. ఈ. సీ. కుముదములు గలది. ఈ ౨. కుముదములు గల దేశమునకైనను సరస్సునకైనను తెల్లకలువతీఁగెకైనను పేళ్లు.

* నళిన్యాం తు బిసినీ పద్మినీ ముఖాః,

నళం పద్మమస్యామస్తీతి నళినీ. ఈ. సీ. నళమనఁగాఁ బద్మము; అదిగలిగినది. 'నళమబ్జే నళో నళ' ఇతి రుద్రః. ౩. బిసమస్యామస్తీతి బిసినీ. ఈ. సీ. తామరతూండ్లు గలిగినది. ౩. ముఖ మన్నందున కమలిన్యబ్జినీసరోజిన్యాదిశబ్దములు గ్రహింపఁబడుచున్నవి. పద్మములు గల దేశమునకుఁగాని పద్మసమూహమునకుఁగాని తామరతీఁగెకుగాని పేళ్లు.

* వా పుంసి పద్మం నళిన మరవిన్దం మహోత్పలమ్. ౩౯

సహస్రపత్రం కమలం శతపత్రం కుశేశయమ్,

పఙ్కేరుహం తామరసం సారసం సరసీరుహమ్. ౪౦

బిసప్రసూన రాజీవ పుష్కరామ్భోరుహాణి చ,

పద్యతేఽత్ర లక్ష్మీరితి పద్మం. అ. న్న. పద్ గతౌ. దీనియందు లక్ష్మి పొందును. ఇది వికల్పమునఁ బుంలింగంబును గలదు. ౧. నల్యతే బధ్యతే చంద్రేణేతి నలినం. చంద్రునిచేత ముకుళరూపమున బంధింపఁబడునది. ౨. అరాణ్ కేసరాణ్ విందతీతి అరవిందం. విద్ ౢ లాభే. కేసరములను బొందియుండునది. ౩. మహచ్చ తత్ ఉత్పలం చ మహోత్పలం - మహత్తైన ఉత్పలము. ౪. సహస్రం పత్రాణ్యస్య సహస్రపత్రం

వేయిఱేకులు గలది. ౫. కం జలంఅలతి భూషయ తీతి కమలం. అల భూషణాదౌ. జలమును భూషించునది. కేన మల్యతే ధార్యత ఇతి వా భూషణాదౌ. జలముచేత ధరింపఁబడునది. ౬. శతంపత్రాణ్యస్య శతపత్రం. నూఱుఱేకులు గలది. సహస్రపత్రశతపత్రశబ్దములు పద్మవిశేషవాచకములైనను పద్మత్వ సామాన్యముచేత నేకార్థములు. ౭. కుశే జలే శేత ఇతికుశేశయం. శీజ్ స్వప్నే. నీళ్లయందుండునది. ౮. పంకే రోహతీతి పంకేరుహం. రుహ బీజజన్మని ప్రాదుర్భావే. అడుసునందు మొలచునది. ౯. తమః ప్రకర్షో రసోఽస్య తామరసం - ప్రకృష్టమైనరసము గలిగినది. తామ్యద్భిః రస్యత ఇతి వా తామరసం. రస ఆస్వాదే. బడలినవారిచే నాస్వాదింపంబడునది. తామరం జలం తత్ర సరసి తిష్ఠతీతి తామరసం. షస స్వప్నే. ఉదకమునం దుండునది. ౧౦. సరసి భవం సారసం - సరస్సునఁ బుట్టినది. ౧౧. సరస్యాం రోహతీతి సరసీరుహం. రుహ బీజజన్మని ప్రాదుర్భావేచ. కొలనియందు మొలచునది. ౧౨. బిసస్య ప్రసూనం బిసప్రసూనం-తామరతూఁడుల యొక్క పుష్పము. ౧౩. కేసరరాజియోగాత్ రాజీవం-ఆకరులయొక్క పంక్తిగలిగినది. ౧౪. శ్రాన్తం పుష్ణాతీతి పుష్కరం. పుష పుష్టౌ. బడలినవానిని బోషించునది. ౧౫. అంభసి రోహతీతి అంభోరుహం-జలమందుఁ బుట్టునది. ఈ౧౬ తామరపువ్వుల పేళ్లు.

* పుణ్డరీకం సితామ్భోజం-

పుణాతి మంగళత్వా త్పుండరీకం. పుణ కర్మణి శుభే. ౧. సితం చ అంభోజం చ సితాంభోజం - తెల్లనైనతామర. ఈ ౨ తెల్లతామర పేళ్లు. ౪౧

* అథ రక్తసరోరుహే.

రక్తోత్పలం కోకనదం-

రక్తం చ తత్ సరోరుహం చ రక్తసరోరుహం-ఎఱ్ఱనైనతామర. ౧. రక్తం చ తత్ ఉత్పలం చ రక్తోత్పలం-ఎఱ్ఱతామర. ౨. కోకాశ్చక్రవాకా నదంత్యస్మిన్నితి కోకనదం. ణద అవ్యక్తే శబ్దే. చక్రవాకములు దీనియందు అవ్యక్తముగాఁ గూయును. ఈ ౩ ఎఱ్ఱతామర పేళ్లు. 'రక్తాబ్జే రక్తకుముదే బుధైః కోకనదం స్మృతం' అనెడు వృద్ధస్మృతిచేత రక్త

సరోరుహము, ఎఱ్ఱదామర; రక్తోత్పలము, ఎఱ్ఱకలువ. ఈ రెండును కోకనద మనంబడునని కొందఱు.

* నాళో నాళం-

నాళః. నాళం. తామర కలువ మొదలయినవాని కాఁడ పేళ్లు. నల్యతే బధ్యతే పుష్పేణేతి నాళః నాళం చ. పుష్పముతో బంధింపఁబడునది. పున్నపుంసకములు రెంటియందుఁ గలదు. నాళా నాళమ్ అని స్త్రీనపుంసకలింగములుగాఁ గొందఱు చెప్పుదురు.

* అథాస్త్రియామ్,

మృణాళం బిసం-

మృణ్యతే భక్ష్యత ఇతి మృణాళం. అ. న్న. మృణ హింసాయాం. భక్షింపఁబడునది. ౧. బిస్యంతే ఉత్సృజ్యంతే భక్షణసమయే తంతవో ఽత్ర బిసం. బిస ఉత్సర్గే. భక్షణసమయమున దీనియందుఁ గలతంతువులు విడువఁబడును. ఈ ౨ తామరతూఁడు పేళ్లు.

* అబ్జాదికదమ్బే షణ్డమస్త్రియామ్. ౪౨

భ్రమరేభ్యో రసం సనోతీతి షండః. అ. న్న. షణు దానే. భ్రమరములకు మకరందము నిచ్చునది. పా. శండ ఇతి తాలవ్యాదిరప్యస్తి. ఈ ౧ తామరపువ్వులు మొదలైనవాని సమూహము పేరు.

* కరహాట శ్శిఫా కన్దః-

కం జలం ఊర్ధ్వస్థితాద్రహయ న్తీతి కరహాః పద్మాః; తానటతీతి కరహాటః. రహ త్యాగే. అట పటగతౌ. మీఁదనుండుటచేత జలమును విడుచునది గనుక కరహములు పద్మములు; వానినిఁ బొందియుండునది. కరాన్ హస్తాన్ హాటయతి దీపయతీతి కరహాటః. హాట దీప్తౌ. హస్తములఁ బ్రకాశింపఁజేయునది. ౧. శినోతి భువం శిఫా. శిఞ్ నిశాతనే. భూమిని కృశముగాఁ జేయునది. ౨. కందయతి భక్షకాన్ మత్స్యాదీనితి కందః. కది ఆహ్లాదనే. తన్ను భక్షించునట్టి మత్స్యాదుల సంతోషపెట్టునది. ౩. కొందఱు శిఫాకందమని యొకటిగాఁ జెప్పుదురు. శిఫాసహితం కందం శిఫాకందం-శిఫలనఁగాఁ గొమ్మలు, వానితోఁ గూడినదుంప. ఈ ౩ తామరదుంపపేళ్లు.

* కింజల్కః కేసరోఽస్త్రియామ్,

కించిజ్జలతి జడీభవతి కింజల్కః-ఇంచుకంత జడమైయుండునది. ౧. కే జలే సరతి కేసరః. అ. న్న. సృగతౌ. జలమం దుండునది. పా. కేశరః. 'ఆందోళితకుసుమ కేశరే కేశర' ఇతివాసవదత్తాయాం. కే శీర్యత ఇతి కేశరః. శౄ హింసాయాం. కొనయందు విడిపోవునది. అకరువు పేళ్లు.

* సంవర్తికా నవదళమ్-

సంవర్తయతి వేష్టయతీతి సంవర్తికా. వృతువర్తనే. తామర దుద్దును జుట్టియుండునది. ౧. నవోత్పన్నం దళం నవదళం-క్రొత్తగాఁ బుట్టినఱేకు. ఈ ౨ లేఁతతామర ఱేకు పేళ్లు.

* బీజకోశో వరాటకః. ౪౩

బీజానాం పద్మాక్షాణాం కోశః ఆకరో బీజకోశః - తామరవిత్తులకు నెలవైనది. ౧. వరం శ్రేష్ఠం పద్మమటతి వరాటకః. అట పట గతౌ. శ్రేష్ఠమును బొందునది. వృణోతి బీజానితి వరాటకః-విత్తులను గప్పునది. ఈ ౨ తామరపువ్వులోని దుద్దు పేళ్లు.

* ఉక్తం స్వర్వ్యోమ దిక్కాల ధీ వాక్శబ్దాది నాట్యకమ్,
పాతాళ భోగి నరక వారి చైషాం చ సంగతమ్. ౪౪

కాండం నిగమయన్ బుద్ధిసౌకర్యాయ కాండోక్త మనువదతి. స్వర్గాది వారిపర్యంత వర్గేషు స్వర్వ్యోమ దిక్కాల ధీ వాక్శబ్దాది, ఆదిశబ్దేన రసగంధాది గృహ్యతే; నాట్యకం తత్సంబంధిగీతాదికముచ్యతే; పాతాళభోగినరకవారిచ ద్వంద్వైకవద్భావః ఉక్తమిత్యనేనాన్వయః. ఏషాం యత్సంగతం స్వర్గే దేవతాది, దిశిదిగ్గజాది, కాలే ఉపరాగాది, ధీసంగతం విచారాది; వాచి శ్రుత్యాది, శబ్దే ఉదాత్తాది, నాట్యే భ్రకుంసాది, పాతాళే కుహరాది, భోగిని కంచుకాది, నరకే బాధాది, వారిణి శైవాలపద్మోత్పలాది, ఏతత్సర్వ మస్మిన్ ప్రథమకాండే ఉక్తమిత్యర్థః.

కాండమును ముగించుచు నీకాండమునందుఁ జెప్పఁబడిన వర్గములనన్నిటి నొకసారి పేర్కొనుచున్నాఁడు. స్వః=స్వర్గము, వ్యోమ=ఆకాశము, దిక్=దిక్కులు, కాల=కాలము, ధీ=బుద్ధి, వాక్ = వాక్కు, శబ్ద=శబ్దము, ఆదిశబ్దముచేత రసగంధాదులు. నాట్యకం = నాట్యసంబంధి గీతవాద్యాదులు, పాతాళ = పాతాళము, భోగి=సర్పములు, నరక = నరకము, వారి=జలమును, ఏషాం = ఈస్వర్గాదులయొక్క, సంగతం =

సంబంధవస్తువులు. ఎట్లనిన:—స్వర్గసంగతము లైన దేవతాదులును, దిక్సంగతము లైనదిగ్గజాదులును, కాలసంగతము లైనగ్రహణాదులును, ధీసంగతము లైనవిచారాదులును, వాక్సంగతము లైనశ్రుత్యాదులును, శబ్దసంగతము లైనయుదాత్తాదులును, నాట్యసంగతము లైనభ్రకుంసాదులును, పాతాళసంగతము లైనకుహరాదులును, భోగిసంగతము లైనకంచుకాదులును, నరకసంగతము లైనబాధాదులును, వారిసంగతము లైన నౌకాదులును జెప్పఁబడినవని యర్థము.

* ఇ త్యమరసింహకృతౌ నామలిఙ్గానుశాసనే,
స్వర్గాదికాణ్డః ప్రథమ స్సాఙ్గఏవ సమర్థితః. ౪౫

అమరసింహకృతౌ = అమరసింహునికృతి యగు, నామలింగానుశాసనే=నామలింగానుశాసన మను నీకోశమందు, ఇతి=ఇట్లు, ప్రథమః=మొదటిదగు, స్వర్గాదికాండః=స్వర్గము మొదలగువానివర్గముల సమూహము, సాంగఏవ=సమగ్రముగనే, సమర్థితః=నెఱవేర్పఁబడెను.

ప్ర థ మ కా ం డ ము

సమాప్తము.

శ్రీ ర స్తు

నామలింగానుశాసన మను శ్రీమదమరసింహవిరచితం బైన

అ మ ర కో శ ము

సంస్కృతాంధ్రవ్యాఖ్యానసహితము

ద్వి తీ య కా ం డ ము

భూ మి వ ర్గ ము

అవ. ఏవం ప్రథమకాణ్డం పరిసమాప్య ద్వితీయకాణ్డే వక్ష్యమాణ వర్గాన్ సంగ్రహేణ వక్తి వర్గాః పృథ్వీతి శ్లోకేన.— ఈప్రకారముగా మొదటికాండమును ముగించి, రెండవకాండమునందుఁ జెప్పఁబడువర్గములను సంక్షేపముగాఁ జెప్పుచున్నాఁడు.—

* వర్గాః పృథ్వీ పుర క్ష్మాభృ ద్వనౌషధి మృగాదిభిః,
నృ బ్రహ్మ క్షత్ర వి ట్ఛూద్రై స్సాఙ్గో పాఙ్గై రిహోదితాః. ౧

పృథ్వీచ పురం చ క్ష్మాభృచ్చ వనౌషధిశ్చ మృగాదీ చ తైః ఇహ కాండే పృథ్వీప్రభృతిభిః, నృబ్రహ్మ క్షత్ర విట్ఛూద్రైః సాంగోపాంగైః అంగ ప్రత్యంగ సహితైః దశభిః వర్గా ఉదితాః. అత్ర మృగాదిశబ్దేన సింహ ఉచ్యతే. మృగా నత్తుంశీలమస్యేతి వ్యుత్పత్తిః. యద్వా మృగ శబ్ద ఆరణ్యపశుమాత్రపరః, ఆదిశబ్దేన పక్షికీటాదీనాం గ్రహణమ్. ఇహ = ఈకాండమునందు, సాఙ్గోపాఙ్గైః = మృత్తికాదు లైన అంగములతోడను, అథ్యాదు లైన ప్రత్యంగములతోడను గూడియున్న, పృథ్వీ పురక్ష్మాభృ ద్వనౌషధి మృగాదిభిః = భూపురశైలవనౌషధి సింహాదులతోడను, నృ బ్రహ్మ క్షత్ర వి ట్ఛూద్రైః = మనుష్య బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులతోడను ఉపలక్షితములైన, వర్గాః= వర్గములు, ఉదితాః=చెప్పఁబడుచున్నవి.

* భూ ర్భూమి రచ లానన్తా రసా విశ్వమ్భరా స్థిరా,
ధరా ధరిత్రీ ధరణిః క్షోణి ర్జ్యా కాశ్యపీ క్షితిః. ౨

* సర్వంసహా వసుమతీ వసుధోర్వీ వసుంధరా,
గోత్రా కుః పృథివీ పృథ్వీ క్ష్మాఽవని ర్మేదినీ మహీ. ౩
(విపులా గహ్వరీ ధాత్రీ గౌ రిలా కుమ్భినీ క్షమా,
జగతీ రత్నగర్భా చ భూతధా త్ర్యబ్ధిమేఖలా.)

భవతీతి భూః. ఊ. సీ. భూమిశ్చ. ఇ. సీ. ఇది యుదకమువలనఁ బుట్టును. ౧. ౨. న చలతీత్యచలా. చల కంపనే. చలింపనిది. ౩. నాస్త్యంతోఽస్యాః అనంతా-అంతము లేనిది. ౪. రసాస్సంత్యస్యా మితి రసా-రసములు దీనియందుఁ గలవు. రస్యతే ఆస్వాద్యత ఇతి వా రసా. రస ఆస్వాదనే. అనుభవింపఁబడునది. ౫. విశ్వం బిభర్తీతి విశ్వంభరా. భృఞ్ భరణే. విశ్వమును భరించునది. ౬. తిష్ఠతి సదా స్థిరా. ష్ఠా గతినివృత్తౌ. ఎల్లప్పుడు నుండునది. తిష్ఠతిసర్వమస్యామితి వా స్థిరా-సర్వము దీనియం దుండును. ౭. ధరతి విశ్వం ధరా; ధరిత్రీ. ఈ. సీ. ధరణిశ్చ. ఇ. సీ. విశ్వమును ధరించునది. ౮, ౯, ౧౦. క్షౌతీతి క్షోణిః. ఇ. సీ. పా. క్షోణీ. ఈ సీ. టు క్షు శబ్దే. శబ్దించునది. ౧౧. జినాతి సర్వమస్యామితి జ్యా. జ్యా వయోహానౌ. సర్వము దీనియందు నశించును. ౧౨. కశ్యపస్యేయం కాశ్యపీ. ఈ.సీ. పరశురామునిచేత కశ్యపునికొఱకు యజ్ఞదక్షిణగా నియ్యఁబడినది. తథాచోక్తం.—'శ్లో. త్రిస్సప్తకృత్వః పృథివీం కృత్వా నిఃక్షత్రియాం తతః, దక్షిణా మశ్వమేధాంతే కశ్యపాయాదదాత్ప్రభు' రితి. ౧౩. క్షియంతి నివసంతి సర్వేఽస్యామితి క్షితిః. ఇ. సీ. క్షి నివాసగత్యోః. దీనియం దందఱుందురు. ౧౪. సర్వం సహత ఇతి సర్వంసహా. షహమర్షణే. సర్వమును సహించునది. ౧౫. వసు ధనమస్యామస్తీతి వసుమతీ. ఈ. సీ. ధనము దీనియందుఁ గలదు. ౧౬. వసు దధాతీతి వసుధా. డుధాఞ్ ధారణ పోషణయోః. ధనమును ధరించునది. ౧౭. ఉరుత్వాదుర్వీ. ఈ. సీ. ఘనమైనది. ఊర్ణూయతే పర్వతై రిత్యుర్వీ. ఊర్ణుఞ్ ఆచ్ఛాదనే. పర్వతములచేతఁ గప్పఁబడునది. ౧౮. వసు ధారయతీతి వసుంధరా. ధృఞ్ ధారణే. ధనమును ధరించునది. ౧౯. గోత్రాః పర్వతాస్సంత్యస్యామితిగోత్రా-పర్వతములు దీనియందుఁ గలవు. గాస్తృణాదిభిస్త్రాయత ఇతి గోత్రా. త్రైఙ్ పాలనే. తృణాదులచేత ఆవులను రక్షించునది. ౨౦. కాయతి ధ్వనతీతి కుః. ఉ.

సీ. కై శబ్దే. మ్రోయునది. ౨౧. ప్రథతే పృథివీ; పృథ్వీ చ. ఈ. సీ. ప్రథ ప్రఖ్యానే. ప్రసిద్ధమగునది. పృథుచక్రవర్తినా సత్కృతా వా పృథివీ; పృథ్వీ చ - పృథుచక్రవర్తిచేత లెస్సగాఁ జేయఁబడినది. పృథుత్వాత్పృథివీ-విశాలమైనది. ౨౩. క్షమతే భారం క్ష్మా - భారమునోర్చునది. ౨౪. అవతి ప్రజాః. అవ్యతే నృపై ర్వా అవనిః. ఇ. సీ. ప్రజలను రక్షించునదిః లేక రాజులచేత రక్షింపఁబడునది అవని. ౨౫. మధుకైటభయో ర్మేదసా పరిప్లుతత్వాత్ మేదినీ. ఈ. సీ. మధుకైటభుల మెదడుచేతఁ దడుపఁబడునది. తథాచోక్తం.—"శ్లో. మధుకైటభయోస్త్వం యన్మేదసా సంపరిప్లుతా, తేనేయం మేదినీ దేవీ ప్రోచ్యతే బ్రహ్మవాదిభి" రితి. ౨౬. మహ్యతే మహీ. ఈ. సీ. పా. మహిః. ఇ. సీ. మహ పూజాయాం. పూజింపఁబడునది. ఈ ౨౮ భూమి పేళ్లు.

* మృ న్మృత్తికా -
మృద్యత ఇతి మృత్. త. సీ. మృత్తికా చ. మృద క్షోదే. మెదుపఁబడునది. ఈ ౨ మన్ను పేళ్లు.

* ప్రశస్తా తు మృత్స్నా మృత్సా చ మృత్తికా,
ప్రశస్తామృత్ మృత్తికా మృత్స్నా. మృత్సా చ. ఈ ౨ ప్రశస్తమైన మృత్తిక పేళ్లు.

* ఉర్వరా సర్వసస్యాఢ్యా -
ఉర్వతి క్షుధం హినస్తీత్యుర్వరా. ఉర్వీ హింసాయాం. ఆఁకలిని బోఁగొట్టునది. ఉరుం మహాంతం వృణోతి తదర్హత్వా దుర్వరా - అధికమును వరించునది. ఈ ౧ సమస్తమైనపైర్లతోఁ గూడియున్న భూమి పేరు. ౪

* స్యా దూషః క్షారమృత్తికా.
ఉషతి బీజమూషః. ఊష రుజాయాం. విత్తనమును జెఱుచునది. ౧. క్షారా చ సా మృత్తికా చ క్షారమృత్తికా-ఉప్పుమన్ను క్షారమృత్తిక. ఈ ౨ చౌటిమట్టి పేళ్లు.

* ఊషవా నూషరో ద్వావ ప్యన్యలిఙ్గౌ -
ఊషోఽస్యాస్తీత్యూషవాన్. త. ఊషరశ్చ. చౌటిమట్టి గలిగినది. ఈ ౨ను విశేష్య మేలింగమో ఆలింగముగలవి. ఊషరం స్థలం, ఊషరో దేశః; ఊషరా భూమిః, అని యుదాహరణములు. ఈ ౨ చౌటినేల పేళ్లు.

* స్థలం స్థలీ,

స్థలతీతి స్థలం; స్థలీ చ. ఈ. సీ. స్థల స్థానే. స్థానమైయుండునది. ఈ ౨. జలశూన్యమై తనంతటనే చదరమై యుండెడు నేలపేళ్లు.

* సమానౌ మరుధన్వానౌ -

తృష్ణయా మ్రియన్తేఽత్ర మరుః. ఉ. పు. మృఙ్ ప్రాణత్యాగే. దప్పిచేత దీనియందు మృతు లగుదురు. ఈ ౨ సమలింగములు. నీళ్లులేని భూమిపేళ్లు.

* ద్వే ఖిలాప్రహతే సమే. ౫

త్రిషు -

హలేన న లిఖితమితి ఖిలం. లిఖ అక్షరవిన్యాసే. నాఁగేటిచేత దున్నఁబడనిది. ఖం లాతీతి ఖిలం. లా దానే. శూన్యము నిచ్చునది. ౧. లాంగలాదినా న ప్రహన్యత ఇ త్య ప్రహతం. హన హింసాగత్యోః. నాఁగేలు మొదలైన వానిచేతఁ బీడింపఁబడనిది. ఈ ౨ ను త్రిలింగములు. దున్నినినేలపేళ్లు.

* అథో జగతీ లోకో విష్టపం భువనం జగత్,

గమ్యతే జనైరితి జగతీ. ఈ. సీ. జగచ్చ. త. న. గమ్ఌ గతౌ. జనుల చేతఁ బొందఁబడునది. ప్రళయకాలే గచ్ఛతీతి జగతీ. జగచ్చ - ప్రళయ కాలమందు లయమైపోవునది. ౧. లోక్యతే సర్వ మస్మిన్నితి లోకః. లోకృ దర్శనే. సర్వము దీనియందుఁ గానఁబడును. ౨. విశం త్యస్మిన్నితి విష్టపం. విశ ప్రవేశనే. దీనియందుఁ బ్రవేశింతురు. 3. భవత్యస్మిన్నితి భువనం-దీనియందు సర్వము గలుగును. ఈ ౪ జగత్తుపేళ్లు.

* లోకోఽయం భారతం వర్షమ్ -

అయం జమ్బూద్వీపనవమాంశః హిమసేతుమధ్యస్థో లోకః భారత వర్ష మిత్యుచ్యతే-హిమవత్పర్వతమునకు దక్షిణంబును దక్షిణసముద్రమునకు నుత్తరంబును నైనయీదేశము భారతవర్ష మనంబడును. భరతస్యరాజ్ఞ ఇదం భారతం-భరతుఁడను రాజుసంబంధమైనది. ౧ వృష్యతే సిచ్యతే మేఘైరితి వర్షం-మేఘములచేతఁ దడుపఁబడునది. ఈ ౧ భారత వర్షముపేరు.

* శరావత్యాస్తు యోఽవధేః. ౬

* దేశః ప్రాగ్దక్షిణః ప్రాచ్యః-

ఏతస్మింశ్చ భారతే శరావతీ నామ నదీ ఈశాన్యా దిశస్సకాశాత్ పశ్చిమసముద్రగామినీ వహతి. తస్యా అవధేః యః ప్రాగ్దక్షిణో దేశః సః ప్రాచ్య ఇత్యుచ్యతే-ఈభారతవర్షమునందు శరావతి యనెడు నది ఈశాన్యదిక్కుననుండి నైరృతిమూలకుఁ బాఱి, పడమటిసముద్రమునఁ గలియుచున్నది. ఆనదియే యెల్లగాఁ గలతూర్పుతోఁ గూడినదక్షిణదేశము ప్రాచ్య మనంబడును. ప్రాక్సహచరితో దక్షిణః ప్రాగ్దక్షిణః. తూర్పుతోఁ గూడిన దక్షిణము ప్రాగ్దక్షిణము. ఈ ౧ ప్రాచ్యదేశముపేరు.

* ఉదీచ్యః పశ్చిమోత్తరః,

తస్యాశ్శరావత్యాః అవధేః యః పశ్చిమోత్తరః స ఉదీచ్యఇత్యుచ్యతే. ఆనదియే యెల్లగాఁగలపడమరతోఁ గూడినయుత్తరపుదిక్కున నుండుదేశము ఉదీచ్య మనంబడును. పశ్చిమేన సహచరిత ఉత్తరః పశ్చిమోత్తరః-పశ్చిమములతోఁ గూడినయుత్తరము పశ్చిమోత్తరము. ఈ ౧ ఉదీచ్యదేశముపేరు.

* ప్రత్యన్తో మ్లేచ్ఛదేశ స్స్యాత్ -

భారతవర్షస్యాంతదేశః శిష్టాచారరహితః కామరూపాదిః మ్లేచ్ఛదేశ ఇత్యుచ్యతే-భారతవర్షముయొక్క తుదనుండు శిష్టాచారరహితమైన కామరూపాదిదేశము మ్లేచ్ఛదేశ మనంబడును. అంతం ప్రతి గతః ప్రత్యంతః-తుదముట్టినది. మ్లేచ్ఛానాం దేశః మ్లేచ్ఛదేశః - తురకల దేశము. తథాచోక్తం:—శ్లో. "చాతుర్వర్ణ్యవ్యవస్థానం యస్మిన్దేశే న విద్యతే, మ్లేచ్ఛదేశ స్స విజ్ఞేయ ఆర్యావర్త స్తతః పర" మితి. ఈ ౨ శిష్టాచారరహిత కామరూపాదిదేశముపేళ్లు. ౭

* మధ్యదేశ స్తు మధ్యమః.

హిమవద్వింధ్యయోః వినశనప్రయాగయోశ్చ మధ్యే భవత్వాత్ మధ్యమః - హిమవద్వింధ్యగిరులయొక్కయు, వినశనప్రయాగలయొక్కయు మధ్యమం దుండునది. తథా చోక్తం మనునా.— శ్లో. హిమవద్వింధ్యయోర్మధ్యే యత్ప్రాగ్వినశనాదపి, ప్రత్యగేవ ప్రయాగాచ్చ మధ్యదేశ స్స ఉచ్యతే" ఇతి. ఈ ౨ మధ్యదేశముపేళ్లు.

* ఆర్యావర్తః పుణ్యభూమి ర్మధ్యం విన్ధ్యహిమాగయోః,

ఆర్యా ధార్మికా వర్తంతే అస్మిన్నిత్యార్యావర్తః. వృతు వర్తనే. ధార్మికులు దీనియందు వర్తింతురు. ౧. పుణ్యా చ సా భూమిశ్చ పుణ్యభూమిః. ఇ. సీ. పుణ్యమైనభూమి. ౨. తదుక్తం మనునా.—"శ్లో. ఆసముద్రాత్తు వై పూర్వాదాసముద్రాత్తు పశ్చిమాత్, హిమవద్వింధ్యయోర్మధ్యమార్యావర్తం విదుర్బుధాః" ఇతి. ఈ ౨ తూర్పుపడమరసముద్రములు ఎల్లలుగాఁగల హిమవద్వింధ్యపర్వతములయొక్క మధ్య దేశము పేళ్లు.

* నీవృజ్జనపదౌ-

నియమేన వర్తంతే జనా అస్మిన్నితి నీవృత్. త. పు. ఇందు జనులు నియమముగా వర్తింతురు. జనపదసాహచర్యా న్నీవృచ్ఛబ్దః పుల్లింగః. జనాః పద్యంతేఽత్ర జనపదః. పద్ గతౌ. జనులు పొందుదురు. ఈ ౨ గ్రామసమూహము పేళ్లు.

* దేశ విషయౌ తూపవర్తనమ్. ౮

దిశ్యత ఇతి దేశః. దిశ అతిసర్జనే. ఇయ్యఁబడునది. ౧. విశేషేణ బధ్నాతీతి విషయః. షిఞ్ బంధనే. విశేషముగాఁ బ్రీతిని బుట్టించునది. ౨. ఉపవర్తతే అస్మిన్నితి ఉపవర్తనం. వృతు వర్తనే. దీనియందు జనులు వర్తింతురు. ఈ ౩ జనపదసమూహము పేళ్లు. నీవృచ్ఛబ్దము మొదలు ౫ శబ్దములు దేశము పేళ్లని కొందరు.

* త్రిష్వాగోష్ఠాత్-

ఇతః ప్రభృతి గోష్ఠపర్యంతం వక్ష్యమాణాశ్శబ్దాః విశేషవిధిం వినా త్రిషు వర్తంతే - ఇది మొదలు గోష్ఠశబ్దమువఱకుఁ గలశబ్దములలో విశేషవిధిచేతఁ జెప్పఁబడనివి మూఁడులింగములయందును వర్తించును.

* నడప్రాయే నడ్వా న్నడ్వల ఇత్యపి,

నడప్రచురో దేశః నడప్రాయః-క్రొలుకసవు తఱుచుగాఁగలదేశము. బాహుళ్యేన నడోఽస్త్యస్మిన్నితి నడ్వాన్. త. నడ్వలశ్చ. నడమనఁగాఁ గ్రొలుకసవు; అది గలిగినదేశము. ఈ ౨ క్రొలుకసవు తఱుచుగాఁ గలదేశము పేళ్లు.

* కుముద్వాన్ కుముదప్రాయే-

కుముదప్రచురో దేశః కుముదప్రాయః. కుముదాన్యస్మిన్ సంతీతి కుముద్వాన్. త. తెల్లకలువలు తఱుచుగాఁ గలదేశము. ఈ ౧ తెల్లకలువలు తఱుచుగాఁ గలదేశము పేరు.

* వేతస్వా న్బహువేతసే. ౯

వేతసాస్సంత్యస్మిన్నితి వేతస్వాన్. త. పు. ౧ బహవో వేతసా యత్ర బహువేతసం. ప్రబ్బలిచెట్లు తఱుచుగాఁ గలప్రదేశము పేళ్లు.

* శాద్వల శ్శాదహరితే -

శాదో బాలతృణమస్మిన్నస్తీతి శాద్వలః - లేఁతకసవుగలదేశము. ౧. శాదో బాలతృణం తేన హరితో దేశ శ్శాదహరితః - లేఁతకసవుచేత పచ్చనైనదేశము. ఈ ౧ లేఁతకసవుచేతఁ బచ్చగానుండు దేశము పేరు.

* సజమ్బాలే తు పఙ్కిలః,

జంబాలేన సహావర్తత ఇతి సజంబాలః. పంకోస్యాస్తీతి పంకిలః. అడుసు గలిగినది. ఈ ౧ అడుసుతోఁగూడిన దేశము పేరు.

* జలప్రాయ మనూపం స్యా త్పుంసి కచ్ఛ స్తథావిధః. ౧౦

అనుగతా ఆపోఽస్మిన్నిత్యనూపం-తఱుగనినీళ్లుగలిగినది. ౧. నీళ్లు తఱుచుగాఁ గల దేశము పేరు. కష్యతే జలైరితి కచ్ఛః. కష హింసాయాం. జలముచేతఁ బీడింపఁబడునది. కంపానీయం ఛ్యతీతి కచ్ఛః ఛ్యేఛో దనే. జలమును విడుచునది. పుంసీతి త్రిష్వాగోష్ఠాదిత్యస్య బాధకం. అయం శబ్దః స్త్రీలింగేఽపి. తథా చ అమరమాలా.—"కచ్ఛం స్త్రీబేఽనూపదేశ" ఇతి. ౧ నీళ్లు తఱుచుగాఁ గలనదీసరస్సులసమీపప్రదేశము పేరు.

* స్త్రీ శర్కరా శర్కరిల శ్శార్కర శ్శర్కరావతి,

శృణాతీతి శర్కరా. సా అస్త్యత్రేతి శర్కరా. శౄ హింసాయాం. పీడించునది గనుక శర్కర; అనఁగా మొరము. అదిగలిగిననేల శర్కరా. ౧. శర్కరా అస్మిన్నస్తీతి శర్కరిలః. శార్కరః. శర్కరావాంశ్చ. మొరము దీనియందుఁ గలదు. ఈ ౪ మొరపనేల పేళ్లు.

* దేశ ఏవాదిమౌ-

శర్కరాదిశబ్దేషు ఆదిమౌ శర్కరాశర్కరిలశబ్దౌ శర్కరావతి దేశ ఏవవర్తేతే. ఇతరౌ దేశే అన్యత్ర చ. యథా:—శార్కరో దేశః. శార్కర మోదనమిత్యాది-శర్కరాదిశబ్దములయందు మొదటిశబ్దములు రెండు మొరముగల దేశమునకే పేళ్లు. తక్కిన రెండుశబ్దములు మొరము గల దేశమునకును వస్త్వంతరమునకును పేళ్లు.

* ఏవ మున్నేయా స్సికతావతి. ౧౧

ఏవం సికతావతిదేశే సికతా. సికతిల ఇతి ద్వౌ. అన్యత్రచ సైకతః సికతావాన్ ఇతి, పూర్వవద్వ్యుత్పత్త్యాదికం- సికత యనఁగా నిసుక; అదిగలిగినదేశమునందు సికతా సికతిలః అనియు, ఇసుకగలదానియందు సైకతః, సికతావాన్ అనియు నూహింపఁదగినది.

* దేశో నద్యమ్బు వృష్ట్యమ్బు సమ్పన్నవ్రీహిపాలితః,
స్యాన్నదీమాతృకో దేవమాతృకశ్చ యథాక్రమమ్. ౧౨

నద్యంబూని చ వృష్ట్యంబూని చ తైస్సంపన్నాశ్చ తే వ్రీహయశ్చ తైః పాలితః. నదీ మాతాస్య నదీమాతృకః- నదియే తల్లిగాఁగలది. ౧. దేవః మాతాస్య దేవమాతృకః - పర్జన్యుఁడే తల్లిగాఁ గలది. ఈ ౨ ను నదీజలముచేతను, వర్షోదకముచేతను బండుపైర్లుగలదేశముపేళ్లు.

* సురాజ్ఞి దేశే రాజన్వాన్ స్యాత్ -

శోభనో రాజాస్యాస్తీతి రాజన్వాన్. త. మంచిరాజుగలది. ఈ ౧ మంచిరాజుగలదేశముపేరు.

* తతోఽన్యత్ర రాజవాన్,

రాజా స్త్యస్య రాజవాన్. త. పు. రాజుగలిగినది. ౧. ఆదేశమునకంటె వేరైనసామాన్యరాజుగలదేశముపేరు.

* గోష్ఠం గోస్థానకమ్ -

గావ స్తిష్ఠంత్యత్ర గోష్ఠం. ష్ఠా గతినివృత్తౌ. దీనియందు గోవులుండును. గవాంస్థానం గోస్థానం - గోవులుండెడిస్థానము. ఈ ౨ ఆవులుండెడు మందపేళ్లు.

* తత్తు గౌష్ఠీనం భూతపూర్వకమ్. ౧౩

భూతపూర్వం గోష్ఠం గౌష్ఠీనం - పూర్వమునుండినగోష్ఠము. ఈ ౧ పురాతనమైనయాలమందపేరు.

* పర్యన్తభూః పరిసరః-

పర్యంతే ఉపాంతే భూః పర్యంతభూః. పరితస్సరంతి చర్యంత్యత్రేతి పరిసరః. సృగతౌ. దీనియందు నలుదిక్కుల సంచరింతురు. ఈ ౧ గ్రామనగరాదులయొక్క సమీపభూమిపేరు.

* సేతు రాళౌ స్త్రియాం పుమాన్,

పుమాన్ సేతుః స్త్రియామాళౌ వర్తతే. సిన్వంతి బధ్నంతి మృత్పాషాణాదిభిరేన మిద సేతుః. ఉ. పు. షిఞ్ బంధనే. మృత్పాషాణాదులచేత దీనిఁ గట్టుదురు. ౧. ఆల్యతే నివార్యతే జలమనయేత్యాళిః. ఇ-సీ. అల భూషణపర్యాప్తివారణేషు. దీనిచేత జలము నిలుపఁబడును. ఈ ౨ కట్టపేళ్లు. ౧౪

* వామలూరుశ్చ నాకుశ్చ వల్మీకం పున్నపుంసకమ్.

వామం వామైః ప్రాణిభిర్వాలూయత ఇతి వామలూరుః ఉ. పు. లూఞ్ ఛేదనే. కుటిలముగాఁగాని కుటిలములైన ప్రాణులచేతఁగాని త్రవ్వఁబడునది. ౧. ప్రాణినః ప్రవేశే నమంత్యత్ర నాకుః. ఉ. పు. ణము ప్రహ్వత్వే శబ్దే చ. జంతువులు ప్రవేశించినపుడు దీనియందు వంగును. ౨. వలంతే దలంతే ప్రాణినోఽత్ర వల్మీకం. వల సంచరణే సంవరణే చ. జంతువులు దీనియందు సంచరించును. పా. వల్మీకం "నద్యాం కూపతటేతరో చ వివరే శైలేచ కా వల్మికి" ఇతి ప్రాణేశ్వరః. "వాల్మీకో వాల్మికః ప్రోక్తో వాల్మీకిరపి వాల్మికి" ఇతి తారపాలః. ఈ ౩ (భూమిలోనుండి చీమలు మున్నగువానిచేఁ దోడఁబడిన మట్టిదిబ్బ) పుట్టపేళ్లు.

* అయనం వర్త్మ మార్గాధ్వ పన్థానః పదవీ సృతిః, ౧౫
సరణిః పద్ధతిః పద్యా వర్తన్యేకపదీతి చ.

అయంతేఽనేనేత్యయనం. అయపయగతౌ. దీనిచేతఁ బోవుదురు. ౧. వర్తంతే అనేనేతి వర్త్మ. న. న. వృతు వర్తనే. దీనిచేత నడచెదరు. ౨. మృగయంతే గవేషయంత్యనేన మార్గః. మృగ అన్వేషణే. దీనిచేతఁ బదార్థమును వెదకుదురు. మృజ్యతే పథికపదైరిత్తి స్తృణీక్రియత ఇతి మార్గః. మృజూ శుద్ధౌ. తెరువరులయడుగులచేతఁ దుడవఁబడునది. ౩. అద్యతేభక్ష్యతే పథికైరత్ర అధ్వా. న. పు. అదభక్షణే. దీనియందు పథికులచేత భుజింపఁబడును. ౪. పంథంతి యాంత్యనేన పంథాః. న-పు. పథిగతౌ. దీనిచేతఁ బోవుదురు. ౫. పద్యంతే గచ్ఛంత్యస్యామితి పదవీ. ఈ. సీ. పద్ గతౌ. దీనియందు నడతురు. పదాన్యస్యాంవిద్యంతఇతివాపదవీ. దీనియం దడుగు లుండును. ౬.సరంత్యనేనసృతిః. ఈ-సీ. సరణిశ్చ. ఇ. సీ. సృగతౌ. దీనిచేత సంచరింతురు. ౭, ౮. పదాంభ్యాం హన్యత ఇతి పద్ధతిః.

ఇ. సీ. హన హింసాగత్యోః. పాదములచేతఁ గొట్టఁబడునది. ౯. త్రృణ కంటకాదిరహితత్వాత్ పాదాయ హితా-పద్యా-త్రృణకంటకాదిశూన్యమై యుండుటవలనఁ బాదములకు హితమైనది. ౧౦. వర్తంతే అనయావర్తనీ. ఈ. సీ. వృతు వర్తనే. దీనిచేతఁ బ్రవర్తింతురు. ౧౧. ఏకే కతిపయేపదా లక్ష్యంతే అస్యామితి ఏకపదీ. ఈ. సీ. కొన్నియడుగులు దీనియందుఁ గానఁబడును. ఏకః అసహితః పాదోఽస్యామితివా ఏకపదీ - విడివిడిగా నుండు నడుగులుగలది. ఈ ౧౨ త్రోవపేళ్లు.

* అతిపన్థాః సుపన్థాశ్చ సత్పథ శ్చార్చితేఽధ్వని,

అతిశ్రేష్ఠః పంథాః అతిపంథాః. న. పు. శ్రేష్ఠమైనమార్గము. ౧. సుశోభనః పంథాః సుపంథాః. న. పు. ఒప్పెడుతెరువు. ౨. సంశ్చాసౌ పంథాశ్చ సత్పథః. అ. పు. ఈ 3 మంచిత్రోవపేళ్లు.

* వ్యధ్వో దురధ్వో విపథః కదధ్వా కాపథ స్సమాః. ౧౬

విరుద్ధః అధ్వా వ్యధ్వః-విరుద్ధమైన త్రోవ. ౧. దుష్టోఽధ్వా దురధ్వః- చెడ్డత్రోవ. ౨. విరుద్ధః పంథాః విపథః - విరుద్ధమైనమార్గము. 3. ఏతే అకారాంతాః. కుత్సితోఽధ్వా కదధ్వా. న. పు. కుత్సితమైనమార్గము. ౪. కుత్సితః పంథాః కాపథః - కుత్సితమైనతెరువు. ౫. ఈశబ్దములు సమాః సమార్థకముల పుల్లింగములు. ఇచ్చట విపథకాపథశబ్దములు నపుంసకములుం గలవు, ఈ ౫ చెడ్డత్రోవపేళ్లు.

* అపన్థాస్త్వపథం తుల్యే-

పంథా న భవతీత్యపంథాః. న. పు. అపథం చ- తెరువుగానిది. ఈ ౨ తప్పుత్రోవపేళ్లు.

* శృఙ్గాటక చతుష్పథే,

శృంగైరటంత్యస్మిన్నితి శృంగాటకం. అట పట గతౌ. కొన్నాలచేత దీనియందుఁ గ్రీడింతురు. ౧. చతుర్ణాం పథాం సమాహార శ్చతుష్పథం. నాలుగుతెరువులు గూడినది. ఈ ౨ నాలుగుత్రోవలుగూడిన చోటుపేళ్లు.

* ప్రాన్తరం దూరశూన్యోఽధ్వా-

ప్రకృష్టంగ్రామయోరంతరం వ్యవధానమత్రేతి ప్రాంతరం - అధికమైన గ్రామములయొక్క వ్యవధానము గలిగినది. ఈ ౧ ఎడారియై జనసంచారము లేనిమార్గముపేరు.

* కాన్తారం వర్త్మ దుర్గమమ్. ౧౭

కాంశ్చిన్న తారయతీతి కాంతారం. తౄ ప్లవనతరణయోః. ఎవ్వరిని బొచ్చి దాఁటనీయనిది. ౧. దుష్టోగమో యస్య తద్దుర్గమం-దుష్టమైనగమనము గలిగినది. చోరకంటకాదులచేఁ బోవ శక్యముగాని మార్గముపేరు.

* గవ్యూతి స్స్త్రీ క్రోశయుగమ్.

క్రోశద్వయం గవ్యూతిరిత్యుచ్యతే. "చతుష్కాధికవింశత్యా అంగుళైః హస్తముచ్యతే, సహస్రైరష్టభిః ఖ్యాతం హస్తకైః క్రోశమానకం" ఇరువదినాలుగుఅంగుళము లొకహస్తము. ఎనిమిదివేలహస్తము లొకక్రోశము. అట్టిక్రోశములు రెండు గవ్యూతి యనంబడును. గవోః క్రోశయోః యూతిః మిశ్రణం గవ్యూతిః. ఇ. సీ. యు మిశ్రణే. గో వనగాఁ గ్రోశము. రెండుక్రోశములకూటమి గవ్యూతి. ఈ ౨ రెండు కోసులదూరముగల త్రోవపేళ్లు.

* నల్వః కిష్కుచతుశ్శతమ్,

కిష్కుర్హస్తః చతుశ్శతంహస్తాః నల్వ ఇత్యుచ్యతే - కిష్కువనఁగా హస్తము. నన్నూఱుహస్తములు గలత్రోవ నల్వమనంబడును. నల్యతే బధ్యతే అనేనేతి నల్వః. ణల బంధనే. దీనిచేత లెక్కపెట్టఁబడును. ఈ ౧ నన్నూఱుచేతులపొడవుగల త్రోవపేరు.

* ఘణ్టాపథ స్సంసరణమ్.

దశధనురంతరో రాజమార్గః ఘంటాపథస్సంసరణమితిచోచ్యతే. పదివిండ్లపట్టుగలరాజమార్గము ఘంటాపథము, సంసరణము ననంబడును. ఘంటోపలక్షితానాం గజానాం పంథాః ఘంటాపథః - ఘంటలతోఁ గూడినయేనుఁగులకు మార్గము. ౧. సంహతాస్సరంత్యత్ర సంసరణం. సృ గతౌ. అనేకులు దీనియందుఁ గూడిసంచరింతురు. ౨. రాజమార్గములపేళ్లు.

* తత్పుర స్యోపనిష్కరమ్. ౧౮

(ద్యావాపృథివ్యౌ రోదస్యౌ ద్యావాభూమీ చ రోదసీ,
దివస్పృథివ్యౌ గఞ్జా తు రుమా స్యాల్లవణాకరః)

పురసంబంధమైనయాఘంటాపథమే ఉపనిష్కర మనంబడును, ఇచ్చట పురమనఁగా దుర్గమైనపురము. కేవల పురసంబంధమైనది ఘంటా

పథమే యనంబడును. ఉపనిష్క్రియతే సైన్యమత్రేతి ఉపనిష్కరం. పా. ఉపనిష్కరం. కృ విక్షేపే. అంతట సైన్యము పర్యాప్తముగాఁ జల్లఁబడును. ఈ ౧ పురమార్గము పేరు.

పు ర వ ర్గ ము

* పూః స్త్రీ పురీ నగర్యౌ వా పత్తనం పుటభేదనమ్,
స్థానీయం నిగమః-

పూర్యతే జనైరితి పూః.ర.స్త్రీ. పురీ.ఈ.స్త్రీ.పౄ పాలనపూరణయోః. జనులచేత నిండింపఁబడునది.౧.౨. క్రీడార్థం నగాః వృక్షాః పర్వతా వా అత్ర సంతీతి నగరీ.ఈ.స్త్రీ. విహారార్థమై వృక్షములుగాని పర్వతములుగాని దీని యందుఁ గలవు. నగాః నగసదృశాః ప్రాసాదాదయోఽత్ర సంతీతి నగరీ- పర్వతసమానములైన రాజగృహములు మొదలైనవి దీనియందుఁ గలవు. పురీనగర్యౌవా స్త్రియౌ, పట్టణసాహచర్యాత్క్లీబేఽపి-పురీనగరీశబ్దములు పట్టణశబ్దసాహచర్యమువలన పురం నగరం అని నపుంసకలింగములును గలవు. ౩. ఆపతంతి వణిజోఽస్మిన్నితి పత్తనం. పత్ ౣగతౌ.పా.ఆపటంతి పట గతౌ.వర్తకులు దీనింగూర్చి వత్తురుగనుక పత్తనము. పట్టణమనియుఁ బాఠముగలదు. ౪. పుటాః పుటికాః ఘటాదయః సమ్యగ్దా ద్భిద్యంతేఽత్ర పుటభేదనం. భిదిర్ విదారణే. పుటములనఁగా ఘటాదులు; అవి దీని యందు ఒరయుటవలన ప్రక్కలౌను.౫.అకుతోభయత్వాత్ స్థానాయ వాసాయ హితం స్థానీయం. ష్ఠా గతినివృత్తౌ. ఎక్కడను భయములేని దాటవలన ఉండుటకు యోగ్యమైనది. రాజస్థానయోగ్యత్వాద్వా స్థానీయం-రాజు లుండుటకు యోగ్యమైనది. ౬.నియతంజనో గచ్ఛత్యత్రనిగమః. గమ్ౣగతౌ. నియతముగా దీనియందు జనులు చేరుదురు.౭.పట్టణము పేళ్లు. కొందఱు పూర్ శబ్దము మొదలు ౩ పురము పేళ్లనియు, పత్తనపుట భేదనశబ్దములు౨పట్టణముపేళ్లనియు, స్థానీయనిగమశబ్దములు స్థానీయము పేళ్లనియుఁ జెప్పుదురు. అందు ౮౦౦ గ్రామముల వ్యవహారమునకు స్థానమై అన్నిటికిఁ బ్రధానమైయుండునవి పురమనంబడును. కోట అగడ్తలచేత దుర్గములై యుండునవి స్థానీయపట్టణము లనంబడును.

* అన్యత్తు యన్మూలనగరా త్పురమ్. ౧
తచ్ఛాఖానగరమ్ -

మూలనగరే అసమ్మానితజనౌఘస్య సరినంకే సరోఽంకే వా కల్పితం పురం శాఖానగర మిత్యుచ్యతే- మూలనగరమనఁగా రాజధాని; అందు జనులకు చోటుచాలక నదీసమీపమందుఁగాని సరస్సమీపమందుఁగాని కట్టఁబడిన వేఱొకపట్టణము శాఖానగర మనంబడును. మూలనగరస్య తరుస్థానీయస్య శాఖాసదృశత్వాత్ శాఖానగరం - తరుస్థానీయ మైన ప్రధానపట్టణమునకు కొమ్మవలె నుండునది. ఈ ౧ శాఖానగరము పేరు.

* వేశో వేశ్యాజనసమాశ్రయః,

విశంతి కాముకా అత్ర వేశః. విశ ప్రవేశనే. కాముకులు దీని యందుఁ బ్రవేశింతురు. ౧. వేశ్యాజనస్య సమాశ్రయః - వెలయాండ్ర నెలవు. ఈ ౨ వేశ్యలుండుచోటు పేళ్లు.

* ఆపణస్తు నిషద్యాయామ్ -

ఆసమన్తాత్ పణాయన్తే వ్యవహరన్త్యస్మిన్నితి ఆపణః. పణ వ్యవహారే స్తుతౌ చ. దీనియందు వ్యవహరింతురు. ౧. నిషీదంతి వణిజోఽస్యామితి నిషద్యా. షద్ ౣ విశరణగత్యవసాదనేషు. దీనియందు వర్తకు లుందురు. ఈ ౨ మళిగ పేళ్లు.

* విపణిః పణ్యవీథికా. ౨

విపణిః. ఇ. స్త్రీ. పా. విపణా. ౧. పణ్యానాం విక్రీతు మానీతానాం వీథిః పణ్యవీథికా- విక్రయింపఁ దెచ్చినవస్తువు లుండెడువీథి. ఈ ౨ అంగడివీథి పేళ్లు.

* రథ్యా ప్రతోళీ విశిఖా -

రథాయ హితా రథ్యా- రథమునకు యోగ్యమైనది. ౧. ప్రతోలయంతి జనా అస్యామితి ప్రతోళీ. తుల ఉన్మానే. దీనియందు జనులు మదింతురు. ౨. విశీయంతే ప్రకాశ్యంతేఽస్యామితి విశిఖా. శీఙ్ స్వప్నే. విపూర్వకత్వాత్ ప్రకాశార్థకత్వం- దీనియందుఁ బ్రకాశింపఁజేయఁబడుదురు. ముండితశిరోవత్సమభూమిత్వాద్విశిఖా- ముండితశిరస్సువలె సమభూమిగా నుండునది. ఈ ౩. పురమధ్యమార్గము పేళ్లు. గ్రామమునఁ బ్రధానమైన రచ్చమిట్ట పేళ్లని కొందఱు.

*

స్యాచ్చయో వప్రమస్త్రియామ్,

పరిఘోద్ధృతమృత్తికయా యః స్తూపః క్రియతే తత్ర చయ వప్రశబ్దౌ వర్తేతే. తదేవ దుర్గమిత్యుచ్యతే. చీయతే పాషాణాదిభిరితి చయః. చిఞ్ చయనే. పాషాణాదులచేతఁ గట్టఁబడునది. ౧. ఉప్యతే ప్రాకారోఽత్ర వప్రః. అ. పు. టు వప్ బీజసంతానే. దీనియందు ప్రాకారము పాతఁబడును. ౨. అగడ్తలోనుండి యెత్తి ప్రాకారమునకుఁ జుట్టును బలకరముగాఁ బోయఁబడినమట్టిదిన్నె పేళ్లు.

* ప్రాకారో వరణః సాలః-

ప్రకర్షేణ క్రియత ఇతి ప్రాకారః. డు కృఞ్ కరణే. లెస్సగాఁ జేయఁబడునది. ౧. వ్రియతే వేష్ట్యతే నగరమనేన వరణః. వృఞ్ వరణే. దీనిచేత పట్టణము చుట్టఁబడును. ౨. స్యతి పర్యంతంకరోతీతి సాలః- పట్టణమునకు కడను జేయునది. సలతి నగరమితి వా సాలః. షల గతౌ. పట్టణమును గ్రమ్ముకొని యుండునది. ఈ ౩ కోటపేళ్లు.

*

ప్రాచీనం ప్రాన్తతో వృతిః. ౩

దుర్గాదేః వేణువేత్రమయీ వేష్టనికా ప్రాచీన మిత్యుచ్యతే. ప్రాక్ చీయత ఇతి ప్రాచీనం. చిఞ్ చయనే. గ్రామమునకు ముందర నేర్పఱుపఁబడునది. ప్రాగంచతీతి వా ప్రాచీనం. అఞ్చు గతిపూజనయోః. గ్రామముయొక్క మొదట నుండునది. పా. ప్రాక్ ఈర్యత ఇతి ప్రాచీనం. ఈర గతౌ. మొదట పొందఁబడునది. ౧. వ్రియతేఽనయా వృతిః. ఇ. సీ. వృఞ్ వరణే. దీనిచేతఁ జుట్టిరాఁబడును. ఈ ౨ ఊరిచుట్టు వేసిన వెలుఁగు పేళ్లు.

* భిత్తిః స్త్రీ కుడ్యమ్-

భిద్యతే భిత్తిః. ఇ. సీ. భిదిర్ విదారణే. భేదింపఁబడునది. ౧. కౌతి పతనసమయే కుడ్యం. కూ శబ్దే. పడునప్పుడు మ్రోయునది. ఈ ౨ గోడ పేళ్లు.

*

ఏడూకం యదన్తర్న్యస్తకీకసమ్,

ఇల్యతే క్షిప్యతే కీకస మంతరితి ఏడూకం. ఇల స్వప్నక్షేపణయోః. దీనియందు ఎముకలు నడుమ నుంచఁబడును. ఈడ్యత ఇతి ఏడూకం. ఈడ స్తుతౌ. అసాధ్యమాటచేత స్తోత్రముచేయఁబడునది. పా.

ఏడుకం. తథా చోక్తం. "ఉపశల్యం గ్రామాంతిక మేడుక మంతర్గతాస్థి కుడ్యం స్యా" దితి రత్నకోశే. నడుమ యెముక లుంచి కట్టఁబడిన గోడ పేళ్లు.

* గృహం గేహోదవసితం వేశ్మ సద్మ నికేతనమ్. ౪
నిశాన్త వస్త్య సదనం భవ నాగార మన్దిరమ్,
గృహాః పుంసి చ భూమ్న్యేవ నికాయ్యనిలయాలయాః. ౫
(ధిష్ణ్య మోకో నివసనం స్థానావసథ వాస్తు చ,
సంస్థ్యాయ ముటజం ధామ నివేశ శ్శరణం క్షయః.)

గృహ్ణాతి పురుషేణార్జితం ధనమితి గృహం. గేహం చ. గ్రహ ఉపాదానే. పురుషునిచే సంపాదింపఁబడిన ధనమును గ్రహించునది. ౧. ౨. ఉదకం వసిత మాచ్ఛాదనీకృతమనేనేతి ఉదవసితం. వస ఆచ్ఛాదనే. ఉదకము దీనిచేత ఆచ్ఛాదనముగాఁ జేయఁబడును. ఉదవసీయతే బధ్యతే వంశాదిభి రిత్యుదవసితం - వెదురు మొదలైనవానిచేఁ గట్టఁబడునది. ఉత్ ఊర్ధ్వం అవసీయత ఇత్యుదవసితం. షిఞ్ బంధనే. పొడుగుగాఁ గట్టఁబడునది. ౩. విశంత్యత్రేతి వేశ్మ. న. న. విశ ప్రవేశనే. దీనియందుఁ బ్రవేశింతురు. ౪. సీదంతి తిష్ఠంత్యత్ర సద్మ. న. న. షద్ ఌ విశరణగత్యవసాదనేషు. దీనియం దుందురు. ౫. నికేతయంతి నివసంత్యస్మిన్నితి నికేతనం. కిత నివాసే. దీనియందు నివసింతురు. ౬. నితరాం శామ్యతి దుఃఖమత్రేతి నిశాంతం. శము ఉపశమే. దీనియందు దుఃఖము మిక్కిలి శమించును. అవశ్యం నిశాయా మమ్యతే గమ్యత ఇతి నిశాంతం. అమ గతౌ. అవశ్యముగా రాత్రియందు పొందఁబడునది. ౭. అవస్త్యాయంతి సమూహీభవం త్యత్ర జనా ఇతి వస్త్యం. స్త్యై ష్ట్యై శబ్ద సంఘాతయోః. "వష్టి భాగురి రల్లోపమవాప్యో రుపసర్గయో" రితి వచనాదకారలోపస్య వైకల్పికత్వాత్. వస్త్యం అవస్త్యం చ. జనులు దీనియందుఁ గూడుదురు. అవ అనెడి ఉపసర్గమునకుండు అకారలోపము వైకల్పికమౌటవలన వస్త్యము. అవస్త్యమును. వస్త్యం వస్తుషు సాధు వస్త్యం. వస్తువులయందు మంచిది. ౮. సీదంత్యత్ర సదనం. షద్ ఌ విశరణగత్యవసాదనేషు. దీనియం దుందురు. ౯. భవంతి బాలా అత్రేతి భవనం. భూ సత్తాయాం. బాలురు దీనియందుఁ జనింతురు. ౧౦. అగాః

వృక్షాః స్తంభభూతా నియన్త్రీత్యగారం. ఋ. గతౌ. స్తంభభూతములైనవృక్షములను బొందియుండునది. ౧౧. మాదతే సుప్యతేఽత్ర మందిరం. మది స్తుతి మోద మద స్వప్న కాంతి గతిషు. దీనియందు నిద్రింపబడును; సంతోషింపఁబడును గనుక మందిరము. ఈశబ్దము స్త్రీలింగంబును గలదు. తథా చోక్తం బాణేన.—“వ్రజతి పథి మనాఙ్మందిరాత స్తహారి” రితి. ౧౨. గృహశబ్దము పుల్లింగమైనపుడు బహువచనమందే వర్తించును. నపుంసకమైనప్పుడు మూఁడువచనములయందును. గృహ్ణంతి ప్రవిష్టానితిగృహాః. గ్రహఉపాదానే. ప్రవేశించినవారినిగ్రహించునది. ౧౩. నిచీయతే ద్రవ్యమత్ర నికాయ్యః. చిఞ్ చయనే. దీనియందు ద్రవ్యము కూర్చఁబడును. ౧౪. నిలీయన్తే ఆలీయంతే జనోఽత్రనిలయః. ఆలయశ్చ. లీఙ్ శ్లేషణే. దీనియందు జనులు అణఁగియుందురు. ఈ౧౬ ఇంటిపేళ్లు.

* వాసః కుటీ ద్వయోః శాలా సభా-

వసంత్యస్మిన్నితి వాసః. వస నివాసే. దీనియందు జనులు నివసింతురు. ౧. కుటతి కుటిలీభవతీతి కుటీ. కుట కౌటిల్యే. వక్రమగునది. ౨. శలన్త్యస్యామితి శాలా. ప్స. శలగతౌ. దీనియందు జనులు చేరుదురు. శాల్యతే శాలా. శాల శ్లాఘాయాం. కొనియాడఁబడునది. ౩. సహాభాంత్యస్యామితి సభా- దీనియందుఁ గూడికొని ప్రకాశింతురు. సమ్యగ్భాతీతి సభా- లెస్సగా నొప్పునది. ఈ ౪ సభాగృహముపేళ్లు.

* సంజవనం త్విదమ్,

చతుఃశాలమ్-

సంజవన్తే మిథస్సంగచ్ఛన్తేఽస్మిన్నితి సంజవనం. జుగతౌ. దీనియందు లెస్సగాఁ బొందుదురు. ౧. చతసృణాం శాలానాం సమాహార శ్చతుశ్శాలం-నాలుగుశాలలయొక్కకూటమి. పా. చతుశ్శాలా. ౨ నలుదిక్కులయందు అభిముఖముగా నడుమ నెడము విడిచి కట్టినయింటిపేళ్లు.

* మునీనాం తు పర్ణశాలోటజోఽస్త్రియామ్. ౬

పర్ణైః కృతా శాలా పర్ణశాలా-ఆకులచేతఁ గట్టఁబడినది. ౧. ఉటైస్తృణపర్ణై ర్జాయత ఇత్యుటజః. అ. ప్స. జనీ ప్రాదుర్భావే. ఉటములనఁగాఁ దృణపర్ణములు, వానిచేతఁ గలిగినది. ఈ ౨ మునులయింటిపేళ్లు.

* చైత్య మాయతనం తుల్యే-

చీయతే పాషాణాదినా చైత్యం. చిఞ్ చయనే. పాషాణాదులచేఁ గట్టఁబడునది. ౧. ఆయతన్తేఽస్మిన్నితి ఆయతనం - దీనియందు యత్నముచేయుదురు. ఈ ౨ యజ్ఞశాలపేళ్లు. బౌద్ధాలయమని కొందఱు. రచ్చచెట్లని మఱికొందఱు.

* వాజిశాలా తు మన్దురా,

వాజినాం శాలా వాజిశాలా - గుఱ్ఱములచావడి. ౧. మందంతే అశ్వా అత్ర మందురా. మది స్తుత్యాదౌ. దీనియందు గుఱ్ఱములు మదించును. ఈ ౨ గుఱ్ఱపుచావడి పేళ్లు.

* ఆవేశనం శిల్పిశాలా-

ఆవిశంతి కర్మకారయితారోఽత్ర ఆవేశనం. విశ ప్రవేశనే. దీనియందు పనులుచేయించువారు ప్రవేశింతురు. ౧. సువర్ణకారాదిశిల్పినాం శాలా శిల్పిశాలా-స్వర్ణకారాది శిల్పులయొక్క శాల. ఈ ౨ కంసాలికొట్టముపేళ్లు.

* ప్రపా పానీయశాలికా. ౭

ప్రకర్షేణ పిబంత్యస్యామితి ప్రపా. పా పానే. దీనియందు ఉదకమును మిక్కిలి పానముచేయుదురు. ౧. పానీయస్య జలస్య శాలా పానీయశాలికా- జలముయొక్కయిల్లు. ఈ ౨ చలిపందిరిపేళ్లు.

* మఠ శ్ఛాత్రాదినిలయః-

మఠన్త్యస్మిన్నితి మఠః. మఠ మదనివాసయోః.దీనియందు నివసింతురు. ఛాత్రోఽన్తేవాసీ ఆదిరేషాం తే పరివ్రాజక క్షపణకాదయః, తేషాం నిలయః. ఈ ౨ శిష్యులు సన్న్యాసులు మొదలగువారిగృహము (మఠము) పేళ్లు.

* గఞ్జా తు మదిరాగృహమ్,

గఞ్జంతి శబ్దాయంతేఽస్యామితి గంజా. గజి శబ్దే. దీనియందు కూఁతలు పెట్టుదురు. ౧. మదిరాయా స్సంధానగృహం మదిరాగృహం- మద్యమును చేసియిచ్చునట్టియిల్లు. ఈ ౨ మద్యముచేయు నింటిపేళ్లు.

* గర్భాగారం వాసగృహమ్-

నిర్వాతత్వాత్ గర్భఇవ అగారం గర్భాగారం-గర్భమువలె గాలి లేకయుండునది. ౧. వాసస్య శయనస్య యోగ్యం గృహం వాసగృహం-శయనమునకు యోగ్యమైనయిల్లు. ఈ ౨ పడకటింటిపేళ్లు. గర్భాగార మనఁగా దేవతాగృహమని కొందఱు.

* అరిష్టం సూతికాగృహమ్. ౮

మంత్రాదినా కృతరక్షత్వాత్ గ్రహై ర్నరిష్యతే న హింస్యతే బాలకాదిరత్రేత్యరిష్టం. రిష హింసాయాం. మంత్రాదులచేతఁ జేయఁబడినరక్షణ గలుగుటవలనఁ బిశాచాదులచేత పీడింపఁబడని బాలకాదులు గలిగినది. ౧.సూతికా అభినవసూతికా తస్యాః గృహం సూతికాగృహం-క్రొత్తగా బిడ్డనుగన్న బాలెంతయిల్లు. పా. సూతిగృహం. ఈ ౨ పురుటింటిపేళ్లు.

* వాతాయనం గవాక్షః-

వాతస్య అయనం మార్గో వాతాయనం-వాయువునకుమార్గము. ౧. గవాం కిరణానాం అక్షో వ్యాపారోఽత్రేతి గవాక్షః. అక్షూ వ్యాప్తౌ. గోవులనఁగా కిరణములు, దానివ్యాపారము దీనియందుఁ గలదు. ఈ ౨ గవాక్షిపేళ్లు.

* అథ మణ్డపోఽస్త్రీ జనాశ్రయః,

మణ్డ్యతే జనైరితి మణ్డపః. అ. ప్న. మడి భూషాయాం. జనులచేత నలంకరింపఁబడునది. ౧. జనానామాశ్రయః జనాశ్రయః - జనులకు ఆశ్రయము. ఈ ౨ కొలువుచావడి మొదలైనదానిపేళ్లు. స్త్రీ లుండఁదగిన మండప మని కొందఱు.

* హర్మ్యాది ధనినాం వాసః-

మనో హరతీతి హర్మ్యం. హృఞ్ హరణే. మనస్సును హరించునది. ౧ ధనినాం వాసః - ధనికులయిల్లు. ఆదిశబ్దముచేత అట్టాలకాది నామములుం గలవు. ధనికులగృహముపేరు.

* ప్రాసాదో దేవభూభుజామ్. ౯

ప్రసీద న్త్యస్మిన్నితి ప్రాసాదః. పద్ ౢ విశరణగత్యవసాదనేషు. దీనియందు ప్రసన్నులై యుందురు. ప్రముదితా స్సీదంత్యస్మిన్నితి ప్రాసాదః - దీనియందు సంతుష్టులై యుందురు. దేవగృహమునకును రాజ

గృహమునకును పేరు.

* సౌధోఽస్త్రీ రాజసదనమ్-

సుధాయోగాత్ సౌధః. సుధ యనఁగా సున్నము; అదిగలది.౧. రాజ్ఞాం సదనం రాజసదనం - రాజులయొక్కగృహము. ఈ ౨ రాజగృహము పేళ్లు.

* ఉపకార్యోపకారికా,

ఉప సమీపే క్రియత ఇత్యుపకార్యా - ప్రయాణసమయమందుఁ జేయఁబడునది. పటాదిభిరుపక్రియత ఇత్యుపకార్యా-పటాదులచే నిర్మితమైనది. ౧. ప్రయాణాయ ఉపకరోతీతి ఉపకారికా. డు కృఞ్ కరణే. ప్రయాణముకొఱకు ఉపయోగించునది. ఈ ౨ గుడారము (విడిదియిల్లు) పేళ్లు. సామాన్యముగా రాజగృహముపేళ్లని కొందఱు.

* స్వస్తికః సర్వతోభద్రో నన్ద్యావర్తాదయోఽపి చ. ౧౦
విచ్ఛన్దకః ప్రభేదా హి భవన్తీశ్వరసద్మనామ్,

స్వస్తికాదయ శ్శబ్దాః ఈశ్వరసద్మనాం రాజదేవగృహాణాం ప్రభేదాః ద్వారాళిందాదిరచనావిశేషజన్యాః భేదా భవంతి. ఆదిశబ్దేన రుచక వర్ధమానాదయః. తథా చోక్తం—"స్వస్తిక స్సర్వతోభద్రో రుచకో వర్ధమానకః, నంద్యావర్తాదయశ్చాపి ద్వారాళిందాదిభేదజాః" స్వస్తిక సర్వతోభద్ర నంద్యావర్త విచ్ఛన్దక శబ్దములు, ఆదిశబ్దముచేత రుచకవర్ధమానాదులును రాజదేవగృహములయొక్క ద్వారభేదములవలనను, అళింద భేదములవలనను బుట్టినరచనావిశేషములపేళ్లు. స్వస్తిక్షేమం కరోతీతి స్వస్తికః - శుభమును జేయునది. ఇది తూర్పువాకిలి గలయిల్లు. ౧. సర్వతోభద్ర మస్య సర్వతోభద్రః- అంతట శుభముగలిగినది. ఇది నాలుగువాకిళ్లు గలయిల్లు. ౨. నంద మానంద మావర్తయతీతి నంద్యావర్తః. వృతు వర్తనే, ఆనందమును బ్రవర్తింపఁజేయునది. ఇది పడమటి వాకిలి లేక మిగిలినమూఁడువాకిళ్లుగలయిల్లు. తథాచ సంహితాయాం వరాహమిహిరః—"అపరోఽన్త్యగతోఽలిందః ప్రాంతరగతౌ తదుత్థితౌ చాన్యౌ,తదవధిధృతశ్చాన్యఃప్రాగ్ద్వారం స్వస్తికం శుభదం. అప్రతిషిద్ధాళిందం సమంతతో వాస్తుసర్వతోభద్రం,నృపవిబుధసమూహానాంకార్యం ద్వారై శ్చతుర్భిరపి. నంద్యావర్తమళిందై శ్శాలాకుడ్యా త్ప్రదక్షిణాం

తగ్రైః, ద్వారం పశ్చిమ మస్మిన్ విహాయ శేషాణి కాగ్రాణి. ప్రాక్పశ్చి మావళిందావంత్యగతౌ తదస్థితౌ శేషౌ, రుచకం ద్వారం న శుభ ముత్తరతోఽన్యాని శస్తాని. ద్వారాలిందోఽంత్యగతః ప్రదక్షిణోఽన్య స్తతశ్చాన్యః, శుద్ధశ్చ వర్ధమానో ద్వారం తు న దక్షిణం కార్య" మితి. విశిష్టశ్ఛన్దోఽత్ర విచ్ఛన్దకః. యద్వా విశిష్టాఞ్ఛన్దయతి సాభిలాషా న్కరో తీతి విచ్ఛన్దకః. పా. విచ్ఛర్దకః. ఉత్తమ మైనఛందముగలది. లేక ఉత్త ములకుఁ గోరికఁబుట్టించునది. ఈ ౪ ఈశ్వరగృహభేదములు.

* స్త్ర్యగారం భూభుజా మన్తఃపురం స్యా దవరోధనమ్. ౧౧
శుద్ధాన్త శ్చావరోధశ్చ-

అంత రభ్యంతరం పురం గృహ మంతఃపురం. "అగారే నగరే పుర" మితి రత్నమాలాయాం. పురమనఁగా గృహము. లోపలిగృహము అంతఃపురము. ౧. అవరుధ్యంతే రాజస్త్రియోఽత్ర అవరోధనం. అవరోధశ్చ. రుధిర్ ఆవరణే. రాజస్త్రీలు దీనియందు నిరోధింపఁబడు దురు. ౨. శుద్ధాః పరిశుద్ధాః రక్షకాః అంతే సమీపే అస్యేతి శుద్ధాన్తః- పరిశుద్ధులైనరక్షకులు సమీపమందుఁ గలిగినది. ఈ 3 రాజస్త్రీలుండు గృహముపేళ్లు.

* స్యా దట్టః క్షౌమ మస్త్రియామ్,

అట్టంతే హింస న్త్యత్ర అట్టః. అట్ట అతిక్రమహింసనయోః. దీని యందుఁ బీడింతురు. ౧. క్షువంతి శబ్దాయంతే యోధా అత్ర క్షౌమం. అ. ప్న. టు క్షు శబ్దే. యుద్ధము చేయుటకై వాకిటిమండపముమీఁదఁ గాని కోత్తళముమీఁదఁగాని యుద్ధముచేయువారు దీనియందుఁ గూఁతలు పెట్టుదురు. పా. క్షోమం. ఈ ౨ కట్టినయిండ్ల పేళ్లు. మేడలయొక్క వెనుకప్రక్కఁగట్టిన యింటిపేళ్లని కొందఱు.

* ప్రఘాణ ప్రఘ ణాలిన్దా బహిర్ద్వారప్రకోష్ఠకే. ౧౨

ప్రహన్యతే ఘటాది రనేన ప్రఘాణః. ప్రఘణశ్చ. హన హింసా గత్యోః. కడవ మొదలైనవి దీనిచేత పగులఁగొట్టఁబడును. ప్రవిశద్భిర్జనైః హన్యత ఇతి ప్రఘాణః - ప్రవేశించు జనులచేఁ దన్నఁబడునది. ౧, ౨. అలఙ్క్రియతే భూష్యత ఇత్యలిన్దః. అల భూషణపర్యాప్తివారణేషు. అలంకరింపఁబడునది. పా. ఆళిందః. తథా చ అమరమాలాయాం—

"గృహైకదేశ ఆళిందః ప్రఘాణః ప్రఘణ స్తథే"తి. వాకిలితోట్టికట్టునకు వెలుపల నుండు తలవాకిలిముందర నుండుచావడిపేళ్లు.

* గృహావగ్రహణీ దేహళీ-

గృహమవగృహ్యతే పరిచ్ఛిద్యతే అనయా గృహావగ్రహణీ. ఈ. సీ. గ్రహ ఉపాదానే. గృహముదీనిచేత ఇంతయని వ్యవచ్ఛేదింపఁబడును. ౧. సుధాదినా దిహ్యత ఇతి దేహళీ. ఈ. సీ. దిహ ఉపచయే. సున్నము మొదలైనవానిచేతఁ బూయఁబడునది. దేహం ప్రవేశేన లాతీతి దేహళీ. లా ఆదానే. ప్రవేశముచేత దేహమును గ్రహించునది. ౨. కడపపేళ్లు.

* అఙ్గణం చత్వ రాజిరే,

అంగ న్త్యత్రేతి అంగణం. అగి గతౌ. జనులు దీనిని బొందు దురు. పా. అంగనం. "అంగనం ప్రాంగణే యానే కామిన్యా మంగనామ" తేతి విశ్వప్రకాశః. అంకణమనియుఁ గలదు. ౧. అత్ర స్థిత్వా యాచకైః చత్యత ఇతి చత్వరం. చతే యాచనే. దీనియం దుండి యాచకు లడుగుదురు. ౨. అజంతి క్షిపంతి ధాన్యాదికమత్రే త్యజిరం. అజ గతి క్షేపణయోః. దీనియందు ధాన్యాదులఁ జల్లుదురు. ఈ 3 ముంగిలిపేళ్లు.

* అధస్తాద్దారుణి శిలా-

శాల్యతే శ్లాఘ్యత ఇతి శిలా. శాల శ్లాఘాయాం. కొనియాడఁ బడునది. 'శిలా ద్వారాదధ స్తమ్భదృషదోశ్శిలముంఛక' ఇత్యజయః. ద్వారస్తంభముక్రింద నడ్డముగానున్న త్రొక్కుడుపలక (బురదపట్టె) పేరు.

* నాసా దారూపరి స్థితమ్. ౧3

గృహస్య నాసికేవ తిష్ఠతీతి నాసా - ఇంటికి ముక్కువలె నుండు నది. "నాసా ద్వారోర్ధ్వకాష్ఠే స్యా న్నాసికాయాం చ కీర్తి"తే త్యజయః. ౧. ఆశిలమీఁద ద్వారస్తంభముల నడుమ నడ్డముగానున్న కొయ్యపేరు. ద్వారముమీఁదనున్న మాను (లక్ష్మీపట్టె) పేరని కొందఱు. మేడలు మొదలగువానియందలి మఱుఁగువాకిలి పేళ్లని కొందఱు.

* ప్రచ్ఛన్న మన్తర్ద్వారం స్యాత్ -

ప్రచ్ఛాద్యత ఇతి ప్రచ్ఛన్నం. ఛద అపవారణే. కప్పఁబడునది. ౧. అంతఃస్థితం ద్వారమంతర్ద్వారం-లోపలివాకిలి. ఈ ౨ లోపలివాకిలిపేళ్లు.

* పక్షద్వారం తు పక్షకః,

పక్షే పార్శ్వే ద్వారం - పార్శ్వమునందుండునట్టివాకిలి. గృహస్య పక్షే పార్శ్వే క్రియత ఇతి పక్షకః-గృహముయొక్క పార్శ్వమునందుఁ జేయఁబడునది. ఈ ౨ దిడ్డివాకిలిపేళ్లు.

* వలీకనీవ్రే పటలప్రాన్తే-

వలతి సంవృణోతి కుడ్యమితి వలీకం. వల సంవరణే. గోడను గప్పునది. ౧. నిశ్చయేన వ్రియతే అనేనేతి నీవ్రం. వృఞ్ వరణే. నిశ్చయముగాఁ గప్పఁబడునది. ౨. పటలస్య ప్రాంతఃపటలప్రాంతః - కప్పుయొక్క కొన. ఈ 3 చూరుకొణిగపేళ్లు.

* అథ పటలం ఛదిః. ౧౪

పటకార్యం లాతీతి పటలం. లా దానే. కోకయొక్క ప్రయోజనము నిచ్చునది. ౧. ఛాద్యతే అనేనేతి ఛదిః. స. న. ఛద అపవారణే. దీనిచేత నిల్లు కప్పఁబడును. ఈ ౨ కప్పుపేళ్లు.

* గోపానసీ తు వలభీచ్ఛాదనే వక్రదారుణి,

గోపాయతీతి గోపా. గుపూ రక్షణే. నాసేవ నాసా. గోపాచాసౌ నాసాచ గోపానసీ. ఈ. సీ. ఇంటికి కప్పైననాసికవలె నుండునది. ౧.వలతి సంవృణోతీతి వలభీ. ఈ. సీ. వల సంవరణే. కప్పుకొనియుండునది. ఈ ౨ కొణిగెకు ఆధారమైనపట్టె దానిని గప్పుచున్న వంకరవ్రాకు గోపానసి యనంబడును. గృహమునకు కప్పైనవక్రదారువు పేళ్లని కొందఱు.

* కపోతపాలికాయాం తు విటఙ్కం పుంనపుంసకమ్. ౧౫

కపోతా న్పాలయతీతి కపోతపాలికా. పాల రక్షణే. కపోతములనఁగాఁ బావురములు. వానిని రక్షించునది. ౧. వీఁ పక్షిణః టంకయతి బధ్నాతీతి విటంకం. అ. పు. టకి బంధనే. పక్షులను బంధించునది. ఈ ౨ మేడలు మొదలైన విహారస్థానములయందు చతురములైనపక్షులుండెడు వ్రాఁకుపేళ్లు.

* స్త్రీ ద్వా ర్ద్వారం ప్రతీహారః-

వార్యతే నూతనపురుషోఽత్ర ద్వాః. ర. సీ. ద్వారం చ. వృఞ్ ఆవరణే. క్రొత్తఁగా వచ్చినవారు దీనియందు నివారింపఁబడుదురు. ద్వాశ్శబ్దము రేఫాంతస్త్రీలింగము. ౧, ౨. ప్రతిహ్రియంతే రుధ్యంతే జనా

అనేనేతి ప్రతీహారః. హృఞ్ హరణే. దీనిచే జనులు అడ్డగింపఁ బడుదురు. ఈ 3 వాకిటిపేళ్లు.

* స్యా ద్వితర్దిస్తు వేదికా,

శ్రమం వితర్దయతీతి వితర్దిః. ఇ-సీ. తర్ద హింసాయాం. బడలికను జెఱుచునది. ౧. విదంత్యస్యామితి వేదికా. విద జ్ఞానే. దీనియందుండి అన్నిటిని నెఱుఁగుదురు. పథికై ర్విద్యతే లభ్యతేవా వేదికా. విద్ ౢ లాభే. తెరువరులచేఁ బొందఁబడునది. ఈ ౨ అరుఁగుపేళ్లు.

* తోరణోఽస్త్రీ బహిర్ద్వారమ్-

మంగళార్థం త్వరితా భవంత్యత్ర తోరణం. తుర త్వరణే. మంగళములకొఱకు దీనియందు త్వరితులగుదురు. ౧. ద్వారాద్బహిః బహిర్ద్వారం-పుష్పమాలికాదులు గట్టుటకయి గృహములకు వెలుపల స్తంభద్వయముచేత ద్వారమువలెఁ గట్టఁబడునది తోరణ మనంబడును.

* పురద్వారం తు గోపురమ్. ౧౬

గోప్యతే శూరై రితి గోపురం గుపూ రక్షణే. శూరులచే రక్షింపఁబడునది. ఈ ౧ పట్టణమువాకిలి పేరు.

* కూటం పూర్ద్వారి యద్ధస్తినఖ స్తస్మిన్-

హస్తినఖ ఇవ తిష్ఠతీతి హస్తినఖః - ఏనుఁగుగోరువలె నుండునది. ఈ ౧ పట్టణమువాకిట గొబ్బున శత్రువులు రాకుండునట్లు నిమ్నోన్నతముగా వేసినమట్టిదిన్నె పేరు.

* అథ త్రిషు,

కవాట మరరం తుల్యే-

కం వాతం వాటయతీతి కవాటం. అ.త్రి. గాలిని నిలుపునది. పా. ప్రవిశతాం కం శిరః పాటయతీతి కపాటం. పట భేదనే. ప్రవేశించువారి శిరమును భేదించునది. కై ర్వాతైః పాటయతి భాషత ఇతి కపాటం. పట శబ్దే. వాయువుచేత శబ్దించునది. ౧ ఇయర్తి యాతాయాత ప్రకారేణే త్యరరం. అ. త్రి. ఋ గతౌ. ఇట్టట్టు చలించునది. ౨. పుల్లింగమైనపుడు అరరి యని ఇకారాంతము. తథాచ.—"ప్రేర్యంతేఽమీ పర మరరయో హర్మ్యవాతాయనానా" మితి కప్పిణాభ్యుదయః. ౨ తలుపుపేళ్లు.

* తద్విష్కమ్భోఽర్గలం ననా. ౧౭

విష్కభ్నోతి బధ్నాతీతి విష్కంభం. ష్కభి ప్రతిబంధే. తలుపు నడ్డగించునది. ౧. అరేణ కర్షణేన గళతీత్యర్గళం. స్న. గళ అవస్రంసనే. తీయునపుడు జాఱివచ్చునది. ఈశబ్దము పుల్లింగంబును గలదు. తథాచ రభసః—"అర్గళం త్రిషు కల్లోలే దండే చాంతః కవాటయో" రితి. గడియ మ్రానిపేరు.

* ఆరోహణం స్యా త్సోపానమ్-

ఆరోహంత్యనేనే త్యారోహణం. రుహ బీజజన్మని ప్రాదుర్భావే చ. దీనిచేత ఉన్నతస్థలము నెక్కుదురు. ౧. సహ ఉపానమం త్యస్మిన్నితి సోపానం. ణము ప్రహ్వత్వే శబ్దే. దీనియందు ఎక్కునప్పుడు దిగునపుడును ఇంచుకంత వంగుదురు. ఈ ౨ మెట్టుపేళ్లు.

* నిఃశ్రేణి స్త్వధిరోహిణీ,

నిశ్చయేన శ్రయంతి ఉన్నతస్థలమనయేతి నిశ్శ్రేణిః. ఇ. స. శ్రిఞ్ సేవాయాం. దీనిచేత ఉన్నతస్థలమును నిశ్చయముగాఁ బొందుదురు. ౧. అధిరోహంత్యనయేతి అధిరోహిణీ. ఈ. సీ. రుహ బీజజన్మని ప్రాదుర్భావే. దీనిచేత ఉన్నతస్థలము నెక్కుదురు. ఈ ౨ నిచ్చెనపేళ్లు.

* సంమార్జనీ శోధనీ స్యాత్.

సమ్మృజ్యతే అనయేతి సమ్మార్జనీ. ఈ. సీ. మృజూ శుద్ధౌ. దీనిచేత లెస్సగా స్థలము శుద్ధిచేయఁబడును. ౧. శుధ్యతే అనయేతి శోధనీ. ఈ. సీ. శుధ శౌచే. దీనిచేత శోధింపఁబడును. ఈ ౨ చీఁపురుకట్టపేళ్లు. ౧౮

* సంకరోఽవకర స్తయా.

క్షిప్తే-

సంకీర్యతే అవకీర్యత ఇతి సంకరః, అవకరశ్చ. కౄ విక్షేపే. పాఱఁజల్లఁబడునది. ఈ ౨ చీఁపురుకట్టచేఁ దుడువఁబడిన కసవు దుమ్ము మొదలైనవానిపేళ్లు.

* ముఖం నిఃసరణమ్-

గృహస్య ముఖప్రాయత్వాత్ ముఖం - గృహమునకు ముఖమువంటిది. ౧. గృహాత్ నిస్సరంత్యనేనేతి నిస్సరణం. సృ గతౌ. గృహమునుండి దీనిచేత వెడలుదురు. ఈ ౨ ఇంటివాకిటనుండెడు ప్రదేశముపేళ్లు.

* సంనివేశో నికర్షణమ్,

సమంతా న్నివిశంత్యత్ర సన్నివేశః. విశ ప్రవేశనే. అంతట సంచారార్థమై దీనియందుఁ బ్రవేశింతురు. ౧. నివృత్తం కర్షణ మత్ర నికర్షణం. కృష విలేఖనే. దీనియందు దున్నుట లేదు. ఈ ౨ పట్టణము చుట్టు వాఱిన బయలుపేళ్లు.

* సమౌ సంవసథగ్రామౌ-

సంవసంత్యత్ర సంవసథః. వస నివాసే. దీనియందు లెస్సగా నుందురు. ౧. గ్రస్యతే భుజ్యత ఇతి గ్రామః. గ్రసు అదనే. ప్రాణులచేత భుజింపఁబడునది. ఈ ౨ గ్రామముపేళ్లు.

* వేశ్మభూ ర్వాస్తు రస్త్రియామ్. ౧౯

వేశ్మనో భూః వేశ్మభూః-ఇంటియొక్క భూమి. ౧. వసం త్యస్మిన్నితి వాస్తుః. ఉ. న్న. వస నివాసే. దీనియం దుండుదురు. ఈ ౨ ఇల్లు గట్టఁదగిన భూమిపేళ్లు.

* గ్రామాన్త ముపశల్యం స్యాత్-

గ్రామస్య అంతం గ్రామాంతం - గ్రామముయొక్క సమీపము. ౧. ఉపగతః శల్యః కీలకో యస్య ఉపశల్యం-నేల గుఱుతు దెలియుటకుఁగాను సమీపమందు శిలగలిగినది. ఈ ౨ గ్రామసమీపప్రదేశముపేళ్లు.

* సీమ సీమే స్త్రియా ముభౌ,

సీయతే బధ్యత ఇతి సీమా. న. సీ. సీమా చ. ఆ. సీ షిఞ్ బంధనే. ఇంత మేర యని కట్టఁబడునది. ఈ ౨ పొలిమేరగుఱుతుపేళ్లు.

* ఘోష ఆభీరపల్లీ స్యాత్-

ఘోషంతి గావోఽత్ర ఘోషః. ఘుషిర్ అవిశబ్దనే శబ్దే చ. దీనియందు గోవులు ఘోషించును. ౧. ఆబిభ్యతి; అభితః గాః ఈరయంతీతివా ఆభీరాః గోపాః, తేషాం పల్లీ ఆభీరపల్లీ. ఈ. సీ. ఞిభీ భయే. ఈర ప్రేరణే. వెఱచువారుగాని గోవులనంతట ప్రేరేపించువారుగాని ఆభీరులు, అనఁగా గొల్లలు వారిపల్లె. ఈ ౨ గొల్లపల్లెపేళ్లు.

* పక్కణః శబరాలయః. ౨౦

పచ్యతే కదన్నమత్రేతి పక్కణః. డు పచష్ పాకే. కుత్సితాన్నము దీనియందుఁ బాకము చేయఁబడును. ౧. శబంతే భ్రమంతీతి శబరాః,

శబ భ్రమణే. తేషామాలయశ్శబరాలయః - భ్రమించువారు శబరులు; వారికి ఆలయము శబరాలయము. ఈ ౨ బోయపల్లెపేళ్లు.

శైలవర్గము.

* మహీధ్ర శిఖరిక్ష్మాభృ దహార్య ధర పర్వతాః,
అద్రి గోత్ర గిరి గ్రావాచల శైల శిలోచ్చయాః. ౧

మహీం కీలభూతో ధరతీతి మహీధ్రః. ధృఞ్ ధరణే. భూమిని చీలవలె నుండి ధరించునది. ౧. శిఖరాణ్యస్య సన్తీతి శిఖరీ. న. పు. శిఖరములు గలది. ౨. క్ష్మాం బిభర్తీతి క్ష్మాభృత్. త. పు. డు భృఞ్ ధారణపోషణయోః. భూమిని ధరించునది. ౩. హర్తుమశక్యః అహార్యః. హృఞ్ హరణే. హరింప నశక్యమైనది. ౪. ధరతి భువం ధరః. ధృఞ్ ధరణే. భూమిని ధరించునది. ౫. పర్వాణి సంధయోఽస్య పర్వతః- సంధులు గలిగినది. ౬. నరాణా ముపజీవనీయత్వాత్ అద్యత ఇత్యద్రిః. ఇ. పు. అద భక్షణే. ఫలమూలద్వారమున నరులచేత భక్షింపఁబడునది. ౭. గాం భువం త్రాయత ఇతి గోత్రః. త్రైఙ్ పాలనే. భూమిని రక్షించునది. ౮. కాలేన గీర్యత ఇతి గిరిః. ఇ. పు. గ్రావా చ న. పు. గౄ నిగరణే. కాలముచేతఁ జెఱుపఁబడునది. ౯, ౧౦. న చలతీత్యచలః. చల కంపనే. చలింపనిది. ౧౧. శిలా అత్ర సంతీతి శైలః-శిలలు దీనియందుఁ గలవు. ౧౨. శిలానాముచ్చయః శిలోచ్చయః-శిలలయొక్క సమూహము. ఈ ౧౩ కొండపేళ్లు.

* లోకాలోక శ్చక్రవాళః-

అస్యాభ్యంతరం సూర్యకిరణైః ప్రకాశ్యతే న బాహ్యమితి ప్రకాశా, ప్రకాశతయా లోక్యతే న లోక్యత ఇతి చ లోకాలోకః. లోకృ దర్శనే. ఈపర్వతముయొక్క లోపలిపార్శ్వము సూర్యకిరణములచేత ప్రకాశించును. వెలుపలి పార్శ్వము ప్రకాశింపదు గనుక కొంత చూడఁబడునదియు, కొంత చూడఁబడనిదియు నగుటచే లోకాలోకము. ౧. చక్రాకారేణ వలతే సంవృణోతీతి చక్రవాళః. వల సంవరణే. చక్రాకారమున భూమినిఁ జుట్టియుండునది. ఈ ౨ భూమికి కోటవలె చుట్టువాఱి యుండుపర్వతముపేళ్లు.

* త్రికూట స్త్రికకు త్సమౌ,

త్రయః కూటాః శిఖరాణి యస్య స త్రికూటః. త్రయః కకుదో యస్య త్రికకుత్. ద. పు. మూఁడుశిఖరములు గలది. ఈ ౨ త్రికూటపర్వతముపేళ్లు.

* అస్తస్తు చరమక్ష్మాభృత్-

అస్త మనుపలబ్ధిం గ్రహనక్షత్రాణాం కరోతీతి అస్తః - గ్రహనక్షత్రములకు అప్రకాశమును గలిగించునది. ౧. చరమః పశ్చిమః సచాసౌ క్ష్మాభృచ్చ చరమక్ష్మాభృత్. త. పు. పడమటిదిక్కుననుండు కొండ. ఈ ౨ అస్తమయపర్వతముపేళ్లు.

* ఉదయః పూర్వపర్వతః. ౨

ఉద్యన్తి గ్రహాః సూర్యాదయ అస్మాత్ ఉదయః. ఇణ్ గతౌ. దీనియందు సూర్యాదులు ఉదయింతురు. ౧. పూర్వశ్చాసౌ పర్వతశ్చ పూర్వపర్వతః - తూర్పుదిక్కున నుండెడు పర్వతము. ఈ ౨ ఉదయపర్వతముపేళ్లు.

* (హిమాలయోఽద్రిరాజ స్స్యా న్మలయ శ్చన్దనాలయః)
హిమవా న్నిషధో విన్ధ్యో మాల్యవా న్పారియాత్రకః,
గన్ధమాదన మన్యే చ హేమకూటాదయో నగాః. ౩

హిమమస్యాస్తీతి హిమవాన్. త. పు. మంచుగలిగినది. ఇది కింపురుషవర్షమునకు దక్షిణమందు మేరయై యుండునది. ౧. నిషీదంతి సురా అత్రేతి నిషధః. షద్ ౢ విశరణగత్యవసాదనేషు. సురలు దీనియందుందురు. ఇది హరివరమనెడు వర్షమునకు ఉత్తరమందు బాలసూర్యప్రకాశమైయుండును. ౧. అగస్త్యేన విద్ధత్వాత్ వింధ్యః. వ్యధ తాడనే. అగస్త్యునిచే వ్యథఁబొందినది. అది భారతవర్షమందుండుకులపర్వతము. సూర్యపదవీం విధ్యతీతివా వింధ్యః - సూర్యగమనము నడ్డగించినది. ౧. మాల్యాకారతాఽస్యాస్తీతి మాల్యవాన్; మాల్యమనఁగాఁ బూలదండ. అట్టిఆకారముగలది ఇదియే క్రౌంచపర్వతము. ఇది మేరుపర్వతమునకుఁ బడమట గంధమాదనసమప్రమాణమై యుండును. ౧. పరితో యాత్రాగమన మస్యాస్తీతి పారియాత్రకః-చుట్టువాఱ నడచుట గలిగినది. అది

భారతవర్షమందు కులపర్వతము. ౧. గన్ధేన మాదయతి హర్షయతీతిగంధమాదనం. మదీ హర్షగ్లపనయోః. పుష్పగంధముచేత సంతోషింపఁజేయునది. అయం పుల్లింగేఽపి. "సుగంధిర్గంధమాదన" ఇతి కాళిదాసప్రయోగాత్. ఇది మేరుపర్వతమునకుఁ దూర్పున నుండునది. ౧. హేమమయాః కూటా అస్య హేమకూటః - బంగారుశిఖరములు గలది. అది కింపురుషవర్షమునకు నుత్తరమున నుండునది. ౧. ఆదిశబ్దముచేత మలయదర్దురములు మొదలైన మఱికొన్ని పర్వతములు గలవు. ప్రత్యేకము తమతమ నామములచేతనే ప్రసిద్ధములైన పర్వతముల పేళ్లు.

* పాషాణ ప్రస్తర గ్రావోప లాశ్మాన శ్శిలా దృషత్,

వస్తూని పినష్టి చూర్ణయతీతి పాషాణః. పిష్ఌ సంచూర్ణనే. వస్తువులను చూర్ణముచేయునది. ౧. స్తృణాతి ఆచ్ఛాదయతి భువమితి ప్రస్తరః. స్తృఞ్ ఆచ్ఛాదనే. భూమిని గప్పునది. ౨. ఆతపాదిభిస్తప్తస్సన్ జలం గిరతీతి గ్రావా. న. పు. గౄనిగరణే. ఎండచేఁ గ్రాఁగినదై జలమును గ్రహించునది. 3. ఉపలాతి భినత్తి వస్తూనీతి ఉపలః. లా ఆదానే. వస్తువుల ఖండించునది. ౪. అశ్నుతే వ్యాప్నోతి భువమశ్మా. న. పు. అశూ వ్యాప్తౌ. భూమిని వ్యాపించునది. ౫. శినోతి తనూకరోతి ఆయుధమితి శిలా. శిఞ్ నిశాతనే. ఆయుధమును గృశింపఁజేయునది. ౬. దృణాతీతి దృషత్. ద. స్త్రీ. దౄ హింసాయాం. హింసించునది. పా. దృశత్. ఈ ౭ ఱాతిపేళ్లు.

* కూటోఽస్త్రీ శిఖరం శృఙ్గమ్-

కూట్యతే దహ్యతే సూర్యదావాభ్యాం కూటః. అ. ప్న. కూట దాహే. సూర్యదావాగ్నులచేత దహింపఁబడునది. ౧. శిఖేవాగ్రశిలా అస్యాస్తీతి శిఖరం. అ. ప్న. శిఖవంటి కొనఱాయిగలది. "సారాంధకారశిఖరసహస్రాంగారతోరణా" ఇతి పున్నపుంసకాధికారే చంద్రగోమినా పఠితత్వాత్ శిఖరశబ్దస్య పుంస్త్వమపి. ౨. శృణాతి హినస్తీతి శృంగం. శౄ హింసాయాం. హింసించునది. ఈ 3 పర్వతశిఖరము పేళ్లు.

* ప్రపాతస్తు తటో భృగుః. ౪

ప్రపతంత్యస్మాదితి ప్రపాతః. పత్ఌ గతౌ. దీనినుండి పడుదురు. ౧. తటతీతి తటః. తట ఉచ్ఛ్రాయే. ఉన్నతమైనది. ౨. భ్రజ్యతే తప్యతే

సూర్యాగ్ని తేజసా భృగుః. ఉ పు. భ్రస్జ పాకే. సూర్యాగ్ని తేజస్సులచేతఁ దపింపఁజేయఁబడునది. ఈ 3 కొండచఱియ పేళ్లు.

* కటకోఽస్త్రీ నితమ్బోఽద్రేః-

కట త్యావృణోతీతి కటకః. కటే వర్షావరణయోః. పర్వతము చుట్టువాఱి యుండునది.౧.పర్వతస్య నితంబప్రాయత్వాన్నితంబః-పర్వతమునకు నడుమువంటిది నితంబము. ఈ ౨ కొండనడుము (మేఖల) పేళ్లు.

* స్నుః ప్రస్థస్సాను రస్త్రియాః,

స్నాతీతి స్నుః. ఉ. పు. ష్ణా శౌచే. పవిత్రమైనది. స్నాతి జలమితి స్నుః. జలమును స్రవించునది. ౧. ప్రతిష్ఠంతేఽస్మిన్ సమభూభాగత్వాత్ప్రస్థః. అ. ప్న. ష్ఠా గతినివృత్తౌ. సమభూమియాటవలన మిక్కిలి దీనియందు వసింతురు. ౨. సనోతి సుఖం దదాతీతి సానుః. ఉ. ప్న. షణు దానే. సుఖము నిచ్చునది. ఈ 3 పర్వతముమీఁది సమభూమి పేళ్లు.

* ఉత్సః ప్రస్రవణమ్-

ఉనత్త్యంభసా ఉత్సః. ఉందీ క్లేదనే. జలముచేఁ గదియునది. ౧. ప్రస్రవంత్యాపోఽస్మాదితి ప్రస్రవణం. స్రు గతౌ. దీనియం దుదకము జాఱును. ఈ ౨ కొండయూట పేళ్లు.

* వారిప్రవాహో నిర్ఝరో ఝరః. ౫

నిర్ఝర్యతే కాలేన స్వల్పో భవతీతి నిర్ఝరః. ఝరశ్చ. ఝౄష్ వయోహానౌ. కాలక్రమముచేత స్వల్పమైపోవునది. పా. ఝరీ. ౧, ౨. కొండలయందుఁ బుట్టినజలప్రవాహము (సెలయేరు) పేళ్లు. ఈ ౫ ను పర్యాయము లని కొందఱు.

* దరీ తు కందరో వా స్త్రీ-

దీర్యతే దరీ. ఈ. స్త్రీ. దౄ విదారణే - ఛేదింపఁబడినది. ౧. కేన జలేన దీర్యత ఇతి కందరః.ప్న.దౄ విదారణే - జలముచేత వ్రక్కలింపఁబడునది. ౨. కృత్రిమమైన (మనుజులుద్రవ్విన) గృహాకారమైనపర్వత బిలము పేళ్లు.

* దేవఖాతబిలే గుహా,

గహ్వరమ్-

దేవైః ఖాతం- దేవతలచేఁ ద్రవ్వఁబడినది. ౧. బిల్యత ఇతి బిలం.

బిల భేదనే. భేదింపఁబడునది. ౨. దేవఖాతం చ తద్బిలం చ దేవఖాతబిలం. తస్మిన్ గుహా గహ్వరశబ్దౌ వర్తేతే. అని రెండవపక్షమందు. గుహాత్యంధకారమితి గుహా. గుహూ సంవరణే. అంధకారము నాక్రమించియుండునది. 3. గతిం హ్వారతీతి గహ్వారం. హ్వృ కౌటిల్యే. శైలగమనమును కుటిలముగాఁ జేయునది. ఈ 3 అకృత్రిమమైన (దేవతలచేఁ ద్రవ్వఁబడిన) కొండయొక్క బిలముపేళ్లు.

* గణ్డశైలాస్తు చ్యుతాః స్థూలోపలా గిరేః. ౬

భూకంపాదినా గిరేశ్చ్యుతా మహోపలాః గండశైలా ఇత్యుచ్యంతే - భూకంపాదులవలనఁ బర్వతమునుండి జాఱిన దొడ్డరాళ్లు గండశైలము లనంబడును. గండా ఇవ శైలాః గండశైలాః-కపోలములవలె వెడల్పులై నునుపులైనశైలములు. గండాఃస్థూలాఃశైలావా గండశైలాః-స్థూలములైనశైలములు. కొండలమీఁదనుండి దొర్లిన పెద్దగుండ్లపేళ్లు.

* ఖనిః స్త్రియా మాకర స్స్యాత్-

ఖన్యతే రత్నాదికమత్రేతి ఖనిః. ఇ - సీ. ఖను అవదారణే. రత్నములు మొదలైనవి దీనియందుఁ ద్రవ్వఁబడును. పా. ఖాని: 'ఆకరస్తు ఖనిః ఖాని' రితి వ్యాడిః. ౧. ఆకీర్యంతే లోహాదయోఽత్రాకరః. కౄ విక్షేపే. లోహాదులు దీనియందుఁ జల్లఁబడును. ఈ ౨ జేగుఱు, లోహము, రత్నములు మొదలైనవి పుట్టుగనిపేళ్లు.

* పాదాః ప్రత్యన్తపర్వతాః,

అద్రేః పాదా ఇవాధస్థితత్వా ద్ధారణాచ్చ పాదాః-పర్వతము లకు పాదములవలె క్రిందనుండునవి. పద్యంత ఇతిపాదాః. పద గతౌ. పొందఁబడునవి. ౧. ప్రత్యంతే సమీపే పర్వతాః ప్రత్యంతపర్వతాః-సమీపమందుండునవి. ఈ ౨ కొండసమీపమునందు చుట్టువాఱనుండెడు చిన్నతిప్పలపేళ్లు.

* ఉపత్యకాద్రే రాసన్నా భూమి రూర్ధ్వ మధిత్యకా. ౭

పర్వతము క్రిందనున్న సమీపభూమి ఉపత్యకయనంబడును. పర్వతముమీఁదనున్న భూమి అధిత్యక యనంబడును. ఉపసమీపే భూమిరుపత్యకా - పర్వతముయొక్క సమీపభూమి. ౧. ఊర్ధ్వప్రదేశస్థా భూమిరధిత్యకా-పర్వతముమీఁదనుండెడు భూమి.ఈ ౨ పర్వతమునకు క్రిందను

మీఁదను చేరియుండు భూములపేళ్లు.

* ధాతు ర్మనశ్శిలా ద్యద్రే ర్గైరికం తు విశేషతః,

హరితాళాది రశ్మవికారో ధాతు రిత్యుచ్యతే - మనశ్శిల హరిదళము గంధకము మొదలైన శిలావికారములన్నియు సామాన్యముగా ధాతువు లనంబడును. విశేషధాతు ర్గైరిక మిత్యుచ్యతే - విశేషధాతువు గైరిక మనంబడును. ధత్తే మిథో వ్యావర్తకం ధర్మం ధాతుః. ఉ. పు. డుధాఞ్ ధారణపోషణయోః. పరస్పరము భేదమైనధర్మమును ధరించునది. ౧. గిరౌ భవం గైరికం - పర్వతమునందుఁ బుట్టినది. ౨. ఆదిశబ్దేన సువర్ణాదయో గృహ్యంతే. "సువర్ణరౌప్యతామ్రాశ్మ హరితాళ మనశ్శిలాః, గైరికాంజనకాంస్యాది లోహసీసా స్సహింగుళాః. గంధకోఽభ్రకమిత్యాద్యా ధాతవో గిరిసంభవా" ఇతి. ధాతువులపేళ్లు.

* నికుఞ్జ కుఞ్జౌ వా క్లీబే లతాదిపిహితోదరే. ౮

కౌ వజనీతి కుఞ్జః. నికుఞ్జశ్చ. ప్న. జనీ ప్రాదుర్భావే. భూమియందుఁ బుట్టినది. లతాదిపిహితోదరే. ఈ ౨ తీఁగెలు మొదలగువానిచేఁ గప్పఁబడి యింటివలె నుండు పొదపేళ్లు.

వనౌషధివర్గము.

* అటవ్యరణ్యం విపినం గహనం కాననం వనమ్,

అటం త్యస్యాం మృగయార్థ మి త్యటవీ. ఈ. సీ. దీనియందు వేఁటకొఱకు సంచరింతురు. ౧. ఇయర్తి మృగాదిరత్ర అరణ్యం. ఋ గతౌ. మృగాదులు దీనియందుఁ దిరుగును. ౨. వేపంతే భయాదత్రేతి విపినం. టు వేపృ కంపనే. భయముచేత దీనియందు వడఁకుదురు. 3. గాహ్యతఇతిగహనం. గాహూ విలోడనే. దుష్టమృగములచేఁ గలఁచఁబడునది. ౪. కంజల మననం ప్రాణన మస్య కాననం. అన ప్రాణనే. జలమే ప్రాణముగాఁ గలది. కన్యతే గమ్యత ఇతి వా కాననం. కన దీప్తికాంతిగతిషు. పొందఁబడునది. ౫. వన్యతే సేవ్యత ఇతి వనం. వన షణ సంభక్తౌ. జనులచే నాశ్రయింపఁబడునది. ఈ ౬ అడవిపేళ్లు. కానన వనశబ్దములు దట్టమైన వృక్షలతాదులు గలప్రదేశమాత్రమునకెల్ల పేళ్లని కొందఱు.

* మహారణ్య మరణ్యానీ-

మహదరణ్యం మహారణ్యం. అరణ్యానీ చ. ఈ. సీ. మహత్తైన అరణ్యము. ఈ ౨ పెద్దయడవిపేళ్లు.

* గృహారామస్తు నిష్కుటః. ౧

గృహే ఆరామః గృహారామః - గృహమందలి తోఁట. ౧. కూటాత్ గృహాత్ నిర్గతః నిష్కుటః. కూట మనఁగా గృహము; దాని వెలుపల నుండునది. ఈ ౨ ఇంటిచేరువ నున్నతోఁటపేళ్లు.

* ఆరామ స్స్యా దుపవనం కృత్రిమం వనమేవ యత్,

ఆరమన్త్యత్ర ఆరామః - ఇందు క్రీడింతురు. ౧. ఉపగతం వనం ఉపవనం. ౨. ప్రాదయో గతాద్యర్థే ఇతి సమాసః. యత్ కృత్రిమం వనం తదేవ. ఈ ౨ మనుష్యులు వేసి పెంచినతోఁటపేళ్లు.

* అమాత్యగణికాగేహోపవనే వృక్షవాటికా. ౨

వటతీతి వాటికా, వృక్షాణాం వాటికా వృక్షవాటికా. వట వేష్టనే. పరివేష్టించియుండునది గనుక వాటిక, అనఁగా పఙ్క్తి. వృక్షములయొక్కయు పఙ్క్తి. ౧. మంత్రియొక్కయు బోగముదానియొక్కయు నిండ్లయందలి తోఁటపేరు.

* పుమా నాక్రీడ ఉద్యానం రాజ్ఞ స్సాధారణం వనమ్,

ఆక్రీడంతి జనాః అస్మిన్నితి ఆక్రీడః. క్రీడృ విహారే. దీనియందు సర్వజనులును గ్రీడింతురు. ౧. ఉద్యాంత్యస్మిన్ని త్యుద్యానం. యాప్రాపణే. జనులు దీనియందుఁ జేరుదురు. ఈ ౨ ఎల్లరు విహరింపఁదగిన రాజు క్రీడోద్యానముపేరు. 3

* స్యా దేతదేవ ప్రమదావన మంతఃపురోచితమ్.

ప్రమదానాం వనం ప్రమదావనం - స్త్రీలయొక్కవనము. పా. ప్రమదవనం. 'ప్రమదవనోపకంఠనలినీషు లతాభవనేషు భూయః' 'చారకర్మణినిష్ణాతః ప్రవిష్టః ప్రమదావన' మిత్యుభయత్రోదాహరణం. ఈ ౧ రాజుయొక్క అంతఃపురస్త్రీలుమాత్రము విహరించుతోఁటపేరు.

* వీథ్యాళి రావళిః పఙ్క్తిః శ్రేణీ-

విథ్యతేఽత్ర వీథీ. విథృయాచనే. దీనియందు యాచింతురు. ౧. అలతి భూషయతీ త్యాళిః. అల భూషణ పర్యాప్తివారణేషు. అలంక

రించునది. ౨. ఆవలతే సంవృణోతీత్యావళిః. వల సంవరణే. చుట్టుపాటియుండునది. 3. పచ్యతే వృక్షాద యోఽనయేతి పఙ్క్తిః. పచి వ్యక్తీకరణే. దీనిచేత వృక్షాదులు వ్యక్తములుగాఁ జేయఁబడును. ౪. శ్రియతే స్వశోభయేతి శ్రేణీ. శ్రిఞ్ సేవాయాం. ఒప్పిదముచే నాశ్రయింపఁబడునది. ఈ ౫ నడుమ సందులు గలపంక్తిపేళ్లు.

* లేఖాస్తు రాజయః,

లిఖ్యంతఇతి లేఖాః. లిఖ అక్షరవిన్యాసే. అక్షరపఙ్క్తివలె లిఖింపఁబడునది. ౧. రాజంతే రాజయః. ఇ. సీ. రాజృ దీప్తౌ. ప్రకాశించునది. ఈ ౨ క్రిక్కిఱిసినపంక్తిపేళ్లు.

* వన్యా వనసమూహే స్యాత్-

వనానాం సమూహో వన్యా. వనములయొక్క సమూహము. ఈ ౧ వనసమూహముపేరు.

* అఙ్కురోఽభినవోద్భిది. ౪

అఙ్క్యతే లక్ష్యత ఇత్యంకురః. అకిలక్షణే. కానఁబడునది. పా. అంకూరః. 'అంకూర శ్చాంకురః ప్రోక్త' ఇతి హలాయుధః. తథా చాశ్వచరితే వసంతరాజః—'అంకూరితే పల్లవితే సపుష్పే ఫలాన్వితే భూరుహిసారమేయ' ఇతి. ౧. ఉద్భినత్తి భువం బీజం చ ఉద్భిత్. ద. పు. భూమిని గాని బీజమునుగాని ఛేదించునది. ఈ ౨ క్రొత్తగా మొలచినమొలకపేళ్లు.

* వృక్షో మహీరుహ శ్శాఖీ విటపీ పాదప స్తరుః,

అనోకహః కుటస్సాలః పలాశీ ద్రు ద్రుమాగమాః. ౫

వృశ్చ్యతే ఛిద్యత ఇతివృక్షః. ఓవ్రశ్చూ ఛేదనే. ఛేదింపఁబడునది. ౧. మహ్యాం రోహతీతి మహీరుహః. రుహబీజజన్మని ప్రాదుర్భావేచ. భూమియందు మొలచునది. ౨. శాఖాః అస్య సంతీతి శాఖీ. న. పు. కొమ్మలు గలిగినది. 3. విటపాః అస్య సంతీతి విటపీ. న. పు. కొమ్మలుగలది. ౪. పాదైర్మూలైః జలం పిబతీతి పాదపః. పా పానే. పాదములనఁగా వేళ్లు; వానిచే జలమును బానముచేయునది. ౫. తరంత్యాతప మనేనేతి తరుః. ఉ. పు. తౄ ప్లవనతరణయోః. ఎండను దీనిచేత తరింతురు. ౬. అనసః శకటస్య అకం గమనం హంతీతి అనోకహః. హన హింసాగత్యోః. అనస్సనఁగా బండి; అక మనఁగా గమనము; బండియొక్క గమనమును

ఆఁపునది. ౭. కుటతి శాఖాదినా వక్రీభవతీతి కుటః. కుటకౌటిల్యే. శాఖాదులచేత వక్రమై యుండునది. ౮. సల్యతే గమ్యతే జనై రితి సాలః. సల గతౌ. జనులచేత పొందఁబడునది. ౯. పలాశాని పర్ణాని అస్య సంతీతి పలాశీ. న. పు. పలాశములనఁగా ఆకులు; అవి గలది. ౧౦. ద్రూయతే ద్రుః. ఉ. పు. ద్రు గతౌ. పొందఁబడునది. ౧౧. ద్రుః వృక్షావయవోఽస్య ద్రుమః. ద్రు అనఁగా శాఖ; అది గలిగినది. ౧౨. న గచ్ఛతీత్యగమః. గమ్ల గతౌ. కదలనిది. ఈ ౧౩ చెట్టుపేర్లు.

* వానస్పత్యః ఫలైః పుష్పా త్తైరపుష్పా ద్వనస్పతిః,

వనస్య పతిః వనస్పతిః. వనస్పతౌ భవః వానస్పత్యః - పుష్పము వలనఁ బుట్టినఫలములతోఁ గూడినమామిడి మొదలైనది వానస్పత్య మనఁబడును. వనస్య పతిః వనస్పతిః - పుష్పములు లేక ఫలములతోఁ గూడిన పనస మేడి మొదలైనది వనస్పతి యనంబడును.

* ఓషధ్యః ఫలపాకాన్తాః-

ఓషం దాహం ధయంతీత్యోషధ్యః - ఫలింపఁగానే చెడిపోవు అరఁటి, వరి మొదలైన యోషధులపేళ్లు. ఈ. సీ. ధేట్ పానే. దాహము బోఁగొట్టునది. ఓషో దాహో ధీయతేఽత్రేతి ఓషధ్యః. ఉప దాహే. డు ధాఞ్ ధారణపోషణయోః. దీనియందు దాహము ధరింపఁబడును. ౧. ఫలపాక ఏవ అంతో యాసాం తాః ఫలపాకాంతాః- ఫలపరిపక్వమే అంతముగాఁగలవి. ఈ ౨ ఒక్కపంటతోన తుదముట్టు అరఁటి వరి మొదలగు వానిపేరు.

* స్యా దవన్ధ్యః ఫలేగ్రహిః. ౬

న వంధ్యః అవంధ్యః - గొడ్డుగానిది అవంధ్యము. ౧. ఫలాని గృహ్ణాతీతి ఫలేగ్రహిః. ఇ. పు. ఫలములను గ్రహించునది. ఈ ౨ గొడ్డువోక ఫలించెడు మ్రాఁకుపేరు.

* వన్ధ్యోఽఫలోఽవకేశీ చ -

స్వగతవైగుణ్యేన ఫలాని బధ్నాతీతి వంధ్యః. బధ బంధనే. తనయందలి వైగుణ్యముచేత ఫలముల నడ్డపెట్టునది. వబయోరభేదః. ౧. న సంతి ఫలాన్యస్య అఫలః - ఫలములు లేనిది. ౨. అవకం శూన్యం ఈష్టే పాలయతీత్యవకేశీ. న్. ఈశ ఐశ్వర్యే. అవక మనఁగా శూన్యము.

దానినిఁ బాలించునది. ఈ ౩ గొడ్డుమ్రానిపేళ్లు.

* ఫలవాన్ ఫలినః ఫలీ,

ఫలాని సంత్యస్య ఫలవాన్. త. ఫలినః. అ. ఫలీ చ. న. ఫలములు గలిగినది. ఫలవంతము. ఫలినము. ఫలి. ఈ ౩ తగ్గాకాలమునఁ బండియున్న మ్రానిపేళ్లు.

* ప్రఫుల్లోత్ఫుల్ల సంఫుల్ల వ్యాకోశ వికచస్ఫుటాః. ౭
ఫుల్ల శ్చైతే వికసితే-

ప్రఫుల్లతి ఉత్ఫుల్లతి సంఫుల్లతీతి ప్రఫుల్లః, ఉత్ఫుల్లః, సంఫుల్లశ్చ. ఫుల్ల వికసనే. వికసించునది ప్రఫుల్లము, ఉత్ఫుల్లము, సంఫుల్లము. ౧, ౨, ౩. వ్యావృత్తః కోశః సంకోచోఽస్మాదితి వ్యాకోశః. కుశ శ్లేషణే. కోశ మనఁగా నిఱుకు; అది దీనియందు లేదు. పా. వ్యాకోషః; వ్యాకోచః. ౪. విగతః కచో బంధన మస్య వికచః కచ బంధనే. విగతమైనబంధము గలిగినది. ౫. స్ఫుటతి వికసతీతి స్ఫుటః. స్ఫుటిర్ విశరణే. వికసించునది. ౬. ఫుల్లతీతి ఫుల్లః. ఫుల్ల వికసనే. వికసించునది. ౭. వికసతి విస్తారం ప్రాప్నోతీతి వికసితః. కస గతౌ. విస్తారమును బొందునది. 'తథా పుష్పిత మున్నిద్రహసితోన్మీలితాని చ, స్యాదుద్బుద్ధం చోన్మిషితం తథైవ చ విజృంభితమ్'. ఈ ౮ వికసించినదానిపేళ్లు.

* స్యు రవన్ధ్యాదయస్త్రిషు,

అవంధ్యశబ్దము మొదలు వికసితశబ్దముదాఁకఁ గలశబ్దములు త్రిలింగములు.

* స్థాణు రస్త్రీ ధ్రువ శ్శఙ్కుః-

వాయునా నిహతోఽపి తిష్ఠతీతి స్థాణుః. ఉ. ప్న. ష్ఠా గతినివృత్తౌ. వాయువుచేఁ గొట్టఁబడియు నిలచియుండునది. ౧. చలనాభావాత్ ధ్రువతీతి ధ్రువః. ధ్రువస్థైర్యే. చలనము లేకుండుటవలన స్థిరమైయుండునది. ౨. శంకతే అస్మాత్పురుషధియా శంకుః. ఉ. పు. శకి శంకాయాం. పురుషబుద్ధిచేత దీనియందు శంకింతురు. ఈ ౩ మోడుపేళ్లు.

* హ్రస్వ శాఖా శిఫః క్షుపః. ౮

హ్రస్వాః శాఖాః శిఫాః యస్య సః క్షుప ఇత్యుచ్యతే. హ్రస్వములైనకొమ్మలును, ఊడలును గలిగియుండు గుజ్జుమ్రాఁకు క్షుప

మనంబడును. దావాగ్నినా దహ్యమానః క్షౌతీతి, క్షుపః. టుక్షు శబ్దే. దావాగ్నిచేత దహింపఁబడినదై ధ్వనించునది. ఈ ౧ కుఱుచకొమ్మలు ఊడలు గల గుజ్జుమ్రాని పేరు.

* అప్రకాణ్డే స్తమ్బ గుల్మౌ-

తిష్ఠతీతి స్తమ్బః. ష్ఠా గతినివృత్తౌ. స్థిరమైయుండునది. ౧. గుడతి చోరాదిభి ర్భీతాన్ గుల్మః. గుడ రక్షాయాం. చోరాదులచేత భయపడువారిని రక్షించునది. ౨. ప్రకాండము లేక ఆకులు తలుచుగాఁ గలపొదపేళ్లు. (చెట్టుయొక్క వేళ్లకును కొమ్మలకును నడుమనుండెడు భాగము ప్రకాండ మనఁబడును.)

* వల్లీ తు ప్రతతి ర్లతా,

వలతే వేష్టతే యష్ట్యాదికమితి వల్లీ. ఈ. సీ. వల వేల్ల సంవరణే. కఱ్ఱ మొదలగువానిని జుట్టుకొనియుండునది. ౧. ప్రకృష్టా తతిర్విస్తారోఽస్యాః ప్రతతిః. ఇ. సీ. తను విస్తారే. మిక్కిలి విస్తారము దీనికిఁ గలదు. పా. ప్రతతీ. ఈ. సీ. తథా చ.—"ప్రస్థ స్సానుని మానే చ ప్రతతి స్తతివీరుధోః" రితి పకారాదౌ వజయః. "ధరాధరేంద్రం ప్రతతీ తతీరివ" ఇతి మాఘః. ౨. లాతి వేష్టనార్థం యష్ట్యాదికమితి లతా. లా దానే. ప్రాఁకుటకొఱకు గడలు మొదలైనవానినిబట్టుకొనునది. ఈ 3 తీఁగెపేళ్లు.

* లతా ప్రతానినీ వీరు ద్గుల్మిన్యులప ఇత్యపి. ౯

విరుణద్ధీతి వీరుత్. ధ. సీ. రుధిర్ ఆవరణే. విశేషముగాఁ జుట్టుకొనియుండునది. వివిధం రోహతీతి వా వీరుత్. రుహ బీజజన్మని ప్రాదుర్భావే చ. నానావిధములుగా మొలచునది. ౧. గుల్మో లతాసమూహోఽస్యా అస్తీతి గుల్మినీ. ఈ. సీ. గుల్మమనఁగా లతాసమూహము; అది గలిగినది. ౨. ఉలతే ఆవృణోతీత్యులపః. ఉలసంవరణే. చుట్టుకొనియుండునది. 3. దట్టముగా నల్లినలతాసమూహము గల పొదపేళ్లని కొందఱు. ఈపక్షమందు లతాప్రతానినీ అని యేకపదము. ప్రతాన మనఁగా కొమ్మలయందుండు నాకులగుంపు; దానితోఁగూడిన ద్రాక్షాతాంబూలవల్ల్యాదు లని కొందఱు. అప్పుడు లతా ప్రతానినీ యని భిన్నపదములు.

* నగాద్యారోహ ఉచ్ఛ్రాయ ఉత్సేధ శ్చోచ్ఛ్రయశ్చ సః,

ఉత్ శ్రయణ ముచ్ఛ్రాయః, ఉచ్ఛ్రయశ్చ. ఊర్ధ్వముగాఁ బొం

దుట ఉచ్ఛ్రాయము, ఉచ్ఛ్రయమును. ౧, ౨. ఉద్గతి రుత్సేధః. షిధు గత్యాం. ఊర్ధ్వముగాఁబోవునది. ౨ చెట్లు మొదలగువాని పొడవుపేళ్లు.

* అస్త్రీ ప్రకాణ్డః స్కన్ధ స్స్యా న్మూలా చ్ఛాఖావధే స్తరోః. ౧౦

ప్రకామ్యతే ఫలరక్షణాదిభిరితి ప్రకాండః. కము కాంతౌ. ఫలములను రక్షించుట మొదలగువానిచే మిక్కిలి కోరఁబడునది. ౧. స్కంద్యతే అధిరుహ్యాత ఇతి స్కంధః. స్కందిర్ గతిశోషణయోః. ఎక్కఁబడునది. ఈ ౨ వేళ్లు మొదలు కొమ్మలవఱకు గలమ్రాని పేరు.

* సమే శాఖాలతే-

శాఖతి దిశో వ్యాప్నోతీతి శాఖా. శాఖృ వ్యాప్తౌ. దిక్కులను వ్యాపించునది. ౧. లాతి వేష్టనార్థం యష్ట్యాదికమితి లతా. లా దానే. ప్రాఁకుటకొఱకు గడలు మొదలైనవానిని జుట్టుకొనునది. ౨ కొమ్మలపేళ్లు.

* స్కన్ధశాఖా శాలే-

స్కంధాన్నిర్గతా శాఖా స్కంధశాఖా. స్కంధమనఁగా మ్రాఁకు మొదలు; దానినుండి పుట్టినకొమ్మ స్కంధశాఖ. ౧. శాలతే శాలా. శాల శ్లాఘాయాం. శ్రేష్ఠమైనది. ఈ ౨ మ్రాఁకుమొదటికొమ్మపేళ్లు.

* శిఫా జటే,

శినోతి వృక్షమూలమితి శిఫా. శిఞ్ నిశాతనే. చెట్టుమొదలు నల్పముగాఁ జేయునది. ౧. జటతి సమూహీభవతీతి జటా. జట సంఘాతే. సమూహముగా నుండునది. ఈ ౨ వృక్షమూలమున జడవలె నుండునట్టి యూడపేళ్లు.

* శాఖాశిఫా వరోహ స్స్యాత్-

అవరోహతే లంబత ఇత్యవరోహః. రుహ బీజజన్మని ప్రాదుర్భావే చ. వ్రేలుచుండునది. మఱ్ఱిచెట్టు మొదలైనవాని కొమ్మలయందుండునట్టి యూడపేళ్లు.

* మూలా చ్చాగ్రం గతా లతా. ౧౧

లతా మూలాత్ అగ్రం గతా - చెట్టుమొదటనుండి కొనవఱకు నల్లిన తీఁగెపేరు.

* శిరోఽగ్రం శిఖరం వా నా-

శ్రయతి స్వాంగం శిరః. స. న. స్వాంగమందుండునది. ౧. అగ

తీత్యగ్రం. అగ కుటిలాయాం గతౌ. కుటిలముగాఁ బోవునది. ౨. శిఖా కారతాస్యాస్తీతి శిఖరం. అ. న్న. శిఖవంటి ఆకారము దీనికిఁ గలదు. ఈ ౩ చెట్టుకొనపేళ్లు.

* మూలం బుధ్నోఽఙ్ఘ్రినామకః,

మూలయతీతి మూలం. మూల ప్రతిష్ఠాయాం. ప్రతిష్ఠను జేయు నది. ౧. బుధ్యంతే అనేనేతి బుధ్నః. బుధ అవగమనే. దీనిచేత వృక్షముఁ దెలుఁగఁబడును. పా. బ్రధ్నః. ౨. అంఘ్రేర్నామ పాదపర్యాయో యస్యసోఽఙ్ఘ్రినామకః-పాదములకు ఏపర్యాయపదములు గలవో అవి యన్నియు దీనికిఁ గలవు. ఈ ౩ చెట్టుమొదటిపేళ్లు.

* సారో మజ్జా సమా-

కాలాంతరం అభిసరతీతి సారః. సృ గతౌ. కాలాంతరమును బొందియుండునది. ౧. మజ్జతీతి మజ్జా. న. పు. టుమస్జో శుద్ధౌ. పరిశుద్ధ మైనది. దార్వంతరే మజ్జతీతి మజ్జా. మ్రాఁకులో మునిఁగియుండునది. పా. మజ్జా. ఆ. సీ. ఈ ౨ చెట్టులోనుండు చేవపేళ్లు.

* త్వక్ స్త్రీ వల్కం వల్కల మస్త్రియామ్. ౧౨

త్వచతి వలతి, ఆవృణోతి వృక్షమితి త్వక్. చ. సీ. వల్కం వల్కలంచ. అ. న్న. త్వచ సంవరణే. వల సంవరణే. వృక్షమును గప్పు కొనియుండునది గనుక త్వక్కు, వల్కము, వల్కలమును. ఈ ౩ నారపేళ్లు.

* కాష్ఠం దారు-

కాశతే అగ్నినా సమం కాష్ఠం. కాశృదీప్తౌ. అగ్నితోఁగూడి ప్రకాశించునది. ౧. కుఠారాది నా దీర్యత ఇతిదారు. ఉ. న. దౄవిదారణే. గొడ్డలి మొదలయినవానిచేఁ జీల్పఁబడునది. పా. దారుః. 'పున్నపుంసక యోర్దారు' రితి త్రికాండశేషః. ఈ ౨ కొయ్యపేళ్లు.

* ఇన్ధనం త్వేధ ఇధ్మ మేధ స్సమిత్ స్త్రియామ్,

ఇంధే అగ్నిరనేన ఇంధనం. ఇధ్మశ్చ. ఞి ఇంధీ దీప్తౌ. దీనిచేత నగ్ని ప్రకాశించును. ౧, ౨. ఏధతే అగ్నిరనేన ఏధః. స. న. ఏధశ్చ. అ. పు. ఏధ వృద్ధౌ. దీనిచేత అగ్ని వృద్ధిఁబొందును. ౩, ౪. సమిధ్యతే అగ్నిరనయేతి సమిత్, ధ. సీ. దీనిచే నగ్ని మిక్కిలి ప్రకాశించును. ఈ ౫ సమిధపేళ్లు.

* నిష్కుహః కోటరం వా నా -

నిష్కూయతే విస్మాపయతీతి నిష్కుహః. కుహ విస్మాపనే. విస్మయ మును బొందించునది. ౧. కుటతీతి కోటరం. అ. న్న. కుట కౌటిల్యే. కుటిలమైయుండునది. ఈ ౨ మ్రానితొఱ్ఱపేళ్లు.

* వల్లరీ మఞ్జరీ స్త్రియౌ. ౧౩

వల్లతే శాఖాంసంవృణోతీతి వల్లరీ. ఈ. సీ. వల వేల్ల సంవరణే. కొమ్మను గప్పునది. ౧. మన్యతే పికాదిభి ర్బహుమన్యతే మంజరీ. ఈ. సీ. మన అవబోధనే. కోకిలాదులచేత నిక్షేపమువలెఁ దలఁచఁబడు నది. ౨. ఈశబ్దములు ఇకారాంతములుం గలవు. పూవులగుత్తికిఁగాని పూచినకొమ్మకుఁగాని పేళ్లు.

* పత్త్రం పలాశం ఛదనం దళం పర్ణం ఛదః పుమాన్,

వృక్షాత్పతతీతి పత్త్రం. పత్ ౢగతౌ. వృక్షమునందుండి పడునది. ౧. పలాశ్యతేగ్రస్యతే పలాశం. పరపూర్వః అశ భోజన ఇతి ధాతుః. రల యోరభేదః. వ్రతయుక్తులైనవారిచేత భక్షింపఁబడునది. ౨. ఛాద్యతే వృక్షః అనేనేతిఛదనం. ఛద అపవారణే. దీనిచేత వృక్షము కప్పఁబడును. ౩. దళతీతి దళం. దళ విశరణే. పగులునది. ౪. పిపర్తి వృక్షమితి పర్ణం. పౄపాలనపూరణయోః. వృక్షమున నిండియుండునది. ౫. ఛాద్యతే వృక్షోఽనేనేతి ఛదః. ఛద అపవారణే. దీనిచేత వృక్షము కప్పఁబడును. ఈ ౬ ఆకులపేళ్లు.

* పల్లవోఽస్త్రీ కిసలయమ్ -

పలతి వాయువశాచ్చలతీతి పల్లవః. అ. న్న. పల గతౌ. వాయువశ మునఁ గదలునది. ౧. కించిచ్చలతీతి కిసలయం. షల గతౌ. ఇంచుకంత చలించునది. ఈ ౨ చిగురుపేళ్లు. ఆకులతోఁగూడిన కొమ్మపేళ్లని కొందఱు.

* విస్తారో విటపోఽస్త్రియామ్. ౧౪

విస్తీర్యతే తరురనేనేతి విస్తారః. స్తౄఞ్ ఆచ్ఛాదనే. వృక్షము దీనిచేత విస్తారముగాఁ గప్పఁబడును. ౧. వటతిఆచ్ఛాదయతీతివిటపః. వట వేష్టనే. పరివేష్టించియుండునది. విటాన్పాతీతి విటపః. పా రక్షణే. విటులను పాలించునది. ఈ ౨ వృక్షముయొక్క కొమ్మలు చివుళ్లు మొద లయినవాని సమూహము పేళ్లు.

* వృక్షాదీనాం ఫలం సస్యమ్ -

సస్తి వృక్షమధి శేతే సస్యం. షస స్వప్నే. వృక్షమందు శయనించునది. ఈ ౧ వృక్షలతాదులయొక్క ఫలముపేరు.

* వృన్తం ప్రసవబన్ధనమ్,

వృణీతే పుష్పమితి వృంతం. వృఞ్ సంభక్తౌ. పుష్పమును సంబంధించియుండునది. ౧. ప్రసవాః పుష్పఫలపత్త్రాణి సంబధ్యన్తేఽనేనేతి ప్రసవబంధనం. బంధ బంధనే. ప్రసవ మనఁగా పుష్పఫలపత్త్రములు; అవి దీనిచేత బంధింపఁబడును. ఈ ౨ తొడిమపేళ్లు.

* ఆమే ఫలే శలాటు స్స్యాత్ -

శలతి పుష్టిమాపద్యతే శలః. శల శ్వాసౌ అటుశ్చ శలాటుః. ఉ. పు. శల చలనసంవరణయోః. పుష్టిని బొందునది. ఈ ౧ పచ్చికాయపేరు.

* శుష్కే వానమ్ -

వాయతి శుష్యతీతి వానం. ఓ వై శోషణే. శుష్కమగునట్టిది. ఈ ౧ ఎండినకాయ (పండు). పేరు.

* ఉభే త్రిషు. ౧౫

శలాటువానశబ్దములు మూఁడులింగములయందును వర్తించును. శలాటుః కర్కటీ, శలాటవో మాషాః, శలాటూని. ఫలాని; వానా హారీతకీ, వానో ముద్గః, వానం ఫలమ్.

* క్షారకో జాలకం క్లీబే -

క్షరతి ప్రసూతే క్షారకః. క్షర సంచలనే. పుష్పాదులఁ బుట్టించునది. ౧. జలతీతి జాలకం. జల ఘాత్యే. తీక్ష్ణమైనది. ౨. పసరుమొగ్గలకును కసుగాయలకును పేళ్లు. పసరుమొగ్గల గుత్తికిఁ బేళ్లని గొందఱు.

* కలికా కోరకోఽస్త్రియామ్,

కల్యతే ప్రసూనమితి శబ్ద్యతే కలికా. కల శబ్దసంఖ్యానయోః. పుష్పమగునట్టిదని పలుకఁబడునది. ౧. కూర్యతే శబ్ద్యతే కోరకః. అ. పు. కుర శబ్దే. పుష్పమగునట్టి దని పలుకఁబడునది. ఈ ౨ ఇంచుకంత ప్రవృద్ధమైన మొగ్గపేళ్లు.

* స్యాద్గుచ్ఛకస్తు స్తబకః-

"ఏకప్రరోహే పుష్పాణి పృథగ్యత్ర బహూని చ, పుష్పగుచ్ఛ

స్స విజ్ఞేయో యథా స్యాత్కరవీరక" ఇతి. గూయతే సాధురితి గుచ్ఛకః. గుజ్ శబ్దే. మంచిదని పలుకఁబడినది. పా. గుత్సకః. ౧. స్తూయతే స్తబకః. ష్టుఞ్ స్తుతౌ. స్తోత్రముచేయఁబడునది. ఈ ౨ బహుశాఖలుగల పూగుత్తిపేళ్లు.

* కుట్మలో ముకులోఽస్త్రియామ్. ౧౬

కుటతి ఈషత్కుట్మలః. కుట కౌటిల్యే. ఇంచుకంత కుటిలమైయుండునది. ౧. కలికావస్థాం ముఞ్చతీతి ముకుళః. అ. పు. ముచ్ఌ మోక్షణే. మొగ్గగా నుండుటను విడుచునది. ఈ ౨ అప్పుడు వికసింపఁగల పరువైన మొగ్గపేళ్లు.

* స్త్రియ స్సుమనసః పుష్పం ప్రసూనం కుసుమం సుమమ్,

సుప్రీతం మనః ఆస్వితి సుమనసః. స. స్త్రీ. బహువచనము. వీనియందు మనస్సు లెస్సగానుండును. "బహవశ్చ సమా స్సికతా వర్షా స్సుమనో జలౌకసోఽప్సరసః" అని వామనమతమందు బహువచనము. ఇతరమతములం దేకవచనంబును గలదు. 'సుమనాః కుసుమం పుష్పం'అని నామమాల. "త స్మాన్న రేణ కులశీలసమన్వితేన వేశ్యా శ్మశానసుమనా ఇవవర్జనీయాః" అని శూద్రకుఁడును జెప్పియున్నాఁడు. ౧. పుష్ప్యతీతి పుష్పం. పుష్ప వికసనే. వికసించునది. ౨. ప్రసూయత ఇతి ప్రసూనం. షూఙ్ ప్రాణిప్రసవే. పుట్టునది. 3. కుస్యతి భ్రమరాదినా శ్లిష్యతీతి కుసుమం. కుస శ్లేషణే. భ్రమరములతోఁ గూడియుండునది. ౪. సుమమ్. పా. సుమం=ఈనాలుగు సమార్థకములు. ఈ ౫ పుష్పముల పేళ్లు.

* మకరన్దః పుష్పరసః-

మంక్యతే పుష్ప్యతే అనేనేతి మకరందః. మకి మండనే. దీనిచేత పుష్ప మలంకరింపఁబడును. ౧. పుష్పాణాం రసః పుష్పరసః. పుష్పములయొక్కరసము. ఈ ౨ పూఁదేనెపేళ్లు.

* పరాగ స్సుమనోరజః. ౧౭

పరాగచ్ఛతి వాయువశేనేతి పరాగః. పరాఙ్పూర్వో గమ్ౢ గతావితి ధాతుః. వాయువశమునఁ బోవునది. ౧. సుమనసాం రజః సుమనోరజః. స. న. పుష్పములయొక్కధూళి. ఈ ౨ పుష్పొడిపేళ్లు.

* ద్విహీనం ప్రసవే సర్వమ్-

ప్రసవః ఫలం పుష్పంచ తత్ర వర్తమానం వృక్షవాచకశబ్దస్వరూపం ద్విహీనం స్త్రీలింగ పుంలింగహీనం భవతి. నపుంసకలింగమితియావత్. ప్రసవమనఁగాఁ బుష్పము ఫలము; అందు వర్తించునట్టి సకలమైన వృక్షవాచకశబ్దరూపము స్త్రీలింగపుంలింగహీనమై యుండును. అనఁగా నపుంసకమే యనుట. అది యెట్లనిన:—చంపకస్య పుష్పం చంపకం. ఆమ్రస్య ఫలం ఆమ్రం. ఆమలక్యాః ఫలం ఆమలకం. ఇత్యాది.

* హరీతక్యాదయః స్త్రియామ్,

హరీతక్యాదయో వృక్షవాచినశ్శబ్దాః ఫలవృత్తావపి స్త్రియాం వర్తంతే. హరీతకీ కోశాతకీ ధాత్రీ. ద్రాక్షాదులు పుష్పఫలవాచకములైనప్పుడును స్త్రీలింగమునందే వర్తించును. హరీతక్యాః ఫలం హరీతకీ. కోశాతక్యాః ఫలం కోశాతకీ. ఇత్యాదులు.

* ఆశ్వత్థ వైణవ ప్లాక్ష నైయగ్రోధైఙ్గుదం ఫలే. ౧౮
బార్హతం చ-

అశ్వత్థస్య ఫలం ఆశ్వత్థం-రావిపండు ఆశ్వత్థ మనంబడును. వేణోరిదం వైణవం - వెదురుబియ్యము వైణవ మనంబడును. ప్లక్షస్య ఫలం ప్లాక్షం - జువ్విపండు ప్లాక్ష మనంబడును న్యగ్రోధస్య ఫలం నైయగ్రోధం- మఱ్ఱిపండు నైయగ్రోధ మనంబడును. ఇంగుదస్య ఫలం ఐంగుదం - గారపండు ఐంగుద మనంబడును. బృహత్యాః ఫలం బార్హతం-ములకపండు బార్హత మనంబడును. వరుసగా అశ్వత్థాది ఫలములపేళ్లు.

* ఫలే జమ్బ్వాః జమ్బూః స్త్రీ జమ్బు జామ్బవమ్,

జంబ్వాః ఫలం జంబూః. ఊ. స్త్రీ. జంబు. ఉ. న. జాంబవంచ. ఈ ౩ నేరేడుపండుపేళ్లు.

* పుష్పే జాతిప్రభృతయః స్వలిఙ్గాః-

జాతిప్రభృతయశ్శబ్దాః పుష్పవాచకత్వేఽపి స్వలింగాః - జాతిమల్లికా శేఫాలికా యూథికాదిశబ్దములు పుష్పవాచకములైనప్పుడును తమతమలింగములయందే యుండును. అనఁగా స్త్రీలింగములు, ఎట్లనిన- జాతేః కుసుమం జాతిః. మల్లికాయాః కుసుమం మల్లికా. ఇత్యాదులు.

* వ్రీహయః ఫలే. ౧౯

వ్రీహ్యాదిశబ్దములు ఫలవాచకములైనప్పుడును స్వలింగములే.

ఎట్లన:—వ్రీహీనాం ఫలాని వ్రీహయః. ముద్గస్య ఫలం ముద్గః. మాషస్య ఫలం మాషః.

* విదార్యాద్యాస్తు మూలేఽపి-

విదారీ, గంభారీ, బృహత్యాదిశబ్దములు మూలవాచకములైనప్పుడును, అపిశబ్దమువలన పుష్పవాచకములైనప్పుడును స్వలింగములే. విదార్యాః మూలం ఫలం కుసుమం వా విదారీ. గంభార్యాః మూలం ఫలం కుసుమం వా గంభారీ.

* పుష్పే క్లీబేఽపి పాటలా,

పాటలాశబ్దము పుష్పవాచకమైనప్పుడు నపుంసకలింగంబును గలదు. పాటలాయాః పుష్పం పాటలం, పాటలా వా.

* బోధిద్రుమశ్చలదళః పిప్పలః కుఞ్జరాశనః. ౨౦

* అశ్వత్థే-

బుధ్యతే అనేనేతి బోధిః; బోధినామా ద్రుమో బోధిద్రుమః. దీనిచేత సర్వమెఱుంగఁబడును గనుక బోధిద్రుమము. 'పిప్పలే బోధిరశ్వత్థః' అని రత్నమాల. ౧. నిత్యం చలతి దళాని యస్య సః చలదళః-ఎల్లప్పుడు కదులుచుండెడు ఆకులుగలది. ౨. భక్తాన్ పాతీతి పిప్పలః-తనను సేవించువారిని రక్షించునది. ౩. కుంజరాణాం అశనం కుంజరాశనః-ఏనుఁగులకు భక్షణమగునది. ౪. అశ్వరూపేణాగ్నిరస్మిన్ తిష్ఠతీత్యశ్వత్థః. స్థా గతినివృత్తౌ. అశ్వరూపమున దీనియం దగ్ని యుండును. ౫ రావిచెట్టుపేళ్లు.

* అథ కపిత్థే స్యుర్దధిత్థగ్రాహిమన్మథాః,
తస్మిన్ దధిఫలః పుష్పఫల దన్తశఠావపి. ౨౧

కపీనాం ప్రియత్వేన తిష్ఠతీతి కపిత్థః-కోఁతులకు ప్రియమైయుండునది. ౧. దధీవ తిష్ఠతీతి దధిత్థః. స్థా గతినివృత్తౌ. పెరుఁగువలె నుండునది. ౨. విష్టంభకారిత్వాద్గ్రాహీ. న.పు. గ్రహఁ ఉపాదానే. మలబంధమును జేయునది. ౩. ఫలైః మనో బధ్నాతీతి మన్మథః. మంథ విలోడనే. ఫలములచేత మనస్సును గలఁగించునది. ౪. దధివ దామ్లం ఫలమస్యేతి దధిఫలః- పెరుఁగువలెఁ బుల్లనైన ఫలములు గలిగినది. ౫. పుష్పాత్ఫలమస్యేతి పుష్పఫలః- పుష్పమువల్లనైనఫలముగలది. ౬. ఆమ్లత్వాత్ దంతానాం శఠో దంతశఠః-పులుపౌటవలన దంతములకు నహితమైనది. ఈ ౭ వెలఁగచెట్టుపేళ్లు.

* ఉదుమ్బరో జన్తుఫలో యజ్ఞాఙ్గో హేమదుగ్ధకః,

ఉన్నతత్వా దుల్లంఘిత మంబరం అనేనేతి ఉదుంబరః - ఔన్నత్యముచేత నాకాశమును దాఁటునది. ౧.జంతుయుక్తం ఫలమస్యేతి జంతుఫలః - జంతువులతోఁగూడిన ఫలములు గలిగినది. ౨. యూపాదిరూపేణ యజ్ఞస్యాంగ ముపకరణ మితి యజ్ఞాంగః - యూపాదిరూపముచేత యజ్ఞమునకు అంగమైయుండునది. ౩. హేమవర్ణం దుగ్ధం క్షీరమస్య హేమదుగ్ధకః-బంగారువంటి పాలుగలది. ఈ ౪ అత్తిచెట్టుపేళ్లు.

* కోవిదారే చమరికః కుద్దాలో యుగపత్రకః. ౨౨

కుం భూమిం విదారయతీతి కోవిదారః. దౄ విదారణే. భూమిని వ్రక్కలించునది. ౧. చమరసదృశమంజరీత్వాచ్చమరికః - జూలులవంటి పూలగుత్తులు గలది.౨.కుం భువం మూలైర్దళయతీతికుద్దాలః.దళ విశరణే. వేళ్లచేత భూమిని వ్రక్కలించునది. ౩. యుగం యుగళం పత్రమస్యాఽఽయుగపత్రకః-జోడుగానుండునట్టియాకులుగలది. ౪ ఎఱ్ఱకాంచనపుచెట్టుపేళ్లు.

* సప్తపర్ణో విశాలత్వ క్ఛారదో విషమచ్ఛదః,

ప్రతిపర్వ సప్త పర్ణాని యస్య సః సప్తపర్ణః-కనుపుకనుపున నేడేసియాకులు గలది. ౧. విశాలాః త్వచో యస్య సః విశాలత్వక్. చ. పు. వెడలుపైన పట్టగలది. ౨. శరది పుష్ప్యతీతి శారదః - శరత్కాలమునందు పూచునది. పా. శారదీ. ఈ.సీ.౩. సప్తపర్ణత్వాద్విషమాః ఛదాః యస్య సః విషమచ్ఛదః-ఏడాకులు గలది. ఈ ౪ ఏడాకుల యరఁటిపేళ్లు.

* ఆరగ్వధే రాజవృక్ష శమ్యాక చతురఙ్గులాః. ౨౩

ఆరేవత వ్యాధిఘాత కృతమాల సువర్ణకాః,

ఆరంజయంతీతి ఆరజో మూలా స్తేషాం వధః ఛేదనమత్రేతి ఆరగ్వధః - మూలాకారములైన ఫలములయొక్క ఛేదనముగలది. ఆరంజయంతీత్యారజః త్వగ్దోషాః, తేషాం వధోఽత్రేతి ఆరగ్వధః-హస్తము నెఱ్ఱఁగాఁజేయునవి గనుక ఆరక్కులు త్వగ్దోషములు, వానిఁ జెఱుచునది. పా. ఆగ్గ్వధః. "ఆరగ్వధోఽథ సంపాకః కృతమాల స్తథార్గ్వధ" ఇతి రత్నమాలాయాం. ౧. రాజా చాసౌ వృక్షశ్చ రాజవృక్షః - వృక్షశ్రేష్ఠము. రోగరాజం వృశ్చతి ఛినత్తివా రాజవృక్షః. ఓ వ్రశ్చూచ్ఛేదనే.రోగరాజమును జెఱుచునది. ౨. శమీం అకత్యనుగచ్ఛతీతి శమ్యాకః.అక అగకుటిలాయాం గతౌ. జమ్మిని అనుకరించునది. పా. సమ్యక్ పాకోఽత్రసంపాకః-మంచిపాకముగలది. పా. శం కల్యాణః పాకోఽత్ర శంపాకః-శుభకరమైన పాకముగలది. ౩. చతురంగుళ పర్ణపర్వకత్వా చ్చతురంగుళః-నాలుగంగుళములు గలిగిన ఆకులు గలకనుపులు గలది. ౪. ఆరవతే ఉత్ ప్లుత్య గచ్ఛత్యనేన రోగ ఇత్యారేవతః. రేవృ ప్లవగతౌ. రోగము దీనిచేత నెగిరిపోవును. ౫. వ్యాధిం హంతీతి వ్యాధిఘాతః-వ్యాధిని జెఱచునది. ౬. ఫలైః కృతా మాలా యస్య సః కృతమాలః-ఫలములచేతఁ జేయఁబడిన వరుసగలది. ౭. సువర్ణాకారాణి పుష్పాణి యస్య సః సువర్ణకః-బంగారువన్నెగల పువ్వులు గలది. ఈ ౮ రేలచెట్టుపేళ్లు.

* స్యాజ్జమ్బీరే దన్తశఠ జమ్భ జమ్భీర జమ్భలాః. ౨౪

జమ్యతే భక్ష్యత ఇతి జంబీరః. జము అదనే. భక్షింపఁబడునది. ౧. దంతానాం శఠః అమ్లత్వా ద్దంతశఠః - పులుసౌటచేత దంతములకు శఠమైనది. ౨. జంభయతి మోహయతీతి జంభః. జంభీరః. జంభలశ్చ. జభ గోత్రవినామే. మోహింపఁజేయునది జంభము, జంభీరము, జంభలము. ఈ ౫ నిమ్మచెట్టుపేళ్లు.

* వరుణే వరణ స్సేతు స్తిక్తశాకః కుమారకః,,

వృణోతీతి వరుణః; వరణశ్చ - చుట్టుకొనియుండునది. ౧, ౨. వ్యాధిం చినోతీతి సేతుః. ఉ. పు. షిఞ్ బంధనే. వ్యాధి నడ్డగించునది. ౩. తిక్తరసశ్శాకో యస్య సః తిక్తశాకః - చేదైన ఆకులు గలది. ౪. సదా తరుణత్వా త్కుమారకః - ఎల్లప్పుడు కోమలమైయుండునది. ఈ ౫ ఉలిమిరిచెట్టుపేళ్లు.

* పుంనాగే పురుష స్తుఙ్గః కేసరో దేవవల్లభః. ౨౫

పున్నాగ ఇవ పున్నాగః - పురుషశ్రేష్ఠునివలె పూజ్యమైనది. ౧. పురుషవ దున్నతత్వాత్పురుషః; తుంగశ్చ- పురుషునివలె ఉన్నతమైనది పురుషము, తుంగమును. ౧, ౨, ౩. ప్రశస్తాః కేసరాస్సంత్యస్య కేసరః-మంచి అకరువులు గలది. ౪. దేవానాం వల్లభః - దేవతలకు ప్రియమైనది. ఈ ౫ సురపొన్న పేళ్లు.

* పారిభద్రే నిమ్బతరు ర్మన్దారః పారిజాతకః,

పరితో భద్ర మస్య పారిభద్రః-అంతటను శుభముగలది.౧ నయ

త్యారోగ్యం నింబః, స చాసౌ తరుశ్చ నింబతరుః. ణీఞ్ ప్రాపణే. ఆరోగ్యమును బొందించునది. ౨. మందాని సూక్ష్మాణి అరాణి కంటకాని యస్య సః మందారః-సూక్ష్మము లైనముండ్లు గలది. 3. పారిణః సముద్రాజ్జాతః పారిజాతకః - సముద్రమందుఁ బుట్టినది. ఈ ౪ పారిజాత వృక్షము పేళ్లు.

* తినిశే స్యన్దనో నేమీ రథద్రు రతిము క్తకః, ౨౬
వఞ్జుల శ్చిత్రకృచ్చ-

చిరజీవిత్వాన్నిశామతిక్రాంత స్తినిశః-చిర కాలముండునది. ౧. స్యందనోపయోగ్యత్వాత్ స్యందనః - రథమున కుపయోగించునది. ౨. రథచక్రాంతే నమతీతి నేమిః. ఇ. పు. తేరుబండికంటె కడపట నమ్రమైయుండునది. 3. రథాయ ద్రుః రథద్రుః-రథమునకొఱకైనవృక్షము. ౪. అతివిస్తృతత్వాదతిము క్తకః-మిక్కిలి విస్తారముగలది. ౫. వస్యతే అర్థ్యత ఇతి వంజుళః. వను యాచనే. ప్రార్థింపఁబడునది. ౬. లఘుత్వేఽపి దార్ఢ్యదైర్ఘ్యాభ్యామాశ్చర్యకారిత్వాచ్చిత్రకృత్. త. పు. చులకనై యుండియు దృఢమై దీర్ఘమైయుండుటచే నాశ్చర్యమును జేయునది. ఈ ౭ నెమ్మిమ్రానిపేళ్లు.

* అథ ద్వౌ పీతన కపీతనౌ,
ఆమ్రాతకే-

రసేన వస్త్రాదికం పీతం కరోతీతి పీతనః - రసముచేత వస్త్రాదులను బచ్చగాఁ జేయునది. ౧. కపీనా మిష్టైః ఫలైః ప్రీతిం తనోతీతి కపీతనః. తను విస్తారే. ఫలములచేఁ గోఁతులకోరికను విస్తరింపఁజేయునది. ౨. ఆమ్ర మివ దతతి అనుగచ్ఛతీతి ఆమ్రాతకః. అత సాతత్యగమనే. మామిడిని ఇంచుకంత అనుసరించియుండునది. ఈ 3 అంబాళపు చెట్టుపేళ్లు.

* మధూకే తు గుడపుష్ప మధుద్రుమౌ. ౨౭
వానప్రస్థ మధుష్ఠీవౌ-

మధురసః ఉచ్యతే యుజ్యతే అత్రేతి మధూకః. ఉచ సమవాయే. దీనియందు తేనెకూర్చఁబడును. ౧. గుడవత్ స్వాదూని పుష్పాణి యస్య సః గుడపుష్పః - బెల్లమువంటి పువ్వులు గలది. ౨. మధుప్రధానో ద్రుమః మధుద్రుమః. మద్యమే ప్రధానముగాఁ గల వృక్షము. 3. వనప్రస్థే వనస్థలే భవో వానప్రస్థః-వనస్థలియందుఁ బుట్టినది. ౪. మధు ష్ఠీవతీతి మధుష్ఠీవః. ష్ఠివు నిరసనే. తేనెను స్రవించునది. ఈ ౫ ఇప్పమ్రాని పేళ్లు.

* జలజేఽత్ర మధూలకః,

మధు ఉలతీతి మధూలకః. ఉల ఆవరణే. తేనెను గప్పుకొని యుండునది. ఈ ౧ నీళ్లలోఁ బుట్టినయిప్పమ్రానిపేళ్లు.

* పీలౌ గుడఫల స్స్రంసీ-

పీయతే మాధుర్యాత్పీలుః. ఉ. పు. పా పానే. మాధుర్యమువలనఁ బానముచేయఁబడునది. ౧. గుడవన్మధురాణి ఫలాని యస్య గుడఫలః-బెల్లమువలె మధురమైనఫలముగలది. ౨. స్రంసయతి ఫలాదికమితి స్రంసీ. న. పు. స్రంసు అవస్రంసనే. ఫలాదుల నిచ్చునది. ఈ 3 గోఁగుపేళ్లు.

* తస్మింస్తు గిరిసమ్భవే. ౨౮
అక్షోట కన్దరాలౌ ద్వౌ -

అక్ష్ణోతి మూలైర్భువంవ్యాప్నోతీతి అక్షోటః. అక్షూ వ్యాప్తౌ. వేళ్లచేత భూమిని వ్యాపించునది. ౧. కందరాన్ సానూ నలతి భూషయతీతి కందరాలః. అల భూషణపర్యాప్తివారణేషు. పర్వతగుహాప్రదేశములను అలంకరించునది. ఈ ౨ కొండగోఁగుపేళ్లు.

* అఙ్కోలే తు నికోచకః,

అక్యతే కణ్టకై రఙ్కోలః. అకి లక్షణే. ముండ్లచేత గుఱుతులు గలదై యుండునది. ౧. నికుచ్యతే కంటకత్వేనాస్మా న్నికోచకః. కుఞ్చ గతికౌటిల్యాల్పీభావయోః. ముండ్లుగలది గనుక దీనివలన సంకోచము గలుగును. ఈ ౨ ఊడుగచెట్టుపేళ్లు.

* పలాశే కింశుకః పర్ణో వాతపోథః-

పుణ్యాని పలాశాని యస్య సః పలాశః - పుణ్యములైన ఆకులు గలది. సంపుష్పైః పలం మాంస మశ్నాతీవ తిష్ఠతీతి వా పలాశః-పుష్పములచేత మాంసమును భక్షించుదానివలె నుండునది. ౧. కించిచ్ఛుకవన్నీలత్వాత్కింశుకః - ఇంచుకంత పచ్చనై చిలుకవలె నుండు

నది. ౨. ప్రశస్తపర్ణయోగాత్పర్ణః - మంచి ఆకులు గలది. ౩. వాత రోగం పోథయతీతి వాతపోథః. పుథ హింసాయాం. వాతరోగమును బోఁగొట్టునది. ఈ ౪ మోదుగచెట్టుపేళ్లు.

*

అథ వేతసే. ౨౯

రథాభ్రపుష్ప విదుల శీత వానీర వఞ్జులాః,

వేతి అంభోఽనువర్తతే వేతసః. వీ గతిప్రజనకాంత్యసనఖాద నేషు. జలమును బొందియుండునది. వితస్యతి కాలేన వా వేతసః. తసు ఉపక్షయే. కాలవశమున క్షయించునది. ౧. రమంతేఽస్మిన్ పక్షిణ ఇతి రథః. రము క్రీడాయాం. పక్షులు దీనియందు రమించును. ౨. అభ్రసమయే పుష్పమస్య అభ్రపుష్పః-వర్షాకాలమందు పుష్పించునది. అభ్రవర్ణాని పుష్పాణ్యస్యేతి వా అభ్రపుష్పః - మేఘవర్ణములైనపుష్ప ములు గలిగినది. ౩. విదుల్యతే వాయునేతి విదులః. విపూర్వో దుల క్షేప ఇతి ధాతుః. వాయువుచేతఁ గొట్టఁబడునది. ౪. దాహశమనా చ్ఛీతః - దాహమును శమింపఁజేయునది. ౫. దాహశమనార్థం వన్యత ఇతి వానీరః; వంజులశ్చ. వన షణ సంభక్తౌ. దాహశమనార్థమై పొందఁ బడునది. ఈ ౭ ప్రబ్బలిచెట్టుపేళ్లు.

* ద్వౌ పరివ్యాధ విదులౌ నాదేయీ చామ్బువేతసే. ౩౦

పరివిధ్యతే అంభసా పరివ్యాధః. వ్యధ తాడనే. జలముచేత అంతట కొట్టఁబడును. ౧. విదుల్యతే అంభసా విదులః. దుల క్షేపే. జలముచేతఁ ద్రవ్వఁబడినది. ౨. నద్యాం భవా నాదేయీ. ఈ. స్త్రీ. నదియందుఁ బుట్టినది. ౩. అంబుని వేతసోఽమ్బువేతసః - జలమందలి ప్రబ్బలి. ఈ ౪ నీరుప్రబ్బలిపేళ్లు.

* శోభాఞ్జనే శిగ్రు తీక్ష్ణగన్ధ కాక్షీబ మోచకాః,

శోభా మనక్తీతి శోభాంజనః. అంజూ వ్యక్తిమ్రక్షణకాంతిగతిషు. కాంతిని బొందునది. పా. సుష్ఠు ముఖం భనక్తి తీవ్రగంధత్వాత్ సోభాంజనః. భంజో ఆమర్దనే. తీవ్రగంధమూటచేత ముఖమును బీడించు నది. ౧. శినోతి శమయతి కఫాదీన్ శిగ్రుః. శీఞ్ నిశాతనే. శ్లేష్మా దుల నల్పముగాఁ జేయునదిగాని శమింపఁజేయునదిగాని శిగ్రువు. ౨. తీక్ష్ణో గంధోఽస్యాస్తీతి తీక్ష్ణగంధకః - తీక్ష్ణమైనగంధముగలది. ౩. ఆక్షీ

బంత్యనేన ఆక్షీబః. క్షీబృ మదే. దీనిచేత ఇంచుకంత మదింతురు. పా. అక్షీబః. ౪. ముంచత్యుగ్రగంధం మోచకః. ముచ్ౢ మోక్షణే. ఉగ్ర గంధమును విడుచునది. ఈ ౫ మునగచెట్టుపేళ్లు.

* రక్తోఽసౌ మధుశిగ్రు స్స్యాత్ -

మధుప్రధానశ్శిగ్రుః మధుశిగ్రుః - తేనె ప్రధానమైయుండెడు మునగ. ఈ ౧ ఎఱ్ఱపూవులమునగపేరు.

* అరిష్టః ఫేనిల స్సమౌ. ౩౧

న రిష్యంత్యనేన అరిష్టః రక్షాహేతుత్వాత్. రిష హింసాయాం. రక్షాహేతువైనది గనుక దీనిచేత హింపింపఁబడరు. ౧. ఫేనా స్సంత్యస్య ఫేనిలః-నురుఁగులు గలది. ఈ ౨ కుంకుడుచెట్టుపేళ్లు.

* బిల్వే శ్శాణ్డిల్య శ్శైలూషౌ మాలూర శ్రీఫలావపి,

బిలతి కుష్ఠాదీన్ బిల్వః. బిల భేదనే. కుష్ఠాదులను గొట్టివేయు నది. సేవకస్య పాపం బిలతి హినస్తీతి వా బిల్వః. సేవకుని పాపమును బోఁగొట్టునది. ౧. శాండిల్యఋషివ ద్విప్రమాన్యత్వాత్ శాండిల్యః- శాండిల్యుఁ డనెడిఋషివలె బ్రాహ్మణపూజ్యమైనది. ౨. శైలూషవన్నట ఇవ నానారూపపరివర్తనాత్ శైలూషః - శైలూషుఁ డనఁగా నటుఁడు; వానివలె నానారూపముల ధరించునది. ౩. మల్యతే దేవైః మాలూరః. మల మల్ల ధారణే. దేవతలచేత ధరింపఁబడునది. మాం లక్ష్మీం లాతీతి వా మాలూరః. లా దానే. సంపద నిచ్చునది. ౪. శ్రీప్రదం శ్రీప్రియం వా ఫలమస్యేతి శ్రీఫలః - లక్ష్మీప్రదముగాని, లక్ష్మీప్రియముగాని అయిన ఫలముగలది. ఈ ౫ మారేడుచెట్టుపేళ్లు.

* ప్లక్షో జటీ పర్కటీ స్యాత్ -

ప్లక్షతి మూలై రధోగచ్ఛతీతి ప్లక్షః - వేళ్లచేత అడుగునకు జాఱునది. ప్లక్షతి కఫదోషమితి ప్లక్షః. ప్లక్ష భక్షణే. కఫదోషమును హరించునది. ౧. జటా స్సంత్యస్య జటీ. న. పు. ఊడలు గలది. ౨. పృచ్యతే పరస్పరం పర్కటీ. న. పు. పృచ సంపర్కే. అన్యోన్యము గూడియుండునది. జటీ పర్కటీశబ్దములు ఈకారాంతస్త్రీలింగము లని కొందఱు. ఈ ౩ జువ్విచెట్టుపేళ్లు.

* న్యగ్రోధో బహుపా ద్వటః. ౩౨

న్యక్ రుణద్ధి మార్గమితి న్యగ్రోధః. రుధిర్ ఆవరణే. మార్గము నడ్డముగాఁ గప్పునది. ౧. బహవః పాదాః మూలాని సంత్యస్యేతి బహుపాత్. ద. పు. విస్తారమైనయూఁడలుగలది. ౨. వటతి మూలైః స్వస్థానం వేష్టయతి వటః. వట వేష్టనే. ఊడలచేత స్వస్థానమును జుట్టుకొని యుండునది. ఈ 3 మఱ్ఱిచెట్టుపేళ్లు.

* గాలవ శ్శాబరో లోధ్ర స్తిరీటః స్తిల్వ మార్జనౌ,

గాలవతి స్రావయత్యక్షిరోగానితి గాలవః - నేత్రరోగములను బోఁగొట్టునది. గాలవాదృషేః ప్రభూత ఇతివా-గాలవుఁ డనుఋషివలనఁ బుట్టినది. ౧. శబరసంబంధిత్వాచ్ఛాబరః-శబరసంబంధమైనది. పా. సాబరః. "సాబరాఖ్యాపరాధే చ లోధ్రేపాపే చ పఠ్యత" ఇతి సకారాదావజయః. ౨. రుణద్ధి అతిసారాదికం లోధ్రః. రుధిర్ ఆవరణే. రలయోరభేదః. అతిసారాదుల నడ్డపెట్టునది. 3. తీరయతి రోగాన్ తిరీటః. పారతీర కర్మ సమాప్తౌ. రోగములను సమాప్తి బొందించునది. ౪. తిలతి స్నిహ్యత్యంగమనేనేతి తిల్వః. తిల స్నేహనే. దీనిచేత శరీరము సున్ననౌను. ౫. మార్జయతి ఉద్వర్తయత్యంగమనేన మార్జనః. మృజూశుద్ధౌ. దీనిచేత అంగము పరిశుద్ధమౌను. ఈ ౬ తెల్లలొద్దుగుచెట్టుపేళ్లు.

* ఆమ్ర శ్చూతో రసాలః-

అమ్యతే అభిలష్యతే ఆమ్రః. అమగత్యాదిషు. అభిలషింపఁబడునది. ఆమయతి రోగయతివా అమ్రః. ఆమరోగే. రోగమును గలిగించునది. ౧. చ్యోతతి రసం స్రవతీతి చూతః. చ్యుతిర్ క్షరణే. రసమును స్రవించునది. ౨. రసం ఆలాతీతి రసాలః. లా దానే. రసము నిచ్చునది. రస మలతి భూషతివా రసాలః. అల భూషణాదౌ. రసము నలంకరించునది. ఈ 3 మామిడిచెట్టుపేళ్లు.

* అసౌ సహకారోఽతిసౌరభః. 33

సహకారయతి మేళయతి స్త్రీపుంసావితి సహకారః. డు కృఞ్ కరణే. స్త్రీపురుషులఁ గలుపునది. మిక్కిలి పరిమళము గల (తియ్య) మామిడిపేళ్లు.

* కుమ్భోలూఖలకం క్లీబే కౌశికో గుగ్గులుః పురః,

కుంభోలూఖలాకారాత్ వృక్షకోశాన్నిర్యాతి కుంభోలూఖలకం - కుంభాకారమై ఉలూఖలాకార మైనమానిమోసువలనఁ బుట్టినది. ౧. కుంభోలూఖలశబ్దము ఏకనామమని కొందఱు. ఇం దుదాహరణము. —"కుంభోలూఖలకం క్లీబే గుగ్గులుః ప్రావృషాయణిః" అని మహేంద్రుఁడు. కుంభం ఉలూఖలం అని నామద్వయ మని కొందఱు. ఉదాహరణము.—'! కాముకేఽపరనార్యాశ్చ కుంభః క్లీబం చ గుగ్గులౌ, ఉలూఖలే గుగ్గులౌ చ క్లీబముక్తములూఖలం" అని రభసుఁడు. కుంభోలూఖలకోశే భవః కౌశికః - మొగ్గవలెనుండెడు మోసువలనఁ బుట్టినది. ౨. గుడతివాతరోగాద్గుగ్గులుః. ఉ. పు. గుడ రక్షణే. వాతరోగమువలన రక్షించునది. 3. పురతి అగ్రే సరతి ధూపవృక్షేష్వితి పురః. పుర అగ్రగమనే. ధూపవృక్షములయం దగ్రేసరమైనది. ఈ ౪ గుగ్గిలపుచెట్టుపేళ్ళు.

* శేలుః శ్లేష్మాతక శ్శీత ఉద్దాలో బహువారకః. 3౪

శినోతి రోగాన్ శేలుః. ఉ. పు. శిఞ్ నిశాతనే. రోగములను అల్పముగాఁ జేయునది. ౧. శ్లేష్మాణమాతయతీతి శ్లేష్మాతకః. అత సాతత్యగమనే. శ్లేష్మమును ఎల్లప్పుడు పోఁగొట్టునది. ౨. విరుద్ధలక్షణయా శీతవీర్యత్వాచ్ఛీతః - ఉష్ణమును జేయునది. 3. ఉద్దాలయత్యంగముద్దాలకః. దళ విదారణే. శరీరమును జీల్చునది. ౪. బహు వృణోతి స్రోతాంసి బహువారకః. వృఞ్ వరణే. బహుళముగాఁ బ్రవాహములను జుట్టువాఱియుండునది. ఈ ౫ విరిగిచెట్టుపేళ్లు.

* రాజాదనం ప్రియాలః స్యా త్సన్నకద్రు ర్ధనుష్పటః,

రాజ్ఞామదనం మృష్టత్వాత్ రాజాదనం. అద భక్షణే. రాజులకు భక్ష్యమైనది. ౧. ప్రియతి అతిరసత్వాత్ హృదయం గచ్ఛతీతి ప్రియాలః. ప్రియ గతౌ. అంత్యంతరసముగలది గనుక హృదయమును బొందునది. పా. పియాలః. ౨. సన్నకః ద్రుస్స్కంధోఽస్య సన్నకద్రుః-పలుచనైన కొమ్మలు గలది. 3. ధనుష ఇవ పటోవిస్తారోఽస్య ధనుష్పటః-ధనుస్సువంటి విస్తారముగలది. ఉక్తరీత్యా ఏకం నామేతి కేచిత్. "సన్నకద్రుశ్చాపపటో లవణస్తాపసప్రియ" ఇతి నిఘంటుః. ధనుః, పట ఇతి నామద్వయమితి కేచిత్. తదా ధనుశ్శబ్ద ఉకారాంతః. "ధనుః ప్రియాళకద్రుమరాశిభేదయో శ్శరాసన" ఇతి. "పటః ప్రియాళవృక్షే

నా సుచేలే పున్నపుంసక” మితి చ రభసః. ధనుష్పటః. అని యేకనామ మని కొందఱు. ధనుః, పటః అని నామద్వయ మని కొందఱు. ఈ ౪. మోరటిచెట్టు పేళ్ళు.

* గమ్భారీ సర్వతోభద్రా కాశ్మరీ మధుపర్ణికా. 3౫
శ్రీపర్ణీ భద్రపర్ణీ చ కాశ్మర్యశ్చాపి-

సారవత్త్వాత్ గమనే భారోఽస్యా అస్తీతి గంభారీ. ఈ. సీ. సారముగలదిగనుక గమనమందు భారముగలది. ౧. సర్వతో భద్రమస్య ఇతి సర్వతోభద్రా - అంతట శుభముగలది. ౨. కృశ్యతి తనూకరోతి పిత్తాదికమితి కాశ్మరీ. ఈ. సీ. కృశ తనూకరణే. పిత్తాదులను కృశ ముగాఁ జేయునది. పా. కషతి పిత్తాదికమితి కాష్మరీ. కష హింసాయాం. పిత్తాదులను పోఁగొట్టునది. ౩. మధూని స్వాదూని పర్ణాన్యస్య మధుపర్ణికా - తియ్యనైన ఆకులు గలది. ౪. శ్రీప్రదాని పర్ణాని యస్యాస్సా శ్రీపర్ణీ. ఈ సీ. ౫. భద్రప్రదాని పర్ణాని యస్యాస్సా భద్రపర్ణీ. ఈ. సీ. శుభప్రదమైన ఆకులు గలది. ౬. కృశ్యతి తనూకరోతి పిత్తాదికమితి కాశ్మర్యః. కృశ తనూకరణే. పిత్తాదుల నల్పముగాఁ జేయునది. పా. కాష్మర్యః. ఈ ౭ గుమ్ముడు చెట్టుపేళ్లు.

* అథ ద్వయోః,
కర్కన్ధూ ర్బదరీ కోలీఘోణ్టా

కర్కాణి లోహితాని పర్ణాని ఫలాని చ ధత్త ఇతి కర్కన్ధూః. ఊ. స్త్రీ. డు ధాఞ్ ధారణపోషణయోః. కర్కమనఁగా ఎఱుపు. అటువంటిఆకులును పండ్లును గలది. ౧. బదతీతి బదరీ. ఈ.సీ.బద స్థైర్యే. స్థిరమై యుండునది. ౨. కోలతి నిబిడావయవత్వాత్ కోలీ. ఈ. సీ. కుల సంస్త్యానే. దట్టమై యుండునది. ౩. ఘుణతి వృత్తతయా భ్రమతీతి ఘోంటా.ఘుణ ఘూర్ణభ్రమణే.వట్రువై తిరుగునది. ఈ౪ రేఁగుచెట్టు పేళ్లు.

* కువల ఫేనిలే. 3౬
సౌవీరం బదరం కోలమ్-

కౌ భువి వలతే భ్రమతీతి కువలం. వల సంచలనే. భూమియందు చరించునది. ౧. ఫేనోఽస్యాస్తీతి ఫేనిలః - నురుఁగుగలది. ౨. సువీర దేశేప్రచురత్వాత్ సౌవీరం - సువీరమనెడు దేశమందు నెక్కువైయుం

డునది. 3. బదర్యాః ఫలం బదరం - రేఁగుయొక్క ఫలము. ౪. కోల్యాః ఫలం కోలం.కోలి యనఁగా రేఁగుచెట్టు; దానియొక్క ఫలము. ఈ౫ రేఁగు పండుపేళ్లు. ఘోంటాశబ్దము మొదలు ౬ ఫలవాచకములని కొందఱు.

* అథ స్యా త్స్వాదుకణ్టకః,
వికఙ్కత స్స్రువావృక్షో గ్రంథిలో వ్యాఘ్రపాదపి. 3౭

స్వాదుఫలత్వా త్కంటకవత్త్వాచ్చ స్వాదుకంటకః - తియ్యనైనఫలములును, ముండ్లును గలది. ౧. వికంకతే ప్రసరతీతి వికంకతః. కకి గతౌ. విశేషముగాఁ బోవునది.౨.స్రువా స్రుక్, తదర్థం వృక్షః స్రువా వృక్షః-స్రుక్ స్రువములకొఱకైన వృక్షము. పా. స్రుచావృక్షః. 3. గ్రంథిలత్వా ద్గ్రంథిలః. బుడుపులుగలది. ౪. వ్యాఘ్రస్య పాదా ఇవ పాదామూలా న్యస్య వ్యాఘ్రపాత్. ద. పు. పులియడుగులవంటివేళ్లు గలది. ఈ ౫ పుల్లవెలఁగచెట్టుపేళ్లు.

* ఐరావతో నాగరఙ్గః-

ఇరావతీ విద్యుత్, సేవ రక్తత్వా దైరావతః-ఇరావతి యనఁగా మెఱుపు; దానివలె నెఱ్ఱనైనది. ౧. నాగస్య సిందూరస్యేవ రంగో రాగోఽస్యేతి నాగరంగః - నాగమనఁగా సిందూరము; దానివలె నెఱ్ఱనైనది. ఈ ౨ నాగరంగపు (నారింజ) చెట్టుపేళ్లు.

నాదేయీ భూమిజమ్బుకా,

నద్యాం భవా నాదేయీ. సీ. నదీతీరమం దుండునది. ౧. భూమౌ జంబూః భూమిజంబుకా - భూమియందలి నేరేఁడు. భూమౌజమ్యత ఇతి భూమిజంబుకా. జము అదనే. భూమియందు భక్షింపఁబడునది. ౨. కాకినేరేఁడుపేళ్లు. ఈ ౪ నాగరంగపుచెట్టుపేళ్ళని కొందఱు.

* తిన్దుకః స్ఫూర్జకః కాలస్కన్ధశ్చ శితిసారకే. 3౮

తిమ్యతి ఆర్ద్రీభవతీతి తిందుకః. తిమ ఆర్ద్రీభావే. ఆర్ద్రమైయుండునది. ౧. స్ఫూర్జతి దహ్యమానః శబ్దం కరోతీతి స్ఫూర్జకః. టు ఓ స్ఫూర్జా వజ్రనిర్ఘోషే. దావాగ్నిచేత దహింపఁబడినదై ఉఱుముఁవంటి శబ్దమును జేయునది. ౨. కాలః స్కంధోఽస్య కాలస్కంధః - నల్లని మొదలుగలది. 3. శితి ర్నీలస్సారోఽస్య శితిసారకః - నల్లనిచేవగలది. ఈ ౪ తుమికిచెట్టుపేళ్లు.

* కాకేన్దుః కులకః కాకపీలుకః కాకతిన్దుకే,

కాకా ఇన్దన్త్యత్ర కాకేన్దుః. ఉ. పు. ఇది పరమైశ్వర్యే. కాకులు దీనియందు లెస్సనైయుండును. ౧. కుత్సితైః కాకాదిభిః లక్యత ఇతి కులకః. లకి ఆస్వాదనే. కుత్సితము లైనకాకాదులచేత ఆస్వాదింపఁబడునది. ౨ కాకైః పీయత ఇతి కాకపీలుకః. పా పానే. కాకులచేతఁ బానముచేయఁబడునది. ౩. కాకైస్తిమ్యత ఇతి కాకతిందుకః. తిమ ఆర్ద్రీభావే. కాకులచేతఁ దడుపఁబడునది. కాకవన్నీలత్వాత్ కాకతిందుకః - కాకివలె నల్లనై యుండునది. ఈ ౪ నల్లతుమికిపేళ్లు.

* గోలీఢో ఝాటలో ఘణ్టా పాటలి ర్మోక్షముష్కకౌ. ౩౯

గోభిః లిహ్యతే ఆస్వాద్యత ఇతి గోలీఢః. లిహ ఆస్వాదనే. గోవులచేత ఆస్వాదింపఁబడునది. ౧. ఝాటం సంఘాతం లాతి ఆదత్త ఇతి ఝాటలః. లా దానే. గుంపును గూర్చునది. ౨. పశుభక్షణార్థం హన్యతే ఘంటా. హన హింసాగత్యోః. పశుభక్షణార్థమై నలుకఁబడునది. ౩. పాటం విస్తారం లాతీతి పాటలిః. ఇ. పు. పా. పాటలా. లా దానే. విస్తారము నిచ్చునది. ౪. మోక్షతి సహతే పశ్వాదిసంమర్దమితి మోక్షః. మోక్ష సహనే. పశ్వాదిసంమర్దమును సహించునది. ౫. ముష్ణాతి రోగాన్ ముష్కకః. ముష స్తేయే. రోగములను హరించునది. పా. ముష్కరః. ఈ ౬ మొక్కపుచెట్టుపేళ్లు.

* తిలకః క్షురకః శ్రీమాన్-

తిలాభాని పుష్పాణ్యస్య తిలకః - నువ్వుపువ్వులవంటి పువ్వులు గలది. ౧. క్షురతి పరుషత్వాత్ క్షురకః. క్షుర ఐశ్వర్యదీప్త్యోః. పరుషమై దీప్తమైయుండునది. ౨. శ్రీః శోభాఽస్యాస్తీతి శ్రీమాన్. త.పు. ఒప్పిదముగలది. ఈ ౩ తిలకపుచెట్టుపేళ్లు.

*

సమౌ పిచుల ఝాబుకౌ,

పిచుం తూలం లాతీతి పిచులః. లా దానే. పిచువనఁగా దూది; దానిని సంసర్గమున నుంచుకొనునది. ౧. ఝమ్యతే ఝాబుకః. ఝము అదనే. భక్షింపఁబడునది. ఈ ౨ సన్ననియాకులుగల పక్కిచెట్టుపేళ్లు.

* శ్రీపర్ణికా కుముదికా కుమ్భీ కైడర్య కట్ఫలౌ. ౪౦

శ్రీః పర్ణేష్వస్యాః శ్రీపర్ణికా ఆకులయందు ఒప్పిదముగలది. ౧.

కుముదవర్ణత్వాత్కుముదికా - తెల్ల కలువవంటి వర్ణముగలది. ౨. కుంభయతి పర్ణై రాచ్ఛాదయతీతి కుంభీ. ఈ. సీ. కుభి ఆచ్ఛాదనే. ఆకులచేఁ గప్పఁబడియుండునది. ౩. కడ్యతే ప్రకర్షేణ లక్ష్యతే కైడర్యః. కడ మదే. మిక్కిలి కానఁబడునది. కం రసం ఈష్టే స్తౌతీతి కైడర్యః. ఈడ స్తుతౌ. రసమును స్తోత్రముఁ జేయునది. ౪. కటూని ఫలాన్యస్యేతి కట్ఫలః. కారముగలఫలములు గలది. ఈ ౫ లేకుమ్రానిపేళ్లు.

* క్రముకః పట్టికాఖ్యస్స్యా త్పట్టీ లాక్షా ప్రసాదనః,

క్రామతీతి క్రముకః. క్రము పాదవిక్షేపే. ఆక్రమించునది. ౧. పట్టికాఇత్యాఖ్యా యస్య సః పట్టికాఖ్యః-పట్టిక యనెడుపేరు గలది. ౨. పట్టో వ్రణబంధనసామర్థ్యమస్యాస్తీతి పట్టీ. న. పు. ఘనమైనపట్టగలది. ౩. లాక్షాం ప్రసాదయతీతి లాక్షాప్రసాదనః. షద్ౢ విశరణగత్యవసాదనేషు. లక్క నలంకరించునది. ఈ ౪ ఎఱ్ఱలొద్దుగుపేళ్లు.

* తూదస్తు యూపః క్రముకో బ్రహ్మణ్యో బ్రహ్మదారు చ. ౪౧
తూలం చ-

తుద్యతే యూపార్థం తూదః. తుద వ్యథనే. యూపార్థమై వ్యథపెట్టఁబడునది. పా. నూదః. ౧. యూపార్హత్వాద్యూపః-యూపమునకు అర్హమైనది. పా. పునాతీతి పూగః. పూఞ్ పవనే. పరిశుద్ధముసేయునది. ౨. క్రామతీతి క్రముకః - ఆక్రమించునది. ౩. బ్రహ్మణి వైదికకర్మణి సాధుః బ్రహ్మణ్యః - వైదికకర్మమందు మంచిది. ౪. బ్రహ్మణే వైదికకర్మణే యోగ్యం దారు బ్రహ్మదారు - వైదికకర్మములకు తగిన వృక్షము. ౫. తూల్యతేఽస్మాదగ్నిరితి తూలం. తూల నిష్కర్షణే. దీనివలన నగ్ని బయలువెడలును. ఈ ౬ గంగరావిచెట్టుపేళ్లు.

నీప ప్రియక కదమ్బాస్తు హలిప్రియే,

నయతి ప్రాణినస్సుఖం నీపః. ణీఞ్ ప్రాపణే. ప్రాణులను సుఖము నొందించునది. ౧. ప్రీణాతీతి ప్రియకః. ప్రీఞ్ తర్పణే. ప్రీతినిఁజేయునది. ౨ కం వాతం దమయతీతి కదంబః. దము ఉపశమే. వాతమును శమింపఁజేయునది. ౩. హలినః బలభద్రస్య ప్రియః సురాధివాసాత్ హలిప్రియః- మద్యస్థానమౌటచేత బలభద్రునికిఁ బ్రియమైనది. ఈ ౪ కడపచెట్టుపేళ్లు.

* వీరవృక్షోఽరుష్కరోఽగ్నిముఖీ భల్లాతకీ త్రిషు. ౪౨

వీరాణా ముపస్పర్శయోగ్యో వృక్షః వీరవృక్షః - అత్యుష్ణమైనది గనుక వీరులకే స్పర్శయోగ్యమైనది. ౧. అరూంషి వ్రణాన్ కరోతీతి అరుష్కరః - అరుస్సు లనఁగా వ్రణములు; వానిని జేయునది. ౨. అగ్ని వన్ముఖమస్యా అగ్నిముఖీ. ఈ. సీ. అగ్నివంటిముఖముగలది. 3. భల్ల ఇవాతతీతి భల్లాతకీ. త్రి. అత సాతత్యగమనే. అంబువలె పోవునది. ఈ ౪ జీడిమ్రానిపేళ్లు.

* గర్దభాణ్డే కన్దరాల కపీతన సుపార్శ్వకాః,
ప్లక్షశ్చ-

గర్దభ ఇవ అండం మూలమస్య గర్దభాండః - గర్దభమువంటి మొదలుగలది. ౧. కందర మలతీతి కందరాళః. అల భూషణాదౌ. గుహాప్రదేశము నలంకరించునది. ౨. కం జలం పీతయతీతి కపీతనః - జలమును పచ్చఁగాఁజేయునది. 3. శోభనౌ పార్శ్వౌ యస్యసః సుపార్శ్వకః - మంచిపార్శ్వములు గలది. ౪. ప్లక్ష్యతే భక్ష్యత ఇతి ప్లక్షః. ప్లక్ష భక్షణే. భక్షింపఁబడునది. ఈ ౫ కలజువ్వి చెట్టుపేళ్లు.

* తిన్త్రిణీ చిం చామ్లికా-

తిమ్యతి ముఖమనేనేతి తిన్త్రిణీ. ఈ. సీ. తిమ ఆర్ద్రీభావే. దీని చేత ముఖము ఆర్ద్రమవును. పా. తిన్తిడీ.౧.చించిమాయతే ముఖ మన యేతి చిన్చా - దీనిచేత ముఖము చిమచిమమనును. ౨. అమ్లరసత్వా దామ్లికా - పులుసైనది. ఈ 3 చింతచెట్టుపేళ్లు.

*

అథో పీతసాలకే. ౪3

సర్జ కాసన బన్ధూకపుష్ప ప్రియక జీవకాః,

పీతవర్ణస్సాలః పీతసాలకః - పచ్చనివృక్షము. పా. పీతవర్ణస్సారో ఽస్యాస్తీతి పీతసారకః - పచ్చనిచేవగలది. ౧. సృజతి నిర్యాసం సర్జకః. సృజవిసర్గే. బంకనుబుట్టించునది.౨.అస్యతి కుష్ఠాదీని త్యసనః. అసు క్షేపణే. కుష్ఠాదులను బోఁగొట్టునది. 3. బంధూకస్యేవ రక్తాని పుష్పాణియస్యసః బంధూకపుష్పః - మంకెనపువ్వువలె నెఱ్ఱనైనపువ్వులు గలది. ౪. ప్రీణాతీతి ప్రియకః. ప్రీఞ్ తర్పణే. ప్రీతిని జేయునది.౫.కుష్ఠరోగిణం జీవయతీతి జీవకః. జీవప్రాణధారణే. కుష్ఠరోగులను బ్రతికించునది. ఈ ౬ వేగిచెట్టుపేళ్లు.

* సాలే తు సర్జ కార్శ్యాశ్వకర్ణకా స్సస్యసంవరః, ౪౪

స్యతికుష్ఠరోగమితిసాలః. షోఽన్తకర్మణి. కుష్ఠరోగమును జెఱచునది. ౧. సృజతి నిర్యాసం సర్జః. సృజ విసర్గే. బంకనుబుట్టించునది.౨. కృశయతి కుష్ఠాదీన్ కార్శ్యః. కృశ తనూకరణే. కుష్ఠాదులను కృశముగాఁజేయునది. పా. కార్ష్యః. 3. అశ్వకర్ణాభాని పత్రాణ్యస్య అశ్వకర్ణకః - గుఱ్ఱపుచెవులవంటి ఆకులుగలది. ౪. సస్యం ఫలం సంవృణోతీతి సస్యసంవరః. వృఞ్ వరణే. సస్యమనఁగా ఫలము; దానిని గప్పుకొనియుండునది. ఈ౫ మద్దిచెట్టుపేళ్లు.

* నదీసర్జో వీరతరు రిన్ద్రద్రుః కకుభోఽర్జునః,

నద్యాం భవః సర్జో నదీసర్జః - నదియందుఁ బుట్టినమద్ది. ౧. వీరోఽర్జునః తన్నామకత్వాద్వీరతరుః. ఉ. పు. వీరుఁడనఁగా అర్జునుఁడు; అతనిపేరు గలది. ౨. ఇంద్రస్య ప్రియో ద్రుః ఇంద్రద్రుః-అర్జున నామకమవుటచేత నింద్రునికి ప్రియమైనవృక్షము. 3. శాఖాభిః కకుభో దిశః వ్యాప్నోతీతి కకుభః - కొమ్మలచేత దిక్కులను వ్యాపించునది. కం శీతం కుభ్నాతీతివా కకుభః - శీతము నడఁగించునది. ౪. శుక్లత్వాదర్జునః - తెల్లనైయుండు నది. ఈ ౫ ఏఱుమద్దిపేళ్లు.

* రాజాదనః ఫలాధ్యక్షః క్షీరికాయామ్-

రాజభి రద్యతే రాజాదనః - రాజులచేత భక్షింపఁబడునది. ౧. అధ్యక్షాని శ్రేష్ఠాని ఫలాన్యస్య ఫలాధ్యక్షః-శ్రేష్ఠమైనఫలములు గలది. ౨. క్షీరవన్మధురాణి ఫలాన్యస్యాః క్షీరికా - పాలవలె తియ్యనైన పండ్లుగలది. ఈ 3 పాలచెట్టుపేళ్లు.

అథ ద్వయోః. ౪౫

ఇఙ్గుదీ తాపసతరుః-

ఇఙ్గత్యూర్ధ్వం గచ్ఛతీతి ఇఙ్గుదీ. ఈ. సీ. ఇగి లిగి గత్యర్థాః. ఊర్ధ్వముగాఁ బోవునది. పా. ఇఙ్గుదః. ౧. తపస్విజనోపయుజ్యమానత్వాత్తాపసతరుః-తాపసుల కుపయోగించుఫలములు గలది. ఈ ౨ గారచెట్టుపేళ్లు.

* భూర్జే చర్మి మృదుత్వచౌ,

భూ రిత్యవ్యయం. భూః భూమౌ జాయత ఇతి భూర్జః. జనీ ప్రాదుర్భావే. భూమియందుఁ బుట్టునది. ౧. చర్మాకారపత్రయోగాచ్చర్మీ. న. పు. చర్మమువంటి ఆకులుగలది. ౨. మృద్వీ త్వగస్య మృదుత్వక్. చ. పు. మెత్తనిచర్మమువంటి ఆకులుగలది. ఈ 3 భుజపత్రపుచెట్టుపేళ్లు.

* పిచ్ఛిలా పూరణీ మోచా చిరాయు శ్శాల్మలి ర్ద్వయోః. ౪౬

పిచ్ఛాఽస్యాస్తీతి పిచ్ఛిలా - బంక గలిగినది. ౧. పూరయతి తూలేన ఫలానీతి పూరణీ. ఈ. సీ. పూరీ ఆప్యాయనే. దూదిచేత ఫలములను నిండించునది. ౨. రసం ముంచతీతి మోచా. ముచ్లృ మోక్షణే. రసమును విడచునది. 3. చిరమాయుర్యస్య చిరాయుః. స. పు. చిరకాల ముండునది. తథాచ. "షష్టి ర్వర్షసహస్రాణి వనే జీవతి శాల్మలి" రితి. పా. స్థిరమాయు ర్యస్య చిరజీవిత్వాత్ స్థిరాయుః - అనేకకాల ముండునది. ౪. విటపై శ్శాల్యతే శాల్మలిః. ఇ. స్త్రీ. శాఖావిస్తారముచేత కొనియాడఁబడునది. పా. శల్మలీ. ఈ ౫ బూరుగుచెట్టుపేళ్లు.

* పిచ్ఛాతు శాల్మలీవేష్టే-

పరాఙ్గులిసంగాత్ పిచ్ఛా - వ్రేలికి అంటుకొనునది. ౧. శాల్మలిం వేష్టయతీతి శాల్మలీవేష్టః - బూరుగును చుట్టువాఱి యుండునది. ఈ ౨ బూరుగుబంకపేళ్లు.

* రోచనః కూటశాల్మలీ,

రోచతే రోచనః. రుచ దీప్తౌ. ప్రకాశించునది. ౧. కూటా కుత్సితా చాసౌ శాల్మలీ చ కూటశాల్మలీ - కుత్సితమైనబూరుగు. ఈ ౨ కొండబూరుగుపేళ్లు.

* చిరిబిల్వో నక్తమాలః కరజశ్చ కరఞ్జకే. ౪౭

చిరేణ రోగం బిలతీతి చిరిబిల్వః. బిల భేదనే. చిరకాల రోగమును భేదించినది. ౧. నక్తమలతి మండయతీతి నక్తమాలః. అల భూషణాదౌ. రాత్రి నలంకరించునది. నక్తం రాత్రౌ భూతాశ్రయత్వాదల మనర్థోఽస్మాదితివా నక్తమాలః - భూతాశ్రయము గనుక రాత్రి దీనివలన అనర్థము గలుగును. పా. నక్తమారః. ౨. కం జలం రంజయతీతి కరజః. కరఞ్జశ్చ. రఞ్జ రాగే. జలము నెఱ్ఱఁగాఁ జేయునది. ఈ ౪ కానుగుచెట్టుపేళ్లు.

* ప్రకీర్యః పూతికరజః పూతికః కలిమారకః,

ప్రకీర్యతే కలహస్థానే ప్రకీర్యః. కౄ విక్షేపే. కలహస్థానమందు చల్లఁబడునది. పా. ప్రకిరః. ౧. పూతిగంధః కరజః పూతికరజః- దుర్గంధముగలకానుగు. ౨. దుర్గంధత్వాత్ పూతికః-దుర్గంధము గలది.

3. కలేః. కలహస్య మారకః నాశకః కలిమారకః-కలహమును చెఱుచునది. పా. కలింకరోతీతి కలికారకః - కలహమునుజేయునది. ఈ ౪ నెమలియడుగుచెట్టుపేళ్లు.

* కరఞ్జభేదా షడ్గ్రన్థో మర్కట్యఙ్గారవల్లరీ. ౪౮

షడ్గ్రంథయోఽస్య షడ్గ్రంథః-ఆఱుకనుపులుగలది షడ్గ్రంథము. ఆఱుకనుపులుగల కానుగ. ౧. మర్కటవర్ణత్వా న్మర్కటీ. ఈ. సీ. కోఁతివన్నె గలది. ఇది తీఁగెకానుగ. ౧. అంగారవర్ణాః వల్లర్యోఽస్యాస్సంతీ త్యఙ్గారవల్లరీ. ఈ. సీ. నిప్పువన్నెగల పూగుత్తులు గలకానుగ. ఈ ౪ కానుగయొక్క భేదములు.

* రోహీ రోహితకః ప్లీహశత్రు ర్దాడిమపుష్పకః,

ఛిన్నోఽపి ప్రరూఢో రోహతీతి రోహీ. న. పు. రోహితకశ్చ. రుహ బీజజన్మని ప్రాదుర్భావేచ. నఱకఁబడియు మొలచునది. రోహి, రోహితకమును. ౧, ౨. ప్లీహాఖ్యస్య రోగస్య శత్రుః. - ప్లీహమనెడు రోగమునకు శత్రువు. ౩. దాడిమస్యేవ పుష్పాణ్యస్య దాడిమపుష్పకః- దాడిమపువ్వులవంటి పువ్వులుగలది. ఈ ౪ ముల్లుమోదుగపేళ్లు.

* గాయత్రీ బాలతనయః ఖదిరో దన్తధావనః. ౪౯

గాయంతం వైద్యం త్రాయత ఇతి గాయత్రీ. త్రైఙ్ పాలనే. ఈ. సీ. గాయంతులనఁగా వైద్యులు; వారిని రక్షించునది. ౧. బాలాస్సూక్ష్మాః పత్రాత్మకా స్తనయా యస్యసః బాలతనయః - సూక్ష్మములైన పత్రరూపములైన కొమాళ్లు గలది. ౨. ఖదతి స్థిరీభవతీతి ఖదిరః. ఖద స్థైర్యే. స్థిరమైయుండునది. 3. దంతాః ధావయ న్త్యనేన దంతధావనః. ధావు గతిశుద్ధ్యోః. దంతములను దీనిచేత పవిత్రముచేయుదురు. ఈ ౪ చండ్రచెట్టుపేళ్లు.

* అరిమేదో విట్ఖదిరే -

అరిరివ దుస్సహో మేదః స్రావోఽస్య అరిమేదః - దుస్సహమైన మెదడువాసనగలది. ౧. విడ్గంధీ ఖదిరో విట్ఖదిరః - విష్ఠవంటికంపుగలది. ఈ ౨ దుర్గంధముగల చండ్రచెట్టుపేళ్లు. వెలితుమ్మపేళ్లని కొందఱు.

* కదరః ఖదిరే సితే,

సోముపల్కోఽపి -

కుత్సితం రోగం దృణాతీతి కదరః. దృ విదారణే. కుత్సితమైనరోగమును గొట్టివేయునది. ౧. సోమవత్ చంద్రవత్సితం వల్కం వల్కలమస్య సోమవల్కః-చంద్రునివలె తెల్లనైనపట్టగలది. ఈ ౨ వెలిచంద్ర పేళ్లు.

* అథ వ్యాఘ్రపుచ్ఛ గన్ధర్వహస్తకౌ. ౫౦
ఏరణ్డ ఉరుబూకశ్చ రుచక శ్చిత్రకశ్చ సః,
చఞ్చుః పఞ్చాఙ్గులో మణ్డ వర్ధమాన వ్యడమ్బకాః. ౫౧

వ్యాఘ్రపుచ్ఛాకారశాఖాయోగా ద్వ్యాఘ్రపుచ్ఛః-పులితోఁకలవంటి కొమ్మలుగలది. ౧. గంధర్వస్య మృగవిశేషస్య భూతవిశేషస్య వా హస్త ఇవ పత్రమస్య గంధర్వహస్తకః - గంధర్వమనఁగా మృగవిశేషముగాని భూతవిశేషముగాని, దానిచేతివలెనుండెడు ఆకులుగలది. ౨. ఈరయతి వాతం ఏరండః. ఈర క్షేపే. వాతమును బోఁగొట్టునది. ౩. ఉరుభృశంవాతంవాతి నాశయతీతి ఉరుబూకః. వా గతిగంధనయోః. వబయోరభేదః. మిక్కిలి వాతమును బోఁగొట్టునది. ౪. రోచతే పర్ణైః రుచకః. రుచ దీప్తౌ. ఆకులచే బ్రకాశించునది. పా. రుబుకః. ౫. చిత్రవర్ణత్వా చ్చిత్రకః - చిత్రమైనవర్ణముకలది. ౬. చంచతివాయునాచంచుః. ఉ. పు. చంచ గతౌ. వాయువుచేత కదలునది. ౭. పఞ్చ అంగుళయః పత్రాత్మకే హస్తే అస్యేతి పంచాంగుళః - ఆకు లనెడుహస్తమందు అయిదుఅంగుళములు గలది. ౮. మండయతి స్వప్రదేశ ంమండః. మడి భూషాయాం. తనప్రదేశము నలంకరించునది. అమండః; ఆమండః అనియు గలదు. "గంధర్వహస్తకోమండ అమండోవ్యాఘ్రపర్ణక" ఇతి తారపాలః. ౯. యత్ర క్వాపి వర్ధతే వర్ధమానః. వృధు వృద్ధౌ. ఎక్కడనైన వృద్ధిఁబొందునది. ౧౦. వ్యడతి రోగం హంతుం వ్యడంబకః. అడ ఉద్యమనే.రోగమును బోఁగొట్టుటకొఱకు విశేషముగానుద్యోగించునది. ఈ ౧౧ ఆముదపుచెట్టు పేళ్లు.

* అల్పా శమీ శమీర స్స్యాత్ -

అల్పా శమీ శమీరః - చిన్నదైనజమ్మి. ఈ ౧ పిన్నజమ్మిపేరు.

* శమీ సక్తుఫలా శివా,

శమయతి దోషా శమీ. ఈ. సీ. శము ఉపరమే. దోషములను శమింపఁజేయునది. ౧. సక్తువత్స్వాదూని ఫలాన్యస్య సక్తుఫలా- సక్తువువలె స్వాదువైనఫలములు గలది. ౨. దోషశమనాచ్ఛివా-దోషశమనమువలన శుభస్వరూపమైనది. ఈ ౩ జమ్మిచెట్టుపేళ్లు.

* పిణ్డీతకో మరువకః శ్వసనః కరహాటకః. ౫౨
శల్యశ్చ మదనే-

స్వల్పంపిండీభావ మితః ప్రాప్తః పిండీతకః. ఇణ్ గతౌ. దీనిఫలము కొంచెము పిండీభావమును పొందును. ౧. విషపుష్పత్వాత్ మ్రియంతేఽనేన మరువకః. మృఙ్ ప్రాణత్యాగే. విషపుష్పము గనుక జనులు దీనిచేత మృతు లౌదురు. ౨. శ్వసంత్యనేకరోగహరత్వాత్ శ్వసనః. శ్వస ప్రాణనే. రోగహరముగనుక దీనిచేత బ్రతుకుదురు. ౩. దుస్స్పర్శత్వాత్ కరంహంతీతి కరహాటకః. హన హింసాగత్యోః. దుష్టమైనస్పర్శము గలది గనుక కరమును బీడించునది. ౪. శల్యం కంటకమస్యాస్తీతి శల్యః - ముండ్లుగలది. ౫. మదయతీతి మదనః. మదీ హర్షగ్లేపనయోః. హర్షింపఁజేయునది. ఈ ౬ మంగచెట్టుపేళ్లు.

* శక్రపాదపః పారిభద్రకః,
భద్రదారు ద్రుకిలిమం పీతదారు చ దారు చ. ౫౩
పూతికాష్ఠం చ సప్త స్యుర్దేవదారుణి-

శక్రస్య ప్రియః పాదపః శక్రపాదపః-ఇంద్రునికి ప్రియమైనవృక్షము. ౧. పారి నిష్ఠాం ప్రాప్తం భద్రమస్య పారిభద్రకః.అంతట పూర్ణమైనశుభముగలది. ౨. భద్రం చ తత్ దారుచ భద్రదారు. ఉ. న. శుభమైన దారువు. ౩. ద్రౌ స్కంధే కిలిమం నిగ్రాహ్యోఽస్య ద్రుకిలిమం-కొమ్మలయందు బంకగలది. ద్రు, కిలిమమ్ ఇతి నామద్వయమితి కేచిత్. "దేవదారు స్మృతం దారు సురాహ్వం కిలిమం చతత్" దితి ధన్వంతరిః. ౪. పీతవర్ణందారు పీతదారు - పచ్చనిదారువు. పా. పూతిదారు. ౫. దీర్యత ఇతి దారు. దృ విదారణే. చీల్పఁబడునది. ౬. పూతి ఉగ్రగన్ధం కాష్ఠమస్యేతి పూతికాష్ఠం-ఉగ్రగంధముగల కాష్ఠము ౭. దేవానాందారు దేవదారు - దేవతలయొక్కవృక్షము. అయం పుంలింగేఽపి. "అముం పురః పశ్యసి దేవదారు" మితి రఘువంశే కాళిదాసః. ఈ ౮ దేవదారు వృక్షముపేళ్లు.

* అథ ద్వయోః,

పాటలిః పాటలా మోఘా కాళా స్థాలీ ఫలేరుహా. ౫౪
కృష్ణవృన్తా కుబేరాక్షీ-

చేతఁ బొందఁబడునది. పా. పాలుక్యా. ౧. ముఖాత్కుంద ఇవ ప్రతి భాతి ముకుందః - ముఖమువలన మొల్లవలెఁ దోఁచునది. ముఖ మున క్తీతి ముకుందః-ముఖమును తడిగలదానిఁగాఁ జేయునది. ౨. కుంద ఇవ ప్రతిభాతీతి కుందః. పా. కుందుః. పు. మొల్లవలెఁ బ్రకాశించునది. ౩. కుంద్యతి మూలైరితి కుందురుః. పు. దో అవఖండనే. భూమిని వేళ్లచేఁ బీడించునది. ఈ ౪ కుందురుష్క మనుగంధద్రవ్యము పేళ్లు.

* బాలం హ్రీబేర బర్హిష్ఠోదీచ్యం కేశామ్బునామ చ,

వలతే భువనం మూలబాహుళ్యా ద్వాలం. వబయోరభేదః. వల సంవరణే. భూమిని వేళ్లచేతఁ జుట్టుకొనునది. ౧. నిగూఢత్వేన హ్రీయుక్తమివ బేరమస్యేతి హ్రీబేరం - గూఢమైయుండునది గనుక సిగ్గుతోఁ గూడిన శరీరముగలదానివలె నుండునది. ౨. బర్హతే వర్ధతే బర్హిష్ఠం. బృహ వృద్ధౌ. వృద్ధిఁ బొందునది. ౩. ఉదగ్దేశే భవ ముదీచ్యం - ఉత్తరదేశమందుఁ బుట్టినది. ౪. కేశస్యాంబునశ్చ పర్యాయనామాన్యస్యేతి కేశాంబునామ న. న. వెండ్రుకలయొక్కయు నీళ్లయొక్కయు పర్యాయనామముగలది. ఈ ౫ కురువేరుపేళ్లు.

* కాలానుసార్యవృద్ధాశ్మపుష్పశీతశివాని తు. ౧౨౨

శైలేయమ్-

శీతోష్ణాభ్యాం కాలోఽనుసార్యతేఽనేనేతి కాలానుసార్యం - శీతోష్ణములవలన కాలము దీనిచేత ననుసరింపఁబడును. ౧. చిరస్థాయిత్వాద్వృద్ధం-అనేక కాలముండునది. ౨. అశ్మనః పుష్పం అశ్మపుష్పం-ఱాతిపువ్వు. ౩. శీతవీర్యేణ శివం శీతశివం-చలువచేత శుభస్వరూపమైనది. ౪. శిలాయాం భవం శైలేయం-శిలయందుఁ బుట్టినది. ఈ ౫ ఱాతిపువ్వుపేళ్లు.

* తాలపర్ణీ తు దైత్యా గన్ధకుటీ మురా,

గన్ధినీ-

తాళస్యేవ పర్ణాన్యస్యా ఇతి తాళపర్ణీ. సీ. తాళపర్ణమువంటి ఆకులు గలది. తలభవం పర్ణమస్యా ఇతి తాలపర్ణీ - భూతలమందుఁ బుట్టునట్టి యాకులుగలది. ౧. మురదైత్యనామయోగాత్ దైత్యా - మురుఁ డనెడురాక్షసునిపేరుగలది. ౨. గంధస్య కుటీ గృహం గంధకుటీ. సీ. గంధమునకు ఉనికిపట్టు. ౩. మురతీతి మురా. మురవేష్టనే.

చుట్టుకొనునది. ౪. గంధోఽస్యా అస్తీతి గంధినీ. సీ. గంధము గలది. ఈ ౫ మురయనుగంధద్రవ్యముపేళ్లు.

* గజభక్ష్యా తు సువహా సురభీ రసా. ౧౨౩

మహేరణా కున్దురుకీ సల్లకీ హ్లాదినీతి చ,

గజైర్భక్ష్యత ఇతి గజభక్ష్యా - గజములచేత భక్షింపఁబడునది. ౧. సుష్ఠు వహ త్యామోదం సువహా. వహ ప్రాపణే. పరిమళమును లెస్సగా వహించునది. ౨. ఘ్రాణతర్పణగంధత్వా త్సురభిః. సీ. ఘ్రాణమునకు నిష్టమైనగంధము గలది. ౩. రస్యత ఇతి రసా. రస ఆస్వాదనే. చప్పరింపఁబడునది. ౪. మహత్ ఈరణం ప్రేరణం గజానాం భక్షణే అస్యా ఇతి మహేరణా. ఈర ప్రేరణే. ఏనుఁగులకు భక్షణార్థమై మహత్తైన ప్రేరణము దీనియెడఁ గలదు. ౫. కుంద్యతే మూలైరితి కుందురుకీ. సీ. దో అవఖండనే. వేళ్లచేత భూమిని బీడించునది. ౬. సత్కృత్య లక్యతే ఆస్వాద్యతే గజైరితి సల్లకీ. సీ. లకి ఆస్వాదనే. ఏనుఁగులచేత లెస్సగా నాస్వాదింపఁబడునది. ౭. హ్లాదోఽస్యా ఇతి హ్లాదినీ-అవ్యక్తశబ్దముగలది. ఈ ౭ అందుగుచెట్టుపేళ్లు.

* అగ్నిజ్వాలా సుభిక్షా తు ధాతకీ ధాతుపుష్పికా. ౧౨౪

అగ్నిజ్వాలాభపుష్పత్వాదగ్నిజ్వాలా-అగ్నిజ్వాలలవంటి పువ్వులు గలది. ౧. శోభనా భిక్షా ప్రార్థనాస్యామితి సుభిక్షా - మంచిప్రార్థన దీనియందుఁ గలదు. ౨. దధాతి పుష్పాణీతి ధాతకీ. సీ. డు ధాఞ్ ధారణపోషణయోః. పుష్పములను ధరించునది. ౩. ధాతువద్రక్తాని పుష్పాణ్యస్యా ఇతి ధాతుపుష్పికా-జేగురువలె నెఱ్ఱనైనపువ్వులుగలది. ఈ ౪ ధాతకీకుసుమనెడి గంధద్రవ్యముపేళ్లు.

* పృథ్వీకా చన్ద్రబాలైలా నిష్కుటి ర్బహులా-

బహుఫలయోగాత్పృథ్వీకా-అనేకఫలములుగలదౌటచేత ఘనమైనది. ౧. చంద్రస్య బాలేవ పుత్రికేవ చంద్రబాలా-కర్పూరమునకు కూఁతురివలె నుండునది. ౨. ఏలయతి ప్రేరయతి ముఖదౌర్గంధ్యమితి ఏలా. ఇల స్వప్నప్రేరణయోః. ముఖమందలి దుర్వాసనను బోఁగొట్టునది. ౩. నిష్క్రాంతా కుటేః కోశా న్నిష్కుటిః. సీ. మొగ్గలను బాసియుండునది. ౪. బహూని ఫలాని లాతీతి బహులా. లా దానే.

బహుఫలముల నిచ్చునది. ఈ ౫, పెద్దయేలకులపేళ్లు.

*

అథ సా,

సూక్ష్మోపకుఞ్చికా తుత్థా కోరఙ్గీ త్రిపుటా త్రుటిః. ౧౨౫

ఉపకుంచతి అల్పీభవతీ త్యుపకుంచికా. కుంచ గతికౌటిల్యాల్పీభావయోః. కొంచెమైయుండునది. ౧. తుదతి తాపం తుత్థా. తుద వ్యథనే. తాపమును బోఁగొట్టునది. పా. తుచ్ఛా. ౨. కురతి శబ్దాయతే కోరంగీ. స్త్రీ. కుర శబ్దే. మ్రోయునది. 3. త్రిపుటాకారత్వాత్త్రిపుటా- మూఁడుపుటలుగలది. ౪. సూక్ష్మత్వాత్త్రుట్యతీతి త్రుటిః. స్త్రీ. త్రుట ఛేదనే. సూక్ష్మమగుటచేఁ ద్రుంచఁబడునది. ఈ ౫ సన్నయేలకులపేళ్లు.

* వ్యాధిః కుష్ఠం పారిభావ్యం వాప్యం పాకల ముత్పలమ్,

కుష్ఠవ్యాధినామా న్యస్య సంతీతి వ్యాధిః. పు. కుష్ఠవ్యాధి యొక్క పేళ్లు గలది. ౧. కౌతిష్ఠతీతి కుష్ఠం. ష్ఠా గతినివృత్తౌ. భూమి యందుండునది. ౨. పారిషు తోయేషు భవతీతి పారిభావ్యం - నీళ్లుండెడుస్థలమందుఁ బుట్టునది. 3. వాప్యాం భవం వాప్యం-బావులయందుఁ బుట్టునది. పా. వ్యాప్యం. ౪. కోష్ణం పాకం లాతీతి పాకలం. లా ఆదానే. ఇంచుకంత ఉష్ణపాకమును గ్రహించునది. వ్యాధిపర్యాయత్వాద్వా పాకలం - వ్యాధిపర్యాయముగలది. ౫. ఉత్పలాభపుష్పత్వా దుత్పలం-కలువలవంటి పువ్వులుగలది. ఈ ౬ చెంగల్వకోష్టుపేళ్లు.

* శఙ్ఖినీ చోరపుష్పీ స్యా త్కేశినీ-

శంఖాభపుష్పయోగాత్ శంఖినీ. స్త్రీ. శంఖమువంటి పువ్వులుగలది. ౧. రాత్రావేవ పుష్ప్యతీతి చోరపుష్పీ. స్త్రీ. రాత్రియందుఁ బూచునది. ౨. కేశప్రరోహత్వాత్కేశాస్స న్త్యస్యా ఇతి కేశినీ. స్త్రీ. వెండ్రుకలు దీని వలన మొలచును. ఈ 3 కడిలచెట్టుపేళ్లు. పద్మపుటీఁగెపేళ్లని కొందఱు.

*

అథ వితున్నకః.

ఝటామలాజ్ఝటా తాలీ శివా తామలకీతి చ, ౧౨౬

వితుద్యతే పిత్తశ్లేష్మాదికమనేనేతి వితున్నకః. తుద వ్యథనే. దీని చేత పిత్తశ్లేష్మాదులు పీడింపఁబడును. ఝటఃఫలసంఘాతోఽస్యా ఇతి ఝటా-ఫలసమూహముగలది. ౨. రోగహరత్వాదమలా - రోగమును హరించునది. 3. అత్ ఆశ్చర్యకారీఝటః సంఘాతోఽస్యా ఇత్యజ్ఝటా-

ఆశ్చర్యమును జేయుసమూహముగలది. ౪. తాడయతి రోగానితితాలీ. స్త్రీ. తడ ఆఘాతే. డలయోర భేదః-రోగమును బోఁగొట్టునది. ౫. ఆరోగ్య రూపమంగళహేతుత్వాత్ శివా - ఆరోగ్యరూపమైనశుభమునకు హేతువైనది. ౬. తామ్యతే కాంక్ష్యత ఇతి తామలకీ. తము కాంక్షా యాం. కాంక్షింపఁబడునది. ఈ ౭ నేలయుసిరికపేళ్లు.

* ప్రపౌణ్డరీకం పౌణ్డర్యమ్ -

ప్రకర్షేణ పుండరీకస్యేదం రూపాంతరం దాహహరత్వాత్ప్రపౌండరీకం - దాహమును హరించునదిగనుక తెల్లదామరకు రూపాంతరమైనది. ౧. అస్యైకదేశానుసారిత్వాత్పౌండర్యమితి దేశీయం - ప్రపౌండరీకమనెడు శబ్దమునకు పౌండర్యమనునది దేశీయము. పా. పుండర్యం. ఈ ౨ పుండరీకమను గ్రంథిద్రవ్యముపేళ్లు.

*

అథ తున్నః కుబేరకః. ౧౨౭

కుణిః కచ్ఛః కాన్తలకో నన్దివృక్షః-

తుద్యతే హస్త్యాదిభిరితి తున్నః. తుద వ్యథనే. గజాదులచేఁ బీడింపఁబడునది. ౧. కుత్సితంబేరమస్యాస్తీతికుబేరకః - కుత్సితమైన శరీరముగలది. ౨. శాఖాభంగాత్కణతీతి కుణిః. పు. కుణ శబ్దే. కొమ్మలు విరుగునప్పుడు మ్రోయునది. 3. కష్యతే గజైః కచ్ఛః. కష హింసాయాం. గజములచేఁ బీడింపఁబడునది. ౪. కస్య జలస్య అంతం గచ్ఛంతీతి కాంతా గజాః తైర్లక్యత ఇతి కాంతలకః. లకి ఆస్వాదనే. జలసమీపమును బొందునవి గనుక కాంతము లనఁగా గజములు; వానిచేత నాస్వాదింపఁబడునది. ౫. నన్దయతీతి నన్దీ, నన్దిసంజ్ఞకో వృక్షః నన్దివృక్షః - సంతోషపెట్టునది గనుక నన్ది; నందియను పేరుగలవృక్షము. ఈ ౬ నందివృక్షముపేళ్లు.

*

అథ రాక్షసీ,

చణ్డా ధనహరీ క్షేమ దుష్పత్ర గణహాసకాః. ౧౨౮

రక్ష్యంతే అస్యా ఇతి రాక్షసీ. స్త్రీ. రక్ష పాలనే. దీనివలన రక్షింపఁబడును. తీక్ష్ణత్వాత్ చండా - తీవ్రమైనది. ౨. బహుమూల్యత్వేన ధనం హరతీతి ధనహరీ. స్త్రీ. హృఞ్ హరణే. బహుమూల్యమౌటచేత ధనమును హరించునది. 3. క్షియతి వసత్యస్మిన్ గన్ధ ఇతి క్షేమః. క్షి

నివాసగతో ర్థః. గంధము దీనియం దుండును. ౪. దుష్టాని పత్త్రాణ్యస్య దుష్పత్త్రః-దుష్టమైన ఆకులు గలది. ౫. గణం హాసయతీతి గణహాసకః. హసే హసనే. సమూహమును సంతోషపెట్టునది. ఈ ౬ నల్లకచోరము పేళ్లు. బలరక్కసిపేళ్లని కొందఱు.

* వ్యాళాయుధం వ్యాఘ్రనఖం కరజ్ఞం చక్రకారకమ్,

వ్యాళస్య వ్యాఘ్రస్య ఆయుధం నఖమివ తిష్ఠతీతి వ్యాళాయుధం పా. వ్యాడాయుధం. వ్యాఘ్రనఖం చ-పులిగోరువలె నుండునది. ౧, ౨. కం ఉదకం రఞ్జయతీతి కరఞ్జం. రంజ రాగే. ఉదకమును రాగమును బొందించునది. పా. కరజం. 3. చక్రం ధూపద్రవ్యమేళనం కరోతీతి చక్రకారకం-ధూపద్రవ్యమేళనమును జేయునది. ఈ ౪ నఖమను గంధద్రవ్యము పేళ్లు. పులిగోరుచెట్టు.

* సుషిరా విద్రుమలతా కపోతాఙ్ఘ్రి ర్నటీ నలీ. ౧౨౯
ధమ న్యఞ్జనకేశీ చ -

సుషిః రన్ధ్రం అస్యా అస్తీతి సుషిరా - రంధ్రముగలది. పా. శుషిరా. ౧. విద్రుమవద్రక్తత్వాద్విద్రుమలతా-పగడపుతీఁగవలె నెఱ్ఱనైయుండునది. ౨. కపోతాఙ్ఘ్రిసదృశమూలత్వాత్కపోతాఙ్ఘ్రిః. సీ. గువ్వకాళ్లవంటి వేళ్లు గలది. 3. వాయువశాన్నటతి చలతీతి నటీ. సీ. నట స్పన్దనే. వాయువశమున నటించునది. ౪. నలం ఛిద్రమస్యా అస్తీతి నలీ. సీ. నలమనఁగా రంధ్రము; అది గలది. ౫. సుషిరవత్త్వా ద్ధమ్యత ఇతి ధమనీ. ధ్మాశబ్దాగ్నిసంయోగయోః. రంధ్రయుక్తమై యూఁదఁబడునది. ౬. అంజనసదృశాః కేశాః సూక్ష్మమూలాన్యస్యా ఇత్యంజనకేశీ. సీ. కాటుకవలె సూక్ష్మమైనవేళ్లు గలది. ఈ ౭ నళి యనుగంధద్రవ్యము (గువ్వగుత్తిక) పేళ్లు.

* హను ర్హట్టవిలాసినీ,
శుక్తి శ్శఙ్ఖః ఖురః కోలదళం నఖమ్ -

హంత్యామయం హనుః. హన హింసాగత్యోః. రోగమును బోఁగొట్టునది. ౧. హట్టవీథ్యాం విలసతీతి హట్టవిలాసినీ. సీ. హట్టమనెడు పట్టణపువీథియం దొప్పునది. ౨. శుక్త్యాకారత్వాచ్ఛుక్తిః. సీ. ముత్తెపుచిప్పవలె నుండునది. 3. శంఖసామ్యాచ్ఛంఖః - శంఖసామ్యము

గలది. ౪. ఖురతి భూతాని హంతీతి ఖురః. ఖుర విలేఖనే. భూతములను సంహరించునది. ౫. బదరీపత్త్రాఖ్యత్వాత్కోలదళం-రేఁగాకుపేరు గలది. ౬. నఖతి కుష్ఠాదీన్ గృహీత్వా గచ్ఛతీతి నఖం-కుష్ఠాదులను హరించునది. ఈ ౭ శంఖ మనుగంధద్రవ్యముపేళ్లు. సుషిరాదులు ౫ నళికిని, ధమని మొదలు ౪ బెత్తమునకును, భక్తిమొదలు ౫ నఖమునకును పేళ్లని కొందఱు.

*
అథాఢకీ. ౧౩౦
కాక్షీ మృత్స్నా తువరికా మృతాలక సురాష్ట్రజే,

తువరీవాచకత్వాదాఢకీ - ధాన్యవాచకమైనతువరియను పేరు గలది. ౧. కషతి కండ్వాది రోగానితి కాక్షీ. సీ. కష హింసాయాం. తీఁటమొదలైనరోగములను హరించునది. ౨. ప్రశస్తా మృత్ మృత్స్నా-ప్రశస్తమైనమృత్తిక. 3. తువరః కషాయః తద్యోగా త్తువరికా-వగరు గలది. ౪. మ్రియతే నిలీయతే హేమ అనేనేతి మృతాలకం. మృఙ్ ప్రాణత్యాగే. బంగారు దీనిచేత కరఁగును. పా. మృత్తాలకం మృత్తాలకమితి కేచిత్. మృద్యత ఇతి మృత్. మృదక్షోదే. మర్దింపఁబడునది. తలంతి ప్రతిష్ఠంతి అనేనేతి తాలకం - దీనిచేత ప్రతిష్ఠను బొందుదురు. ౫. సురాష్ట్రదేశే భవం సురాష్ట్రజం-సురాష్ట్రదేశమందుఁబుట్టునది. ఈ ౬ తొవరిమన్ను పేళ్లు.

* కుటన్నటం దాశపురం వానేయం పరిపేలవమ్. ౧౩౧
ప్లవ గోపుర గోనర్ద కైవర్తీ ముస్తకానిచ,

కుటన్ వక్రీభవ న్నటతీతి కుటన్నటం. నట స్పన్దనే. వక్రమై నటనముఁ జేయునది. ౧. దశపురాఖ్యదేశే భవం దాశపురం - దశపురదేశమందుఁ బుట్టినది. ౨. వనే జలే జాతం వానేయం-జలమందుఁ బుట్టినది. 3. కోమలత్వా త్పరితః పేలవం పరిపేలవం - అంతటను పేలవమైనది. ౪. లఘుత్వాత్ ప్లవత ఇతి ప్లవం. ప్లుఙ్ గతౌ. లఘువౌటచేత తేలునది. ౫. గౌ ర్జలం పురం సంస్థాన మస్యేతి గోపురం - నీరు ఉనికిపట్టుగాఁగలది. ౬. గాః నర్దయతి రుచికరత్వేన గోనర్దం. నర్ద శబ్దే. రుచికరమౌటచేత గోవులను అంకెవేయించునది. ౭. కైవర్తానాం మత్స్యజీవినాం అశనం కైవర్తీ-మత్స్యజీవులకు భక్ష్యము కైవర్తి. ముస్యతే వరా

హైరితి ముస్తకం. ముస ఖండనే. వరాహములచేత ఖండింపఁబడునది ముస్తకము. కైవర్త్యాఖ్యం ముస్తకం కైవర్తీముస్తకం. కైవర్తి యను పేరు గలముస్తకము. ఈ ౭ తుంగముస్తలపేళ్లు.

* గ్రంథిపర్ణం శుకం బర్హం పుష్పం స్థౌణేయ కుక్కురే. ౧౩౨

గ్రంథిషు పర్ణాన్యస్య గ్రంథిపర్ణం - బుడుపులయందు ఆకులు గలది. ౧. శుకవర్ణత్వాచ్ఛుకం-చిలుకవన్నె గలది. ౨. బర్హతుల్యపుష్పత్వాద్బర్హం - నెమలిపించెమువంటి పువ్వులు గలది. ౩. పుష్ప్యతీతి పుష్పం. పుష్ప వికసనే. వికసించునది. పా. బర్హపుష్పం; బర్హిపుష్పం. ౪. స్థూణస్యేవ రూపం స్థౌణేయం. స్తంభాకారమైయుండునది. ౫ శునకాకారత్వాత్కుక్కురం-శునకాకారముగలది. ఈ ౬ స్థౌణేయమను గంధద్రవ్యముపేళ్లు. పచ్చాకు మాచిపత్రి.

* మరున్మాలా తు పిశునా స్పృక్కా దేవీ లతా లఘుః,
సముద్రాన్తా వధూః కోటివర్షా లఙ్కోపికేత్యపి. ౧౩౩

మరుతః మాలా అస్యా ఇతి మరున్మాలా - వాయుపంక్తిగలది. పా. మరుత్; మాలేతినామద్వయం. "పృక్కా స్పృగ్బ్రిహ్మణీ దేవీ మాలా లంకోయికా మరు" దితి కోశాంతరే. ౧. గంధసూచకత్వాత్పిశునా-పరిమళము నెఱిఁగించునది. ౨. స్పృశతిగంధేన స్పృక్కా. స్పృశ సంస్పర్శనే. పరిమళముచేత స్పృశించునది. పా. పృక్కా. ౩. దేవపుత్రీసంజ్ఞకత్వాద్దేవీ. సీ. దేవపుత్రి యనుపేరుగలది. ౪. లతారూపత్వాల్లతా-తీఁగెయైయుండునది. ౫. లఘుత్వాల్లఘుః. సీ. చులకనిది. ౬. దూరప్రసరత్వాత్సముద్రాంతా - దవ్వుగా వ్యాపించునది. ౭. ఊహ్యతే పరిమళేన వధూః. సీ. వహ ప్రాపణే. పరిమళముచేత వహింపఁబడునది. ౮. కోటిభిర్నేమిభిః స్వరసం వర్షతీతి కోటివర్షా. వృషు సేచనే. కొనలచేత రసమును వర్షించునది. ౯. లంకాయాముప్యత ఇతి లంకోపికా - లంకయందు విత్తఁబడునది. ఈ ౧౦ స్పృక్కయను గంధద్రవ్యము పేళ్లు.

* తపస్వినీ జటా మాంసీ జటిలా లోమశా మిసీ,

జటాయోగసామ్యాత్తపస్వినీ. సీ. జడలసామ్యముచేత తపస్విని. ౧. జటాస్సంత్యస్యా ఇతిజటా; జటిలాచ-జడలవంటి అవయవములుగలది. ౨, ౩. మాంససామ్యావయవత్వాన్మాంసీ - మాంసమువంటిఅవయవ

ములు గలది. ౪. లోమయోగాల్లోమశా - వెండ్రుకలవంటి పీఁచుగలది. ౫. మస్యతీతి మిసీ. మసీ పరిణామే.మాఱునది. ఈ౬ జటామాంసిపేళ్లు.

* త్వక్పత్రముత్కటం భృఙ్గం త్వచం చోదం వరాఙ్గకమ్. ౧౩౪

త్వగస్త్యస్యా స్త్విత్వక్. చ. సీ. త్వచంచ - పట్టలు తఱుచుగాఁ గలది. ౧, ౨. పత్రమిశ్రత్వాత్పత్రం. ఉపయోగమైన ఆకులుగలది. ౩. అతితీక్ష్ణత్వాదుత్కటం-మిక్కిలి తీక్ష్ణమైనది. ౪. కృష్ణవర్ణత్వాద్భృంగం-నల్లనైనది. ౫. అగ్నిం చోదయతీతి చోదం. చుద ప్రేరణే. దీపనాగ్నిని ప్రేరేపించునది. పా. చోచం. ౬. వరం శ్రేష్ఠ మంగ మస్యేతివరాంగకం-శ్రేష్ఠమైన అంగము గలది. ఈ ౭ లవంగపుచెట్టుపేళ్లు.

* కర్చూరకో ద్రావిడకః కాల్యకో వేధముఖ్యకః,

కర్జతి రోగానితి కర్చూరకః. కర్జ వ్యథనే. రోగముల బాధించునది. పా. కచ్చూరకః. ౧. ద్రావయతిరోగాన్ ద్రావిడకః. ద్రు గతిహింసాకౌటిల్యేషు. రోగములను సంహరించునది. ప్రాయోద్రవిడదేశే భవతీతి ద్రావిడకః-తఱచుగా ద్రవిడదేశమందుఁబుట్టినది. ౨. కల్యం నిరామయం కరోతీతి కాల్యకః - వ్యాధిలేనివానిఁగాఁజేయునది. ౩. వేధేముఖ్యత్వాద్వేధముఖ్యకః-రోగమును బీడింపఁజాలినది. ఈ ౪ గంధకచోరముపేళ్లు.

* ఓషధ్యో జాతిమాత్రే స్యు రజాతౌ సర్వ మౌషధమ్. ౧౩౫

లతాదిజాతయః ఓషధ్యః, నతు త్రిఫలాదయః. అజాతావితిలతాదిజాతేరన్యత్ర యత్కిమపి రోగాపనయనకరం తదౌషధం - ఓషధిశబ్దము ఆకారభేదముచేత ప్రత్యేకముగాఁ దెలియఁబడుచున్న లతాదిజాతులయందు వర్తించును. త్రిఫలాదులయందు వర్తింపదు. ఔషధశబ్దము జాతివ్యతిరిక్తమై రోగహరములైనవానియందెల్ల వర్తించును.

* శాకాఖ్యం పత్రపుష్పాది-

పత్రపుష్పాది శాకాఖ్యం శాకనామకం. ఆదినా అగ్రమధ్యాదీనాం గ్రహణం. తదుక్తం. "మూలపత్రకరీరాగ్రఫలకాండాధిరూఢకం, త్వక్పుష్పం కవచం చేతిశాకం దశవిధంస్మృత"మితి. భోజనార్హములైన ఆకులు, పువ్వులు, కాయలు, వేళ్లు, కాఁడలు, కొమ్మలు, పండ్లు మొదలైనవి శాకము లనంబడును. శక్యతే భోక్తుమనేనేతిశాకం - దీనిచేత భోజనము చేయుటకు శక్యమగును,

* తణ్డులీయో౽ల్పమారిషః,

లఘుతండులాభాని బీజాన్యత్ర తండులీయ - సన్నబియ్యము వంటి విత్తులుగలది. రోగాన్ తాడయతీతివా తండులీయః-రోగములను బోఁగొట్టునది. ౧. అల్పామపి మారీం వ్యాధిం స్యతీతి అల్పమారిషః. షో౽న్తకర్మణి. అల్పమైనవ్యాధిని జెఱచునది. ఈ ౨ చిఱ్ఱికూరపేళ్లు.

* విశల్యా౽గ్నిశిఖా౽నన్తా ఫలినీ శక్రపుష్ప్యపి. ౧౩౬

విశల్యం కరోతీతి విశల్యా - నొప్పిని దొలఁగించునది. ౧. దీపన కారిత్వాదగ్నిశిఖా-దీపనకారి గనుక అగ్నిశిఖవలె నుండునది. ౨. బహుదేశ వ్యాపిత్వాదనంతా - అనేకదేశములయందుఁ బ్రచురమైనది. ౩. ఫలా న్యస్య సంతీతిఫలినీ. సీ. ఫలములుగలది. పా. హాలపర్యాయసంజ్ఞికత్వాత్ హాలినీ. సీ. నాఁగేలుయొక్క పేరుగలది. ౪. శక్రప్రియపుష్పత్వాత్ శక్రపుష్పీ. సీ. ఇంద్రునికిఁ బ్రియమైన పుష్పములుగలది. ఈ౫ నాఁగేటి చాలుకూరపేళ్లు. వెన్న వెదురుకూర. తరిగొఱ్ఱకూర యనియుఁ గొందఱు.

* స్యా ద్వృశ్చిగన్ధా ఛగలా న్త్ర్యావేగీ వృద్ధదారకః,
జుఙ్గః-

బుఱువత్క్రిమీన్ గంధయతి అర్దయతిబుఱుగంధా-ఎలుఁగువలె క్రిములను బీడించునది. ౧. ఛగలస్యాజస్యాండా నీవావయవా అస్య ఇతి ఛగలాండీ. సీ. గొఱ్ఱెవృషణములవంటి అవయవములుగలది. పా. ఛగలాన్త్రీ. ౨. ధాతువృద్ధికరత్వా దావేగో౽స్యా ఇతి ఆవేగీ. సీ. ధాతువృద్ధికరమై యావేగమును జేయునది. ౩. వృద్ధత్వం దారయతీతి వృద్ధదారకః. దౄ విదారణే. వృద్ధత్వమును బోఁగొట్టునది. ౪. జుంగతి వర్జయతి రోగాన్ జుంగః. జుగి వర్జనే. రోగజనితదోషములను వర్జించు నది. ఈ ౫ బోద్దికూరపేళ్లు.

* బ్రాహ్మీ తు మత్స్యాక్షీ వయస్థా సోమవల్లరీ. ౧౩౭

పావనత్వాత్ బ్రాహ్మీ. సీ. పావనమైనది. పా. బ్రహ్మీ. ౧. మత్స్యాక్షితుల్యపుష్పత్వా న్మత్స్యాక్షీ. సీ. చేఁపకండ్లవంటిపువ్వులు గలది. ౨. వయః స్థాపయతి వయస్థా. ష్ఠా గతినివృత్తౌ. వయస్సును నిలుపునది. ౩. సోమవచ్ఛీతవీర్యత్వా త్సోమవల్లరీ. సీ. చంద్రునివలెఁ జల్లనై యుండునది. ఈ ౪ పొన్నగంటికూరపేళ్లు.

* పటుపర్ణీ హైమవతీ స్వర్ణక్షీరీ హిమావతీ,

పటూని శ్రేష్ఠాని పర్ణాన్యస్యా ఇతి పటుపర్ణీ. సీ. మంచియాకులు గలది. ౧. హిమవద్గిరౌ ప్రచురత్వాత్ హైమవతీ. సీ. హిమవ త్పర్వతమందుఁ బ్రచురమైనది. ౨. స్వర్ణవర్ణం క్షీరమస్యా ఇతి స్వర్ణ క్షీరీ. సీ. బంగారువన్నెపాలుగలది. ౩. హిమం శీతలత్వ మస్యా ఇతి హిమావతీ. సీ. మంచువంటి చలిగలది. ఈ ౪ కంకోష్టుపు పేళ్లు.

* హయపుచ్ఛీ తు కామ్బోజీ మాషపర్ణీ మహాసహా. ౧౩౮

హయపుచ్ఛాకారత్వాత్ హయపుచ్ఛీ. సీ. గుఱ్ఱపుతోఁకవంటి యాకారముగలది. ౧. కాంభోజదేశే భవా కాంభోజీ. సీ. కాంభోజ దేశమందుఁ బుట్టినది. పా. కాంబోజీ. ౨. మాషస్యేవ పర్ణాన్యస్యా మాషపర్ణీ. సీ. మినుముయొక్క ఆకులవంటిఆకులు గలది. ౩. మహా రోగాన్ సహత ఇతి మహాసహా - మహారోగములను సహించునది. ఈ ౪ కాఱుమినుముపేళ్లు.

* తుణ్డికేరీ రక్తఫలా బిమ్బికా పీలుపర్ణ్యపి,

తుండం వదనమాశ్రయత్వే నాస్యేతి తుణ్డికమోష్ఠః; తమియర్తి అనుకరోతీతి తుండికేరీ. సీ. తుండమనఁగా ముఖము. అది ఆశ్రయ ముగాఁ గలది గనుక తుండిక మనఁగాఁ బెదవి. దాని ననుకరించునది. ౧. రక్తం ఫలమస్యా ఇతి రక్తఫలా-ఎఱ్ఱనిపండ్లుగలది. ౨. ఓష్ఠస్య బింబం ఆకృతిరివ ఫల మస్యా ఇతి బింబికా - ఓష్ఠమువంటి ఆకారము గల ఫల ములుగలది. ౩. పీలోరివ పర్ణాన్యస్యాః పీలుపర్ణీ. సీ. గోఁగాకులవంటి యాకులుగలది. ఈ ౪ దొండచెట్టు పేళ్లు.

* బర్బరా కబరీ తుఙ్గీ ఖరపుష్పాజగన్ధికా. ౧౩౯

పరుషపర్ణత్వాద్బర్బరా - పరుషమైన పర్ణములుగలది. ౧. కేశ సామ్యాత్కబరీ. సీ. వెండ్రుకలపోలిక గలది. ౨. అతితీక్ష్ణత్వాత్తుంగీ. సీ. అతితీక్ష్ణమైనది. ౩. తీక్ష్ణపుష్పత్వా త్ఖరపుష్పా - తీక్ష్ణమైనపువ్వులు గలది. ౪. అజస్యేవ గంధో౽స్యా ఇతి అజగంధికా-గొఱ్ఱెయొక్క వాసన గలది. ఈ ౫ వాయింట చెట్టుపేళ్లు.

* ఏలాపర్ణీ తు సువహా రాస్నా యుక్తరసా చ సా,

ఏలాయా ఇవ పర్ణాన్యస్యా ఇతి ఏలాపర్ణీ. సీ. ఏలకియాకుల వంటి యాకులుగలది. ౧. సుష్ఠు రసం వహతీతి సువహా - మంచిరసమును వహించునది. ౨. రస్యత ఇతి రాస్నా. రస ఆస్వాదే. ఆస్వాదింపఁబడునది. 3. రసేనయుక్తాయుక్తరసా-రసముతోఁగూడినది. ఈ ౪ సన్నరాస్నము పేళ్లు.

* చాఙ్గేరీ చుక్రికా దన్తశఠాఽమ్బష్ఠాఽమ్లలోణికా. ౧౪౦

చంగో దక్షః తస్య భావః చాంగం, దంతానాం చాంగం పటుత్వమీరయతీతి చాంగేరీ. సీ. చాంగ మనఁగా పటుత్వము. దంతముల యొక్క పటుత్వమును బోఁగొట్టునది. ౧. చకంత్యనేనేతి చుక్రః అమ్లః; తద్యోగాచ్చుక్రికా. చక తృప్తౌ. దీనిచేఁ దృప్తిని బొందుదురు గనుక చుక్రమనఁగా పులుసు. అది గలిగినది. ౨. అమ్లత్వాద్దంతానాం శఠం కరోతీతి దంతశఠా - దంతములను శఠత్వమును జేయునది. 3. అంబేవ తిష్ఠతీతి అంబష్ఠా - తల్లివలె నుండునది. ౪. అమ్లరసేన దంతాన్ లునాతీతి అమ్లలోణికా. లూఞ్ ఛేదనే. అమ్లరసముచేత దంతముల నూడఁ బీఁకునది. ఈ ౫ పులిచింత పేళ్లు.

* సహస్రవేధీ చుక్రోఽమ్లవేతస శ్శతవేధ్యపి,

సహస్రం రోగాన్ విధ్యతీతి సహస్రవేధీ. న. పు. వ్యథ తాడనే. వేయిరోగములను బోఁగొట్టునది. ౧. చక్యంతే వ్యథంతే దంతా అనేనేతి చుక్రః. చక్ర ప్రతీఘాతే. దంతములు దీనిచేత వ్యథపెట్టఁబడుచున్నవి. ౨. అమ్లరససంయుక్తో వేతసః అమ్లవేతసః - పులుసుతోఁగూడిన ప్రబ్బలి. 3. శతంరోగాన్ విధ్యతీతి శతవేధీ. న. పు. నూఱురోగములఁ బోఁగొట్టునది. ఈ ౪ పుల్లప్రబ్బలి పేళ్లు.

* నమస్కారీ గణ్డకాలీ సమఙ్గా ఖదిరేత్యపి. ౧౪౧

అంజలిరూపత్వా న్నమస్కరోతీవ నమస్కారీ. సీ. అంజలిరూపముగల దౌటఁజేసి నమస్కారముఁ జేయుదానివలె నుండునది. ౧. గణ్డేషు గ్రన్థిషు కాలీ గణ్డకాలీ - బుడుపులయందు నల్లగా నుండునది. ౨. సంకుచితాని పత్రరూపా ణ్యంగాన్యస్యా ఇతి సమంగా - సంకుచితములైన పత్రములు గలది. 3. ఖదిర ఇవ సూక్ష్మపత్రత్వా త్ఖదిరా - ఖదిరమువలె సూక్ష్మపత్రములు గలది. ఈ ౫ మునుఁగుఁదామర పేళ్లు.

* జీవన్తీ జీవనీ జీవా జీవనీయా మధుస్రవా,

జీవం త్యనయా జీవంతీ. జీవనీ. జీవా. జీవనీయా. సీ. జీవ ప్రాణధారణే. దీనిచేత బ్రతుకుదురుగనుక, జీవంతి. జీవని. జీవ. జీవనీయ. ౧, ౨, 3, ౪. మధు స్రవతీతి మధుస్రవా. స్రు స్రవణే. తేనె గాఱునది. పా. మధుఃస్రవా. ఈ ౫ పాలకూర పేళ్లు.

* కూర్చశీర్షో మధురకః శృఙ్గ హ్రస్వాఙ్గ జీవకాః. ౧౪౨

కూర్చవత్ శ్మశ్రువత్సమశీర్షత్వా త్కూర్చశీర్షః-కూర్చమనఁగా (గడ్డము) మీసము దానితో సమానమైనకొనగలది. ౧. మధురత్వా న్మధురకః- మధురమైనది. ౨. శృంగయోగాచ్ఛృంగః - కొమ్ముగలది. 3. హ్రస్వావయవత్వాత్ హ్రస్వాంగః - హ్రస్వములైనఅవయవములుగలది. ౪. జీవయతీతి జీవకః- బ్రతికించునది. ఈ ౫ జీవకమనుగంధద్రవ్యము పేళ్లు.

* కిరాతతిక్తో భూనిమ్బోఽనార్యతిక్తః-

తిక్తరసయోగా త్తిక్తః, కిరాతదేశే భవస్తిక్తః కిరాతతిక్తః- చేదుగలది గనుక తిక్తము; కిరాతదేశమునందుఁ బుట్టినతిక్తము కిరాతతిక్తము. ౧. భువి నింబో భూనింబః- నేలవేము. ౨. అనార్యాః కిరాతాః తద్దేశే భవస్తిక్తః అనార్యతిక్తః-కిరాతదేశమునందుఁ బుట్టినవేము. ఈ 3 నేలవేము పేళ్లు.

* అథ సప్తలా,

విమలా సాతలా భూరిఫేనా చర్మకషేత్యపి. ౧౪3

సపతి స్వావయవేషు సమేతా సప్తలా. షప సమవాయే. దట్టమై కూడుకొనియుండునది. ౧. విగతం మలమనయేతి విమలా - దీనిచేతఁ గల్మషము పోవును. ౨. సాతం సుఖం లాతీతి సాతలా - సుఖము నిచ్చునది. 3. భూరయః ఫేనాః అస్యా ఇతి భూరిఫేనా - తఱుచైన నురుఁగులు గలది. ౪ చర్మ కషతీతి చర్మకషా. కష హింసాయాం. పూయఁబడినదై దుష్టచర్మమును జెఱుచునది. ఈ ౫ సంబరేని పేళ్లు.

* వాయసోలీ స్వాదురసా వయస్థా-

వాయసవ దులతి చలతి వాయసోలీ. సీ. ఉల సంచలనే. కాకివలెఁ జలించునది. ౧. స్వాదుః రసః అస్యా ఇతి స్వాదురసా - స్వాదువైనరసముగలది. ౨. వయసి స్థీయతే అనయా వయస్థా - వయస్సునను నుండునది. పా. కాయస్థా. ఈ 3 కాకోలి పేళ్లు. కారుగోలిమి,

* అథ మకూలకః.

నికుమ్భో దన్తికా ప్రత్యక్శ్రేణ్యుదుమ్బరపర్ణ్యపి. ౧౪౪

మంక్యతే చిత్రత్వాత్ మకూలకః. మకి మండనే. చిత్రమై యొప్పునది. పా. ముకూలకః. ౧. రసాధారత్వేన నిశ్చితః కుంభో నికుంభః - రసమునకు ఆధారమైనకుంభము. ౨. దమ్యంతే అనయా దోషాఇతి దంతికా. దము ఉపశమనే. రోగములు దీనిచేత ఉపశమింపఁబడును. ౩. ప్రత్యగ్భవతీ ప్రత్యక్ శ్రేణిరస్యా ఇతి ప్రత్యక్శ్రేణీ. సీ. బోరగిలియుండు ఆకులయొక్క పజ్క్తి గలది. ౪. ఉదుంబరస్య పర్ణానీవ పర్ణాన్యస్యా ఇతి ఉదుంబరపర్ణీ. సీ. అత్తియాకులవంటియాకులు గలది. ఈ ౫ దంతిచెట్టుపేళ్లు.

* అజమోదా తూగ్రగన్ధా బ్రహ్మదర్భా యవానికా,

అజస్యేవ మోదో గంధోఽస్యా స్తీతి అజమోదా - గొఱ్ఱెకంపువంటికంపు గలది. ౧. ఉగ్రో గంధోఽస్యా ఇతి ఉగ్రగంధా-ఉగ్రమైన గంధముగలది. ౨. బ్రహ్మసంబంధిత్వా ద్దర్భాకారత్వాచ్చ బ్రహ్మదర్భా - బ్రహ్మసంబంధమై దర్భాకారమైయుండునది. ౩. యవసాదృశ్యా ద్యవానికా-యవలవలె నుండునది. ఈ ౪ అజమోద మనునోమముపేళ్లు.

* మూలే పుష్కర కాశ్మీర పద్మపత్రాణి పౌష్కరే. ౧౪౫

స్థలపద్మినీమూలత్వేన పుష్కరస్య మూల మిదం పుష్కరం- నేలతామరదుంప. ౧. కాశ్మీరదేశే భవం కాశ్మీరం - కాశ్మీరదేశమందుఁ బుట్టినది. ౨. పద్మస్యేవ పత్రాణ్యస్య పద్మపత్రం - తామరపాకులవంటి ఆకులుగలది. ఈ ౩ పుష్కరమూలముపేళ్లు. కాశ్మీరదేశమునందలి మెట్టతామరదుంప.

* అవ్యథాఽతిచరా పద్మా చారటీ పద్మచారిణీ,

న వ్యథతే అనయేత్యవ్యథా. వ్యథ భయచలనయోః. దీనిచేత వ్యథను బొందరు. ౧. అత్యర్థం చరతి వ్యాప్నోతీతి అతిచరా. చర గతిభక్షణయోః. మిక్కిలి వ్యాపించునది. ౨. పద్మాసాదృశ్యాత్పద్మా- పద్మమువంటిది. ౩. చరతి వ్యాప్నోతీతి చారటీ. సీ. వ్యాపించునది. ౪. పద్మమివ చరతీతి పద్మచారిణీ-పద్మమువలె వ్యాపించునది. ఈ ౫ మెట్ట (కాశ్మీరదేశపు) తామరపేళ్లు.

* కాంపిల్ల్యః కర్కశ శ్చన్ద్రో రక్తాఙ్గో రోచనీత్యపి. ౧౪౬

కంపిల్లాఖ్యదేశే భవః కాంపిల్ల్యః - కంపిల్లదేశమందుఁ బుట్టినది. ౧. కఠినత్వాత్కర్కశః - కఠినమైనది. ౨. రోగహరణేన చందయతి ఆహ్లాదయతీతి చంద్రః. చది ఆహ్లాదనే. రోగహరణముచేత సంతోషపెట్టునది. ౩. రక్తమంగమస్యేతి రక్తాంగః-ఎఱ్ఱనిది. ౪. రోచత ఇతిరోచనీ. సీ. రుచ దీప్తౌ. ప్రకాశించునది. ఈ౫కంపిల్లముపేళ్లు. (రోచనియనునౌషధము).

* ప్రపున్నాట స్త్వేడగజో దద్రుఘ్న శ్చక్రమర్దకః,
పద్మాట ఉరణాఖ్యశ్చ-

ప్రకర్షేణ పుమాంసం నాటయతీతి ప్రపున్నాటః - ప్రకృష్టముగాఁ బురుషుని నటింపఁజేయునది. ప్రకర్షేణ పునాతీతి వా ప్రపున్నాటః- మిక్కిలి పవిత్రమును జేయునది. పా. ప్రపునాటః. ౧. మేషాక్షిసదృశపుష్పత్వాత్ ఏడః; శ్రేష్ఠత్వాత్ గజః. ఏడశ్చాసౌ గజశ్చ ఏడగజః- మేకకండ్లవంటి పువ్వులుగలిగి శ్రేష్ఠమైనది. ౨. దద్రుం హంతీతి దద్రుఘ్నః. హన హింసాగత్యోః. దద్రురోగమును జెఱుచునది. ౩. చక్రాణి దద్రుమండలాని మృద్నాతీతి చక్రమర్దకః. మృద క్షోదే. దద్రుమండలములను మర్దించునది. ౪. పద్మవ దటతీతి పద్మాటః. అట పట గతౌ. పద్మమువలెఁ జలించునది. ౫. ఉరణో మేష స్తదక్షిసదృశపుష్పత్వాదురణాక్షః- మేకకండ్లవంటి పువ్వులుగలది. పా. ఉరణాఖ్యః. ఈ ౬ తగిరిసచెట్టుపేళ్లు.

* పలాణ్డుస్తు సుకన్దకః. ౧౪౭

కఫం పిపర్తి పూరయతీతి పలాండుః. పౄ పాలనపూరణయోః. శ్లేష్మమును బూరించునది. పలాండుశబ్దము ఉవంతము గలదని కొందఱు. ౧. శోభనః కందోఽస్య సుకందకః-మంచిగడలుగలది. ఈ ౨ నీరుల్లిపేరు. ఎఱ్ఱయుల్లి.

* లతార్కదుర్ద్రుమౌ తత్ర హరితే-

లతాభిః శాఖాభిః అర్చ్యత ఇతి లతార్కః. అర్చ పూజాయాం. లతారూపము లైనకొమ్మలచేత నర్చింపఁబడునది. ౧. దుష్టం క్షయాదికం ద్రవ త్యస్మాదితి దుర్ద్రుమః. ద్రు గతౌ. దీనివలన దుష్టమైనక్షయాదులు పారిపోవును. ఈ౨ పచ్చని నీరుల్లిపేళ్లు.

*

అథ మహౌషధమ్.

లశునం గృఞ్జ నారిష్ట మహాకన్ద రసోనకాః. ౧౪౮

మహచ్చ తదౌషధంచ మహౌషధం - మహత్తైనఔషధము. ౧. అశ్యతే భుజ్యత ఇతి లశునం. అశ భోజనే. భుజింపఁబడునది. ౨. గృఞ్జ్యతే శబ్ద్యతే గృఞ్జనః. గృజి శబ్దే. కుత్సితమని తలంపఁబడునది. 3. నాస్తి రిష్టం హింసా అస్మాదితి అరిష్టః. రిష హింసాయాం. దీనివలనఁ జావులేదు. ౪. మహాన్ కందోఽస్య మహాకందః - పెద్దగడ్డలు గలది. షట్సు రసేషు ఏకేన అమ్లరసేన ఊనః రసోనకః - షడ్రసములలో పులుసనెడియొక్క రసము లేనిది. ఈ౫ వెల్లుల్లిపేళ్లు. తెల్లయుల్లి.

* పునర్నవా తు శోథఘ్ని-

ఛిన్నాపి పునర్జాయత ఇతి పునర్నవా - నఱికినను తిరిగిపుట్టునది. ౧. శోథం హన్తీతి శోథఘ్నీ. సీ. శోథనుగొట్టివేయునది. ఈ౨ గలిజేరుపేళ్లు.

*

వితున్నం సునిషణ్ణకమ్,

విశేషేణ తుద్యతే ఛిద్యతే వితున్నం. తుద వ్యథనే. విశేషముగాఁ గోయఁబడునది. ౧. సుష్ఠు నిషీదంతి గుణా అత్రేతి సునిషణ్ణకం. షద్ ౣ విశరణగత్యవసాదనేషు. లెస్సగుణములు దీనియందు గలవు. ఈ ౨ నీరుచెంచలిపేళ్లు.

* స్యాద్వాతక శ్శీతలోఽపరాజితా శణపర్ణ్యపి. ౧౪౯

వాతం కరోతీతి వాతకః. అత ఏవ శీతలః - వాతమును జేయునది గనుక వాతకము. శీతలము. పా. వాతకీ. శీతలా. ౧, ౨. రోగైరపరాజితత్వా దపరాజితా - రోగములచేత తిరస్కరింపఁబడనిది. 3. శణస్యేవ పర్ణాన్యస్యా శ్శణపర్ణీ - జనుము ఆకులవంటి ఆకులు గలది. పా. ఆసనపర్ణీ. ఈ ౨ సోమెదపు చెట్టుపేళ్లు.

* పారావతాఙ్ఘ్రిః కటభీ పణ్యా జ్యోతిష్మతీ లతా,

రక్తత్వేన పారావతాంఘ్రిసదృశత్వాత్ పారావతాంఘ్రిః. సీ. పావురము కాళ్లవలె నెఱ్ఱనై యుండునది. ౧. కటత్యావృణోతీతికటభీః. సీ. కటే వర్షావరణయోః. అంతట వ్యాపించునది. ౨. పణ్యతే స్తూయతఇతి పణ్యా. పణ వ్యవహారే స్తుతౌచ. స్తోత్రముచేయఁబడునది. 3. జ్యోతిః ఉష్ణమస్యా అస్తీతి జ్యోతిష్మతీ. సీ. ఉష్ణముగలది. ౪. దూరప్రసరాల్లతా - దూరముగా వ్యాపించునది. ఈ ౫ ఎక్కుడుదీఁగెపేళ్లు. మానేరుతీఁగె. మెఱుపుఁదీఁగె.

* వార్షికం త్రాయమాణా స్యా త్త్రాయన్తీ బలభద్రికా. ౧౫౦

వర్షాసు భవతీతి వార్షికం. వర్షఋతువునందుఁబుట్టునది. ౧. రోగేభ్యః త్రాయత ఇతి త్రాయమాణా, త్రాయంతీచ. త్రైఙ్ పాలనే. రోగములవలన రక్షించునది. ౨, 3. బలేనభద్రికా బలభద్రికా - బలముచేత భద్రమైనది. ఈ ౪ కలుగానుగుపేళ్లు.

* విష్వక్సేనప్రియా ఘృష్టి ర్వారాహీ బదరేత్యపి,

విష్వక్సేనప్రియత్వాద్విష్వక్సేనప్రియా - విష్ణువునకుఁ బ్రియమైనది. ౧. వరాహైః ఘృష్యతఇతి ఘృష్టిః. సీ. ఘృషు సంఘర్షణే. వరాహములచేత నొరయఁబడునది. ౨. వరాహైరాక్రాంతా వారాహీ- అడవిపందులచేత నాక్రమింపఁబడునది. 3. బదతి స్థిరీభవతీతి బదరా. బదస్థైర్యే. స్థిరమైయుండునది. ఈ 3 పాఁచితీఁగెపేళ్లు.

* మార్కవో భృఙ్గరాజ స్స్యాత్ -

మార్కః సంపర్కః ఔషధేషు తం వాతీతి మార్కవః. వా గతిగంధనయోః. ఔషధములయందు సంపర్కమును బొందునది. ౧. భృంగవద్భ్రాజతే భృంగరాజః. రాజృ దీప్తౌ. తుమ్మెదవలెఁ బ్రకాశించునది. ఈ ౨ గుంటగలగరపేళ్లు.

*

కాకమాచీతు వాయసీ. ౧౫౧

కాకాన్ మఞ్చత ఇతి కాకమాచీ. మచి ధారణోచ్ఛ్రాయపూజనేషు. కాకులను ధరించునది కాకమాచి. ౧. వాయసానామియం వాయసీ- కాకులసంబంధమైనది. ఈ ౨ కాఁచిచెట్టుపేళ్లు.

* శతపుష్పా సితచ్ఛత్రాఽతిచ్ఛత్రా మధురా మిసిః,

అవాక్పుష్పీ కారవీచ-

బహుపుష్పత్వా చ్ఛతపుష్పా - బహుళమైన పువ్వులుగలది. ౧. సితచ్ఛత్రాభాని పుష్పాణ్యస్యా ఇతి సితచ్ఛత్రా - తెల్లగొడుగువంటి పువ్వులుగలది. ౨. ఛత్రమతిక్రాంతా అతిచ్ఛత్రా-ఛత్రము నతిక్రమించినది. 3. కటుతిక్తరసత్వేఽపి విరుద్ధలక్షణయా మధురా - కారము చేదునైనను విరుద్ధలక్షణచేత మధుర యనంబడును. ౪, మస్యతి పరి

ణమతీతి మిసిః. సీ. మస పరిణామే. కాలక్రమమున రూపాంతరమును బొందునది. ౫. అవాంచ్యధోముఖాని పుష్పాణ్యస్యా ఇతి అవాక్పుష్పీ. సీ. అధోముఖములై యుండుపుష్పములు గలది. ౬. కరోతీతి కారుః; తస్యేయం కారవీ - కారువున కుపయోగించునది. ఈ 3 పెద్దసదాపపేళ్లు. అడవి సదాప.

* సారణీతు ప్రసారిణీ. ౧౫౨

తస్యాం కటంభరా రాజబలా భద్రబలేతిచ,

సార్యంతే వాతసంకుచితా న్యంగాన్యనయేతి సారణీ. ప్రసారణీ చ. సృ గతౌ. వాతముచే ముడుచుకొన్న యంగములు దీనిచేత చాచఁబడును. పా. సారణా. ౧, ౨. కటిం శ్రోణాద్యవయవం బిభర్తి పుష్ణాతి వాతహరణేన కటంభరా. భృఞ్ భరణే. పిరుఁదు మొదలైన అవయవములను వాతహరణముచేతఁ బోషించునది. 3. బలప్రదవస్తుషు రాజేవ ముఖ్యత్వా ద్రాజబలా-బలప్రదమైన వస్తువులయందు రాజువలె ముఖ్యమైనది. ౪. భద్రం బలమస్యా అస్తీతి భద్రబలా - శుభస్వరూపమైన బలము గలది. ఈ ౫ గొంతెమగోరుచెట్టుపేళ్లు.

* జనీ జతూకా జననీ జతుకృ చ్చక్రవర్తినీ. ౧౫౩

సంస్పర్శా-

జనయతి శైత్యాదికం జనీ. జననీచ. సీ. శైత్యాదులను బుట్టించునది. జనయతి లాక్షాంవా జనీ. జననీ చ. జనీ ప్రాదుర్భావే. లక్కను బుట్టించునది. పా. రజనీ. ౧, ౨. జతు కరోతీతి జతూకా. లక్కను జేయునది. పా. జతుకా. జనూకా. 3. జతు కరోతీతి జతుకృత్. త. సీ. లక్కనుచేయునది. పా. జంతుకృత్. ౪. చక్రే శాకగణే వర్తత ఇతి చక్రవర్తినీ - శాకసమూహమందు వర్తించునది. ౫. సమీచీనః స్పర్శోఽస్యా అస్తీతిసంస్పర్శా - చల్లనైన స్పర్శము గలది. ఈ ౬ కోరిందచెట్టుపేళ్లు.

* అథ శటీ గన్ధమూలీ షడ్గ్రన్థికేత్యపి,

కర్చూరోఽపి పలాశః.

శటతి కఫాదిరోగా న్ శటీ. శట రుజావిశరణగత్యవసాదనేషు. కఫాదిరోగములను నశింపఁజేయునది. ౧. గంధయుక్తం మూల మస్యా ఇతీ గంధమూలీ - గంధయుక్తమైనవేళ్లుగలది. షట్ గ్రంథయోఽస్యా

ఇతి షడ్గ్రంథికా - ఆఱుగంట్లుగలది. 3. కర్చూం చూర్యతే దహతీతి కర్చూరః. చురదాహే. కీఁటను బోఁగొట్టునది. పా. కర్చురః. ౪. పృథుపలాశత్వాత్పలాశః - పెద్దయాకులుగలది. ఈ ౫ గండ్లకచోరముపేళ్లు.

* అథ కారవేల్లః కటిల్లకః. ౧౫౪

సుషవీ చ-

కారేణ ప్రయత్నేన వేల్లతి చలతీతి కారవేల్లః. వేల చలనే. ప్రయత్నముచేత చలించునది. ౧. కట త్యావృణోతీతి కటిల్లకః. కటే వర్షావరణయోః. వ్యాపించునది. పా. కఠిల్లకః. ౨. సుష్ఠు సూయతే ఫలాని సుషవీ. సీ. షూఞ్ ప్రాణిప్రసవే. లెస్సగాఁ గాయలు కాఁచునది. 3 కాఁకరచెట్టుపేళ్లు.

* అథ కులకం పటోల స్తిక్తకః పటుః,

కులతీతి కులకం-గుంపై యుండునది. ౧. పటతి సరతీతి పటోలః. అట పట గతౌ. వ్యాపించునది. ౨. తిక్తరసయోగా త్తిక్తకః - చేదు గలది. 3. దేహపటుత్వయోగాత్పటుః. పు. దేహపటుత్వమును జేయునది. ఈ ౪ చేదుపొట్లపేళ్లు.

* కూశ్మాణ్డక స్తు కర్కారుః-

కు ఈషత్ ఊష్మా అండేషు బీజేష్వస్యేతి కూశ్మాండకః - కుత్సితమైన ఉష్ణము బీజములయందుఁ గలది. పా. కూష్మాండః. ౧. తృప్తిం కరోతీతి కర్కః; ఇయర్తీతి అరుః; కర్కశ్చాసౌ అరుశ్చ కర్కారుః. పు. తృప్తినిజేయునదియును వ్యాపించునదియును గనుక కర్కారువు. ఈ ౨ గుమ్మడిపేళ్లు.

* ఉర్వారుః కర్కటీ స్త్రియౌ. ౧౫౫

ఉరు మాత్రం ఆరయతి నిస్సారయతీతి ఉర్వారుః. ఋ గతౌ. మిక్కిలి మూత్రమును వెల్లించునది. ౧. పా. ఈర్వారుః. ఏర్వారుః. కరోతివర్ష మితి కర్కటీ-వర్షమును జేయునది. ఈ ౨ దోసచెట్టుపేళ్లు.

* ఇక్ష్వాకుః కటుతుమ్బీ స్యాత్-

ఇక్షుమప్యకయతి కుటిలయతి తిక్తత్వేన ఇక్ష్వాకుః. సీ. అక కుటిలాయాం గతౌ. చేదగుటచేతఁ జెఱకును గూడ జెఱుచునది. ౧. తుంబ్యతే భక్ష్యత ఇతి తుంబీ; కటుః తిక్తా తుంబీ కటుతుంబీ. సీ. తుబి

అదనే. చేఁదైనసార. ఈ ౨ చేఁదుసారపేళ్లు. వదరుచెట్టు.

* తుమ్బ్యలాబూ రుభే సమే,

తుంబ్యత్తే భక్ష్యత ఇతి తుంబీ. సీ. తుబి అదనే. భక్షింపఁబడునది. ౧. న లంబతే జలే అధోనగచ్ఛతి శుష్కదశాయామి త్యలాబూః. ఊ. సీ. పా. అలాబుః. ఉ. సీ. ఎండినప్పుడు నీళ్ళలో మునుఁగకుండునది. మంచిసొరపేళ్లు. అనుగపుచెట్టు.

* చిత్రా గవాక్షీ గోతుమ్బా-

చిత్రరూపఫలత్వా చ్చిత్రా-నానావర్ణములైనఫలములు గలది. ౧. వృషభాక్షితుల్యపుష్పత్వాత్ గవాక్షీ - ఎద్దుకండ్లవంటి పువ్వులు గలది. ౨. గోభి స్తుంబ్యత ఇతి గోతుంబా - గోవులచేత భక్షింపఁబడునది. ఈ౩ పిన్నపాపరపేళ్లు. బుడమ.

* విశాలా త్విన్ద్రవారుణీ. ౧౫౬

విశాలఫలత్వా ద్విశాలా-పెద్దపండ్లుగలది. ౧. ఇంద్రవ న్నేత్రైః పుష్పైః వ్రియత ఇతి ఇంద్రవారుణీ. సీ. వృఞ్ వరణే. ఇంద్రుని వలె నేత్రసమానములైనపుష్పములచేతఁ గప్పఁబడునది. ఈ౨ పెద్దపాపర.

* అర్శోఘ్న స్సూరణః కన్దః-

అర్శో హంతీతి అర్శోఘ్నః. హన హింసాగత్యోః. మూలవ్యాధిని హరించునది. ౧. సూర్యత ఇతి సూరణః-భక్షించఁబడునది. సూరీ హింసాయాం. పా. శూరణః. ౨. కంద్యతే రోగోఽనేనేతి కందః. కది ఆహ్వానే రోదనే చ. దీనిచేత రోగము పీడింపఁబడును. కంద్యతే రోగిభిరన్విష్యత ఇతి వా కందః-రోగులచేత వెదుకఁబడునది. ఈ ౩ కందపేళ్లు.

* గణ్డీర స్తు సమష్ఠిలా,

గండీన్ గ్రంథీన్ ఈరయతీతి గండీరః. ఈర గతౌ. పుండ్లను బోఁగొట్టునది. ఈ౧. సమ్య గష్ఠిలా బీజం యస్యాః సమష్ఠిలా-మంచివిత్తులుగలది. ఈ ౨ ఏఱువంగపేళ్లు. గురుజకూరయు నని కొందఱు.

* కల మ్బ్యుపోదకాఽస్త్రీ తు మూలకం హిలమోచికా. ౧౫౭

వాస్తుకం శాకభేదా స్స్యుః-

కే జలే లంబతే కలంబీ. సీ. లబి లంబనే. జలమందుండునది. తీఁగెబచ్చలిపేరు. ౧. ఉపశబ్ద అధికార్థః. అధికముదకమస్యా ఇత్యుపోదకా. ఆ. సీ. పా. ఉపోదకీ - అధికమైన ఉదకముగలది. ఉపగత ముదకమస్యా ఇతి ఉపోదకీ - సమీపమందు ఉదకముగలది. దుంపబచ్చలి. ౧. ప్రశస్తాని మూలాన్యస్యేతి మూలకం - మంచిదుంపలుగలది. ముల్లంగి ౧. హేలయా రోగాన్ మోచయతీతి హిలమోచికా. ముచ్ ౡ మోక్షణే. అనాయాసముగా రోగములను బోఁగొట్టునది. చిలుకకూర. ౧. వసంతి గుణా అత్రేతి వాస్తుకం. పా. వాస్తూకం - దీనియందు మంచి గుణము లుండును. చక్రవర్తికూర. ఈ ౨ ప్రత్యేకశాకవిశేషముపేళ్లు.

* దూర్వా తు శతపర్వికా,

సహస్రవీర్యా భార్గవ్యో రుహాఽనన్తా-

దూర్వ్యతే పశుభి రితి దూర్వా. దుర్వీ హింసాయాం. పశువులచేఁ బీకఁబడునది. ౧. శతం పర్వాణ్యస్యామితి శతపర్వికా - నూఱు కనుపులుగలది. ౨. మహాప్రభావత్వా త్సహస్రవీర్యా-మంచిశక్తిగలది. ౩. భృగోరియం భార్గవీ భృగుసంబంధమైనది. ౪. ఛిన్నాపి రోహతీతి రుహా. రుహ బీజజన్మని ప్రాదుర్భావే. నఱికినను మరల మొలచునది. ౫. దూరప్రసరత్వా దనంతా దవ్వుగా నల్లుకొనునది. ఈ ౬ గఱికపేళ్లు.

అథ సా సితా. ౧౫౮

గోలోమీ శతవీర్యా చ-

గోరివ లోమా న్యస్యా ఇతి గోలోమీ. సీ. గోవులయొక్క రోమములవలె నుండునది. ౧. శతం వీర్యాణి ప్రసవరూపా ణ్యస్యా ఇతిశతవీర్యా - నూఱువిధములుగాఁ బ్రాఁకునది. ఈ ౨ తెల్లగఱికపేళ్లు.

* గణ్డాలీ శకులాక్షకః,

గండైః గ్రంథిభి రలంక్రియతే భూష్యత ఇతి గండాలీ. సీ. అల భూషణాదౌ. బుడుపులచేత నలంకరింపఁబడునది. ౧. మత్స్యనయనతుల్యగ్రంథియోగా చ్ఛకులాక్షకః - చేపకండ్లవంటికనుపులు గలది. ౨. తీఁగెగఱికపేళ్లు. ఈ ౩ ను తెల్లగఱిక యని కొందఱు.

* కురువిన్దో మేఘనామా ముస్తా ముస్తక మస్త్రియామ్. ౧౫౯

కురుదేశ మాశ్రయత్వేన విందతీతి కురువిందః. విద్ ౡ లాభే. కురుదేశము నాశ్రయముగాఁ బొందునది. ౧. మేఘస్య నామాన్యస్యేతి మేఘనామా. న. పు. మేఘముయొక్క పేళ్లు గలది. ౨. ముస్యతి ఖండయతి

రోగాన్ ముస్తా. ముస్తకం చ. అ. ప్న. ముస ఖండనే. రోగములను బోఁగొట్టునది. ఈ ౪ నిడుపుగలతుంగముస్తలపేళ్లు.

* స్యా ద్భద్రముస్తకో గున్ద్రా-

భద్రశ్చాసౌ ముస్తశ్చ భద్రముస్తకః - శుభస్వరూపమైనముస్తకము. ౧. గుణాన్ ద్రాతీతి గుంద్రా. ద్రాకుత్సాయాం గతౌ. గుణములను బాధించునది. ఈ ౨ నాగముస్తలపేళ్లు. భద్రముస్తలు.

* చూడాలా చక్రలోచ్చటా,

చూడాంలాతీతి చూడాలా. లాదానే. వెండ్రుకలను వృద్ధిఁ జేయునది ౧. చక్రాకారం లాతీతి చక్రలా - చక్రాకారమును బొంది యుండునది. ౨ ఉచ్చటతి రోగా నిత్యుచ్చటా. చట భేదనే. రోగములను భేదించునది. ఈ 3 వట్రువముస్తలపేళ్లు.

* వంశే త్వక్సార కర్మార త్వచిసార తృణధ్వజాః. ౧౬౦
శతపర్వా యవఫలో వేణు మస్కర తేజనాః,

వన్యతే సేవ్యత ఇతి వంశః. వన షణ సంభక్తౌ. అందఱిచేత నాశ్రయింపఁబడునది. ౧. త్వచి సారో దార్ఢ్య మస్యేతి త్వక్సారః; త్వచి సారశ్చ - మీఁదిచర్మమందు సారము గలది గనుక త్వక్సారము, త్వచి సారమును. ౨, 3. కర్మ ఇయర్తి కర్మారః. ఋ గతౌ. క్రియను బొందునది. ౪. తృణానాం మధ్యే ముఖ్యత్వాత్ తృణధ్వజః - తృణవిశేషములలో ముఖ్యమైనది. ౫. శతం అనేకాని పర్వాణ్యస్యేతి శతపర్వా న. పు. అనేకములైనకనుపులు గలది. ౬. యవసదృశాని ఫలాన్యస్యేతి యవఫలః-యవలవంటిబియ్యము గలది. ౭. వయంత్యనేన వేణుః పు. వేఞ్ తంతుసంతానే. దీనిచేత నల్లుదురు. ౮. మా క్రియతే ప్రతిషిధ్యతే అనేనేతి మస్కరః - దీనిచేత ప్రతిషేధింపఁబడును. ౯. తేజయత్యగ్నిం తేజనః. తిజ నిశాతనే. అగ్నిని బ్రజ్వలింపఁజేయునది. ఈ ౧౦ వెదురుపేళ్లు.

* వేణవః కీచకా స్తే స్యు ర్యే స్వనంత్యనిలోద్ధతాః. ౧౬౧

కీచేతి కాయంతి శబ్దాయంత ఇతి కీచకాః. కై శబ్దే. కీచ్ అని మ్రోయునవి. ఈ ౧ (గాలిఁబోసికొని 'కీచ్' అని మ్రోయు) బొంగువెదుళ్ల పేరు.

* గ్రన్థి ర్నా పర్వ పరుషీ-

గ్రంథ్యతే సంధిరూపేణ బధ్యత ఇతి గ్రంథిః. పు. గ్రంథిరూపమున బంధింపఁబడునది. ౧. పర్వతి స్థూలో భవతీతి పర్వ. న. న. పర్వ పూరణే. అధికమౌనట్టిది. ౨. పిపర్తీతి పరుః స. న. పౄ పాలనపూరణయోః. పూరించునది. పా. పరుః. ఉ. పు. 'మజ్జాసారో గ్రంథిః పరుః పరాగః కుసుమరేణు'రితి రత్నకోశే పుంస్కాండే. ఈ 3 వెదురుగణుపులపేళ్లు.

* గున్ద్రి స్తేజనక శ్శరః,

గూయత ఇతి గుంద్రః. గూఙ్ శబ్దే. వాయువశమున మ్రోయునది. ౧. తేజయతి పిత్తాదిరోగానితి తేజనకః. తిజ నిశాతనే. పిత్తాదిరోగములను కృశముగాఁజేయునది. ౨. శృణాతి రోగం శరః. శౄహింసాయాం. రోగమును హింసించునది. ఈ 3 కాకివెదురుపేళ్లు. కాకిచెఱకు. కసుము.

* నడ స్తు ధమనః పోటగళః-

నలతి విధ్యతీతి నడః. నల బంధనే. పీడించునది. ౧. సుషిరవత్త్వాద్ధ్మాయతే పూర్యత ఇతి ధమనః. ధ్మా శబ్దాగ్నిసంయోగయోః. రంధ్రముగలదౌటచేత నూదఁబడునది. ౨. పుటతి గళతి చేతి పోటగళః. పుటసంశ్లేషణే. గళ సంస్రవణే. కూడికొని జాఱునది. ఈ 3 కిక్కసకసవు పేళ్లు. గనుపదంటు.

* అథో కాశ మస్త్రియామ్. ౧౬౨

ఇక్షుగన్ధా పోటగళః-

కాశత ఇతి కాశం. అ. ప్న. కాశృ దీప్తౌ. ప్రకాశించునది. ౧. ఇక్షోరివ గంధోఽస్యా ఇతి ఇక్షుగంధా-చెఱకు పరిమళమువంటి పరిమళముగలది. ౨. పుటతిగళతిచేతి, పోటగళః-కూడికొనిజాఱునది. ఈ 3 తెల్లుకసవుపేళ్లు.

* పుంభూమని తు బల్బజాః,

వలంతే సంవృణ్వంతే స్తంబబాహుళ్యాద్భువ మితి బల్బజాః. వబయో రభేదః. వృఞ్ వరణే. స్తంబబాహుళ్యముచేత భూమిని గప్పియుండునది. ఈశబ్దము పుల్లింగబహువచనమందే వర్తించును. మోదయపుకసవుపేళ్లు. ఈ ౪ శబ్దములును తెల్లుకసవుపేళ్లే యని కొందఱు.

* రసాల ఇక్షుః-

రస్యతే రసాలః. రస ఆస్వాదనే. ఆస్వాదింపఁబడునది. రసేన అలత ఇతి వా రసాలః. అల భూషణాదౌ. రసముచేత నలంకరింపఁబడునది.

౧. ఇష్యతే స్వర్వైరితి ఇక్షుః. ఇషు ఇచ్ఛాయాం. అందఱిచేత కోరఁబడునది. ఈ ౨ చెఱకుపేళ్లు.

* తద్భేదాః పుణ్డ్రకాన్తారకాదయః. ౧౬౩

పుణాతీతి పుండ్రః. పుణ శుభకర్మణి చ. శుభమును జేయునది. ౧. కామ్యత ఇతి కాంతారకః. కము కాంతౌ. కాంక్షింపఁబడునది. ౨. ఆది శబ్దముచేత కోశకారశబ్దము గ్రహింపఁబడును. ఈ 3 చెఱకులలోఁ గల భేదములు.

* స్యా ద్వీరణం వీరతరమ్-

వీరయతి విక్రమతి తీక్ష్ణత్వేన వీరణం. వీరతరం చ-మిక్కిలి వేఁడియౌటచేత విక్రమించునది గనుక వీరణము. వీరతరమును. ఈ ౨ అవురుకసవుపేళ్లు.

* మూలేఽస్యోశీర మస్త్రియామ్,

అభయం నళదం సేవ్య మమృణాళం జలాశయమ్. ౧౬౪

లామజ్జకం లఘు లయ మవదాహేష్టకాపథే,

ఉశ్యత ఇతి ఉశీరం. అ. ప్న. వశ కాంతౌ. కాంక్షింపఁబడునది. ౧. న విద్యతే భయ మనేనేత్యభయం-దీన భయములేదు. ౨. నలత్వర్ద యతీతి నలం పిత్తాదికం. తద్ద్యతీతి నలదం. నల గంధనే. దో అవఖండనే. పీడించునవి గనుక నల మనఁగాఁ బిత్తాదులు. వానిని ఖండించునది. 3. సేవ్యతే పిత్తాదిశమనార్థమితి సేవ్యమ్. షేవృ సేవాయాం. రోగహరణార్థమై సేవింపఁబడునది. ౪. మృణాతి హినస్తీతి మృణాళం హింస్రం; తన్న భవతీత్యమృణాళం. మృణ హింసాయాం. హింసించునది. ౫. జలే శేత ఇతి జలాశయం. శీఙ్ స్వప్నే. జలమందుండునది. ౬. రక్తదోషం లాతి నాశయతీతి లా, మజ్జా సారోఽస్యేతి లామజ్జకం - రక్తదోషమును జెఱుచు సారముగలది. ౭. గురుత్వాభావాల్లఘు. న. చులకనై యుండునది. ౮. జఠరాగ్నౌ లీయత ఇతి లయం. లీఙ్ శ్లేషణే. జఠరాగ్నియందు నణఁగునది. లఘులయమని యేకపదముగాను జెప్పుదురు. ౯.అవనశ్యతిదాహోఽనేనే త్యవదాహం-దీనిచేత దాహ మణఁగును. ౧౦.వాతవత్త్వేన గమననిరోధకత్వాదిష్టం కాపథమస్యేతి ఇష్టకాపథం-వాతకారియై గమనమును నిరోధించుటచేత నిష్టమైనకుత్సితమార్గముగలది. ఈ౧౧ అవురువేరుపేళ్లు.

వట్టివేరు. కొందఱు ఉశీరాభయశబ్దములు తెల్లవేరు పేళ్లనియు, అభయ శబ్దము మొదలు అమృణాళశబ్దపర్యంతముసామాన్యముగా వట్టివేరుపేళ్లనియు, జలాశయాదిశబ్దములు పొడి గలవట్టివేరుపేళ్లనియుఁ జెప్పుదురు.

* నడాదయ స్తృణం గర్ముచ్ఛ్యామాకప్రముఖా అపి. ౧౬౫

నడాదయః నడకాశాదయః గర్ముచ్ఛ్యామాకప్రముఖాశ్చ తృణం తృణభేదా ఇత్యుచ్యంతే. నడశబ్దము మొదలు ఇంతవఱకు చెప్పఁబడిన వన్నియు, గర్ముచ్ఛ్యామాకాదులును తృణము లని చెప్పఁబడును. గిర్యతే అన్య ధాన్యం జనై రితి గర్ముత్. త.పు. గౄ నిగరణే. జనులచేత దీనిధాన్యము భక్షింపఁబడును. ఊదరలు. శ్యామవర్ణ మకతి ప్రాప్నోతీతి శ్యామాకః. అక కుటిలాయాం గతౌ. శ్యామవర్ణమును బొందునది. చామలు. తృణ్యతే అద్యతే పశుభిరితి తృణం తృణహింసాయాం. పశువులచేత భక్షింపఁబడునది. ప్రముఖశబ్దముచేత నీవారము మొదలైన తృణధాన్యవిశేషములును తృణ మనంబడును.

*అస్త్రీ కుశం కుథో దర్భః పవిత్రం-

కౌ శతే కుం శ్యతి నా కుశం. అ. ప్న. శీఙ్ స్వప్నే; శోతనూకరణే. భూమియం దుండునది. లేక భూమి నల్పముగాఁ జేయునది కుశము. ౧. విప్రపాణిషు కుథ్యత ఇతి కుథః. కుథ శ్లేషణే. బ్రాహ్మణహస్తములయందుఁ గూర్పఁబడునది. ౨. దృణాతి కరాదికమితి దర్భః. దౄ విదారణే.కరాదులను జీల్చునది. 3. పూయతేఽనేనేతి పవిత్రం. పూఙ్ పవనే. దీనిచేతఁ బవిత్రము చేయఁబడును. ఈ ౪ దర్భపేళ్లు.

* అథ కత్తృణమ్,

పౌర సౌగన్ధిక ధ్యామ దేవజగ్ధక రౌహిషమ్. ౧౬౬

పశూనా మభక్ష్యత్వేన కుత్సితం తృణం కత్తృణం - పశువులకు తినరానిదౌటచేత కుత్సితమైనతృణము ౧. పురే భవం పౌరం - పురమందుఁ బుట్టినది. ౨. శోభనః గంధః ప్రయోజనమస్యేతి సౌగంధికం-మంచిపరిమళము ప్రయోజనముగాఁ గలిగినది. 3. ధ్యాయతే పశుభిరప్రియత్వా దితి ధ్యామం. ధ్యై చింతాయాం. తృణభక్షణమందుఁ బశువులచేత అప్రియమౌటవలన విచారింపఁబడునది. ౪. దేవేన అగ్నినా జగ్ధం దేవజగ్ధం. జక్ష భక్షహసనయోః. అగ్నిచేత భక్షింపఁబడు

నది. ౪. రోహతీతి రోహిషం. రుహ బీజజన్మని ప్రాదుర్భావే. మొల చునది. ఈ ౬ కామంచిపూరిపేళ్లు.

* ఛత్త్రాతిఛత్త్రపాలఘ్నా-

ఛత్త్రాకారత్వా చ్ఛత్త్రా - గొడుగువలె నుండునది. ౧. అత ఏవ ఛత్త్ర మతిక్రాంతా అతిచ్ఛత్త్రా - ఛత్రము నతిక్రమించినది. ఛత్త్రాతిచ్ఛత్త్రా అని యొక్క పేరుగాఁ గొందఱు చెప్పుదురు. ౨. పలం మాంసం హన్తి తైక్ష్ణ్యాదితి పలఘ్నః; పలఘ్న ఏవ పాలఘ్నః - తీక్ష్ణ మౌటచేత మాంసమును ఛేదించునది గనుక పలఘ్నము; పలఘ్నమే పాలఘ్నము. ఈ 3 ఛత్త్రాకారమైనతృణముపేళ్లు.

* మాలాతృణక భూస్తృణౌ, ౧౬౭

మాలారూపాణి తృణా న్యత్ర మాలాతృణకం - పఙ్క్తిరూప మున నుండు తృణము. ౧ భువం సంస్తృణాతీతి భూస్తృణం. స్తృఞ్ ఆచ్ఛాదనే. భూమిని గప్పియుండునది. ౨ చిప్పకసవుపేళ్లు.

* శష్పం బాలతృణమ్-

శస్యతే హింస్యతే పశుభి రితి శష్పం. శసు హింసాయాం. పశువులచే హింసింపఁబడునది. ౧. బాలం చ తత్ తృణం చ బాలతృణం- లేఁతకసవు. ఈ ౨ లేఁతకసవుపేళ్లు.

* ఘాసో యవసమ్-

ఘస్యతే పశుభి రితి ఘాసః. ఘస్ౢ అదనే. పశువులచే దినఁ బడునది. ౧. యౌతీతి యవసః. యు మిశ్రణే. కూడియుండునది. ఈ ౨ పశువులు మొదలైనవి తినునట్టికసవుపేళ్లు.

* తృణ మర్జనమ్. ౧౬౮

తృణ్యతే పశుభిరితి తృణం. తృణ హింసాయాం. పశువులచేత హింసింపఁబడునది. ౧. అర్జ్యతే అర్జనం. పా. అర్జునం. అర్జ అర్జనే. ఆర్జింపఁ బడునది. ఈ ౨ సామాన్యముగా కసవుపేళ్లు.

* తృణానాం సంహతి స్తృణ్యా-

తృణానాం సమూహ స్తృణ్యా-తృణములయొక్క సమూహము. ఈ ౧ గడ్డికుప్ప (వామి).

* నడ్యా తు నడసంహతిః,

నడానాం సమూహో నడ్యా - నడమనఁగా 3 క్కసపుకసవు. (గనుపకసవు). దానియొక్క సమూహము. ఈ ౧ కిక్కసపుకసవుకుప్ప.

* తృణరాజాహ్వయ స్తాళః-

తృణానాం రాజా ముఖ్యః తృణరాజః. తృణరాజ ఇత్యాహ్వ యో యస్యేతి తృణరాజాహ్వయః. తృణములలో ముఖ్యమైనది తృణ రాజము. తృణరాజ మనుపేరుగలది తృణరాజాహ్వయము. ౧. తలతి ప్రతిష్ఠతే దృఢమూలత్వాత్తాళః. తల ప్రతిష్ఠాయాం. దృఢమైనమొదలు గలదౌటచేత ప్రతిష్ఠ గలది. ఈ ౨ తాటిచెట్టుపేళ్లు.

* నాళికేర స్తు లాఙ్గలీ. ౧౬౯

నాళ్యా క ముదక మీరయతీతి నాళికేరః. ఈర క్షేపే. రంధ్ర ములచేత ఉదకమును బీల్చునది. నాళీకాని నాళ యుక్తాని పుష్పఫలాని ఈరయతీతి వా నాళికేరః - కాఁడలతోఁ గూడినపుష్పఫలాదులఁ బ్రేరే పించునది. పా. నారికేళః. ౧ లాంగలాకారపత్త్రత్వా ల్లాంగలీ. న. పు. నాఁగేఁటివంటి యాకులుగలది. ఈ ౨ నాళికేరవృక్షము (టెంకాయచెట్టు).

* ఘోణ్టా తు పూగః క్రముకో గువాకః ఖపురః-

ఘుణంతి భ్రమంత్యనయా జనా ఇతి ఘోంటా. ఘుణ భ్రమణే. దీనిచేత జనులు భ్రమింతురు.౧.పునాతి ముఖ మితి పూగః. పూఞ్ పవనే ముఖమును బవిత్రముగాఁ జేయునది. ౨. క్రామంత్యస్మిన్ ఫలార్థిన ఇతి క్రముకః. క్రము పాదవిక్షేపే. దీనియందు ఫలార్థు లెక్కుదురు. 3.గువతి మలం నిస్సారయతీతి గువాకః. గు పురీషోత్సర్గే. మలనిస్సరణమును జేయు నది. పా. గూవాకః. ౪ ఖాని ఇంద్రియాణి వృణోతి వ్యాప్నోతీతి ఖపు రః. వృఞ్ వరణే.ఇంద్రియములను వ్యాపించునది.ఖాని పృణోతీతిఖపురః. పృ ప్రీతౌ. ఇంద్రియములఁ బ్రీతినొందించునది. ఈ ౪ పోఁకచెట్టుపేళ్లు.

* అస్య తు,

ఫల ముద్వేగమ్-

ఉద్గతో వేగోఽస్య ఉద్వేగం - ఉద్గతమైన వేగముగలది. ఈ ౧ పోఁకపండు.

* ఏతే చ హింతాలసహితా స్త్రయః. ౧౭౦

ఖర్జూరః కేతకీ తాళీ ఖర్జూరీ చ తృణద్రుమాః,

హినోతి వర్ధతే తలతి ప్రతిష్ఠతీతి హింతాలః. హిగతౌ వృద్ధౌ చ. వృద్ధిఁ బొందునది; ప్రతిష్ఠ గలది. హింతాళము-గిఱకతాటిపేరు. ౧. ఖర్జయతి రక్తపిత్తమితి ఖర్జూరః. ఖర్జ వ్యథనే. రక్తపిత్తాదులను బోఁగొట్టునది. ఖర్జూరముపేరు. ౧. కిత్యతే జ్ఞాయతే గంధోఽనేనేతి కేతకీ. సీ. కితజ్ఞానే. దీనిచేత పరిమళము తెలియఁబడును. మొగలిచెట్టుపేరు.౧.తలతి ప్రతిష్ఠతే తాళీ. సీ. తల ప్రతిష్ఠాయాం. ప్రతిష్ఠ గలది. శ్రీతాళము పేరు. ౧. ఖర్జయతి రోగం ఖర్జూరీ. సీ. ఖర్జ వ్యథనే. రోగమును బోఁగొట్టునది. చిట్టీఁదుపేరు. ఈఁతచెట్టు. ౧. ఈచెప్పఁబడిన తాళ నాళికేర క్రముకములును, హింతాలంబును, ఖర్జూరము మొదలైననాలుగును ఈ ౮ తృణవృక్షము లనంబడును.

సింహాదివర్గము.

ఇట్లు వనౌషధివర్గమునందు స్థావరములైనవృక్షాదులను జెప్పి, తరువాత వనమం దుండుసింహాదిమృగములఁ జెప్పుచున్నాఁడు.—

* సింహో మృగేన్ద్రః పఞ్చాస్యో హర్యక్షః కేసరీ హరిః,
(కణ్ఠీరవో గజరిపుః పిఙ్గదృష్టి ర్మృగాధిపః)

హినస్తి హస్త్యాదికమితి సింహః. హిసి హింసాయాం. ఏనుఁగులు మొదలైనమృగముల హింసించునది. ౧. మృగాణా మింద్రః శ్రేష్ఠః మృగేన్ద్రః - మృగములలో శ్రేష్ఠమైనది. ౨. పంచ ఇతి పంచం. పచి విస్తారే. పంచం విస్తృతమాస్యమస్యేతి పంచాస్యః-విస్తీర్ణమైనముఖము గలది. ౩. హరిణీ కపిలవర్ణే అక్షిణీ అస్య. హర్యక్షః - కపిలవర్ణములైన కన్నులుగలది. ౪. కే శిరసి సరంతీతి కేసరాః సటాః, తా అస్య సంతీతి కేసరీ. న. పు. జూలుగలది. ౫. హరతి గజాదికం హరిః. పు. హృఞ్ హరణే. గజాదులను హరించునది ౬. (కంఠే రవో యస్య సః కంఠీరవః - కంఠమందు ధ్వనిగలది. గజానాం రిపుః. పు ఏనుఁగులకు శత్రువు పింగే దృష్టీ యస్య సః పింగదృష్టిః పు. పచ్చనిచూపులు గలది మృగాణామధిపః మృగాధిపః-మృగములకు దొర. ఈ ౪ అధిక నామములు) సింహముపేళ్లు.

* శార్దూల ద్వీపినౌ వ్యాఘ్రే-

శృణాతీతి శార్దూలః. శౄ హింసాయాం. హింసించునది. ౧. నివాసత్వేన ద్వీపమస్యేతి ద్వీపీ. న. పు. ద్వీప మునికిపట్టుగాఁ గలది. ద్వీప శ్చర్మాస్యాస్తీతి వా ద్వీపీ-ద్వీపమనఁగా చర్మము; అది గలది. ౨. వ్యాజిఘ్రతీతి వ్యాఘ్రః. ఘ్రా గంధోపాదానే. చంపునప్పుడు వాసనఁ జూచునది. ౩. (అధికపాఠము. పుండరీకః పఞ్చనఖ శ్చిత్రకాయ మృగ ద్విషౌ, పుండం మాంసం రీకతి హరతీతి పుండరీకః-మాంసమును హరించునది. పంచ నఖాః యస్య సః పంచనఖః - ఐదుగోళ్లు గలది. చిత్రః కాయః యస్య చిత్రకాయః - పొడలచేత నానావర్ణములుగలశరీరము గలిగినది. మృగాణాం ద్విట్ మృగద్విట్. ష. పు. మృగములకు శత్రువు. ఈ ౪ పెద్దపులిపేళ్లు.

* తరక్షుస్తు మృగాదనః. ౧

తరక్షప్లవక్ష క్షిణోతీతి తరక్షుః. పు. క్షిణు హింసాయాం. దుమికి చంపునది. మృగా నత్తీతి. ౧. మృగాదనః. అద భక్షణే. మృగముల భక్షించునది. ఈ ౨ సివంగిపేళ్లు.

* వరాహ స్సూకరో ఘృష్టిః కోలః పోత్రీ కిరిః కిటిః,
దంష్ట్రీ ఘోణీ స్తబ్ధరోమా క్రోడో భూదార ఇత్యపి. ౨

పరం శ్రేష్ఠం సస్యం ఆహంతీతి వరాహః. హన హింసాగత్యోః. శ్రేష్ఠమైన సస్యమును జెఱుచునది. ౧. బహూ న్యపత్యాని సూతే సూకరః. షూఙ్ ప్రాణిప్రసవే. అనేకములైనపిల్లల నీనునది. పా. శుచః కరః శూకరః - దుగఖమును జేయునది. ౨. కూలాదీన్ ఘృష్ణతీతి ఘృష్టిః. పు. ఘృష సంఘర్షణే ఉన్నత ప్రదేశాదుల నొరయునది. ౩. కోలతి సంహతాంగో భవతీతి కోలః. కుల సంస్త్యానే. ఘనమైనశరీరము గలది. ౪. దీర్ఘం పోత్రం ముఖాగ్రమస్యేతి పోత్రీ. న. పు. అధికమైనమోర గలది. ౫. క్షితిం కిరతీతి కిరిః. పు. కౄ విక్షేపే. ముఖముచేత భూమిని ద్రవ్వునది. పా. కిరః. 'వరాహశ్చకిరః కిరి' రితి యాదవః. ౬ కిటతి స్వైరం కిటిః. కిటగతౌ. ఇచ్చకొలఁదిఁ జరించునది. ౭. ప్రశస్తాః దంష్ట్రా అస్య సంతీతి దంష్ట్రీ. న. పు. వాఁడికోఱలుగలది. ౮. స్థూలా ఘోణా అస్యాస్తీతి ఘోణీ. న. పు. పెద్ద మోర గలది. ౯. స్తబ్ధాని రోమాణ్యస్యాస్తీతి స్తబ్ధరోమా. న. పు. బిరుసయినవెండ్రుకలు గలది. ౧౦.క్రోడ

తీతి క్రోడః క్రుడ ఘనత్వే- ఘనమైనది. ౧౧. భువం దారయతీతిభూదారః. దౄ విదారణే. భూమిని వ్రక్కలించునది. ఈ ౧౨ అడవిపంది పేళ్లు.

* కపి ప్లవంగ ప్లవగ శాఖామృగ వలీముఖాః,
మర్కటో వానరః కీశో వనౌకాః-

కంపతే చలతీతి కపిః. పు. కపి చలనే చలించునది. ౧. ప్లవో లంఘనం తేన గచ్ఛతి ప్లవంగః. ప్లవగశ్చ. గమ్లృ గతౌ. దాఁటునది. ౨, ౩. శాఖాచారీ మృగః శాఖామృగః - కొమ్మలయందుఁ జరించు మృగము. ౪. శ్లథం చర్మవలీ, సా ముఖేఽస్య వలీముఖః - తఱులు గల ముఖము గలది. లళయోరభేదః. ౫. మర్కతి గచ్ఛతీతి మర్కటః-పోవునది. మ్రియతే శ్లిష్టశాఖాసంకటే మర్కటః - దాఁటునపుడు కొమ్మల సందునఁ జచ్చునది. ౬. నర ఇవ వానరః - నరునివలె నుండునది. ౭. కీతి శబ్దేన ఈష్టే. కీశః. ఈశ ఐశ్వర్యే. కి యనుశబ్దముచే నధికమైనది. కో వాయుః తదపత్యం కిః హనుమాన్. స ఈశోఽస్య వా కీశః-వాయువునకు పుత్త్రుఁడు గనుక కి యనఁగా హనుమంతుఁడు. అతఁడు ఈశుఁడుగాఁ గలది. ౮. వన మోకః స్థానం అస్య వనౌకాః. స. పు. వనము నివాసముగాఁగలది. ఈ ౯ కోఁతిపేళ్లు.

* ౩

అథ భల్లుకే.

ఋక్షాచ్ఛభల్ల భాలూకాః-

భల్లతి హినస్తి క్రిమీ నితి భల్లుకః. భల భల్ల పరిభాషణ హింసాదానేషు. పురుగులను జంపునది. పా. భల్లూకః. ౧. ఋష్యతే అనేన గహనమితి ఋక్షః. ఋష గతౌ. దీనిచేత వనము పొందఁబడును. ౨. అచ్ఛేన ఆభిముఖ్యేన భల్లతి అచ్ఛభల్లః-ఆభిముఖ్యముచేత హింసించునది. ఆత్మీయాన్ అచ్ఛ్యతి పరాన్ భల్లతి హినస్తీతి వా అచ్ఛభల్లః. ఛో ఛేదనే. భల్ల హింసాయాం. తనసంబంధమైనవారిని ఛేధింపక పరులను హింసించునది. అచ్ఛః భల్లః అని రెండు పేళ్లని కొందఱు. "అచ్ఛో నిర్మలభల్లూకా" విత్యజయః "భల్లా భాలూకబాణౌ స్త్ర ఇతి మేదినీ. ౩. భలతీతి భాలూకః-హింసించునది. ఈ ౪ ఎలుఁగుగొడ్డుపేళ్లు.

* గణ్డకే ఖడ్గ ఖడ్గినౌ,

ప్రశస్తో గండోఽస్యాస్తీతి గండకః - శ్రేష్ఠమైనగండస్థలము

గలది. ౧. ఖండయతి తీక్ష్ణత్వాత్ ఖడ్గః శృంగం తద్యోగాత్ ఖడ్గః. ఖడ్గీ చ. న. పు. ఖండించునట్టి కొమ్ము గలది. ఈ ౩ ఖడ్గమృగము పేళ్లు.

* లులాయో మహిషో వాహద్విష త్కాసర సైరిభాః. ౪

లోలనం లులస్తమయతీతి లులాయః. అయ గతౌ. లులమనఁగా చలించుట దానిని బొందునది. లుల త్యప్సు లులాయః. లుల సంశ్లేషణే నీళ్లయందు మునుఁగునది. ౧. సత్వవత్త్వాత్ మహ్యత ఇతి మహిషః. మహ పూజాయాం. బలము గలదౌటవలన నాదరింపఁబడునది. ౨. వాహస్య హయస్య ద్విషత్ శత్రుః వాహద్విషత్. త.పు. గుఱ్ఱమునకు శత్రువు. ౩. కం ఉదకం ఆసరతీతి కాసరః. సృగతౌ. ఉదకమును బొందునది. కా ఈష త్సరతి గచ్ఛతి మహాకాయత్వాద్వా కాసరః-గొప్పదైన శరీరముగలది గనుక మందముగ నడచునది. ౪. సీరిభిః హాలయుక్తైః పశుభిః భాంతీతి సీరిభాః కర్షకాః తేషామయం సైరిభః-నాఁగేలుగలవి గనుక సీరు లనఁగాఁ బశువులు. వానిచేత ప్రకాశించువారు గనుక సీరిభులనఁగా కర్షకులు; వారి సంబంధమైనది. ఈ ౫ కారెనుపోతుపేళ్లు.

* స్త్రియాం శివా భూరిమాయు గోమాయు మృగధూర్తకాః,
సృగాల వఞ్చక క్రోష్టు ఫేరు ఫేరవ జమ్బుకాః. ౫

శకునేన మోదహేతుత్వా చ్ఛివా - శకునముచేత సంతోష పెట్టునది. ఈశబ్దము మొగనక్కను జెప్పునపుడును స్త్రీలింగమే. ౧. భూరయో మాయా అస్యేతి భూరిమాయుః.ఉ. పు. పా. భూరిమాయః- అనేకమాయలుగలది.భూరి మాయుః పిత్తమస్యేతి భూరిమాయుః-అధికమైన పిత్తముగలది. ౨. గాః మినోతి క్షిపతీతి గోమాయుః. డు మిఞ్ ప్రక్షేపణే. గోవులను బోఁదోలునది. ౩. మృగేషు ధూర్తః మృగధూర్తకః. మృగములయందు ధూర్తమైనది. ౪. అసృక్ ఆలతీతి సృగాలః. లా ఆదానే. మాంసమును దినునది. ౫. పా. శృగాలః. అని తాలవ్యాదియుఁ గలదు. ౬. వంచయతీతి వంచకః. వఞ్చు కౌటిల్యే. వంచించునది. ౭. క్రోశతి క్రోష్టుః. ఉ. పు. క్రోష్టా. ఋ క్రుశ ఆహ్వానే రోదనే చ. మొఱుఁగునది. ౮. ఫే ఇతి రౌతి ఫేరుః. ఉ. పు. రు శబ్దే. ఫే యని కూయునది.౯. ఫే ఇతి రవోఽస్య ఫేరవః- ఫే యను ధ్వని గలది.౧౦.జమతి

మాంసమత్తీతి జంబుకః. జము అదనే. మాంసమును భక్షించునది. ఈ ౧౧ నక్కపేళ్లు.

ఓతుర్బిడాలో మార్జారో వృషదంశక ఆఖుభుక్.

అవతి మూషకబాధాయాః ఓతుః. పు. అవ రక్షణాదౌ. మూషక బాధవలన రక్షించునది. ౧. బిడతి మూషికాన్ బిడాలః. బిడ భేదనే. మూషికములను భేదించునది. ౨. ఆఖుగ్రహణేన గృహం మార్ష్టీతి మార్జారః. పా. మార్జాలః. మృజూ శుద్ధౌ. మూషకగ్రహణముచేత గృహమును శుద్ధిచేయునది. 3. వృషాన్ మూషకాన్ దంశతీతి వృషదంశకః. దంశ దంశనే. మూషకమును గొఱుకునది. పా. పృషదంశకః. ౪. ఆఖూన్ భుఙ్క్తే ఆఖుభుక్. జ. పు. భుజ పాలనాభ్యవహారయోః. ఎలుకలను భక్షించునది. ఈ ౫ పిల్లి పేళ్లు.

* త్రయో గాధేర గాధార గాధేయా గోధికాత్మజే. ౬

గోధాయా అపత్యం గౌధేరః, గౌధారః, గౌధేయశ్చ-గోధయనఁగా ఉడుము; దానిపిల్ల గనుక గౌధేరము, గౌధారము, గౌధేయము. ఈ 3 ఉడుముపిల్ల పేళ్లు.

* శ్వావిత్తు శల్యః-

శ్వానం విధ్యతీతి శ్వావిత్. ధ. పు. వ్యథ తాడనే. శునకమును వ్యథపెట్టునది. ౧. శలతీతి శల్యః. శలచలనే. తిరుగునది. ఈ ౨ ఏదుపంది పేళ్లు.

* తల్లోమ్ని శలలీ శలలం శలమ్,

శలతీతి శలలీ, శలలం, శలం చ. శల గతౌ. వేగముగాఁ బోవునది గనుక శలలి, శలలము, శలము. ఈ 3 ఏదుపందిముండ్లపేళ్లు.

* వాతప్రమీ ర్వాతమృగః-

వాతం ప్రమిమీతే ఆభిముఖ్యేన ప్రతిపద్యతే వాతప్రమీః. ఈ. పు. మాఙ్ మానే వర్తనే చ. వాయువున కభిముఖముగాఁ బోవునది. అయం స్త్రీలింగేఽపి. లక్ష్మీశబ్దవద్రూపం. ౧. వాతం మృగయతీతి వాతమృగః. మృగ అన్వేషణే. వాయువును వెదకునది. ఈ ౨ గాలి కెదురుగా నడచుమృగముపేళ్లు.

* కోక స్త్వీహామృగో వృకః. ౭

కోకతే వృకతేచ మాంసాదికం కోకః, వృకశ్చ. కుక వృక ఆదానే.

మాంసాదులను బుచ్చుకొనునది కోకము, వృకము. ౧, ౨. మృగానీహతే ఈహామృగః. ఈహ చేష్టాయాం. మృగముల నిచ్ఛయించునది. ఈ 3 తోఁడేలుపేళ్లు.

* మృగే కురఙ్గ వాతాయు హరి ణాజినయోనయః,

మృగ్యతే లుబ్ధకై రితి మృగః. మృగ అన్వేషణే. వేటకాండ్రచే వెదకఁబడునది. ౧. కౌ రఙ్గతీతి కురంగః. రగి గతౌ. భూమియందుఁ జరించునది. ౨. వాతం అయతే వాతాయుః. ఉ. పు. అయ గతౌ. వాయువును బొందునది. 3. హ్రియతే హరిణః. హృఞ్ హరణే. హరింపఁబడునది. ౪. అజినస్య చర్మణః యోనిః కారణం అజినయోనిః. పు. చర్మమునకుఁ గారణమైనది. పా. జినో బుద్ధః రురూపః యోనిరుత్పత్తిస్థానమేషామితి జినయోనయ ఇతి కశ్చిత్. ఇఱ్ఱిరూపముగల బుద్ధదేవుఁడు ఉత్పత్తిస్థానముగా గలది. ఈ ౫ ఇఱ్ఱిపేళ్లు.

* ఐణేయ మేణ్యా శ్చర్మాద్య మేణ స్త్యైణ ముభే త్రిషు. ౮

ఏణ్యా ఇదం ఐణేయం - ఆఁడులేడి సంబంధమైనది ఐణేయము. ఏణస్య ఇదం ఐణం - మొగదుప్పిసంబంధమైనది ఐణము. ఐణేయ ఐణశబ్దములు మూఁడులింగములయందును వర్తించును. ఆఁడులేడియొక్కయు మొగదుప్పియొక్కయు తోలు మాంసము మొదలయినవానిపేళ్లు.

* కదలీ కన్దలీ చీన శ్చమూరు ప్రియకావపి,

సమూరు శ్చేతి హరిణా అమీ అజినయోనయః. ౯

కేన వాయునా దళ్యతే కదలీ. ఈ. సీ. పా. న. పు. దళవిశరణే. వాయువుచేఁ గొట్టఁబడునది. బొల్లిచాయ మెడచారలు గలిగి, బలముతోనుండు మృగము. ౧. కన్దాని కన్దతీతి కన్దలీ. ఈ. సీ. పా. న. పు. కందమూలాదులయందుఁ గూడియుండునది. దొడ్డకడుపును నల్లని ముందరి కాళ్లును గలమృగము. ౧. చీయతే వ్యాధైః చీనః. చిఞ్ చయనే. బోయలచేఁ బొడవఁబడునది. గువ్వవన్నె గలిగి 3౦ అంగుళముల పొడవు గలమృగము. ౧. చమ్యతే చమూరుః. ఉ. పు. చము అదనే. భక్షింపఁబడునది. సంశయాస్పదమైనతోఁకగలిగి, తెలుపుగాని నలుపుగాని నానావర్ణములుగాని కలిగిన మృగము. ౧. ప్రియతి వాతం ప్రియకః ప్రియ గతౌ. వాతము నొందునది. దట్టమై ఎఱ్ఱనైన నల్లని రోమ

ములు గలమృగము. ౧. సంగతౌ ఊరూ అస్యేతి సమూరుః. ఉ. పు. పరస్పరము కూడుకొనియుండు తొడలు గలది. తెల్లనికొనవెండ్రుకలతోఁగూడి దొడ్డమెడ గలిగి మెఱుఁగుగలిగి నిడుపులయిన వెండ్రుకలు గలిగి గోధూమవర్ణముగాని కృష్ణవర్ణముగాని కలిగిన మృగము. ౧. ఈ ౯ ఆస్తరణాదుల కుపయోగించు చర్మమునకు కారణములైన యిఱ్ఱిజాతివిశేషముల పేళ్లు.

* కృష్ణసార రురు న్యఙ్కు రఙ్కు శమ్బర రౌహిషాః,
గోకర్ణ పృషతై ణర్శ్య రోహితా శ్చమరో మృగాః. ౧౦

కృష్ణేన నీలవర్ణేన సారః కృష్ణసారః-నల్లనివన్నెచేత శ్రేష్ఠమైనది. కృష్ణశార మని కొందఱు. ౧. నల్లకప్పున విచిత్రమైన యిఱ్ఱి. రౌతి ప్రాయేణ రురుః. ఉ. పు. రు శబ్దే. తఱుచుగాఁ గూఁతలుపెట్టునది. నల్లచారలదుప్పి. ౧. న్యఞ్చత్యధోముఖతయా న్యఙ్కుః. ఉ. పు. అఞ్చు గతిపూజనయోః. తలవంచుకొని పోవునది. జింకపోతు. ౧. రజ్యతిరఙ్కుః. ఉ. పు. రఞ్జ రాగే. రాగమును బొందించునది. మృదువైన తెల్లరోమములుగల యిఱ్ఱి. ౧. శం సుఖం వృణోతీతి శంబరః. వృఞ్ వరణే. సుఖమును గప్పునది. వబయోరభేదః. సకారాదియుఁ గలదు. ఎఱ్ఱని వన్నె గలసన్నపుజింక. ౧. రోహతీతి రౌహిషః తృణవిశేషః. సః భక్ష్యమస్యేతి రౌహిషః. పా. రోహిషః - మొలచునది గనుక రౌహిషమనఁగాఁ దృణవిశేషము. దానిని భక్షించునది రౌహిషము. దోహిష మని దకారాదిగాఁ గొందఱు. కొండ గొఱ్ఱె. ౧. గో రివ కర్ణా వస్యేతి గోకర్ణః - ఆవుచెవులవంటిచెవులు గలది. కణితి యనుమృగము. ౧. పృషతాః బిన్దవోఽస్యేతి పృషతః-చుక్కలు గలిగినది. దుప్పి. ౧. ఏతీత్యేణః. ఇణ్ గతౌ. పోవునది. పొడలతో నల్లనై పెద్దకండ్లుగల యిఱ్ఱి. ౧. ఇయర్తి వనం ఋశ్యః. ఋ గతౌ. వనమును బొందునది. మనుఁబోతు. పా. ఋష్యః ౧. రక్తవర్ణత్వేన రోహితః. ఎఱ్ఱని వన్నెగలది, కేసరి యను మృగము. ౧. చమతి తృణం చమరః. చము అదనే. తృణమును భక్షించునది. చమరీమృగము. ఈ౧౨ తమతమపేళ్లచేఁ బ్రసిద్ధములగుమృగములపేళ్లు.

* గన్ధర్వ శ్శరభో రామ స్సృమరో గవయ శ్శశః,

గన్ధయతి అర్దయతీతి గన్ధర్వః. గన్ధ అర్దనే. పీడించునది. వట్రువతోఁకయు దొడ్డకడుపును గలమృగము. ౧. శృణాతి సింహం శరభః. శౄ హింసాయాం. సింహమును జంపునది. ఎనిమిది కాళ్లు గలిగి సింహమును జంపెడు మృగము. తథాచోక్తం మహాభారతే.—"అష్టపాదూర్ధ్వనయనః శరభో వనగోచర" ఇతి. ౧. వ్యాధాః అస్మిన్ దృష్టే రమంతే రామః. రము క్రీడాయాం. బోయలు దీనిఁజూచి సంతోషింతురు. పెద్దదుప్పి. ౧. వనే సర్వత్ర సరతీతి సృమరః. సృ గతౌ. వనమునందంతటఁ దిరుగునది. పెద్దసవరపుమృగము. ౧. గా మయతే సదృశత్వాత్ గవయః. అయ గతౌ. గోవును బోలునది. గురుపోతు. ౧. శశతి ప్లుతేన గచ్ఛతీతి శశః. శశ ప్లుతగతౌ. దాఁటుచుఁ బోవునది. కుందేలుపేరు.

* ఇత్యాదయో మృగేన్ద్రాద్యా గవాద్యాః పశుజాతయః. ౧౧

ఇత్యాదయః=గంధర్వశబ్దము మొదలుకొని యీఁడను, మృగేంద్రాద్యాః=సింహశబ్దము మొదలు చమరశబ్దమువఱకును, గవాద్యాః = వైశ్యవర్గయందు చెప్పఁబడుగోవులు మొదలైనవియు, పశుజాతయః = పశువు లని చెప్పఁబడును. పశ్యంతే పాశైః పశవః. పశ బంధనే. కట్టఁబడునవి.

* ఉన్దురు ర్మూషికోఽప్యాఖుః-

ఉదయతి ముఖస్పృష్టం వస్త్విత్యుందురుః. ఉ. పు. ఉందీ క్లేదనే. తనముఖముచేత ముట్టఁబడినవస్తువును ద్రవింపఁజేయునది. అకారాంతమును గలదు. ౧. ముష్ణాత్యన్నాదికం మూషికః. పా. మూషకః. ముష స్తేయే. అన్నము మొదలైనవానిని దొంగిలించునది. ౨. ఆ సమంతాత్ ఖనతీ త్యాఖుః. ఉ. పు. ఖను అవదారణే. అంతట త్రవ్వునది. ఈ 3 ఎలుకపేళ్లు.

* గిరికా బాలమూషికా,

గిరతి ధాన్యాదికం గిరికా. గౄ నిగరణే. ధాన్యాదులను మ్రింగునది. ౧. బాలా చ సా మూషికా చ బాలమూషికా-చిన్న యెలుక. ఈ ౨ చిట్టెలుకపేళ్లు.

(ఛుచున్దరీ గన్ధమూషీ-

ఛ్యతీతి చుచుందరీ. స్త్రీ. ఛో ఛ్ఛేదనే. ధాన్యములను ఛేదించునది. ౧. గంధవతీ మూషీ గంధమూషీ - వాసన గల యెలుక. ఈ ౨ చుంచుపేళ్లు.

దీర్ఘదేహీ తు మూషికా)

దీర్ఘో దేహోఽస్యా ఇతి దీర్ఘదేహీ. స్త్రీ. నిడుపైన శరీరము గలది. ౧. ముష్ణాతి ధాన్యాదికం మూషికా. ధాన్యాదులను ముచ్చిలించునది. ఈ ౨ చుచుందరి అనెడు అర్ధపాదము ప్రక్షిప్తమని కొందఱు. పందికొక్కుపేళ్లు.

* సరటః కృకలాస స్స్యాత్ -

సరతీతి సరటః సృ గతౌ. చరించునది. ౧. కృకేన గళేన లసతీతి కృకలాసః. లస శ్లేషణ క్రీడనయోః. కంఠముతో నాడునది. ఈ ౨ తొండపేళ్లు.

* ముసలీ గృహగోధికా. ౧౨

ముస్యతి క్రిమీనితి ముసలీ. స్త్రీ. ముస ఖండనే. పురుగులను ఖండించునది. పా. ముషలీ. ౧. గృహే గోధికేవ తిష్ఠతీతి గృహగోధికా. గృహమందు ఉడుమువలె నుండునది. ఈ ౨ బల్లిపేళ్లు.

* లూతా స్త్రీ తన్తువాయోర్ణనాభ మర్కటకా స్సమాః,

లూయతే లూతా. లూఞ్ ఛేదనే. ఛేదింపఁబడునది. ౧. తంతూన్వయతి తంతువాయః. వేఞ్ తంతుసంతానే. నూలును నేయునది. ౨. ఊర్ణ నాభావస్య ఊర్ణనాభః-ఊర్ణమనఁగా నూలు; అది నాభియందుఁ గలది. 3. తంతుమవలంబ్య మర్కటవ దారోహణా న్మర్కటః-నూలు పట్టుకొని మర్కటమువలె నెక్కునది. ఈ ౪ సాలెపురుగుపేళ్లు.

* నీలఙ్గుస్తు క్రిమిః-

నీలతిమందం నీలంగుః. పు. నీల వర్ణగత్యోః. మెల్లఁగాఁ బోవునది. ౧. మందం క్రామతి క్రిమిః. పు. క్రము పాదవిక్షేపే. మెల్లఁగా నడచునది. ఈ ౨ సామాన్యముగా పురుగుపేళ్లు. మ్రానిమీఁద గలపురుగులని కొందఱు.

* కర్ణజలౌకా శతప ద్యుభే. ౧3

కర్ణప్రవేశయోగ్యత్వాత్ దీర్ఘత్వేన జలూకాసదృశత్వాచ్చ

కర్ణజలూకా. చెవినిజొచ్చుటకు తగినశరీరముగలిగి జెలగవలె నుండునది. ౧. శతం పాదా అస్యేతి శతపదీ. స్త్రీ. నూఱు కాళ్లు గలది. ఈ ౨ జెఱ్ఱిపేళ్లు. చెవిదూఱుపామును, రోఁకటిబండయు నని కొందఱు.

* వృశ్చిక శ్శూకకీట స్స్యాత్ -

వ్రశ్చతి శూకాగ్రేణ వృశ్చికః - మొనచేత కుట్టునది. ౧. శూకయుక్తఃకీటః శూకకీటః. ముల్లుగలపురుగు. ఈ ౨ నల్లతేలుపేళ్లు. కణుఁదురని కొందఱు.

* అళి ద్రోణౌ తు వృశ్చికే,

అలయోగాత్ అళీ. న. పు. అలమనఁగా దోఁక. అది గలది. పా. ఆళీ. న. పు. అళిః, "అలం వృశ్చికలాంగూల ద్రోణ ఆళీ తు వృశ్చిక" ఇతి హలాయుధః. "భృంగవృశ్చికయోరళి" రితి రభసశ్చ. ౧. ద్రుణతీతి ద్రోణః. ద్రుణ హింసాగతికౌటిల్యేషు. హింసించునది. ద్రూణమని కొందఱు. ౨. వృశ్చికశబ్దమునకు పూర్వమువలె వ్యుత్పత్తి. ఈ 3 ఎఱ్ఱతేలుపేళ్లు. సామాన్యముగా తేలుపేళ్లని కొందఱు.

* పారావతః కలరవః కపోతః-

పారేణ బలేన అవతీతి పారావతః. అవ రక్షణాదౌ. పారమనఁగా బలము. దానిచేతఁ బోవునది. ౧. కలః రవః అస్యేతి కలరవః - అవ్యక్తమధురమైన ధ్వని గలది. ౨. శీఘ్రగామిత్వేన కస్య వాయోః పోత ఇవ కపోతః - వేగముచేత వాయువుకొదమవలె నుండునది. ఈ 3 పావురముపేళ్లు. గువ్వపేళ్లని కొందఱు కపోతశబ్దముమాత్రమే గువ్వపేరని కొందఱు.

* అథ శశాదనః. ౧౪

పత్త్రీ శ్యేనః-

శశం అత్తీతి శశాదనః. అదభక్షణే. కుందేటిని భక్షించునది. ౧. ప్రశస్తం పత్త్రం పక్షోఽస్యాస్తీతి పత్త్రీ. న. పు. మంచిఱెక్కలు గలది. ౨. శ్యాయతే శ్యేనః. శ్యైఙ్ గతౌ. తీవ్రముగాఁ బోవునది. ఈ 3 డేగపేళ్లు.

* ఉలూకే తు వాయసారాతిపేచకౌ,

(దివాన్ధః కౌశికో ఘూకో దివాభీతో నిశాటనః)

ఉలతి నేత్రజ్యోతిషా కాకాన్ దహతీత్యులూకః. ఉల దాహే. నేత్రతేజస్సుచేత కాకులను దహించునది. ౧. వాయసానామరాతిః వాయసారాతిః. పు. కాకులకు శత్రువు. ౨. పచతి కాకాన్ పేచకః. డుపచ్‌ష్ పాకే. కాకులను హింసించునది. 3. (దివా అంధః దివాంధః. పగలు గ్రుడ్డిగానుండునది. కౌ భూమౌ శేరతే ఇతి కుశాః వృక్షాః, తేషు చరతీతి కౌశికః - వృక్షములయందు చరించునది. ఘూ ఇతి రవం కరోతీతి ఘూకః. ఘూ యని కూయునది. దివా భీతః దివాభీతః - పగలు భయపడునది. నిశాయామటతీతి నిశాటనః. అటగతౌ. రాత్రి యందుఁ దిరుగునది.) ఈ 3 గూబపేళ్లు.

* వ్యాఘ్రాటస్తు భరద్వాజః-

వ్యాఘ్రివ దటతీతి వ్యాఘ్రాటః. అట గతౌ. పులివలె తిరుగునది. వ్యాజిఘ్రన్నటతీతి వ్యాఘ్రాటః. ఘ్రాగంధోపాదానే. ఆఘ్రాణించుచుఁ బోవునది. ౧. భరద్వాజేన సృష్టః భరద్వాజః. భరద్వాజులచేత సృజింపఁబడినది. ఈ ౨ భరద్వాజము. ఏట్రింత.

* ఖఞ్జరీటస్తు ఖఞ్జనః ౧౫

ఖం ఆకాశం అఞ్జసా ఏటతి ఖఞ్జరీటః. ఇట కిట గతౌ. ఆకాశమును శీఘ్రముగాఁ బొందునది. ౧. ఖఞ్జతీతి ఖఞ్జనః; భాద్రపదమాసాది షట్కే అదృశ్యగతిత్వాత్. ఖజి గతివైక్లబ్యే. భాద్రపదమాసము మొద లాఱునెలలు కనిపించక తిరుగునది. ఈ ౨ మందపిచ్చికపేళ్లు. రువ్వపులుఁగు కాఁజు. కాటుకపిట్ట యనిగా... గొందఱు

* లోహపృష్ఠస్తు కఙ్కః స్యాత్-

దృఢత్వాల్లోహమివ పృష్ఠోఽస్యేతి వా లోహపృష్ఠః-గట్టిపిఱుఁదులు గలది. లోహవర్ణ పృష్ఠోఽస్యేతి వా లోహపృష్ఠః - ఎఱ్ఱనివన్నెగల పృష్ఠముగలది. ౧. కఙ్కతే కఙ్కః. కకి గతౌ. పోవునది. ఈ ౨ రాఁబులుఁగుపేళ్లు మల్లెజేగులు.

* అథ చాషః కికీదివిః,

చషతీతి చాషః. చష భక్షణే. భక్షింపఁబడునది. ౧. కికీతి దీవ్యతి భాషతే కికీదివిః. దివు క్రీడాదౌ. కికి యని కూయునది. ౨. పా. కీతి కాయతీతి కికీ. న. పు. కై శబ్దే. కీ యని పలుకునది. 3. దీవ్యతీతి

దివిః. పు. క్రీడించునది. ఈ 3 పాలపక్షిపేళ్లు.

* కలిఙ్గ భృఙ్గ ధూమ్యాటాః-

కే శిరసి లింగం రేఖా రూపమస్యేతి కలింగః - శిరస్సునందు చుంచు అనెడు చిహ్నముగలది. ౧. భృఙ్గవర్ణసామ్యాత్ భృఙ్గః-తుమ్మెదలవలె నల్లనైనది. పు. వర్ణతః ధూమ్యే వాటతి ధూమ్యాటః. అటపట గతౌ. ధూమసమూహమువలె నల్లనై యుండునది. ఈ ౨ కూఁకటిమూఁగ యనుపక్షిపేళ్లు.

* అథ స్యా చ్ఛతపత్రకః. ౧౬

దార్వాఘాటః-

బహుపక్షత్వాత్ శతపత్రకః-అనేకములైన ఱెక్కలుగలది. ౧. దార్వా హంతి దార్వాఘాటః.హన హింసాగత్యోః. కొయ్యను దొలఁచునది. ఈ ౨ మానుగోయిలపులుఁగుపేళ్లు. బెగ్గురుపులుఁగు.

* అథ సారఙ్గః స్తోకక శ్చాతక స్సమాః,

సంహత్య అరం గచ్ఛతీతి సారంగః - తనజాతిపక్షులతోఁగూడి త్వరగాఁ బోవునది. పా. శారంగః. ౧.స్తోకం అల్పం కాయతీతి స్తోకకః. కై శబ్దే. మెల్లగాఁగూయునది. స్తోక మల్పం కం శిరోఽస్యేతివా స్తోకకః. అల్పమైనశిరస్సుగలది. ౨. వర్షోదకం చతతీతి చాతకః. చతే యాచనే. వర్షోదకమును యాచించునది. ఈ 3 వానకోయిలపేళ్లు (చాతకము).

* కృకవాకు స్తామ్రచూడః కుక్కుట శ్చరణాయుధః. ౧౭

కృకేన శిరోగ్రేణ వక్తీతి కృకవాకుః. ఉ పు. వచ పరిభాషణే. తలయెత్తికూయునది. ౧. తామ్రవర్ణా చూడాస్యేతి తామ్రచూడః-తామ్రవర్ణమైనచుంచుగలది. ౨. కుకుఇతిశబ్ద ముచ్చారయన్ కుటతీతి కుక్కుటః. కుట కౌటిల్యే. కుకు అనుశబ్దమును బలుకుచు వక్రముగాఁ బోవునది. 3. చరణా వే వాయుధం యస్య సః చరణాయుధః-కాళ్లే ఆయుధముగాఁ గలది. ఈ ౪ కోడిపేళ్లు.

* చటకః కలవిఙ్కః స్యాత్-

చటతి ధాన్యాదికమితి చటకః. చట భేదనే. ధాన్యాదులను బొడిచితినునది. ౧. కం సుఖం యథా భవతితథా లపతి కలవింకః. లప వ్యక్తాయాంవాచి. సుఖముగాఁ బలుకునది. ఈ ౨ పిచ్చుకపేళ్లు.

*. తస్య స్త్రీ చటకా-

చటకస్య స్త్రీ చటకా. ఈ ౧ ఆఁడుపిచ్చుకపేరు.

* తయోః.

పుమపత్యే చాటకైరః స్త్ర్యపత్యే చటకైవహి. ౧౮

చటకయోః అపత్యంపుమాన్ చాటకైరః-పిచ్చుకలయొక్క మొగ పిల్ల. ౧. చటకయోః అపత్యం స్త్రీ చటకా-పిచ్చుకలయొక్క ఆఁడుపిల్ల. ఈ౨ఆయాఁడుమగపిచ్చుకపేళ్లు. మగపిల్ల చాటకైరము.ఆఁడుపిల్ల చటక.

* కర్కరేటుః కరేటు స్స్యాత్-

కర్కః సితాశ్వఇవ రేటతీతి కర్కరేటుః. ఉ. పు. రేటృ పరిభాషణే. తెల్లగుఱ్ఱమువలె శబ్దించునది. కర్కఇతి రేటతి కర్కరేటుః-కర్కయనిపలుకునది. ౧. కే వృక్షాదీనాంశిరసి రేటతీతి కరేటుః. ఉ. పు. వృక్షాదులకొనయందుఁ బలుకునది. ఈ ౨ పెద్దకొక్కెరపేళ్లు.

* కృకణ క్రకరౌ సమౌ,

కృ ఇతి క్వణతి శబ్దాయతే కృకణః. క్వణ శబ్దే. కృ అనుధ్వనిఁ జేయునది. కృకం శిరోగ్రం పార్శ్వకండూయనాయ నయతీతి కృకణః. ణీఞ్ ప్రాపణే. శిరోగ్రమును పార్శ్వకండూయనముకొఱకు పొందించునది. ౧. క్ర ఇతి శబ్దంకరోతీతి క్రకరః. డుకృఞ్ కరణే. క్ర యనెడుశబ్దమును జేయునది. ఈ ౨ కొక్కెరపేళ్లు.

* వనప్రియః పరభృతః కోకిలః పికఇత్యపి. ౧౯

వనం ప్రియమస్య వనప్రియః-వనమే ప్రియముగాఁగలది. ౧.పరైః కాకైః భృతః పరభృతః. భృఞ్ భరణే. పరుల (కాకుల)చేతఁ బెంచఁబడునది. ౨. కోకతో శ్రోతృచిత్తం గృహ్ణాతీతి కోకిలః. కుక వృక ఆదానే. తన పలుకులు వినువారిమనస్సుల నాకర్షించునది. 3. అపికాయతీతి పికః. కై గై శబ్దే. చాటుననుండి కూయునది. అపిరంతర్ధౌ. ఈ౩ కోయిలపేళ్లు.

* కాకేతు కర టారిష్ట బలిపుష్ట సకృత్ప్రజాః,

ధ్వాఙ్క్షాత్మ ఘోష పరభృ ద్బలిభు గ్వాయసా అపి. ౨౦

(చిరజీవీ చైకదృష్టి ర్మౌకలిః పికవర్ధనః)

కా ఇతికాయతికాకః. కై శబ్దే. కా యని యఱచునది. ౧. క ఇతి రటతీతి కరటః. రట పరిభాషణే. క యని పలుకునది ౨.న రిష్యతేరోగైరి

త్యరిష్టః. రిష హింసాయాం. రోగములచే హింసింపఁబడనిది. రిష్టం మరణలక్షణంతదస్యనాస్తీతిఅరిష్టః. (త్వరగా)మరణములేనిది. 3. బలినా పుష్టః బలిపుష్టః. పుష పుష్టౌ. బలిచేఁ బోషింప బడునది. ౪. సకృత్ప్రజాఅస్యేతి సకృత్ప్రజః-ఒక్కసారి పిల్లఁగనునది. ౫.ధ్వాంక్షతి కాంక్షతి ఆమిషమితి ధ్వాంక్షః. ధ్వాక్షి కాంక్షాయాం. మాంసమును గాంక్షించునది. ౬. ఆత్మానమేవఘోషతికాకేతి ఆత్మఘోషః - కా కా అని తనపేరును బలుకునది. ౭. పరంకోకిలం బిభర్తీతి పరభృత్. త.పు. భృఞ్ భరణే.కోయిల పిల్లను పోషించునది. ౮. బలింభుఙ్క్తే బలిభుక్. జ. పు. బుజ పాలనాభ్యవహారయోః. బలిని భుజించునది. ౯. వయఏవ వాయసః - పక్షిగనుక వాయసము ౧౦. (చిరంజీవతీతి చిరజీవీ. న. పు. జీవ ప్రాణధారణే. చాలకాలము బ్రతుకునది. ఏకైవ దృష్టి రస్య ఏకదృష్టిః. ఇ. పు. ఒక్కచూపుగలది. మూకలస్య యమస్యాయం మౌకలిః - మూకలుఁడనఁగా యముఁడు; అతనిసంబంధమైనది. "మూకలః ప్రేతభర్తా స్యాన్మూకులః కాననే చర" ఇతి శబ్దార్ణవే. పికం వర్ధయతి పికవర్ధనః. వృధు వృద్ధౌ. కోవెలలను వృద్ధిపొందించునది.) కాకిపేళ్లు.

* ద్రోణకాకస్తు కాకోలో-

ద్రుణాతీతి ద్రోణః, ద్రోణశ్చాసౌ కాకశ్చ ద్రోణకాకః. ద్రు హింసాయాం. హింసించెడుకాకి. ౧. కాకేషు కోలతి స్థూలో భవతీతి కాకోలః. కుల సంస్త్యానే. కాకులలో గొప్పది. ఈ ౨ మాలకాకిపేళ్లు.

* దాత్యూహః కాలకణ్ఠకః,

దాన్తిం ప్లవనం ఊహతే దాత్యూహః. ఊహ వితర్కే. దాంతి యనఁగా తేలుట, దాని నభ్యసించునది. ౧. కాలవర్ణః కణ్ఠోఽస్యేతి కాలకణ్ఠః - నల్లనిమెడగలది. కల ఏవ కాలః అవ్యక్తధ్వనిః; స కణ్ఠేఽస్యేతి వా కాలకణ్ఠకః - అవ్యక్త మధురమైనధ్వని కంఠమందుఁ గలది. పా. కాలవర్ణః కంటకోరోమోద్గమోఽస్యేతి కాలకంటకో వా - నల్లని రోమరాజిగలది. ఈ ౨ కూఁకురుగుడ్డంగిపిట్టపేళ్లు. భరతపక్షి.

* ఆతాపి చిల్లా-

ఆతాపయతి పరజాతి మిత్యాతాపీ. న. పు. తప సంతాపే. ఇతర జాతిని తపింపఁజేయునది. పా. ఆటాయీ. న. పు. ౧. చిల్లయతి

శిథిలీకరోతి పరానితి చిల్లః. చిల్ల శైథిల్యే. ఇతరపక్షులను శిథిలముగాఁ జేయునది. ఈ ౨ పిన్నగ్రద్దపేళ్లు. జెముడుకాకి. చీరపిట్టయు.

* దాక్షాయ్య గృధ్రౌ-

దక్షతే శీఘ్రం గచ్ఛతి దాక్షాయ్యః. దక్ష వృద్ధౌ శీఘ్రార్థే చ. శీఘ్రముగాఁ బోవునది. ౧. గృధ్నోతి మాంసమితి గృధ్రః. గృధు అభికాంక్షాయాం. మాంసమును గాంక్షించునది. ఈ౨ గ్రద్దపేళ్లు.బోరువ.

* కీరశుకౌ సమౌ. ౨౧

కీతి శబ్దం రాతి కీరః. రా ఆదానే. కీ యను శబ్దమును గ్రహించునది. ౧. శుకతీతి శుకః. శుక గతౌ. చరించునది. ఈ ౨ చిలుకపేళ్లు.

* క్రుఙ్ క్రౌఞ్చః-

క్రుఞ్చతి పఙ్క్తిరూపేణ గచ్ఛతీతి క్రుఙ్. చ. పు. క్రౌంచశ్చ. క్రుఞ్చ గతికౌటిల్యాల్పీభావయోః. పంక్తిరూపముగాఁ బోవునది. లేక కుటిలమైయుండునది. ఈ ౨ కొంగపేళ్లు.

* అథ బకః కహ్వః-

వక్తీతి బకః. వచ పరిభాషణే. వబయోరభేదః. పలుకునది. బకతి కుటిలో భవతీతి వా బకః. బక కౌటిల్యే. కుటిలమై యుండునది. ౧. కే జలే హ్వయతే కహ్వః. హ్వేఞ్ స్పర్ధాయాం శబ్దే చ. జలమందుఁ బలుకునది. ఈ ౨ వక్కుపులుగుపేళ్లు. వక్కుకొంగ.

* పుష్కరాహ్వస్తు సారసః,

పుష్కరస్య ఆహ్వ అస్యేతి పుష్కరాహ్వః - తామరలయొక్క పర్యాయపదములు పేళ్లుగాఁ గలిగినది. ౧. సరసి భవ స్సారసః - సరస్సునందుఁ బుట్టినది. ఈ ౨ బెగ్గురుపేళ్లు.

* కోక శ్చక్ర శ్చక్రవాకో రథాఙ్గాహ్వయనామకః. ౨౨

తపతే ప్రియావియోగాత్ రాత్రావితి కోకః. కుజ్ శబ్దే. ప్రియావియోగముచేత రాత్రియందు మొఱపెట్టుచుండునది. ౧. చకతే తర్పయతి ప్రియామితి చక్రః. చకతృప్తౌ. ప్రియురాలిని బ్రీతినొందించునది. ౨. చక్రేణ చక్రశబ్దేన ఉచ్యత ఇతిచక్రవాకః - చక్రశబ్దముచేతఁ జెప్పఁబడునది. 3. రథాంగం చక్రం. తస్యాహ్వయో నామాస్యేతి

రథాంగాహ్వయనామకః - రథాంగము చక్రము దానిపేళ్లు గలది. ౪ జక్కవపిట్టపేళ్లు.

* కాదమ్బః కలహంస స్స్యాత్-

కదంబస్య స్వసంఘస్య సహచారిత్వాత్ కాదంబః-కదంబమనఁగా తనసమూహము; ఆసంఘముతోఁ గూడియుండునది. ౧. కలో మధురాస్ఫుటధ్వనిః, తద్వాన్ హంసః కలహంసః - అవ్యక్తమధురధ్వని గల హంస. ఈ ౨ ధూమ్రవర్ణము లైన ముక్కు కాళ్లు తెక్కలుగలిగిన హంస పేళ్లు.

* ఉత్క్రోశ కురరౌ సమౌ,

ఉచ్చైః క్రోశతి ఉత్క్రోశః. క్రుశ ఆహ్వానే రోదనేచ.గట్టిగా నఱచునది. ౧. కురతీతి కురరః. కుర శబ్దే. మ్రోయునది. ఈ ౨ పెన్నడపులుఁగుపేళ్లు.

* హంసాస్తు శ్వేతగరుత శ్చక్రాఙ్గా మానసౌకసః. ౨3

హంతి గచ్ఛతీతి హంసః. హన హింసాగత్యోః. చరించునది. ౧. శ్వేతాః గరుతః పక్షా అస్యేతి శ్వేతగరుత్. త. పు. తెల్లని తెక్కలుగలది. ౨. చక్రవత్ వృత్తమంగ మస్యేతి చక్రాంగః - చక్రమువలె వర్తులమైనఅంగముగలది. 3. మానససరః ఓకః స్థానమస్య మానసౌకాః. స. పు. మానససరస్సు స్థానముగాఁ గలది. 3. సామాన్యముగా హంసలపేళ్లు.

* రాజహంసాస్తు తే చఞ్చుచరణై రోహితైః సితాః,

యేలోహితై శ్చంచుచరణై ర్లక్షితా స్సితాశ్చ శరీరేణ తే రాజహంసా ఇత్యుచ్యంతే-ఎఱ్ఱనైన ముక్కు కాళ్లతోఁ గూడి తెల్లనై యుండుహంసలు రాజహంస లనంబడును. హంసేషు శ్రేష్ఠత్వాద్రాజహంసః-హంసలలో శ్రేష్ఠమైనది.

* మలినై ర్మల్లికాఖ్యా స్తే-

మలినైః కించిద్ధూమ్రైః చంచుచరణై రుపలక్షితా స్తే హంసా మల్లికా ఇత్యుచ్యంతే-మాసినముక్కు కాళ్లతోఁ గూడి తెల్లనై యుండెడు హంసలు మల్లికము లనంబడును. మలతే మల్లికః మల మల్ల ధారణే. మంచిశరీరము ధరించినది. పా. మల్లికాక్షః. "మల్లికో

హంసభేదే నా తృణశూన్యే తు మల్లికే" తి అర్ధనారీశ్వరః. "భూషితే పరితో యస్య లోచనే కృష్ణరాజిభిః, కృష్ణం చ తారకామాత్రం మల్లికాక్ష స్స పత్యత" ఇతి శబ్దార్ణవః. "ఏతస్మిన్ మదకలమల్లికాక్ష పక్ష" ఇతి భవభూతిః.

* ధార్తరాష్ట్రా స్సితేతరైః. ౨౪

సితేతరైః కృష్ణైః చంచుచరణై రుపలక్షితా హంసాః ధార్తరాష్ట్రా ఇత్యుచ్యంతే-నల్లనిముక్కు కాళ్లతోఁ గూడిన తెల్లనిహంసలు ధార్తరాష్ట్రము లనంబడును. ధృతరాష్ట్ర దేశే భవాః ధార్తరాష్ట్రాః-ధృతరాష్ట్ర దేశమందుఁ బుట్టినది.

* శరారి రాటి రాతిశ్చ-

శరం నీరం హింసాం వా ఋచ్ఛతిశరారిః - నీటిని గాని హింసను గాని పొందునది. ఋ గతౌ. ౧. అటతీత్యాటిః. సీ. అట గతౌ. చరించునది. ౨. అతతీత్యాతిః. సీ. అత సాతత్యగమనే. ఎల్లప్పుడు తిరుగునది. ఈ 3 ఆఁడేలనుపక్షిపేళ్లు.

* బలాకా బిసకణ్ఠికా,

బలేన మేఘమాలా మకతి బలాకా. అక కుటిలాయాం గతౌ. బలముచే మేఘపంక్తిని బొందునది. ౧. బిసవత్ కంఠోఽస్యా ఇతి బిసకంఠికా - తామరతూఁడువంటి మెడగలది. ఈ ౨ తెల్లకొక్కెరపేళ్లు.

* హంసస్య యోషి ద్వరటా-

వృణీతే హంసమితి వరటా. వృఞ్ వరణే. హంసను వరించునది. వరం శ్రేష్ఠం అటనం అస్యా ఇతి వరటా - శ్రేష్ఠమైన నడుపు గలది. ఈ ౧ ఆఁడుహంసపేరు.

* సారసస్య తు లక్ష్మణా. ౨౫

లక్ష్మీరస్యా అస్తీతి లక్ష్మణా - ఒప్పిదముగలది. పా. లక్షణా. "వాల్మీకే రరహిత రామలక్ష్మణానా" మితి మాఘః. "మహాపురుషమివ ప్రకటమీనమకరశంఖలక్షణ" మిత్యచ్ఛోదవర్ణనాయాం కాదంబరీ. ఈ ౧ ఆఁడు బెగ్గురు పేరు.

* జతుకాఽజినపత్రా స్యాత్-

జతువత్ కృష్ణపింగళత్వాత్ జతుకా-లక్కవలె కృష్ణపింగళవర్ణ

ములు గలది. పా. జతూకా. ౧. అజినవత్పత్రాణి పక్షా అస్యేతి అజినపత్రా - తోలువంటిఱెక్కలు గలది. ఈ ౨ చీఁకురువాయిపేళ్లు.

* పరోష్ణీ తైలపాయికా,

శీతాసహత్వేన పరముష్ణమస్యా ఇతి పరోష్ణీ. సీ. చలి నోర్వనిది గనుక కేవల ముష్ణమే కలది. ౧. సర్వదా వివృతాస్యత్వేన తైలం పిబతీవ తిష్ఠతీతి తైలపాయికా. పా. పానే. ఎపుడును నోరు తెఱచుకొని తైలపానముఁ జేయుదానివలె నుండునది. ఈ ౨ గబ్బిలాయిపేళ్లు. జతుకాదిశబ్దములు ౪ పర్యాయములని కొందఱు.

* చర్వణా మక్షికా నీలీ-

ప్రాణినాం త్వచం చర్వతీతి చర్వణా. చర్వ అదనే. ప్రాణుల యొక్క చర్మమును దినునది. ౧. మక్ష్యంతే అస్మై జనా ఇతి మక్షికా. మక్ష రోషే. దీనియెడఁ గోపింతురు. ఈ ౨ నల్లనియీఁగపేళ్లు.

* సరఘా మధుమక్షికా. ౨౬

సరంతీతిసరాః స్వవిషయం ప్రాప్తాః, తాన్ హంతీతి సరఘా. హన హింసాగత్యోః. తననుగూర్చి వచ్చినవారిని హింసించునది. ౧. మధుని సక్తా మక్షికా మధుమక్షికా - తేనెయం దాసక్త మైనయీఁగె. ఈ ౨ జుంటీఁగపేళ్లు. తేనెటీఁగ.

* పతఙ్గికా పుత్తికా స్యాత్-

పతతీతి పతంగికా. పత్ ౢ గతౌ. పడునది. ౧. పుత్ కుత్సితం తాయతే పుత్తికా - కుత్సితమును జేయునది. తాయృ సంతానపాలనయోః. ఈ ౨ తెరయీఁగపేళ్లు. గొప్ప తేనెయీఁగ.

* దంశ స్తు వనమక్షికా,

దంశతీతి దంశః. దంశ దశనే. కఱచునది. ౧. వనే మక్షికా వనమక్షికా - అడవియందలి యీఁగ. ఈ ౨ అడవియీఁగపేళ్లు.

* దంశీ తజ్జాతి రల్పా స్యాత్

అల్పా దంశజాతిః దంశీ. సీ. ఈ ౧ అల్పమైన అడవిజాతియీఁగ. అడవిదోమ.

గణ్డోలీ వరటా ద్వయోః. ౨౭

గణ్డం కపోలం ఉలతి ఆవృణోతీతి గణ్డోలీ. స్స. ఉల సంవరణే.

చెక్కిలిమీఁద ముసరునది. పా. గన్ధయ త్యర్దయతి గన్ధోలీ. గన్ధ అర్దనే. పీడించునది. ౧. వృణోతీతి వరటా. ప్స. వృఞ్ వరణే. అంతట వ్యాపించునది. ఈ ౨ ఎఱ్ఱతుమ్మెద పేళ్లు. కణుఁదురీఁగ.

* భృఙ్గారీ చీరుకా చీరీ ఝిల్లికా చ సమా ఇమాః,

ఆకృత్యా భృఙ్గ మియ ర్తీతి భృఙ్గారీ. సీ. ఋ గతౌ. ఆకృతిచేత తుమ్మెదను పొందునది. ౧. చి ఇతి రౌతీతి చీరుకా-చీ యని కూయు నది. పా. చిరుకా. ఝిరుకా. ౨. చీ ఇతి శబ్దేన రిణాతి గచ్ఛతీతి చీరీ. సీ. రీ గతిరేషణయోః. చీ యని పలుకుచుఁ బోవునది. 3. ఝిల్లాఖ్య వాద్యవిశేషవత్ కాయతీతి ఝిల్లికా. కై శబ్దే. ఝిల్లి యనెడువాద్య విశేషమువలెఁ బలుకునది. ఈ ౪ చిమటపేళ్లు. ఈలపురుగు.

* సమౌ పతఙ్గ శలభౌ-

పత త్యగ్నౌ పతఙ్గః. పత్ ౢ గతౌ. అగ్నియందుఁ బడునది. ౧ శలత్యాశు గచ్ఛ త్యగ్నిం శలభః. శల ఆశుగమనే. అగ్నిని గూర్చి శీఘ్రముగాఁ బోవునది. ఈ ౨ మిడతపేళ్లు. దివ్వియపుఁ బుర్వు అని కొందఱు.

* ఖద్యోతో జ్యోతి రిఙ్గణః. ౨౮

ఖే ద్యోతత ఇతి ఖద్యోతః. ద్యుత దీప్తౌ. ఆకాశమందుఁ బ్రకా శించునది. ౧. జ్యోతిషా ప్రకాశేన ఉపలక్షితస్సన్ రిఙ్గతి గచ్ఛతీతి జ్యోతిరిఙ్గణః. రిగి గతౌ. ప్రకాశముచేతఁ బోవునది. ఈ ౨ మిణుఁగురు పురుగుపేళ్లు.

* మధువ్రతో మధుకరో మధులి ణ్మధు పాలినః,
ద్విరేఫ పుష్పలి డ్భృఙ్గ షట్పద భ్రమ రాళయః. ౨౯
(ఇన్దిన్దిర శ్చఞ్చరీకో రోలమ్బో బమ్భరశ్చ సః.)

మధు పుష్పరసం వ్రతయతి భుఙ్క్తే- మధువ్రతః. వృతు వర్తనే. పూఁదేనెను భుజించునది. ౧. మధు కరోతీతి మధుకరః. డు కృఞ్ కరణే. పూఁదేనెను జేయునది. ౨. మధు లేఢీతి మధు లిట్. హ. పు. లిహ ఆస్వాదనే. పూఁదేనెను ఆస్వాదించునది. 3. మధు పిబతీతి మధు పః. పా పానే. పూఁదేనెను బానముసేయునది. ౪. అలతి భూషయతి పద్మాదిక మితి అళీ. న. పు. అల భూషణాదౌ. పద్మాదుల నలంక

రించునది. ౫. అస్య భ్రమర ఇతి నామ్ని ద్వౌ రేఫౌ స్త ఇతి ద్విరేఫః- భ్రమర మను తనపేరునందు రెండు రేఫములు గలది. ౬. పుష్పం లేఢి ఆస్వాదయతీతి పుష్పలిట్. హ. పు. లిహ ఆస్వాదనే. పుష్పము నాస్వాదించునది. ౭. కార్ష్ణ్యం భరతీతి భృంగః. భృఞ్ భరణే. నలు పును భరించునది. ౮. షట్పదా న్యస్యేతి షట్పదః - ఆఱుకాళ్లుగలది. ౯. భ్రమతీతి భ్రమరః. భ్రము అనవస్థానే. తిరుగుచుండునది. ౧౦. అలతి పుష్పాణి అళి.. ఇ. పు. అల భూషణాదౌ. పుష్పముల నలంక రించునది. ౧౧. (ఇందతి ఇందిరయా ఇందిందిరః. ఇది పరమైశ్వర్యే. పద్మ సంపదతోఁగూడినది. చరతీతి చంచరీకః. చర గతి భక్షణయోః. చరించు చుండునది. రౌతీతి రోలంబః. రు శబ్దే. మ్రోయునది. పా. రలయోర భేదా ల్లోలంబః. బమితిశబ్దం బిభ ర్తీతి బంభరః - బం అనెడు శబ్దమును భరించునది. ౧౧ తుమ్మెదపేళ్లు. ఇందిందిరాదులు ౪ అధికనామములు).

* మయూరో బర్హిణో బర్హీ నీలకణ్ఠో భుజఙ్గభుక్,
శిఖావల శ్శిఖీ కేకీ మేఘనాదానులాస్యపి. 30

మీనాతి సర్పాన్ మయూరః. మీఞ్ హింసాయాం. సర్పము లను హింసించునది. ౧. బర్హమస్యాస్తీతి బర్హిణః. బర్హీ చ. న. పు. పింఛముకలది. ౨, 3. నీలః కంఠోఽస్య నీలకంఠః - నల్లనిమెడ గలది. ౪. భుజంగాన్ భుఙ్క్తే- భుజంగభుక్. జ. పు. భుజపాలనాభ్యవహారయోః. సర్పములను భుజించునది. ౫. శిఖా చూడా అస్యాస్తీతి శిఖావళః, శిఖీ చ. న. పు. చుంచుగలది గనుక శిఖావళము, శిఖియును. ౬. ౭. కేకా రవోఽస్యాస్తీతి కేకీ. న. పు. కేకారవముగలది. ౮. మేఘనాద మనుల సతీతి మేఘనాదానులాసీ. న. పు. లస శ్లేషణక్రీడనయోః. మేఘ ధ్వనినిఁగూర్చి క్రీడించునది. ఈ ౯ నెమిలిపేళ్లు.

* కేకా వాణీ మయూరస్య-

కే శిరసి కాయతే అభివ్యజ్యత ఇతి కేకా. శిరస్సు నెత్తి పలుకఁ బడునది. ఈ ౧ నెమిలికూఁత.

* సమౌ చన్ద్రిక మేచకౌ,

చంద్ర ఇవ చంద్రకః - చంద్రాకారమై యుండునది. ౧. హరిత మిశ్రవర్ణత్వాత్ మేచకః - పచ్చవన్నెయు నల్లవన్నెయుఁ గలది. ఈ ౨

నెమిలిపురికన్ను పేళ్లు.

* శిఖా చూడా.

శిరసి ఖేలతీతి శిఖా. ఖేలృ చలనే. శిరస్సునందుఁ జలించునది. ౧. చుద్యతే వాయునేతి చూడా. చుద ప్రేరణే. వాయువుచేఁ గదలింపఁబడునది. ఈ ౨ నెమిలికూఁకటిపేళ్లు.

* శిఖణ్డశ్చ పిఞ్ఛ బర్హే నపుంసకే. ౩౧

శిఖాభి రగ్రభాగై ర్డీయతే చలతీతి శిఖండః. డీఙ్ విహాయసా గతౌ. అగ్రభాగములచేత కదలుచుండునది. ౧. పింఛయతీతి పింఛం. పింఛ దీప్తౌ. ప్రకాశించునది. ౨. బర్హ్యతే నృత్తేన బర్హం. బృహవృద్ధౌ. నృత్యముచేత వృద్ధిఁబొందునది. పింఛబర్హశబ్దములు నపుంసకములు. ఈ ౩ నెమిలిపురిపేళ్లు.

* ఖగే విహంగ విహగ విహంగమ విహాయసః,
శకున్తి పక్షి శకుని శకున్త శకున ద్విజాః. ౩౨
పతత్రి పత్రి పతగ పతత్పత్త్రరథాణ్డజాః,
నగౌకో వాజి వికిర వి విష్కిర పతత్రయః. ౩౩
నీడోద్భవా గరుత్మన్తః పిత్సన్తో నభసంగమాః,

ఖే గచ్ఛతీతి ఖగః. గమ్ౢ గతౌ. ఆకాశమందుఁ బోవునది. ౧ విహాయసా గచ్ఛతీతి విహంగః, విహగః, విహంగమశ్చ - ఆకాశమునఁ బోవునది. ౨, ౩, ౪. వివిధంజిహీతే గచ్ఛతీతి విహాయాః. స. పు. ఓహాఙ్ గతౌ. వివిధగతులచేతఁ బోవునది. ౫. గంతుం శక్నోతీతి శకుంతిః, శకునిః, శకుంతః, శకునశ్చ. శక్ౢ శక్తౌ. పోవుటకొఱకు సమర్థమయినది. ౬. ౭. ౮. ౧౦. పక్షావస్య స్త ఇతి పక్షీ. న. పు. ఱెక్కలుగలిగినది. ౯. అండరూపేణ పక్షిరూపేణ చ ద్విర్జాయతఇతి ద్విజః. జనీ ప్రాదుర్భావే. గ్రుడ్డుగాను పక్షిగాను రెండుమార్లుగాఁ బుట్టునది. ౧౧. పతత్రే పత్రే చ అస్య స్త ఇతి పతత్రీ, పత్రీచ. న. పు ఱెక్కలు గలది. ౧౨, ౧౩. పతన్ గచ్ఛతీతి పతగః - ఎగురుచుఁబోవునది. ౧౪. పతతీతి పతత్. త. పు. పత్ౢ గతౌ. పోవునది. ౧౫. పత్త్రాని రథః గమనసాధనమస్యేతి పత్త్రరథః-ఱెక్కలే రథముగాఁ గలది. ౧౬. అండా జ్జాయతే అండజః. జనీ ప్రాదుర్భావే. గుడ్డువలనఁ బుట్టునది. ౧౭. నగో వృక్షః ఓకః

స్థానమస్యేతి నగౌకాః. స. పు. వృక్షము స్థానముగాఁ గలది. ౧౮. వాజః పక్షో వా వేగో వా, తద్యోగాత్ వాజీ. న. పు ఱెక్కలు గాని వేగముగాని వాజము, అది గలిగినది.౧౯.వికిరతి భక్ష్యమితి వికిరః. విష్కిరశ్చ. కౄవిక్షేపే.మేతకు యోగ్యమైన పదార్థములను జల్లునది. ౨౦, ౨౧. వయతి తృణాదినా నీడమితి విః. ఇ. పు. వేఞ్ తంతుసంతానే. తృణాదులచేత గూడుగట్టునది. ౨౨. పతతీతి పతత్రిః. ఇ. పు. పోవునది. ౨౩. నీడాత్ ఉద్భవతీతి నీడోద్భవః-గూడువలనఁ బుట్టునది. ౨౪. గరుతః పక్షా యేషాం తే గరుత్మంతః. త. పు. ఱెక్కలుగలవి. ౨౫. పతితు మిచ్ఛంతః పిత్సంతః. త. పు. పోవ నిచ్ఛయించునవి. ౨౬. నభసి గచ్ఛంతీతి నభసంగమాః-ఆకాశమునఁ బోవునవి. ఈ ౨౭ సామాన్యముగాఁ బక్షులపేళ్లు.

* తేషాం విశేషా హారీతో మద్గుః కారణ్డవః ప్లవః. ౩౪
తిత్తిరిః కుక్కుభో లావో జీవంజీవ శ్చకోరకః,
కోయష్టిక ష్టిట్టిభకో వర్తకో వర్తికాదయః. ౩౫

హారితవర్ణయోగాత్ హారీతః. పచ్చనివన్నె గలది. పచ్చనిపిట్ట. ౧ మజ్జతి జలే మద్గుః. ఉ-పు. టుమస్జో శుద్ధౌ - నీళ్లయందు మునుఁగునది. నీరుకాకి. కరండే భవః కారండః తం వాతి గచ్ఛతీతి కారండవః.వా గతిగంధనయోః. కరండము పంజరము; తత్సంబంధమైనది కారండవము. దానినిబొందియుండునది. కన్నె లేడు. ౧. ప్లవతే ప్లవః. నీళ్లలోఁ దేలునది. నీరుకోడి. ౧. తి త్తీతి రౌతీతి తిత్తిరిః-తిత్తియని పలుకునది. తీతువు. ౧. కుగితికుభతిశబ్దాయతఇతి కుక్కుభః. కుభిస్సౌత్రో ధాతుః. కుక్కు అని పలుకునది. గంపఫులుఁగు, బెళగువ్వ. ౧. లూయతే లావః. లూఞ్ ఛేదనే. ఛేదింపఁబడునది. లావుక. ౧. జీవేన సహచరేణ క్రీడన్ జీవతి జీవంజీవః-జీవమనఁగా సహచరము; దానితోఁగూడ క్రీడించుచు బ్రతుకునది. వన్నెపులుఁగు. ౧. చకతి తృప్యతి జ్యోత్స్నయా చకోరకః. చక తృప్తౌ. వెన్నెలఁజూచి తృప్తిఁ బొందునది. వెన్నెలపులుఁగు. ౧. జీవంజీవ చకోరకశబ్దములు ౨ చకోరపక్షిపేళ్లని కొందఱు.ఓకసా స్థానేన యజతే సంగచ్ఛతే కోయష్టికః. యజ దేవపూజాదౌ. స్థానముతో సంగతమైయుండునది. చీఁకుకొక్కెర. గుడ్డికొంగ. ౧. టిట్టీతి నిష్ఠురం భాషతే

టిట్టిభకః - టిట్టి యని నిష్ఠురముగాఁ బలుకునది. టిట్టీతి శబ్దేన భాతీతి టిట్టిభకః. భా దీప్తౌ. టిట్టి యనెడు శబ్దముచేత నొప్పునది. లకుముకిపిట్ట. ౧. వర్తతే స్వేచ్ఛయావర్తకః. వృతు వర్తనే. స్వేచ్ఛచేత వర్తించునది. వెలిచెపిట్ట. దొట్టపులుఁగు.౧.వర్తికాశబ్దమునకు వర్తకశబ్దమునకువలె వ్యుత్పత్తి. మీలవల్లంకి. ౧. ఇచ్చట కొందఱు వర్తకశబ్దమును స్త్రీలింగముగాఁ బఠించి వర్తకా వర్తికా శబ్దములు పర్యాయములందురు. ప్రత్యేకపక్షివిశేషములు.

* గరుత్పక్షచ్ఛదాః పత్రం పతత్రంచ తనూరుహమ్,

గిరతి గగన మనేనేతి గరుత్. త. పు. గౄనిగరణే. దీనిచేత పక్షి ఆకాశమును గ్రసించును.౧.పక్షతి గగనమనేనేతి పక్షః. పక్ష పరిగ్రహే. దీనిచేత పక్షి ఆకాశమును బరిగ్రహించును. ౨. ఛాద్యతే అనేనఅంగమితి ఛదః. ఛద అపవారణే. దీనిచేత నంగము కప్పఁబడును. 3.పతత్యనేన పత్రం. పత్ ౢగతౌ. దీనిచేత పక్షిపోవును. ౪. పతంతం త్రాయత ఇతి పతత్రం. త్రైఙ్ పాలనే. పడుదానిని రక్షించునది. ౫. తన్వాం రోహతీతి తనూరుహం.రుహ బీజజన్మని ప్రాదుర్భావే. శరీరమందు మొలచునది. ఈ ౬ తెక్కలపేళ్లు.

* స్త్రీ పక్షతిః పక్షమూలమ్-

పక్షస్య మూలం పక్షతిః. స్త్రీ. పక్షమూలం చ - తెక్కలయొక్క మొదలు. ఈ ౨ తెక్కమొదలు.

* చఞ్చుస్త్రోటి రుభే స్త్రియామ్. 3౬

చంచతి చలతి ఆహారగ్రహణే. చంచుః. ఉ. స్త్రీ. చంచు గతౌ. ఆహారగ్రహణమందు కదలునది. ౧. త్రుట్యతి మాంసాదికమితి త్రోటిః. స్త్రీ. త్రుట ఛేదనే. మాంసాదులను ద్రుంచునది. ౨. పక్షులముక్కుపేళ్లు.

* ప్రడీనోడ్డీన సండీనాన్యేతాః ఖగగతిక్రియాః,

ప్రకృష్టం డయనం ప్రడీనమ్. వేగిరముగా పాఱుట. ౧. ఉత్ - ఊర్ధ్వం డయనం ఉడ్డీనమ్ - మీఁదికిఁ బాఱుట. ౧. సంహతం డయనం సండీనమ్. ౧ డీఙ్ విహాయసాగతౌ. కలసిపాఱుట, ఎగయుట, పాఱుట. పక్షులగతి విశేషనామములు. వ్రాలుట యని కొందఱు.

పేశీ కోశో ద్విహీనేఽణ్డమ్-

పేశయతి గర్భమితి పేశీ. స్త్రీ. పిశ అవయవే. దీనియందుఁ గర్భం బవయవయుక్తమవును. ౧.గర్భస్య కోశత్వాత్ కోశః-గర్భమున కాధారమైనది. పేశీనాం మాంసఖండానాం కోశః పేశీకోశః - మాంసఖండముల యొక్క సమూహము అని యేకనామముగాఁ గొందఱు. ౨. అమతి నిస్సరత్యస్మాచ్ఛిశు రిత్యండం. అమ గతౌ. దీనివలనఁ బిల్ల వెడలును. ఈ 3 గ్రుడ్డుపేళ్లు.

* కులాయో నీడ మస్త్రియామ్. 3౭

సాయంకాలే పక్షికుల మయత్యేన మితి కులాయః. అయ గతౌ. సాయంకాలమందుఁ బక్షిసమూహముదీనిని బొందును. ౧. నీయతే తృణాదిక మత్రేతి నీడం. అ. న్న. ణీఞ్ ప్రాపణే. తృణాదులు దీనియం దుంచఁబడును. ఈ ౨ గూఁటిపేళ్లు.

* పోతః పాకోఽర్భకో డిమ్భః పృథుక శ్శాబక శ్శిశుః,

పునాతి నీడం పోతః. పూఞ్ పవనే. గూఁటిని పవిత్రము సేయునది. విరుద్ధలక్షణ-అనఁగాఁ జెఱుచునది. ౧. పాయతే రక్ష్యతే పాకః.పా. రక్షణే. రక్షింపఁబడునది. పచ్యతే గర్భక్లేశేన వాపాకః. డుపచష్ పాకే. గర్భక్లేశముచేఁ బీడింపఁబడునది. ౨. జననీమవలంబ్య ఋచ్ఛతీ త్యర్భకః. ఋగతౌ. తల్లి నాధారము చేసికొనిపోవునది. 3. డయతే డింభః. డీఙ్ విహాయసాగతౌ. కాలక్రమమున నెగయునది.౪.పృథుతురంయథాభవతి తథాకాయతి పృథుకః. కై శబ్దే. అధికముగా మొఱపెట్టునది. ౫. శ్యతి పిత్రోః దుఃఖమితి శాబకః. శో తనూకరణే. తల్లిదండ్రులదుఃఖము నల్పముగాఁజేయునది.౬. శేతేఽత్యర్థం శిశుః. ఉ. పు. శీఙ్ స్వప్నే. మిక్కిలినిద్రపోవునది. ఈ ౭ బిడ్డపేళ్లు. సర్వజంతుసామాన్యశిశుమాత్రమునకును పేళ్లు.

* స్త్రీపుంసౌ మిథునం ద్వన్ద్వం-

మేథతే సంగచ్ఛత ఇతి మిథునం. మేథృ సంగమే. కూడియుండునది. ౧. ద్వౌ సహ వర్తేతే ద్వంద్వం. రెండును గలసియుండునది. ఈ ౨ స్త్రీపురుషులజంటపేళ్లు.

* యుగ్మం తు యుగళం యుగమ్. 3౮

యుజ్యతే యుగ్మం, యుగళం, యుగం చ. యుజిర్ యోగే. పరస్పరము కూడుకొనియుండునది యుగ్మము, యుగళము, యుగము.

ఈ ౩ సామాన్యముగా రెండు జోడై యుండుటకు పేళ్లు.

* సమూహ నివహ వ్యూహ సన్దోహ విసర వ్రజాః,
స్తోమౌఘ నికర వ్రాత వార సంఘాత సంచయాః. ౩౯
సముదాయ స్సముదయ స్సమవాయ శ్చయో గణః,
స్త్రియాం తు సంహతి ర్బృన్దం నికురుమ్బం కదమ్బకమ్. ౪౦
(వ్యూహో వితానం ప్రకరో మణ్డలం చక్రవాళకమ్,
పటలం పేటికా స్త్రీ స్యా చ్చక్రం జాలం చ జాలకమ్)

సమ్యగూహ్యతే ఏకత్రేతి సమూహః. ఊహ వితర్కే. ఒకదిక్కున నన్నియు లెస్సగా నూహింపఁబడును. ౧. నితరాం వహతి ప్రాపయతి స్వసంబంధినా మేకత్వమితి నివహః. వహ ప్రాపణే. తనసంబంధమైనవస్తువులను మిక్కిలి యేకత్వమును బొందించునది. ౨. విశేషేణ ఊహ్యత ఇతి వ్యూహః. మిక్కిలియూహింపఁబడునది. ౩. సందుహ్యతే ప్రపూర్యత ఇతి సందోహః. దుహ ప్రపూరణే. మిక్కిలిపూరింపఁబడునది. ౪. విస్రియత ఇతి విసరః. సృ గతౌ. విశేషముగా పదార్థముచేత పొందఁబడునది. ౫. వ్రజ్యత ఇతి వ్రజః. వ్రజ గతౌ. పొందఁబడునది. ౬. స్తూయత ఇతిస్తోమః. ష్టుఞ్ స్తుతౌ. స్తోత్రముచేయఁబడునది. ౭. ఉచ్యతే సంఘీభూయతే ఓఘః. ఉచ సమవాయే. కూర్పఁబడునది. ౮. నికీర్యత ఇతి నికరః. కౄ విక్షేపే. అంతటఁ జల్లినట్లు వ్యాప్తమైయుండునది. ౯. వ్రియత ఇతివ్రాతః. వారశ్చ. వృఞ్ సంభక్తౌ. కూర్పఁబడునది. ౧౦, ౧౧. సంహన్యత ఇతి సంఘాతః. హన హింసాగత్యోః. లెస్సగాఁబొందింపఁబడునది. ౧౨. సంచీయతే సంచయః. చిఞ్ చయనే. కూర్చఁబడునది. ౧౩. సముదయంత్యత్ర సముదాయః. ఇణ్ గతౌ. లెస్సగా దీనియందుఁ గనిపింతురు. ౧౪. సముద్యంత్యత్ర సముదయః. ఇణ్ గతౌ. లెస్సగా దీనియందుఁ బొందుదురు. ౧౫. సమవయంతిప్రాప్నువం త్యత్రేతి సమవాయః. ఇణ్ గతౌ. దీనిని బొందుదురు. ౧౬. చీయతే చయః. చిఞ్ చయనే. కూర్పఁబడునది. ౧౭. గణ్యతే గణః. గణ సంఖ్యానే. లెక్కపెట్టఁబడునది. ౧౮. సంహన్యత ఇతి సంహతిః. సీ. హన హింసాగత్యోః. పొందఁబడునది ౧౯. వ్రియతేబృందం. వృఞ్ సంభక్తౌ. వబయోరభేదః. కూర్చఁబడునది. ౨౦. నితరాం కురతి శబ్దాయతే నికురుంబం. కుర శబ్దే. మిక్కిలి రొదచేయు

నది. ౨౧. కోలాహలరూపేణ కుత్సిత మంబతే కదంబకం. అబి శబ్దే. కోలాహలరూపమునఁ గుత్సితముగా మ్రోయునది. ఈ ౨౨ గుంపుపేళ్లు.

* బృన్దభేదాః-

ఇఁకమీఁదఁ జెప్పఁబడునవి సమూహభేదములు.

* సమై ర్వర్గః-

వృజ్యతే విజాతీయైరితి వర్గః. వృజీ వర్జనే. విజాతీయులచేత వర్జింపఁబడునది. ప్రాణులుగాని అప్రాణులుగాని తమ సజాతీయవస్తువుయొక్క కూటమి వర్గము. ఉ.—ప్రాణివర్గము, కవర్గము ఇత్యాదులు.

* సఙ్ఘ సార్థౌ తు జన్తుభిః,

సంహన్యతే పరస్పరసజాతీయవిజాతీయైరితిసంఘః. హన హింసాగత్యోః. అన్యోన్య సజాతీయ విజాతీయులచేతఁ గూర్చఁబడునది. ౧. సరతీతిసార్థః. సృ గతౌ. పోవునది. ఈ ౨ సజాతీయములుగానీ విజాతీయములుగానీ జంతువులగుంపుపేళ్లు. ఉ.—పక్షిసంఘము. వణిక్సార్థము.

* సజాతీయైః కులమ్-

కోలతి సంఘీభవతీతి కులం. కుల సంస్త్యానే. కూడుకొనియుండునది. ఈ ౨ సజాతీయమైనప్రాణులగుంపు. ఉ.—బ్రాహ్మణకులము.

* యూథం తిరశ్చాం పున్నపుంసకమ్. ౪౧

యౌతి మిశ్రీభవతీతి యూథం. అ. ప్న. యు మిశ్రణే. కూడుకొనియుండునది. ఉ.—గజయూథము, వరాహయూథము, తిర్యగ్జంతువులగుంపు.

* పశూనాం సమజః-

సమజంత్యత్ర సమజః. అజ గతిక్షేపణయోః. దీనియందుఁ బశువులు కలసికొనును. పశువులమంద పేరు.

* అన్యేషాం సమాజః-

సమజంత్యత్ర సమాజః. అజ గతిక్షేపణయోః. దీనియందుఁగూడుదురు. పశువులుగాక తక్కినవానిగుంపు పేరు.

* అథ సధర్మిణామ్,
స్యా న్నికాయః-

నిచీయతే నికాయః. చిఞ్ చయనే. లెస్సగాఁ గూర్చఁబడునది.

ఒకేవిధమైన నడవడిగలవారియొక్కసమూహము.

* పుఞ్జ రాశీ తూత్కరః కూట మస్త్రియామ్. ౪౨

పుంజ్యతేసమూహ్యతఇతిపుంజః - కూర్పఁబడునది. పుంసోజాయత ఇతివా పుంజః-పురుషునివలనఁ బుట్టునది. అశ్నుత ఇతి రాశిః. పు. అశూ వ్యాప్తౌ. వ్యాపించునది. ౨. ఉత్కీర్యత ఇతి ఉత్కరః. కౄ విక్షేపే. పోడవగునది. 3. కూటవత్ శిఖరవత్ స్థితంకూటం. అ. ప్న. పర్వతశిఖరమువలె నుండునది. ఈ ౪ ధాన్యాదులరాశిపేళ్లు.

* కాపోత శౌక మాయూర తైత్తిరాదీని తద్గణే,

కపోతానాం సమూహః కాపోతం - గువ్వలయొక్కసమూహము. ౧. శుకానాం సమూహః శౌకం - చిలుకలయొక్కసమూహము. ౧. మయూరాణాం సమూహో మాయూరం - నెమళ్లయొక్క గుంపు. ౧. తిత్తిరీణాం సమూహః తైత్తిరం-తీతువులగుంపు. ౧. ఆదిశబ్దముచేత శాకాదులు గ్రహింపఁబడును.

* గృహాసక్తాః పక్షిమృగా శ్ఛేకా స్స్యు ర్గృహ్యకాశ్చతే. ౪౩

ఛీయంతే ఛిద్యంతే పక్షాదిషు ఛేకాః. ఛో చ్ఛేదనే. ఱెక్కలు మొదలైనవానియందు ఛేదింపఁబడునవి. పా. స్థేకాః. ౧. గృహ్యంత ఇతిగృహ్యకాః. గ్రహఉపాదనే. పట్టువడునవి. ఈ ౨ క్రీడార్థమై పెంచఁబడి యిల్లుమరగినచిలుక మొదలైనపక్షులకును, ఇఱ్ఱి మొదలైన మృగములకును పేళ్లు.

మ ను ష్య వ ర్గ ము

గృహనిరుద్ధపక్షిమృగప్రసంగాత్ తద్వర్తిమనుష్యాణాం నామాని వివక్షుః ఇదానీం సాంగోపాంగం మనుష్యవర్గమాహ. మనుష్యా ఇత్యాదినా—గృహమునఁ బెంచఁబడిన పక్షిమృగములఁ జెప్పి, ఆప్రసంగమువలన గృహమం దుండుమనుష్యులపేళ్లను జెప్పఁదలఁచినవాఁడై సాంగోపాంగముగా మనుష్యవర్గమును జెప్పుచున్నాఁడు—.

* మనుష్యా మానుషా మర్త్యా మనుజా మానవా నరాః,

మనోరపత్యాని మనుష్యాః, మానుషాశ్చ - మనువుకొడుకులు గనుక మనుష్యులు, మానుషులు. ౧, ౨. మ్రియంతఇతిమర్త్యాః. మృఙ్ ప్రాణత్యాగే. మృతినిబొందువారు. మర్తో భూలోకః తత్రభవాః మర్త్యాః. మర్త మనఁగా భూలోకము, అచ్చటఁబుట్టినవారు. 3. మనోర్జాతా మనుజాః. జనీ ప్రాదుర్భావే. మనువువలనఁ బుట్టినవారు. ౪. మనో రిమే మానవాః-మనువుసంబంధమైనవారు. ౫. నృణంతి నయంతి సర్వం స్వవశమితి నరాః. నృనయే. అన్నియుఁ దమవశముఁ బొందించుకొనువారు. ఈ ౬ మనుష్యమాత్రునిపేళ్లు.

* స్యుః పుమాంసః పఞ్చజనాః పురుషాః పూరుషా నరః. ౧

పాంతి స్త్ర్యాదికమితి పుమాంసః. పా రక్షణే. స్త్రీలు మొదలైనవారిని రక్షించువారు. ౭. పంచభిః పృథివ్యాదిభిర్జాయంత ఇతి పంచజనాః- పృథివిమొదలైనపంచభూతములచేఁ బుట్టువారు. ౮. పురంతి ప్రాణినామగ్రే గచ్ఛంతీతి పురుషాః, పూరుషాశ్చ. పుర అగ్రగమనే. ప్రాణులకెల్ల అగ్రేసరులుగనుక పురుషులు, పూరుషులు. ౯,౧౦. నయంతఇతినరః. ఋ. పు. ణీఞ్ ప్రాపణే. అన్నిటిని స్వవశముఁ బొందించుకొనువారు. ఈ ౧౧ మనుష్యజాతిలోఁ బురుషులపేళ్లు.

* స్త్రీ ర్యోషి దబలా యోషా నారీ సీమన్తినీ వధూః,
ప్రతీపదర్శినీ వామా వనితా మహిళా తథా. ౨

స్త్యాయతి సంహతో భవత్యస్యాం గర్భ ఇతి స్త్రీ. స్త్యై ష్ట్యై శబ్దసంఘాతయోః. దీనియందు గర్భము కూర్పఁబడును. ౧. యౌతి పుంసా యోషిత్. త. సీ. యోషా చ. యు మిశ్రణే. పురుషునితోఁ గూడుకొనునది. పా. యోషితా; జోషా. "స్త్రీ వధూ ర్యోషితా రామా" ఇతి త్రికాండశేషః. ౨. ౪. అల్పం బలమస్యాః అబలా. అల్పార్థేనఞ్. అల్పమైన బలముగలిగినది. 3. నృణాతి నయతి స్వవశం పురుషమితి నారీ. సీ. నృ నయే. పురుషుని వశముచేసికొనునది. ౫. సీమంతం కేశవీథీ అస్యా ఇతి సీమన్తినీ. సీ. సీమంతమనఁగాఁ బాపట; అది గలిగినది. ౬. ఊహ్యతే భర్త్రేతి వధూః. ఊ. సీ. వహ ప్రాపణే. పురుషునిచేత వహింపఁబడునది. ౭. ప్రతీపం వక్రం ద్రష్టుం శీలమస్యా ఇతి ప్రతీపదర్శినీ. సీ. వక్రముగా నాలోచించునది. ౮. వామత్వేన వక్రస్వభావత్వేన రమ్యత్వేన వా వామా - వక్రశీలమైనదిగాని రమ్యమైనదిగానివామ. ౯. వనతి పురుషమితి వనితా. వన షణ సంభక్తౌ.

పురుషునిఁ బొందునది. ౧౦. మహ్యత ఇతి మహిళా. మహ పూజాయాం. ఆదరింపఁబడునది. ఈ ౧౧ సామాన్యముగా స్త్రీలపేళ్లు.

* విశేషా స్త్వఙ్గనా భీరుః కామినీ వామలోచనా,
ప్రమదా మానినీ కాన్తా లలనా చ నితమ్బినీ. ౩
సున్దరీ రమణీ రామా-

ప్రశస్తా న్యంగా న్యస్యా ఇతి అంగనా - మంచి యవయవములు గలది. భయం శీలమస్యా ఇతి భీరుః - వెఱపు స్వభావముగాఁ గలది. అతిశయేన కామోఽస్యా ఇతి కామినీ. సీ. అతిశయమైన కామము గలది. వామే రుచిరే లోచనే అస్యా ఇతి వామలోచనా - మంచి కన్నులుగలది. ప్రకృష్టో మదశ్చేతో వికారోఽస్యా ఇతి ప్రమదా - మిక్కిలి మదము గలది. మానోఽస్యా ఇతి మానినీ. సీ. ప్రణయ కోపము గలది. పా. భావశ్శృంగారచేష్టా సోఽస్యా అస్తీతి భావినీ - శృంగారచేష్టగలది. కామ్యత ఇతి కాంతా. కము కాంతౌ. కోరఁ బడునది. మిగులఁ జక్కనిది. లలతి విలసతీతి లలనా. లల క్రీడాయామ్. విలాసయుక్తయైనది. పృథు ర్నితంబః కటిపశ్చాద్భాగః సోఽస్యా అస్తీతి నితంబినీ. సీ. గొప్పపిఱుఁదులు గలది. సుష్ఠు ఆద్రియతే సున్దరీ. సీ. దృఙ్ ఆదరణే. లెస్సగా నాదరింపఁబడునది. రూపలావణ్యములు గలది. ౧. రమయతి నాయక మితి రమణీ. సీ. రము క్రీడాయాం. నాయకుని రమింపఁజేయునది. ౧. రమతే కామశాస్త్రానుసారేణ కళాభిరితి రామా. రము క్రీడాయాం. గీతకళాదులు నేర్చి రమించునది. ఈ ౧౨ స్త్రీవిశేషములపేళ్లు.

*
కోపశీలా కోపనా- కోపనా సైవ భామినీ,

కోపమే స్వభావముగాఁ గలిగినది. ౧. భామ్యత్యవశ్యం కుప్యతి భామినీ. భామ క్రోధే. అవశ్యము కోపగించుకొనునది. ఈ ౨ కోపముగల స్త్రీపేళ్లు.

* వరారోహా మత్తకాశి న్యుత్తమా వరవర్ణినీ. ౪

పుంసా ఆరుహ్యత ఇతి ఆరోహః కటిః, వరః శ్రేష్ఠః ఆరోహోఽస్యా ఇతి వరారోహా - పురుషునిచేత ఆరోహింపఁబడునది గనుక ఆరోహ మనఁగాఁ బిఱుఁదు. శ్రేష్ఠమైన పిఱుఁదులు గలిగినది. ౧. మధుపానం

వినా మత్తేవ కాశత ఇతి మత్తకాశినీ. సీ. కాశృ దీప్తౌ. మధుపానము లేకయే మత్తురాలివలెఁ బ్రకాశించునది. పా. శ్రోణీగౌరవాత్ మత్త గజవత్ మందం కసతీతి మత్తకాసినీ. సీ. కస గతౌ. గొప్పపిఱుఁదులు గలదౌటవలన మదపుటేనుఁగువలె మెల్లఁగా నడచునది. ౨. రూపశీలాదిభిరుత్కృష్టత్వా దుత్తమా - రూపశీలాదులచేత ఉత్కృష్టయైనది. 3. వరశ్శ్రేష్ఠో వర్ణో రూపమస్యా ఇతి వరవర్ణినీ- శ్రేష్ఠమైన రూపము గలది. "శీతే సుఖోష్ణసర్వాంగీ గ్రీష్మే తు సుఖశీతలా, భర్తృరక్తా చ యానారీ సా భవేద్వరవర్ణినీ" ఇతి రుద్రః. ఈ ౪ ఉత్తమస్త్రీపేళ్లు.

* కృతాభిషేకా మహిషీ-

మహ్యతే పూజ్యత ఇతి మహిషీ. సీ. మహ పూజాయాం. పూజింపఁబడునది. ఈ ౧ రాజుపట్టపుదేవిపేరు.

*
భోగినో్యఽన్యా నృపస్త్రియః,

భోగః సంభోగో యాస్వితి భోగిన్యః ఎవ్వరియందు సంభోగము గలదో వారు భోగినులు. ఈ ౧ తక్కినరాజభార్యలు.

* పత్నీ పాణిగృహీతీ చ ద్వితీయా సహధర్మిణీ. ౫
భార్యా జాయాథ పుంభూమ్ని దారాః-

పత్యు ర్నయా సహ యజ్ఞయోగా త్సంపద్యత ఇతి పత్నీ. సీ. పతికి నీమెతోఁగూడ యజ్ఞయోగము గలది. ౧. పాణిః గృహీతోఽస్యా ఇతి పాణిగృహీతీ. సీ. దీనిహస్తము గ్రహింపఁబడును. ౨. యజ్ఞాధికారఫలభాగినో ర్జాయాపత్యో రన్యతరత్వేన ద్వితీయా - యజ్ఞాధికారమందు ఫలమును బొందునప్పుడు పతితోఁ గూడ తాను రెండవది. 3. పత్యా భర్త్రా సహ ధర్మః దానయజ్ఞాది రస్యా ఇతి సహధర్మిణీ. సీ. పతితోఁ గూడ దానయజ్ఞాదిధర్మములు గలిగినది. ౪. భ్రియత ఇతి భార్యా. భృఞ్ భరణే. భరింపఁబడునది. ౫. జాయతేఽస్యాం పతిః పుత్రరూపేణేతి జాయా. జనీ ప్రాదుర్భావే. ఈమెయందు పతి పుత్రరూపమున జనించును. ౬. దారయంతి ఉద్వేజయంతి పతీనితి దారాః. దౄ భయే. పతులను భయపెట్టువారు. ఈశబ్దము అకారాంతపుంలింగనిత్యబహువచనము. అయం స్త్రీలింగేఽపి. 'క్రోడా హారా తథాదారా త్రయ ఏతే యథాక్రమం, క్రోడే హారే చ దారేషు త్రయః ప్రోక్తా మనీషిభి' రితి భట్టచం

ద్రః. ఈ ౭ ను అగ్నిసాక్షికముగాఁ బెండ్లాడిన పెండ్లాము పేళ్లు. మొదటి ౪ శబ్దములు(పత్నీ-ర్మిణీ) యజ్ఞాధికారము గల పెండ్లామునకును, తక్కిన ౩శబ్దములు సామాన్యమైన పెండ్లామునకును పేళ్లని కొందఱు.

* స్యాత్తు కుటుమ్బినీ,

పురంధ్రీ-

కుటుంబం పుత్రభృత్యాదికం అస్యా ఇతి కుటుంబినీ. సీ. పోషిం పఁదగిన పుత్రభృత్యాదులు గలది ౧. పురం గృహం ధరతీతి పురంధ్రీ. సీ. ధృఞ్ ధరణే. పురమనఁగా గృహము, దానిని భరించునది. ఈ ౨ బిడ్డలు సేవకులు మొదలగు కుటుంబము గల స్త్రీపేళ్లు.

* సుచరిత్రా తు సతీ సాధ్వీ పతివ్రతా. ౬

శోభనం చరిత్ర మస్యా ఇతి సుచరిత్రా - శుభకరమైన చరిత్రము గలది. ౧. దర్శనాదేవ పాపం స్యతీతి సతీ. సీ. షో అన్తకర్మణి. దర్శన మాత్రముననే పాపమును బోఁగొట్టునది. ౨. సాధుగుణయోగాత్సాధ్వీ. సీ. మంచిగుణములు గలది. ౩. పతిసేవైవ వ్రత మస్యా ఇతి పతివ్రతా - పతిసేవయే వ్రతముగాఁ గలది. ఈ ౪ పతివ్రతపేళ్లు.

* కృతసాపత్నికాధ్యూఢాధివిన్నా-

సపత్న్యాభావః సాపత్న్యం, కృతం సాపత్న్యమస్యా ఇతి కృతసాపత్నికా - సవతియొక్క భావము సాపత్న్యము. చేయఁబడిన సాపత్న్యముగలది గనుక కృతసాపత్నిక. ౧. అధి స్యోపరి ఊఢా ప్రాప్తా విన్నా లబ్ధా చ జయా అస్యా ఇత్యధ్యూఢా అధివిన్నా చ. వహ ప్రాపణే. విద్ ౡ లాభే. తనమీఁద పొందఁబడిన మఱియొక స్త్రీగలది అధ్యూఢ, అధివిన్న. అధిప్రాక్ ఊఢా విన్నా, అధ్యూఢా, అధివిన్నా చ. అధి శబ్దః ప్రాగర్థకః. ముందు పెండ్లాడఁబడినది. ౨ ౩. పెద్దపెండ్లాము.

* అథ స్వయంవరా,

పతింవరా చ వర్యా-

స్వయం వృణుతే పతి మితి స్వయంవరా. వృఞ్ వరణే. తానే మగని గోరికొనునది. ౧. పతిం వృణుత ఇతి పతింవరా - పతిని వరించునది. ౨. వరణం వరః తత్ర నిపుణా వర్యా - వరించుటయందు నేర్పు గలది. ఈ ౩ తనంతటనే పురుషుని వరించు స్త్రీపేళ్లు.

* అథ కులస్త్రీ కులపాలికా. ౭

కులేన అవ్యభిచారేణ రక్షితా స్త్రీ కులస్త్రీ-ఒచ్చెములేనికులము చేత రక్షితయైనది. ౧. కులం పాలయతీతి కులపాలికా. పాల రక్షణే. కులమును రక్షించునది. ౨. వ్యభిచారముఁ జేయక కులమును మానమును గాపాడుకొను స్త్రీపేళ్లు.

* కన్యా కుమారీ-

కన్యతే కామ్యత ఇతి కన్యా. కన దీప్తికాంతిగతిషు. కోరఁబడునది. ౧. కుమారయతి క్రీడయతీతి కుమారీ. సీ. కుమార క్రీడాయాం. క్రీడించునది. కుత్సితో మారోఽస్యా ఇతి కుమారీ-మన్మథుని దిరస్కరించునది. ఈ ౨ మొదటివయస్సున నున్న పెండ్లి కానిపడుచు పేళ్లు.

* గౌరీ తు నగ్నికానాగతార్తవా,

గురతే వివాహాయ ఉద్యతతే గౌరీ. సీ. గురీ ఉద్యమనే. వివాహమున కుద్యోగించునది. ౧. నజతే నగ్నికా. ఓ నజీ వ్రీడే. లజ్జించునది. ౨. అనాగతమార్తవం పుష్పమస్యా ఇత్యనాగతార్తవా - సమర్తాడనిది. ఈ ౩ సమర్తాడనిపడుచు పేళ్లు.

* స్యాన్మధ్యమా దృష్టరజాః-

మధ్యే వయసి తిష్ఠతీతి మధ్యమా. ష్ఠా గతినివృత్తౌ. మధ్యమ వయస్సునం దుండునది. ౧. దృష్టం రజోఽస్యాఇతిదృష్టరజాః. స. సీ. కానంబడినరజస్సు గలిగినది. ఈ ౨ క్రొత్తగా సమర్తాడినపడుచు పేళ్లు.

* తరుణీ యువతి స్సమే. ౮

కన్యావస్థాం తరతీతి తరుణీ. సీ. తౄప్లవనతరణయోః. కన్యావస్థను దాఁటినది. పా. తలునీ. ౧. పుంసా యౌతీతి యువతిః. యు మిశ్రణే. పురుషునితోఁ గూడునది. ఈ ౨ జవ్వనిపేళ్లు. ౩౦. ఏండ్లకు లోఁబడినవయస్సు గలిగినది.

* సమాః స్నుషా జనీ వధ్వః-

గృహవ్యాపారాయ జలంస్నౌతీతి స్నుషా. ష్ణు ప్రస్రవణే. గృహవ్యాపారముకొఱకు నీళ్లు చల్లునది. ౧ జాయతేఽస్యాం పౌత్ర ఇతి జనీ. సీ. జనీ ప్రాదుర్భావే. దీనియందు పౌత్రుఁడు పుట్టును. ౨. ఊహ్యతే పుత్రేణేతి వధూః. ఊ. సీ. పుత్రునిచేత వహింపఁబడునది. ఈ ౩ కోడలిపేళ్లు.

* చిరణ్టీ తు సువాసినీ,

చిరే ణాటతి పితృగేహా ద్భర్తృగేహం చిరంటీ - చాలకాలము నకు న త్తింటికిఁ బోవునది. పా. చిరిణోతి హినస్తి అమంగళాని చిరింటీ. సీ. చిరి హింసాయాం. అమంగళములను జెఱుచునది. ౧. చరతీతి చరణ్టీ త్యే కే-తిరుగునది. సుష్ఠువసతీతిసువాసినీ. సీ. వస నివాసే. లెస్సగా వసించి యుండునది. ౨. పా. స్వేషు వస్తుం శీల మస్యా ఇతి సువాసినీ - తనపుట్టి నింటివారిలో నుండుస్వభావము గలది. ఈ ౨ ప్రాప్తయావనయై పుట్టి నింట నున్నస్త్రీపేళ్లు. పేరంటాలు.

* ఇచ్ఛావతీ కాముకా స్యాత్ -

పుష్పాదిషు ఇచ్ఛా అస్యాఇతి ఇచ్ఛావతీ - పుష్పాదులయం దభి లాషగలది. ౧. సురతవ్యతిరిక్తవస్తూని కామయతీతి కాముకా. కము కాంతౌ. సురతవ్యతిరిక్త వస్తువులను గోరునది. ఈ ౨ సురతవ్యతిరిక్తము లైన పుష్పాదులయందు నిచ్ఛగల స్త్రీ పేళ్లు.

* వృషస్యన్తీ తు కాముకీ. ౯

అసకృద్బీజనిషేకసమర్థో వృషః శుక్రలః; తమాత్మన ఇచ్ఛతీతి వృషస్యంతీ-వీర్యాధికుఁడైనవానిని గోరునది. ౧. సురతంకామయతఇతి కాముకీ. సీ. కము కాంతౌ. సురతమును గోరునది. ఈ ౨ సురతమును గోరు స్త్రీపేళ్లు.

* కాన్తార్థినీ తు యా యాతి సంకేతం సాభిసారికా,

అభిసారయతే కాంతమభిసారికా. సృగతౌ. ప్రియునిగూర్చిపోవు నదిగనుక అభిసారిక. ఈ ౧ ప్రియునిగూర్చి సంకేతస్థానమునకుఁ బోవునది.

* పుంశ్చలీ ధర్షణీ బన్ధ క్యసతీ కుల టేత్వరీ. ౧౦

సైరిణీ పాంసులా చ స్యాత్ -

పుమాంసం ప్రలోభ్య చలతి గచ్ఛతి పుంశ్చలీ. సీ. చల గతౌ. పురుషుని మోహింపఁజేసి పొందునది. పుంసః పరిణేతుః చలతీతి పుంశ్చలీ-తన భర్తను విడచికదలునది. ౧. ధర్షయతి ప్రగల్భతే ధర్షణీ. సీ. ఞి ధృషా ప్రాగల్భ్యే. దిట్టతనము గలిగియుండునది. పా. కామోద్దీపనాత్ పుమాంసం దూరం వ్యాకర్షతీతి కర్షణీ. కృష విలేఖనే. కామోద్దీపనమువలనఁ బురుషుని దూరమున కీడ్చుకొనిపోవునది. ౨. బధ్నాతి ఉదాసీనమపి పురుషంస్వ వశం కరోతీతిబంధకీ.సీ.ఉదాసీనుఁడైన పురుషునిగూడ స్వవశముచేసికొను నది. 3. నసతీ అసతీ. సీ. పతివ్రత కానిది. ౪. విటకులమటతికులటా. అట పటగతౌ. విటసమూహామునుగూర్చి పోవునది. ౫. ఏతి అసాధుజనస్థానంతాచ్ఛీల్యే నేతి ఇత్వరీ.సీ.ఇణ్ గతౌ. అసాధుజనస్థానమునుగూర్చిపోవు నది. ౬. సైరగమనమస్యా అస్తీతిసైరిణీ-యథేచ్ఛగమనముగలది. ౭. పాంసుదుశ్చరితమస్యాఅస్తీతిపాంసులా - దుశ్చరితముగలది. ఈ ౮ అంకు లాడిపేళ్లు.

* అశిశ్వీ శిశునా వినా,

శిశవో న సంత్యస్యా ఇతి అశిశ్వీ. ౧. బిడ్డలు లేనిస్త్రీపేరు.

* అవీరా నిష్పతిసుతా-

వీరః పతిః పుత్రశ్చ స న విద్యతేఽస్యా ఇత్యవీరా-వీరుఁ డనఁగాఁ బతి, పుత్త్రుఁడును; వారు లేనిది. ౧ మగఁడు బిడ్డలును లేనిస్త్రీపేరు.

* విశ్వస్తా విధవే సమే. ౧౧

విశ్వసితి విగతశ్వసనేవ తిష్ఠతి మృతప్రాయత్వాదితి విశ్వస్తా. శ్వస ప్రాణనే. మృతప్రాయమైనదిగనుక ప్రాణము లేనిదానివలె నుండు నది. ౧. విగతో ధవః పతి ర్యస్యాస్సా విధవా - చనిపోయిన పెనిమిటి గలది. ఈ ౨ పెనిమిటిలేనిస్త్రీపేళ్లు.

* ఆళి స్సఖీ వయస్యా చ-

అలతి అనురూపసంబంధినీవ భూషయతి ఆళిః-అనురూపసంబంధిని వలె భూషించునది. ౧ గుణాదినా సమానా ఖ్యాతి రస్యా ఇతి సఖీ-గుణాదులచేత సమానమైన ఖ్యాతి గలది. ౨. వయసా తుల్యా వయస్యా - వయస్సుచేత సమానమైనది. ఈ 3 చెలికత్తెపేళ్లు.

* పతివత్నీ సభర్తృకా,

జీవత్ పతి రస్యా అస్తీతి పతివత్నీ. భర్త్రా సహితా సభర్తృకా-బ్రతికియుండు పెనిమిటిగలది. ఈ ౨ మగనాలిపేళ్లు.

* వృద్ధా పలిక్నీ-

గతవయస్కా వృద్ధా-పోయినయావనము గలది. ౧. పలితరోమయోగా త్పలిక్నీ.సీ. నెరసిన వెండ్రుకలు గలది. ఈ౨ ముదిసినమగువపేళ్లు.

* ప్రాజ్ఞీ. తు ప్రజ్ఞా-

ప్రకర్షేణ జానాతీతి ప్రాజ్ఞీ. ప్రజ్ఞా చ. జ్ఞా అవబోధనే. లెస్సగాఁ దెలిసినది. ఈ ౨ లౌకికవ్యవహారమందు మిగుల నెఱుకగల స్త్రీపేళ్లు.

* ప్రాజ్ఞా తు ధీమతీ. ౧౨

ప్రశస్తా ప్రజ్ఞా అస్యా ఇతి ప్రాజ్ఞా - మంచిప్రజ్ఞ గలది. ౧. ధీః అస్యా ఇతి ధీమతీ. సీ. మంచిబుద్ధిగలది. ఈ ౨ మిగులబుద్ధిగల స్త్రీపేళ్లు.

* శూద్రీ శూద్రస్య భార్యా స్యాత్ -

శూద్రస్య స్త్రీ శూద్రీ-శూద్రునిభార్య. ౧. శూద్రజాతిదియైనను గాకపోయినను శూద్రునకు భార్యయైనదానిపేరు.

* శూద్రా తజ్జాతి రజ్గనా,

శూద్రజాతౌ భవా స్త్రీ శూద్రా - శూద్రజాతియందుఁ బుట్టినది. శూద్రజాతియందుఁ బుట్టి శూద్రునికిఁ గాని మఱియొకనికిఁ గాని పెండ్లామైనది.

* ఆభీరీ తు మహాశూద్రీ జాతిపుంయోగయో స్సమే. ౧౩

ఆభీరస్య గోపస్య భార్యా తజ్జాతీయా వా ఆభీరీ. ఆభీరుఁడనఁగా గొల్లవాఁడు. వానిభార్యయు, ఆగొల్లజాతి స్త్రీయును. ౧. మహాశూద్రస్య భార్యా తజ్జాతీయా వా మహాశూద్రీ. సీ. మహాశూద్రుఁడనఁగా గొల్లవాఁడు. వానిభార్యయు, తజ్జాతీయయు. ౧. గొల్లవాని భార్యకును, తజ్జాతిస్త్రీకిని పేళ్లు.

* అర్యాణీ స్వయ మర్యా స్యాత్ -

అర్యకులే జాతా ఆర్యాణీ, ఆర్యా చ-వైశ్యకులమందుఁ బుట్టినది. ఈ ౨ వైశ్యకులమందుఁ బుట్టి వైశ్యునికిఁగానీ యితరునికిఁగానీ పెండ్లామైన మగువ.

* క్షత్రియా క్షత్రియాణ్యపి,

క్షత్రియకులే జాతా క్షత్రియా క్షత్రియాణీ చ. సీ. క్షత్రకులమందుఁ బుట్టినది. ఈ ౨ క్షత్రియజాతియందుఁబుట్టి క్షత్రియునికిఁ గాని మఱియొకనికిఁగాని పెండ్లామైనదానిపేళ్లు.

* ఉపాధ్యాయా ప్యుపాధ్యాయీ-

ఉపేత్య అధీయతే అస్యాస్సకాశా దిత్యుపాధ్యాయా; ఉపాధ్యాయీ చ. ఇఙ్ అధ్యయనే. ఈమెసమీపమునకు వచ్చి చదువుదురు.

ఈ ౨ తనంతటనే చదువుచెప్పునట్టి స్త్రీపేళ్లు.

* స్యా దాచార్యాపి చ స్వతః. ౧౪

స్వత ఏవ మంత్రోపదేశ మాచరతి ఆచార్యా. చర గతిభక్షణయోః. తానే మంత్రోపదేశము చేయునది. ౧. తనంతట మంత్ర వ్యాఖ్యానము చేయుస్త్రీ.

* ఆచార్యానీ తు పుంయోగే-

ఆచార్యస్య పత్నీ ఆచార్యానీ. ౧. ఆచార్యునిభార్య.

* స్యా దర్యీ-

అర్యస్య పత్నీ అర్యీ. ౧. వైశ్యునిభార్య.

* క్షత్రియీ తథా,

క్షత్రియస్య పత్నీ క్షత్రియీ. సీ. ౧. క్షత్రియుని పెండ్లాము.

* ఉపాధ్యాయా న్యుపాధ్యాయీ-

ఉపాధ్యాయస్య పత్నీ ఉపాధ్యాయానీ, ఉపాధ్యాయీ చ-ఉపాధ్యాయునిపత్ని. ఈ ౨ ఉపాధ్యాయుని పెండ్లాముపేళ్లు.

* పోటా స్త్రీపుంసలక్షణా. ౧౫

స్త్రీపుంసలక్షణైః పుటతి సంశ్లిష్యతి పోటా. పుట సంశ్లేషణే. ౧. స్త్రీపురుషలక్షణములతోఁ గూడినదానిపేరు.

* వీరపత్నీ వీరభార్యా-

వీరః పతిర్యస్యాస్సా వీరపత్నీ-వీరుఁడు పతిగాఁగలది. ౧. వీరస్య భార్యా వీరభార్యా. వీరునిపెండ్లాము. ఈ ౨ వీరునిపెండ్లాముపేళ్లు.

* వీరామాతా తు వీరసూః,

వీరస్య మాతా వీరమాతా. ఋ. సీ. వీరునితల్లి. ౧. వీరం సూతే వీరసూః. షూఙ్ ప్రాణిప్రసవే. వీరునిఁగన్నది. ఈ ౨ వీరునితల్లి పేళ్లు.

* జాతాపత్యా ప్రజాతా చ ప్రసూతా చ ప్రసూతికా. ౧౬

జాత మపత్య మస్యాః జాతాపత్యా - పుట్టినబిడ్డగలది. ౧. ప్రకర్షేణ జాయంతే అపత్యా న్యస్యాః ప్రజాతా - మిక్కిలి బిడ్డలు దీనియందుఁ బుట్టుదురు. ౨. ప్రసూయతే పుత్రాన్ ప్రసూతా; ప్రసూతికా చ-బిడ్డలను గనునది. ఈ ౪ బిడ్డలఁ గనుదానిపేళ్లు.

* స్త్రీ నగ్నికా కోటవీ స్యాత్ -

నజతే నగ్నికా. ఓనజీ వ్రీడే. లజ్జించునది. ౧. కుచేన కౌటిల్యేన వేతి యాతీతి కోటవీ. సీ. వీ గతిప్రజననకాంత్యసనఖాదనేషు. కౌటిల్యముచేత పోవునది. ఈ ౨ దిసమొలతో నుండు స్త్రీపేళ్లు.

*

దూతీ సంచారికే సమే,

దూయతేస్త్రీవా పుమాన్ వా అనయేతి దూతీ. సీ. దూఙ్ పరితాపే. దీనిచేత పురుషుఁడుగాని స్త్రీగాని అన్యోన్యవిషయమై పరితపింపఁజేయఁబడును. ౧. సంచారయతి ప్రాపయతి పుమాంసం స్త్రియ మితి సంచారికా. చర గతౌ. పురుషుని స్త్రీని గూర్చునది. ఈ ౨ దూతికపేళ్లు.

* కాత్యాయన్యర్ధవృద్ధా యా కాషాయవసనాథవా. ౧౭

యా అర్ధజరతీ కాషాయవసనా విధవాచ సా కాత్యాయనీత్యుచ్యతే - సగము ముదిసి కావిచీరఁ గట్టి విధవయైన స్త్రీ కాత్యాయని యనంబడును. కత్యస్య ఋషే రపత్యమివ వర్తతే కాత్యాయనీ. సీ. కత్యుఁడనుఋషికూఁతురివలె నుండునది.

* సైరంధ్రీ పరవేశ్మస్థా స్వవశా శిల్పకారికా,

పరగృహస్థా స్వతంత్రా ప్రసాధనదర్పణాది శిల్పకర్త్రీ సైరంధ్రీత్యుచ్యతే - స్వతంత్రురాలై పరగృహమున నుండి గంధలేపనము తిలకనిర్మాణము మొదలైన పనులు చేసెడు స్త్రీ సైరంధ్రి యనంబడును. సైరం స్వచ్ఛందం వర్తనం దధాతి సైరంధ్రీ. డుధాఞ్ ధారణపోషణయోః. స్వేచ్ఛావిహారమును ధరించునది.

* అసిక్నీ స్యాదవృద్ధా యా ప్రేష్యాంతఃపురచారిణీ. ౧౮

అవృద్ధా అంతఃపురచారిణి రాజస్త్రీభిః కార్యార్థంయా ప్రేష్యతే సా అసిక్నీత్యుచ్యతే - ముదుసలిగాక రాజస్త్రీలు చెప్పినపనులు చేయుచు నంతఃపురమందు సంచరించుచుండు అసిక్ని యనంబడును. అసితకేశయోగాదసిక్నీ - నెరియని వెండ్రుకలు గలది.

* వారస్త్రీ గణికా వేశ్యా రూపాజీవా-

వారస్సమూహః, తస్య స్త్రీ వారస్త్రీ-అందఱికి స్వాధీనురాలు. వారం వారం రాజసేవార్థమాగతా వా - రాజసేవార్థమై పలుమాఱు వచ్చునది.౧.విటగణోఽస్యా అస్తీతి గణికా-విటసమూహము గలది. గణయతి ధనికా నితి గణికా. గణసంఖ్యానే. ధనికులు నెంచునది. ౨. వేశే

భవా వేశ్యా-వేశమనఁగా వేశ్యావాటిక. దానియందుఁబుట్టియుండునది. వేశో నైపథ్యం తేన శోభతే వేశ్యా - అలంకారముచేత ప్రకాశించునది. 3. రూపమేవ ఆజీవో జీవికా అస్యా ఇతి రూపాజీవా - రూపమే జీవనోపాయముగాఁ గలది. ఈ ౪ లంజెపేళ్లు.

*

అథ సా జనైః,

సత్కృతా వారముఖ్యా స్యాత్-

వారే వేశ్యాసమూహే ముఖ్యా వారముఖ్యా- వేశ్యాసమూహమునందు ముఖ్యురాలు. గుణాతిశయమువలన సత్కరింపఁబడెడు వేశ్య.

*

కుట్టనీ శమ్భలీ సమే. ౧౯

విటస్య కుటుంబం అర్థహరణేన కుట్టయతి నాశయతీతి కుట్టనీ. కుట్ట ఛేదన భర్త్సనయోః. విటునికుటుంబము నర్థహరణముచేతఁ జెఱుచునది. ౧. శం శ్రేయః భాలయతి హినస్తి శంభలీ. భల భల్ల పరిభాషణహింసాదానేషు. శ్రేయస్సును జెఱుచునది. ఈ ౨ కుంటెనకత్తె పేళ్లు. లంజను విటునికిఁ దార్చునది.

* విప్రశ్నికా త్వీక్షణికా దైవజ్ఞా-

శుభాశుభవిషయే విశేషతః ప్రశ్నోఽస్యా ఇతి విప్రశ్నికా-శుభాశుభ విషయమై విశేషముగా జనులచేతఁ జేయఁబడిన ప్రశ్న గలది. ౧. ఈక్షణం శుభాశుభ దర్శనం. తదస్యా ఇతి ఈక్షణికా. ఈక్ష దర్శనే. శుభాశుభములను జూచునది. ౨. దైవం శుభాశుభం జానాతి దైవజ్ఞా. జ్ఞా అవబోధనే. దైవ మనగా శుభాశుభము. దాని నెఱిఁగినది. ఈ 3 వెల్పులసానిపేళ్లు. సోదెకత్తె.

*

అథ రజస్వలా,

స్త్రీధర్మిణ్యవి రాత్రేయీ మలినీ పుష్పవత్యపి.

ఋతుమత్యప్యుదక్యాపి-

రజోఽస్త్యస్యా ఇతి రజస్వలా-రజస్సు గలిగినది. ౧. రజోరూపః స్త్రీధర్మోఽస్యా అస్తీతి స్త్రీధర్మిణీ - రజోరూప మైనస్త్రీధర్మము గలిగినది. ౨. అవ్యతే అస్మిన్ కాలే రక్షోభయాదితి అవిః. ఇ. సీ. అవ రక్షణే. ఆకాలమందు భూతాదిభయమువలన రక్షింపఁబడును. 3. అత్రేరపత్యమివ ఆత్రేయీ-అత్రికూఁతురు ఆత్రేయి; దానివలెపొందరానిది.౪.

మలినమార్తవ మస్యా ఇతి మలినీ - మలిన మనఁగా ఆర్తవము; అది దీనియందుఁగలదు. ౫. పుష్పమార్తవ మస్యాః పుష్పవతీ-పుష్పమనఁగా ఆర్తవము; అవి దీనికిఁ గలదు. ౬. ఋతు రస్యా అస్తీతి ఋతుమతీ - ఋతువు దీనికిఁ గలదు. ౭. చతుర్థేఽహని ఉదకమర్హతి ఉదక్యా - నాలవదినము నుదకమున కర్హురాలు. ఈ ౮ బహిష్ఠయయిన దానిపేళ్లు.

* స్యా ద్రజః పుష్ప మార్తవమ్.

రజ్యతే రజః. స. న. ఎఱ్ఱగాఁజేయునది. ౧. పుత్రాఖ్యఫలహేతుత్వాత్పుష్పం - పుత్రాఖ్యఫలమునకు హేతువయినది. పుష్ప్యతే వికసతి యోనిరనేనేతి పుష్పం. పుష్ప వికసనే. దీనిచేత యోని వికసించును. ౨. ఋతౌ భవ మార్తవం-ఋతువునందుఁ బుట్టినది. ఈ ౩ రజోబిందువుపేళ్లు.

* శ్రద్ధాళు ర్దోహదవతీ-

పాయసాపూపాదిషు శ్రద్ధా ఇచ్ఛా అస్యా ఇతి శ్రద్ధాళుః. ఉ. సీ. పాయసా పూపాదులయందు ఆశ గలిగినది. ౧. దోహదోఽస్యా అస్తీతి దోహదవతీ - వేవిళ్లుగలది. ఈ ౨ గర్భవశమున మంచివస్తువులఁ గోరెడుదానిపేళ్లు.

* నిష్కళా విగతార్తవా. ౨౧

నిర్గతం కళం శుక్రమస్యా ఇతి నిష్కళా - శుక్రమువలనఁ బాసినది. పా. నిష్కలీ. ౧. విగతమార్తవమస్యా ఇతి విగతార్తవా-పోయిన ముట్టుగలది. ఈ ౨ ముట్టుడిగినవనితపేళ్లు.

* ఆపన్నసత్త్వా స్యా ద్గుర్విణ్యన్తర్వత్నీ చ గర్భిణీ,

ఆపన్నం గృహీతం సత్త్వం గర్భోఽనయే త్యాపన్నసత్త్వా - గ్రహింపఁబడిన గర్భముగలది. ౧. గురు గర్భ శరీర మస్త్యస్యా మితి గుర్విణీ - బలువైనగర్భశరీరము గలది. ౨. ఉదరాంతర్గర్భోఽస్యా అంతర్వత్నీ-కడుపులోఁగర్భము గలది. ౩. గర్భోఽస్యా ఇతి గర్భిణీ - గర్భము గలది. ఆపన్నసత్త్వాగుర్వీస్యాదితి పాఠ ఇతి కేచిత్. ఈ ౪ గర్భిణీస్త్రీపేళ్లు.

* గణికాదేస్తు గాణిక్యం గార్భిణం యౌవతం గణే. ౨౨

గణికాదేర్గణే గాణిక్యాదీని వర్తంతే - గణికాదిసమూహమందు గాణిక్యాదిశబ్దములు వర్తించును. గణికానాం సమూహో గాణిక్యం-వేశ్యలయొక్కసమూహము. ౧. గర్భిణీనాం సమూహః గార్భిణం-చూ

లాండ్రయొక్కగుంపు. యువతీనాం సమూహః యౌవతం. పా. యౌవనం-యువతులయొక్క సమూహము. "సురోప మతినైపథ్యం కళాకుశలయౌవనం, యస్య పుణ్యాకృతః ప్రేష్యం సఫలం తస్య యౌవన" మితి.

* పునర్భూ ర్దిధిషూ రూఢా ద్విః-

ప్రథమ మేకస్య జాయా భూత్వా పునః అన్యస్య జాయా భవతీతి పునర్భూః. ఊ. సీ. ముం దొకనికి పెండ్లామై యుండి మరల మఱియొకనికి పెండ్లామగునది. ౧. పూర్వమేకేన ధృతా పునరన్యేన ధీయత ఇతి దిధిషూః. ఊ. సీ. డు ధాఞ్ ధారణపోషణయోః. ముందొకనిచేత ధరింపఁబడి మరల మఱొకనిచేత ధరింపఁబడునది. ఈ ౨ మాఱుమనువుదానిపేళ్లు. రెండుమార్లు పెండ్లాడినది.

* తస్యా దిధిషుః పతిః,

దిధిషూ మాత్మన ఇచ్ఛతీతి దిధిషుః. ఉ. పు. పునర్భువు నిచ్ఛయించువాఁడు. ౧. మాఱుమనువుదాని రెండవమగఁడు.

* స తు ద్విజోఽగ్రేదిధిషు స్సైవ యస్య కుటుమ్బినీ. ౨౩

సా పునర్భూరేవ యస్య కుటుంబినీ పుత్రపౌత్రప్రతిష్ఠితా, సః ద్విజః అగ్రేదిధిషు రిత్యుచ్యతే. ద్విజశబ్దగ్రహణ ముపలక్షణార్థం. ఆ మాఱుమనువుదానిఁ బెండ్లాడి దానియందు బిడ్డలఁ గన్నద్విజుఁడు అగ్రేదిధిషు మనంబడును. అగ్రే పూర్వకాలే దిధిషూః భార్యాత్వేనాస్యేత్యగ్రేదిధిషుః. ౧. ఆమాఱుమనువుదానినే ప్రధానభార్య (ఇల్లాలు) గాఁ జేసికొన్నవానిపేరు.

* కానీనః కన్యకాజాత స్సుతః-

కన్యాయాః పుత్రః కానీనః-కన్యకకొడుకు. ౧. పెండ్లిగాని పడుచుకొడుకు.

* అథ సుభగాసుతః,

సౌభాగినేయః-

సుభగాయా స్సుతః సుభగాసుతః. ౧. సుభగాయా అపత్యంసౌభాగినేయః-భాగ్యవంతురాలికొడుకు. ఈ౨భాగ్యవంతురాలికొడుకుపేళ్లు.

స్యా త్పారస్త్రైణేయ స్తు పరస్త్రియాః. ౨౪

పరస్త్రియా అపత్యం పారస్త్రైణేయః - పరస్త్రీకొడుకు. ౧.

పరస్త్రీకిఁ బుట్టినకొడుకుపేళ్లు.

* పైతృష్వసేయ స్స్యా త్పైతృష్వస్రీయశ్చ పితృష్వసుః,
సుతః-

పితృష్వసుః పుత్రః పైతృష్వసేయః, పైతృష్వస్రీయశ్చ - పితృష్వస యనఁగా తండ్రితోడఁ బుట్టినది, ఆమెకొడుకు. ఈ ౨ మేనత్త కొడుకుపేళ్లు.

మాతృష్వసు శ్చైవమ్-

* మాతృష్వసుః పుత్రః మాతృష్వసేయః, మాతృష్వస్రీయశ్చ. మాతృష్వసకు పుత్రుఁడు. ఈ ౨ తల్లితోడఁ బుట్టినదానికొడుకుపేళ్లు.

* వైమాత్రేయో విమాతృజః. ౨౪

విగతా విభిన్నా వా మాతా విమాతా, తస్యా అపత్యం వైమాత్రేయః-విమాత యనఁగా సవతితల్లి, ఆమెకొడుకు. పా. ద్వైమాతరో యస్య ద్వైమాత్రేయః-ఇద్దఱు తల్లులుగలవాఁడు. ౧. విమాతుర్జాతః విమాతృజః-సవతితల్లివలనఁ బుట్టినవాఁడు. పా. ద్వాభ్యాం మాతృభ్యాం జాయత ఇతి ద్విమాతృజః. జనీ ప్రాదుర్భావే. ఇద్దఱు తల్లులవలనఁ బుట్టినవాఁడు. ఈ ౨ మాఱుఁదల్లికొడుకుపేళ్లు.

* అథ బాన్ధకినేయ స్స్యా ద్బన్ధుల శ్చాసతీసుతః,
కౌలటేయః కౌలటేర-

బంధక్యాః అపత్యం బాంధకినేయః-అంకులాడియొక్క కొడుకు. ౧. స్వకులపరిణాహాయ బంధూ౯ లాతి స్వీయా౯ కరోతీతి బంధులః. లా ఆదానే. స్వకులమును విస్తరింపఁజేయుటకొఱకు బంధువులను చేరఁదీయువాఁడు. స్వనిందాపరిహారాయ బంధూ౯ లాతి ఆత్మీయా౯ కరోతీతి బంధులః - తననిందపోవుటకొఱకు బంధువులఁ దనవారిఁగాఁ జేసికొనువాఁడు. ౨. అసత్యా స్సుతః అసతీసుతః - వ్యభిచారిణియొక్క కొడుకు. 3. కులటాయాః అపత్యం కౌలటేయః, కౌలటేరశ్చ-కులటయొక్కపుత్రుఁడు. ఈ ౫ అంకులాడి కొడుకుపేళ్లు.

* భిక్షుకీ తు సతీ యది. ౨౫
తదా కౌలటినేయోఽస్యాః కౌలటేయోఽపి చాత్మజే,

భిక్షార్థం కులా న్యటతి కులటా, తస్యాః పుత్రః కౌలటినేయః,

కౌలటేయశ్చ. భిక్షార్థమై గృహములయందు సంచరించునది కులట, దానియొక్క పుత్రుఁడు కౌలటినేయుఁడు, కౌలటేయుఁడు. ఈ ౨ భిక్షార్థమై చరించు పతివ్రతకొడుకుపేళ్లు.

* ఆత్మజ స్తనయ స్సూను స్సుతః పుత్రః-

ఆత్మనః జాయతే ఆత్మజః. జనీ ప్రాదుర్భావే. తనవలనఁ బుట్టినవాఁడు. ఆత్మైవ పుత్రత్వేన జాయత ఇత్యాత్మజః - తానే పుత్రరూపముగా జనించువాఁడు. ౧. కులం ముదం వా తనోతీతి తనయః. తను విస్తారే. కులమునుగాని సంతోషమునుగాని విస్తరింపఁజేయువాఁడు. ౨. మాతా ఏనం సూయతే సూనుః. పు. షూఙ్ ప్రాణిప్రసవే. తల్లి వీనిని గనును. 3. సౌత్యేనం మాతా సుతః. షు ప్రసవైశ్వర్యయోః. తల్లి వీనిని ప్రసవించును. ౪. పున్నామ్నో నరకాత్త్రాయత ఇతి పుత్రః. త్రైఙ్ పాలనే. పుంఅనెడినరకమువలనరక్షించువాఁడు. ఈ ౫కొడుకుపేళ్లు.

* స్త్రియాం త్వమీ. ౨౬
ఆహు ర్దుహితరం సర్వే-

అమీ ఆత్మజాదయః పంచ స్త్రీప్రత్యయాన్తాః దుహితరమాహుః - ఇవి స్త్రీలింగములైనచోఁ గూఁతురైను జెప్పుచున్నవి. అపుడు ఆత్మజా తనయా, సూనుః సుతా, పుత్రీ అని రూపములు. కొమార్తె దుహిత యనంబడును. దోగ్ధి ధనహరణేన రిక్తీకరోతి పితరౌ దుహితా. ఋ. స్త్రీ. దుహ ప్రపూరణే. తల్లిదండ్రులను ధనహరణముచేత రిక్తులుగాఁ జేయునది. కూఁతురిపేరు.

* అపత్యం తోకం తయో స్సమే,

న పత త్యనేన పితా నరకమితి అపత్యం. పత్ ౡ గతౌ. దీనిచేత తండ్రి నరకమునఁ బడఁడు. ౧. తౌతి కుల మనేన తోకం. తు ఇతి సౌత్రో ధాతు ర్గతి వృద్ధిహింసాసు. వీనిచేత కులము వృద్ధిఁ బొందును. ఈ ౨ కొడుకునకును కూఁతురికిని పేళ్లు.

* స్వజాతే త్వౌరస స్సౌరస్యా-

ఉరసా నిర్మితః ఔరసః, ఔరస్యశ్చ - తనయురస్సుచేత పుట్టినవాఁడు. స్వజాతే అను పదముచేత దత్తక్షేత్రజాదినిరాసము. ఈ ౨ సవర్ణస్త్రీయందు తనవలనఁ బుట్టిన కొడుకుపేళ్లు.

* తాతస్తు జనకః పితా. ౨౮

తనోతి కులం తాతః. తను విస్తారే. కులమును విస్తరింపఁజేయువాఁడు. ౧. జనయతీతి జనకః. జనీ ప్రాదుర్భావే. పుట్టించువాఁడు. ౨. పాతీతి పితా. ఋ. పు. పా రక్షణే. రక్షించువాఁడు. ఈ 3 తండ్రి పేళ్లు.

* జనయిత్రీ ప్రసూ ర్మాతా జననీ-

జనయతీతి జనయిత్రీ; జననీ చ. సీ. జనీప్రాదుర్భావే. కొడుకులఁ గనునది. ౧, ౨. ప్రసూతే ప్రసూః. ఊ. సీ. షూఙ్ ప్రాణి ప్రసవే. కొడుకులను గనునది 3. మాతి వర్తతే గర్భోఽత్ర మాతా. ఋ. సీ. మామానే వర్తనే చ-గర్భ మీమెయం దిమిడియుండును. ఈ ౪ తల్లి పేళ్లు.

* భగినీ స్వసా,

భగః కల్యాణం శ్రేయః వివాహేఽస్యా ఇతి భగినీ - వివాహమందలి శ్రేయస్సుగలది. ౧. సుష్ఠు అస్యతి సోద రాయాసమితి స్వసా. ఋ. సీ. అసు క్షేపణే. సోదరుని యాయాసమును బోఁగొట్టునది. ఈ ౨ తోడఁబుట్టినస్త్రీ పేళ్లు.

* ననన్దా తు స్వసా పత్యుః-

న నన్దయతీతి ననన్దా. ఋ. సీ. టు నది సమృద్ధౌ. సంతోషింపఁజేయనిది. దీర్ఘ మధ్యమంబును హ్రస్వమధ్యంబును గలదు. "ననన్దాతు స్వసాపత్యు ర్ననాన్దా నన్దినీ చ" నేతి శబ్దార్ణవే. మగనితోడఁ బుట్టిన స్త్రీ పేరు. ఆఁడుబిడ్డ.

* నప్త్రీ పౌత్రీ సుతాత్మజా. ౨౯

న పత త్యనయా కులమితి నప్త్రీ. ఈ. సీ. పత్ ౢ గతౌ. కులము దీనిచేత పడదు. ఋకారాంతము గలదు. 'నప్తా నప్త్రీ చ పౌత్రికే' తి రభసః. ౧. పుత్రస్య పుత్ర్యా వా అపత్యం పౌత్రీ-కొడుకునకైనను కూఁతునకైనను కూఁతురు. ఈ ౨ మనుమరాలి పేళ్లు.

* భార్యాస్తు భ్రాతృవర్గస్య యాతర స్స్యుః పరస్పరమ్,

యతన్తే గృహకృత్యే యాతరః. ఋ. సీ. యతీ ప్రయత్నే. గృహకృత్యమందు కలసి యత్నము చేయువారు. బహువచనము. తోడికోడండ్రు.

* ప్రజావతీ భ్రాతృజాయా-

దేవరాదయః ప్రజాస్సన్త్యస్యా ఇతి ప్రజావతీ.సీ.మఱఁది మొదలైన ప్రజలు గలది. ౧. భ్రాతుః జాయా భ్రాతృజాయా-తోడఁబుట్టినవాని పెండ్లాము. ఈ ౨ సోదరుని పెండ్లాము. అన్న భార్యయని కొందఱు.

* మాతులానీ తు మాతులీ. ౩౦

మాతులస్య పత్నీ మాతులానీ. మాతులీ చ. సీ. మేనమామ పెండ్లాము. ఈ ౨ మేనమామ పెండ్లాము పేళ్లు.

* పతిపత్న్యోః ప్రసూః శ్వశ్రూః-

పత్యుః భర్తుః పత్న్యాః భార్యాయాశ్చ ప్రసూర్మాతా, శ్వశ్రూరిత్యుచ్యతే-మగనియొక్కయు, ఆలియొక్కయు తల్లి శ్వశ్రువు. అత్త. శ్వశురస్య పత్నీ శ్వశ్రూః. ఊ. సీ. ఈ ౧ మామ పెండ్లాము. అత్త.

* శ్వశురస్తు పితా తయోః,

తయోః పతిపత్న్యోః పితా శ్వశుర ఇత్యుచ్యతే - పెనిమిటియొక్కయు పెండ్లాముయొక్కయు తండ్రి శ్వశురుఁ డనంబడును. శం సుఖం అశ్నుతే జామాతరం స్నుషాం చ లబ్ధ్వా శ్వశురః. అశూ వ్యాప్తౌ. అల్లునిఁగాని కోడలినిగాని పొంది సుఖము ననుభవించువాఁడు. మగనితండ్రికిని, ఆలితండ్రికిని పేరు. మామ.

* పితు ర్భ్రాతా పితృవ్య స్స్యాత్ -

పితుః భ్రాతా పితృవ్యః. ౧. తండ్రితోడఁ బుట్టినవాఁడు. ౧ పెత్తండ్రియుఁ, బినతండ్రియు.

* మాతు ర్భ్రాతా తు మాతులః. ౩౧

మాతుః భ్రాతా మాతులః - తల్లితోడఁ బుట్టినవాఁడు. ఈ ౧ మేనమామ పేరు.

* స్యాలా స్స్యు ర్భ్రాతరః పత్న్యాః-

స్యామయన్తి వితర్కయన్తి పరిహాసవచన మితి స్యాలః. పా. శ్యాలః. స్యము వితర్కే. పరిహాసము చేయువాఁడు. ఈ ౧ పెండ్లముతోఁ బుట్టినవారి పేరు. బావమఱఁదులు.

* స్వామినో దేవృదేవరౌ,

భ్రాతృజాయాభిస్సహ పరిహాసేన దీవ్యతి క్రీడతే దేవా. ఋ.పు. దేవరశ్చ - అన్నదమ్ముల భార్యలతో పరిహాసము చేఁ గ్రీడించువాఁడు. ఈ

౨. మగనితోఁ బుట్టినవారు. బావలు, మఱఁదులును.

* స్వస్రీయో భాగినేయ స్స్యాత్-

స్వసుః అపత్యం పుమాౝ స్వస్రీయః. ౧. భగిన్యాః అపత్యం పుమాౝ భాగినేయః-తోఁడఁబుట్టినయామెకొడుకు. ఈ ౨ తోఁడఁబుట్టిన దానికొడుకుపేళ్లు. మేనల్లుఁడు.

*

జామాతా దుహితుః పతిః. ౩౨

జాయాం మిమాతే జామాతా. ఋ. పు. మాఙ్ మానే. పెండ్లాము వివాహోత్థమై కొలుచువాఁడు. ౧. దుహితుః పతిః దుహితుఃపతిః- కూఁతురిమగఁడు. అలుక్సమాసము. ఈ ౨ కూఁతురుమగనిపేళ్లు. అల్లుఁడు.

* పితామహః పితృపితా-

పితుః పితా పితామహః. ఈ ౧ తండ్రితండ్రి-తాత.

* తత్పితా ప్రపితామహః,

పితామహస్య పితా ప్రకర్షేణ ప్రపితామహః. ఈ ౧ తాతతండ్రి. ముత్తాత.

* మాతు ర్మాతామహా ద్యేవమ్-

మాతుః పితా మాతామహః - తల్లికి తండ్రి. ౧. మాతామహాత్ప్రకృష్టః ప్రమాతామహః. ఈ ౧ మాతామహుని (తండ్రి పేరు.)

*

సపిణ్డా స్తు సనాభయః. ౩౩

సమానః ఏకః పిండః పిండప్రదాన మేషామితి సపిండాః-సమానమైన పిండప్రదానముగలవారు. సమానః ఏకః పిండః శరీర మేషామితి వా సపిండాః - ఒక్కటైనశరీరము గలవారు. ౧. సమానా నాభిః మూలకారణం కూటస్థపురుషో యేషామితి సనాభయః. ఇ. పు. సమానమైనకూటస్థపురుషుఁడు గలవారు. ఈ ౨ ఏడుతరములకు లోఁబడిన జ్ఞాతులపేళ్లు.

* సమానోదర్య సోదర్య సగర్భ్య సహజా స్సమాః,

సమానే ఉదరే శయితః సమానోదర్యః, సోదర్యశ్చ-ఒకగర్భమందున్నవాఁడు. ౧, ౨. సమానే గర్భే భవ స్సగర్భ్యః-ఒకగర్భమునఁబుట్టినవాఁడు. ౩. సహ జాయత ఇతి సహజః. జనీ ప్రాదుర్భావే. కూడఁబుట్టినవాఁడు. ఈ ౪ ఒకతల్లిబిడ్డలపేళ్లు.

* సగోత్ర బాన్ధవ జ్ఞాతి బన్ధు స్వ స్వజనా స్సమాః. ౩౪

సమానం గోత్రంయేషాంతే సగోత్రాః-సమానమైనగోత్రముగల

వారు. ౧. బధ్నాతి ప్రీతిమితి - బన్ధుః. పు. బన్ధురేవ బాన్ధవః. బంధ బంధనే. ప్రీతిని బొందించువాఁడు. ౨, ౩. అంతరంగతయా జ్ఞాయత ఇతి జ్ఞాతిః. పు. జ్ఞా అవబోధనే. తనవాఁడని యెఱుఁగఁబడువాఁడు. ౪. స్వధనసంబంధిత్వా త్స్వః - తనధనసంబంధము గలవాఁడు. ౫. స్వసంబంధీ జనః స్వజనః-తనసంబంధమైనజనుఁడు. ఈ ౬ ఒకగోత్రము గలజ్ఞాతులపేళ్లు.

* జ్ఞాతేయం బన్ధుతా తేషాం క్రమా ద్భావసమూహ యోః,

జ్ఞాతేర్భావో జ్ఞాతేయం - జ్ఞాతియొక్కభావము. ౧. బంధూనాం సమూహో బంధుతా-బంధువులయొక్క సముదాయము. ఈ ౨ వరుసగా జ్ఞాతిభావమునకును, బంధుసమూహమునకును పేళ్లు.

* ధవః ప్రియః పతి ర్భర్తా-

ధునోతి స్త్రియం ధవః. ధూఞ్ కంపనే. స్త్రీని కంపించువాఁడు. ౧. ప్రీణాతి ప్రియః. ప్రీఞ్ ప్రీణనే. ప్రేమించువాఁడు. ౨. పాతీతి పతిః. పా రక్షణే. రక్షించువాఁడు. ౩. బిభర్తీతి భర్తా. ఋ. పు. డు భృఞ్ ధారణపోషణయోః. భరించువాఁడు. ఈ ౪ మగనిపేళ్లు.

*

జార స్తూపపతి స్సమౌ. ౩౫

జరయతి పరస్త్రియమితి జారః. జౄష్ వయోహానౌ. పరస్త్రీని శిథిలముగాఁ జేయువాఁడు. ౧. పత్యా ఉపమితః ఉపపతిః. పు. పతితో సరిపోల్పఁబడువాఁడు. ఈ ౨ అంకుమగనిపేళ్లు.

* అమృతే జారజః కుణ్డః-

కుండయతి క్షేత్రిణః కులం కుండః. కుడి దాహే. పెండ్లాము గల వారికులమును దహించువాఁడు. మగఁడు బ్రతికియుండఁగా మఱియొకనికిఁ గన్నకొడుకు.

*

మృతే భర్తరి గోళకః,

గుల్యతే అప్రకాశత్వేనేతి గోళకః. గుడ రక్షణే. అప్రకాశముగా రక్షింపఁబడువాఁడు. మగఁడు చచ్చినవెనుక జారునికిఁ గన్నకొడుకు.

* భ్రాత్రీయో భ్రాతృజః-

భ్రాతురపత్యం భ్రాత్రీయః-తోఁడఁబుట్టినవానికొడుకు. ౧. భ్రాతుర్జాతో భ్రాతృజః. జనీ ప్రాదుర్భావే. తోఁడఁబుట్టినవానికొడుకు. ఈ ౨ తోఁడఁబుట్టినవానికొడుకుపేళ్లు.

* భ్రాతృ భగిన్యౌ భ్రాతరౌ పుభౌ. 3౬

భ్రాతా చ భగినీ చ భ్రాతరౌ. ఋ. పు. తోఁడఁబుట్టినవారు. అన్నదమ్ములు. అక్కచెలియండ్రు.

* మాతాపితరౌ పితరౌ మాతరపితరౌ ప్రసూజనయితారౌ.

మాతా చ పితా చ మాతాపితరౌ. పితరౌ. మాతరపితరౌ చ. ఋ. పు. ప్రసూశ్చ జనయితా చ ప్రసూజనయితారౌ. ఋ. పు. తల్లిదండ్రులు మాతాపితలు, పితలు, మాతరపితరులు, ప్రసూజనయితలు ననంబడుదురు. మాతరపితరశబ్దము అకారాంతం బని కొందఱు. తల్లిదండ్రులపేళ్లు.

* శ్వశ్రూశ్వశురౌ శ్వశురౌ-

శ్వశ్రూశ్చ శ్వశురశ్చ శ్వశ్రూశ్వశురౌ, శ్వశురౌ చ. అ. పు. అత్తమామలకు పేళ్లు.

* పుత్రౌ పుత్రశ్చ దుహితా చ. 3౭

పుత్రశ్చ దుహితా చ పుత్రౌ - కొడుకును గూఁతురును.

* దంపతీ జంపతీ జాయాపతీ భార్యాపతీ చ తౌ,

దమితి జమితి మాంత మవ్యయద్వయం జాయాశబ్దపర్యాయం. జాయా చ పతిశ్చ దంపతీ, జంపతీ, జాయాపతీ చ. భార్యా చ పతిశ్చ భార్యాపతి - ఆలుమగలు దంపతులు, జంపతులు, జాయాపతులు, భార్యాపతులు ననంబడుదురు. ఈ ౪ ఆలుమగలు.

* గర్భాశయో జరాయుః స్యాత్-

గర్భః ఆశేతేఽత్ర గర్భాశయః. శీఙ్ స్వప్నే. గర్భము దీనియందుండును. ౧. గర్భనిష్క్రమణానన్తరం జరాం జీర్ణతా మేతి జరాయుః. ఉ. పు. ఇణ్ గతౌ. గర్భము వెళ్లినపిమ్మట జీర్ణత్వమును బొందునది. స. జరాయుః. ఈ ౨ మావిపేళ్లు.

* ఉల్బం చ కలలోఽస్త్రియామ్. 3౮

ఉల త్యావృణోతి గర్భమిత్యుల్బం. ఉల సంవరణే. గర్భమును గప్పి యుండునది. ౧. కలతః యోగాత్ శుక్లశోణితే మిథస్సంగచ్ఛేతే అత్రేతి కలలః. అ. ప్న. కల సంఖ్యానే. శుక్లశోణితములు దీనియందు కూడుకొని యుండును. ఈ ౨ శుక్లశోణితములు గూడిన గర్భపిండము

పేళ్లు. గర్భాశయశబ్దము మొదలు ౪ శబ్దములును పర్యాయపదములే యని కొందఱు.

* సూతిమాసో వైజననః-

సూతిహేతుర్మాసస్సూతిమాసః - బిడ్డను గను నెల. ౧. విజననం గర్భమోచనం తదస్మిన్నస్తీతి వైజననః - విజనన మనఁగా గర్భోత్పత్తి; అది దీనియందుఁ గలదు. ఈ ౨ బిడ్డను గనునెల పేళ్లు.

* గర్భో భ్రూణ ఇమౌ సమౌ,

మాతృభుక్తాన్నరసం గిరతీతి గర్భః. గౄ నిగరణే. తల్లిభుజించిన యన్నపానాదుల మ్రింగునది. ౧. భ్రామ్యతి కుక్షావితి భ్రూణః. భ్రము అనవస్థానే. కడుపులోఁ దిరుగునది. భ్రియతే మాత్రేతి వా భ్రూణః. భృఞ్ భరణే. తల్లిచే భరింపఁబడునది. ఈ ౨ గర్భముపేళ్లు.

* తృతీయాప్రకృతి షణ్డః క్లీబః పణ్డో నపుంసకమ్. 3౯

స్త్రీపుంసాపేక్షయా తృతీయాప్రకృతిః తృతీయః ప్రకారః తృతీయాప్రకృతిః. సీ. ప్రథమాప్రకృతిః స్త్రీ, ద్వితీయాప్రకృతిః పుమాన్-స్త్రీపురుషులనుగూర్చి మూఁడవప్రకృతి గనుక తృతీయాప్రకృతి. ఈశబ్దము సమానమయ్యేనేని తృతీయప్రకృతి యని పుంభావము కావలెఁ గనుక వ్యస్తపదమని కొందఱు. పుంవద్భావమునకుఁ బ్రతిషేధముగలదు గనుక సమస్తపద మని కొందఱు. ౧. సనోతిస్వస్యాపఖ్యాతినివారణార్థమితి షండః. షణు దానే. తనయపఖ్యాతి పోఁగొట్టుటకు ధనాదుల నిచ్చువాఁడు. పా. శామ్యతి ప్రజావిచ్ఛేదేన శండః. శము ఉపశమే. సంతతివిచ్ఛేదముచేత శమియించియుండువాఁడు. ౨. క్లీబతే అధీరో భవతి క్లీబః. క్లీబృ అధార్ష్ట్యే. అధీరుఁడైనవాఁడు. 3. పణ్డతే లజ్జయా ప్రదేశాన్తరం గచ్ఛతి పండః. పడి గతౌ. లజ్జచేత దేశాంతరమునుగూర్చి పోవువాఁడు. ౪. న స్త్రీపుంసౌ నపుంసకః. అ. ప్న. స్త్రీపురుషులు కానివాఁడు. ఈ ౫ నపుంసకుని పేళ్లు.

* శిశుత్వం శైశవం బాల్యమ్-

శిశోర్భావశ్శిశుత్వం, శైశవం చ - శిశువుయొక్క భావము శిశుత్వము, శైశవము. ౧, ౨. బాలస్య భావః బాల్యం - బాలునియొక్క భావము. ఈ 3 పదియాఱేండ్లకు లోఁబడినవయస్సు.

*

తారుణ్యం యౌవనం సమే,

తరుణస్య భావః తారుణ్యం. యూనో భావః యౌవనం. పిన్న వయస్సువానియొక్క భావము తారుణ్యము, యౌవనము. ఈ ౨ మంచి నడిమివయస్సు పేళ్లు.

* స్యాత్ స్థావిరం తు వృద్ధత్వమ్-

స్థవిరస్య భావః స్థావిరం; వృద్ధస్య భావః వృద్ధత్వం - వృద్ధుని యొక్క భావము స్థావిరము, వృద్ధత్వము. ఈ ౨ ఏఁబదియేండ్లకు మీఁది ముదిమివయస్సు పేళ్లు.

*

వృద్ధసంఘేఽపి వార్ధకమ్. ౪౦

"వృద్ధసంఘేఽపి" అని అపిశబ్దముచేత వృద్ధునియొక్క భావము క్రియయు వార్ధక మనంబడును. వృద్ధస్య భావ స్సమూహః కర్మ వా వార్ధకం - వృద్ధభావము గాని వృద్ధసమూహము గాని వృద్ధకర్మ గాని వార్ధక మనంబడును. తథాచోక్తం - "భావే కర్మణి వృద్ధస్య వార్ధకంనికురుంబకే" ఇతి. ఈ ౧ వృద్ధులసమూహమునకును అపిశబ్దమువలన ముదిమికిని పేరు.

* పలితం జరసా శౌక్ల్యం కేశాదౌ-

పలతి గచ్ఛత్యనేన శరీరసౌన్దర్యమితి పలితం. పల గతౌ. దీనిచే శరీర సౌందర్యముపోవును. ముదిమివలన వెండ్రుకలు మొదలగునవి తెల్లనగుట.

*

విస్రసా జరా,

విస్రంసతే అధఃపతతి శరీర మనయేతి విస్రసా. స్రంసు అధఃపతనే. శరీరము దీనిచేత దిగువఁబడును. ౧. జీర్యంత్యనయా అఙ్గానీతి జరా. జృష్ వయోహానౌ. దీనిచేత అంగములు వయోహానినొందును. చాలముదిమి.

* స్యా దుత్తానశయా డిమ్భా స్తనపా చ స్తనంధయీ. ౪౧

ఉత్తానే శేత ఇతి ఉత్తానశయా. శీఙ్ స్వప్నే. వెలికిలఁ బండుకొనియుండునది. ౧. డయతే గమనాయ డింభా. డీఙ్ విహాయసాగతౌ. గమనముకొఱకు నెగయునది. ౨. స్తనౌ పిబతీతి స్తనపా. స్తనౌ ధయతీతి స్తనంధయీ. పా పానే; ధేట్ పానే. చన్నుగుడుచునది. 3. ౪. ఉత్తానశయాదిశబ్దములు త్రిలింగములయందు వర్తించును. ఇక్కడ స్త్రీలింగనిర్దేశము లింగవిశేషము నెఱిఁగించుటకొఱకు (సింహాదిషడ్గే పోతసావాన్యే పఠితస్యాపి డింభశబ్దస్య పునర్మనుష్యవర్గేఽభిధానం

ఉత్తానశయ ఏవ మనుష్యశిశా వస్య ప్రవృత్తిః, అన్యత్ర ప్రౌఢే మాభూదితి. ఈ ౪ చన్నుగుడుచు చిన్నపాపపేళ్లు.

* బాలస్తు స్యా న్మాణవకః-

"ఆ షోడశా ద్భవే ద్బాల స్తత స్తరుణ ఉచ్యతే" ఇతి మనుః. బలతి అల్పాయాసేన బాలః. బల ప్రాణనే. అల్పాయాసముచేత బ్రతుకువాఁడు. ౧. మనోరల్పమపత్యం మాణవకః - మనువుయొక్క అల్పమైన అపత్యము. ఈ ౨ పదియాఱేండ్లకు లోఁబడినవయస్సు గలవానిపేళ్లు.

*

వయఃస్థ స్తరుణో యువా,

వయసి యౌవ్వనే తిష్ఠతీతి వయస్థః. ష్ఠా గతినివృత్తౌ. యౌవ్వనమం దుండువాఁడు. ౧. తరతి దుస్తరమపి తరుణః. తౄ ప్లవనతరణయోః. దుస్తరమైనదానిని తరించువాఁడు. ౨. యాతి స్త్రీభిః యువా. న. పు. యు మిశ్రణే. స్త్రీలతోఁగూడువాఁడు. ఈ 3 ప్రాయపువానిపేళ్లు.

* ప్రవయా స్థ్సవిరో వృద్ధో జీనో జీర్ణో జరన్నపి. ౪౨

ప్రగతం యౌవనాఖ్యం వయోఽస్యేతి ప్రవయాః. స. పు. పోయిన యౌవనముగలవాఁడు. ౧. బహుకాలం తిష్ఠతీతి స్థవిరః. ష్ఠా గతినివృత్తౌ. బహుకాలముగా నుండెడువాఁడు. ౨. వర్ధతే వృద్ధః. వృధు వృద్ధౌ. వృద్ధిఁబొందినవాఁడు. 3. జినాతి వయసో హీయతే జీనః. జ్యా వయోహానౌ. వయస్సువల్లఁ బాసినవాఁడు. ౪. జీర్యతే జీర్ణః, జరంశ్చ. త. పు. జౄష్ వయోహానౌ. వయోహానిగలవాఁడు. ఈ ౬. ముసలివానిపేళ్లు.

* వర్షీయాన్ దశమీ జ్యాయాన్.

అతిశయేన వృద్ధో వర్షీయాన్. స.పు. మిక్కిలివృద్ధు. ౧. నవతే రూర్ధ్వం దశమః అవస్థావిశేషోఽస్యాస్తీతి దశమీ. న. పు. తొంబదియేండ్ల మీఁద పదియవదైన యవస్థావిశేషము గలవాఁడు. ౨. అతిశయేన వృద్ధో జ్యాయాన్. స. మిక్కిలి వృద్ధుఁడు. ఈ 3 మిక్కిలి ముదిసినవానిపేళ్లు.

*

పూర్వజ స్త్వగ్రియోఽగ్రజః.

పూర్వస్మిన్ కాలే జాతః పూర్వజః. ౧. అగ్రే భవః అగ్రియః. ౨. అగ్రే జాతః అగ్రజః. జనీ ప్రాదుర్భావే. తనకంటె ముందరఁ బుట్టినవాఁడు. ఈ 3 పెద్దయన్నపేళ్లు.

* జఘన్యజే స్యుః కనిష్ఠ యవీయోఽవర జానుజాః. ౪౩

జఘన్యే పశ్చాత్కాలే జాతః జఘన్యజః - తనకంటె వెనుకటి కాలమందుఁ బుట్టినవాఁడు. ౧. అత్యల్పో వయసా కనిష్ఠః-వయస్సుచేత మిక్కిలి తక్కువైనవాఁడు. ౨. అతిశయేన యువా యవీయాన్. స. మిక్కిలి పిన్నవాఁడు ౩. అవరస్మిన్ కాలే జాతః అవరజః - తరువాతి కాలమందుఁ బుట్టినవాఁడు. ౪. అను పశ్చా జ్జాతః అనుజః - వెనుకఁ బుట్టినవాఁడు. ఈ ౫ తమ్ముని పేళ్లు.

* అమాంసో దుర్బల శ్ఛాతః-

అల్పం మాంసమస్య అమాంసః-అల్ప మైనమాంసముగలవాఁడు. ౧. దు ర్నిందితం బలమస్య దుర్బలః - నిందిత మైనబలము గలవాఁడు. ౨. కృశత్వేన ఛిన్న ఇవాస్థానాత్ ఛాతః. ఛో చ్ఛేదనే. కృశుఁ డౌటచేత చెక్కఁబడినవానివలె నుండువాఁడు. పా. శాత ఇవ తనూకృత ఇవ తిష్ఠతీతి శాతః. శో తనూకరణే. అల్పముగాఁ జేయఁబడిన వానివలె నుండువాఁడు. ఈ ౩ బక్కవాని పేళ్లు.

* బలవా న్మాంసలోఽంసలః.

బలం స్థౌల్యమస్యాస్తీతి బలవాన్. త. స్థూలత్వముగలవాఁడు. ౧. బహు మాంసమస్యాస్తీతి మాంసలః - బహుమాంసముగలవాఁడు. ౨. పీనా వంసా వస్య స్త ఇతి అంసలః - ఘనమైనభుజశిరస్సులు గలవాఁడు. ఈ ౩ బలిసినవాని పేళ్లు.

* తున్దిల స్తున్దిభ స్తున్దీ బృహత్కుక్షిః పిచణ్డిలః. ౪౪

తుంది పిచండశబ్దౌ కుక్షిపర్యాయౌ తద్యోగాత్ తుందిలః, తుందిభః. పా. తుందికః; తుందీ. న్. పిచండిలశ్చ - తుందిపిచండశబ్దములు కుక్షివాచకములు; అది గలిగినవాఁడు. అనఁగా దొడ్డకడుపుగలవాఁడు. ౧, ౨, ౩, ౪. బృహత్కుక్షిరస్యేతి బృహత్కుక్షిః. ౫. దొడ్డకడుపుగలవాఁడు. ఈ ౫ పెద్దకడుపుగలవాని పేళ్లు.

* అవటీటోఽవనాట శ్చావభ్రటో నతనాసికే,

అవనతా నాసికాస్యేతి అవటీటః, అవనాటః, అవభ్రటః, నతనాసికశ్చ-వంగినముక్కుగలవాఁడు. ఈ ౪ చప్పిడిముక్కుగలవాని పేళ్లు.

కేశవః కేశికః కేశీ-

ప్రశస్తాః కేశా స్సన్త్యస్య కేశవః, కేశికః, కేశీ. న్. మంచి వెండ్రుకలుగలవాఁడు. ఈ ౩ మంచివెండ్రుకలుగలవాని పేళ్లు.

* వలినో వలిభ స్సమౌ, ౪౫

వళయః అస్య సంతీతి వలినః, వలిభశ్చ - తఱులు గలవాఁడు. ఈ ౨ తఱులుగలవాని పేళ్లు. ముదిమిచేత వదిలి ముడతలుపడిన చర్మము గలవాఁడు.

* వికలాఙ్గస్తు పోగణ్డః-

వికలాన్యఙ్గాన్యస్య వికలాఙ్గః-వికలమైన అంగములు గలవాఁడు. ౧. అపకృష్టో గణ్యత ఇతి పోగండః. గణ సంఖ్యానే. అపకృష్టుఁడుగా లెక్కపెట్టఁబడువాఁడు. పా. అపోగండః "పోగండో వికలాఙ్గస్స్యాత్" అని హలాయుధుఁడు. "వికలాఙ్గ స్త్వపోగణ్డః" అని అకారాదిగాను కొందఱు "అపోగండ స్తు వలిభి ర్వ్యస్తదేహ ఉదాహృతః, శిశుర్దశసమా యావదపోగణ్డః స్మృతో బుధైః" అని ధరణి. ఈ ౨ అంగహీనుని పేళ్లు.

* ఖర్వో హ్రస్వశ్చ వామనః,

ఖర్వతి వికలాఙ్గాపేక్షయా శ్రేష్ఠత్వేన దృప్యతి ఖర్వః. కర్వ ఖర్వ గర్వ దర్పే. వికలాంగునికంటె శ్రేష్ఠుఁ డౌటచేత గర్వించువాఁడు. ౧. హ్రస్యతే హ్రస్వః. హ్రస శబ్దే నవ్వఁబడువాఁడు. ౨. వామత్వమస్యాస్తీతి వామనః - కుటిలత్వముగలవాఁడు. ఈ ౩ పొట్టివాని పేళ్లు.

* ఖరణా స్స్యా త్ఖరణసః-

ఖరా తీక్ష్ణా అగ్రనాసికా అస్యేతి ఖరణాః. స. ఖరణసశ్చ. ఈ ౨ వాఁడిముక్కుగలవాని పేళ్లు.

* విగ్రో విగతనాసికః. ౪౬.

విగతా నాసికా అస్యేతి విగ్రః, విగతనాసికశ్చ - ముక్కుపోయినవాఁడు విగ్రుఁడు విగతనాసికుఁడు. పా. విఖ్యః. ఈ ౨ ముక్కుపోయినవాని పేళ్లు. గాడిగముక్కువంటి ముక్కుగలవాఁడని కొందఱు.

* ఖురణా స్స్యా త్ఖురణసః-

ఖురాకారా నాసికా అస్యేతి ఖురణాః. స. ఖురణసశ్చ - గొరిసె వంటిముక్కుగలవాఁడు. ఈ ౨ బుజ్జిముక్కుగలవాని పేళ్లు.

*

ప్రజ్ఞుః ప్రగతజానుకః,

ప్రగతే విరళే జానునీ యస్య సః ప్రజ్ఞుః. ఉ. ప్రగతజానుకశ్చ. నడుమ నెడముగలమోఁకాళ్లు గలవాఁడు. పా. ప్రజ్ఞః. అని కొందఱు. ఈ 2 దొడ్డికాళ్ల (పంగటికాళ్ల) వానిపేర్లు.

* ఊర్ధ్వజ్ఞు రూర్ధ్వజాను స్స్యాత్-

ఊర్ధ్వం గతే జానునీ అస్యేతి ఊర్ధ్వజ్ఞుః. ఊర్ధ్వజానుశ్చ. ఉ. పొడవైనమోఁకాళ్లు గలవాఁడు. పా. ఊర్ధ్వజ్ఞః. ఈ 2 పొడవైన మోఁకాళ్లుగలవానిపేర్లు.

*

సంజ్ఞు స్సంహతజానుకః. ౪౭

సంహతే జానునీ యస్య సః సంజ్ఞుః. ఉ. కదిసినమోఁకాళ్లుగల వాఁడు. పా. సంజ్ఞః. "సం ప్రాభ్యాం జానునో ర్జ్ఞుజ్ఞా వూర్ధ్వాత్తు స్యా ద్విభాషయా, సంహతే జానునీ యస్య సంజ్ఞుస్సంజ్ఞస్స ఉచ్యత" ఇతి తంత్రటీకా. ఈ 2 ముట్టిమోఁకాళ్లవానిపేర్లు.

* స్యా దేడే బధిరః-

శ్రుతిహీనతయా భారతాదిశ్రవణహీనతయా మేషసదృశత్వాత్ ఏడ ఇవ ఏడః - భారతాదిపుణ్యకథాశ్రవణహీనుఁ డౌటచేత మేఁకవలె నుండువాఁడు. ౧. బధ్యతే వాతాదినా శ్రవణసామర్థ్య మస్యేతి బధిరః. బధ బంధనే. ఇతనికి శ్రవణసామర్థ్యము బంధింపఁబడును. ఈ 2 చెవిటి వానిపేర్లు.

*

కుబ్జే గడులః-

కుత్సితం ఉబ్జతీతి కుబ్జః. ఉబ్జ ఆర్జవే. కుత్సితమైన ఋజుత్వము గలవాఁడు. ౧. గడుస్కాంసగ్రంథిరస్యేతి గడులః - గడు వనఁగా కణితి; వీఁపునఁగాని ఱొమ్మునఁగాని ఘనమైనకణితిగలవాఁడు. ఈ 2 మఱుగుజ్జి వానిపేర్లు. ఱొమ్మునగాని వీఁపునగాని కణితి గలవాఁడు.

*

కుకరే కుణిః,

కుత్సితః కరోఽస్య కుకరః - కుత్సిత మైన చెయిగలవాఁడు. ౧. కుణ్యతే కుత్సిత ఇతి కుణిః. ఇ. కుణీ శబ్దోపకరణయోః. కుత్సితుఁ డని పలుకఁబడువాఁడు. పా. కూణిః. 'కూణం బాహుయుగ' మితి భాస కవిః. ఈ 2 ఈచఁబోయినచేతులు గలవానిపేర్లు.

* పృశ్ని రల్పతనౌ-

శిరసి ప్రాంశుభిః స్పృశ్యత ఇతి పృశ్నిః. ఇ. పొడవైనవారిచేత తలమీఁద స్పృశింపఁ (ముట్టఁ) బడువాఁడు. ౧. అల్పా తను ర్యస్య సః అల్పతనుః. ఉ. అల్పమైనతనువు గలవాఁడు. ఈ 2 కుఱుమట్టపుఅలిపిరి వానిపేర్లు.

*

శ్రోణః పఙ్గౌ-

శ్రోణతి సంహతో భవతి శ్రోణః. శ్రోణృ సంఘాతే. కరచరణా దులచేత ముద్దయయియుండువాఁడు. ౧. పనతి పంగుః. ఉ. పన గతౌ. మెల్లఁగాఁ బోవువాఁడు. ఈ 2 పిచ్చుకుంటువానిపేర్లు.

*

ముణ్డస్తు ముణ్డితే. ౪౮

ముణ్డ్యతే క్షురేణ శిరోఽస్యేతి ముణ్డః, ముండితశ్చ. ముడి ఖండనే. గొఱుగఁబడిన తలగలవాఁడు. ఈ 2 బోడితలవానిపేర్లు.

* వలిరః కేకరే-

వలతే విషయగ్రహణవేళాయాం అపాఙ్గదేశం ప్రతీతి వలికం; తద్యోగాత్ వలిరం నేత్రం; తద్యోగాత్ పురుషోఽపి వలిరః- పదార్థముల గ్రహించునప్పుడు కడకంటికి వచ్చుచూపు గలవాఁడు. ౧. కే శిరస్సమీపే అక్షిసఞ్చారం కరోతీతి కేకరః. శిరస్సమీపమందు నేత్రసంచారముఁ జేయువాఁడు. ఈ 2 మెల్లకంటివాని పేర్లు.

*

ఖోడే ఖఞ్జః-

ఖోడతి హతగతిర్భవతి ఖోడః. ఖుడ ప్రతిఘాతే. కొట్టువడినగమనము గలవాఁడు. ౧. ఖంజతి గతివైకల్యం ప్రాప్నోతి ఖంజః. ఖజి గతివైకల్యే. నడకలేమిని బొందినవాఁడు. ఈ 2 కుంటికాలివానిపేర్లు.

*

త్రిషు జరావరాః,

త్రిషు జరావరాః - జరాశబ్దముకంటె వెనుకఁ జెప్పిన ఉత్తానశయాశబ్దము మొదలు ఖంజపర్యంతశబ్దములు మూఁడులింగములయందును వర్తించును.

*

జడులః కాలకః పిప్లు స్తిలక స్తిలకాలకః. ౪౯

జడంతి రోమా ణ్యత్ర జడులః. జడ ఘనత్వే. దీనియందు రోమములు జడీభూతములై యుండును. పా. జట న్తి సంఘీభవ న్తి రోమాణ్యత్ర

జటులః.జట సంఘాతే.దీనియందు రోమములు సంహతములై యుండును. ౧. కాలయతి కృష్ణయతి స్వప్రదేశమితి కాలకః-తనస్థలమును నల్లఁగాఁ జేయునది. ౨. నిజవర్ణేన పరిప్లవతే వ్యాప్నోతీతి పిప్లుః. ఉ. పు.ప్లుఙ్ గతౌ. వ్యాపించునది. ౩. తిల ఇవ తిష్ఠతీతి తిలకః - నువ్వులవలె నుండునది. ౪. తిల ఇవ కాలవర్ణత్వాత్ తిలకాలకః - నువ్వులవలె నల్లఁగా నుండునది. ఈ ౫ పుట్టుమచ్చపేళ్లు.

* అనామయం స్యా దారోగ్యమ్-

ఆమయస్య వ్యాధే రభావః అనామయం-రోగము లేకయుండుట. ౧. అరోగస్య భావః ఆరోగ్యం. రోగము లేనివానియొక్క భావము. ఈ ౨ ఆరోగ్యముపేళ్లు.

* చికిత్సా రుక్ప్రతిక్రియా,

చికిత్స్యతే౽నయా చికిత్సా. కిత నివాసే. దీనిచేత వ్యాధికి ప్రతీకారము చేయుదురు.౧.రుజః ప్రతిక్రియా రుక్ప్రతిక్రియా-వ్యాధికి ప్రతిక్రియ. ఈ ౨ వ్యాధికిఁ బ్రతిక్రియ చేయుటపేళ్లు.

* భేష జౌషధ భైషజ్యా న్యగదో జాయు రిత్యపి. ౫౦

భిషజ్యతి చికిత్సత్యనేనేతి భేషజం.భైషజ్యంచ. భిషజ్ చికిత్సాయాం. దీనిచేత చికిత్స చేయుదురు. ౧ ౨. ఓషధ్యాః భవం ఔషధం-ఓషధివలనఁ బుట్టినది. ఓషం దాహం ధయతీతి ఔషధం. ధేట్ పానే. జ్వరమువలనిదాహమును నశింపఁజేయునది. ౩. అవిద్యమానో గదః అనేనేతి అగదః - దీనిచే వ్యాధి లేదు. ౪. జయతి రోగాన్ జాయుః. ఉ. పు. జి జయే. రోగములను గెలుచునది. ఈ ౫ ఔషధముపేళ్లు.

* స్త్రీ రుగ్రుజా చోపతాప రోగ వ్యాధి గదామయాః,

రుజ్యంతే సంతప్యన్తే అనయేతి రుక్. జ. స్త్రీ. రుజా. ఆ. స్త్రీ.రోగశ్చ-దీనిచేత తపింపఁజేయఁబడుదురు. ౧, ౨, ౩. ఉపతప్యంతే౽నేనేతి ఉపతాపః. తప సంతాపే. దీనిచేత తపింపఁజేయఁబడుదురు. ౪. వివిధా ఆధయః మనఃపీడాః యస్మిన్ సః వ్యాధిః. ఇ. పు. వివిధములైనమనఃపీడలు దీనియందుఁ గలవు. ౫. గదంత్యనేనేతి గదః. గద వ్యక్తాయాం వాచి. దీనిచేత మొఱపెట్టుదురు. ౬. ఆ మినాతీతి ఆమయః. మీఙ్ హింసాయాం. అంతట హింసించునది. ఈ ౭ రోగముపేళ్లు.

* పుమాన్ యక్ష్మా క్షయ శ్శోషః-

యక్ష్యతే రోగేషు యక్ష్మా. న. పు. యక్ష పూజాయాం. రోగములయందు రాజపుటవలనఁ బూజింపఁబడునది. ౧. క్షీయన్తే౽నేనేతి క్షయః. క్షి క్షయే. దీనిచేత క్షయింతురు. శుష్యన్తే౽నేనేతి శోషః. శుష శోషణే. దీనిచేత శోషింతురు. ఈ ౩ క్షయరోగముపేళ్లు.

* ప్రతిశ్యాయస్తు పీనసః. ౫౧

ప్రతిక్షణం శ్యాయయతి ప్రాపయతి శ్లేష్మజలమితి ప్రతిశ్యాయః. శ్యైఙ్ గతౌ. ప్రతిక్షణమును శ్లేష్మజలమును వెళ్లించునది. ౧. పీనం ప్రవృద్ధమప్యఙ్గం స్యతీతి పీనసః. షో అంతకర్మణి. ఘనమైనశరీరమునైనను నశింపఁజేయునది. పా. పీనశః. ఈ ౨ పీనసపడిసెముపేళ్లు. (వైద్యశాస్త్రమందు ప్రతిశ్యాయ పీనసములు ప్రత్యేకరోగములు.)

* స్త్రీ క్షు త్క్షుతం క్షవః పుంసి-

క్షవణం క్షుత్. త. స్త్రీ. క్షుతం, క్షవశ్చ. టు క్షు శబ్దే. ధ్వని చేయుట. ఈ ౩ తుమ్ముపేళ్లు.

* కాసస్తు క్షవథుః పుమాన్,

కాసతే౽నేన కాసః. కాసృ శబ్దకుత్సాయాం. దీనిచేత కుత్సిత ధ్వని సేయుదురు. ౧. క్షౌత్యనేన క్షవథుః. ఉ. పు. టు క్షు శబ్దే. దీనిచేత ధ్వనిసేయుదురు. ఈ ౨ దగ్గుపేళ్లు.

* శోఫ స్తు శ్వయథు శ్శోథః-

శవతి వ్యాప్నోతీతి శోఫః. శు గతౌ. వ్యాపించునది. ౧. శ్వయతి వర్ధతే శ్వయథుః. ఉ. పు. శోథశ్చ. టు ఓశ్వి గతివృద్ధ్యోః. వృద్ధిఁ బొందునది. ఈ ౩ వాఁపుపేళ్లు.

* పాదస్ఫోటో విపాదికా. ౫౨

పాదాః స్ఫుటన్త్యనేన పాదస్ఫోటః. స్ఫుట భేదనే. దీనిచేత కాళ్లు పగులును. ౧. విపద్యంతే అనయేతి విపాదికా. పద్ ఌ గతౌ. దీనిచేత ఆపదను బొందుదురు. ఈ ౨ కుష్ఠభేదముపేళ్లు.

* కిలాసం సిధ్మ-

కుత్సితం లస్యతే శ్లిష్యతే అనేనేతి కిలాసం. లస శ్లేషణక్రీడనయోః. దీనిచేత జనులు కుత్సితముగాఁ బొందఁబడుదురు. ౧. సిధ్యతి

భేషజేన ఆశు గచ్ఛతీతి సిధ్మ. న. న. షిధు గత్యాం. చికిత్సచే బోవునది. పా. సిధ్మం. అ.న. ఈ ౨ సిబ్బెముపేళ్లు.

* కచ్ఛాభ్వం తు పామ పామా విచర్చికా,

కషతి కచ్ఛూః. ఊ. సీ. కష హింసాయాం. హింసించునది. ౧. పాతి పిబతి అంగసౌష్ఠవమితి పామ. న. పు. పామా చ. ఆ. సీ. పా పానే. శరీరసౌష్ఠవమును బానము సేయునది. ౨, ౩. విచర్చయత్యఙ్గం స్రావేణ లిమ్పతి విచర్చికా. చర్చ అధ్యయనే. అంగమును స్రవించుటచేత పూయునది. ధాతూనా మనేకార్థత్వాత్ అత్ర చర్చధాతో ర్విలేపన మర్థః. ఈ ౪ గజ్జిపేళ్లు.

* కణ్డూః ఖర్జూశ్చ కణ్డూయా-

కణ్డ్యతే నఖై రితి కణ్డూః. ఊ. సీ. కణ్డూయా చ. కడి ఖండనే. నఖములచేత గోఁకఁబడునది. ౧, ౨. ఖర్జయతి వ్యథయతి ఖర్జూః. ఖర్జ వ్యథనే. వ్యథపెట్టునది. ఈ ౩ తీఁటపేళ్లు.

* విస్ఫోటః పిటక స్త్రిషు. ౫౩

విస్ఫుటతి విస్ఫోటః. స్ఫుట భేదనే. వ్రక్కలౌనది. ౧. పిటతి సంశ్లిష్యతి పిటకః. అ. త్రి. పిట సంశ్లేషణే. వ్రక్కలై కూడుకొనునది. ఈ ౨ పొక్కులపేళ్లు. బొబ్బలు.

* వ్రణోఽస్త్రియా మీర్మ మరుః క్లీబే-

వ్రణయతి వ్రణః. అ. పు. వ్రణ గాత్రసంచూర్ణనే. దేహమును నొప్పించునది. ౧. ఈరయత్యఙ్గం ఈర్మం. ఈర ప్రేరణే. అంగమును ప్రేరేపించునది, ౨. ఇయర్తి వృద్ధిం అరుః. స. న. ఋ గతౌ. వృద్ధిని బొందునది. ఈ ౩ పుంటిపేళ్లు.

* నాడీవ్రణః పుమాన్,

నాడీయుక్తో వ్రణో నాడీవ్రణః. రంధ్రముగల వ్రణము. ఈ ౧ సెలవేసిన పుంటిపేరు.

* కోఠో మణ్డలకమ్-

కోఠ త్యనేన కోఠః. కుఠ ఆలస్యే. దీనిచేత ఆలస్యయుక్తుఁడౌను. ౧. మణ్డలాకృతి త్వేన మణ్డలకం - మండలాకారమైయుండునది. ఈ ౨ మండలాకార మైనకుష్ఠుపేళ్లు. ఎఱ్ఱపులుము.

* కుష్ఠ శ్విత్రే-

కుత్సితే తిష్ఠతీతి కుష్ఠం. ష్ఠా గతినివృత్తౌ. కుత్సితునియం దుండునది. ౧. శ్వేతతే త్వ గనేనేతి శ్విత్రం. శ్వితా వర్ణే. దీనిచేత చర్మము తెలుపౌను. ఈ ౨. తెల్లకుష్ఠుపేళ్లు. తెల్లపులుము.

* దుర్నామకార్శసీ. ౫౪

పాపరోగత్వేన ప్రసిద్ధతయా దుష్టం నామాస్యేతి దుర్నామకం- ప్రసిద్ధమైనపాపరోగ మౌటచేత దుష్టమైనపేరు గలది. ౧. అరివత్ ప్రాణినం శ్యతి తనూకరోతీతి అర్శః. స. న. శో తనూకరణే. శత్రువువలె ప్రాణి నల్పముగాఁ జేయునది. రూపమియర్తి ఉద్గచ్ఛతీతి అర్శః- రూపమును జెఱుచునది. ఈ ౨ మూలవ్యాధిపేళ్లు.

* ఆనాహస్తు నిబంధ స్స్యాత్-

ఆనహ్యతే నిబధ్యతే విణ్మూత్రమనేనేతి ఆనాహః. నిబంధశ్చ. ణహ బంధనే; బధ బంధనే. మలమూత్రములు దీనిచేత కట్టఁబడును. పా. విబంధః. ఈ ౨ మలమూత్రనిర్బంధముపేళ్లు. ఇరువాయిగట్టుట.

* గ్రహణీరు క్ప్రవాహికా,

దీపనాగ్ని మాంద్యకరత్వేన భుక్తాన్నాదికం గృహ్ణాతి స్థాపయతీతి గ్రహణీ, గ్రహణీ చ సా రుక్చ గ్రహణీరుక్. గ్రహ ఉపాదానే. అగ్నిమాంద్యకరమైన భుజించినయన్నపానాదుల నట్లే నిలుపునది. ౧. మలం ప్రవహతి ప్రవాహికా. వహ ప్రాపణే. మలమును బ్రవహింపఁ జేయునది. ఈ ౨ గ్రహణిపేళ్లు.

* ప్రచ్ఛర్దికా వమిశ్చ స్త్రీ పుమాంస్తు వమథు స్సమాః. ౫౫

ప్రచ్ఛర్ద త్యనయా ప్రచ్ఛర్దికా. వమ త్యనయా వమిః. ఇ. సీ. పా. వమీ. ఈ. సీ. వమథుశ్చ. ఉ. పు. ఛర్ద వమనే; టు వము ఉద్గిరణే. దీనిచేత భుజించిన యన్నాదులు వాంతియగును. ఈ ౩ క్రక్కుట.

* వ్యాధిభేదా విద్రధిః స్త్రీ జ్వర మేహ భగన్దరాః,
(శ్రీపదం పాదవల్మీకం కేశఘ్నం త్విన్ద్రలుప్తకమ్,)

విద్రాతి కుత్సాం గచ్ఛతి పుమా నితి విద్రధిః. సీ. ద్రా కుత్సాయాంగతౌ. దీనిచేత పురుషుఁడు కుత్సితత్వమును బొందును. వివిద్రవో ధీయతే అస్మిన్నితి విద్రధిః. డు ధాఞ్ ధారణపోషణయోః.

దీనియందు నానావిధ మైనద్రవము ధరింపఁబడును. కడుపులోపలఁ బుట్టు బల్లగడ్డ. "దోషా అస్థిగతా ధాతూ౯ దూషయిత్వా త్వగా దికా౯, జనయన్తి దృఢం శోషం వృత్తం వాప్యథవాయతమ్. సావిద్రధి రితి ఖ్యాతా దుశ్చికిత్సా మహారు" జేతి. ౧. జ్వరయతీతిజ్వరః. జ్వర రోగే. పీడించునది. ఇది జ్వరము. ౧. మేహయతే మూత్రయతే భృశమనేనేతి మేహః. మిహ సేచనే. దీనిచేత మిక్కిలి మూత్రము గలుగును. ఇది ప్రమేహము. ౧. భగం గుదసమీపదేశం దారయతి భగందరః. దౄ విదారణే గుదసమీపమును జీల్చునది. చూడఁగానిచోటఁ బుట్టు భగందర మనువ్రణము. వ్యాధిభేదముల పేళ్లు.

* అశ్మరీ మూత్రకృచ్ఛ్రం స్యాత్-

శుక్లమూత్రాదికమేవ ఘనీభూతత్వేన అశ్మవ దవస్థానా దశ్మే త్యుచ్యతే. అశ్మానం రాతి దదాతీతి అశ్మరీ. ఈ. స్త్రీ. రా. దానే. శుక్ర మూత్రములే ఘనీభూతములై రాయివలె నుండును గనుక అశ్మ యనంబడును. అశ్మ నిచ్చునది అశ్మరి. ౧. మూత్రవిస్రవణకాలే కృచ్ఛ్రం కష్ట మస్యేతి మూత్రకృచ్ఛ్రం-మూత్రము విడుచునప్పుడు ప్రయాసము దీనియందుఁ గలదు. ఈ ౨ మూత్రకృచ్ఛ్రము పేళ్లు. కొందఱు అశ్మరి యనఁగా మూత్రద్వారమందు ఱాయి పెరుగుట. మూత్రకృచ్ఛ్రమనఁగా మూత్రనిర్బంధమాత్రము. అని ప్రత్యేకవ్యాధు లందురు.

* పూర్వే శుక్రావధే స్త్రిషు. ౫౬

ఇతఃపరం వక్ష్యమాణశుక్రశబ్దా త్పూర్వే రోగహార్యాదిశబ్దా అభిధేయానుసారేణ త్రిషు లింగేషు వర్తంతే- ఇఁకమీఁద శుక్రశబ్దము వఱకుగలశబ్దము లన్నియు 3 లింగములయందును వర్తించును.

* రోగహా ర్యగదఙ్కారో భిష గ్వైద్యౌ చికిత్సకే,

రోగం హరతి తాచ్ఛీల్యేన రోగహారీ. న. త్రి. హృఞ్ హరణే. రోగమును హరించుస్వభావముగలవాఁడు. ౧. అగద మరోగం కరోతి ప్రాణిన మిత్యగదంకారః- ప్రాణిని రోగములేనివానిఁగాఁ జేయువాఁడు. ౨. భిషజ్యతి భిషక్. జ. భిషజ్ చికిత్సాయాం. చికిత్సచేయువాఁడు. 3. విద్యామాయుర్వేదమధీతే వేత్తి వా వైద్యః-ఆయుర్వేదమును జదివినవాఁడు గాని యెఱిఁగినవాఁడు గాని వైద్యుఁడు. ౪. చికిత్సతి చికిత్సకః.

చికిత్సచేయువాఁడు. ఈ ౫ వైద్యుని పేళ్లు.

* వార్తో నిరామయః కల్య ఉల్లాఘో నిర్గతో గదాత్. ౫౭

వృత్తిః పునర్జీవనమస్యాస్తీతి వార్తః. వృత్తి యనఁగా మరల బ్రతుకుట; అదిగలవాఁడు. ౧. నిర్గతః ఆమయాదితి నిరామయః. వ్యాధి వలనఁ బాసినవాఁడు. ౨. అరోగతయా కలాసు సాధుః కల్యః. రోగము లేకపోవుటచేత కళలయం దొప్పెడువాఁడు. 3. ఉల్లాఘతి సమర్థో భవతి ఉల్లాఘః. లాఘృ సామర్థ్యే. సమర్థుఁ డైనవాఁడు. ఈ ౪ రోగము తీఱిన వాని పేళ్లు. మొదటి 3 రోగములేనివాని పేళ్లని కొందఱు.

* గ్లాన గ్లాస్నూ ఆమయావీ వికృతో వ్యాధితోఽపటుః,
ఆతురోఽభ్యమితోఽభ్యాన్తః-

గ్లాయతి స్మ గ్లానః. గ్లాస్నుశ్చ. ఉ. పు. గ్లై హర్షక్షయే. గ్లాని నొందినవాఁడు. ౧, ౨. ఆమయోఽస్యాస్తీత్యామయావీ. న. పు. వ్యాధిగలవాఁడు. 3. కార్శ్యాదినా పూర్వావస్థాపేక్షయా విరుద్ధః వికృతః. కార్శ్యాదులచేత పూర్వావస్థకంటె వికృతమైయుండువాఁడు. ౪. వ్యాధిస్సంజాతోఽస్య వ్యాధితః. వ్యాధి గలవాఁడు. ౫. న పటుః అపటుః. పటువుగానివాఁడు. ౬. ఆతుర స్సంభ్రమోఽస్యాస్తీత్యాతురః. ఆఙ్ త్వరా సంభ్రమే. అంతట వేగిరముగలవాఁడు. ౭. అభితస్సర్వతః అమతి రోగేణ అభ్యమితః, అభ్యాంతశ్చ. అమ రోగే. రోగముచేతఁ బీడింపఁబడువాఁడు. ఈ ౯ తెవులు గలవాని పేళ్లు. గ్లానగ్లాస్నుశబ్దములు ౨ చిక్కిన వాని పేళ్లని కొందఱు.

* సమౌ పామన కచ్ఛురౌ. ౫౮

పామాస్యాస్తీతి పామనః. కచ్ఛూరస్యాస్తీతి కచ్ఛురః. పామ యన్నను కచ్ఛువన్నను గజ్జి; అది గలిగినవాఁడు పామనుఁడు, కచ్ఛురుఁడు. ఈ ౨ గజ్జిగలవాని పేళ్లు.

* దద్రుణో దద్రురోగీ స్యాత్-

దరిద్రయతి దద్రుః. సా స్యాస్తీతి దద్రుణః. దద్రురోగీ చ. న. పు. దుర్గతిని బొందించునది గనుక దద్రువనఁగా కుష్ఠభేదము; అది గలవాఁడు. ఈ ౨ దద్రు వనుకుష్ఠరోగము గలవాని పేళ్లు.

* అర్శోరోగయుతోఽర్శసః,

అర్శోరోగయుతః అర్శస ఇత్యుచ్యతే. మూలవ్యాధితోఁ గూడినవాఁడు అర్శసుఁ డనంబడును. అర్శోఽస్యాస్తీతి అర్శసః. ఈ ౧ మూలవ్యాధిగలవానిపేరు.

* వాతకీ వాతరోగీ స్యాత్-

వాతసంజ్ఞికోరోగోఽస్యాస్తీతి వాతకీ. న. పు. వాతరోగీ చ. న. పు. వాతరోగము గలవాఁడు. ఈ ౨ వాతరోగము గలవానిపేళ్లు.

* సాతిసారో ఽతిసారకీ, ౫౯

అతిసార్యతే అనేనేత్యతిసారః. తేన సహ వర్తత ఇతి సాతిసారః, అతిసారరోగోఽస్యాస్తీత్యతిసారకీ. న. పు. మలమును మిక్కిలి వెళ్లించునది గనుక అతిసారమనఁగా రోగవిశేషము; దానితోఁ గూడినవాఁడు. ఈ ౨ అతిసారవ్యాధి గలవానిపేళ్లు.

* స్యుః క్లిన్నాక్షే చుల్ల చిల్ల పిల్లాః క్లిన్నే ఽక్ష్ణి చాప్యమీ,

క్లిన్న మక్షి యస్య సః క్లిన్నాక్షః చుల్లః, చిల్లః, పిల్లః. ౧,౨,3. చుల్లాది శబ్దములు మూఁడును అక్షిరోగముచేతఁగాని, స్వభావముచేతఁగాని తడిసియుండు కన్నులు గలవానియందు వర్తించును. అమీ = ఈ చుల్లాదిశబ్దములు 3 ను, క్లిన్నే అక్ష్ణి చ = తడిసిన కంటియందును వర్తించును. తడిసినకంటియందు ముఖ్యవృత్తిచేతను, తడిసినకన్నులు గలవానియందు ఉపచారముచేతను వర్తించును.

* ఉన్మత్త ఉన్మాదవతి-

ఉన్మద్యతే ఉన్మత్తః. మదీ హర్షగ్లపనయోః. మిక్కిలి మదించినవాఁడు. ఈ ౧ వెఱ్ఱియెత్తినవానిపేరు.

* శ్లేష్మలః శ్లేష్మణః కఫీ. ౬౦

శ్లేష్మాస్యాస్తీతి శ్లేష్మలః, శ్లేష్మణశ్చ. శ్లేష్మము గలవాఁడు ౧, ౨. కఫోఽస్యాస్తీతి కఫీ. న. పు. కఫముగలవాఁడు. ఈ 3 శ్లేష్మవ్యాధిగలవానిపేళ్లు. తేమడతెవులు.

* న్యుబ్జో భుగ్నే రుజా-

న్యుబ్జతే వక్రీభవతీతి న్యుబ్జః. ఉబ్జ ఆర్జవే. వక్రమైనవాఁడు. ౧. రుజా భుగ్నే. వాతము మొదలైన వ్యాధిచేత వక్రమైనవానికిఁ బేరు.

* వృద్ధనాభౌ తుణ్డిల తుణ్డిభౌ,

వృద్ధో నాభిరస్యేతి వృద్ధనాభిః. పు. పొడవైనబొడ్డు గలవాఁడు. ౧. తుండిరున్నతనాభి స్తద్యోగాత్తుండిలః, తుండిభశ్చ. తుండి యనఁగా పొడవైనబొడ్డు; అది గలవాఁడు. ఈ 3 పొడవైనబొడ్డుగలవానిపేళ్లు.

* కిలాసీ సిధ్మలః-

కిలాసమస్యాస్తీతి కిలాసీ. న. పు. సిధ్మమస్యాస్తీతి సిధ్మలః. కిలాసము సిధ్మము అనఁగా సిబ్బెము; అది గలవాఁడు. ఈ ౨ సిబ్బెముగలవానిపేళ్లు.

* అంధో ఽదృక్-

అంధ్యతే వికలీక్రియత ఇతి అంధం, చక్షుః, తద్యోగాత్ అంధః, అంధ దృష్ట్యుపఘాతే - వికలత్వము పొందినది గనుక అంధమనఁగా గ్రుడ్డికన్ను; అదిగలవాఁడు. ౧. అవిద్యమానా దృగస్య అదృక్. శ. పు. చూపులేనివాఁడు. ఈ ౨ గ్రుడ్డివానిపేళ్లు.

* మూర్ఛాలే మూర్త మూర్ఛితౌ. ౬౧

మూర్ఛాస్యాస్తీతి మూర్ఛాలః. మూర్ఛగలవాఁడు. ౧. మూర్ఛతిస్మ మూర్తః. మూర్ఛా మోహసముచ్ఛ్రాయయోః. మోహమును బొందువాఁడు. ౨. మూర్ఛాస్య సంజాతా మూర్ఛితః. మూర్ఛగలవాఁడు. "మూర్ఛాలే కఠినే మూర్త" ఇతివిశ్వప్రకాశః. ఈ3 మూర్ఛగలవానిపేళ్లు.

* శుక్రం తేజో రేతసీ చ బీజవీర్యేన్ద్రియాణి చ,

స్త్రీసందర్శనాదినా శోకతి స్రవతి శుక్రం, శుక గతౌ. స్త్రీసందర్శనాదులచేత జాఱునది. ౧. తేజయతి తనూకరోతి స్రవణానంతరం తేజః. స. న తిజ నిశాతనే. జాఱినమీఁదట కృశునిగాఁ జేయునది. ౨. రియతి స్రవతి రేతః. స. న. రి గతౌ. స్రవించునది. 3. విశేషేణ జాయతే బీజం, జనీ ప్రాదుర్భావే. వబయోరభేదః. విశేషముగాఁ బుట్టునది. ౪. వీరే అక్లీబే సాధు వీర్యం నపుంసకుఁడు కానివానియందుఁ బుట్టునది. ౫. ఇంద్రస్య ఆత్మన ఇద మింద్రియం. ఇంద్రుఁడనఁగా ఆత్మ; తత్సంబంధమైనది. ఇంద్రదైవత్యమితివా ఇంద్రియం. ఇంద్రుఁడే దేవతగాఁ గలది. ఈ ౬ రేతస్సుపేళ్లు.

* మాయుః పిత్తమ్-

మినోతి శిరో భ్రమణేన భువి క్షేపయతీతి మాయుః. ఉ. పు. డు మిఞ్ ప్రక్షేపణే. శిరోభ్రమణముచేత జనమును బడఁద్రొబ్బునది. ౧. పతతి పిత్తం. పత్ ౢ గతౌ. ద్రవరూపమై పడునది. ఈ ౨ పైత్యముపేళ్లు.

* కఫః శ్లేష్మా-

కే శిరసి, కేన జలేన వా ఫలతి కఫః. ఫల నిష్పత్తౌ. శిరస్సునందుఁగాని జలముచేతఁగాని పుట్టునది. ౧. శ్లిష్యతి హృదయాదౌ శ్లేష్మా. న. పు శ్లిష ఆలింగనే. హృదయము మొదలైనదానిం బొందునది. కఫము.

* స్త్రియాం తు త్వగసృగ్వరా. ౬౨

త్వచతి మాంసం వేష్టయతి త్వక్. చ. స్త్రీ. త్వచ సంవరణే. మాంసమును గప్పునది. అకారాంతంబును గలదు. "త్వచవేష్టిత మస్థిపంజరం యది కాయం సమవైషి యోషితాం" అని యశోఘోషుఁడు. ౧. అసృజం రక్తం వృణోతీతి అసృగ్వరా. నెత్తురును గప్పియుండునది. పా. అసృగ్ధరా. ఈ ౨ చర్మము.

* పిశితం తరసం మాంసం పలలం క్రవ్య మామిషమ్,

పింశతి శరీరావయవో భవతీతి పిశితం. పిశ అవయవే. శరీరమునకు అవయవ మగునట్టిది.౧.తరంత్యేతేన కార్శ్యమితి తరసం. తౄ ప్లవనతరణయోః. కార్శ్యమును దీనిచేఁ దరింతురు. ౨. మన్యతే బలకరమితి మాంసం. మన జ్ఞానే. బలకరమని యెఱుఁగఁబడునది. ౩. పాల్యతే దేహ మనేనేతి పలలం. పాల రక్షణే. దీనిచేత దేహము రక్షింపఁబడును. ౪. క్లవ్యతేఽస్మాత్ క్రవ్యం. దీనికి భయపడుదురు. క్లవ భయే. ౫. అమతి రోగయతి ఆమిషం. అమ రోగే రోగమును జేయునది. ౬. మాంసామిషశబ్దములు పుంలింగ నపుంసకములయందుఁ గలవని చాంద్రలిఙ్గానుశాసనము. మాంసముపేళ్లు.

* ఉత్తప్తం శుష్కమాంసం స్యా త్త ద్వల్లూరం త్రిలిఙ్గకమ్. ౬౩

ఊర్ధ్వం తప్యతే అగ్నినా ఆతపేన వా ఉత్తప్తం. తప సంతాపే. అగ్నిచేతఁ గాని ఎండచేతఁ గాని పొడవునఁ గాల్పఁబడునది. ౧. శుష్యతే శుష్కం శుష్కం చ తత్ మాంసం చ శుష్కమాంసం. శుష శోషణే. శోషింపఁబడినమాంసము. ౨. వల్యతే శోషణార్థ మితి వల్లూరం.

అ. త్రి. వల సంవరణే. ఎండించుకొఱకు ఆవరింపఁబడునది. ఈ ౩ ఎండిన మాంసము.

* రుధిరే ఽసృగ్లోహితాస్ర రక్త క్షతజ శోణితమ్,

రుధ్యతే త్వచా రుధిరం. రుధిర్ ఆవరణే. చర్మముచేత కప్పఁబడునది. ౧. అస్యతే త్వగ్భేదేన అసృక్. జ. న. అస్రం చ. అసు క్షేపణే. చర్మము తెగినమాత్రమునఁ బ్రవహించునది. ౨, ౩. లోహితవర్ణత్వాత్ లోహితం. రక్తం చ. ఎఱ్ఱని వన్నెగలది. లోహితము, రక్తము. ౪, ౫. క్షతాజ్జాయత ఇతి క్షతజం. గండివలనఁ బుట్టునది. ౬. శోణితవర్ణత్వాత్ శోణితం. శోణృ వర్ణగత్యోః. ఎఱ్ఱనివన్నెగలది. ఈ ౭ నెత్తురుపేళ్లు.

* వృక్కాఽగ్రమాంసమ్-

వృక్యంతే అద్యంతఇతి వృకాని భక్ష్యాణి. తత్రసాధురితి వృక్కా. వృక ఆదానే. వృకము లనఁగా భక్షింపఁదగినవస్తువులు; అందులో మంచిది. పా. వృక్యా. ఆ. స్త్రీ. వృక్కః. వృక్యః. అ. పు. వృక్కా. న. పు. వృక్యా. న. పు. బుక్క్యతే స్వాదురస ఇతి బుక్కః. అ. పు. బుక్కా. న. పు. బుక్క పరిభాషణే. స్వాదురసమని పలుకఁబడునది. 'అగ్రమాంసే ద్వయోర్వృక్య' ఇత్యమరశేషకారః. 'శోణితాస్రే స్త్రియాం వృక్కా వృక్క' ఇతి రభసః. 'బుక్కో నరాగ్రమాంసే స్యా' దితి వోపాలితః. ౧. అగ్రం చ తత్ మాంసం చ అగ్రమాంసం. శ్రేష్ఠమైనమాంసము. ౨. పెద్దయుసిరికపండు ప్రమాణముగలిగి కొంచెము కోలగానుండి పార్శ్వముననుండు శ్రౌతమందు ప్రసిద్ధమైన వృక్క యనుమాంసము.

* హృదయం హృత్-

హ్రియత ఇతి హృదయం హృచ్చ. ద. స. హృఞ్ హరణే. హరింపఁబడునది. ౧, ౨. హృదయములో పద్మాకారమైయుండు మాంసవిశేషముపేళ్లు. గుండెకాయ. ఇదే హృదయకమల మందురు. వృక్కాదులు ౪ గుండెకాయపేళ్ళని కొందఱు.

* మేద స్తు వపా వసా. ౬౪

మిద్యతే స్నిహ్యతే మేదః. స. న. ఞి మిదా స్నేహనే. మెఱుఁగైయుండునది. ౧. ఉప్యతే నాభిసమీపే వపా. టు వప్ బీజసంతానే. నాభిసమీపమందు మొలవఁబడినటు లుండునది.౧.మాంసమనయా స్నిగ్ధం

వసతి వసా. వస నివాసే. దీనిచేత మాంసము మెఱుఁగై యుండును. ౧. హృదయమందుండు మాంసవిశేషముల పేళ్లు. గ్రంథాంతరమున వీనికి ప్రత్యేకభేదములు గలవు.—"మేదో హి సర్వభూతానాం హృదయేఽస్థిషు చ స్థితం, నాభేః సమీపదేశే తు శరీరాంతరవర్తినీ. హస్తమాత్రా పటీరూపా వపాం తాం పరిచక్షతే, శుద్ధమాంసస్య యస్స్నేహః సా వసా పరికీర్తి" తేతి. మేద స్సనఁగా నస్థులయందుండు మెదడు. వప యనఁగా నాభిక్రింద గుడ్డవలె నుండు మాంసపుపొర. వస యనఁగా నన్నిమాంసములలో మేలైన క్రొవ్వు. ఈ 3 ను పర్యాయము లని కొందఱు.

* పశ్చాద్గ్రీవాసిరా మన్యా-

పశ్చాద్గ్రీవాసిరా మన్యేత్యుచ్యతే. పెడతలనుండెడు నరము మన్య యనఁబడును. మన్యత ఇతి మన్యా. మన అవబోధనే. ఎఱుఁగఁబడునది. పెడతలనున్న బోలునరము.

*

నాడీ తు ధమని స్సిరా,

అంతస్సుషిరవత్త్వాత్ నడాఖ్యతృణవ త్తిష్ఠతీతి నాడీ. సీ. నడుమ రంధ్రము గలిగి నడమనుకసవువలె నుండునది. ౧. ధమనీసామ్యాత్ ధమనిః. పా. ధమనీ. సీ. గొట్టమువలె నుండునది. ౨. సినోతి కాయం బధ్నాతి సిరా. షిఞ్ బంధనే. శరీరమును బంధించునది. పా. శిరా. ఈ 3 బోలునరముపేళ్లు.

* తిలకం క్లోమ-

తిలతీతి తిలకం. తిల స్నేహనే. మెఱుఁగై యుండునది. ౧. క్లామ్యతి క్లోమ. న. న. క్లము గ్లానౌ. వాడునది. పా. క్లోమం. ఈ ౨ కడుపులో నొకప్రక్క నెఱ్ఱనై యుండుమాంసవిశేషముపేళ్లు. నీరుతిత్తి యని కొందఱు.

* మస్తిష్కం గోర్దమ్-

మస్తం శిరోదేశ మిష్యతి మస్తిష్కం. ఇష గతౌ. శిరస్సును బొంది యుండునది. ౧. గూర్యతే గురతేవా గోర్దం. గురీ ఉద్యమనే. యత్నించునది. ఈ ౨ మెదడుపేళ్లు.

*

కిట్టం మలోఽస్త్రియామ్. ౬౭

కిటతి నిర్గచ్ఛతీతి కిట్టం. కిట గతౌ. నవద్వారములనుండి వెడలు

నది. ౧. మలతే ధారయతి దేహం మలః. అ. ప్న. మల మల్ల ధారణే. దేహమును ధరించునది. ఈ ౨ విణ్మూత్రములు మొదలైన దేహమలము పేళ్లు. తే ద్వాదశ. తదుక్తం - "వసా శుక్ర మసృఙ్మజ్జా కర్ణ విణ్మూత్ర విణ్ణఖాః, శ్లేష్మాశ్రు దూషికా స్వేదా ద్వాదశైతే మలా నృణా" మితి. క్రొవ్వు, రేతస్సు, నెత్తురు, మెదడు, గులిమి, మూత్రము, విష్ఠ, చీమిడి, తెమడ, కన్నీరు, కంటిపుసి, చెమట అని మలములు పండ్రెండు.

* అన్త్రం పురీతత్-

అమ్యతే సంభజ్యతే భుక్తాన్నాదిక మనేనేతి అంత్రం. అమ గత్యాదిషు. భుజించిన యన్నాదులు దీనిచేత నేర్పఱచఁబడును. పా. అంత్రం. ౧. పురీం దేహం తనోతి పురీతత్. త. స్న. తను విస్తారే. పురి యనఁగా శరీరము; దానిని విస్తరింపఁజేయునది. ఈశబ్దము స్త్రీలింగ మని కొందఱు. ఈ ౨ పేగులపేళ్లు.

*

గుల్మస్తు ప్లీహా పుంసి-

గుడ్యతే ప్రకోపాదినా రక్ష్యత ఇతి గుల్మః. గుడ రక్షణే. ప్రకోపాదులచేత రక్షింపఁబడునది. ౧. ప్లీహాతి కదాచి దుద్రిక్తః ప్రదేశాంతరం గచ్ఛతి ప్లీహా. న. పు. ప్లిహ గతౌ. ఒకానొకప్పుడు ఉద్రిక్తమై మఱియొకచోటికిఁ బోవునది. ఈ ౨ హృదయములో నెడమదిక్కునఁ బచ్చనై యుండు మాంసవిశేషముపేళ్లు.

*

అథ వస్నసా,

స్నాయుః స్త్రియామ్-

వస్తేఛాదయతి దేహం వస్నసా. వస ఆచ్ఛాదనే. దేహమును గప్పుకొనియుండునది. పా. స్నసా. "స్నసా స్నాయుశ్చ కథితా" ఇత్యమరమాలాయాం. ౧. స్నాతి సదా ఆర్ద్రీభవతి స్నాయుః. సీ. ష్ణా శౌచే. ఎప్పుడును ఆర్ద్రమైయుండునది. ఈ ౨ సన్నపు నరములపేళ్లు.

*

కాలఖణ్డ యకృతీ తు సమే ఇమే. ౬౮

ఖండం మాంసఖండం. కాలంచ తత్ ఖండంచ కాలఖండం. నల్లని మాంసఖండము. ౧. క్లోమ్నో ద్వితీయమాత్మానం కరోతీతి యకృత్. త. న. క్లోమమనెడు మాంసముకంటె తన్ను రెండవదానిఁగా జేసికొను నది. ఈ౨ కడుపులో కుడిదిక్కున నల్లనై యుండు మాంసవిశేషముపేళ్లు.

* సృణికా స్యన్దినీ లాలా-

సరతి స్రవతి సృణికా. పా. సృణీకా. ౧. స్యందతీతి స్యందినీ. సీ. స్యందూ ప్రస్రవణే. జాఱునది. ౨. విరుద్ధలక్షణయా లలతి లాలా విలాసే. విరుద్ధలక్షణచే నింపైనది. ఈ ౩ నోటిజొల్లుపేళ్లు. చొంగ.

* దూషికా నేత్రయో ర్మలమ్,

నేత్రే దూషయతీతి దూషికా. దుష వైకృత్యే. కన్నులను వికృతముగాఁజేయునది. పా. దూషీకా-"దూషీకాపటలనిరుద్ధలోచనాంతా దుర్గంధా బహుళమలోపలిప్తగాత్రే" తి గోపదత్తః-"ఆః కీదృగత్రిముని లోచన దూషికాయాం పీయూషదీధితిరితి గ్రథితోఽనురాగ" ఇతి మురారిః-"నాసామలం తు శింఘాణం శింజూషం కర్ణయోర్మల" మిత్యధికపాఠః. ఈ ౧ కంటిపుసిపేరు.

* మూత్రం ప్రస్రావః-

మూత్రయతి ప్రస్రవతి మూత్రం, ప్రస్రావశ్చ. మూత్ర ప్రస్రవణే. స్రు స్రవణే. జాఱునది. ఈ ౨ మూత్రముపేళ్లు.

* ఉచ్చారావస్కరౌ శమలం శకృత్. ౬౭
పురీషగూథే వర్చస్క మస్త్రీ విష్ఠా విషౌ స్త్రియౌ,

ఉచ్చార్యతే త్యజ్యతఇతిఉచ్చారః. చర గతౌ. విడువఁబడునది. ౧. అవఅధః క్రియత ఇత్యవస్కరః. డుకృఞ్ కరణే. క్రిందుగాఁజేయఁబడినది. ౨. శామ్యతిశమలం. శము ఉపరమే. నశించునది. ౩. శక్నోతి అనేనకృత్. త. న. శక్ ౢ శక్తౌ. దీనిచేత శక్తుఁడౌను. ౪. పూర్యతే అనేన ఉదరమితి పురీషం. పౄ పాలనపూరణయోః. దీనిచేత నుదరము నిండింపఁబడును. ౫. గూయతే ఉత్సృజ్యత ఇతిగూథం. గు పురీషోత్సర్గే. విడువఁబడునది. ౬. వృజ్యత ఇతి వర్చస్కం. అ. ప్న. వృజీ వర్జనే. విడువఁబడునది. ౭. వితిష్ఠతి నాభేరధః విష్ఠా. ష్ఠాగతి నివృత్తౌ. నాభిక్రింద నుండునది. ౮. విశతి నాభేరధః విట్. ష. సీ. విశ. ప్రవేశనే. నాభిక్రిందఁ బ్రవేశించునది. శకారాంతస్త్రీలింగమును గలదు. ఈ ౯ అమేధ్యముపేళ్లు.

* స్యాత్ కర్పరః కపాలోఽస్త్రీ-

భారధారణాయ కల్పతే సమర్థో భవతి కర్పరః. కృపూ సామర్థ్యే. భారమును ధరించుటకొఱకు సమర్థమైనది. ౧. కం శిరః పాలయతి

కపాలః. అప్న. శిరస్సును రక్షించునది. ఈ ౨ తలయెముకతునకపేళ్లు.

* కీకసం కుల్య మస్థి చ. ౬౮

కీతిశబ్దం కుర్వన్ కసతి చలతీతి కీకసం. కస గతౌ. కి యనెడు శబ్దమును జేయుచు చలించునది. ౧. కోలతి సంస్త్యాయతి కుల్యం. కుల సంస్త్యానే. కూడుకొనియుండునది. ౨. అస్యతే త్యజ్యత ఇత్యస్థి. ఇ. స. అసు క్షేపణే. విడువఁబడునది. ఈ ౩ ఎముకపేళ్లు.

* స్యాచ్ఛరీరాస్థ్ని కఙ్కాలః-

కం జలం స్వాభ్యన్తరేణ కాలయతి ప్రేరయతి కంకాళః. కల కిల క్షేపే. జలమును తనలోనికిఁ బ్రేరేపించునది. డొక్కపేరు. ౧. చర్మమాంసరహితమై ఒకటితో నొకటి కూడుకొనియున్న ఒడలియెముకల సముదాయము.

* పృష్ఠాస్థ్ని తు కశేరుకా,

కే వాయుశ్శేతేఽత్ర కశేరుకా. శీఙ్ స్వప్నే. వాయువు దీనియందుండును. ఈ ౧ వెన్నెముకపేరు.

* శిరోఽస్థని కరోటిః స్త్రీ-

కం వాయుం రోటతే కరోటిః. రుట దీప్తౌ, ప్రతిఘాతే. వాయువు నడ్డపెట్టునది. ఈ ౧ తలపుఱ్ఱె.

* పార్శ్వాస్థని తు పర్శుకా. ౬౯

స్పృశ్యతే శయనాదినేతి పర్శుకా. స్పృశసంస్పర్శనే. శయనాదులచేత స్పృశింపఁబడునది. ౧. "జంఘాస్థని నళం ప్రోక్తం నళకంచద్వయోరుభా" విత్యధికపాఠః. ప్రక్కయెముక.

* అఙ్గం ప్రతీకోఽవయవోఽపఘనః-

అఙ్గతి చలతి అఙ్గం. అగి గతౌ. చలించునది. ౧. ప్రత్యేత్యన్యోన్యమాభిముఖ్యేన గచ్ఛతీతి ప్రతీకః. ఇణ్ గతౌ. అన్యోన్యమభిముఖముగా నుండునది. ౨. అవయౌతి మిథో మిశ్రీభవతి అవయవః. యుమిశ్రణే. అన్యోన్యము కూడియుండునది. ౩. అపహన్యత ఇత్యపఘనః. హన హింసాగత్యోః. పీడింపఁబడునది. ౪. కరచరణాద్యవయవములపేళ్లు.

*

అథ కళేబరమ్,

* గాత్రం వపుః సంహననం శరీరం వర్ష్మ విగ్రహః. ౩౦
కాయో దేహః క్లీబపుంసోః స్త్రియాం మూర్తి స్తను స్తనూః,

ఆదానాద్యుపయోగితయా కళే కరే బరం వరం కళేబరం. రళయోర్వబయోశ్చాభేదః- పుచ్చుకొనుట మొదలైనక్రియల కుపయోగించుటచేత హస్తమందు శ్రేష్ఠమైనది. కల్యతే ఆద్రియత ఇతి వా కళేబరం. కల సంఖ్యానే. ఆదరింపఁబడునది. ౧. గాతే గచ్ఛతీతి గాత్రం. గాఙ్ గతౌ. పోవునది. ౨. ఉప్యతే ప్రాక్కర్మభిరితి వపుః. టు వప్ బీజసంతానే. పూర్వకర్మములచేతఁ బుట్టింపఁబడునది. ౩. సంహన్యన్తే సంబధ్యన్తే అఙ్గాన్యత్రేతి సంహననం. హన హింసాగత్యోః. అవయవములు దీనియందుఁ గూడియుండును. పృథివ్యాదిపంచభూతాని సంఘ్నన్తి సంహతాని భవన్త్యత్రేతి సంహననం. పృథివ్యాదిపంచభూతములు దీనియందుఁ గూడియుండును. ౪. శీర్యత ఇతి శరీరం. శౄ హింసాయాం. నశించునది. ౫. వృష్యత ఇతి వర్ష్మ. న. న. వృషు సేచనే. తడుపఁబడినది. ౬. విశేషేణాత్మనా గృహ్యత ఇతి విగ్రహః. గ్రహ ఉపాదానే. విశేషముగా ఆత్మచేత గ్రహింపఁబడినది. ౭. చీయతే అవయవైరితి కాయః. చిఞ్ చయనే. అవయవములచేత కూర్పఁబడునది. ౮. దిహ్యతే అన్నరసేనేతి దేహః. అ. పు. దిహ ఉపచయే. అన్నరసాదులచేత వృద్ధిబొందింపఁబడునది. ౯. మూర్ఛతి సముచ్ఛ్రితో భవతీతి మూర్తిః. స్త్రీ. మూర్ఛా మోహసముచ్ఛ్రాయయోః. ఉన్నతమగునది. ౧౦. తన్యతే ఆహారేణ తనుః. ఉ. స్త్రీ. తనూశ్చ. ఊ. స్త్రీ. తనువిస్తారే. ఆహారముచేత విస్తారము చేయఁబడునది. తనుశబ్దము నకారాంత నపుంసకంబును గలదు. 'తను షేతనుషేక' మితి వాసవదత్తా. ఈ ౧౨ శరీరముపేళ్లు.

* పాదాగ్రం ప్రపదమ్-

పాదస్య అగ్రం పాదాగ్రం- పాదముకొన. ౧. పదస్య ప్రారంభః ప్రపదం. పదముయొక్క ప్రారంభము. ఈ ౨ మీఁగాళ్లు.

* పాదః పదఙ్ఘ్రి శ్చరణోఽస్త్రియామ్. ౩౧

పద్యతే అనేనేతి పాదః. పచ్చ. ద. పు. పద గతౌ. దీనిచేతఁ బోదురు. ౧, ౨. అఙ్గతి గచ్ఛత్యనేన అంఘ్రిః. పు. అఘి గతౌ. దీనిచేఁ

బోవుదురు. ౩. చరత్యనేన చరణః. అ. పు. చర గతిభక్షణయోః. దీనిచేత సంచరింతురు. ఈ ౪ పాదముపేళ్లు.

* తద్గ్రంథీ ఘుటికే గుల్ఫౌ-

ఘోటతే పరివర్తతే ఘుటికా. ఘుట పరివర్తనే. చుట్టువాఱియుండునది. ౧. అభిఘాతాద్గుల్యతే రక్ష్యత ఇతి గుల్ఫః. గుడ రక్షాయాం. అభిఘాతమువలన రక్షింపఁబడునది. ఈ ౨ పాదముల పార్శ్వములయందలి బుడుపులపేళ్లు. చీలమండ.

* పుమా న్పార్ష్ణి స్తయోరధః,

పారయతి గమనం పార్ష్ణిః. పు. పార తీర కర్మసమాప్తౌ. గమనమును నెఱవేర్చునది. పార్ష్ణి అని స్త్రీలింగంబును గలదు. 'పార్ష్ణేవ ప్రోషితాసుం దనుసుత మవతా త్కుర్వతీ పార్వతీ నః' పార్ష్ణిః స్త్రీపుంసయోః 'పాదమూలే స్యా' దితి నిఘంటు. ఈ ౧ మడమ.

* జఙ్ఘాతు ప్రసృతా-

జాయత ఇతి జంఘా. జనీ ప్రాదుర్భావే. పుట్టునది. ౧. ప్రసరతీతి ప్రసృతా- సృ గతౌ. వృద్ధిఁబొందునది. ఈ ౨ పిక్కపేళ్లు.

* జానూ రుప ర్వాష్ఠీవ దస్త్రియామ్. ౩౨

జాయతే జంఘోరుసంధిభాగ ఇతి జాను. ఉ.న.ప.పుం. జనీ ప్రాదుర్భావే. తొడపిక్కలసందునఁ బుట్టునది. 'జాను మప్యస్య మృద్నియాత్.' అని సుశ్రుతప్రయోగము. ౧. ఊర్వోః పర్వ ఊరుపర్వ. న. స. తొడలయొక్క కనుపు. ౨. అస్థ్యత్రాస్తీతి అష్ఠీవత్. త. పు. ఎముకగలది. ఈ ౩ మోఁకాలిపేళ్లు.

* సక్థి క్లీబే పుమా నూరుః-

సజతే సంగచ్ఛతీతి సక్థి. షంజ సంగే. కూడుకొనియుండునది. ౧. ఊర్ణూయతే వస్త్రేణేతి ఊరుః. ఉ. పు. ఊర్ణుఞ్ ఆచ్ఛాదనే. వస్త్రముచేఁ గప్పఁబడునది. ఈ ౨ తొడపేళ్లు.

* తత్సంధిః పుంసి వఙ్క్షణః,

వంకతే ఉపవేశసమయే కించిత్కుటిల మాపద్యత ఇతి వంక్షణః.

వకి కౌటిల్యే. కూర్చుండునపు డించుక కుటిలత్వమును బొందునది. ఈ ౧ తొడలు పిఱుదులు వీనియొక్కసంధి. గజ్జలు.

* గుదం త్వపానం పాయు ర్నా-

గువతి పురీషముత్సృజతీతి గుదం. గు పురీషోత్సర్గే. మలమును విడుచునది. ౧. అపానతి అధోవాయు ముత్సృజతి అపానం. అన ప్రాణనే. అధోవాయువును విడుచునది. ౨. పాతి మలోత్సర్జనేన పాయుః. ఉ. పు. పా. రక్షణే. మలమును విడుచుటచేత రక్షించునది. ఈ ౩ గుద స్థానము పేళ్లు.

* వస్తి ర్నాభే రధో ద్వయోః. ౨౩

వసతి మూత్రాదికమత్రేతి వస్తిః. ఇ. ప్న. వస నివాసే. మూత్రాదికము దీనియందుండును. ఈ ౧ బొడ్డుక్రింది పొత్తికడుపు.

* కటో నాశ్రోణిఫలకమ్-

కట్యతే ఆవ్రియతే వస్త్రాదినేతి కటః. కటే వర్షావరణయోః. వస్త్రాదులచేఁ గప్పఁబడునది. ౧. ఫలకాకృతిః శ్రోణిః శ్రోణిఫలకం. పలకవలెనుండెడు శ్రోణి. ఈ ౨ మొలపేళ్లు.

* కటి శ్శ్రోణిః కకుద్మతీ,

కట్యతే కటిః. సీ. పా. కటీ. సీ. కప్పఁబడునది. ౧. శ్రోణతి సంగచ్ఛతే శ్రోణిః. సీ. పా. శ్రోణీ. సీ. శ్రోణృ సంఘాతే. సంహతమైయుండునది. ౨. శ్రోణిపార్శ్వదేశో మాంసలతయా కకుదాకారత్వాత్ కకు దిత్యుచ్యతే. తదో్యగాత్ కకుద్మతీ. సీ. మూఁపురమువలె బలిసియుండు శ్రోణిపార్శ్వముగలది. ఈ ౩ పిఱుదులపేళ్లు. ఈకను మొలపేళ్లనికొందఱు.

* పశ్చా న్నితంబః స్త్రీకట్యాః-

సురతసమ్మర్దేన నితరాం తామ్యతి నితంబః. తము గ్లానౌ. సురతసమ్మర్దముచేత మిక్కిలి గాసిఁబొందునది. ఈ ౧ స్త్రీలమొలకు వెనుకనున్నప్రదేశము. పిఱుఁదు.

* క్లీబే తు జఘనం పురః. ౨౪

హన్యతే పురుషేణ తాడ్యత ఇతి జఘనం. హన హింసాగత్యోః. పురుషునిచేత పీడింపఁబడునది. ౧, స్త్రీలమొలముందరిచోటు. మడికట్టు.

* కూపకౌ తు నితమ్బస్థౌ ద్వయహీనే కుకున్దరే,

యౌ కూపకౌ పృష్ఠవంశాదధోగతౌ తే కుకుందరే ఇత్యుచ్యేతే. పిఱుఁదులమీఁదనుండు గుంటలు కుకుందరము లనంబడును. కు ఈషత్ కుం నితంబభూమిం దృణీత ఇతి కుకుందరే. అ. న. ద్వివచనము. ఇంచుకంత నితంబభూమిని భిన్నముగాఁజేయునది. ఆఁడుదాని పిఱుఁదుల మీఁదిగుంటలు.

* స్త్రియాం స్ఫిచౌ కటిప్రోథా-

స్ఫాయేతే స్ఫిచౌ. చ. సీ. ప. జ. సీ. స్ఫాయీ వృద్ధౌ. వృద్ధిఁ బొందునది. కట్యాః ప్రోథౌ మాంసపిండౌ కటిప్రోథౌ. అ. పు. కటియొక్క మాంసపిండములు. ఈ ౨ పిఱుఁదులమీఁది యున్నతప్రదేశముల పేళ్లు.

* ఉపస్థో వక్ష్యమాణయోః. ౨౫

ఉప సమీపే తిష్ఠతీత్యుపస్థః. స్థా గతినివృత్తౌ. పరస్పరము సమీపమందుండునవి. ౧. ముందరఁ జెప్పఁబడు రెంటియందును ఉపస్థశబ్దము వర్తించును.

* భగో యోని ర్ద్వయోః-

భజ్యతే పురుషైరితి భగః. భజి సేవాయాం. పురుషులచే నాశ్రయింపఁబడునది. ౧. యౌతి శిశ్నేన యోనిః. అ. ప్న. యు మిశ్రణే. శిశ్నముతోఁ గూడుకొనినది. ఈ ౨ యోని (స్త్రీ యుపస్థము) పేళ్లు.

* శిశ్నో మేఢ్రో మేహన శేఫసీ,

శ్లిష్యతి భగేన శిశ్నః. శ్లిష ఆలింగనే. భగముతోఁ గూడినది. ౧. రేతసా భగం మేహతి మేఢ్రః. మేహనం చ. మిహ సేచనే. రేతస్సుచేత భగమును దడపునది. ౨, ౩. రేతసః స్రావేణ శేతే శేఫః. స. న. శీఙ్ స్వప్నే. రేతస్సుపడినమీఁదట నిద్రించునది. అకారాంతంబును గలదు. శిశ్నముపేళ్లు.

* ముష్కోఽణ్డకోశో వృషణః-

ముష్ణాతి గోపాయతి రేత ఇతి ముష్కః. ముష స్తేయే. రేతస్సును దాఁచునది. ౧. అండయోః కోశః అండకోశః. అండములయొక్క కూటమి. అండః. కోశః. అని రెండుపేళ్లని కొందఱు. ౨. వర్షతి రేత ఇతి వృషణః. వృషు సేచనే. రేతస్సును గురియునది. ఈ ౩ వృషణముల పేళ్లు.

* పృష్ఠవంశాధరే త్రికమ్. ౨౬

పృష్ఠవంశాధరే త్రికం. పృష్ఠవంశమనఁగా వీఁపుయెముక. దానికి దిగువనున్న ప్రదేశము త్రికమనంబడును. త్రయాణాం ఊరుద్వయపృష్ఠాస్థీనాం సమాహారస్త్రికం. తొడలు రెండును వీఁపుయెముకయు నీమూఁటి యొక్క కూటమిగనుక త్రికము. ౧. వెన్నెముక దిగువనున్న చోటు.

* పిచణ్డకుక్షీ జఠరోదరంతున్దమ్-

పచతి అన్నం స్వగతాగ్నినా పిచండః. తనయందుండెడు అగ్ని చేత అన్నమును బక్వము సేయునది.అపిచమత్యాహార మితివా పిచండః. చము అదనే. ఆహారమును భక్షించునది. ౧. కుష్యతే బహిష్క్రియతే మలమస్మాదితి కుక్షిః. పు. కుష నిష్కర్షే. దీనివలన మలము బయలు వెల్లింపఁబడును. ౨. జన్యతే గర్భోఽస్మిన్నితి జఠరం. జనీ ప్రాదుర్భావే. దీని యందు గర్భము పుట్టింపఁబడును. 3. ఉదయ త్తిగర్భోఽస్మాదితి ఉదరం. ఋ గతౌ. దీనివలన గర్భము ప్రకాశమౌను. ౪. తుద్యతే అజీర్ణాదినా తుందం. తుద వ్యథనే. అజీర్ణాదులచేత వ్యథపెట్టఁబడునది. ౫. జఠరాది శబ్దములు 3 ను సమాహారద్వంద్వము. కడుపుపేళ్లు.

*

స్తనౌ కుచౌ,

స్తనతి బాల ఆభ్యా మితి స్తనౌ. అ. పు. స్తన శబ్దే. వీనిকొఱకు బాలుఁడు మొఱపెట్టును. ౧. కుచ్యతే కామినా నఖైః కుచౌ. అ. పు. నాయకునిగోళ్లచే గిల్లఁబడునవి. ఈ ౨ చన్నులపేళ్లు.

* చూచుకం తు కుచాగ్రం స్యాత్-

చూచు ఇతి కాయతి బాలేన పీయమానమితి చూచుకం. కై శబ్దే. బాలునిచేత పానము చేయఁబడుచున్నదై చూచు అని పలుకునది. ౧. కుచయోరగ్రం కుచాగ్రం. కుచములయొక్క అగ్రము. ఈ ౨ చనుమొనలు.

*

న నా క్రోడం భుజాన్తరమ్. ౭౭

క్రోడతీతి క్రోడం. అ. స్న. క్రుడ ఘనత్వే. ఘనమైనది. ౧. భుజయో రంతరం భుజాంతరం. భుజములయొక్క నడుము. ఈ ౨ చేతుల నడుముపేళ్లు.

* ఉరో వత్సం చ వక్షశ్చ-

స్థైర్యమృచ్ఛత్యురః. స. న. ఋ గతౌ. స్థైర్యమును బొందునది.౧.

వస్యతే వస్త్రేణ వత్సం. వస ఆచ్ఛాదనే వస్త్రముచేఁ గప్పఁబడునది. ౨. వక్ష్యతే సురతాదౌ వక్షః. స. న. వక్ష సంఘాతే. సురతాదులయందుఁ గొట్టఁబడినది. ఈ 3 ఱొమ్ముపేళ్లు.

*

పృష్ఠం తు చరమం తనోః,

తనోశ్చరమం పృష్ఠ మిత్యుచ్యతే. శరీరముయొక్క వెనుకటి భాగము పృష్ఠ మనంబడును. పృష్యతే కేశోదకైరితి పృష్ఠః. పృషు సేచనే. తలవెండ్రుకల నీళ్లచేఁ దడుపఁబడునది.

* స్కన్ధో భుజశిరోఽంసోఽస్త్రీ-

కం శిరో దధాతీతి స్కంధః. డు ధాఞ్ ధారణపోషణయోః. శిరస్సును ధరించునది. ౧. భుజస్య శిరోఽగ్రం భుజశిరః. స.న. భుజము యొక్క కొన. ౨. అమ్యతే భారేణ అంసః. అ. ప్న. అమరోగే. భారముచేఁ బీడింపఁబడునది. ఈ 3 మూఁపుపేళ్లు.

*

సంధీ తస్యైవ జత్రుణీ. ౭౮

జాయతే బాహురస్మాత్ జత్రు. ఉ. న. జనీ ప్రాదుర్భావే. దీని నుండి బాహువు పుట్టును. ౧. మూఁపుసంధులు. ఆమూఁపుయొక్కయు ఱొమ్ముయొక్కయు సంధు లని కొందఱు.

* బాహుమూలే ఉభే కక్షౌ-

బాహ్వోర్మూలే బాహుమూలే. అ. న. చేతులయొక్క మొదళ్లు. ౧. కష్యేతే స్వేదేన కక్షౌ. అ. పు. కష హింసాయాం. చెమటచేఁ బీడింపఁబడునవి. ఈ ౨ చంకలపేళ్లు.

*

పార్శ్వ మస్త్రీ తయో రధః,

పూర్యతే అస్థిభి రితి పార్శ్వం. అ.ప్న. పౄ పాలనపూరణయోః. ఎముకలచేత పూర్ణమైయుండునది. ౧. చంకలక్రిందిభాగము. ప్రక్క.

* మధ్యమం చావలగ్నం చ మ ధ్యోఽస్త్రీ-

మధ్యేభవం మధ్యం, మధ్యమం చ. శరీరమునడుమఁ బుట్టినది. అవలగ్యత ఇతి అవలగ్నం లగే సఙ్గే. పూర్వాపరములతోఁ గలియునది. ఈ 3 నడుముపేళ్లు.

*

ద్వౌ పరౌ ద్వయోః. ౭౯

భుజబాహూ ప్రవేష్టో దోః స్యాత్-

ద్వౌ పరౌ ద్వయోః. ఈముందు చెప్పఁబడు భుజబాహుశబ్దములు రెండును స్త్రీలింగ పుంలింగములయందు వర్తించును. భుజ్యతే అన్నాదికమనేనేతి భుజః. భుజపాలనాభ్యవహారయోః. దీనిచేత భుజింపఁబడును ౧. బాహతే అనేన పురుషో వస్తూపాదనాయ ప్రయత్నం కరోతీతి బాహుః. ఉ.పు. బాహృప్రయత్నే. దీనిచేత పురుషుఁడు వస్తువును గ్రహించుటకు యత్నము చేయును. బాధత ఇతి బాహుః బాధించునది. స్త్రీలింగమైనప్పుడు ఆకారాంతము. ౨. ప్రవేష్ట్యతేఽనేన ప్రవేష్టః. వేష్ట వేష్టనే. దీనిచేత చుట్టఁబడును. 3. దమ్యతే అనేన దోః. స. పు. దీనిచేత శిక్షింపఁబడును. దోః దోషా దోషః. సకారాంతనపుంసకము గలదు. దోః, దోషీ, దోంషి. దోషా. 'అకారాంతస్త్రీలింగము. "దోర్దోషా చ భుజో బాహు" రితి ధనంజయః. "బాహా దోషా ప్రవేష్ట" శ్చేతి మంజరీ. "దక్షిణం దోర్నిశాచర" ఇతి కాళిదాసశ్చ. నకారాంతంబును గలదని కొందఱు. ఈ ౪ చేతులపేళ్లు.

*

కఫోణిస్తు కూర్పరః,

కం సుఖం ఫుణతి కరోతి కఫోణిః. ఇ. పు. ఫుణ శుభకర్మణి చ. సుఖమును జేయునది. పా. కఫోణీ. స్త్రీ. 'కఫోణిరనపుంసకం' అని రభసుఁడు. కఫోణిశబ్దము ణకారమధ్యముగాఁ గొందఱు చెప్పుదురు. ౧. పదార్థకర్షణే హఠాత్ కురతి కూర్పరః. కుర శబ్దే. పదార్థములను గొబ్బునఁ దీయునపుడించుక ధ్వనించునది. బు. కుర్పరః. మోఁచేతిపేళ్లు.

* అస్యోపరి ప్రగణ్డ స్స్యాత్

ప్రగణ్యతే సువృత్తతయా ప్రగండః. గణ సంఖ్యానే. వట్రువాటచే లెక్కపెట్టఁబడునది. ఈ ౧ మోఁచేతిమీఁద భుజమూలమువఱకుఁ గలభాగము.

*

ప్రకోష్ఠస్తస్య చాప్యధః. ౮౦

ప్రకృష్యతే ప్రావరణా ద్బహి ర్నిస్సార్యత ఇతి ప్రకోష్ఠః. కుష నిష్కర్షే. కప్పునకు వెలుపలగాఁ దీయఁబడునది. మణికట్టువఱకుఁ గల మోఁచేతిక్రింద ప్రదేశముపేరు. ఈ ౧ ముంజేయిపేరు.

* మణిబన్ధాదాకనిష్ఠం కరస్య కరభో బహిః,

మణిబన్ధో హస్తగ్రంథిః. తమారభ్య కనిష్ఠపర్యన్తం హస్తబహిర్భాగః కరభ ఇత్యుచ్యతే. మణికట్టునుండి చిటికెనవ్రేలిదనుక చేతియొక్క వెలుపలిపార్శ్వము కరభ మనఁబడును. కరే భాతి. కరభః. కరమందుఁ బ్రకాశించునది. ఈ ౧ మణికట్టు మొదలు చిటికెనవ్రేలివఱకు గలచేతివెలుపలిభాగము.

* పఞ్చశాఖ శ్శయః పాణిః-

పఞ్చ శాఖా - అఙ్గుళీరూపా అస్యేతి పఞ్చశాఖః. వ్రేళ్లనెడి యయిదుకొమ్మలుగలది. ౧. స్వకీయ ధనమత్ర శేతే తిష్ఠతీతి శయః. శీఙ్ - స్వప్నే. తనధనము దీనియం దుండును. ౨. పణతి వ్యవహరత్యనేన పాణిః. ఇ. పు. పణ వ్యవహారే స్తుతౌ చ. దీనిచేత నరుఁడు వ్యవహరించును. ఈ 3 మణికట్టునుండి వ్రేళ్లతోఁగూడిన చేతిపేళ్లు.

*

తర్జనీ స్యా త్ప్రదేశినీ. ౮౧

తర్జయం త్యనయా తర్జనీ. స్త్రీ. తర్జ భర్జ సంతర్జనే. దీనిచేత భయపెట్టుదురు. ౧. ప్రదిశతి నిర్దిశత్యనయా ప్రదేశినీ. పా. ప్రదేశనీ. స్త్రీ. దిశ అతిసర్జనే. దీనిచేత నిర్దేశింతురు. ఈ ౨ జుట్టనవ్రేలిపేళ్లు.

* అఙ్గుళ్యః కరశాఖా స్స్యుః-

అఙ్గన్తి అన్యోన్యం అఙ్గుళ్యః. ఈ. స్త్రీ. బహువచనము. అగి గతౌ. పరస్పరము కలసియుండునవి. ఇకారాంతమును గలదు. అకారాంత నపుంసకమును గలదు. కరస్య శాఖా ఇవ కరశాఖాః. హస్తమునకు కొమ్మలవలె నుండునవి. ఈ ౨ సామాన్యముగా వ్రేళ్లపేళ్లు.

*

పుం స్యఙ్గుష్ఠః ప్రదేశినీ, ✓

మధ్యమానామికా చాపి కనిష్ఠా చేతితాః క్రమాత్. ౮౨

అఙ్గే తిష్ఠతీత్యఙ్గుష్ఠః. ష్ఠా గతినివృత్తౌ. అంగమం దుండునది. బొటనవ్రేలు. ౧. ప్రదేశిని ముందు చెప్పఁబడినది. ౧. మధ్యేభవా మధ్యమా. నడుమ నుండునది. నడిమివ్రేలు. ౧. నాస్తి ప్రసిద్ధనామాస్యా అనామికా. ప్రసిద్ధమైన నామము దీనికి లేదు. దర్భవ్రేలు. ౧. అతిశయేన అల్పా కనిష్ఠా. మిక్కిలి చిన్నది. చిటికెనవ్రేలు. ఈ ౧ వరుసగా బొటనవ్రేలిదగ్గఱనుండి అయిదువ్రేళ్లకునుపేళ్లు.

* పునర్భవః కరరుహో నఖోఽస్త్రీ నఖరోఽస్త్రియామ్,

ఛిన్నోఽపి పునర్భవతీతి పునర్భవః. ఛిన్నమైనను మరల మొలచు

నది. ౧. కరే రోహతీతి కరరుహః. రుహ బీజజన్మని ప్రాదుర్భావే - చేతియందు మొలచునది. ౨. న విద్యతే ఖ మింద్రియం స్పర్శజ్ఞాపక మత్ర నఖః. అ. ప్న. స్పర్శజ్ఞాపక మైనయింద్రియము దీనికి లేదు. 3. నఖశబ్దో నఖైకదేశేఽపి. సోఽస్యాస్తీతి నఖరః. అ. ప్న. నఖశబ్దము న ఖైకదేశమందు వర్తించును. ఆనఖైకదేశముగలది. ౪. అరుణునిచేత నఖ రశబ్దము త్రిలింగ మని చెప్పఁబడెను. ఈ ౪ గోళ్ల పేళ్లు.

* ప్రాదేశ తాల గోకర్ణా స్తర్జన్యాదియుతే తతే. ౮౩

ప్రదస్యతే పరిమీయతే ప్రాదేశః. దిశ అతిసర్జనే. పెనువ్రేలు జుట్టనవ్రేళ్లనడిమికొలత. జుత్తెడు. ౧. తలతి ప్రతిష్ఠితే పరిమేయ మస్మి న్నితి తాలః. తల ప్రతిష్ఠాయాం - కొలవఁదగినవస్తువు దీనియందు ప్రతిష్ఠగలిగియుండును. పెనువ్రేలునడిమివ్రేళ్లనడిమికొలత. ౧. గోకర్ణా కృతిరత్రాస్తీతి గోకర్ణః - ఆవు చెవులవంటి ఆకారముగలది. పెనువ్రేలు దర్భవ్రేళ్లనడిమికొలత. ౧. వరుసగా జుట్టనవ్రేలు, నడిమివ్రేలు, దర్భవ్రేలు వీనితోఁగూడి చాఁచఁబడిన బొటిమనవ్రేలిచేతఁ గొలిచిన 3 కొలతల పేళ్లు. దుత్తెళ్లు.

* అఙ్గుష్ఠే సకనిష్ఠే స్యా ద్వితస్తి ర్ద్వాదశాఙ్గుళః,

వితస్యతి హస్తాపేక్షయా ఉపక్షయతే వితస్తిః, తను ఉపక్షయే. హస్తమునుగూర్చి తక్కువైనది. ఈశబ్దము సాహచర్యమునఁ బుంలిం గము. స్త్రీలింగంబును గలదు. "వితస్తిః స్త్రీ కనిష్ఠా చ' అని యమర మాల. ౧. ద్వాదశ అఙ్గుళయః ప్రమాణ మస్య ద్వాదశాఙ్గుళః. పం డ్రెండంగుళముల ప్రమాణము గలది. ఈ ౨ చిటికెనవ్రేలితోఁగూడి పఱ చఁబడిన పెనువ్రేలిచేతఁ గొలిచిన కొలతపేళ్లు. జానెఁడు.

* పాణౌ చపేట ప్రతల ప్రహస్తా విస్తృతాఙ్గుళౌ. ౮౪

విస్తృతాఙ్గుళౌ పాణౌ చపేటాదిత్రయం వర్తతే - చప్యతే-పు త్రాదిస్సాంత్వ్యతే అనేన చపేటః. చప సాన్త్వనే. దీనిచేత పుత్రా దులు ఊరడింపఁబడుదురు. ౧. ప్రసృతం తలమస్యాస్తీతి ప్రతలః-విస్తృత మైన ప్రదేశముగలది. ౧. విస్తృతో హస్తః ప్రహస్తః. విస్తృతమైన హస్తము. ఈ 3 చాఁచినవ్రేళ్లు గలయఱచేతిపేళ్లు.

* ద్వౌ సంహతౌ సంహతల ప్రతలౌ వామదక్షిణౌ,

సంహతం సంఘట్టం లాతీతి సంహతలః. పా. సింహతలః. లా ఆదానే. సంఘట్టమునుబొందునది. ౧. ప్రతతే తలే అత్ర ప్రతలః- చాఁచిన యఱచేతులుగలది. ౨. ఈ ౨ చాఁచినవ్రేళ్లు గలిగి కలుపఁబడిన యెడమ యఱచేతులపేళ్లు.

* పాణి ర్నికుబ్జః ప్రసృతిః-

కుంచితః పాణిః ప్రసృతిరుచ్యతే. వంచఁబడిన యఱచేయి ప్రసృతి యనంబడును. నితరాం కుబ్జా ప్రకృతిరస్య నికుబ్జః. మిగుల నిక్కికియుండు నలవాటుగలది. ౧. ప్రసార్యతే విరుద్ధలక్షణయా సంకు చ్యత ఇతి ప్రసృతిః. చాఁచఁబడినది. అనఁగా విరుద్ధలక్షణచేత ముడువఁ బడినది యనుట. ౨. ఈ ౨ చేర, పుడిసిలిపేళ్లు.

* తౌ యుతా వఞ్జలిః పుమాన్. ౮౪

అఞ్జ్యతే వ్యజ్యతే భక్తిరనేనేతి అఞ్జలిః. ఇ. పు. అఞ్జూ వ్యక్తిమ్ల క్షణకాన్తిగతిషు. దీనిచేత భక్తి వ్యక్తముగాఁ జేయఁబడును. దోసిలి.

* ప్రకోష్ఠే విస్తృతకరే హస్తో-

కఫోణే రధః ప్రకోష్ఠః.తత్ర విస్తృతకరే సతి హస్త ఇత్యుచ్యతే- చాఁచఁబడిన అరచెయ్యిగల మోఁచేతికి దిగువ నున్నప్రదేశము హస్త మనంబడును. హన్యతే అంశుకాదిరనేన హస్తః. హన హింసాగత్యోః. దీనిచేత వస్త్రాదులు కొట్టఁబడును. అనఁగా కొలవఁబడుననుట. ౧. మూర.

* ముష్ట్యా తు బద్ధయా,

స రత్ని స్స్యాత్-

బద్ధయా ముష్ట్యా ఉపలక్షితః స హస్తో రత్నిరుచ్యతే. ముడువఁ బడిన యఱచేయిగల యాహస్తము రత్ని యనంబడును. రమన్తే వ్యవ హారిణోఽనేనేతి రత్నిః. రము క్రీడాయాం. దీనిచేత వ్యవహారులు క్రీడిం తురు. ఈ ౧. పిడిమూర పేరు.

* అరత్ని స్తు నిష్కనిష్ఠేన ముష్టినా. ౮౬

నిష్కనిష్ఠేన నిర్గతకనిష్ఠాఙ్గుళినా ముష్టినా ఉపలక్షితో హస్త అరత్నిరిత్యుచ్యతే-చాఁచినచిటికెనవ్రేలు గల పిడికిలితోఁ గూడినమూర అరత్ని యనంబడును. ఋచ్ఛతి మానసంజ్ఞా మిత్యరత్నిః. ఇ. పు. ఋ

గతౌ. ప్రమాణసంజ్ఞను బొందునది. రత్న్యరత్నిశబ్దములు హస్తశబ్దసాహచర్యమువలనఁ బుల్లింగములు. 'నారత్నిః కఫణౌ హస్తే సప్రకోష్ఠే తతాఙ్గుళే' అని రుద్రుఁడు. స్త్రీలింగమును గలదు. 'రత్న్యరత్నీ స్త్రియాంహస్తౌ బద్ధముష్టితలాంగుళౌ' అని యమరమాల. 'ముష్ట్యాముష్టినా' అని రూపభేదములచేత ముష్టిశబ్దము పుంస్త్రీలింగములయందు వర్తించును.

* వ్యామో బాహ్వోస్సకరయో స్తతయో స్తిర్య గన్తరమ్,

సకరయోః పాణిసహితయోః తిర్యక్తతయోః తిర్యక్ ప్రసారితయో ర్బాహ్వో రన్తరం వ్యామ ఇత్యుచ్యతే. అఱచేతులతోఁ గూడ నడ్డముగా చాచఁబడిన బాహువులయొక్క నడుము వ్యామ మనంబడును. వ్యామీయతే రజ్వ్వాదిక మనేనేతి వ్యామః. మాఙ్ మానే. త్రాఁడు మొదలైనవి దీనిచేత కొలవఁబడును. ౧. బార.

* ఊర్ధ్వవిస్తృతదోఃపాణినృమానే పౌరుషం త్రిషు. ౮౭

ఊర్ధ్వం విస్తృతః ప్రసారితః దోస్సహితః పాణి ర్యస్య తస్య పురుషస్య మానం పౌరుష మిత్యుచ్యతే. మీఁదికి చాచఁబడిన బాహువులతోఁగూడిన అఱచేయిగలపురుషునియొక్క ప్రమాణము పౌరుష మనంబడును. పురుషస్యేదం మానం పౌరుషం. త్రి. పురుషునియొక్క ప్రమాణము. పౌరుషం జలం. పౌరుషస్సేతుః. పౌరుషీ యష్టిః మానిసిచే యెత్తుపాడవు.

* కణ్ఠో గళః

కణతి ధ్వనతి కణ్ఠః. కణ శబ్దే. పలుకునది. ౧. గళత్యనేన గళః. గళ అదనే. దీనిచేత మ్రింగుదురు. ఈ ౨ కుత్తుకపేళ్లు.

* అథ గ్రీవాయాం శిరోధిః కంధరేత్యపి,

గిర త్యనయాఽన్నాదికమితి గ్రీవా. గౄ నిగరణే. దీనిచేత నన్నాదుల మ్రింగుదురు. ౧. శిరో ధీయతేఽస్యామితి శిరోధిః. సీ. డుధాఞ్ ధారణపోషణయోః. దీనియందు శిరస్సు ధరింపఁబడును. ౨. కం శిరో ధారయతి కంధరా. ధృఞ్ ధారణే. శిరస్సును ధరించునది. ఈ 3 మెడపేళ్లు.

* కమ్బుగ్రీవా త్రిరేఖా సా.

సా త్రిరేఖా రేఖాత్రయయుక్తాచే త్కమ్బుగ్రీ వేత్యుచ్యతే - ఆమెడ మూఁడురేఖలు గలదైన కంబుగ్రీవ మనంబడును. కమ్బుతుల్యాగ్రీవా కమ్బుగ్రీవా - శంఖసమమైనమెడ. ౧. మూఁడురేఖలుగలమెడ.

* అవటు ర్ఘాటా కృకాటికా. ౮౮

న వటతి న వేష్టతే అవటుః. వట వేష్టనే. చుట్టువాఱియుండనిది. పుంలింగము. 'అవటుః పురుషే కృకాటికా' అని రత్నకోశము. ౧. శరీరమస్తకయోస్సంధిం ఘటతే ఘాటా. ఘట చేష్టాయాం. శరీరమస్తకములయొక్క సంధిని ఘటించునది. ౨. కృశం శిరోగ్రీవే అటతి వ్యాప్నోతి కృకాటికా. అట గతౌ. శిరస్సును మెడను పొందియుండునది. ఈ 3 పెడతలపేళ్లు.

* వక్త్రాస్యే వదనం తుణ్డ మాననం లపనం ముఖమ్,

ఉచ్యతేఽనేన వక్త్రం. వచ పరిభాషణే. దీనిచేత పలుకఁబడును. ౧. అస్యతే క్షిప్యతే భక్ష్యమత్రేతి ఆస్యం. అసు క్షేపణే. దీనియందు భక్ష్యవస్తువులు వేయఁబడును. ౨. వదత్యనేన వదనం. వద వ్యక్తాయాం వాచి. దీనిచేత పలుకుదురు. 3. తుద్యతే హింస్యతే ఖాద్యమనేనేతి తుణ్డం. తుడి తోడనే. భక్ష్యవస్తువు దీనిచేత పీడింపఁబడును. ౪. అనితి శ్వసత్యనేన ఆననం. అన ప్రాణనే. దీనిచేత బ్రతుకుదురు. ౫. లపంత్యనేన లపనం. లప వ్యక్తాయాం వాచి. దీనిచేతఁ బలుకుదురు. ౬. ఖన్యతే భక్ష్యమనేనేతి ముఖం. ఖను అవదారణే. దీనిచేత భక్ష్యము పీడింపఁబడును. ఈ ౭ ముఖముపేళ్లు. నోరు.

* క్లీబే ఘ్రాణం గన్ధవహా ఘోణా నాసా చ నాసికా. ౮౯

జిఘ్రతి అనేన ఘ్రాణం. న. ఘ్రా గన్ధోపాదానే. దీనిచేత వాసన గ్రహింతురు. ౧. గంధం వహతీతి. గంధవహా. వహ ప్రాపణే. గంధమును వహించునది. ౨. ఘుణతి భ్రమతి గంధగ్రహణాయ ఘోణా. ఘుణ భ్రమణే. భ్రమించునది. ౩. నాసతే శబ్దాయతే నాసా. నాసికా చ. నాసృ శబ్దే. ధ్వనిచేయునది. ఈ ౫ ముక్కుపేళ్లు.

* ఓష్ఠాధరౌ తు రదనచ్ఛదౌ దశనవాససీ,

ఉష్ణాహారేణ ఉష్యతే ఓష్ఠః. ఉష ప్లుష దాహే. ఉష్ణాహారము చేత వ్యథ పెట్టఁబడునది. ౧. అధోభవత్వాదధరః. ముఖముయొక్క అధో

భాగమం దుండునది. ౨. రదనాః ఛాద్యంతే అనేన రదనచ్ఛదః. ఛద అపవారణే. దంతములు దీనిచేఁ గప్పఁబడియుండును. 3. దశనాచ్ఛాదకత్వేన వాసస్సామ్యా ద్దశనవాసః. స. న. దంతములకు వస్త్రమువలె నుండునది. ఈ ౪ పెదవుల పేళ్లు.

* అధస్తా చ్చిబుకమ్-

ఓష్ఠా దధఃప్రదేశశ్చిబుక మిత్యుచ్యతే. పెదవియొక్క క్రిందటి ప్రదేశము చిబుక మనంబడును. చీవతి చేవ్య తే వా చిబుకం - కమ్ముకొనియుండునది లేక పట్టుకోఁబడినది. చీవృ ఆదానసంవరణయోః. ౧. గడ్డము.

* గణ్డౌ కపోలౌ-

గణ్డతీతి గండః. గడి వదనైకదేశే. కూడుకొనియుండునది. ౧. భక్షణసమయే కంపత ఇతి కపోలం. కపి కిఞ్చిచ్చలనే. భక్షించుసమయమందుఁ జలించునది. ఈ ౨ చెక్కిళ్ల పేళ్లు.

* తత్పరో హనుః. ౮౦

తాభ్యాం కపోలాభ్యాం పరః ఉపరిభాగః హనురిత్యుచ్యతే. ఆ చెక్కిళ్ల మీఁదటిపార్శ్వముగాని వెనుకటి పార్శ్వముగాని హను వనంబడును. హంతి భక్ష్యం హనుః. ప్స. హన హింసాగత్యోః, భక్ష్యమును నములునది. వెలిదాడలు (కటమరలు.)

* రదనా దశనా దన్తా రదాః-

రదన్తే భక్ష్యా ణ్యేభి రితి రదనాః, రదాశ్చ - రద విలేఖనే. వీనిచేత భక్ష్యములు తునకలుగాఁ జేయఁబడును. ౧, ౪. దంశంతి స్త్ర్యధరమేభిరితి దశనాః. దంశ దశనే. వీనిచేత వనితలయధరమును గొఱుకుదురు. ౨. దమ్యతే భక్ష్య మేభి రితి దన్తాః. దము ఉపశమే - భక్ష్యవస్తువు వీనిచేత భక్షింపఁబడును. 3. ఈ ౪ పుల్లింగములు. పండ్ల పేళ్లు.

* తాలు తు కాకుదమ్,

తలతి ప్రతిష్ఠతి దగ్ధశేషమత్రేతి తాలు. ఉ. న. తల ప్రతిష్ఠాయాం-భుక్తశేషము దీనియందు నిలుచును. నకారాంతంబును గలదు. ౧. కాకు ధ్వని విశేషం దదాతీతి కాకుదం. దా దానే. కాకుధ్వని నిచ్చునది. ఈ ౨ దాడ పేళ్లు.

* రసజ్ఞా రసనా జిహ్వా-

రసం జానాతీతి రసజ్ఞా. జ్ఞా అవబోధనే. రసము నెఱుఁగునది. ౧. రస్యతే అనయా రసనా. రస ఆస్వాదనే. దీనిచేత నాస్వాదింపఁబడును. ౨. హ్వాయతి రసవద్వస్తు జిహ్వా. హ్వేఞ్ స్పర్ధాయాం శబ్దే చ. రసయుక్తమైనవస్తువుల నిచ్ఛయించునది. 3 ఈ 3 నాలుక పేళ్లు.

* ప్రాన్తా వోష్ఠస్య సృక్విణీ. ౮౧

ఓష్ఠస్య ప్రాంతౌ సృక్విణి ఇత్యుచ్యేతే. పెదవులయొక్క కడపటి భాగములు సృక్వు లనంబడును. సృజతో లాలాం సృక్విణీ. జొల్లును బుట్టించునవి. ఇకారాంతనపుంసకద్వివచనము. అకారోపధమైన నకారాంత నపుంసకద్వివచన మని కొందఱు. "వామం లిహాఁ సృక్వ పరాపూర్ణే" ఇతివసంతరాజీయే'.సక్థ్యస్థిదధిసృక్వ్ణ్య' క్షితి శబరస్వామీ. ౧ సెలవులు.

* లలాట మలికం గోధిః-

లలంత శ్చలంతః అటంత్యలకా అత్రేతి లలాటః అట గతౌ. దీనియందు ముంగురులు చలింపుచు నటించును.౧.అల్యతే భూష్యతే అనేనేత్యలికం. అల భూషణే. అలంకరింపఁబడునది. పా. అలీకం "తేదృష్టమాత్రపతితా అలికస్య సామఙ్గో భాయ పక్ష్మలదృశా మలకాః కలాశ్చ, నీచాస్సదైవ సవిలాసమలీకమగ్నా." ఇతి కావ్యప్రకాశికా. ౨. గావౌ నేత్రే ధీయేతే అస్మిన్నితి గోధిః. గోశబ్దము నేత్రవాచకము. నేత్రములు దీనియందు ధరింపఁబడును. పుల్లింగము. "పాలో గోధిర్నరా వుభౌ" అని యాదవుఁడు. ఈ 3 నుదురు పేళ్లు.

* ఊర్ధ్వే దృగ్భ్యాం భ్రువౌ స్త్రియౌ,

దృగ్భ్యామూర్ధ్వస్థానే భ్రువా విత్యుచ్యేతే. నయనములకంటె మీఁదటిభాగములు భ్రూవు లనఁబడును. భ్రమత ఇతి భ్రువౌ. భ్రము అనవస్థానే. చలించునవి. ఊ. స్త్రీ. ద్వి. కనుబొమలు.

* కూర్చ మస్త్రీ భ్రువో ర్మధ్యమ్-

భ్రువో ర్మధ్యం కూర్చ మిత్యుచ్యతే. కనుబొమలనడుముకూర్చ మనంబడును. కోచతి భ్రూరోమాణీ కుటిలాని కరోతి కూర్చం. కుచ సంకోచనే. కనుబొమ్మవెండ్రుకలను కుటిలముగాఁ జేయునది. ౧. కనుబొమల నడిమిప్రదేశము.

* తార కాక్ష్ణః కనీనికా. ౯౨

తారయతి తమః. తారకా. తౄ ప్లవనతరణయోః. అంధకార మును దాఁటించునది. ౧. కనతి ప్రకాశయతి సర్వం కనీనికా.కనదీప్తౌ. అన్నిటినిఁ బ్రకాశింపఁజేయునది. ఈ ౨ కంటినల్లగ్రుడ్డుపేళ్లు.

* లోచనం నయనం నేత్ర మీక్షణం చక్షు రక్షిణీ,

దృగ్దృష్టీ చ-

లోచ్యతే అనేనేతి లోచనం. లోచృ దర్శనే. దీనిచేత చూడఁబడును. ౧. నీయతే అనేన నయనం. నేత్రం చ. ణీఞ్ ప్రాపణే. దీనిచేత అర్థములు పొందింపఁబడును.౨,3. ఈక్ష్యతే అనేనేతి ఈక్షణం. ఈక్ష దర్శనే. దీనిచేత చూడఁబడును. ౪. చష్టే వస్తుస్వరూపం వక్తి చక్షుః. స. న. చక్షిఙ్ వ్యక్తాయాం వాచి. వస్తుస్వరూపమును చెప్పునది. ౫. అక్ష్ణోతి దూరమిత్యక్షి. అక్షూ వ్యాప్తౌ. దూరముగా వ్యాపించునది. ఇ. న. ద్వి. ౬. పశ్యంతి అనయా దృక్. శ. స్త్రీ. దృష్టిశ్చ. స్త్రీ. దృశిర్ ప్రేక్షణే. దీనిచేతఁజూతురు. ఈ ౮ నేత్రములపేళ్లు.

* అశ్రు నేత్రామ్బు రోదనం చాస్ర మస్రుచ. ౯౩

అశ్నుతే కపోలం అశ్రు. ఉ. న. అశూ వ్యాప్తౌ-కపోలముల యందు వ్యాపించునది. ౧. నేత్రయో రంబు నేత్రాంబు. కన్నీరు. ౨. రుదన్త్యనేన రోదనం. రుదిర్ అశ్రువిమోచనే. దీనిచే దుఃఖింతురు. 3.అస్యతే అస్రం. అస్రుచ.ఉ.న.అసు క్షేపణే. చేత మీటఁబడునది. పా.అశ్రం. 'ప్రావర్తయన్నదీర స్రైర్ద్విషతాం యోషితాం చ సః' అని మాఘమందు రుధిరవాచకముతోఁగూడ శ్లేషగాఁ జెప్పుటవలన సకారయుక్తము. 'శమశ్రీలేఽజగరే చాశ్రమశ్రుణి' అనిశాంతమున రుద్రుఁడు. ఈ ౫ కన్నీరుపేళ్లు.

* అపాఙ్గౌ నేత్రయో రన్తౌ-

నేత్రయోరన్తౌ అపాఙ్గౌ విత్యుచ్యేతే. రెండుకన్నులకడలు అపాంగము లనంబడును. కడకన్నులు. అఙ్గా న్నాసికాయా అపకృష్టౌ అపాఙ్గౌ. అంగమునకంటె అపకృష్టములైనవి. ఈ ౧ కడగన్నులపేరు.

* కటాక్షోఽపాఙ్గదర్శనే,

అపాంగదర్శనే కటాక్షో వర్తతే. కడకంటిచూపు కటాక్ష మనంబడును. కటే నేత్ర దేశే అక్ష్ణోతీతి కటాక్షః అక్షూ వ్యాప్తౌ. కట మనఁగా నేత్రములయొక్క వెలుపలిభాగము. దానియందువ్యాపించునది.౧. కడగంటిచూపు.

* కర్ణ శబ్దగ్రహౌ శ్రోత్రం శ్రుతిః స్త్రీ శ్రవణం శ్రవః. ౯౪

కరోతి శబ్దగ్రహణం కర్ణః డుకృఞ్ కరణే. శబ్దగ్రహణమును జేయునది. కీర్యతే శబ్దోఽత్రేతి వాకర్ణః. కౄ విక్షేపే. శబ్దము దీనియందుఁ జల్లఁబడును. ౧. గృహ్యతే అనేన గ్రహః. శబ్దస్య గ్రహః. శబ్దగ్రహః. గ్రహ ఉపాదానే. శబ్దము దీనిచేతఁ గ్రహింపఁబడును. ౨. శృణోత్యనేన శ్రోత్రం. శ్రుతిః. స్త్రీ. శ్రవణం శ్రవశ్చ. స. న. శ్రు శ్రవణే. దీనిచేత విందురు. కనుక శ్రోత్రము, శ్రుతి, శ్రవణము, శ్రవస్సు. 3, ౪, ౫, ౬ ఈ చెవులపేళ్లు.

* ఉత్తమాఙ్గం శిర శ్శీర్షం మూర్ధా నా మస్తకోఽస్త్రియామ్,

ఉత్తమం చ తత్ అంగం ఉత్తమాంగం. ఉత్తమమైన అంగము. ౧. జరయా శీర్యతే శిరః. స. న. శీర్షం చ. శౄ హింసాయాం. జరచేఁ బీడింపఁబడునది గనుక శిరము, శీర్షము. శిరశబ్దము అకారాంతపుంలింగము గలదు. ఆలాగే రజశ్శబ్దంబును. 'విచకర్త శిరాంద్రోణి రథః పాదరజోపమాఙ్' అని కందభూషణాలంకారము. ౨, 3. మూర్ఛత్యస్మిన్నుత్తో భవతి మూర్ధా. న. పు. ముర్ఛా మోహసముచ్ఛ్రాయయోః. ఉన్నతమైనది.౪. మస్యతి కఠినత్వేన పరిణమతి మస్తః. మస్తఏవ మస్తకః. మసీ. మస పరిణామే. కఠినమౌటచేత పరిణమించునది. మస్తము; మస్తమే మస్తకము. ౫. ఉత్తమాంగశబ్దము మొదలు ౫ తలపేళ్లు.

* చికురః కున్తలో వాలః చకః కేశ శ్శిరోరుహః. ౯౫

చినోతి వర్ధమానః కుర్యతే ఛిద్యత ఇతి చికురః. చిఞ్ చయనే- కుర ఛేదనే. వృద్ధిఁబొందుచు ఖండింపఁబడునది. ౧. దైర్ఘ్యాత్ కున్తాకారం లాతీతి కుంతలః. లా ఆదానే. దైర్ఘ్యముచే కుంతమను నాయుధాకృతిని ధరించునది. ౨. వల్యతే వస్త్రేణ వాలః వల సంవరణే. వస్త్రముచేతఁ జుట్టఁబడున్నది. 3. కచ్యతే కచః. కచ బంధనే. ముడువఁబడునది. ౪. కే శిరసి శేతే వర్తతే కేశః. శీఙ్ స్వప్నే. శిరస్సున నుండునది. ౫. శిరసి రోహతీతి శిరోరుహః. రుహ బీజజన్మని ప్రాదుర్భావేచ. శిరస్సున

మొలచునది. ఈ ౬ తలవెండ్రుకలపేళ్లు.

* తద్బృన్దే కైశికం కైశ్యమ్-

కేశానాం సమూహః కైశికం. కైశ్యం చ. కేశములసమూహము కైశికము కైశ్యము. ఈ ౨ తలవెండ్రుకలసమూహముపేళ్లు.

* అలకా శ్చూర్ణకున్తలాః,

అల్యంతే భూష్యంత ఇత్యలకాః. అ. పు. ప. న. అల భూషణే. అలంకరింపఁబడునవి. 'అలకా యక్షనగరే ఒలకోఽస్త్రీచూర్ణకుంతలే' అని రత్నమాలిక. 'స్వభావవక్రాణ్యలకాని యోషితాం' అని ప్రయోగంబును. ౧. చూర్ణాః కుటిలాః కుంతలాః చూర్ణకుంతలాః. కుటిలములైన వెండ్రుకలు. 'చూర్ణః క్షోదే చ కుటిలే' అని రభసుఁడు. ఈ ౨ ముంగురులపేళ్లు.

* తే లలాటే భ్రమరకాః-

తే అలకాః లలాటోపరి పతితా శ్చేత్ భ్రమరకాఇత్యుచ్యంతే. ఆ కురులు నొసటిమీఁదఁ బడినవైనచో భ్రమరకము లనంబడును. భ్రమరాకృతిత్వాత్ భ్రమరకాః. తుమ్మెదలవలె నుండునవి. పున్నపుంసకములుం గలవు. 'త్రిషు భ్రమరకో భ్రాన్తేన స్త్రీ ఫాలాలకే భవే' దితి రభసః. ౧. నెఱికురులు.

*

కాకపక్ష శ్శిఖణ్డకః. ౯౭

కార్ష్ణ్యా చ్చాఞ్చల్యాచ్చ కాకపక్షసాదృశ్యా త్కాకపక్షః. నలుపుచేతను కదలుటచేతను, కాకిఱెక్కలవలె నుండునది. ౧. శిరసి ఖండత్వేన వర్తమానత్వా చ్ఛిఖండకః. శిరస్సునఁ బిలకగా నుండునది. ఈ ౨ కాఁకటిపేళ్లు. చిప్పకూఁకటినెఱులు.

* కబరీ కేశవేశః-

కం శిరః వృణోతీతి కబరీ. స్త్రీ. వృఞ్ వరణే. శిరస్సును జుట్టియుండునది. ఈ ౧ కేశాః విశం త్యస్మిన్నితి కేశవేశః. విశ ప్రవేశనే. కేశములు దీనియం దుండును. తుఱుముపేళ్లు. కొప్పు.

*

అథ ధమ్మిల్ల స్సంయతాః కచాః,

సంయతా, బద్ధాః కేశా ధమ్మిల్లఇత్యుచ్యతే. కట్టఁబడిన వెండ్రుకలు ధమ్మిల్ల మనంబడును. ధ మిత్యవ్యయం మూర్ధాధః ఊర్ధ్వం వా మిల్యతే ధమ్మిల్లః. మిల శ్లేషణే. శిరస్సుయొక్క అధోభాగమందుఁగాని ఊర్ధ్వభాగమందుఁగాని కూడియుండునది. ఈ ౧ కీలుగంటుపేరు.

* శిఖా చూడా కేశపాశీ-

శిరసి శేతే శిఖా. శీఙ్ స్వప్నే. శిరస్సునం దుండునది. ౧. చుల్యతే ఛాద్యత ఇతి చూడా. చుల ఆచ్ఛాదనే. కప్పఁబడునది. ౨. కేశపాశః కేశసమూహోఽత్రాస్తీతి కేశపాశీ. ఈ. స్త్రీ. కేశసమూహము గలది. ఈ 3 సిగపేళ్లు.

*

వ్రతినస్తు జటా సటా. ౯౮

జటతి సంఘీభవతీతి జటా. జట ఝట సంఘాతే. కూడుకొనియుండునది. ౧. సటతీతి సటా. షట అవయవే. వ్రతమునకు అంగమగునది. ఈ ౨ వ్రతియొక్క జడపేళ్లు.

* వేణీ ప్రవేణీ-

వేణతీతి వేణీ. ప్రవేణీ చ. అణఁగియుండునది. వేణృ నిశామన వాదిత్రాదాన గమన జ్ఞాన చిన్తాసు. పా. వేణిః ప్రవేణిః. ఈ ౨ (మగఁడూరలేని మగువలు మున్నగువారు) అల్లినజడపేళ్లు.

*

శీర్షణ్య శిరస్యౌ విశదే కచే,

శిరసి భవః శీర్షణ్యః. శిరస్యశ్చ. శిరస్సునందుఁ బుట్టినది శీర్షణ్యము, శిరస్యము. ౧, ౨. ఒకటితో నొకటి కూడక గరగరిక (నిర్మలము) లైనవెండ్రుకలు.

* పాశః పక్షశ్చ హస్తశ్చ జలాపార్థాః కచాత్పరే. ౯౯

కచాత్పరే కచపర్యాయశబ్దా త్పరతః ప్రయుజ్యమానాః పాశాదయస్త్రయః కలాపార్థా స్సమూహవాచకా భవంతి. కచశబ్దపర్యాయములైనశబ్దములమీఁదఁ బ్రయోగింపఁబడిన పాశాదిశబ్దములు. 3. సమూహవాచకములు. ఉ.—కేశపాశము, కేశపక్షము, కేశహస్తము. పాశ్యత ఇతి పాశః. పశ బన్ధే. కట్టఁబడునది. ౧. పక్ష్యతే పరిగృహ్యతే పక్షః. పక్ష పరిగ్రహే. పరిగ్రహింపఁబడునది. ౨. శ్లిష్యతే హస్తః. కూడుకొనియుండునది.

* తనూరుహం రోమ లోమ-

తన్వాం రోహతీతి తనూరుహం. శరీరమందుఁ బుట్టునది. పా. తను

రుహాం. ౧. రోహతీతి రోమ, లోమ చ. న. రుహ బీజజన్మని ప్రాదుర్భావేచ. మొలచునది రోమము, లోమము. ఈ 3 శరీరమందుఁ బుట్టిన వెండ్రుకలపేళ్లు.

* తద్వృద్ధౌ శ్మశ్రు పుంముఖే,

పుంముఖే తద్వృద్ధౌ రోమవృద్ధౌ శ్మశ్రుశబ్దోవర్తతే. పురుష ముఖమందలి యా రోమముల వృద్ధియందు శ్మశ్రుశబ్దము వర్తించును. శ్మశ్ శబ్దో ముఖవాచీ శ్మని ముఖే శ్రియత ఇతి శ్మశ్రు. ఉ. న. శ్రిఞ్ సేవాయాం. ముఖము నాశ్రయించునది. గడ్డమును, మీసమును.

* ఆకల్ప వేషౌ నైపథ్యం ప్రతికర్మ ప్రసాధనమ్.

ఆ సమంతాత్కల్ప్యత ఇత్యాకల్పః. అంతట కల్పింపఁబడునది. ౧. వేష్టి తత్తదంగమితి వేషః. విష్ఌ వ్యాప్తౌ. ఆయాయంగములను వ్యాపించునది. 'వేషోవ్యాప్తౌ విప్రయోగే నైపథ్యే' చేతి మూర్ధన్యాంతే రుద్రః. శవర్ణోపధముగాఁ గొందఱు చెప్పుదురు. "నైపథ్యే గృహమాత్రే చ వేశో వేశ్యాగృహేఽపి చ" ఇతి తాలవ్యాంతే రభసః. ౨. నేత్రయోః పథ్యం నైపథ్యం. నేత్రములకు హితమైనది. 3. ప్రతిగతం అంగప్రాప్తం కర్మ. ప్రతికర్మ. న. న. ప్రత్యంగమును బొందెడు క్రియ. ౪. ప్రసాధ్యతే అలంక్రియతేఽనేనాంగమితి ప్రసాధనం. రాధ సాధ సంసిద్ధౌ. దీనిచేత అంగ మలంకరింపఁబడును. ౫. వస్త్రమాల్యాదులచేత నైన యొప్పిదముపేళ్లు. ప్రతికర్మ ప్రసాధనశబ్దములు తిలకపత్త్రరచనాదులపేళ్లని కొందఱు.

* దశైతే త్రిషు-

ఈముందరఁ జెప్పఁబడు నలంకర్తృశబ్దము మొదలు రోచిష్ణుశబ్ద పర్యంతముగల పదిశబ్దములు మూఁడులింగములయందును వర్తించును.

* అలంకర్తాలంకరిష్ణుశ్చ-

అలం కరోతీతి అలంకర్తా. ఋ. అలకరించువాఁడు. ౧. అలంకర్తుం శీలమస్య అలంకరిష్ణుః. ఉ. అలకరించునట్టిస్వభావము గలవాఁడు. ఈ ౨ అలంకరించువానిపేళ్లు.

* మణ్డితః,

ప్రసాధితోఽలంకృతశ్చ భూషితశ్చ పరిష్కృతః. ౧౦౦

మణ్డ్యతేస్మ మణ్డితః. మడి భూషాయాం. అలంకరింపఁబడినవాఁడు. ౧. ప్రసాధ్యతేస్మ ప్రసాధితః. రాధ సాధ సంసిద్ధౌ. అలంకరించఁబడినవాఁడు. ౨. అలం క్రియతేస్మ అలంకృతః. డు కృఞ్ కరణే. అలంకరింపఁబడినవాఁడు. 3. భూష్యతేస్మ భూషితః. భూషఅలంకారే. భూషింపఁబడినవాఁడు. ౪. పరిష్క్రియతేస్మ పరిష్కృతః. అలంకరింపఁబడినవాఁడు. ఈ ౫ అలంకరింపఁబడినవానిపేళ్లు.

* విభ్రాడ్భ్రాజిష్ణు రోచిష్ణూ-

తాచ్ఛీల్యేన విభ్రాజతే విభ్రాట్. జ. భ్రాజిష్ణుశ్చ. ఉ. రోచతే రోచిష్ణుః. భ్రాజిర్ దీప్తౌ.రుచ దీప్తౌ. ప్రకాశించుస్వభావము గలవాఁడు. ౧. ఉ. ౨. 3. భూషణాదులచేఁ బ్రకాశించువాఁడు.

* భూషణం స్యా దలంక్రియా,

భూషా భూషణం.౧. అలంకరణ మలంక్రియా. ౨.అలంకరించుట భూషణము, అలంక్రియ. ఈ ౨ అలంకరించుటపేళ్లు.

* అలఙ్కార స్త్వాభరణం పరిష్కారో విభూషణమ్. ౧౦౧

మణ్డనం చ-

అలంక్రియతే అనేన అలఙ్కారః. దీనిచేత అలంకరింపఁబడును.౧. ఆ సమంతాత్ భ్రియతే ఆభరణం. భృఞ్ భరణే. అంతట భరింపఁబడునది.౨.పరిష్క్రియతే అనేన పరిష్కారః. డు కృఞ్ కరణే. దీనిచేత అలంకరింపఁబడును. 3. విశేషేణ భూష్యతే అనేనేతి విభూషణం. భూష అలంకారే. దీనిచేత నలంకరింపఁబడును. ౪. మండ్యతే అనేన మండనం. మడి భూషాయాం. దీనిచేత నలంకరింపఁబడును. ఈ ౫ సొమ్ములపేళ్లు.

* అథ మకుటం కిరీటం పుంనపుంసకమ్,

మంక్యతే అనేన మకుటం. మకి మండనే. దీనిచేత నలంకరింపఁబడును. పా. ముకుటం. ౧. కీర్యతే లలాటోపరి క్షిప్యత ఇతి కిరీటం. అ ప్న. కౄ విక్షేపే. నొసటిమీఁదఁ బెట్టఁబడునది. ఈ ౨ కిరీటముపేళ్లు.

* చూడామణి శ్శిరోరత్నమ్-

చూడాయాం మణిః చూడామణిః పు. శిరసి రత్నం శిరోరత్నం. శిరస్సున నుండురత్నము. ఈ ౨ తలసూనికముపేళ్లు.

* తరలో హారమధ్యగః. ౧౦౨

హారమధ్యగో విశిష్టమణి స్తరళ ఇత్యుచ్యతే. కంఠమాల నడుమ నుండునాయకమణి తరళమనంబడును. ప్రభయా తరతి తమ ఇతి తరళః. తౄ ప్లవనతరణయోః. కాంతిచేత అంధకారమును దరించునది. ఈ ౧ నాయకమణి పేరు.

* వాలపాశ్యా పారితథ్యా-

వాలపాశే కేశపాశే సాధ్వీ వాలపాశ్యా. కేశపాశమందుఁ జక్కఁగా నుండునది. కేశపాశస్య పరిత స్సర్వత స్తథా భవతి శోభతే పారితథ్యా. కేశపాశమం దంతటఁ బ్రకాశించునది. ఈ ౨ కొప్పున నలంకారార్థమై పెట్టెడిసువర్ణముక్తాది రచిత మైనవలయముపేళ్లు. జడబిళ్ల మొదలైనది.

* పత్త్రపాశ్యా లలాటికా,

పత్త్రవల్లలాటే పశ్యతే పత్త్రపాశ్యా. పశ బంధనే. పత్త్రమువలె నొసటియందుఁ గట్టఁబడునది. ౧. లలాటే భవా లలాటికా. లలాటమందుండునది. ఈ ౨ నొసటఁ గట్టెడుముత్యపుబాసికముపేళ్లు. పాపటబొట్టు.

* కర్ణికా తాళపత్త్రం స్యాత్-

కర్ణయోః అలంకారః కర్ణికా- చెవులకు నలంకారమైనది. ౧. తాళస్య పత్త్రం తాళపత్త్రం. తాటాకు. ఈ ౨ చెవులకమ్మలపేళ్లు.

* కుణ్డలం కర్ణవేష్టనమ్. ౧౦౩

కుండవద్వృత్తత్వాత్ కుండలం. కుండమువలె వట్రువగా నుండునది. ౧. కర్ణౌ వేష్టతే కర్ణవేష్టనం. వేష్ట వేష్టనే. కర్ణమును బరివేష్టించునది. ఈ ౨ స్త్రీపురుషులు పెట్టుకొను కర్ణభూషణములపేళ్లు. పోఁగులు.

* గ్రైవేయకం కణ్ఠభూషా-

గ్రీవాయాం భవో ఽలంకారో గ్రైవేయకం. పా. గ్రైవేయం. మెడయం దుండెడు అలంకారము. ౧. కంఠస్య భూషా కంఠభూషా. కంఠముయొక్క భూషణము. ౨. మెడయందు గుత్తమైన కంటె మొదలైనవి.

* లమ్బనం స్యాల్లలన్తికా,

లంబతే లంబనం. పా. లంబమానం. లబి అవస్రంసనే. వ్రేలు

చుండునది. ౧. లలతి విలసతి లలంతికా. లల విలాసే. ఒప్పునది. ౨. మెడయందు కొంచెము వ్రేలుచున్న పేరులపేళ్లు.

* స్వర్ణైః ప్రాలమ్బికా-

స్వర్ణైఃకృతా లలంతికా ప్రాలంబికేత్యుచ్యతే. బంగారునాణెములచేఁ జేయఁబడినయాహారము ప్రాలంబిక యనంబడును. ప్రకర్షేణ లంబతే ప్రాలంబికా. మిక్కిలివ్రేలుచుండునది. ఈ౧ కాసులపేరు, సవర(నిష్కము) లదండ మొదలైనది.

* అథోరఃసూత్రికా మౌక్తికైః కృతా. ౧౦౪

సీవ్యతే అనేనముక్తాదికమితి సూత్రికా. షివు తంతు సంతానే. ఉరసి సూత్రికా ఉరస్సూత్రికా. ముత్యములచేఁ గూర్పఁబడునది గనుక సూత్రిక. ఉరస్సునందలి సూత్రిక ఉరస్సూత్రిక. ౧. ముత్యములచేఁ జేయఁబడినమాలిక.

* హారో ముక్తావళీ-

హ్రియతేచిత్తమనేన హారః. హృఞ్ హరణే. దీనిచేత మనస్సు హరింపఁబడును. ౧. ముక్తానాం ఆవళీ. ముక్తావళీ. ఈ సీ. పా. ముక్తావళిః. ఇ. సీ. ముత్యములయొక్కపంక్తి. ఈ ౨ ముత్యములదండపేళ్లు.

* దేవచ్ఛన్దో ఽసౌ శతయష్టికః,

అసౌ హారశ్శతయష్టికశ్శతసర శ్చేద్దేవచ్ఛంద ఇత్యుచ్యతే. ఈ కంఠమాల నూఱుసరములు గలదైనచో దేవచ్ఛంద మనంబడును. 'శతయష్టియుతో హారో దేవచ్ఛందో నిగద్యతే' ఇతి వరాహః. 'లతికా దండికా యష్టికా సరికా' ఇతి సమానార్థాః. నూఱటయెనిమిది సరములు గలదండ యనికొందఱు. దేవా నపి చందయతి ఆహ్లాదయతి దేవచ్ఛందః. అ. పు. చది ఆహ్లాదనే. దేవతలను సైతమాహ్లాదపెట్టునది. నూఱుపేటలముత్యాలహారము.

* హారభేదా యష్టిభేదా ద్గుచ్ఛగుచ్ఛార్ధగోస్తనాః. ౧౦౫
అర్ధహారో మాణవక ఏకావ ళ్యేకయష్టికా,
సైవ నక్షత్రమాలా స్యాత్సప్తవింశతిమౌక్తికైః. ౧౦౬

యష్టిసంఖ్యాభేదాద్గుచ్ఛాదయోహారభేదా భవంతి. గుచ్ఛశబ్దము

మొదలు ౫ ప్రత్యేకముగా సరములయెన్నికవలనన్నైనహార భేదముల పేళ్లు. గూయతే సాధురితి గుచ్ఛః. పా.గుత్సః. గు శబ్దే-మంచిదని పలుకఁబడునది. ముప్పదిరెండు సరములముత్యములదండ. ౧. గుచ్ఛస్యార్ధో గుచ్ఛార్ధః. పా. గుత్సార్ధః. గుచ్ఛములో సగము. పదియాఱుసరముల ముత్యాలదండ. ౧. గోస్తనవత్ నాభే రధో వర్తమానత్వాత్ గోస్తనః. గోస్తనమువలె నాభియొక్క యధోభాగమం దుండునది. నలువదిసరముల ముత్యాలదండ. ౧. దేవచ్ఛందస్యార్ధత్వాత్ అర్ధహారః. దేవచ్ఛందములో సగ మైనహారము. ఏఁబదినాలుగుసరములముత్యాలదండ. ౧. మయాలక్ష్యాశ్య నవక అభినవః మాణవకః. ఒప్పిదముచేత నూతనమైనది. ఇరువదినాలుగుసరముల ముత్యములదండ. ఏకయష్టికా ఏకసరా ఏకావలీత్యుచ్యతే.ఒంటిసరముగల హారము ఏకావలి యనంబడును. భూషణానాంమధ్యే ఏకైవ ఆవలతే ఏకావలీ. సీ. వల సంచలనే. సొమ్ములలో ముఖ్యమై చలించుచుండునది. ౧. "ఏకావలీ నాయ యథేష్టసంఖ్యా హస్తప్రమాణా మణిభిః ప్రయుక్తా, సంయోజితా మా మణినా తు మధ్యే యష్టీతి సా భూషణవిద్భి రుక్తే"తి వరాహః. సైవ ఏకావలీ సప్తవింశతిమౌక్తికా చేత్ నక్షత్రమాలేత్యుచ్యతే. ఆయొంటిసరపుకంఠమాల యిరువదియేడుముత్యాలుగలదైనచో నక్షత్రమాల యనంబడును. నక్షత్రమాలేవ భాతీతి నక్షత్రమాలా. నక్షత్రపఙ్క్తివలెఁ బ్రకాశించునది. "ద్వాత్రింశద్యష్టికోగుచ్ఛస్తదర్ధేనార్ధగుచ్ఛకః, చత్వారింశత్సరోఽస్త్రీస్యాద్గోపుచ్ఛో గోస్తనోఽపిచ. అర్ధహారస్తు విజ్ఞేయశ్చతుఃపంచాశతస్సరైః, వింశత్యా యష్టిభి ర్యుక్తోహారో మాణవకః స్మృతః" అని ప్రతాపుఁడు.

* ఆవాపకః పారిహార్యః కటకం వలయోఽస్త్రియామ్, ✓

ఉప్యతే క్షిప్యతే మణిబంధోపరి ఆవాపకః. టు వప్ బీజసంతానే. ముంజేతియందుఁ బెట్టఁబడునది. పా. ఆవాయకః. ౧. పరితో హారంత్యనేనేతి పరిహారో హస్తః. తత్ర భవః పారిహార్యః. పరిహార మనఁగా హస్తము. దానియం దుండునది. "పరిహారః పరిహృతౌ హస్తేచ" అని రభసుఁడు. ౨. కట త్యావృణోతి హస్తమితి కటకం. కటే వర్షావరణయోః. హస్తమును జుట్టియుండునది. ౩. వలతే వలయః. అ.

ష్ఠ. వల సంవరణే. చుట్టుకొనియుండునది. ఈ ౪ కడియముపేళ్లు. ఆవాపకపారిహార్యశబ్దములు సూడిగముపేళ్లు. కటకవలయశబ్దములు కడియముపేళ్లని కొందఱు.

* కేయూర మఙ్గదం తుల్యే-

కే భుజశిరసి యాతీతి కేయూరం. యు మిశ్రణే. భుజాగ్రమందుఁ గూడియుండునది. ౧. అంగం దయతే అంగదం. దేఙ్ రక్షణే. అంగమును రక్షించునది. ౨ బాహుపురిపేళ్లు.

* అఙ్గులీయక మూర్మికా. ౧౦౭

అంగులీషు భవం అంగులీయకం. వ్రేళ్లయం దుండునది. రూపభేదమున నపుంసకము పుంలింగంబును గలదు. "అయం మైథిల్యభిజ్ఞానం కాకుత్స్థస్యాఙ్గులీయకః" అని భట్టిప్రయోగము. ౧. అంగుళేరుపరి ఊర్మివ ద్వర్తతే ఊర్మికా. వ్రేళ్లమీఁద కరుడువలె నుండునది. ఈ ౨ ఉంగరముపేళ్లు.

* సాక్షరాఙ్గులి ముద్రా సా-

మోదయతీతి ముద్రా. ముద హర్షే. అంగులిసంబంధినీ ముద్రా అంగులిముద్రా. అంగులిసంబంధమైనముద్ర అంగులిముద్ర. ముద్రా విశ్వాసస్థానం తద్యోగ్యాన్యక్షరాణ్యత్ర సంతీతి అంగులిముద్రా. ముద్ర యనఁగా విశ్వాసస్థానము; దానికి యోగ్యమైనయక్షరములు గలది. ఈ ౧ అక్షరములు చెక్కినముద్దుటుంగరముపేరు.

కఙ్కణం కరభూషణమ్,

కమితి క్వణతి కంకణం. క్వణ శబ్దే. మ్రోయునది. హస్తమండనసూత్రేఽప్యయం. "కంకణో నా ప్రతిసర" ఇత్యమరమాలా. ౧. కరయోర్భూషణం. కరభూషణం. హస్తములభూషణము. ఈ ౨ మౌక్తికాదులతోఁ గూడిన కడియముపేళ్లు.

* స్త్రీకట్యాం మేఖలా కాఞ్చీ సప్తకీ రశనా తథా. ౧౦౮

క్లీబే సారసనం చ-

మీయతే ప్రక్షిప్యతే కట్యామితి మేఖలా. డుమిఞ్ ప్రక్షేపణే. మొలయం దుంచఁబడునది. ఎనిమిదిసరములు గలది. ౧. కచ్యతే బధ్యతే కాంచీ. సీ. కచ దీప్తిబంధనదేవనేషు. కట్టఁబడునది. ఒంటిసరము గలది.

౧. సపతి సమవైతి కట్యామితి సప్తకీ. సీ. షప సమవాయే. మొల యందుఁ గూడియుండునది. ఏడుసరములు గలది. ౧. అశ్నోతి కటీమితి రశనా. అశూవ్యాప్తౌ. స్త్రీలయొక్క మొలయందు వ్యాపించునది. ౪. రసనా. "క్షుభితసింధురశనైశ్శనైః" అని భారవియందు యమకము. సకారమధ్యమమునకు "రసనాబంధో రతికలహేషు" అని వాసవదత్తయందు జిహ్వతోఁగూడ శ్లేషగాఁ జెప్పఁబడియున్నది. పదియాఱు సరములు గలది. ౧. సారం సనోతి సారసనం. షణు దానే. ఉత్కర్షము నిచ్చునది. ౧. మూఁడుసరములు గలది. "ఏకయష్టిర్భవేత్కాంచీ మేఖలా త్వష్టయష్టికా, రసనాషోడశసరా కలాపః పంచవింశకః, సప్తకీ సప్తయష్టిస్స్యా త్త్రిభి స్సారసనం సరైః" రితి. స్త్రీలయొక్క ౫ విధములైన మొలనూళ్ల పేళ్లు.

* అథ పుంస్కట్యాం శృఙ్ఖలం త్రిషు,–

శృంగైః ప్రధానమణిభిః ఖలతీతి శృంఖలం. త్రి. ఖల సంచలనే. శృంగము లనఁగాఁ బ్రధానమణులు; వానిచేఁ జలించుచుండునది. పురుషుని మొలనూలు.

* పాదాఙ్గదం తులా కోటి ర్మఞ్జీరో నూపురోఽస్త్రియామ్. ౧౦౯
హంసకః పాదకటకః–

పాదే అంగదమివ పాదాంగదం. పాదమందు బాహుపురివలె నుండునది. ౧. తులతి ఆకుటతీతి చ తులాకోటిః. ఇ.పు. తుల ఉన్మానే. కుటి కౌటిల్యే. అధికమైనతూనికగలిగి వక్రమైయుండునది. ౨. మంజు మనోహరం ఈరయతి ధ్వనతీతి మంజీరః. మనోహరముగా మ్రోయునది. 3. నూయతే నూపురః. అ. ప్న. ణు స్తుతౌ. స్తోత్రము చేయఁబడునది. ౪. హంసవత్కాయతీతి హంసకః. కై శబ్దే. హంసవలెఁ బలుకునది. 'అస్త్రియాం' అనుదానికి దీనితోడను సంబంధము గలదు గనుక దీనికి పుల్లింగనపుంసకములు గలవు. 'హంసకం పాదకటకం' అని యమరమాలయందు నపుంసకకాండమునందుఁ జెప్పియున్నాఁడు. ౫. పాదస్య కటకః పాదకటకః. పాదముయొక్క కటకము. ౬. అందెపేళ్లు. పాదాంగద తులాకోటి శబ్దములు పెండెరము పేళ్లు. హంసక పాదకటక శబ్దములు కాలిసొమ్ము పేళ్లని కొందఱు.

* కింకిణీ క్షుద్రఘణ్టికా,

కించిత్క్వణతి కింకిణీ. సీ. క్వణ శబ్దే. ఇంచుకంత పలుకునది. ౧. క్షుద్రా అల్పా ఘంటా అస్యా ఇతి క్షుద్ర ఘంటికా. సన్నమైన గంటలు గలది. ఈ ౨ చిఱుగంటలకును, గజ్జెలకును పేళ్లు.

* త్వక్ఫల క్రిమి రోమాణి వస్త్రయోనిః–

త్వక్=నార, ఫల=కాయ, క్రిమి=పురుగు, రోమ=వెండ్రుకలు, ఈనాలుగును వస్త్రమున కుత్పత్తిస్థానములు.

* దశ త్రిషు. ౧౧౦

వాల్కాదీని తన్త్రకాంతాని దశ త్రిషు. వాల్కశబ్దము మొదలు తన్త్రకశబ్దమువఱకు గల ౧౦ శబ్దములు మూఁడులింగములయందును వర్తించును.

* వాల్కం క్షౌమాది–

క్షుమాయాః అతస్యా వికారః క్షౌమం. క్షుమ యనఁగా నల్లయగిసె. దానియొక్క నారచేతఁ జేయఁబడినది. ఇది మొదలైనది వాల్కమనంబడును. వల్కస్య వికారః వాల్కం. వల్క మనఁగా నార. దానిచేతఁ జేయఁబడినది. నారచీర.

* ఫాలం తు కార్పాసం బాదరం చ తత్,

కార్పాసీఫలతంతునిర్మితం వస్త్రం ఫలవికారత్వా త్ఫాలమిత్యుచ్యతే. ప్రత్తికాయదూదియొక్క నూలుచేతఁ జేయఁబడినది గనుక కోకఫలవికారమవుటవలన ఫాలము. ౧ కార్పాస్యాః ఫలం కార్పాసం. బదరాయాః ఫలం బాదరం. ఏతయోర్వికారః కార్పాసం. బాదరం చ. కార్పాసము బాదరము ననఁగా ప్రత్తి; దానిచేతఁ జేయఁబడినచీర కార్పాసము బాదరము. ఈ 3 నూలుచీర పేళ్లు.

* కౌశేయం క్రిమికోశోత్థమ్–

క్రిమికోశభవతంతునిర్మితం వస్త్రం కౌశేయ మిత్యుచ్యతే. పురుగులచేతఁ గలిగిన బుఱ్ఱలవలనఁ బుట్టిననూలుచేతనైన పట్టుచీర మొదలైనవి కౌశేయ మనంబడును. కోశనిర్మితత్వా త్కౌశేయం. కోశ మనఁగా క్రిములచేతనైన బుఱ్ఱ; అందువలనఁ బుట్టిననూలుచేత నైనచీర. ౧.

* రాఙ్కవం మృగరోమజమ్, ౧౧౧

రంకాఖ్యమృగరోమవికారః రాంకవం. రంకు వనఁగా తెల్లయిఱ్ఱి. దానిరోమములచేతఁ జేయఁబడినది. ౧. మృగరోమభిః జాతం మృగరోమజం. మృగరోమములచేతఁ బుట్టునది. ౨. మృగరోమములచేతఁ జేయఁబడినశాలువ మొదలైనవి.

* అనాహతం నిష్ప్రవాణి తన్త్రకం చ నవామ్బరే,

ఆహతాః క్షాళనభోగచ్ఛేదాః. తద్రహితత్వాత్ అనాహతం. ఉతుకుట, భోగించుట, చించుట ఇవిమూఁడును ఆహతములు. అవిలేనిది యనాహతము. ౧. నిర్గతా ప్రవాణిః యస్యతత్ నిష్ప్రవాణి ప్రవాణి యనఁగా సాలెవానినాడె మొదలైనవి. నిర్గతమైనప్రవాణిగలిగినది. ౨. తన్త్రాత్ తంతువాయశలాకాదే రచిరా దపహృతం. తన్త్రకం. తన్త్ర మనఁగా నేసెడివానికట్టె మొదలైనవి. అందువలన నప్పుడే తేఁబడినది. 3. నవం చ తదంబరం చ నవాంబరం. క్రొత్తచీర. ఈ 3 క్రొత్తచీరపేళ్లు.

* తత్స్యా దుద్గమనీయం యద్ధౌతయో ర్వస్త్రయో ర్యుగమ్. ౧౧౨
పత్త్రోర్ణం ధౌతకౌశేయం బహుమూల్యం మహాధనమ్,

ధౌతం ప్రక్షాళితం య ద్వస్త్రయుగ్మం తదుద్గమనీయ మిత్యుచ్యతే. ఉతుకఁబడినవస్త్రములజోడు ఉద్గమనీయ మనంబడును. పరిధానార్థం ఉత్తరాసంగార్థం చ ఉద్ధమ్యత ఇతి ఉద్గమనీయం. కట్టుకొనుటకును మీఁదవేసికొనుటకు నెత్తఁబడునది. ౧. ధౌతకౌశేయం పత్త్రోర్ణమిత్యుచ్యతే. ఉదికినపాత్తిచీర పట్టుచీర మొదలయినది పత్త్రోర్ణ మనంబడును. పత్త్రైః పటాదిభిః ఊర్ణూయత ఇతి పత్త్రోర్ణం. ఊర్ణుఞ్ ఆచ్ఛాదనే. కోకలు మొదలయినదానిచేఁ గప్పఁబడునది. ౧. బహుమూల్యం వస్త్రం మహాధన మిత్యుచ్యతే. గొప్పవెలగలచీర మహాధన మనంబడును. దొడ్డవెలగల వస్తువులును. ౧. మహాధన మత్రాస్తిమహాధనం, అధికమైన ధనము గలిగినది. "పురాధిరూఢశ్శయనం మహాధన" మితి భారవిః. ౨.

* క్షౌమం దుకూలం స్యాత్-

క్షూయతే శోభనమితి క్షౌమం. టు క్షు శబ్దే. శుద్ధత్వముచేత మంచి దని పలుకఁబడునది. పా. క్షోమం. "క్షోమపట్టీ దుకూలేఽస్త్రీ" ఇతిమేదినీ. ౧. ప్రావారోత్తరాసంగరూపేణ ద్విధా కూల్యత ఇతి దుకూలం. కూల ఆవరణే.కట్టుకొనుటకును మీఁద వేసికొనుటకును రెండువిధ

ములుగాఁ గప్పఁదుసునది. ఈ ౨ వెలిపట్టుచీరపేళ్లు. తెల్లని వలువయును.

* ద్వే తు నివీతం ప్రావృతం త్రిషు. ౧౧౩

నివీయత ఇతి నివీతం. త్రి. వ్యేఞ్ సంవరణే. ప్రావ్రియత ఇతి. ప్రావృతం. త్రి. వృఞ్ ఆచ్ఛాదనే. కప్పుకొనఁబడునది. నివీతము ప్రావృతమును. ఈ ౨ కప్పుకొనుకోకపేళ్లు.

* స్త్రియాం బహుత్వే వస్త్రస్య దశా స్స్యు ర్వస్తయో ర్ద్వయోః,

దంశ్యంతే కంటకాదిభి రితి దశాః. ముండ్లు మొదలైనవానిచేఁ బట్టఁబడునది. స్త్రీలింగనిత్యబహువచనము. పుల్లింగ బహువచనంబును గలదు."దశావర్త్యామవస్థాయాం వస్త్రాంతే భూమ్ని పుంస్త్రియోః" అని రభసుఁడు. ౧. వస్యంతే శిష్టైరితి వస్తయః. ఇ. ప్స. వస ఆచ్ఛాదనే. బద్దెలతో కూడినకోక. కట్టయోగ్యముగనుక శిష్టులైనవారిచేత ధరింపఁబడునది. దీనికి వచననియమము లేదు. ఈ౨ వస్త్రములయొక్కకొనపేళ్లు. బద్దె.

* దైర్ఘ్యమాయామ ఆరోహః-

దీర్ఘస్య భావో దైర్ఘ్యం. దీర్ఘవస్తువుయొక్క భావము దైర్ఘ్యము. ౧. ఆయమ్యతే హస్తాదినా ఆయామః. యమ ఉపరమే. హస్తాదులచేత నియమింపఁబడునది. ౧. ఆరుహ్యత ఇత్యారోహః. పొందఁబడునది. పా. ఆనహ్యతేఽనేనేత్యానాహః. ణహ బంధనే. దీనిచేత బంధింపఁబడును. ఈ 3 నిడుపుపేళ్లు.

* పరిణాహో విశాలతా, ౧౧౪

పరితః నహ్యతే పరిణాహః ణహ బంధనే. అంతట బంధింపఁబడునది. ౧. విశాలస్య భావః విశాలతా. విశాలముయొక్క భావము. ఈ ౨ వెడలుపుపేళ్లు.

* పటచ్చరం జీర్ణవస్త్రమ్-

పటదితిచరతిస్ఫుటతీతి పటచ్చరం. పట్టని చినుఁగునది. పూర్వంపటభూతం పటచ్చరం పూర్వము మంచికోకయై యుండినది. ౧. జీర్ణంచతత్ వస్త్రంచజీర్ణవస్త్రం. చినిఁగినకోక. ఈ ౨ చినిఁగినచీరపేళ్లు. పాఁతవస్త్రము.

* సమౌ నక్తక కర్పటౌ,

మంచునజతే లజ్జతే నక్తకః. ణజ వ్రీడే. మంచికోకలలో సిగ్గుపడునది.౧. లజ్జాయై కల్పతే కర్పటః కృపూసామర్థ్యే. లజ్జకొఱకు సమర్థమైనది.

౨. "పటోఽస్త్రీ కర్పటశ్శాటః సిచయః పోతన క్తకా" అని రభసుఁడు. ఆపక్షమందు "సమో న క్తక కర్పటౌ" అనుచోట సమశబ్దము సమ లింగవాచకము. చెమట మొదలైనది తుడుచుకొనుచేతితుండుగుడ్డపేళ్లు. జీర్ణమై మాసినచెడుపేలిక యని కొందఱు. తడిని తుడుచు గుడ్డ యని కొందఱు.

* వస్త్ర మాచ్ఛాదనం వాస శ్చేలం వసన మంశుకమ్. ౧౧౫

వస్యతే అనేనాంగమితి వస్త్రం. వాసః. స. న. వసనం చ.వసఆచ్ఛాదనే.దీనిచేత అంగము కప్పఁబడును గనుక వస్త్రము, వాసస్సు, వసనము. ౧, ౨, ౩. అచ్ఛాద్యతే అనేన ఆచ్ఛాదనం. ఛద అపవారణే. దీనిచేత కప్పఁబడును. ౪. చిల్యతే చేలం. చిల వసనే. కట్టుకొనఁబడునది. ౫. అంశుభిస్తంతుభిః. కాయతి అంశుకం. కై శబ్దే. తంతువులచేత ఇంచుకంత పలుకునది. ఈ ౬ కోకపేళ్లు. నక్తకాదిశబ్దములు ౮ కోకపేళ్లని కొందఱు.

* సుచేలకః పటోఽస్త్రీ స్యాత్-

శోభనశ్చాసౌ చేలకశ్చ సుచేలకః. మంచివలువ. ౧. పటతి వాయునా పటః. అ. న్న. పట గతౌ. వాయువుచేత కదలునది. పటయతి దేహం పటః. పట వట గ్రంథే. గ్రంథో వేష్టనం. దేహమును గప్పునది. ఈ ౨ మంచికోకపేళ్లు.

* వరాశిః స్థూలశాటకః,

వరం శ్రేష్ఠం వరణం వా అశ్నుతే వరాశిః. శ్రేష్ఠుని బొందునది. లేక వారిచేఁ గోరఁబడునది. పా. వరాసిః. "వరాసిరుత్తమే ఖడ్గే వరాసిః స్థూలశాటక" ఇతి రత్నకోశః. ౧. స్థూలశ్చాసౌ శాటకశ్చ స్థూలశాటకః. ముదు గైనకోక. ఈ ౨ ముదుగుకోకపేళ్లు.

* నిచోళః ప్రచ్ఛదపటః-

నితరాం చుల్యతే ఆచ్ఛాద్యతే శయ్యాదికం నిచోళః. దీనిచేత పఱుపు మొదలైనవి కప్పఁబడును. ౧. ప్రచ్ఛాద్యతేఽనేనేతి ప్రచ్ఛదః. సచాసౌ పటశ్చ ప్రచ్ఛదపటః. దీనిచేత కప్పఁబడును. ఈ ౨ పఱుపుచీరపేళ్లు. గవిసెన.

* సమౌ రల్లక కమ్బళౌ. ౧౧౬

రమంతే అస్మిన్నితి రల్లకః. రము క్రీడాయాం. దీనియందు క్రీడింతురు. ౧. కామ్యతే శీతాళుభిరితి కంబళః కము కాంతౌ. చలిగలవారిచేత కోరఁబడునది. ఈ ౨ కంబలిపేళ్లు.

* అన్తరీ యోపసంవ్యాన పరిధానా న్యధోఽంశుకే,

నాభే రంతరే భవం అంతరీయం. నాభియొక్కయు పిక్కయొక్కయు నడుమనుండునది. ౧. ఉపసంవీయతే అనేనేతి ఉపసంవ్యానం. వ్యేఞ్ సంవరణే. చుట్టఁబడునది. ౨. పరిధీయతే అనేనేతి పరిధానం డుధాఞ్ ధారణపోషణయోః. ధరింపఁబడునది. ౩. అధస్థితం అంశుకం అధోంశుకం. క్రిందనుండుకోక. ఈ ౪ కట్టుచీరపేళ్లు.

* ద్వౌ ప్రావా రోత్తరాసఙ్గౌ సమౌ బృహతికా తథా. ౧౧౭
సంవ్యాన ముత్తరీయం చ-

ప్రవ్రియతే అనేనేతి ప్రావారః. వృఞ్ వరణే. దీనిచేత మిక్కిలి కప్పఁబడును. ౧. ఉత్తరే ఊర్ధ్వాంగే ఆసజ్యత ఇతి ఉత్తరాసంగః. షజ్జ సంగే. మీఁది యవయవమందు పొందఁబడునది. ౨. బృహతీతి బృహతికా. బృహ వృద్ధౌ. వృద్ధిఁబొందునది. ౩. సంవీయతే అనేనేతి సంవ్యానం. వ్యేఞ్ సంవరణే. దీనిచేత కప్పఁబడును. ౪. ఉత్తరాంగే భవం ఉత్తరీయం. ఊర్ధ్వాంగమునం దుండునది. ఈ ౫ ఉత్తరీయముపేళ్లు.

* చోళః కూర్పాసకోఽస్త్రియామ్,

చుల్యతే అనేన చోళః. చుల ఆచ్ఛాదనే. దీనిచేత దేహము కప్పఁబడును. ౧. కూర్పరే కఫోణౌ అస్యతే కూర్పాసకః. అ. న్న. అసు క్షేపణే. మోఁచేతియందు పెట్టఁబడునది. ౨. స్త్రీపురుషుల కుబుసము. రవిక, చొక్కాయ. స్త్రీలయొక్క రవికెకు పేళ్లని కొందఱు. గొంతు మొదలు పాదములదాఁక వేసికొను చొక్కా యని కొందఱు.

* నీశారస్స్యా త్ప్రావరణే హిమానిలనివారణే. ౧౧౮

హిమానిలనివారణే శీతవాయునివారకే ప్రావరణే నీశారశబ్దో వర్తతే. మంచును గాలిని నివారించునట్టి చీర మొదలయినది నిశారమనంబడును. నిశీర్యతే శీతాదిక మనేనేతి నిశారః. శౄ హింసాయాం. మంచు మొదలయినవి దీనిచేత పోఁగొట్టఁబడును. పచ్చడము, దుప్పటి.

* అర్ధోరుకం వరస్త్రీణాం స్యా చ్చణ్డాతక మంశుకమ్,

వరస్త్రీణా మర్ధోరుకం ఊరోర్వారర్ధాచ్ఛాదకం అంశుకం చండాతక మిత్యుచ్యతే. వారవనితలయొక్క కొడలను సగము గప్పియుండెడు కోక చండాతక మనఁబడును. చల్లడము. చండం గుహ్యస్థాన మతతీతి చండాతకం. అత సాతత్యగమనే. గుహ్యస్థానము నెల్లప్పుడు పొంది యుండునది. పుంలింగంబును గలదు. "అర్ధోరుకం వరస్త్రీణాం వాసశ్చండాతకః పుమాన్" అని యమరమాల. ౧.

* స్యాత్త్రిష్వాప్రపదీనం తత్ప్రాప్నోత్యాప్రపదం హి యత్. ౧౧౯

యద్వస్త్రం స్త్రీణాం ఆప్రపదం పాదాగ్రపర్యంతం వ్యాప్నోతి. తత్ ఆప్రపదీన మిత్యుచ్యతే. ఏకోక వనితలయొక్క మీఁగాలిమీఁదఁ బడునో ఆకోక ఆప్రపదీన మనంబడును. పావడ మొదలైనది. అంగియు. ఆప్రపదం ప్రాప్నోతీ త్యాప్రపదీనం- త్రి. కాళ్లకొనదనుక వ్యాపించునది. ౧.

* అస్త్రీవితాన ముల్లోచః-

ఊర్ధ్వదేశే వితన్యతే వితానం. అ. ప్న. తను విస్తారే. మీఁది ప్రదేశమందు విస్తరింపఁబడునది. ౧. ఉపరి లోచ్యతే ఉల్లోచః. లోచృ దర్శనే. మీఁదఁ గానఁబడునది. ఉల్లాభ మని కొంద అందురు. ఈ ౨ మేలుకట్టుపేళ్లు. చందువ.

* దూష్యాద్యం వస్త్రవేశ్మని,

వస్త్రవేశ్మని దూష్యాద్యం వర్తతే. ఆద్యశబ్దేన పటవాదయో గృహ్యంతే. దూష్యాదులయిన శబ్దములు గుడారమందు వర్తించును. దూష్యతే స్వతో బహిర్దేశోఽనేనేతి దూష్యం. దుష వైకృత్యే. తనకంటె వెలుపలిప్రదేశము దీనిచేత దూషింపఁబడును. ఆద్యశబ్దముచేత పటకుటీరాది శబ్దములు చెప్పఁబడును. "స్థూలం పటగృహం దూష్యం పటవాపటకుట్యపి, త్రిషు దూష్యం దూషణీయే క్లీబే వస్త్ర గృహాంతర" ఇతి రుద్రః.

* ప్రతిసీరా యవనికా స్యాత్తిరస్కరణీ చ సా. ౧౨౦

ప్రతిసీయతే ప్రతిబధ్యత ఇతి ప్రతిసీరా. షిఞ్ బంధనే. అడ్డముగాఁ గట్టఁబడునది. ౧. యువంత్యత్ర జనా ఇతి యవనికా. యు మిశ్రణే. జనులు దీనియందుఁ గూడుదురు. పా. జవనికా. ౨. తిరస్కరోతి

ఆచ్ఛాదయతీతి తిరస్కరణీ. ఈ. సీ. కప్పునది. ఈ 3 తెరచీరపేళ్లు.

* పరికర్మాఙ్గసంస్కారః-

మాలిన్యపరిమార్జనార్థం కర్మ పరికర్మ. న. న. మాలిన్యమును బోఁగొట్టునట్టి క్రియ. ౧. అంగాని సంస్క్రియంతే అనేనేతి అంగసంస్కారః. దీనిచేత అంగములు లెస్సగాఁ జేయఁబడును. ఈ ౨ దేహమందు మురికిని బోఁగొట్టుటపేళ్లు.

* స్యాన్మార్ష్టి ర్మార్జనా మృజా,

మృజ్యతే అనయా మార్ష్టిః. ఇ. సీ. ౧. మార్జనా. ౨. మృజా చ. మృజూ శుద్ధౌ. 3. దీనిచేత శుద్ధిచేయఁబడును. ఈ 3 చందనకుంకుమాదులచేత దేహమునంటలి మురికిని బోఁగొట్టుట పేళ్లు.

* ఉద్వర్తనోత్సాదనే ద్వే సమే-

ఉద్వర్తతే అనేనాంగమితి ఉద్వర్తనం. వృత్తు వర్తనే. దీనిచేత దేహము తోమఁబడును. ౧. ఉత్సాద్యతే అనేన శరీరమాలిన్యమితి ఉత్సాదనం. షద్ౢ విశరణగత్యవసాదనేషు. దీనిచేత శరీరమలము పోఁగొట్టఁబడును. ఈ ౨ నలుఁగుపేళ్లు.

* ఆప్లావ ఆప్లవః. ౧౨౧

స్నానమ్-

ఆప్లవతి శరీరమల మనేనేతి ఆప్లావః, ఆప్లవశ్చ. ప్లుఙ్. గతౌ. శరీరమలము దీనిచేతఁ బోవును. ౧, ౨. స్నాత్యనేన స్నానం. ష్ణా శౌచే. దీనిచేత శుచియగును. ఈ 3 స్నానముపేళ్లు.

* చర్చాతు చర్చిక్యం స్థాసకః-

చర్చనం చర్చా. చర్చ అధ్యయనే. పూయుట. ౧. చర్చికాయాం సాధు చర్చిక్యం. పూయుటయందు మంచిది. పా. చార్చిక్యం. ౨. శరీరాదౌ తిష్ఠతీతి స్థాసకః ష్ఠా గతినివృత్తౌ. శరీరాదులయం దుండునది. ఈ 3 కుంకుమ మొదలగువానిపూఁత.

* అథ ప్రబోధనమ్,

అనుబోధః-

ప్రబోధ్యతే కుంకుమాదిగంధోఽనేనేతి ప్రబోధనం. అనుబుధ్య

తే అనేనేత్యనుబోధః. బుధ అవగమనే. దీనిచేతఁ గుంకుమాదులగంధం బెఱుఁగఁబడును. ఈ ౨ సుగంధ ద్రవ్యములయందు నణఁగియున్న పరిమళమును బ్రకాశింపఁజేయు తైలాదిద్రవ్యము పేళ్లు.

* పత్త్రరేఖా పత్త్రాఙ్గులిరిమే సమే. ౧౨౨

పత్త్రాకారా రేఖా పత్త్రరేఖా. పత్త్రరూపమైన రేఖ. ౧. పత్త్రాద్యాకృతిలేఖనే అంగుళ్యాకృతిరపి కపోలాదౌ భవతీతి పత్త్రాంగుళిః. ఇ. సీ. పత్త్రాదిరూపమును వ్రాయునపుడు కపోలాదులయందు వ్రేళ్లరూపము గలుగును గనుక పత్త్రాంగుళి. పా. పత్త్రాకారేణ వలతే పత్త్రవల్లిః. వల సంవరణే. పత్త్రరూపముగా వ్యాపించియుండునది. స్త్రీ స్తనాదులందు కస్తూరికాదులచే వ్రాయఁబడుమకరికాపత్త్రాదుల పేళ్లు.

* తమాలపత్త్ర తిలక చిత్రకాణి విశేషకమ్,
ద్వితీయం చ తురీయం చ న స్త్రియామ్-

తమాలపత్త్రాకృతిత్వాత్. తమాలపత్త్రం. తమాలపత్త్రమువలె నుండునది. ౧. తిలతి స్నిహ్యతీతి తిలకం. తిల స్నేహనే. మెఱుఁగై యుండునది. ౨. చిత్రయతి చిత్రకం చిత్రమైయుండునది. 3. విశిష్యతే శోభాదినా విశేషకం. శిష్ఌ విశేషణే. ఒప్పిదముతోఁ గూడియుండునది. ౪. ద్వితీయ మనఁగా తిలకశబ్దము తురీయ మనఁగా విశేషకశబ్దము. ఈ రెండును స్త్రీలింగమందు లేవు. పుం నపుంసకములయందుఁ గల వనుట. నొసటిబొట్టుపేళ్లు.

* అథ కుఙ్కుమమ్. ౧౨౩

కాశ్మీరజన్మాగ్నిశిఖం వరం బాహ్లీక పీతనమ్,
రక్తం సంకోచపిశునం ధీర లోహిత చన్దనమ్. ౧౨౪

శుష్కదశాయాం కుమితి కూయతే కుంకుమం. కు శబ్దే. ఎండినప్పుడు కుమని పలుకునది. ౧. కాశ్మీరే జన్మాస్య కాశ్మీరజన్మ. న. న. కాశ్మీరదేశమందుఁ బుట్టినది. ౨. అగ్నిరివ పింగళవర్ణాః శిఖాః కేసరాః అస్యేతి అగ్నిశిఖం. అగ్నివంటివర్ణము గలయాకరులుగలది. 3. వ్రియతే జనైరితి వరం వృఞ్ సంభక్తౌ. జనులచేత ఆశ్రయింపఁబడునది. ౪. బాహ్లీకదేశే భవత్వాత్ బాహ్లీకం. బాహ్లీకదేశమందుఁ బుట్టినది. దీర్ఘమధ్య మని కొందఱు. ౫. పీతయతి చందనాదికం పీతనం. చందనా

దులఁ బచ్చగాఁజేయునది. ౬. రక్తవర్ణత్వాత్ రక్తం. ఎఱ్ఱనివన్నెగలది. ౭. ఆత్మనః సంకోచం పిశతి సూచయతి సంకోచపిశునం. తనయొక్క అణఁకువను చూపించునది. సంకోచము, పిశునము అని రెండుపేళ్లుగాఁ గొందఱు చెప్పుదురు. 'బాహ్లీకం పీతనం కాంతం పిశునం రుధిరాహ్వయం, కాశ్మీరం చ గుడం రక్తం తథా కాలేయకం చ తత్' అని ప్రతాపుఁడు. ౮. దధాతి ధీయతే వా ధీరం. ధరించునది. లేక ధరింపఁబడునది. డు ధాఞ్ ధారణాదౌ. ౯. లోహితవర్ణత్వాత్. లోహితం. ఎఱ్ఱనివన్నె గలది. ౧౦. చందయత్యాహ్లాదయతీతి చందనం. చది ఆహ్లాదనే. సంతోషమును జేయునది. ఈ౧౧ లోహితచందన మని యొక్క పేరుగాఁ గొందఱు. కుంకుమపువ్వు పేళ్లు.

* లాక్షా రాక్షా జతు క్లీబే యావోఽలక్తో ద్రుమామయః,

లక్ష్యతే లాక్షా. లక్ష దర్శనాంకనయోః. కానఁబడియుండునది. ౧. రక్షతి వ్రణిన మితి రాక్షా. రక్ష పాలనే. వ్రణము గలిగినవాని రక్షించునది. పా. రక్షా. 'రక్షా రక్షణలాక్షయోః' అని నానార్థము. ౨. జాయతే వృక్షే జతు. ఉ. న. జనీప్రాదుర్భావే. వృక్షములయందుఁ బుట్టునది. 3. యాతి వస్త్రాదినా. యావః. యు మిశ్రణే. వస్త్రాదులతోఁ గూడునది. ౪. అలతి పాదాదికం అలః. అనక్తి వస్త్రాదికం అక్తః. అలశ్చాసావక్తశ్చ అలక్తః. అల. భూషణాదౌ. అంజూ వ్యక్తిమ్రక్షణకాంతిగతిషు. పాదాదుల నలంకరించునది గనుకను, వస్త్రాదులఁ బ్రకాశింపఁజేయునది గనుకను అలక్తము. ౫. నిర్యాసత్వాత్ ద్రుమాణాం ఆమయః ద్రుమామయః వృక్షములయొక్క బంక. ఈ ౬ లక్క పేళ్లు.

* లవఙ్గం దేవకుసుమం శ్రీసంజ్ఞమ్-

లూయతే ఛిద్యతే లవంగః. లూఞ్ ఛేదనే. కోయఁబడునది. ౧. దేవానాం ప్రియం కుసుమం. దేవకుసుమం. దేవతలకుఁ బ్రియమైనకుసుమము. ౨. శ్రియ స్సంజ్ఞా అస్య శ్రీసంజ్ఞ. శ్రీమహాలక్ష్మి పేళ్లు గలది. ఈ 3 కరాంబువుపేళ్లు. లవంగము.

* అథ జాయకమ్. ౧౨౫

కాలేయకం చ కాలానుసార్యం చ-

జయతి గన్ధాన్తరమితి జాయకం- ఇతరవాసనలను జయించునది.

పా. జాప (ష)కం. ౧. కాలవర్ణసారత్వాత్కాలేయకం. నల్లవన్నె చేవ గలది. ౨. పా. కాలీయకం. కాలవర్ణేనానుసార్యం కాలానుసార్యం. నల్లనివన్నె చేత ననుసరింపఁదగినది. ఈ౩ పచ్చవంటిగంధము పేళ్లు. నల్లని గంధద్రవ్య మని కొందఱు.

* అథ సమార్తకమ్,

వంశ కాగురు రాజార్హ లోహ క్రిమిజ జోఙ్గకమ్. ౧౨౬

వస్యతే యాచ్యతే వంశకం. వసు యాచనే. ప్రార్థింపఁబడునది. వశ్యతే కామ్యత ఇతి వా వంశకం. వశ కాంతౌ. కామింపఁబడునది. పా. వంశికం. ౧. న గురు అగురు. చులకనై యుండునది. పుంలింగమును గలదు. 'శీతకృత్తేఽగురోర్మదః' ఇతి ప్రయోగః. ౨. రాజ్ఞాం అర్హం రాజార్హం. రాజులకు యోగ్యమైనది. ౩. దృఢసారత్వాత్ లోహం. దృఢమైనచేవగలది. లోహవర్ణత్వాల్లోహం. లోహమువలె నుండునది. ౪. క్రిమిభిర్జమ్యతే క్రిమిజం. జము అదనే. క్రిములచేఁ దినఁబడునది. ౫ జోంగకాఖ్యగిరిభవం జోంగకం. జోంగక మనెడుపర్వతమందుఁ బుట్టినది. ౬. వంశకశబ్దము మొదలు ఈశబ్దపర్యంతము సమాహారద్వంద్వము. అన్నియు నపుంసకములు. అగురుపేళ్లు.

* కాలాగుర్వగురుః.

కాలం చ తత్ అగురు చ కాలాగురు. ఉ. న. నల్లని అగురువు. ౧. కాలాగుర్వేవ. అగురు. ఉ. పు. ఆ కాలాగురువే అగురువు. ఈ ౨ నల్లని యగురుపేళ్లు.

స్యాత్తన్మంగళ్యం మల్లిగన్ధి యత్,

యత్ కాలాగురుమల్లికాగంధి తన్మంగళ్యమిత్యుచ్యతే. ఏకాలాగురువు మల్లెపువ్వులపరిమళము గలిగియుండునో అది మంగళ్య మనఁబడును. మంగళే సాధు మంగళ్యం. న. ప. సీ. శుభమందు మంచిది. మల్లెపూవులవాసన గల కృష్ణాగురు.

* యక్షధూప స్సర్జరసో౽రాళ సర్వరసావపి. ౧౨౭

బహురూపో౽పి.

యక్షప్రియో ధూపః యక్షధూపః. యక్షులకుఁ బ్రియమైన ధూపము. ౧. సర్జవృక్షస్య రసః సర్జరసః. సర్జ మను వృక్షముయొక్క

రసము. ౨. అర్యతే ప్రీత్యా అరాళః. ఋ గతౌ ప్రీతితోఁ గూడియుండునది. పా. రాతి ప్రీతిం రాళః. ప్రీతి నిచ్చునది. ౩. సర్వో రసో గంధో౽త్ర సర్వరసః. రస మనఁగాఁ బరిమళము. సర్వమైనపరిమళము గలది. ౪. బహువిధం రూపం స్వభావో౽స్య బహురూపః. బహువిధమైనరూపము గలది. ఈ ౫ సర్జరసముపేళ్లు.

* అథ వృకధూప కృత్రిమధూపకౌ,

వృణోతి విశ్వమితి వృకస్సూర్యః తత్ప్రియో ధూపః వృకధూపః. విశ్వమును వ్యాపించువాఁడు గనుక వృకుఁ డనఁగా సూర్యుఁడు, ఆయనకుఁ బ్రియమైన ధూపము. ౧. కరణేన నిర్వృత్తః కృత్రిమః సచాసౌ ధూపశ్చ కృత్రిమధూపకః. పాకాదిక్రియలవలన నైన ధూపము. ఈ ౨ అనేకపరిమళవస్తువులఁ గూర్చి చేయఁబడిన ధూపద్రవ్యముపేళ్లు.

* తురుష్కః పిణ్డక స్సిల్హో యావనో౽పి.

తురుష్కదేశే భవః తురుష్కః. తురుష్కదేశమందుఁ బుట్టినది. ౧. పిండాకారత్వాత్పిండకః. ముద్దగా నుండునది. ౨. సిల్యతే ఉచ్ఛియతే సిల్హః. షిల ఉంఛే. ఉంఛ ఉచ్ఛయనం. అందుగుమ్రుఁకువలనఁ గూర్పఁబడునది. ౩. యవనదేశే భవః యావనః. తురుష్కదేశమందుఁ బుట్టినది. ఈ౪ తురుష్కదేశమందుఁ బుట్టినయందుగుబంకతోఁ జేసినధూపద్రవ్యముపేళ్లు.

* అథ పాయసః. ౧౨౮

శ్రీవాసో వృక్షధూపో౽పి శ్రీవేష్ట సరళద్రవౌ,

సరళదేవదారు పయోవికారత్వాత్పాయసః. సరళదేవదారువుల యొక్క పాలవలనఁ బుట్టినది. ౧. సౌభాగ్యహేతుత్వేన శ్రియః వాసః శ్రీవాసః. సౌభాగ్యకారణ మగుటచేత లక్ష్మికి స్థానమైనది. ౨. వృక్షాజ్జాతో ధూపః వృక్షధూపః. వృక్షమువలనఁ బుట్టినధూపము. ౩. శ్రియా వేష్ట్యతే శ్రీవేష్టః వేష్ట. వేష్టనే. శ్రీమహాలక్ష్మిచేత చుట్టఁబడునది. ౪. సరళవృక్షస్య ద్రవో నిర్యాసః సరళద్రవః. సరళవృక్షముయొక్కబంక. ఈ ౫ దేవదారుబంకతోఁ జేసిన ధూపద్రవ్యముపేళ్లు.

* మృగనాభి ర్మృగమదః కస్తూరీ చ.

మృగనాభిభవత్వాన్మృగనాభిః. ఇ. పు. మృగముయొక్క నాభి

వలనఁ బుట్టునది. "ముఖ్యరాట్ క్షత్రయోః పుంసి నాభిః ప్రాణ్యాం గకేద్వయోః" అను త్రికాండశేషవచనమువలన స్త్రీలింగంబును గలదు. ౧. మృగస్య మదో మృగమదః. మృగముయొక్క మదము. ౨. కేస్తూయతే కస్తూరీ. సీ. ష్టుఞ్ స్తుతౌ. శిరస్సునందు స్తోత్రముచేయఁబడునది. ఈ ౩ కస్తూరిపేళ్లు.

*

అథ కోలకమ్. ౧౨౯

కక్కోలకం కోశఫలమ్-

కోలం బదరీఫలం. తత్సదృశత్వాత్కోలకం. కోల మనఁగా రేఁగుపండు. అట్టియాకారము గలది. ౧. కక స్తైఽత్రేఽతి కక్కోలకం. దీనియం దాశతో నుందురు. కక లౌల్యే. పా. కర్కోలకం. తక్కోలకం. గింజను జుట్టియుండునది. ౨. కోశే శింబ్యాం ఫలాని, బీజా న్యస్య కోశఫలం. కోశమనఁగా విత్తులకు ఆధారము. అందు విత్తులు గలది. ఈ ౩ తక్కోలపుచెట్టుపేళ్లు. దానిఫల మని కొందఱు.

*

అథ కర్పూర మస్త్రియామ్,

ఘనసార శ్చన్ద్రసంజ్ఞ స్సితాభ్రో హిమవాలుకా. ౧౩౦

కల్పతే సుఖాయ కర్పూరం. అ. ప్న. కృపూసామర్థ్యే. సుఖము కలుగచేయుటకొఱకు సమర్థమైనది. ౧. శీతలత్వేన ఘనతుల్యసారత్వాద్ఘనసారః. శీతలమౌటచేత ఘనమువంటి సారము గలది. ౨. ఆహ్లాదకత్వేన చంద్రస్య సంజ్ఞా యస్య సః చంద్రసంజ్ఞః. ఆహ్లాదకర మౌటచేత చంద్రునియొక్క పేళ్లు తనకు పేళ్లుగాఁ గలది. ౩. సితాభ్రసదృశత్వాత్సితాభ్రః. తెల్లని మేఘమువలె నుండునది. పా. సితాభః. ౪. వాలుకాసదృశత్వాద్వాలుకా. హిమా చ సా వాలుకా చ హిమవాలుకా. మంచువలెఁ జల్లనై యిసుకవంటియాకారముగలది. ఈ ౫ కర్పూరముపేళ్లు.

* గన్ధసారో మలయజో భద్రశ్రీ శ్చన్దనోఽస్త్రియామ్,

గంధేనసారః గంధసారః. పరిమళముచేత నుత్కృష్టమైనది. ౧. మలయశ్శైలే జాతః మలయజః. జనీ ప్రాదుర్భావే. మలయపర్వతమునందుఁ బుట్టినది. ౨. భద్రా శ్రీ శ్శోభాఽస్య భద్రశ్రీః. ఈ. పు. శుభస్వరూపమైనయొప్పిదము గలది. ౩. చందయతీతి చందనః. ప్న. చది ఆహ్లాదనే. ఆహ్లాదమును జేయునది. ఈ ౪ చందనముపేళ్లు.

* తైలపర్ణిక గోశీర్షే హరిచన్దన మస్త్రియామ్. ౧౩౧

మలయైకదేశే తైలపర్ణాఖ్యగిరౌ భవం తైలపర్ణికం. మలయమున కవయవమైన తైలపర్ణమను పర్వతమందుఁ బుట్టినది. మిక్కిలిచల్లనైన తెల్లచందనము. ౧. గోశీర్షాకారే మలయశృంగే భవం గోశీర్షం. గోపుశిరస్సువంటి మలయశృంగమందుఁ బుట్టినది. మిక్కిలి వాసనగల చందనము. ౨. హరివర్ణం చందనం హరిచందనం. అ. ప్న. కపిలవర్ణము గలచందనము. మామిడిపండువాసన గల పసుపువన్నె గలచందనము. ఈ ౩ ను పసుపుచాయగల శ్రీగంధము పేళ్లని కొందఱు.

* తిలపర్ణీ తు పత్త్రాఙ్గం రఞ్జనం రక్తచన్దనమ్,

కుచందనం చ-

తిలస్యేవ పర్ణాన్యస్యా స్తిలపర్ణీ. ఈ. సీ. నకారాంతపుల్లింగమని కొందఱు. నువ్వులవంటి యాకులు గలది. ౧. పత్త్రే మకరికాపత్త్రే అంగతి పత్త్రాంగం. మకరికాపత్త్రాదులను బొందునది. ౨. రంజయతీతి రంజనం. రంజ రాగే. రక్తిమను జేయునది. ౩. రక్తం చ తచ్చందనం చ రక్తచందనం. ఎఱ్ఱనిచందనము. ౪. నిర్గంధత్వేన కుత్సితం చందనం కుచందనం నిర్గంధమౌటచేత కుత్సితమైనచందనము. కౌ భువి జాతం చందనం వా కుచందనమ్. భూమియందుఁ బుట్టినచందనము. ఈ ౫ ఎఱ్ఱని చందనముపేళ్లు.

*

అథ జాతీకోశ జాతీఫలే సమే. ౧౩౨

జాత్యాః లతావిశేషస్య కోశం జాతీకోశం. జాత్యాః ఫలం జాతీఫలం. జాతీలతయొక్క ఫలము ౧. ౨. జాజికాయపేళ్లు.

* కర్పూరాగరు కస్తూరీ తక్కోలై ర్యక్షకర్దమః, ✓

కర్పూరాగరుకస్తూరీ తక్కోలైః కృతః యక్షకర్దమ ఇత్యుచ్యతే. కర్పూరము, అగరువు, కస్తూరి, తక్కోలము వీనితోడఁగూడిన గంధము యక్షకర్దమ మనంబడును. యక్షప్రియత్వా దార్ద్రత్వేన కర్దమతుల్యత్వాచ్చ యక్షకర్దమః. యక్ష ప్రియమై ఆర్ద్రత్వముచేత పంకతుల్యమైయుండునది. "కర్పూ రాగరు కస్తూరీ తక్కోల ఘుసృణాని చ, ఏకకృతమిదం సర్వం యక్షకర్దమ ఉచ్యతే."

* గాత్రానులేపనీ వర్తిః-

గాత్రమనులిప్యతే అనయా గాత్రానులేపనీ. ఈ. సీ. లిప ఉపదేహే. దీనిచేత పూయఁబడును. ౧. వర్త్యతే శ్లక్ష్ణీక్రియతే శరీరమనయేతి వర్తిః. ఇ. సీ.వృతు వర్తనే. దీనిచేత శరీరము నునుపుగాఁ జేయఁబడును. ఈ ౨ కలుపఁబడిన చాల సుగంధద్రవ్యములముద్ద (వడియము) పేళ్లు.

* వర్ణకం స్యా ద్విలేపనమ్. ౧౩౩

వర్ణాంతరం కరోతీతి వర్ణకం. వర్ణాంతరమును జేయునది. ౧. విలిప్యతే గాత్రమనేనేతి విలేపనం. లిప ఉపదేహే. దీనిచే దేహము పూయఁబడును. ఈ ౨ మైపూఁతకొఱకు మెదిపినగంధాదులపేళ్లు. ఈ ౪ను మైపూఁతపేళ్లని కొందఱు.

* చూర్ణాని వాసయోగా స్స్యుః-

* చూర్ణ్యంత ఇతి చూర్ణాని.అ.న. చూర్ణ పేషణే. నూఱఁబడునవి. ౧. వాసాయ సురభీకరణాయ యుజ్యంత ఇతి వాసయోగాః. అ. పు.యుజిర్ యోగే. వాసనకొఱకుఁ గూర్పఁబడునది. ఈ౨ గందపుఁబొడిపేళ్లు.

* భావితం వాసితం త్రిషు,

భావ్యతే సురభిద్రవ్యైరితి భావితం. భువో అవకల్కనే. సురభిద్రవ్యములఁ చేతఁ జేయఁబడినది. ౧. వాస్యతే గంధద్రవ్యైరితి వాసితం. గంధద్రవ్యములచేత వాసింపఁబడునది. ఈ ౨ను త్రి. వాసన కట్టినవస్తువు.

* సంస్కారో గన్ధమాల్యాద్యై ర్యః స్యా త్తదధివాసనమ్. ౧౩౪

గంధమాల్యధూపాద్యైః వస్త్రతాంబూలాదీనాం యస్సంస్కారః. తత్ అధివాసనమిత్యుచ్యతే. గంధమాల్యాదులచేత వస్త్రతాంబూలాదులయొక్కసంస్కారము అధివాసన మనంబడును అధివాస్యత ఇత్యధివాసనం.

* మాల్యం మాలా స్రజౌ మూర్ధ్ని-

మల్యతే ధార్యత ఇతి మాల్యం. మల మల్ల ధారణే. ధరింపఁబడునది. ౧. మాం లక్ష్మీం లాతీతి మాలా. లా దానే. ఒప్పిదము నిచ్చునది. ౩. సృజ్యతే స్రక్. జ. సీ. సృజ విసర్గే. విడువఁబడునది. ౩. శిరస్సునందలి పువ్వులదండపేళ్లు. కంఠాదులయందలి పువ్వులదండయును.

కేశమధ్యే తు గర్భకః,

కేశమధ్యే ప్రచ్ఛన్నత్వేన స్థాపితం మాల్యం గర్భక ఇత్యుచ్యతే. వెంద్రుకలయందు కానరాకుండునట్లు ముడిచినదండ గర్భక మనంబడును. గర్భేక్రియత ఇతి గర్భకః. వెంద్రుకలలోపల చేయఁబడునది.

* ప్రభ్రష్టకం శిఖాలమ్బి-

శిఖాలంబి మాల్యం ప్రభ్రష్టక మిత్యుచ్యతే. జుట్టున వ్రేలాడెడుదండ ప్రభ్రష్టక మనంబడును. కేశమధ్యాత్ ప్రభ్రష్టం ప్రభ్రష్టకం. వెంద్రుకలవలన జాఱినది.

* పురో న్యస్తం లలామకమ్. ౧౩౫

పురో న్యస్తం లలాటోపరి గతం మాల్యం లలామక మిత్యుచ్యతే. నొసటిమీఁదఁ బడునట్లు ముందరిభాగమునఁ గట్టఁబడినదండ లలామక మనంబడును. బాసికము. లలం విలాస మమతి లలామకం. అమ గత్యాదిషు. విలాసములు బొందియుండునది.

* ప్రాలమ్బ మృజులమ్బి స్యా త్కణ్ఠాత్-

కంఠాదార్జవేనోరసి లంబమానం మాల్యం ప్రాలంబ మిత్యుచ్యతే. మెడనుండి చక్కఁగా నురస్సునందు వ్రేలుచుండు దండ ప్రాలంబ మనంబడును. ప్రలంబతే. ప్రాలంబం. లబి లంబనే. మిక్కిలి వ్రేలాడునది.

* వైకక్షకం తు తత్,

యత్తిర్యక్ క్షిప్త మురసి-

ఉరసి యజ్ఞోపవీతాకారేణ యత్తిర్యక్ క్షిప్తంతన్మాల్యం వైకక్షక మిత్యుచ్యతే. ఉరస్సునందు జన్నిదమువలె నడ్డముగావేసుకొన్నదండ వైకక్షక మనంబడును. కక్షాద్విగతం వికక్షం వక్షః పృష్ఠభాగం చ. తత్ర భవం వైకక్షకం. కక్షమువలనఁ బాసినది గనుక వికక్ష మనఁగా ఱొమ్ము, వీఁపును; అం దుండునది. పా. వైకక్ష్యకమ్.

* శిఖా స్వాపీడ శేఖరౌ. ౧౩౬

ఆపీడ్యతే దృఢం బంధే నేత్యాపీడః. పీడ అవగాహనే. లెస్సగాఁ జుట్టుటచేఁ బీడింపఁబడునది. శిఖరం శిరోఽగ్రం తస్యాయమితి శేఖరః. శిరస్సుమీఁద నుండునది. శిఖమీఁదఁ జుట్టఁబడినదండపేళ్లు.

* రచనా స్యా త్పరిస్పన్దః-

రచ్యతే రచనా. రచ ప్రయత్నే. మునుపటిశృంగారమందు

యత్నముచేయఁబడినది. పరితః స్పందః శరీరవ్యాపారః. పరిస్పందః స్పది కించిచ్చలనే. అంతట ఇంచుకంత శరీరచలనము పరిస్పందము. వస్త్రమాల్యాదులచేత నైనశృంగారమునందు విశేషమును బుట్టించుటపేళ్లు.

* ఆభోగః పరిపూర్ణతా,

వస్తునః గుణాదేర్వా పరిపూర్ణతా సమగ్రత్వం ఆభోగ ఇత్యుచ్యతే. వస్తువులయొక్కగాని గుణాదులయొక్కగాని నిండుకొనియుండుట ఆభోగ మనంబడును. ఆభుజ్యతే అనేన ఆభోగః. భుజపాలనాభ్యవహారయోః. దీనిచేత భుజింపఁబడును.

* ఉపధానం తూపబర్హః-

ఉపధీయతే శిరోఽత్రేతి ఉపధానం. డు ధాఞ్ ధారణపోషణయోః. దీనియందు శిరస్సు పెట్టఁబడును. ఉపబృహ్యతే ఉన్నమ్యతే శిరోఽత్రేతి ఉపబర్హః. బృహ వృద్ధౌ. దీనియందు శిరస్సు ఎత్తఁబడును తలగడపేళ్లు.

* శయ్యాయాం శయనీయవత్. ౧౩౪

* శయనమ్-

శేతే అస్యామితి శయ్యా. శయనీయం శయనం చ. శీఙ్ స్వప్నే. యథా శయ్యాయాం శయనీయశబ్దః తథా శయనశబ్దోఽపీతి వతి ప్రత్యయార్థః. దీనియందు నిద్రింతురు. పానుపుపేళ్లు. పఱుపు.

* మఞ్చ పర్యఙ్క పల్యఙ్కాః ఖట్వయా సమాః,

మఞ్చ్యతే సరోఽనేన మఞ్చః. మచి ధారణోచ్ఛ్రాయపూజనేషు. దీనిచేత నరుఁడు ధరింపఁబడును. పరితః అఙ్క్యతే ఉపభోగాదినా లక్ష్యత ఇతి పర్యంకః. పల్యంకశ్చ. అకి లక్షణే. దీనియందు ఉపభోగాదులచేత నరుఁడు కానఁబడును. ఖట్యతే కాంక్ష్యతే ఖట్వా. ఖట కాంక్షాయాం. కాంక్షింపఁబడునది. ఈ ౪ మంచముపేళ్లు.

* గేన్దుకః కన్దుకః-

గాతే గేందుకః. గాఙ్ గతౌ. రివ్వునఁ బోవునది. గే గగనే ఇందురివ గేందుకః. గగనమందు చంద్రునివలె నుండును. ౧. స్కందయ్తే పీడ్యత ఇతి కందుకః. పా. కండుకః. స్కందిర్ గతిశోషణయోః. పీడింపఁబడునది. చెండుపేళ్లు. బంతి.

* దీపః ప్రదీపః-

దీప్యతే అనేన దీపః, ప్రదీపశ్చ. దీపీ దీప్తౌ. దీనిచేఁ బ్రకాశింపఁజేయఁబడును. ఈ ౨ దీపముపేళ్లు.

* పీఠ మాసనమ్. ౧౩౫

పీఠ్యతే సంశ్లిష్యతే పీఠం. పీఠ సంశ్లేషణే. పొందఁబడునది. ౧. ఆస్తేఽత్రేత్యాసనం. ఆస ఉపవేశనే. దీనియందుఁ గూర్చుందురు. ఈ ౨ పీఁటపేళ్లు.

* సముద్గక స్సంపుటకః-

సమ్యగుద్గచ్ఛతీతి సముద్గకః. గమ్ఌ గతౌ. లెస్సగా నున్నతత్వమును బొందునది. ౧. సంపుట్యతే. సంశ్లిష్యతే పిధానేనేతి సంపుటకః. పుట సంశ్లేషణే. మూఁతతోడఁ గూడియుండునది. ఈ ౨ కరాటముపేళ్లు.

* ప్రతిగ్రాహః పతద్గ్రహః,

చర్వితం తాంబూలాదికం ప్రతిగృహ్ణాతీతి ప్రతిగ్రాహః. భక్షితమైన తాంబూలాదులను గ్రహించునది. పతత్తాంబూలరసాదికం గృహ్ణాతీతి పతద్గ్రహః. గ్రహ ఉపాదానే. పడుచుండెడు తాంబూలరసాదుల గ్రహించునది. తమ్మపడిగెముపేళ్లు.

* ప్రసాధనీ కఙ్కతికా-

ప్రసాధ్యంతే కేశాః అనయేతి ప్రసాధనీ. ఈ. సీ. గాధ సాధ సంసిద్ధౌ. దీనిచేత వెండ్రుకలు లెస్సగాఁజేయఁబడును. ౧. కఙ్కతే కేశాన్ కంకతికా. కకి గతౌ. కేశములను బొందునది. ఈ ౨ దువ్వెనపేళ్లు. చిక్కంటియును.

* పిష్టాతః పటవాసకః. ౧౩౬

పిష్టం పిష్టత్వం అతతి పిష్టాతః అత సాతత్యగమనే. చూర్ణరూపమును బొందియుండునది. ౧. పటాః వాస్యంతే అనేన పటవాసకః. కోకలు దీనిచేత వాసన కట్టఁబడును. ఈ ౨ వస్త్రములకు వాసనకట్టు వస్తువు.

* దర్పణే ముకు రాదర్శౌ-

దృప్యతే అనేన సువేషాభిమానా దితి దర్పణః. దృప దృప్తౌ. దీనిచేత మంచివేషాభిమానమువలన గర్వింతురు. ముకురసాహచర్యముచేత పుంలింగము. ౧. మంక్యతే అనేన ముకురః. మకి మండనే. దీనిచేత నలంకరింపఁబడుదురు. పా. మకురః. ౨. ఆదృశ్యతేఽస్మి న్నాత్మనః ప్రతిబింబమితి

ఆదర్శః. దృశిర్ ప్రేక్షణే. దీనియందు తననీడ కానఁబడును. 3 అద్దము పేళ్లు.

* వ్యజనం తాళవృన్తకమ్,

వ్యజ్యతే శ్రమోఽపనీయతే అనేనేతి వ్యజనం. అజ గతిక్షేపణయోః. దీనిచేత బడలిక పోఁగొట్టఁబడును. ౧ తాళవృంతవద్వృంతమస్యేతి తాళవృన్తకం. తాటితొడిమెవంటి తొడిమగలది. ఈ ౨ విసనకఱ్ఱపేళ్లు.

బ్ర హ్మ వ ర్గ ము

* సంతతి ర్గోత్ర జనన కులా న్యభిజ నాన్వయౌ,
వంశోఽన్వవాయ స్సంతానః-

సంతన్యతేఽనయాసంతతిః. సీ. తను విస్తారే. దీనిచేత విస్తరింపఁబడును.౧.గూయతే శబ్ద్యతేగార్గ్యోవసిష్ఠ ఇతిగోత్రం. గుఙ్ శబ్దే. గార్గ్యుఁడు వసిష్ఠుఁడు అని పలుకఁబడునది. ౨. జన్యతే ఉత్తరోత్తరమనేనేతి జననం. జనీ ప్రాదుర్భావే. ఉత్తరోత్తరము దీనివలనఁ బుట్టుదురు. 3. కుల్యతే బంధువర్గోఽనేనేతి కులం. కుల సంస్త్యానే. బంధువర్గము దీనిచేఁ గూర్చఁబడును. ౪. అభిజన్యతే అనేనేతి అభిజనః. దీనిచేఁ బుట్టుదురు. ౫. అన్వీయతే అనేనేతి అన్వయః. ఇణ్ గతౌ. దీనిచేత సంబంధింపఁబడును. ౬. వన్యతే యాచ్యతే వంశః. వను యాచనే. అడుగఁబడునది. ౭. అన్వీయతే పూర్వైః పరశ్చేతి అన్వవాయః. ఇణ్ గతౌ. పూర్వము పరము అని అన్వయింపఁబడునది. ౮. సంతన్యతే సంతానః తను విస్తారే. విస్తరింపఁబడునది. ఈ ౯ వంశముపేళ్లు.

* వర్ణా స్స్యు ర్బ్రాహ్మణాదయః. ౧

వర్ణ్యంతే కపిలారుణపీతకృష్ణవర్ణైః నిరూప్యన్త ఇతి వర్ణాః. వర్ణ స్తుతౌ. కపిలారుణ పీతనీలవర్ణములచేత స్తోత్రముచేయఁబడునవి. "కపిలా శ్చారుణాః పీతాః కృష్ణా శ్చేతి పృథక్పృథక్, బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శ్శూద్రా శ్చేతి వివక్షితాః" ఇతి శ్రీవిష్ణుపురాణే. బ్రాహ్మణ క్షత్రియవైశ్యశూద్రజాతులు.

* (విప్ర క్షత్రియ వి ట్ఛూద్రా శ్చాతుర్వర్ణ్యమితి స్మృతమ్,)

(బ్రహ్మక్షత్రవిట్ఛూద్రవర్ణములు గూడి చాతుర్వర్ణ్యమనం

బడును. చత్వారో వర్ణాః చాతుర్వర్ణ్యం. నాలుగు జాతులు గనుక చాతుర్వర్ణ్యము).

* రాజబీజీ రాజవంశ్యః-

రాజ్ఞాం బీజమస్యేతి రాజబీజీ. న. పు. రాజవీర్యము గలవాఁడు. ౧. రాజవంశే భవో రాజవంశ్యః. రాజవంశమందుఁ బుట్టినవాఁడు. ఈ౨ రాజవంశమునఁ బుట్టినవానిపేళ్లు.

* బీజ్యస్తు కులసమ్భవః. ౨

బీజే కులే జాతో బీజ్యః. ౧. కులే సంభవోఽస్య కులసంభవః. ౨. కులమందుఁ బుట్టినవాఁడు గనుక బీజ్యుఁడు, కులసంభవుఁడు. ఈ ౨ ఏదైన నొకకులమందుఁ బుట్టినవానిపేళ్లు.

* మాహాకుల కులీ నార్య సభ్య సజ్జన సాధవః,

మహాకులే జాతో మాహాకులః. మహాకులమందుఁ బుట్టినవాఁడు. పా. మహాకులః. ౧. కుల స్యాపత్యం కులీనః. మంచికులమందుఁ బుట్టినవాఁడు. ౨. పాపకర్మభ్యః ఆగాద్దూరా ద్యాతః ఆర్యః. పాపకర్మములనుండి దూరముగాఁ బోవువాఁడు. అరణీయః అభిగమ్యోవా ఆర్యః. ఋ గతౌ. పొందఁదగినవాఁడు. 3. సభాయాం సాధుః సభ్యః. సభయందు మంచివాఁడు. ౪. సంశ్చాసౌ జనశ్చ సజ్జనః మంచిజనుఁడు. ౫. సాధ్నోతి పరకార్యం సాధుః. ఉ. పు. రాధ సాధ సంసిద్ధౌ. పరునికార్యమును సాధించువాఁడు. ఈ ౬ మంచికులమందుఁ బుట్టినవాని పేళ్లు.

* బ్రహ్మచారీ గృహీ వానప్రస్థో భిక్షు శ్చతుష్టయే. 3
ఆశ్రమోఽస్త్రీ-

బ్రహ్మ వేదః తదధ్యయనార్థం వ్రతమపి బ్రహ్మ. తచ్చరతీతి బ్రహ్మచారీ. న. పు. బ్రహ్మ మనఁగా వేదము. తదధ్యయనార్థమైన వ్రతంబును బ్రహ్మము. దాని నాచరించువాఁడు. ఆబ్రహ్మచారి నాలుగు విధములు గలవాఁడు. గాయత్రీబ్రహ్మచారి, ప్రాజాపత్యబ్రహ్మచారి, వైదికబ్రహ్మచారి, నైష్ఠికబ్రహ్మచారి. గృహం భార్యా సాస్యాస్తీతి గృహీ. న. పు. గృహ మనఁగా భార్య; అది గలవాఁడు. ఆగృహస్థుఁడు వార్తావృత్తి, శాలినవృత్తి, యాయావరుఁడు, ఘోరసన్యాసి అని ౪

తెలుఁగులు. వనప్రస్థే వనైకదేశే భవో వానప్రస్థః - వనైకదేశమం దుండువాఁడు. ఆవానప్రస్థుఁడు ఔదుంబరుఁడు, ఫేనసుఁడు, సంప్రక్షాళి, పౌర్ణముఁడును అని నాలుగుభేదములు గలవాఁడు. భిక్షతే యాచతే భిక్షుః. ఉ. పు. భిక్ష భిక్షాయాం. యాచించువాఁడు. సన్న్యాసి. ఆ సన్న్యాసి కుటీచకుఁడు, బహూదకుఁడు, హంసకుఁడు, పరమహంసకుఁడు అని నాలుగు తెలుఁగులు గలవాఁడు. ఇట్లీనాలుగుశబ్దములును క్రమముగా బ్రహ్మచారికి, గృహస్థునికి, తపస్వికి, సన్న్యాసికిని పేళ్లు. ఈబ్రహ్మచర్యాదులు ౪ ఆశ్రమము లందురు. ఆశ్రామ న్త్యస్మిన్నితి ఆశ్రమః. అ. పు. శ్రమ తపసి ఖేదే చ. దీనియందుఁ దపోయుక్తులగుదురు.

* ద్విజా త్యగ్రజన్మ భూదేవ బాడబాః,

విప్రశ్చ బ్రాహ్మణః-

దేహోత్పత్త్యుపనయనాది లక్షణే ద్వే జాతీ జన్మనీ అస్యేతి ద్విజాతిః. ఇ. పు. దేహోత్పత్త్యుపనయనాది సంస్కారము లనెడు రెండు జన్మములు గలవాఁడు. ౧. బ్రహ్మణో ముఖే అగ్రే జన్మాస్యేతి అగ్రజన్మా. న. పు. బ్రహ్మయొక్కముఖమందు మొదటిజన్మము గలవాఁడు. ౨. భువి దీవ్యతి బ్రహ్మవర్చసా భూదేవః.దివు క్రీడాదౌ. బ్రహ్మవర్చస్సుచేత భూమియందుఁ బ్రకాశించువాఁడు. ౩. బాడబాగ్నిరివాత్యుష్ణో బాడబః. బడబాగ్నివలెఁ దృప్తిలేనివాఁడు. బడబా బ్రాహ్మణీ. తస్యా అపత్య మితివా బాడబః. బడబ యనఁగా బ్రాహ్మణస్త్రీ; దానివలనఁ బుట్టినవాఁడు. "బడబా కుంభదాస్యశ్వా స్త్రీవిశేషా ద్విజాంగనా" అని రభసుఁడు. ౪. విశేషేణ పాపేభ్యః ఆత్మానం పరం చ పాతీతి విప్రః. పా. రక్షణే. తన్నును పరునిని విశేషముగాఁ బాపమునుండి రక్షించువాఁడు. ౫. బ్రహ్మణి పరబ్రహ్మణి నిష్ఠావత్త్వాత్ బ్రాహ్మణః. పరబ్రహ్మయందు నిష్ఠగలవాఁడు. బ్రహ్మణః కులే భవత్వాద్వా బ్రాహ్మణః. బ్రహ్మకులమందుఁ బుట్టినవాఁడు. ఈ ౬ బ్రాహ్మణునిపేళ్లు.

* అసౌ షట్కర్మా యాగాదిభి ర్యుతః. ౪

అసౌ బ్రాహ్మణః యాగాదిభిర్యుతశ్చేత్ షట్కర్మేత్యుచ్యతే. ఈబ్రాహ్మణుఁడు యాగాదులైన యాఱుకర్మలతోఁ గూడినవాఁ డగునేని షట్కర్మ యనంబడును. షట్ కర్మాణ్యస్యేతి షట్కర్మా. న. పు. యజన

యాజనాధ్యయనాధ్యాపకదానప్రతిగ్రహము లనెడి షట్కర్మములు గలవాఁడు. ౧. "యజనం యాజనం దానం విశిష్టాచ్చప్రతిగ్రహః, అధ్యాపనం చాధ్యయనం విప్రకర్మ ప్రకీర్తిత" మితిస్మృతిః.

* విద్వా న్విపశ్చి ద్దోషజ్ఞ స్సన్సుధీః కోవిదో బుధః,

ధీరో మనీషీ జ్ఞః ప్రాజ్ఞ స్సంఖ్యావాన్ పణ్డితః కవిః. ౫

ధీమాంత్సూరిః కృతీ కృష్టి ర్లబ్ధవర్ణో విచక్షణః,

వేత్తి సర్వం విద్వాన్. స. పు. సర్వము నెఱింగినవాఁడు. ౧. విశేషేణ పశ్యన్ చేతతీతి విపశ్చిత్. త. పు. చితీ సంజ్ఞానే. విశేషముగాఁ జూచుచు నెఱుంగువాఁడు. ౨. దోషం జానాతీతి దోషజ్ఞః. జ్ఞా అవబోధనే. దోషము నెఱిఁగినవాఁడు. ౩. పాపం శ్యతీతి సన్. త. పు. షో అన్తకర్మణి. పాపము జెఱుచువాఁడు. ౪. శోభనం ధ్యాయతీతి సుధీః. ఈ. పు. ధ్యై చింతాయాం. లెస్సగా విచారించువాఁడు. ౫. కిం నామ న వేత్తీతి కోవిదః. విద జ్ఞానే. ఇది అది యనునియమములేక సర్వమునెఱిఁగినవాఁడు.౬.సర్వం బుధ్యతే బుధః బుధ అవగమనే. అన్నిటనెఱిఁగినవాఁడు. ౭. ప్రశస్తాం ధియం రాతీతి ధీరః. రా ఆదానే. మంచిబుద్ధి నిగ్రహించువాఁడు. ౮. మనీషాఽస్యాస్తీతి మనీషీ. న. పు. బుద్ధి గలవాఁడు.౯. జానాతీతి జ్ఞః. ఎఱుఁగువాఁడు. ౧౦. ప్రకర్షేణ జానాతీతి ప్రజ్ఞః ప్రజ్ఞ ఏవ ప్రాజ్ఞః. జ్ఞా అవబోధనే. మిగుల నెఱుఁగువాఁడు. ౧౧. ప్రశస్తాసంఖ్యా విచారణాఽస్యాస్తీతి సంఖ్యావాన్. త. పు. మంచి విచారము గలవాఁడు. ౧౨. పండతే జానాతి పండితః పడి గతౌ ఎఱుఁగువాఁడు. సర్వే గత్యర్థాః జ్ఞానార్థాః పండాధీ రస్య సంజాతా వా పండితః. పండ యనఁగా బుద్ధి; అది గలవాఁడు. ౧౩. కవతే చాతుర్యేణ కవిః కబృవర్ణే. వబయో రభేదః. చాతుర్యముచేత వర్ణించువాఁడు. ౧౪. ధీ రస్యాస్తీతి ధీమాన్. త. పు. బుద్ధిగలవాఁడు. ౧౫. సువతిప్రేరయతి సత్కర్మణీతి సూరిః. ఇ. పు. షూప్రేరణే. సత్కర్మమునందుఁ బ్రేరేపించువాఁడు. పా. సూరీ న. పు. "సూరీ విచక్షణః." అని అభిధానమాలయందు నకారాంతము. ౧౬. కృతం జ్ఞాన మనేన కృతీ. న. పు. జ్ఞానము వీనిచేతఁ జేయఁబడును. ౧౭. కర్షతి నిష్కర్షతి కృష్టిః. ఇ. పు. కృష విలేఖనే. సర్వమైనయర్థమును నిష్కర్షించువాఁడు.

౧౮. లబ్ధః వర్ణః స్తుతి ర్యేన లబ్ధవర్ణః. వర్ణ స్తుతా. పొందఁబడినస్తుతి గలవాఁడు. ౧౯. విశేషేణ చష్టే విచక్షణః. చక్షిఙ్ వ్యక్తాయాం వాచి. విశేషముగాఁ బలుకువాఁడు. ఈ ౨౦ విద్వాంసునిపేళ్లు.

* దూరదర్శీ దీర్ఘదర్శీ-

అప్రత్యక్ష మపి ఊహేన పశ్యతీతి దూరదర్శీ.న. పు. దీర్ఘంపశ్యతీతి దీర్ఘదర్శీ. స.పు. ప్రత్యక్షముగాని దూరమైన యర్థములను బుద్ధిచేతఁ జూచువాఁడు. ౧, ౨. దేశకాలవ్యవహితములైనయర్థములను బుద్ధిచేతఁ జూచువానిపేళ్లు. ఇవియును విద్వాంసునిపేళ్లే యని కొందఱు.

* శ్రోత్రియ చ్ఛాన్దసౌ సమౌ. ౬

శ్రుతిం అధీతే శ్రోత్రియః. ౧. ఛందోఽధీతే ఛాందసః. వేదాధ్యయనముచేసినవాఁడు. ఈ ౨ వేదముఁ జదివినవానిపేళ్లు.

* ఉపాధ్యాయోఽధ్యాపకః-

ఉపేత్యాధీయతే అస్మాదితి ఉపాధ్యాయః. సమీపమును బొంది యీతనివలన నధ్యయనము చేయుదురు. ౧. అధ్యాపయతి అధ్యాపకః. ఇఙ్. అధ్యయనే. అధ్యయనము చేయించువాఁడు. ఈ౨ వేదముఁ జదివించువానిపేళ్లు.

* అథ స్యాన్నిషేకాదికృద్గురుః,

నిషేక మనఁగా గర్భాధానము; అది మొదలగుకర్మములను జేయు తండ్రి గురు వనంబడును. ఆదిశబ్దముచేత సీమంతోపనయనాదులు గ్రహింపఁబడుచున్నవి. గృణాతి ఉపదిశతి గాయత్ర్యాదికం గురుః. ఉ. పు. గౄశబ్దే. గాయత్ర్యాదుల నుపదేశించువాఁడు.

* మన్త్రవ్యాఖ్యాకృ దాచార్యః-

మంత్ర మనఁగా కల్పసూత్రాదిసహిత మైనవేదము. దాని నధ్యయనము చేయించి యర్థమును దెలియఁజెప్పువాఁడు ఆచార్యుఁ డనంబడును. ఆచారం గ్రాహయతీతి ఆచార్యః. సంప్రదాయమును గ్రహింపఁ జేయువాఁడు. "ఉపనీయ తు యః పూర్వం వేద మధ్యాపయే ద్ద్విజః, సాఙ్గం చ సరహస్యం చ త మాచార్యం విదుర్బుధాః" ఇతి మనుః.

* ఆదేష్టా త్వధ్వరే వ్రతీ. ౭

యష్టా చ యజమానశ్చ-

అధ్వర మనఁగా యజ్ఞము. తద్విషయ మైనయుపదేశముచేయువాఁడు ఆదేష్ట యనంబడును. ఆదిశ త్యాదేష్టా. ఋ. పు. దిశ అతిసర్జనే. అధ్వరవిషయ మైనప్రక్రియను బోధించువాఁడు. ౧. బ్రహ్మచారిణః వ్రతమస్యాస్తీతి వ్రతీ. న. పు. బ్రహ్మచారివ్రతముగలవాఁడు. ౨. యజతే యష్టా. ఋ. పు. యజమానశ్చ యజ దేవపూజాసంగతికరణదానేషు. యాగముచేయువాఁడు. ఈ ౪ యజ్ఞకర్తపేళ్లు. ౪. యజ్ఞకర్తపేళ్లనికొందఱు. అప్పుడు ఆదిశత్యృత్విజో యాగే స్వేష్టసంపాదనాయ ప్రేరయతి ఆదేష్టా. దిశ అతిసర్జనే తన యాగకార్యములలో ఋత్విజులను నియమించువాఁడు అని వ్యుత్పత్తి.

* స సోమవతి దీక్షితః,

దీక్షాఽస్య సంజాతా దీక్షితః.దీక్ష గలిగినవాఁడు. ఈ౧ సోమముగల యజ్ఞమందు కర్తయైనవాఁడు.

* ఇజ్యాశీలో యాయజూకః-

యజన మిజ్యా తదేవ శీలం యస్య సః ఇజ్యాశీలః. ౧. పునః పునః యాగకరణశీలో యాయజూక ఇత్యుచ్యతే. ౨. ఇజ్యయనఁగా యాగము. పలుమాఱు యజ్ఞముసేయుటయే స్వభావముగాఁ గలవాఁడు యాయజూకుఁ డనంబడును. పౌనఃపున్యేన యజతే యాయజూకః. యజ దేవపూజాదౌ. పలుమాఱు యాగము సేయువాఁడు. ౧, ౨.

* యజ్వా తు విధినేష్టవాన్. ౮

విధినా యథాశాస్త్రం నివర్తితయాగో యజ్వేత్యుచ్యతే. శాస్త్రోక్తప్రకారముగా యజ్ఞము చేసినవాఁడు యజ్వ యనంబడును. యజతే స్మ యజ్వా. న. పు. యాగముచేసినవాఁడు.

* స గీష్పతీష్ట్యా స్థపతిః-

బృహస్పతి సవనామ్నా యాగేన ఇష్టవాన్ స్థపతి రి త్యుచ్యతే. బృహస్పతిసవ మనుపేరు గలఇష్టిచేత యజ్ఞము చేసినవాఁడు స్థపతియనంబడును. బృహస్పతిమేధేన సమాపకాంగేన యాగం స్థాపయతి స్థపతిః. ఇ. పు. ష్ఠా గతినివృత్తౌ. సమాపక మైనబృహస్పతీష్టిచేత యజ్ఞమును స్థాపించువాఁడు. ౧.

* సోమపీథీ తు సోమపాః,

సోమపీథ స్సోమపాన మస్యాస్తీతి సోమపీథీ. న. పు. సోమపానము గలవాఁడు. పా. సోమం పీతమనేనేతి సోమపీతీ. న. పు. వీనిచేత సోమపానము చేయఁబడును. సోమం పిబతీతి సోమపాః. ఆ. పు. పా. పానే. సోమమును విధిచేత పానము చేసినవాఁడు. ఈ ౨. యజ్ఞము చేసి యవశిష్ట మైనసోమమును పానము చేసినవాని పేళ్లు.

* సర్వవేదా స్స యేనేష్టో యాగ స్సర్వస్వదక్షిణః ౯

యేన సర్వస్వదక్షిణో యాగో విశ్వజిదాది రిష్ట స్స సర్వవేదా ఇత్యుచ్యతే. సర్వము దక్షిణగాఁ గల విశ్వజిదాదయాగము ఎవనిచేతఁ జేయఁబడునో వాఁడు సర్వవేదస్సు అనంబడును. సర్వస్వం వేదయతి లంభయతి ఋత్విజ ఇతి సర్వవేదాః. స. పు. విద్ ౭ లాభే. సర్వస్వమును ఋత్విజులఁ బొందించువాఁడు.

* అనూచానః ప్రవచనే సాఙ్గేఽధీతీ-

సాంగే శిక్షాద్యంగషట్కే ప్రవచనే వేదే గురో స్సకాశాత్ అధీతీ కృతాధ్యయనో యః సః అనూచాన ఇత్యుచ్యతే. అధీతీశబ్దో నాంతః. గురువులన శిక్షాదిషడంగయుక్త మైనవేదమందలి యధ్యయనము ఎవనికిఁ గలదో వాఁడు అనూచానుఁ డనంబడును. సాంగం వేదమధీత్య తమేవ అను పశ్చా దుక్తవాన్ అనూచానః. వచ పరిభాషణే. అంగయుక్త మైనవేదమును అధ్యయనముచేసి, వెనుకను దానినే పఠించువాఁడు. ౧

* గురోస్తు యః,

లబ్ధానుజ్ఞ స్సమావృత్తః-

వ్రత మాచరితం ఇదానీం గృహీ భవేతి గురో ర్లబ్ధానుజ్ఞ స్సమావృత్త ఇత్యుచ్యతే. 'నీచేత వ్రతం బాచరింపఁబడెను. ఇంక గృహస్థుఁడవుగ' మ్మని వేదాధ్యయనానంతరమందు గురువువలనఁ బొందఁబడిన యనుజ్ఞగలవాఁడు సమావృత్తుఁ డనంబడును. గురుకులాద్గృహం ప్రతి సమావర్తతే స్మ సమావృత్తః. వృతు వర్తనే. గురుగృహమునుండి తనగృహమునుగూర్చి మరల వచ్చినవాఁడు. ౧.

* సుత్వా త్వభిషవే కృతే. ౧౦

అభిషవః స్నానం ప్రస్తావా ద్యాగసంబంధిస్నానం యః కృతవాన్ సః సుత్వేత్యుచ్యతే. అభిషవ మనఁగా యజ్ఞసంబంధ మైన స్నానము; అది చేసినవాఁడు సుత్వ యనంబడును. సునోతి సోమమితి సుత్వా. న. పు. షుఞ్ అభిషవే. సోమలతను గొట్టి పిడిచినవాఁడు. ౧.

* ఛాత్రాన్తేవాసినౌ శిష్యే-

గురోరసచ్చరిత్రం ఛాదయతీతి ఛాత్రః. ఛద అపవారణే. గురువుయొక్క అసచ్చరిత్రమును గప్పువాఁడు. ౧. గురో రన్తే నికటే వసతీత్యన్తేవాసీ. స. పు. వస నివాసే. గురువుయొక్క సమీపమందుండెడువాఁడు. ౨. శాసనీయః శిష్యః. శాసు అనుశిష్టౌ. శిక్షింపఁదగినవాఁడు. ఈ 3 శిష్యునిపేళ్లు.

* శైక్షాః ప్రాథమకల్పికాః,

శిక్షా మధీయతే శైక్షాః. శిక్షాగ్రంథము నధ్యయనముచేయువారు. శిక్షాయోగ్యా వా శైక్షాః. శిక్షింప యోగ్యమైనవారు. ౧. ప్రథమః కల్పః ఆద్యారంభః ప్రయోజనం యేషాం తే ప్రాథమకల్పికాః. ౨. ప్రథమారంభము ప్రయోజనముగాఁ గలవారు. ఈ ౨ అప్పుడు వేదాధ్యయనముచేయ నారంభించిన శిష్యులపేళ్లు.

* ఏకబ్రహ్మవ్రతాచారా మిథ స్సబ్రహ్మచారిణః. ౧౧

ఏకస్మా ద్గురో రేకం వేద మధ్యేతుం బ్రహ్మవ్రత మాచరంతః అన్యోన్యం స బ్రహ్మచారిణ ఉచ్యంతే. ఒకగురువునొద్ద నొకవేదము నధ్యయనముచేయుటకొఱకు నొకవ్రతమునే ఆచరించువారు అన్యోన్యము సబ్రహ్మచారు లనంబడుదురు. ఏకం సమానం బ్రహ్మవ్రతం చరంతీతి సబ్రహ్మచారిణః. న. పు. చర గతిభక్షణయోః. బ్రహ్మవ్రత మనఁగా వేదవ్రతము. సమానమయిన వేదాధ్యయనవ్రతము నాచరించువారు. ౧.

* సతీర్థ్యా స్త్వేకగురవః-

పావనహేతుత్వాత్తీర్థమివ తీర్థం గురుః. సమానే తీర్థే భవా వర్తమానాః సతీర్థ్యాః, పావనహేతువైనవాఁడు గనుక తీర్థ మనఁగా గురువు; సమానగురువునందు వర్తించువారు. ౧. ఏకో గురుర్యేషాం తే ఏకగురవః. ఉ. పు. ఒకగురువుగలవారు. ౨ ఒకగురువునొద్ద వేదముగాని మఱియొకవిద్యగాని యధ్యయనము చేయువారు.

* చితవా నగ్ని మగ్నిచిత్,

అగ్నిం చితవాణ్ అగ్నిచిత్. త. పు. చిఞ్ చయనే. అగ్నిచయనము చేసినవాఁడు. ౧. అగ్నిచయనముచేసినవానిపేరు. ఆహితాగ్ని.

* పారమ్పర్యోపదేశే స్యా దైతిహ్య మితి హావ్యయమ్. ౧౨

ఇత్యేవం కిము పారంపర్యమ స్తీతి ఇతిహ. అవ్యయము. ఇతిహైవ ఐతిహ్యం. అ. న. ఇట్లని గదా పారంపర్యము గల దనుట ఇతిహాశబ్దార్థము. ఆయర్థముగలదే ఐతిహ్యము. ఈ ౨ పారంపర్యముచేత నైన యుపదేశముపేళ్లు.

* ఉపజ్ఞా జ్ఞాన మాద్యం స్యాత్ -

ఉప జ్ఞాయత ఇత్యుపజ్ఞా. జ్ఞా అవబోధనే. మొదట నెఱుఁగఁబడుట ఉపజ్ఞ. ౧. ఉపదేశము లేక తనంతటనే మొదటఁ బుట్టినజ్ఞానము వాల్మీకిశ్లోకజ్ఞానమువంటిది.

* జ్ఞాత్వారమ్భ ఉపక్రమః,

ఇది యీప్రకారముగా సిద్ధించు నని యుపాయము నెఱిఁగి ప్రారంభించుట ఉపక్రమ మనంబడును. ఉపక్రమణం ఉపక్రమః. ౧.

* యజ్ఞస్సవోఽధ్వరో యాగ స్సప్తతన్తుర్మఖః క్రతుః. ౧౩

యజతే యజ్ఞః. యజ దేవపూజాసంగతికరణదానేషు. పూజించుట. ౧. సూయతే సోమోఽస్మిన్నితి సవః. షుఞ్ అభిషవే. దీనియందు సోమము తడపఁబడును. ౨. అధ్వానం వైదికమార్గం రాతి అధ్వరః. రా దానే. వైదికమార్గము నిచ్చునది. 3. యజనం యాగః. యజ దేవపూజాదౌ. పూజించుట. ౪. సప్తభిశ్ఛందోభి స్తన్యత ఇతి సప్తతంతుః. ఉ. పు. తను విస్తారే. ఏడుఛందస్సులచేత విస్తరింపఁబడునది. ౫. మఖన్తి దేవా అత్రేతి మఖః. మఖ గతౌ. దీనికి దేవతలు వత్తురు. ౬. క్రియతే బ్రాహ్మణాదిభిరితి క్రతుః. ఉ. పు. డుకృఞ్ కరణే. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులచేతఁ జేయఁబడునది. ఈ ౭ యజ్ఞముపేళ్లు.

* పాఠో హోమ శ్చాతిథీనాం సపర్యా తర్పణం బలిః,

ఏతే పఞ్చ మహాయజ్ఞా బ్రహ్మయజ్ఞాదినామకాః. ౧౪

పాఠాదయః బ్రహ్మయజ్ఞాదినామకాః పంచ మహాయజ్ఞాస్స్యుః. వేదపాఠము, వైశ్వదేవాదిహోమము, అతిథిపూజ,పితృతర్పణము, భూతబలి అను నీ ౫ ను పంచమహాయజ్ఞము లనంబడును. మహాఫలయజ్ఞ

త్వాన్మహాయజ్ఞాః. పంచచ తే మహాయజ్ఞాశ్చ పంచమహాయజ్ఞాః. గొప్ప ఫలముగలవి పంచమహాయజ్ఞములు 'పూజా, సప, స్వాధ్యయనం, బ్రహ్మయజ్ఞస్తు, తర్పణమ్, హోమో, దైవో బలి, ర్భౌతో, నృ యజ్ఞోఽతిథిపూజన' మితి స్మృతిః. ఇవి పంచమహాయజ్ఞములు - వేదపాఠము, బ్రహ్మయజ్ఞము, హోమము, దేవయజ్ఞము, అతిథిపూజనము, మనుష్యయజ్ఞము, పితృతర్పణము, పితృయజ్ఞము, భూతబలి, భూతయజ్ఞము. ఇవి.

* సమజ్యా పరిష ద్గోష్ఠీ సభా సమితి సంసదః,

ఆస్థానీ క్లీబ మాస్థానం స్త్రీనపుంసకయో స్సదః. ౧౫

సమజన్తి మిళన్త్యత్ర సమజ్యా. అజ గతిక్షేపణయోః. లెస్సగా దీనియందు కూడుదురు. ౨.పరిత స్సీదంత్యత్ర పరిషద్. ద. సీ. షద్ ౡ విశరణగత్యవసాదనేషు. అంతట దీనియందుఁ బొందియుందురు. ౨.గావో నానావిధా వాచ స్తిష్ఠన్త్యత్రేతి గోష్ఠీ. ఈ. సీ. ష్ఠాగతినివృత్తౌ. నానావిధములయినవాక్కులు దీనియం దుండును. 3. సహ భాన్తిఅత్రేతి సభా. భా దీప్తౌ. కూడుకొని దీనియందుఁ బ్రకాశింతురు. ౪. సంయన్తి మిళన్త్యస్యామితి సమితిః. ఇ. సీ. ఇణ్ గతౌ. దీనియందు లెస్సగాఁ బొందియుందురు. ౫. సీదన్త్యస్యాం సంసత్. ద. సీ. షద్ ౡవిశరణగత్యవసాదనేషు దీనియందుందురు. ౬. ఆసమన్తాత్తిష్ఠంత్యత్ర ఆస్థానీ. ఈ. సీ. ఆస్థానంచ. ష్ఠా గతినివృత్తౌ. అంతట దీనియం దుందురు. ౭, ౮. సీదన్త్యస్యాం సదః. స. స్న. షద్ ౡ విశరణాదౌ. దీనియం దుందురు. ఈ ౮ సభపేళ్లు. ఆస్థానీశబ్దము మొదలు ఈ 3 ను దొరలున్న సభపేళ్లని కొందఱు.

* ప్రాగ్వంశః ప్రాగ్ఘవిర్గేహాత్ -

యత్ర గృహే హవ్యాదికం స్థాప్యతే తతః పూర్వం యజమానసదస్యాదీనాం వాసాయ కల్పితం గృహం ప్రాగ్వంశ ఇత్యుచ్యతే. ఏగృహమందు హవిరాదులు నియమముచేత నుంచఁబడునో ఆగృహముకంటె పూర్వభాగమునందు యజమానులు సదస్యులు మొదలైనవారుండుటకొఱకు నిర్మింపఁబడిన గృహము ప్రాగ్వంశ మనంబడును. వస్యతే ఆశ్రియత ఇతి వంశః. ప్రాగగ్రే వంశః ప్రాగ్వంశః. వన షణ సంభక్తౌ. ప్రాగ్భాగమందు యజమానాదులచేత నాశ్రయింపఁబడునది. ౧.

* సదస్యా విధిదర్శినః,

సదసి సాధవః సదస్యాః. సభయందు మంచివారు. ౧. విధిం విధి విహితం పశ్య న్తీతి విధిదర్శినః. న. పు. దృశిర్ ప్రేక్షణే. విధివిహిత మును జూచువారు. ౨. యాగవిధియందున్యూనాతిరి క్తములు రాకుండఁ జూచుటయందు తత్పరులయిన ఋత్విజులపేళ్లు.

* సభాసద స్సభాస్తారా స్సభ్యా స్సామాజికాశ్చ తే. ౧౬

సభాయాం సీద న్తీతి సభాసదః. ద. పు. సభయందుండువారు. ౧. సభాం స్తృణ న్తి ఆచ్ఛాదయ న్తీతి సభాస్తారాః. అ. పు. స్తృఞ్ ఆచ్ఛాదనే. సభను గప్పియుండువారు. ౨. సభాయాం సాధవః సభ్యాః. అ. పు. సభయందు మంచివారు. 3. సమాజం సమూహం సమవయం తీతి సామాజికాః. సమూహమును బొందియుండువారు. ఈ ౪ సభయం దుండువారిపేళ్లు.

* అధ్వర్యూద్గాతృ హోతారో యజుస్సామర్గ్విదః క్రమాత్,

అధ్వరం యాతి అధ్వర్యుః. ఉ. పు. యా ప్రాపణే. యజ్ఞమును బొందువాఁడు. ౧. ఉద్గాయతి దేవాదీ న్స్తౌతి ఉద్గాతా. ఋ. పు. గై గానే. దేవతలను బెట్టుగా స్తోత్రము చేయువాఁడు. ౧. జుహోతి హోతా. ఋ పు. హు దానాదనయోః. హోమముచేయువాఁడు. ఈ ౧ వరుసగా యజుర్వేదమును, సామవేదమును, ఋగ్వేదమును నెఱిఁగినవానిపేళ్లు.

* ఆగ్నీధ్రాద్యా ధనై ర్వార్యా ఋత్విజో యాజకాశ్చ తే. ౧౭

యజ్ఞస్వామినా ధనై ర్వార్యాః అగ్నీధ్రాదయష్షోడశయాజక ఋత్విక్శబ్దవాచ్యాః. తే చ బ్రహ్మా, ఉద్గాతా, హోతా, అధ్వర్యుః, బ్రహ్మణాచ్ఛంసీ, ప్రస్తోతా, మైత్రావరుణః, ప్రతిప్రస్థాతా, పోతా, ప్రతిహర్తా, అచ్ఛావాకః, నేష్టా, అగ్నీధ్రః, సుబ్రహ్మణ్యః, గ్రావస్తుత్, ఉన్నేతా చేతి. యజ్ఞక ర్తచేత ధనములచే వరింపఁదగిన ఆగ్నీధ్రుఁడు మొదలయిన పదియాఱ్వురు ఋత్విజులు యాజకులు ననంబడుదురు. ఆద్యశబ్దముచేత బ్రహ్మ, ఉద్గాత, హోత మొదలయినవారు. అగ్నిని న్ధే ఆగ్నీధ్రః. ఞి ఇన్ధీ దీప్తౌ. అగ్నిని బ్రకాశింపఁజేయువాఁడు. ఋతౌ వసం తాదౌ యాజయ న్తి ఋత్విజః. జ. పు. యాజకాశ్చ. యజ దేవపూజా దౌ. వసంతాదిఋతువులయందు యాగము చేయించువారు. ౧, ౨.

* వేదిః పరిష్కృతా భూమిః-

పూజాదికం విన్దతీతి వేదిః. ఇ. స్త్రీ. విద్ ౢ లాభే. పూజాదికమును బొందునది. ఈకారాంతముం గలదు. ఈ ౧ యాగార్థమై చతురశ్రముగా భూషింపఁబడినభూమిపేరు.

* సమే స్థణ్డిల చత్వరే,

తిష్ఠన్త్యగ్న యోఽస్మిన్నితి స్థండిలం. ష్ఠా గతినివృత్తౌ. అగ్నులు దీనియం దుండును. ౧. చత న్తే యాగఫలమత్రేతి చత్వరం. చతే యాచనే. దీనియందు యాగఫలము నడుగుదురు. ఈ ౨ అగ్నిహోత్రము నుంచుటకై సంస్కరింపఁ బడినస్థానము పేళ్లు.

* చషాలో యూపకటకః-

కటకాకృతిత్వేన చష్యతే చషాలః. చష భక్షణే. వలయాకా రముగాఁ జెక్కఁబడునది. యూప స్తంభాగ్రమున వేయఁబడు దారు మయ మైనకడియము.

* కుమ్బా సుగహనా వృతిః. ౧౮

కుంబయతి ఆచ్ఛాదయతి కుంబా. కుబి ఆచ్ఛాదనే. యజ్ఞశాలను గప్పుకొనియుండునది. ౧. యజ్ఞశాలకుఁ జుట్టుపెట్టఁబడిన అతిగహన మైనవెలుఁగు.

* యూపాగ్రం తర్మ-

తరతి చషాలమితి తర్మ. న. న. తౄ ప్లవనతరణయోః. యూప వలయమును తరించునది. ఈ ౧ యూపముకొనపేరు.

* నిర్మన్థ్యదారుణి త్వరణి ర్ద్వయోః,

అగ్న్యుత్పాదనార్థం నిర్మన్థ్యదారుణి అరణిశబ్దో వర్తతే. అగ్నిఁ బుట్టించుటకొఱకు కాష్ఠాంతరముచేత మథింప యోగ్యమైనదారు వునందు అరణిశబ్దము వర్తించును. ఇయ ర్తి అగ్నిరస్యామిత్యరణిః. ఇ. పు. ఋ గతౌ. దీనియం దగ్ని పుట్టును.

* దక్షిణాగ్ని ర్గార్హపత్యాహవనీయౌ త్రయోఽగ్నయః. ౧౯

దక్షిణాగ్న్యాదిత్రయం పృథక్ స్వనామప్రసిద్ధే అగ్నిత్రయే వర్తతే. దక్షిణాగ్నిశబ్దము మొదలైన 3 శబ్దములు ప్రత్యేకముగాఁ దమతమ నామములచేతఁ బ్రసిద్ధములైన మూఁ డగ్నులపేళ్లు. వేద్యా

దక్షిణోఽగ్నిః దక్షిణాగ్నిః పు. వేదికి దక్షిణ మైనయగ్ని దక్షిణాగ్ని. ౧. గృహపతినా ఇతరాగ్నిభ్యాం పూర్వం సంస్కృతోఽగ్నిః గార్హపత్యః. యజమానునిచే నితరాగ్నులకంటెఁ బూర్వమందు సంస్కరింపఁబడిన యగ్ని గార్హపత్యము. ౧. ఆ కర్మసమాప్తేః హోతవ్యః ఆహవనీయః. హు దానాదనయోః. క్రియాపరిసమాప్తిపర్యంతము హోమము చేయఁదగినది గనుక ఆహవనీయము. ౧.

* అగ్నిత్రయమిదం త్రేతా-

ఇదం శ్రౌతాగ్నిత్రయం ఏకోక్త్యా త్రేతే త్యుచ్యతే. ఈమూఁడు నొకవాక్యముచేత త్రేత యని చెప్పఁబడును. త్రాణం త్రా; సదా త్రాం రక్షణం ఇతా ప్రాప్తా. త్రేతా. ఆ. సీ. త్రైఙ్ పాలనే. ఇణ్ గతౌ. సదా రక్షణమును బొందియుండునది. ఈ ౧ అగ్నిత్రయముపేరు.

* ప్రణీత స్సంస్కృతోఽనలః.

మన్త్రేణ సంస్కృతోఽగ్నిః ప్రణీతః. మంత్రముచేత సంస్కరింపఁబడిన యగ్ని ప్రణీత మనంబడును. ప్రణీయతే సంస్క్రియతే ప్రణీతః. ణీఞ్ ప్రాపణే. సంస్కరింపఁబడునది. ఈ౧ సంస్కృతమైన యగ్ని పేరు.

* సమూహ్య పరిచా య్యోపచాయ్యా అగ్నౌ ప్రయోగిణః. ౨౦

సమూహ్యాదయస్త్రయః అగ్నౌ యాగవహ్నౌ ప్రయోగిణః ప్రయోక్తవ్యా ఇత్యర్థః. సమూహ్యాదులైన3శబ్దములు యాగాగ్నియఁదుఁ బ్రయోగింపఁదగిన నామధేయములు. సమూహ్యతే సమూహ్యః. ఊహ వితర్కే. సమముగా నూహింపఁదగినది. ౧. పరి చీయతే పరిచాయ్యః. ఉప చీయతే ఉపచాయ్యః. చిఞ్ చయనే. కూల్చఁబడునది.౨, 3.

* యో గార్హపత్యాదానీయ దక్షిణాగ్నౌ ప్రణీయతే,

తస్మి న్నానాయ్యః-

గార్హపత్యాదానీయ యః దక్షిణాగ్నౌ ప్రణీయతే తస్మిన్ ఆనాయ్యశబ్దో వర్తతే. గార్హపత్యముననుండి దక్షిణాగ్నియందుఁ బెట్టఁబడిన యగ్నియం దానాయ్యశబ్దమువర్తించును. గార్హపత్యాదగ్నే రానీయత ఇతి ఆనాయ్యః. ణీఞ్ ప్రాపణే. గార్హపత్యమునుండి తేఁబడినది.౧.

* అ గ్నాయీ స్వాహా చ హుతభుక్ప్రియా. ౨౧

అగ్నేః స్త్రీ ఆగ్నాయీ. ఈ. సీ. అగ్నియొక్క పెండ్లాము. ౧. సుష్ఠు ఆహూయంతే దేవాః అనయేతి స్వాహా. లెస్సగా దీనిచేత దేవతలు పిలువఁబడుదురు. ౨ హుతభుజః ప్రియా హుతభుక్ప్రియా. అగ్నియొక్క పెండ్లాము. ఈ 3 అగ్నిహోత్రుని పెండ్లాముపేళ్లు.

* ఋక్సామిధేనీ ధాయ్యా చ యా స్యాదగ్నిసమిన్ధనే,

అగ్నిసమింధనే అగ్నిప్రజ్వలనే యా ఋక్ తస్యాం సామిధేనీద్వయం వర్తతే. అగ్నిని బ్రజ్వలింపఁజేయు ఋక్కు సామిధేని, ధాయ్య అనంబడును. సమిధామియ మాధానీ సామిధేనీ. సమిధలను బెట్టించునది. ౧. ధీయతే సమి దనయేతి ధాయ్యా. డు ధాఞ్ ధారణపోషణయోః. ౨. దీనిచేత సమిత్తు ధరింపఁబడును. ఈ ౨ అగ్నిప్రజ్వలనము సేయుఋక్కుపేళ్లు.

* గాయత్రీప్రముఖం ఛన్దః-

గాయత్రీప్రముఖం గాయత్ర్యాద్యం ఛన్ద ఇత్యుచ్యతే. ఆదినా ఉష్ణిక్, అనుష్టుప్ బృహత్యాదీనాం గ్రహణం. గాయత్రి, ఉష్ణిక్కు, అనుష్టుప్, బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతి,అతిజగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సంకృతి, ఉద్ధృతి మొదలైన యిరువదియాఱును ఛందస్సు లనంబడును. అందు గాయత్రి ఆఱక్షరములపాదము గలది. కడమ ఛందస్సులు ఆమీఁద నొక్కయక్షరము అధికముగాఁ గలపాదములు గలవి. గాయంతం త్రాయత ఇతి గాయత్రీ. త్రైఙ్ పాలనే. తనను జపించువానిని రక్షించునది. ఛన్దయత్యాహ్లాదయతీతి ఛందః. స. న. ౧. ఛది ఆహ్లాదనే. సంతోషపెట్టునది. గాయత్ర్యాది. ఈ ౨౬ ఛందస్సులపేళ్లు.

* హవ్యపాకే చరుః పుమాన్. ౨౨

హవ్యపాకే అగ్నియందు వేల్వఁదగినపక్వాన్నమందు చరుశబ్దము వర్తించును. దాని కాధార మైనపాత్రంబునకు చరు వనంబడును. చరన్తి దేవా ఇమ మితి చరుః. ఉ. పు. చర గతిభక్షణయోః. దేవతలు దీనిని భక్షింతురు. ౧. అగ్నిలో వేల్వఁదగిన పక్వాన్నము.

* ఆమిక్షా సా శృతోష్ణే యా క్షీరే స్యాద్దధియోగతః,

శృతోష్ణే తప్తే ఉష్ణే చ క్షీరేపయసి దధియోగతః దధిసంబంధాత్ యా వికృతిః సా ఆమిక్షేత్యుచ్యతే. కాఁచఁబడి వేఁడియైనపాలలో

పెరుఁగు పోయుటవలన నైనవికారము ఆమిక్ష యనంబడును. ఆమా యతే క్షిప్యతే దధ్యత్రేతి ఆమిక్షా. డు మిఞ్ ప్రక్షేపణే. దీనియందు పెరుఁగు పోయఁబడును. పా. ఆమీక్షా. ౧.

* ధవిత్రం వ్యజనం తద్యద్రచితం మృగచర్మణా. ౨౩

యాగే అగ్నిప్రజ్వలనాయ మృగచర్మణా రచితం యద్వ్యజనం తత్ ధవిత్ర మిత్యుచ్యతే. యాగమందు అగ్నిని ప్రజ్వలింపఁ జేయుటకొఱకు మృగచర్మముచేఁ జేయఁబడిన విసనకఱ్ఱ ధవిత్ర మనంబడును. ధూయతే అగ్ని రనేన ధవిత్రం. ధూఞ్ కమ్పనే. దీనిచేత అగ్ని కంపింపఁజేయఁబడును. ౧.

* పృషదాజ్యం సదధ్యాజ్యే-

సదధ్యాజ్యే దధిసహితాజ్యే పృషదాజ్యశబ్దో వర్తతే. పెరుఁగుతోఁ గూడిననెయ్యి పృషదాజ్య మనంబడును. పృషద్భిః దధిబిందుభిః అన్వితమాజ్యం పృషదాజ్యం. దధిబిందువులతోఁగూడినయాజ్యము. ౧.

* పరమాన్నం తు పాయసమ్,

పరమ మన్నం పరమాన్నం. శ్రేష్ఠమైనయన్నము. ౧. పయసా సంస్కృతం పాయసం. పాలచేతఁబక్వముచేయఁబడినది. ఈ ౨ పాయసముపేళ్లు.

* హవ్య కవ్యే దైవ పైత్రే అన్నే-

దేవయోగ్యము హవ్యము, పితృయోగ్యము కవ్యము. హూయతే హవ్యం. హుదానాదనయోః. వేల్వఁబడునది. ౧. కూయతే పితృభిః స్తూయత ఇతి కవ్యం. కు శబ్దే. పితృదేవతలచేత స్తోత్రముచేయఁబడునది. ౧. వరుసగా దేవతలకును బితృదేవతలకును యోగ్యమైన అన్నముపేళ్లు.

* పాత్రం స్రువాదికమ్. ౨౪

పాతీతి పాత్రం. పా రక్షణే. రక్షించునది. ౧. స్రువము మొదలైన యజ్ఞపాత్రలపేళ్లు.

* ధ్రువోపభృజ్జుహూర్నా తు స్రువో భేదా స్స్రుచః స్త్రియః,

ధ్రువాదయః స్రుచో భేదాః. తే చ స్త్రియః స్త్రీలింగాః. స్రువస్తు నా. పుల్లింగః. ధ్రువాదిశబ్దములు ౩ స్రుక్కుయొక్క భేదములపేళ్లు. ధ్రువతీతి ధ్రువా ధ్రువ స్థైర్యే. స్థిరమైయుండునది. ౧. ఉపభ్రియతే హోమార్థమిత్యుపభృత్. త. సీ. భృఞ్ భరణే. హోమార్థమై భరింపఁ

బడునది. ౧. హూయతే అనయా జుహూః. ఊ సీ. హు దానాదనయోః. దీనిచేత వేల్వఁబడును. ౧. స్రవత్యాజ్యమస్మాదితి స్రువః. అ. పు. స్రు వణే. దీనివలన నాజ్యము స్రవించును. ౧.

* ఉపాకృతః పశురసౌ యోఽభిమన్త్ర్య క్రతౌ హతః. ౨౫

క్రతౌ యః పశుః అభిమంత్ర్య హతః స పశుః ఉపాకృత ఇత్యుచ్యతే. యజ్ఞమందు అభిమంత్రించి యేపశువు హింసింపఁబడునో, ఆ పశువు ఉపాకృత మనంబడును. ఉపామంత్ర్య క్రియత ఇతి ఉపాకృతః. కృఞ్ హింసాయాం. అభిమంత్రించి హింసింపఁబడునది. ౧

* పరమ్పరాకం శసనం ప్రోక్షణం చ వధార్థకమ్,

పరంపరాం ప్రాణానాం అకతీతి పరంపరాకం అక కుటిలాయాం గతౌ. ప్రాణపరంపరను కుటిలముగాఁ బొందునది. ౧ శస్యతే శసనం. శసు హింసాయాం. హింసించుట శసనము. పా. శమనం. ౨. ప్రోక్ష్యతే ప్రోక్షణం. ప్రోక్షించుట ప్రోక్షణము. వధకంటెఁ బూర్వము ప్రోక్షింపఁబడును ఈ 3 యజ్ఞమందలి పశువధపేళ్లు.

* వాచ్యలిఙ్గాః ప్రమీతోపసంపన్నప్రోక్షితా హతే. ౨౬

ప్రమీయత ఇతి ప్రమీతః. మీఞ్ హింసాయాం. హింసింపఁబడునది. ౧. ఉపసంపద్యతే హింసనార్థ ముపసంపన్నః పద గతౌ. హింసార్థమై పొందఁబడునది. ౨. ప్రోక్షణ మితః ప్రోక్షితః. ప్రోక్షణమును పొందునది. ఈ 3 ను విశేష్యలింగములు. యాగార్థమై హింసింపఁబడిన పశువు మొదలైనదానిపేళ్లు.

* సాంనాయ్యం హవిః-

సన్నీయతే సాంనాయ్యం. ణీఞ్ ప్రాపణే. లెస్సగా నగ్నియందు పొందింపఁబడునది. ౧. హూయత ఇతి హవిః. స. న. హు దానాదనయోః. అగ్నియందు వేల్వఁబడునది ఈ ౨ హవిస్సుపేళ్లు. దధిపయోరూపమైన హవిస్సని కొందఱు.

* అగ్నౌ తు హుతం త్రిషు వషట్కృతమ్,

అగ్నౌ హుతం వషట్కృత మిత్యుచ్యతే. అగ్నియందు వేల్వఁబడినది వషట్కృత మనంబడును. వషట్ క్రియత ఇతి వషట్కృతం. త్రి. వషట్కారయుక్తముగాఁ జేయఁబడునది. ౧.

* దీక్షాన్తోఽవభృథో యజ్ఞే-

దీక్షాఖ్యస్య కర్మణః అన్తో దీక్షాన్తః. యజ్ఞదీక్షయొక్క అంతము దీక్షాంతము. ౧. అవభ్రియతే దీక్షావ్రతం పూర్యతే అనేనే త్యవభృథః. భృఞ్ భరణే. దీనిచేత దీక్షావ్రతము నిర్వహింపఁబడును. ఈ ౨ యజ్ఞాంతమందలి న్యూనాతిరిక్తదోషపరిహారముకొఱకుఁ జేయు నిష్టి పేళ్లు. అవభృథస్నానము.

* తత్కార్హం తు యజ్ఞియమ్. ౨౭

త్రిషు-

యజ్ఞార్హం యజ్ఞియం. త్రి. ఈ౧యజ్ఞమునకు నర్హమైనవస్తువుపేరు.

* అథ క్రతుకర్మేష్టమ్-

క్రతుకర్మ యత్ తదిష్ట మిత్యుచ్యతే. యజ్ఞమందలి హోమదానాదిక్రియ ఇష్ట మనంబడును. "ఏకాగ్నికర్మహవనం త్రేతాయాం యచ్చ హూయతే, అంతర్వేద్యాం చ యద్దాన మిష్టం త దభిధీయతే" ఇతి స్మృతిః. ఇజ్యతే స్మ ఇష్టం. యజ దేవపూజాదౌ. వేల్వఁబడునది. (ఇయ్యఁబడునది) ఇష్టము. ౧.

* పూర్తం ఖాతాదికర్మ యత్,

ఖాతాదికర్మ య త్తత్పూర్త మిత్యుచ్యతే. ఖాత మనఁగా తటాకము. ఆదిశబ్దముచేత దేవాలయారామాదులును పూర్త మని చెప్పఁబడును. "పుష్కరిణ్య స్సభా వాపీ దేవస్యాయతనాని చ, ఆరామశ్చ విశేషేణ పూర్తం కర్మ వినిర్దిశే" దితి స్మృతిః. పిపర్తి పాలయతి పశుదేవ బ్రాహ్మణాదీ నితి పూర్తం. పౄ పాలనపూరణయోః. పశుదేవ బ్రాహ్మణాదుల రక్షించునది. ౧.

* అమృతం విఘసో యజ్ఞశేషభోజనశేషయోః. ౨౮

న మ్రియంతే అనేనే త్యమృతం. మృఙ్ ప్రాణత్యాగే. దీనిచేతఁ జెడరు. ౧. విఘస్యతే విఘసః. ఘస్ ౯ అదనే. విశేషముగా భక్షింపఁబడునది. ఈ ౨ వరుసగా యజ్ఞమందు వేల్వఁగా మిగిలిన యాజ్యము మొదలయినవానికిని, దేవతలును, అతిథులును భుజింపఁగా మిగిలిన యన్నాదులకును పేళ్లు.

* త్యాగో విహాపితం దాన ముత్సర్జన విసర్జనే,

విశ్రాణనం వితరణం స్పర్శనం ప్రతిపాదనమ్.

ప్రాదేశనం నిర్వపణ మపవర్జన మంహతిః,

త్యజ్యతే త్యాగః. త్యజ హానౌ. ఇచ్చుట. ౧. విహీయతే విహాపితం. ఓ హాక్ త్యాగే. విడువఁబడునది. పా. విహాయితం. ౨. దీయతే దానం. డుదాఞ్ దానే. ఇచ్చుట. ౩. ఉత్సృజ్యతే ఉత్సర్జనం. విసృజ్యతే విసర్జనం. సృజ విసర్గే. ధనాదుల విడుచుట. ౪. ౫ విశ్రాణ్యతే విశ్రాణనం. శ్రణ దానే. ఇచ్చుట. ౬. వితరంత్యనేన వితరణం. తౄ ప్లవనతరణయోః. దీనిచేత నరకమును తరింతురు. ౭. స్పృశ్యతేఽనేన స్పర్శనం. స్పృశ స్పర్శే. దానమందు వస్తువు స్పృశింపఁబడును గనుక ఉపచారమున దానమును స్పర్శనము. ౮. ప్రతిపాద్యతే అనేన ప్రతిపాదనం. పద్ ౯ గతౌ. దీనిచేత పుణ్యము ప్రతిపాదింపఁబడును. ౯. ప్రాదిశ్యతే ప్రాదేశనం. దిశ అతిసర్జనే. ఇచ్చుట. ౧౦. నిర్వాప్యతే నిర్వపణం. టు వప్ బీజసంతానే. మీఁదిజన్మమునకు మొలవఁబెట్టఁబడునది. ౧౧. అపవర్జ్యతే పాప మనేనే త్యపవర్జనం. వృజీ వర్జనే. దీనిచేతఁ బాపము వర్జింపఁబడును. పా. అపసర్జనం. ౧౨. హంతి పాపమి త్యంహతిః. ఇ. సీ. హన హింసాగత్యోః. పాపమును జెఱుచునది. ఈ ౧౨ దానము పేళ్లు.

* మృతార్థం తదహర్దానం త్రిషు స్యా దౌర్ధ్వదైహికమ్. 3౦

మృతార్థం తదహర్దానం మృతాహ్నే పిండాదిదానం ఔర్ధ్వదైహిక మిత్యుచ్యతే. మృతులైనవారికొఱకు మృతాహస్సులయందుఁ జేయుపిండదానాదులు ఔర్ధ్వదైహిక మనంబడును. దేహాదూర్ధ్వ భవమౌర్ధ్వదైహికం. దేహమునకంటె మీఁదఁ గలుగునది. ఊర్ధ్వదేహే భవ మౌర్ధ్వదైహికం. ఊర్ధ్వదేహమందుఁ గలుగునది. ౧.

* పితృదానం నివాప స్స్యాత్-

నివాప్యతే నివాపః. టు వప్ బీజసంతానే. పితృదేవతలను గూర్చి చేయఁబడునది. ఉపసర్గవశమున నీధాతువు పితృదానార్థకము. ౧. ప్రేతత్వమును విడిచి పితృత్వమును బొందినవారినిఁగూర్చి చేయుజలాంజల్యాదిదానము.

*

శ్రాద్ధం తత్కర్మ శాస్త్రతః,

శ్రద్ధయా దీయతే శ్రాద్ధం. శ్రద్ధచేత నియ్యఁబడునది. ఈ ౧ శాస్త్రోక్తమైన దేశకాలపాత్రాది నియమముచేత నాపితృదేవతలనుగూర్చి చేయఁబడు బ్రాహ్మణభోజనాదికము. తద్దినము.

* అన్వాహార్యం మాసికః-

పితృయజ్ఞా దన్వాహ్రియత ఇతి అన్వాహార్యం. పితృయజ్ఞమునకు వెనుక చేయఁబడునది. ౧. మాసే మాసే క్రియత ఇతి మాసికం, నెల నెలకు చేయఁబడునది. ఈ ౨ నెలనెలకు చేయు పిండపితృయజ్ఞముపేళ్లు. దర్శశ్రాద్ధము.

* అంశోఽష్టమోఽహ్నః కుతపోఽస్త్రియామ్. ౩౧

పంచదశాంశీకృతస్య అహ్నః ద్విఘటికాత్మకః అష్టమో భాగః కుతప ఇత్యుచ్యతే. తథా చ స్మృతిః—"రౌద్రశ్శ్వేతశ్చ మైత్రశ్చ తథా శారభటః స్మృతః, సావిత్రో విజయశ్చైవ గాన్ధర్వః కుతపస్తథా. రౌహిణేయో విరించశ్చ సోమనాథ నిరృతిస్తథా, మాహేన్ద్రో వరుణశ్చైవ భటః పంచదశః స్మృత" ఇతి. పగటిని పదునేనుపాళ్లు చేసి అం దేడుపాళ్లు పోఁగా నెనిమిదవపాలు కుతప మనంబడును. సూర్యోఽస్మిన్ కుం భువం తపతీతి కుతపః. అ. పు. తప సంతాపే. సూర్యుఁడు దీనియందు భూమిని దపింపఁజేయును. "కుం యత్ర గోపతి ర్గోభిః కాన్తేనాహ్న స్తపతి క్షణే, స కాలః కుతపో నామ శ్రాద్ధం తత్ర ప్రదీయత" ఇతి.౧.

* పర్యేషణా పరీష్టిశ్చాన్వేషణా చ గవేషణా,

పర్యేష్యతేఽనయా పర్యేషణా, పరీష్టిశ్చ. ఇష గతౌ. దీనిచేత అంతట తిరుగఁబడును. ౧, ౨. అన్విష్యతే అనయా అన్వేషణా. దీనిచేత వెంటఁ దిరుగఁబడును. ౩. గవేషణం. గవేషణా గవేష మార్గణే. వెదకుట. ఈ ౪ శ్రాద్ధాదులయందు బ్రాహ్మణుని వెదుకుటపేళ్లు.

* సని స్త్వధ్యేషణా-

సన్యతేఽస్మి న్నితి సనిః. ఇ. సీ. షణు దానే. దీనిచేత నియ్యఁబడును. ౧. అధ్యేష్యతే అధ్యేషణా. ఇష గతౌ. పూజ్యులను సత్కరించుట అధ్యేషణ. ఈ ౨ గురువులు మొదలైనపూజ్యులను సత్కారపూర్వకముగా నొకప్రయోజనమందు నియోగించుటపేళ్లు.

* యాచ్ఞాభిశస్తి ర్యాచనార్థనా. ౩౨

యాచనం యాచ్ఞా, యాచనా. టు యాచృ యాచ్ఞాయాం. అడుగుట. ౧, ౨. అభిశంసనం అభిశస్తిః. ఇ. సీ. శంసు స్తుతౌ. స్తోత్రముచేయుట. ౩. అర్థన మర్థనా. అర్థ ఉపయాచ్ఞాయాం. అడుగుట. ఈ ౪ అడుగుటపేళ్లు.

* షట్తు త్రిషు-

ఇఁకమీఁద నాగంతుశబ్దముదాక ౬ శబ్దములు త్రిలింగములు.

* అర్ఘ్య మర్ఘార్థే పాద్యం పాదాయ వారిణి,

అర్ఘార్థం వారి అర్ఘ్యం పూజకొఱకైనజలము. ౧.అర్ఘ మనఁగా పూజ; తదర్థమైనజలాదులు అర్ఘ్య మనంబడును.

* క్రమా దాతిథ్యాతిథేయే అతిథ్యర్థేఽత్ర సాధుని. ౩౩

అతిథ్యర్థేభక్తాదౌ అతిథౌ సాధుని కర్మాదౌ యథాక్రమం ఆతిథ్యాతిథేయశబ్దౌ వర్తేతే. ఆతిథ్యాతిథేయశబ్దములు వరుసగా నతిథులకొఱకైన యన్నాదులయందును, అతిథులయందు యుక్తమైన యాహ్వానాదిక్రియలయందును వర్తించును. అతిథిభ్యః పరికల్పిత మాతిథ్యం. అతిథులకొఱకు చేయఁబడినది. ౧. అతిథిషు సాధు ఆతిథేయం. అతిథులయందుఁ దగినది.

* స్యా దావేశిక ఆగన్తు రతిథి ర్నా గృహాగతే,

ఆవేశాత్ స్వగృహాత్ ఆగతః ఆవేశికః తనయింటనుండి వచ్చినవాఁడు. ౧. ఆగచ్ఛతీత్యాగన్తుః. ఉ. పు. వచ్చినవాఁడు. ౨. అతతి సతతం గచ్ఛతీ త్యతిథిః. ఇ. పు. అత సాతత్యగమనే. ఎప్పుడు తిరుగువాఁడు. ఈ ౩ అతిథులపేళ్లు.

* పూజా నమస్యాపచితి స్సపర్యార్చార్హణాస్సమాః. ౩౪

పూజనం పూజా. పూజ పూజాయాం. పూజించుట. ౧. నమనం నమస్యా. నమస్కరించుట. ౨. అపచాయనం అపచితిః. ఇ. సీ. చాయృ పూజానిశామనయోః. పూజించుట. ౩. పరేణ సహ వర్తతే సపరః. సపరే సాధ్వీ సపర్యా. ఉత్తమగుణసహితునియందు మంచిది. ౪. అర్చన మర్చా. అర్చ పూజాయాం. అర్చించుట. ౫. అర్హణం అర్హా. అర్హ పూజాయాం పూజించుట. ఈ ౬ పూజించుటపేళ్లు.

* వరివస్యా తు శుశ్రూషా పరిచర్యా ప్యుపాసనా,

వరివసనం వరివస్యా. పరిచర్యసేయుట. ౧. శ్రోతు మిచ్ఛా శుశ్రూషా. శ్రు శ్రవణే. విన నిచ్ఛయించుట. ౨. పరిచరణం పరిచర్యా. చర గతిభక్షణయోః. సమీపమందు చరించుట. ౩. ఉప సమీపే ఆసనం ఉపాసనా. ఆస ఉపవేశనే. సమీపమం దుండుట ఉపాసనము. ఈ ౪ శుశ్రూషపేళ్లు. చెప్పినట్లు మెలఁగుట.

* వ్రజ్యాటాట్యా పర్యటనమ్-

వ్రజనం వ్రజ్యా వ్రజ గతౌ. తిరుగుట. ౧. పునఃపునరటనం అటాట్యా. పలుమాఱు దిరుగుట. ౨. పరితః అటనం పర్యటనం. అట గతౌ. అంతటఁ దిరుగుట. ఈ ౩ భిక్షాద్యర్థమై పలుమాఱు తిరుగుటపేళ్లు.

* చర్యా త్వీర్యాపథస్థితిః. ౩౫

చరణం చర్యా. చర గతిభక్షణయోః. చరించుట. ౧. ఈర్యతే జ్ఞాయతే ఈర్యా. ఈర గతౌ. ఈర్యాయాః పన్థాః ఈర్యాపథః ధ్యానాద్యుపాయః, తస్మిన్ స్థితిః ఈర్యాపథస్థితిః. ధ్యానమౌనాది వ్రతముల యందు చాంచల్యము లేక స్థిరముగా నుండుటపేళ్లు. యతులు నడచుట నిలుచుట కూర్చుండుట పరుండుట మొదలగునవి యీర్యలు; వాని మార్గమం దుండుట యని కొందఱు.

* ఉపస్పర్శ స్త్వాచమనమ్-

ఉపస్పృశ్యంతే అఙ్గా న్యత్రేతి ఉపస్పర్శః. స్పృశ సంస్పర్శనే. దీనియం దంగములు స్పృశింపఁబడును. ౧. ఆచమ్యతే ఉదక మత్రేతి ఆచమనం. చము అదనే. ఉదకము దీనియందు పానము చేయఁబడును. ఈ ౨ శుద్ధాచమనము పేళ్లు.

* అథ మౌన మభాషణమ్,

మునేర్భావో మౌనం. మునియొక్క భావము మౌనము. ౧. అభాషణం=వ్రతములయందు మాటలాడక యుండుట.

* ఆనుపూర్వీ స్త్రియాం వావృ త్పరిపాటీ అనుక్రమః. ౩౬
పర్యాయశ్చ-

పూర్వమనుక్రమ్య తిష్ఠత్యనుపూర్వం. తస్య భావః ఆనుపూర్వీ. స్త్రీ. పూర్వమును తప్పక అనుసరించియుండుట అనుపూర్వము. దాని భావము ఆనుపూర్వి. ౧. ఆవర్తనమావృత్. త. సీ. వృతు వర్తనే. ౨.

పరిపాటనం పరిపాటీ. సీ. అట పట గతౌ. క్రమము. ఉపసర్గవశమున నీధాతువునకు క్రమార్థత్వము. ౩. అనుక్రమణ మనుక్రమః. క్రము పాదవిక్షేపే. పూర్వము ననుసరించిపోవుట. ౪. పర్యయనం పర్యాయః. ఇణ్ గతౌ. ఈ ౫ స్వాధ్యాయక్రమము పేళ్లు.

* అతిపాతస్తు స్యాత్పర్యయ ఉపాత్యయః,

అతిక్రమ్య పతనం అతిపాతః. పత్ ౢ గతౌ. అతిక్రమించిపోవుట అతిపాతము. ౧. ప్రాప్తం పరిత్యజ్య అయనం పర్యయః. ఇణ్ గతౌ. ప్రాప్తమును బరిత్యజించి పోవుట పర్యయము. ౨. ఉప సమీపస్థ మతిక్రమ్య అయనం ఉపాత్యయః. ఇణ్ గతౌ. సమీపమం దుండుదాని నతిక్రమించిపోవుట ఉపాత్యయము. ౩. క్రమము తప్పుట. విడివడుట.

* నియమో వ్రత మస్త్రీ తచ్చోపవాసాది పుణ్యకమ్. ౩౭

నియమ్యత ఇతి నియమః. యము ఉపరమే. శాస్త్రముచేత నియమింపఁబడునది. ౧. వ్రత్యతే అన్నాదిక మనేనేతి వ్రతం. అ. స్న. వ్రతీ వర్జనే. అన్నాదులు దీనిచేత విడువఁబడును. ౨. పుణ్యహేతుత్వాత్ పుణ్యకం. పుణ్యహేతువు. ౩. శాస్త్రవిహిత మైననియమము వ్రత మనఁబడును. ఉపవాసాదిరూపమైన యావ్రతము పుణ్యక మనంబడును.

* ఉపవస్తం తూపవాసః-

ఉప సమీపే వసనం ఉపవస్తం. ఉపవాసశ్చ. అగ్నిసమీపమం దుండుట ఉపవస్తము. ఉపవాసము. పా. ఔపవస్తం. ౧, ౨. యజమానుఁ డగ్నిసమీపమం దాచరించు ననశనవ్రతముపేళ్లు. ఉపవాసమాత్రమునకును పేళ్లు.

* వివేకః పృథగాత్మతా,

పృథగాత్మతా ప్రకృతిపురుషయోర్విభాగేన జ్ఞానం వివేక ఇత్యుచ్యతే. ప్రకృతిపురుషులు వేఱని యెఱుఁగుట. వివేచనం వివేకః. విచిర్ పృథగ్భావే ప్రకృతిపురుషుల నేర్పఱచుట.

* స్యా ద్బ్రహ్మవర్చసం వృత్తాధ్యయనర్ధిః-

౧. వృత్తాధ్యయనర్ధిః. వృత్త = మంచియనుష్ఠానముయొక్కయు, అధ్యయన=వేదపాఠముయొక్కయు, ఋద్ధిః=సమృద్ధి బ్రహ్మవర్చస మనంబడును. బ్రహ్మణః తపస్స్వాధ్యాయాదే ర్వర్చః తేజో బ్రహ్మవర్చసం.

బ్రహ్మ మనఁగా అనుష్ఠానము, స్వాధ్యాయంబును. అందువల్ల నైన తేజస్సు బ్రహ్మవర్చసము.

* అథాఞ్జలిః. ౩౮

పాఠే బ్రహ్మాఞ్జలిః-

బ్రహ్మణే వేదా యాఞ్జలిః బ్రహ్మాఞ్జలిః. బ్రహ్మ మనఁగా వేదము. దానికొఱకుఁ జేసినయంజలి. ఈ ౧ వేదపాఠమందు మ్రొక్కుటకై మోడ్చినయంజలి పేరు.

* పాఠే విప్రుషో బ్రహ్మబిన్దవః,

బ్రహ్మణి వేదపాఠే బిందవః బ్రహ్మబిందవః. ఉ. పు. వేదపాఠమందలి తుంపురులు. ఈ ౧ వేదము చదువునప్పుడు నోటఁ వెడలెడు తుంపురులు పేరు.

* ధ్యానయోగాసనే బ్రహ్మాసనమ్-

బ్రహ్మణే ఆసనం బ్రహ్మాసనం. బ్రహ్మకొఱకైనయాసనము. ౧. ధ్యానమందును యోగమందును జేయఁబడు స్వస్తికము, పద్మకము మొదలైనయాసనముల పేళ్లు.

* కల్పే విధిక్రమౌ. ౩౯

కల్ప్యతేఽనేన కల్పః. క్లృపక్లృప్తౌ. దీనిచేత విధింపఁబడును. ౧. విధీయతే అనేన విధిః. ఇ. పు. విధ విధానే. దీనిచేత విధింపఁబడును. ౨. క్రమ్యతేఽనేనేతి క్రమః. దీనిచేత ప్రక్రమింపఁబడును. ౩. ఇది యీప్రకారముగాఁ జేయవలె నను వేదోక్తవిధానము పేళ్లు.

* ముఖ్యస్స్యాత్ప్రథమః కల్పః-

ముఖమివ ప్రధానత్వాత్ ముఖ్యః. ప్రధానమైనవిధి. ప్రథమః ఆద్యః కల్పః విధిః. 'వడ్లతో వేల్వుము' ఈ మొదలగువిధముగా మొదటఁ జెప్పిన విధి పేరు.

* అనుకల్పస్తతోఽధమః,

అను పశ్చాత్కల్ప్యత ఇతి అనుకల్పః. వెనుక విధింపఁబడునది. తతః = ఆ మొదటిదానికంటె, అధమః = తక్కువైనది. 'వడ్లు దొరకవేని నీవారాదులైనఁ జాలును' అనునట్లు వెనుకఁ జెప్పిన విధి పేరు.

సంస్కారపూర్వం గ్రహణం స్యాదుపాకరణం శ్రుతేః. ౪౦

సంస్కారః ఉపనయః తత్పూర్వకం శ్రుతేర్వేదస్య గ్రహణం ఉపాకరణ మిత్యుచ్యతే. సంస్కార మనఁగా నుపనయనము; అది మొదలుగా వేదముఁ జదువదొరకొనుట ఉపాకరణ మనంబడును. ఉపాక్రియతే స్వీక్రియతే శ్రుతి రనేనేత్యుపాకరణం డుకృఞ్ కరణే. వేదము దీనిచేత స్వీకరింపఁబడును. ౧. సంస్కారపూర్వకమైనవేదగ్రహణము.

* సమే తు పాదగ్రహణ మభివాదన మిత్యుభే,

పాదయోర్గ్రహణం పాదగ్రహణం. గ్రహ ఉపాదానే. పాదములఁ బట్టుకొనుట. ౧. అభివాద్యతే ఆశీర్వాదః క్రియతే అనేనేత్యభివాదనం. వది అభివాదనస్తుత్యోః. దీనిచేత ఆశీర్వదింపఁబడును. ఈ ౨ గోత్రనామములఁ జెప్పి మ్రొక్కుటపేళ్లు.

* భిక్షుః పరివ్రాట్కర్మన్దీ పారాశర్యపి మస్కరీ. ౪౧

భిక్షతే భిక్షుః ఉ. పు. భిక్ష భిక్షాయాం. అడుగువాఁడు ౧. పరిత్యజ్య సర్వం వ్రజతీతి పరివ్రాట్. జ. పు. వ్రజ గతౌ. అన్నిటిని బరిత్యజించి పోవువాఁడు. ౨. కర్మందఋషిప్రోక్తసూత్రమధీత ఇతి కర్మందీ. న. పు. కర్మందుఁ డనుఋషి చెప్పినసూత్రముల నధ్యయనము చేయువాఁడు. ౩. పారాశర్యప్రోక్తసూత్ర మధీతే పారాశరీ. న. పు. వేదవ్యాసులుచెప్పిన సూత్రముల నధ్యయనము సేయువాఁడు. ౪. మస్కరో వేణుదండః. సోఽస్యాస్తీతి మస్కరీ. న. పు. మస్కర మనఁగా వెదురుగడ; అది గలవాఁడు. మా కరణశీలః కామకర్మప్రతిషేధపరో వా మస్కరీ. కామ్యకర్మములను బ్రతిషేధించుస్వభావముగలవాఁడు. ఈ ౫ సన్న్యాసిపేళ్లు.

* తపస్వీ తాపసః పారికాఙ్క్షీ-

తపోఽస్యాస్తీతి తపస్వీ. న. పు తాపసశ్చ. తపస్సుగలవాఁడు. ౧. పరం బ్రహ్మజ్ఞానం కాంక్షత ఇతి పారికాంక్షీ. న. పు. పర మనఁగా బ్రహ్మజ్ఞానము. దానిని గోరువాఁడు. ఈ ౩ తపస్సుగలవాని పేళ్లు.

* వాచంయమో మునిః,

వాచం నియచ్ఛతీతి వాచంయమః. యమ ఉపరమే. వాక్కును నిలుపువాఁడు. ౧. మన్యతే మునిః. ఇ. పు. మన జ్ఞానే. జ్ఞానము గలవాఁడు. ౨. మౌనవ్రతముగలవాని పేళ్లు. ఈ ౧౦ యు. సన్న్యాసిపేళ్లని కొందఱు.

* తపఃక్లేశసహో దాన్తః-

దామ్యతి ఇంద్రియేభ్య ఇతి దాంతః. దము ఉపశమే. ఇంద్రియములవలన నుపశమించువాఁడు. తపమువలనికష్టము నోర్చువాఁడు.

* వర్ణినో బ్రహ్మచారిణః. ౪౨

వర్ణా ఏషాం సంతీతి వర్ణినః. న. పు. స్తుతులు (బ్రాహ్మణాది వర్ణములు) గలవారు. ౧. బ్రహ్మ వేదాధ్యయనవ్రతం చరంతీతి బ్రహ్మచారిణః. న. పు. చర గతిభక్షణయోః. బ్రహ్మ మనఁగా వేదాధ్యయనవ్రతము; దాని నాచరించువారు ఈ ౨ బ్రహ్మచారి పేళ్లు.

* ఋషయస్సత్యవచసః-

జ్ఞానస్య పారగమాత్ ఋషిః ఇ.పు.ఋ గతౌ. జ్ఞానముయొక్క పారమును బొందినవాఁడు. ౧. సత్యం వచో యేషాం తే సత్యవచసః. స. పు. సత్యమైనవాక్కులు గలవారు. ౨. ఋషుల పేళ్లు.

* స్నాతక స్త్వాప్లుతో వ్రతీ,

వ్రతార్థం స్నాతీతి స్నాతకః.ష్ణా శౌచే. వ్రతముకొఱకు స్నానము చేయువాఁడు. ౧. గంగాదిపుణ్యతీర్థేషు ఆప్లవణే ఆప్లుతః. ప్లుజ్ గతౌ. గంగాదిపుణ్యతీర్థములయందు స్నానముచేయువాఁడు. ఈ౨ వేదాధ్యయనము చేసినపిమ్మట ఆశ్రమాంతరమునకుఁ బోక వ్రతయుక్తుఁడై తీర్థస్నానశీలుఁడై యుండు బ్రహ్మచారి పేళ్లు.

* యే నిర్జితేన్ద్రియగ్రామా యతినో యతయశ్చ తే. ౪౩

యతం ఇంద్రియసంయమః ఏషా మస్తీతి యతినః. న. పు. ఇంద్రియనియమము గలవారు.౧.యచ్ఛంతి ఇంద్రియేభ్య ఇతి యతయః.ఇ.పు. యమ ఉపరమే.ఇంద్రియములవలనఁ జాలించినవారు. ఈ ౨ జయింపఁబడిన యింద్రియసమూహముగలవారి పేళ్లు.

* యః స్థణ్డిలే వ్రతవశా చ్ఛేతే స్థణ్డిలశా య్యసౌ,
స్థాణ్డిలశ్చ-

స్థండిలే శేతే స్థండిలశాయీ. న. పు. స్థాండిలశ్చ. స్థండిల మనఁగా తృణాదులచేఁ గప్పఁబడినభూమి; దానియందుఁ బరుండువాఁడు. ఈ ౨ వ్రతవశమున భూమిపై బరుండువాని పేళ్లు.

* అథ విరజ స్తమస స్స్యు ర్ద్వయాతిగాః. ౪౪

రజస్తమోగుణములు లేక కేవలసాత్త్వికులయినవారు ద్వయా

తిగు లనంబడుదురు.ద్వయం రజస్తమోగుణా వతీత్య గచ్ఛంతీతి ద్వయాతిగాః అ. పు రజస్తమోగుణములు రెంటి నతిక్రమించినవారు. ౧.

* పవిత్రః ప్రయతః పూతః-

పూయతేఽనేన పవిత్రః.పూతశ్చ. పూఞ్ పవనే. వీనిచేతఁ బవిత్రముచేయఁబడును. ౧,౨. ప్రయచ్ఛతి ఉపరమతీంద్రియేభ్య ఇతి ప్రయతః. యమ ఉపరమే. ఇంద్రియములవలన మరలినవాఁడు. ఈ౩ను శుచియైనవాని పేళ్లు.

* పాషణ్డా స్సర్వలిఙ్గినః,

(కౌపీనం ఖణ్డితం వాస స్త్రిషు కన్థ్యా పుటీ తథా,
ప్రవ్రజ్యా తు పరివ్రజ్యా తపస్వీ తు తపస్వినః.)

పాశాఁ సంసృతిబంధహేతుభూతాని అసచ్ఛాస్త్రాణి అణంతి వదంతీతి పాషండాః. అ.పు.అణ శబ్దే. సంసారబంధహేతుభూతములైన యసచ్ఛాస్త్రములను పలుకువారు.౧. సర్వేషా మాశ్రమాణాం లింగాని భజంత ఇతి సర్వలింగినః. న. పు. సర్వాశ్రమ చిహ్నములు గలవారు. ఈ ౨ వేదబాహ్యులైనబౌద్ధకాపాలికక్షపణకాదుల పేళ్లు.

* పాలశో దణ్డ ఆషాఢో వ్రతే-

ఆషాఢాసు జాతః ఆషాఢః. పూర్వాషాఢాది నక్షత్రములయం దగునట్టిది. ౧. పాలాశః. దణ్డః. బ్రహ్మచర్యాదివ్రతమందుఁ బట్టు మోదుగు కోల. ౪౫

* రామ్భస్తు వైణవః.

రంభాశబ్దేన వంశో బోధ్యతే రంభాయావికారో రాంభః. రంభ యనఁగా వెదురు. దాని చేతనైనది రాంభము. వ్రతమందలి వెదురుకోల.

* అస్త్రీ కమణ్డలుః కుణ్డీ-

కం జలం అండే మధ్యే లాతీతి కమండలుః. ఉ.పు. లా ఆదానే. ఉదకమును మధ్యమందు గ్రహించునది. ౧. కుండవద్వర్తులత్వాత్ కుండీ. ఈ. స్త్రీ. కుండవలె వట్రువగా నుండునది. ఈ ౨ కమండలువు పేళ్లు.

* వ్రతినా మాసనం బృసీ,

బ్రువంతోఽస్యాం సీదంతీతి బృసీ. ఈ. స్త్రీ. బ్రూఞ్ వ్యక్తాయాం వాచి. షద్ ౢ విశరణగత్యవసాదనేషు. చదువుచు దీనియందుఁ గూర్చుం

దురు. పా. బ్రషీ. "వసా తసీ బ్రసీమాంసీ" అని దంత్యాంతములయందు చంద్రగోమి. "గండూషా మంజూషా బ్రషీ" అని మూర్ధన్యాంతములయందు కారిక. ఈ ౧ వ్రతస్థులు కూర్చుండుదర్భాదాసనము పేరు.

* అజినం చర్మ కృత్తిః స్త్రీ-

అజ్యతే క్షిప్యత ఇతి అజినం. అజ గతిక్షేపణయోః. వేయఁబడునది. ౧. చరతి కటిప్రదేశమితి చర్మ. న.న. చరగతిభక్షణయోః. కటిప్రదేశమును బొందునది. ౨. కృత్యతే కృత్తిః. ఇ. సీ. కృతీ ఛేదనే. కోయఁబడునది. ఈ 3 మృగచర్మ మొదలగుదానిపేళ్లు.

* భైక్షం భిక్షాకమదమ్బకమ్. ౪౬

భిక్షాణాం సమూహో భైక్షం. భిక్ష మెత్తినపదార్థములగుంపు భైక్షము. ఈ ౧ భిక్షాద్రవ్యముపేరు.

* స్వాధ్యాయ స్స్వ జ్జపః-

స్వవేదాధ్యయనం స్వాధ్యాయః. తమవేదము నధ్యయనము సేయుట స్వాధ్యాయము. ౧. జపనం జపః. జప వ్యక్తాయాం వాచి. జపించుట. పా. జాపః. ౨. తా నేశాఖలోనివాఁడో ఆవేదముయొక్క యధ్యయనముపేరు. పలుమారు వేదముఁ జదువుట యని కొందఱు.

* సుత్యాభిషవస్సవనం చ సా,

సున్వన్త్యస్యాం సోమలతా మితి సుత్యా, అభిషవః, సవనం చ. షుఞ్ అభిషవే. దీనియందు సోమలతను బిండుదురు. ఈ 3 స్నానమునకును, సోమలతను దంచుటకును పేళ్లు.

* సర్వైనసామపధ్వంసి జప్యం త్రిష్వఘమర్షణమ్. ౪౭

అఘం మృష్యతే అనేన అఘమర్షణం. త్రి. మృష హింసాయాం. దీనిచేత పాపము చెఱుపఁబడును. అఘమర్షణీ ఋక్. అఘమర్షణో మంత్రః. ఈ ౧ సర్వపాపములను బోఁగొట్టుటకు జపించుమంత్రము.

* దర్శశ్చ పౌర్ణమాసశ్చ యాగౌ పక్షాన్తయోః పృథక్,

పక్షాంతయోః=పక్షాంతములైనయమావాస్యాపూర్ణిమలయందుఁ జేయఁబడుయాగములు. పృథక్=వేఱుగా-దర్శము, పౌర్ణమాసము అనంబడును. దర్శే విహితో యాగః దర్శః. అమావాస్యయందుఁ జేయఁబడుయాగము దర్శము. ౧. పౌర్ణమాస్యాం విహితో యాగః పౌ

ర్ణమాసః. పూర్ణిమయందు విహితమైనయాగము పౌర్ణమాసము. ౧.

* శరీరసాధనాపేక్షం నిత్యం యత్కర్మ తద్యమః.

యమ్యతే చిత్తమనేన యమః. యమ ఉపరమే. దీనిచేత మనస్సు నిలుపఁబడును. ౧. శరీరమాత్రమునే సాధనముగా నపేక్షించుచు యావజ్జీవము చేయఁదగిన సత్యాహింసా సంధ్యాదులు.

* నియమస్తు స యత్కర్మా నిత్య మాగన్తు సాధనమ్,

నియమ్యతే పురుషోఽనే నేతి నియమః. యమ ఉపరమే. పురుషుఁడు దీనిచేత నియమింపఁబడును. ౧. శరీరముకంటె బాహ్యములైనమృజ్జలాదులు సాధనముగాఁ గలిగి నిత్యము సేయవలయు ననునిర్బంధము లేనిశౌచతపస్స్వాధ్యాయదేవతా నమస్కారాదులు. (కొందఱిచట "క్షౌరంతు భద్రాకరణం ముండనం వపనం తథా" అనుదానిం జదివెదరు. ఇది లింగాభట్టీయటీకాసర్వస్వాదులయం దెచ్చటను వ్యాఖ్యాతము కాకుండుటచేఁ బ్రక్షిప్తమని తోఁచుచున్నది.)

* ఉపవీతం యజ్ఞసూత్రం ప్రోద్ధృతే దక్షిణే కరే. ౪౮

ఉపవీయతే వామస్కంధోఽనేనేతి ఉపవీతం. వ్యేఞ్ సంవరణే. ఎడమభుజము దీనిచేతఁ గప్పఁబడును. ౧. కుడిచేయి తొడగఁబడుచుండఁగా నెడమభుజముమీఁద నుండు జన్నిదము.

* ప్రాచీనావీత మన్యస్మిన్-

ఆవీయతే ఆవీతం ప్రాచీనం చ తదావీతం చ ప్రాచీనావీతం. వ్యేఞ్ సంవరణే. ప్రాచీనమై దక్షిణభుజమంతఁ గప్పఁబడునది. ౧. ఎడమచేయి తొడగఁబడుచుండఁగా కుడిభుజముమీఁద నుండు జన్నిదము.

* నివీతం కణ్ఠలమ్బితమ్,

నియతం వీయతేస్మ నివీతం. నియతముగాఁ గప్పఁబడునది. ౧. కణ్ఠే లమ్బితం. మెడలోఁ బూసలదండవలె వ్రేలాడు జన్నిదము.

* అఙ్గుళ్యగ్రే తీర్థం దైవం-

వ్రేళ్లకొనలయందు దేవసంబంధమైనతీర్థ ముండును. దానిచే దేవతర్పణము సేయవలె ననుట. తీర్యతే పాప మనేనేతి తీర్థం. తౄ ప్లవనతరణయోః. దీనిచేఁ బాపము తరింపఁబడును. దేవానా మిదం దైవం. దేవతలసంబంధమైనతీర్థము.

* స్వల్పాఙ్గుళ్యోర్మూలే కాయమ్. ౫౦

స్వల్పాంగుళ్యోర్మూలే = చిటికెనవ్రేలు దర్భవ్రేలు వీని మొదట, కాయం=ఋషితీర్థ ముండును. కః ప్రజాపతిర్దేవతాఽస్య కాయం. పులస్త్యాది ప్రజాపతులు దేవతలుగాఁ గలిగినది. పులస్త్యాది ప్రజాపతులు ఋషులు గనుక ఆ ప్రదేశములవలననే ఋషితర్పణము సేయవలె ననుట. ౧.

* మధ్యేఽఙ్గుష్ఠాఙ్గుళ్యోః పైత్రమ్-

అంగుష్ఠాంగుళ్యోర్మధ్యే = పెద్దవ్రేలు జుట్టనవ్రేళ్లనడుమ పైత్రం =పిత్ర్యమైనతీర్థ ముండును. దానిచేత పితృతర్పణము సేయవలె ననుట. పితౄణా మిదం పైత్రం. పితృసంబంధమైనది పైత్రము. ౧.

* మూలే త్వఙ్గుష్ఠస్య బ్రాహ్మమ్,

అంగుష్ఠస్యమూలే = పెద్దవ్రేలి మొదట, బ్రాహ్మం = బ్రహ్మసంబంధమైన తీర్థ ముండును. బ్రహ్మణ ఇదం బ్రాహ్మం. బ్రహ్మసంబంధమైనది. దానిచేతనే బ్రహ్మతర్పణము సేయవలె ననుట. ౧.

* స్యాద్బ్రహ్మభూయం బ్రహ్మత్వం బ్రహ్మసాయుజ్యమిత్యపి. ౫౧

బ్రహ్మణో భావః బ్రహ్మభూయం, బ్రహ్మత్వం చ. బ్రహ్మమగుట బ్రహ్మభూయము, బ్రహ్మత్వము. ౧, ౨. సయుక్ సంబంధీ తస్య భావః సాయుజ్యం. బ్రహ్మణః సాయుజ్యం బ్రహ్మసాయుజ్యం. బ్రహ్మమునఁ గలయుట బ్రహ్మసాయుజ్యము. ఈ 3 బ్రహ్మభావము నొందుటపేళ్లు.

* దేవభూయాదికం తద్వత్-

ఈ ప్రకారముగానే దేవభూయము, దేవత్వము, దేవసాయుజ్యము. దేవతలయందుఁ గలియుట పేళ్లు. ఆదిశబ్దముచేత రాజభూయ, రాజత్వ, రాజసాయుజ్యాదులు గ్రహింపఁబడుచున్నవి.

* కృచ్ఛ్రం సాంతపనాదికమ్,

"త్ర్యహం ప్రాత స్త్ర్యహం సాయం త్ర్యహ మద్యాదయాచితం, త్ర్యహం పరం చ నాశ్నీయాత్ కృచ్ఛ్రం సాంతపనం స్మృతం" మూఁడుదినములు పగలు భోజనముచేసి, మూఁడుదినములు రాత్రులయందే భోజనముచేసి, మూఁడుదినములు అడుగకవచ్చినపదార్థమును భుజించి, మూఁడుదినములు కేవలము ఉపవాస ముండిన నావ్రతము సాంతపనమనంబడును. అది మొదలగు చాంద్రాయణ ప్రాజాపత్యాదు లైన

వ్రతములు కృచ్ఛ్ర మనంబడును. సంతపనే భవం సాంతపనం. సంతాపమువలన నైనది గనుక సాంతపనము. కృన్తతి పాప మితి కృచ్ఛ్రం. కృతీ ఛేదనే. పాపమును బోఁగొట్టునది. ౧.

* సంన్యాసవ త్యనశనే పుమా న్ప్రాయః-

ప్రకృష్ట మేతి పుణ్యలోక మనేనేతి ప్రాయః. అ. పు. ఇణ్ గతౌ. దీనిచేఁ బ్రకృష్టముగాఁ బుణ్యలోకమును బొందుదురు. ౧. 'ప్రాయః' అని సకారాంతనపుంసక మనుసందేహము గలుగకుండుటకై 'పుమాన్' అనుట. "ప్రాయోపవేశనమతి ర్నృపతి ర్బభూవ" అని రఘువంశమందు అకారాంతప్రయోగము ఈ ౧ సంగపరిత్యాగము చేసి ప్రాణపరిత్యాగపర్యంతము ఆహారము లేకుండ నుండుట.

* అథ వీరహా. ౫౨

నష్టాగ్నిః-

వీర మగ్నిం హతవాన్ వీరహా. న. పు. హన హింసాగత్యోః. వీరుఁ డనఁగా నగ్ని. అగ్నిని విడిచినవాఁడు ౧. నష్టోఽగ్నిర్యస్యసః నష్టాగ్నిః. ఇ. పు. నష్ట మైనయగ్ని గలవాఁడు. ౨. ప్రమాదాదులచే నశించినయగ్ని గలవానిపేరు. ఉత్సర్గేష్టిఁ జేసి గార్హపత్యాగ్నిని విడిచినవాఁ డనికొందఱు.

* కుహనా లోభా న్మిథ్యేర్యాపథకల్పనా.

లోభాత్ =అన్నాదికాంక్షవలన, మిథ్యేర్యాపథకల్పనా = అసత్యమైన యీర్య యనెడు భిక్షుధర్మముయొక్క మార్గమును కల్పించుకొనుట కుహన యనంబడును. కుహతీతి కుహనా. కుహ విస్మాపనే మోసపుచ్చునది. ౧. అన్నాదులకొఱకై డంబముగా ధ్యానమౌనవ్రతాదుల ధరించి వేసముతోఁ దిరుగు టక్కరిసన్న్యాసి.

* వ్రాత్య స్సంస్కారహీన స్స్యాత్-

వ్రాత స్తోమమర్హతీతి వ్రాత్యః. ప్రాయశ్చిత్తార్థమై సమూహమును గూర్ప నర్హమైనవాఁడు. వ్రతం ప్రాయశ్చిత్త మర్హతీతి వ్రాత్యః, వ్రత మనఁగాఁ బ్రాయశ్చిత్తము. దాని కర్హుఁడైనవాఁడు. ఈ ౧ ఉపనయనాదిసంస్కారహీనుఁ డైనవానిపేరు.

* అస్వాధ్యాయో నిరాకృతిః. ౫౩

న విద్యతే స్వాధ్యాయో యస్య సః అస్వాధ్యాయః. వేదాధ్య

యనము లేనివాఁడు. ౧. నిరాక్రియత ఇతి నిరాకృతిః. ఇ. పు. వేద శూన్యుఁడని నిరాకరింపఁబడువాఁడు. ఈ ౨ వేదము చదువనివానిపేళ్లు.

* ధర్మధ్వజే లిఙ్గవృత్తిః-

ధర్మస్య ధ్వజ శ్చిహ్నం మస్యేతి ధర్మధ్వజీ. న. పు. ధర్మముయొక్క చిహ్నముగలవాఁడు. ౧. లింగం చిహ్నం వృత్తిర్జీవనమస్యేతి లింగవృత్తిః. ఇ. పు. చిహ్నమే జీవనముగాఁ గలవాఁడు. ఈ ౨ దంభార్థమై జటాదిచిహ్నములు ధరించుకొని దానివలన బ్రతుకువానిపేళ్లు.

* అవకీర్ణీ క్షతవ్రతః,

అవకీర్ణం వ్రత మస్యాస్తీతి అవకీర్ణీ. న. పు. కృా విక్షేపే.జాతిన వ్రతముగలవాఁడు. ఈ౧ పరస్త్రీగమనాదులచేత నష్టమైనబ్రహ్మచర్యాది వ్రతము గలవాఁడు.

* సుప్తే యస్మి న్నస్త మేతి సుప్తే యస్మి న్నుదేతి చ. ౫౪

అంశుమా నభినిర్ముక్తాభ్యుదితౌ తౌ యథాక్రమమ్,

యస్మిన్ ద్విజే సుప్తే సతి అంశుమా నస్త మేతి, యస్మిన్ ద్విజే సుప్తే సతి అంశుమా నుదేతి చ, తౌ యథాక్రమం అభినిర్ముక్తాభ్యుదితనామానౌ భవతః. ఏద్విజుఁడు నిద్రపోవుచుండఁగా సూర్యుఁ డస్తమించునో ఆద్విజుఁడు 'అభినిర్ముక్తుఁ'డనంబడును. ఏద్విజుఁడు నిద్రపోవుచుండఁగా సూర్యుఁ డుదయించునో వాఁడు 'అభ్యుదితుఁ' డనంబడును. యం సుప్త మభిభూయ నిర్ముఞ్చతి సూర్య స్సోఽభినిర్ముక్తః. ఏని ద్రించువాని తిరస్కరించి సూర్యుఁడస్తమించునోవాఁడు అభినిర్ముక్తుఁడు. ౧. యం సుప్తమభిభూయ ఉదేతి సూర్యః సోఽభ్యుదితః. ఎవ్వని దిరస్కరించి సూర్యుఁ డుదయించునో వాఁ డభ్యుదితుఁడు.

* పరివేత్తానుజోఽనూఢే జ్యేష్ఠే దారపరిగ్రహాత్. ౫౫

జ్యేష్ఠ అనూఢే = తోడఁబుట్టినయన్న పెండ్లాడ కుండఁగా, అనుజః=తమ్ముఁడు, దారపరిగ్రహాత్ = పెండ్లాడుటవలన, పరివేత్తా=పరివేత్త యనంబడును. పరిత్యజ్య జ్యేష్ఠం వధూం విందతీతి పరివేత్తా. ఋ. పు. విద్ ౢలాభే. అన్నను విడిచి అనఁగా అన్నకంటె ముందుగా పెండ్లాడినవాఁడు. ౧.

* పరివిత్తి స్తు తజ్జ్యాయాన్-

పరివృత్త్యతే శ్రాద్ధాదౌ పరివిత్తిః. ఇ. పు. శ్రాద్ధాదులయందుఁ బరిత్యజింపఁబడువాఁడు. పరిత్యజ్య యం వధూం విందతి యస్య అనుజః పరివిత్తిః. ఎవని విడచి తమ్ముఁడు పెండ్లాడునో వాఁడు పరివిత్తి. అన్నను విడిచి పెండ్లాడినవాని యాయన్న పేరు.

* వివాహోపయమౌ సమౌ,

తథా పరిణయోద్వాహోపయామాః పాణిపీడనమ్. ౫౬

విశేషేణ వహనం వివాహః. ౧. వహ ప్రాపణే. ఉపయమనం ఉపయమః. ౨. పరిణయనం పరిణయః. ణీఞ్ ప్రాపణే. 3. ఉద్వహనం ఉద్వాహః. వహ ప్రాపణే. ౪. ఉపయమనం ఉపయామః. యమ ఉపరమే. ౫ వరపాణినా వధూపాణేః పీడనం గ్రహణం పాణిపీడనం. వరుని హస్తముచేత వధూహస్తమును బట్టుట పాణిపీడనము. ఈ ౬ పెండ్లిపేళ్లు.

* వ్యవాయో గ్రామ్యధర్మో మైథునం నిధువనం రతమ్,

వ్యవాయనం వ్యవాయః. ఇణ్ గతౌ - స్త్రీనిబొందుట వ్యవాయము. ౧. గ్రామ్యాణాం పామరాణాం ధర్మో గ్రామ్యధర్మః-గ్రామ్యజనులధర్మము. ౨. మిథున స్యేదం మైథునం. మిథునసంబంధమైనది. 3. నిధూయంతే అఙ్గాన్యత్రేతి నిధువనం. ధూఞ్ కంపనే. దీనియందు అంగములు కదలును. ౪. రమణం రతం. రము క్రీడాయాం. రమించుట. ఈ ౫ స్త్రీసంగముపేళ్లు.

* త్రివర్గో ధర్మకామార్థైః-

త్రయాణాంవర్గః త్రివర్గః.ధర్మకామార్థములయొక్క సమూహము త్రివర్గము. ౧. ధర్మకామార్థములు మూఁడును.

* చతుర్వర్గ స్సమోక్షకైః. ౫౭

చతుర్ణాం వర్గః చతుర్వర్గః. ధర్మార్థకామమోక్షము లనునాలిగింటియొక్క సమూహము చతుర్వర్గము. ౧. మోక్షముతోఁ గూడిన యాధర్మకామార్థములు చతుర్వర్గ మనంబడును.

* సబలై స్తై శ్చతుర్భద్రమ్-

చతుర్ణాం భద్రాణాం సమూహ శ్చతుర్భద్రం. శుభస్వరూపములైననాలిగింటికూటమి చతుర్భద్రము. ౧. తుల్యబలములైనయాధర్మార్థకామమోక్షములు చతుర్భద్ర మనంబడును.

* జన్యా స్స్నిగ్ధా వరస్య యే,

జనీం వధూం వరం నయంతీతి జన్యాః. పు. వరుని, కన్యను గూర్చువారు జన్యలు. ఈ ౧ పెండ్లికొడుకు చెలికాండ్ర పేరు.

క్షత్త్రవర్గము

* మూర్ధాభిషిక్తో రాజన్యో బాహుజః క్షత్త్రియో విరాట్,

రాజ్యారోపణకాలే మూర్ధ్ని అభిషిక్తో మూర్ధాభిషిక్తః ప్రథమః క్షత్త్రియః. తత్ప్రభవతయా అనభిషిక్తా అపిమూర్ధాభిషిక్తాఖ్యాః. యథా బ్రహ్మబాహుజస్య వంశ్యా బాహుజా స్తథైవేతి జ్ఞేయం. రాజ్యమునఁ బట్టముఁ గట్టునప్పుడు శిరస్సున నభిషేకము చేయఁబడుపట్టభద్రుఁడు మూర్ధాభిషిక్తుఁడు. ఇది ఆవంశమందుఁ బుట్టినమూర్ధాభిషిక్తుఁడు కాని క్షత్త్రియమాత్రునియందును వర్తించును. ఏప్రకారముగా బ్రహ్మబాహుజునివంశమందుఁ బుట్టినవారు బాహుజు లనంబడుదురో, ఆలాగున నేయని తెలియఁదగినది. ౧. రాజ్ఞః క్షత్త్రియ స్యాపత్యం పుమాన్ రాజన్యః. జనీ ప్రాదుర్భావే. రాజుయొక్క అపత్యము రాజన్యుఁడు. ౨. బ్రహ్మణః బాహోర్జాతః బాహుజః. బ్రహ్మయొక్క బాహువులయందుఁ బుట్టినవాఁడు. ౩. క్షణాత్త్రాయతే క్షత్త్రః తస్యాపత్యం క్షత్త్రియః. క్షతమువలన రక్షించువాఁడు గనుక క్షత్త్రుఁడు రాజు. వానియపత్యముగనుక క్షత్త్రియుఁడు. ౪. విరాజతే విరాట్. జ. పు. రాజృ దీప్తౌ. విశేషముగాఁ బ్రకాశించువాఁడు. ఈ ౫ క్షత్త్రియునిపేళ్లు.

* రాజా రాట్పార్థివ క్ష్మాభృ న్నృప భూప మహీక్షితః. ౧

ప్రజాః రంజయతీతి రాజా. న. పు. రాజృ దీప్తౌ. ప్రజలను రంజింపఁజేయువాఁడు. ౧. రాజతే రాట్. జ. పు. ప్రకాశించువాఁడు. ౨. పృథివ్యా ఈశ్వరః పార్థివః. భూమికిఁ బ్రభువు. ౩. క్ష్మాం భువం బిభర్తీతి క్ష్మాభృత్. త. పు. భృఞ్ భరణే. భూమిని భరించువాఁడు. ౪. నౄన్ పాతీతి నృపః. పా రక్షణే. నరులను బాలించువాఁడు. ౫. భువం పాతీతి భూపః. భూమిని బాలించువాఁడు. ౬. మహీం క్షియతి అధివసతి మహీక్షిత్. త. పు. క్షి నివాసగత్యోః. భూమి నధివసించినవాఁడు. ౭. (క్షత్త్రియుఁడైనను కాకపోయినను) జనులను భూమిని రక్షించువానిపేళ్లు.

* రాజా తు ప్రణతాశేషసామన్త స్స్యా దధీశ్వరః,

సంసక్త స్సమంతాత్సంలగ్నః అంతో యస్యాస్సా సామంతా స్వవిషయాదనంతరా భూమిః. సమంతాయా ఇమే సామంతాః. తనదేశము పొలిమేరను దగిలియుండుభూమి సమంత. దానికి రాజులైనవారు సామంతులు. అనఁగా తనదేశముచుట్టు నుండురాజులు. నమస్కరింపఁబడిన సామంతులు గలరాజు అధీశ్వరుఁ డనంబడును. అధి=సర్వసామంతానాముపరి ఈష్టే అధీశ్వరః. ఈశ ఐశ్వర్యే. సర్వసామంతులమీఁద నైశ్వర్యయుక్తుఁడైనవాఁడు. ౧. తనచుట్టుపట్ల రాజులనువశము చేసికొన్నవానిపేరు.

* చక్రవర్తీ సార్వభౌమః-

చక్రం రాష్ట్రం స్వామిత్వేన వర్తయతీతి చక్రవర్తీ. న. పు. వృతు వర్తనే. స్వామిత్వముచేత భూచక్రమును వర్తింపఁజేయువాఁడు. ౧. సర్వభూమే రీశ్వరః సార్వభౌమః. సమస్తభూమికి నీశ్వరుఁడు. ఈ ౨ చక్రవర్తి సార్వభౌమశబ్దములు సమస్తమైనభూమి నేలురాజుపేళ్లు.

* నృపోఽన్యో మణ్డలేశ్వరః. ౨

సార్వభౌమునికంటె నన్యుఁడైన కొంతభూమి నేలెడువాఁడు మండలేశ్వరుఁ డనఁబడును. అన్యో నృపః మండలేశ్వర ఇత్యుచ్యతే. మండల స్యేశ్వరో మండలేశ్వరః. కొంతభూఖండము నేలువాఁడు.

* యేనేష్టం రాజసూయేన మణ్డలస్యేశ్వరశ్చ యః,
శాస్తి య శ్చాజ్ఞయా రాజ్ఞ స్స సమ్రాట్-

యేన రాజ్ఞా రాజసూయనామ్నా యాగేన ఇష్టం యో రాజా మండలస్య హిమవత్సేతుమధ్యే సహస్రయోజనపరిమాణస్య భూమండలస్య (ద్వాదశరాజమణ్డలస్య) ఈశ్వరః పాలయితా యశ్చ రాజ్ఞః హిమవత్సముద్రాభ్యన్తరవర్తినో నృపాన్ శాస్తి విధేయీకరోతి. ఏతే త్రయ స్సమ్రాట్ఛబ్దవాచ్యా ఇతి కేచిత్. పూర్వోక్తధర్మత్రయవిశిష్ట ఏక ఏవ రాజా సమ్రాడితి కేచిత్. రాజసూయయాగము చేసినవాఁడును, హిమవత్సేతు మధ్యమందుఁ గలసహస్రయోజనపరిమితమైనసకలభూమండలమునకు (ద్వాదశరాజమండలమునకు) నీశ్వరుఁడైనవాఁడును, హిమవత్సేతుమధ్యమందలి రాజులను దనయాజ్ఞచేత వశపఱచుకొనువాఁడును ఈమూఁడువిధములవారును సమ్రాట్టు లనంబడుదు రని కొందఱు.

ఈమూఁడువిధములు గలిగినయొకఁడే సమ్రాట్టని కొందఱు. ప్రేత్య దేవేషు ఇహ చ అతివిలక్షణతయా రాజసు మధ్యే సమ్యక్ రాజత ఇతి సమ్రాట్. జ. పు. రాజృ దీప్తౌ. స్వస్థుఁడై దేవతలయందును పుడమిని రాజులయందును లెస్సగాఁ బ్రకాశించువాఁడు. ౧.

* అథ రాజకమ్. ౩

రాజన్యకం చ నృపతి క్షత్త్రియాణాం గణే క్రమాత్,

రాజ్ఞాం సమూహో రాజకం. రాజులయొక్క సమూహము. ౧. రాజన్యానాం సమూహో రాజన్యకం. క్షత్త్రియులయొక్క సమూహము. ౧. రాజక రాజన్య శబ్దములు వరుసగా ప్రజల నేలెడు రాజుల సమూహమునకును, క్షత్త్రియజాతివారిసమూహమునకును పేళ్లు.

* మన్త్రీ ధీసచివోఽమాత్యః-

మన్త్రో గుప్తవాదః, ఇతి కర్తవ్యతావధారణం వా. సోఽస్యాస్తీతి మన్త్రీ. న. పు. మన్త్ర మనఁగా రహస్యవాదము, లేక ఇది సేయఁదగినది యను నిశ్చయము. అది గలవాఁడు. ౧. ధీయా సచతి సమవేతి ధీసచివః. షచ సమవాయే. బుద్ధితోఁ గూడియుండువాఁడు. ౨. అమాశబ్దస్సహార్థే నిపాతః అమా మన్త్రేణ సహ వర్తత ఇతి అమాత్యః. మంత్రముతోఁగూడియుండువాఁడు. ఈ ౩ ఆలోచన సెప్పుమంత్రి పేళ్లు.

* అన్యే కర్మసచివాస్తతః. ౪

తతోఽన్యే=ఆధీసచివునికంటె నన్యులై చిల్లరపనులయందు నియుక్తులైనవారు, కర్మసచివాః=కర్మసచివు లనంబడుదురు. కర్మ సచంతీతి కర్మసచివాః. అ. పు. షచ సమవాయే. చిల్లరపనులయందుఁ జేరువారు.

* మహామాత్రాః ప్రధానాని-

మహతీమాత్రా పరిచ్ఛదః యేషాం తే మహామాత్రాః. అ. పు. అధికమైనసేన గలవారు. ౧. ప్రథంతే ప్రధానాని. ప్రథ ప్రఖ్యానే. ప్రకృష్టముగా భరించువారు. రూపభేదమున నపుంసకము. పుంలింగముం గలదు. "మహామాత్రః ప్రధానస్స్యాత్" అని పుంస్కాండమందు వోపాలితుఁడు. ౨. ఉత్కృష్టులు హీనులుం గాక మధ్యమాధికారములయందు వ్యవస్థితులైనదళవాయి మొదలయినవారి పేళ్లు.

* పురోధాస్తు పురోహితః,

శాంతిక పౌష్టికాది కర్మసు పురో ధీయత ఇతి పురోధాః. స. పు. పురోహితశ్చ. డు ధాఞ్ ధారణపోషణయోః. శాంతికపౌష్టికాదిక్రియలయందు ముందర నుంచఁబడువాఁడు ఈ ౨ పురోహితుని పేళ్లు.

* ద్రష్టరి వ్యవహారాణాం ప్రాడ్వివాకాక్షదర్శకౌ. ౫

ధర్మాధర్మౌ పృచ్ఛతీతి ప్రాట్. వివక్తీతి వివాకః. ప్రాట్చాసౌ వివాకశ్చ ప్రాడ్వివాకః. ప్రచ్ఛ జ్ఞీప్సాయాం, వచ పరిభాషణే. వ్యవహారముల నడిగి విచారించి పలుకువాఁడు. ౧. అక్షాన్ వ్యవహారాన్ పశ్యతీతి అక్షదర్శకః. దృశిర్ ప్రేక్షణే. వ్యవహారములను జూచువాఁడు. తదుక్తం— "వివాదానుగతం పృష్ట్వా పూర్వం వాక్యం ప్రయత్నతః, విచారయతి యేనాసౌ ప్రాడ్వివాకస్తతః స్మృతః" ఇతి. ఈ ౨ ఋణాదానము, దాయము మొదలైనవ్యవహారములను విచారించు ధర్మాధికారి పేళ్లు.

* ప్రతీహారే ద్వారపాల ద్వాస్థ ద్వాస్థిత దర్శకాః,

ప్రతిహరతి నూతనజనాన్ ప్రతీహారః. నూతనజనులను పరిహరించువాఁడు. ౧. ద్వారం పాలయతీతి ద్వారపాలః. పాల రక్షణే వాకిలిని గాచియుండువాఁడు. ౨. ద్వారి తిష్ఠతీతి ద్వాస్థః, ద్వాస్థితశ్చ. ష్ఠా గతినివృత్తౌ. ద్వారమందుండువాఁడు ద్వాస్థుఁడు, ద్వాస్థితుఁడు. ౩, ౪. దర్శయతి జనాన్ దర్శకః. జనులను రాజునకుఁ జూపించువాఁడు. ౫. వాకిట నున్నవారిని రాజునకుఁ జూపించువాఁడు గనుక ద్వాస్థితదర్శకుం డని యొకపేరని కొందఱు. ఈ ౬ వాకిటి కావలివాని పేళ్లు.

* రక్షివర్గస్త్వనీకస్థః-

రక్షిణాం వర్గో రక్షివర్గః. రక్షకులయొక్క సమూహము ౧. అనీకేన బృందేన తిష్ఠతీతి అనీకస్థః. మూఁకతోఁ గూడియుండునది. ఈ ౨ అంగరక్షకులయొక్క సమూహము పేళ్లు.

* అథాధ్యక్షాధికృతౌ సమౌ. ౬

అధ్యుపరి అక్ష్ణోతి అధ్యక్షః. అక్షూ వ్యాప్తౌ. అందఱిమీఁదను వ్యాపించువాఁడు. ౧. అధిక్రియతే ఉపరి నియుజ్యతేస్మ అధికృతః. డు కృఞ్ కరణే. అందఱిమీఁద నియోగింపఁబడినవాఁడు. అధికారం కరోతీతి అధికృతః. అధికారముఁ జేయువాఁడు. ఈ ౨ సామాన్యముగా నెందైన నొకదానియం దధికారము గలవాని పేళ్లు.

* స్థాయుకోఽధికృతో గ్రామే-

గ్రామే స్థాతుం శీల మస్యేతి స్థాయుకః. గ్రామమం దుండునట్టి స్వభావము గలవాఁడు. ఈ ౧ ఒకగ్రామమం దధికారము గలవాఁడు.

* గోపో గ్రామేషు భూరిషు,

గాం భూమిం పాతీతి గోపః. పా రక్షణే. భూమిని బాలించువాఁడు. ఈ ౧ అనేకగ్రామములయం దధికారము గలవాఁడు.

* భౌరికః కనకాధ్యక్షః-

భూరి సువర్ణం పాలయతీతి భౌరికః. భూరి యనఁగా బంగారు. దానిఁ బాలించువాఁడు. "భూరి ప్రాజ్య సువర్ణయో" రితి ధరణిః. ఈ ౧ బంగారమునం దధికారము గలవానిపేరు.

* రూప్యాధ్యక్షస్తు నైష్కికః. ౮

ప్రశస్తం రూప మత్రేతి రూప్యం ఆహతస్వర్ణరజతే రజితంచ, తస్య అధ్యక్షః రూప్యాధ్యక్షః. రూప్యమనఁగా కరగించి యచ్చుపోసిన వెండిబంగారునాణెములును అచ్చుపువెండియు; వానికి అధికారి. నిష్కే హేమ్ని నియుక్తః నైష్కికః. బంగారమందు నియోగింపఁబడినవాఁడు. టంకసాలయధికారి పేళ్లు.

* అన్తఃపురే త్వధికృత స్స్యా దన్తర్వంశికో జనః,

అన్తః అభ్యన్తరో వంశో గృహం తస్మిన్ నియుక్తః అంతర్వంశికః అన్తఃపురే అధికృతః. ఈ ౧ అంతఃపురాధికారిపేరు.

* సౌవిదల్లాః కఞ్చుకిన స్స్థాపత్యా స్సౌవిదాశ్చ తే. ౯

సుష్ఠు వేత్తీతి సువిత్-రసికః. తం లాన్తి వల్లభత్వేన స్వీకుర్వన్తీతి సువిదల్లాః స్త్రియః. తాః పాలయన్తీతి సౌవిదల్లాః. లెస్సగా నెఱిఁగినవానిఁ దనకు నాయకునిఁగా స్వీకరించువారు గనుక సువిదల్లలనఁగా స్త్రీలు; వారిని గాచుకొనియుండువారు సౌవిదల్లులు. ౧. కంచుకాస్సన్తి వినీతవేషార్థం ఏషా మితి కంచుకినః. న. పు. వినీతవేషార్థమై కుబుసము గలవారు. ౨. స్త్రీణాం వ్యవస్థాం స్థాపయన్తీతి స్థాపత్యాః స్త్రీల వ్యవస్థను నిలుపువారు. ౩. సుష్ఠు విదన్తీతి సువిదః ప్రగల్భాః స్త్రియః; తాః రక్షన్తీతి సౌవిదాః. లెస్సగా నెఱుంగువారు గనుక సువిద

లనఁగా ప్రౌఢస్త్రీలు; వారిని గాచువారు. ఈ ౪ అంతఃపురమందలి కావలివారలపేళ్లు.

* షణ్డో వర్షవర స్తుల్యౌ-

శామ్యతి శిశ్నాభావాత్ షణ్డః. శిశ్నము లేనందున లొంగియుండువాఁడు. వర్షం రేతస్సేకం వృణోతీతి వర్షవరః. వృఞ్ వరణే. రేతస్సేకము నాచ్ఛాదించువాఁడు, వర్షస్య రేతఃపాతస్య వరః వర్షవరః. రేతఃపాతము గోరువాఁడు తదుక్తం. "యే త్వల్పసత్త్వాః ప్రథమాః క్లీబాశ్చ స్త్రీస్వభావినః, జాత్యా న దుష్టాః కార్యేషు తేవై వర్షవరాః స్మృతాః" ఇతి. ఈ ౨ అంతఃపురపాలకు లయిన యెగ్గళ్లపేళ్లు. ఎగ్గళ్లనఁగా వృషణహీనులుగాని యన్యులుగాని స్త్రీస్వభావము గలవారు. నపుంసకులు.

* సేవకార్థ్యనుజీవినః,

సేవతే సేవకః. షేవృ సేవనే. సేవించువాఁడు. ౧. అర్థనమర్థః సోఽస్యాస్తీతి అర్థీ. న. పు. అడుగుట గలవాఁడు. ౨. ప్రభుమనుసృత్య జీవతీతి అనుజీవీ. న. పు. ప్రభువు ననుసరించి బ్రతుకువాఁడు. ౩. కొలువువాఁడు.

* విషయానన్తరో రాజా శత్రు ర్మిత్ర మతః పరమ్. ౧౦

ఉదాసీనః పరతరః-

సమన్తతః మణ్డలీభూతస్య స్వదేశస్య భూమ్యనన్తరో రాజా శత్రుః. ఏకార్థాభినివేశాత్. తతఃపరం భూమ్యేకాన్తరితో రాజా మిత్రం. ఉపకారిత్వాత్. శత్రుదేశాత్పరతః బలాధికో యో రాజా ఉపకారాపకారౌ న కరోతి స ఉదాసీనః. ఒకరాజునకు తనదేశముకంటె నావలదేశమున నుండెడురాజు శత్రువు. సదా బాధయొనర్చువాఁడు. ఆశత్రుదేశమునకంటె నావలిదేశమం దుండు రాజు సహాయము చేయువాఁడు గనుక మిత్రుఁడు. ఆమిత్రునిదేశమున కావలిదేశమున నుండురాజు ఉపకారాపకారములు చేయనివాఁ డౌటవలన నుదాసీనుఁడు. శాదయతీతి శత్రుః ఉ. పు. శద్ ౢ శాతనే. పీడించువాఁడు. ౧. మేదతే స్నిహ్యతీతి మిత్రం. ఞి మిదా స్నేహనే. స్నేహయుక్తుఁడైనవాఁడు. ౧. ఉదాసీనమాస్తే తిష్ఠతీతి ఉదాసీనః. శత్రుమిత్రదేశములకు మీఁద నుపకారాపకారములు చేయక యూరకుండువాఁడు. ౧.

* పార్ష్ణిగ్రాహస్తు పృష్ఠతః,

శత్రు మభియుఞ్జానస్య శత్రుహననాయ విజిగీషోః రాజ్ఞః పార్ష్ణిం పృష్ఠభాగం యో గృహ్ణాతి స పార్ష్ణిగ్రాహః. ఒక్కదిక్కును గెలువఁబోవు రాజునకు వెనుక నుండుశత్రువు పార్ష్ణిగ్రాహుఁ డనంబడును. పార్ష్ణిం గృహ్ణాతి పృష్ఠత స్తిష్ఠతీతి పార్ష్ణిగ్రాహః. గ్రహ ఉపాదానే. వెనుకదిక్కున మడమఁ ద్రొక్కుచు నుండువాఁడు. "సంపన్న స్తు ప్రకృతిభి ర్మహోత్సాహః కృతశ్రమః, శత్రుశిక్షణశీలశ్చ విజిగీషు రితి స్మృతః" ఇతి విజిగీషులక్షణమ్.

* రిపౌ వైరి సపత్నారి ద్విష ద్ద్వేషణ దుర్హృదః. ౧౦
ద్విడ్విపక్షాహితామిత్ర దస్యు శాత్రవ శత్రవః,
అభియాతి పరారాతి ప్రత్యర్థి పరిపన్థినః. ౧౧
(భ్రాతృవ్యాసహనద్వేషి జిఘాంసు ప్రత్యనీకినః,
అసుహృత్పరిత్యవస్థాతృ ప్రతిపక్షవిరోధినః.)

రప త్యపకీర్తిం రిపుః. ఉ. పు. రప లప వ్యక్తాయాం వాచి. అపకీర్తిని బలుకువాఁడు. రేపయతీతి వా రిపుః. రేపృ గతౌ. మూఁకను గూర్చుకొనివచ్చువాఁడు. ౧. వైరమస్యాస్తీతి వైరీ. న. పు. వైరము గలవాఁడు. ౨. సపత్నీవ దుఃఖహేతుత్వాత్ సపత్నః. సవతివలె దుఃఖహేతువైనవాఁడు. సమానపతిత్వాద్వా సపత్నః. సమానపతిత్వముగలవాఁడు. ౩. ఇయర్తి అరిః. ఇ. పు. ఋ గతౌ. యుద్ధార్థమై వచ్చువాఁడు. ౪. ద్వేష్టీతి ద్విషత్. త. పు. ద్వేషణశ్చ. ద్విష అప్రీతౌ. ద్వేషించువాఁడు. ౫, ౬. దుష్టం హృదయమస్య దుర్హృద్. ద. పు. దుష్టమైన హృదయముగలవాఁడు. ౭. ద్వేష్టి ద్విట్. ష. పు. ద్వేషించువాఁడు. ౮. విరుద్ధః పక్షోఽస్యేతి విపక్షః. విరుద్ధమైన పక్షముగలవాఁడు. ౯. న హితః అహితః. హితుఁడు గానివాఁడు. ౧౦. న మిత్రం అమిత్రః. మిత్రుఁడు గానివాఁడు. ౧౧. దస్యతి ఉపక్షయం కరోతీతి దస్యుః. ఉ. పు. దసు ఉపక్షయే. ఉపక్షయమును జేయువాఁడు. ౧౨. శాదయతీతి శత్రుః. ఉ. పు. శత్రురేవ శాత్రవః. శద్ ౢ శాతనే. కృశముగాఁ జేయువాఁడు శత్రువు. శత్రువే శాత్రవుఁడు. ౧౩. ౧౪. అభి అభిముఖం యాతీతి అభియాతిః. ఇ. పు. యా ప్రాపణే. అభిముఖమై వచ్చువాఁడు.

౧౫. అభిమన్యతే శత్రురిత్యేవ అభిమానీ. న. పు. మన జ్ఞానే. శత్రువని తలఁపఁబడువాఁడు. ౧౫. అభిముఖం హన్తీతి అభిఘాతీ. న. పు. అభిముఖముగాఁ జంపువాఁడు. ౧౬. ప్రియతే హన్తుమితి పరః. పృజ్ వ్యాయామే. హింసించుటకై తిరుగువాఁడు. ౧౬. ఇయర్తి అరాతిః. ఇ. పు. ఋ గతౌ. సంహరించువాఁడు. ౧౭. ప్రతికూలమర్థయతే ప్రత్యర్థీ. న. పు. ప్రతికూలముగాఁ గోరువాఁడు. ౧౮. పరిపంథయతీతి పరిపంథీ. న. పు. బంధించువాఁడు. ఈ ౧౯ శత్రువుపేళ్లు.

* స్నిగ్ధో వయస్య స్సవయాః-

స్నిహ్యతీతి స్నిగ్ధః. ష్ణిహ ప్రీతౌ. స్నేహించువాఁడు. ౧. వయసా తుల్యో వయస్యః. వయస్సుచేత సమానుఁడైనవాఁడు. ౨. సమానం వయో యస్య సః సవయాః. స. పు. సరియైనవయస్సుగలవాఁడు. ౩. సమానవయస్సు గలచెలికానిపేళ్లు.

* అథ మిత్రం సఖా సుహృత్,

మేద్యతీతి మిత్రం. ఞి మిదా స్నేహనే. స్నేహించువాఁడు. ౧. సమానః ఖ్యాతః సఖా. ఇ. పు. ఖ్యా ప్రకథనే. సమానముగాఁ బలుకఁబడినవాఁడు. ౨. శోభనం హృదయమస్యేతి సుహృద్. ద. పు. మంచి హృదయముగలవాఁడు. ౩. స్వభావముననే స్నేహితుఁ డైనవాని పేళ్లు.

* సఖ్యం సాప్తపదీనం స్యాత్ -

సఖ్యుః భావః సఖ్యం. సఖునియొక్క భావము సఖ్యము. ౧. సప్తభిః పదైః ప్రాప్యతే సాప్తపదీనం. ఏడడుగు (ఏడుమాట) లచేతఁ బొందఁబడునది. ఈ ౨ చెలిమిపేళ్లు.

* అనురోధోఽనువర్తనమ్. ౧౨

అనురోధనం అనురోధః. రుధిర్ ఆవరణే. అనుకూలముగాఁ దిరుగుట. ౧. అనుకూలం వర్తనం అనువర్తనం. వృతు వర్తనే. అనుకూలముగా వర్తించుట. ఈ ౨ పూజ్యులు మొదలగువారికి ననుకూలముగానుండి సాయపడుట పేళ్లు.

* యథార్హవర్ణః ప్రణిధి రపసర్ప శ్చరః స్పశః,
చారశ్చ గూఢపురుషశ్చ-

యథార్హో యోగ్యో వర్ణః ప్రకారోఽస్యాస్తీతి యథార్హవర్ణః.

యేన ప్రకారేణ పరచక్రం జ్ఞాతుం శక్నోతి తత్ప్రకారవా నిత్యర్థః. ఏ ప్రకారమున పరచక్ర మెఱుఁగ నలవి యగునో అట్టిప్రకారము గలవాఁడు. ౧. ప్రకర్షేణ నిధీయతే జ్ఞేయమస్మిన్నితి ప్రణిధిః. ఇ. పు. డుధాఞ్ ధారణపోషణయోః. ఎఱుఁగఁదగినవస్తువు వీనియందు ధరింపఁబడును. ౨. అపకృష్టం సర్పతీ త్యపసర్పః. సృప్ఌ గతౌ. ప్రచ్ఛన్నుఁడుగాఁ దిరుగువాఁడు. ౩. చరతీతి చరః. చర గతౌ. చరించువాఁడు. ౪. స్పశతి బాధతే పరానితి స్పశః. తాలవ్యాంతో రేఫశూన్యశ్చ. స్పశ బాధనస్పర్శనయోః. పరులను బాధించువాఁడు. ౫. చరతి జానాతి పరబలమితిచారః. చర గతౌ. గత్యర్థత్వాత్ జ్ఞానార్థత్వం. పరబలము నెఱిఁగినవాఁడు. ౬. గూఢశ్చాసౌ పురుషశ్చ గూఢపురుషః. గూఢ మైనపురుషుఁడు. ఈ ౭ వేఁగులవానిపేళ్లు. మొదటి ౨ వణిక్కృషీవలభిక్షుకాదిరూపము గలచారుఁ డని కొందఱు.

* ఆప్త ప్రత్యయితౌ సమౌ. ౧౩

ఆప్నోతి రహస్య మిత్యాప్తః. ఆప్ఌ వ్యాప్తౌ. రహస్యమును బొందువాఁడు. ౧. పు. ప. త్రి. ప్రత్యయో విశ్వాసోఽస్య సంజాతః ప్రత్యయితః. విశ్వాసము ఇతనియందుఁ బుట్టును. ఈ ౨ ఆప్తునిపేళ్లు.

* సాంవత్సరో జ్యౌతిషికో దైవజ్ఞ గణకావపి,
స్యుర్మౌహూర్తిక మౌహూర్త జ్ఞాని కార్తాంతికా అపి. ౧౪

సంవత్సరం కాలం వేత్తీతి సాంవత్సరః. కాలము నెఱిఁగినవాఁడు. ౧. జ్యోతీంషి నక్షత్రాణ్యధికృత్య కృతో గ్రంథో జ్యోతిషం; తద్వేత్తీతి జ్యౌతిషికః. (ఠౌ కారాది.) జ్యోతిస్సు లనఁగా నక్షత్రములు. వాని నధికరించి చేయఁబడిన గ్రంథము జ్యోతిషము. దాని నెఱిఁగినవాఁడు. ౨. దైవం శుభాశుభం జానాతీతి దైవజ్ఞః. జ్ఞా అవబోధనే. దైవమనఁగా శుభాశుభములు; దాని నెఱిఁగినవాఁడు. ౩. గణయతి కాలం గణకః. గణ సంఖ్యానే. కాలమును లెక్కఁబెట్టువాఁడు. ౪. ముహూర్తం కాలం వేత్తీతి మౌహూర్తికో మౌహూర్తశ్చ. ముహూర్తము నెఱిఁగినవాఁడు. ౫, ౬. జ్ఞానమస్యాస్తీతి జ్ఞానీ. న. పు. కాలజ్ఞానము గలవాఁడు. ౭. కృతాన్తో దైవం. తద్వేత్తీతి కార్తాన్తికః. కృతాంత మనఁగా దైవము; దాని నెఱిఁగినవాఁడు. ఈ ౯ జోస్యునిపేళ్లు.

* తాన్త్రికో జ్ఞాతసిద్ధాన్తః-

తన్యతే అనేన మతధర్మ ఇతి తన్త్రం తద్వేదీ తాంత్రికః. దీనిచేత మతధర్మము విస్తరింపఁబడును గనుక తన్త్రము; దాని నెఱిఁగినవాఁడు తాంత్రికుఁడు. ౧. జ్ఞాతస్సిద్ధాంతోఽనేనేతి జ్ఞాతసిద్ధాంతః. ఎఱుఁగఁబడిన సిద్ధాంతము గలవాఁడు. ఏదైన నొకశాస్త్రతత్త్వము నెఱిఁగినవానిపేళ్లు.

* సత్త్రీ గృహపతి స్సమౌ,

సత్త్రం సదాదానమస్యాస్తీతి సత్త్రీ. న. పు. సత్త్రమనఁగా సదాదానము; అది గలిగినవాఁడు. "సత్త్రం యజ్ఞే సదాదానే ఛాదనారణ్యయోరపి" అని ధరణి. ౧. గృహస్య పతిః గృహపతిః. గృహమునకుఁ బ్రభువు. ఈ ౨ సదా దానముచేయువానిపేళ్లు.

* లిపికారోఽక్షరచణోఽక్షరచుఞ్చుశ్చ లేఖకే. ౧౫

లిపిం కరోతీతి లిపికారః. లిపినిజేయువాఁడు. పా. లిపింకరః. లిపికారః. లిపికరః. ౧. అక్షరైః విత్తః అక్షరచణః, అక్షరచుంచుశ్చ. అక్షరములచేతఁ బ్రసిద్ధుఁడు. ౨, ౩. లిఖతీతి లేఖకః. లిఖ అక్షరవిన్యాసే. వ్రాయువాఁడు. ఈ ౪ లేఖకునిపేళ్లు.

* లిఖితాక్షరసంస్థానే లిపిర్లిబి రుభే స్త్రియౌ,

ఇచ్చట లిఖితం అక్షరసంస్థానం అని విభాగించి, ఈ ౪ శబ్దములు లిపికే పేళ్లని కొందఱు. లిఖితాక్షరవిన్యాసే అనుపాఠమందు లిఖితా. లిపిః లిబిః. ఈ ౩ను వ్రాఁతపేళ్లు. లిప్యతేఽనయా పత్త్రం లిపిః. లిబిశ్చ. ఇ. స్త్రీ. లిపి ఉపదేహే. దీనిచేత పత్త్రము పూయఁబడును గనుక లిపి. పా. లిపీ. లిబీ. ఈ. స్త్రీ. ఈ ౧, ౨ వ్రాయఁబడిన యక్షరములయాకారము పేళ్లు (వ్రాఁత).

* స్యాత్సందేశహరో దూతః-

సందేశం హరతీతి సందేశహరః. సందేశ మనఁగా నోటిమాట. దానిని గొనిపోవువాఁడు. ౧. దూయతేఽనేన పర ఇతి దూతః. దూఙ్ పరితాపే-వీనిచేత శత్రువు తపింపఁజేయఁబడును. ౨. దూతపేళ్లు.

* దూత్యం తద్భావ కర్మణోః. ౧౬

దూతస్య భావః కర్మ వా దూత్యం-దూతయొక్క భావము, క్రియయును దూత్యము. పా. దౌత్యం-దూతయొక్క భావమును, కర్మమును.

* అధ్వనీనోఽధ్వగోఽధ్వన్యః పాన్థః పథిక ఇత్యపి,

అధ్వానం గచ్ఛతీ త్యధ్వనీనః, అధ్వగః, అధ్వన్యశ్చ. పంథా
నంగచ్ఛతీతి పాంథః, పథికశ్చ, త్రోవనడచువాఁడు, అధ్వనీనుఁడు, అధ్వ
గుఁడు, అధ్వన్యుఁడు, పాంథుఁడు, పథికుఁడును. ఈ ౫ తెరువరి పేళ్లు.
త్రోవ నడచువాఁడు.

* స్వామ్యమాత్య సుహృత్కోశ రాష్ట్ర దుర్గ బలాని చ. ౧౭
రాజ్యాఙ్గాని ప్రకృతయః పౌరాణాం శ్రేణయోఽపి చ,

స్వామి యనఁగా రాజు; అమాత్యుఁడు మంత్రి; సుహృత్తు చెలి
కాఁడు; కోశము భండారము; రాష్ట్రము దేశములతోఁ గూడినపట్ట
ణము; దుర్గము పర్వతోదకవృక్షములచేతఁ బోవ శక్యముగానిపట్టణము;
బలము సైన్యము; ఒకఁడు ముఖ్యుఁడుగాఁ గలవారును సజాతీయులును
నైన పురజనులసమూహములు పౌరశ్రేణులు. స్వం విద్యతే అస్యేతి స్వా
మీ. న. పు. ధనముగలవాఁడు. ౧. అమా సమీపే భవః అమాత్యః.
సమీపమందుండువాఁడు. ౧. శోభనం హృదయమస్యేతి సుహృత్. ద.
పు. మంచిహృదయము గలవాఁడు. ౧. కుశ్యతే ఉత్కృష్యత ఇతి కోశః.
కోషమని మూర్ధన్యాంతముగాఁ గొందఱు. కుశ శబ్దే - ఉత్కృష్టమని
పలుకఁబడునది. ౧. రాజత ఇతి రాష్ట్రం - ప్రకాశించునది. ౧. దుఃఖేన
గమ్యత ఇతి దుర్గం - ప్రయాసముచేతఁ బొందఁబడునది. ౧. బలన్త్య
నేన బలం, బల ప్రాణనే-దీనిచేత బ్రదుకుదురు. ౧. ప్రక్రియతే రాజ్య
మాభి రితి ప్రకృతయః ఇ. సీ.వీనిచేత రాజ్యము ప్రకృష్టముగాఁ జేయఁ
బడును. ౧. శ్రయన్తే పరస్పర మితి శ్రేణయః. ఇ. సీ. శ్రిఞ్ సేవా
యాం. పౌరాణాం శ్రేణయః పౌరశ్రేణయః. పరస్పరము ఆశ్రయించు
నవి గనుక శ్రేణులు. పౌరులయొక్క శ్రేణులు పౌరశ్రేణులు. స్వామి
శబ్దము మొదలు ౭ ను రాజ్యాంగము లనంబడును. ఈసప్తాంగములే ప్ర
కృతు లనంబడును. పౌరశ్రేణులును ప్రకృతు లనంబడును. "అమాత్యా
శ్చైవ పౌరాశ్చ షడ్భిః ప్రకృతయ స్మృతాః" అని కాత్యుఁడు.

* సంధి ర్నా విగ్రహో యాన మాసనం ద్వైధ మాశ్రయః. ౧౮
షడ్గుణాః-

సంధాన మేకత్వం సంధిః - ఒకటౌట సంధి. అనఁగా శత్రువు
తో జేరుట. ఆసంధి కోశప్రధానహేతుకము, దండప్రధానహేతు

కము, భూమిప్రధానహేతుకము. అని మూఁడువిధములు. శత్రుమండల
మందు ఆహవోపాధిరూపమైనయపకారము విగ్రహ మనంబడును. అది
ప్రకాశయుద్ధము, కూటయుద్ధము, పార్ష్ణి యుద్ధము అనిమూఁడువిధములు.
స్వశక్త్యాధిక్యము గలిగినప్పుడు గాని పరునికి వ్యసనము గలయప్పుడు
గాని పరుని గెలువవలయునను నిచ్ఛచేత కదలిపోవుట యాన మనం
బడును. అది విగృహ్యయానము, సంధానయానము, సంభూయయా
నము, ప్రసంగయానము, ఉపేక్షయానము అని యయిదువిధములు.
పరుని కేవలము సంహరింపవలయునని కదలిపోవుట విగృహ్యయానము.
పరుని తనవశము జేసికొని ధనదుర్గాదుల గ్రహింపవలయునని పోవుట
సంధానయానము. తనకు శత్రువు గెలుఁ శక్యముగానివాఁడై యున్న
ప్పుడు తనకు సమానమైనరాజులను గూర్చుకొని కదలిపోవుట సంభూయ
యానము. ఒక్కదిక్కునకు కదలిపోవలసియుండఁగాఁ బ్రసంగమున
మఱియొకదిక్కునకు కదలిపోవుట ప్రసంగయానము. పరుని నేను సంహ
రింపఁగలను. నన్నుఁ బరుఁడు గెలువలేఁ డనుబుద్ధిచేత దేశకాలాదు
లను జూడక కదలిపోవుట ఉపేక్ష్యయానము. దేశకాలాద్యపేక్ష
చేత దుర్గాదులను భరించుకొని ప్రయాణ పరాఙ్ముఖుఁడై యుండుట
ఆసనము. అదియు మునుపటివలె విగృహ్యాసనాదిరూపమున నయిదు
విధములు. తనమీఁద నిద్దఱు శత్రువులు దండెత్తివచ్చినపు డొకనితో
సంధిచేసి యొకనితో విరోధపడుట ద్వైధము. బలవంతులైనయిద్దఱు
శత్రువులలో నొకనికిఁ దెలియక యొకనితో మంచిమాట లాడు
చుండుటయైనను ద్వైధము. "బలినో ర్ద్విషతో ర్మధ్యే వాచా దానం
సమర్పయేత్, ద్వైధీభావేన వర్తేత కాకాక్షివదలక్షితః" అని మనువు.
అశక్తిచేత బలవంతుని ఆశ్రయించుట ఆశ్రయము. బలవంతుఁడైన
శత్రువుసు ధనప్రదానాదులచేత ఆశ్రయించుటయైనను ఆశ్రయము.
రాజ్యమునకు ఉపకారములైనసంధ్యాదులు. ౬. గుణములు.

* శక్తయ స్తిస్రః ప్రభావోత్సాహ మన్త్రజాః,

శక్నువన్తే జేతుం శత్రవోఽమీభి రితి శక్తయః. ఇ. సీ. శక్ల
శక్తౌ-వీనిచేత శత్రువులు గెలువఁబడుదురు గనుక శక్తులు. కోశదండా
దులవలన వచ్చినబలము ప్రభావశక్తి. అత్యధికమైన విక్రమచేష్ట ఉత్సాహ

శక్తి. సంధివిగ్రహాదులచేతను సామాదులచేతను యథార్థముగాఁ బ్రయోగించునెఱుక మంత్రశక్తి. ప్రభావమువలనను, ఉత్సాహమువలనను, మంత్రమువలనను బుట్టిన త్రిశక్తులు.

* క్షయః స్థానం చ వృద్ధిశ్చ త్రివర్గో నీతివేదినామ్. ౧౯

శత్రువ్యాపారాధిక్యము నిమిత్తముగాఁ గలయాత్మాపచయమే క్షయము. స్వోపచయనిమిత్తమైనపరాపచయమే వృద్ధి. ఈరెంటి యొక్క సామ్యము స్థానము "పరకర్మోదయే నేతుః క్షయో వృద్ధి ర్విపర్యయే, తుల్యకర్మఫలే స్థానం కర్మసు జ్ఞేయ మాత్మన" ఇతి. "కృషి ర్వణిక్పథో దుర్గం సేతుః కుంజరబంధనం,ఖన్యాకరబలాదానం శూన్యానాం చ వివేచనం" అను నీయిష్టవర్గములయొక్క అపచయోపచయ సామ్యములవలన క్షయాది త్రివర్గము గలుగును. ఇతి నీతివేదులకు త్రివర్గమనంబడును. ఇతరులకు ధర్మార్థకామములు త్రివర్గము.

* స ప్రతాపః ప్రభావశ్చ యత్తేజః కోశదణ్డజమ్,

ప్రతప న్త్యనేన శత్రూనితి ప్రతాపః. తప సంతాపే. దీనిచేత శత్రువులను దపింపఁజేయుదురు.౧.ప్రభవంత్యనేన శాసితుం జగదితి ప్రభావః. దీనిచేత జగత్తునేలుటకు సమర్థు లగుదురు. భండారమువలనను, దండు(గ) లవలనను గలిగిన తేజస్సు ప్రతాపము, ప్రభావము ననంబడును.

* సామ దానే భేద దణ్డా వి త్యుపాయా శ్చతుష్టయమ్. ౨౦

ఉపైతి వాంఛిత మనే నేత్యుపాయః. ఇణ్ గతౌ.దీనిచేత వాంఛితమును బొందుదురు. ౧. అనుకూలముగా వర్తించుట సామము. అది, పరస్పరోపకారముఁ గనుపింపఁజేయుటయు, మంచితనము సేయుటయు, గుణములను గొనియాడుటయు, చుట్టఱికమును దెలుపుటయు, నేను నీవాఁడ నని మంచిమాట లాడుటయు ననియైదువిధములు. దానమనఁగా నిచ్చుట; అది తనకుఁగలధనమంతయు సమర్పించుటయు, ఎక్కడనైన ధనముతీసికొన్నయెడల నందుకు ననుకూలుఁడై సంతోషించుటయు, అపూర్వములైనవస్తువుల నిచ్చుటయు, వీని ధనము పుచ్చుకొనుము అది నీసొమ్మని యొకనిసొమ్మువిూఁదఁ దానే ప్రవర్తింపఁజేయుటయు, ఋణప్రమోచనంబును అని యైదువిధములు. తనమీఁద నిద్దఱు శత్రువులు గూడివచ్చినపుడు, ఒకరినొకరిని వేఱుపఱచుట భేదము. అది ఒకనినొకని

స్నేహము చెఱుచుటయు, పరస్పరము సంఘర్షణము పుట్టించుటయు సంతర్జనము అని మూఁడువిధములు. "స్నేహరాగాపనయనం సంఘర్షోత్పాదనం తథా, సంతర్జనం చ భేదజ్ఞై ర్భేదస్తు త్రివిధస్స్మృతః" అని పీడించుట దండము. అది చంపుట, ధనమును హరించుట, బాధ పెట్టుట అని మూఁడువిధములు. "వధోఽర్థహరణం చైవ పరిక్లేశ స్తథైవచ" అని. "సామ దానం చ భేదశ్చ దణ్డశ్చేతి చతుష్టయం, మాయోపేక్షేంద్రజాలం చ సప్తోపాయాః ప్రకీర్తితా" అని కొందఱిమతమున సప్తోపాయములు గలిగినను మాయోపేక్షలకు దండమందును, ఇంద్రజాలమునకు భేదమందును అంతర్భావము గనుక ప్రత్యేకముగాఁ జెప్పఁబడలేదు. నామమాత్రమున సామాన్యముగాఁ జెప్పఁబడినయీశబ్దములకుఁ బ్రత్యేకముగాఁ బర్యాయములఁ జెప్పుచున్నాఁడు. నాలుగుపాయములపేళ్లు.

* సాహసం తు దమో దణ్డః-

సహో బలం తత్రభవం సాహసం. సహ స్సనఁగాఁ బలము;అందుఁ బుట్టినది. ౧. దమనం దమః. దండశ్చ - శిక్షించుట దమము. దండము. ఈ ౨ దండోపాయముపేళ్లు.

* సామ సాన్త్వమ్-

స్యతి వైరం సామ. న. న. షో అన్తకర్మణి. వైరమును జెఱుచునది. ౧. సాంత్వయంత్యనేన సాంత్వం. సాంత్వ సామప్రయోగే. దీనిచేత నూరడింతురు. ఈ ౨ సామోపాయముపేళ్లు.

* అథో సమౌ,

భేదోపజాపౌ-

సంహతయోశ్ఛేదనం భేదః. భిదిర్ విదారణే. కూడియున్నవారి నెడఁబాపుట భేదము. ౧. ఉపాంశు జపనం ఉపజాపః. జప వ్యక్తాయాం వాచి. మెల్లగాఁ బలుకుట. ఈ ౨ భేదోపాయముపేళ్లు.

* ఉపధా ధర్మాద్యైర్యత్పరీక్షణమ్. ౨౧

ఉపధీయతే శుద్ధిజ్ఞాన మత్ర ఉపధా. డు ధాఞ్ ధారణపోషణయోః. దీనిచేత శుద్ధిజ్ఞానము గలుగును. ౧. రాజు మంత్రి మొదలగువారిని ధర్మార్థకామభయములచేఁ బరిశీలించుట.

* పఞ్చ త్రిషు-

ఇఁకమీఁద నిశ్శలాకశబ్దపర్యంతము ౫ శబ్దములు త్రిలింగములు.

* అపడక్షీణో య స్తృతీయాద్యగోచరః,

న విద్యంతే షడక్షీణి యస్మిన్నితి అపడక్షీణః-దీనియం దాఱు కన్నులు లేవు. షడక్షాణి శ్రోత్రాదీంద్రియాణి న విద్యంతేఽస్మిన్నితి అపడక్షీణః. ఆఱు చెవులుగాని యితరేంద్రియములుగాని దీనియందు లేవు గనుక అపడక్షీణము. ౧. మూఁడనవానికిఁ దెలియక యిద్దఱాడుకొనునట్టి యేకాంతము.

* వివిక్త విజన చ్ఛన్న నిశ్శలాకా స్తథా రహః. ౨౨

రహ శ్చోపాంశు చాలిఙ్గే-

వివిచ్యతే పృథక్ నీయతే వివిక్తః. విచిర్ పృథగ్భావే. వేఱుపఱచఁబడునది. ౧. విగతో జనోఽస్మాదితి విజనః-జనులులేనిది. ౨. ఛాద్యతే గోప్యతే-ఛన్నః. ఛద అపవారణే. గుప్తముచేయఁబడునది. 3. నిర్గతాశ్శలాకాశ్శారికా అస్మిన్నితి నిశ్శలాకః. శలాకము లనఁగా గోరవంకలు; అవిగూడ లేనిది 'శలస్త్యశ్వావి ట్ఛలాకా స్యాచ్ఛారామదనశారికా' అని తాలవ్యాదులయందు రభసుఁడు. ౪ రహ్యంతే అనుపయోగినో జనా అత్రేతి రహః. స.న. రహ త్యాగే. అనుపయుక్తులైన జనులు దీనియందు విడువఁబడుదురు. రమంతేఽత్రేతి వా రహః. రము క్రీడాయాం. దీనియందు రమింతురు. ౫. రహః. అవ్యయము. ౬. ఉపాంశు వాక్యం జాత మస్మిన్నితి ఉపాంశు అవ్యయము. మెల్లనిమాటలు దీనియందుఁ బుట్టును. ఈ ౭ ఏకాంతమునకు నర్హమయిన విజనస్థలముపేళ్లు.

* రహస్యం తద్భవే త్రిషు,

రహసి భవం రహస్యం. త్రి. ఏకాంతస్థలమందుఁ బుట్టినది. ఈ ౧ ఆవిజనస్థలమందుఁ బుట్టినమాటపేరు.

* సమౌ విస్రమ్భ విశ్వాసౌ-

విస్రంభనం విస్రంభః. స్రమ్భు విశ్వాసే. విశ్వసించుట. ౧. విశ్వసన్త్యనేనేతి విశ్వాసః. శ్వస ప్రాణనే. దీనిచే నూరడిల్లుదురు. ఈ ౨ విశ్వాసముపేళ్లు. నమ్మిక.

* భ్రేషో భ్రంశో యథోచితాత్. ౨3

యథోచితా ద్యథాప్రాప్తా ద్ధర్మాత్ భ్రంశ శ్చలనం భ్రేష

ఇత్యుచ్యతే - తనకు నుచితమైనధర్మమువలనఁ జలించుట భ్రేష మనంబడును. భ్రేషణం భ్రేషః. భ్రేష చలనే. ఈ ౨ చలించుటపేళ్లు.

* అభ్రేష న్యాయ కల్పా స్తు దేశరూపం సమఞ్జసమ్,

న భ్రేషః అభ్రేషః - చలించకుండుట. ౧. నియతమీయతే న్యాయః. ఇణ్ గతౌ. నియతముగాఁ బొందఁబడునది. ౨. యథోచిత సంకల్పనం కల్పః. కృపూ సామర్థ్యే. యథోచితమైన సామర్థ్యము కల్పము. ౨. దిశ్యమాన స్యోచితస్య రూపం దేశరూపం-తన కుచితమైన ధర్మమున కనురూపమైనది దేశరూపము. ౪. సంగత మంజః సమంజసం-సత్యము దీనియందుఁ గూడియుండును. ఈ ౫ తన కుచితమైనధర్మమువలనఁ జలింపకుండుటపేళ్లు.

* యుక్త మౌపయికం లభ్యం భజమానాభినీతవత్. ౨౪

న్యాయ్యం చ త్రిషు షట్-

న్యాయేన యుజ్యతే యుక్తం. యుజిర్ యోగే. న్యాయముతోఁ గూడినది. ౧. ఉపాయ ఏవ ఔపయికం-ఉపాయమే ఔపయికము. ౨. లబ్ధుం యోగ్యం లభ్యం - పొందుటకు యోగ్యమైనది. 3. న్యాయం భజతే భజమానం. భజ సేవాయాం. న్యాయమును బొందునది. ౪. అభినీయతే అభినీతం-అభిముఖముగాఁ బొందింపఁబడునది. ౫. భజమానాభినీతశబ్దములును యుక్తార్థబోధకములే యని వతిప్రత్యయార్థము. న్యాయాదనపేతం న్యాయ్యం - న్యాయమువలనఁ బాయనిది. ఈ ౬ న్యాయముతోఁ గూడినదానిపేళ్లు. ఈ ౬ శబ్దములు త్రిలింగములు.

* సంప్రధారణా తు సమర్థనమ్,

సంప్రధార్యతే ఇదమేవ శ్రేయ ఇతి నిశ్చీయతే అనయేతి సంప్రధారణా - ఇదియే శ్రేయస్కరమని దీనిచేత నిశ్చయింపఁబడును. యుక్తాయుక్తములయందు నిది యుక్తమని సమర్థించుట.

* అపవాద స్తు నిర్దేశో నిదేశ శ్శాసనం చ సః. ౨౫

శిష్టి శ్చాజ్ఞా చ-

అపవదన మపవాదః. పా. అవవాదః. వద వ్యక్తాయాం వాచి. పనిఁబూని చెప్పుట. ౧. నిర్దిశ్యతే ఆదిశ్యతే నిర్దేశః; నిదేశశ్చ. దిశ అతిసర్జనే. ఉపదేశింపఁబడునది. ౨, 3. శాస్యతే అనేన శాసనం, శిష్టిశ్చ. ౪.

సీ. శాసు అనుశిష్టౌ. దీనిచేత శిక్షింపఁబడును. ౪, ౫. ఆజ్ఞాపనం ఆజ్ఞా-ఆజ్ఞాపించుట. ఈ ౬ ఆజ్ఞ పేళ్లు.

* సంస్థా తు మర్యాదా ధారణా స్థితిః,

సంతిష్ఠతే అనయా సంస్థా. ష్ఠా గతినివృత్తౌ. దీనిచేత లోకము లెస్సరై యుండును. ౧. మర్యేతి సీమార్థేఽవ్యయం; తత్ర దీయత ఇతి మర్యాదా. డుదాఞ్ దానే. మర్య యనఁగా సీమ; అందు ఇయ్యఁబడునది. ౨. మేర దప్పకయుండుట. ధార్యతే అనయా ధారణా - దీని చేత ధరింపఁబడును. 3. తిష్ఠం త్యస్యామితి స్థితిః. ఇ. సీ. దీనియందు స్థిరులై యుందురు. ఈ ౪ మర్యాద పేళ్లు.

* ఆగోఽపరాధో మంతుశ్చ-

అగతి కుటిలం గచ్ఛతీత్యాగః. స.న.అగ కుటిలాయాం గతౌ.కుటిలముగాఁ బొందునది. ౧. అపరాధ్యంతే అనేనేత్యపరాధః. రాధ హింసాయాం. దీనిచేత హింసింపఁబడుదురు. ౨. మన్యతే కష్టమితి మంతుః. ఉ. పు. మన జ్ఞానే. కష్టమని తలంపఁబడునది. ఈ 3 అపరాధము పేళ్లు.

* సమే తూద్దాన బన్ధనే. ౨౬

ఉద్దీయతే ఖండ్యతే రక్ష్యతే వా ఉద్దానం. దో అవఖండనే. దేఙ్ రక్షణే. దీనియందు ఖండింపఁబడును, లేక రక్షింపఁబడును గనుక ఉద్దానము.౧ బధ్యతఇతి బంధనం.బధబంధనే.కట్టివేయుట.ఈ౨ కట్టివేయుట పేళ్లు.

* ద్విపాద్యో ద్విగుణో దణ్డః-

ద్వౌ పాదౌ ప్రమాణ మస్మిన్నితి ద్విపాద్యః - రెండుభాగములు ప్రమాణముగాఁ గలది. ౧. ద్విగుణః దణ్డః-రెంట్టింపు దండుగ. ఉచితమైనదానికంటె నినుమడిగా దండుగఁ గొనుట.

* భాగధేయః కరో బలిః,

భాగ ఏవ భాగధేయః-భాగమే భాగధేయము. ౧. కీర్యతే ప్రత్యేకం కరః. కౄ విక్షేపే. ప్రత్యేకము ప్రజలచేతఁ జల్లఁబడునది. ౨. బలంత్య నేన బలిః. ఇ. పు. బల ప్రాణనే. దీనిచేత రాజులు బ్రతుకుదురు. ఈ 3 వ్యవసాయదారులచే రాజునకుఁ గట్టఁదగినయప్పనము పేళ్లు.

* ఘట్టాదిదేయం శుల్కోఽస్త్రీ-

శల న్తి సుఖేన గచ్ఛంత్యత్ర శుల్కః. అ. ప్న. శల ఆశుగమనే. దీని

నిచ్చుటచేత సుఖముగాఁ బోవుదురు. ౧. ఘట్టమనఁగా సుంకముగొను చావిడి. ఆదిశబ్దముచేత నదీతరణము మొదలైనవి. అందు రాజునకు నీయఁదగినద్రవ్యము శుల్క మనంబడును. సుంకము పేరు.

* ప్రాభృతం తు ప్రదేశనమ్. ౨౭

ఉపాయన ముపగ్రాహ్య ముపహార స్తథోపదా,

ప్రకర్షేణ భ్రియతే ప్రాభృతం. భృఞ్ భరణే. ఎచ్చుగా భరింపఁబడునది. ౧. ప్రదిశ్యతే దీయతే రాజ్ఞే ప్రదేశనం. దిశ అతిసర్జనే. ప్రకృష్టముగా రాజుకొఱ కియ్యఁబడునది. ౨. రాజ్ఞస్సమీప మయతేఽనేనేత్యుపాయనం. అయగతౌ. దీనిచేత రాజసమీపమును బొందుదురు. 3. ఉపగృహ్యతే రాజ్ఞా ఉపగ్రాహ్యం. గ్రహ ఉపదానే. రాజుచే గ్రహింపఁబడునది. ౪. ఉపహ్రియతే రాజ్ఞా ఉపహారః. హృఞ్ హరణే. రాజుచేత హరింపఁబడునది. ౫. ఉపదీయత ఇతి ఉపదా. దా దానే. రాజసమీపమందీయఁబడునది. ఈ ౬ రాజదర్శనార్థమై తెచ్చుకానుక పేళ్లు.

* యౌతకాది తు యద్దేయం సుదాయో హరణం చ తత్. ౨౮

యుతయోస్సంగతయోః స్త్రీపుంసయోరిదం యౌతుకం-వివాహమందు కూడికొనియున్న వధూవరులసంబంధమైనది. ౧. సుష్ఠు దీయత ఇతి సుదాయః-లెస్సగా నియ్యఁబడునది. ౨. హ్రియతే స్త్రియా స్వాతంత్ర్యేణేతి హరణం. హృఞ్ హరణే. స్త్రీచేత స్వాతంత్ర్యమున హరింపఁబడునది. ఈ 3 వివాహమందు నల్లునికిని ఆఁడుబిడ్డకును ఇచ్చువస్తువు.

* తత్కాల స్తు తదాత్వం స్యాత్-

సచాసౌ కాలశ్చ తత్కాలః, తదేత్యస్య భావః తదాత్వం-అప్పుడున్న కాలము తత్కాలము, తదాత్వమును. ఈ ౨ వర్తమాన కాలము పేళ్లు.

* ఉత్తరః కాల ఆయతిః,

ఏష్యతీత్యాయతిః. ఇ. సీ. ఇణ్ గతౌ. ఈ ౧ రాఁగలకాలము.

* సాందృష్టికం ఫలం సద్యః-

సందృష్టం ప్రత్యక్షప్రయోజన మస్య సాందృష్టికం - ప్రత్యక్ష ప్రయోజనము గలది సాందృష్టికము. సద్యఃఫలం = తాత్కాలికమైన ఫలము. ఈ ౧ కృషిచేసినవెంటనే దొరకుఫలము.

* ఉదర్కః ఫల ముత్తరమ్. ౨౯

ఉదర్చ్యత ఇతి ఉదర్కః. అర్చ పూజాయాం. మిగుల సమ్మానింపఁబడునది. ఉత్తరం ఫలం = మీఁద రాఁగలఫలము. ఈ ౧ ముందు రాఁగల ఫలముపేరు.

* అదృష్టం వహ్నితోయాది-

న దృష్టం అదృష్టం దైవకృతత్వాత్ - దైవకృత మగుటవలన కానఁబడనిది. వహ్నితోయాది. = అగ్నిజలాదులవలనఁ బుట్టినభయము. ఆదిశబ్దముచేత వ్యాధిదుర్భిక్ష మూషికశలభాదులవలనఁ బుట్టినభయంబును అదృష్ట మనంబడును.

* దృష్టం స్వపరచక్రజమ్,

దృశ్యత ఇతి దృష్టం - కానఁబడునది. స్వపరచక్రజం=రాజులకుఁ దనబలమువలనను పగవారిబలమువలనను బుట్టినభయము.

* మహీభుజామహిభయం స్వపక్షప్రభవం భయమ్. ౩౦

రాజులకు మూలబలము మొదలగు నేడువిధములైనస్వపక్షముల వలనఁ బుట్టినభయము అహిభయ మనంబడును. అహేరివ భయం అహిభయం - సర్పభయమువంటిభయము. ౧. పక్షశబ్దము చేత మూలబలము మొదలైనయేడువిధములును జెప్పఁబడును. "నిజోఽథ మైత్రశ్చ సమాశ్రితశ్చ సంబంధజః కార్యసముద్భవశ్చ, భృత్యో గృహీతో వివిధోపచారైః పక్షం బుధా స్సప్తవిధం వదంతి" నిజ మనఁగా మూలబలము. మిత్రబలము మైత్రబలము. తన్ను రక్షించుకొనుటకై వచ్చి యాశ్రయించినవాఁడు సమాశ్రితుఁడు. తల్లిదండ్రులదిక్కువాఁడు సంబంధజుఁడు. పరస్పరోపకారముచేత వచ్చికూడినవాఁడు కార్యసముద్భవుఁడు. జీతగాఁడు భృత్యుఁడు. ఉపచారముచేత స్వవశముగాఁ జేసికొనఁబడినవాఁడు ఉపచారగృహీతుఁడు. ఈయేడును స్వపక్షము లనఁబడును.

* ప్రక్రియా త్వధికార స్స్యాత్-

ప్రకర్షేణ క్రియత ఇతి ప్రక్రియా - ప్రకర్షముగాఁ జేయఁబడునది. ౧ కర్మవిశేష మధికృత్య కర్తృభిః క్రియత ఇత్యధికారః - కర్మవిశేషము నధికరించి కర్తలచేఁ జేయఁబడునది. ఈ ౨ అధికారముపేళ్లు.

* చామరం తు ప్రకీర్ణకమ్,

చమరమృగసంబంధి చామరం - చమరమృగసంబంధమైనది. ౧

ప్రకీర్యతే రాజసమీప ఇతి ప్రకీర్ణకం. కౄ విక్షేపే. రాజసమీపమందు విసరఁబడునది. ఈ ౨ వింజామరపేళ్లు.

* నృపాసనం తు యద్భద్రాసనం సింహాసనం తు తత్. ౩౧
హైమమ్-

భద్రం చ తత్ ఆసనం చ భద్రాసనం - శుభమైన యాసనము. ౧. నృపస్యాసనం నృపాసనం - రాజుయొక్క యాసనము నృపాసనము. సింహాకృతియుక్త మాసనం సింహాసనం - సింహాకృతితోఁ గూడిన యాసనము సింహాసనము. మణులు మొదలగువానితోఁ జేసినరాజాసనము భద్రాసనము. బంగారుతోఁ జేసినది సింహాసనము.

* ఛత్రం త్వాతపత్రమ్-

ఛాద్యతే పురుషోఽనేనేతి ఛత్రం. ఛద అపవారణే. దీనిచేతఁ బురుషుఁడు కప్పఁబడును. ౧ ఆతపాత్ త్రాయత ఇతి ఆతపత్రం. త్రైజ్ పాలనే. ఎండవలన రక్షించునది. ఈ ౨ గొడుగుపేళ్లు.

* రాజ్ఞస్తు నృపలక్ష్మ తత్,

నృపాణాం లక్ష్మ నృపలక్ష్మ. న. న. రాజులకు చిహ్నమైనది. ఈ౧ రాజునకుఁ బట్టునట్టిగొడుగుపేరు.

* భద్రకుమ్భః పూర్ణకుమ్భః-

భద్రార్థం కుంభః భద్రకుంభః - మంగళార్థమైనకుంభము. ౧. పూర్ణశ్చాసౌ కుంభశ్చ పూర్ణకుంభః - పూర్ణమైన కుంభము. ఈ ౨ రాజద్వారాదులయందుఁ బెట్టఁబడినపూర్ణకలశముపేళ్లు.

* భృఙ్గారః కనకాలుకా. ౩౨

భ్రియతే జలమనేనేతి భృంగారః - దీనిచేత జలము భరింపఁబడును. ౧. కనకమయీ చ సా ఆలుకా చ కనకాలుకా - సువర్ణమయమైనగిండి. ఈ ౨ బంగారుగిండిపేళ్లు.

* నివేశ శ్శిబిరం షణ్ఢే-

నివిశ్యత ఇతి నివేశః. విశ ప్రవేశనే. ప్రవేశింపఁబడునది. ౧. శేరతేఽత్ర శిబిరం. శీఙ్ స్వప్నే. దీనియందు నిద్రింతురు. ఈ ౨ దండు విడిసిన పాళెముపేళ్లు.

* సజ్జనం తూపరక్షణమ్,

సత్ స్వాస్థ్యం జన్యతేఽనేనేతి సజ్జనం - శిబిరమునకు స్వాస్థ్యము దీనిచేతఁ బుట్టింపఁబడును. ౧. ఉపరక్ష్యతేఽనేనేతి ఉపరక్షణం - దీని చేత శిబిరము రక్షింపఁబడును. ఈ ౨ శిబిరరక్షార్థమై చుట్టును బెట్టిన వెలుఁగు మొదలయినదానిపేళ్లు.

* హస్త్యశ్వరథపాదాతం సేనాఙ్గం స్యాచ్చతుష్టయమ్. ౩౩

పదాతీనాం సమూహః పాదాతం హస్తినశ్చ అశ్వాశ్చ రథాశ్చ పాదాతం చ హస్త్యశ్వరథపాదాతం. ద్వంద్వైకవద్భావః. ఏనుఁగులు, గుఱ్ఱములు, రథములు, కాలుబంటులును అను నీనాలుగు సేనాంగము లనంబడును. సేనాయా అంగం సేనాంగం - సేనకు అంగము. ఈ ౧ సేనాంగముపేరు.

* దన్తీ దన్తావళో హస్తీ ద్విరదోఽనేకపో ద్విపః,
(సిన్ధుర స్సామజః కుమ్భీ మాతఙ్గశ్చ మదావళః)
మతఙ్గజో గజో నాగః కుఞ్జరో వారణః కరీ. ౩౪
ఇభః స్తమ్బేరమః పద్మీ-

దంతావస్య స్త ఇతి దంతీ. న. పు. దంతావళశ్చ-దంతములుగలది. ౧,౨.హస్తోఽస్యాస్తీతి హస్తీ.న. పు. తొండముగలది. ౩. ద్వౌ రదావస్య ద్విరదః - రెండుకొమ్ములుగలది. ౪. అనేకేన-హస్తేన వక్త్రేణ చ పిబతీతి అనేకపః. ద్వాభ్యాం పిబతీతిద్విపః. పా పానే. తొండము నోరు అను నీ రెంటిచేతను పానము చేయునది. ౫, ౬.మతంగాదృషేర్జాతో మతంగజః- మతంగుఁడను ఋషివలనఁబుట్టినది. ౭. గజతి మాద్యతీతిగజః. గజమదే. మదించునది. ౮. నగేగిరౌభవో నాగః-పర్వతమందుఁ బుట్టినది. ౯. కుంజౌ కుంభాధోగర్తావస్య స్తఇతి కుంజరః - కుంజము లనఁగా కుంభస్థలములకు దిగువనుండుగుంతలు; అవి గలిగినది. ౧౦. పరబలం వారయతీతి వారణః. వృఞ్ వరణే. పరబలము నడ్డపెట్టునది. ౧౧. కరోఽస్యాస్తీతి కరీ. న. పు. తొండముగలది. ౧౨. ఏతిమదమితిఇభః. ఇణ్ గతౌ. మదమును బొందునది. ౧౩. స్తంబే తృణగుల్మే రమత ఇతి స్తంబేరమః. రము క్రీడాయాం. పొదలయందుఁ గ్రీడించునది. ౧౪. పద్మం బిందుజాలకమస్యాస్తీతి పద్మీ.న. పు. పద్మమనఁగా దేహమందలిబొట్లు; అవిగలిగినది. ఈ ౧౫ ఏనుఁగుపేళ్లు.

* యూథనాథస్తు యూథపః,

యూథస్య నాథో యూథనాథః - యూథమనఁగా సమూహము; దానికి నాథుఁడు. ౧. యూథం పాతీతి యూథపః. పా రక్షణే. సమూహమును పాలించునది. ఈ ౨ ఏనుఁగుమూఁకలో ముఖ్యమైనయేనుఁగుపేళ్లు.

* మదోత్కటో మదకలః-

మదేన ఉత్కటో మదోత్కటః-మదముచేత వ్యాప్తమైనది. ౧. మదేన కలో మనోజ్ఞః మదకలః - మదముచేత మనోజ్ఞమైనది. ఈ ౨ మదముపట్టిన యేనుఁగుపేళ్లు.

* కలభః కరిశాబకః. ౩౫

కం ఉదకం లభతే కలభః. డులభష్ ప్రాప్తౌ. ఉదకమును బొందునది. ౧. కరిణః శాబకః కరిశాబకః - ఏనుఁగుపిల్ల. పా. కరిపోతకః. ౨. "పంచవర్షగజో బాలః పోతస్తు దశవార్షికః, విక్కో వింశతివర్షస్తు కలభ స్త్రింశదబ్దకః." ఈ ౨ ఏనుఁగుగున్న పేళ్లు.

* ప్రభిన్నో గర్జితో మత్తః-

ప్రకర్షేణ భిన్నః ప్రభిన్నః - మిక్కిలి మదస్రావమునొందినది. ౧. గర్జనమస్య సంజాతమితి గర్జితః-గర్జించునది. ౨. మాద్యతీతి మత్తః. మదీ హర్షగ్లేపనయోః. మదించునది. ఈ ౩ మదము కాఱుచున్న యేనుఁగుపేళ్లు. మదము నిలకడగా నున్న యేనుఁ గని కొందఱు.

* సమావుద్వాన్తనిర్మదౌ,

మద ముద్వమతీతి ఉద్వాంతః. టు వము ఉద్గిరణే. మదమును వెళ్ళించునది. ౧. నిర్గతో మదాత్ నిర్మదః. మదమువలనఁబాసినది. ఈ ౨ (రాజవాహ్యస్త్వౌపవాహ్య స్సాన్నాహ్య స్సమరోచితః) మదమువిడిచిన యేనుఁగుపేళ్లు.

* హాస్తికం గజతా బృన్దే-

హాస్తినాం సమూహో హాస్తికం. గజానాం సమూహో గజతా- ఏనుఁగులగుంపు. ఈ ౨ ఏనుఁగుమూఁకపేళ్లు.

* కరిణీ ధేనుకా వశా. ౩౬

కరోఽస్యా అస్తీతి కరిణీ. ఈ.సీ. తొండము గలది. ౧. ధయత్యేనాం గజశిశురితి ధేనుకా. ధేట్ పానే. ఏనుఁగుపిల్ల దీనిచన్ను గుడుచును. ౨. వష్టి కామయతే గజమితి వశా. వశ కాంతౌ. ఏనుఁగును కామించు

నది. ఈ ౩ ఆఁడుఏనుఁగు పేళ్లు.

* గణ్డః కటః-

గండ్యత ఇతి గండః. గడి వదనైకదేశే. ముఖైకదేశమైనది. ౧. కటతి మదం కటః. కటేవర్షావరణయోః. మదమును వర్షించునది. ఈ ౨ ఏనుఁగుచెక్కిలిపేళ్లు.

* మదో దానమ్-

మాద్యతేఽనేనేతి మదః. మదీ హర్షగ్లేపనయోః. దీనిచేత మదించును. ౧. ద్యతి ఖండయతీతి దానం. దో అవఖండనే. ఏనుఁగును బీడించునది. ఈ ౨ మదముపేళ్లు.

* వమథుః కరశీకరః,

వమ్యత ఇతి వమథుః. ఉ. పు. టు వము ఉద్గిరణే. వెళ్లింపఁబడునది. ఏనుఁగుతొండమువలనఁ బుట్టినతుంపురులు.

* కుమ్భౌ తు శిరసః పిణ్డౌ-

కుంభాకృతియోగాత్కుంభౌ. అ. పు. కుంభములవంటియాకారముగలవి. ౧. శిరసః పిణ్డౌ=ఏనుఁగుతలమీఁదనుండు మాంసపుంజములు రెండును కుంభము లనంబడును. కుంభస్థలము.

* తయోర్మధ్యే విదుః పుమాన్. ౩౭

వేత్త్యస్మిన్ అంకుశఘాతమితి విదుః. ఉ. పు. విద జ్ఞానే. దీనియందంకుశఘాతము నెఱుఁగును. ౧ ఆరెంటినడుము పేరు.

* అవగ్రహో లలాటం స్యాత్-

అంకుశే నావగృహ్యత ఇత్యవగ్రహః. గ్రహ ఉపాదానే. అంకుశముచేఁ దాఁకఁబడునది. ఈ ౧ ఏనుఁగునొసలు పేరు.

* ఈషికా త్వక్షికూటకమ్,

ఈషా లాంగలికేవ ఈషికా. పా. ఇషీకా - నాఁగేలువలె నిడివియైనది. ౧. అక్షికూటక మక్షిగోళకం. ఏనుఁగుకనుగ్రుడ్డుపేరు.

* అపాఙ్గదేశో నిర్యాణమ్-

నిర్యాతి నేత్రజల మస్మాదితి నిర్యాణం. యా ప్రాపణే. కన్నీళ్లు దీనివలన జాఱును. ౧ ఏనుఁగుకడగన్ను పేరు.

* కర్ణమూలం తు చూలికా. ౩౮

చుల్యతే అంకుశేన ప్రేర్యత ఇతి చూలికా. చుల ప్రేరణే. అంకుశముచేతఁ బ్రేరేపింపఁబడునది. ఈ ౧ ఏనుఁగుచెవిమొదలు.

* అధః కుమ్భస్య వాహిత్థమ్-

మదవాహిని స్థానే తిష్ఠతీతి వాహిత్థం - మదప్రవాహస్థానమందుండునది. ౧ ఏనుఁగుకుంభస్థలమునకు దిగువ నున్నప్రదేశము.

* ప్రతిమానమధోఽస్య యత్,

ప్రతిమీయతే అనేన ప్రతిమానం. డు మిఞ్ ప్రక్షేపణే. దీనిచేత నెత్తివేయఁబడును. ఈ౧ ఈవాహిత్థమునకు దిగువ నున్నప్రదేశము.

* ఆసనం స్కన్ధదేశ స్స్యాత్-

ఆస్యతే అస్మిన్నిత్యాసనం. ఆస ఉపవేశనే. దీనియం దుండఁబడును. ఈ ౧ ఏనుఁగుయొక్క మూఁపుపేరు.

* పద్మకం బిన్దుజాలకమ్. ౩౯

పద్మవర్ణసామ్యాత్ పద్మకం. పద్మమువన్నెగలది. ఈ ౧ ఏనుఁగునకు యౌవనమందు దేహమునఁ బుట్టినబొట్లు. ఏనుఁగుసిబ్బెము.

* పక్షభాగః పార్శ్వభాగః-

పక్షయో ర్భాగః పక్షభాగః - పక్షములయొక్క భాగము. ౧. పార్శ్వయో ర్భాగః పార్శ్వభాగః. ఈ ౨ ఏనుఁగుయొక్క యుభయపార్శ్వములును.

* దన్తభాగస్తు యోఽగ్రతః,

దన్తసన్నిహితో భాగో దన్తభాగః - దంతములకు సమీపమైన భాగము. ఈ ౧ ఏనుఁగుయొక్క ముందటిభాగము.

* ద్వౌ పూర్వపశ్చాజ్జఙ్ఘాదిదేశౌ గాత్రావరే క్రమాత్. ౪౧

గాత్రస్య ప్రధానాంగత్వాత్ గాత్రం - గాత్రమునకు ప్రధానాంగము. ౧. అప్రధానాఙ్గత్వాత్ అవరం - అప్రధానమైన అంగము అవరము. పా. అపరం. ఈ ౧ ఏనుఁగుయొక్క ముందరికాళ్లు మొదలుగాఁగల భాగము గాత్ర మనంబడును. వెనుకటికాళ్లు మొదలుగాఁ గలభాగము అవర మనంబడును.

* తోత్రం వైణుకమ్-

తుద్యతేఽనేన గజ ఇతి తోత్రం. తుద వ్యథనే. దీనిచేత నేనుఁగు

వ్యథ పెట్టఁబడును. ౧. వేణునా నిర్వృత్తం వైణుకం. వెదురుచేతఁ జేయఁబడినది. ౨ పా. వేణుకం. ఈ౨ఏనుఁగును శిక్షించునట్టికోలపేళ్లు.

* ఆలానం బన్ధస్తమ్భే-

ఆలాయతే గజోఽస్మిన్నిత్యాలానం. లా ఆదానే. దీనియం దేనుఁగు తెచ్చి కట్టఁబడును. ఈ ౧ ఏనుఁగును గట్టు స్తంభము పేరు.

* అథ శృఙ్ఖలా,

అన్దుకో నిగళోఽస్త్రీ స్యాత్.

శృణాతి బన్ధనేన గజ మితి శృంఖలా. ఆ. సీ. ప్న. త్రి. శ్యా హింసాయాం. గజమును బీడించునది. "స్త్రీకటీవస్త్రబన్ధేఽపి నిగళే శృంఖలా త్రిషు" అని తాలవ్యాదులయందు రభసుఁడు. ౧. అన్దతి బధ్నాత్యనేనేత్యందుకః. అది బంధనే. దీనిచేత కట్టివేయుదురు. ౨. నిగళ్యతే మదేనేతి నిగళః. గళ సేచనే. మదముచేతఁ దడుపఁబడునది. పా. నిగడః. ఈ 3 ఏనుఁగును గట్టుగొలుసుపేళ్లు.

* అఙ్కుశోఽస్త్రీ సృణిః స్త్రియామ్. ౪౧

అంక్యతేఽనేనేత్యఙ్కుశః.అ.ప్న.అకి లక్షణే.దీనిచేత నేనుఁగునకు గుఱుతుపడును.౧.సర త్యనయా సృణిః. ఇ.సీ. సృ గతౌ.ఏనుఁగు దీనిచేత పోవును. "ఆరక్షమగ్న మవమత్య సృణిం శితాగ్ర మేకః పలాయితయ వేన కృతా ర్తనాదః" అని మాఘుమందుఁ బుల్లింగప్రయోగము గలదు. సృణిశబ్దము స్త్రీలింగముగాన నిది యాయన ప్రమాదమువలనఁ బడినదే. ఈ ౨ అంకుశముపేళ్లు.

* దూష్యా కక్ష్యా వరత్రా స్యాత్-

దూయతే అనయా దూష్యా. దూఙ్ పరితాపే. దీనిచేతఁ దపింపఁజేయఁబడును. పా. చూషా. ౧. కక్షాయాం గజమధ్యభాగే భవా కక్ష్యా-గజమధ్యభాగమందుండునది. 'కక్ష్యాకక్షా' అనిక్షాంతమని విశ్వప్రకాశిక. యాంతమని అజయుఁడు. ౨. వ్రియతే గజమధ్యమనయేతి వరత్రా. వృఞ్ వరణే. దీనిచేత గజమధ్యము కప్పఁబడును. ఈ 3 ఏనుఁగు నడుమునఁ గట్టుతోలుమోఁకుపేళ్లు.

* కల్పనా సజ్జనా సమే,

కల్ప్యతే కల్పనా. కృపూ సామర్థ్యే. కల్పింపఁబడునది. ౧. సజ్జ్యతే అనయా సజ్జనా. షస్జ గతౌ. గతిః జ్ఞానార్థః. దీనిచేత నెఱుఁగఁబడును. ఈ ౨ రాజరోహణార్థమై యేనుఁగును శృంగారించుటపేళ్లు.

* ప్రవేణ్యాస్తరణం వర్ణః పరిస్తోమః కుథో ద్వయోః. ౪౨

ప్రకర్షేణ వయన్త్యేనామితి ప్రవేణీ. ఈ. సీ. వేఞ్ తంతుసంతానే. మిక్కిలి దీని నేయుదురు. ౧. ఆ స్తీర్యత ఇత్యాస్తరణం. స్తృఞ్ ఆచ్ఛాదనే. కప్పఁబడునది. ౨. వర్ణ్యతే చిత్రవర్ణత్వేనేతి వర్ణః. వర్ణ స్తుతౌ. చిత్రమాటచేత స్తోత్రముచేయఁబడునది. 3. పరిస్తూయతే పరిస్తోమః. ష్టుఞ్ స్తుతౌ. స్తోత్రము చేయఁబడునది. ౪. గజపృష్ఠేకుథ్నాతీతి కుథః. కుథ శ్లేషణే. ఏనుఁగువీఁపున నుండునది. అ. ప్న. మూఁడులింగములయందుఁ గలదని కొందఱు. "స్త్రియాంవేణీ కుథం త్రిషు" అని వాచస్పతిశుఁడు. ఈ ౫ ఏనుఁగుమీఁదఁ బఱచు రత్నకంబళిపేళ్లు.

* వీతం త్వసారం హస్త్యశ్వమ్-

వేతి యుద్ధాదికర్మణ ఇతి వీతం. వీ గత్యాదౌ. వెళ్లునది. ౧. అసారం=బలములేనిది. యుద్ధమునకు సమర్థము కాని యేనుఁగు, గుఱ్ఱము వీత మనంబడును.

* వారీ తు గజబన్ధనీ,

వార్యతేగజోఽనయేతి వారీ. ఈ. సీ.దీనిచేత నేనుఁగు నిలుపఁబడును. ఈ ౧ ఏనుఁగును బట్టుటకొఱకు చేయఁబడినయోదము మొదలయినది.

* ఘోటకే వీతి తురగ తురంగాశ్వతురంగమాః. ౪౩

వాజి వాహార్వ గన్ధర్వ హయ సైన్ధవ సప్తయః,

భూావసా ఘుటతి పరివర్తత ఇతి ఘోటః. సఏవ ఘోటకః. ఘుట పరివర్తనే. భూమియందుఁ బొర్లాడునది. ౧ వేతి గచ్ఛతీతి వీతిః. ఇ. పు. వీ గత్యాదౌ. వేగముగాఁ బోవునది. పా. పీతిః. 'పానేస్త్రీ పీతి రశ్వే నా' అని రుద్రుఁడు. ౨. తురం త్వరితం గచ్ఛతీతి తురగః. తురఙ్గః. తురఙ్గమశ్చ. వేగిరముగాఁ బోవునది. ౩, ౪, ౫. అశ్నుతే గమనేనేత్యశ్వః. అశూ వ్యాప్తౌ. గమనముచేత వ్యాపించునది. ౬. వాజో వేగస్తదోస్యాస్తీతి వాజీ. న. పు. వజ గతౌ. వాజ మనఁగా వేగము; అది గలది. ౭. వహతి నరంవాహః. వహప్రాపణే. నరుని వహించునది. ౮. అర్వతియాతి అర్వా. న. పు. అర్వగతౌ. వేగముగాఁ బోవునది. తకారాంతరంబును గలదు.

"శ్లథీకృతప్రగ్రహ మర్వతాం వ్రజాః"అని మాఘము. ౯. గంధ్యతే కశాదినాపీడ్యత ఇతి గంధర్వాః. గంధ అర్దనే. కశాదులచేత పీడింపఁబడు నది. ౧౦. హాయతి గచ్ఛతీతి హాయః. హాయ గతౌ. శీఘ్రముగాఁ బోవు నది. ౧౧. సింధుదేశే భవః సైంధవః - సింధుదేశమందుఁ బుట్టినది. ౧౨. సపతిసేవాదిధర్మేణ సప్తిః. ఇ. పు. షప సమవాయే. సేనాదిధర్మములతోఁ గూడినది. ఈ ౧౩ గుఱ్ఱముపేళ్లు.

* ఆజానేయాః కులీనా స్స్యుః-

అజేన వేగేన ఆనేయాః ఆజానేయాః. అజ గతిక్షేపణయోః. వేగముచేఁ దేఁదగినవి. ఈ ౧ మంచిజాతిగుఱ్ఱములు.

* వినీతా స్సాధువాహినః. ౪౪

వినీయ న్త ఇతి వినీతాః. నీఞ్ ప్రాపణే. లెస్సగా శిక్షింపఁబడు నవి. ఈ ౧ మనుష్యుని లెస్సగా మోయనేర్చినగుఱ్ఱములు.

* వనాయుజాః పారసీకాః కామ్బోజా బాహ్లికా హయాః,

వనాయుదేశే భవా వనాయుజాః - వనాయుదేశమందుఁ బుట్టినవి. "పారశీకా వనాయుజాః" అని యుత్పలిని. దీర్ఘాదియును గలదు. "శ్వేతం కర్కాఖ్యం వానాయుజమపి పారసీకం తు" అని నామమాల. ౧. పారసీకదేశే భవాః పారసీకాః - పారసీకదేశమందుఁ బుట్టినవి. ౧. కాంభోజదేశే భవాః కాంభోజాః - కాంభోజదేశమందుఁ బుట్టినవి. ౧. బాహ్లికదేశే భవాః బాహ్లికాః - బాహ్లికదేశమందుఁ బుట్టినవి. ఈ ౧ ఆయాదేశములయందుఁ బుట్టినయశ్వములపేళ్లు.

* యయు రశ్వోఽశ్వమేధీయః-

విసృష్టో దేశే దేశే యాతీతి యయుః. ఉ. పు. యా ప్రాపణే. విడువఁబడినదై ప్రతిదేశమునకుఁ బోవునది. ఈ ౧ అశ్వమేధమునకు నర్హమైన యశ్వము.

* జవన స్తు జవాధికః. ౪౫

జవతి వేగేన జవనః. జు గతౌ. వేగముగాఁ బోవునది. అధికమైన వేగముగలయశ్వము.

* పృష్ఠ్య స్స్థౌరీ-

పృష్ఠేన వోఢుం క్షమః పృష్ఠ్యః - వీఁపున మోయుటకు సమర్థమైనది. ౧. స్థూలస్య పృష్ఠభాగస్యేదం స్థౌరం బలం, తదస్యాస్తీతి స్థౌరీ. న. పు. రలయో రభేదః. అధికమయిన వీఁపుసత్తువ గలది. స్థూరి యని కొందఱు. ఈ ౨ మోఁపుమోయునశ్వముపేళ్లు.

* సితః కర్కః రథో్య వోఢా రథస్య యః,

కరోతి కౌతుకం కర్కః. డు కృఞ్ కరణే. కౌతుకమును జేయు నది. ౧. సితః- తెల్లగుఱ్ఱము. రథం వహతీతి రథ్యః - రథమును వహించు నది. ౧. యః రథస్య వోఢా - రథమును మోయుగుఱ్ఱము.

* బాలః కిశోరః-

కశ్యత ఇతి కిశోరః. కశ గతిశాతనయోః. శిక్షింపఁబడునది. ఈ ౧ గుఱ్ఱపుపిల్లపేరు.

* వా మ్యశ్వా బడబా-

వమతి గర్భం వామీ. ఈ. స్త్రీ. టు వము ఉద్గిరణే. గర్భమును వెళ్లించునది. ౧. అశ్వజాతిస్త్రీ అశ్వా-ఆఁడుగుఱ్ఱము. ౨. వలతే బడబా. వల సంచలనే. వబయోర్లళయోశ్చైకత్వం. చలించునది. ఈ 3 గోడిగపేళ్లు. ఆఁడుగుఱ్ఱము.

* బాడబం గణే. ౪౬

బడబానాం సమూహో బాడబం. గోడిగలమూఁక.

* త్రిష్వాశ్వీనం య దశ్వేన దినే నైకేన గమ్యతే,

అశ్వేన ఏకేన దినేన యదధ్వర్త్మ గమ్యతే త దాశ్వీన మిత్యుచ్యతే - గుఱ్ఱముచేత నొకదినంబునఁ బోఁదగిన తెరువు ఆశ్వీన మనంబడును. అశ్వేన దినేన ఏకేన గమ్యత ఇత్యాశ్వీనం - గుఱ్ఱముచేత నొకదినంబునఁ బోఁదగిన త్రోవ.

* కశ్యం తు మధ్య మశ్వానామ్-

అశ్వానాం మధ్యం కశ్యమి త్యుచ్యతే - గుఱ్ఱమునడుము కశ్య మనంబడును. కశా మర్హతీతి కశ్యం - తఱటున (కొరడా) కుఁ దగినది.

* హేషా హ్రేషా చ నిస్వనః. ౪౭

హేషణం హేషా. హ్రేషాచ. హేషృ హ్రేషృ అవ్యక్తే శబ్దే. అవ్యక్తముగా మ్రోయుట. ఈ ౨ గుఱ్ఱము సకిలించుటపేళ్లు.

* నిగాళ స్తు గళోదేశే-

సిగళ త్యనేన కబళ మితి నిగాళః. గళ అదనే. దీనిచేత నాహారము ను మ్రింగును. "ఘంటాబంధసమీపస్థో నిగాళః కీర్తితో బుధైః, తస్మిన్ దేవమణిర్నామ సశుభః కీర్తితో మతః" .౧.గుఱ్ఱపు మెడదగ్గఱిప్రదేశము.

* బృన్దే త్వాశ్వీయ మాశ్వవత్,

అశ్వానాం సమూహః ఆశ్వీయం. ఆశ్వం చ - అశ్వసమూహము అశ్వీయము, ఆశ్వము. ఈ ౨ గుఱ్ఱపుమూఁకపేళ్లు.

* ఆస్కన్దితం ధోరితకం రేచితం వల్గితం ప్లుతమ్. ౪౮

గతయోఽమూః పఞ్చధారాః-

ధార్యతే తురగై రితి ధారా - అశ్వములచేత ధరింపఁబడునది. ౧. ఆస్కందనం ఆస్కందితం. స్కందిర్ గతిశోషణయోః. చాతుర్యే ణాధోరణం ధోరితకం. ధోర్వ గతిచాతుర్యే. రేచనం రేచితం. రిచిర్ పృథగ్భావే. వలనం వలితం. వల సంచలనే. పా. వల్గితం. ప్లవనం ప్లుతం. ప్లుఙ్ గతౌ. నిశ్చలమై అతివేగము అతిమందమును గాక సమమైన గతి ఆస్కందితము. అంతకంటె నధికమయి చతురమైనగతి ధోరితకము. తాళగతితో పేరెముగాఁ దిరుగుట రేచితము. వేగముచేత విడువఁబడి నదై మీఁదికి కాళ్లు కదిలించుట వల్గితము. వేగమున నంతట సమము గాఁ బోవుట ప్లుతము. ఈ ౫ గుఱ్ఱముయొక్క గతివిశేషములు. ఇవి ధారలనంబడును.

* ఘోణా తు ప్రోథ మస్త్రియామ్,

ప్రోథతీతి ప్రోథః. అ. ప్న. ప్రోథృ పర్యాప్తౌ. దట్టమైయుండు నది. ఘోణా. ఈ ౨ గుఱ్ఱపుముక్కుపేళ్లు.

* కవికాతు ఖలీనోఽస్త్రీ-

కవతి భక్షణసమయే కవికా. కు శబ్దే.భక్షణసమయమందు మ్రోయునది. ౧. ఖలతి చలతీతి ఖలీనః. అ. ప్న. ఖల చలనే. కదలునది. ఖే ముఖవివరే లీనో వా ఖలీనః-ముఖవివరమందు లీనమై యుండునది. హ్రస్వమధ్యమమును గలదు. "స్రోత్సేధైః స్కంధదేశైః ఖరఖలిన కళాకర్కశాద్యాతముగ్రైః" అని విశాఖదత్తుఁడు. ఈ ౨ కళ్లెముపేళ్లు.

* శఫం క్లీబే ఖురః పుమాన్. ౪౯

శాయతే భువా శఫం. శో తనూకరణే. భూమిచేత నల్పముగాఁ

జేయఁబడునది. ౧. ఖురతి భువం ఖురః. ఖుర ఛేదనే. భూమిని ఛేదించు నది. ఈ ౨ గొరిసెలపేళ్లు.

* పుచ్ఛోఽస్త్రీ లూమలాఙ్గూలే వాలహస్తశ్చ వాలధిః,

పూయతే దంశాదీ నుత్సారయతీతి పుచ్ఛః. అ. ప్న. పూయీ విశరణే. ఈగలు మొదలయినవానిని బోఁగొట్టునది. ౧. లూయన్తే రోమాణ్యత్రేతి లూమ. లూఞ్ ఛేదనే. రోమములు దీనియందుఁ గోయఁబడును. న. న. పా. అ. న. ౨. లఙ్గతి చలతీతి లాంగూలం. లగి గతౌ. కదలునది. ౩. వాలసమూహయోగాత్ వాలహస్తః-వాలసమూహము గలది. ౪. వాలా ధీయంతేఽస్మిన్నితి వాలధిః. ఇ. పు. డు ధాఞ్ ధారణపోషణయోః. వాలము దీనియందు ధరింపఁబడును. ఈ౫ (గుఱ్ఱము మొదలైనవాని) తోఁకపేళ్లు. వాలహస్తవాలధిశబ్దములు కేశయుక్తమైనతోఁకపేళ్లని కొందఱు.

* త్రిషూపావృత్త లుఠితౌ పరావృత్తే ముహుర్భువి. ౫౦

ఉపావర్తతే స్మ ఉపావృత్తః. వృతు వర్తనే. లుఠతి స్మ లుఠితః. లుఠ ప్రతీఘాతే. పొర్లాడినది. ౧, ౨. త్రి. భూమియందు పలుమాఱు పొర్లాడిన యశ్వముపేళ్లు.

* యానే చక్రిణి యుద్ధార్థే శతాఙ్గ స్స్యన్దనో రథః,

శతం అఙ్గాన్యస్యేతి శతాఙ్గః - నూఱవయవములు గలది. ౧. స్యన్దతే యాతీతి స్యన్దనః. స్యన్దూ ప్రస్రవణే. పోవునది. ౨. రమన్తేఽత్ర రథః. రము క్రీడాయాం. దీనియందు క్రీడింతురు. ఈ ౩ బండి కండ్లతోఁగూడిన యుద్ధార్థమైనవాహనము పేళ్లు.

* అసౌ పుష్యరథ శ్చక్రయానం న సమరాయ యత్. ౫౧

పుష్యేఉత్సవాదౌ విహితో రథః పుష్యరథః - పుష్యము మంగళప్రదము గనుక తత్సామ్యమున నుత్సవాదు లుపలక్షింపఁబడును. ఆయుత్సవాదులయందు విహితమయినది పుష్యరథము. "మహారథః పుష్యరథం రథాంగీ క్షిప్రం క్షపానాథ ఇవాధిరూఢః" అని మాఘ మందు నక్షత్రముతోఁగూడ శ్లేషగాఁ జెప్పినాఁడు. బండికన్నులు గలిగి యుద్ధార్థముగాక విహారార్థమైనరథము.

* కర్ణీరథః ప్రవహణం డయనం చ సమం త్రయమ్,

కంఠేషు స్కంధే షూహ్యమానో రథః కంఠీరథః - మూఁపుల యందు వహింపఁబడురథము. పా. కర్ణీరథము. ౧. ప్రవహతి నరశ్రేష్ఠ మితి ప్రవహణం-శ్రేష్ఠమయినవాని వహించునది. ౨. డయతే డయనం. డీఙ్ విహాయసా గతౌ. ఆకాశమందుఁ బోవునది. ఈ మూఁడును సమానార్థకములు. మనుష్యులు మోయు విమానమనుయానవిశేషము.

* క్లీబేఽన శ్శకటోఽస్త్రీ స్యాత్ -

అనతి రథోఽనేనేత్యనః. స. న. అన ప్రాణనే. దీనిచేత రథము బ్రతుకును. శక్నోతి భార మితి శకటః. అ. ప్న. శక్ ॢ శక్తౌ. భారము వహించుటకు సమర్థమైనది.

* గన్త్రీ కమ్బలివాహ్యకమ్. ౫౨

గచ్ఛతీతి గన్త్రీ. ఈ. సీ. గమ్ ॢ సృప్ ॢ గతౌ. పోవునది. కంబళ స్సాస్నా; తద్యోగాత్కంబలినో బలీవర్దాః; తై ర్వాహ్యత ఇతి కంబలివాహ్యకం. కంబళ మనఁగా గంగడోలు; అది గలవి గనుక కంబళు లనఁగా నెద్దులు; వానిచేత వహింపఁబడునది. "ప్రావారేఽప్యుత్తరాసంగే సాస్నాయామపి కంబళః" అని రుద్రుఁడు. దిద్దినయెద్దులు దీయు బండిపేళ్లు.

* శిబికా యాప్యయానం స్యాత్ -

శివా మంగళప్రదా. శివైన శిబికా. వబయోరభేదః. మంగళప్రదమైనది. యాప్యై రథమై ర్యాయత ఇతి యాప్యయానం. యా ప్రాపణే. యాప్యు లనఁగా నధములు; వారిచేత వహింపఁబడునది. అందలముపేళ్లు. పల్లకియు.

* డోలా ప్రేఙ్ఖాదికా స్త్రియామ్,

డుల్యతే ఉత్క్షిప్యతే డోలా. డుల ఉత్క్షేపే. ఊఁచఁబడునది. ప్రేఙ్ఖతే ఇత స్తతః ప్రేంఖా. ఇఖి గతౌ. ఇట్టటు పోవునది. పుంలింగముం గలదు. "డోలా ప్రేంఖః పుమాన్ ప్రేంఖా" అని రత్నకోశము. ఈ ౨ ఉయ్యాలపేళ్లు. ఆదిశబ్దముచేత మంచాదులును డోలాశబ్దవాచ్యములు.

* ఉభౌ తు ద్వైప వైయాఘ్రౌ ద్వీపిచర్మావృతే రథే. ౫౩

ద్వీపిచర్మవృతో రథః ద్వైపః. ద్వీపి యనఁగా పులి; దానితోలు

చేతఁ గప్పఁబడినది. ౧. వ్యాఘ్రచర్మణా వృతో రథః వైయాఘ్రః- పులితోలుచేతఁ గప్పఁబడినరథము వైయాఘ్రము. ఈ ౨ పులితోలు గప్పిన రథముపేళ్లు.

* పాణ్డుకమ్బళసంవీతః స్యన్దనః పాణ్డుకమ్బలీ,

పాణ్డు కంబళేన సంవీతః రథః పాణ్డుకంబలీ. నాన్తః. తెల్లకంబళిచేఁ గప్పఁబడినరథము పాండుకంబళి.

* రథే కామ్బళ వాస్త్రాద్యాః కమ్బళాదిభి రావృతే. ౫౪

కంబళే నావృతో రథః కాంబళః - కంబళిచేతఁ గప్పఁబడునది. వస్త్రేణావృతో రథః వాస్త్రః - వస్త్రముచేతఁ గప్పఁబడినరథము. ఆదిశబ్దముచేత క్షౌమాదులును గ్రహింపఁబడును. కంబళి మొదలగువానిచేఁ గప్పినరథము.

* త్రిషు ద్వైపాదయః.

ద్వైపశబ్దము మొదలు వాస్త్రశబ్దపర్యంతము గలశబ్దములు మూఁడులింగములయందు వర్తించును.

* రథ్యా రథకడ్యా రథవ్రజే,

రథానాం సమూహో రథ్యా. రథకడ్యా చ - రథములయొక్క సమూహము రథ్య, రథకడ్యయును. ఈ ౨ రథసమూహముపేళ్లు.

* ధూః స్త్రీ క్లీబే యానముఖమ్-

ధూర్వతి హినస్తీతి ధూః. ర. సీ. ధుర్వీ హింసాయాం. పరులను హింసించునది. యానస్య ముఖం యానముఖం. యానమనఁగా రథాదులు; వానియొక్క ముఖము. ఈ ౨ రథములు మొదలైనవాని ముందుదిక్కుపేళ్లు.

* స్యాద్రథాంగ మవస్కరః. ౫౫

అవస్కీర్యతే తదుచితస్థానే విక్షిప్యత ఇతి అవస్కరః. పా. అవస్కరః. కౄ విక్షేపే. ఆయాయుచితస్థానములయందుఁ బెట్టఁబడునది. బండికన్నులు, కాఁడి, నొగ మొదలయిన రథావయవములు.

* చక్రం రథాఙ్గమ్-

కరోతి రథగమన మితి చక్రం. డు కృఞ్ కరణే. రథగమనమును జేయునది. రథస్యాఙ్గం రథాఙ్గం-రథమునకు అంగము. ఈ ౨ బండికంటిపేళ్లు.

* తస్యాన్తే నేమిః స్త్రీ స్యాత్ప్రధిః పుమాన్,

నమతి శబ్దాయతే గమనసమయే నేమిః. ఇ. సీ. ణము ప్రహ్వత్వే శబ్దే చ. గమనమందు మ్రోయునది. నయతి రథ మితి నేమిః. ణీఞ్ ప్రాపణే. రథమును నడిపించునది. ప్రాన్తే ధీయతే విక్షిప్యత ఇతి ప్రధిః. ఇ. పు. డు ధాఞ్ ధారణపోషణయోః. కడను బెట్టఁబడునది. ఈ ౨ బండికంటికమ్మిపేళ్లు.

* పిణ్డికా నాభిః-

పిణ్డ్యతే సర్వాణ్యగ్రాణ్యస్యామితి పిణ్డికా. పిడి సంఘాతే. కొనలన్నియు దీనియందుఁ గూర్పఁబడును. నభ్యతే హింస్యతే అక్షేణేతి నాభిః. ణభ హింసాయాం. ఇరుసులచేతఁ బీడింపఁబడునది. ఈ ౨ బండికంటి నడిమితూముపేళ్లు.

* అక్షాగ్ర కీలకే తు ద్వయోరణిః- ౫౬

అణతి శబ్దాయత ఇత్యణిః. ఇ. ప్న. అణశబ్దే. గమనసమయమందు మ్రోయునది. పా. ఆణిః. "సీమావృక్షాగ్రకీలేషు ద్వయో రాణి రణి స్తథా" అని రుద్రుఁడు. అక్షమనఁగా ఇరుసుచివరయందు బండికండ్లు జారకుండుటకై వేయుచీల.

* రథగుప్తి ర్వరూథో నా-

రథో గుప్యతేఽనేనేతి రథగుప్తిః. ఇ. సీ. గుపూ రక్షణే. రథము దీనిచేత రక్షింపఁబడును. వ్రియతే రథోఽనేనేతి వరూథః. వృఞ్ వరణే. రథము దీనిచేత రక్షింపఁబడును. శస్త్రాదులవలన వికలముగాకుండ రథము నాఁగప్పువాఘ్రచర్మము మొదలైనప్రావరణముపేళ్లు. రథికరక్షణార్థమై రథమందుఁ జేయఁబడినస్థానవిశేషము పేళ్లని కొందఱు.

* కూబర స్తు యుగంధరః,

కవతే శబ్దాయతే కూబరః. కూఙ్ శబ్దే. మ్రోయునది. కుం మహీం వృణోతి ఆచ్ఛాదయతీతి వా కూబరః. వృఞ్ వరణే. భూమిని గప్పియుండునది. యుగం ధరతీతి యుగంధరః. ధృ ధారణే. యుగ మనఁగా కాఁడి; దాని ధరించునది. ఈ ౨ కాఁడిని గట్టుటకుఁ జేసినమ్రానిపేళ్లు. నొగ.

* అనుకర్షో దార్వధస్థ్సమ్-

అక్షం అనుకృష్యత ఇ త్యనుకర్షః. కృష విలేఖనే. ఇరుసువెనుక

తీయఁబడునది. నొగదిగువ నుండుకొయ్య. కోడిపీట.

* ప్రాసఙ్గో నా యుగాన్తరమ్. ౫౭

ప్రాసజ్యతే బలీవర్దకంఠేష్వితి ప్రాసంగః. షంజ సంగే. ఎద్దులమెడల మీఁద కూర్పఁబడునది. యుగాన్తరం=రెండవకాఁడి పేరు.

* సర్వం స్యాద్వాహనం యానం యుగ్యం పత్రంచ ధోరణమ్,

యాత్యనేన యానం. యా ప్రాపణే. దీనిచేత నరుఁడు పోవును. యుగం వహతీతి యుగ్యం. కాడిని వహించునది. పతంత్యనేన పత్రం. పత్ ౢ గతౌ. దీనిచేత పొందుదురు. ధోరతి చాతుర్యేణ గచ్ఛత్యనేనేతి ధోరణం. ధోరృ గతిచాతుర్యే. దీనిచేత చాతుర్యముగా పోవుదురు. ఈ 3 ఏనుఁగు మొదలగు సర్వవాహనములకును పేళ్లు.

* పరమ్పరావాహనం య త్తద్వైనీతక మస్త్రియామ్. ౫౮

వోఢృభిః పరంపరయా వాహ్యత ఇతి పరంపరావాహనం-గుఱ్ఱములు మొదలయినవానిపరంపరచేత వహింపఁబడునది. వినీతానామిదం వైనీతకం. అ. ప్న. శిక్షితములయినగుఱ్ఱములు మొదలయినవానిసంబంధమైనది. తేరుమోకుపేళ్లు. పలువురు మోయఁదగినయందలము మొదలగునది యని కొందఱు.

* ఆధోరణా హస్తిపకా హస్త్యారోహా నిషాదినః,

ఆధోరంతి హస్తిన ఏభిరితి ఆధోరణాః. ధోరృ గతిచాతుర్యే. వీరిచేత నేనుఁగులు చాతుర్యముగా నడచును. హస్తినః పాంతీతిహస్తిపకాః. పా రక్షణే. ఏనుఁగులను రక్షించువారు. హస్తినః ఆరోహంతీతి హస్త్యారోహాః - ఏనుఁగు నెక్కువారు. హస్తిషు నిషాదంతీతి నిషాదినః. న. పు. షద్ ౢ విశరణగత్యవసాదనేషు. ఏనుఁగు నెక్కువారు. ఈ ౪ ఏనుఁగు మావటివానిపేళ్లు. ఏనుఁగునెక్కుదొరలును.

* నియన్తా ప్రాజితా యన్తా సూతః క్షత్తా చ సారథిః. ౫౯
సవ్యేష్ఠ దక్షిణస్థా చ సంజ్ఞా రథకుటుమ్బినః,

నియచ్ఛత్యశ్వానితి నియంతా. ఋ. పు. యంతా చ. ఋ. పు. యమ ఉపరమే. అశ్వముల నియమించువాఁడు గనుక నియంత, యంతయును. ౧, ౨. ప్రాజతి ప్రేరయత్యశ్వానితి ప్రాజితా. 3. ఋ. పు. అజ గతిక్షేపణయోః. గుఱ్ఱములను బ్రేరేపించువాఁడు. సుపత్యశ్వానితి సూ

తః. షూ ప్రేరణే. గుఱ్ఱములను దోలువాఁడు. ౪. క్షదతి తాడయత్యశ్వా నితి క్షత్తా. ఋ. పు. క్షద గతిహింసనయోః. గుఱ్ఱములను గొట్టువాఁడు. ౫. సారయ త్యశ్వా నితి సారథిః. ఇ. పు. సృ గతౌ. గుఱ్ఱములను నడిపించువాఁడు. ౬. అశ్వా౯ ప్రేరయితుం కదాచి త్సవ్యే, కదాచి ద్దక్షిణే చ తిష్ఠతీతి సవ్యేష్ఠః. దక్షిణస్థశ్చ. ష్ఠా గతినివృత్తౌ. గుఱ్ఱములను దోలునప్పుడు కొంతసేపు ఎడమదిక్కునను, గొంతసేపు కుడిదిక్కున నుండువాఁడు గనుక సవ్యేష్ఠుఁడు, దక్షిణస్థుఁడును. ౭, ౮. సవ్యేష్ఠశబ్దము నకారాంతమనియు ఋకారాంతమనియు కొందఱు. "సవ్యేష్ఠా దక్షిణస్థశ్చ" అని త్రికాండశేషము. అకారాంతమని కొందఱు. "సూతః క్షత్తా నియంతా చ యంతా సవ్యేష్ఠ ఏవ చ" అని యమరమాల. రథకుటుమ్బినః = ఈ ౮ సారథికి పేళ్లు.

* రథిన స్స్యన్ద నారోహాః-

రథాః యేషాం సంతీతి రథినః. న. పు- రథములు గలవారు. స్యందనా నారోహ న్తీతి స్యందనారోహాః - రథముల నెక్కువారు. ఈ ౨ రథికుల పేళ్లు.

* అశ్వారోహాస్తు సాదినః. ౬౦

అశ్వా నారోహ న్తీతి అశ్వారోహాః - గుఱ్ఱముల నెక్కువారు. సీదంత్యవశ్యం పరబలం నాశయ న్తీతి సాదినః. న. పు. షద్ ౢ విశరణగత్యవసాదనేషు. పరబలము నవశ్యముగా నాశముచేయువారు. ఈ ౨ గుఱ్ఱపు రౌతుల పేళ్లు.

* భటా యోధాశ్చ యోద్ధారః-

భట న్తే కాంక్ష న్తే యుద్ధం భటాః. భట కాంక్షాయాం. యుద్ధమును గాంక్షించువారు. భటంతే పరస్పరం తిష్ఠతిష్ఠేతి భాషంత ఇతివా భటాః. భట పరిభాషణే. పరస్పరము ఉండుండుమని భాషించువారు. యుద్ధ్యంత ఇతి యోధాః, యోద్ధారశ్చ. ఋ. పు. యుధ సంప్రహారే. యుద్ధముచేయువారు గనుక యోధులు, యోద్ధలు. ఈ 3 యుద్ధము చేయువారి పేళ్లు.

* సేనారక్షాస్తు సైనికాః,

సేనాం రక్ష న్తీతి సేనారక్షాః, సైనికాశ్చ. రక్ష పాలనే. సేనను

రక్షించువారు సేనారక్షులు, సైనికులును. దండు గాచు తలారుల పేళ్లు.

* సేనాయాం సమవేతా యే సైన్యా స్తే సైనికాశ్చ తే. ౬౧

సేనాయాం సమవేతాః సైన్యాః, సైనికాశ్చ - సేనయందుఁ గూడినవారు గనుక సైన్యులు, సైనికులు. ఈ ౨ సేనయందుఁ గూడిన చతురంగబలము పేళ్లు.

* బలినో యే సహస్రేణ సాహస్రా స్తే సహస్రిణః,

సహస్రం బల మ స్తీతి సాహస్రాః, సహస్రిణశ్చ.న.పు. వేయింటిలెక్కగల బలముగలవారు. ఈ ౨ వేయింటిలెక్కగల గుఱ్ఱముమొదలైనబలమునకు నాథులైనవారి పేళ్లు.

* పరిధిస్థః పరిచరః-

పరిధౌ సేనా ప్రత్య న్తే తిష్ఠతీతి పరిధిస్థః.ష్ఠా గతినివృత్తౌ. సేనచుట్టు నుండువాఁడు. పరితశ్చరతీతి పరిచరః. చర గతిభక్షణయోః. సేనచుట్టును దిరుగువాఁడు. ఈ ౨ సేనచుట్టును గాచువాని పేళ్లు.

* సేనానీ ర్వాహినీపతిః. ౬౨

సేనాం నయతీతి సేనానీః. ఈ. పు. ణీఞ్ ప్రాపణే. సేనను నడిపించువాఁడు. వాహిన్యాః పతిః వాహినీపతిః. ఇ. పు. వాహిని యనఁగా దండు; దానికి దొర. ఈ ౨ దళవాయి పేళ్లు.

* కఞ్చుకో వారవాణో౽స్త్రీ-

కఞ్చ్యతే బధ్యత ఇతి కంచుకః. కచి దీప్తిబంధనయోః. కట్టఁబడునది. బాణా౯ వారయతీతి వారవాణః. అ. ప్న. బాణముల నడ్డపెట్టునది. ౨ బొందళము పేళ్లు. కుబుసమువలె మేనికి మఱువైనచొక్కాయ.

* యత్తు మధ్యే సకఞ్చుకాః,

బధ్న న్తి త త్సారసన మధికాఙ్గః-

సారం బలం సనోతీతి సారసనం-షణు దానే. బలము నిచ్చునది. అంగాదధికం అధికాంగం. అంగముకంటె నధికమైనది. కవచముఁ దొడుగుకొని దానిమీఁద దృఢార్థమై కట్టుత్రాడు పేళ్లు.

* అథ శీర్షకమ్. ౬3

శీర్షణ్యం చ శిరస్త్రే-

శీర్షం రక్షతీతి శీర్షకం - శిరస్సును రక్షించునది. శిరసి హితం శీర్ష

ణ్యం - శిరస్సునందు హితమైనది. శిరః త్రాయత ఇతి శిరస్త్రం. త్రైఙ్ పాలనే. శిరస్సును రక్షించునది. ఈ 3 తలబొమిడికము పేళ్లు.

* అథ తనుత్రం వర్మ దంశనమ్,
ఉరశ్ఛదః కఙ్కటకో జగరః కవచోఽస్త్రియామ్. ౬౪

తనుం త్రాయత ఇతి తనుత్రం. త్రైఙ్ పాలనే. శరీరమును రక్షించునది. వృణోతి శరీరం వర్మ. న. న. వృఞ్ వరణే. శరీరమును గప్పునది. దశతి శరీర మితి దంశనం. దంశ దశనే. పా. దంశనం. శరీరమును కదిసియుండునది. ఉరశ్ఛాదయతీత్యురశ్ఛద. ఛద అపవారణే. ఉరస్సును గప్పునది. కం వక్షః కటతీతి కంకటకః. కటే వర్షావరణయోః. వక్షస్సును గప్పునది. జగతా గృహ్యతే జగరః - జగముచే గ్రహింపఁబడునది. కం వాతం వంచయతీతి కవచః. అ. పు. వఞ్చు గతౌ. గాలిని బట్టునది. ఈ ౭ జోడు పేళ్లు. జీరా పేళ్లును.

* ఆముక్తః ప్రతిముక్తశ్చ పినద్ధ శ్చాపినద్ధవత్,

ఆముచ్యతే స్మ ఆముక్తః; ప్రతిముచ్యతే స్మ ప్రతిముక్తః. ముచ్ఌ మోక్షణే. ఉపసర్గవశమున బంధనార్థకము కట్టఁబడినది గనుక ఆముక్తము, ప్రతిముక్తమును. అపినహ్యత ఇతి పినద్ధః, అపినద్ధశ్చ. ణహ బంధనే. బంధింపఁబడునది. అపినద్ధశబ్ద మెట్లు బద్ధవస్త్రాదివాచకమో, అట్లే పినద్ధశబ్దము నని వచ్ఛబ్దార్థము. ౪ కట్టఁబడినవస్త్రము మొదలైనవాని పేళ్లు.

* సంనద్ధో వర్మిత స్సజ్జో దంశితో వ్యూఢకఙ్కటః. ౬౫

సన్నహ్యతే స్మ సన్నద్ధః. ణహ బంధనే. జోడుచేత బంధింపఁబడినవాఁడు. వర్మసంజాత మస్యేతి వర్మితః - జోడు వీనికిఁ గలదు. సజ్జతేస్మ సజ్జః. షస్జ గతౌ. జోడును బొందినవాఁడు. దంశనం దంశ స్తదస్య సంజాతమితిదంశితః - దంశము జోడు, అది వీనికిఁ గలదు. వ్యూఢః కంకటోఽనేనేతి వ్యూఢకంకటః - వహింపఁబడినజోడుగలవాఁడు. ఈ ౫ జోడుదొడిగినవాని పేళ్లు.

* త్రిష్వాముక్తాదయః-

ఆముక్తశబ్దము మొదలు ౯ శబ్దములు త్రిలింగములు.

* వర్మభృతాం కావచికం గణే,

కవచినాం సమూహః కావచికం - కవచము గలవారిసమూహము కావచికము. జోడు దొడిగినవారిసమూహము.

* పదాతి పత్తి పదగ పాదాతిక పదాజయః. ౬౬
పద్గశ్చ పదికశ్చ-

పదాభ్యా మతతీతి పదాతిః. ఇ. పు. అత సాతత్యగమనే. అడుగుల నెల్లప్పుడు నడచువాఁడు. పతత్యరీన్ ప్రతి పత్తిః. పత్ ఌ గతౌ. శత్రువులను గూర్చిపోవువాఁడు. పదాభ్యాం గచ్ఛతీతి పదగః. గమ్ ఌ గతౌ. పదములచేతఁ బోవువాఁడు. పాదాత మస్యాస్తీతి పాదాతికః - పదాతిసమూహము గలవాఁడు. పదాభ్యా మజతీతి పదాజిః. ఇ. పు. అజ గతిక్షేపణయోః. పద్భ్యాం గచ్ఛతీతి పద్గః; పదాభ్యాం చరతీతి పదికః - పాదములచేత చరించువాఁడు. ఈ ౭ కాలిబంటు పేళ్లు.

* అథ పాదాతం పత్తిసంహతిః,

పదాతీనాం సమూహః పాదాతం - పదాతుల సమూహము పాదాతము. పత్తీనాం సంహతిః పత్తిసంహతిః - కాలిబంట్ల సమూహము.

* శస్త్రాజీవే కాణ్డపృష్ఠాయుధీ యాయుధికాస్సమాః. ౬౭

శస్త్రేణ ఆజీవతి శస్త్రాజీవః - శస్త్రములచేత బ్రతుకువాఁడు. కాండాః బాణాః పృష్ఠే యస్య సః కాండపృష్ఠః - బాణములు వీఁపునఁ గలవాఁడు. పా. కాండస్పృష్ఠః, స్పృష్టకాండః. ఆయుధేన జీవతీ త్యాయుధీయః, ఆయుధికశ్చ - ఆయుధముచేత బ్రతుకువాఁడు. ఈ ౪ ఆయుధమును ధరించి బ్రతుకువాని పేళ్లు.

* కృతహస్తస్సుప్రయోగవిశిఖః కృతపుఙ్ఖవత్,

కృతౌ శిక్షితౌ హస్తౌ యస్య సః కృతహస్తః - శిక్షితము లయిన హస్తములు గలవాఁడు. సుష్ఠు ప్రయుజ్యంతే సుప్రయోగాః విశిఖాః యస్య సః సుప్రయోగవిశిఖః - లెస్సగా వేయఁబడు బాణములు గలవాఁడు. కృతో గృహీతః పుంఖో యేన సః కృతపుంఖః - లెస్సగా పట్టఁబడిన పింజలు (పిడులు) గలవాఁడు. ఈ 3 అమ్ములు గుఱిదప్పక వేయ నేర్చినవాని పేళ్లు.

* అపరాద్ధపృషత్కోఽసౌ లక్ష్యాద్యశ్చ్యుతసాయకః. ౬౮

అపరాద్ధః అలబ్ధలక్ష్యః పృషత్కః యస్యసః అపరాద్ధపృషత్కః - గుఱితాఁకని బాణములు గలవాఁడు. గుఱితప్పినయమ్ములుగలవాఁడు.

* ధన్వీ ధనుష్మాన్ ధానుష్కో నిషఙ్గ్యస్త్రీ ధనుర్ధరః,

ధన్వాస్యాస్తీతి ధన్వీ. న. పు.౧. ధను రస్యాస్తీతి ధనుష్మాన్. త.

విల్లుగలవాఁడు. ౨. ధనుః ప్రహరణమస్యేతి ధానుష్కః-విల్లే ఆయుధ
ముగాఁ గలవాఁడు. 3. నిషంగోఽస్యాస్తీతి నిషంగీ. న. పు. నిషంగమనఁగా
అమ్ములపొది; అది గలవాఁడు. ౪. అస్త్రం మంత్రప్రయుక్తాయుధం; త
దస్యాస్తీతి అస్త్రీ. నాంతః. మంత్రప్రయుక్తాయుధముగలవాఁడు. అస్త్రం
చాపః తదస్యాస్తీతి అస్త్రీ-అస్త్రమనఁగా విల్లు; అది గలవాఁడు. "అస్త్రం
చాపాయుధయోః" అని రభసుఁడు. ౫. ధనుర్ధరతీతి ధనుర్ధరః. ధృఞ్
ధారణే. విల్లును బట్టినవాఁడు. ఈ ౬ విలుకానిపేళ్లు.

* స్యాత్కాణ్డవాంస్తు కాణ్డీరః-

కాండాః బాణాః అస్య సంతీతి కాండవాన్. త. కాండీరశ్చ-కాండములనఁగా బాణములు; అవి గలవాఁడు. ౨ అమ్ము పట్టినవానిపేళ్లు.

* శాక్తీక శ్శక్తిహేతికః. ౬౯

శక్తిః ప్రహరణ మస్యేతి శాక్తికః. శక్తిః హేతిః ఆయుధమస్య శక్తిహేతికః - శక్తియనునాయుధము గలవాఁడు శాక్తికుఁడును, శక్తిహేతికుఁడును. ఈ ౨ శక్తి యనునాయుధవిశేషము గలవానిపేళ్లు.

* యాష్టీక పారశ్వధికౌ యష్టిపర్శ్వధహేతికౌ,

యష్టిః ప్రహరణ మస్యేతి యాష్టీకః - యష్టియనఁగా లగుడము; అది యాయుధముగాఁ గలవాఁడు. పరశ్వధః ప్రహరణమస్య పారశ్వధికః-పరశ్వధ మనఁగా గండ్రగొడ్డలి; అది యాయుధముగాఁ గలవాఁడు. ఈ ౨ ను, యష్టిపర్శ్వధహేతికౌ = వరుసగా దుడ్డుకట్టెయు, గండ్రగొడ్డలియు నాయుధముగాఁ గలవానిపేళ్లు.

* నైస్త్రింశికోఽసిహేతి స్స్యాత్ -

నిస్త్రింశః ప్రహరణమస్య నైస్త్రింశికః -నిస్త్రింశ మనఁగా ఖడ్గము; అది ఆయుధముగాఁ గలవాఁడు. అసిః హేతిరస్య అసిహేతిః-కత్తియాయుధముగాఁ గలవాఁడు. ఈ ౨ అడ్డకత్తి యాయుధముగాఁ గలవానిపేళ్లు.

* సమౌ ప్రాసిక కౌన్తికౌ. ౭౦

ప్రాసః ప్రహరణ మస్య ప్రాసికః; కుంతః ప్రహరణమస్య కౌంతికః-ఈఁటె యాయుధముగాఁ గలవాఁడు గనుక ప్రాసికుఁడు, కౌంతికుఁడును. ఈ ౨ ఈఁటెగలవానిపేళ్లు.

* చర్మీ ఫలకపాణిస్స్యాత్ -

చర్మ ఫలక మస్యాస్తీతి చర్మీ. నాంతః. చర్మ మనఁగా అరిగె, అది గలవాఁడు. ఫలతి విశీర్యతే ఘాతై రితి ఫలకః. ఞి ఫలా విశరణే. ఫలకః పాణావస్యేతి ఫలకపాణిః - వేటులచేత పగలునది గనుక ఫలకము అరిగె; అది హస్తమందుఁ గలవాఁడు. ఈ ౨ అరిగె (కేడెము) గలవానిపేళ్లు.

* పతాకీ వైజయన్తికః,

పతాకాఽస్యాస్తీతి పతాకీ. నాంతః. టెక్కెము గలవాఁడు. వైజయంత్యా చరతీతి వైజయంతికః - టెక్కెముచేత చరించువాఁడు. ఈ ౨ టెక్కెము గలవానిపేళ్లు.

* అనుప్లవస్సహాయశ్చానుచరోఽభిచరస్సమాః. ౭౧

అను పశ్చాత్ ప్లవతే అనుప్లవః. ప్లుఙ్ గతౌ. వెనుక వచ్చువాఁడు. సహ అయతే సహాయః. అయ గతౌ. కూడవచ్చువాఁడు. అను పశ్చాచ్చరతీతి అనుచరః. చర గతిభక్షణయోః, వెంట వచ్చువాఁడు. అభితః చరతీ త్యభిచరః. పా. అభిసరః-అంతటఁ జరించువాఁడు. ఈ ౪ తోడవచ్చినవానిపేళ్లు.

* పురోగాగ్రేసర ప్రష్ఠాగ్రతస్సరపురస్సరాః,
పురోగమః పురోగామీ-

పురో గచ్ఛతీతి పురోగః. గమ్ఌ గతౌ. అగ్రే సరతీతి అగ్రేసరః. సృ గతౌ. ప్రతిష్ఠతే పురో గచ్ఛతీతి ప్రష్ఠః. ష్ఠా గతినివత్తౌ. ప్ర పూర్వమాటచేత గమనవాచకము. అగ్రతస్సరతీ త్యగ్రతస్సరః. పురస్సరతీతి పురస్సరః. పురో గచ్ఛతీతి పురోగమః. పురోగామీ చ. నాంతః. ముందరఁబోవువాఁడు గనుక పురోగుఁడు, అగ్రేసరుఁడు, ప్రష్ఠుఁడు, అగ్రతస్సరుఁడు, పురస్సరుఁడు, పురోగముఁడు, పురోగామియును. ఈ ౭ ముందర నడచువానిపేళ్లు.

* మన్దగామీ తు మన్థరః. ౭౨

మందం గచ్ఛతీతి మందగామీ. నాంతః. గమ్ఌ గతౌ. మెల్లగా నడచువాఁడు. ౧. మథ్నాతి చరణా వితి మంథరః. మంథ విలోడనే. నడవలేక కాళ్లను బిసుకుకొనువాఁడు. ఈ ౨ మెల్లగా నడుచువానిపేళ్లు.

* జఙ్ఘాలోఽతిజవ స్తుల్యౌ-

ప్రశస్తే జంఘే అస్య స్త ఇతి జంఘాలః - మంచిపిక్కలు గలవాఁడు. ౧.అతిశయితో జవో వేగో యస్య సః అతిజవః-అతిశయమైన వేగము గలవాఁడు. ఈ ౨ వడిగా నడచువానిపేళ్లు.

* జఙ్ఘాకరిక జాఙ్ఘికౌ,

జంఘే జీవనకర్యౌ యస్య సః జంఘాకరికః - జీవనము చేయించునట్టిపిక్కలు గలవాఁడు. ౧. జంఘాభ్యాం జీవతీతి జాంఘికః - పిక్కలచేత బ్రతుకువాఁడు. ఈ ౨ దూరముగాఁ బోయి అక్కడివార్తలనెఱింగించుచు నందుచేత బ్రతుకువానిపేళ్లు.

* తరస్వీ త్వరితో వేగీ ప్రజవీ జవనో జవః. ౭౩

తరః అస్యాస్తీతి తరస్వీ. నాంతః. తరస్సనఁగా వేగము; అది గలవాఁడు. ౧. త్వరిత మస్యాస్తీతి త్వరితః. ఞి త్వరా సంభ్రమే. వేగము గలవాఁడు. ౨. వేగోఽస్తీతి వేగీ. నాంతః. వేగము గలవాఁడు. ౩. ప్రకృష్టః జవో యస్య సః ప్రజవీ. నాంతః. జవనః. జవశ్చ. జు గతౌ. ప్రకృష్టమైన గమనవేగము గలవాఁడు ప్రజవి, జవనుఁడు, జవుఁడును. ఈ ౬ వేగముగలవానిపేళ్లు.

* జయ్యో యశ్శక్యతే జేతుమ్-

జేతుం శక్యతే జయ్యః. జి జయే. ఈ ౧ సులభముగా నోడింపఁదగినవాని పేరు.

* జేయో జేతవ్యమాత్రకే,

జేతుం యోగ్యో జేయః - గెలువందగినవాఁడు. ఈ ౧ ఓడింపవలసినవాని పేరు.

* జైత్రస్తు జేతా-

జయతీతి జైత్రః; జేతా చ. ఋ. జి జయే. గెలుచువాఁడు గనుక జైత్రుఁడు, జేతయును. ఈ ౨ గెలువఁ గలవానిపేళ్లు.

* యో గచ్ఛత్యలం విద్విషతః ప్రతి. ౭౪

సోఽభ్యమిత్రోఽభ్యమిత్రీయోఽప్యభ్యమిత్రీణ ఇత్యపి,

ఆభిముఖ్యేన శత్రూన్ అలం గచ్ఛతి త్యభ్యమిత్రః, అభ్యమిత్రీయః, అభ్యమిత్రీణశ్చ-శత్రువులకునెదురుగాఁ బోవువాఁడు అభ్యమిత్రుఁడు, అభ్యమిత్రీయుఁడు, అభ్యమిత్రీణుఁడును. ఈ ౩ మగఁ

టిమితో నెప్పుడు శత్రువుల కెదురుగాఁ బలుమాఱు మోహరించువానిపేళ్లు.

* ఊర్జస్వల స్స్యా దూర్జస్వీ య ఊర్జాతిశయాన్వితః. ౭౫

ఊర్జః బలం తద్యోగాత్ ఊర్జస్వలః. ఊర్జస్వీ చ. నాంతః. ఊర్జస్సనఁగా బలము; అది గలవాఁడు గనుక ఊర్జస్వలుఁడు, ఊర్జస్వియును. ౧,౨. ఊర్జాతిశయాన్వితః = అధికమైనబలము గలవానిపేళ్లు.

* స్యా దురస్వా నురసిలః-

ప్రశస్తమురోఽస్యాస్తీతి ఉరస్వాన్. త. ఉరసిలశ్చ. ప్రశస్తమైన ఱొమ్ము గలవాఁడు గనుక ఉరస్వంతుఁడు, ఉరసిలుఁడును. ఈ ౨ ఘనమైనఱొమ్ము గలవానికిని, ఱొమ్ముబలము గలవానికిని పేళ్లు.

* రథికో రథినో రథీ,

రథోఽస్యాస్తీతి రథికః, రథినః, రథీ చ. పా. రథిరః. రథముగలవాఁడు రథికుఁడు, రథినుఁడు, రథియును. ఈ ౩ రథముమీఁదనుండు రాజు మొదలైనవానిపేళ్లు.

* కామంగా మ్యనుకామీనః-

అనుకామం యథేష్టం గచ్ఛతీతి అనుకామీనః. ౧. కామంగామీ = యథేష్టముగాఁ బోవువాఁడు. యుద్ధాదులలో స్వేచ్ఛగా నేఁగువాఁడు.

* హ్యత్యన్తీన స్తథా భృశమ్. ౭౬

అత్యంతం గచ్ఛతీతి అత్యంతీనః. మిక్కిలి పోవువాఁడు. ఈ ౧ యుద్ధాదులయందు మిక్కిలి పోవుస్వభావము గలవాఁడు.

* శూరో వీరశ్చ విక్రాంతః-

శూరయతీతి శూరః. వీరయతీతి వీరః. శూర వీర విక్రాంతౌ. విక్రమించువాఁడు గనుక శూరుఁడు, వీరుఁడును. ౧, ౨. విక్రామతి స్మ విక్రాన్తః. క్రము పాదవిక్షేపే. విక్రమించువాఁడు. ఈ౩ శూరునిపేళ్లు.

* జేతా జిష్ణుశ్చ జిత్వరః,

జయతి తాచ్ఛీల్యేన జేతా. ఋ. జిష్ణుః, ఉ. జిత్వరశ్చ. జి జయే. స్వభావముననే గెలుచువాఁడు గనుక జేత, జిష్ణువు, జిత్వరుఁడును. ఈ ౩ గెలుచుస్వభావము గలవానిపేళ్లు.

* సాంయుగీనో రణే సాధుః-

సంయుగే సాధుః సాంయుగీనః. యుద్ధమునందు నేర్పరియైన వాఁడు. ఈ ౧ యుద్ధమున నేర్పరియగువాని పేరు.

* శస్త్రాజీవాదయ స్త్రిషు. ౭౭

శస్త్రాజీవాదులు సాంయుగీనాంతములు నైనశబ్దములు త్రిలింగములు.

* ధ్వజినీ వాహినీ సేనా పృతనానీకినీ చమూః,
వరూథినీ బలం సైన్యం చక్రం చానీకమస్త్రియామ్. ౭౮

ధ్వజాః అస్యాం సంతీతి ధ్వజినీ. ఈ. సీ. టెక్కెములు గలది. ౧. వాహాః అస్యాం సంతీతి వాహినీ. ఈ. సీ. అశ్వములు గలది. ౨. ఇనేన ప్రభుణా సహావర్తత ఇతి సేనా. రాజుతోఁగూడినది. ౩. ప్రియతే వ్యాయచ్ఛతీతి పృతనా. పృఙ్ వ్యాయామే. తిరుగునది. ౪. అనీకః అశ్వాదిసంఘః. అస్యా మస్తీతి అనీకినీ. ఈ. సీ. అశ్వాదిసమూహము దీనియందుఁ గలదు. ౫. చమతి హిన స్త్యరీన్ చమూః. ఉ. సీ. చము అదనే. శత్రువులను సంహరించునది. ౬. వరూథో రథగుప్తి రస్యామితి వరూథినీ. ఈ. సీ. రథగుప్తి గలది. ౭. బలతి ప్రాణితి స్వపక్షోఽనేన బలం. బల ప్రాణనే. స్వపక్షము దీనిచేత బ్రతుకును. ౧. సేనైవ సైన్యం. సేనయే సైన్యము. ౨. చకతి హంతి పరబల మితి చక్రం చక తృప్తౌ, ప్రతిఘాతే చ. పరబలమును హింసించునది. కరోతి జయమితి వా చక్రం. జయమును జేయునది. ౩. విభజ్య న నీయత ఇత్యనీకం. న. పు. ణీఞ్ ప్రాపణే. ఏర్పరించరానిది. ఈ ౪ సేనపేళ్లు.

* వ్యూహ స్తు బలవిన్యాసః-

వ్యూహ్యతే రచ్యత ఇతి వ్యూహః. ఊహ వితర్కే. రచింపఁబడునది. ౧. బలవిన్యాసః=సేనయొడ్డుట. ఈ౧ చతురంగబలమును యథాస్థానముగాఁ దీర్చిపెట్టుట పేరు.

* భేదా దణ్డాదయో యుధి,

దణ్డాదయః యుధి భేదాః = యుద్ధమందుఁ జేయఁబడుదండము మొదలైనవి వ్యూహభేదములు. 'బలము నడ్డముగాఁ దీర్చుట దండము. ఆదిశబ్దముచేత భోగమండలాసంహతములు మూఁడును గ్రహింపఁబడును.

చతురంగబలము నొకటివెనుక నొకటి నిలుపుట భోగము. మండలాకారముగా సర్వశరీరమువలెఁ దీర్చుట మండలము. బలమును వేఱువేఱుగాఁదీర్చుట అసంహతము. తథా చ కామందకః—"తిర్యగ్వృత్తిస్తు దండస్స్యా ద్భోగో న్వావృత్తిరేవ చ, మండలస్సర్వతోవృత్తిః పృథగ్వృత్తిరసంహత"ఇతి. అందు ప్రదరదృఢకాదులు ౧౭ దండభేదములు. గోమూత్రికా హింసక సంచారి శకట పతంతకము లనునైదును భోగభేదములు. సర్వతోభద్ర దుర్జయములు మండలభేదములు. అర్ధచంద్రోర్ధ్వానాదులు అసంహతభేదములు.

* ప్రత్యాసారో వ్యూహపార్ష్ణిః-

భగ్నా నాత్మీయా౯ ప్రత్యాసరతి ప్రత్యాసారః.సృగతౌ. భగ్నులయిన తమవారిని గూర్చుకొని వచ్చునది. ౧. వ్యూహైకదేశమై యుండునదిగాని,మఱియొకటిగాని వ్యూహమునకు వెనుకనుండుమూఁక.

* సైన్యపృష్ఠే ప్రతిగ్రహః. ౭౯

ప్రతిగృహ్ణాత్యత్ర ప్రతిగ్రహః.గ్రహ ఉపాదానే.రాజు దీనియందు సైన్యమును చేపట్టును. ౧. ఎక్కడ రాజు తానుండి తనసైన్యము గాసిఁజెందకుండునట్లు చేపట్టి వచ్చునో ఆసైన్యము వెనుక, ఇన్నూఱు విండ్లపట్టున నుండు ప్రత్యేకమైనమూఁక ప్రతిగ్రహ మనంబడును.

* ఏకేభైకరథా త్ర్యశ్వా పత్తిః పఞ్చపదాతికా,

ఒకయేనుఁగు, ఒకరథము, మూఁడుగుఱ్ఱములు, ఏవురు కాలిబంట్లును గలసేన పత్తి యనంబడును. పతతి గచ్ఛతీతి పత్తిః. ఇ. సీ. పత్ఌ గతౌ. పోవునది. ౧.

* పత్త్యఙ్గైస్త్రిగుణైస్సర్వైః క్రమాదాఖ్యా యథోత్తరమ్. ౮౦
సేనాముఖం గుల్మగణౌ వాహినీ పృతనా చమూః,
అనీకినీ-

పత్త్యంగైః = పత్త్యవయవములయిన, యథోత్తరం = ఉత్తరోత్తరము, త్రిగుణైః=ముమ్మడింపఁబడిన, సర్వైః=సమస్తములైన గజతురగాదులచేత, క్రమాత్ =వరుసగా, సేనాముఖం, గుల్మః,...అనీకినీ=సేనాముఖము మొదలైనవి, ఆఖ్యాః=సంజ్ఞలగును. అనఁగా పత్తిత్రయము

సేనాముఖము. మూఁడుసేనాముఖములు గుల్మము. మూఁడుగుల్మము లొకగణము. మూఁడుగణము లొకవాహిని. మూఁడువాహిను లొకపృతన. మూఁడుపృతన లొకచముపు. మూఁడుచముపు లొకయనీకిని అనుట. ౧. సేనాయా ముఖం సేనాముఖం. సేనయొక్కముఖము. సేనాముఖము. ౩ ఏనుఁగులు, ౩ రథములు, ౯ గుఱ్ఱములు, ౧౫ కాలిబంట్లును గల సేన. ౧. గుడతి రక్షతీతి గుల్మః. గుడ రక్షాయాం. రక్షించునది. ౯ ఏనుఁగులు, ౯ రథములు, ౨౭ గుఱ్ఱములు, ౪౫ కాలిబంట్లును గల సేన. ౧. గణ్యత ఇతి గణః. గణ సంఖ్యానే. లెక్కపెట్టఁబడునది. ౨౭ ఏనుఁగులు, ౨౭ రథములు, ౮౧ గుఱ్ఱములు, ౧౩౫ కాలిబంట్లును గలసేన. ౧. వాహాః అస్యాం సంతీతి వాహినీ. గుఱ్ఱములు గలది. ౮౧ ఏనుఁగులు, ౮౧ రథములు. ౨౪౩ గుఱ్ఱములు, ౪౦౫ కాలిబంట్లును గల సేన. ౧. ప్రియతే స్మ పృతనా. పృజ్ వ్యాయామే. పోవునది. ౨౪౩ ఏనుఁగులు, ౨౪౩ రథములు, ౭౨౯ గుఱ్ఱములు, ౧౨౧౫ కాలిబంట్లును గలసేన. చమతి హిన స్తి శత్రూ౯ చమూః. చము అదనే. శత్రువులను హింసించునది. ౭౨౯ ఏనుఁగులు, ౭౨౯ రథములు, ౨౧౮౭ అశ్వములు, ౩౬౪౫ కాలిబంట్లును గలసేన. ౧. అనీకోఽస్యామ స్తీతి అనీకినీ. సమూహము గలది. ౨౧౮౭ ఏనుఁగులు. ౨౧౮౭ రథములు, ౬౫౬౧ అశ్వములు, ౧౦౯౩౫ కాలిబంట్లును గలసేన. ౧

* దశానీకిన్యోఽక్షౌహిణీ-

దశానీకిన్యః = ౧౦ అనీకినులు, అక్షౌహిణీ=అక్షౌహిణి యనంబడును. ఊహాస్సమూహః. సోఽ స్త్యస్యాఇతిఊహినీ. అక్షౌణామూహినీ అక్షౌహిణీ. పా. అక్షౌణామూహాస్సమూహః. తదోగా దక్షోహిణీ. రథములయొక్క సమూహముగలది.౨౧౮౭౦ ఏనుఁగులు,౨౧౮౭౦ రథములు, ౬౫౬౧౦ అశ్వములు, ౧౦౯౩౫౦ కాలిబంట్లును గలసేన. "అక్షౌహిణ్యామిత్యధికైః స ప్తత్యాచాష్టభిశ్శతైః, సంయుక్తాని సహస్రాణి రథానా మేకవింశతిః. ఏవమేవ గజానాంతు సంఖ్యానాం కీర్తితం బుధైః, పంచషష్టి సహస్రాణి షట్ శతాని దశైవతు, సంఖ్యాతా స్తురగా స్తద్జ్ఞై ర్వినారథ్యై స్తురంగమైః. నృణాం శతసహస్రం తు సహస్రాని నవైవతు, శతాని త్రీణి చాన్యాని పంచాశచ్చ పదాతయ" ఇతి. ఇవి

ప్రత్యేకసేనావిశేషములు-

* అథ సంపది. ౮౧

సంప త్తిః శ్రీశ్చ లక్ష్మీశ్చ

సంపద్యతే జనైరితి సంపత్. ద. స్త్రీ. సంపత్తిశ్చ. ఇ. స్త్రీ. పద్ గతౌ. జనులచేత పొందఁబడునది. ౧, ౨. శ్రియతే జనై రితి శ్రీః. ఈ. స్త్రీ. శ్రిఞ్ సేవాయాం: జనులచే నాశ్రయింపఁబడునది. ౩. లక్ష్యతే లక్ష్మీః. ఈ. స్త్రీ. లక్ష దర్శనాంకనయోః. జనులచేఁ జూడఁబడునది. ఈ ౪ సంపదపేళ్లు

* విపత్త్యా విప దాపదౌ,

విపద్యతే విపత్తిః. ఇ. స్త్రీ. విపచ్చ. ద. స్త్రీ. విపరీతముగాఁ బొందఁబడునది. ౧, ౨. ఆపద్యతే ఆపత్. ద. స్త్రీ. అంతటఁ బొందఁబడునది. ఈ ౩ ఆపదపేళ్లు.

* ఆయుధం తు ప్రహరణం శస్త్ర మస్త్రమ్-

ఆయుధ్యంతే అనేనేత్యాయుధం. యుధ సంప్రహారే. దీనిచేత యుద్ధము చేయుదురు.౧. ప్రహారం త్యనేన ప్రహరణం - దీనిచేతఁ గొట్టుదురు. ౨. శస్యతేఽనేనేతి శస్త్రం. శసు హింసాయాం. దీనిచేత హింసింతురు. ౩. అస్యత ఇతి అస్త్రం. అసు క్షేపణే. దేహాదులమీఁదఁ జిమ్మఁబడునది. ఈ ౪ ఆయుధమాత్రమునకు పేళ్లు.

* అ థాస్త్రియా. ౮౨

ధను శ్చాపౌ ధన్వ శరాసన కోదణ్డ కార్ముకమ్,

ఇష్వాసోఽపి-

ధన్యతే ప్రార్థ్యతే ధనుః. స. న. ప్రార్థింపఁబడునది. "ధనుర్వంశవిశుద్ధోఽపి నిర్గుణః కిం కరిష్యతి" యని ఉకారాంత పుంలింగప్రయోగమును గలదు. "శరావాపో ధనూః స్త్రీ స్యాత్" అని, త్రికాండశేషమందు ఊకారాంత స్త్రీలింగముగాఁ జెప్పఁబడియున్నది. ౧ చపస్య వేణో ర్వృక్షవిశేషస్య వా వికారశ్చాపః-చప మనఁగా వేణువిశేషము, లేక వృక్షవిశేషము. దానిచేతఁ జేయఁబడునది. ౨. ధన్యతే ధన్వ. న. న. ధన ధాన్యే ప్రార్థనాయాం చ. ప్రార్థింపఁబడునది. ౩. శరాః అస్యంతే అనేన శరాసనం. అసు క్షేపణే. బాణములు దీనిచేత వేయఁబడును. ౪.

కుర్దంతేఽనేనేతి కోదండం. కుర్ద క్రీడాయాం. దీనిచేత వేఁటాడుదురు. ౫. కర్మణే ప్రభవతి కార్ముకం - యుద్ధకర్మకొఱకు సమర్థమైనది. ౬ ధన్వశబ్దము మొదలు ౪ నపుంసకములు. ఇషవః అస్యంతేఽనేనేతి ఇష్వాసః. అసు క్షేపణే. బాణములు దీనిచేత వేయఁబడును. ఈ ౭ వింటిపేళ్లు.

* అథ కర్ణస్య కాలపృష్ఠం శరాసనమ్. ౮౩

కాలవర్ణః పృష్ఠో యస్య సః కాలపృష్ఠః - నల్లనైన వెనుకదిక్కు గలది. ౧. కర్ణస్య శరాసనమ్-కర్ణునివిల్లు.

* కపిధ్వజస్య గాణ్డీవ గాణ్డివౌ పుంనపుంసకౌ,

గాండీకృతం అశ్లక్ష్ణీకృతం పర్వస్థాన మస్యేతి గాండీవః, గాండివశ్చ. ప్న. నునుపుగాఁ జేయఁబడని గణుపులు గలది. ఈ. ౨ అర్జునుని వింటిపేళ్లు.

* కోటిర స్యాటనీ-

అస్య కోటిః=ఈవింటికొప్పు, అటనీ=అటని యనంబడును. అటత్యధోగచ్ఛతి నమనకాలే అటనీ. పా. అటనిః. సీ. అట పట గతౌ. విల్లు నెక్కుపెట్టునప్పుడు క్రిందికి వచ్చునది. ఈ ౧ వింటికొప్పుపేరు.

* గోధే తలే జ్యాఘాతవారణే. ౮౪

గుధ్యతి పరివేష్టతి ప్రకోష్ఠమితి గోధా. గుధ పరివేష్టనే. ముంజేతిం జుట్టుకొనియుండునది. ౧. తలతి ప్రతిష్ఠతే తలం. తల ప్రతిష్ఠాయాం. స్థిరమైయుండునది. (రెండుబాహువులు అను) వ్యక్తిద్వయమువలన ద్వివచనోక్తి. ఈ ౨ వింటినారిదెబ్బ తాఁకకుండుటకై చేతఁ గట్టుకొను తోలుపేళ్లు.

* లస్తకస్తు ధనుర్మధ్యమ్-

లసతి సంశ్లిష్యతి కరే లస్తకః. లస సంశ్లేషణక్రీడనయోః. చేతిలో నణఁగియుండునది. ఈ ౧ వింటినడుము పేరు.

* మౌర్వీ జ్యా శిఞ్జినీ గుణః,

మూర్వా వృక్షవిశేషః; తద్వికారో మౌర్వీ. ఈ. సీ. మూర్వ యనఁగా చాఁగ; దానిచేతఁ జేయఁబడునది. ౧. జినాతి కాలే శిథిలీభవతీతి జ్యా. జ్యా వయోహానౌ. కాలక్రమమున శిథిలమౌనది. ౨. శిఞ్జతి అవ్యక్తం స్వనతీతి శింజినీ. ఈ. సీ. శిజి అవ్యక్తేశబ్దే. అవ్యక్తముగా

మ్రోయునది. (తాలవ్యాది). 3. గుణ్యతే అభ్యస్యత ఇతి గుణః. గుణ అభ్యాసే. అభ్యసింపఁబడునది. ఈ ౪ వింటినారిపేళ్లు.

* స్యాత్ప్రత్యాలీఢ మాలీఢ మిత్యాది స్థానపఞ్చకమ్. ౮౫

ప్రత్యాలేఢి భువ మితి ప్రత్యాలీఢం. ఆలీఢం. చ. లిహ ఆస్వాదనే. భూమిని స్పృశించునది గనుక ప్రత్యాలీఢము, ఆలీఢమును. ఎడమకాలు ముందరికి చాఁచి కుడికాలు వెనుకకుఁ బెట్టుట ప్రత్యాలీఢము. కుడికాలు ముందరికి చాఁచి యెడమకాలు వెనుక కుంచుట ఆలీఢము. ఆదిశబ్దముచేత సమపదము, విశాఖము, మండలమును గలవు. రెండుకాళ్లు సరిగా నిలుపుట సమపదము. రెండుకాళ్లనడుమ జానెఁడెడము గలుగ నిలుచుట విశాఖము. పాదద్వయమును మండలాకారముగా నిలుపుట మండలము. ఈ ౪ విలుకాండ్రనిలుకడలపేళ్లు.

* లక్ష్యం లక్షం శరవ్యం చ-

లక్ష్యత ఇతి లక్ష్యం. లక్షం చ. లక్ష దర్శనాంకనయోః. చూడఁబడునది గనుక లక్ష్యము, లక్షమును. ౧, ౨. శరైః వీయత ఇతి శరవ్యం. వ్యేఞ్ సంవరణే. బాణములచేతఁ గప్పఁబడునది. ఈ 3 గుఱిపేళ్లు.

* శరాభ్యాస ఉపాసనమ్,

శరాణాం అభ్యాసః శరాభ్యాసః - శరములయొక్క అభ్యాసము. ౧. ఉపాస్యన్తే క్షిప్యన్తే శరా అత్రేతి ఉపాసనం. అసు క్షేపణే. బాణములు దీనియందు వేయఁబడును. ఈ ౨ విలువిద్య నేర్చుటకుఁ బేళ్లు.

* పృషత్క బాణ విశిఖా అజిహ్మగ ఖగాశుగాః. ౮౬

కలమ్బ మార్గణ శరాః పత్రీ రోప ఇషు ర్ద్వయోః,

పర్షతి రుధిరేణ శత్రుమితి పృషత్కః. పృషు సేచనే. రుధిరముచేత శత్రువును దడుపునది. ౧. వణతీతి బాణః. వణ క్వణ శబ్దే. మ్రోయునది. ౨. విశీయతే తనూక్రియతే విశిఖః. శీఞ్ నిశాతనే. వాఁడియౌటకొఱకు సన్నముగాఁ జేయఁబడునది. విశన్ ఖనతీతి వా విశిఖః - ప్రవేశించుచు వ్రక్కలించునది. 3. అజిహ్మం గచ్ఛతీతి అజిహ్మగః- చక్కఁగాఁ బోవునది. ౪. ఖే గచ్ఛతీతి ఖగః - ఆకాశమునఁ బోవునది. ౫. ఆశు గచ్ఛతీ త్యాశుగః. గమ్ఌ గతౌ. శీఘ్రముగాఁ బోవునది. ౬. కల్యతే క్షిప్యత ఇతి కలంబః. కల కిల క్షేపే. వేయఁబడునది,

౭. మార్గయతి లక్ష్యమితి మార్గణః. మార్గ అన్వేషణే. గుఱిని వెదకు నది. ౮. శృణాతీతి శరః. శౄ హింసాయాం. హింసించునది. ౯. పత్రం పక్షోఽ స్యాస్తీతి పత్రీ. న. పు. గఱులు గలది. ౧౦. రోపయతి మోహయతీతి రోపః. రూప విమోహనే. మోహింపఁజేయునది. ౧౧. ఇష్యతి గచ్ఛతీతి ఇషుః. ఉ. ప్స. ఇష గతౌ. లక్ష్యమును గూర్చి పోవునది. ఈ ౧౧ అమ్ములపేళ్లు.

* ప్రక్ష్వేడనాస్తు నారాచాః-

ప్రక్ష్వేడ స్తీతి ప్రక్ష్వేడనాః. క్ష్వేడ అవ్యక్తే శబ్దే. అవ్యక్తము గా మ్రోయునవి. ప్రక్ష్విద్యంత ఇతి ప్రక్ష్వేడనాః. ఞి క్ష్విదా స్నేహన మోచనయోః. వేయఁబడునవి. ౧. నారం నరసమూహ మంచం తీతి నారాచాః. అఞ్చు గతిపూజనయోః. నరసమూహమునుగూర్చి పోవునవి. ఈ ౨ నారసములపేళ్లు.

*

పక్షో వాజః-

పక్షతి శరం గృహ్ణాతీతి పక్షః. పక్ష పరిగ్రహే. బాణమును ప్రతి గ్రహించునది. ౧. వజత్యనేన బాణ మితి వాజః. వజ గతౌ. దీనిచేత బాణముపోవును. ఈ ౨ గఱులపేళ్లు. ఱెక్కలు.

* త్రిషూత్తరే. ౮౭

ముందు చెప్పఁగల లిప్తకాంతములైనశబ్దములు త్రిలింగములు.

* నిరస్తః ప్రహితే బాణే-

ప్రహితేబాణే = వేయఁబడినబాణమందు, నిరస్తః=నిరస్తశబ్దము వర్తించును. నిరస్యతే స్మ నిరస్తః. అసు ప్రాపణే = వేయఁబడినది.

* విషాక్తే దిగ్ధలిప్తకౌ,

విషాక్తే = విషముచేఁ బూయఁబడినబాణమందు, దిగ్ధలిప్తకౌ = దిగ్ధలిప్తశబ్దములు వర్తించును. దిహ్యతే విషేణ దిగ్ధః; లిప్యతే విషేణ లిప్తః. దిహ ఉపచయే; లిప ఉపదేహే. విషముచేతఁ బూయఁబడునది గనుక దిగ్ధము, లిప్తకమును.

* తూణోపాసఙ్గ తూణీర నిషఙ్గా ఇషుధిర్ద్వయోః. ౮౮

తూణ్యామ్-

తూణ్యతే శరైరితి తూణః. తూణీరః. తూణీ చ. తూణ పూరణే.

బాణములచేత పూరింపఁబడునది గనుక తూణము, తూణీరము, తూణి యును. తూణతూణీరశబ్దములు పుంలింగములు.తూణీశబ్దము ఈకారాంత స్త్రీలింగము. ఆకారాంతస్త్రీలింగ మని కొందఱు. ౧, ౩, ౬. ఉపా సజ్జంతే శరా అత్ర ఉపాసంగః. నిషంగశ్చ. షంజ సంగే. బాణములు దీనియందు కూర్పఁబడును గనుక ఉపాసంగము నిషంగమును. ౨, ౪. ఇషవోధీయంతేఽత్రేతి ఇషుధిః. ఇ.పు. డు ధాఞ్ ధారణపోషణయోః. బాణములు దీనియందు ధరింపఁబడును. ౫. ఈ ౬ అమ్ములపొదిపేళ్లు.

* ఖడ్గే తు నిస్త్రింశ చన్ద్రహాసాసిరిష్టయః,

కౌక్షేయకో మణ్డలాగ్రః కరవాలః కృపాణవత్. ౮౯

ఖండయతీతి ఖడ్గః. ఖడి భేదనే. ఖండించునది. ౧. నిష్క్రాంత స్త్రింశదంగులీభ్యో నిస్త్రింశః - ముప్పదియంగుళములకంటె నధికమైనది. ౨. చంద్రవత్ హసతి ప్రకాశతే చంద్రహాసః-చంద్రునివలెఁ బ్రకాశించు నది. ౩. అస్యతే క్షిప్యత ఇతి అసిః. ఇ.పు. అసు క్షేపణే. విసరఁబడునది. ౪. రిష్యతే హింస్యతేఽనేనేతి రిష్టిః. ఇ.పు. రిష హింసాయాం. దీనిచేత హింసింపఁబడును. అజాదియుఁ గలదు. "చంద్రహాసర్ష్టినిస్త్రింశా జ్ఞేయా ఏకార్థవాచకాః" అని త్రికాండశేషము. ౫. కుక్షౌ చర్మనిర్మితకోశే భవః కౌక్షేయకః - చర్మనిర్మితమై కుక్షిప్రాయమైన యొరలో నుండు నది. ౬. మండలాకార మగ్ర మస్యేతి మండలాగ్రః - మండలాకారమైన కొనగలది. ౭. కరే వలతీతి కరవాలః. వల సంచలనే. కరమందు చలించు నది. "దంతైశ్చిచ్ఛిదిరే లూనకరవాలాః పదాతయః" అని మాఘమందు శ్లేషగాఁ జెప్పఁబడియున్నది. పా. కరం పాలయతీతి కరపాలః - కరమును పాలించునది. "విధూతకరపాలకః పాలకః" అని యమకము. ౮. కల్పతే హననే కృపాణః. కృపూ సామర్థ్యే. హింసయందు సమర్థమైనది. కపాణ మెట్లు ఖడ్గవాచకమో, అట్లే కరవాలము ఖడ్గవాచకమని వచ్ఛబ్దా ర్థము. ఈ ౯ పెద్దకత్తిపేళ్లు.

* త్సరుః ఖడ్గాదిముష్టౌ స్యాత్-

త్సరతి ముష్టినా త్సరుః. ఉ. పు. త్సర ఛద్మగతౌ. పిడికిటితోఁ గూడియుండునది. ౧ ఖడ్గము మొదలైనవానిపిడి. పరుజు.

* మేఖలా తన్నిబన్ధనే,

మీయతే మణిబంధ ఇతి మేఖలా. డుమిఞ్ ప్రక్షేపణే. మణికట్టు మీఁదఁ గట్టఁబడునది. ఈ ౧ ఆయుధము జాఱకుండ మణికట్టునఁ గట్టుకట్టు.

* ఫలకోఽస్త్రీ ఫలం చర్మ-

ఫలతి విశీర్యతే ప్రహారై రితి ఫలకః. ఫలం చ. ఞి ఫలా విశరణే. వ్రేలుటచేఁ బగులునది ఫలకము, ఫలమును. ౧, ౨. చర్మణా బద్ధత్వాత్ చర్మ. న. న. తోలుచేతఁ గప్పఁబడినది. ఈ ౩ అరిగపేళ్లు. కేడెము.

* సంగ్రాహో ముష్టిరస్య యః. ౯౦

సంగృహ్యతే అనేనేతి సంగ్రాహః. గ్రహ ఉపాదానే. దీనిచేత నరిగ పట్టఁబడును. ౧ అరిగపట్టుపిడి.

* ద్రుఘణో ముద్గర ఘనౌ-

ద్రుః వృక్షో హన్యతేఽనేనేతి ద్రుఘణః. హన హింసాగత్యోః. వృక్షము దీనిచేతఁ గొట్టఁబడును. ౧. ముదం సంతోషం గిరతీతి ముద్గరః. గౄ నిగరణే. సంతోషమును హరించునది. ౨. హన్యతే అనేనేతి ఘనః. హన హింసాగత్యోః. దీనిచేత హింసింపఁబడును. ఈ ౩ ఇనుపగుదియపేళ్లు.

* స్యా దీళీ కరవాలికా,

ఈళ్యతే జనై రితి ఈళీ. ఈ. సీ. ఈళ స్తుతౌ. స్తోత్రముచేయఁబడునది. పా. ఈళిః. పా. ఇల్యత ఇతి ఇలిః. ఇల స్వప్నప్రేరణయోః. ప్రేరేపింపఁబడునది. ౧. క్షుద్రః కరవాలః కరవాలికా-క్షుద్రమైనకరవాలము. ఈ ౨ తులువకత్తిపేళ్లు.

* భిన్దిపాల స్సృగ స్తుల్యౌ-

భిందతః పాలయతీతి భిందిపాలః. పాల రక్షణే. నఱుకువారిని రక్షించునది. పా. భిండిపాలః. ౧. సృజ్యతే శత్రూ౯ ప్రతి సృగః. సృజ విసర్గే. శత్రువులనుగూర్చి విడువఁబడునది. ఈ ౨ హస్తప్రమాణమైనవిడిచివాటుగుదియపేళ్లు.

* పరిఘః పరిఘాతనః. ౯౧

పరితో హన్యతేఽనేన పరిఘః, పరిఘాతనశ్చ. హన హింసాగత్యోః. అంతట దీనిచేతఁ గొట్టఁబడును గనుక పరిఘము, పరిఘాతనము. ఈ ౨ ఇనుపకట్లగుదియపేళ్లు.

* ద్వయోః కుఠార స్స్వధితిః పరశుశ్చ పరశ్వథః,

కుఠా౯ వృక్షా౯ ఇయర్తీతి కుఠారః. ప్స. ఋ గతౌ. వృక్షములఁ బొందునది. ౧. స్వం స్వకీయం ధియతి బిభర్తీతి స్వధితిః. ఇ. పు. ధిధారణే. స్వకీయమైనవారిని బోషించునది. ౨. పరా౯ శృణాతీతి పరశుః. ఉ. పు. శౄ హింసాయాం. శత్రువులను హింసించునది. ౩. పరా౯శ్యతీతి పరశ్వథః. శో తనూకరణే. పరులను క్షయింపఁజేయునది. ఈ ౪ గండగొడ్డలి పేళ్లు.

* స్యాచ్ఛస్త్రీ చాసిపుత్రీ చ ఛురికా చాసిధేనుకా. ౯౨

శస్యతేఽనయా శస్త్రీ. ఈ. సీ. శసు హింసాయాం. దీనిచేత హింసింపఁబడును. ౧. సూక్ష్మత్వాదసేః ఖడ్గస్య పుత్రీ అసిపుత్రీ. ఈ. సీ. సూక్ష్మమైనది గనుక ఖడ్గమునకు పుత్రివలె నుండునది. ౨. ఛురతీతి ఛురికా. ఛుర ఛేదనే. ఛేదించునది. ౩. అసేః ధేనురివ అసిధేనుకా. ఖడ్గమునకు పిల్లవంటిది. ఈ ౪ సురియకత్తిపేళ్లు. చూరకత్తి.

* వా పుంసి శల్యం శఙ్కు ర్నా-

శల త్యంతః శల్యం. అ. ప్న. శల ఆశుగమనే. శీఘ్రముగాఁ జొచ్చునది. ౧. శంకతేఽస్మాత్ శంకుః. ఉ. పు. శకి శంకాయాం. దీని వలన శంకింతురు. ఈ ౨ వసిపేళ్లు. సెలకట్టె.

* సర్వలా తోమరోఽస్త్రియామ్,

సర్వా౯ లాతీతి సర్వలా. లా ఆదానే. సర్వశత్రువులను గ్రహించునది. పా. శర్వలా. ౧. తామ్యంతే అనేన తోమరః. తము గ్లానౌ. దీనిచేత బడలుదురు. ఈ ౨ నేజాపేళ్లు. చిల్లకోల.

* ప్రాసస్తు కున్తః-

ప్రాస్యతే శత్రు ష్వితి ప్రాసః. అసు క్షేపణే. శత్రువులనుగూర్చి చిమ్మఁబడునది. ౧. కుణంత్యనేనేతి కుంతః. కుణ శబ్దే. దీనిచేత మొఱపెట్టుదురు. ఈ ౨ ఈఁటెపేళ్లు. బల్లెము.

* కోణస్తు స్త్రియః పాళ్యశ్రి కోటయః. ౯౩

కుణ త్యుపకరోతీతి కోణః. కుణ శబ్దోపకరణయోః. ఉపకరించునది. ౧. పాలయతీతి పాళిః. ఇ. సీ. పాల రక్షణే. రక్షించునది. ౨. అశ్నాతీతి అశ్రిః. ఇ. సీ. అశ భోజనే. భక్షించునది. ౩. కుటతీతి కోటిః. ఇ. సీ. కుట కౌటిల్యే. వంకరయైయుండునది. ఈ ౪ అంచు పేళ్లు.

* సర్వాభిసార స్సర్వౌఘ స్సర్వసంవహనార్థకః,

సర్వేణ సైన్యేన అభిసరణం సర్వాభిసారః. సృ గతౌ. సర్వమైన సైన్యముతోఁగూడఁ బోవుట. ౧. సర్వేషా మోఘః సర్వౌఘః-సర్వమైనచతురంగబలములయొక్క సమూహము. ౨. సర్వేషాం సంవహనం సర్వసంవహనం - సర్వబలముయొక్క ఆయత్తపాటు సర్వసంవహనము. ఈ 3 సకలసేనయు యుద్ధమునకు నాయత్తపడుటపేళ్లు.

* లోహాభిసారో౽స్త్రభృతాం రాజ్ఞాం నీరాజనావిధిః. ౯౪

లోహం శస్త్ర మభిసార్యతే౽స్మిన్నితి లోహాభిసారః. సృ గతౌ. పా. లోహాభిహారః. దీనియందు రాజులచేత శస్త్రము పొందఁబడును. ౧. అస్త్రభృతాంరాజ్ఞాం=శస్త్రధరులైన రాజులయొక్క, నీరాజనావిధిః=(మహానవమియందును, యుద్ధనిర్గమనమందును శస్త్రవాహనాదులకుఁ జేయు) పూజావిధి. ఆయుధముల నివాళించుట.

* యత్సేనయాభిగమన మరౌ తదభిషేణనమ్,

సేనయా సహ ఆభిముఖ్యేన శత్రూన్ ప్రతి గమనం అభిషేణనం. సేనతోఁగూడ నభిముఖముగాఁ బోవుట అభిషేణనము. ఈ ౧ సేనతోఁగూడి పగవానిమీఁదికి నెదురుగా నెత్తిపోవుట.

* యాత్రా వ్రజ్యాభినిర్యాణం ప్రస్థానం గమనం గమః. ౯౫

యాంత్యస్యామితి యాత్రా. యా ప్రాపణే. దీనియందు కదలిపోవుదురు. ౧. వ్రజనం వ్రజ్యా. వ్రజ గతౌ. కదలిపోవుట. ౨. ఆభిముఖ్యేన నిర్యాణం అభినిర్యాణం. యా ప్రాపణే. ఎదురుగాఁ గదలిపోవుట. 3. ప్రస్థీయత ఇతి ప్రస్థానం. ష్ఠా గతినివృత్తౌ. ప్రపూర్వమగుటచేత గమనార్థకము. కదలిపోవుట. ౪. గమ్యతే గమనం; గమశ్చ. గమ్ఌ గతౌ. కదలిపోవుట. ఈ ౬ గెలువ నిచ్ఛయించినరాజుయొక్క పయనముపేళ్లు.

* స్యాదాసారః ప్రసరణమ్-

ఆసమంతాత్ సరణం ఆసారః. ప్రసరణం చ. సృ గతౌ. అంతట నెఱియుట. పా. ప్రసరణిః. ఈ ౨ అంతట సేన వ్యాపించుటపేళ్లు.

* ప్రచక్రం చలితార్థకమ్,

ప్రకర్షేణ క్రామతీతి ప్రచక్రం. క్రము పాదవిక్షేపే. మిక్కిలి కదలునది. ఈశబ్దము మూఁడులింగములయందు వర్తించును. "ప్రచక్రం

చలితం త్రిషు" అని యమరమాల. ఈ ౧ కదలినసేనపేరు.

* అహితాన్ ప్రత్యభీతస్య రణే యాన మభిక్రమః. ౯౬

ఆభిముఖ్యేన వా అరీ నభిభూయ వా క్రమణం అభిక్రమః. క్రముపాదవిక్షేపే. శత్రువుల కెదురుగాఁగాని శత్రువులఁ దిరస్కరించి కాని పోవుట. పా. అతిక్రమః. ఈ ౧ శత్రువులఁగూర్చి భయము లేని పురుషుని యుద్ధయాత్ర పేరు.

* వైతాళికా బోధకరాః-

వివిధాస్తాళాః ప్రయోజనంయేషాంతే వైతాళికాః-వివిధములైన తాళములు ప్రయోజనముగాఁ గలవారు. ౧. రాజ్ఞాం బోధం కుర్వంతీతి బోధకరాః-రాజుల మేలుకొలుపువారు. బోధకు లనియుఁ గలదు. "బోధకా రాజవర్యాణా మస్తువన్ గుణసంపదం" అని శ్రీహర్షరత్నమాల. ఈ ౨ వేఁకువకు రాజులను మేలుకొలుపుపాఠకులపేళ్లు.

* చాక్రికా ఘాణ్టికా స్సమాః,

చక్రేణ సమూహేన చరంతీతి చాక్రికాః; ఘంటయా సమూహేన చరంతీతి ఘాంటికాః - సమూహముతోఁ జరించువారు. పా. ఘాటికాః. ఈ ౨ గుంపుగాఁ గూడి స్తోత్రముచేయువారిపేళ్లు. ఘంటావాద్యముచేత నిద్ర మేల్కొలుపువారిపేళ్లని కొందఱు.

* స్యు ర్మాగధాస్తు మగధాః-

మగధ్యంతి స్తువంతి మాగధాః, మగధాశ్చ. మగధ స్తుతౌ. వంశములు స్తోత్రముచేయువారు గనుక మాగధులు, మగధులును. పా. మధుకాః. ఈ ౨ వంశావళిఁ జదువువారిపేళ్లు.

* వన్దినః స్తుతిపాఠకాః. ౯౭

వన్దన్త ఇతి వన్దినః. న. పు. వది అభివాదనస్తుత్యోః. స్తోత్రముచేయువారు. పరాక్రమాదులను స్తుతించువారు. బట్టువాండ్రు. మాగధాదులు. ఈ ౪ ఏకార్థకము లని కొందఱు.

* సంశప్తకాస్తు సమయా త్సంగ్రామా దనివర్తినః,

సంశపంతి పలాయనా దితి సంశప్తకాః. శప ఉపాలంభే. జయింపక తిరిగి రా మని యొట్టు పెట్టుకొనువారు. ౧. ఒట్టుఁబెట్టుకొని యుద్ధమందు మగలనివారు.

* రేణుర్ద్వయోః స్త్రియాంధూళిః పాంసుర్నా న ద్వయో రజః.

రియతి వాయు నేతి రేణుః. ఉ. స్త్రీ. రీ గతౌ. వాయువుచేతఁ బోవునది. ౧. ధూయతే వాయునా ధూళిః. ఇ. స్త్రీ. ధూఞ్ కంపనే. వాయువుచేత కంపింపఁబడునది. ౨. పంసయతి దృష్టి మితి పాంసుః. ఉ. పు. పసి నాశనే. దృష్టిని జెఱుచునది. పా. పాంశుః. 3. రజ్యతే వస్త్రాదిక మనేనేతి రజః. స. న. రఞ్జ రాగే. వస్త్రాదులు దీనిచేత వివర్ణముగాఁ జేయఁబడును. ఈ ౪ ధూళిపేళ్లు.

* చూర్ణే క్షోదః-

చూర్ణ్యత ఇతి చూర్ణః. క్షుద్యత ఇతి క్షోదః. చూర్ణ క్షోదే. క్షుదిర్ సంపేషణే. మెదపఁబడునది గనుక చూర్ణము, క్షోదమును. క్షోదశబ్ద సాహచర్యమునఁ జూర్ణశబ్దము పుంలింగము. ౧, ౨. ఏదైన నొకవస్తువు నూఁటినపొడి పేళ్లు. మొరముతోఁ గూడినధూళిపేళ్లని కొందఱు. "చూర్ణో ధూళి స్సశర్కరా" యని శాశ్వతుఁడు. రేణుశబ్దము మొదలు ౬ సమార్థకము లని కొందఱు.

* సముత్పిఞ్జ పిఞ్జలౌ భృశ మాకులే,

సముత్పిఞ్జ్యతే భృశం సముత్పిఞ్జః, పింజలశ్చ. పిజి హింసాయాం. మిక్కిలి పీడింపఁబడునది గనుక సముత్పింజము, పింజలమును. ఈ ౨ మిక్కిలి కలఁగినసేన మొదలైనవస్తువుపేళ్లు.

* పతాకా వైజయన్తీ స్యా త్కేతనం ధ్వజ మస్త్రియామ్. ౯౯

పతతీతి పతాకా. పత్ ౢ గతౌ. కదలునది. ౧. విజయతాం సంబంధినీ వైజయంతీ. ఈ. స్త్రీ. గెలుపుగలవారిది. ౨. కేత్యతే జ్ఞాయతేఽనేన అయ మసా వితి కేతనం. కిత జ్ఞానే. దీనిచేత వీఁడు వాఁడని యెఱుఁగఁబడును. 3. ధ్వజతీతి ధ్వజం. అ. స్న. ధ్వజ గతౌ. కదలునది. ఈ ౪ టెక్కెముపేళ్లు.

* సా వీరాశంసనం యుద్ధభూమి ర్యాఽతిభయప్రదా,

వీరాః ఆశంస్యంతే ఆశస్యంతే వా అత్రేతి వీరాశంసనం. శంసు స్తుతౌ; శసుహింసాయాం. వీరులు దీనియందు స్తోత్రము చేయఁబడుదురు. లేక హింసింపఁబడుదురు గాన వీరాశంసనము. ఈ ౧ ఖండము లైనగజాశ్వాదులచేత నతిభయంకర మైనయుద్ధభూమిపేరు.

* అహం పూర్వ మహం పూర్వ మి త్యహంపూర్వికా క్రియా. ౧౦౦

అహం పూర్వం అహం పూర్వం ఇతి బ్రువతేఽత్రేతి అహంపూర్వికా - నేను ముందు నేను ముందని దీనియందుఁ బలుకుదురు. ౧. నేను ముందు నేను ముందని యోధులు తమలోఁ దాము ప్రవర్తించుట.

* ఆహోపురుషికా దర్పా ద్యా స్యా త్సంభావ నాత్మని,

ఆహో పురుషోఽహామితి దర్పయుక్తస్య పురుషస్య భావః ఆహోపురుషికా-నేనే వీరపురుషుఁడ నని యహంకరించినవానియొక్క భావము ఆహోపురుషిక. పా. ఆహోపూరుషికా. ఈ౧ గర్వమువలనఁ దనయందప్రతిహత మైనశక్తి గలదని తలఁచుటపేరు.

* అహమహమికా తు సా స్యా త్పరస్పరం యో భవ త్యహంకారః.

అహం సమర్థోఽహం సమర్థ ఇతి వచన మత్రాస్తీతి అహమహమికా-నేనే సమర్థుఁడను నేనే సమర్థుఁడ ననుమాట దీనియందుఁ గలదు. ఈ ౧ నేనే సమర్థుఁడను నేనే సమర్థుఁడ నని పరస్పరము వీరులకు నైనయహంకారము పేరు.

* ద్రవిణం తర స్సహో బల శౌర్యాణి స్థామ శుష్మం చ,
శక్తిః పరాక్రమ ప్రాణౌ-

ద్రవత్యనేన శత్రుంప్రతి ద్రవిణం. ద్రు గతౌ. దీనిచేత శత్రువును గూర్చి పోవును. ౧. తర త్యాపద మనేనేతి తరః. స. న. తౄ ప్లవనతరణయోః. దీనిచేత నాపదను తరించును. ౨. సహతేఽనేన శత్రు మితి సహః. స. న. షహ మర్షణే. దీనిచేత శత్రువు నోర్చును. 3. బలం త్యనేనేతిబలం. బలప్రాణనే. దీనిచేత బ్రతుకును. ౪. శూరస్య భావః శౌర్యం - శూరుని యొక్క భావము. ౫. తిష్ఠ త్యరిమధ్యే అనేనేతి స్థామ. న. న. ష్ఠాగతినివృత్తౌ. దీనిచేత శత్రుమధ్యమందు నిలుచును. ౬. శుష్యం త్యనే నారయ ఇతి శుష్మం. శుష శోషణే. దీనిచేత శత్రువులు శోషింతురు. ౭. శక్యతే శక్తిః. ఈ. స్త్రీ. శక్ ౢశక్తౌ. దీనిచేత శక్తుఁడౌను. ౮. పరానాక్రమతేఽనేన పరాక్రమః - దీనిచేత శత్రువులను ఆక్రమించును. ౯. ప్రకర్షేణానంతి జీవంత్యనేన ప్రాణః. అన ప్రాణనే. దీనిచేత బ్రతుకుదురు. ఈ ౧౦ బలిమిపేళ్లు.

* విక్రమ స్త్వతిశక్తితా. ౧౦౨

విశేషేణ క్రమతేఽనేన విక్రమః - దీనిచేత విశేషముగా నాక్ర మించును. ఈ ౧ అధికమైనశక్తిపేరు.

* వీరపాణం తు య త్పానం వృత్తే భావిని వా రణే,

వీరాణాం పానం వీరపాణం - వీరులయొక్క మద్యపానము వీర పాణము. ఈ ౧ యుద్ధమునకు ముందుగాని, వెనుకగాని వీరులు చేయు మద్యపానముపేరు.

* యుద్ధ మాయోధనం జన్యం ప్రధనం ప్రవిదారణమ్. ౧౦౩
మృథ మాస్కన్దనం సంఖ్యం సమీకం సాంపరాయకమ్,
అస్త్రియాం సమ రానీక రణాః కలహ విగ్రహౌ. ౧౦౪
సంప్రహా రాభిసంపాత కలి సంస్ఫోట సంయుగాః,
అభ్యామర్ద సమాఘాత సంగ్రా మాభ్యాగ మాహవాః. ౧౦౫
సముదాయ స్స్త్రియాం సంయ త్సమి త్యాజి సమి దుధః,

యుధ్యతఇతి యుద్ధం. ఆయుధ్యత ఇత్యాయోధనం. యుధసంప్ర హారే. పోరుట యుద్ధము, ఆయోధనము.౧,౨.జన యోగా జ్జన్యం. జనుల కూటము జన్యము. ౩. ప్రధనంతి ఘ్నంతి అత్రేతి ప్రధనం. ధన ధాన్యే. ప్రపూర్వత్వాత్ హింసార్థకత్వం-దీనియందు హింసింతురు. ౪. ప్రవిదృ ణం త్యత్రేతి ప్రవిదారణం. దృ విదారణే. దీనియందు మిక్కిలి వ్రక్క లింతురు. ౫. మ్రియంతేఽస్మిన్నితి మృథం. మృఙ్ ప్రాణత్యాగే. దీని యందు మృతులౌదురు. ౬. ఆస్కంద్యతే అత్రే త్యాస్కందనం. స్కందిర్ గతిశోషణయోః. దీనియందు శోషింపఁజేయఁబడును. ౭. సంఖ్యాయతే వీరోఽత్రేతి సంఖ్యం. ఖ్యా ప్రకథనే. వీరుఁడు దీనియందు లెస్సగాఁ గొనియాడఁబడును. ౮. సమీయంతే సంగచ్ఛంతేఽస్మిన్నితి సమీకం. ఈజ్ గతౌ. పరస్పరము దీనియందు కదియుదురు. ౯. సంపరాయ న్త్యస్మి న్నితి సాంపరాయికం. అయ గతౌ. పరస్పరము దీనియందు కదియు దురు. ౧౦. మరేణ సహ వర్తత ఇతి సమరః - మరణముతోఁ గూడి నది. ౧౧. అనీకం సైన్యం తద్యోగా దనీకం-సైన్యము గలిగినది. ౧౨. రణన్తి భేర్యాదయోఽత్ర రణః. రణశబ్దే. భేరి మొదలయినవి దీని యందు మ్రోయును. ౧౩. సమరశబ్దము మొదలు ౩ శబ్దములు పుం నపుంసకలింగములు. కలం వికలం ఘ్నన్త్యత్రేతి కలహః. హన హింసా

గత్యోః. దీనియందు వికలుఁ డయినవాని హింసింతురు. ౧౪. విరుద్ధం గృహ్ణన్త్యత్ర విగ్రహః-దీనియందు విరుద్ధముగా శత్రువులను బట్టుదురు. ౧౫. రిపూన్ సమ్యక్ ప్రహరన్త్యస్మిన్నితి సంప్రహారః - దీనియందు శత్రువులను లెస్సగాఁ బ్రహరింతురు. ౧౬. అభిసంపత త్యస్మిన్నితి అభి సంపాతః. పత్ ౢ గతౌ. అభిముఖముగాఁ గవయుదురు. ౧౭. కల్యన్తే బాణా అత్రేతి కలిః. ఇ. పు. కల కిల క్షేపే. ఇందు బాణములు వేయఁ బడును. ౧౮. సంస్ఫుటంతి మస్తకాదీ న్యత్రేతి సంస్ఫోటః. స్ఫుటిర్ విశరణే. ఇందు శిరస్సులు మొదలయినవి వ్రక్కలౌను. ౧౯. సంగతా యుగా అత్రేతి సంయుగః పరస్పరము కూడినరథములయొక్క నొగలు గలది. ౨౦. అభ్యామృద్నం త్యన్యోన్య మత్రేతి అభ్యామర్దః. మృద క్షోదే. దీనియం దన్యోన్యము మెదుపుదురు. ౨౧. సమాఘ్నన్త్య త్రేతి సమాఘాతః. హన హింసాగత్యోః. దీనియందు హింసింతురు. ౨౨. సంగ్రామయంతే పరస్పరమితి సంగ్రామః. సంగ్రామ యుద్ధే. పరస్పరము పోరుదురు. ౨౩. అభిముఖ్యే నాగచ్ఛన్త్యత్రేతి అభ్యాగమః. గమ్ ౢ గతౌ. సైనికులు దీనియం దెదురుగావత్తురు. ౨౪. అహూయంతే పరస్పర మితి ఆహవః. హ్వేఞ్ స్పర్ధాయాం శబ్దే చ. దీనియందుఁ బరస్పరము పిలువఁబడుదురు. ౨౫. సముదాయన్తే మిళన్త్యత్రేతి సము దాయః. అయ పయ గతౌ. దీనియందు కదియుదురు. ౨౬. సంయతన్తే అత్రేతి సంయత్. త. స్త్రీ. యతీ ప్రయత్నే. ఇందు మిక్కిలి యత్నము చేయుదురు. ౨౭. సమియన్తే సంగచ్ఛంతేఽత్రేతి సమితిః. ఇ. స్త్రీ. స మిచ్చ. త. స్త్రీ. ఇణ్ గతౌ. ఇందు పరస్పరము కదియుదురు. ౨౮. అజంతి బాణా న త్రేత్యాజిః. ఇ. స్త్రీ. అజ గతిక్షేపణయోః. బాణములను దీనియందు వేయుదురు. ౨౯. యుధ్యంతే పరస్పరమితి యుత్. ధ. స్త్రీ. యుధ సంప్రహారే. అన్యోన్యము జగడమాడుదురు. ౩౧. "సంయత్యతు లాస్త్రగౌరవే" అని దండి. సంయచ్ఛబ్దమును బుంలింగముగాఁ బ్రయో గించినాఁడు. "వాహానాజనిమానాసే సారాజావన మాతతః" అని మాఘుఁ డాజిశబ్దమును బుంలింగముగాఁ బ్రయోగించినాఁడు. సార శ్చాసావాజిశ్చ సారాజిః. తస్మిన్ సారాజౌ కథంభూతే. మానాసేమాన ఖండకే. అన్యథా మానాసాయామితి స్యాత్. ఈ ౩౧ యుద్ధముపేళ్లు,

* నియుద్ధం బాహుయుద్ధే స్యాత్-

శస్త్రాదిక మనాదేయ మితి నియతం యుద్ధం నియుద్ధం-శస్త్రాదులు పట్టఁగూడదు అను నియమము గలయుద్ధము. ౧. బాహుభ్యాం యుధ్యత ఇతి బాహుయుద్ధం - బాహువులచేతనైనయుద్ధము. ఈ ౨ పెనఁగు లాడుట పేళ్లు.

* తుములం రణసంకులే. ౧౦౬

తామ్యంతి సైనికా అత్రేతి తుములం. తము గ్లానౌ. దీనియందు సైనికులు బడలుదురు. ౧. రెండుసేనలు దొమ్మిగాఁ దాఁకుటపేరు. దొమ్మి యుద్ధము. "తుములో వ్యాకులో రణః" అని త్రికాండశేషము. సేనల దగ్గర వినఁబడు క్రందుపేళ్లని కొందఱు.

* క్ష్వేడా తు సింహనాద స్స్యాత్-

క్ష్వేడనం క్ష్వేడా. క్ష్విదృ అవ్యక్తే శబ్దే. బొబ్బ పెట్టుట. పా. క్ష్వేళా. ౧. సింహానాం నాద ఇవ నాదః సింహనాదః - సింహముల యొక్కనాదమువంటి నాదము. ఈ ౨ శత్రుభంగార్థమై యోధులు సేయు బొబ్బరింతపేళ్లు.

* కరిణాం ఘటనా ఘటా,

కరిణాం ఘటనా=ఏనుఁగులయొక్క గుంపు. ఘటా = ఘట యనం బడును. పా. ఘటనం. ఏనుఁగులగుంపుపేరు

* క్రన్దనం యోధసంరావో-

క్రన్దః క్రన్దనం. కది క్రది ఆహ్వానే రోదనే చ. పిలుచుట క్రందనము. ౧. యుద్ధమందలి యోధులయొక్క మ్రోఁత. పరస్పరము యుద్ధమందు యోధులు స్పర్ధచేత నహంకారపూర్వకముగా నాతోఁ బోరుటకు రమ్మని పిలుచుట మొదలగు వీరాలాపములపేరని కొందఱు.

* బృంహితం కరిగర్జితమ్. ౧౦౭

బృంహణం బృంహితం. బృహి శబ్దే. మ్రోఁత. కరిగర్జితం= ఏనుఁగులమ్రోఁత.

* విస్ఫారో ధనుషాం స్వానః-

విస్ఫురతి అరిహృదయ మితి విస్ఫారః. స్ఫుర స్ఫురణే. శత్రుహృదయము దీనిచేత చలించును. పా. విస్ఫారః. ఈ ౧ విండ్లమ్రోఁతపేరు.

* పట హాడమ్బరౌ సమౌ,

వాద్యముఖచర్మపటో హన్యతేఽత్రేతి పటహః. హన హింసాగత్యోః. వాద్యముఖమందలి చర్మపటము వాయింపఁబడును. ౧. ఆడంబయతి శత్రుహృదయ మి త్యాడంబరః. లభి క్షేపే. లడయో రైక్యం. శత్రుహృదయము నెత్తి వేయునది. ఈ౨ యుద్ధమందలి సంరంభముపేళ్లు. యుద్ధమందలి నిస్సాణపుమ్రోఁత యని కొందఱు.

* ప్రసభం తు బలాత్కారో హఠః-

సభాశబ్దేన యుక్తాయుక్తవిచారో లక్ష్యతే. ప్రగతః యుక్తాయుక్తవిచారోఽత్రేతి ప్రసభం. సభ యనఁగా లక్షణచేత సభయందుఁ గలుగు యుక్తాయుక్తవిచారము గ్రహింపఁబడుచున్నది. పోయిన యుక్తాయుక్తవిచారము (న్యాయబుద్ధి) దీనియందుఁ గలదు. (విచారము లేనిది.) ౧. బలాత్కరణం బలాత్కారః - బలిమివలనఁ జేయుట బలాత్కారము. ౨. హఠంత్యత్రేతిహఠః. హఠ ప్లుతిశఠత్వయోః. దీనియందు దౌష్ట్యము చేయుదురు. ఈ 3 బలాత్కారముపేళ్లు.

* అథ స్ఖలితం ఛలమ్. ౧౦౮

స్ఖలనం స్ఖలితం. స్ఖల సంచలనే. మర్యాదనుండి చలించుట. ౧. ఛ్యతి కార్య మితి ఛలం. ఛో ఛేదనే. కార్యమును జెఱుచునది. ఈ౨ యుద్ధమందు మర్యాద తప్పుటపేళ్లు.

* అజన్యం క్లీబ ఉత్పాత ఉపసర్గ స్సమం త్రయమ్,

జనేషు సాధు జన్యం, న జన్యం అజన్యం. జనులయందు మంచిది కానిది. పుంలింగమును గలదు. "అజన్యోఽప్యుపప్లవోత్పాతాః" అని పుంస్కాండమందు వోపాలితుఁడు. ౧. ఉత్పతత్యకస్మా దాయా త్యుత్పాతః. హఠాత్తుగా. అదాటుగా వచ్చునది. ౨. ఉపసృజ్యతే దైవేనే త్యుపసర్గః సృజవిసర్గే. దైవముచేత సృజింపఁబడునది. ఈ 3 ఉత్పాతముపేళ్లు. మారి, తెవులు మొదలగునవి.

* మూర్ఛా తు కశ్మలం మోహోఽపి-

మూర్ఛనం మూర్ఛా. మూర్ఛా మోహసముచ్ఛ్రాయయోః. మోహముఁ బొందుట. ౧. కశతి తనూకరోతి ఇంద్రియప్రచారమితి కశ్మలం. కశ గతిశాతనయోః. ఇంద్రియప్రచారము నల్పముగాఁ జేయు

నది. ౨. మోహనం మోహః. ముహ వైచిత్త్యే. విమనస్కుఁడౌట మోహము. ఈ 3 సొమ్మసిలుటపేళ్లు. మైమఱచుట.

*

అవమర్దస్తు పీడనమ్. ౧౦౯

అవమర్దన మవమర్దః. మృద క్షోదే. పీడ్యతే పీడనం. పీడ అవగాహనే. పీడించుట అవమర్దము, పీడనమును. ఈ ౨ పరచక్రముచేతనైన దేశముయొక్క రాయిడిపేళ్లు. ఒత్తిడి.

* అభ్యవస్కన్దనం త్వభ్యాసాదనమ్-

అభ్యవస్కంద్యతేఽనేనే త్యభ్యవస్కందనం. స్కందిర్ గతిశోషణయోః. దీనిచేత శత్రువు శోషింపఁబడును. ౧. అభ్యాసాద్యతేఽనేనే త్యభ్యాసాదనం. షద్ఌ విశరణగత్యవసాదనేషు. దీనిచేత నొప్పింపఁబడును. ఈ ౨ మోసముచేత పరచక్రము నాక్రమించుటపేళ్లు. దోఁపుడు.

*

విజయో జయః,

విశేషేణ జయః విజయో, జయశ్చ. జి జయే. గెలుచుట. ఈ ౨ గెలుపుపేళ్లు.

* వైరశుద్ధిః ప్రతీకారో వైరనిర్యాతనం చ సా. ౧౧౦

వైరస్య శుద్ధిః వైరశుద్ధిః-వైరము పోఁగొట్టుకొనుట. ౧. ప్రతికరణం ప్రతీకారః - చేసినదానికి బదులు చేయుట ప్రతీకారము ౨. వైరస్య నిర్యాతనం వైరనిర్యాతనం - వైరముఁ బోఁగొట్టుట. ఈ 3 పగదీర్చుకొనుటపేళ్లు.

* ప్రద్రావోద్ద్రావ సంద్రావ సందావా విద్రవో ద్రవః,
అపక్రమోఽపయానం చ-

ప్రద్రవణం ప్రద్రావః, ఉద్ద్రావః, సంద్రావః, సందావః, విద్రవః, ద్రవశ్చ. ద్రు గతౌ. దు గతౌ. పాఱిపోవుట ప్రద్రవము, ఉద్ద్రావము, సంద్రావము, సందావము, విద్రవము, ద్రవమును. ౧ - ౬. అపక్రమణ మపక్రమః. అపయానం చ. క్రము పాదవిక్షేపే. యా ప్రాపణే. తొలఁగిపోవుట. అపక్రమణము, అపయానము. ఈ ౮ పాఱిపోవుటపేళ్లు.

*

రణే భఙ్గః పరాజయః. ౧౧౧

పరాజయనం పరాజయః. జి అభిభవే. పరులచేత నోడుట. పరాజయము. ఈ ౧ యుద్ధమందలి యోటమిపేరు.

* పరాజిత పరాభూతౌ-

పరాజీయతేస్మ పరాజితః; పరాభూయతేస్మ పరాభూతః. జి జయే; భూ సత్తాయాం. శత్రువుచేతఁ దిరస్కరింపఁబడినవాఁడు. పరాజితుఁడు, పరాభూతుఁడును. ఈ ౨ యుద్ధమం దోడినవానిపేళ్లు.

*

త్రిషు నష్ట తిరోహితౌ,

నశ్యతేస్మ నష్టః. త్రి. ణశ అదర్శనే. కానరానివాఁడు. ౧. తిరః అదర్శనం హితః గతః తిరోహితః. త్రి. హి గతౌ. కానరాకుండఁ బోయినవాఁడు. ఈ ౨ యుద్ధమున నోడి దాఁగినవానిపేళ్లు.

* ప్రమాపణం నిబర్హణం నికారణం నిశారణమ్. ౧౧౨
ప్రవాసనం పరాసనం నిషూదనం నిహింసనమ్,
నిర్వాపణం సంజ్ఞపనం నిర్గ్రన్థన మపాసనమ్. ౧౧౩
నిస్తర్హణం నిహననం క్షణనం పరివర్జనమ్,
నిర్వాసనం విశసనం మారణం ప్రతిఘాతనమ్. ౧౧౪
ఉద్వాసన ప్రమథన క్రథ నోజ్జాసనాని చ,
ఆలమ్భ పిఞ్జ విశర ఘాతో న్మాథ వధా అపి. ౧౧౫

ప్రకర్షేణ మాపణం ప్రమాపణం. మీఙ్ హింసాయాం. ౧. నితరాం బర్హణం నిబర్హణం. బర్హ పరిభాషణహింసాదానేషు. ౨. నితరాం క్రియతే నికారణం. కృఞ్ హింసాయాం. 3. నితరాం శీర్యతే నిశారణం. శౄ హింసాయాం. ౪. ప్రవాస్యతే ప్రవాసనం. వస చ్ఛేదనస్నేహాపహరణేషు. ౫. పరాస్యతే పరాసనం. అసు క్షేపణే. ౬. నిషూద్యతే నిషూదనం. షూద క్షరణే, హింసాయాం చ. ౭. నిహింస్యతే నిహింసనం. హిసి హింసాయాం. ౮. నిర్వాప్యతే నిర్వాపణం. ఓవై శోషణే. ౯. సంజ్ఞాయతే సంజ్ఞపనం. జ్ఞా అవబోధనే ఉపసర్గవశాద్ధింసార్థత్వం. ౧౦. నిర్గ్రంథ్యతే నిర్గ్రంథనం. గ్రంథ హింసాయాం. ౧౧. అపాస్యతే అపాసనం. అసు క్షేపణే. ౧౨. నిస్తృహ్యతే నిస్తర్హణం. తృహ హింసాయాం.౧3.నిహన్యతే నిహననం. హనహింసాగత్యోః. ౧౪. క్షణ్యతే క్షణనం. క్షణ హింసాయాం. ౧౫. పరివర్జ్యతే పరివర్జనం ఉపసర్గవశాద్ధింసార్థత్వం. ౧౬. ప్రవాసనశబ్దవ న్నిర్వాసనశబ్దః. ౧౭. విశస్యతేస్మ విశసనం. శసు హింసాయాం.౧౮.మార్యతే మారణం. మృఙ్ ప్రాణత్యాగే.

౧౯. ప్రతిహన్యతే ప్రతిఘాతనం. హన హింసాగత్యోః. ౨౦. ఉద్వాస్యతే ఉద్వాసనం. వస ఛేదనస్నేహాపహరణేషు. ౨౧. ప్రమథ్యతే ప్రమథనం. మథ హింసాయాం. ౨౨. క్రథ్యతే క్రథనం. క్రథ హింసాయాం. ౨౩. ఉజ్జాస్యతే ఉజ్జాసనం. జసు హింసాయాం. ౨౪. ఆలభన మాలంభః. ఆఙ్పూర్వోలభి ర్మారణే. ౨౫. పింజ్యతే స్మ పింజః. హింసాయాం. ౨౬. విశరణం విశరః. శౄ హింసాయాం. ౨౭. హన్యతే ఘాతః. ౨౮. ఉన్మథనం ఉన్మాథః. ౨౯ మంథ హింసాయాం. ౩౦. హన్యతే వధః. హన హింసాగత్యోః. ఈ ౩౧ చంపుటపేళ్లు.

* స్యాత్పఞ్చతా కాలధర్మో దిష్టాన్తః ప్రళయోఽత్యయః.
అన్తో నాశో ద్వయో ర్మృత్యు ర్మరణం నిధనోఽస్త్రియామ్. ౧౧౬
(ప్రళయోఽస్త్రీ దీర్ఘనిద్రా హింసా సంస్థా ప్రమీలనమ్)

పంచానాం భూతానాం పృథగ్భావః పంచతా - శరీరము పంచభూతాత్మకము గనుక పోవునపు డాయాయంశము లాయాభూతముల యందుఁ గలియును గాన పంచత యనఁగా మరణము. ౧. కాలస్య యమస్య ధర్మః కాలధర్మః-యమునియొక్క ధర్మము. ౨. దిష్టస్య జీవిత కాలస్య ప్రారబ్ధకర్మణో వా అంతః దిష్టాంతః-జీవితకాలముయొక్కగాని ప్రారబ్ధకర్మముయొక్కగాని అంతము దిష్టాంతము. ౩. ప్రళయనం ప్రళయః. లీఙ్ శ్లేషణే. పంచభూతములు కలియుట ప్రళయము. ౪. అత్యయనం అత్యయః. ఇణ్ గతౌ. కాలము నతిక్రమించిపోవుట అత్యయము. ౫. అంత్యతే బధ్యతేఽత్ర అంతః. అతిఅడిబంధనే. దీనియందు పాశబద్ధుఁడౌను. ౬. నశ్యతే నాశః. ణశ అదర్శనే. నశించుట నాశము. ౭. మ్రియతే మృత్యుః. ఉ. పుం. మరణంచ. మృఙ్ ప్రాణత్యాగే. చచ్చుట మృత్యువు, మరణమును. ౮, ౯. నివృత్తోఽర్థసంబంధోఽత్ర నిధనః. అ. పుం. ధన సంబంధము దీనియందు నివృత్తమౌను. ఈ ౧౦ చావుపేళ్లు.

* పరాసు ప్రాప్తపఞ్చత్వ పరేత ప్రేత సంస్థితాః,
మృత ప్రమీతౌ త్రి ష్వేతే-

పరాగతాః అసవో యస్య సః పరాసుః-పోయినప్రాణములు గలవాఁడు. ౧. ప్రాప్తం పంచత్వం యేన సః ప్రాప్తపంచత్వః - పొందఁబడిన మరణము గలవాఁడు. ౨. పరాం దశా మితః పరేతః - కడపటిదశను

పొందినవాఁడు. ౩. ప్రకృష్టాం దశా మితః ప్రేతః - ప్రకృష్టమైన దశను పొందినవాఁడు. ౪. సంతిష్ఠతే స్మ సంస్థితః. ష్ఠా గతినివృత్తౌ. సంపూర్వ మాటచే మరణార్థకము. మృతుఁడైనవాఁడు. ౫. మ్రియతే స్మ మృతః. ప్రమీనాతి స్మ ప్రమీతః. మృఙ్ ప్రాణత్యాగే; మీఞ్ హింసాయాం. చచ్చినవాఁడు మృతుఁడు, ప్రమీతుఁడును. ఈ ౭ చచ్చినవానిపేళ్లు.

* చితా చిత్యా చితిః స్త్రియామ్. ౧౧౭

చీయంతే కాష్ఠాని పుంజీక్రియంతేఽత్ర చితా, చిత్యా, చితిశ్చ. ఇ. సీ. చిఞ్ చయనే. కాష్ఠములు దీనియందు ప్రోవులుగాఁ జేయఁబడును గనుక చిత, చిత్య, చితియును. ఈ ౩ సొద పేళ్లు.

* కబన్ధోఽస్త్రీ క్రియాయుక్త మపమూర్ధకళేబరమ్,

క్రియాయుక్తం = నర్తనక్రియతోఁగూడిన, అపమూర్ధకళేబరం= తల పోయినశరీరము, కబన్ధః=కబంధ మనంబడును. కం శిరోఽస్యబధ్యతేఽత్రేతి కబంధః. అ. పుం. బంధ బంధనే. క మనఁగా శిరస్సు; అది దీనియందు బంధింపఁబడును. ఇక్కడ బంధన మనఁగా విరుద్ధలక్షణచేత ఛేదనము. ఈ ౨ మొండెముపేళ్లు.

* శ్మశానం స్యాత్పితృవనమ్-

శవానాం శయనం శ్మశానం. పృషోదరాదిః. శవములకు శయనము. ౧. పితౄణాం ప్రేతాణాం వనతీతి పితృవనం. వన షణ సంభక్తౌ. శవములను బొందునది. ఈ ౨ శ్మశానముపేళ్లు. ఒలికిమిట్ట.

* కుణప శ్శవ మస్త్రియామ్. ౧౧౮

కుణం శబ్దం పాతీతి కుణపః. కుణ శబ్దోపకరణయోః. పా రక్షణే. శబ్దమును బాలించునది. ధనంజయమనువాయువు శవమం దుండి శబ్దమును బుట్టించును. ౧. శవ త్యస్మాజ్జీవ ఇతిశవం. అ. పుం. శవ గతౌ. దీనినుండి జీవము పోవును. ఈ ౨ పీనుఁగుపేళ్లు.

* ప్రగ్రహోపగ్రహౌ బన్ద్యామ్-

ప్రగృహ్యతే బలాత్ ప్రగ్రహః, ఉపగ్రహశ్చ. గ్రహ ఉపాదానే. బలిమిచే బంధించుఁగాన ప్రగ్రహము, ఉపగ్రహమును. ౧, ౨. బదతి స్థిరీభవతి కారాగృహే బందీ. ఈ. సీ. బద స్థైర్యే కదలనిది. ఈ౩ చెఱపట్టి తెచ్చినవారి నుంచుచోటుపేళ్లు. చెఱపట్టి తెచ్చినమనుష్యాదులని కొందఱు.

* కారా స్యాద్బన్ధనాలయే,

కరోతి బంధనం కారా. డు కృఞ్ కరణే. బంధనమును జేయునది. ౧. బంధన స్యాలయః బంధనాలయః - బంధనమునకు స్థానము. ఈ ౨ బంధనగృహము పేళ్లు. చెఱసాల పేళ్లు.

* పుంసి భూమ్న్యసవః ప్రాణా శ్చైవమ్-

అస్యంతే క్షిప్యంతే శరీర ఇత్యసవః. ఉ. అసు క్షేపణే. శరీరమందుంచఁబడునవి. ౧. ప్రాణంత్యమీభిర్లోక ఇతి ప్రాణాః. అన ప్రాణనే. లోకము వీనిచేత బ్రతుకును. ౨. అసుప్రాణశబ్దములు పుంలింగ బహువచనములు. ఏవమనుటచేత, అసుశబ్దమువలె ప్రాణశబ్దమును పుల్లింగబహువచనమందు వర్తించును. ప్రాణశబ్దము ప్రాణవాయువును మాత్రము చెప్పునప్పు డేకవచనము. "ప్రాణో నామ మహావాయు ర్యశ్చోర్ధ్వ మతిక్రామతి" అని న్యాసకారుఁడు. ఆలాగుననే "ప్రాణోఽపాన స్సమానశ్చ" అని యమరశేషమును. పంచవాయువులను జెప్పునపుడు ప్రాణశబ్దము బహువచనమే. ఈ ౨ ప్రాణముల పేళ్లు.

* జీవోఽసుధారణమ్. ౧౧౯

జీవనం జీవః. జీవ ప్రాణధారణే. బ్రతుకుట జీవము. ౧. అసూనాం ధారణం అసుధారణం - ప్రాణములను ధరించుట అసుధారణము. ఈ ౨ బ్రతుకుట పేళ్లు.

* ఆయు ర్జీవితకాలః-

ఏతీత్యాయుః. స. న. ఇణ్ గతౌ. పోవునది. ౧. జీవితస్య కాలః జీవితకాలః-బ్రతికియుండు కాలము. ఈ ౨ ఆయుస్సు పేళ్లు.

* నా జీవాతు ర్జీవనౌషధమ్.

జీవ న్త్యనేన జీవాతుః. ఉ. పు. దీనిచేత బ్రతుకుదురు. నపుంసకము గలదు. "జీవాతుః పుంనపుంసకం" అని రభసుఁడు. ౧. జీవయతీతి జీవనం. జీవనం చ త దౌషధం చ జీవనౌషధం - బ్రతికించుమందు. ఈ ౨ బ్రతికించు నౌషధము పేళ్లు.

వైశ్య వర్గము

* ఊరవ్యా ఊరుజా అర్యా వైశ్యా భూమిస్పృశో విశః.

బ్రహ్మణః ఊర్వో ర్భవాః ఊరవ్యాః. ఊర్వో ర్జాతా ఊరుజాః. బ్రహ్మదేవునితొడలవలనఁ బుట్టినవారు గనుక ఊరవ్యులు, ఊరుజులును. ౧, ౨. అరణీయా అర్యాః. ఋ గతౌ. అందఱిచేతఁ బొందఁదగినవారు. 3. విశన్త్యాపణాదికమితి విశః. శ. పు. విశ ఏవవైశ్యాః. విశ ప్రవేశనే. అంగళ్లు మొదలయినవానినిఁ బ్రవేశించువారు విశులు. విశులే వైశ్యులు. ౪, ౫. క్షేత్రసంస్కారాయ లాంగలాదినా నిత్యం భూమిం స్పృశ న్తీతి భూమిస్పృశః. శ. పు. స్పృశ సంస్పర్శనే. పొలమును జక్కఁజేయుటకొఱకు నాఁగేలు మొదలయినవానిచేత భూమిని స్పృశించువారు. ఈ ౬ వైశ్యుల పేళ్లు.

* ఆజీవో జీవికా వార్తా వృత్తి ర్వర్తన జీవనే. ౧

ఆజీవ న్తి ప్రాణినోఽనేనేతి ఆజీవః. జీవికా చ. జీవ ప్రాణధారణే. దీనిచేత బ్రతుకుదురు. ౧, ౨. వృత్తిః ప్రాణధారణా, సాస్యామ స్తీతి వార్తా-వృత్తి యనఁగా ప్రాణధారణము. అది దీనియందుఁ గలదు. 3. వర్తన్తే అనయేతి వృత్తిః. వర్తనం చ. వృతు వర్తనే. దీనిచేత వర్తింతురు గనుక వృత్తి, వర్తనమును. ౪, ౫. జీవ న్త్యనేన జీవనం. జీవ ప్రాణధారణే. దీనిచేత బ్రతుకుదురు. ఈ ౬ జీవనోపాయము పేళ్లు. బ్రతుకు.

* స్త్రియాం కృషిః పాశుపాల్యం వాణిజ్యం చేతి వృత్తయః,

కర్షణం కృషిః. కృష విలేఖనే. దున్నుట. ఇ. సీ. ఈకారాంతమును గలదు. ౧. పశూ న్గోమహిష్యాదీన్ పాలయతీతి పశుపాలః; తస్య కర్మ పాశుపాల్యం - గోమహిష్యాదిపశువులను బాలించువాఁడు పశుపాలుఁడు; వాని క్రియ పాశుపాల్యము. ౨. వణిజః కర్మ వాణిజ్యం- వణిజునియొక్క పని వాణిజ్యము. ఈ 3 ప్రత్యేకముగా వైశ్యుల జీవనోపాయముల పేళ్లు.

* సేవా శ్వవృత్తిః-

సేవనం సేవా. షేవృ సేవనే. సేవించుట. ౧. శునో వర్తనమివ దైన్యాదినా అపకృష్టత్వాత్ శ్వవృత్తిః - శునకవర్తనమువలె దైన్యాదులచేత తక్కువైనది. ౨. సేవా చ వృత్తిః అనుపాఠమందు కృష్యాదులే వృత్తులుగావు; సేవయును వర్తి యని చకారమున కర్థము. ఈ ౨ పరచిత్తానుసారముగఁ గొలువుకొలుచుట పేళ్లు. శూద్రవృత్తి.

* అనృతం కృషిః-

అనృతవ త్పాపహేతుత్వా దనృతం - అనృతమువలెఁ బాపహేతువు గనుక అనృతము. పా. ప్రమృతం కృషిః. "ఋత ముంఛశిలం జ్ఞేయ మనృతం స్యా దయాచితం, మృతం తు యాచితం భైక్షం ప్రమృతం కర్షణం స్మృతం. సత్యానృతం తు వాణిజ్యం తేనాపి ఖలు జీవ్యతే, సేవా శ్వవృత్తి రాఖ్యాతా తస్మా త్తాం పరివర్జయేత్" అని మనుస్మృతి.౧ కృషి పేళ్లు. దున్ని పైరుపెట్టుట.

* ఉఞ్ఛశిలం త్వృతమ్. ౨

ఉలూఖలసమీపే పతితతణ్డులానాం ఆదానేన జీవనం ఉంఛం. ఉఛి ఉంఛే. లూనకేదారపతితధాన్యమఞ్జరీణా మదానేన జీవనం శిలం. శిల ఉంఛే. రోళ్లమొదటఁ బడ్డగింజల నేరుకొని బ్రతుకుట ఉంఛము. మళ్ళలోనియెన్నుల నేరితెచ్చుకొని బ్రతుకుట శిలము. "లూనకేదారశేషస్తుశిలంసిలమితిస్మృతం, ఉంఛంభక్ష్యంచ యచ్చాన్య న్నిష్పరిగ్రహమాహృతం, ప్రతిగ్రహాచ్ఛిలంశ్రేయ స్తతోఽప్యుంఛః ప్రశస్యతే"ఇతి. కొందఱు రెంటికి స్వల్పభేదముగనుక నొకపేరుగానేచెప్పుదురు. అందుకు "శక్యానచే దుఞ్ఛశిలేన వృత్తిః ఫలేన మూలేన చ వారిణా చ" అని ప్రయోగము. శిలోఞ్ఛమని కొందఱు ౧, ౨. ఉంచమును, శిరమును.

* ద్వే యాచి తాయాచితయో ర్యథాసంఖ్యం మృతామృతే,

యాచితము, అయాచితము అను నీరెంటియందును క్రమముగా మృతము, అమృతము అను నీశబ్దములు వర్తించును. మరణసమదుఃఖతయా మృతవద్భవతీతి మృతం. తన్న భవతీ త్యమృతం. మరణమునకు సమమైనదుఃఖముఁగలది గనుక యాచ్ఞావృత్తి మృతము. అట్టిది కానిది గనుక అయాచితవృత్తి యమృతము.

* సత్యానృతం వణిగ్భావ స్స్యాత్-

కిఞ్చి త్సత్యం కిఞ్చి దసత్యం చేతి సత్యానృతం - కొంత సత్యము కొంత యసత్యము గనుక సత్యానృతము. ౧. వాణిజ్యము సత్యానృతమనంబడును.

* ఋణం పర్యుదఞ్చనమ్. 3

ఉద్ధారః-

అర్యతే కాలాన్తరే ప్రాప్యత ఇతి ఋణం. ఋ గతౌ. కాలాంతరమునఁ బొందఁబడునది. ౧. పర్యుదఞ్చ్యతే పరిప్రాప్యత ఇతి పర్యుదఞ్చనం. అఞ్చు గతిపూజనయోః. కాలాంతరమునఁ బొందఁబడునది. ౨. ఉద్ధ్రియతే గృహ్యతఇతి ఉద్ధారః. హృఞ్ హరణే. పుచ్చుకొనఁబడునది. ఈ 3 అప్పుపేళ్లు.

* అర్థప్రయోగ స్తు కుసీదం వృద్ధిజీవికా,

అర్థస్య ప్రయోగః అర్థప్రయోగః-ధనముయొక్క ప్రయోగము. ౧ కుత్సితం సీదత్యనేన కదాచి న్మూలధనమితి కుసీదం. షద్ౢ విశరణగత్యవసాదనేషు. దీనిచేత నొకానొకప్పుడు మూలధనము చెడును. ౨. వృద్ధిరూపా జీవికా వృద్ధిజీవికా - వృద్ధిరూపమైనజీవనోపాయము. ఈ 3 వడ్డివ్యాపారముపేళ్లు.

* యాచ్ఞయాప్తం యాచితకమ్-

యాచ్ఞయా ప్రాప్తం యాచితకం-అడిగితెచ్చుకొనినవస్తువు పేరు. ఈ ౧ ఎరవువస్తువుపేరు.

* నిమయా దాపమిత్యకమ్. ౪

నిమయ మనఁగా నొకదాని నిచ్చి వేఱొకదానిఁ బుచ్చుకొనుట. దానిచేతఁ బొందఁబడినవస్తువు ఆపమిత్యక మనంబడును. అపమిత్య ప్రాప్త మాపమిత్యకం. అపమిత్యేతి ల్యబంతమవ్యయం. వినిమయవాచకం. వినిమయముచేతఁ బొందఁబడినది.

* ఉత్తమర్ణాధమర్ణౌ ద్వౌ ప్రయోక్తృగ్రాహకౌ క్రమాత్,

ఉపచయహేతుతయా ఉత్తమం ఋణం యస్య స ఉత్తమర్ణః-వృద్ధిహేతువౌటచేత నుత్తమమైనఋణము గలిగినవాఁడు. అపచయహేతుతయా అధమం ఋణం యస్య అధమర్ణః-వ్యయహేతువౌటచేత నధమమైనఋణము గలవాఁడు. ఈ ౨ ను వరుసగా నప్పిచ్చినవానికిని అప్పుపుచ్చుకొన్నవానికిని పేళ్లు.

* కుసీదికో వార్ధుషికో వృద్ధ్యాజీవశ్చ వార్ధుషిః. ౫

కుసీద మల్పవృద్ధ్యా గృహీతం ధనం తద్బహువృద్ధ్యర్థం ప్రయచ్ఛతీతి కుసీదకః-కొంచెపువడ్డికి తీసికొనినది కుసీదము దాని నెచ్చువడ్డికిచ్చినవాఁడు కుసీదికుఁడు. వృద్ధ్యా జీవతీతి వార్ధుషికః. వృద్ధ్యాజీవః. వార్ధుషి

శ్చ. ఇ. పు. వృద్ధిచేత బ్రతుకువాఁడు గనుక వార్ధుషికుఁడు, వృద్ధ్యాజీవుఁడు, వార్ధుషియును. ఈ ౪ వడ్డిచేత బ్రదుకువానిపేళ్లు.

* క్షేత్రాజీవః కర్షకశ్చ కృషకశ్చ కృషీవలః,

క్షేత్రేణ ఆజీవతీతి క్షేత్రాజీవః. జీవ ప్రాణధారణే. భూమిచేత బ్రతుకువాఁడు. కర్షతీతి కర్షకః. కృషకశ్చ. కృష విలేఖనే. దున్నువాఁడు గనుక కర్షకుఁడు, కృషకుఁడును, కార్షకుఁడనియుఁ గలదు. కృషిరస్యాస్తీతి కృషీవలః-కృషి గలవాఁడు. ఈ ౪ దున్ని బ్రదుకువానిపేళ్లు.

* క్షేత్రం వ్రైహేయ శాలేయం వ్రీహి శాల్యుద్భవోచితమ్. ౬

వ్రీహ్యుద్భవోచితం క్షేత్రం వ్రైహేయం; శాల్యుద్భవోచితం క్షేత్రం శాలేయం-వడ్లు పండుట కుచితమైన భూమి వ్రైహేయ మనంబడును; రాజనాలు పండుట కుచితమైన క్షేత్రము శాలేయ మనంబడును.

* యవ్యం యవక్యం షష్టిక్యం యవాదిభవనం హి యత్,

యవానాం భవనోచితం క్షేత్రం యవ్యం-యవలు పండ నుచితమైన క్షేత్రము యవ్య మనంబడును. యవకానాం భవనోచితం క్షేత్రం యవక్యం-యవకలు శాలివిశేషములు; అవి పండుట కుచిత మైనపొలము యవక్య మనంబడును. షష్టికానాం భవనోచితం క్షేత్రం షష్టిక్యం-షష్టికము లనఁగా నఱువది దినములకుఁ బండుధాన్యము: అది పండుపొలము షష్టిక్యము.

* తిల్య తైలీనవ న్మాషో మాణు భఙ్గా ద్విరూపతా. ౭

తిలానాం భవనోచితం క్షేత్రంతిల్యం; తైలీనంచ-నువ్వులుపండెడు పొలము, తిల్యము, తైలీనమును. ఈలాగున మాష ఉమా అణు భంగము లనుధాన్యము పండుక్షేత్రములకును రెండేసిరూపములు. మాష్యము, మాషీణము; ఉమ్యము, ఔమీనము; అణవ్యము, అణవీనము; భంగ్యము, భాంగీనమును అని. మాషాణాం భవనోచితం క్షేత్రం మాష్యం; మాషీణం చ - మినుములు పండెడు పొలము. ఉమానాం భవనోచితం క్షేత్రం ఉమ్యం; ఔమీనం చ - ఉమ లనఁగా నల్లయగిసెలు; అవి పండెడుపొలము.అణూనాం భవనోచితం క్షేత్ర అణవ్యం; అణవీనం చ - అణువులు చిఱువడ్లు; అవి పండుపొలము. భంగానాం భవనోచితం క్షేత్రం భంగ్యం; భాంగీనంచ-భంగమనఁగా జనుము; అది పండుభూమి.

* మౌద్గీన కౌద్రవీణాది శేషధాన్యోద్భవోచితమ్,

ముద్గానాం భవనోచితం క్షేత్రం మౌద్గీనం - పెసలుపండు పొలము మౌద్గీన మనంబడును. కోద్రవాణాం భవనోచితం క్షేత్రం కౌద్రవీణం-ఆళ్లు పండుపొలము కౌద్రవీణ మనంబడును. ఆదిశబ్దము చేత కౌళుత్థీన మాసురీణాది శబ్దములు ఆయాధాన్యములు పండు భూములను జెప్పును.

* బీజాకృతం తూప్తకృష్టమ్-

బీజైః కృతం బీజాకృతం - విత్తులతోఁ గూడ దున్నఁబడినది. ౧. ఉప్తం చ తత్ కృష్టం చ ఉప్తకృష్టం. టు వప్ బీజసంతానే. కృష విలేఖనే.విత్తఁబడిదున్నఁబడినది. ఈ ౨ ముందు విత్తి వెనుక దున్నినక్షేత్రము పేళ్లు.

* సీత్యం కృష్టం చ హల్యవత్. ౮

సీతా లాంగలపద్ధతిః, తయా సమ్మితం సీత్యం-సీత యనఁగా నాఁగేటిచాలు, దానతోఁ గూడినది. కృష్యతే స్మ కృష్టం - దున్నఁబడినది. హలేన కృష్టం హల్యం-నాఁగటిచే దున్నఁబడినది.ఈ 3దున్నినభూమిపేళ్లు.

* త్రిగుణాకృతం తృతీయాకృతం త్రిహల్యం త్రిసీత్యమపి తస్మిన్,

త్రివారం కృష్టం త్రిగుణాకృతం, తృతీయాకృతం, త్రిహల్యం త్రిసీత్యంచ - మూఁడుచాళ్లు దున్నినభూమి గనుక త్రిగుణాకృతము, తృతీయాకృతము, త్రిహల్యము, త్రిసీత్యమును ఈ ౪ మూఁడుచాళ్లు దున్నినభూమిపేళ్లు.

* ద్విగుణాకృతే తు తత్సర్వం ద్విపూర్వం శమ్బాకృతమపీహ. ౯

ఈలాగుననే రెండుచాళ్లు దున్నినభూమియందు ద్వితీయాకృతము, ద్విహల్యము, ద్విసీత్యము అను నీశబ్దములును, శంబాకృతశబ్దమును వర్తించును. అనులోమేన విలోమేన చ కృష్టం శంబాకృతం-అడ్డ మొకచాలును నిడు పొకచాలును దున్నినభూమి శంబాకృతము. దంత్యాది యని కొందఱు.

* ద్రోణాఢకాదివాపాదౌ ద్రౌణికాఢకికాదయః,

ఉప్యతేఽస్మిన్నితి వాపః క్షేత్రః ద్రోణస్య వాపః ద్రౌణికః-ఇద్దుమువిత్తులు విత్తఁదగినపొలము ద్రౌణికము. ఆఢకస్య వాపః ఆఢ

కికం - తూమెఁడువిత్తులు విత్తఁదగినపొలము ఆఢకికము. ఆదిశబ్దముచేత ప్రస్థికాదు (కుంచెడువిత్తులు విత్తఁదగినది) లూహ్యాంబులు. వరుసగా నిద్దుము విత్తఁదగినభూమికిని తూమెఁడు విత్తఁదగినభూమికిని పేళ్లు. ఆది పదముచేత కుంచమువిత్తుభూమి మొదలగువానికిని.

* ఖారీవాపస్తు ఖారీకః-

ఖార్యా వాపః ఖారీకః - పుట్టెఁడువిత్తనాలు విత్తుపొలము ఖారీకము. ఈ ౧ పుట్టెడువిత్తులు విత్తునట్టిపొలము పేరు.

* ఉత్తమర్ణాదయ స్త్రిషు. ౧౦

ఉత్తమర్ణశబ్దము మొదలు ఖారీకాంతము లైనశబ్దములు త్రిలింగములయందును వర్తించును.

* పుంనపుంసకయో ర్వప్రః కేదారః క్షేత్రమ్-

ఉప్యతేస్మిన్నితి వప్రః. ప్న. టువప్ బీజసంతానే. దీనియందు విత్తఁబడును. కే జలే దార్యత ఇతి కేదారః. దౄ విదారణే. నీళ్లుగట్టి దున్నఁబడునది. క్షీయతే ధాన్యైరస్మిన్నితి క్షేత్రం. క్షి నివాసగత్యోః. దీనియందు ధాన్యములచేత నుండఁబడును. భూమి పేళ్లు. వరిపండు నేల.

* అస్య తు,
కైదారకం స్యా త్కైదార్యం క్షైత్రం కేదారికం గణే. ౧౧

కేదారాణాం సమూహః కైదారకం, కైదార్యం, కేదారికం చ. వరిమళ్లగుంపు కైదారము, కైదార్యము, కేదారికము. క్షేత్రాణాం సమూహః క్షైత్రం-వరిమళ్లసమూహము క్షైత్రము. ఈ౪ వరిపండునేలల గుంపుపేళ్లు.

* లోష్టాని లేష్టవః పుంసి-

లూయంత ఇతిలోష్టాని. లేష్టవశ్చ. ఉ. పు. లూఞ్ ఛేదనే. కొట్టఁబడునవి గనుక లోష్టములు, లేష్టువులును. 'లిశ - అల్పీభావే' అను ధాతువుమీఁద తున్ప్రత్యయము రాఁగా లేష్టుః అను రూప మగు నని చాంద్రవ్యాకరణజ్ఞులు చెప్పుదురు. 'లేష్టుః ఖణ్డేఽపి లోష్టసాన్యత్' అని పుంస్కాండమందు వాపాలితుఁడు లేష్టుశబ్దమును లోష్టశబ్దమును అకారాంతపుంలింగమునుగాఁగూడ చెప్పినాఁడు. ఈ ౨ మంటిగడ్డలపేళ్లు.

* కోటిశో లోష్టభేదనః, -

కోటి రగ్రభాగః సోఽస్యాస్తీతి కోటిశః. అంచు గలది. 'లోష్టఘ్నః కోటీశః' అని రత్నకోశమందు ఆర్యావృత్తముచేఁ జెప్పినాఁడు గనుక దీర్ఘమధ్యమమును గలదు. లోష్టాని భినత్తీతి లోష్టభేదనః. భిదిర్ విదారణే. మంటిగడ్డలను గొట్టునది. మట్టిగడ్డలు నలుగఁగొట్టుకొయ్యపేళ్లు.

* ప్రాజనం తోదనం తోత్రమ్-

ప్రాజ్యతే ప్రేర్యతే అనేన ప్రాజనం. అజ గతిక్షేపణయోః. దీనిచేత పశ్వాదికము ప్రేరేపింపఁబడును. ౧. తుద్యతే తోదనం, తోత్రం చ. తుద వ్యథనే. దీనిచేత పశ్వాదికము వ్యథపెట్టఁబడును గనుక తోదనము, తోత్రమును. ఈ ౨ మునికోలపేళ్లు. ముల్లుకఱ్ఱ.

* ఖనిత్ర మవదారణమ్. ౧౨

ఖన్యతేఽనేన ఖనిత్రం; అవదార్యతేఽనేన అవదారణం. ఖను అవదారణే; దౄ విదారణే. దీనిచేఁ ద్రవ్వఁబడునుగనుక ఖనిత్రము, అవదారణమును. ఈ ౨ గుద్దలిపేళ్లు.

* దాత్రం లవిత్రమ్-

దాతి భినత్త్యనేన దాత్రం; లునాత్యనేన లవిత్రం. దాప్ లవనే; లూఞ్ ఛేదనే. దీనితోఁ గోయుదురు గనుక దాత్రము, లవిత్రమును. ఈ ౨ కొడవలిపేళ్లు.

* ఆబన్ధో యోక్త్రం యోత్రమ్-

ఆబధ్యతే అనేన ఆబంధః-దీనిచేతఁ గట్టఁబడును. ౧. యుజ్యతే అనేన యోక్త్రం; యూయతే అనేన యోత్రం. యుజిర్ యోగే; యు మిశ్రణే. దీనిచేత కట్టఁబడును గనుక యోక్త్రము, యోత్రము. ఈ ౨ పశువుల మెడకుఁ గట్టుమోకుపేళ్లు. పలుపు.

* అథోఽఫలమ్,
నిరీషం కూటకమ్-

కుటతీతి కూటకం. కుట కౌటిల్యే. వక్రమై యుండునది. అఫలం=కఱ్ఱులేనిదియు నిరీషం=పా. నిరీశం=ఏఁడికోల లేనిదియు నగు నాఁగలి. పా. అథో హాలం. 'ఈషా లాంగలదండస్తు నిరీషం కూటకం హాలం' అని భాగురి. ఫల మనఁగా కఱ్ఱు. ఈష యనఁగా నేఁడికోల. ఈ రెండును లేనినాఁగేలు కూటక మనంబడును. అఫలం, నిరీషం. పా. నిరీశం.

కూటకం. అను నీమాఁడును దీనికే పేళ్లని కొందఱు.

* ఫాలః కృషకః-

ఫలతి విశీర్యతి భూ రనేన ఫాలః. ఞి ఫలా విశరణే. దీనిచేత భూమి వ్రక్కలౌను. కృషతీతి కృషకః. కృష విలేఖనే. దున్నునది. పా. కృషికః. ఈ ౨ కఱ్ఱుపేళ్లు.

* లాఙ్గలం హలమ్. ౧౩

గోదారణం చ సీరః-

లంగతి భువోఽంతర్గచ్ఛతీతి లాంగలం. లగి గతౌ. భూమిలోఁ జొచ్చునది. హలతి విలిఖతి భువమితి హలం. హల విలేఖనే. భూమిని గీఱునది. గాం భువం దారయతీతి గోదారణం. దౄ విదారణే. భూమిని వ్రక్కలించునది. సీయతే యుగేన సహ బధ్యత ఇతి సీరం. షిఞ్ బంధనే. కాఁడితోఁగూడఁ గట్టఁబడునది. ఈ ౪ నాఁగేటిపేళ్లు.

* అథ శమ్యా స్త్రీ యుగకీలకః,

శమయతి బలీవర్దాదిదౌష్ట్యమితి శమ్యా. ఆ. సీ. శమ ఉపశమే. బలీవర్దాదిదౌష్ట్యమును బోఁగొట్టునది. యుగస్య కీలకం యుగకీలకం. అ. పు. కాఁడియందలి చీల. ఈ ౨ కాఁడిచీలపేళ్లు.

* ఈషా లాఙ్గలదణ్డ స్స్యాత్-

బలీవర్దాదికృష్టాసతీ ఈషతి గచ్ఛతీతి ఈషా. ఈష గతిహింసాదానేషు. ఎద్దులచే లాగఁబడినదై పోవునది. పా. ఈశా. 'ప్రభుశంకరయోరీశః స్త్రియాం లాంగలదండకే' ఇతి తాలవ్యాంతే రభసః. లాంగలస్య దండః లాంగలదండః-నాఁగేటికొయ్య. ఈ ౨ ఏఁడికోలపేళ్లు.

* సీతా లాఙ్గలపద్ధతిః. ౧౪

స్యతి భువమితి సీతా. షోఽన్తకర్మణి. భూమిని నశింపఁజేయునది. దంత్యాది. 'సీతా లాఙ్గలరేఖా స్యాద్వ్యోమగంగా చ జానకీ' అని రభసుఁడు. తాలవ్యాదియుఁ గలదు. "శీతా నభస్సరితి లాంగలపద్ధతౌ స్యాచ్ఛీతా దశాననరిపోః స్సహధర్మిణీ చ, శీతం స్మృతం హిమగుణేచ తదన్వితేచ శీతోఽలసే చ బహువారతరౌ చ దృష్టః" అని తాలవ్యాదులయందు ధరణి. లాఙ్గలస్య పద్ధతిః లాంగలపద్ధతిః. ఇ. సీ. నాఁగేటిచాలు. ఈ ౨ నాఁగేటిచాలుపేళ్లు.

* పుంసి మేధిః ఖలే దారు న్యస్తం య త్పశుబన్ధనే,

మేధతే సంగచ్ఛతే బలీవర్దైరితి మేధిః. ఇ. పు. మేధృ సంగమే. ఎద్దులతోఁ గూడుకొనునది. కళ్ళములో పసులఁ గట్టుటకై పాఁతిపెట్టిన కొయ్య మేకు.

* ఆశుర్వ్రీహిః పాటల స్స్యాత్-

ఆశుపచ్యత ఇత్యాశు-వేగిరముగ వండఁబడునది. అశ్నుతే ఆశుః. అ. అశూ వ్యాప్తౌ సంఘాతేచ. కూడియుండునది. "పాటలో వ్రీహిరాశుచ" యని తంత్రాంతము. "ఆశుర్ధాన్యాంతరే శీఘ్రే" అని మేదిని. వృణాతి దేహమితి వ్రీహిః. ఇ. పు. వృఞ్ వరణే. దేహమును వరించునది. పాటలపుష్పవర్ణత్వాత్ పాటలః. పాదిరిపువ్వువన్నె గలిగినది. ఆశువ్రీహి యని యొకపేరుగానే కొందఱందఱు. ఎఱ్ఱనివడ్లపేళ్లు.

* శితశూక యవౌ సమౌ. ౧౫

శిత స్తీక్ష్ణ శ్శూకో యస్య సః శితశూకః - వాఁడియైనముండ్లు గలిగినది. యౌతి తుషేణేతి యవః. యు మిశ్రణే. పొట్టుతోఁ గూడుకొనియుండునది. ఈ ౨ యవలపేళ్లు.

* తోక్మస్తు తత్ర హరితే-

తుజ్యతే ఖాద్యత ఇతి తోక్మః. తుజ హింసాయాం. భక్షింపఁబడునది. ఈ ౧ పచ్చయవలపేరు.

* కలాయస్తు సతీనకః,

హరేణుఖణ్డికౌ చాస్మిన్-

కం వాతం లాతి ఆదత్తే కలాయః. లా ఆదానే. వాయువు గలిగించునది. సీదంత్యనేన వాతప్రకృతయ ఇతి సతీనకః. షద్ ఌ విశరణగత్యవసాదనేషు. దీనిచేత వాయుప్రకృతులైనవారు చెడుదురు. పా. సతీలకః. హ్రియత ఇతి హరేణుః. ఉ. పు. హృఞ్ హరణే. దీనిచేత హరింపఁబడును. ఖండ్యతే నరై రద్యత ఇతి ఖండికః. ఖడి ఖండనే. జనులచేత భక్షింపఁబడునది. లంకలపేళ్లు. గుండ్రనిసెనగలు. నూఁగుదోస యని కొందఱు.

కోరదూషస్తు కోద్రవః. ౧౬

కోరం రుధిరం దూషయతీతి కోరదూషః. దుష వైకృత్యే. నెత్తురును బీల్చునది. కేన జలేన ఉద్యతే సిచ్యత ఇతి కోద్రవః. ఉంది క్లేదనే.

నీళ్ళచేఁ దడుపఁబడునది. ఈ ౨ ఆళ్ళపేళ్లు.

* మఙ్గళ్యకో మసూరః-

మంగళ మస్మా ద్భవతి మంగళ్యకః-దీనివలన సౌఖ్యము గలుగును. మస్యతి పరిణమతి మసూరః. మస పరిణామే. పరిపక్వమగునది. హ్రస్వ మధ్యమును గలదు. "మసూరోమసురశ్చాపి" అని ద్విరూపకోశము. ఈ ౨ చిఱుసెనగలపేళ్లు.

* అథ మకుష్ఠక మయుష్ఠకౌ,

వనముద్గే

మంక్యతే ఫలై రితి మకుష్ఠకః. మకి మండనే. పండినప్పు డలంకృతమై యుండునది. పా. ముకుష్ఠకః. మినోతి కృమీనితి మయుష్ఠకః. డుమిఞ్ ప్రక్షేపణే. పురుగులను జెఱుచునది. పా. మయష్ఠకః. పా. మపుష్టకః. వనే ముద్గః వనముద్గః-అడవియందుండు పెసలు. ఈ 3 అడవిపెసలపేళ్లు.

* సర్షపే తు ద్వౌ తున్దుభ కదమ్బకౌ. ౧౭

సరతి దేహం వ్యాప్నోతీతి సర్షపః. సృగతౌ. దేహమును వ్యాపించునది. పా. సరిషపః. "సర్షపస్స్యాత్సరిషపః కుటస్నేహాశ్చ తంతుభః" ఇతి త్రికాండశేషః. తుదతివ్యథయతి తుందుభః. తుదవ్యథనే. వ్యథపెట్టునది. పా. తంతుభః. శుష్కదశాయాం కుత్సిత మంబతే కదంబకః. అబిశబ్దే ఎండునప్పుడు కుత్సితముగా మ్రోయునది. ఈ 3 ఆవాలపేళ్లు.

* సిద్ధార్థ స్త్వేష ధవళః-

సిద్ధః అర్థః ప్రయోజనం యస్య సిద్ధార్థః-రక్షాకరమౌటచేత సిద్ధమైనప్రయోజనము గలది. తెల్లనియావాలు.

* గోధూమ స్సుమన స్సమౌ,

గుధ్యతే పరివేష్ట్యత ఇతి గోధూమః. గుధ పరివేష్టనే. విసరఁబడునది. శోభనం మన్యతే సుమనః. అ. పు. మన జ్ఞానే. మంచిదిగాఁ దలఁపఁబడునది. గోదుములపేళ్లు.

* స్యా ద్యావక స్తు కుల్మాషః-

యౌతీతి యావకః. యు మిశ్రణే. కలిసియుండునది. యవకమని కొందఱు. కుత్సితో మాషః కుల్మాషః - కుత్సితమైనమాషము కుల్మాషము. పా. కుల్మాసః. ఈ ౨ అలచందలపేళ్లు. కాఱుమినుములును.

* చణకో హరిమన్థకః. ౧౮

చణ్యతే దీయత ఇతి చణకః. చణ దానే. ఇయ్యఁబడునది. "ధాతుప్రదీపాదౌ చనక స్సాధితః చణకస్తు చింత్యః" ఇతి టీకాసర్వస్వకారః. హరిభి ర్మథ్యత ఇతి హరిమన్థకః మన్థ విలోడనే. గుఱ్ఱములచేఁ దినఁబడునది. ఈ ౨ సెనగలు.

* ద్వౌ తిలే తిలపిఞ్జశ్చ తిలపేజశ్చ నిష్ఫలే,

నిష్ఫలస్తిల స్తిలపిఞ్జః, తిలపేజశ్చ - పొల్లయిన నువ్వులు గనుక తిలపింజము, తిలపేజమును. ఈ ౨ పొల్లునువ్వులపేళ్లు.

* క్షవః క్షుతాభిజననో రాజికా కృష్ణికాసురీ. ౧౯

క్షౌత్యనేన క్షవః. టు క్షు శబ్దే. దీనిచేత తుమ్ముదురు. క్షుతమభిజనయతీతి క్షుతాభిజననః. జనీ ప్రాదుర్భావే. తుమ్మును బుట్టించునది. పా. క్షుధాభిజననః. రాజతే కృష్ణవర్ణపుష్పైరితి రాజికా. రాజృ దీప్తౌ. నల్లనిపువ్వులచేతఁ బ్రకాశించునది. కృష్ణవర్ణయోగాత్ కృష్ణికా-నల్లవన్నె గలది. కటురసేన అసురస్త్రీవ దనిష్టా ఆసురీ. ఈ. సీ. కారముచేత నసురస్త్రీవలె నసహ్యమైనది. ఈ ౫ నల్లనియావాలపేళ్లు.

* స్త్రియౌ కఙ్గుప్రియఙ్గూ ద్వే-

కేన జలేన గచ్ఛ త్యుద్గచ్ఛతీతి కంగుః. ఉ. సీ. గమ్ఌ గతౌ. ఉదకముచేత నెదుగునది. ప్రియాణ్యఙ్గా న్యస్య ప్రియఙ్గుః ఉ. సీ. ప్రియమైన యంగములు గలిగినది. ఈ ౨ కొఱ్ఱలపేళ్లు.

* అతసీ స్యా దుమా క్షుమా,

అతతీత్యతసీ. ఈ. సీ. అత సాతత్యగమనే. ఏకాలమునైనను పైరగునది. ఉమతి శుష్కదశాయామిత్యుమా; క్షౌతీతి క్షుమా. ఉమ శబ్దే, టు క్షు శబ్దే. ఎండినప్పుడు గలగలయని మ్రోయునది. ఈ 3 నల్లయగిసెపేళ్లు.

* మాతులానీ తు భఙ్గాయామ్-

ఉపయోగివస్తుషు మా తులాఽస్యా ఇతి మాతులానీ. ఈ. సీ. ఉపయుక్తవస్తువులయందు దీనికి సరిలేదు. భజ్యత ఇతి భఙ్గా. భఞ్జో ఆమర్దనే. మెదపఁబడునది. ఈ ౨ జనుముపేళ్లు.

* వ్రీహిర్భేద స్త్వణుః పుమాన్. ౨౦

అణుత్వా దణుః. ఉ. పు. సూక్ష్మమైనది. కొఱ్ఱలకంటె నించుకంత గొప్పదైన వ్రీహిభేదము. చిఱువడ్లు.

* కింశారు స్సస్యశూకం స్యాత్-

హస్తాదికం కుత్సితం శృణాతీతి కింశారుః. ఉ. పు. శౄ హింసాయాం. హస్తాదులను కుత్సితముగాఁ బీడించునది. సస్యస్య శూకం సస్యశూకం-ధాన్యముయొక్క ముల్లు. ఈ ౨ ధాన్యముయొక్క ముంటిపేళ్లు.

* కణిశం సస్యమఞ్జరీ,

కణా స్సన్త్యత్ర కణిశం. కణములు దీనియందుఁ గలవు. సస్యానాం మఞ్జరీ సస్యమఞ్జరీ. సీ. పైర్లయొక్కగుత్తి. ఈ ౨ ఎన్ను పేళ్లు.

* ధాన్యం వ్రీహి స్స్తమ్బకరిః-

దధాతి దేహ మితి ధాన్యం. డు ధాఞ్ ధారణపోషణయోః. దేహమును బోషించునది. ౨. వ్రీహిశబ్దవ్యుత్పత్తి చెప్పఁబడెను. స్తంబం కరోతీతి స్తంబకరిః. ఇ. పు. స్తంబమనఁగా గంట, దానిని జేయునది. ఈ 3 ధాన్యముపేళ్లు.

* స్తమ్బో గుత్స స్తృణాదినః. ౨౧

గుధ్యతి పరివేష్టయతి భువ మితి గుత్సః. పా. గుచ్ఛః. గుధ పరివేష్టనే. భూమిని గప్పియుండునది. స్తంబశబ్దవ్యుత్పత్తి చెప్పఁబడెను. తృణాదులయొక్క గుత్సము స్తంబమని కొందఱు. స్తంబగుత్సముల లక్షణము. "హస్తన్యూనాధికం యస్య ప్రమాణం న తతః పరం, నాతిమాత్రశ్చ విస్తారో గుత్సస్స ఇతికథ్యతే. పత్రాణి యేషా మాకాశేసారో భూమౌతు వర్తతే, తేఽపి గుత్సా ఇతి ప్రోక్తా యథా స్యుర్మూలకాదయః. ఏకస్మా దేవ మూలాత్తు లతాపుంజాద్వినిర్గతః, ఏకోఽపిచ ప్రరోహైస్తు బహుభిః స్తంబ ఉచ్యతే" అని నిగమాభిధానము. ఈ ౨ తృణాదులయొక్కగంటపేళ్లు.

* నాడీ నాళం చ కాణ్డోఽస్య.

నళతి బధ్నాతీతి నాడీ. ఈ. సీ. నాళంచ. నళ బంధనే. తృణమును బంధించునది. ఈ 3 తృణాదులయొక్క కాఁడపేళ్లు. ఊఁచ.

* పలాలోఽస్త్రీ స నిష్ఫలః,

పలతి పల్యతే వా పలాలః. పల గతౌ. పోవునది. నిష్ఫలః=గింజలు రాలిపోయిన, సః=ఆకాఁడ. ఈ ౧ (గింజలు రాలిన) పోరికట్టపేరు.

* కడఙ్గరో బుసం క్లీబే-

కటతి ఖలమావృణోతీతి కట్. తచ్ఛాఙ్గం రూపం యస్య సః కడంగరః. కటే వర్షావరణయోః. కళ్లమును వ్యాపించియుండునది. బుస్యతే ఉత్సృజ్యత ఇతి బుసం. బుస ఉత్సర్గే. విడువఁబడునది. దంత్యసకారము. మూర్ధన్యషకారమని కొందఱు. "బుష వేషతుషారోషాః" అని మూర్ధన్యభేదగ్రంథమందు. పొల్లుపేళ్లు. కసవును.

* ధాన్యత్వచి తుషః పుమాన్. ౨౨

తుష్యతేఽనేనాగ్ని రితి తుషః. తుష తుష్టౌ. దీనిచేత నగ్ని తుష్టిని బొందును. ఉమక పేరు.

* శూకోఽస్త్రీ శ్లక్ష్ణతీక్ష్ణాగ్రే-

శ్యతి స్వాపగమేన ధాన్యం తనూకరోతీతి శూకః. ప్న. శో తనూకరణే. తాఁబోయినవెనుక ధాన్యముచు సూక్ష్మముగాఁ జేయునది. ఈ ౧ సన్నముక్కు గలధాన్యముపేరు. సూక్ష్మమై వాఁడియు నైనవరిముల్లు తేలుముల్లు మొదలైనది.

* శమీ శిమ్బా-

శామ్యతి సస్యవృద్ధి రస్యాం సత్యాం శమీ. ఈ. సీ. శము ఉపశమే. ఇది కలుగఁగా సస్యవృద్ధి శమించును. శినోతి తనూకరోతి స్వగతబీజద్వారేణ కఫం పిత్తం చేతి శింబా. శిఞ్ నిశాతనే. తమలో నుండు గింజలచేత కఫమును పిత్తమును బోఁగొట్టునది. ఈ ౧ పెసలు మొదలగు కాయధాన్యములు నురిచినపొట్టుపేళ్లు.

* త్రిషూత్తరే,

ముందరఁజెప్పఁబోవు బుద్ధశబ్దము మొదలుకొని బహులీకృతశబ్దపర్యంతము లైనశబ్దములు మూఁడులింగములయందును వర్తించును.

* బుద్ధ మావసితం ధాన్యమ్-

అనైగుణ్యేన సంపన్నం ఫలం బుద్ధం. బుధు వృద్ధౌ. తృణాదులు లేక చక్కఁబెట్టఁబడినది. ఆవస్యతఇతి ఆవసితం. వన ఆచ్ఛాదనే. రక్షణార్థమై కప్పఁబడునది. హ్రస్వాదియుఁ గలదు. "అవసానం గతేజ్ఞాతే బుద్ధేఽప్యవసితం త్రి" ష్వితి హ్రస్వాదౌ రభసః. ఈ ౨ నురిచినధాన్యముపేళ్లు.

* పూతం తు బహులీకృతమ్. ౨౩

బుసాపకరణేన శుద్ధత్వాత్ పూతం. పూఞ్ పవనే. పొల్లుపోవుట చేత శుద్ధమైనది. బహుమూల్యం లాతీతి బహులం. తథా కృతం బహులీకృతం. లా ఆదానే. అధికమూల్యమును దీసికొనునట్లు చేయఁబడునది. తూర్పెత్తిన ధాన్యము పేళ్లు.

* మాషాదయ శ్శమీధాన్యే-

శమీసహితం ధాన్యం శమీధాన్యం - పొట్టుగలిగినధాన్యము. ఆదిశబ్దముచేత ముద్గకుళుత్థచణకతిలాదులు గ్రహింపఁబడును. మినుములు, పెసలు మొదలైనధాన్యములు.

* శూకధాన్యే యవాదయః,

శూకసహితం ధాన్యం శూకధాన్యం-ముండ్లు గలిగినధాన్యము. యవాదయః = యవలు మొదలైనవి. ఆదిశబ్దముచేత గోధూమాదులు గ్రహింపఁబడును. యవలు, గోధుమలు మొదలైనవి శూకధాన్యము లనంబడును.

* శాలయః కలమాద్యాశ్చ షష్టికాద్యాశ్చ పుంస్యమీ. ౨౪

శాల్యన్తే శ్లాఘ్యన్తే జనై రితి శాలయః. ఇ పు. శాల శ్లాఘాయాం. జనులచేత పొగడఁబడునది. 'కలమాద్యాః' అనుచోట నుండు ఆదిశబ్దముచేత నెల్లిరాజనములు దొడ్డరాజనములు మొదలైనవియును. షష్టికాద్యాః అనుచోటనుండు ఆదిశబ్దముచేత కలమాదులకంటె కొంచె మపకృష్టము లైనధాన్యములును గ్రహింపఁబడును. కలమము లనఁగా రాజనములు. షష్టికము లనఁగా నఱువది దినములకుఁ బండు ధాన్యములు. ఇవి శాలిధాన్యము లనంబడును. అమీ పుంసి = ఈ మాషయవశాలిక షష్టికశబ్దములు పుంలింగమందు వర్తించును.

* తృణధాన్యాని నీవారాః-

నితరాం వ్రియంతే నీవారాః. వృఞ్ వరణే. మిక్కిలి వరింపఁబడునవి. ఒకఁడు విత్తకయే పడిమొలచి పండెడు గునుకువరి, దూసర్లు మొదలైనతృణధాన్యములు.

* స్త్రీ గవేధు ర్గవేధుకా,

గవి అంభసి ఏధత ఇతి గవేధుః. ఉ.సి.గవేధుకా.చ.ఏధ వృద్ధౌ.

నీళ్లలో వృద్ధిఁబొందునది గనుక గవేధువు,గవేధుకయును. పుల్లింగంబును గలదు. 'గవేధుర్నా గవేధుకః' అని రత్నకోశము. ఈ౨ అడవిగోధుమలు.

* అయోగ్రం ముసలోఽస్త్రీ స్యాత్-

అయః అగ్రే అస్య అయోగ్రం. ప్న. ఇనుము అగ్రమందుఁ గలది. ముస్యతే ధాన్య మనేన ముసలః. ప్న. ముస ఖండనే. దీనిచేత ధాన్యము దంచఁబడును. ఈ ౨ రోఁకలిపేళ్లు.

* ఉదూఖల ములూఖలమ్. ౨౫

ఊర్ధ్వం ఖ మాకాశ మస్య ఉదూఖలం. ఉలూఖలం చ-మీఁద బయలై యుండునది. ఇక్కడ ఉదూఖల మనుపాఠము యుక్తము. ఉదూఖలపాఠ మపపాఠ మని టీకాసర్వస్వకారుఁడు. ఈ ౨ ఱోటిపేళ్లు.

* ప్రస్ఫోటనం శూర్ప మస్త్రీ-

ప్రస్ఫోట్యతే బహి ర్నిష్క్రియతే తుషాది రనేనేతి ప్రస్ఫోటనం. స్ఫుటిర్ విశరణే. దీనిచేత పొట్టు మొదలయినవి నిరసింపఁబడును. శీర్యతే తుషాది రనేనేతి శూర్పం. అ. ప్న. శౄ హింసాయాం. దీనిచేత పొట్టు మొదలైనవి చెరుగఁబడును. శూర్ప్యతే అనేన శూర్పం. శూర్ప మానే. దీనిచేత కొలవఁబడును. ఈ ౨ చేటపేళ్లు.

* చాలనీ తితఉః పుమాన్,

చాల్యతే అనయా చాలనీ. చల కంపనే. దీనిచేత ధాన్యాదులు త్రిప్పఁబడును. తనోత్యథస్తాత్పిష్టసారమితి తితఉః. తను విస్తారే. మిక్కిలి పొడియైనదానిని క్రిందికిఁ గార్చునది. ఈ ౨ జల్లెడపేళ్లు.

* స్యూత ప్రసేవౌ-

సివ్యతే వేణుదళై రితి స్యూతః. పా. స్యోనః, ప్రసేవశ్చ. షివు తంతుసంతానే. వెదురుబద్దలచేత నల్లఁబడునది. ఈ ౨ పల్లికపేళ్లు.

* కణ్డోల పిటౌ-

కండ్యతే మూషికై రితి కండోలః. కడి భేదనే. ఎలుకలచేఁ గొఱుకఁబడునది. ౧. పిట్యతే వేణుదళై రితి పిటః. పిటశబ్ద సంఘాతయోః. వెదురుబద్దలచేతఁ గూర్పఁబడునది. ఈ ౨ గంపపేళ్లు.

* కట కిలిఞ్జకౌ. ౨౬

కటత్యంగణదేశ మితి కటః. కటే వర్షావరణయోః. వాఁకిటి

ముందరిచోటును గప్పియుండునది. కిల్యతే ధాన్య మస్మిన్నితి కిలింజకః. కిలక్షేపే. దీనియందు ధాన్యము పోయఁబడును. ఈ ౨ చాఁపపేళ్లు.

* సమానౌ-

పై మూఁడుజతలు సమానార్థలింగములు గలవి.

* రసవత్యాం తు పాకస్థానం మహానసమ్,

రస స్సంస్క్రియమాణో౽స్యామ స్తీతి రసవతీ. ఈ. సీ. సంస్కరింపఁబడురసములు గలిగినది. పాకస్య స్థానం పాకస్థానం - పాకమునకు స్థానమైనది. అనోవత్ శకటవ దుపకారకత్వాత్ అనః ఉపకరణం, మహాత్ అనః ఉపకరణమస్య మహానసం - అధికమైన ఉపకరణము గలిగినది. ఈ 3 వంటయింటిపేళ్లు.

* పౌరోగవ స్తదధ్యక్షః-

పురోగాః జలమత్రా స్తీతి పురోగుః పాకస్థానం, తస్యాయమధ్యక్షః పౌరోగవః. దీనిముందర నీళ్లుండును గనుక పాకస్థానము పురోగువు అనంబడును; దానికి నధ్యక్షుఁడు పౌరోగవుఁడు. ౧. వంటయింటి యధికారిపేరు.

* సూపకారాస్తు వల్లవాః. ౨౭

ఆరాళికా ఆన్ధసికా స్సూదా ఔదనికా గుణాః,

సూపం వ్యఞ్జనం కుర్వ న్తీతి సూపకారాః. డు కృఞ్ కరణే. కూరలు చేయువారు. ౧ వల్ల న్తి భోక్తౄః ప్రీతి ముత్పాదయంతీతి వల్లవాః. వల్ల ప్రీతౌ. భోజనము చేయువానికి ప్రీతిగలుగఁజేయువారు. పా. వర్ణ వాః. ౨ అరాళంకుటిలం చరంతీతి ఆరాళికాః - కుటిలముగా సంచరించువారు. అంధః అన్నం తత్సాధనం శిల్పమేషాంతే ఆంధసికాః. అంధస్సనఁగా నన్నము; దానిఁ జేయునేర్పుగలవారు. సూదయంతి తండులానితి సూదాః. షూద క్షరణే. తండులములను పక్వముచేయువారు. ఓదనం ప్రయోజనమేషాం తే ఔదనికాః - అన్నము ప్రయోజనముగాఁ గలవారు. గుణయంతి పాకం పునరావ ర్తయంతీతి గుణాః. గుణ అభ్యాసే. పాకమైనదానిని తిరుగఁబోసి వండువారు. ఈ ౭ వంటవానిపేళ్లు.

* ఆపూపికః కాన్దవికో భక్ష్యకార ఇమే త్రిషు. ౨౮

అపూపః ప్రయోజన మస్య ఆపూపికః. కందుః స్వేదనీ తత్ర సం

స్కృత పిష్టాదికమపిఉపచారాత్కందుఃసపణ్యమస్యేతి కాందవికః- అపూపములు వండుపెనము కందు వనంబడును; దానియందు వండఁబడినదియు నుపచారమువలన కందువు; అది ప్రయోజనముగాఁ గలవాఁడు. భక్ష్యం కరోతీతి భక్ష్యకారః - కఠినమై విశదమై భక్షింపఁదగినపదార్థము భక్ష్యము. దానిని జేయువాఁడు. పిండివంటలు వండువానికిఁగాని అమ్మువానికిఁగాని పేళ్లు. పౌరోగవ శబ్దము మొదలు భక్ష్యకారశబ్దమువఱకు ౧౧ శబ్దములు మూఁడులింగములయందును వర్తించును.

* అశ్మన్త ముద్ధాన మధిశ్రయణీ చుల్లి ర న్తికా,

అశ్మనో౽ప్యంతో౽త్రేతి అశ్మంతం - దీనియందు ఱాతికిఁ గూడ నాశము గలుగును. ఉద్ధీయతే౽గ్నిరనేనేతి ఉద్ధానం. డు ధాఞ్ ధారణపోషణయోః. దీనిచేత నగ్నిధరింపఁబడును. పా. "ధ్మా శబ్దాగ్నిసంయోగయోః" అను ధాతువుమీఁద ఉద్ధ్మాన మని కొందఱు. అధిశ్రియతే అనయేత్యధిశ్రయణీ. ఈ. సీ. శ్రీఞ్ పాకే. దీనిచేత పాకము సేయఁబడును. చుల్లత్యతే౽గ్నిరస్యామతి చుల్లిః. చుల్ల భావకరణే. దీనియందు అగ్ని ప్రేరేపింపఁబడును. ఈకారాంతమును గలదు. అంతో నాశో౽స్యామ స్తీతి అంతికా-దీనియందు పదార్థములకు నాశము గలుగును. ౫ ప్రాయిక్య పేళ్లు.

* అఙ్గారధాని కాఙ్గారశకట్యపి హస న్త్యపి. ౨౯

హసన్యపి-

అంగారా ధీయంతే౽స్యామితి అంగారధానికా - నిప్పులు దీనియందు ధరింపఁబడును. అంగారాణాం శకటీ అంగారశకటీ - నిప్పులకు శకటము. అంగారైర్హసతీవా స్తే హసంతీ. హసనీచ. ఈ. సీ. హసే హసనే. నిప్పులచే నవ్వుదానివలె నుండునది. ఈ ౪ అగ్నిష్ఠపేళ్లు. కుంపటి.

* అథ న స్త్రీ స్యా దఙ్గారః-

అంగతి గచ్ఛంత్యంగారః. అ. ప్న. అగిగతౌ. పోవునది. "అంగారచుంబితమివ వ్యథమాన మాస్తే" అని నిప్పునందు ప్రయోగము. "కళఙ్క స్తత్రతో౽శ్య వ్రజతి మలినాంగారతులనాం" అని బొగ్గులయందు ప్రయోగము. నిప్పుపేరు. బొగ్గుపేరని కొందఱు.

* అలాత ముల్ముకమ్,

దహనభయా న్నలాంతి వితన్నస్వీకుర్వంతీ త్యలాతం. లా ఆదా

నే. దహనభయమువలన దీనిం దాఁకరు. ఉచతి సమవైత్యగ్నినేతి ఉల్ముకం. ఉచ సమవాయే. అగ్నితోఁ గూడియుండునది. ఈ ౨ కొఱవిపేళ్లు. అంగారశబ్దము మొదలు 3 ను కొఱవికే పేళ్లని కొందఱు.

* క్లీబేఽమ్బరీషం భ్రాష్ట్రః-

అంబతే భ్రజ్యమానలాజాదిభి రిత్యంబరీషం. అబి శబ్దే. వేఁచఁబడులాజాదివస్తువులచేత మ్రోయునది. భ్రజ్యతేఽస్మి న్నితి భ్రాష్ట్రం. భ్రస్జ పాకే. దీనియందు వేఁచఁబడును. ఈ ౨ మంగలముపేళ్లు.

* నా కన్దు ర్వా స్వేదనీ స్త్రియామ్. 3౦

స్కందత్యపూపాదిక మితి కన్దుః. స్కందిర్ గతిశోషణయోః. అపూపాదులను శోషింపఁజేయునది. ఇది వికల్పముగఁ బుంలింగము, ఒకపక్షమందు స్వేదనీసాహచర్యమువలన స్త్రీలింగమును. స్వేదతే అగ్నితాపేనేతి స్వేదనీ. ఈ. సీ. ఞి స్విదా గాత్రప్రక్షరణే. అగ్నితాపముచేఁ జెమ్మగిల్లునది. ఈ ౨ పెనముపేళ్లు.

* అలింజర స్స్యా న్మణికః-

అలిం జీర్యతీ త్యలింజరః. జౄష్ వయోహానౌ. బలమును నశింపఁజేయునది. మణతి గంభీరం ధ్వనతీతి మణికః. మణ శబ్దే. గంభీరముగా మ్రోయునది. పా. మణికం. ఈ ౨ కాఁగుపేళ్లు.

* కర్కర్యాళూ ర్గళన్తికా,

కిరతి జలధారామితి కర్కరీ. ఈ. సీ. కౄ విక్షేపే. జలదారను జల్లునది. ఆ ఈష దుదకం లాతీ త్యాళుః. ఉ. సీ. లా ఆదానే. నీళ్లు కొంచెముగాఁబట్టునది. పా. ఆళూః. ఊ. సీ. గళత్యంభోఽస్యా ఇతి గళంతికా. గళక్షరణే. దీనివలన నీళ్లు కాఱును. గరిగపేళ్లు. గిండివంటికుండ.

* పిఠరః స్థా ల్యుఖా కుణ్డమ్-

పచ్యతేఽన్నమత్రేతి పిఠరః. డు పచ్ష్ పాకే. దీనియం దన్నము వండఁబడును. తిష్ఠన్తి పదార్థా అస్మిన్నితి స్థాలీ. ఈ. సీ. ష్ఠా గతినివృత్తౌ. పదార్థములు దీనియం దుండును. ఓఖతి భోజనస్థానం గచ్ఛతీత్యుఖా. ఉఖ గతౌ. భోజనస్థానమును బొందునది. కుణ్డ్యతేఽస్మిన్నితి కుండం. కుడి దాహే. దీనియందు వండఁబడును. ఈ ౪ కుండపేళ్లు.

* కలశస్తు త్రిషు ద్వయోః. 3౧

* ఘటః కుట నిపౌ-

కం జలం లాతీతి కలశః. త్రి. లా ఆదానే. ఉదకమును దీసికొనునది. తాలవ్యాంతము. "సుక్షేత్రమివ సకలశాలికం స్నానాగారమ్" అని యాశ్చర్యమంజరియందు. "కలసః కలశోఽపి చ" అని దంత్యాంతముగా రభసుఁడు. ఘటతే జలాహరణాయేతి ఘటః. పు. ఘట చేష్టాయాం. జలాహరణము కొఱకు ఘటించునది. కుటతీతి కుటః. కుట కౌటిల్యే. కుటిలమైనది. నితరాం పిబ న్త్యనేనేతి నిపః. పా పానే. దీనిచేత మిక్కిలి పానముసేయుదురు. ఈ ౪ కడవపేళ్లు.

* అస్త్రీ శరావో వర్ధమానకః,

శరం పతదుదకాదిక మవతీతి శరావః అ. పు. అవ రక్షణే. పడునట్టినీళ్లు మొదలయినదానిని రక్షించునది. శీర్యత ఇతి శరావః. శౄ హింసాయాం. నశించునది. వర్ధతే అనేన ఉదకాదికం వర్ధమానకః. దీనిచేత నీళ్లు మొదలగునవి పొంగును. వర్ధ్యతే ఛిద్యతే మహాతః కర్మణ ఇతి వర్ధమానకః. వర్ధ చ్ఛేదనపూరణయోః. గొప్పక్రియవలనఁ బగలునది. మూఁకుడుపేళ్లు.

* ఋజీషం పిష్టపచనమ్-

ఆర్జయ త్యపూపాదిక మితి ఋజీషం. అర్జ అర్జనే. అపూపములు గలిగించునది. పిష్టం పచ్యతేఽస్మిన్నితి పిష్టపచనం. డు పచ్ష్ పాకే. దీనియందు పిండి పక్వము చేయఁబడును. ఈ ౨ బూరెలమూఁకుడుపేళ్లు.

* కంసోఽస్త్రీ పానభాజనమ్. 3౨

కామ్యతే పానార్థమితి కంసః. అ. పు. కము కాంతౌ. పానార్థమై కాంక్షింపఁబడునది. పానస్య భాజనం పానభాజనం-పానముయొక్క పాత్రము. ఈ ౨ గిన్నెపేళ్లు.

* కుతూః కృత్తిస్నేహపాత్రే-

కుత్సితం తన్యతే కుతూః. ఊ. సీ. తను విస్తారే. కుత్సితముగాఁ జేయఁబడునది. కృత్తిస్నేహపాత్రే = తోలుతోఁ జేసినతైలపాత్రము. కుతూః అనంబడును. పెద్దసిద్దె.

* సైవాల్పా కుతుపః పుమాన్,

అల్పా కుతూః కుతుపః. పు. సైవ=ఆచిన్నసిద్దెపేరు.

* సర్వ మావపనం భాణ్డం పా త్రామత్రే చ భాజనమ్. 33

ఆసమంతాత్ ఉప్యతే న్యస్యతే ధాన్యాదిక మత్రేతి ఆవపనం. ఆఙ్ పూర్వో వపి ర్న్యసనే. దీనియందు ధాన్యాదివస్తువులు పెట్టఁబడును గనుక ఆవపనమనఁగా గోనె కడవ గంప మొదలైన సర్వవస్త్వాధారములు. ౧ భణ్డ త్యాధేయస్య భాండం. భడి కల్యాణే. ఆధేయవస్తువునకు శుభమును జేయునది. ౨. పాత్యాధేయ మితి పాత్రం. పా రక్షణే. ఆధేయవస్తువును రక్షించునది. 3. అమ త్యాధేయ మత్రేతి అమత్రం. అమ గత్యాదౌ. ఆధేయవస్తువు దీనియం దుండును. ౪. భజ్యతే ఆధేయే నేతి భాజనం. భజ సేవాయాం. ఆధేయముచేత పొందఁబడునది. ఈ ౫ కడవ గంప మొదలైనదానిపేరు.

* దర్విః కమ్బిః ఖజాకా చ-

దృణా త్యన్నాదిక మితి దర్వీ. ఈ. సీ. దౄ విదారణే. అన్నము మొదలయినదాని ఎనుపునది. కామ్యతే ఉష్ణపరిహారాయేతి కంబిః. కము కాంతౌ. ఉష్ణపరిహారార్థమై కాంక్షింపఁబడునది. ఖజతి మథ్నాతి శాకాదికమితి ఖజాకా. ఖజ మన్థే. శాకాదికమును మథించునది. ఈ 3 తెడ్డుపేళ్లు. గరిటె.

* స్యా త్తర్దూ ర్దారుహ స్తకః,

తర న్త్యనయా ఉష్ణభయమితి తర్దూః. ఊ. సీ. తౄ ప్లవనతరణయోః. దీనిచేత నుష్ణభయమును తరింతురు. పా. తండు. ఉ. సీ. పా. తన్యతే వి స్తీర్యత ఇతి తర్దూః. తను విస్తారే. వి స్తృతమై యుండునది. పా. తర్దూః. దారుమయీ హ స్తప్రతికృతిః దారుహ స్తకః - హస్తాకారమైనదారువు. ఈ ౨ చట్టువముపేళ్లు. కొయ్యతెడ్డు.

* అస్త్రీ శాకం హరితకం శిగ్రు-

శక్యతేభోక్తు మనేన శాకం. శక్ ౢ శక్తౌ. దీనిచేత భోజనము చేయశక్యమౌను. హరితవర్ణత్వా ద్ధరితకం-పచ్చనై యుండునది. శినోత్యరుచి మితి శిగ్రు. శిఞ్ నిశాతనే. అరుచిని జెఱుచునది. ఈ 3 కూరపేళ్లు.

* రస్యతు నాడికా. 3౪

కడమ్బశ్చ కలమ్బశ్చ

కడ్యతే భుజ్యత ఇతి కడంబః, కలంబశ్చ. కడ అదనే. భక్షింపఁ

బడునది గనుక కడంబము, కలంబమును. ఈ 3 కూరకాఁడపేళ్లు.

* వేశవార ఉపస్కరః.

వేశం శాకస్యవ్యా ప్తిం వృణోతీతి వేశవారః. విశ ప్రవేశనే. వృఞ్ వరణే. శాకవ్యాప్తిని వరించునది. వేసవార మని దంత్యసకారముగాఁ గొందఱు చెప్పుదురు. ఉపస్కరోతి శాక మిత్యుపస్కరః. డుకృఞ్ కరణే. శాకమును లెస్సగాఁ జేయునది. ఇంగువ జీలకఱ్ఱ మొదలయిన సంబారములపేళ్లు.

* తిన్త్రిడీకం చ చుక్రం చ వృక్షామ్లమ్-

తింత్రిడీవృక్షజాతత్వాత్ తింత్రిడీకం-తింత్రిడీవృక్షమునఁ బుట్టునది. పా. తింత్రిణీకం; తింతిడీకం. ౧. చకతి తర్పయతీతి చుక్రం. చుక తృప్తౌ - తృప్తిని జేయునది. ౨. వృక్షస్య ఆమ్లం వృక్షామ్లం - తింత్రిడీవృక్షముయొక్క ఆమ్లము, చింతపండుపేళ్లు.

* అథ వేల్లజమ్. 3౫

మరీచం కోలకం కృష్ణ మూషణం ధార్మప త్తనమ్,

వేల్లే సముద్రవేలాతటే ప్రాయేణ జాయత ఇతి వేల్లజం. జనీ ప్రాదుర్భావే. సముద్రపుదరిని తఱుచుగాఁ బుట్టునది. మ్రియతే వ్యథతే జిహ్వాగ్ర మనేనేతి మరీచం. మృజ్ ప్రాణత్యాగే. జిహ్వాగ్రము దీనిచేత వ్యథపడును. దీర్ఘమధ్యమమును హ్రస్వమధ్యమమునుగలదు. "మరీచం కోలకంధార్మప త్తనం మరిచం సమ" మితి రభసః. కోలతి సంఘీభవతీతి కోలకం. కుల సంఘాతే. సంఘమైయుండునది. కృష్ణవర్ణత్వా త్కృష్ణం-నల్లవన్నె గలది. ఉషతి తాపయతీతి ఊషణం. ఉషదాహే. తపించునది. హ్రస్వాదియు దీర్ఘాదియును గలదు. ధర్మప త్తనే భవం ధార్మప త్తనం - ధర్మప త్తనమను దేశమందుఁ బుట్టునది. ఈ ౬ మిరియాలపేళ్లు.

* జీరకో జీరణో౽జాజీ కణా-

జీర్యతే అన్నమనేన జీరకః, జీరణశ్చ. జౄష్ వయోహానౌ. దీనిచేత నన్నము జీర్ణమౌను గనుక జీరకము, జీరణమును. ౧. ౨. అజం స్వాభావికమందాగ్నిమజతీతి అజాజీ. అజ గతిక్షేపణయోః. ఈకారాంతస్త్రీలింగము. స్వాభావికమైన మందాగ్నినిఁ బోఁగొట్టునది.

"త్రిజాజీజీరణౌ జీర" ఇతి వోపాలితః. కణా స్సంత్యస్యా ఇతి కణా-సూక్ష్మావయవములు గలిగినది. ఈ ౪ జీలకఱ్ఱపేళ్లు.

* కృష్ణే తు జీరకే. ౩౬

సుషవీ కారవీ పృథ్వీ పృథుః కాలోపకుఞ్చికా,

సుష్ఠు సువతి ప్రేరయతీతి సుషవీ. ఈ. సీ. షూ ప్రేరణే. లెస్సగా మందాగ్నిని బోఁగొట్టునది. పా. సుశవీ. ౧. కారువ దగ్ని దీపనకర్మణి నిపుణత్వాత్ కారవీ. ఈ. సీ. అగ్నిదీపనమందు అగసాలవానివలె నేర్పరి యైనది. బృహత్కరణయోగాత్ పృథ్వీ. ఈ. సీ. పృథుశ్చ. ఉ. సీ. దొడ్డ ప్రయోజనమును జేయునది గనుక పృథ్వి, పృథువును. కాలవర్ణత్వాత్ కాలా - నల్లనిది. ఉపకుంచయతి-వాతాదిక మల్పీకరోతీతి ఉపకుంచికా. కుంచ గతికౌటిల్యాల్పీభావయోః. వాతాదుల నల్పముగాఁ జేయునది. ఈ ౬ నల్లజీలకఱ్ఱపేళ్లు.

* ఆర్ద్రికం శృఙ్గబేరం స్యాత్-

ఆర్ద్రాయాం భవం ఆర్ద్రికం - ఆర్ద్రానక్షత్రమందుఁ బుట్టినది. శృంగవ ద్బేరం వపు రస్య శృంగబేరం - కొమ్ములవంటి యాకృతి గలిగినది. ఈ ౨ అల్లముపేళ్లు.

*

అథ చ్ఛత్రా వితున్నకమ్. ౩౭

కుస్తుమ్బురు చ ధాన్యాకమ్-

ఛాదయతి పిత్తాదిదోషా నభిభవతీతి ఛత్రా. ఛద అపవారణే. పిత్తాదిదోషములఁ జెఱుచునది. ౧. విశేషేణ పిత్తాదిరోగాన్ తుదతీతి వితున్నకం. తుద వ్యథనే. పిత్తాదిరోగములను విశేషముగాఁ బోఁగొట్టునది. కుత్సితం దాహాదిరోగం తుమ్పతీతి కుస్తుంబురు. ఉ. న. తుబి అర్దనే. కుత్సితమైన దాహాదిరోగములఁ జెఱుచునది. ధాన్యసాదృశ్యమకతీతి ధాన్యాకం. అక కుటిలాయాం గతౌ. ధాన్యసాదృశ్యమును బొందునది. ఈ ౪ కొత్తిమిరిపేళ్లు. దనియాలు.

*

అథ శుణ్ఠీ మహౌషధమ్,

స్త్రీనపుంసకయో ర్విశ్వం నాగరం విశ్వభేషజమ్. ౩౮

శుణతి శుష్యతీతి శుణ్ఠీ. ఈ. సీ. శుఠిశోషణే. ఎండినది. మహచ్చ త దౌషధం మహౌషధం - దొడ్డయౌషధము. విశ్వదోషజిత్త్వాత్

విశ్వం. స్న. సమస్తదోషములఁ జెఱుచునది. నగరాఖ్యదేశే భవం నాగరం - నగరదేశమందు ప్రచురమైనది. విశ్వాఖ్యభేషజత్వాత్ విశ్వభేషజం - విశ్వమనుపేరు గలయౌషధము. ఈ ౫ సొంటిపేళ్లు.

* ఆరనాళక సౌవీర కుల్మాషాభిషుతాని చ,

అవన్తిసోమ ధాన్యామ్ల కుఞ్జలానిచ కాఞ్జికే. ౩౯

అరనాళ మన్నం తన్నిస్సృతత్వాత్ ఆరనాళకం. అరనాళమనఁగా నన్నము; అందువలనఁ బుట్టినది. సువీరాఖ్యదేశే ప్రాయేణ భవతీతి సౌవీరం - సువీరాఖ్యదేశమందు తఱుచుగాఁ గల్గునది. కుల్మాషై రభిషూయతే పరివాస్యత ఇతి కుల్మాభిషుతం. షుఞ్ అభిషవే. అడవిమినుములచేత నూరఁబెట్టఁబడునది. కుల్మాషము, అభిషుతము అని రెండుపేళ్లుగాఁ గొందఱు చెప్పుదురు. అవంత్యాఖ్యదేశే ప్రాయేణ సూయత ఇతి అవంతీసోమం. షూఙ్ ప్రాణిప్రసవే. అవంతిదేశమందు తఱుచుగాఁ బుట్టునది. అమ్లీభూతధాన్యత్వాత్ ధాన్యామ్లం-పులిసినధాన్యజలము. కుత్సితం జలం కుంజలం-కుత్సితమైన జలము. కేన జలేన అంజికా అభివ్యక్తి రస్యేతి కాంజికం-జలముచేత నభివ్యక్తి గలది. పా. కాంచికం. ఈ ౯ కలిపేళ్లు. పులియఁబెట్టినకడుగునీళ్లు.

* సహస్రవేధి జతుకం బాహ్లీకం హిఙ్గు రామఠమ్.

సహస్రంబహుతరమపి శాకాదికం విధ్యతి స్వగంధేన పరివాసయతీతి సహస్రవేధి. ఇ. న. అనేకములైనశాకాదులను తనపరిమళముచేత వాసింపఁజేయునది. సహస్రమపివిధ్యతి రోగానితివా సహస్రవేధి. వ్యథ తాడనే. అనేకరోగములను జెఱుచునది. వృక్షవిశేషాజ్జాయత ఇతి జతుకం. జనీ ప్రాదుర్భావే. వృక్షవిశేషమువలనఁ బుట్టునది. బాహ్లీకదేశేభవత్వాత్ బాహ్లీకం. బాహ్లీకదేశమందుఁ బుట్టునది. పా. బాహ్లికం. హినోతిగంధేన గృహాంతరంగచ్ఛతీతి హింగు. ఉ. న. హిగతౌ. పరిమళముచేత గృహాంతరమును బొందునది. నస్త్రీహింగుః - అనునన్యతంత్రమువలనఁ బుంలింగమును. రమఠదేశేభవత్వాత్ రామఠం-రమఠమను దేశమందుఁ బుట్టునది. ఈ ౫ ఇంగువపేళ్లు.

* తత్పత్రీ కారవీ పృథ్వీ బాష్పికా కబరీ పృథుః. ౪౦

కారువత్కర్మణి నిపుణత్వాత్ కారవీ. ఈ. సీ. శిల్పివలె కార్యమందు సమర్థమైనది. బహుకార్యకరత్వాత్ పృథ్వీ. ఈ. సీ. పృథుశ్చ. ఉ. సీ. అనేక ప్రయోజనములను జేయునదిగనుక పృథ్వి, పృథువును. బాష్పం నిర్యాసముంచతీతి బాష్పికా - బంకను విడుచునది. కథం కించిత్కబరీ సామ్యాత్ కబరీ - ఒకానొకవిధమున కొప్పుపోలికగలది. ఈ ౫ ఇంగువ మ్రానిపేళ్లు.

* నిశాఖ్యా కాఞ్చనీ పీతా హారిద్రా వరవర్ణినీ,

నిశాయాః ఆఖ్యా యస్యాస్సా నిశాఖ్యా-రాత్రి కేపేళ్లు గలవో ఆపేళ్లు దీనికిఁ గలవు గనుక నిశాఖ్య. కాంచనవర్ణత్వాత్ కాంచనీ. ఈ. సీ. బంగారువన్నెగలది. పీతవర్ణత్వాత్ పీతా-పచ్చనివన్నెగలది. హరిద్వర్ణం ద్రాతీతి హారిద్రా. ద్రా కుత్సాయాం గతౌ. పచ్చనివన్నెగలది. శ్రేష్ఠవర్ణత్వాత్ వరవర్ణినీ. ఈ. సీ. మంచివన్నెగలది. ఈ ౫ పసుపుపేళ్లు.

* సాముద్రం యత్తు లవణ మక్షీబం వశిరం చ తత్. ౪౧

అక్ష్ణోతి వ్యాప్నోతీతి అక్షీబం. అక్షూ వ్యాప్తౌ. శాకాదులను వ్యాపించునది. వష్టి కామయతే రసాభివ్యంజకత్వాదేతదితి వశిరం. వశ కాంతౌ. రసమును దెలియఁజేయునది గనుక దీని నిచ్ఛయింతురు. పా. వసిరం. ఈ ౨ సముద్రమందుఁ బుట్టినయుప్పుపేళ్లు.

* సైన్ధవోఽ స్త్రీ శీతశివం మాణిబన్ధం చ సిన్ధుజే,

సింధుదేశేభవః సైంధవః. అ. పు. సింధుదేశమందుఁ బుట్టునది. శీతంశినోతిఉష్ణవీర్యత్వాదితిశీతశివం. శిఞ్ నిశాతనే. ఉష్ణవీర్యమౌటవలన శైత్యములు బోఁగొట్టునది. పా. సితంశుభ్రం శివంశుభంచతత్ సితశివం. తెల్లనై శుభప్రదమైయుండునది యని దంత్యసకారయుక్తపాఠాదిగాఁ గొందఱు చెప్పుదురు. మణిబంధశైలేభవం మాణిబంధం-మణిబంధమను పర్వతమందుఁ బుట్టినది. పా. మాణిమన్థం. ఈ ౪ సైంధవలవణముపేళ్లు.

* రౌమకే బస్తకమ్-

రుమాఖ్యాకరేభవం రౌమకం-రుమ యనుగనియందుఁ బుట్టునది. బస్తః అజః తద్గంధయోగాత్ బస్తకం-మేఁకకంపువంటి కంపుగలది. పా. వసుకం. సంభరిదేశమందు రుమ యనునుప్పుగని గలదు; అందు వేసిన

కాష్ఠము కొన్నిదినములకు ఉప్పగును. దానియందుఁ బుట్టినయుప్పు సందు రౌమకబస్తకశబ్దములు వర్తించును. చౌటుప్పని కొందఱు.

* పాక్యం బిడం చ కృతకే ద్వయమ్. ౪౨

పక్తవ్యం పాక్యం-వండఁదగినది. బిడతిభిందతి గుల్మాదికమితిబిడం. బిడ భేదనే. గుల్మాదులను బోఁగొట్టునది. అంటుప్పుపేళ్లు.

* సౌవర్చలేఽక్షరుచకే-

సౌవర్చలాకరోద్భవత్వాత్ సౌవర్చలం-సౌవర్చలమనుగనియందుఁ బుట్టునది. అక్ష్ణోతిబహ్వౌషధాదికమితిఅక్షం. అక్షూవ్యాప్తౌ. అనేకములైనయౌషధాదులలోఁ గలయునది. రోచతే అన్నమనేనేతి రుచకం. రుచదీప్తౌ అభిప్రీతౌ చ. దీనిచేత నన్నము రుచించును. ఈ 3 సౌవర్చలవణము పేళ్లు.

* తిలకం తత్ర మేచకే,

తిలతి స్నిహ్యతీతి తిలకం. తిల స్నేహనే. జిడ్డు గలిగియుండునది. ఈ ౧ నల్లని సౌవర్చలవణము పేరు.

* మత్స్యణ్డీ ఫాణితం ఖణ్డవికారా-

సారభూతమై ఘుటికయగునట్లు కాఁచినచెఱుకుపాగు మత్స్యంది యనంబడును. అర్ధపాకముగాఁ గాఁచినపాగు ఫాణిత మనంబడును. మందం స్యందత ఇతి మత్స్యండీ. ఈ. సీ. స్యందూ ప్రస్రవణే ఇంచుకంత కరఁగునది. పా. మత్సండీ. ఫణతి ద్రవత్వాదితి ఫాణితం. ఫణగతౌ. ద్రవరూపమై జాఱునది. ఈ ౨ శర్కరావికారములు.

* శర్కరా సితా. ౪౩

శీర్యత ఇతి శర్కరా. శౄ విశరణే. కరఁగిపోవునది. ధవళవర్ణత్వాత్ సితా-తెల్లనివన్నెగలది. పంచదార.

* కూర్చికా క్షీరవికృతి స్స్యాత్-

కూర్చం క్షీరమస్తు త దస్యా మస్తీతి కూర్చికా. కూర్చమనఁగా పాలమీఁగడ; అది దీనియందుఁ గలదు. ౨. జున్ను పేరు. "దధ్నాసహ పయః పక్వం యత్ర త్సాస్య ద్దధికూర్చికా, తక్రేణ పక్వం య త్క్షీరం సా భవే త్తక్రకూర్చికా" అని దీనికి దధికూర్చిక, తక్రకూర్చిక యనిభేదములు గలవు.

* రసాలా తు మార్జితా,

"అర్ధోదకం సుచిరపర్యుషితస్య దధ్నః ఖండస్య షోడశపలాని శశిప్రభస్య, సర్పిః పలం మరిచసర్షపయోః పలే ద్వే శుంఠ్యాః పలార్ధమపి వార్ధపలం చతుర్ణాం. శ్లక్ష్ణసరోజనయనామృదుపాణిఘృష్టా కర్పూరధూళిసురభీకృతభాండసంస్థా, దివ్యా వృకోదరకృతా సరసా రసాలా చాస్వాదితా భగవతా మధుసూదనేన" అని సూదశాస్త్రము రసాన్ ఆలాతీతి రసాలా. లాదానే. నానావిధములైనరసములుగది. మార్జ్యతే శోధ్యత ఇతి మార్జితా. మృజూశుద్ధౌ. శోధింపఁబడునది. సిగరిపేళ్లు. దధిశర్కరామరీచ్యాదికృత మైనలేహ్యముపేళ్లని కొందఱు.

* స్యాత్తేమనం తు నిష్ఠానమ్-

తిమత్యార్ద్రీభవతీతి తేమనం. తిమష్ఠిమి ఆర్ద్రీభావే. ఆర్ద్రమై యుండునది. తిష్ఠంత్యస్మిన్ రసాఇతి నిష్ఠానం-దీనియందు రసము లుండును. తిమ్మనముపేళ్లు. మజ్జిగపులుసు (పాలు, పిండి, బెల్లము వేసి వండినది.)

* త్రిలిఙ్గా వాశితావధేః. ౪౪

శూలాకృతశబ్దము మొదలు వాశితశబ్దమువఱకు ముందు చెప్పఁగలశబ్దములు త్రిలింగములు.

* శూలాకృతం భటిత్రం చ శూల్యమ్-

శూలే నోద్బధ్యతే పచ్యతే శూలాకృతం, శూల్యంచ. ఇనుపసలాకకు గ్రుచ్చి పక్వముచేయఁబడునది గనుక శూలాకృతము, శూల్యమును. భటతీతి భటిత్రం. భటభృతౌ. పోషించునది. కఱకుట్లపేళ్లు.

* ఉఖ్యం తు పైఠరమ్,

ఉఖాయాం సంస్కృతం ఉఖ్యం. పిఠరేసంస్కృతంపైఠరం - ఉఖ మనినను పిఠరమనినను కుండ; దానియందుఁ బక్వముచేయఁబడునదిగనుక ఉఖ్యము; పైఠరమును. కుండయందు వండినపిండి మొదలైనదానిపేళ్లు.

* ప్రణీత ముపసంపన్నమ్-

రసాదినా ప్రకర్షం నీతం ప్రణీతం. ణీఞ్ ప్రాపణే. రసాదులచేత నతిశయమును బొందింపఁబడినది. రసాదిభిరుపసంపద్యత ఇతి ఉపసంపన్నం. పదగ్ గతౌ. రసాదులచేత సమగ్రమైనది. పాకముచేతను రసముచేతను సమగ్రమైనశాకాదులపేళ్లు.

* ప్రశస్తం స్యాత్త్వసంస్కృతమ్. ౪౫

ప్రశస్యత ఇతి ప్రశస్తం. శంసు స్తుతౌ. స్తోత్రము చేయఁబడునది. పా. ప్రయస్తం. హింగుజీరకాదులచేత తిరగఁబోసినపదార్థముపేరు.

* స్యాత్పిచ్ఛిలం తు విజిలమ్-

పిచ్ఛాస్యసంజాతాపిచ్ఛిలం - పిచ్ఛ యనఁగా బంక; అది గలిగినది. విజతే సద్రవత్వేన చలతి విజిలం. ఓవిజీభయచలనయోః. ద్రవముగల దౌటచేత కదలునది. ఈ ౨ జిడ్డుగలవస్తువుపేళ్లు.

* సమ్మృష్టం శోధితం సమే,

సమ్మృజ్యత ఇతి సమ్మృష్టం. మృజూశుద్ధౌ. శోధ్యతఇతిశోధితం. శుధశౌచే. శోధింపఁబడునదిగనుక సమ్మృష్టము, శోధితమును. గడ్డి ఱాళ్లు మొదలగునవి లేకుండునట్లు శోధింపఁబడినవస్తువుపేళ్లు. గాలించినది.

* చిక్కణం మసృణం స్నిగ్ధమ్-

చిక్యతఇతి చిక్కణం. చిక్ సంజ్ఞానే. ఎఱుఁగఁబడునది. మస్యతి ద్రవత్వేన పరిణమతీతి మసృణం. మస పరిణామే. ద్రవముగాఁ బరిణమించునది. స్నిహ్యతీతి స్నిగ్ధం. ష్ణిహ ప్రీతౌ. మిసిమిగలది. ఈ 3 మిసిమి (నిగ్గు)గల వస్తువుపేళ్లు. దట్టమును.

* తుల్యే భావిత వాసితే. ౪౬

భావ్యత ఇతి భావితం. భువోఽవకల్కనే. వాస్యతఇతి వాసితం. వస నివాసే. వాసింపఁబడునది గనుక భావితము, వాసితమును. ఈ ౨ వాసింపఁబడినవస్తువుపేళ్లు.

* ఆపక్వం పౌళి రభ్యూషః

ఈషత్పక్వ మాపక్వం - ఇంచుకంత పక్వమైనది. పులతి మహద్భవతీతిపౌళిః. పు. పులమహత్వే. ఉబ్బునది. అభ్యూష్యత ఇత్యభ్యూషః. ఊష రుజాయాం. ఉడుకఁబెట్టఁబడునది. ఈ 3 గుగ్గిళ్లపేళ్లు,

* లాజాః పుంభూమ్ని చాక్షతాః,

లాజ్యంతఇతి లాజాః. లాజభర్జనే. వేఁచబడునవి. నక్షణ్యంతఇత్యక్షతాః. క్షణ హింసాయాం. క్షతము లేనివి. లాజాక్షతశబ్దములు పుంలింగ

బహువచనములు. లాజశబ్దము స్త్రీలింగంబును, ఏకవచనాంతంబును గలదు. అక్షతశబ్దము నపుంసకంబును, ఏకవచనాంతంబును గలదు. "లాజాః పుంసి బహుత్వే నా స్త్రియాం లాజాపి చాక్షత" మితి సంసారావర్తః. ఈ ౨ లాజలపేరు. అక్షతలపేరు.

* పృథుక స్స్యా చ్చిపిటకః-

పృథుత్వాత్ పృథుకః - దంచఁబడినదై పెద్దదగునది. నితరాంభవతీతిచిపిటకః - ఘనమానట్టిది. పా. చిపుటకః "చిపిటస్స్యా చ్చిపుటక" ఇతి రభసః. అడుకులు.

* ధానా భృష్టయవే స్త్రియామ్. ౪౭

ధనతి పుష్ణంతీతి ధానాః. ధనధాన్యే. పోషించునది. స్త్రీలింగము నిత్యబహువచనాంతము. ఈ ౨ బొరుగుల పేళ్లు.

* పూపోఽపూపః పిష్టక స్స్యాత్-

పునాతీతి పూపః. పూఞ్ పవనే. పవిత్రము సేయునది. నపూయతే నవిశీర్యత ఇ త్యపూపః. పూయీవిశరణే. జీర్ణముగానిది. పిష్టవికారత్వాత్ పిష్టకః - పిండిచేతఁ జేయఁబడునది. ఈ 3 పిండివంటపేళ్లు.

* కరమ్భో దధిస క్తవః,

కీర్యతే దధ్యత్రేతి కరంభః. కౄవిక్షేపే. దీనియందుఁ బెరుఁగు చిలుకఁబడును. ఇక్కడ పవర్గచతుర్థము. "సాంభఃకుంభం కరంభ" మని బాణానుప్రాసము. మిశ్ర వాచియైన వర్గతృతీయము. "కరేటుకోకకురరకలహంసకరంబితే" యని విదగ్ధముఖమండనము. పెరుఁగు కలిపిన వేఁపుడు పిండిపేరు.

* భిస్సా స్త్రీ భక్త మన్ధోఽన్న మోదనోఽస్త్రీ స దీదివిః. ౪౮

భస్యతే భక్ష్యత ఇతి భిస్సా. సీ. భసభక్షణదీప్త్యోః. భక్షింపఁబడునది. భజ్యతఇతి భక్తం. భజసేవాయాం. ఆశ్రయింపఁబడునది. అద్యత ఇత్యంధః. స. న. అదభక్షణే. భక్షింపఁబడునది. అనంత్యనేనే త్యన్నం. అనప్రాణనే. దీనిచేత బ్రతుకుదురు. ఉందతిక్లిద్యతీత్యోదనః. అ. పు. ఉందీక్లేదనే. పాసినప్పుడు నీళ్లుకాఱునది. దీవ్యంత్యనేనేతి దీదివిః. ఇ.పు. దివు క్రీడాదౌ. దీనిచేతఁ బ్రకాశింతురు. ఈ ౬ వంటకముపేళ్లు.

* భిస్సటా దగ్ధికా-

కుత్సితా భిస్సా భిస్సటా - కుత్సితమైనయన్నము. దగ్ధైవ దగ్ధికా- మాడినది. ఈ ౨ మాడినవంటకముపేళ్లు.

* సర్వరసాగ్రే మణ్డ మస్త్రియామ్,

మండయతి రసమితి మండం. అ. పు. మడిభూషాయాం. రసము నలంకరించునది. నెయ్యి నూనె మొదలైన సకలరసములయొక్క పైతేటపేరు.

* మాసరా చామనిస్రావా మణ్డే భక్తసముద్భవే. ౪౯

మస్యతి ఘనీభావేన పరిణమతీతి మాసరః. మస పరిణామే. పేరుకొనునది. ఆచమ్యతే పీయత ఇత్యాచామః. చము అదనే. పానము చేయఁబడునది. మూత్రం నిస్రావయతి నిస్రావః. స్రు గతౌ. మూత్రమును వెల్లించునది. ఈ 3 వార్చినగంజిపేళ్లు.

* యవాగూ రుష్ణికా శ్రాణా విలేపీ తరలా చ సా,

యూయతేతండులాదినేతియవాగూః. సీ. యుమిశ్రణే. బియ్యము మొదలైనదానితోఁ గూర్పఁబడునది. ఉష్ణత్వాదుష్ణికా-ఉష్ణమైనది. శ్రాయతఇతి శ్రాణా. శ్రా పాకే. కాఁచఁబడునది. విలింపతి దర్వీమితి విలేపీ. ఈ. సీ. లిపఉపదేహే. గరిటతోఁ గూడియుండునది. తరళత్వాత్తరళా - పలచనిది. ఈ ౫ కాఁపుడుగంజిపేళ్లు.

* గవ్యం త్రిషు గవాం సర్వమ్-

గోరిదం గవ్యం. త్రి. గోసంబంధమైనది. ఆవు పాలు మొదలైనవియును, దాని యవయవములును.

* గోవి డ్గోమయ మస్త్రియామ్. ౫౦

గోః విట్ పురీషం గోవిట్. ష. సీ. గోమయంచ. అ. పు. ఆవుపేఁడ గోవిట్టు, గోమయమును. ఈ ౨ ఆవుపేఁడపేళ్లు.

* తత్తు శుష్కం కరీషోఽస్త్రీ-

కీర్యత ఇతి కరీషః. అ. పు. కౄవిక్షేపే. చల్లఁబడునది. ఎండినపేడపేరు. (ఏఱు పిడక.)

* దుగ్ధం క్షీరం పయ స్సమమ్,

దుహ్యతఇతిదుగ్ధం. దుహప్రపూరణే. పితుకఁబడునది. ఘస్యత

ఇతి క్షీరం. ఘస్ల్ అదనే. త్రాగఁబడునది. పీయతఇతిపయః. స. న. పా పానే. పానముచేయఁబడునది. ఈ 3 పాలపేళ్లు.

* పయస్య మాజ్య దధ్యాది-

పయసో వికారః పయస్యం - పాలయొక్కవికారము. నెయ్యి, పెరుఁగు, వెన్న, మజ్జిగ మొదలైనది.

* ద్రప్సం దధి ఘనేతరత్. ౫౧

ద్రవతీతి ద్రప్సం. ద్రు గతౌ. ద్రవరూపమైనది. నడిమి పెరుఁగు ఘన మనంబడును. మీఁది పెరుఁగు శర మనంబడును. ఇందులో ఘనము తప్పఁ దక్కినరెండువిధములును ద్రప్స మనంబడును. కొందఱు శర మనుదానినే ద్రప్సమని వాడెదరు.

* ఘృత మాజ్యం హవి స్సర్పిః-

జిఘ్ర్తీతి ఘృతం. ఘృక్షరణదీప్త్యోః. కరఁగునది. ౧. అంజనీయ మోదనాదౌసేచనీయ మిత్యాజ్యం. అంజూ వ్యక్తిమ్రక్షణకాంతిగతిషు. శ్లక్ష్ణం సేచనం - అన్నాదులయందుఁ బోయఁదగినది. ౨. హూయతఇతి హవిః. స. న. హు దానాదనయోః. వేల్వఁబడునది. 3. సర్పతీతి సర్పిః. సృప్ల్ గతౌ. వ్యాపించునది. ఈ ౪ నేతిపేళ్లు.

* నవనీతం నవోద్ధృతమ్,

నవా ద్దధ్నో నీతం నవనీతం; నవా ద్దధ్న ఉద్ధృతం నవోద్ధృతం. ణీఞ్ ప్రాపణే; హృఞ్ హరణే. నూతనమైన పెరుఁగువలనఁ దీయఁబడినది గనుక నవనీతము: నవోద్ధృతమును. ఈ ౨ వెన్న పేళ్లు.

* తత్తు హైయఙ్గవీనం యద్ధ్యో గోదోహోద్భవం ఘృతమ్. ౫౨

హ్యో గోదోహోద్భవం ఘృతం హయ్యంగవీనం - తొలినాఁటి పాలవలనఁ బుట్టినది హయ్యంగవీనము. తొలినాఁడు పితికినపాలవలనఁ బుట్టిన నేతిపేరు. వెన్న పేరు నని కొందఱు.

* దణ్డాహతం కాలశేయ మరిష్టమపి గోరసః,

దండేన మంథదండే నాహతం దండాహతం-కవ్వముచేతఁ జిలుకఁ బడునది. ౧. కలశ్యాం భవం కాలశేయం - కలశమందు బుట్టినది. ౨. నరిష్యతి నహినస్తి సర్వరోగజిత్వాదితి అరిష్టం. రిష హింసాయాం. సర్వ రోగహారమైనది గనుక మనుష్యుల నొప్పించనిది. 3. గోః రసః గోరసః.

గోసంబంధమైన రసము. ఈ ౪ మజ్జిగమాత్రమునకు పేళ్లు.

* తక్రం హ్యుదశ్వి న్మథితం పాదాంబ్వర్ధాంబు నిర్జలమ్. ౫3

తచ్యతే ఉదశ్విదపేక్షయా సంకుచ్యతఇతి తక్రం. తంచు సంకోచనే. ఉదశ్విత్తుకంటె నీళ్లచేత సంకోచింపఁబడునది. ౧. ఉదకేనశ్వయతి వర్ధతఇతి ఉదశ్విత్. త. న. టు ఓశ్విగతివృద్ధ్యోః. నీళ్లచేత వృద్ధిఁబొందునది. ౨. మథనమాత్రనిష్పన్నత్వా న్మథితం. మంథవిలోడనే. త్రచ్చిన మాత్రమున నైనది. 3. వరుసగా నాలవపాలు నీళ్లు గలసినమజ్జిగకును, సగము నీళ్లు గలసినమజ్జిగకును, నీళ్లు గలియనిమజ్జిగకును పేళ్లు.

* మణ్డం దధిభవం మస్తు-

మస్యతి పరిమణతీతి మస్తు. ఉ. న. మసపరిణామే. పులుసై పరిణమించునది. దధిభవం మండం - పెరుఁగుమీఁది తేట (పరక) పేరు. మీఁగడ యని కొందఱు.

* పీయూషోఽభినవం పయః,

పీయతేవత్సైరితి పీయూషః. పీఙ్ పానే. దూడలచేతఁ బానముచేయఁబడునది. ఈనినయేఁడుదినములలోని యావుపాలపేరు. జున్నుపాలు.

* అశనాయా బుభుక్షా క్షుత్-

అశనేచ్ఛా అశనాయా-అశనమందలి యిచ్ఛ అశనాయ. భోక్తుమిచ్ఛా బుభుక్షా-భోజనము చేయనిచ్ఛ బుభుక్ష. క్షుధ్యత్యనయాక్షుత్. ధ. సీ. క్షుధ బుభుక్షాయాం. దీనిచేత బుభుక్షితులౌదురు. ఈ 3 ఆఁకలిపేరు.

* గ్రాసస్తు కబళః పుమాన్. ౫౪

గ్రస్యతఇతి గ్రాసః. గ్రసు అదనే. భక్షింపఁబడునది. భక్షణసమయేకే తాలుని వలతఇతి కబళః. వలసంచలనే. భక్షణసమయమందు దౌడయందు కదలునది. ౧. గ్రాసశబ్దము కబళముయొక్క అర్థము గలది గనుక కబళార్థకము. రెండును పర్యాయములు. ఈ ౨ కడిపేరు.

* సపీతిః స్త్రీ తుల్యపానమ్-

సమానాపీతిః పానం సపీతిః. ఇ. సీ. పా పానే. సమానమైన పానము సపీతి. కూడి పానముచేయుటపేరు.

* సగ్ధిః స్త్రీ సహభోజనమ్,

సమానా జగ్ధిస్సగ్ధిః. ఇ. సీ. అద భక్షణే. సమానమైనభోజనము.

పా. సజగ్ధిః. పొత్తునఁ గుడుచుటకుఁగాని, ఒకబంతియందుఁ గుడుచుటకుఁ గాని పేరు.

* ఉదన్యా తు పిపాసా తృట్తర్షః.

ఉదకేచ్ఛా ఉదన్యా-ఉదకమందలియిచ్ఛ ఉదన్య. పాతు మిచ్ఛా పిపాసా. పా పానే. తర్షణం తృట్. ష. సీ. తర్షశ్చ. తృష పిపాసాయాం. పానముసేయు నిచ్ఛ పిపాస, తృట్టు, తర్షము. ఈ ౪ దప్పిపేళ్లు.

* జగ్ధిస్తు భోజనమ్. ౫౫

జేమనం లేప ఆహారో నిఘసో న్యాద ఇత్యపి,

అదనంజగ్ధిః ఇ. సీ. అదభక్షణే. భక్షించుట. ౧ భుక్తిః భోజనం. భుజపాలనాభ్యవహారయోః.౨.అదనంజేమనం. జముఅదనే-ఇత్యత్రజిమి రప్యూహ్యః. భక్షించుట భోజనము, జేమనము. లిప్యతే ఉపచీయతే దేహోఽనేనేతి లేపః. 3. లిపఉపదేహే. దీనిచేత దేహము వృద్ధిఁబొందును. పా. లేహః. ౪. ఆహరణ మాహారః. ఆఙ్పూర్వో "హృఞ్ హరణే" ఇతిధాతుర్భోజనే. భుజించుట ఆహారము. ౫. నితరా మదనం నిఘసః; న్యాదశ్చ. అదభక్షణే. మిక్కిలి భక్షించుట నిఘసము, న్యాదమును. ఈ ౭ భోజనముపేళ్లు.

* సౌహిత్యం తర్పణం తృప్తిః.

సుహిత స్సుతృప్త స్తస్య భావః సౌహిత్యం - సుహితుఁడనఁగా తృప్తుఁడు; వానియొక్క భావము. ౧. తృప్యతఇతి తర్పణం. తృప్తిశ్చ. ఇ. సీ. తృపప్రీణనే. తనియుట తర్పణము, తృప్తియును. ఈ 3 తనివిపేళ్లు.

* ఫేలా భుక్తసముజ్ఝితమ్. ౫౬

ఫేలతి భోజనా చ్చ్యలతీతి ఫేలా. ఫేలృగతౌ. భోజనమువలనఁ బాయునది. ఈ ౧ భోజనముచేయఁగా మిగిలినయెంగిలి పేరు.

* కామం ప్రకామం పర్యాప్తం నికామేష్టం యథేప్సితమ్,

కామ్యతే సర్వైరితికామం, ప్రకామం, నికామంచ.కముకాంతౌ. అందఱిచేత కోరఁబడునది కామము, ప్రకామము, నికామమును. పర్యాప్యతే ఇచ్ఛాయా అంతః సమ్యగాప్యతేఽనేనేతి పర్యాప్తం. ఆప్ఌవ్యాప్తౌ. దీనిచేత కోరిక తుదముట్టును.౪. ఇష్యత ఇతీష్టం.ఇషు ఇచ్ఛాయాం. ఇచ్ఛయింపఁబడునది. ౫. ఈప్సిత మనతిక్రాంతం యథేప్సితం - ఇష్టమైన

దాని నతిక్రమించనిది. న. అవ్య. ౬. తక్కినశబ్దములు తలుచుగా క్రియా విశేషణములు గనుక నపుంసకములు. ఈ ౬ యథేష్టమైనదానిపేళ్లు.

* గోపే గోపాల గోసంఖ్య గోధు గాభీర వల్లవాః. ౫౭

గాః పాతీతి గోపః; గాః పాలయతీతి గోపాలః. పా రక్షణే; పాల రక్షణే. ఆవులను రక్షించువాఁడు. ౧, ౨. గా స్సంచష్టే గోసంఖ్యః. చక్షిఙ్ వ్యక్తాయాం వాచి. ఆవులను విచారించువాఁడు. 3. గాః దోగ్ధీతి గోధుక్. హ. పు. దుహ ప్రపూరణే. ఆవులను బితుకువాఁడు. ౪. ఆసమంతాత్ భియం రాతీతి ఆభీరః. రా ఆదానే. అంతట భయము గలవాఁడు. ౫. గాః అభితః ఈరయతీతి ఆభీరః. ఈర ప్రేరణే. అంతట నావులఁ దోలువాఁడు. ౬. బత్ స్థైర్యం లునాతీతి లవః. బదః స్థైర్యస్య లవో వల్లవః. బద స్థైర్యే. లూఞ్ ఛేదనే. వబయోరభేదః. భయము నొంది మనస్స్థైర్యము వీడినవాఁడు. గోమహిష్యాదికం వలమానాః సంవృణ్వంతో వాంతి గచ్ఛంతీతి వల్లవాః. వల సంవరణే. వా గతిగంధనయోః. గోమహిష్యాదులను జుట్టుకొని పోవువాఁడు. ఈ ౬ గొల్లవానిపేళ్లు.

* గోమహిష్యాదికం పాదబన్ధనమ్.

పాదే బంధనమస్య పాదబంధనం - పాదమందు బంధనము గలది. యాదవం ధనమనుపాఠమందు గోమహిష్యాదికం ధనం యాదవం అని యోజన. యదూనామిదం యాదవం. యాదవులసంబంధమైనధనము. ఆవులు మొదలైనపసులపేరు.

* ద్వౌ గవీశ్వరే,

* గోమాన్ గోమీ.

గావ స్సన్త్యస్య గోమాన్. త. పు. గోమీ చ.న. పు. ఆవులు గలవాఁడు గనుక గోమంతుఁడు, గోమియును. ఈ ౨ ఆవులు గలవానిపేళ్లు.

* గోకులం తు గోధనం స్యా ద్గవాం వ్రజే. ౫౮

గవాం కులం సంఘాతః గోకులం, గోధనం చ - ఆవులయొక్క మంద గోకులము, గోధనమును. ఈ ౨ ఆవులమందపేళ్లు.

* త్రిష్వాశితం గవీనం త ద్గావో యత్రాశితాః పురా,

గావః ఆశితా అస్మిన్నితి ఆశితం. గవీనం చ. త్రి. అశ భోజనే.

ఆవులు దీనియందు ముందు మేపఁబడెను గనుక ఆశితము, గవీనము. 'గావో యత్రోషితాః పురా' అనుపాఠమందు ఆవులు ముందున్న స్థలము. అపుడు ఆసితం అని దంత్యసకారము. పూర్వ మావుల మేఁపిన చోటుపేళ్లు.

* ఉక్షా భద్రో బలీవర్ద ఋషభో వృషభో వృషః. ౫౯
అనడ్వాన్ సౌరభేయో గౌః-

ఉక్షతి రేత స్సించతీతి ఉక్షా. న. పు. ఉక్ష సేచనే. ఆవులయందు రేతస్సును విడుచునది. ౧. భన్దత ఇతి భద్రః. భది కల్యాణే. కల్యాణ స్వరూపమైనది. ౨. వలీః కంఠ ప్రదేశే వృణుతే స్వీకరోతీతి బలీవర్దః. వృఞ్ వరణే. వబయోరభేదః. కంఠమందు వళులు గలది. ౩. ఋషతి గాం ప్రతి గచ్ఛతీతి ఋషభః. ఋష గతౌ. ఆవునుగూర్చి పోవునది. ౪. వర్షతి రేతస్సించతీతి వృషభః, వృషశ్చ. వృషు సేచనే. రేతస్సును విడుచునది గనుక వృషభము, వృషము. ౫, ౬. అనో వహతీ త్యనడ్వాన్. హ. పు. బండిని వహించునది. ౩. సురభే రపత్యం సౌరభేయః-ఆవునకుఁ బుట్టినది. ౮. గచ్ఛతి సుచిరమితి గౌః. ఓ. పు. తిన్నగా నడచునది. ౯. అనడుహ్, సౌరభేయ గోశబ్దములు ఆవులకును పేళ్లు. అప్పుడు అనడుహీ, సౌరభేయీ అని యీకారాంతములుగా నుండును. గోశబ్దమునకు రూపము తుల్యము. ఈ ౯ ఎద్దుపేళ్లు.

* ఉక్ష్ణాం సంహతి రౌక్షకమ్,

ఉక్ష్ణాం సమూహః ఔక్షకం-ఎద్దులయొక్క సమూహము. ఈ ౧ ఎద్దులకదుపుపేరు.

* గవ్యా గోత్రా గవామ్-

గవాం సమూహః గవ్యా, గోత్రా చ - ఆవులయొక్క సమూహము గవ్య, గోత్రమును. ఈ ౨ ఆవులకదుపుపేళ్లు.

* వత్సధేన్వో ర్వాత్సక ధైనుకే. ౬౦

వత్సానాం సమూహో వాత్సకం - దూడలగుంపు. ధేనూనాం సమూహో ధైనుకం - లేఁగటియావులగుంపు. ఈ ౨ ను వరుసగా దూడలకదుపునకును, లేఁగటియావులకదుపునకును పేళ్లు.

* ఉక్షా మహా న్మహోక్ష స్స్యాత్-

మహాంశ్చాసౌ వుక్షా చ మహోక్షః - దొడ్డయెద్దు.

* వృద్ధోక్ష స్తు జరద్గవః,

వృద్ధశ్చాసౌ వుక్షా వృద్ధోక్షః; జరంశ్చాసౌ గౌశ్చ జరద్గవః-ముదిసినయెద్దు వృద్ధోక్షము, జరద్గవమును. ఈ ౨ ముసలియెద్దుపేళ్లు.

* ఉత్పన్న ఉక్షా జాతోక్షః-

జాతశ్చాసౌ వుక్షా చ జాతోక్షః - పుట్టినయెద్దు. మోయఁదగిన వయస్సు గలిగి బడుగుగొట్టని (చిక్కిపోని) కోడెపేళ్లు.

* సద్యో జాతస్తు తర్ణకః. ౬౧

తృణోతీతి తర్ణకః. తృణు అదనే. భక్షించునది. ౧. సద్యోజాతః- అప్పుడు పుట్టినదూడపేరు.

* శకృత్కరిస్తు వత్స స్స్యాత్-

శకృత్కరోతీతి శకృత్కరిః. ఇ. పు. డుకృఞ్ కరణే. పేఁడఁ బెట్టునది. ౧. ప్రథమే వయసి వసతీతి వత్సః. వస నివాసే. మొదటి వయస్సునం దుండునది. ఈ ౨ ఏఁడాదిలోనిదూడపేళ్లు.

* దమ్య వత్సతరౌ సమౌ,

దమనార్హో దమ్యః. దము దాంతౌ. శిక్షింపఁదగినది. ౧. ద్వితీయవయ స్తమత్వం ప్రాప్తో వత్సో వత్సతరః. రెండవవయస్సు అల్పముగాఁ గలిగినవత్సము. ఈ ౨ మోయుటకును,దున్నుటకును పనుపఁబుచఁదగినవయస్సు గలకోడెపేళ్లు.

* ఆర్షభ్య ష్షణ్డతాయోగ్యః-

ఋషభస్య ప్రకృతి రార్షభ్యః - ఋషభమునకు కారణమైనది. షండమనఁగా నాఁబోతు. ఈ ౧ ముందు ఆఁబోతు కాఁదగినకోడెపేరు.

* షణ్డో గోపతి రిట్చరః. ౬౨

సన్యతే ఉత్సృజ్యత ఇతి షండః. షణు దానే.విడువఁబడునది. ౧. గవాం పతివ ద్గర్భాధానకారిత్వాద్గోపతిః. ఇ. పు. ఆవులకు పతివలె గర్భాధానముఁ జేయునది. ౨. ఇషా స్వేచ్ఛయా చరతీతి ఇట్చరః-స్వేచ్ఛచేతఁ జరించునది. ఈ ౩ ఆఁబోతుపేళ్లు.

* స్కన్ధప్రదేశోఽస్య వహః-

వహత్యనేన శకటాదికమితి వహః. వహ ప్రాపణే. శకటాదులను

దీనిచేత వహించును. ఎద్దుమూఁపుపేరు.

* సాస్నా తు గళకమ్బళః,

సస్తీవ తిష్ఠతీతి సాస్నా. షస స్వప్నే. వ్యాపారము లేక నిద్ర పోవుదానివలె నుండునది. గళే కంబళవత్తిష్ఠతీతి గళకంబళః - మెడను కంబళివలె నుండునది. ఈ ౨ గంగడోలుపేళ్లు.

* స్యాన్నస్తితస్తు నస్యోతః-

నస్తా నాసికావయవవిశేషః, తస్మిన్ విద్ధో నస్తితః. నస్త యనఁగా ముక్కుదూలము; దానియందు గ్రుచ్చఁబడినది. ౧. నస్యే నాసికారంధ్రే ఊతః నస్యోతః - నస్యమనఁగా ముక్కురంధ్రము; అందుఁ గ్రుచ్చఁబడినది. ఈ ౨ ముక్కుత్రాడుగట్టినయెద్దుపేళ్లు.

* ప్రష్ఠవా డ్యుగపార్శ్వగః. ౬3

ప్రష్ఠం అగ్రగామినం వహతీతి ప్రష్ఠవాట్. హ. పు. వహ ప్రాపణే. ముందరియెద్దు ననుసరించిపోవునది. యుగపార్శ్వే గచ్ఛతీతి యుగపార్శ్వగః - కాఁడియొక్కపార్శ్వమందుఁ బోవునది. ౨. కాఁడి మోయు నెద్దులదాపున పనుపఱచుటకు గట్టినయెద్దుపేళ్లు.

* యుగాదీనాం తు వోఢారో యుగ్య ప్రాసఙ్గ్య శాకటాః,

యుగం వహతీతి యుగ్యః-కాఁడిమోయునది. ౧. ప్రాసంగం వహతీతి ప్రాసంగ్యః - తలకాఁడిమోయునది. ౨. శకటం వహతీతి శాకటః- బండిని లాగునది. ఈ 3 ను వరుసగా కాఁడిమోయునెద్దునకును, తలకాఁడిమోయు నెద్దునకును, బండినీడ్చు నెద్దునకును పేళ్లు.

* ఖన త్యనేన తదోఢాఽస్యేదం హాలిక సైరికౌ. ౬౪

హాలేన ఖనతి, హాలం వహతి, హాల స్యాయంవా హాలికః.౧. సీరేణ ఖనతి, సీరం వహతి, సీరస్యాయం వా సైరికః. ౨. హాలమనినను, సీరమనినను నాఁగేలు. ఆహాలసీరములచేతఁ దున్నువాఁడును, హాలసీరముల మోయువాఁడును,హాలసీరముల సంబంధమైనవాఁడును గనుక హాలికుఁడు. సైరికుఁడును. ఈ౨ ను నాఁగేలుచేత దున్నువానికిని, నాఁగేలు మోయు వానికిని, నాఁగేటి సంబంధమైన (వా) దానికిని పేళ్లు.

* ధూర్వహే ధుర్య ధౌరేయ ధురీణా స్సధురంధరాః,

ధురం వహతీతి ధూర్వహః. ౧. ధుర్యః, ౨. ధౌరేయః, 3. ధురీణః, ౪. ధురంధరశ్చ, ౫.వహ ప్రాపణే. భారమును వహించునది. ధూర్వహము, ధుర్యము, ధౌరేయము, ధురీణము, దురంధరము. ఈ ౫ బండి, నాఁగేలు మొదలైనభారమును వహించు నెద్దుమొదలగుదానిపేళ్లు.

* ఉభా వేకధురీ ణైకధురా వేకధురావహే. ౬౫

ఏకా చాసౌ ధూశ్చ ఏకధురా, ఏకధురాం వహతీతి ఏకధురీణః, ఏకధురః, ఏకధురావహశ్చ. ఒకభారమునే వహించునది గనుక ఏకధురీణము, ఏకధురము, ఏకధురావహమును. ఈ 3 బండి నాఁగేలు మొదలైన భారములలో నొక్కభారమునే మోయుదానిపేళ్లు.

* స తు సర్వధురీణో యో భద్రస్సర్వధురావహః,

సర్వధురాం వహతీతి సర్వధురీణః-సర్వమైనభారమును వహించునది. ౧ బండి నాఁగేలు మొదలైనసకలభారములను వహించునట్టియెద్దుపేరు.

* మాహేయీ సౌరభేయీ గౌ రుస్రా మాహా చ శృఙ్గిణీ. ౬౬

అర్జు న్యఘ్న్యా రోహిణీ స్యాత్-

మాహా గౌః, తస్యా అపత్యం మాహేయీ. ఈ. సీ. మాహ యనఁగా ఆవు. దానికి పుట్టినది. ౧. సురభే ర్గోత్రాపత్యం స్త్రీ సౌరభేయీ. ఈ. సీ. సురభి యనఁగా కామధేనువు; దానివంశమందుఁ బుట్టినది. ౨. గచ్ఛతి స్వస్థానమితిగౌః. ఓ. సీ. ఉనికిపట్టునకుఁ బోవునది. 3. వసత్యస్మిన్ క్షీరమితి ఉస్రా. వస నివాసే. దీనియందు పాలుండును. ౪. మహ్యత ఇతి మాహా. మహ పూజాయాం. పూజింపఁబడునది. ౫. శృంగయోగాత్ శృంగిణీ. ఈ. సీ. కొమ్ములు గలది. ౬. ప్రాయేణ ధవళత్వా దర్జునీ. ఈ. సీ. తఱుచుగా తెల్లనైయుండునది. ౭ నహన్యత ఇత్యఘ్న్యా. హన హింసాగత్యోః. హింసింపఁబడనిది. ౮. రోహిణీనక్షత్రవదభ్యుదయహేతుత్వాత్. రోహిణీ. ఈ. సీ. రోహిణీనక్షత్రమువలె శుభహేతువైనది. ఈ ౯ ఆవుపేళ్లు.

* ఉత్తమా గోషు నైచికీ,

నీచైః స్వరేణాపి చరతీతి నైచికీ. ఈ. సీ. చర గతిభక్షణయోః. సన్నపు టెలుఁగునఁ బిలిచినను వచ్చునది. గోషు ఉత్తమా. ఈ ౧ ఆవులలో చాల పాలుగలిగి మంచిలక్షణములు గలయావుపేరు.

* వర్ణాదిభేదా త్సంజ్ఞాస్సు శ్శబలీ ధవళాదయః. ౬౭

ఆయావర్ణభేదములవలన ఆవులును, ఆయాపేళ్లు గలవౌను. శబళ వర్ణత్వాత్ శబళీ-నానావర్ణములు గలది. ధవళత్వాత్ ధవళా- తెల్లని వన్నె గలది. ఆదిశబ్దమువలన ప్రమాణావయవభేదములవలనను, వామనికా, వక్రశృంగా అనునివి మొదలయినపేళ్లును గలుగును.

* ద్విహాయనీ ద్వివర్షా గౌః-

ద్వౌ హాయనౌ వయః ప్రమాణమస్యా ఇతి ద్విహాయనీ. ఈ. సీ. ద్వే వర్షే అస్యా ఇతి ద్వివర్షా - రెండేండ్లు గలిగినది గనుక ద్విహాయని, ద్వివర్షయును. ఈ ౨ రెండేండ్లవయస్సు గలయావుపేళ్లు.

* ఏకాబ్దా త్వేకహాయనీ,

ఏకోఽబ్దః ప్రమాణమస్యా ఇత్యేకాబ్దా, ఏకో హాయనః ప్రమాణమస్యా ఇత్యేకహాయనీ - ఒకయేఁడువయస్సు గలయావు ఏకాబ్ద, ఏకహాయనియును. ఈ ౨ ఏడాది వయస్సు గలయావుపేళ్లు.

* చతురబ్దా చతుర్హాయణీ-

చత్వారః అబ్దాః ప్రమాణ మస్యాః చతురబ్దా; చత్వారో హాయనాః ప్రమాణ మస్యాః చతుర్హాయణీ. ఈ. సీ. నాలుగేండ్లు ప్రమాణముగాఁ గలిగినది గనుక చతురబ్ద, చతుర్హాయణియును. ఈ ౨ నాలుగేండ్ల వయస్సు గలయావుపేళ్లు.

* ఏవం త్ర్యబ్దా త్రిహాయణీ. ౬౮

త్రయః అబ్దాః ప్రమాణమస్యా ఇతి త్ర్యబ్దా; త్రయో హాయనాః ప్రమాణ మస్యా ఇది త్రిహాయణీ.సీ.మూఁడేండ్లవయస్సు గలది గనుక త్ర్యబ్ద, త్రిహాయణియును. (ఈయర్థము ప్రతీ_ష్ఠ మందురు).

* వశా వన్ధ్యా-

వష్టి కామయతే వంధ్యాత్వాపగమహేతుభూత మౌషధమితి వశా. వశ కాంతౌ. గొడ్డుతనమును బోఁగొట్టునౌషధమును కోరునది. ౧. బధ్నాతి స్వగతదోషేణ గర్భమితి వంధ్యా. బంధ బంధనే. వబయోరభేదః. తనయం దుండుదోషముచేత గర్భమును బ్రతిబంధించునది. ఈ ౨ గొడ్డుటావుపేళ్లు.

అపతోకా తు స్రవద్గర్భా-

అపగతం తోకమపత్యమస్యా ఇత్యపతోకా-పోయినదూడగలది.

స్రవన్ గర్భో యస్యాస్సా స్రవద్గర్భా - జాఱిపోయిన గర్భపిండము గలది. దైవికమున నీచుకొనిపోయిన యావుపేళ్లు.

* అథ సంధినీ.

ఆక్రాన్తా వృషభేణ-

గర్భ స్సంధీయతేఽస్యామితి సంధినీ. ఈ. సీ. గర్భము దీనియందు ధరింపఁబడును. వెదయై యాఁబోతుచేత వెంటాడఁబడినయావుపేరు.

* అథ వేహద్గర్భోపఘాతినీ. ౬౯

గర్భోపఘాతం వహతీతి వేహత్. త. సీ. వహ ప్రాపణే. గర్భోపఘాతమును వహించునది. గర్భోపఘాతోఽస్యా స్తీతి గర్భోపఘాతినీ. సీ. గర్భోపఘాతము గలది. ఈ ౨ కట్టినతర్వాత నాఁబోతు పాఱఁగా నీచుకొన్నయావుపేళ్లు.

* కాల్యోపసర్యా ప్రజనే-

వృషభేణోపసర్తుం యోగ్యా ఉపసర్యా. సృగతౌ. ఆఁబోతుచేత వెంటాడఁదగినది. ప్రజనే=గర్భము ధరించుటయందు, కాల్యా=ప్రాప్తకాలము కలయావు. ఈ ౧ కట్టుటకు నీడువచ్చినయావుపేరు.

* ప్రష్ఠౌహీ బాలగర్భిణీ,

ప్రష్ఠ మగ్రగర్భం వహతీతి ప్రష్ఠౌహీ. వహప్రాపణే. ప్రథమగర్భమునువహించునది. పా. ప్రష్ఠౌహీ-బాల్యమందే తొలిచూలుపెయ్యపేరు.

* స్యా దచణ్డీ తు సుకరా-

న చండతే న కుప్యతీ త్యచండీ. ఈ. సీ. చడి కోపే. కోపించనిది. ౧. సుఖం కరోతీతి సుకరా. డు కృఞ్ కరణే. సుఖమును జేయునది. ఈ ౨ సాధువైన యావుపేళ్లు.

* బహుసూతిః పరేష్టుకా. ౭౦

బహ్వ్యస్సూతయః ప్రసవా యస్యాస్సా బహుసూతిః. ఇ. సీ. పెక్కు-ఈఁతలు గలది. ఉత్పన్నాపత్యేభ్యః పర మన్య దపత్య మిచ్ఛతీతి పరేష్టుకా - మునుపటిదూడలకంటె వేఱైనదూడ నిచ్ఛయించునది. ఈ ౨ పెక్కు-యీఁత లీనినయావుపేళ్లు.

* చిరసూతా బష్కయణీ-

చిరం సూతా చిరసూతా. షూఙ్ ప్రాణిప్రసవే. చాలకాలము

నకు ముం దీనినది. బష్కయ స్త్రైకహాయనో వత్స ఇతి శాకటాయనః; తద్యోగా ద్బష్కయణీ. ఈ. స్త్రీ. బష్కయ మనఁగా నేఁడాది దూడ; అది గలిగినది. ఈ ౨ తఱపియావుపేళ్లు.

* ధేను స్స్యా న్నవసూతికా,

ధయ త్యేనాం వత్స ఇతి ధేనుః. ఉ. స్త్రీ. ధేట్ పానే. దూడ దీనిచన్నుఁ గుడుచును. ౧. నవం సూతా నవసూతికా- క్రొత్తగా నీని నది. ఈ ౨ లేఁగటియావుపేళ్లు.

* సువ్రతా సుఖసందోహ్యా-

సుష్ఠు వ్రతం శీల మస్యా ఇతి సువ్రతా-మంచిస్వభావము గలది. సుఖేన సందోహ్యా సుఖసందోహ్యా. దుహ ప్రపూరణే. సులభముగాఁ బితుకఁదగినది. సులభముగాఁ బితుకనిచ్చునావుపేళ్లు.

* పీనోధ్నీ పీవర స్తనీ. ౭౧

పీన మూధో యస్యాస్సా పీనోధ్నీ. ఈ. స్త్రీ. పెద్దపాదుగు గలది. పీవరాః స్తనాః యస్యాస్సా పీవర స్తనీ. ఈ. స్త్రీ. పెద్ద చన్ను గలది. ఈ ౨ పెద్దపాదుగు గలయావుపేళ్లు.

* ద్రోణక్షీరా ద్రోణదుఘా-

ద్రోణపరిమితం క్షీరమస్యా ఇతి ద్రోణక్షీరా- ఇద్దుము పాలు గలది. ౧. ద్రోణపరిమితం క్షీరం దోగ్ధీతి ద్రోణదుఘా. దుహ ప్రపూరణే. ఇద్దుముపాలు పితుకునది. ఈ ౨ ఇద్దుముపాలు పిండునావుపేళ్లు.

* ధేనుష్యా బన్ధకే స్థితా,

ధేనురేవ ధేనుష్యా; ధేనవే ధేనుష్య. ఈ ౧ బంధకే స్థితా= కుదువలో నున్నయావువేరు.

* సమాంసమీనా సా యైవ ప్రతివర్షం ప్రసూయతే. ౭౨

సమాయాం సమాయాం విజాయత ఇతి సమాంసమీనా-ఏఁటేఁటను ఈనునది. యా ప్రతివర్షం ప్రసూయతే సా=ఏది యేఁటేఁట నీను నో అది. ఈ ౧ ఏఁటేఁట నీనునట్టియావుపేళ్లు.

* ఊధ స్తు క్లీబ మాపీనమ్-

ఉనత్తి క్షీరేణేతి ఊధః. స. న. ఉందీ క్లేదనే. పాలచేత తడుపు నది. ఆప్యాయతే క్షీరేణే త్యాపీనం. ఓ ప్యాయీ వృద్ధౌ. పాలచేత

నిండియుండునది. ఈ ౨ పొదుగుపేళ్లు.

* సమౌ శివక కీలకౌ,

దాష్ట్యశమనేన శివకరత్వాత్ శివకః - పసులదుష్టత్వమును మాన్పుటవలన శుభకరమైనది. కీల్యతే పశ్వాదిక మత్రేతి కీలకః. కీల బంధనే. పసులు దీనియందుఁ గట్టఁబడును. ఈ ౨ పసులఁ గట్టుకొయ్య పేళ్లు. గూటము.

* న పుంసి దామ సందానమ్-

ద్యతి పశుదార్ష్ట్య మితి దామ. న. స్న. దో అవఖండనే. పసుల పొగరుబోతుతనమును బోఁగొట్టునది. సందీయతే బధ్యంతే అనేనేతి సందానం. డు దాఞ్ దానే. సంపూర్వో బంధనార్థః. దీనిచేతఁ గట్టఁబడును. ఈ ౨ ఉఱ్ఱుకట్టు (దాయఁగట్టు) త్రాడుపేళ్లు.

* పశురజ్జుస్తు దామనీ. ౭౩

బహుదామయోగాత్ దామనీ - పెక్కుతలుగులు గలది. పా. పశురజ్జుస్తు బంధనీ - పసులఁగట్టుదామెనపేరు.

* వైశాఖ మన్థ మన్థాన మన్థానో మన్థదణ్డకే,

విశాఖాయాం భవో వైశాఖః - విశాఖయందుఁ బుట్టినది. విశాఖస్య శాఖా స్యాయమితి వైశాఖః - కొమ్మసంబంధమైనది. ౧. మథ్యతే అనేనేతి మంథః, మంథానః. అ. పు. మంథాశ్చ. న. పు. మంథ విలోడనే. దీనిచేత మథింపఁబడును. ౨, ౩, ౪. మంథనార్థం దండః మంథదండకః-మంథనార్థమైనదండము. ఈ ౫ కవ్వముపేళ్లు.

* కుటరో దణ్డవిష్కమ్భ-

కుటతి భ్రమత్యనేన మంథదండ ఇతి కుటరః. కుట కౌటిల్యే. దీనిచేత కవ్వము తిరుగును. పా. కుఠరః. దండం విష్కభ్నాతీతి దండవిష్కంభః. స్కమ్భు రోధనే. కవ్వమును నిలుపునది. ఈ ౨ తరికంబముపేళ్లు.

* మన్థనీ గర్గరీ సమే. ౭౪

మథ్యతేఽస్యామితి మన్థనీ. ఈ. స్త్రీ. మంథ విలోడనే. దీనియందు పెరుఁగు ద్రచ్చఁబడును. గిరతి దధీతి గర్గరీ. గౄ నిగరణే. తనలో పెరుఁగు నణఁచుకొనునది. ఈ ౨ పెరుఁగుద్రచ్చుకడవపేళ్లు.

* ఉష్ట్రే క్రమేళక మయ మహాఙ్గాః-

ఉష్యతే సదా ఆతపేనేతి ఉష్ట్రః. ఉష దాహే. ఎల్లప్పుడు నెండచే దపింపఁబడునది. క్రమైః ఏళతీతి క్రమేళకః. ఇళ గతౌ. పాదవిక్షేపములచేతఁ బోవునది. మయతి దూరం గచ్ఛతీతి మయః. మయ గతౌ. దూరముగాఁ బోవునది. మహాన్త్యఙ్గా న్యస్యేతి మహాఙ్గః - ఘనమైన అంగములు గలది. ఈ ౪ లొటిపిటపేళ్లు. ఒంటె.

* కరభ శ్శిశుః,

కిరతి విక్షిపతి ధూళి మితి కరభః. కౄ విక్షేపే. ధూళిని జల్లునది. కం శిరః రభతే ఉన్నమయతీతి వా కరభః. రభ రాభస్యే. తల యెత్తుకొని యుండునది. ఈ ౧ లొటిపిటపిల్ల పేరు.

* కరభా స్స్యు శ్శృఙ్ఖలకా దారవైః పాదబన్ధనైః. ౨౫

శృంఖలం బంధన మేషా మితి శృంఖలకాః - మ్రానిసంకెలలు బందములుగాఁ గలవి. ఈ ౧ కాళ్లయందు మ్రానిబందము గలయొంటె పిల్ల పేరు.

* అజా ఛాగీ-

అజతీ త్యజా. అజ గతిక్షేపణయోః. తిరుగునది. ఛ్యతి రోగానితి ఛాగీ. ఈ. సీ. ఛో ఛేదనే. రోగములఁ జెఱుచునది. మేఁకపేళ్లు.

* తుభ చ్ఛాగ బస్త చ్ఛగలకా అజే,

తోభతే హినస్తి పర్ణానీతి తుభః. తుభ హింసాయాం. భక్షణార్థమై ఆకులను బీడించునది. ౧. ఛాగ ఛగలశబ్దములకు ఛాగీశబ్దమువలె వ్యుత్పత్తి. బస్త్యతే హింస్యత ఇతి బస్తః. బస్త అర్దనే. హింసింపఁబడునది. 3. అజశబ్దమునకు అజాశబ్దమువలె వ్యుత్పత్తి. ఈ ౪ మేఁకపోతుపేళ్లు.

* మేణ్ఢోరభ్రోరణోర్ణాయు మేషవృష్ణయ ఏడకే. ౨౬

మేహతి రేత స్సిఞ్చతీతి మేణ్ఢః. పా. మేఢ్రః. మిహ సేచనే. రేతస్సును విడుచునది. ౧. ఉరో భ్రమయతీ త్యురభ్రః. భ్రము చలనే. ఉరమును ద్రిప్పునది. ౨. ఉచ్చైః రణ త్యురణః. రణ శబ్దే. బిగ్గరగా మొరఁ బెట్టునది. 3. ఊర్ణా మేషరోమ తదస్యాస్తీతి ఊర్ణాయుః. ఉ. పు. ఊర్ణ యనఁగా గొఱ్ఱెవెండ్రుకలు; అవి గలిగినది. ౪. మిషతి స్పర్ధత ఇతి మేషః. మిష స్పర్ధాయాం. ఎదటిపొట్టేలితోఁ బోరునది. ౫. వర్షతి

రేత ఇతి వృష్ణిః. వృషు సేచనే. రేతస్సును వర్షించునది. ౬. ఇలతి గచ్ఛతీ త్యేడకః. ఇల గతౌ. సంచరించునది. ఈ ౭ గొఱ్ఱెపేళ్లు.

* ఉష్ట్రోరభ్రాజబృన్దే స్యాదౌష్ట్రకౌరభ్రకాజకమ్,

ఉష్ట్రాణాం సమూహః ఔష్ట్రకం - లొటిపిటలయొక్క సమూహము. ఉరభ్రాణాం సమూహః ఔరభ్రకం - గొఱ్ఱెలయొక్క సమూహము. అజానాం సమూహః ఆజకం - మేఁకలయొక్క సమూహము. ఈ 3 ను వరుసగా లొటిపిటలయొక్కయు, గొఱ్ఱెలయొక్కయు, మేఁకలయొక్కయు సమూహములకు పేళ్లు.

* చక్రీవన్తస్తు బాలేయా రాసభా గర్దభాః ఖరాః. ౨౭

చక్రం సమూహ స్తద్వంతః చక్రీవంతః. త. పు. గుంపై యుండునవి. ౧. బాలేభ్యో వత్సేభ్యోహితాః బాలేయాః- తమపిల్లలకుహితములైనవి. ౨. రాసంతే ఉచ్చైరితి రాసభాః. రాసృశబ్దే 3.గర్దంత్యుచ్చైరితి గర్దభాః. గర్ద శబ్దే.౪. బెట్టిగా మొఱపెట్టునవి కనుక రాసభములు, గర్దభములును. ఖం ముఖాంతర్వర్తి మహదాకాశ మేషామస్తీతి ఖరాః-పెద్ద నోళ్లుగలుగుటచేత ముఖములో గొప్పబయలుగలవి. ఈ౫ గాడిదలపేళ్లు.

* వైదేహక స్సార్థవాహో నైగమో వాణిజో వణిక్,

పణ్యాజీవోఽప్యాపణికః క్రయవిక్రయకశ్చ సః. ౨౮

విదేహస్య రాజ్ఞశ్శిష్యః వైదేహకః. వసిష్ఠుఁడు నిమియనురాజును ఋత్విజ్నిమిత్తమై విదేహుండవు గమ్మని శపించఁగా నారాజు విదేహుండను పేరుగలవాఁడై వణిక్శాస్త్రమును జేసెను. ఆశాస్త్రమును జదివి, ఆ విదేహునికి శిష్యులైరి గనుక వైదేహకులు. సార్థం వణిక్సంఘాతం వహతి దేశాంతరం ప్రాపయతీతి సార్థవాహః. వహప్రాపణే. బేరులమూఁకను దేశాంతరమును జేర్చువాఁడు. నిగమః పత్తనం తత్రభవో నైగమః-పట్టణమునం దుండువాఁడు. 3. పణతే వ్యవహరతీతి వణిక్. జ. పు పణ వ్యవహారే స్తుతౌ చ. బేరమాడువాఁడు. వణిగేవ వాణిజః. వణిజుఁడే వాణిజుఁడు. ౪, ౫. పణ్యేన ఆజీవతీతి పణ్యాజీవః. జీవ ప్రాణధారణే. అంగడిసరకుచేత బ్రతుకువాఁడు. ౬. ఆపణత ఇత్యాపణికః. పణ వ్యవహారే స్తుతౌ చ. బేరమాడువాఁడు. ౭. క్రయవిక్రయాభ్యాం జీవతీతి క్రయవిక్రయకః-క్రయవిక్రయములచేత బ్రతుకువాఁడు. ఈ ౮ వర్తకునిపేళ్లు.

* విక్రేతా స్యా ద్విక్రయికః-

విక్రీణాతీతి విక్రేతా. ఋ. పు. డు క్రీఞ్ ద్రవ్యవినిమయే- అమ్మువాఁడు. విక్రయేణ జీవతీతి విక్రయికః - అమ్మకముచేత బ్రతుకు వాఁడు. ఈ ౨ వస్తువుల అమ్మువానిపేళ్లు.

* క్రాయకః క్రయిక స్సమౌ,

క్రీణాతీతి క్రాయకః, క్రయికశ్చ - కొనువాఁడు గనుక క్రాయ కుఁడు, క్రయికుఁడును. ఈ ౨ కొనువానిపేళ్లు.

* వాణిజ్యం తు వణిజ్యా స్యాత్-

వణిజః కర్మ వాణిజ్యం, వణిజ్యా చ - వణిజులయొక్క కృత్యము వాణిజ్యము, వణిజ్యయును. ఈ ౨ వర్తకముపేళ్లు. బేరము.

* మూల్యం వస్నోఽప్యవక్రయః. ౨౯

మూలేన అనామ్య మనభిభవనీయం మూల్యం - మొదటిసొమ్ము చేత క్రిందుపడనిది. వసత్యనేన వణ్యాదికమితి వస్నః. పు. న. వస నివాసే. దీనిచేత పణ్యమైనవస్తువు నిలుచును. అవక్రీయతే అనేనే త్యవ క్రయః. డు క్రీఞ్ ద్రవ్యవినిమయే. దీనిచేత పదార్థము కొనఁబడును. ఈ 3 వెలపేళ్లు.

* నీవీ పరిపణో మూలధనమ్-

నితరాం వీయత ఇతి నీవీ. ఈ. స్త్రీ. వ్యేఞ్ సంవరణే. మిక్కిలి రక్షింపఁబడునది. ౧. పరిపణ్యతే లాభార్థం ప్రయుజ్యత ఇతి పరిపణః. పణవ్యవహారే స్తుతౌ చ. లాభార్థమై వ్యవహరింపఁబడునది. ౨. మూలం చ తత్ ధనం చ మూలధనం- మొదటిసొమ్ము. ఈ 3 మొదలిసొమ్ముపేళ్లు.

* లాభోఽధికం ఫలమ్,

లభ్యతే అధికత్వేనేతి లాభః. డు లభష్ ప్రాప్తౌ. అధికముగా పొందఁబడునది. ౧. అధ్యారూఢం అధికం - పెట్టిన సొమ్మును మించి వచ్చినది. ౨. ఫలతీతి ఫలం. ఫల నిష్పత్తౌ. లాభించునది. ఈ3 బేర మాడఁగా మిగిలిన సొమ్ముపేళ్లు.

* పరిదానం పరీవర్తో నైమేయ నిమయావపి. ౩౦

పరివృత్య దానం పరిదానం. డు దాఞ్ దానే. పరివర్తనము చేత నిచ్చుట. పా. ప్రతిదానం. ౧. పరివర్తనం పరీవర్తః. వృతు వర్తనే.

మార్చుకొనుట. ౨. నిమాతుం యోగ్యో నిమేయః. తత్ర భవో నైమే యః. మేఙ్ ప్రణిదానే. మార్చుకొనఁదగినవస్తువు నిమేయము; దాని యందుఁ బుట్టినది. 3. నిమయనం నిమయః. డు మిఞ్ ప్రక్షేపణే. ఒక వస్తువును బుచ్చుకొని మఱియొకవస్తువు నిచ్చుట. ఈ ౪ ఒకపదార్థము నిచ్చి మఱియొకపదార్థమును మార్చుకొనుటపేళ్లు.

* పుమా నుపనిధి ర్న్యాసః-

ఉప సమీపే నిధాన ముపనిధిః. ఇ. పు. డు ధాఞ్ ధారణపోష ణయోః. ఒకనియొద్ద పెట్టుట ఉపనిధి. న్యసనం న్యాసః. అసు క్షేపణే. పెట్టుట న్యాసము. ఈ ౨ దాఁచఁబెట్టుటపేళ్లు.

* ప్రతిదానం తదర్పణమ్,

ప్రత్యర్పణం ప్రతిదానం. డు దాఞ్ దానే. మరల నిచ్చుట ప్రతి దానము. ఈ ౧ దాఁచఁబెట్టినవస్తువును మరల నిచ్చుటపేరు.

* క్రయే ప్రసారితం క్రయ్యమ్-

క్రయార్థం ప్రసారితం క్రయ్యం. డు క్రీఞ్ ద్రవ్యవినిమయే. అమ్ముటకై పెట్టఁబడినది. ఈ ౧ అమ్ముటకై మళిగలోఁ బెట్టినసరకుపేరు.

* క్రేయం క్రేతవ్యమాత్రకే. ౩౧

క్రేతుం యోగ్యం క్రేయం. డు క్రీఞ్ ద్రవ్యవినిమయే. అమ్మఁ దగినది. ఈ౧ కొనుట కుపచరించఁబడని కొనఁదగినవస్తుమాత్రమునకుపేరు.

* విక్రేయం పణితవ్యం చ పణ్యమ్-

విక్రేతుం యోగ్యం విక్రేయం - అమ్మఁదగినది. ౧. పణితుం వ్యవ హర్తుం యోగ్యం పణితవ్యం; పణ్యం చ. పణ వ్యవహారే స్తుతౌ. వ్యవహ రించఁదగినది పణితవ్యము, పణ్యమును. ఈ 3 అమ్మఁదగినవస్తువుపేళ్లు.

* క్రయ్యాదయ స్త్రిషు,

క్రయ్యశబ్దము మొదలు పణ్యశబ్దమువఱకు నుండు శబ్దములు మూఁడులింగములయందును వర్తించును.

* క్లీబే సత్యాపనం సత్యంకారస్సత్యాకృతి స్స్త్రియామ్. ౩౨

సత్యస్య కరణం సత్యాపనం, సత్యంకారః, సత్యాకృతిశ్చ. ఇ. స్త్రీ. ప. త్రి. సత్యముసేయుట సత్యాపనము, సత్యంకారము, సత్యాకృతి యును. గట్టిగా నొకవస్తువు నమ్మెద నని గాని కొనియెద నని గాని

దృఢముగా వెళ్లనాడుటవేళ్లు. సంచకరువు నిచ్చుట.

* విపణో విక్రయః-

విపణనం విపణః; విక్రయణనం విక్రయః. పణ వ్యవహారే స్తుతౌ. డుక్రీఞ్ ద్రవ్యవినిమయే.అమ్ముటవిపణము, విక్రయము.ఈ-అమ్ముట వేళ్లు.

* సంఖ్యా స్సంఖ్యేయే హ్యాదశ త్రిషు,

ఆదశ దశశ్రుతిపర్యంతం అష్టాదశభ్య ఇతి యావత్. ఏకాది సంఖ్యాశబ్దాః సంఖ్యేయే వస్తుని వర్తమానా స్త్రిషు. ఏతేషాం సంఖ్యాసంఖ్యేయయోః స్సామానాధికరణ్యం భవతి. యథాః- ఏకో బ్రాహ్మణ ఇత్యాది. ఆ దశ=దశశబ్దశ్రుతిపర్యంతము. అనఁగా ఏకశబ్దము మొదలు అష్టాదశశబ్దపర్యంతము లైనసంఖ్యావాచకశబ్దములు, లెక్కపెట్టఁదగిన వస్తువునందే వర్తించును. ఆ లెక్కపెట్టఁదగిన వస్తువు ఏలింగము గలదో ఆలింగముగల వౌను గనుక, మూఁడులింగముల యందు వర్తించును. "ఏకోబ్రాహ్మణః. ఏకా స్త్రీ. ఏకం బ్రాహ్మణకులం. అష్టాదశ బ్రాహ్మణాః. అష్టాదశ స్త్రియః. అష్టాదశ బ్రాహ్మణకులాని" అని యీలాగున తక్కినశబ్దము లూహ్యంబులు.

* వింశత్యాద్యాస్సదైకత్వే సర్వాస్సంఖ్యేయసంఖ్యయోః. ౮౩

వింశతిశబ్దేన ఏకోనవింశతిశబ్దోఽపిజ్ఞేయః. వింశత్యాద్యాః ఏకోనవింశత్యాద్యాః సర్వా స్సంఖ్యాః సఖ్యేయసంఖ్యయోః-సంఖ్యేయేషు బహుషు ఘటాదిషు సంఖ్యాయాం చ వర్తమానా అపి సతః ఏకత్వే ఏకవచనే వర్తంతే = ఏకోనవింశతిశబ్దము మొదలు కడమ సంఖ్యావాచకశబ్దము లన్నియు సంఖ్యయందును, సంఖ్యేయము లైనవస్తువుల యందుసువర్తించును. అపుడాశబ్దములు బహువస్తువులఁ జెప్పునవియైనను ఏకవచనాంతము లైయుండును. ఉదా.—వింశతి ర్గావః; గవాంవింశతిః.

* సంఖ్యార్థే ద్విబహుత్వే స్తః-

యదా సంఖ్యార్థే సంఖ్యాంతరస్య అభిధేయే వింశత్యాదయో వర్తంతే; తదా ద్వివచనబహువచనే స్తః - వింశత్యాదులు సంఖ్యాంతరమునకు వాచ్యములైనప్పుడు ద్వివచన బహువచనాంతములు నగును. 'గవాంద్వే వింశతీ, గవాం తిస్రో వింశతయః' అని యుదాహరణములు.

* తాసు చానవతేః స్త్రియః,

తాసు వింశత్యాదిషు ఆనవతేః నవతిం వ్యాప్య వింశత్యాదయో నవతిశబ్దాంతాః భిన్నలింగేన సమానాధికరణా అపి స్త్రియః స్త్రీలింగాః. వింశత్యా పురుషైరిత్యాది. ఆవింశత్యాదులయందు నవతిశబ్దపర్యంతమైనవింశతి త్రింశ చ్చత్వారింశ త్పంచాశ త్షష్టి సప్తత్యశీతి నవతిశబ్దములు భిన్నలింగములు. విశేష్యము లైనప్పుడును స్త్రీలింగములే. 'వింశత్యాపురుషైః, వింశత్యా స్త్రీభిః, వింశత్యా బ్రాహ్మకులైః' అని యుదాహరణములు.

* పఙ్క్తేశ్శతసహస్రాది క్రమా ద్దశగుణో త్తరమ్. ౮౪

పఙ్క్తిశబ్దేన దశసంఖ్యోచ్యతే. పఙ్క్తేః ప్రభృతి దశగుణోత్తరం క్రమేణ శతసహస్రాది. తద్యథా—దశ దశగుణం శతం. శతం దశగుణం సహస్రం. సహస్రం దశగుణ మయుత మిత్యాది. పఙ్క్తి యనఁగా పది. పది మొదలుకొని పదింట గుణించిన శతము, సహస్రము మొదలైనసంఖ్య లగును. పదిపదులు శతము. పదిశతములు సహస్రము. పదిసహస్రములు అయుతము. పది అయుతములు లక్ష అని.

* పౌతవం ద్రువయం పాయ్యమితి మానార్థకం త్రయమ్,

స్వర్ణాదులు తూఁచుటకును వస్త్రాదులు కొలుచుటకును ధాన్యాదులు కొలుచుటకును సాధనములైన తులా,హస్త, ప్రస్థాదులకు సామాన్యముగా మానశబ్దము వాచకము. ఆయర్థమునందు పౌతవశబ్దము మొదలు 3 శబ్దములును వర్తించును. పునాతి ధాన్యాదిమానం శోధయతీతిపోతుః, తస్యేదం పౌతవం. పూఞ్ పవనే. ధాన్యాదిమానములను శోధించువాఁడు గనుక పోతు వనఁగా నధికారి (కొలగాఁడు); వాని సంబంధమైనది పౌతవము. పా. యౌతవం. ద్రోర్వృక్షస్య వికారః ద్రువయం-వృక్షవికారము. మీయతే అనేనేతిపాయ్యం.మాఙ్ మానే. దీనిచేత కొలువఁబడును.

* మానం తులాఙ్గులి ప్రస్థైః-

ఆమానము త్రాసు, అంగుళము, తూము మొదలైన వానిచేత మూఁడువిధములై యుండును. తులాదులు ఉన్మానము; అంగుళ్యాదులు ప్రమాణము; ప్రస్థాదులు పరిమాణము అని చెప్పఁబడును. "ఊర్ధ్వ. మానం కిలోన్మానం పరిమాణం తు సర్వతః, ఆయామస్తు ప్రమాణం

స్యా త్సంఖ్యా బాహ్యా తు సర్వతః" అని.

* గుఞ్జాః పఞ్చాద్యమాషకః. ౮౫

మాషాకృతిత్వా న్మాషకః, ఆద్యశ్చాసౌ మాషకశ్చ ఆద్యమాషకః-మాషాకారమైనది గనుక మాషకము, శాస్త్రీయము గనుక ప్రథమమైనమాషకము. ఆద్యమాషకశబ్దము వెండి గాక తక్కిన అయిదు గురిగింజలయెత్తు గలబంగారు మొదలయినదానిపేళ్లు.

* తే షోడశాక్షః కర్షోఽస్త్రీ-

అక్ష్ణోతి వ్యాప్నోతీ త్యక్షః. అక్షూ వ్యాప్తౌ. తూఁచునట్టివస్తువులయందు వ్యాపించునది. కర్షతీతి కర్షః. అ. ప్సు. కృష విలేఖనే. తూఁచఁదగినవస్తువులను నిష్కర్షించునది. ఈ ౧౬ పదునాఱుమాషముల యెత్తు గలదానిపేరు.

* పలం కర్షచతుష్టయమ్,

పలతి తులాకోటిం గచ్ఛతీతి పలం. పల గతౌ. త్రాసును బొందునది. నాలుగు కర్షములయెత్తు గలదానిపేరు.

* సువర్ణబిస్తౌ హేమ్నోఽక్షే-

సువర్ణమత్రాస్తీతి సువర్ణః-సువర్ణము దీనియందుఁ గలదు. బిస్యతి తులాకోటిం నీచైః ప్రేరయతీతి బిస్తః. బిసప్రేరణే. త్రాసును క్రిందికి వంచునది. పా. విస్తః. అక్షమెత్తుబంగారుపేళ్లు.

* కురుబిస్తస్తు తత్పలే. ౮౬

కురుదేశే బిస్త ఇతి ప్రసిద్ధత్వాత్ కురుబిస్తః-కురుదేశమందు బిస్తమని ప్రసిద్ధమైనది. పా. కురువిస్తః. ౧ పలమెత్తుబంగారముపేరు.

* తులా స్త్రియాం పలశతమ్.

తుల్యత ఇతి తులా. తుల ఉన్మానే. తూఁచఁబడునది. నూఱుపలములయెత్తు గలదానిపేరు.

* భార స్స్యా ద్వింశతి స్తులాః,

భ్రియత ఇతి భారః. భృఞ్ భరణే. మనుష్యులచేత భరింపఁబడునది. భరశబ్దంబును గలదు. "భరోఽతిశయభారయోః" అని రుద్రుఁడు. ఇరువదితులములయెత్తు గలదానిపేరు.

* ఆచితో దశ భారా స్స్యుః-

ఆ చీయతే రాశీక్రియత ఇతి ఆచితః. ప్సు. చిఞ్ చయనే. రాశిగాఁ గూర్చఁబడునది ఆచిత మనంబడును. పదిబారువులపేరు.

* శాకటో భార ఆచితః. ౮౭

శకటేన ఊహ్యతే శాకటః - బండిచే మోయఁదగినది. ఆచితః = ప్రోవుచేయఁబడిన, భారః=బరువు, బండిచేత మోయఁదగిన బరువుపేరు.

* కార్షాపణః కార్షిక స్స్యాత్-

"ద్వే కృష్ణలే సమధృతే విజ్ఞేయో రూప్యమాషకః" అను మనువచనప్రకారమున రెండుగురిగింజలయెత్తుగల వెండి మాషక మనంబడును. పదియాఱుమాషకములయెత్తు కర్షకము. కర్షమెత్తు గలవెండిచేతఁ జేయఁబడినటంకమందు కార్షాపణ కార్షికశబ్దములు వర్తించును. కర్షసంబంధినా రూప్యేణ పణ్యతే వ్యవహ్రియత ఇతి కార్షాపణః. పణ వ్యవహారే స్తుతౌ. కర్షమెత్తు వెండిచేత వ్యవహరింపఁబడునది. కర్షః ప్రమాణమస్య కార్షికః-కర్షమెత్తుప్రమాణముగలది.

* కార్షికే తామ్రికే పణః,

పణ్యతే వ్యవహ్రియత ఇతి పణః. పణ వ్యవహారే స్తుతౌ. వ్యవహరింపఁబడునది. కర్షమెత్తు రాగిముద్ర పేరు.

* అస్త్రియా మాఢక ద్రోణౌ ఖారీవాహో నికుఞ్చకః. ౮౮

కుడవః ప్రస్థ ఇత్యాద్యాః పరిమాణార్థకాః పృథక్,

ఆ సమంతాత్ ఢౌకతే గచ్ఛతీ త్యాఢకః. ఢౌకృ గత్యాం. తిర్యగూర్ధ్వాకారముగా నంతట వ్యాపించియుండునది. తూము. ద్రవతి ధాన్యపరిమాణాయ సర్వతో గచ్ఛతీతి ద్రోణః. ద్రు గతౌ. ధాన్యమును గొలుచుకొఱకు నన్నిదిక్కులఁ బోవునది. నలుతుము. (ఇది తూమునకు లోపల ఇద్దుమునకుఁ గూడ పేరు.) ఖం మహదాకాశ మస్యా ఇతి ఖారీ. లోపల మిక్కిలి బయలుగలది. పుట్టి. వహతి ధాన్యాదిక మితివాహః. వహ ప్రాపనే. ధాన్యాదులను వహించునది. ఇరువదిపుట్లు. నికుంచత్యల్పీభవతీతి నికుంచకః. కుంచ గతికౌటిల్యాల్పీభావయోః. కొంచెమైనది. సోల. కుల్యతే సంస్త్యాయతే ధాన్యమితి కుడువః. పా. కుడుపః. కుల సంస్త్యానే. దీనియందు ధాన్యము కూర్చఁబడును. మానెడు. ప్రతిష్ఠతే ధాన్యమత్రేతి ప్రస్థః. ష్ఠా గతినివృత్తౌ. దీనియందు ధాన్యముండును. లడయోరభేదః.

కుంచెడు. ఆదిశబ్దమువలన మానప్రవర్తికాదులు గ్రహింపఁబడును. ఆఢకాదిశబ్దములకు ఆయాదేశములకుఁ దగినట్లు సంజ్ఞను గలిగియుండును. వరుసగా తూమెడు, నలుతుము, పుట్టెడు, ఇరువదిపుట్లు, సోలెడు, మానెడు, కుంచెడు. ఈకొలతలకుపేళ్లు.

* భాగ స్తురీయః పాద స్స్యాత్-

పద్యత ఇతి పాదః-విభాగమును బొందునది. ౧. నాలవపాలుపేరు.

* అంశ భాగౌ తు వణ్టకః. ౮౯

అశ్యత ఇ త్యంశః. అంశ విభాగే. విభజింపఁబడునది. ౧. భజ్యతే క్రమేణేతి భాగః. భజసేవాయాం. క్రమముగా పొందఁబడునది ౨.వంట్యతే విభజ్యత ఇతి వంటకః. వటివిభాజనే. విభజింపఁబడునది. ఈ 3 పాలిపేళ్లు.

* ద్రవ్యం విత్తం స్వాపతేయం రిక్థ మృక్థం ధనం వసు,
హిరణ్యం ద్రవిణం ద్యుమ్న మర్థ రై విభవా అపి. ౯౦

ద్రవణీయ మితి ద్రవ్యం. ద్రు గతౌ. పొందఁదగినది. ౧. విద్యతే లభ్యత ఇతి విత్తం. విద్ ౡ లాభే. పొందఁబడునది. ౨. స్వపతౌ స్వస్వామిని సాధు స్వాపతేయం-తనస్వామియందు మంచిది. 3. రిచ్యతే విభజ్యత ఇతి రిక్థం. రిచిర్ పృథగ్భావే. విభజింపఁబడునది. ౪. ఋచ్యతే స్తూయత ఇతి ఋక్థం.ఋచ స్తుతౌ.స్తోత్రముచేయఁబడునది.౫.ధినోతి ప్రీణయతీతి ధనం. ధిని ప్రీణనే. సంతోషపెట్టునది.'ధన ధాన్యే'అనుధాతువుమీఁద వ్యుత్పన్నమైనదని కొందఱు.౬.వసతి ప్రభూణాం గృహే వసు.ఉ.న.వస నివాసే. ప్రభుగృహములయందుండునది. ౭. హయ్యతి గచ్ఛతీతి హిరణ్యం. హయ్య గతికాంత్యోః. పోవునది.౮.ద్రవతి గచ్ఛతీతి ద్రవిణం. ద్రు గతౌ. వెచ్చపోవునది. ౯. ద్యూయతే అభిగమ్యత ఇతి ద్యుమ్నం. ద్యుఅభిగమనే. పొందఁబడునది. ౯.దివి మ్నాయత ఇతి ద్యుమ్నం.మ్నా అభ్యాసే. స్వర్గమందును గోరఁబడునది.౧౦. అర్థ్యత ఇత్యర్థః. అర్థ ఉపయాచ్ఞాయాం. ప్రార్థింపఁబడునది. ౧౧. రా స్త్యేన మితి రాః. ఐ. పు. రా ఆదానే. దీనిఁ బుచ్చుకొందురు. ౧౨. విభవతి కార్యసిద్ధౌ సమర్థో భవతీతి విభవః. భూ సత్తాయాం. కార్యసిద్ధియందు సమర్థమైనది. ఈ ౧3 ధనముపేళ్లు.

* స్యాత్కోశశ్చ హిరణ్యం చ హేమరూప్యే కృతాకృతే,

పూడెగాఁ గరఁగినదియును, సొమ్ముగాఁ జేయఁబడినదియును

కృతము. గనియందుఁ బుట్టిన నిచ్చలమైనపొడి అకృతము. ఈకృతాకృతము లయిన బంగారునందును వెండియందును కోశ హిరణ్యశబ్దములు వర్తించును. కూయతే స్తూయత ఇతి కోశ (ష)ః. కు శబ్దే. కొనియాడఁబడునది. హిరణ్యశబ్దమునకు ముందు చెప్పినట్లే వ్యుత్పత్తి.

* తాభ్యాం య దన్య త్తత్కుప్యమ్-

ఆవెండిబంగారములకంటె నితరమైన రాగి, కంచు మొదలయిన లోహము కుప్య మనంబడును. గోపనీయం కుప్యం. గుపూ రక్షణే. రక్షింపఁదగినది.

* రూప్యం తద్ద్వయమాహతమ్. ౯౧

ఆహతం రూప మస్యేతి రూప్యం. కొట్టఁబడినరూపము గలది. ఈ ౧ ముద్ర వేయఁబడిన యా వెండిబంగారములపేరు.

* గారుత్మతం మరకత మశ్మగర్భో హరిన్మణిః,

గరుత్మతో జాతం గారుత్మతం - గరుత్మంతునివలనఁ బుట్టినది. ౧. మరం మరణం తకత్యనేనేతి మరకతం. తక హసనహాసనయోః. విషహారమైనది గనుక దీనిచేత మరణమును గెలుతురు. ౨. అశ్మా గర్భో ఽస్య అశ్మగర్భః - ఱాయి ఉత్పత్తిస్థానముగాఁ గలది. హరిద్వర్ణో మణిః హరిన్మణిః - పచ్చనిమణి. ఈ ౪ పచ్చలపేళ్లు.

* శోణరత్నం లోహితకః పద్మరాగః-

శోణవర్ణం రత్నం శోణరత్నం - ఎఱ్ఱనిరత్నము. ౧. లోహితవర్ణత్వా ల్లోహితకః - ఎఱ్ఱనైనది. ౨. పద్మవద్రాగో యస్య పద్మరాగః- తామరపువ్వువంటి యెఱుపుగలది. ఈ 3 కెంపుపేళ్లు.

* అథ మౌక్తికమ్. ౯౨

ముక్తా-

ముచ్యతే శుక్తిసంపుటాదితి ముక్తా, ముక్తైవ మౌక్తికం.ముచ్ ౡ మోక్షణే. ముత్యపుచిప్పలవలన విడువఁబడునది గనుక ముక్త; ముక్తయే మౌక్తికము. ఈ ౨ ముత్యముపేళ్లు.

* అథ విద్రుమః పుంసి ప్రవాళం పుంనపుంసకమ్,

విశిష్టో ద్రుమో విద్రుమః - విశేషమైనచెట్టు. ౧. ప్రకృష్టం వలతే ప్రవాళం. అ. ప్న. వల సంచలనే. లతారూపమై యుండునప్పుడు

ప్రకృష్టముగా చలించునది. ఈ ౨ పగడముపేళ్లు.

* రత్నం మణి ర్ద్వయో రశ్మజాతౌ ముక్తాదికేఽపి చ. ౯౩

రమతేఽస్మిన్ మన ఇతి రత్నం. రము క్రీడాయాం. దీనియందు మనస్సు రమించును. మణ్యతే స్తూయత ఇతి మణిః. ఇ. ప్న. మణ శబ్దే స్తోత్రముచేయఁబడునది. శిలాజాతు లయినపద్మరాగ మరకత స్ఫటికాదులకును, మౌక్తిక విద్రుమాదులకును సామాన్యముగా పేళ్లు.

* స్వర్ణం సువర్ణం కనకం హిరణ్యం హేమ హాటకమ్,
తపనీయం శాతకుమ్భం గాంగేయం భర్మ కర్బురమ్. ౯౪
చామీకరం జాతరూపం మహారజత కాఞ్చనే,
రుక్మం కార్తస్వరం జామ్బూనద మష్టాపదోఽస్త్రియామ్. ౯౫

సుష్ఠు ఋణోతి దీప్యత ఇతి స్వర్ణం. ఋణ దీప్తౌ. లెస్సగాఁ బ్రకాశించునది. ౧. శోభనో వర్ణో యస్య తత్ సువర్ణం - మంచివర్ణము గలది. ౨. కనతి దీప్యత ఇతి కనకం. కన దీప్తౌ. ప్రకాశించునది. ౩. హిరణ్యశబ్దవ్యుత్పత్తి చెప్పఁబడెను. ౪. హినోతి వర్ధత ఇతి హేమ. న. న. హి గతౌ వృద్ధౌ చ. లోహాంతరమును గూడి వృద్ధిఁబొందునది. ౫. హాటతి దీప్యత ఇతి హాటకం. హాట దీప్తౌ. ప్రకాశించునది. ౬. తాపమర్హతీతి తపనీయం. తప సంతాపే. కాఁచుటకు యోగ్యమైనది. ౭. శతకుంభాఖ్యే పర్వతే భవం శాతకుంభం - శతకుంభమను పర్వతమునఁ బుట్టినది. ౮. గఙ్గాయాం అగ్నినా న్యస్తస్య మాహేశ్వరవీర్యస్య హిరణ్యత్వేన భూతత్వాత్ గాంగేయం - గంగయందు ఈశ్వరునివీర్యము నగ్నిహోత్రుఁడు విడువఁగా సువర్ణరూపమాయెను గనుక గాంగేయము. ౯. భ్రియతే ఆభరణరూపేణేతి భర్మ. న. న. భృఞ్ భరణే. ఆభరణరూపముయి భరింపఁబడునది. ౧౦. కర్వతి లోహమధ్యే శ్రేష్ఠత్వాత్ కర్బురం. కర్వ గర్వ దర్పే. వబయో రభేదః. లోహములలో శ్రేష్ఠమౌటచేత గర్వించునది. ౧౧. చామీకరాఖ్యాకరోద్భవత్వా చ్చామీకరం- చామీకర మనుగనియందుఁ బుట్టినది. ౧౩. జాతం ప్రశస్తం రూపం యస్య జాతరూపం-ప్రశస్తమైనరూపము గలది. రజ్యతె తామ్రాదికమనేనేతి రజతం; మహచ్చ తద్రజతం చ మహారజతం. తామ్రము మొదలైనది దీనిచేత రజింపఁబడును గనుక రజతము; మహత్తైనరజతము మహారజతము.

౧౪. కచతి దీప్యత ఇతి కాఞ్చనం. కచి దీప్తి బంధనయోః. ప్రకాశించునది. ౧౫. రోచత ఇతి రుక్మం. రుచ దీప్తౌ. ప్రకాశించునది. ౧౬. కృతస్వరాఖ్యాకరోద్భవత్వా త్కార్తస్వరం. కృతస్వర మనుగనియందుఁ బుట్టినది. ౧౭. జంబూఫలరసోత్పన్ననదీభవత్వా జ్జాంబూనదం- మేరుసమీపమం దున్న నేరేడుపండ్లరసముచేతఁ బారిననదియందుఁ బుట్టినది. ౧౮. అష్టసు లోహేషు పదం ప్రతిష్ఠా అస్యేతి అష్టాపదం. అ. ప్న. అష్టలోహములయందు ఉనికి గలది. "సువర్ణం రజతం తామ్రం రీతిః కాంస్యం తథా త్రపుః, సీసం చ ధీవరం చైవ అష్టలోహాని చక్షతే" అని అష్టలోహములు. అష్టౌ పదా న్యుత్పత్తిస్థానాన్యస్యేతి వా అష్టాపదం-ఎనిమిది యుత్పత్తిస్థానములు గలది. ఈ ౧౯ బంగారముపేళ్లు.

* అలంకారసువర్ణం య చ్ఛృఙ్గీకనక మిత్యదః,

శృంగ్యాం అలంకారే ఉపాదేయం కనకం శృంగికనకం. పా. శృంగికనకం. అలంకారమందు గ్రహింపఁదగిన కనకము. "స్త్రీ శృంగి మండనం స్వర్ణం" అని రత్నకోశమందుఁ జెప్పియున్నాఁడు గనుక శృంగి, కనకం అని ప్రత్యేకనామంబులును గలవు. అప్పుడు శృంగీశబ్దము ఈ. స్త్రీ. "వర్షసమూహమివాంతస్థితాపరిమాణశృంగిహేమకూటం రాజకులం" అని కాదంబరియందు ప్రయోగము. ఈ ౧ సొమ్ముగాఁ జేసిన బంగారముపేరు.

* దుర్వర్ణం రజతం రూప్యం ఖర్జూరం శ్వేత మిత్యపి. ౯౬

కనకాపేక్షయా నికృష్టవర్ణత్వా దుర్వర్ణం బంగారముకంటె నికృష్టమైనవర్ణము గలది. రజ్యతే తామ్రాదిక మనేనేతి రజతం. రంజ రాగే. తామ్రము మొదలైనది దీనిచేత రంజింపఁజేయఁబడును. ప్రశస్తం రూపమస్యేతి రూప్యం - ప్రశస్తమైన రూపముగలది. ఖర్జ్యతే పీడ్యత ఇతి ఖర్జూరం. ఖర్జ వ్యథనే. అగ్నిసంతాపాదులచేతఁ బీడింపఁబడునది. శ్వేతవర్ణత్వాత్ శ్వేతం - తెల్లనివన్నె గలది. ఈ ౫ వెండిపేళ్లు.

* రీతిః స్త్రియా మారకూటో న స్త్రియామ్-

రీయతే స్రవత్యగ్నిసంయోగాదితి రీతిః. ఈ. స్త్రీ. రి గతౌ. అగ్నిసంయోగమువలనఁ గరఁగునది. ౧. ఆరస్య సువర్ణస్య కూటః మాయారూపమివ భాసత ఇతి ఆరకూటః. అ. ప్న. ఆర మనఁగా బంగారు;

దానిమాయారూపమువలె నుండునది. ఈ ౨ ఇత్తడిపేళ్లు.

* అథ తామ్రకమ్,

శుల్బం మ్లేచ్ఛముఖం ద్వ్యష్టవరిష్ఠోదుమ్బరాణి చ. ౯౪

తామ్యతి వ్యథతే అగ్నిసంయోగాదితి తామ్రకం. తముగ్లానౌ. అగ్నిసంయోగమువలన వ్యథ నొందునది అనఁగా కరఁగునది. ౧. శలతి ఆశుగచ్ఛతి ద్రవావస్థాయామితి శుల్బం. శల ఆశుగమనే. కరఁగినప్పుడు జాఱునది. ౨. మ్లేచ్ఛదేశే ముఖ్యత్వాత్ మ్లేచ్ఛముఖం - మ్లేచ్ఛదేశమందు ముఖ్యమైనది. 3. ద్వేహేమరూప్యే అశ్నుతే ద్వ్యష్టం. అశూ వ్యాప్తౌ. వెండిబంగారములను రెంటిని వ్యాపించునది. ౪. శ్రేష్ఠత్వాత్ వరిష్ఠం-లోహములలో శ్రేష్ఠమైనది. ౫. ఉదుంబరాభత్వా దుదుంబరం-మేడివంటి వన్నె గలది. "ఔదుంబరం చ తామ్రం" అని యమరమాలయం దాగ్యావృత్తమునఁ జెప్పినాఁడు గనుక ఔదుంబరం మని ఔకారాదియుఁ గలదు. ఈ ౬ రాగిపేళ్లు.

* లోహోఽస్త్రీ శస్త్రకం తీక్ష్ణం పిణ్డం కాలాయసాయసీ,
అశ్మసారః-

లునాతీతి లోహః. అ. పు. లూఞ్ ఛేదనే. శస్త్రరూపమై కోయునది. ౧. శస్యతే హింస్యతే అనేనేతి శస్త్రకం. శసు హింసాయాం. దీనిచేత హింసింపఁబడును. ౨. తిజ్యత ఇతి తీక్ష్ణం. తిజ నిశాతనే. వాఁడిగాఁ జేయఁబడునది. 3. పిండ్యతే సంహన్యత ఇతి పిండం. పిడి సంఘాతే. ముద్దగాఁ జేయఁబడునది. ౪. కాలం చ తత్ అయశ్చ కాలాయసం-అయస్సనఁగా నినుము. నల్లనైన యినుము కాలాయసము. ౫. ఇయంత్యేత దితి అయః. స. న. ఇణ్ గతౌ. కార్యార్థులు దీనిఁ బొందుదురు. ౬. అశ్మన స్సారః అశ్మసారః-ఱాతియొక్కసారము. ఈ ౭ ఇనుముపేళ్లు.

* అథ మణ్డూరం సింహాణమపి తన్మలే. ౯౫

మండ్యతే అయఃపిండా ద్విభజ్యత ఇతి మండూరం. మడి విభాజనే. ఇనుపముద్దవలన విభజింపఁబడినది. హినస్తి పాండురోగమితి సింహాణం. పా. శిఙ్ఘాణం. హిసి హింసాయాం. పాండురోగమును జెఱుచునది. ఈ ౨ ఆయినుపచిట్టముపేళ్లు.

* సర్వం చ తైజసం లోహమ్-

తేజోయుక్తమైనవి గనుక బంగారు, వెండి, రాగి, ఇత్తడి, కంచు, సీసము, తగరము, ధీవరము. ఈ ౮ తైజసములు లోహములును. లోహశబ్దమునకు వ్యుత్పత్తి వెనుకఁ జెప్పఁబడెను.
౧ సర్వధాతువు (లోహము) లకును పేళ్లు.

* వికార స్త్వయశః కుశీ,

కుత్సితం శ్యతీతి కుశీ. ఈ. సీ. శో తనూకరణే. కుత్సితముగా ఛేదించునది. 'కుశా రజ్జుః కుశీ ఫాలః కుశో దర్భః కుశం జలం'అని వ్యాడి. ౧. ఇనుముతోఁ జేసినవాని కన్నిటికిని పేరు. కఱ్ఱునకే పేరని కొందఱు.

* క్షారః కాచః-

క్షరతి చలతీతి క్షారః. క్షర సంచలనే. కదలునది. ౧. కచ్యతే బధ్యతే సూత్రేణేతి కాచః. కచ బంధనే. సూత్రముచేత బంధింపఁబడునది. ఈ ౨ గాజుపేళ్లు.

* అథ చపలో రస సూతశ్చ పారదే. ౯౬

అస్థిరత్వాచ్చపలః - ఒకదిక్కున నిలువనిది. రస్యతేఔషధత్వేనేతి రసః. రస ఆస్వాదనే. ఔషధమాటచేత నాస్వాదింపఁబడునది. సూతే హేమాదిక మితి సూతః. షూఙ్ ప్రాణిప్రసవే. బంగారు మొదలయినదానిఁ గలిగించునది. రోగస్య పారం దదాతీతి పారదః. డు దాఞ్ దానే. రోగముయొక్క తుద నిచ్చునది. పా. పారతః. "రసేంద్రః పారతః ప్రోక్తః పారదశ్చ నిగద్యతే" అని తారపాలుఁడు. కొందఱు పారద పారతములకు భేదమును జెప్పుదురు. "పారతస్తు మనాక్పాండు స్సూతస్తు రహితో మలాత్, పారదస్తు మనాక్శిత స్సర్వే తుల్యగుణా స్స్మృతాః" అని శబ్దార్ణవము. ఈ ౪ పాదరసముపేళ్లు.

* గవలం మాహిషం శృఙ్గమ్-

గాః అలతి వారయతీతి గవలః. అల భూషణ పర్యాప్తివారణేషు.ఆవుల నడ్డగించునది. ఈ ౧ ఎనుపకొమ్ము పేరు.

* అభ్రకం గిరిజామలే,

అభ్రసదృశత్వాత్ అభ్రకం - మేఘమువంటి వర్ణము గలది. ౧. గిరౌజాయత ఇతి గిరిజం. జనీ ప్రాదుర్భావే. పర్వతమునఁ బుట్టునది. ౨. న విద్యతే మల మత్రేతి అమలం-దీనియందు కల్మషము లేదు. 3. గిరి

జామలమని యొకపేరుగాఁ గొందఱు చెప్పుదురు. ఈ 3 అభ్రకముపేళ్లు.

* స్రోతోఞ్జనం తు సౌవీరం కాపోతాఞ్జన యామునే. ౧౦౦

యమునా స్రోతసి జాతమంజనం స్రోతోంజనం - యమునా ప్రవాహమునందుఁ బుట్టిన యంజనము. ౧. సువీరాఖ్య దేశే భవత్వాత్ సౌవీరం - సువీరదేశమందుఁ బుట్టినది. ౨. కపోతవర్ణ మంజనం కాపోతాంజనం-పావురము వన్నెగల యంజనము. 3. యమునాయాం భవం యామునం-యమునయందుఁ బుట్టినది. ఈ ర సౌవీరాంజనముపేళ్లు.

* తుత్థాఞ్జనం శిఖిగ్రీవం వితున్నక మయూరకే,
కర్పరీ-

తుద త్యక్షిరోగానితి తుత్థం.తుద వ్యథనే. తుత్థం చ త దంజనంచ తుత్థాంజనం-అక్షిరోగములను జెఱుచునది. శిఖిగ్రీవాభత్వాత్ శిఖిగ్రీవం-నెమలి మెడవంటి వన్నెగలది. విశేషేణ తుదతి రోగానితి వితున్నకం. తుద వ్యథనే. విశేషముగా రోగములను జెఱుచునది. మయూరసదృశత్వాత్ మయూరకం - నెమలివంటి వర్ణము గలది. కల్పతే అక్షిరోగాన్ జేతుం కర్పరీ. ఈ. సీ. కృపూ సామర్థ్యే. నేత్రరోగములఁ బోఁగొట్టుటకు సమర్థమైనది. ఈ ౫ తుత్థాంజనముపేళ్లు, మైలుతుత్తము.

* దార్వికా క్వాథోద్భవం తుత్థం రసాఞ్జనమ్. ౧౦౧
రసగర్భం తార్క్ష్యశైలమ్-

దార్వీ హరిద్రా తస్యాః క్వాథోద్భవ మంజనం దార్వికా. ౧. క్వాథోద్భవం చ. మానిపసుపుపాకము వలనఁ బుట్టినయంజనము. ౨. తుత్థశబ్దమునకు మునుపటివలె వ్యుత్పత్తి. 3. దార్వ్యాః రసోద్భవ మంజనం రసాంజనం - మానిపసుపురసమువలనఁ బుట్టినది. ర. దార్వీరసో గర్భ ఉత్పత్తిస్థానమస్యేతి రసగర్భం. ౫. మానిపసుపురసమే యుత్పత్తిస్థానముగాఁ గలిగినది. తార్క్ష్యస్య. గరుడస్య శిలాయాం భవం తార్క్ష్యశైలం - గరుడపచ్చరాళ్ల వలనఁ బుట్టినది. ఈ ౬ రసాంజనముపేళ్లు. తుత్థాంజనశబ్దము మొదలు ర మైలుతుత్తమునకును, కర్పరీదార్వికాశబ్దములు౨మానిపసుపుకషాయమున వండినయంజనమునకును, రసాంజనాది శబ్దములు 3 రసాంజనమునకును పేళ్లని కొందఱు.

* గన్ధాశ్మని తు గన్ధకః.

* సౌగన్ధికశ్చ-

గంధప్రధానోఽశ్మా గంధాశ్మా. న. పు. కంపుగలిగినఱాయి. ౧. గంధోఽస్యాస్తీతి గంధకః - కంపుగలిగినది. పా. గంధికః. ౨. శోభనో గంధోఽస్య సుగంధిః, సుగంధి రేవ సౌగంధికః-రోగములను జెఱుచుటకు మంచిదైనకంపుగలదిగనుక సుగంధి, సుగంధియే సౌగంధికము. ఈ 3 గంధకముపేళ్లు.

* చక్షుష్యా కులాల్యౌ తు కుళుత్థికా. ౧౦౨

చక్షుషే హితా చక్షుష్యా - కండ్లకు హితమైనది. ౧. కులం పాషాణకుల మలతీతి కులాలీ. ఈ. సీ. అల భూషణ పర్యాప్తి వారణేషు. పాషాణము నలంకరించునది. కులాలి యని యర్థగ్రహణము. అందువలన కుంభకారియనియుఁ గలదు. 'చక్షుష్యాకుంభకారీచ కులాలీ చ కుళుత్థికా' అని రత్నమాల. ౨. కుళుత్థసదృశత్వాత్ కుళుత్థికా-ఉలవలవలె నుండునది. ఈ 3 కుళుత్థాంజనముపేళ్లు.

* రీతిపుష్పం పుష్పకేతుః పౌష్పకం కుసుమాఞ్జనమ్,

రీతేర్ధ్మాయమానాయాః పుష్పవర్ణం మలం రీతిపుష్పం - ఇత్తడి కరఁగియూఁదుచుండఁగా నందువలనఁ బుట్టినపుష్పవర్ణ మైనచిట్టెము రీతిపుష్పము. ౧. పుష్పస్య కేతుః పరిపంథిభూతం పుష్పకేతుః. ఉ. పు. సాదృశ్యమునఁ బుష్పమును ప్రతిఘటించునది. ౨. పుష్పసదృశత్వాత్ పౌష్పకం. పా. పుష్పకం-పూవువంటిది. 3. కుసుమసదృశ మంజనం కుసుమాంజనం - పుష్పమునకు సరియైన యంజనము. ఈ ర కుసుమాంజనముపేళ్లు.

* పిఞ్జరం పీతనం తాల మాలం చ హరితాలకే. ౧౦3

పీతవర్ణత్వాత్ పింజరం, పీతనం చ-పచ్చనివన్నెగలదిగనుక పింజరము, పీతనమును. ౧,౨. తలతి ప్రతిష్ఠతే వర్ణోఽత్రేతి తాలం. తల ప్రతిష్ఠాయాం. దీనియందు వర్ణ ముండును. 3.అలతి భూషయతి చిత్రాదికమితి ఆలం. అలభూషణాదౌ.చిత్తరువు మొదలైనదాని నలంకరించునది.ర.హరివర్ణం తాళం హరితాళకం-పచ్చనివన్నెగలతాళము.ఈ౫హరిదళముపేళ్లు.

* గైరేయ మర్థ్యం గిరిజ మశ్మజం చ శిలాజతు,

గిరౌ భవం గైరేయం, గిరిజం చ- పర్వతమందుఁ బుట్టినది గనుక గైరేయము,' గిరిజమును. ౧, ౨. అర్థ్యతే ఔషధార్థిభిరితి అర్థ్యం. అర్థ

ఉపయాచ్ఞాయాం. ఔషధార్థులచేత కోరఁబడునది. 3. అశ్మని జాయత ఇత్యశ్మజం. శిలాయాం జాయత ఇతి శిలాజతు. ఉ.న. జనీ ప్రాదుర్భావే. ఱాతియందుఁ బుట్టునది. ఈ ౫ శిలాజిత్తుపేళ్లు.

* బోల గన్ధ రస ప్రాణ పిణ్డ గోప రసాః స్సమాః. ౧౦౪

బోల్యతే నిమజ్జతే ఔషధేష్వితి బోలం-ఔషధములలో వేయఁబడునది. ౧. గంధప్రధానో రసోఽస్య గంధరసః - గంధము గల రసము గలది. ౨. ప్రాణంత్యనేన ప్రాణః. అన ప్రాణనే. దీనిచేత బ్రతుకుదురు. 3. పిండ్యతే పిండీక్రియత ఇతి పిండం. పిడి సంఘాతే. ముద్దగాఁ జేయఁబడునది. ౪. గోప్యతే ఔషధార్థమితి గోపః. గుపూ రక్షణే. ఔషధార్థమై రక్షింపఁబడునది. పా. గోసః. ౫. రస్యతే ఆస్వాద్యత ఇతి రసః. పా. శశః. రస ఆస్వాదనే. ఆస్వాదింపఁబడునది. ఈ ౬ బోళముపేళ్లు. గోపరస మని యొకపేరుగా కొందఱు చెప్పుదురు.

* డిణ్డీరోఽబ్ధికఫః ఫేనః-

డిండిశబ్దమీరయతీతి డిండీరః. ఈర ప్రేరణే. డిండి యను శబ్దమును బుట్టించునది. పా. ఖి(హి)ణ్డీరః. ౧. అబ్ధేః కఫ ఇవ భాతీతి అబ్ధికఫః - సముద్రమునకు శ్లేష్మమువలె కనిపించునది. ౨. స్ఫాయతే వర్ధత ఇతి ఫేనః. స్ఫాయీ వృద్ధౌ. ఉప్పొంగునది. ఈ 3 సముద్రపునురుఁగుపేళ్లు.

* సిన్దూరం నాగసంభవమ్,

స్యందతే ప్రస్రవతి సూక్ష్మత్వా దితి సిందూరం. స్యందూ ప్రస్రవణే. సూక్ష్మ మౌటచేత జాఱునది. నాగాత్ సీసా త్సంభవోఽస్య నాగసంభవం - సీసమువలనఁ బుట్టునది. ఈ ౨ సిందూరముపేళ్లు.

* నాగ సీసక యోగేష్ట వప్రాణి-

న గచ్ఛతీ త్యగం. తన్న భవతి చలత్వాదితి నాగం. గమ్లృగతౌ. మెత్తనౌటచేత కదలునది. ౧. సినోతి బధ్నాతి పారదమితి సీసకం - పాదరసమును బంధించునది. ౨. సువర్ణకరణయోగే ఇష్టం భవతీతి యోగేష్టం. బంగారుచేయుయోగమం దిష్టమైనది. ౪. ఉప్యతే సువర్ణయోగ ఇతి వప్రం. టు వప్ బీజసంతానే. బంగారు చేయుయోగమందుఁ బెట్టఁబడునది. ఈ ౪ సీసముపేళ్లు.

త్రపు పిచ్చటమ్, ౧౦౫

* రఙ్గవఙ్గే-

త్రపతే అగ్నిసన్నిధౌ ద్రవతీతి త్రపుః. ఉ. పు. త్రపూష్ లజ్జాయాం. అగ్నిసమీపమందు సిగ్గుపడునది. అనఁగా కరఁగునది. ౧. పిచ్యతే కుట్యత ఇతి పిచ్చటం. పిచ్చ కుట్టనే. కొట్టఁబడునది. ౨. రంగతి ద్రవతి రంగం. రగి గతౌ. వంగతి ద్రవతి వంగం. వగిగతౌ. కరఁగునది గనుక రంగము, వంగమును. త్రపుశబ్దము సీసమునకును పేరు. "రంగసీసకయోస్త్రపు" అని రుద్రుఁడు. ఈ ౪ తగరముపేళ్లు.

* అథ పిచు స్తూలః-

పిచ్యతే మర్ద్యత ఇతి పిచుః. ఉ. పు. పిచు మర్దనే. ఏకఁబడునది. ౧. తోల్యతే అనేనేతి తూలః. తుల ఉన్మానే. తూఁచఁబడునది. తూలతే నిష్కృష్యత ఇతి వా తూలః. తూల నిష్కర్షణే. తచ్చ అంతర్గతస్య బహిర్నిస్సరణం. పిప్పఁబడునది. పిచుతూల మని యొకపేరుగాఁ గొందఱు చెప్పుదురు. ఈ ౨ దూదిపేళ్లు.

* అథ కమలోత్తరమ్,

స్యాత్కుసుమ్భం వహ్నిశిఖం మహారజన మిత్యపి. ౧౦౬

వర్ణాధిక్యాత్కమలేభ్య ఉత్కృష్టమితి కమలోత్తరం - వర్ణాధిక్యమువలన కమలములకంటె నుత్కృష్టమైనది. ౧. కుశ్యతి సంశ్లిష్యతి వస్త్రాదావితి కుసుంభం. కుస సంశ్లేషణే. వస్త్రాదులయందు కూడునది. ౨. వహ్నేః శిఖేవ శిఖా కాంతిర్యస్య వహ్నిశిఖం - అగ్నిజ్వాలవంటి కాంతి గలది. ౨. రజతే వస్త్రాదిక మనేనేతి రజనం, మహచ్చ తత్ రజనం చ మహారజనం. రంజ రాగే. దీనిచేత వస్త్రాదు లెఱ్ఱనౌను కనుక రజనము. మహత్తయినరజనముగనుక మహారజనము. ఈ ౪ కుసుమపువ్వుపేళ్లు.

* మేషకమ్బళ ఊర్ణాయుః-

కామ్యతే శీతార్తైరితి కంబళః, మేషస్య కంబళః మేషకంబళః. కము కాంతౌ. శీతార్తులచేత కాంక్షింపఁబడునది గనుక కంబళము. గొఱ్ఱెవెండ్రుకలచేత నేసిన కంబళము. ఊర్ణా మేషరోమ తదస్యాస్తీతి ఊర్ణాయుః. ఉ. పు. ఊర్ణయనఁగా గొఱ్ఱెవెండ్రుక, అది దీనియందుఁ గలదు. ఈ ౨ గొఱ్ఱెవెండ్రుకలచేత నేసినకంబళిపేళ్లు.

* శశోర్ణం శశలోమని,

శశస్య ఊర్ణం శశోర్ణం-కుందేటియొక్క వెండ్రుక. ౧ కుందేటి వెండ్రుకలపేరు.

* మధు క్షౌద్రం మాక్షికాది-

మన్యతే అభిలష్యత ఇతి మధు. ఉ. న. మన జ్ఞానే. అభిలాషచేఁ దలఁచఁబడునది. ౧. క్షుద్రాభిర్మక్షికాభిః కృతం క్షౌద్రం - క్షుద్రములనఁగా జుంటీఁగలు; వానిచేఁ గూర్పఁబడినది. ౨.జుంటీఁగలచేతఁ గూర్పబడినతేనె మొదలయినవానిపేళ్లు. ఆదిశబ్దముచేత భ్రామరపౌత్తికములు మొదలైన తేనెలును చెప్పఁబడును. మధుశబ్దము క్షౌద్రమునకును మాక్షికమునకును ఆదిశబ్దముచేత భ్రామరపౌత్తికాదులకును సామాన్యముగా పేరని కొందఱు. క్షౌద్రము మొదలయిన నాలిగింటికిని లక్షణము. "మాక్షికం తైలవర్ణం స్యాత్ ఘృతవర్ణం తు పౌత్తికం, విజ్ఞేయం భ్రామరం శ్వేతం క్షౌద్రం తు కపిలం మతం" అని.

* మధూచ్ఛిష్టం తు సిక్థకమ్. ౧౦౭

మధునా ఉచ్ఛిష్యతే త్యజ్యత ఇతి మధూచ్ఛిష్టం. శిష అసర్వోపయోగే. తేనెచేత విడువఁబడునది. ౧. సించత్యగ్నిసంయోగాదితి సిక్థకం. షిచిర్ క్షరణే. అగ్నిసంయోగమువలన కరఁగునది. ఈ ౨ మైనము పేళ్లు.

* మనశ్శిలా మనోగుప్తా మనోహ్వా నాగజిహ్వికా,

మనశ్శబ్దవాచ్యా శిలా మనశ్శిలా - మనశ్శబ్దముచేతఁ జెప్పఁదగిన శిల.౧.మనశ్శబ్దేన గోప్యత ఇతి మనోగుప్తా. గుపూ రక్షణే. మనశ్శబ్దముచేత రక్షింపఁబడునది.౨.మనశ్శబ్దేన హూయత ఇతి మనోహ్వా. హ్వేఞ్ స్పర్ధాయాం శబ్దేచ. మనశ్శబ్దముచేత రక్షింపఁబడునది. 3. నాగజిహ్వాప్రతికృతిః నాగజిహ్వికా-పామునాలికెవలె నుండునది. ౪ మణిశిలపేళ్లు.

* నైపాలీ కునటీ గోళా-

నేపాళదేశే భవత్వాత్ నైపాలీ. ఈ. సీ. నేపాళదేశమందుఁ బుట్టినది. ౧. కౌ నేపాళభూమౌ నటతీతి కునటీ. ఈ. సీ. ణట నృత్తే. నేపాళభూమియందు నటించునది. ౨. గాం నేపాళభూమిం లాతి జన్మభూమిత్వేనేతి గోళా. లా ఆదానే. నేపాళభూమిని జన్మభూమిగా స్వీకరించునది. 3. నేపాళదేశమందుఁ బుట్టిన మణిశిలపేళ్లు. "మనశ్శిలా మనోహ్వా చ నైపాలీ కునటీశిలా" అని శ్లోకార్థపర్యాయమునందు

మాధవుఁడు. ఈ 2 ను మణిశిలకే పేళ్లని కొందఱు.

* యవక్షారో యవాగ్రజః ౧౦౮

పాక్యః-

యవస్య క్షారో యవక్షారః - యవలవలనఁ బుట్టినక్షారము. ౧. యవాగ్రాగ్రజన్యత ఇతి యవాగ్రజః. జనీ ప్రాదుర్భావే. యవాగ్రములచేతఁ బుట్టింపఁబడునది. ౨. పచనీయః పాక్యః. డు పచ్ష్ పాకే. వండఁదగినది. ఈ 3 యవక్షారము పేళ్లు.

* అథ సర్జికాక్షారః కాపోతస్సుఖవర్చకః,

సౌవర్చలం స్యాద్రుచకమ్-

సర్జికాదికృతః క్షార స్సర్జికాక్షారః - సర్జకవృక్షములచేతఁ జేయఁబడినది. ౧. కపోతవర్ణత్వాత్ కాపోతః - పావురపువన్నె గలది. ౨. సుఖేన దీపనాగ్నిం వర్చయతీతి సుఖవర్చకః. వర్చ దీప్తౌ. సులభముగా దీపనాగ్నినిఁ బ్రజ్వలింపఁజేయునది. 3. సువర్చలాఖ్యాకరోద్భూతత్వాత్సౌవర్చలం-సువర్చల మను గనియందుఁ బుట్టినది. ౪. రుచ్యతే దీప్యతే జాఠరాగ్ని రనేనేతి రుచకం. రుచ దీప్తౌ. దీనిచేత జాఠరాగ్ని దీపింపఁబడును. ఈ ౫. సజ్జాక్షారము పేళ్లు. సౌవర్చల రుచక శబ్దములు సౌవర్చలవణము పేళ్ళని కొందఱు. సౌవర్చలవణము ముందు చెప్పినాఁడు గనుక పౌనరుక్త్యముగావున నివియును సద్యక్షారము పేళ్లని కొందఱు. "కపోత సర్జికాసర్జిః సూస్నికా చ సువర్చకా, రుచకం కృష్ణలవణ మక్షం సౌవర్చలం తథా." అని శ్లోకపర్యాయములయందు మాధవుఁడు.

* త్వక్క్షీరా వంశరోచనా. ౧౦౯

త్వచః వేణోః సకాశాత్ స్రవత్ క్షీర మస్యా ఇతి త్వక్ క్షీరా- వెదురువలనఁ బుట్టినపాలు గలిగినది. పా. త్వక్క్షీరీ, త్వక్క్షీరం. ౧. రుచ్యతే దీపనాగ్ని రనయేతి రోచనా. వంశోత్థా రోచనా వంశరోచనా. రుచ దీప్తౌ. దీనిచేత జాఠరాగ్ని దీపింపఁబడును గనుక రోచన. వెదురువలనఁబుట్టిన రోచన వంశరోచన. ఈ ౨ తవక్షీరి పేళ్లు.

* శిగ్రుజం శ్వేతమరిచమ్-

శిగ్రో ర్జాయత ఇతి శిగ్రుజం. జనీ ప్రాదుర్భావే. మునగవలనఁ బుట్టినది. ౧. శ్వేతమరిచగుణయోగాత్ శ్వేతమరిచం - తెల్లనిమిరియాల

గుణముగలది. ఈ ౨ మునగవిత్తుల పేళ్లు.

* మోరటం మూల మైక్షవమ్,

మురతి భువం వేష్టయతీతి మోరటం. ముర వేష్టనే. భూమిని జుట్టియుండునది. చెఱకువేళ్ల పేరు.

* గ్రన్థికం పిప్పలీమూలం చటకాశిర ఇత్యపి. ౧౧౦

గ్రంథిప్రకృతిత్వాత్ గ్రంథికం-ముడివలె నుండునది.౧. పిప్పల్యాః మూలం పిప్పలిమూలం - పిప్పలివేరు. చటకాశిరోరూపత్వాత్ చటకాశిర. - పిచ్చుకతలవలె నుండునది. ౩. చటకా, శిరః. అని రెండు పేళ్లుగాఁ గొందఱు చెప్పుదురు. అప్పుడు శిరశబ్దము అకారాంత పుంలింగము. తాలవ్యాది, దంత్యాదియును. "సిరోనా పిప్పలీమూలే స్యాద్ధమన్యాం చ యోషితి" అని రభసుఁడు.ఈ ౩ పిప్పలీమూలము పేళ్లు.

* గోలోమీ భూతకేశో నా-

గోరివ లోమా న్యస్యా గోలోమీ. ఈ. సీ. ఆవువెండ్రుకలవంటి పీఁచు గలది. ౧. భూతస్య కేశా ఇవ కేశా యస్య భూతకేశః-భూతపు వెండ్రుకలవంటి పీఁచుగలది. ఈ౨ జటామాంసిపేళ్లు. భూతకేశ మను తృణముపేళ్లని కొందఱు.

* పత్త్రాఙ్గం రక్తచన్దనమ్,

పత్త్రాణ్యంగే అస్య పత్త్రాంగం - ఆకులు అవయవమందుఁ గలది. ౧. రక్తచందనసదృశత్వాత్ రక్తచందనం-రక్తచందనమువలె నుండునది. ఈ ౨ రక్తచందనముపేళ్లు.

* త్రికటు త్ర్యూషణం వ్యోషమ్-

త్రయాణాం కటూనాం సమాహారః త్రికటుః ఉ. న. మూఁడు కారములసమూహము. ఊష్యంతే రోగా ఏభిరితి ఊషణాని. త్రీణి ఊషణాని యస్య త్ర్యూషణం. ఊష రుజాయాం. దీనిచే రోగములు బాధింపఁబడును గనుక ఊషణములనఁగా కటువులు; మూఁడు కారములు దీనియందుఁ గలవు గనుక త్ర్యూషణము. దీర్ఘాది. "అయ స్తిలత్ర్యూషణకోలభాగైః" అని యోగశతకమందు ప్రయోగము. హ్రస్వాదియుఁ గలదు. "త్రికటు త్ర్యుషణం వ్యోషం రుషక స్సౌవర్చలః పుంసి" అని రత్నకోశమందు ఆర్యావృత్తమునఁ జెప్పినాఁడు. ౨. విశేషేణ

వోషతి రోగానితి వ్యోషం. ఉష దాహే. విశేషముగా రోగములను జెఱుచునది. విశేషేణ ఓషతి జిహ్వా మితి వా వ్యోషం. ఉష దాహే. విశేషముగా నాలుకకు దప్పి పుట్టించునది. ఈ ౩. సొంటి, పిప్పలి, మిరియాలు వీనికూటమి పేళ్లు.

* త్రిఫలా తు ఫలత్రికమ్. ౧౧౧

త్రయాణాం ఫలానాం సమాహారః త్రిఫలా - మూఁడుకాయల యొక్క సమూహము. పా. తృఫలా. 'తృఫలా త్రిఫలా చేతి' అని త్రికాండశేషము. ఈ ౧ కరక, తాడి, ఉసిరికల కూటమి పేరు.

శూ ద్ర వ ర్గ ము

అథ క్రమప్రాప్తం శూద్రవర్గ ముపక్రమతే-బ్రహ్మవర్గము మొదలు మూఁడువర్గములను జెప్పి. క్రమప్రాప్త మైనశూద్రవర్గమును జెప్పుచున్నాఁడు.—

* శూద్రాశ్చావరవర్ణాశ్చ వృషలాశ్చ జఘన్యజాః,

శోచంతి ఖిద్యన్త ఇతి శూద్రాః. శుచ శోకే. క్లేశపడువారు. ౧. అవరః అధమః వర్ణో యేషాం తే అవరవర్ణాః - అధమమైన వర్ణము గలవారు. ౨. వృషం ధర్మం లునన్తీతి వృషలాః. లూఞ్ ఛేదనే. ధర్మమును జెఱుచువారు. ౩. బ్రహ్మణః జఘన్యాఙ్గే జాతాః జఘన్యజాః. జనీ ప్రాదుర్భావే. బ్రహ్మయొక్క జఘన్యాంగమందుఁ బుట్టినవారు. ఈ ౪ శూద్రులపేళ్లు.

* ఆచణ్డాలాత్తు సంకీర్ణా అమ్బష్ఠ కరణాదయః. ౧

విజాతీయమాతాపితృకత్వాత్ ఉభయవర్ణాభ్యాం సంకీర్యన్త ఇతి సంకీర్ణాః-విజాతీయు లైనతల్లిదండ్రులు గలిగినవై రెండు జాతులతోఁ గలయునవి గనుక సంకీర్ణములు. ఇః మొదలు చండాలశబ్దపర్యంతము ముందు చెప్పఁగల అంబష్ఠ కరణాదిజాతులు సంకీర్ణజాతు లనంబడును.

* శూద్రావిశోస్తు కరణః-

"శూద్రావిశోస్తు" అను నిది మొదలైన ముందు చెప్పఁగల షష్ఠ్యంతముల కెల్లను "క్షత్త్రార్యశూద్ర యోస్సుతః" అనుచోటనున్న సుతశబ్దముతో నన్వయము. కరణశబ్దము శూద్రస్త్రీకిని వైశ్యునికిఁ

బుట్టినవానిపేరు. కరోతి లేఖనకర్మేతి కరణః. డు కృఞ్ కరణే. ఈ ౧ లేఖనకర్మను జేయువానిపేరు.

* అమ్బష్ఠో వైశ్యాద్విజన్మనోః,

అంబ సమీపే తిష్ఠతి చికిత్సార్థమితి అంబష్ఠః. ష్ఠా గతినివృత్తౌ. చికిత్సార్థము సమీపమం దుండువాఁడు. ఈ ౧ వైశ్యస్త్రీకిని బ్రాహ్మణునికిని బుట్టినవానిపేరు.

* శూద్రాక్షత్రియయో రుగ్రః-

ఉచతి సమవైతి వర్ణద్వయమితి ఉగ్రః. ఉచ సమవాయే. రెండు జాతులయందు కూడువాఁడు. ఈ౧ శూద్రస్త్రీకిని క్షత్రియునికిని బుట్టినవానిపేరు.

* మాగధః క్షత్రియావిశోః. ౨

మగధదేశే ప్రాయేణ భవన్తి తిష్ఠన్తీతి మాగధాః - మగధదేశమందు తఱుచుగా నుండువారు. ఈ ౧ క్షత్రియస్త్రీకిని వైశ్యునికిని బుట్టిన వానిపేరు.

* మాహిష్యోఽర్యాక్షత్రియయోః-

మహిషి రక్షణే సాధుః మాహిష్యః - అంతఃపురస్త్రీలను రక్షించుటయందు సమర్థుఁడు. ౧ వైశ్యస్త్రీకిని క్షత్రియునికిని బుట్టినవానిపేరు.

* క్షత్తాఽర్యాశూద్రయోః స్సుతః,

అర్యాశబ్దము స్వామివాచకము గనుక నిక్కడ భూమికి స్వామియైనక్షత్రియునిస్త్రీయందు వర్తించును; వైశ్యస్త్రీయందు వర్తింపదు. క్షత్రియస్త్రీకిని, శూద్రునికిని బుట్టినవాఁడు "క్షత్తా శూద్రాత్ క్షత్రియజే సారథిప్రతిహారయోః". అని రుద్రుఁడు. క్షదతి ద్వారస్థత్వాత్ జనా న్పీడయతీతి క్షత్తా. ఋ. పు. క్షద గతిహింసనయోః. వాకిలిఁ గాచువాఁడు గనుక జనులను బీడించువాఁడు.

* బ్రాహ్మణ్యాం క్షత్రియాత్సూతః-

సువ త్యశ్వాన్ ప్రేరయతీతి సూతః. షూ ప్రేరణే. గుఱ్ఱములను దోలువాఁడు. బ్రాహ్మణ్యాం క్షత్రియాజ్జాతః-క్షత్రియునివలన బ్రాహ్మణస్త్రీకిఁ బుట్టినవానిపేరు. ఈ ౧ సూతుఁడు.

* తస్యాం వైదేహకో విశః. 3

విదేహేన పణ్యస్య వివిధోపచయేన వర్తత ఇతి వైదేహకః. దిహ ఉపచయే. బేరమాడువాఁడు గనుక అంగడిసరకుయొక్క నానావిధ సమృద్ధిచేత వర్తించువాఁడు. "వైదేహకం తు శూద్రా జ్జాతం వైశ్యాసుతం బ్రువతే" అని నామమాల. ౧. వైశ్యునివలన బ్రాహ్మణస్త్రీయందుఁ బుట్టినవానిపేరు. వైశ్యస్త్రీకిని శూద్రునకును బుట్టినవానిపేరని కొందఱు.

* రథకారస్తు మాహిష్యా త్కరణ్యాం యస్య సంభవః,

వైశ్యస్త్రీకిని క్షత్రియునికిని బుట్టినవాఁడు మాహిష్యుఁడు. శూద్రస్త్రీకిని వైశ్యునికిఁ బుట్టినవాఁడు కరణుఁడు. ఇట్టి కరణస్త్రీకిని, మాహిష్యునికిని బుట్టినవాఁడు రథకారుఁ డనంబడును. రథం కరోతీతి రథకారః. డుకృఞ్ కరణే. ఈ ౧ రథమును జేయువానిపేరు.

* స్యాచ్చణ్డాలస్తు జనితో బ్రాహ్మణ్యాం వృషలేన యః. ౪

చండతే కుప్యతి క్రూరకర్మవర్త్త్వనేతి చండాలః. చడి కోపే. క్రూరకర్ముఁ డౌటచేత కోపగించుకొనువాఁడు. ఈ ౧ శూద్రునివలన బ్రాహ్మణస్త్రీయందుఁ బుట్టినవానిపేరు.

* కారు శ్శిల్పీ-

"తక్షా చ తంతువాయశ్చ నాపితో రజకస్తథా, పంచమశ్చర్మకారశ్చ కారవ శ్శిల్పినో మతాః" కరోతీతి కారుః. ఉ. పు. డుకృఞ్ కరణే. చేయువాఁడు. శిల్పం నిపుణకర్మాస్యాస్తీతి శిల్పీ. న. పు. నేర్పుగలవాఁడు. ఈ ౨ కంసాలవానికిని, సాలెవానికిని, మంగలవానికిని, చాకలవానికిని, ముచ్చివానికిని పేళ్లు.

* సంహతైస్తైర్ద్వయోః శ్రేణి స్సజాతిభిః,

శ్రియత ఇతి శ్రేణిః. ఇ. స్త్రీ. శ్రిఞ్ సేవాయాం. ఆశ్రయింపఁబడునది. స్త్రీలింగమైనప్పుడు ఈకారాంతమును గలదు. ఈ ౧ సజాతీయులై కూడుకొనిన శిల్పులసమూహము పేరు.

* కులిక స్స్యా త్కులశ్రేష్ఠీ-

కుల మస్యాస్తీతి కులికః-కులము గలవాఁడు. పా. కులకః, కులే శ్రేష్ఠత్వ మస్యేతి కులశ్రేష్ఠీ. న. పు. కులమందు శ్రేష్ఠ్యముగలవాఁడు. ఈ ౨ శిల్పికులములోఁ బ్రధానుఁడైనవానిపేళ్లు.

* మాలాకారస్తు మాలికః. ౫

మాలాం కరోతీతి మాలాకారః. డు కృఞ్ కరణే. పువ్వులదండలను గట్టువాఁడు. ౧. మాలానిర్మాణం శిల్పమస్య మాలికః-పువ్వులదండలఁ గట్టుట పనిగాఁ గలవాఁడు. ఈ ౨ పువ్వులుగట్టి యమ్మువాని పేళ్లు.

* కుమ్భకారః కులాల స్స్యాత్-

కుంభం కరోతీతి కుంభకారః. డు కృఞ్ కరణే. కడవలు చేయువాఁడు. ౧. కుం భూమిం లడతి మృదర్థమితి కులాలః. లడ మర్దనే. లడయోరభేదః. మంటికొఱకు భూమిని మర్దించువాఁడు. ఈ ౨ కుమ్మరవాని పేళ్లు.

* పలగణ్డస్తు లేపకః,

పలేన మాంసేనేవ గండతి సుధాదినా భిత్త్యాదికమితి పలగండః. గడి సేచనే. మాంసముచేతంబలె సున్నము మొదలైనవానిచేత గోడ మొదలైనవానిని మెత్తువాఁడు. ౧. లింపతి సుధాదినా ప్రాసాదాదికమితి లేపకః. లిప ఉపదేహే. సున్నము మొదలైనదానితో మేడలు మొదలైనదానికి పూఁత పూయువాఁడు. ఈ ౨ సున్నపుగార చేయువాని పేళ్లు.

* తన్తువాయః కువిన్దస్స్యాత్-

తంతూన్ వయతీతి తంతువాయః. వేఞ్ తంతుసంతానే. నూలును నేయువాఁడు. ౧. పటనిర్మాణే కుప్యతీతి కువిందః. కుప కోపే. కోక నేయునపుడు కోపగించుకొనువాఁడు. కుం భువం విందతి పటాదిరచనార్థమితి వా కువిందః. విద్ ౢ లాభే. కోక నేయుటకై భూమిని బొందియుండువాఁడు. ఈ ౨ సాలెవాని పేళ్లు.

* తున్నవాయస్తు సౌచికః. ౬

తున్నం త్రుటితం వయతీతి తున్నవాయః. వేఞ్ తంతుసంతానే. చినిఁగినదానిఁ గూర్చువాఁడు. సూచీకర్మ శిల్పమస్యేతి సౌచికః-సూదిపని శిల్పముగాఁ గలవాఁడు. ఈ ౨ కుట్రపువాని పేళ్లు. చెప్పెవాఁడు.

* రఙ్గాజీవ శ్చిత్రకరః-

రజ్యతే ధవళం రక్తతామాపద్యతేఽస్మిన్నితి రంగః హరితాళాదిః. రంగేన ఆజీవతీతి రంగాజీవః - తెలఁపు దీనిచే వర్ణాంతరమును బొందును గనుక రంగమనఁగా హరిదళము మొదలయినవి. వానిచేత బ్రతుకువాఁడు. ౧. చిత్రం కరోతీతి చిత్రకరః. డు కృఞ్ కరణే. చిత్తరువును

రచించువాఁడు. ఈ ౨ చిత్తరువు వ్రాయువాని పేళ్లు.

* శస్త్రమార్జోఽసిధావకః,

శస్త్రాణి మార్ష్టీతి శస్త్రమార్జః. అసిం ధావయతీతి అసిధావకః. మృజూ శుద్ధౌ. ధావు గతిశుద్ధ్యోః. ఆయుధములను (సానపట్టి) వాఁడి చేయువాఁడు. ఈ ౨ ఆయుధములు చికిలిచేయువాని పేళ్లు.

* పాదూకృ చ్చర్మకార స్స్యాత్-

పాదూం కరోతీతి పాదూకృత్. త. పు. ముచ్చెలు సేయువాఁడు. పా. పాదుకృత్. చర్మ కరోతి వికారతామాపాదయతీతి చర్మకారః-తోళ్లను పాదరక్షాదివికారమును బొందించువాఁడు. ఈ ౨ గొడగరవాని పేళ్లు. (తోళ్లూని) చెప్పులు గుట్టువాఁడు.

* వ్యోకారో లోహకారకః. ౭

వ్యో అయః కరోతీతి వ్యోకారః. వ్యో అనఁగా నినుము; దానిఁ జేయువాఁడు. డు కృఞ్ కరణే. ౧. లోహం కరోతీతి లోహకారకః. గనిలో నినుముఁ దెచ్చి ఇనుమును జేయువాఁడు. ఈ ౨ కరమలవాని పేళ్లు. ప్రసిద్ధమైన లోహకార శుద్ధలోహము చేయు కోసలాదిదేశమందుండు వింధ్యాటవీ జాతివిశేషము పేళ్లని కొందఱు. అట్లు హర్షచరితమందలి వర్ణనమందు ప్రయోగము. "ఊష్మాణం క్వచి దన్యత్ర గ్రాహయంతు మివాంగారీయదారుసంగ్రహై రోవ్యకారైః" అని.

* నాడింధమ స్స్వర్ణకారః కలాదో రుక్మకారకే,

అగ్నిసందీపనార్థం నాడిం ధమతీతి నాడింధమః. ధ్మా శబ్దాగ్నిసంయోగయోః. అగ్ని ప్రజ్వలించుకొఱకు కొలిమి నూఁదువాఁడు. ౧. స్వర్ణం కరోతీతి స్వర్ణకారః. డు కృఞ్ కరణే. బంగారుఁ జేయువాఁడు. ౨. కలాం స్వర్ణశిల్ప మాదత్త ఇతి కలాదః. డుదాఞ్ దానే. బంగారు చేయువిద్యను స్వీకరించువాఁడు. ౩. రుక్మం కరోతీతి రుక్మకారకః. బంగారును సొమ్ముగాఁ జేయువాఁడు. ఈ ౪ అగసాలవాని పేళ్లు.

* స్యా చ్ఛాఙ్ఖికః కామ్బవికః-

శంఖస్య వికారః శాంఖం, తత్పణ్యమస్య శాంఖికః. కంబో ర్వికారః కాంబవః, తత్పణ్య మస్య కాంబవికః. శంఖముచేతఁ జేసిన కడియములు మొదలైనవి అమ్మకపుసరకులుగాఁ గలవాఁడు. ఈ ౨ శంఖముచేత

కడియములు మొదలైనవి చేసి యమ్మువానిపేళ్లు.

* శౌల్బిక స్తామ్రకుట్టకః. ౮

శుల్బం తామ్రనిర్మాణం శిల్ప మస్యేతి శౌల్బికః - శుల్బమనఁగా రాగిచేయుట; అది పనిగాఁ గలవాఁడు. ౧. తామ్రం కుట్టయతి ఛేదయతీతి తామ్రకుట్టకః. కుట్ట ఛేదనకుత్సనయోః. పనికొఱకు రాగిని నలుకు వాఁడు. ఈ ౨ రాగిపనిఁ జేయువానిపేళ్లు.

* తక్షా తు వర్ధకి స్త్వష్టా రథకారశ్చ కాష్ఠతట్,

తక్ష్ణోతి త్వక్ష్ణోతి చ కాష్ఠాని తనూకరోతీతి తక్షా. న. పు. త్వష్టా చ. ఋ. పు. తక్షూ త్వక్షూ తనూకరణే. కొయ్యలు చెక్కువాఁడు. ౧, ౨. వర్ధయతి ఛేదయతి కాష్ఠానీతి వర్ధకిః. ఇ. పు. వర్ధ ఛేదనే. కొయ్యలు నఱుకువాఁడు. ౩. రథం కరోతీతి రథకారః-రథమును జేయువాఁడు. ౪. కాష్ఠాని తక్ష్ణోతీతి కాష్ఠతట్. ష. పు. తక్షూ తనూకరణే. కొయ్యలుచెక్కువాఁడు. ఈ ౫ వడ్లవానిపేళ్లు.

* గ్రామాధీనో గ్రామతక్షః-

గ్రామాధీన స్తక్షా గ్రామతక్షః-గ్రామమునకు అధీనుఁడైనవడ్రంగి. ఈ ౧ గ్రామమునకు నధీనుఁడైన కాణాచివడ్రంగిపేరు.

* కౌటతక్షో௨నధీనకః. ౯

కుట్యాం స్వగృహే వర్తమానః కౌటః, కౌటశ్చాసౌ తక్షాచ కౌటతక్షః-తనయింట నుండువడ్రంగి ఒకరికి నధీనుఁడుగాక తనయింట నుండికూలిచేయు వడ్రంగిపేరు.

* క్షురీ ముణ్డీ దివాకీర్తి నాపి తాన్తావసాయినః,

క్షుర మస్యాస్తీతి క్షురీ. న. పు. కత్తి గలవాఁడు. ౧. ముండయతి కేశా నితి ముండీ. న. పు. ముండి ఖండనే. వెండ్రుకలు గొఱుగువాఁడు. ౨. దివైవకీర్త్యతే రాత్రౌ క్షురకర్మ నిషేధాదితి దివాకీర్తిః. ఇ. పు. కౄత సంశబ్దనే. రాత్రిక్షౌరము నిషిద్ధమౌటవలన పగలే పిలువఁబడువాఁడు. నాప్నోతి అస్పృశ్యత్వాదితి నాపితః ఆప్ౢ వ్యాప్తౌ. అస్పృశ్యుండౌట వలన నంతట వ్యాపింపనివాఁడు. ౪. అంతే అవస్థాతుం శీలమస్య అంతావసాయీ. న. పు. షో௨న్తకర్మణి. అవపూర్వః అర్థాంతరే వర్తతే. కడపట నుండు స్వభావముగలవాఁడు. ఈ ౫ మంగలవానిపేళ్లు.

* నిర్ణేజక స్స్యా ద్రజకః-

నేనేక్తి క్షాళయతి వస్త్రాణీతి నిర్ణేజకః. ణిజిర్ శౌచపోషణయోః. కోకల నుదుకువాఁడు. రంజయతి వస్త్రాణి రజకః. రంజ రాగే. కోకలకు వన్నె గలుగఁజేయువాఁడు. ఈ ౨ చాకలవానిపేళ్లు.

* శౌణ్డికో మణ్డహారకః. ౧౦

శుండా పానస్థానం తాత్స్థ్యాత్ సురాపిశుండా; సా పణ్యమస్యేతి శౌండికః. శుండ యనఁగా పానస్థానము; అందుండునది గనుక సురయు శుండ యనిపించుకొనును. దాని నమ్మువాఁడు. ౧. మండ మచ్ఛసురాం హరతీతి మండహారకః. హృఞ్ హరణే. కల్లుమీఁది తేటను అమ్ముటకై తీయువాఁడు. ఈ ౨ కల్లమ్మువానిపేళ్లు.

* జాబాల స్స్యా దజాజీవీ-

అజాః పాలయతీతి జాబాలః. పాల రక్షణే. మేఁకలఁగాచువాఁడు. ౧. అజాభి ర్జీవతీత్యజాజీవీ. న. పు. జీవ ప్రాణధారణే. మేఁకలచేత బ్రతుకువాఁడు. పా. అజాజీవః. 'అజాపాల మజాజీవ' మని రత్నమాల. ఈ ౨ మేఁకలఁ గాచువానిపేళ్లు.

* దేవాజీవస్తు దేవలః,

దేవేన జీవతీతి దేవాజీవః. జీవ ప్రాణధారణే. దేవరచేత బ్రతుకువాఁడు. దేవాన్ లాతి పూజార్థమితి దేవలః. లా ఆదానే. పూజించు నిమిత్తమై దేవరను స్వీకరించువాఁడు. ఈ ౨ కూలికి దేవరను బూజించువానిపేళ్లు.

* స్యా న్మాయా శామ్బరీ-

మాత్యస్యాం విశ్వమితి మాయా. మా మానే. దీనియందు జగత్తు మితమై యుండును. మయస్యేయ మితి వా మాయా - మయుఁడను రాక్షసునిసంబంధమైనది. ౧. శంబరస్యేయం శాంబరీ. ఈ. స్త్రీ. శంబరుఁడను రాక్షసునిసంబంధమైనది. ఈ ౨ ఇంద్రజాలము మొదలైనమాయపేళ్లు.

* మాయాకారస్తు ప్రాతిహారకః. ౧౧

మాయాం కరోతీతి మాయాకారః-మాయ చేయువాఁడు. ౧ ప్రతిహారతి నయనే ఇతి ప్రాతిహారకః - కనుకట్టుచేత దృష్టిని హారించువాఁడు. పా. ప్రతిహారకః; ప్రతిహారికః. 'మాయాకారకసుజ్ఞః స్యాత్ప్రతి

తిహౌరక ఇరంమదో దభ్రార్చిః' అని వరరుచి ఆర్యయందుఁ జెప్పినాఁడు. ఈ ౨ మాయచేయువానిపేళ్లు.

* శైలాలినస్తు శైలూషా జాయాజీవాః కృశాశ్వినః,
భారతా ఇత్యపి నటాః-

శిలాలినా ప్రోక్తం నటసూత్ర మధీయత ఇతి శైలాలినః. న. పుం. శిలాలిచేతఁ జెప్పఁబడిన నటసూత్రము నధ్యయనముచేయువారు. ౧. శిలూషస్య ఋషే ర్గోత్రాపత్యాని శైలూషాః - శిలూషుఁ డను ఋషి యొక్క సంతతియందుఁ బుట్టినవారు. ౨. జాయయా జీవ న్తీతి జాయా జీవాః. జీవ ప్రాణధారణే. పెండ్లాముచేత జీవించువారు. ౩. కృశాశ్వేన ప్రోక్తం నటసూత్ర మధీయత ఇతి కృశాశ్వినః. న. పు. కృశాశ్వునిచేతఁ జెప్పఁబడిన నటసూత్రముల నధ్యయనముచేయువారు. ౪. భరతస్య గోత్రాపత్యాని భారతాః-భరతుఁడనుఋషియొక్క గోత్రమునందుఁ బుట్టిన వారు. ౫. నటంతీతి నటాః. నట నృత్తౌ. ఆడువారు. ఈ౬ నట్టువవారిపేళ్లు.

* చారణాస్తు కుశీలవాః. ౧౨

దిగంతేషు కీర్తిం చారయంతీతి చారణాః. చర గతిభక్షణయోః. దిగంతములయందు కీర్తిని నెగడఁ జేయువారు. ౧. కుత్సితం శీల మేషా మితి కుశీలవాః-కుత్సిత మైన నడవడి కలవారు. ఈ ౨ దిక్కులయందు సంచరించు బట్టువారికిఁగాని నట్టువవారికిఁగాని పేళ్లు.

* మార్దఙ్గికా మౌరజికాః-

మృదంగవాదనం శిల్ప మేషామితి మార్దంగికాః. మురజవాదనం శిల్ప మేషా మితి మౌరజికాః - మద్దెలవాయించుట పనిగాఁ గల వారు. ఈ ౨ మద్దెలవాయించువారిపేళ్లు.

* పాణివాదాస్తు పాణిఘాః,

పాణీ వాదయ న్తీతి పాణివాదాః. వద వ్యక్తాయాం వాచి. చేతుల వాయించువారు. పాణిం ఘ్న న్తీతి పాణిఘాః. హన హింసాగత్యోః. చేతులతో తాళముఁ దట్టువారు. ఈ౨ చేతులతాళముఁ గొట్టువారిపేళ్లు.

* వేణుధ్మాః స్యు ర్వైణవికాః-

వేణుం ధమ న్తీతి వేణుధ్మాః. అ. పు. ధ్మా శబ్దాగ్నిసంయోగయోః. పిల్లఁగ్రోవి నూఁదువారు. ౧. వేణో ర్వికారః వైణవం. తద్వా

దనం శిల్ప మేషామితి వైణవికాః-వెదురుతోఁ జేసినపిల్లంగ్రోవి నూఁదుటయే పనిగాఁ గలవారు. ఈ ౨ పిల్లనగ్రోవి నూఁదువారిపేళ్లు.

* వీణావాదాస్తు వైణికాః. ౧౩

వీణాం వాదయంతీతి వీణావాదాః. వద వ్యక్తాయాం వాచి. వీణను వాయించువారు. ౧. వీణావాదనం శిల్పమేషా మితి వైణికాః. వీణవాయించుట పనిగాఁ గలవారు. ఈ ౨ వీణ వాయించువారిపేళ్లు.

* జీవాన్తక శ్శాకునికః-

జీవానాం పక్షిణా మంతకో జీవాంతకః - పక్షిరూపము లైన జీవములకు అంతకుఁడు. ౧. శకునాన్ పక్షిణో హన్తీతి శాకునికః-పక్షులఁ జంపువాఁడు. ఈ ౨ పక్షులవేఁటాడువాని పేళ్లు.

* ద్వౌ వాగురిక జాలికౌ,

వాగురయా చరతి వాగురికః. జాలేన చరతి జాలికః - వలచేత చరించువాఁడు. ఈ ౨ ను వలవేఁటకానిపేళ్లు. ౧౪

* వైతంసికః కౌటికశ్చ మాంసికశ్చ సమం త్రయమ్.

మృగపక్ష్యాదే ర్బంధనోపాయో వితంసః; తేన చరతీతి వైతంసికః-మృగపక్ష్యాదులను బట్టుటకు సాధనములైన త్రాళ్లు మొదలైనవి వితంసము; వానితోడ సంచరించువాఁడు. ౧. మృగపక్ష్యాది బంధనయన్త్రం కూటః; తేన చరతీతి కౌటికః-మృగపక్ష్యాదులను బట్టుట కుపయోగించు గాలము, ఉరులు మొదలైనవి కూటము; అందుచేత చరించువాఁడు కౌటికుఁడు. ౨. మాంసం పణ్యమస్య మాంసికః. మాంసము అమ్ముడుసరకుగాఁ గలవాఁడు. ఈమూఁడుశబ్దములు పర్యాయములు. ఈ ౩ మాంసమమ్మువానిపేళ్లు.

* భృతకో భృతిభు క్కర్మకరో వైతనికశ్చ సః,

భ్రియత ఇతి భృతః అనుకంపనీయో భృతో భృతకః. భృఞ్ భరణే. దయకు పాత్రుఁడై భరింపఁబడువాఁడు. ౧. భృతిం భు ఙ్క్తే-ఇతి భృతిభుక్. జ. పు. భుజ పాలనాభ్యవహారయోః. కూలిని భుజించువాఁడు. ౨. కర్మ కరోతీతి కర్మకరః. డు కృఞ్ కరణే. చెప్పినపనిఁ జేయువాఁడు. ౩. వేతనేన జీవతీతి వైతనికః-కూలిచేత బ్రతుకువాఁడు. ఈ ౪ కూలివానిపేళ్లు.

* వార్తావహో వైవధికః-

వార్తా వాణిజ్యాదిజీవికా. తాదర్థ్యా ద్ధాన్యాదికమపి వార్తా, తాం వహతీతి వార్తావహః. వహప్రాపణే. వార్త యనఁగా బేరము మొదలైన జీవనోపాయము; తదర్థములైన ధాన్యాదులును వార్త యనఁబడును. ఆధాన్యాదుల మోయువాఁడు గనుక వార్తావహుఁడు. ౧.వివధేన హరతీతి వైవధికః - కావడిచేత ధాన్యము మొదలైనవానిని గొనిపోవువాఁడు. ఈ ౨ కావడి మోయువానిపేళ్లు.

* భారవాహస్తు భారికః. ౧౫

భారం వహతీతి భారవాహః, భారికశ్చ. వహ ప్రాపణే. బరువును మోయువాఁడు. మోఁపుమోయువానిపేళ్లు.

* వివర్ణః పామరో నీచః ప్రాకృతశ్చ పృథగ్జనః.
నిహీనోఽపశదో జాల్మః క్షుల్లకశ్చేతరశ్చ సః. ౧౬

విరుద్ధో వర్ణో జాతి ర్యశో వాస్య వివర్ణః-విరుద్ధమైనజాతిగాని కీర్తిగాని కలవాఁడు. ౧. పాప్మానం పామానం వా రాతీతి పామరః. రా ఆదానే. పాపమును గాని తీఁటను గాని పుచ్చుకొనువాఁడు. ౨. నికర్షమఞ్చతీతి నీచః. అంచు గతిపూజనయోః. తక్కువను బొందువాఁడు. ౩. ప్రకృతౌ యథాజాతభావే వర్తమానో న వ్యుత్పన్న ఇతి ప్రాకృతః-విశేషజ్ఞానము లేక పుట్టినప్పటివలె నుండువాఁడు. ౪. సజ్జనేభ్యః పృథగ్భూతో జనః పృథగ్జనః - లోకములోని సజ్జనులకంటె నితరమైన జనుఁడు. ౫. నితరాం హీయతే జనై రితి నిహీనః. ఓ హాక్ త్యాగే. మిక్కిలి జనులచేత విడువఁబడువాఁడు. ౬.అపశీయత ఇత్యపశదః. శద్లృ శాతనే. అపకృష్టుఁడై చెడువాఁడు. పా. అపసదః. ౭. జలతి జడీభవతి జాల్మః. జల ఘాన్యే. జడుఁడై యుండువాఁడు. ౮. క్షుదం లాతీతి క్షుల్లకః-క్షుద్రుఁడై ఆఁకలి గొనియుండువాఁడు. పా. ఖులకః. "ఖులకస్త్రీషు నీచేఽల్పే" అని ఖకారాదులయందు రభసుఁడు. ౯. ఇతం క్షుద్రవృత్తిం రా తీతి ఇతరః. ఇణ్ గతౌ. రా ఆదానే. క్షుద్రమైన నడవడిని బొందువాఁడు. ఈ ౧౦ అల్పునిపేళ్లు.

* భృత్యే దాసేర దాసేయ దాస గోప్యక చేటకాః,
నియోజ్య కింకర ప్రైష్య భుజిష్య పరిచారకాః. ౧౭

భరణీయో భృత్యః.డు భృఞ్ ధారణపోషణయోః. పోషింపఁదగినవాఁడు. ౧. దాస్యా అపత్యం దాసేరః, దాసేయశ్చ. దాసీపుత్రుఁడు. ౨, ౩. దంసయతే స్వామికార్యాణి సావధానేనేతి దాసః. దసి దంశదర్శనయోః. స్వామికార్యములను సావధానముగాఁ జూచువాఁడు. ౪. గోపనీయో గోప్యకః. గుపూ రక్షణే. రక్షింపఁదగినవాఁడు. ౫. చిట్యతే ప్రేష్యత ఇతి చేటకః. చిట పరప్రేష్యే. పనుల కంపఁబడువాఁడు. ౬. నియోక్తుం శక్యో నియోజ్యః. యుజిర్ యోగే. నియోగింప శక్యమైనవాఁడు. ౭. కిమపి కరోతీతి కింకరః. డు కృఞ్ కరణే. దేనినైనను చేయువాఁడు.౮.ప్రేషితుం యోగ్యః ప్రేష్యః. ఇష గతౌ. పనులకుఁ బంపఁదగినవాఁడు. ౯. భుఙ్క్తే వేతన మితి భుజిష్యః-కూలిని భుజించువాఁడు.౧౦. పరిచరతీతి పరిచారకః. చర గతి భక్షణయోః. పరిచర్యఁ జేయువాఁడు. ఈ ౧౧ బంటుపేళ్లు.

* పరాచిత పరిస్కన్ద పరజాత పరైధితాః,

పరై రాచిత ఇతి పరాచితః. చిఞ్ చయనే. పరులచేఁ బెంపఁబడువాఁడు. ౧. పరితః స్కందతీతి పరిస్కందః. స్కందిర్ గతిశోషణయోః. అంతటఁ దిరుగువాఁడు. ౨. పరస్మాజ్జాత ఇవ వర్తత ఇతి పరజాతః. జనీ ప్రాదుర్భావే. పరులచేఁ బెంచఁబడి వారికిఁ బుట్టినబిడ్డవలె నుండువాఁడు. ౩. పరై రేధితో వర్తత ఇతి పరైధితః. ఏధ వృద్ధౌ. పరులచేఁ బెంచఁబడియుండువాఁడు. ఈ ౪ పెంపుడుబంటుపేళ్లు.

* మన్దస్తున్దపరిమృజ ఆలస్యశ్శీతకోఽలసోఽనుష్ణః. ౧౮

ఆలస్యేన మందతే-స్వపితీవేతి మందః. మది స్తుత్యాదౌ. ఆలస్యముచేత నిద్రపోవువానివలె నుండువాఁడు. ౧. పునః పునస్తుందం పరిమార్ష్టి తుందపరిమృజః. మృజూ శుద్ధౌ. పలుమాఱు కడుపు నిమురుకొనువాఁడు. ౨. న లసతీ త్యలసః అలస ఏవాలస్యః - ప్రకాశించువాఁడు కాఁడు గనుక అలసుఁడు, అలసుఁడే ఆలస్యుఁడు. ౩.శీతం మందం కరోతీతి శీతకః-మందముగా కార్యమును జేయువాఁడు. ౪. అలసః ఉక్తః. ౫. నవిద్యతే ఉష్ణం తేజోఽస్యేతి అనుష్ణః-ప్రకాశము లేనివాఁడు. ఈ ౬ అలసునిపేళ్లు.

* దక్షే తు చతుర పేశల పటవ స్సూత్థాన ఉష్ణశ్చ,

దక్షతే కార్యం శీఘ్రం కరోతీతి దక్షః. దక్ష వృద్ధౌ శీఘ్రార్థే చ. కార్యమును గొబ్బునఁ జేయువాఁడు. ౧. చతతే కాంక్షతే ప్రయోజనమితి చతురః. చతే చదే యాచనే చ. ప్రయోజనమును గాంక్షించువాఁడు. ౨. పింశతి అవయవో భవతి కార్యేష్వితి పేశలః. పిశ అవయవే. అన్ని ప్రయోజనములందు నవయవభూతుఁడై యుండువాఁడు. 3. పాటయతి ప్రయోజనానీతి పటుః. ఉ. పు. పట గతౌ. ప్రయోజనముల నడపించువాఁడు. ౪. సుష్ఠు ఉత్థాన ముద్యోగోయస్య సూత్థానః. మంచి యుద్యోగము గలవాఁడు. ౫. ఓషత్యకార్య మిత్యుష్ణః. ఉష దాహే. అకార్యమును తెలుచువాఁడు. ఈ ౬ నేర్పరిపేళ్లు.

* చణ్డాల ప్లవ మాతఙ్గ దివాకీర్తి జనంగమాః. ౧౯
నిషాద శ్వపచా వన్తేవాసి చాణ్డాల పుల్కసాః,

చండతే కుప్యతీతి చండాలః. చడి కోపే. కోపగించుకొనువాఁడు. ౧. ప్లవతే ఉగ్రకర్మణ ఇతి ప్లవః. ప్లుఙ్ గతౌ. క్రూరకర్మకొఱకు పోవువాఁడు. ౨. మా తంగతి న గచ్ఛతి గ్రామమధ్య మితి మాతంగః. తగి గతౌ. గ్రామమధ్యమును బొందనివాఁడు. మతంగసంతతి కాఁగా మాతంగులని పౌరాణికులు చెప్పుదురు. 3. దివసస్య పుణ్యకాలత్వాత్ దివా అకీర్తన మస్యేతి దివాకీర్తిః. కౄత సంశబ్దే. పగలు పుణ్యకాలము గనుక అం దుచ్చారణలేనివాఁడు. ౪. జనాద్గచ్ఛతీతి జనంగమః గమ్ఌ గతౌ. జనులనుండి తొలఁగిపోవువాఁడు. నిషీదతి పాప మస్మిన్నితి నిషాదః. షద్ఌ విశరణగత్యవసాదనేషు. వీనియందు పాప ముండును. ౬. శ్వానం పచతీతి శ్వపచః. డు పచ్ష్ పాకే. కుక్కను వండుకొను వాఁడు. ౭. అన్తే గ్రామాన్తే వసతీతి-అంతేవాసీ. న. పు. వస నివాసే. గ్రామముకడపట నుండువాఁడు. ౮. చండాల ఏవ చాణ్డాలః - చండాలుఁడే చాండాలుఁడు. ౯. పులంతీతి పులాః మహాంతః, తాన్ స్పర్శనేన కత్సితాన్ శాతయతీతి పుల్కసః. పుల మహత్త్వే. కస గతి శాతనయోః. పెద్దలను స్పర్శచేతఁ జెఱుచువాఁడు. ఈ ౧౦ మాలవానిపేళ్లు.

* భేదాః కిరాత శబర పులిన్దా మ్లేచ్ఛజాతయః. ౨౦

"గోమాంసభక్షకో యస్తు లోకబాహ్యం చ భాషతే, సర్వాచారవిహీనోఽసౌ మ్లేచ్ఛ ఇత్యభిధీయతే" అనురీతిని మ్లేచ్ఛంతే అవ్యక్తం

భాషంత ఇతి మ్లేచ్ఛాః. మ్లేచ్ఛ అవ్యక్తే శబ్దే. వ్యక్తముగాకుండఁ బలుకువారు గనుక మ్లేచ్ఛులు. మ్లేచ్ఛజాతులలో నెమలిపింఛము మొదలైనవి కట్టుకొనువారు కిరాతులు. ౧. ఆకులుకట్టుకొనువాండ్రు శబరులు. తమ భాషయేకాని యొకరిభాష నెఱుఁగనివారు పుళిందులు. కీతి శబ్దం రాతీతి కిరాతః. రా ఆదానే. కీయనుశబ్దమును బలుకువాఁడు. శవతి గచ్ఛతి వన మితి శబరః. శు గతౌ. అడవిని దిరుగువాఁడు. ౧. పులంతీతి పుళిందాః. పుల మహత్త్వే. ప్రబలమైయుండువారు. ఈ 3 చండాలభేదములైన మ్లేచ్ఛజాతులపేళ్లు.

* వ్యాధో మృగవధాజీవో మృగయు ర్లుబ్ధకశ్చ సః,

విధ్యతి మృగానితి వ్యాధః. వ్యధ తాడనే. మృగములను జంపువాఁడు. ౧. మృగవధే నాజీవతీతి మృగవధాజీవః. జీవ ప్రాణధారణే. మృగవధచేత బ్రతుకువాఁడు. ౨. మృగాన్ వధార్థం యాతీతి మృగయుః. ఉ. పు. యా ప్రాపణే. వధార్థమయి మృగములను దఱుముకొనిపోవువాఁడు. 3. లుభ్యతి మృగేష్వితి లుబ్ధకః. లుభ గార్ధ్యే. మృగముల యం దాసగొనువాఁడు. ఈ ౪ బోయవానిపేళ్లు.

* కౌలేయక స్సారమేయః కుక్కురో మృగదంశకః ౨౧
శునకో భషక శ్శ్వా స్యాత్-

కులే గృహే భవః కౌలేయకః-ఇంట నుండునది. ౧ సరమా శునీ; తస్యా అపత్యం సారమేయః - సరమ యనఁగా నాఁడుకుక్క; దానికిఁ బుట్టినది. ౨. కోకతే అస్థ్యాదిక మాదత్త ఇతి కుక్కురః. కుక వృక ఆదానే. మృగాన్ ముడుసు (ఎముక)లు మొదలయినవానిని దెచ్చుకొనునది. మృగములను గొఱుకునది. 3. దశతీతి మృగదంశకః. దంశ దంశనే. మృగములను గఱచునది. భషతీతి శునతి ఇతస్తతో గచ్ఛతీతి శునకః. శున గతౌ. ఇట్టటుఁ దిరుగునది. ౪. శ్వయతి గచ్ఛతీతి శ్వా. న. పు. టుఓశ్వి గతివృద్ధ్యోః. తిరుగుచుండునది. భషకః. భష భషణే. భషణం శ్వరవః. మొఱుగునది. ఈ ౭ కుక్కపేళ్లు.

* అలర్క స్తు స యోగితః,

అల్యతే వార్యతే దంశభయాదిత్యలర్కః. అల వారణే. కఱచు నను భయమువలన నడ్డగింపఁబడునది. ఈ ౧ ఔషధప్రయోగమువలన వెఱ్ఱి పట్టినకుక్కపేరు.

* శ్వా విశ్వకద్రు ర్మృగయాకుశలః-

విశ్వాన్ మృగాన్ కందయతీతి విశ్వకద్రుః. ఉ. పు. కది రోదనే. సకలమైనమృగములను మొఱ పెట్టించునది. ఈ ౧ వేటయందు నేర్పు గల కుక్క పేరు.

* సరమా శునీ. ౨౨

సరతి శ్వానం ప్రతీతి సరమా. సృ గతౌ. మొగకుక్కనుగూర్చి పోవునది. ౧. శునః స్త్రీ శునీ. ఈ. సీ. ఈ ౨ ఆఁడుకుక్క పేళ్లు.

* విట్చర స్సూకరో గ్రామ్యో-

విషం విష్ఠాం చరతీతి విట్చరః. చర గతిభక్షణయోః. విష్ఠను తినునది. ఈ ౧ ఊరఁబంది పేరు.

* బర్కర స్తరుణః పశుః,

వర్కతే తృణాదికమితి బర్కరః. వృక ఆదానే. కసవు మొదలైనవి తినునది. ఈ ౧. ప్రాయపువయస్సుగలపశుమాత్రమునకు పేరు.

* ఆచ్ఛోదనం మృగవ్యం స్యాదాఖేటో మృగయా స్త్రియామ్. ౨3

ఆ సమంతా చ్ఛోద్యంతే మృగా అత్రేతి ఆచ్ఛోదనం. చుద ప్రేరణే. మృగములు దీనియందు తఱుమఁబడును. ౧. మృగా విధ్యంతే అస్మిన్నితి మృగవ్యం. వ్యధ తాడనే. దీనియందు మృగములు సంహరింపఁబడును. ౨.ఆఖేట్యంతే మృగా అత్రేతి ఆఖేటః. ఖట త్రాసే. దీనియందు మృగములు వెఱపింపఁబడును. 3. మృగాణా మన్వేషణం మృగయా. మృగ అన్వేషణే. మృగములను వెదకుట. ఈ ౪ వేటపేళ్లు.

* దక్షిణారు ర్లుబ్ధయోగా ద్దక్షిణేర్మా కురఙ్గకః,

దక్షిణే దక్షిణభాగే ఈర్మం వ్రణమస్య దక్షిణేర్మా. న. పు. కుడిదిక్కున గాయము తగిలినది. ఈ ౧ వేటకానిచేత కుడిదిక్కున గాయము చేయఁబడిన మృగము పేరు.

* చోరై కాగారిక స్తేన దస్యు తస్కర మోషకాః. ౨౪

ప్రతిరోధి పరాస్కన్ది పాటచ్చర మలిమ్లుచాః,

చోరయతీతి చోరః. చుర స్తేయే. దొంగిలించువాఁడు. పా. చురా చౌర్యం శీలమస్యేతి చౌరః-దొంగిలించుట స్వభావముగాఁ గలవాఁడు. ౧. ఏక మసంబాధం గృహం ప్రయోజన మస్యేతి ఐకాగారికః-దొంగిలించుటకొఱకు జనసమ్మర్దములేనియిల్లు ప్రయోజనముగాఁ గలవాఁడు. ౨. స్తేనయతి స్తేనః. స్తేన చౌర్యే. ముచ్చిలించువాఁడు. 3. దస్యత్యుపక్షిణోతి కదాచిదితి దస్యుః. ఉ. పు. దసు ఉపక్షయే. ఒకానొకప్పుడు చెడిపోవువాఁడు. ౪. తత్ చోరకర్మ కరోతీతి తస్కరః. డు కృఞ్ కరణే. దొంగతనముఁ జేయువాఁడు. ౫. ముష్ణాతీతి మోషకః. ముష స్తేయే. దొంగిలించువాఁడు. ౬. ప్రతిరుణద్ధీతి ప్రతిరోధీ. న. పు. రుధిర్ ఆవరణే. అడ్డగించువాఁడు. ౭. పరా నాస్కందయతీతి పరాస్కందీ. న. పు. స్కందిర్ గతిశోషణయోః. పరుల శోషింపఁజేయువాఁడు. ౮. పాటయన్ విదళయన్ చరతీతి పాటచ్చరః. చర గతిభక్షణయోః. పీడించుచుఁ జరించువాఁడు. పటచ్చర మపి గృహ్ణాతీతి పాటచ్చరః - చినిఁగినకోకనైనను దీసికొనువాఁడు.౯.మలినం యథా తథా మ్లోచతి గచ్ఛతీతి మలిమ్లుచః. మ్లుచు గత్యర్థః. మలినముగాఁజరించువాఁడు. ఈ ౧౦ దొంగపేళ్లు.

* చౌరికా స్తైన్య చౌర్యే చ స్తేయమ్-

చోరస్య కర్మ చౌరికా, చౌర్యం చ - చోరునియొక్క కర్మము గనుక చౌరిక, చౌర్యమును. స్తేనస్య కర్మ స్తైన్యం, స్తేయం చ - స్తేనుఁడనఁగా దొంగ; వానియొక్క కర్మ. ఈ ౪ దొంగతనముపేళ్లు.

* లోప్త్రం తు తద్ధనమ్. ౨౫

లుప్యత ఇతి లోప్త్రం. లుప్ౢ ఛేదనే. అపహరింపఁబడునది. ఈ ౧ దొంగిలించినసొమ్ము పేరు.

* వితంస స్తూపకరణం బన్ధనే మృగపక్షిణామ్,

వితంస్యత ఇతి వితంసః. తసి భూష అలంకారే. చక్కఁజేయఁబడునది. పా. వీతంసః. మృగములను పక్షులను బట్టుటకు సాధనమైన యురులు మొదలయినవాని పేరు.

* ఉన్మాథః కూటయ న్త్రం స్యాత్ -

ఉన్మథ్యంతే మృగాదయో ౽నేనే త్యున్మాథః. మంథ విలోడనే. మృగములు దీనిచేతఁ బీడింపఁబడును. కూటేన కృతం యంత్రం కూటయంత్రం. కపటమునఁ జేయఁబడినయంత్రము. బోనుపేళ్లు. గాలమని కొందఱు.

వాగురా మృగబన్ధనీ. ౨౬

మృగబంధనే అవగురతే వాగురా. గురీ ఉద్యమనే. మృగబంధనమం దుద్యోగించునది. ౧. మృగా బధ్యంతే అనయేతి మృగబంధనీ. ఈ. సీ. బంధ బంధనే. మృగములు దీనిచేత బంధింపఁబడును. ఈ ౨ మృగములఁబట్టు వలపేళ్లు.

* శుల్బం వటారకః స్త్రీతు రజ్జు స్త్రిషు వటీ గుణః.

శోచంత్యనేన మృగాదయ ఇతి శుల్బం. శుచ శోకే. మృగాదులు దీనిచేత దుఃఖించును. పా. శుమ్బం. ౧. వట్యతే వేష్ట్యత ఇతి వటారకః. వట వేష్టనే. చుట్టఁబడునది. పా. వరాటకః. ౨. సృజ్యత ఇతి రజ్జుః. ఉ. సీ. సృజ విసర్గే.సృజింపఁబడునది ౩.వట్యతే వేష్ట్యత ఇతి వటీ. వటవేష్టనే. త్రి. చుట్టఁబడునది.౪.గుణ్యతే అభ్యస్యతే బంధనాయేతి గుణః. గుణ అభ్యాసే. బంధనముకొఱ కభ్యసింపఁబడునది. ఈ ౫ త్రాడుపేళ్లు.

* ఉద్ఘాటనం ఘటీయన్త్రం సలిలోద్వాహనం ప్రహేః. ౨౭

ఉద్ఘాట్యతే జల మనేనే త్యుద్ఘాటనం. ఘట సంఘాతే. దీనిచేత నీళ్లు కూర్చఁబడును. ౧. ఘటీభిః కృతం యంత్రం ఘటీయంత్రం-కడవలచేతఁ జేయఁబడినయంత్రము. ఈ ౨ నూతినుండి నీళ్లెత్తెడురాట్నము (ఏతము) మొదలయినదానిపేళ్లు.

* పుంసి వేమా వాయదణ్డః-

వయంత్యనేనేతి వేమా. న. పు. వేఞ్ తంతుసంతానే. దీనిచేత నేయుదురు. వయనం వాయః, వాయస్య దండో వాయదండః. పా. వాపదండః. వాయమనఁగా నేయుట, నేయునట్టిపలక వాయదండము. ఈ ౨ కోకలు నేయుతాఁకుడుపలకపేళ్లు.

* సూత్రాణి నరి తన్తవః,

సీవ్యంత్యేభిరితి సూత్రాణి. షివ్ తంతుసంతానే. వీనిచేత నేయుదురు. ౧. తన్యతే వస్త్ర మేభిరితి తంతవః. ఉ. పు. తను విస్తారే. వీనిచేత వస్త్రము విస్తరింపఁబడును. ఈ ౨ నూలిపేళ్లు.

* వాణి ర్వ్యూతిః స్త్రియా తుల్యే-

వయనం వాణిః; వ్యూతిశ్చ. ఇ. సీ. వేఞ్ తంతుసంతానే. నేయుట. ఈ ౨ నేయుటపేళ్లు.

* పుస్తం లేప్యాదికర్మణి. ౨౮

పుస్త్యతే ఆద్రియత ఇతిపుస్తం. పుస్త బుస్త ఆదరానాదరయోః. చేయువానిచేత నాదరింపఁబడునది. ఆవి శబ్దముచేత మృత్తికాకాష్ఠాదులచేఁ జేయఁబడినవియును జెప్పఁబడును. "మృదా వా దారుణా వాథ వస్త్రేణా ప్యథ చర్మణా, లోహరత్నైః కృతం వాపి పుస్త మిత్యభిధీయతే" అని. చెప్పుపని మొదలైనదానిపేరు. సాలెవాఁడు పడుగుచేయుపని పేరని కొందఱు.

* పాఞ్చాలికా పుత్రికా స్యా ద్వస్త్రదన్తాదిభిః కృతా,

పాంచాలదేశే భవా పాంచాలికా-పాంచాలదేశమందుఁ బుట్టినది. కృత్రిమా పుత్రీ పుత్రికా - పుత్రికవలె నుండునది. (అధి. జతుత్రపువికారే తు జాతుషం త్రాపుషం త్రిషు). ఈ ౨ వస్త్రదంతకాష్ఠాదులచేతఁ జేయఁబడినబొమ్మలపేళ్లు.

* పిటకః పేటకః-

పేటతీతి పిటకః, పేటకశ్చ. పిట సంఘాతే. కూడుకొనియుండునది పిటకము, పేటకమును. ఈ౨ పెట్టెపేళ్లు.

* పేటా మఞ్జూషా-

పేటతి వస్తుభిరితి పేటా. పిట సంఘాతే. వస్తువులతోఁ గూడుకొనియుండునది. ౧. మజ్జన్తి వస్తూ న్యత్రేతి మఞ్జూషా. టుమస్జో శుద్ధౌ. దీనియందు వస్తువు లణఁగియుండును. ఈ౨ మందసముపేళ్లు. ఈ ౪ను పర్యాయములని కొందఱు.

* అథ విహఙ్గికా. ౨౯

భారయష్టిః-

విహఙ్గసదృశత్వాత్ విహఙ్గికా - పక్షివలె నంతటఁ బోవునది. పా. విహఙ్గమా. భారవహనార్థం యష్టిః భారయష్టిః. ఇ. సీ. భారము మోయుటకొఱకైన బద్ద. ఈ ౨ కావడిబద్దపేళ్లు.

* తదాలమ్బి శిక్యం కాచః-

శక్నోతి భారం వోఢు మితి శిక్యం. శక్ ౯ శక్తౌ. భారమును వహించుటకు సమర్థమైనది. కచ్యతే బధ్యత ఇతి కాచః. కచ బంధనే. కట్టఁబడునది. కావడిబద్దయందు వ్రేలు ఉట్లపేళ్లు. (కావడిమట్టు).

* అథ పాదుకా,

పాదూ రుపానత్ స్త్రీ-

పద్య_న్తే అనయేతి పాదూః. ఉ. సీ. పద్ ౹ గతౌ. దీనిచేత నడచి పోవుదురు. ౧. పాదూ రేవ పాదుకా - పాదువే పాదుక. ౨. ఉపానహ్యతే పాదయో రితి ఉపానత్. హ. సీ. ణహ బంధనే. పాదముల యందుఁ గట్టఁబడునది. ఈ 3 చెప్పుల పేళ్లు.

* సై వానుపదీనా పదాయతా. 30

అనుపదం బద్ధా అనుపదీనా - కాలికి కొద్దిగాఁ గట్టఁబడునది. ౧. పదాయతా- కాలికి చాలని చెప్పు పేరు.

* నధ్రీ వర్ధ్రీ వరత్రా స్యాత్ -

నహ్యతే అనయేతి నధ్రీ. ఈ. సీ. ణహ బంధనే. దీనిచేత కట్టఁబడును. ౧. వర్ధతే దీర్ఘీ భవతీతి వర్ధ్రీ. ఈ. సీ. వృధు వృద్ధౌ. బిగించఁగా సాఁగివచ్చునది. ౨. వ్రియతే అనయేతి వరత్రా. వృఞ్ వరణే. దీనిచేత చుట్టఁబడును. ఈ 3 వారు పేళ్లు.

* అశ్వాదే స్తాడనీ కశా,

కశత్యశ్వాదీనితి కశా. కశ గతిశాతనయోః. గుఱ్ఱములు మొదలైనవానిని బీడించునది. ఈ ౧ గుఱ్ఱములు మొదలయినవానిఁ గొట్టెడు చబుకు పేరు.

* చాణ్డాలికా తు కణ్డోలవీణా చణ్డాలవల్లకీ. 3౧

చండాలస్యేయం చాండాలికా. చండాలసంబంధమైనది. ౧. కండ్యతే అభిరక్ష్యతే చండాలేనేతి కండోలా; కండోలా చ సా వీణా చ కండోలవీణా. కడి భేదాభిరక్షణయోః. చండాలురచేత రక్షింపఁబడునట్టి వీణ. పా. కటోలవీణా. ౨. చండాలస్య వల్లకీ చండాలవల్లకీ-చండాలునివీణ. ఈ 3 మాలవానివీణె పేళ్లు.

* నారాచీ స్యా దేషణికా-

నారం నరసమూహ మఞ్చతీతి నారాచీ. ఈ.సీ. అంచు గతిపూజనయోః. జనసమూహమును బొందునది. ౧. ఇష్యతే వ్యవహారిజనై రితి ఏషణికా. ఇషు ఇచ్ఛాయాం. బేరులచే నిచ్ఛయింపఁబడునది. ఈ ౨ త్రాసు పేళ్లు.

* శాణస్తు నికషః కషః,

శ్యతి స్వర్ణం తనూకరోతీతి శాణః. శో తనూకరణే. బంగారు నఱుఁగఁదీయునది. ౧. నికష్యతే స్వర్ణ మత్రేతి నికషః, కషశ్చ. కష హింసాయాం. బంగారు దీనియందు పీడింపఁబడును. ఈ 3 ఒరగల్లు పేళ్లు. సాన.

* వృశ్చనః పత్రపరశుః-

వృశ్చ్యతే అనేన సువర్ణాదిక మితి వృశ్చనః. ఓ వ్రశ్చూ చ్ఛేదనే. దీనిచేత స్వర్ణము నఱుకఁబడును. పా. ప్రశ్చనః పత్ర మివ పరశుః పత్రపరశుః. ఉ. పు. ఆకువలె నుండు నాయుధము. చీర్ణము పేళ్లు, ఆకుటాయి.

* ఈషికా తూలికా సమే. 3౨

ఈషతే దదాతి చిత్రసౌష్ఠవ మితి ఈషికా. ఈష దానే. చిత్తరువున కొప్పిదమిచ్చునది. పా. ఏషికా. తూలయతే వర్ణాదికం పూరయతీతి తూలికా. తూల పూరణే. వన్నెల నించునది. చిత్తరువు వ్రాయుకణిక పేళ్లు.

* తైజసావర్తనీ మూషా-

తైజసం హేమాదిక మావర్త్యతే ద్రవీక్రియతేఽస్యామితి తైజసావర్తనీ. ఈ. సీ. వృతు వర్తనే. దీనియందు బంగారు మొదలైనవి కరఁగించఁబడును. మూయతే బధ్యతే స్వర్ణాదిక మత్రేతి మూషా. మూఙ్ బంధనే. దీనియందు బంగారు మొదలైనవి మూసిపెట్టఁబడును. ఈ ౨ బంగారు మొదలైనవి కరఁగుక్రోవి పేళ్లు. మూస.

* భస్త్రా చర్మప్రసేవికా,

భస్యతే దీప్యతే అనయా అగ్ని రితి భస్త్రా. భస భర్త్సన దీప్త్యోః. దీనిచేత నగ్ని ప్రజ్వలింపఁజేయఁబడును. ప్రసేవతే అగ్నిమితి ప్రసేవికా; చర్మరూపా ప్రసేవికా చర్మప్రసేవికా. షేవృ సేచనే. అగ్నిని ప్రకాశమగునట్లు చేయునది గనుక ప్రసేవిక - చర్మరూపమైన ప్రసేవిక చర్మప్రసేవిక. ఈ ౨ కొలిమితిత్తి పేళ్లు.

* ఆస్ఫోటనీ వైధనికా-

ఆస్ఫోట్యతే రత్నాదిక మనయే త్యాస్ఫోటనీ. ఈ. సీ. స్ఫుటిర్ విశరణే. ౧. విధ్యతే అనయేతి వైధనికా. వ్యధ తాడనే. దీనిచేత రత్నములు మొదలయినవి భేదింపఁబడును. పా. లాస్ఫోటనీ. ఈ ౨ రత్నాదులకు తొలులువేయు పిడిసాన పేళ్లు. 33

* కృపాణీ కర్తరీ సమే.

కల్పతే ఛేదనాయేతి కృపాణీ. ఈ. సీ. కృపూ సామర్థ్యే. ఛేదించుటకొఱకు సమర్థమైనది. ౧. కృత్యతే ఛిద్యతేఽనయేతి కర్తరీ. ఈ. సీ. కృతీచ్ఛేదనే. దీనిచేత ఛేదింపఁబడును. ఈ ౨ కత్తెరపేళ్లు.

* వృక్షాదనో వృక్షభేదీ-

నృపాదులయొక్క స్తుతిగాని, మంగళసూచకమయిన వచనముగాని నాంది యనంబడును. అట్టినాందిని జేయువాఁడు. ౧. నాందీం కరోతీతి నాందీకరః. డు కృఞ్ కరణే. నాందిని జేయువాఁడు. ఈ ౨ ఆశీర్వాదముతోఁ గూడిన దేవతాదులయొక్క స్తోత్రముచేయుమంగళపాఠకునిపేళ్లు.

* జడోఽజ్ఞే-

"ఇష్టంవానిష్టం వా సుఖ మితరద్వా న వేత్తి యో మోహాత్, తూష్ణీకః పరవశగ స్స భవతి జడసంజ్ఞకః పురుషః" అని. జలతి జడీభవతీతి జడః. జల ఘాన్యే. స్తబ్ధుఁడై యుండువాఁడు. ౧. న జానాతీత్యజ్ఞః. జ్ఞాఅవబోధనే. ఎఱుఁగనివాఁడు. ఈ ౨ ఇష్టానిష్టసుఖదుఃఖముల నెఱుంగక పరవశుఁడై యూరకుండువాని పేళ్లు.

* అనేడమూకస్తు వక్తుం శ్రోతు మశిక్షితే,

ఏడమూక సదృశోఽనేడమూకః. అత్ర నఞ్ సాదృశ్యే. తదుక్తం. "తత్సాదృశ్య మభావశ్చ తదన్యత్వం తదల్పతా, అప్రాశస్త్యం విరోధశ్చ నఞర్థా షట్ ప్రకీర్తితాః" ఇతి. చెవిటివానికిని మూఁగవానికిని సరియైనవాఁడు. "సఖ ల్వనేడమూకా వా సర్వ ఏతే మహర్షయః" అని శ్రీహర్షప్రయోగము. కొందఱు ఏడమూకః అనుపాఠము నంగీకరించి చెవుడును మూఁగతనమును గలిగినవానికి పేరని చెప్పుదురు. సంస్కృతభాషాదౌ కృతబుద్ధిషు వ్యవహరత్సు యః స్వయ మవ్యుత్పన్నతయా తదీయవాక్యాని శ్రోతుం ప్రతివక్తుం చ సమర్థో న భవతి, స ఏడమూక ఉచ్యతే. ఏడో బధిరః; మూకో వాగింద్రియరహితః ఏడశ్చాసౌ మూకశ్చేతి విశేషణసమాసః. సంస్కృతభాషాదులయందు పండితులు వ్యవహరించుచుండఁగా వినుటకును ప్రతివచనముఁ జెప్పుటకును శక్తుఁడు గానివాఁడు ఏడమూకుఁ డని కొందఱు. ఈ ౧ మాటలాడుటకును వినుటకును సమర్థుఁడు కానివానిపేరు.

* తూష్ణీంశీలస్తు తూష్ణీకః-

తూష్ణీం శీల మస్య తూష్ణీంశీలః, తూష్ణీకశ్చ-ఊరకుండుస్వభావముగలవాఁడు తూష్ణీంశీలుఁడు, తూష్ణీకుఁడును. ఈ ౨ మాటలాడక యూరకుండుస్వభావము గలవానిపేళ్లు.

* నగ్నోఽవాసా దిగమ్బరః.

న లజ్జత ఇతి నగ్నః. ఓ లస్జీ వ్రీడే. సిగ్గులేనివాఁడు. ౧. న విద్యతే వాసో యస్యే త్యవాసాః. స. బట్టలేనివాఁడు. ౨. దిక్ అంబరం యస్యేతి దిగంబరః-బయలే బట్టగాఁ గలవాఁడు. ఈ 3 దిసమొలవానిపేళ్లు.

* నిష్కాసితోఽవకృష్ట స్స్యాత్-

నిష్కాస్యత ఇతి నిష్కాసితః. కస గతౌ. వెళ్లఁగొట్టఁబడినవాఁడు. ౧. అవకృష్యతే బలాత్కారేణే త్యవకృష్టః. కృష విలేఖనే. బలిమిచేఁ ద్రోయఁబడినవాఁడు. ఈ ౨ వెళ్లఁగొట్టఁబడినవానిపేళ్లు.

* అపధ్వస్తస్తు ధిక్కృతః,

అపధ్వస్యతే స్మ అపధ్వస్తః. స్రంసు ధ్వంసు అవస్రంసనే. దిగఁద్రోయఁబడినవాఁడు. ౧. ధిగితి కృతః ఉచ్చారిత ఇతి ధిక్కృతః. డు కృఞ్ కరణే. కరోతి రత్ర ఉచ్చారణే. చోరంకార మాక్రోశతీతి వత్. చెడ్డవాఁ డని పలుకఁబడినవాఁడు. ఈ ౨ తిరస్కరింపఁబడినవానిపేళ్లు.

* ఆత్తగన్ధోఽభిభూత స్స్యాత్-

ఆత్తః స్వీకృతః గంధః గర్వో యేన సః ఆత్తగంధః. గంధ అర్దనే. పొందఁబడిన గర్వము గలవాఁడు. పా. ఆత్తగర్వః. అభిభూయతే స్మ అభిభూతః. భూ సత్తాయాం. పరిభవింపఁబడువాఁడు. ఈ౨ గర్వితుఁడై రాజుచేతఁగాని శత్రువులచేతఁగాని గర్వభంగముఁ బొందినవాని పేళ్లు. అపధ్వస్త శబ్దము మొదలు ౪ పర్యాయము లని కొందఱు.

* దాపిత స్సాధిత స్సమౌ. ౪౦

రాజ్ఞా వివాదాస్పదీభూతం ధనం ధనినే దాప్యతే అస్మాదితి దాపితః. డు దాఞ్ దానే. రాజుచేత వివాదగ్రస్తమైనధనమును ధనస్వామికొఱ కిప్పించఁబడినవాఁడు. పా. దాయితః ౧. ప్రతివాదినా సాక్షిలేఖ్యాదిభి స్సాధ్యతేస్మసాధితః. రాధ సాధ సంసిద్ధౌ. ప్రతివాదిచేత సాక్షిలేఖ్యాదులవలన సాధింపఁబడినవాఁడు. ఈ ౨ దండుగగొనఁబడినవానిపేళ్లు.

* ప్రత్యాదిష్టో నిరస్త స్స్యా త్ప్రత్యాఖ్యాతో నిరాకృతః,

ప్రత్యాదిశ్యతే నిరాక్రియత ఇతి ప్రత్యాదిష్టః. దిశ అతిసర్జనే. నిరాకరింపఁబడినవాఁడు. ౧. నిరస్యతే స్మనిరస్తః. అసు క్షేపణే. నిరసింపఁబడినవాఁడు. ౨. ప్రత్యాఖ్యాయతే స్మ ప్రత్యాఖ్యాతః. ఖ్యా ప్ర

కథనే. ధిక్కరింపఁబడినవాఁడు. 3. నిరాక్రియతే స్మ నిరాకృతః. డు కృఞ్ కరణే. నిరాకరింపఁబడినవాఁడు. ఈ ౪ న్యాయముచేఁ బరిహరింపఁబడినవానిపేళ్లు.

* నికృత స్స్యా ద్విప్రకృతః-

నితరాం దుఃఖితః క్రియతే స్మ నికృతః, విప్రకృతశ్చ. డు కృఞ్ కరణే. మిక్కిలి పీడింపఁబడినవాఁడు గనుక నికృతుఁడు, విప్రకృతుఁడును. "తస్మిన్ విప్రకృతాః కాలే తారకేణ దివౌకసః" ఇతి కుమారసంభవే కాళిదాసః. ఈ ౨ పరకృతతిరస్కారముచేఁ బీడింపఁబడినవానిపేళ్లు.

* విప్రలబ్ధస్తు వఞ్చితః. ౪౧

విప్రలభ్యతే స్మ విప్రలబ్ధః; వంచ్యతే స్మ వంచితః. డు లభష్ ప్రాప్తౌ; వంచు విప్రలంభనే. మోసపుచ్చఁబడినవాఁడు విప్రలబ్ధుఁడు, వంచితుఁడును. ఈ ౨ మోసపుచ్చఁబడినవానిపేళ్లు.

* మనోహతః ప్రతిహతః ప్రతిబద్ధో హతశ్చ సః,

మనసి హతో మనోహతః; మనసి ప్రతిహన్యతే స్మ ప్రతిహతః. హన హింసాగత్యోః. మనస్సునందలి యుత్సాహముచెడినవాఁడు మనోహతుఁడు, ప్రతిహతుఁడును. ౧, ౨. మనసి ప్రతిబధ్యతే స్మ ప్రతిబద్ధః. బధ బంధనే. మనస్సునందు కట్టఁబడియుండువాఁడు. 3. నిశ్చేష్టత్వేన హతసదృశతయా హతః - నిశ్చేష్టుఁడౌటవలనఁ జచ్చినవానివలె నుండువాఁడు. ఈ ౪ కార్యవిఘాతము, విరుద్ధకార్యోత్పత్తి మొదలగుదానివలన మనస్సున నుత్సాహము చెడినవానిపేళ్లు. 'ప్రత్యాదిష్టో నిరస్త స్స్యాత్' అనునది మొదలు ఒకటిన్నరశ్లోకము ప్రక్షిప్తమని కొందఱు.

* అధిక్షిప్తః ప్రతిక్షిప్తే-

అధిక్షిప్యతే స్మ అధిక్షిప్తః; ప్రతిక్షిప్యతే స్మ ప్రతిక్షిప్తః. క్షిప ప్రేరణే. ఆక్షేపించఁబడినవాఁడు అధిక్షిప్తుఁడు, ప్రతిక్షిప్తుఁడును. ఈ ౨ కౌటసాక్ష్యాదులవలన సభ్యులచేత నిందింపఁబడినవానిపేళ్లు.

* బద్ధే కీలిత సంయతౌ. ౪౨

కీల్యతే స్మ కీలితః; సంయమ్యతే స్మ సంయతః. కీల బంధనే, యమ ఉపరమే. కట్టఁబడువాఁడు కీలితుఁడు, సంయతుఁడును. ఈ ౨ చౌర్యాద్యపరాధమున బొండకొయ్య మొదలగుదానిచేతఁ గట్టువడినవానిపేళ్లు.

* ఆపన్న ఆపత్ప్రాప్త స్స్యాత్ -

ఆపద్యతే స్మ ఆపన్నః; ఆపదం ప్రాప్తః ఆపత్ప్రాప్తః. పత్ ౯ గతౌ; ఆప్౯ వ్యాప్తౌ. ఆపదఁబొందినవాఁడు ఆపన్నుఁడు, ఆపత్ప్రాప్తుఁడును. ఈ ౨ ఆపదఁ బొందినవానిపేళ్లు.

* కాన్దిశీకో భయద్రుతః,

కాం దిశం గచ్ఛామీతి చింతయన్ పలాయితః కాందిశీకః - ఏ దిక్కునఁ బోవుదు నని చింతించుచుఁ బరుగెత్తువాఁడు. భయేన ద్రుతః భయద్రుతః. ద్రు గతౌ. భయముచేతఁ బోవువాఁడు. ఈ ౨ శత్రువు మొదలైనవారికి భయపడి పాఱిపోవువానిపేళ్లు.

* ఆక్షారితః క్షారితోఽభిశస్తే -

ఆక్షార్యతే స్వరూపా చ్చాల్యత ఇత్యాక్షారితః, క్షారితశ్చ. క్షర సంచలనే. స్వరూపమునుండి చలింపఁబడినవాఁడు ఆక్షారితుఁడు, క్షారితుఁడును. ౧, ౨. అభిశస్యతే వాగ్బాణై రిత్యభిశస్తః. శసు హింసాయాం. తీక్ష్ణవాక్యాదులచేతఁ బీడింపఁబడినవాఁడు. ఈ 3 పరస్త్రీగమన, బ్రహ్మహత్యాది దోషములచేత దూష్యుఁడని వాడఁబడినవానిపేళ్లు.

* సంకసుకోఽస్థిరే. ౪3

సమ్యక్కసతి ఇత స్తతో గచ్ఛతీతి సంకసుకః. కస గతౌ ఇట్టటుఁ బోవువాఁడు. ౧. స్థిరో న భవతీత్యస్థిరః - స్థిరుఁడు గానివాఁడు. ఈ ౨ దేనియందును నిలుకడ లేనివానిపేళ్లు.

* వ్యసనా ర్తోపరక్తౌ ద్వౌ -

వ్యసనేన ఋతో వ్యసనార్తః. ఋ గతౌ. వ్యసనముచేతఁ బొందఁబడినవాఁడు. ౧. ఉపరజ్యతే స్మ ఉపరక్తః. రంజ రాగే. వ్యసనముచేఁ గప్పఁబడినవాఁడు. ఈ ౨ దైవకృతమునఁగాని మనుష్యకృతమునఁగాని శరీరపీడ గలవానిపేళ్లు. ద్యూతాదివ్యసనములు గలవాఁడని కొందఱు.

* విహస్త వ్యాకులౌ సమౌ,

విగతౌ వ్యాపారశూన్యౌ హస్తౌ య స్యేతి విహస్తః. వ్యాపారములేనిహస్తములుగలవాఁడు. ౧. వ్యాకుల్యతే మనో యస్యేతి వ్యాకులః. కుల సంస్త్యానే. శోకాదులచేత మందముగాఁ జేయఁబడినమనస్సు గలవాఁడు. ఈ ౨ శోకాదులవలన నిది సేయవలయు నని యెఱుఁగక ఛిచ్చు

వడినవాని పేళ్లు.

* విక్లబో విహ్వలః-

విక్లబతే శక్తో న భవతీతి విక్లబః. క్లబ కాతర్యే. "ధాతుపాఠేష్వ పఠితోఽపి విక్లబధాతురున్నేయః. పాఠస్య ప్రదర్శనార్థత్వా" దితి సుబోధినీకారః. విక్లబ ఇతి అవ్యుత్పన్నప్రాతిపదికమితి కేచిత్. శక్తుఁడు గానివాఁడు. ౧. విరుద్ధం హ్వలతీతి విహ్వలః. హ్వల సంచలనే. విరుద్ధముగాఁ జలించువాఁడు. ఈ ౨ భయశోకాదులచేఁ దనయవయవములను ధరింప శక్తిలేనివాని పేళ్లు.

* స్యాత్తు వివశోఽరిష్టదుష్టధీః. ౪౪

విరుద్ధం వష్టీతి వివశః. వశ కాంతౌ. విరుద్ధమైనదానిఁ గోరువాఁడు. ౧. అరిష్టమనఁగా నాసన్నమరణము; దానిచేత దూషితమైన బుద్ధిగలవాఁడు వివశుఁ డనంబడును.

* కశ్యః కశార్హే

కశామర్హతీతి కశ్యః, కశార్హశ్చ. చబుకుపెట్ల కర్హమైనవాఁడు కశ్యుఁడు, కశార్హుఁడును. ఈ ౧ అపరాధమువలన చబుకుపెట్లకుఁ దగినవాని పేళ్లు.

* సన్నద్ధే త్వాతతాయీ వధోద్యతే,

ఆతతమధికం పాపమేతీ త్యాతతాయీ. నాంతః. ఇణ్ గతౌ. అధికమైనపాపమును బొందినవాఁడు. ఆతం పలాయమానం తయతే జిఘాంసయా గచ్ఛతీతి ఆతతాయీ. తయ గతౌ. పరుగెత్తువానిని జంపనిచ్చచేఁ దఱుముకొనిపోవువాఁడు. ౧. అత్రవధోద్యతపదే. "అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణిర్ధనాపహః, క్షేత్రదారహరశ్చైవ షడేతే హ్యాతతాయిన" ఇతి స్మృత్యుక్తాః పరానిష్టకారిణో గృహ్యంతే. చంపెద నని యుద్యోగించి సన్నాహపడినవాని పేరు.

* ద్వేష్యే త్వక్షిగతః-

ద్వేష్టుం యోగ్యో ద్వేష్యః. ద్విష అప్రీతౌ. ద్వేషింపఁదగినవాఁడు. ౧. అక్షిగత శూక సికతాదివత్పీడాకరత్వాదక్షిగతః-కంటనున్ననెఱుసు, ఇసుక మొదలైనదానివలెఁ బీడించువాఁడు. ఈ ౨ ద్వేషింపఁదగినవాని పేళ్లు.

* వధ్య శ్శీర్షచ్ఛేద్య ఇమౌ సమౌ. ౪౫

వధమర్హతీతి వధ్యః-చంపఁదగినవాఁడు. ౧. శీర్షచ్ఛేదమర్హతీతి శీర్షచ్ఛేద్యః-తలఁగొట్టఁదగినవాఁడు. ఈ ౨ చంపఁదగినవాని పేళ్లు.

* విష్యో విషేణ యో వధ్యః-

విషేణ వధ్యో విష్యః-విషముచేతఁ జంపఁదగినవాఁడు. ఈ ౧ విషముచేఁ జంపఁదగినవాని పేరు.

* ముసల్యో ముసలేన యః,

ముసలేన వధ్యో ముసల్యః- రోఁకటిచేఁ జంపఁదగినవాఁడు. ఈ ౧ సువర్ణస్తేయాది ప్రాయశ్చిత్తార్థమై రోఁకటిచేఁ జంపఁదగినవాని పేరు.

* శివ్వీదానోఽకృష్ణకర్మా-

శ్వింద తే కర్మణా శుద్ధో భవతీతి శివ్వీదానః. శ్విది శ్వైత్యే. నడవడికచేఁ బరిశుద్ధుఁడైనవాఁడు. వా. శ్వేతతే పాపవిశేషాద్వైవర్ణ్యం ప్రాప్నోతీతి వా, పుణ్యవిశేషాద్విశుద్ధిం ప్రాప్నోతీతి వా శివ్వితానః. శ్వితా వర్ణే. పాపవిశేషమువలన వైవర్ణ్యముగాని పుణ్యవిశేషమువలన శుద్ధినిగాని పొందువాఁడు. ౧. అకృష్ణం శుద్ధం కర్మ యస్యేత్యకృష్ణకర్మా. నాంతః. పరిశుద్ధమయిన నడవడిగలవాఁడు. ఈ ౨ మంచియాచారము గలవాని పేళ్లు. శివ్విదానః కృష్ణకర్మా అనుపాఠము నంగీకరించి పాపాచారుని పేళ్లని కొందఱు. శివ్వితానః కృష్ణకర్మేతి సర్వానంద సుభూతిచంద్రౌ. శివ్వితానః అకృష్ణకర్మేతి సుబోధినీకారః. పక్షద్వయేఽపి చిరంతనప్రయోగ దర్శనాత్ నిఘంట్వంతర గవేషణాచ్చ శివ్వితాన శబ్దార్థో నిశ్చేతవ్యః. అథ వా అరిష్టశబ్దస్య మిథో విరుద్ధ శుభాశుభ రూపార్థద్వయవత్ శివ్వితానశబ్దస్యాపి పుణ్యాపుణ్యకృల్లక్షణోభయార్థ వాచకత్వ మిత్యవధేయం.

* చపల శ్చికుర స్సమౌ. ౪౬

"అవిమృశ్య తు యః కార్యం పురుషో వధబంధనాదికం కుర్యాత్, అవినిశ్చితకారిత్వా త్స తు ఖలు చపలో బుధై ర్జ్ఞేయః" అని. చోపతీతి చపలః. చుప మందాయాం గతౌ. మందమయినజ్ఞానము గలవాఁడు. ౧. చకతి తృప్యతి స్వకర్మణేతి చికురః - తాఁ జేసిన ప్రయోజనముచేత తృప్తిఁబొందువాఁడు. ఈ ౨ దోషము విచారించక వధబంధనాదులఁ

నాడులఁ జేయువానిపేళ్లు.

* దోషైకదృ క్పురోభాగీ-

దోషమేకం పశ్యతి దోషైకదృక్. శ. దృశిర్ ప్రేక్షణే. కేవలము దోషమునే చూచువాఁడు. ౧. పురో దోషం భజతి గృహ్ణాతి తాచ్ఛీల్యేనేతి పురోభాగీ. నాంతః. భజ సేవాయాం. ముందు దోషమును స్వభావమున గ్రహించువాఁడు. ఈ ౨ దోషమునే వెదుకువానిపేళ్లు.

* నికృత స్త్వనృజు శ్శఠః,

నికృణోతి హినస్తి నికృతః. కృఞ్ హింసాయాం. పీడించువాఁడు. ౧. అనృజుహృదయత్వా దనృజుః - కుటిలహృదయము గలవాఁడు. ౨. శఠతీతి శఠః. శఠ కైతవే. కపటము గలవాఁడు. "గూఢవిప్రియకృచ్ఛఠః" అని యాలంకారికులు. ఈ ౩ కుత్సితునిపేళ్లు.

* కర్ణేజప స్సూచక స్స్యాత్ పిశునో-

రాజాదీనాం కర్ణే జపతి వ్యక్తం వదతి పరకీయదోషా నితి కర్ణేజపః. జప వ్యక్తాయాం వాచి. రాజాదులయొక్క చెవియందు ఇతరుల దోషములను జెప్పువాఁడు. ౧. సూచయతీతి సూచకః. సూచ పైశున్యే. సూచించువాఁడు. ౨. పింశత్యనృతస్యావయవో భవతీతి పిశునః. పిశ అవయవే. అసత్యమునకు అవయవమయినవాఁడు. ఈ ౩ కొండెముఁ జెప్పువానిపేళ్లు.

* దుర్జనః ఖలః. ౪౭

దుష్టో జనః దుర్జనః - దుష్టుఁడయినజనుఁడు. ౧. ఖలతి ధర్మాదితి ఖలః. ఖల సంచలనే. ధర్మమువలనఁ జలించువాఁడు. ఈ ౨ దుష్టుఁడయినవానిపేళ్లు. కర్ణేజపశబ్దము మొదలు ౫ పరదోషప్రకాశకునిపేళ్లని కొందఱు. పిశున దుర్జనఖలశబ్దములు ౩ ను జనులలో నొకని కొకనికి తగవుపెట్టువానిపేళ్లని కొందఱు.

* నృశంసో ఘాతుకః క్రూరః పాపః-

నౄన్ శసతి శంసతి చ నృశంసః. శసు హింసాయాం; శంసు స్తుతౌ దుర్గతౌ చ. మనుష్యులను బీడించువాఁడు. ౧. హంతీతి ఘాతుకః. హన హింసాగత్యోః. హింసించువాఁడు. ౨. కృంతతీతి క్రూరః. కృతీ ఛేదనే. వ్యథ పెట్టువాఁడు. ౩. పాపమస్యేతి పాపః-పాపముగలవాఁడు. ఈ ౪

పరులకు బాధ చేయుస్వభావము గలవానిపేళ్లు.

* ధూర్తస్తు వఞ్చకః,

ధూర్వతి హినస్తీతి ధూర్తః. ధుర్వీ హింసాయాం. పీడించువాఁడు. ౧. వఞ్చయతీతి వఞ్చకః. వఞ్చు విప్రలంభే. మోసపుచ్చువాఁడు. ఈ ౨ మోసపుచ్చువానిపేళ్లు.

* అజ్ఞే మూఢ యథాజాత మూర్ఖ వైధేయ బాలిశాః. ౪౮

న జానాతీ త్యజ్ఞః - ఎఱుకలేనివాఁడు. ౧. ముహ్యతీతి మూఢః, మూర్ఖశ్చ. ముహ వైచిత్యే. మోహమును బొందువాఁడు. ౨,౩. జాత ఇవ వివేకశూన్యత్వా దితి యథాజాతః - వివేకశూన్యుఁ డౌటవలన పుట్టిననాఁటివలె నెల్లప్పుడు నుండువాఁడు. ౪. విధాతుం యోగ్యో విధేయః; విధేయ ఏవ వైధేయః-శిక్షింపఁదగినవాఁడు వైధేయుఁడు. ౫. పరదత్తం బలిం పూజాం శ్యతీతి బలిశః; బలిశ ఏవ బాలిశః - తనకుఁ జేసిన సన్మానమును జెఱుచుకొనువాఁడు బాలిశుఁడు. దేవతార్థం దత్తమపూపాది బలిం శ్యతి భక్షణేన తనూకరోతీతి బలిశః; బలిశ ఏవ బాలిశః - దేవతార్థమై యుంచఁబడిన యపూపాదులను భక్షించి స్వల్పముగాఁ జేయువాఁడు. ఈ ౬ ఎఱుకలేనివానిపేళ్లు.

* కదర్యే కృపణ క్షుద్ర కింపచాన మితంపచాః,

కుత్సితః - అర్యః కదర్యః. కుత్సితుఁడైన ధనికుఁడు. ౧. కల్పతే కుటుంబపీడనేనాపి జీవనాయ సమర్థో భవతీతి కృపణః. కృపూ సామర్థ్యే. కుటుంబమును బీడించియైనను బ్రతుకనేర్చినవాఁడు. ౨. క్షుద్నాతి కుటుంబం పీడయతీతి క్షుద్రః. క్షుదిర్ సంపేషణే. కుటుంబమును పీడించువాఁడు. ౩. కించి దన్నం పచతీతి కింపచానః - ఇంచుకంత వంటకమును వండుకొనువాఁడు. పచా పాకః, కిం కించిత్ పచయా అత్యల్పపాకేన అనితి జీవతీతి కింపచానః. అన ప్రాణనే. ఇంచుక వంటచేత బ్రతుకువాఁడు. ౪. మితం అత్యల్పం పచతీది మితంపచః. డు పచ్ష్ పాకే. కొద్దిగా వండుకొనువాఁడు. ఈ ౫ ఒకనికిఁ బెట్టక తాను భక్షింపక ధనమును గూడఁబెట్టువానిపేళ్లు.

* నిస్స్వస్తు దుర్విధో దీనో దరిద్రో దుర్గతోఽపి సః. ౪౯

నిర్గతః స్వాదితి నిస్స్వః-ధనమువలనఁ బాసినవాఁడు. ౧. దుష్టా జీర్ణ

వస్త్రధారణకదన్నభోజనాదిరూపా విధా ప్రకారో యస్యేతి దుర్విధః- చినిఁగినగుడ్డ కట్టుకొనుట, కుత్సితమైన యన్నమును భుజించుట మొదలైనప్రకారము గలవాఁడు. ౨. దీయత ఇతి దీనః. దీఙ్ క్షయే. క్షయించువాఁడు. 3. దరిద్రాతి దుర్గతిం ప్రాప్నోతీతి దరిద్రః. దరిద్రా దుర్గతౌ. దుర్గతిని బొందినవాఁడు. ౪. దురవస్థాం గతో దుర్గతః. గమ్ఌ గతౌ. దురవస్థను బొందినవాఁడు. ఈ ౫ దరిద్రునిపేళ్లు.

* వనీపకో యాచనకో మార్గణో యాచకార్థినౌ,

వనతీతి వనీపకః. యాచత ఇతి యాచనకః, యాచకశ్చ. అర్థయతీత్యర్థీ. నాంతః. వను యాచనే. టు యాచృ,యాచ్ఞాయాం. అర్థ ఉపయాచ్ఞాయాం. అడుగువాఁడు గనుక వనీపకుఁడు, యాచనకుఁడు, యాచకుఁడు, అర్థియును. వనీ యాచ్ఞా, తాం పాతి రక్షతీతి వనీపకః. పా రక్షణే. అడుగుటను రక్షించువాఁడు. పా. వనీం యాచ్ఞా మాత్మన ఇచ్ఛతీతి వనీపకః - అడుగుటను తనకు నిచ్ఛయించువాఁడు. యాచ్యతే అనేనేతి యాచనం దేహీత్యాదిపదం, తత్కాయతీతి యాచనకః. కై శబ్దే. ఇమ్మని యడుగువాఁడు, ౧. ౨, ౪, ౫. మార్గయతి దాతారమితి మార్గణః. మార్గ అన్వేషణే. దాతను వెదకువాఁడు. 3 ఈ ౫ అడుగువానిపేళ్లు.

* అహంయు స్స్యా దహంకారీ-

అహమితి మాంతమవ్యయమ్. అహంకారోఽస్యేతి అహంయుః. అహంకారోఽస్యాస్తీత్యహంకారీ. నాంతః. అహంకారముగలవాఁడు అహంయువు, అహంకారియును. ఈ ౨ అహంకారము గలవానిపేళ్లు.

* శుభంయు స్తు శుభాన్వితః. ౫౦

శుభమితి మాంతమవ్యయం మంగళార్థే.శుభమస్యేతి శుభంయుః-శుభము గలవాఁడు. ౧. శుభే నాన్వితః శుభాన్వితః. శుభముతోఁ గూడుకొన్నవాఁడు. ఈ ౨ శుభము గలవానిపేళ్లు.

* దివ్యోపపాదుకా దేవాః-

దివి భవాః దివ్యాః, మాత్రాదినిరపేక్షేణ ధర్మవిశేషాదేవ ఉత్పద్యంతఇత్యుపపాదుకాః;దివ్యాశ్చ తేఉపపాదుకాశ్చ దివ్యోపపాదుకాః-స్వర్గమందుండువారు దివ్యులు తల్లి మొదలైనవారు లేకయే అయోనిజులై

పుట్టువారు ఉపపాదుకులు. దివ్యులైన ఉపపాదుకులు దివ్యోపపాదుకులు. ఈ ౧ అయోనిజులై స్వర్గమందున్న దేవతలపేరు.

* నృగవాద్యా జరాయుజాః,

ఉత్పత్తిసమయే జరాయో ర్జాయంత ఇతి జరాయుజాః. జనీ ప్రాదుర్భావే. పుట్టునప్పుడు మావివలనఁ బుట్టువారు. ఈ ౧ మావివలనఁ బుట్టినమనుష్యులు పశువులు మొదలైనవానిపేరు.

* స్వేదజాః కృమి దంశాద్యాః-

స్వేదాత్ ఘామోష్మణో జాతా స్వేదజాః-ఉక్కవలనఁ బుట్టినవి. ౧. పురుగులు ఈఁగలు మొదలైనవానిపేరు. ఆదిశబ్దమువలన ఉసుళ్లు దోమలు మొదలైనవానికిని పేరు.

* పక్షిసర్పాదయోఽణ్డజాః. ౫౧

అండా జ్జాయంత ఇత్యండజాః. జనీ ప్రాదుర్భావే. గ్రుడ్డువలనఁ బుట్టునవి. ౧. పక్షులు పాములు మొదలైనవానిపేరు. ఆదిశబ్దముచేత పిపీలికాదులకును పేరు.

(ఇంతవఱకు ప్రాణివర్గము.)

* ఉద్భిద స్తరు గుల్మాద్యాః-

ఉద్భిన్దన్తి భువమిత్యుద్భిదః. ద. భిదిర్ విదారణే. పుట్టునపుడు భూమిని వ్రక్కలించునవిగనుక ఉద్భిత్తులు. ౧. తరుగుల్మలతాదులపేరు. ఆదిశబ్దముచేత గడ్డిపోఁచలు, ఓషధులు, తీఁగలు మొదలగునవియు.

* ఉద్భి దుద్భిజ్జ ముద్భిదమ్,

ఉద్భిత్ వ్యాఖ్యాతమ్. భూమేరుద్భేదన ముద్భిత్. తతో జాత ముద్భిజ్జం. జనీ ప్రాదుర్భావే. భూమిని వ్రక్కలించి పుట్టినది. ౨. ఉద్భినత్తీత్యుద్భిదం-భూమిని వ్రక్కలించునది. ఈ3 ఆ తరుగుల్మాదులకేపేళ్లు.

* సున్దరం రుచిరం చారు సుషమం సాధు శోభనమ్. ౫౨

కాంతం మనోహరం రుచ్యం మనోజ్ఞం మఞ్జుమఞ్జులమ్,

(వల్గు వామం హారి శాలి రమణీయం మనోరమమ్.)

సుతరాం ఆద్రియత ఇతి సుందరం. దృఙ్ ఆదరే. మిక్కిలి సంతోషపెట్టునది. ౧. రోచత ఇతి రుచిరం. రుచ దీప్తౌ. ప్రకాశించునది. ౨. చరతి మనోఽస్మిన్నితి చారు. చరగతిభక్షణయోః. దీనియందు మనస్సు సంచరించును. 3. సుష్ఠు సమం సర్వస్య అభిలాషవిషయత్వేనేతిసుషమం.

సమ్మైయుండునది. ౪. సర్వమైనవారికి అభిలాషవిషయమౌటచేత సాధ్నోతి శుభమితి సాధు. రాధ సాధ సంసిద్ధౌ. శుభమును సాధించునది. ౫. శోభత ఇతిశోభనం. శుభ శుంభ శోభార్థే. ఒప్పునది. ౬. కామ్యత ఇతి కాంతం. కము కాంతౌ. కాంక్షింపఁబడునది. కస్య సుఖస్య అంతో నిశ్చయోఽత్రేతివా కాంతం-సుఖముయొక్క నిశ్చయము దీనియందుఁ గలదు. ౭. మనోహరతీతిమనోహరం. హృఞ్ హరణే. మనస్సును హరించునది. పా. మనోరమం. ౮. రోచత ఇతి రుచ్యం. రుచ దీప్తౌ. ప్రకాశించునది. ౯. మనసా జ్ఞేయం మనోజ్ఞం. జ్ఞా అవబోధనే. మనస్సుచేత నెఱుఁగఁదగినది. ౧౦. మన్యతే సర్వై రితి మంజు. మన జ్ఞానే. అందఱిచేత దలంపఁబడునది. ౧౧. మంజుత్వమస్యేతిమంజులం. మంజుత్వముగలది. ఈ ౧౨ మంజుశబ్దము శ్యామాదిశబ్దములవలెనే ధర్మపరమునుగలదుగనుక మత్వర్థమందు శ్యామలాదిశబ్దములవలె మంజులశబ్దమును. చక్కని వస్తువుపేళ్లు.

* తదాసేచనకం తృప్తే ర్నాస్త్యన్తో యస్య దర్శనాత్. ౫౩

ఆసిచ్యతే ఆపూర్యతే దృగాదిక మనేనేతి ఆసేచనకం. షిచిర్ క్షరణే. దీనిచేత నేత్రాదీంద్రియములు నిండింపఁబడును. పా. న సించతి న క్షరతి దృగస్మాది త్యాసేచనకం - ఎంతసేపు చూచినను తనివి తీఱని సుందరవస్తువుపేరు.

* అభీష్టేఽభీప్సితం హృద్యం దయితం వల్లభం ప్రియమ్,

ఆభిముఖ్యేన ఇష్యతే అభీష్టం. ఇషు ఇచ్ఛాయాం. అభిముఖముగా నిచ్ఛయింపఁబడునది. ౧. అభిత ఆప్తుమిష్టమభీప్సితం. ఆప్ఌ వ్యాప్తౌ. అంతట పొంద నిచ్ఛయింపఁబడునది. ౨. హృదయస్య ప్రియం హృద్యం - హృదయమునకు ప్రియమైనది. ౩. దయతే చిత్తమాదత్త ఇతి దయితం. దయ దానగతిరక్షణహింసాదానేషు. మనస్సు నాకర్షించునది. ౪. వల్లతి ప్రీణాతీతి వల్లభం. వల్ల ప్రీతౌ. ప్రీతిని గలుగఁజేయునది. ౫. ప్రీణాతీతి ప్రియం. ప్రీఞ్ తర్పణే. తృప్తిని జేయునది. ఈ ౬ మనస్సునకుఁ బ్రియమైనవస్తువుపేళ్లు.

* నికృష్టప్రతికృష్టార్వ రేఫ యాప్యావ మాధమాః. ౫౪
కుపూయ కుత్సి తావద్య ఖేట గర్హ్యాణకా స్సమాః,

నికృష్యతే స్మ ప్రతికృష్యతే స్మ తిరస్కృత ఇతి నికృష్టః, ప్రతికృష్టశ్చ. కృష విలేఖనే. తిరస్కరింపఁబడువాఁడు. ౧, ౨. అర్వ త్యపకర్షమి త్యర్వా. న. పు. అర్వ గతౌ. అపకర్షమును బొందినవాఁడు. ౩. రేఫతి హీన స్తి వర్తనమితి రేఫః. అ. పు. రిఫ కత్థనయుద్ధనిందాహింసాదానేషు. నడకను జెఱుచువాఁడు. "రవర్ణే పుంసి రేఫ స్స్యా త్కుత్సితే వాచ్యలింగవత్" అని రభసుఁడు. పా. రేఫాః. స. పు. "రేఫా స్స్యా దధమే క్రూరే కృపణేఽప్యభిధేయవత్" అని మేదిని. ౪. యాపనీయో యాప్యః. యాప్రాపణే. ద్రొబ్బఁదగినవాఁడు. ౫. అవస్ అధస్ ఇత్యేతౌ నికర్షార్థౌ నిపాతౌ. అవః అస్యాస్తీతి అవమః; అధః అస్యాస్తీతి అధమః. క్రిందైయుండువాఁడు గనుక అవముఁడు, అధముఁడును. ౬, ౭. కుత్సితం పూయతే కుపూయః. పూయీ విశరణే. కుత్సితముగా నశించువాఁడు. ౮. కుత్సాఽస్య సంజాతేతి కుత్సితః. నిందఁగలవాఁడు. ౯. అవదనీయ అవద్యః. వద వ్యక్తాయాం వాచి. ఉచ్చరింపఁదగనివాఁడు. ౧౦. ఖిట్యతే సర్వైరితి ఖేటః. ఖిట త్రాసే. అందఱిచేతను వెఱపింపఁబడువాఁడు. ౧౧. గర్హితుం యోగ్యో గర్హ్యః. గర్హ కుత్సాయాం. నిందింపఁదగినవాఁడు. ౧౨. అణతి బహు జల్పతీ త్యణకః. అణ శబ్దే. వదరువాఁడు. ఈ ౧౩ జాత్యాచారాదులచేత నిందితుఁడైనవానిపేళ్లు.

* మలీమసం తు మలినం కచ్చరం మలదూషితమ్. ౫౫

మల మస్యాస్తీతి మలీమసం, మలినం చ - మురికి గలిగినది మలీమసము, మలినమును. ౧, ౨. కుత్సితం చరతీతి కచ్చరం. చర గతిభక్షణయోః. కుత్సితమైయుండునది. ౩. మలేన దూషితం మలదూషితం - మలముచేత దూషితమైనది. ఈ ౪ మాసినవస్తువుపేళ్లు.

* పూతం పవిత్రం మేధ్యం చ.

పునాతి దేహాదికమితి పూతం - దేహాదులను బరిశుద్ధముగాఁ జేయునది. ౧. పూయతేఽనేనేతి పవిత్రం. పూఞ్ పవనే. దీనిచేత శుద్ధముగాఁ జేయఁబడును. ౨. మేధనీయం మేధ్యం. మేధృ సంగమే. పొందఁదగినది. ఈ ౩ పవిత్రమైనవస్తువుపేళ్లు

* వీధ్రం తు విమలార్థకమ్,

విశేషేణ ఇన్ధే వీధ్రం. ఞిఇంధీ దీప్తౌ. విశేషముగాఁ బ్రకాశించునది. పా. విమలాత్మకం. స్వభావముననే నిర్మలమయిన స్ఫటికాదులపేరు.

* నిర్ణిక్తం శోధితం మృష్టం నిశ్శోధ్య మనవస్కరమ్. ౫౬

నిర్ణిజ్యతే స్మ నిర్ణిక్తం. శోధ్యతే స్మ శోధితం. మార్జ్యతే స్మ మృష్టం. ణిజిర్. శౌచపోషణయోః. శుధ శౌచే. మృజూ శుద్ధౌ. శోధింపఁబడినది గనుక నిర్ణిక్తము, శోధితము, మృష్టమును. ౧, ౨, ౩. నిర్గతం శోధ్యాత్పరిత్యాజ్యాంశాదితి నిశ్శోధ్యం - పరిత్యజింపఁదగిన యంశము వలనఁ బాసినది. ౪. న విద్యతే అవస్కరః పరిత్యాజ్యాంశో యస్యే త్యనవస్కరం - చెత్తలేనిది. ఈ ౫ కల్మషము లేకుండ శోధింపఁబడిన వస్తువు పేళ్లు.

* అసారం ఫల్గు-

న విద్యతే సారోఽస్యేత్యసారం - సారము లేనిది. ౧. ఫలతి శీఘ్రమేవేతి ఫల్గు. ఞి ఫలా విశరణే. శీఘ్రముగా నశించునది. ఈ ౨ సారము లేనిదూది మొదలైనవస్తువు పేళ్లు.

* శూన్యం తు వశికం తుచ్ఛ రిక్తకే,

నివారకాభావాత్ శునే హితం శూన్యం - అడ్డపెట్టువాఁడు లేకుండుటవలన శునకమునకు హితమైనది. ౧. వశ్యతే కామ్యతే భూతాదిభిరితి వశికం. వశ కాంతౌ. భూతాదులచేఁ గాంక్షింపఁబడునది. ౨. తుదతి మనః క్లేశయతీతి తుచ్ఛం. తుద వ్యథనే. మనస్సును వ్యథపెట్టునది. రిచ్యతే వస్తుభి రితి రిక్తం. రిచిర్ పృథగ్భావే. వస్తువులచేత విడువఁబడునది. ఈ ౪ రిత్తయైనయిల్లు మొదలైనదాని పేళ్లు.

* క్లీబే ప్రధానం ప్రముఖం ప్రవేకానుత్తమోత్తమాః. ౫౭
ముఖ్య వర్య వరేణ్యాశ్చ ప్రబర్హానవరార్ధ్యవత్,
పరార్ధ్యాగ్ర్య ప్రాగ్రహర ప్రాగ్ర్యాగ్ర్యాగ్రీయ మగ్రియమ్. ౫౮

ప్రకర్షేణ ధత్తే ఉపసర్జనం పుష్ణాతీతి ప్రధానం. డు ధాఞ్ ధారణపోషణయోః. అప్రధానుని బోషించువాఁడు. నియతనపుంసకము. గుణేషు వినయః ప్రధానం; విద్వత్సు వైయాకరణః ప్రధానం. అని యుదాహరణములు. ౧. ప్రకృష్టం ముఖ మారంభోఽస్యేతి ప్రముఖః-ప్రకృష్టమయినయుద్యోగము గలవాఁడు. ౨. ప్రకృష్టో వేకః పృథగ్భావో యస్యేతి ప్రవేకః. విచిర్ పృథగ్భావే. అప్రధానులలోఁ బ్రకృష్టమైనయేర్పాటుగలవాఁడు. ౩. న విద్యతే అస్మాదుత్తమ ఇత్యనుత్తమః-వీనికంటె

నుత్తముఁడు మఱియొకఁడు లేఁడు. ౪. అతిశయేన ఉత్కృష్టః ఉత్తమః-మిక్కిలి యుత్కృష్టమైనవాఁడు. ౫. ముఖమివ ప్రధానం ముఖ్యః-ముఖమువలె ప్రధానమైనవాఁడు. ౬. వరణీయః స్వాశ్రితైర్భజనీయ ఇతి వర్యః, వరేణ్యశ్చ. వరఇచ్ఛాయాం. వృఞ్ వరణే. కోరఁదగినవాఁడు గనుక వర్యుఁడు, వరేణ్యుఁడును. 'మహేంద్ర నాగమభితః కరేణువర్యాః' అనుభారవి మొదలైనవారి ప్రయోగములవలనఁ దఱుచుగా సమాసోత్తరపదమైయుండును. ౭,౮. ప్రకృష్టో బర్హ ఉద్యమో యస్య ప్రబర్హః. బృహ ఉద్యమనే. ప్రకృష్టమైనయుద్యోగము గలవాఁడు. ౯. అవరార్ధే భవః అవరార్ధ్యః జఘన్యః, స న భవతీతి అనవరార్ధ్యః - నికృష్టమైనభాగమందుండువాఁడు గనుక అవరార్ధ్యుఁ డనఁగా తుచ్ఛుఁడు; అట్టివాఁడు కాఁడుగనుక అనవరార్ధ్యుఁడు. పా. అనపరార్ధ్యః. ౧౦. పరార్ధే ముఖ్యాంశే భవః పరార్ధ్యః ముఖ్యభాగమం దుండువాఁడు. ౧౧. అంగ త్యుత్కర్ష మిత్యగ్రః. అగి గతౌ. ఉత్కర్షమును బొందువాఁడు. ౧౨. ప్రకర్షేణ అగ్రం శ్రేష్ఠం రత్నకుండలాదికం హరతీతి ప్రాగ్రహరః - మిక్కిలి శ్రేష్ఠమయిన రత్నకుండలాదులను బుచ్చుకొనువాఁడు. ౧౩. ప్రాగ్రే ముఖ్యే స్థానే భవః ప్రాగ్ర్యః - ముఖ్యమయినస్థానమందుండువాఁడు. ౧౪. అగ్రే భవ ఇత్యగ్ర్యః, అగ్రీయః, అగ్రియశ్చ - అగ్రస్థానమం దుండువాఁడు గనుక అగ్ర్యుఁడు, అగ్రీయుఁడు, అగ్రియుఁడును. విశేష్యనిఘ్నశబ్దములు గనుక ఛందోనుసారమున నపుంసకలింగముగాఁ జెప్పినాఁడు. ఈ ౧౭ ప్రధానుఁడైనవాని పేళ్లు.

* శ్రేయాన్ శ్రేష్ఠః పుష్కలస్స్యా త్సత్తమ శ్చాతిశోభనే,

అతిశయేన ప్రశస్తః శ్రేయాన్. స. పు. శ్రేష్ఠశ్చ - మిక్కిలి కొనియాడఁదగినవాఁడు. పుష్ణాతి మహిమ్నేతి పుష్కలః. పుష పుష్టౌ. మహిమచేత పుష్టిని బొందువాఁడు. అతిశయేన సన్ సత్తమః - మిక్కిలి మంచివాఁడు. అత్యన్తం శోభనః అతిశోభనః - మిగుల మంచివాఁడు. ఈ౫ మిక్కిలి శ్రేష్ఠుని పేళ్లు. "అగ్రం ప్రాగ్రహరం శ్రేష్ఠం ముఖ్యం వర్యం ప్రబర్హణమ్" అని త్రికాండశేషమందు అగ్రాదిశబ్దములకే శ్రేష్ఠశబ్దమును పర్యాయముగాఁ జెప్పినాఁడు గనుక ప్రధానశబ్దము మొదలు ఈ శబ్దముపర్యంతము శ్రేష్ఠుని పేళ్లని కొందఱు.

* స్యురుత్తరపదే వ్యాఘ్రపుంగవర్షభకుఞ్జరాః. ౫౯
సింహశార్దూలనాగాద్యాః పుంసి శ్రేష్ఠార్థగోచరాః,

వ్యాఘ్రాదిశబ్దములు ౭ ను, సమాసమునం దుత్తరపదములై పూర్వపదార్థముయొక్క శ్రేష్ఠత్వమును జెప్పును. అప్పుడు పుంలింగములగును. పురుషవ్యాఘ్రః, మునిపుంగవః, రాజర్షభః, నృపకుంజరః, పురుషసింహః, మునిశార్దూలః, గోనాగః ఇత్యాదులు. ఆదిశబ్దముచేత పురుషచంద్రః, రాజవృషభః ఇత్యాదు లూహ్యంబులు. పుంసి యనుటవలన స్త్రీనపుంసకలింగశబ్దముల కుత్తరపదములైనను పుంలింగములే యగును. యోషిద్వ్యాఘ్రః. అపత్యసింహః ఇత్యాదులు.

* అప్రాగ్ర్యం ద్వయహీనే ద్వే అప్రధానోపసర్జనే. ౬౦

ప్రాగ్ర్యం న భవతీ త్యప్రాగ్ర్యం; ప్రధానం న భవతీ త్యప్రధానం - ప్రధానముగానిది గనుక అప్రాగ్ర్యము, అప్రధానము. ౧, ౨. ఉపసృజ్యతే నియుజ్యతే ప్రధానభూతేనే త్యుపసర్జనం. సృజ విసర్గే. ప్రధానమైన వానిచేత నియోగింపఁబడునది. ౩. అప్రధానోపసర్జనశబ్దములు నియతనపుంసకములు. ఈ ౩ ప్రధానము కానిదానిపేళ్లు.

* విశఙ్కటం పృథు బృహ ద్విశాలం పృథులం మహత్,
వడ్రోరు విపులమ్-

విస్తీర్యత ఇతి విశంకటం, విశాలం చ- విస్తరింపఁబడునది గనుక విశంకటము, విశాలమును. ౧, ౨. ప్రథత ఇతి పృథు. ప్రథ ప్రఖ్యానే. ప్రసిద్ధమైనది. ౩. బృంహతీతి బృహత్. బృహ వృద్ధౌ. వృద్ధిఁబొందునది. ౪. పృథు పృథుత్వమస్తీతి పృథులం-పృథుత్వము గలిగినది. ౫. మహ్యతే పూజ్యత ఇతి మహత్. త. మహ పూజాయాం. పూజింపఁబడునది. ౬. రవతే వ్యాప్నోతీతి రుంద్రం. రుజ్ గతౌ. వ్యాపించియుండునది. భూయోవయవతయా సర్వతో రుంధత్ ద్రాతీతి రుంద్రం - అధికావయవములు గలదగుటచేత నంతటఁబోవునది. పా. వడ్రం. ౭. ఊర్ణోతీత్యురు-వస్తువులను గప్పియుండునది. ౮. విశేషేణపోలతి మహద్భవతీతి విపులం. పుల మహత్త్వే. గొప్పదైయుండునది. ఈ ౯ ఎడము గలదానిపేళ్లు.

* పీనపీవ్నీ తు స్థూలపీవరే. ౬౧

తప్యాయ ఇతి పీనం, పీవం, పీవరం చ. ఓ ప్యాయీ వృద్ధౌ. వృద్ధిఁ

బొందునది గనుక పీనము, పీవము, పీవరమును. పీవచ్ఛబ్దము నకారాంతము. స్త్రీలింగమైనప్పుడు పీవరీ యనంబడును. ౧, ౨, ౩. స్థూలయతీతి స్థూలం. స్థూల పరిబృంహణే. వర్ధిల్లునది. ఈ ౪ బలిసినదానిపేళ్లు.

* స్తోకాల్పక్షుల్లకాః సూక్ష్మం శ్లక్ష్ణం దభ్రం కృశం తను,

స్తూయత ఇతి స్తోకః. ష్టుఞ్ స్తుతౌ. కొనియాడఁబడునది. విరుద్ధలక్షణచేత కొనియాడఁదగని దనుట. ౧. అల్యతే వార్యత ఇత్యల్పః. అలభూషణపర్యాప్తివారణేషు. దొడ్డవస్తువులలోనుండి తీసివేయఁబడునది. క్షుద్యతే పీడ్యత ఇద క్షుల్లకః. క్షుధిర్ సంపేషణే. పీడింపఁబడునది. ౩. సూచ్యత ఇతి సూక్ష్మం. సూచ పైశున్యే. లెస్సఁగా కానఁబడకుండుటచేత సూచింపఁబడునది. ౪. శ్లిష్యతి మహద్వస్తుషు శ్లక్ష్ణం-దొడ్డవస్తువులయందుఁ దగిలియుండునది. ౫. దభ్యతే నివార్యత ఇతి దభ్రం. దంభురోధనే. అడ్డగింపఁబడునది. ౬. కృశ్యతీతి కృశం. కృశ తనూకరణే. సన్నమైయుండునది. ౭. తన్యత ఇతి తను. విస్తరింపఁబడునది. ౮. సన్నపు నూలిపోఁగు మొదలైనదానిపేళ్లు.

* స్త్రియాం మాత్రా త్రుటిః పుంసి లవలేశకణాణవః. ౬౨

మాతీతి మాత్రా. మా మానే. అణఁగియుండునది. మాత్రా త్రుటిశబ్దములు నియతస్త్రీలింగములు. ౧. త్రుట్యత ఇతి త్రుటిః. లూయతే లవః. త్రుటీ ఛేదనే. లూఞ్ ఛేదనే. త్రుంచఁబడునది గనుక త్రుటి, లవమును. ౨, ౩. లిశ్య త్యల్పీభవతీతి లేశః. లిశ అల్పీభావే. కొంచమైయుండునది. ౪. కణతి నిమీలతీతి కణః. కణ నిమీలనే. సంకోచమైయుండునది. ౫. అణయతి కాంస్యాదిక మిత్యణుః. అణ శబ్దే. కంచు మొదలైనదానిని మ్రోయించునది. లవాదిశబ్దములు ౪ నియతపుంలింగములు. ఈ ౬ కొంచమైన దానిపేళ్లు. స్తోకాదులు ౧౪ కొంచమైనదానికే పేళ్లని కొందఱు.

* అత్యల్పేఽల్పిష్ఠ మల్పీయః కనీయోఽణీయ ఇత్యపి,

అతిశయే నాల్పమల్పిష్ఠం, అల్పీయశ్చ స. కనీయశ్చ. స. అతిశయే నాణు రణీయః. స. మిక్కిలి కొంచమైనది. ౧, ౨ అపిశబ్దమువలన కనిష్ఠాణిష్ఠ శబ్దములు చెప్పఁబడును. మిక్కిలి కొంచమైనదానిపేళ్లు.

* ప్రభూతం ప్రచురం ప్రాజ్య మదభ్రం బహులం బహు. ౬౩

* పురుభూః పురు భూయిష్ఠం స్ఫీతం భూయశ్చ భూరి చ,

ప్రభవతి కార్యం సంపాదయితుమితి ప్రభూతం. భూ సత్తాయాం. కార్యమును జేయ సమర్థమైనది. ౧. ప్రకర్షేణ చీయత ఇతి ప్రచురం. చిఞ్ చయనే. మిక్కిలి కూర్పఁబడునది. ౨. ప్రకర్షేణాజ్యతే క్షిప్యత ఇతి ప్రాజ్యం. అజ గతిక్షేపణయోః. మిక్కిలి యొకదిక్కునఁ గూర్చుట కొఱకుఁ బెట్టఁబడునది. 3. దభ్ర మల్పం న భవతీ త్యదభ్రం - కొంచెముగానిది. ౪. బంహతే వర్ధత ఇతి బహు; బహు బహుత్వ మస్త్యస్యేతి బహుళం. బహి వృద్ధౌ. వృద్ధిఁబొందునది గనుక బహువు; బహుత్వము గలిగినది బహుళము. ౫, ౬. పూర్యత ఇతి పురు; పుర్వితి సంజ్ఞయా భవతీతి పురుభూః. ఊ. భూ సత్తాయాం. పూరింపఁబడునది పురువు; పురు వనుసంజ్ఞచేత నగునది గనుక పురుభువు. పా. పురుహూః, పురుహం. ౭, ౮. అతిశయేన బహు భూయిష్టం, భూయశ్చ. స. మిక్కిలి బహుళమైనది భూయిష్ఠము, భూయస్సును. ౯, ౧౦. స్ఫాయత ఇతి స్ఫీతం. స్ఫాయీ వృద్ధౌ. వృద్ధిఁ బొందునది. పా. స్ఫిరం. ౧౧. భవత్యల్పమితి భూరి. భూ సత్తాయాం. అధికముగా నౌనది. ఈ ౧౨ విస్తారమైన దానిపేళ్లు.

* పరశ్శతాద్యాస్తే యేషాం పరా సంఖ్యా శతాధికాత్. ౬౪

శతాత్పరా యేషాంతే పరశ్శతాః- నూటికంటె నధికమైనసంఖ్య గలది. ఆద్యశబ్దముచేత వేయికంటె నధికమైన సంఖ్యగలది పరస్సహస్రము. పదివేలకంటె నధికమైన సంఖ్యగలవి పరోయుతము అనునివి మొదలైనశబ్దము లూహింపఁదగినవి. "నిజస్య తేజశ్శిఖినః పరశ్శతా వితేను రింగాల మివాయశః పరే" ఇతి నైషధే.-"ఆలోకయామాస హరిర్మహీధరా నధిశ్రయంతీ ర్గజతాః పరశ్శతా" ఇతి మాఘకావ్యేద్వాదశస్సర్గే.-"బ్రహ్మోదయో బ్రహ్మహితాయ తప్త్వా పరస్సహస్రం శరదస్తపాంసి" ఇతి భవభూతిః. సంఖ్యామాత్రవాచకములైనపుడు నపుంసకములు. "గవాం పరశ్శతం పరసహస్రం" అనునివి మొదలైనవి. నూఱు, వేయి మొదలగుసంఖ్యలకు మించినవాని పేళ్లు.

* గణనీయే గాణేయమ్-

గణయితుం శక్యం గణనీయం; గాణేయం చ. గణ సంఖ్యానే.

లెక్కపెట్ట శక్యమైనది గణనీయము, గాణేయమును. పా. గణేయం. ఈ ౨ లెక్కపెట్టఁదగినదానిపేళ్లు.

* సంఖ్యాతే గణితమ్ -

సంఖ్యాయతే స్మ సంఖ్యాతం, గణ్యతే స్మ గణితం. ఖ్యా ప్రకథనే; గణ సంఖ్యానే. లెక్కపెట్టఁబడినది. ఈ ౨ లెక్కపెట్టఁబడిన దానిపేళ్లు.

* అథ సమం సర్వమ్,

విశ్వ మశేషం కృత్స్నం సమస్త నిఖి లాఖిలాని నిశ్శేషమ్. ౬౫
సమగ్ర సక లాఖణ్డ పూర్ణాదీన్య ప్యనూనకే,

సమతి న్యూనత్వం న ప్రాప్నోతీతి సమం. షమ ష్టమ వైక్లబ్యే. విరుద్ధలక్షణచేత వైక్లబ్యము లేని దనుట. న్యూనత్వమును బొందనిది. ౧. శ్రియతే సజాతీయై రితి సర్వం. సృ గతౌ. సజాతీయవస్తువులచేత పొందఁబడునది. ౨. విశతి సర్వత్ర విశ్వం. విశ ప్రవేశనే. అంతటఁ బ్రవేశించునది. 3. నాస్తి శేషోఽస్యేత్య శేషం- శేషము లేనిది. ౪. కృత్యతే వ్యాప్రియతేఽనేనేతి కృత్స్నం. కృతీ వేష్టనే. దీనిచేత వ్యాపింపఁబడును. ౫. సమస్యతే ఏకీక్రియత ఇతి సమస్తం. అసు క్షేపణే. ఒకటిగాఁ గూర్చఁబడునది. ౬. నివృత్తం ఖిలా చ్ఛూన్యాదితి నిఖిలం - ఖిలమైన దానివలనఁ బాసినది. ౭. న విద్యతే ఖిల మస్యేత్యఖిలం-ఖిలముగానిది. ౮. శేషాన్నిర్గతమితి నిశ్శేషం - శేషమైనదానివలనఁ బాసినది. ౯. సంగత మగ్రేణేతి సమగ్రం-అగ్రముతోఁ గూడుకొన్నది. ౧౦. కలాభిర్భాగైః సహావర్తత ఇతి సకలం - భాగములతోఁ గూడుకొన్నది. ౧౧. ఖండం న భవతీ త్యఖండం - ఖండముగానిది. ౧౨. పూర్యత ఇతి పూర్ణం. పూరీ ఆప్యాయనే. నిండింపఁబడునది. ౧3. నూనం న భవతీత్యనూనం - కొదువ గానిది. ౧౪. ఆదిశబ్దముచేత సంపూర్ణ, అవికల, అభిన్న, పుష్కలాదిశబ్దంబులూహ్యములు. ఈ ౧౪ అంతయునను దానిపేళ్లు.

* ఘనం నిరన్తరం సాన్ద్రమ్ -

హన్యతే వాయుజలాదినేతి ఘనం. హన హింసాగత్యోః. వాయుజలాదులచేతఁ గొట్టఁబడునది. ౧. నిర్గత మన్తరమస్యేతి నిరంతరం- ఎడలేనిది. ౨. సహ అంద్యతే బధ్యత ఇతి సాంద్రం. అది బంధనే.

కూడఁ గట్టఁబడియుండునది. ఈ ౩ దట్టమైనదానిపేళ్లు.

* పేలవం విరళం తను. ౬౬

పిల్యతే క్షిప్యత ఇతి పేలవం. పిల క్షేపే. త్రోయఁబడునది. ౧. విశేషేణ రాత్యంతరమితి విరళం. రా ఆదానే. విశేషముగా నవకాశము నంగీకరించునది. ౨. తన్యతే విస్తీర్యత ఇతి తను. తను విస్తారే. విస్తరింపఁబడునది. ఈ ౩ పలుచనిదానిపేళ్లు.

* సమీపే నికటాసన్న సంనికృష్ట సనీడవత్,
సదేశాభ్యాస సవిధ సమర్యాద సవేశవత్. ౬౭
ఉపకణ్ఠాన్తి కాభ్యర్ణాభ్యగ్రా అప్యభితోఽవ్యయమ్,

సంగతా ఆపోఽస్మిన్నితి సమీపః - సంగతమైనజలమును గలది. లక్షణచేత సమీపమందు వర్తించును. ౧. నికటతి నిబధ్నాతీతి నికటః. కటే వర్షావరణయోః. తగిలియుండునది. ౨. ఆసీదతి ఆసన్నః. షద్ ఌ విశరణాదౌ. పొందియుండునది. ౩. సంనికృష్యత ఇతి సంనికృష్టః. కృష విలేఖనే. మిగుల నొరయఁబడునది. ౪. సమానం నీడమస్యేతి సనీడః. సమానమైన ఉనికిపట్టు గలిగినది. ౫. సమానో దేశోఽస్యేతి సదేశః. సమానమైనదేశము గలిగినది. ౬. అభితః అశ్యతే వ్యాప్యతఇత్యభ్యాశః. అశూ వ్యాప్తౌ. అంతట వ్యాపింపఁబడునది. పా. అభితః అస్యతే పరిచీయత ఇత్యభ్యాసః. అసు క్షేపణే. అంతట పరిచయముచేయఁబడునది. 'సమీపేఽభ్యసనేభ్యాసః' అని దంత్యాంతములయందు రభసుఁడు. ౭. సమానా విధా ప్రకారోఽస్యేతి సవిధః-సమానమైనప్రకారముగలది. ౮. సమానా మర్యాదాస్యేతి సమర్యాదః-సమానమైన మర్యాదగలది. ౯. సమానోవేశః ప్రవేశోఽస్యేతి సవేశః - సమానమైన ప్రవేశముగలది. ౧౦. కంఠసమీపంగత ఉపకంఠః - కంఠసమీపమును బొందినది. ౧౧. అంతేఽస్త్యస్యా విత్యంతికః-కడ నుండునది. ౧౨. అభ్యర్ద్యత ఇత్యభ్యర్ణః. అర్ద గతౌ యాచనేచ. పొందఁబడునది. ౧౩. అభిముఖ మగ్ర మస్యేత్యభ్యగ్రం-అభిముఖమైనయగ్రభాగము గలిగినది. ౧౪. అభిగచ్ఛతీత్యభితః. అవ్యయము. పొందియుండునది. ఈ ౧౫ దాపుపేళ్లు.

* సంసక్తే త్వవ్యవహిత మపదాన్తర మిత్యపి. ౬౮

సంసజ్యత ఇతి సంసక్తః. షంజ సంగే. కదియునది. ౧. న వ్యవధీయత ఇత్యవ్యవహితం. డుధాఞ్ ధారణపోషణయోః. వ్యవధానము లేకయుండునది. ౨. నాస్తి పదేనాంతరం వ్యవధాన మస్యేత్యపదాంతరం-పదముచేతఁగూడ వ్యవధానము లేనిది. పా. అపటాన్తరం. ఈ ౩ కదిసినదానిపేళ్లు.

* నేదిష్ఠ మన్తికతమమ్.

అతిశయేనాంతికం నేదిష్ఠం, అంతికతమం చ-మిక్కిలిసమీపమైనది నేదిష్ఠము, అంతికతమమును. ఈ ౨ మిక్కిలి సమీపమైనదానిపేళ్లు.

* స్యా ద్దూరం విప్రకృష్టకమ్,

దుఃఖేన ఈయతే ప్రాప్యత ఇతి దూరం. ఇణ్ గతౌ. ప్రయాసచేతఁ బొందఁబడునది. ౧. విప్రకృష్యతే సమీపా దితి విప్రకృష్టకం. కృషవిలేఖనే. సమీపమునుండి లాగఁబడునది. ఈ ౨ దవ్వైనదానిపేళ్లు.

* దవీయశ్చ దవిష్ఠం చ సుదూరం.

అతిశయేన దూరం దవీయః. స. దవిష్ఠం చ. సుతరాం దూరం సుదూరం- మిక్కిలి దూరమైనది గనుక దవీయస్సు, దవిష్ఠము, సుదూరమును. ఈ ౩ మిక్కిలి దవ్వైనదానిపేళ్లు.

* దీర్ఘ మాయతమ్. ౬౯

దృణాతి దూరస్థితత్వా దితి దీర్ఘం. దౄ విదారణే. దవ్వున నునికిచేతఁ బీడించునది. ౧ ఆయమ్యతే విస్తీర్యత ఇత్యాయతం. యమ ఉపరమే. విస్తరింపఁబడునది. ఈ ౨ నిడుపైనదానిపేళ్లు.

* వర్తులం నిస్తలం వృత్తమ్.

వర్తతే భువి పరివర్తత ఇతి వర్తులం; వృత్తం చ. వృతు వర్తనే. నేలమీఁదనే పొరలునది. ౧, ౩. నిర్గతం తల మస్యేతి నిస్తలం - నిలుకడలేనిది. ఈ ౩ వట్రువైనదానిపేళ్లు.

* బన్ధురం తూన్న తానతమ్,

బధ్నాత్యున్నతత్వేన సహానతత్వ మితి బంధురం. బంధ బంధనే. ఉన్నతత్వముతోఁగూడ నానతత్వమును బొందునది. పా. బంధూరం. 'బంధూరబంధురౌ రమ్యే నమ్రే హంసే చ బంధురః' అని రభసుఁడు. ఈ ౧ స్వభావముచేత పొడవై ఉపాధివశమున నించుక వంగినదానిపేరు.

* ఉచ్చ ప్రాం శూన్న తోదగ్రోచ్ఛ్రితా స్తుఙ్గే.

ఉచ్ఛినోతీత్యుచ్చః. చిఞ్ చయనే. మీఁదికిఁ బెరుగునది. ౧. ప్రకర్షేణ అశ్నుత ఇతి ప్రాంశుః. అశూ వ్యాప్తౌ. ఊర్ధ్వముగా వ్యాపించునది. ప్రకృష్టా ఉన్నతాః అంశవః అవయవా అస్యేతి ప్రాంశుః - ఉన్నతములైన యవయవములు గలది. ౨. ఉన్న మతూర్ధ్వం గచ్ఛతీత్యున్నతం. ణము ప్రహ్వత్వే శబ్దే చ. ఊర్ధ్వముగాఁ బోవునది. ౩. ఉద్గతమగ్రం యస్యేత్యుదగ్రం-ఊర్ధ్వముఁబొందిన కొనగలిగినది. ౪. ఊర్ధ్వం శ్రిత ఇత్యుచ్ఛ్రితః. శ్రిఞ్ సేవాయాం. ఊర్ధ్వభాగము నాశ్రయించునది. ౫. తుట్యతే వాయ్వాదినేతి తుంగః. తుట హింసాయాం. వాయ్వాదులచేతఁ బీడింపఁబడునది. ఈ ౬ పొడవైనదానిపేళ్లు.

* అథ వామనే. ౨౦

న్యఙ్నీచ ఖర్వ హ్రస్వా స్స్యుః-

వామో వల్గుత్వమస్యాస్తీతి వామనః-ఒప్పిదముగలది. ౧. నిమ్నం మంచతీతి న్యఙ్. చ. నీచశ్చ. అఞ్చు గతిపూజనయోః. దిగువఁబొందునది. ౨, ౩. ఖర్వత్యవయవదార్ఢ్యేనేతి ఖర్వః. ఖర్వ గర్వ దర్పే. అవయవదార్ఢ్యముచేత గర్వించునది. ౪. హ్రసతీతి హ్రస్వః. హ్రస హ్రసే. కొంచెమైయుండునది. ఈ ౫ కుఱుచైనదానిపేళ్లు.

* అవాగ్రేఽవన తానతమ్,

అవనత మగ్రం యస్యే త్యవాగ్రం - వంగినకొనగలది. ౧. అవనతమ త్యవనతం. ఆ ఈష న్నతం ఆనతం. ణము ప్రహ్వత్వే శబ్దే చ. వంగినదిగనుక అవనతమును, ఆనతమును. పా. అవనతానతం అని సుభూతిచంద్రుఁడు. ఈ ౩ వంగినదానిపేళ్లు.

* అరాళం వృజినం జిహ్మ మూర్మిమ త్కుఞ్చితం నతమ్. ౨౧

ఆవిద్ధం కుటిలం భుగ్నం వేల్లితం వక్ర మిత్యపి,

అరాః వేష్టనాని సంత్యస్యే త్యరాళం-చుట్లు గలది. ౧. వృజ్యత ఇతి వృజినం. వృజీ వర్జనే. విడువఁబడునది. ౨. జహాత్యార్జవమితి జిహ్మం. ఓ హాక్ త్యాగే. చక్కఁదనమును విడుచునది. ౩. ఊర్మయో భంగా అస్యసంతీ త్యూర్మిమత్. త. కరుళ్లుగలది. ౪. కుంచతి వక్రతయా అల్పీభవతీతి కుంచితం. కుచ గతికౌటిల్యాల్పీభావయోః. వంకరదొటచేత కొంచెమై యుండునది. ౫. నమతీతి నతం. ణము ప్రహ్వత్వే శబ్దే చ. వంకరయై

డునది. ౬. ఆవిధ్యత ఇత్యావిద్ధం. వ్యధ తాడనే. కొట్టఁబడునది. ౭. కుటతీతి కుటిలం; భుజతీతి భుగ్నం. కుట కౌటిల్యే; భుజో కౌటిల్యే. వంకరయైయుండును గనుక కుటిలము, భుగ్నమును. ౮,౯. వేల్లతి చలతి కుటిలతయేతి వేల్లితం. వేల్ల చలనే. వంకరొటచేత కుదురై యుండక కదలునది. ౧౦. వంచతి కౌటిల్యం ప్రాప్నోతీతి వక్రం. వంచు గతౌ. కుటిలత్వమును బొందునది. ఈ ౧౧ వంకరగానైనదానిపేళ్లు.

* ఋజా వజిహ్మ ప్రగుణౌ-

ఋజ్యతే ఆదరేణ సంపాద్యత ఇతిఋజుః. ఋజు గతిస్థానార్జనార్జనేషు. ఆదరముచేత సంపాదింపఁబడునది. ౧. జిహ్మః న భవతీత్యజిహ్మః-వంకరగానిది. ౨. ప్రకృష్టః అవక్రః గుణోఽస్యేతి ప్రగుణః - ప్రకృష్టమైన చక్కఁదన మనుగుణము గలది. ఈ ౩ చక్కనై యుండుదానిపేళ్లు.

* వ్యస్తే త్వప్రగు ణాకులౌ. ౨౨

వ్యస్యత ఇతి వ్యస్తః. అసు క్షేపణే. వివిధముగా నెఱపఁబడునది. ౧. న విద్యతే ప్రకృష్టగుణోఽస్యేత్యప్రగుణః-మంచిగుణము లేనిది. ౨. ఆ కోలతి ఈషత్సంస్త్యానో భవతీ త్యాకులః. కుల సంస్త్యానే. ఇంచుకంత కూడియుండునది. ఈ ౩ చెదరినదానిపేళ్లు.

* శాశ్వతస్తు ధ్రువో నిత్య సదాతన సనాతనాః,

శశ్వద్వర్తమాన శ్శాశ్వతః - ఎప్పుడు నుండునది. ౧. ధ్రువ తీతి ధ్రువః. ధ్రువస్థైర్యే. స్థిరమైయుండునది. ౨. నియతం భవతీతి నిత్యః-నియతమైయుండునది. ౩. సదాభవః సదాతనః, సనాతనశ్చ - ఎప్పుడును గలిగియుండునది గనుక సదాతనము, సనాతనమును. ఈ ౫ నాశనము లేక యెల్లప్పుడు నుండుదానిపేళ్లు.

* స్థాస్నుః స్థిరతరః స్థేయాన్.

తిష్ఠతి చిరకాలం తాచ్ఛీల్యేనేతి స్థాస్నుః. ష్ఠా గతినివృత్తౌ. అనేక కాలము స్వభావమున నుండునది. ౧. అతిశయేన స్థిరః స్థిరతరః; స్థేయాంశ్చ. స. మిక్కిలి స్థిరమైనది గనుక స్థిరతరము; స్థేయస్సును. ఈ ౩ పెక్కుకాల ముండుదానిపేళ్లు. శాశ్వతాదులు ౮ పర్యాయము లని కొందఱు.

* ఏకరూపతయా తు యః. ౨౩

కాలవ్యాపీ స కూటస్థః-

కూటేన నిశ్చలత్వేన తిష్ఠతీతి కూటస్థః. ష్ఠా గతినివృత్తౌ. వికారము లేక నిశ్చలుఁడై యుండువాఁడు. ఈ ౧ వికారములేక యొకలాగుననే నిరవధికకాల ముండు నాత్మాదులపేరు.

* స్థావరో జఙ్గమేతరః,

తిష్ఠతి తాచ్ఛీల్యేనేతి స్థావరః. ష్ఠా గతినివృత్తౌ. స్వభావముననే కదలకుండునది. ఈ ౧ ప్రాణివ్యతిరిక్తమై కదలకుండు గిరివృక్షాదులపేరు.

* చరిష్ణు జఙ్గమ చరం త్రస మిఙ్గం చరాచరమ్. ౨౪

చరతి తాచ్ఛీల్యేనేతి చరిష్ణు. చర గతిభక్షణయోః. చరించు స్వభావము గలది. ౧. భృశం గచ్ఛతీతి జంగమం. గమ్ఌ గతౌ. మిక్కిలి తిరుగునది. ౨. చరతీతి చరం. చర గతౌ. నడుచునది. ౩. త్రస్యతీతి త్రసం. త్రసీ ఉద్వేగే. భయపడునది. ౪. ఇంగతీ తీంగం. ఇగి గతౌ. చరించునది. ౫. భృశం చరతీతి చరాచరం. చర గతిభక్షణయోః. సంచరించునది. ఈ ౬ తిరుగు స్వభావముగల మనుష్యాదులపేళ్లు.

* చలనం కమ్పనం కమ్ప్రం చలం లోలం చలాచలమ్,
చఞ్చలం తరళం చైవ పారిప్లవ పరిప్లవే. ౨౫

చలతి తాచ్ఛీల్యేనేతి చలనం. చల కంపనే. కంపతే తాచ్ఛీల్యేనేతి కంపనం; కంప్రం చ. కపి చలనే. స్వభావముననే చలించునది. ౧, ౨, ౩. చలతీతి చలం; చలాచలం చ. చల కంపనే. కదలునది గనుక చలము, చలాచలమును. ౪, ౬. లుడ్యతే వాయ్వాదినేతి లోలం. లుడ విలోడనే. లడయోరభేదః. వాయువు మొదలయినదానిచేత కదలింపఁబడునది. ౫. చంచతి చలతీతి చంచలం. చంచ గతౌ. తరతీతి తరళం. తౄ ప్లవనతరణయోః. పరిప్లవత ఇతి పారిప్లవం; పరిప్లవం చ. ప్లుఙ్ గతౌ. కదలునది గనుక చంచలము, తరళము, పారిప్లవము, పరిప్లవమును. ఈ ౧౦ కదలుదానిపేళ్లు.

* అతిరిక్త స్సమధికః.

అతిరిచ్యతే స్మ అతిరిక్తః. రిచిర్ విరేచనే. ఏర్పఱచఁబడునది. ౧. సమ్యగధికస్సమధికః - మిక్కిలి యధికమైనది. ఈ ౨ మిగుల నధికమైనదానిపేళ్లు.

* దృఢసంధి స్తు సంహతః,

దృఢ స్సంధిర్యస్యేతి దృఢసంధిః-దృఢమయినసంధి గలిగినది. ౧. సంహన్యతే సంశ్లిష్యత ఇతి సంహతః. హన హింసాగత్యోః. లెస్సగా నదుకఁబడునది. ఈ ౨ దృఢమైనకీలుగల హస్తాద్యవయవముల పేళ్లు.

* కర్కశం కఠినం క్రూరం కఠోరం నిష్ఠురం దృఢమ్. ౨౬
జరఠం మూర్తిమ న్మూర్తమ్-

కృణోతి పీడయతీతి కర్కశం. కృఞ్ హింసాయాం. పీడించునది. పా. కక్ఖటం. ౧. కఠతి క్లేశేన జీవతీతికఠినం; కఠోరం చ - క్లేశముచేత బ్రతుకునది గనుక కఠినము, కఠోరమును. ౨, ౩. కృంతతి క్రూరం. కృతీ ఛేదనే. నొప్పించునది. ౪. నితరాం తిష్ఠతీతి నిష్ఠురం. ష్ఠా గతినివృత్తౌ. మిక్కిలి యుండునది. ౫. దృహతీతి దృఢం. దృహ వృద్ధౌ. బలమై యుండునది. ౬ జీర్యతేఽనేనేతి జఠరం. జౄష్ వయోహానౌ. దీనిచేత మృదువస్తువులు అరుగును. పా. జరఠం. ౭. మూర్తిః కాఠిన్య మస్యాస్తీతి మూర్తిమత్. ౮. మూర్తం చ-గట్టితనము గలది మూర్తిమత్తు, మూర్తమును. ఈ ౯ బిరుసైనదానిపేళ్లు. గట్టిది.

* ప్రవృద్ధం ప్రౌఢ మేధితమ్,

ప్రవర్ధతేస్మ ఇతి ప్రవృద్ధం. వృధు వృద్ధౌ. ఏధతే స్మ ఏధితం. ఏధ వృద్ధౌ. వృద్ధిఁబొందునది గనుక ప్రవృద్ధము. ఏధితమును, ౧, ౩. ప్రకర్షేణ ఊఢం ప్రౌఢం. వహ ప్రాపణే. ప్రకర్షముగా వహింపఁబడునది. ఈ ౩ పెరిగినదానిపేళ్లు.

* పురాణ ప్రతన ప్రత్న పురాతన చిరంతనాః. ౨౭

పురా భవతీతి పురాణః, పురాతనశ్చ. ప్రాగ్భవ ఇతి ప్రతనః. ప్రత్నశ్చ. చిరంభవతీతి చిరంతనః - పూర్వమందుఁ బుట్టినది గనుక పురాణము, పురాతనము, ప్రతనము, ప్రత్నము, చిరంతనమును. ఈ ౫ ప్రాఁతదానిపేళ్లు.

* ప్రత్యగ్రోఽభినవో నవ్యో నవీనో నూతనో నవః,
నూత్నశ్చ-

ప్రతిగతమగ్రమస్యేతి ప్రత్యగ్రః-పొందఁబడినకొన గలిగినది. ౧. అభినూయత ఇత్యభినవో, నవశ్చ, నవ ఏవ నవ్యో, నవీనో, నూతనో, నూత్నశ్చ. ణు స్తుతౌ. కొనియాడఁబడునది గనుక అభినవము, నవ్యము,

నవీనము, నూతనము, నవము, నూత్నమును. ఈ ౭ క్రొత్తదానిపేళ్లు.

*   సుకుమారం తు కోమలం మృదులం మృదు.   ౭౮

సుష్ఠు కుమారయంత్యనేనేతి సుకుమారం. కుమార క్రీడాయాం. దీనిచేత లెస్సగాఁ గ్రీడింతురు. ౧. కామ్యతే జనైరితి కోమలం. కము కాంతౌ. జనులచేత కోరఁబడునది. ౨. మృద్యత ఇతి మృదు. మృద క్షోదే. మెదుపఁబడునది. ౩. మృదు మృదుత్వమస్యాస్తీతి మృదులం - మృదుత్వము గలిగినది. ఈ ౫ మెత్తనిదానిపేళ్లు.

*   అన్వ గన్వక్ష మనుగోఽనుపదం క్లీబ మవ్యయమ్,

అను అంచతి పశ్చాద్గచ్ఛతీ త్యన్వక్. చ. అంచు గతిపూజనయోః. వెనుక పోవునది. స్త్రీలింగమైనపుడు 'అనూచీ' అని రూపము. ౧. అనుగత మక్షం పాదరూపం కర్మేంద్రియమస్యే త్యన్వక్షం-వెనుక ననుసరించిన పాదములు గలిగినది. ౨ అను పశ్చాద్గచ్ఛతీత్యనుగః - వెనుకఁబోవునది. ౩. అనుగతం పశ్చాదుద్భూతం పదమస్యే త్యనుపదం - వెనుకఁబోవునట్టి పాదము గలవాఁడు. నిత్యనపుంసకము. గురో రనుపద మంతేవాసీ. భర్తురనుపదం పత్నీ అని. పదస్య పశ్చాదిత్యనుపదం - పాదమునకు వెనుక. ఈయర్థమం దవ్యయము. ఈ ౪ వెనుక పోవువానిపేళ్లు.

*   ప్రత్యక్షం స్యా దైన్ద్రియకమ్-

ప్రతిగతం అక్ష మింద్రియం ప్రత్యక్షం - ఇంద్రియమును బొందునది. ౧. ఇంద్రియాదాగత మైంద్రియకం - ఇంద్రియమువలన గ్రహింపఁబడునది. ఈ ౨ నేత్రాదిపంచేంద్రియములచేత నెఱుఁగఁబడు రూపరసాదులపేళ్లు.

*   అప్రత్యక్ష మతీన్ద్రియమ్.   ౭౯

ప్రత్యక్షం న భవతీ త్యప్రత్యక్షం - ప్రత్యక్షము కానిది. పా. అత్యధ్యక్షం. ఇంద్రియా ణ్యతిక్రాంత మతీంద్రియం - ఇంద్రియముల నతిక్రమించినది. ఈ ౨ నేత్రాదీంద్రియములచే నెఱుఁగరానిదానిపేళ్లు.

*   ఏకతానోఽనన్యవృత్తి రేకా గ్రైకాయనా వపి,

అ ప్యేకసర్గ ఏకాగ్ర్యోఽ ప్యేకాయనగతోఽపిచ.

ఏకస్మిన్ విషయే తానో బుద్ధివిస్తారో యస్యే త్యేకతానః - ఒక పదార్థమందే బుద్ధివిస్తారము గలవాఁడు. ౧. న విద్యతే అన్యావృత్తిర్వ్యాపారో యస్యేత్యనన్యవృత్తిః-మఱియొకవ్యాపారము లేనివాఁడు ౨. ఏక మగ్ర మగ్రదేశ సంజ్ఞేయమస్యే త్యేకాగ్రః - ఎఱుఁగఁదగినవస్తువు ఒకటి గలవాఁడు. ౩. ఏకస్మిన్నేవ విషయే అయనం జ్ఞానమస్యే త్యేకాయనః - ఒక విషయమందే జ్ఞానము గలవాఁడు. ౪. ఏకస్మిన్నేవ సర్గో నిశ్చయో యస్యే త్యేకసర్గః - ఒకపదార్థమందే యుండునిశ్చయము గలవాఁడు. ౫. ఏకాగ్ర ఏ వైకాగ్ర్యః - ఏకాగ్రుఁడే ఐకాగ్రుఁడు. ౬. ఏకాయన మేకజ్ఞానంగత ఇ త్యేకాయనగతః - ఒకజ్ఞానమునే పొందినవాఁడు ఈ ౭ ఏకాగ్రచిత్తునిపేళ్లు.

* పుం స్యాదిః పూర్వ పౌర స్త్య ప్రథమాద్యాః-

ఆదీయతే ప్రారంభసమయ ఏవ వ్యవహ్రియత ఇతి ఆదిః. డుదాఞ్ దానే. ముందుగా వ్యవహరింపఁబడునది. నియతపుంలింగము. ౧. పూర్వతీతి పూర్వః. పూర్వ పూరణే. పూరించునది. ౨. పురో భవతీతి పౌరస్త్యః-ముందరఁ బుట్టినది. ౩. ప్రథత ఇతి ప్రథమః. ప్రథ ప్రఖ్యానే. ప్రసిద్ధమగునది. ౪. ఆదౌ భవ ఇత్యాద్యః- మొదటఁ బుట్టినది ఈ ౫ మొదటిదానిపేళ్లు.

*   అ థాస్త్రియామ్,

అన్తో జఘన్యం చరమ మన్త్య పాశ్చాత్య పశ్చిమమ్.   ౮౧

అమతి నాశం గచ్ఛతీ త్యన్తః. అమ గత్యాదౌ. నాశమును బొందునది. నియతపుంనపుంసకలింగము. ౧. జఘనే అంత్యభాగే భవం జఘన్యం - కడపటఁ బుట్టినది. ౨. చర త్యన్తం గచ్ఛతీతి చరమం. చర గతిభక్షణయోః. కడను బొందునది. ౩. అన్తే భవ మన్త్యం-కడపటఁ బుట్టునది. ౪. పశ్చాద్భవం పాశ్చాత్యం, పశ్చిమం చ- వెనుకఁ బుట్టినది కనుక పాశ్చాత్యము, పశ్చిమమును. ఈ ౬ తుదయైనదానిపేళ్లు.

* మోఘం నిరర్థకమ్-

ముహ్య త్యత్ర పురుషో భ్రాన్తి వశాదితి మోఘం. ముహ వైచిత్యే. దీనియందు పురుషుఁడు భ్రమించును. ౧. నిష్క్రాన్తః అర్థః ప్రయోజన మస్మాదితి నిరర్థకం-ప్రయోజనము లేనిది. ఈ ౨ ప్రయోజనము లేనిదానిపేళ్లు.

*   స్పష్టం స్ఫుటం ప్రవ్యక్త ముల్బణమ్,

స్పశ త్యజ్ఞానం బాధత ఇతి స్పష్టం. స్పశ బాధన స్పర్శనయోః. అజ్ఞానమును బోఁగొట్టునది. ౧. స్ఫుటతి ప్రకాశత ఇతి స్ఫుటం. స్ఫుట వికసనే. ప్రకాశించునది. ౧. ప్రకృష్టం వ్యజ్యతే స్మ ప్రవ్యక్తం. అంజూ వ్యక్తిమ్రక్షణకాంతిగతిషు. లెస్సగా నెఱుఁగఁబడునది. ౩. ఉత్కృష్టత్వేన బణ్యతే శబ్ద్యత ఇత్యుల్బణం. బణ శబ్దే. ఉత్కృష్టముగాఁ జెప్పఁబడునది. ఈ ౪ ప్రకటమైనదానిపేళ్లు.

* సాధారణం తు సామాన్యమ్-

సమాన మాధారణ మాధారో యస్యేతి సాధారణం-సమానమైనయాధారము గలది. ౧. సదృశం మానమస్యేతి సమానం, సమానమేవ సామాన్యం-సమానమే సామాన్యము. ఈ ౨ అనేకులకు పొత్తైనదానిపేళ్లు.

* ఏకాకీ త్వేక ఏకకః. ౮౨

ఏతి కార్యం కర్తుం స్వయమేవ గచ్ఛతీతి ఏకః, ఏక ఏవ ఏకాకీ. నాంతః. ఏకకశ్చ కార్యమును తానే చేయునది ఏకము. ఏకమే ఏకాకి, ఏకకమును. ఈ ౩ సజాతీయసహాయము లేనిదానిపేళ్లు.

* భిన్నార్థకా అన్యతర ఏక స్త్వా న్యేతరా అపి,

అనితి పృథగేవ ప్రాణితీ త్యన్యః, అన్య ఏవాన్యతరః. అన ప్రాణనే. వేఱుగానుండి బ్రతుకునది గనుక అన్యము; అన్యమే అన్యతరము. పా. ఏకతరః. ఏతి పృథగ్గచ్ఛతీ త్యేకః, ఇతరశ్చ. ఇణ్ గతౌ. వేఱుగాఁ బాసిపోవునది గనుక ఏకము, ఇతరము. ౨. ౫. త్విషతి పృథగ్భాసత ఇతి త్వః. త్విష దీప్తౌ. వేఱై ప్రకాశించునది. ౩. ఇవి ౫ సర్వనామములు. ప్రకృతార్థముకంటె వేఱైనదానిపేళ్లు.

* ఉచ్చావచం నైకభేదమ్-

ఉచ్చం చ తత్ అవాక్చ ఉచ్చావచం-మీఁదను క్రిందను వ్యాపించునది. ౧. నైకే అనేకేభేదా అస్యాస్తీతి నైకభేదం - అనేకభేదములు గలది. ఈ ౨ అనేకప్రకారములైన చిత్రాదులపేళ్లు.

* ఉచ్చణ్డ మవిలమ్బితమ్. ౮౩

ఉచ్చండతి కోపేనాశు సవతీ త్యుచ్చణ్డం. చడి కోపే. ఆగ్రహముచేత వేగిరపడునది. ౧. న విద్యతే విలంబితమస్యే త్యవిలంబితం - విలం

బము లేనిది. ఈ ౨ త్వర గలదానిపేళ్లు.

* అరుంతుదం తు మర్మస్పృక్-

అరూంషి తుదతీ త్యరుంతుదం. తుద వ్యథనే. ఆయమును వ్యథ పెట్టునది. ౧. మర్మాణి స్పృశతీతి మర్మస్పృక్. శ. స్పృశ సంస్పర్శనే. ఆయములను సోఁకునది. ఈ ౨ ఆయమును నొప్పించునట్టిమాటలు మొదలయినదానిపేళ్లు.

* అబాధం తు నిరర్గళమ్,

న విద్యతే బాధా నిరోధః అస్యే త్యబాధం - బాధ లేనిది. ౧. నిష్క్రాంత మర్గళా దితి నిరర్గళం - అడ్డుపాటువలనఁ బాసినది. ఈ ౨ అడ్డులేనిదానిపేళ్లు.

* ప్రసవ్యం ప్రతికూలం స్యా దపసవ్య మపష్ఠు చ. ౮౪

ప్రగతం సవ్యాదితి ప్రసవ్యం; అపగతం సవ్యాది త్యపసవ్యం-దక్షిణభాగమువలనఁ బాసినది గనుక ప్రసవ్యము, అపసవ్యము. ౧,౩. ప్రతిస్పర్థి కూలమస్యేతి ప్రతికూలం-ప్రతిస్పర్థియైనతీరము గలది. ౩. అపతిష్ఠతి ఆనుకూల్యం వర్జయిత్వాతిష్ఠతీ త్యపష్ఠు. ష్ఠా గతినివృత్తౌ. ఆనుకూల్యమును వర్జించియుండునది. ఈ ౪ ప్రతికూలమైన (వాటముతప్పిన) దానిపేళ్లు.

* వామం శరీరే సవ్యం స్యాత్ -

వమతి యజ్ఞసూత్రమితి వామం. టు వము ఉద్గిరణే. యజ్ఞోపవీతమును విడిపించునది. ౧ సూయతే యజ్ఞసూత్రమత్రేతి సవ్యం. షుఞ్ అభిషవే. యజ్ఞోపవీతము దీనియందు తడపఁబడును. ఈ ౨ శరీరమున నెడమపార్శ్వముపేళ్లు.

* అపసవ్యం తు దక్షిణే,

సవ్యా దపక్రాంత మపసవ్యం - ఎడమదిక్కువలనఁ బాసినది. ౧. దక్షతే బలవత్తయా వర్ధత ఇతి దక్షిణం. దక్ష వృద్ధౌ శీఘ్రార్థే చ. బలము గలిగినదగుటచేత వృద్ధిఁ బొందునది. ఈ ౨ కుడిదిక్కుపేళ్లు.

* సంకటం నా తు సంబాధః-

సంకుచతీతి సంకటం. సంకోచమై యుండునది. ౧. సంబాధ్యంతే జనా అత్రేతి సంబాధః. బాధృ విలోడనే. దీనియందు మిక్కిలి జనులు బాధింపఁబడుదురు. నియతపుంలింగము. ఈ ౨ ఇరకటపుఁజోటుపేళ్లు.

* కలిలం గహనం సమే. ౮౫

కల్యతే క్షిప్యతే మతి రత్రేతి కలిలం. కల కిల క్షేపే. దీని యందు బుద్ధి వెళ్లఁద్రోయఁబడును. ౧. గాహ్యతే మతి రత్రేతి గహనం. గాహూ విలోడనే. దీనియందు బుద్ధి యణఁగును. ఈ ౨ చొరరాని దానికిని, ఎఱుఁగరానిదానికిని పేళ్లు.

* సంకీర్ణే సంకు లాకీర్ణే-

సంకీర్యతే నైరంత ర్యేణేతి సంకీర్ణం, ఆకీర్యత ఇ త్యాకీర్ణం.కౄ విక్షేపే. ఒకటికొకటి యెడము లేకుండునట్లు కలపఁబడునది. ౧, ౨. సం కోలతి నిరంతరీభవతీతి సంకులం. కుల సంస్త్యానే. ఎడలేక ఎల్లప్పుడు కలిసికొనియుండునది. ఈ 3 ఒకటికొకటి కలిసియున్నదాని పేళ్లు.

* ముణ్డితం పరివాపితమ్,

ముండ్యతే ఖండ్యతే స్మ ముండితం. ముడి ఖండనే. గొఱుగఁ బడినది. ౧. పరిత శ్శిరసి వాపః కేశఖండనం జాతోఽస్యేతి పరివాపి తం. టు వప్ బీజసంతానే. వపే రనేకార్థత్వాత్ ముండనేఽపి వృత్తిః. కేశఖండనము గలిగినది. ఈ ౨ గొఱుగఁబడినదాని పేళ్లు.

* గ్రథితం గ్రంథితం దృబ్ధమ్-

గ్రథ్యతే స్మ గ్రథితం; గ్రంథ్యతే స్మ గ్రంథితం; దృభ్యతే స్మ దృబ్ధం. గ్రంథ సందర్భే; గ్రథి కౌటిల్యే; దృభి గ్రంథే. కూర్పఁబడునది గనుక గ్రథితము, గ్రంథితము, దృబ్ధమును. ఈ 3 కూర్చఁబడిన పుష్ప మాలికాదుల పేళ్లు. పా. గ్రథితే గుమ్ఫితం (సందితం) దృబ్ధం.

విసృతం విస్తృతం తతమ్. ౮౬

విస్రియతే స్మ విసృతం. సృ గతౌ. వ్యాపించునది. ౧. విస్తీర్య తే స్మ విస్తృతం, తాయతే స్మ తతం. స్తృఞ్ ఆచ్ఛాదనే, తను విస్తారే. విస్తరింపఁబడునది గనుక విస్తృతము, తతమును. ఈ 3 వ్యాపించిన దానిపేళ్లు.

* అన్తర్గతం విస్మృతం స్యాత్-

అంతరేవ గచ్ఛతి స్మ అంతర్గతం. గమ్లృ గతౌ. లోపలనణఁగి యుండునది. ౧. విస్మర్యతే స్మ విస్మృతం. స్మృ ఆధ్యానే. మఱవఁబడి నది. ఈ ౨ మఱవఁబడినదాని పేళ్లు.

* ప్రాప్త ప్రణిహితే సమే,

ప్రకర్షేణ ఆప్తం ప్రాప్తం. ఆప్లృ వ్యాప్తౌ. మిక్కిలి పొందఁబడి నది. ౧. ప్రకర్షేణ నిహితం సన్నిధౌ స్థాపితం ప్రణిహితం. డు ధాఞ్ ధారణపోషణయోః. మిగుల దగ్గర నుంచఁబడినది. ఈ ౨ పొందఁబడిన (చేరువనున్న) దానిపేళ్లు.

* వేల్లిత ప్రేఙ్ఖి తాధూత చలి తాకమ్పితా ధుతే. ౮౭

వేల్ల్యతే స్త వేల్లితః. వేల్ల చలనే. ప్రేంఖ్యతే స్మ ప్రేంఖితః. ఇఖి గతౌ. ఆధూయతే స్మ ఆధూతః. ధూ విధూననే. చాల్యతే స్మ చలితః. చల కంపనే. ఆకంప్యతే స్మ ఆకంపితః. కపి చలనే. ధూయతే స్మ ధుతః. ధుఞ్ కంపనే. కదలింపఁబడినది గనుక వేల్లితము, ప్రేంఖితము, ఆధూతము, చలితము, ఆకంపితము, ధుతము. ఈ ౬ కదలింపఁబడిన దానిపేళ్లు.

* నుత్త నున్నా స్త నిష్ఠ్యూత విద్ధ క్షి ప్తేరితా స్సమాః,

నుద్యతే స్మ నుత్తః, నున్నశ్చ. ణుద ప్రేరణే. ప్రేరేపింపఁబడు నది గనుక నుత్తము, నున్నమును. ౧, ౨. అస్యతే స్మ అస్తః. అసు క్షే పణే. త్రోయఁబడునది. 3. నిష్ఠీవ్యతే స్మ నిష్ఠ్యూతః. ష్ఠివు నిరసనే. నిరసింపఁ బడునది. ౪. విధ్యతే స్మ విద్ధః. వ్యధ తాడనే. పీడింపఁబడునది. ౫. క్షిప్య తే స్మ క్షిప్తః, ఈర్యతే ప్రేర్యతే స్మ ఈరితః. క్షిప ప్రేరణే. ఈర ప్రేరణే. నెట్టఁబడినది గనుక క్షిప్తము, ఈరితము. ౭. ఇవన్నియు సమానార్థములు. త్రోయఁబడినదాని పేళ్లు.

* పరిక్షి ప్తంతు నివృతమ్-

పరితః క్షిప్యతే సమంతా ద్వేష్ట్యతే స్మ పరిక్షిప్తం. క్షిప ప్రేరణే. అంతటఁ జుట్టఁబడినది. ౧. నితరాం వ్రియతే స్మ నివృతం. వృఞ్ వరణే. మిక్కిలి ఆవరింపఁబడినది. ఈ ౨ కోట మొదలైనదానిచేతఁ జుట్టఁబడినదాని పేళ్లు.

* మూషితం ముషితార్థకమ్. ౮౮

మూష్యతే స్మ మూషితం, ముష్యతే స్మ ముషితం. మూష స్తేయే, ముష స్తేయే. దొంగిలింపఁబడినది గనుక మూషితము, ముషితము. ఈ ౨ దొంగిలింపఁబడినదాని పేళ్లు.

* ప్రవృద్ధ ప్రసృతే-

ప్రవర్ధతే స్మ ప్రవృద్ధం. వృధు వృద్ధౌ. వృద్ధిఁ బొందినది.౧.ప్రసరతిస్మ ప్రసృతం. సృగతౌ. వ్యాపించినది. ఒకొనసాగి పెరుగుదానిపేళ్లు.

* న్యస్త నిసృష్టే-

న్యస్యతే స్మ న్యస్తం; నిసృజ్యతే స్మ నిసృష్టం. అసు క్షేపణే; సృజ విసర్గే. పెట్టఁబడినది గనుక న్యస్తము, నిసృష్టమును. ఈ ౨ ఉంచఁబడినదానిపేళ్లు.

* గుణితాహతే,

గుణ్యతే స్మ గుణితం. గుణ అభ్యాసే. గుణింపఁబడునది.౧.ఆహన్యతే సంఖ్యాంతరేణేత్యాహతం. హన హింసాగత్యోః. సంఖ్యాంతరముచేతఁ జెఱుపఁబడినది. ఈ ౨ గుణింపఁబడినసంఖ్యపేళ్లు.

* నిదిగ్ధోపచితే-

నిదిహ్యతఇతి నిదిగ్ధం; ఉపచీయత ఇత్యుపచితం. దిహ ఉపచయే; చిఞ్ చయనే. వర్ధిల్లఁజేయఁబడినది గనుక నిదిగ్ధము, ఉపచితమును. ఈ ౨ కొలఁత హెచ్చినధాన్యాదులపేళ్లు. 'హరితాలసుధాహింగులాదిలిప్తస్య కుడ్యాదేర్నామని' అని టీకాసర్వస్వకారుఁడు.

* గూఢ గుప్తే-

గుహ్యతే స్మ గూఢం. గుహూ సంవరణే. దాఁచఁబడినది. ౧. గుప్యతే స్మ గుప్తం. గుపూ రక్షణే. రక్షింపఁబడినది. ఈ ౨ దాఁచఁబడినదానిపేళ్లు.

* గుణ్ఠిత రూషితే. ౮౯

గుంఠ్యతె ధూళ్యాదినేతి గుంఠితం. గుఠి వేష్టనే. ధూళ్యాదులచేతఁ గప్పఁబడినది.౧ రూష్యతఇతి రూషితం. రూష వ్యాప్తౌ. మాఁగురువడినది. ఈ ౨ ధూళ్యాదులచేతఁ గప్పఁబడినదానిపేళ్లు.

* ద్రుతావదీర్ణే-

ద్రూయతేస్మ ద్రుతం. ద్రు గతౌ. కరఁగింపఁబడినది. అవదీర్యత ఇతి అవదీర్ణం. దౄ విదారణే. అవయింపఁబడినది. ఈ ౨ కరఁగింపఁబడినదానిపేళ్లు. అవయింపఁబడినదానివెళ్లని కొందఱు.

* ఉద్గూర్ణోద్యతే-

ఉద్గూర్యతే స్మ ఉద్గూర్ణం; ఉద్యమ్యతే స్మ ఉద్యతం. గురీ ఉద్యమనే. యమ ఉపరమే. ఎత్తఁబడినది గనుక ఉద్గూర్ణము, ఉద్యతమును. ఈ ౨ పొడవుగా నెత్తఁబడిన శస్త్రాదులపేళ్లు.

* కాచిత శిక్యితే,

కాచమారోపితం కాచితం. శిక్య మారోపితం శిక్యితం. ఉట్టియందుఁ బెట్టఁబడినది గనుక కాచితము, శిక్యితమును. ౧, ౨. క్షీ. స. కాశితశిక్షితశబ్దౌ లౌకికే వైదికే కర్మణి కృతాభ్యాసస్య నామనీ. శిక్షాం కార్యతే స్మ కాశితం. శిక్ష్యతే స్మ శిక్షితం. శిక్ష విద్యోపాదానే. ఉట్టియందుఁ బెట్టఁబడినదానిపేళ్లు.

* ఘ్రాణ ఘ్రాతే-

ఘ్రాయతే స్మ ఘ్రాణం, ఘ్రాతం చ. ఘ్రా గంధోపాదానే. మూర్కొనఁబడినది గనుక ఘ్రాణము, ఘ్రాతమును. ఈ ౨ మూర్కొనఁబడినదానిపేళ్లు.

* దిగ్ధ లిప్తే-

దిహ్యతే స్మ దిగ్ధం, లిప్యతే స్మ లిప్తం. దిహ ఉపచయే, లిప ఉపదేహే. పూయఁబడినది గనుక లిప్తము, దిగ్ధమును. ఈ ౨ పూయఁబడినదానిపేళ్లు.

* సముదక్తోద్ధృతే సమే. ౯౦

సముదచ్యతే స్మ సముదక్తం, ఉద్ధ్రియతే స్మ ఉద్ధృతం. అఞ్చు గతిపూజనయోః. హృఞ్ హరణే. ఎత్తఁబడినది గనుక సముదక్తము, ఉద్ధృతమును. ౧, ౨. 'ప్రవృద్ధ ప్రసృతే' అనునది మొదలింతవఱకు, సమే=సమార్థకములు, అని యన్నిచోటుల నన్వయము. ఈ ౨చేదఁబడినదానిపేళ్లు.

* వేష్టితం స్యా ద్వలయితం సంవీతం రుద్ధ మావృతమ్,

వేష్ట్యతే స్మ వేష్టితం - చుట్టఁబడినది. ౧. వలయమాకారస్సంజాతోఽస్యేతి వలయితం - వలయాకారముగలది. ౨. సంవియతే స్మ సంవీతం. రుధ్యతే స్మ రుద్ధం; ఆవ్రియతే స్మ ఆవృతం. వ్యేఞ్ సంవరణే; రుధిర్ ఆవరణే. కప్పఁబడినది గనుక సంవీతము, రుద్ధము, ఆవృతమును. ఈ ౫ నదీప్రాకారాదులచేతఁ జుట్టఁబడినపట్టణాదులపేళ్లు. వేష్టిత

వలయితశబ్దములు త్రాడు మొదలయినదానిచేతఁ జుట్టఁబడినదానికిని, సంవీతశబ్దము మొదలు ఈ 3 వస్త్రాదులచేతఁ గప్పఁబడిన శరీరాదులకును పేళ్లని కొందఱు.

* రుగ్ణ భుగ్నే-

రుజ్యతే స్మ రుగ్ణం; భుజ్యతేస్మ భుగ్నం. రుజో భంగే; భుజో కౌటిల్యే. విఱువఁబడినది గనుక రుగ్ణము, భుగ్నమును. ఈ ౨ విఱువఁబడినదాని పేళ్లు.

* అథ నిశిత క్ష్ణుత శాతాని తేజితే. ౯౧

నిశాయతేస్మ నిశితం, శాతం చ. శో తనూకరణే. అరుగఁదీయఁబడినది గనుక నిశితము, శాతమును. ౧,౨. క్ష్ణూయతేస్మ క్ష్ణుతం; తిజ్యతే స్మ తేజితం. క్ష్ణు తేజనే, తిజ నిశాతనే. వాఁడిగాఁ జేయఁబడినది గనుక క్ష్ణుతము, తేజితమును. ఈ ౪ పదును బెట్టిన ఖడ్గాదుల పేళ్లు.

* స్యా ద్వినాశోన్ముఖం పక్వమ్.

పచ్యతేస్మ పక్వం. డుపచష్ పాకే. పరిపాకమును బొందినవి. ౧. వినాశోన్ముఖం - నశింప నాయితమైనవస్తువు పేరు.

* హ్రీణ హ్రీతౌ తు లజ్జితే,

జిహ్రేతి స్మ హ్రీణః, హ్రీతశ్చ. హ్రీ లజ్జాయాం. సిగ్గుపడినవాఁడు గనుక హ్రీణుఁడు, హ్రీతుఁడును. ౧, ౨. లజ్జా సంజాతాస్యేతి లజ్జితః - లజ్జ వీనికిఁ గలదు. ఈ 3 సిగ్గుపడినవాని పేళ్లు.

* వృతే తు వృత్త వావృత్తౌ-

వ్రియతేస్మ వృతః; వృత్యతే స్మ వృత్తః; వావృత్యతే స్మ వావృత్తః. వృఞ్ వరణే, వృతు వర్తనే. వావృతు వర్తనే. వరింపఁబడినవాఁడు గనుక వృతుఁడు, వృత్తుఁడు, వావృత్తుఁడును. ౧,౨,3. వావృతు వర్తనే. అని ప్రత్యేకముగా ధాతువు గలదని యెఱుఁగక కొందఱు 'వృత్త వ్యావృత్తౌ' అని చెప్పుదురు. అది యపపాఠము. 'వావృతు వర్తనే' అను ధాతువు దివాదిగణములో కొందఱిమతమందుఁ గలదు. 'తతో వావృత్యమానా సా రామశాలా న్యవీవిశత' అని భట్టిప్రయోగము. కన్యాదులచేత వరింపఁబడినవరుఁడు మొదలైనవాని పేళ్లు.

* సంయోజిత ఉపాహితః. ౯౨

సంయుజ్యతే స్మ సంయోజితః. యుజిర్ యోగే. కూర్చఁబడినది. ౧. ఉప సమీపే. ఆధీయతే స్థాప్యతే స్మ ఉపాహితః - సమీపమందుఁ బెట్టఁబడినది. ౨. మఱియొకపదార్థముతోఁ గూర్చఁబడినదాని పేళ్లు.

* ప్రాప్యం గమ్యం సమాసాద్యమ్-

వివస్వచ్ఛబ్దము దేవతలకును, సూర్యునకును పేరు. వివస్తేజః తదస్యాస్తీతి వివస్వాన్. త. పు. వస ఆచ్ఛాదనే. తేజస్సుగలవాఁడు.

* సరస్వన్తౌ నదార్ణవౌ. ౫౮

సరస్వచ్ఛబ్దము సరస్వంతమను నదమునకును, సముద్రమునకును పేరు. సరోఽస్యాస్తీతి సరస్వాన్. త. పు. సరస్సు గలిగినది. (సరస్సనఁగా నదపక్షమందు మడుఁగును, సముద్రపక్షమందు నీళ్లును. "సరో నీరే తటాకే చ" అని రుద్రుఁడు). సరస్వతీశబ్దము మంచిస్త్రీకిని, నదీమాత్రమునకును, నదీవిశేషమునకును, ఆవునకును పేరు. "సరస్వతీ స్యాత్ స్త్రీరత్నే నద్యాం నద్యంతరే గవి" యని అజయుఁడు. "సరస్వతీ నదీభేదే" అని ప్రతాపుఁడు.

* పక్షి తార్క్ష్యౌ గరుత్మన్తౌ.

గరుత్మచ్ఛబ్దము పక్షిమాత్రమునకు, గరుడునకును పేరు. గరు

తః పక్షా స్సంత్యస్యేతి గరుత్మాన్. త. పు. ఱెక్కలు గలిగినది.

* శకున్తౌ భాసపక్షిణౌ,

శకుంతశబ్దము చమురుకాకికిని, పక్షిమాత్రమునకును పేరు. శక్నోతి గంతుమితి శకుంతః. శక్ ౢ శక్తౌ. పోవుటకును సమర్థమైనది.

* అగ్న్యుత్పాతౌ ధూమకేతూ.

ధూమకేతుశబ్దము అగ్నికి, ఉత్పాతమునకును పేరు. ధూమః కేతు శ్చిహ్నమస్యేతి, ధూమప్రధానం కేతు రుత్పాత ఇతి చ ధూమకేతుః - ధూమము చిహ్నముగాఁ గలవాఁడు గనుకను, ధూమప్రధానమైన యుత్పాతము గనుకను ధూమకేతువు.

* జీమూతౌ మేఘపర్వతౌ. ౫౯

జీమూతశబ్దము మేఘమునకును, పర్వతమునకును పేరు. జీవనం ముఞ్చతీతి జీమూతః. జీవనమును (నీళ్లను) ఇచ్చును.

* హస్తౌ తు పాణినక్షత్రే.

హస్తశబ్దము చేతికిని, నక్షత్రవిశేషమునకును పేరు. హసతీతి హస్తః. హసే హసనే. ప్రకాశించునది.

* మరుతౌ పవనామరౌ,

మరుచ్ఛబ్దము వాయువునకును, దేవతలకును పేరు. మ్రియతే అనేనేతి మరుత్. త. పు. మృఙ్ ప్రాణత్యాగే. దీనిచేత చత్తురు.

* యన్తా హస్తిపకే సూతే.

యన్తృశబ్దము ఏనుఁగుమావటివానికిని, సారథికిని పేరు. యచ్ఛతీతి యన్తా. ఋ. పు. యమ ఉపరమే. నియమించువాఁడు.

* భర్తా ధాతరి పోష్టరి. ౬౦

భర్తృశబ్దము మోయువానికిని, పోషించువానికిని, మగనికిని పేరు. బిభర్తీతి భర్తా. ఋ పు. డు భృఞ్ ధారణపోషణయోః. భరించువాఁడు.

* యానపాత్రే శిశౌ పోతః.

పోతశబ్దము ఏఱుదాఁటునట్టియోడకును, శిశువునకును పేరు. పునాతీతి పోతః. పూఞ్ పవనే. పవిత్రము చేయునది. "దశవర్షే గజే పోత" ఇతి శేషః.

* ప్రేతః ప్రాణ్యన్తరే మృతే,

ప్రేతశబ్దము నరకమందుండు జంతువునకును, చచ్చినవానికిని పేరు. ప్రైతి మ్రియతే స్మ ప్రేతః. ఇణ్ గతౌ. మృతిఁబొందినవాఁడు.

* గ్రహభేదే ధ్వజే కేతుః-

కేతుశబ్దము కేతుగ్రహమునకును, టెక్కెమునకును పేరు. కితృ తే అనేనేతి కేతుః. కిత జ్ఞానే. దీనిచేత నెఱుఁగఁబడును. కేతుశబ్దము కాంత్యుత్పాతచిహ్నములకును పేరు. "పతాకాయాం ద్యుతౌ కేతుః గ్రహోత్పాతాదిలక్ష్మసు" అని రుద్రుఁడు.

* పార్థివే తనయే సుతః. ౬౧

సుతశబ్దము రాజునకును, కొడుకునకును పేరు. సౌతీతి సుతః. షు ప్రసవైశ్వర్యయోః. ఐశ్వర్యమును బొందినవాఁడు, పుట్టినవాఁడును గనుక సుతుఁడు.

* స్థపతిః కారుభేదేఽపి-

స్థపతిశబ్దము శిల్పికిని, అపిశబ్దమువలన బృహస్పతియాగముఁజేసిన వానికిని పేరు. తిష్ఠన్త్యస్మి న్నర్థా ఇతి స్థః, స్థ శ్చాసౌ పతిశ్చ స్థపతిః- అన్నియర్థములు తనయం దుండు పతిగనుక స్థపతి. "స్థపతిః కంచుకినపి" ఇతి శేషః.

* భూభృద్భూమిధరే నృపే,

భూభృచ్ఛబ్దము పర్వతమునకును, రాజునకును పేరు. భువం బిభ ర్తీతి భూభృత్. త. పు. డు భృఞ్ ధారణపోషణయోః. భూమిని భరించును.

* మూర్ధాభిషిక్తో భూపేఽపి-

మూర్ధాభిషిక్తశబ్దము రాజమాత్రునకును, అపిశబ్దమువలన పట్టాభిషిక్తునికిని పేరు. మూర్ధ్ని అభిషిచ్యతే స్మ మూర్ధాభిషిక్తః. షిచిర్ క్షరణే. శిరస్సునందు అభిషేకము చేయఁబడువాఁడు.

* ఋతుః స్త్రీకుసుమేఽపి చ. ౬౨

ఋతుశబ్దము స్త్రీలరజస్సునకును, వసంతాదిఋతువులకును పేరు. ఇయర్తీతి ఋతుః. ఋ గతౌ. పోవునది.

* విష్ణావప్యజితావ్యక్తౌ-

అజితశబ్దము విష్ణువునకు పేరైనపుడు పు. అపిశబ్దమువలన గెలువఁబడనివానికి పేరైనపుడు త్రి. అవ్యక్తశబ్దము విష్ణువునకు పేరైనపుడు పు. అపిశబ్దమువలన స్ఫుటముగా నేర్పడనివానికి పేరైనపుడు త్రి. జితో న భవతీ త్యజితః-గెలువఁబడనివాఁడు. ౧. వ్యక్తో న భవతీ త్యవ్యక్తః. వ్యక్తముగానివాఁడు. "అవ్యక్త శ్శంకరే విష్ణా వవ్యక్తం మహదాదికే, ఆత్మన్యపి స్యా దవ్యక్త మస్ఫుటే త్వభిధేయవ" దితి శాశ్వతః.

* సూత స్త్వష్టరి సారథౌ,

సూతశబ్దము వడ్లవానికిని, సారథికిని పేరు. సూతే రథాదికమితి; సువతి ప్రేరయతీతి చ సూతః. షూఙ్ ప్రాణిప్రసవే; షూ ప్రేరణే. రథాదులను జేయువాఁడు. అశ్వాదులను బ్రేరేపించువాఁడు గనుక సూతుఁడు. "సూతో రసే జాతిభేదే వందిసూత్రధారయోరపి" ఇతి శేషః.

* వ్యక్తః ప్రాజ్ఞేఽపి-

వ్యక్తశబ్దము ప్రాజ్ఞునికి పేరైనపుడు పు. అపిశబ్దమువలన స్పష్టమైనదానికి పేరైనపుడు త్రి. వ్యజ్యతే స్మ వ్యక్తః. అంజూ వ్యక్తిమ్రక్షణకాంతిగతిషు. ప్రకటమైనవాఁడు; ప్రకటమైనది.

* దృష్టాన్తావుభే శాస్త్రనిదర్శనే. ౬౩

దృష్టాంతశబ్దము శాస్త్రమునకును, ప్రకృతార్థమునకు ప్రతిగాఁ జూపి చెప్పుటకును పేరు. దృష్టః అంతో నిశ్చయో యత్ర దృష్టాంతః- చూడఁబడిననిశ్చయము గలది.

* క్షత్తా స్యాత్సారథౌ ద్వాఃస్థే క్షత్రియాయాం చ శూద్రజే,

క్షత్తృశబ్దము సారథికిని, వాకిలిఁ గాచువానికిని, శూద్రుని వలన క్షత్రియస్త్రీయందుఁ బుట్టినవానికిని పేరు. క్షణతీతి క్షత్తా. ఋ.పు. క్షణు గతిహింసనయోః. పీడించువాఁడు.

* వృత్తాన్తస్స్యాత్ప్రకరణే ప్రకారే కార్త్స్న్యవార్తయోః.

వృత్తాంతశబ్దము ప్రస్తావమునకును, విశేషమునకును, అంతయు ననునర్థమునకును, వార్తకును పేరు. వృత్తః అంతో నిశ్చయోయస్య వృత్తాంతః-సిద్ధమయిననిశ్చయము గలది.

* ఆనర్తస్సమరే నృత్యస్థాన నీవృద్విశేషయోః,

ఆనర్తశబ్దము యుద్ధమునకును, నాట్యమాడుచోటునకును, పడ

మటిసముద్రతీరమందు ద్వారకకు సమీపస్థమైన దేశవిశేషమునకును పేరు. ఆనృత్యంత్యత్రే త్యానర్తః. నృతీ గాత్రవిక్షేపే. దీనియందు నర్తింతురు.

* కృతాన్తో యమసిద్ధాన్త దైవాకుశలకర్మసు. ౬౫

కృతాంతశబ్దము యమునకును, సిద్ధాంతమునకును, పురాకృత శుభాశుభకర్మములకును, పాపకర్మమునకును పేరు. కృతః అంతః అనే నేతి కృతాంతః - దీనిచేత అంతము చేయఁబడును.

* శ్లేష్మాది రసరక్తాది మహాభూతాని తద్గుణాః,
ఇంద్రియాణ్యశ్మవికృతిశ్శబ్దయోనిశ్చ ధాతవః. ౬౬

ధాతుశబ్దము శ్లేష్మ వాతపిత్తమునకును, వసాసృఙ్మాంసమేదోస్థి మజ్జాశుక్లములకును, పృథివ్యప్తేజో వాయ్వాకాశములకును, శబ్దస్పర్శ రూపరసగంధములకును, త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణములకును, జేగురు మొదలైన శిలావికారములకును, శబ్దములకు కారణములైన 'భూసత్తాయాం' అనునది మొదలగు క్రియలకును పేరు. 'రసరక్తాది' అనుచోట రసాది యనినం జాలదా రక్తశబ్ద మేటికిఁ జెప్పవలెననిన, రసశబ్ద మనేకార్థము గనుక భ్రమ రాకుండుటకై చెప్పినాఁడు. అయి నచో రక్తాది యనినఁ జాలునే రసశబ్ద మెందుల కనిన సప్తధాతువు లలోను రసము ప్రధానముగనుక దానిని ముందుగాఁ జెప్పవలెనని చెప్పినాఁడు. దధాతీతి ధాతుః. డు ధాఞ్ ధారణపోషణయోః. ధరించునది గనుకనైన, పోషించునది గనుకనైనను ధాతువు. 'సువర్ణం రజతం తామ్ర మారకూటం తథైవ చ, లోహం త్రపు తథా సీసం ధాతవ స్సప్త కీర్తితా' ఇత్యుక్తా ధాతవశ్చ శబ్దేన సూచితాః.

* కక్ష్యాన్తరేఽపి శుద్ధాన్తో నృపస్యాసర్వగోచరే,

శుద్ధాంతశబ్దము రాజులయంతఃపురమునకును అపిశబ్దమువలన అంతఃపురస్త్రీలకును పేరు. శుద్ధః రక్షితః అన్తః ప్రాంతో యస్య స ఇతి శుద్ధాంతః - రక్షింపఁబడినప్రాంతములు గలది.

* కాసూ సామర్థ్యయో శ్శక్తిః-

శక్తిశబ్దము భల్ల మనునాయుధవిశేషమునకును, ప్రభుత్వాది శక్తులకును, లేక అన్నివస్తువులయం దుండు నాకానాకధర్మమునకును

పేరు. శక్యతే అనయా జేతు మితి శక్తిః. సీ. శక్ ౢ శక్తౌ. దీనిచేత గెలువ శక్యమౌను.

*

మూర్తిః కాఠిన్య కాయయోః. ౬౭

మూర్తిశబ్దము గట్టితనమునకును, శరీరమునకును పేరు. మూర్ఛ యతీతి మూర్తిః. సీ. ముర్ఛా మోహసముచ్ఛ్రాయయోః. ఆధిక్యమును బొందునది. "ఉచ్ఛ్రాయమోహబంధేషు మూర్తిః పరిమితా వపి" ఇతి శేషః.

* విస్తారవల్ల్యోః ప్రతతిః-

ప్రతతిశబ్దము విరివికిని, తీఁగెకును పేరు. ప్రకృష్టాతతిః, ప్రకృష్టా తతిరస్యేతి చ ప్రతతిః. సీ. తను విస్తారే. ప్రకృష్టమైనవిస్తారము గనుకను, ప్రకృష్టమైన విస్తారముగలది గనుకను ప్రతతి. ప్రతతిశబ్దము పకారాది. 'విస్తారే ప్రతతి ర్వల్ల్యాం' అని రభసుఁడు. 'ప్రస్థ స్సానుని మానే చ ప్రతతి స్తతివీరుధోః' అని పవర్గప్రథమాదులయం దజయుఁడును. "వకా రాదిగాని పకారాది గా"దనియు పకారాదియైనచోఁ బూర్వమైన 'తను విస్తారే' అనుధాతువుమీఁద క్తిన్ప్రత్యయ మని చెప్పవలెను. అప్పుడు క్తిన్ప్రత్యయాంతముమీఁద జీష్షురాదు. "ధరాధరేంద్రం ప్రతతీతతీ రివ" అని మాఘుమందు జీషంతప్రయోగ మున్నది. "వ్రతవ్రాతవ్రత త్యర్థం ప్రతిధాతురున్నేయః" అని శ్రీభోజుఁడును జెప్పినాఁడు గనుక వకారాదియే యనియుఁ గొందఱు చెప్పుదురు.

*

వసతీ రాత్రివేశ్మనోః,

వసతిశబ్దము రాత్రికిని, ఇంటికిని పేరు. వసంత్యస్యామితి వసతిః. సీ. వసనివాసే. దీనియం దుందురు గనుక వసతి. 'వసతిస్స్యా దవస్థాన' ఇతి శేషః.

* క్షయార్చ్ఛయో రపచితిః-

అపచితిశబ్దము హానికి, పూజకును పేరు. అపచయనం అపచాయనం చ అపచితిః. సీ. చిఞ్ చయనే. చాయ్ౢ పూజానిశామనయోః. నశించు టయు, పూజించుటయును గనుక అపచితి.

*

సాతి ర్దానావసానయోః. ౬౮

సాతిశబ్దము దానమునకును, ముగియుటకును పేరు. సననం సానం

చ సాతిః. సీ. షణు దానే. షోఽన్తకర్మణి. ఇచ్చుటయు, ముగియుట యును గనుక సాతి.

* ఆర్తిః పీడా ధనుష్కోట్యోః-

ఆర్తిశబ్దము పీడకును, వింటికొప్పునకును పేరు. అర్దనం అర్ద్యతే అనయా చేతి ఆర్తిః. సీ. అర్దపీడాయాం - ఆఙ్పూర్వః. దీనిచేత పీడింపఁబడును గనుక ఆర్తిః. పా. అర్తిః పీడా. "శిరోర్తిం నాశయత్యాశు రసోఽయం ముచుకుందకః" "అనుశోచతి యః కృత్వా సోఽర్తిం ప్రాప్నోతి కేవలాం" అనియును ప్రయోగములు.

* జాతి స్సామాన్యజన్మనోః,

జాతిశబ్దము గోత్వాదిజాతులకును, పుట్టుటకును పేరు. జాయతే భిన్నే ష్వభిన్నాభిధానప్రత్యయా వనయేతి, జననం చ జాతిః. సీ. జనీ ప్రాదుర్భావే. భిన్నము లయినవస్తువులయందు అభిన్నము లైననామ జ్ఞానములు దీనిచేతఁ బుట్టును గనుకను, పుట్టుట గనుకను జాతి.

* ప్రచార్య స్యన్దయో రీతిః-

రీతిశబ్దము వ్యవహారమునకును, జాఱుటకును పేరు. రయణం రీతిః. సీ. రి గతౌ; రిఙ్ ప్రస్రవణే. నడతయును, జాఱుటయును గనుక రీతి. టీ. స. వ్యవహారే యథా—"సతాం రీతిమనుస్మర" న్నితి. ప్రకారస్యం దయోరితి కేచిత్పఠంతి. ప్రకారః స్వభావః యథా—'చాపలం యోషితాం రీతిః' "ప్రచారస్యందయో రీతి ర్లోహకట్టారకూటయో" రితి రుద్రః.

* ఈతి ర్డిమ్బప్రవాసయోః. ౧౯

ఈతిశబ్దము "అతివృష్టి రనావృష్టిః శలభా మూషికా శుకాః, అత్యాసన్నాశ్చ రాజానష్షడేతా ఈతయః స్మృతాః." అను నాఱువిధము లైన యుపద్రవములకును, ప్రవాసమునకును పేరు. అయన మీతిః. సీ. ఈఙ్ గతౌ. పోవుట గనుక ఈతి.

* ఉదయేఽధిగమే ప్రాప్తిః-

ప్రాప్తిశబ్దము పుట్టుటకును, లాభమునకును పేరు. ప్రాపణం ప్రాప్తిః. సీ. ఆప్ఌ వ్యాప్తౌ. పొందుట ప్రాప్తి.

* త్రేతా త్వగ్నిత్రయే యుగే,

త్రేతాశబ్దము గార్హపత్యము మొదలైన మూఁడగ్నులకును, యుగమునకును పేరు. త్రిత్వమితా ప్రాప్తా త్రేతా. ఇణ్ గతౌ. త్రిత్వ సంఖ్యను బొందినది. టీ. స. త్రీన్ ధర్మపాదాన్ ఇతా త్రేతా. తదుక్తం. "త్రేతాయుగే తు సంప్రాప్తే ధర్మః పాదోనతాం గత" ఇతి.

* వీణాభేదేఽపి మహతీ-

మహతీశబ్దము నారదునివీణకును,అపిశబ్దమువలన అధికమైనదాని కిని పేరు. మహ్యత ఇతి మహతీ.సీ.మహ పూజాయాం. పూజింపఁబడునది.

* భూతి ర్భస్మని సంపది. ౨౦

భూతిశబ్దము భస్మమునకును, సంపదకును పేరు. భూయతే భూతిః. సీ. భూ ప్రాప్తావాత్మనేపదీ. పొందఁబడునది. 'భూతిర్మాతంగ శృంగారే సత్తాయామపి జన్మని' ఇతి.

* నదీ నగర్యో ర్నాగానాం భోగవతీ-

భోగవతీశబ్దము సర్పములయొక్క నదీపత్తనములకు పేరు. భోగాః సర్పకాయా ఉపభోగావా సంత్యస్యామితి భోగవతీ. సీ. దీని యందు సర్పశరీరములుగాని సుఖములుగాని కలవు గనుక భోగవతి.

* అథ సంగరే,

సఙ్గే సభాయాం సమితిః-

సమితిశబ్దము యుద్ధమునకును, కూటమికిని, సభకును పేరు. సంభూయ ఇయంతి గచ్ఛం త్యత్రేతి సమితిః. సీ. ఇణ్ గతౌ. దీనియందుఁ గూడుదురు గనుకను, కూడుట గనుకను సమితి.

* క్షయ వాసావపి క్షితిః. ౨౧

క్షితిశబ్దము నాశమునకును, ఉనికికిని, అపిశబ్దమువలన భూమికిని పేరు. క్షయః క్షియంతి నివసంత్యస్యామితి చ క్షితిః. క్షి క్షయే, క్షి నివాసగత్యోః. నశించుటయు, ఉండుటయు, దీనియందుందురు గనుకను క్షితి.

* రవేరర్చి శ్చ శస్త్రం చ వహ్నిజ్వాలా చ హేతయః,

హేతిశబ్దము సూర్యునికిరణములకు, ఆయుధమునకు, అగ్నిజ్వాల కును పేరు. హంతి తమ ఇతి, హన్యతేఽనయేతి చ హేతిః. సీ. హన హింసాగత్యోః. చీఁకటిని బోఁగొట్టునది. దీనిచేత హింసింపఁబడును గనుక హేతి. శస్త్రవాచియైనప్పుడు పుంలింగమును గలదు. 'నిమోక్షశీ

షా నీతిమయేన హేతి'నేతి కప్పిణాభ్యుదయః. 'హేతిభిశ్చేతనావద్భి రుదీ
రితజయస్వన' మితి రఘువంశే దశమసర్గే కాళిదాసః.

* జగతీ జగతిచ్ఛన్దో వశేషేఽపి క్షితావపి. ౨౨

జగతీశబ్దము లోకమునకును, పండ్రెండక్షరముల పాదముగల ఛందస్సునకును, భూమికిని పేరు. గచ్ఛతీతి జగతీ. గమ్ఌ గతౌ. పోవునది.

* పఙ్క్తి శ్ఛన్దోఽపి దశమమ్-

పఙ్క్తిశబ్దము పదియక్షరముల పాదముగల ఛందస్సునకును, అపిశబ్దమువలన శ్రేణికిని, పది యనుసంఖ్యకును పేరు. పంచత ఇతి పఙ్క్తిః. సీ. పచి విస్తారే. విరివిగానైనది.

* స్యాత్ప్రభావేఽపి చాయతిః,

ఆయతిశబ్దము ప్రభావమునకును, అపిశబ్దమువలన భవిష్యత్కాలమునకును పేరు. ఆయచ్ఛతే, ఆయమనం చ ఆయతిః సీ. యమ ఉపరమే. ఆఙ్ పూర్వో విస్తారే. విరివియైనది; విరివియగుటయును గనుక ఆయతి. 'ఆయతి స్తూత్తరేకాలే స్యాద్దీర్ఘత్వప్రభుత్వయో' రితి త్రికాణ్డశేషః.

* పత్తి ర్గతౌ చ-

పత్తిశబ్దము గమనమునకును, చకారమువలన సేనాభేదమునకును పేరగునపుడు స్త్రీ. కాలిబంటునకు పేరగునపుడు పు. పతతీతి పతనంచ పత్తిః. పత్ ఌ గతౌ. పోవునదియు, పోవుటయును గనుక పత్తి. 'పత్తిః పదాతౌ పుంసి స్యాత్తైన్యభేదేగతౌ స్త్రియా'మితి నానార్థసంగ్రహః.

* మూలే తు పక్షతిః పక్షభేదయోః. ౨౩

పక్షభేదము లనఁగా శుక్ల కృష్ణపక్షములును, పక్షి రెక్కలును; వానియొక్క మూలమనఁగా పాడ్యమియును, రెక్కల మొదలును. ఈ రెంటికిని పక్షతి యని పేరు. పక్షయో ర్మూలం పక్షతిః. సీ. పక్షముల మొదలు గనుక పక్షతిః.

* ప్రకృతీ యోని లిఙ్గే చ-

ప్రకృతిశబ్దము ఉపాదానకారణమునకును, స్త్రీపుంనపుంసకలింగములకును, చకారమువలన స్వామ్యమాత్యాది సప్తాంగములకును, పౌరశ్రేణులకును పేరు. స్వభావమునకును, భగమునకును, సత్త్వరజస్తమోగుణములయొక్క సామ్యావస్థకును పేరని కొందఱు. ప్రక్రియతే అనయా

కార్యమితి ప్రకృతిః. సీ. డుకృఞ్ కరణే. దీనిచేత కార్యము చేయఁబడును.

* కైశిక్యాద్యాశ్చ వృత్తయః,

వృత్తిశబ్దము కైశిక్యారభటీ సాత్వతీభారతు లనురసవ్యంజకములైన వృత్తులకును, చకారమువలన కృషి మొదలైన జీవనోపాయములకును, సూత్రాదివివరణ గ్రంథములకును పేరు. వర్తతే అనయా వృత్తిః. సీ. వృతు వర్తనే. దీనిచేత వర్తించును.

* సికతా స్స్యు ర్వాలుకాపి-

సికతాశబ్దము ఇసుకకును, అపిశబ్దమువలన ఇసుకనేలకును పేరు. సిచ్యంత ఇతి సికతాః. షిచిర్ క్షరణే. తడుపఁబడునది. సికతాశబ్దము నిత్యబహువచనము. 'బహావశ్చసమా స్సికతాః' అని వామనుఁడు చెప్పినాఁడు.

* వేదే శ్రవసి చ శ్రుతిః. ౨౪

శ్రుతిశబ్దము వేదములకును, చెవికిని, చకారమువలన వినుటకును, వార్తకును పేరు. శ్రూయతే, శృణో త్యనయా-శ్రవణం చ శ్రుతిః సీ. శ్రు శ్రవణే. వినఁబడునది. దీనిచేతవిందురు, వినుటయును గనుక శ్రుతి.

* వనితా జనితాత్యర్థానురాగాయాం చ యోషితి.

వనితాశబ్దము మిక్కిలి యనురాగము పుట్టించునట్టిస్త్రీకిని, చకారమువలన స్త్రీమాత్రమునకును పేరు. వన్యత ఇతి వనితా. వను యాచనే. వన షణ సంభక్తౌ. అడుగఁబడునది గనుకనైన, కూడఁబడునది గనుకనైనను వనిత.

* గుప్తిః క్షితివ్యుదాసేఽపి-

గుప్తిశబ్దము నేలగుంటకును, అపిశబ్దమువలన రక్షించుటకును, చెఱసాలకును పేరు. "గుప్తి కారా చ రక్షా చ దీర్ణం చ వివరం భువః" అని శాశ్వతుఁడు. గోప్యతే గోపనం చ గుప్తిః. గుపూ రక్షణే. రక్షింపఁబడునది, రక్షించుటయు గనుక గుప్తి.

* ధృతి ర్ధారణ ధైర్యయోః. ౨౫

ధృతిశబ్దము ధరించుటకును, ధైర్యమునకును పేరు. ధరణం, ధ్రియతే అనయాచ ధృతిః. సీ. ధృఞ్ ధారణే. ధరించుట, దీనిచేత ధరింపఁబడును గనుకను ధృతి. "ధృతిః స్త్రియాం యోగభేదే ఛందో

ఖేదే సుఖేఽధ్వర" ఇతి శేషః.

* బృహతీ క్షుద్ర వార్తాకీ ఛన్దోభేదే మహత్యపి,

బృహతీశబ్దము వాఁకుడుచెట్టునకును, తొమ్మిదక్షరములపాదము గలఛందస్సునకును, అధికమైనదానికిని, అపిశబ్దమువలన నుత్తరీయమునకును పేరు. ములకచెట్టునకును పేరని కొందఱు. బర్హతి ఇతి బృహతీ. సీ. బృహ వృద్ధౌ. వృద్ధిఁ బొందునది.

* వాసితా స్త్రీ కరిణ్యోశ్చ-

వాసితాశబ్దము స్త్రీకిని, ఆఁడుఏనుఁగునకును పేరు. వాస్యతే ఇతి వాసితా. వస నివాసే. శృంగారింపఁబడునది. "స్త్రియాం స్త్రీమాత్రహస్తిన్యోర్వాసితా భావితేత్రి" ష్వితి రుద్రః. "వాసితం కృతవాసే స్యాచ్ఛాదితే స్తంభితేత్రి" ష్వితి శేషశ్చ. పా. వాశితా.

* వార్తా వృత్తౌ జనశ్రుతౌ. ౭౮

వార్తం ఫల్గు న్యరోగే చ త్రిషు-

వార్తాశబ్దము జీవనోపాయమునకును, లోకవార్తకును పేరైనపుడు సీ. తుచ్ఛమునకు పేరైనపుడు న. రోగములేనివానికి పేరైనపుడు త్రి. వర్తతే అనయా, వర్తతేచేతి వర్తనం చ వార్తా. వృతు వర్తనే. దీనిచేత వర్తింతురుగనుక, వర్తించునదిగనుక, వర్తనముగనుకను వార్త.

* అప్సుచ ఘృతామృతే,

ఘృతామృతశబ్దములు నీళ్లకును, చకారమువలన ఘృతశబ్దము నేతికిని, ప్రకాశముగలదానికిని, అమృతశబ్దము అమృతమునకును, యజ్ఞశేషమునకును, అయాచితమునకును, మోక్షమునకును పేరు. జిఘర్తీతి ఘృతం ఘృ క్షరణదీప్త్యోః. జాఱునది. న విద్యతే మృతం మరణమస్మాదిత్యమృతం. దీనివలన మరణము లేదు. "అమృతం వారి సురయోర్మిష్టాన్నే చాతిసుందరే, అయాచితే యజ్ఞశేషే. పుంసి ధన్వంతరౌ భవే" దితి వ్యాడిః.

* కలధౌతం రూప్య హేమ్నోః-

కలధౌతశబ్దము వెండికిని, బంగారమునకును పేరు. కలం కాలుష్యం ధౌత మస్యేతి కలధౌతం. ధావు గతిశుద్ధ్యోః. పోఁగొట్టఁబడిన కాలుష్యము గలది.

* నిమిత్తం హేతు లక్ష్మణోః. ౭౯

నిమిత్తశబ్దము కారణమునకును, చిహ్నమునకును పేరు. నిమేద్యతే ఇతి నిమిత్తం. ఞి మిదా స్నేహనే. కూడుకొని యుండునది. టీ. స. హేతులక్ష్యయోరితిపాఠే లక్ష్యం శరవ్యం. లక్ష్యే యథా—"నిమిత్తాదపరాద్ధేషోర్ధానుష్కస్యేవ వల్గిత" మితి మాఘే ద్వితీయసర్గే. "వేధ్యం లక్ష్యం శరవ్యం చ నిమిత్తం చ సమం విదు" రితి రంగరాజః.

* శ్రుతం శాస్త్రావధృతయోః-

శ్రుతశబ్దము శాస్త్రమునకు పేరైనపుడు న. వినఁబడినదానికి పేరైనపుడు త్రి. శ్రూయత ఇతి శ్రుతం. శ్రు శ్రవణే. వినఁబడునది.

* యుగ పర్యాప్తయోః కృతమ్,

కృతశబ్దము యుగవిశేషమునకును, నివారణమునకును పేరు. క్రియత ఇతి కృతం. డు కృఞ్ కరణే. చేయఁబడునది. "కృతం ఫలే క్రియాయాంచ వాచ్యవ ద్విహితే ఫలే" ఇతి శేషః.

* అత్యాహితం మహాభీతిః కర్మజీవానపేక్షి చ. ౮౦

అత్యాహితశబ్దము మహాభయమునకును, సాహసకర్మమునకును పేరు. అత్యంతందుఃఖ మాధీయత ఇత్యత్యాహితం. డు ధాఞ్ ధారణపోషణయోః. మిక్కిలి దీనిచేత దుఃఖము చేయఁబడును. "అత్యాహితముపశ్లిష్ట" ఇతి శేషః.

* యుక్తే క్ష్మాదావృతే భూతం ప్రాణ్యతీతే సమే త్రిషు,

భూతశబ్దము యోగ్యమైనదానికిని, పృథివ్యాది పంచమహాభూతములకును, సత్యమునకును, ప్రాణిమాత్రమునకును, అతీతకాలమునకును పేరైనపుడు న. సదృశవస్తువునకుపేరైనపుడు ఉత్తరపదమై మూఁడు లింగములయందును వర్తించును. మాతృభూతః, పితృభూతః అని. భూయతే, భవతీతి చ భూతం. భూప్రాప్తౌ, భూ సత్తాయాం. పొందఁబడునది,కలుగునదియును గనుక భూతము. టీ. స.యుక్తేయథా—'విద్వాంసో భూతకారిణః'.క్ష్మాదౌ—'పంచానామపి భూతానా' మితి. సత్యే—'భూతమప్యనుపన్యస్తం హీయతే వ్యవహారత'ఇతి. ప్రాణ్యతీత ఇతి ద్వంద్వైకవద్భావః. అత్ర ప్రాణిశబ్దేన పిశాచాదయో వివక్షితాః. అతీతే—భూతో ఘటః. "భూతో దేవలకే పుంసి త్రిషు ప్రాప్తేఽథకల్కిత" ఇతి

శేషః. "భూతం క్ష్మాదౌ పిశాచాదౌ న్యాయ్యే సత్యోపమానయోః, భూతో దేవలకే ప్రాప్తే తథా వృత్తేఽభిధేయవ" దితి విశ్వప్రకాశశ్చ.

* వృత్తం పద్యే చరిత్రే త్రిష్వతీతే దృఢనిస్తలే. ౭౯

వృత్తశబ్దము పద్యమునకును, చరిత్రమునకును పేరైనపుడు న. పోయినదానికిని, గట్టియైనదానికిని, వర్తులమైనదానికిని పేరైనపుడు త్రి. వర్తతే స్మ వృత్తం. వృతు వర్తనే. వర్తించునది.

* మహద్రాజ్యం చ-

మహచ్ఛబ్దము రాజ్యమునకు పేరైనపుడు న. చకారమువలన దొడ్డదానికి పేరైనపుడు త్రి. మహ్యత ఇతి మహత్. త. మహ పూజాయాం. పూజింపఁబడునది.

* అవగీతం జన్యే స్యాద్గర్హితే త్రిషు,

అవగీతశబ్దము జనాపవాదమునకు పేరైనపుడు న. నిందింపఁబడినవానికి పేరైనపుడు త్రి. ఇది యుద్ధమునకును పేరని కొందఱు. అవ విరుద్ధం గీయత ఇత్యవగీతం. గై శబ్దే. విరుద్ధముగాఁ బలుకఁబడునది. టీ. స. జనస్య జల్పో జన్యం, నిందేతి యావత్. యథా—"ఆత్మవ్యాపాదనం శ్లాఘ్య మవగీతేన జీవనా" దితి.

* శ్వేతం రూప్యేఽపి-

శ్వేతశబ్దము వెండికి పేరైనపుడు న. అపిశబ్దమువలన తెల్లని వస్తువునకు పేరైనపుడు త్రి. శ్వేతత ఇతి శ్వేతం. శ్వితా వర్ణే. తెల్లనిది. "ద్వీపాద్రికుష్ఠనాగేషు శ్వేతో నాస్త్రీ వరాటకే" ఇతి శేషః.

* రజతం హేమ్ని రూప్యే సితే త్రిషు. ౮౦

రజతశబ్దము బంగారమునకును, వెండికిని పేరైనపుడు న. తెల్లని వస్తువునకు పేరైనపుడు త్రి. రజ్యతే తామ్రాదిక మనేనేతి రజతం. రంజరాగే. దీనిచేత తామ్రము మొదలయినవి రంజింపఁ జేయఁబడును. "రజతం విశదే దన్తిదన్తే తారకహారయో" రితి విశ్వప్రకాశః.

* త్రిష్వథో-

ఇఁక ముందు వచ్చు తాన్తశబ్దము లన్నియుఁ ద్రిలింగములు.

* జగ దిఙ్గేఽపి-

జగచ్ఛబ్దము జంగమమునకును, అపిశబ్దమువలన లోకమునకును

పేరు. గచ్ఛతీతి జగత్. త. గమ్ఌ గతౌ. పోవునది. "స్యాజ్జగ దిఙ్గవే క్లీబం వాయౌ నా జంగమే త్రిష్వి"తి రుద్రః.

* రక్తం నీల్యాది రాగి చ,

రక్తశబ్దము నీలి మంజిష్ఠ మొదలైనదానిచేత చాయవేయఁబడినవస్త్రాదులకును, చకారమువలన అనురక్తునికిని, ఎఱ్ఱనైన వస్తువునకును పేరైనపుడు త్రి. కుంకుమమునకును, నెత్తుటికిని పేరైనపుడు న. రజ్యతే స్మ రక్తం. రంజ రాగే. రంజింపఁ జేయఁబడునది. "అసృక్కుంకుమయోః క్లీబం రక్తం త్రిష్వనురాగిణి" ఇతి శేషః.

* అవదాత స్సితే పీతే శుద్ధే-

అవదాతశబ్దము తెల్లనిదానికి, పసుపుపచ్చనిదానికి, పరిశుద్ధమైనదానికిని పేరు. అవదాయతే స్మ అవదాతః. దైవ్ శోధనే. శుద్ధమైనది.

* బద్ధార్జునౌ సితౌ. ౮౧

సితశబ్దము కట్టఁబడినదానికిని, తెల్లనివస్తువునకును పేరు. సీయత ఇతి సితం. షిఞ్ బంధనే. కట్టఁబడునది. "శ్విత్రే సితం భార్గవే నా శర్కరాయాం సితా స్త్రియా" మితి శేషః.

* యుక్తేఽతిసంస్కృతే మర్షిణ్యభినీతః-

అభినీతశబ్దము యోగ్యమైనదానికిని, మిక్కిలి శుద్ధిచేయఁబడినదానికిని, ఓరిమి గలదానికిని పేరు. అభినీయత ఇత్యభినీతః. ణీఞ్ ప్రాపణే. అంతటఁ బొందింపఁబడినది.

* అథ సంస్కృతమ్,

కృత్రిమే లక్షణోపేతేఽపి-

సంస్కృతశబ్దము చేయఁబడినఘటాదులకును, వ్యాకరణలక్షణయుక్తమైనశబ్దమునకును, అపిశబ్దమువలన లెస్సగాఁ జేయఁబడిన వస్తువునకును పేరు. సమ్యక్క్రియత ఇతి సంస్కృతం. డు కృఞ్ కరణే. లెస్సగాఁ జేయఁబడినది.

* అనన్తోఽనవధావపి. ౮౨

అనంతశబ్దము అవధిలేనిదానికి పేరైనపుడు త్రి. అపిశబ్దమువలన శేషునికిని, విష్ణువునకును పేరైనపుడు పు. ఆకాశమునకు పేరైనపుడు న. భూమికి పేరైనపుడు స్త్రీ. న విద్యతే అంతో యస్యే త్యనంతః, కడలే

నిది. "అనంత శ్శేషవిష్ణ్వోస్స్యా దనంతం సురవర్త్మని, అనంతా శారిబా దూర్వా విశల్యా లాంగలీషు చ, అనంతా హైమవత్యాం చ గుడూచ్యాం చావనావ" పీతి విశ్వప్రకాశః.

* ఖ్యాతే హృష్టే ప్రతీతః-

ప్రతీతశబ్దము ప్రసిద్ధునకును, సంతోషించినవానికిని పేరు. ప్రతీయతే ప్రత్యేతి చ ప్రతీతః. ఇణ్ గతౌ. ఎఱుఁగఁబడువాఁడును, సంతసించినవాఁడును గనుక ప్రతీతుఁడు.

* అభిజాతస్తు కులజే బుధే,

అభిజాతశబ్దము మంచికులము గలవానికిని, పండితునికిని పేరు. అభిజాయత ఇత్యభిజాతః. జనీ ప్రాదుర్భావే. మంచిజన్మము గలవాఁడు.

* వివిక్తౌ పూత విజనౌ-

వివిక్తశబ్దము పవిత్రమైనదానికిని, ఏకాంతస్థలమునకును పేరు. వివిచ్యత ఇతి వివిక్తః. విచ్ఌ పృథగ్భావే. లెస్సగా నేర్పఱచఁబడునది.

* మూర్ఛితౌ మూఢ సోచ్ఛ్రియౌ. ౮౩

మూర్ఛితశబ్దము మూర్ఛపోయినవానికిని, వృద్ధిఁబొందినవానికిని పేరు. మూర్ఛతి స్మ మూర్ఛితః. ముర్ఛా మోహసముచ్ఛ్రాయయోః. మూర్ఛఁబొందినవాఁడును, వృద్ధిఁబొందినవాఁడును గనుక మూర్ఛితుఁడు.

* ద్వౌ చామ్లౌ పరుషౌ శుక్తౌ-

శుక్తశబ్దము ఆమ్లవిశేషమునకును, నిష్ఠురమైనదానికిని పేరు. ఆమ్లవిశేష మనఁగా "మృణ్మయాదిశుచౌ భాండే సక్షౌద్ర గుడకాంజికం" అనురీతిగ మంటికుండ మొదలైనభాండమందు తేనె, బెల్లము, కలి ఈ మూఁడును గూర్చి ధాన్యరాశియందు మూఁడురాత్రులు పెట్టినపులుసు. శుచయతీతి శుక్తం. శుచ శోకే. దుఃఖపెట్టునది.

* శితీ ధవళ మేచకౌ,

శితిశబ్దము తెల్లనిదానికిని, నల్లనిదానికిని పేరు. శ్యతి వర్ణాంతరం తనూకరోతీతి శితిః. శో తనూకరణే. వర్ణాంతరమును గొంచెముగాఁ జేయునది. శీయత ఇతి శితిః. శి శోధనే. శోధింపఁబడునది.

* సత్యే సాధౌ విద్యమానే ప్రశస్తేఽభ్యర్హితే చ సత్. ౮౪

సచ్ఛబ్దము సత్యమునకును, సాధువునకును, కలిగియున్నదానికిని, శ్రేష్ఠమైనదానికిని, పూజ్యమైనదానికిని పేరు. అస్తీతి సత్. త. అస భువి. కలిగినది. "భవానాప్యం తు సత్ స్త్రీ స్యా న్నక్షత్రే తు నపుంసక" మితి శేషః.

* పురస్కృతః పూజితేఽరాత్యభియుక్తేఽగ్రతః కృతే,

పురస్కృతశబ్దము పూజితునకును, శత్రువులచేత నాక్రమింపఁబడినవానికిని, ముందర నిలుపఁబడినవానికిని పేరు. పురః క్రియత ఇతి పురస్కృతః. డు కృఞ్ కరణే. ముందుగాఁ జేయఁబడినవాఁడు.

* నివాతావాశ్రయావాతౌ శస్త్రాభేద్యం చ వర్మ యత్. ౮౫

నివాతశబ్దము ఉండునట్టిస్థలమునకును, గాలిలేనిచోటునకును, శస్త్రములచేత భేదింపరానిచోటునకును పేరు. నివాయతే గమ్యతే, నివృత్తో వాతోఽత్రేతి చ నివాతః. వా గతిగంధనయోః. పొందఁబడునది గనుకను, గాలి దూఱనిదిగనుకను నివాతము.

* జాతోన్నత ప్రవృద్ధాస్స్యురుచ్ఛ్రితాః-

ఉచ్ఛ్రితశబ్దము పుట్టినదానికిని, పొడవైనవస్తువునకును, బహుళమైనదానికిని పేరు. ఉచ్ఛ్రీయత ఇతి ఉచ్ఛ్రితః. శ్రిఞ్ సేవాయాం. పొందఁబడునది.

* ఉత్థితా స్త్వమీ,

వృద్ధిమత్ప్రోద్యతోత్పన్నాః-

ఉత్థితశబ్దము వృద్ధిఁబొందినవానికిని, ఉద్యోగము గలవానికిని, పుట్టినవానికిని పేరు. ఉత్తిష్ఠతి స్మ ఉత్థితః. ష్ఠా గతినివృత్తౌ. లేచినవాఁడు.

* ఆదృతౌ సాదరార్చితౌ. ౮౬

ఆదృతశబ్దము ఆదరించువానికిని, ఆదరింపఁబడినవానికిని పేరు. ఆద్రియత ఇత్యాదృతః - ఆదరించువాఁడు, ఆదరింపఁబడినవాఁడును ఆదృతుఁడు.

* థాంతములు

అర్థోఽభిధేయ రై వస్తు ప్రయోజన నివృత్తిషు,

అర్థశబ్దము శబ్దమునకును, వాచ్యమైనదానికిని, ధనమునకును, వస్తువునకును, ప్రయోజనమునకును, పోవుటకును పేరు. అర్థ్యత ఇత్యర్థః.

అర్థ ఉపయాచ్ఞాయాం. కోరఁబడునది. టీ. స. అభిధేయః=శబ్దప్రకాశ్యోయ్యః యథా—శబ్దార్థౌ కావ్యమితి. రాః=ధనం యథా—‘న్యాయేనార్జనమర్థానా’ మితి. వస్తుప్రమాణసిద్ధం స్వరూపం యథా—‘షట్పదార్థాః షోడశపదార్థా’ ఇతి. ప్రయోజన ముద్దేశ్యం యథా—‘ఓదనార్థా స్తండులాః’ ‘ధర్మార్థా పత్నీ’ నివృత్తౌ— ‘మశకార్థో ధూమః’ ‘తస్కరార్థోఽర్గళాబంధ’ ఇతి.

* నిపానాగమయో స్తీర్థమృషిజుష్టజలే గురౌ. ౮౭

తీర్థశబ్దము నూతియొద్దినీళ్లతొట్టికిని, శాస్త్రమునకును, ఋషులచేత సేవింపఁబడినజలాశయమునకును, గురువునకును పేరు. కొందఱు నిపాన మనుటకు నిదాన మని చదివి యాదికారణ మని యర్థము చెప్పిరి. తరంత్యనేనేతి తీర్థం. తౄ ప్లవనతరణయోః. దీనిచేత తరింతురు. ‘తీర్థం శాస్త్రాధ్వరక్షేత్రోపాయోపాధ్యాయమంత్రిషు, అవతారర్షి జుష్టాంభః స్త్రీరజస్సు చ’ ఇతి విశ్వః. ‘తీర్థంసత్రిణి పాత్రేచ’ ఇతి స్వామీ. అత్ర మంత్రిగ్రహణం సేనాపతిపురోహితాదీనా ముపలక్షణమ్.

* సమర్థస్త్రిషు శక్తిష్ఠే సంబద్ధార్థే హితేఽపి చ,

సమర్థశబ్దము మిక్కిలి సామర్థ్యముగలవానికిని, అన్వయయోగ్యమైనయర్థముగలదానికిని, హితమైనవానికిని పేరు. సమర్థయతే సమర్థః. త్రి. అర్థ ఉపయాచ్ఞాయాం. సమర్థించువాఁడు.

* దశమీస్థౌ క్షీణరాగ వృద్ధౌ.

దశమీస్థశబ్దము నష్టవీర్యునకును, వృద్ధునకును పేరు. దశమ్యామవస్థాయాం తిష్ఠతీతి దశమీస్థః. ష్ఠా గతినివృత్తౌ. పదియవయవస్థయందుండువాఁడు.

*

వీథీ పదవ్యపి. ౮౮

వీథీశబ్దము మార్గమునకును, అపిశబ్దమువలన పఙ్క్తికిని పేరు. విథ్యతేఽనయా వీథీ. సీ. విథృ యాచనే. దీనియందు యాచింతురు. ‘వీథీ పఙ్క్తౌ వశ్యగతౌ నాట్యభేదే గృహాంగణే’ ఇతి శేషః.

* ఆస్థానీ యత్నయో రాస్థా

ఆస్థాశబ్దము ఆస్థానమునకును, యత్నమునకును పేరు. ఆతిష్ఠన్త్యస్యా మిత్యాస్థా. ష్ఠా గతినివృత్తౌ. దీనియం దుందురు.

*

ప్రస్థోఽస్త్రీ సానుమానయోః,

ప్రస్థశబ్దము కొండనెత్తమునకును, కుంచమునకును పేరు. ప్రతిష్ఠతేఽస్మిన్నితి ప్రస్థః. అ. పు. ష్ఠా గతినివృత్తౌ. దీనియందు ధాన్యాదులుండును.

దాంతములు

* అభిప్రాయవశౌ ఛన్దౌ.

ఛందశబ్దము అభిప్రాయమునకు, అధీనునికిని పేరు. ఛన్దయత ఇతి ఛందః. ఛది సంవరణే. ఆహ్లాదమును జేయునది.

*

అబ్దౌ జీమూత వత్సరౌ. ౮౯

అబ్దశబ్దము మేఘమునకును, సంవత్సరమునకును పేరు. పా. అబ్దౌ జీమూతపర్వతౌ. ఆపో దదాతీతి, ఆప్నోతీతి చ అబ్దః. డు దాఞ్ దానే. ఆప్ఌ వ్యాప్తౌ. జలము నిచ్చునదియు, పొందినదియు అబ్దము. "గిరిదర్పణయో రబ్ద" ఇతి శేషః.

* అపవాదౌ తు నిన్దాజ్ఞే.

అపవాదశబ్దము నిందకును, ఆజ్ఞకును పేరు. అపవదనం అపవాదః. వద వ్యక్తాయాం వాచి. నికృష్టముగాఁ బలుకుట.

*

దాయాదౌ సుత బాన్ధవౌ,

దాయాదశబ్దము కొడుకునకును, జ్ఞాతికిని పేరు. దాయం విభజనీయం ధన మత్తీతి, ఆదత్త ఇతి వా దాయాదః. అద భక్షణే, డు దాఞ్ దానే. పాలిసొమ్మును భుజించువాఁడు గాని, పుచ్చుకొనువాఁడు గాని దాయాదుఁడు.

* పాదా రశ్మ్యఙ్ఘ్రి తుర్యాంశాః

పాదశబ్దము కిరణమునకును, కాలికిని, నాలవపాలికిని పేరు. పద్యంతే అనేనేతి పాదః. పద గతౌ. దీనిచేత పొందుదురు. "పాదస్స్యాద్బుధ్నపూజ్యయో" రితి శేషః.

*

చన్ద్రాగ్న్యర్కా స్తమోనుదః. ౯౦

తమోనుచ్ఛబ్దము చంద్రునికిని, అగ్నికిని, సూర్యునికిని పేరు. తమో నుదంతీతి తమోనుదః. ద. పు. ణుద ప్రేరణే. అంధకారమును బోఁగొట్టువారు.

* నిర్వాదో జనవాదేఽపి-

నిర్వాదశబ్దము నిందకును, అపిశబ్దమువలన నిశ్చితమైనవాదమునకును, వాదము లేకుండుటకును పేరు. నికృష్టో వాదో, నిశ్చితో వాదో, వాదాభావశ్చ నిర్వాదః. వద వ్యక్తాయాం వాచి. నికృష్టమైనవాదము, నిశ్చితమైనవాదము, వాదము లేకుండుటయు గనుక నిర్వాదము. "నిర్వాదో నిశ్చితే వాదే వాదాభావే నఖవ్యయ" మితి శేషః.

* శాదో జమ్బాల శష్పయోః,

శాదశబ్దము అడుసునకును, లేఁత కసవునకును పేరు. శీయతే పాదోఽనేనేతి శాదః. శద్ ఌ శాతనే. దీనిచేత అడుగు కృశించును.

* సారావే రుదితే త్రాతర్యాక్రన్దో దారుణే రణే.

ఆక్రందశబ్దము ఆర్తధ్వనితోఁగూడిన రోదనమునకును, రక్షించువానికిని, భయంకరమైన యుద్ధమునకు పేరు. ఆక్రందనం, ఆక్రంద్యతే అస్మై, అస్మిన్నితి చ ఆక్రందః. క్రది ఆహ్వానే రోదనే చ. మొఱపెట్టుట. వీనికొఱకు దీనియందును మొఱపెట్టఁబడును.

* స్యాత్ప్రసాదోఽనురోధేఽపి-

ప్రసాదశబ్దము అనుసరించుటకును, అపిశబ్దమువలన నైర్మల్యమునకును, ప్రీతికిని పేరు. ప్రసీదం త్యనేన, ప్రసదనమితి చ ప్రసాదః. షద్ ఌ విశరణగత్యవసాదనేషు. దీనిచేత ప్రసన్నులౌదురు, ప్రసన్నమౌట గనుకను ప్రసాదము. "స్వాస్థ్యే ప్రసాదః కావ్యస్య ప్రాణే నైర్మల్య హర్షయో" రితి శేషః.

* సూదస్స్యాద్వ్యఞ్జనే త్రిషు,

సూదశబ్దము పప్పు మొదలైనవ్యంజనములకును, వండువానికిని పేరు. సూదయతి క్షుదాదికమితి సూదః. త్రి. షూద హింసాయాం. ఆఁకలి మొదలయినదానిని పోమొత్తును.

* గోష్ఠాధ్యక్షేఽపి గోవిన్దః-

గోవిందశబ్దము ఆవుల నేలువానికిని, అపిశబ్దమువలన శ్రీకృష్ణునికిని, బృహస్పతికిని పేరు. గాః విందతీతి గోవిందః. విద్ ఌ లాభే. ఆవులను బొందినవాఁడు, వాక్కులను బొందినవాఁడును గనుక గోవిందుఁడు.

* హర్షేఽప్యామోదవన్మదః.

ఆమోద మద శబ్దములు హర్షమునకును, అపిశబ్దమువలన ఆమోదశబ్దము పరిమళమునకును, మదశబ్దము గర్వమునకు పేరు. ఆమోదన మామోదః, మాద్యతే మదః. ముద హర్షే, మదీ హర్షగ్లేపనయోః. హర్షించుట గనుక ఆమోదము, ముదమును. 'మదో రేతసి కస్తూర్యాం గర్వే హర్షేభదానయో" రితి శేషః.

* ప్రాధాన్యే రాజలిఙ్గే చ వృషాఙ్గే కకుదోఽస్త్రియామ్,

కకుదశబ్దము ప్రధానమైనదానికిని, రాజచిహ్నమునకును, ఎద్దుమూఁపురమునకును పేరు. కు అల్పం కః శిర ఇవ తిష్ఠతీతి కకుదః- అల్పమైన శిరస్సువలె నుండునది. దకారాంతమును గలదు. టీ. స. ప్రధానమేవ ప్రాధాన్యం. తత్ర యథా—"ఇక్ష్వాకువంశ్యః కకుదో నృపాణాం కకుత్స్థ ఇత్యాహితలక్షణోఽభూ" దితి. రాజచిహ్నే—'నృపతికకుదందత్వాయూనేసితాతపవారణ' మితి. వృషాంగే—'కకుదే వృషస్య కృతబాహు' మితి. "స్త్రీ కకుత్కకుదోఽస్త్రీ రాట్చిహ్నే ప్రష్ఠవృషాంగయో" రితి రుద్రః.

* స్త్రీసంవిద్ జ్ఞాన సంభాషా క్రియాకారాజి నామసు.

సంవిచ్ఛబ్దము జ్ఞానమునకును, సంకేతమునకును ప. సంభాషణమునకును, క్రియానిశ్చయమునకును, యుద్ధమునకును, నామధేయమునకును పేరు. సంవేదనం, సంవిదం త్యనయా చేతి సంవిత్. ద. స్త్రీ. లెస్సగా నెఱుఁగుటయు, దీనిచేత లెస్సగా నెఱుఁగుదురు గనుకను సంవిత్తు. "సంవిజ్జ్ఞానే ప్రతిజ్ఞాయాం సంకేతాచార నామసు, సంభాషణే తోషణే చ క్రియాకారే చ సంగర" ఇతి ప్రతాపః.

* ధర్మే రహస్యుపనిషత్-

ఉపనిషచ్ఛబ్దము ధర్మమునకును, రహస్యమునకును పేరు. సర్వే అర్థా ఉపనిషీదంత్యస్యామితి ఉపనిషత్. ద. స్త్రీ. షద్ ఌ విశరణగత్యవసాదనేషు. దీనియందన్ని యర్థములు నుండును.

* స్యాదృతౌ వత్సరే శరత్,

శరచ్ఛబ్దము ఋతువిశేషమునకును, సంవత్సరమునకును పేరు. శృణాతి పంకమితి శరత్. ద. స్త్రీ. శౄ హింసాయాం. పంకమును బోమొత్తునది. 'స్త్రీసంవిత్' అనుచోట స్త్రీశబ్దము ఉపనిషచ్ఛరచ్ఛబ్దముల

యందు నన్వయించును గనుక ఉపనిషచ్ఛబ్దములు స్త్రీలింగములు.

* పదం వ్యవసిత త్రాణ స్థాన లక్ష్మాఙ్ఘ్రి వస్తుషు. ౯౪

పదశబ్దము ఉద్యోగమునకును, రక్షించుటకును, స్థానమునకును, చిహ్నమునకును, అడుగునకును, వస్తువునకును పేరు. పద్యతే అనేనేతి పదం. పద్ గ్ని గతౌ. దీనిచేత పొందుదురు.

* గోష్పదం సేవితే మానే-

గోష్పదశబ్దము గోవులున్న దేశమునకును, ఆవుగొరిజ దిగఁబడినగుంటకును పేరు. గావః పద్యంతేఽత్ర గోష్పదం. పద్ గ్ని గతౌ. గోవులు దీనియందు సంచరించును.

* ప్రతిష్ఠా కృత్య మాస్పదమ్,

ఆస్పదశబ్దము స్థానమునకును, చేయఁదగినదానికిని పేరు. ఆ సమంతతః పద్యత ఇత్యాస్పదం - అంతట పొందఁబడునది.

* త్రిషు-

స్వాదుశబ్దము మొదలు వాంతము లన్నియుఁ త్రిలింగములు.

* ఇష్ట మధురౌ స్వాదూ-

స్వాదుశబ్దము ఇష్టమైనదానికిని, మధురమయినదానికిని పేరు. స్వదత ఇతి స్వాదు. త్రి. ష్వద ఆస్వాదనే. రుచించునది. 'స్వాదు ర్మృష్టమనోజ్ఞ యో' రిత్యజయః.

* మృదూ చాతీక్ష్ణకోమలౌ. ౯౫

మృదుశబ్దము క్రూరముగానివానికిని, మెత్తనివానికిని పేరు. మృద్యత ఇతి మృదు. త్రి. మెదపఁబడునది.

* మూఢాల్పాపటు నిర్భాగ్యా మన్దాస్స్యుః-

మందశబ్దము మూఢునికిని, అల్పునికిని, సమర్థుఁడు గానివానికిని, నిర్భాగ్యునికిని పేరు. మందతే స్వపితీతి మందః. మది స్వప్నే. నిద్రపోయినట్టు లుండువాఁడు. టీ. స. మూఢః ప్రజ్ఞాహీనః. తత్ర—'మందః కవియశః ప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతా' మితి రఘువంశే. అల్పే—అగ్నిమాంద్యం. అపటుర్వ్యాధితః, తత్రమందం చికిత్సతి భిషక్. దరిద్రే—'నాస్తి మందస్య కాంక్షిత'మితి. 'మందో మందే మందకార్యే సైన్యైకకారీభభేదయో' రితి శేషః. శనైశ్చరగ్రహోఽపి మందః.

* ద్వావేతు శారదౌ,

ప్రత్యగ్రాప్రతిభౌ-

శారదశబ్దము నూతనమైనదానికిని, సమర్థుఁడుకానివానికిని పేరు. శరది భవః శారదః-శరత్తునందుఁ బుట్టినది. 'శారదస్స్యాత్పర్ణే స్యాత్సరస్వత్యాం తు శారదా, శారదా గజపిప్పల్యాం మృదువన్న భవేత్త్రి'ష్వితి శేషః.

* విద్వత్సుప్రగల్భౌ విశారదౌ. ౯౬

విశారదశబ్దము విద్వాంసునికిని, ప్రౌఢునికిని పేరు. విశిష్టా శారదా అస్యేతి విశారదః - అధికమైన సరస్వతి గలవాఁడు.

—ధాంతములు—

* వ్యామో వటశ్చ న్యగ్రోధౌ-

న్యగ్రోధశబ్దము బారకును, మఱ్ఱిచెట్టునకును పేరు. న్యక్ రోహతీతి న్యగ్రోధః. రుహ బీజజన్మని ప్రాదుర్భావే. అడ్డముగా వ్యాపించునది.

* ఉత్సేధః కాయ ఉన్నతిః,

ఉత్సేధశబ్దము శరీరమునకును, పొడవునకును పేరు. ఉత్సేధతీతి ఉత్సేధః. షిధు గత్యాం. మీఁదికిఁ బెరుగునది.

* పర్యాహారశ్చ మార్గశ్చ వివధౌ వీవధౌ చ తౌ. ౯౭

వివిధ వీవధశబ్దములు కావడికిని, మార్గమునకును పేళ్లు. పర్యాహారమనఁగా వర్తకుఁడు దేశాంతరమునుండి తెచ్చి విక్రయస్థానమందుంచినవస్తువని కొందఱు. వివిధోవధో వహానదుఃఖ మత్రేతి వివధః, వీవధశ్చ. దీనియందు వహానదుఃఖము గలదు గనుక వివధము, వీవధమును.

* పరిధి ర్యజ్ఞియతరో శ్శాఖాయా ముపసూర్యకే,

పరిధిశబ్దము యజ్ఞార్హమైన మేడిచెట్టు మొదలయినదానికొమ్మకును, పరివేషమునకును పేరు. పరితో ధీయతే పరిధిః. పు. డు ధాఞ్ ధారణపోషణయోః. చుట్టును ధరింపఁబడునది.

* బంధకం వ్యసనం చేతః పీడాధిష్ఠాన మాధయః. ౯౮

అధిశబ్దము క్షేత్రాదులను కుదువపెట్టుటకును, ద్యూతము మొదలైన వ్యసనములకును, మనఃపీడకును, ఆశ్రయించుటకును పేరు. ఆధీయత ఇత్యాధిః. పు. డు ధాఞ్ ధారణపోషణయోః. పెట్టఁబడునది.

* స్యు స్సమర్థన నీవాక నియమాశ్చ సమాధయః,

సమాధిశబ్దము శంకాపరిహారమునకును, అగ్గువైనధాన్యాదుల యందుఁ గలజనులయొక్క ఆదరమునకును, ఇంద్రియనిగ్రహమునకును పేరు. కొందఱు నీవాకము వచనాభావము, నియమము, అంగీకారము నని చెప్పుదురు. సమ్యగాధీయతే మనో౽త్రేతి సమాధిః. పు. డు ధాఞ్ ధారణ పోషణయోః. దీనియందు మనస్సు లెస్సగా నుంచఁబడును. "సమాధిర్హ్రుదయైకాగ్ర్యే వైశ్యభేదప్రకారయో" రితి శేషః.

* దోషోత్పాదే౽నుబన్ధ స్స్యా త్ప్రకృత్యాదిషు నశ్వరే. ౯౯
ముఖ్యానుయాయిని శిశౌ ప్రకృతస్యానువర్తనే,

అనుబంధశబ్దము దోషోత్పాదమునకును, ప్రకృతిప్రత్యయాదుల యందు నశించిపోవు నక్షరమునకును; ముఖ్యులైన తండ్రి మొదలైన వారి ననుసరించి నడుచుకొను శిశువునకును, ప్రకృతమైనదాని నను వర్తించుటకును పేరు. "ముఖ్యానుయాయిని శిశౌ" అనుచోట ముఖ్యుఁడైనవాని ననుసరించువానికిని, శిశువునకును పేరని ప్రత్యేకముగాఁ జెప్పుదురు. దోషోత్పాదనమున కెట్లనిన— "అనుబంధ మవస్థాం జ్ఞాత్వా దండం నిపాతయేత్" అని స్మృతి. అనుబధ్నాతీతి అనుబంధనం, అనుబంధశ్చ. బంధ బంధనే. అనువర్తించునది గనుకను, అనుసరించుట గనుకను అనుబంధము.

* విధు ర్విష్ణౌ చన్ద్రమసి-

విధుశబ్దము విష్ణువునకును, చంద్రునకును పేరు. వ్యధత ఇతి విధుః. వ్యధ తాడనే. అసురులను అంధకారమును బోఁగొట్టువాఁడు.

* పరిచ్ఛేదే బలే౽వధిః. ౧౦౦

అవధిశబ్దము మర్యాదకును, బలమునకును పేరు. అవధీయతే అనేనే త్యవధిః. పు. దీనిచేత నిశ్చయింపఁబడును.

* విధి ర్విధానే దైవే౽పి-

విధిశబ్దము చేయుటకును, దైవమునకును, అపిశబ్దమువలన బ్రహ్మదేవునికిని, ప్రకారమునకును, విధాయకవాక్యమునకును పేరు. విధానం, విదధాతీతి చ విధిః. పు. చేయుటయును, చేయువాఁడును విధి. "విధిః ప్రకారే కల్పే చ లిఙ్గాద్యర్థే ప్రజాపతౌ" వితి శేషః.

* ప్రణిధిః ప్రార్థనే చరే,

ప్రణిధిశబ్దము ప్రార్థనకును, వేఁగులవానికిని పేరు. ప్రణిధానం, ప్రణిధీయత ఇతి చ ప్రణిధిః. పు. డుధాఞ్ ధారణపోషణయోః. ప్రార్థించుట, ప్రార్థింపఁబడువాఁడును ప్రణిధి.

* బుద్ధ వృద్ధౌ పణ్డితే౽పి-

బుద్ధవృద్ధశబ్దములు విద్వాంసునికిని, అపిశబ్దమువలన వరుసగా బుద్ధదేవునకును ముసలివానికిని పేళ్లు. బుధ్యతీతి బుద్ధః. బుధ అవగమనే. ఎఱుఁగువాఁడు. ౧. వర్ధత ఇతి వృద్ధః. త్రి. వృధు వృద్ధౌ. వృద్ధిఁబొందు వాఁడు.

* స్కన్ధ స్సముదయే౽పి చ. ౧౦౧

స్కంధశబ్దము అధ్యాయాది సమూహమునకును, అపిశబ్దమువలన మూఁపునకును, చెట్టుమొదటికిని, బౌద్ధశాస్త్రోక్తమైనరూప, వేదనా,విజ్ఞాన, సంజ్ఞా, సంస్కారము లను పంచస్కంధములకును పేరు. స్కంధత ఇతి స్కంధః. స్కందిర్ గతిశోషణయోః. పొందఁబడునది. 'సమీహా వృషయోః స్కంధ స్సైన్యస్య రూపాదిపంచకే' ఇతి శేషః.

* దేశే నదవిశేషే౽బ్ధౌ సిన్ధు ర్నా సరితి స్త్రియామ్,

సింధుశబ్దము దేశవిశేషమునకును, నదవిశేషమునకును, సముద్రమునకును పేరైనపుడు పు. సామాన్యముగా నదికిని నదీవిశేషమునకును పేరైనప్పుడు స్త్రీ. స్యందత ఇతి సింధుః. స్యందూ ప్రస్రవణే. ప్రవహించునది. 'సింధు ర్గజమదే౽పి స్యా' దితి శేషః.

* విధా విధౌ ప్రకారే చ-

విధాశబ్దము చేయుటకును, ప్రకారమునకును పేరు. చకారమువలన గజాన్నమునకును, కూలికిని పేరు. విధానం, విధీయత ఇతి చ విధా. స్త్రీ. డు ధాఞ్ ధారణపోషణయోః. చేయుటయు, చేయఁబడునదియును గనుక విధ. పుంలింగ మని కొందఱు. 'విధో విధానే హస్త్యన్నే ప్రకారే వేతనే౽పిచ' అని పుంలింగము దజయుఁడు. "విధా నర్థప్రకారేషు గజాన్నే వేతనే విధా" అని రుద్రుఁడు.

* సాధూ రమ్యే౽పి చ త్రిషు. ౧౦౨

సాధుశబ్దము ఒప్పిదమైనదానికిని, అపిశబ్దమువలన సజ్జనునికిని పేరు. సాధ్నోతీతి సాధుః. త్రి. రాధసాధ సంసిద్ధౌ సాధించువాఁడు.

"సాధు ర్వార్ధుషికే చారౌ సజ్జనే చాభిధేయవ" దితి విశ్వప్రకాశః.

* వధూ ర్జాయా స్నుషా స్త్రీ చ-

వధూశబ్దము పెండ్లామునకును, కోడలికిని, స్త్రీమాత్రమునకును, చకారమువలన స్పృక్కయను గంధద్రవ్యవిశేషమునకును పేరు. ఊహ్యత ఇతి వధూః. సీ. వహ ప్రాపణే. వహింపఁబడునది. "నవోఢాయాం ప్రియంగౌ చ శటీశారిబయో ర్వధూ" రితి శేషః.

* సుధా లేపోఽమృతం స్నుహీ,

సుధాశబ్దము పూయునట్టి సున్నమునకును, అమృతమునకును, జెముడుచెట్టుకును పేరు. సుష్ఠు ధీయత ఇతి సుధా. డు ధాఞ్ ధారణపోషణయోః. ధేట్ పానే. లెస్సగా ధరింపఁబడునది, పానము చేయఁబడునది సుధ. "సుధా పయసి మూర్వాయా" మితి శేషః.

* సంధా ప్రతిజ్ఞా మర్యాదా-

సంధాశబ్దము ప్రతిజ్ఞకును మర్యాదకును పేరు. సంధీయతే క్షేత్రద్వయప్రాంతావనయేతి సంధానంచ, సంధా - దీనిచేత క్షేత్రద్వయప్రాంతములు చేర్చఁబడును. ప్రతిజ్ఞ సేయుటయు గనుక సంధ.

* శ్రద్ధా సంప్రత్యయః స్పృహా. ౧౦౩

శ్రద్ధాశబ్దము భక్త్యతిశయమునకును, ఇచ్ఛకును పేరు. శ్రద్ధధతే అనయేతి శ్రద్ధా. డుధాఞ్ ధారణపోషణయోః. దీనిచేత విశ్వసింతురు.

* మధు మద్యే పుష్పరసే క్షౌద్రేఽపి-

మధుశబ్దము మద్యమునకును, పూఁదేనెకును, తేనెకును పేరగునపుడు న. అపిశబ్దమువలన చైత్రమాసమునకును, అసురునకును, ఇప్పచెట్టుకును పేరగునపుడు పు. మాద్యంత్యనేనేతి మధు. మదీ హర్షే. దీనిచేత మదింతురు. "మధు ర్నా క్షత్రియే చైత్రే వసంతే దానవే ద్రుమే, అస్త్రియాం మద్యభేదే స్యాత్ క్లీబం సలిలదుగ్ధయో" రితి శేషః.

* అన్ధం తమస్యపి,

అంధశబ్దము అంధకారమునకు పేరగునపుడు న. అపిశబ్దమువలన గ్రుడ్డివానికిఁ బేరగునపుడు త్రి. అన్ధయతీ త్యన్ధం. అన్ధ దృష్ట్యుపసంహారే. కానరాకుండఁ జేయునదియు, కానరానివాఁడును అంధము, అంధుఁడును.

* అథ త్రిషు-

ముందుఁ జెప్పఁబడు ధాంతము లన్నియు త్రిలింగములు.

* సమున్నద్ధో పణ్డితంమన్య గర్వితౌ. ౧౦౪

సమున్నద్ధశబ్దము తాను విద్వాంసుఁడు గాక విద్వాంసుఁడననభిమానము గలవానికిని, గర్వము గలవానికిని పేరు. సమున్నహ్యత ఇతి సమున్నద్ధః. ణహ బంధనే. గర్వించువాఁడు.

* బ్రహ్మబన్ధు రధిక్షేపే నిర్దేశే-

బ్రహ్మబంధుశబ్దము బ్రాహ్మణకర్మహీనుఁడైన బ్రాహ్మణునికిని, ద్వేషముచేతఁ జేర్కొనఁబడినవానికిని పేరు. బ్రహ్మణో బ్రాహ్మణస్య బంధుః బ్రహ్మబంధుః - అనుష్ఠానాదులు లేక బ్రాహ్మణునికి బంధుమాత్రుఁడైనవాఁడు. (ఈలాగే క్షత్రబంధుశబ్దమును తిరస్కారమందుఁ జెప్పఁబడును.)

* అ థావలమ్బి తే,

అవిదూరేఽప్యవష్టబ్ధః-

అవష్టబ్ధశబ్దము అవలంబింపఁబడినవానికిని, దగ్గఱ నున్నవానికిని, అపిశబ్దమువలన కట్టఁబడినవానికిని పేరు. అవష్టభ్యత ఇత్యవష్టబ్ధః. స్తంభు రోధనే. అవలంబింపఁబడును. "ఆక్రాంతే చావరుద్ధే స్యాదవష్టబ్ధ స్తిరస్కృత" ఇతి శేషః.

* ప్రసిద్ధౌ ఖ్యాత భూషితౌ. ౧౦౫

ప్రసిద్ధశబ్దము ఖ్యాతిగలవానికిని, అలంకరింపఁబడినవానికిని పేరు. ప్రకర్షేణ సిధ్యతీతి ప్రసిద్ధః. షిధు సంరాద్ధౌ. ప్రకర్షముచేతనైనవాఁడు.

సాంతములు

* సూర్యే వహ్నౌ చిత్రభానూ-

చిత్రభానుశబ్దము సూర్యునకును, అగ్నికిని పేరు. చిత్రాః భానవో యస్య సః చిత్రభానుః - నానావిధములైన కిరణములు గలవాఁడు.

* భానూ రశ్మి దివాకరౌ,

భానుశబ్దము కిరణమునకును, సూర్యునికిని పేరు. భాతీతి భానుః. భా దీప్తౌ. ప్రకాశించును గనుక భానువు.

* భూతాత్మానౌ ధాతృదేహౌ-

భూతాత్మన్ శబ్దము బ్రహ్మకును, దేహమునకును పేరు. భూతానాం ప్రాణినా మాత్మా, పృథివ్యాదిభూతస్వరూప ఇతి చ భూతాత్మా. న. పు. ప్రాణులకు ఆత్మ గనుకను, పంచమహాభూతస్వరూపము గనుకను భూతాత్మ.

* మూర్ఖ నీచౌ పృథగ్జనౌ. ౧౦౬

పృథగ్జనశబ్దము మూర్ఖునికిని, హీనజాతివానికిని పేరు. పృథక్కార్యో జనః పృథగ్జనః - పృథక్కరింపఁదగినజనుఁడు.

* గ్రావాణౌ శైల పాషాణౌ-

గ్రావన్ శబ్దము పర్వతమునకును,ఱాతికిని పేరు. గృహ్యత ఇతి గ్రావా. న. పు. గ్రహింపఁబడునది.

* పత్త్రిణౌ శర పక్షిణౌ,

పత్త్రిన్ శబ్దము అమ్మునకును, పక్షికిని పేరు. పత్త్రాణి పక్షాః అస్య సంతీతి పత్త్రి. న. పు. ఱెక్కలు గలవి.

* తరుశైలౌ శిఖరిణౌ-

శిఖరిన్ శబ్దము వృక్షమునకును, పర్వతమునకును పేరు. శిఖరాణ్యస్య సంతీతి శిఖరీ. న. పు. అగ్రములు గలది.

* శిఖినౌ వహ్ని బర్హిణౌ. ౧౦౭

శిఖిన్ శబ్దము అగ్నికిని, నెమలికిని పేరు. శిఖాః అస్య సంతీతి శిఖీ. న. పు. జ్వాలలును, చుంచును గలిగినది.

* ప్రతియత్నావుభౌ లిప్సోపగ్రహౌ-

ప్రతియత్నశబ్దము అభిలాషకును, చెఱపట్టుటకును పేరు. ప్రతియతనం ప్రతియత్నః. యతీ ప్రయత్నే. యత్నము చేయుట ప్రతియత్నము. "ప్రతియత్నః ప్రతీకారే గుణాధానే చ వస్తున" ఇతి శేషః.

* అథ సాదినౌ,

ద్వౌ సారథి హయారోహౌ-

సాదిన్ శబ్దము సారథికిని, గుఱ్ఱపురౌతునకును పేరు. సీదతి నిషీదతి, సాదయతి తురగమితి చ సాదీ. న. పు. షద్ౡ విశరణగత్యవసాదనేషు. కూర్చుండువాఁడును, గుఱ్ఱమును నొప్పించువాఁడును సాది. "సాదీ స్యాత్తురగారోహే రథే ఘారోహయోరపి" ఇతి ప్రతాపః.

* వాజినోఽశ్వేషు పక్షిణః, ౧౦౮

వాజిన్ శబ్దము గుఱ్ఱమునకును, అమ్మునకును, పక్షికిని పేరు. వాజాః పక్షాస్సంత్యస్యేతి వాజీ. న. పు. ఱెక్కలు గలిగినది.

* కులేఽప్యభిజనో జన్మభూమావపి-

అభిజనశబ్దము కులమునకును, జన్మభూమికిని, అపిశబ్దమువలన కీర్తికిని, కులాగతమైన ధ్వజాదులకును పేరు. అభిజాయతేఽస్మిన్నిత్యభిజనః. జనీ ప్రాదుర్భావే. దీనియందుఁ బుట్టుదురు.

* అథ హాయనాః,

వర్షార్చి ర్వ్రీహిభేదా స్స్యుః-

హాయనశబ్దము సంవత్సరమునకు, కిరణమునకు, వ్రీహిభేదమునకు, చకారమువలన శత్రువునకును పేరు. భావాన్ జహీత ఇతి హాయనః. ఓ హాఙ్ గతౌ. అవస్థలను బొందునది.

* చన్ద్రాగ్న్యర్కా విరోచనాః. ౧౦౯

విరోచనశబ్దము చంద్రునికి, అగ్నికి, సూర్యునికిని పేరు. విరోచత ఇతి విరోచనః. రుచ దీప్తౌ. ప్రకాశించువాఁడు. 'విరోచనో బలేస్తాత' ఇతి శేషః.

* క్లేశేఽపి వృజినః-

వృజినశబ్దము వెండ్రుకలకు పేరైనపుడు త్రి. అపిశబ్దమువలన పాపమునకు పేరైనప్పుడు న. క్లేశమునకు పేరైనప్పుడు పు. "వృజినం కల్మషే క్లీబం క్లేశే వా కుంతలే త్రిషు" అని రభసుఁడు. వృజ్యత ఇతి వృజినం. వృజీవర్జనే. విడువఁబడునది.

* విశ్వకర్మార్క సురశిల్పినోః,

విశ్వకర్మన్ శబ్దము సూర్యునికిని, దేవశిల్పికిని పేరు. విశ్వం కర్మాస్యేతి విశ్వకర్మా. న. పు. సకలమైన క్రియలు గలవాఁడు. టీ. స. విశ్వకర్మాణి యస్మాదితి విశ్వకర్మేతి సూర్యపక్షే.

* ఆత్మా యత్నో ధృతి ర్బుద్ధి స్స్వభావో బ్రహ్మ వర్ష్మ చ. ౧౧౦

ఆత్మన్ శబ్దము యత్నమునకు, ధైర్యమునకు, బుద్ధికి, స్వభావమునకు, పరమాత్మకు, దేహమునకు, చకారమువలన జీవునికిని పేరు. అతతీత్యాత్మా. న. పు. అత సాతత్యగమనే. ఎడతెగక తిరుగునది. టీ. స. యత్నే—

భూతాత్మన్ శబ్దము బ్రహ్మకును, దేహమునకును పేరు. భూతానాం ప్రాణినా మాత్మా, పృథివ్యాదిభూతస్వరూప ఇతి చ భూతాత్మా. న. పు. ప్రాణులకు ఆత్మ గనుకను, పంచమహాభూతస్వరూపము గనుకను భూతాత్మ.

* మూర్ఖ నీచౌ పృథగ్జనౌ. ౧౦౬

పృథగ్జనశబ్దము మూర్ఖునికిని, హీనజాతివానికిని పేరు. పృథక్కార్యో జనః పృథగ్జనః - పృథక్కరింపఁదగినజనుఁడు.

* గ్రావాణౌ శైల పాషాణౌ.

గ్రావన్ శబ్దము పర్వతమునకును, ఱాతికిని పేరు. గృహ్యత ఇతి గ్రావా. న. పు. గ్రహింపఁబడునది.

* పత్త్రిణౌ శర పక్షిణౌ,

పత్త్రిన్ శబ్దము అమ్మునకును, పక్షికిని పేరు. పత్త్రాణి పక్షాః అస్య సంతీతి పత్త్రీ. న. పు. ఱెక్కలు గలది.

* తరుశైలౌ శిఖరిణౌ.

శిఖరిన్ శబ్దము వృక్షమునకును, పర్వతమునకును పేరు. శిఖరాణ్యస్య సంతీతి శిఖరీ. న. పు. అగ్రములు గలది.

* శిఖినౌ వహ్ని బర్హిణౌ. ౧౦౭

శిఖిన్ శబ్దము అగ్నికిని, నెమలికిని పేరు. శిఖాః అస్య సంతీతి శిఖీ. న. పు. జ్వాలలును, చుంచును గలిగినది.

* ప్రతియత్నావుభౌ లిప్సోపగ్రహౌ.

ప్రతియత్నశబ్దము అభిలాషకును, చెఱపట్టుటకును పేరు. ప్రతియతనం ప్రతియత్నః. యతీ ప్రయత్నే. యత్నము చేయుట ప్రతియత్నము. "ప్రతియత్నః ప్రతీకారే గుణాధానే చ వస్తున" ఇతి శేషః.

* అథ సాదినౌ,

ద్వౌ సారథి హయారోహౌ.

సాదిన్ శబ్దము సారథికిని, గుఱ్ఱపురౌతునకును పేరు. సీదతి నిషీదతి, సాదయతి తురగమితి చ సాదీ. న. పు. షద్ౢ విశరణగత్యవసాదనేషు. కూర్చుండువాఁడును, గుఱ్ఱమును నొప్పించువాఁడును సాది. "సాదీ స్యాత్తురగారోహే రథే ఽఽరోహయోరపి" ఇతి ప్రతాపః.

* వాజినో ఽశ్వేషు పక్షిణః, ౧౦౮

వాజిన్ శబ్దము గుఱ్ఱమునకును, అమ్మునకును, పక్షికిని పేరు. వాజాః పక్షాస్సంత్యస్యేతి వాజీ. న. పు. ఱెక్కలు గలిగినది.

* కులే ఽప్యభిజనో జన్మభూమావపి.

అభిజనశబ్దము కులమునకును, జన్మభూమికిని, అపిశబ్దమువలన కీర్తికిని, కులాగతమైన ధ్వజాదులకును పేరు. అభిజాయతే ఽస్మిన్నిత్యభిజనః. జనీ ప్రాదుర్భావే. దీనియందుఁ బుట్టుదురు.

* అథ హాయనాః,

వర్షార్చి ర్వ్రీహిభేదా స్స్యుః.

హాయనశబ్దము సంవత్సరమునకు, కిరణమునకు, వ్రీహిభేదమునకు, చకారమువలన శత్రువునకును పేరు. భావాన్ జిహీత ఇతి హాయనః. ఓ హాఙ్ గతౌ. అవస్థలను బొందునది.

* చన్ద్రాగ్న్యర్కా విరోచనాః. ౧౦౯

విరోచనశబ్దము చంద్రునికి, అగ్నికి, సూర్యునికిని పేరు. విరోచత ఇతి విరోచనః. రుచ దీప్తౌ. ప్రకాశించువాఁడు. 'విరోచనో బలేస్తాత' ఇతి శేషః.

* కేశే ఽపి వృజినః-

వృజినశబ్దము వెండ్రుకలకు పేరైనపుడు త్రి. అపిశబ్దమువలన పాపమునకు పేరైనప్పుడు న. క్లేశమునకు పేరైనప్పుడు పు. "వృజినం కల్మషే క్లీబం క్లేశేవా కుంతలే త్రిషు" అని రభసుఁడు. వృజ్యత ఇతి వృజినం. వృజీవర్జనే. విడువఁబడునది.

* విశ్వకర్మార్క సురశిల్పినోః,

విశ్వకర్మన్ శబ్దము సూర్యునికిని, దేవశిల్పికిని పేరు. విశ్వం కర్మాస్యేతి విశ్వకర్మా. న. పు. సకలమైన క్రియలు గలవాఁడు. టీ. స. విశ్వస్యకర్మాణి యస్మాదితి విశ్వకర్మేతి సూర్యపక్షే.

* ఆత్మా యత్నో ధృతి ర్బుద్ధి స్స్వభావో బ్రహ్మ వర్ష్మ చ. ౧౧౦

ఆత్మన్ శబ్దము యత్నమునకు, ధైర్యమునకు, బుద్ధికి, స్వభావమునకు, పరమాత్మకు, దేహమునకు, చకారమువలన జీవునికిని పేరు. అతతీత్యాత్మా. న. పు. అత సాతత్యగమనే. ఎడతెగక తిరుగునది. టీ. స. యత్నే—

'ఆత్మానురూపం ఫల' మితి. యత్నానురూపమిత్యర్థః. ధైర్యే—ఆత్మవా న్నైవ ముహ్యతి. బుద్ధౌ—స్వాత్మవేదోఽయమర్థః. స్వబుద్ధివేద్యే ఇత్యర్థః. స్వభావస్సహజో ధర్మః. తత్ర—దుష్టాత్మా క్రోధాత్మా. పర మాత్మని—ఆత్మైవేదం సర్వం. శరీరే - స్థూలాత్మా కృశాత్మా. జీవే- నావాత్మానోవ్యవస్థాత ఇతి. "ఆత్మేంద్రియేఽనిలే జీవ" ఇతి శేషః.

* శక్ర ఘాతుక మత్తేభ వర్షుకాబ్దా ఘనాఘనాః,

ఘనాఘనశబ్దము దేవేంద్రునికిని, చంపునట్టి స్వభావము గలవాని కిని, మదపుటేనుఁగునకును, వర్షించునట్టి మేఘమునకును పేరు. ఘాతుక మత్తేభ మన్నచోట చంపునట్టి స్వభావముగల మదపుటేనుఁ గని కొందఱు. హంతీతి ఘనాఘనః. హన హింసాగత్యోః. చంపునది, పోవునది.

* అభిమానోఽర్థాదిదర్పేఽజ్ఞానే ప్రణయహింసయోః. ౧౧౧

అభిమానశబ్దము ధనరూపకులాదులచే వచ్చినగర్వమునకు, జ్ఞాన మునకు, ప్రార్థనకు, హింసకును పేరు. అభిమాననం, అభిమననం చ, అభి మానః. మాన పూజాయాం, మన జ్ఞానే, మిఞ్ హింసాయాం. గర్వించుట జ్ఞానము, హింసయును, అభిమానము.

* ఘనో మేఘే మూర్తిగుణే త్రిషు మూర్తే నిరన్తరే,

ఘనశబ్దము మేఘమునకును, కాఠిన్యమునకును పేరైనపుడు పు. కఠినమయిన వస్తువునకు, దట్టమైనదానికిని పేరైనపుడు త్రి. హన్యత ఇతి ఘనః. హన హింసాగత్యోః. కొట్టఁబడునది. లోహముద్గరమున్ను కాంస్యతాలాదులకును పేరు. 'ఘనం స్యాత్కాంస్యతాలాదౌ పుంసి ముద్గరముస్తయో' రితి శేషః.

* ఇన స్సూర్యే ప్రభౌ-

ఇనశబ్దము సూర్యునికిని, ప్రభువునకును పేరు. ఏతీతి ఇనః. ఇణ్ గతౌ. సంచరించువాఁడు. 'ఇన స్సూర్యే నృపే పత్యా'వితి విశ్వప్రకాశః.

* రాజా మృగాఙ్కే క్షత్రియే నృపే. ౧౧౨

రాజన్‌శబ్దము చంద్రునికి, క్షత్రియజాతివానికి, భూమినేలు రాజునకును పేరు. కొందఱు 'ప్రభౌ'అనునది యిక్కడికిని సంబంధించును గనుక ప్రభువునకుం బేరని చెప్పుదురు. 'ప్రభౌ భూమిపతౌ రాజా క్షత్రియే

రజనీపతౌ' అని రభసుఁడు. రాజత ఇతి రాజా. న. పు. రాజృ దీప్తౌ. ప్రకాశించువాఁడు.

* వాణిన్యౌ నర్తకీ దూత్యౌ -

వాణినీశబ్దము నృత్యమాడు స్త్రీకిని, దూతికకును పేరు. వణతి తాచ్ఛీల్యేనేతి వాణినీ. సీ. వణ శబ్దే. పలుకునట్టి స్వభావముగలది. పా. మత్తా విదగ్ధే వాణిన్యౌ. అప్పుడు మదించినస్త్రీకి, నేర్పరియైన స్త్రీకిని పేరు. "వాణినీ వానినీ సమే" ఇతి శేషః.

* స్రవన్త్యా మపి వాహినీ,

వాహినీశబ్దము నదికిని, అపిశబ్దమువలన సేనకును, సేనావిశేష మునకును పేరు. వహతి, వాహయతీతి చ వాహినీ. సీ. వహ ప్రాపణే. ప్రవహించునది, ప్రయత్నముసేయునది వాహిని.

* హ్రాదిన్యౌ వజ్రతటితౌ -

హ్రాదినీశబ్దము వజ్రాయుధమునకును, మెఱపునకును పేరు. హ్రాదో ఽస్యా అస్తీతి హ్రాదినీ. సీ. హ్రాద అవ్యక్తే శబ్దే. మ్రోఁత గలిగినది.

* వన్ధ్యాయామపి కామినీ. ౧౧౩

కామినీశబ్దము బదనికకును, అపిశబ్దమువలన విలాసినియైన స్త్రీకిని పేరు. కామోఽస్యా అస్తీతి కామినీ. సీ. అభిలాష గలిగినది. "కామా పారావతీ స్త్రీషు చక్రవాక్యాం చ కామినీ" ఇతి ప్రతాపః.

* త్వగ్దేహయో రపి తనుః-

తనుశబ్దము తోలునకును, శరీరమునకును పేరైనపుడు సీ. అపి శబ్దమువలన అల్పమైనదానికిని, సన్నమైనదానికిని పేరైనపుడు త్రి. తస్యతఇతి తనుః. తను విస్తారే. విస్తరింపఁబడునది. "తనుస్తు వాచ్యలింగస్స్యాత్స్వల్పేఽపి విరళే కృశే" ఇతి శేషః.

* సూనాధో జిహ్వికాపి చ,

సూనాశబ్దము కొండనాలికకును, అపిశబ్దమువలన వధస్థానమున కును పేరు. సువతి ప్రేరయతి శ్లేష్మాదికమితి; సూయన్తే ప్రాణిన అత్రేతి చ సూనా. షూ ప్రేరణే. శ్లేష్మాదులను వెళ్లించునది. మేఁకలు మొదలైన జంతువులు దీనియందు తోలఁబడును గనుకను సూన. "సూనాపుత్ర్యాం వధస్థాన గళశుంఠికయోరపి, శూన్యేతు వాచ్యవ త్సూనం క్లీబే ప్రసవ

పుష్పరయో" రితి శేషః. వధస్థానం=భక్ష్యప్రాణినాం హననప్రదేశః. గళశుంఠికా=గళస్థానజాతో గ్రంథివిశేషః.

* క్రతు విస్తారయో రస్త్రీ వితానం త్రిషు తుచ్ఛకే. ౧౧౪
మన్దే -

వితానశబ్దము యజ్ఞమునకును, విస్తారమునకును పేరైనపుడు పు. న. రిక్తమైనదానికి, మందునికిని పేరైనపుడు త్రి. వితన్యత ఇతి వితానం. విగతః తానః అత్రేతి వితానం. తను విస్తారే. విస్తరింపఁబడునది, విస్తారములేనిదియు గనుక వితానము. "వితానో యజ్ఞవిస్తారోల్లోచేషు క్రతుకర్మణి, నృత్తభేదావసరయో" రితి విశ్వప్రకాశః.

* అథ కేతనం కృత్యే కేతా వుపనిమన్త్రణే,

కేతనశబ్దము చేయఁదగినపనికిని, టెక్కెమునకును, బ్రాహ్మణుల నిమంత్రణము చేయుటకును పేరు. కేతం త్యనేనేతి కేతనం. కిత జ్ఞానే. దీనిచేత నెఱుఁగుదురు. టీ. స. అవశ్యకర్తవ్యే—"నివాపాంజలిదానేన కేతనైః శ్రాద్ధకర్మభిః" ధ్వజే—'మీనకేతనః' నిమంత్రణే—"కృతకేతనం బ్రాహ్మణం నాతిక్రామే" దితి.

* వేద స్తత్త్వం తపో బ్రహ్మ బ్రహ్మా విప్రః ప్రజాపతిః. ౧౧౫

బ్రహ్మన్ శబ్దము వేదమునకు, పరమాత్మకు, తపస్సునకును పేరైనపుడు న. బ్రాహ్మణునికిని, బ్రహ్మదేవునికిని పేరైనపుడు పు. బృంహతీతి బ్రహ్మ. నాంతః. బృహ బృహి వృద్ధౌ వృద్ధిఁ బొందునది. "బ్రహ్మచంద్రార్కయో ర్యోగే పుంసి స్యా దృత్విగంతర" ఇతి శేషః.

* ఉత్సాహనేచ హింసాయాం సూచనే చాపి గన్ధనమ్,

గంధనశబ్దము నలుఁగుపెట్టుటకును, హింసకును, ఎఱిఁగించుటకును, అపిశబ్దమువలన ప్రకాశమునకును పేరు. 'ఉత్సాహనే చ హింసాయా' అనుపాఠమునందు ఉత్సాహమునకును, హింసించుటకై కొండెము చెప్పుటకును పేరు. గంధ్యతే అనేనేతి గంధనం. గంధ అర్దనే. దీనిచేత పీడింపఁబడును. "హింసార్థసూచనే హింసోత్సాహనేఽపిచ గంధన" మితి శేషః.

* ఆతఞ్చనం ప్రతీవాప జవ నాప్యాయనార్థకమ్. ౧౧౬

ఆతంచనశబ్దము ప్రతీవాపమునకును, వేగమునకును, తృప్తిచేయుటకును పేరు. ప్రతీవాపమనఁగా కరఁగినబంగారము మొదలైనవి ద్రవ్యాంతరముతోఁగూర్చి పాడిసేయుటకు పేరని కొందఱు. పెట్టినదానిని మరలఁదీయుటకు పేరని కొందఱు. పాలలో తోడుపెట్టుట యని కొందఱు. ఆసమన్తా త్తంచనం ఆతంచనం. తంచు గతౌ. అంతట వ్యాపించుట.

* వ్యఞ్జనం లాఞ్ఛన శ్మశ్రునిష్ఠానావయవే ష్వపి,

వ్యంజనశబ్దము గుఱుతునకును, గడ్డము మీసాలకును, తిమ్మనమునకును, స్త్రీపురుషుల గుహ్యావయవములకును, అపిశబ్దముచేత కకారాదివర్ణములకును పేరు. వ్యజ్యతే అనేనేతి వ్యంజనం. అంజూ వ్యక్తిమ్లక్షణకాంతిగతిషు. దీనిచేత ప్రకటముగాఁ జేయఁబడును. "వ్యంజనం కాదిహాంతే స్యా" దితి శేషః.

* స్యా త్కౌలీనం లోకవాదే యుద్ధే పశ్వహిపక్షిణామ్. ౧౧౭

కౌలీనశబ్దము లోకాపవాదమునకు, పశు సర్ప పక్షులయొక్కయుద్ధమునకును పేరు. కులే భవం కౌలీనం-కులమందుఁ బుట్టినది. టీ. స. నిందితః పురుషో నమితముఖత్వేన కౌ భూమౌ లీన ఇవ భవతీతి కులీనః; తస్యేదం కౌలీనం. "కౌలీనం స్యా త్కులీనత్వే గుహ్యే జన్యే కుకర్మణి, కౌలేయక విహంగాహిపశూనాం సంగరేఽపిచ" ఇతి ప్రతాపః.

* స్యా దుద్యానం నిస్సరణే వనభేదే ప్రయోజనే,

ఉద్యానశబ్దము గృహాదులనుండి వెడలుటకును, శృంగారపుఁదోఁటకును, ప్రయోజనమునకును పేరు. ఉద్గతం యానం, ఉద్యాంత్యేతదితి చ ఉద్యానం. యా ప్రాపణే. పోవుట గనుకను, దీనిఁగూర్చి పోదురు గనుకను ఉద్యానము.

* అవకాశే స్థితౌ స్థానమ్-

స్థానశబ్దము తావునకును, ఉనికిపట్టునకును పేరు. తిష్ఠంత్యస్మిన్, స్థితిశ్చ స్థానం. ష్ఠా గతినివృత్తౌ. దీనియందుందురు గనుకను, ఉండుట గనుకను స్థానము. "స్థానం స్యాద్యుద్ధనృత్తార్థే సాదృశ్యే సన్నివేశన" ఇతి శేషః.

* క్రీడాదావపి దేవనమ్. ౧౧౮

దేవనశబ్దము క్రీడకు, ఆదిశబ్దమువలన విజిగీషా వ్యవహార ద్యుతి స్తుతి మోద మద స్వప్న కాంతిగతులకును, అపిశబ్దమువలన విలాస

మునకును, జూదమునకును పేరు. దీవ్యతి ర్దేవనం. క్రీడించుట మొదలైనది దేవనము.

* ఉత్థానం పౌరుషే తన్త్రే సంనివిష్టోద్గమేఽపిచ,

ఉత్థానశబ్దము ఉద్యోగమునకును, సైన్యమునకును, కూర్చున్నవాఁడు లేచుటకును, అపిశబ్దమువలన మలోత్సర్గమునకును, చైత్యాదిగృహవాస్త్వంతరమునకును పేరు. ఉద్గతం స్థానం, ఉత్ స్థీయతే అనేనేతిచ ఉత్థానం. ష్ఠా గతినివృత్తౌ. ఉద్యోగించుటయు, దీనిచేత నుద్యోగింతురు గనుకను ఉత్థానము. టీ.స.ఊర్ధ్వవిస్తృతదోర్గపాణిపురుషప్రమాణమత్ర పౌరుషశబ్దేన వివక్షితం. యథా—'సప్తోత్థాన మిదం హర్మ్యశ్రీమాస్తరక్షితావృత' మితి క్షేమేంద్రః. సైన్యే—ఉత్థానసంపన్నో రాజేతి. "మలోత్సర్జన ఉత్థానం హర్షోద్యోగ సమాప్తిషి"ష్వితి శేషః.

* వ్యుత్థానం ప్రతిరోధే చ విరోధాచరణేఽపిచ. ౧౧౯

వ్యుత్థానశబ్దము అడ్డపెట్టుటకును, ప్రతికూలము చేయుటకును, అపిశబ్దమువలన సమాధిమానుటకును పేరు. విరుద్ధ ముత్థాన మత్రేతి వ్యుత్థానం - దీనియందు విరుద్ధమైన యుద్యోగము గలదు.

* మారణే మృతసంస్కారే గతౌ ద్రవ్యేఽర్థదాపనే,
నివర్తనోపకరణానుప్రజ్యాసు చ సాధనమ్. ౧౨౦

సాధనశబ్దము వధించుటకును, మృతిని సంస్కరించుటకును, గమనమునకును, ధనమునకును, అప్పుపుచ్చుకొన్నయర్థము నిప్పించుటకును, ప్రయోజనమును సాధించుట కుపయుక్తమైన పదార్థమునకును, వెంటఁబోవుటకును, చకారమువలన లింగకరణమేఢ్రసైన్యాదులకును పేరు. సాధ్యతే అనేనేతి సాధనం. రాధసాధ సంసిద్ధౌ. దీనిచేత సాధింపఁబడును. "సాధనంకరణేలింగసైన్యయోర్మేహనేఽపిచ" ఇతి శేషః. టీ. స. మారణే మృతసంస్కార ఇత్యత్ర అకారప్రశ్లేషేణచ్ఛేదంకృత్వా అమృతస్యవత్సనాభ్యాదేర్విషస్య నిర్విషీకరణరూపే సంస్కార ఇతికశ్చి ద్వ్యాచష్ట.

* నిర్యాతనం వైరశుద్ధౌ దానే న్యాసార్పణేఽపిచ,

నిర్యాతనశబ్దము పగ సాధించుటకును, దానమునకును, దాఁచఁబెట్టినసొమ్మును తిరుగ నిచ్చుటకును, అపిశబ్దమువలన అప్పుతీర్చుట మొదలైనదానికిని పేరు, నిశ్శేషేణ యాతనం నిర్యాతనం. యతీ

ప్రయత్నే. నిశ్శేషముగాఁ దీర్చుట.

* వ్యసనం విపది భ్రంశే దోషే కామజకోపజే. ౧౨౧

వ్యసనశబ్దము ఆపదకును, పడుటకును, కామక్రోధములవలనఁ బుట్టినస్త్రీద్యూతాది సప్తవ్యసనములకును పేరు.వ్యస్యతే శ్రేయోమార్గాత్పురిచ్యావ్యతే పురుషోఽనేనేతి వ్యసనం. అసు క్షేపణే. దీనిచేత పురుషుఁడు శ్రేయోమార్గమునుండి తొలఁగఁ ద్రోయఁబడును.

* పక్ష్మాక్షిలోమ్ని కింజల్కే తన్త్వాద్యంశేఽప్యణీయసి,

పక్ష్మశబ్దము ఱెప్పవెండ్రుకలకును, ఆకరుపువ్వులకును, నూలు మొదలయినదాని సన్నపుతునుకలకును, అపిశబ్దమువలన పక్షులతుప్పుడునకును పేరు.పక్ష్యత ఇతి పక్ష్మ. న. న.పక్ష పరిగ్రహే.పరిగ్రహింపఁబడునది.

* తిథిభేదే క్షణే పర్వ-

పర్వశబ్దము పున్నమ మొదలయిన పర్వతిథులకును, ఉత్సవమునకును పేరు. మఱియును పున్నమపాడ్యమిసంధికిని, కనుపునకును, ప్రస్తావమునకును పేరు. పర్వతీతి పర్వ. న.న.పర్వ పూరణే. పూరించునది. టీ. స. తిథిభేద స్తిథివిశేషః "చతుర్దశ్యష్టమీచైవ పూర్ణిమాచ కుహూస్తథా, పర్వాణ్యేతాని రాజేంద్ర రవిసంక్రాంతిరేవ"చేతి. 'దర్శప్రతిపదోస్సంధౌ విషువ త్ప్రభృతావపి, పర్వ స్యా దుత్సవే గ్రంథౌ ప్రస్తావే లక్షణాంతర' ఇతి ప్రతాపః.

* వర్త్మ నేత్రచ్ఛదేఽధ్వని. ౧౨౨

వర్త్మశబ్దము ఱెప్పకును, తెరువునకును పేరు. వర్తయతీతి, వర్తంతేఽస్మిన్నితి చ వర్త్మ. వృతు వర్తనే. వర్తింపఁజేయునది. దీనియందు వర్తింతురు గనుకను వర్త్మము.

* అకారగుహ్యే కౌపీనమ్-

కౌపీనశబ్దము చేయరానిపనికిని, గుహ్యమునకును పేరు. లక్షణచేత గుహ్యచ్ఛాదకమైనవస్త్రమునకును పేరు. కూపం ప్రవేష్టుమర్హతీతి కౌపీనం - కూపమును ప్రవేశింప నర్హమైనది. "కౌపీనం చీరఖండే స్యా" దితి శేషః.

* మైథునం సంగతౌ రతే,

మైథునశబ్దము సంబంధమునకును, సురతమునకును పేరు. మిథు

నస్య కర్మ మైథునం - మిథునముయొక్క క్రియ.

* ప్రధానం పరమాత్మా ధీః-

ప్రధానశబ్దము పరమాత్మకును, ప్రజ్ఞకును, మఱియు ప్రకృతికిని, ప్రధానికిని, ముఖ్యునికిని పేరు. ప్రకర్షేణ దధాతీతి ప్రధానం. డు ధాఞ్ ధారణపోషణయోః. ప్రకర్షముచేత నన్నిటిని ధరించునది. "ప్రధానం ముఖ్య మంత్రిణో" రితి శేషః.

* ప్రజ్ఞానం బుద్ధి చిహ్నయోః. ౧౨౩

ప్రజ్ఞానశబ్దము బుద్ధికిని, గుఱుతునకును పేరు. ప్రకృష్టం జ్ఞానం, ప్రజ్ఞాయతే అనేనేతి చ ప్రజ్ఞానం. జ్ఞా అవబోధనే. ప్రకృష్టమైనజ్ఞానము, దీనిచేత లెస్సగా నెఱుఁగఁబడును గనుకను ప్రజ్ఞానము.

* ప్రసూనం పుష్పఫలయోః-

ప్రసూనశబ్దము పుష్పమునకును, ఫలమునకును పేరు. ప్రసూయత ఇతి ప్రసూనం. షూఞ్ ప్రాణిప్రసవే. పుట్టునది.

* నిధనం కుల నాశయోః,

నిధనశబ్దము కులమునకును, నాశనమునకును పేరు. నియతం ధనమత్రేతి, నిర్గతం ధన మస్మాదితి చ నిధనం - నియతముగా దీనియందు ధనము గలదు గనుకను, దీనివలన ధనము పోవును గనుకను నిధనము. 'సామభక్తౌ తు నిధన' మితి శేషః.

* క్రన్దనే రోద నాహ్వానే-

క్రందనశబ్దము ఏడ్చుటకును, పిలుచుటకును పేరు. క్రందః క్రందనం. క్రది ఆహ్వానే రోదనేచ. ఏడ్చుటయు, పిలుచుటయును క్రందనము.

* వర్ష్మ దేహ ప్రమాణయోః. ౧౨౪

వర్ష్మన్‌శబ్దము దేహమునకును, కొలఁదికిని పేరు. వృష్యతఇతి వర్ష్మ. న. న. వృషు సేచనే. తడుపఁబడునది.

* గృహ దేహ త్విట్ప్రభావా ధామాని-

ధామన్‌శబ్దము గృహమునకును, దేహమునకును, కాంతికిని, ప్రభావమునకును పేరు. దధాతి, ధీయతే చ ధామ. న. న. డు ధాఞ్ ధారణపోషణయోః. ధరించునదియు, ధరింపఁబడునదియును ధామము. "ధామ స్థానే చ జన్మ" నీతి శేషః.

* అథ చతుష్పథే,

సంనివేశే చ సంస్థానమ్-

సంస్థానశబ్దము నాలుగు తెరువులు గూడినదిక్కునకును, సన్నివేశమునకును, చకారమువలన ఆకృతికిని, మరణమునకును పేరు. కొందఱు సన్నివేశ మనఁగా నవయవరచనావిశేషమనియును, కొందఱు ఊరిచుట్టునుండుబయ లనియును జెప్పుదురు. సమ్యక్ తిష్ఠంత్యస్మిన్నితి సంస్థానం. ష్ఠా గతినివృత్తౌ. లెస్సగా దీనియం దుందురు. "సంస్థాన మాకృతౌ మృత్యా" వితి శేషః.

* లక్ష్మ చిహ్న ప్రధానయోః. ౧౨౫

లక్ష్మన్‌శబ్దము చిహ్నమునకును ప్రధానమునకును పేరు. లక్ష్యతే అనేనేతి లక్ష్మ. న. లక్ష దర్శనాంకనయోః. దీనిచేత గుఱుతుపడును గనుకను, కానఁబడునది గనుకను లక్ష్మము.

* ఆచ్ఛాదనే సంపిధాన మపవారణ మిత్యుభే,

ఆచ్ఛాదనశబ్దము వస్త్రమునకును, కప్పుటకును పేరు. ఆచ్ఛాద్యతే అనేనేతి ఆచ్ఛాదనం. ఛద అపవారణే. దీనిచేత కప్పఁబడును కనుకను, కప్పుట గనుకను ఆచ్ఛాదనము.

* ఆరాధనం సాధనే స్యా దవాప్తౌ తోషణేఽపి చ. ౧౨౬

ఆరాధనశబ్దము సిద్ధించుటకును, ప్రాప్తికిని, సంతోషించుటకును పేరు. ఆరాధః ఆరాధనం. రాధ సాధ సంసిద్ధౌ. ఆరాధించుట ఆరాధనము.

* అధిష్ఠానం చక్ర పుర ప్రభా వాధ్యాసనేష్వపి,

అధిష్ఠానశబ్దము బండికంటికిని, పట్టణమునకును, ప్రభావమునకును, ఆక్రమించుటకును పేరు. అధితిష్ఠంత్యత్రేతి అధిష్ఠానం. ష్ఠా గతినివృత్తౌ. దీనియం దుందురు గనుక అధిష్ఠానము.

* రత్నం స్వజాతిశ్రేష్ఠేఽపి-

రత్నశబ్దము స్వజాతియం దుత్కృష్టమైన వస్తువునకును, అపిశబ్దమువలన పచ్చ, కెంపు మొదలయినమణులకును పేరు. రమన్తేఽస్మిన్నితి రత్నం. రము క్రీడాయాం. దీనియందు రమింతురు గనుక రత్నము.

* వనే సలిల కాననే. ౧౨౭

వనశబ్దము నీళ్లకును, అడవికిని పేరు. వన్యత ఇతి వనం. వను యాచనే. అడుగఁబడునది వనము.

* తలినం విరళే స్తోకే-

తలినశబ్దము పలుచనిదానికిని, ఇంచుకంతకును పేరు. విరళమనఁగా నిర్మల మని కొందఱు. "త్రిష్వచ్ఛే తలినం లవే" అని రభసుఁడు. తలతీతి తలినం. త్రి. తల ప్రతిష్ఠాయాం. నిలుకడ గలిగియుండునది.

* వాచ్యలిఙ్గా స్త్వతః పరే,

టీ. స. అత్ర తథాశబ్దస్యాయమర్థః. యథా-పూర్వవాక్యస్థ స్తలినశబ్దో వాచ్యలింగః - తథా నాంతవర్గసమాప్తిపర్యంతాః వక్ష్యమాణా అపి వాచ్యలింగా ఇతి. తథాచ మురారినాటకే—కస్య తలినా తాదృశీ జిహ్వేతి - తలినశబ్ద మెట్లు విశేష్యలింగమో అట్లేఁగుననే ముందుఁ జెప్పఁగల సమానశబ్దము మొదలు నాంతవర్గపర్యంతము లైనశబ్దములు విశేష్య లింగములు.

* సమానా స్సత్స మైకే స్యుః-

సమానశబ్దము సజ్జనునికిని, సదృశమైనదానికిని, ఒకటైనవస్తువునకును పేరు. సహ మానేన వర్తత ఇతి సమానః. మాన పూజాయాం, మాఙ్ మానే. పూజతోడను, కొలఁదితోడను గూడినది.

* పిశునౌ ఖల సూచకౌ. ౧౨౮

పిశునశబ్దము దుర్జనునికిని, కొండెగానికిని పేరు. పిశ్యతీతి పిశునః. శో తనూకరణే. పీడించువాఁడు.

* హీన న్యూనా వూన గర్హ్యౌ-

హీనన్యూనశబ్దములు తక్కువయినదానికిని, నిందింపఁబడినదానికిని పేళ్లు. హీయత ఇతిహీనః. ఓహాక్ త్యాగే. విడువఁబడువాఁడు. నితరాం ఊనయతీతి న్యూనః. ఊన పరిహాణే. మిక్కిలి తక్కువైనవాఁడు.

* వేగి శూరౌ తరస్వినౌ,

తరస్విన్ శబ్దము వేగముగలవానికిని, బలవంతునికిని పేరు. తరః జవో బలం చాస్యాస్తీతి తరస్వీ. న. త్రి. వేగమును బలమును గలవాఁడు.

* అభిపన్నో ఽపరాద్ధో ఽరిగ్రస్త వ్యాపద్గతావపి. ౧౨౯

అభిపన్నశబ్దము అపరాధముఁ జేసినవానికిని, శత్రువుచేత నాక్రమింపఁబడినవానికిని, ఆపదఁ బొందినవానికిని పేరు. అభిపద్యత ఇత్యభిపన్నః. పద్ గతౌ. అపరాధము మొదలయినదానిని బొందినవాఁడు.

పాంతములు

* కలాపో భూషణే బర్హే తూణీరే సంహతావపి,

కలాపశబ్దము భూషణమునకును, నెమిలిపురికిని, అమ్ములపొదికిని, సమూహమునకును పేరు. కలాః ఆప్నోతీతి కలాపః. ఆప్ౢ వ్యాప్తౌ. కళలఁ బొందునది.

* పరిచ్ఛదే పరీవాపః పర్యుప్తౌ సలిలస్థితౌ. ౧౩౦

పరీవాపశబ్దము గుడారము మొదలైనదానికిని, అంతట విత్తులు వెదపెట్టుటకును, నీళ్లు నిలుచుటకును పేరు. కొందఱు పరిచ్ఛద మనఁగా పరివార మనియును, సలిలస్థితి యనఁగా నీళ్లుండుస్థలమనియుఁ జెప్పుదురు. 'పరీవాపః పర్యుప్తౌ; అన్నచోట 'పర్యాప్తౌ' అని పఠించి తృప్తికిని పేరని కొందఱు. పరివపణం పరీవాపః. టువప్ బీజసంతానే. అంతట విత్తులు చల్లుట పరీవాపము. ఉపసర్గవశమున కడమయర్థములు నూహింపఁదగినవి.

* గోధు గ్గోష్ఠపతీ గోపౌ-

గోపశబ్దము గొల్లవానికి, ఆవుల కధిపతియైనవానికిని పేరు. గాః పాతీతి గోపః. పా రక్షణే. ఆవులను రక్షించువాఁడు. "గోపో గ్రామౌఘ గోష్ఠాధికృతయోర్వల్లవే నృపే, గోపయోషాశారిబయో ర్గోపీ గోపాతు రక్షకే" తి ప్రతాపః.

* హర విష్ణూ వృషాకపీ,

వృషాకపిశబ్దము శివునకును, విష్ణువునకును పేరు. ప. అగ్నికి, ఇంద్రునికిని పేరు. వృషేణ ధర్మేణ అకంతి యాంతీతి వృషాకాః ధర్మశీలాః, తాన్ పాతీతి వృషాకపిః. పు. అక కుటిలాయాం గతౌ. పా రక్షణే. ధర్మముచేత చరించువారు వృషాకులు; వారిని రక్షించువాఁడు.

* బాష్ప మూష్మాశ్రు-

బాష్పశబ్దము ఆవిరికిని, కన్నీళ్లకును పేరు. వాయతి=శోషయతి, వాతి=స్రవతి చ బాష్పః. ఓవై శోషణే, వా గతిగంధనయోః. వబయోరభేదః. శోషింపఁజేయునదియు, జాఱునదియును బాష్పము.

* కశిపు స్త్వన్న మాచ్ఛాదనం ద్వయమ్. ౧౩౧

కశిపుశబ్దము అన్నము, వస్త్రము ఈరెంటికిని ఏకోక్తిచేఁ గాని ప్రత్యేకముగాఁ గాని పేరు. "ఏకోక్త్యా కశిపూ భక్తాచ్ఛాదనే ద్వే పృథక్కృతే" అని రభసుఁడు. కశ్యత ఇతి కశిపుః. పు. కశ గతి శాతనయోః. పొందఁబడునది కశిపువు.

* తల్పం శయ్యాట్ట దారేషు-

తల్పశబ్దము పానుపునకును, అట్టళ్లకును, భార్యకును పేరు. తలన్త్యత్రేతి తల్పం. తల ప్రతిష్ఠాయాం. దీనియందుందురు. తల్పశబ్దము రూపభేదమున నపుంసకము. "యయు స్నుషుస్సవస్తల్పాన్ భీమై ర్వచన కర్మభిః" అను భట్టిప్రయోగమువలనఁ బుంలింగమును గలదు.

* స్తమ్బేఽపి విటపోఽస్త్రియామ్,

విటపశబ్దము కసవుగంటకును, అపిశబ్దమువలన చిగురునకును, కొమ్మకును పేరు. వటతి వేష్టత ఇతి విటపః. వట వేష్టనే. చుట్టుకొనియుండునది. "వృక్షస్కన్ధోర్ధ్వశాఖాయాం తృణగుత్సే ద్రువిస్తృతౌ, పల్లవే విటముఖ్యే చ విటపః పుంనపుంసక" ఇతి ప్రతాపః.

* ప్రాప్తరూప సురూపాభిరూపా బుధ మనోజ్ఞయోః. ౧౩౨
భేద్యలిఙ్గా అమీ-

ప్రాప్తరూప సురూపాభిరూపశబ్దములు మూఁడును పండితునికి, ఒప్పువానికిని పేరు. ప్రాప్తం రూపం యస్య ప్రాప్తరూపః, శోభనం రూపం యస్య సురూపః, అభిమతం రూపం యస్య అభిరూపః. మంచి రూపము గలవాఁడు ప్రాప్తరూపుఁడు, సురూపుఁడు, అభిరూపుఁడును. ఈ 3 శబ్దములును విశేష్యనిఘ్నములు.

* కూర్మీ వీణాభేదశ్చ కచ్ఛపీ,

కచ్ఛపీశబ్దము ఆఁడుతాఁబేటికిని, సరస్వతివీణకును పేరు. కచ్ఛం పాతీతి కచ్ఛపీ. సీ. పా రక్షణే. జలప్రాయభూమిని పాలించునది.

ఫాంతములు

* రవర్ణే పుంసి రేఫ స్స్యా త్కుత్సితే వాచ్యలిఙ్గకః. ౧౩౩

రేఫశబ్దము రవర్ణమందు వర్తించునప్పుడు పు. కుత్సితునందు వర్తించునప్పుడు త్రి. రిఫ్యతే రిఫతివా రేఫః. రిఫహింసాయాం. హింసింపఁబడునది, హింసించునది. (అధికపాఠము)

బాంతములు

* అన్తరాభవసత్త్వేఽశ్వే గన్ధర్వో దివ్యగాయనే,

గంధర్వశబ్దము అంతరపిశాచమునకును, గుఱ్ఱమునకును, దేవలోకమందు పాడునట్టి విశ్వావసువు మొదలయినవారికిని పేరు. గంధమర్వతీతి గంధర్వః. అర్వపర్వగతౌ. గంధమును బొందును గనుక గంధర్వము, గంధర్వుఁడును.

* కమ్బు ర్నావలయే శఙ్ఖే-

కంబుశబ్దము కడియమునకును, శంఖమునకును పేరు. కామ్యత ఇతి కంబుః. పు. కము కాంతౌ. కాంక్షింపఁబడునది.

* ద్విజిహ్వౌ సర్ప సూచకౌ. ౧౩౪

ద్విజిహ్వశబ్దము సర్పమునకును, కొండెగానికిని పేరు. ద్వేజిహ్వే అస్యేతి ద్విజిహ్వః. రెండునాలుకలు గలిగిన (వాఁడు) ది.

* పూర్వోఽన్యలిఙ్గః ప్రాగాహ పుంబహుత్వేఽపి పూర్వజాన్,

పూర్వశబ్దము పూర్వదిక్కున నుండువస్తువునకు పేరైనపుడు విశేష్యలింగము. 'పూర్వోగ్రామః', 'పూర్వంధనం', 'పూర్వా నదీ' అని. పూర్వులైన పితృపితామహాదులకు పేరైనపుడు పుంలింగ బహువచనమందు వర్తించును. 'పూర్వేవదంతి', 'పూర్వైః కృతం' అని. పూర్వతీతి పూర్వః. పర్వ పుర్వ పూరణే. పూరించునది. గంధర్వాదిశబ్దములు 'వబయో రభేదః' అను న్యాయముచేత నీబాంతమందుఁ జెప్పఁబడినవి.

భాంతములు

* కుమ్భౌ ఘటేభమూర్ధాంశౌ-

కుంభశబ్దము కడవకును, ఏనుఁగుకుంభస్థలమునకును పేరు. కుంభతీతి కుంభః. కుభి ఆచ్ఛాదనే. కప్పియుండునది. "కుంభస్స్యా త్కుంభకర్ణస్య పుత్రే వారాంగనాపతౌ, రాశిభేదే మానభేదే గుగ్గులు త్రివృతోరపి, కుంభీతు పాటలా వారిపర్ణీ పితరకట్ఫలే" ఇతి శేషః.

* డిమ్భౌతు శిశు బాలిశౌ. ౧౩౫

డింభశబ్దము శిశువునకును, మూర్ఖునికిని పేరు. డయతే డింభః. డీఙ్ విహాయసా గతౌ. ఎగురువాఁడు.

* స్తమ్భౌ స్థూణా జడీభావౌ-

స్తంభశబ్దము కంబమునకును, మ్రాను పడియుండుటకును పేరు. స్తభ్నాతి గృహం చేష్టితం చేతి స్తంభః. స్తంభు రోధనే. గృహమును వ్యాపారమును నడ్డగించునది.

* శంభూ బ్రహ్మ త్రిలోచనౌ,

శంభుశబ్దము బ్రహ్మకును, శివునికిని పేరు. శం సుఖం భవ త్యస్మా దితి శంభుః. భూ సత్తాయాం. ఇతనివలన సుఖము గలుగును. టీ. స. విష్ణావపి శంభుశబ్ద ఇతి చంద్రః.

* కుక్షి భ్రూణార్భకా గర్భాః-

గర్భశబ్దము కడుపునకు, కడుపులోనిశిశువునకును, బాలునికిని పేరు. గిరతీతి గర్భః. గౄ నిగరణే. మ్రింగునది. "అంతర్భవేచ గర్భస్సాన్య త్సంధౌ పవనసంకట" ఇతి శేషః.

* విస్రమ్భః ప్రణయేఽపిచ. ౧౩౬

విస్రంభశబ్దము పరిచయమునకును, అపిశబ్దమువలన క్రీడకును, విశ్వాసమునకును పేరు. విస్రంభంత్యనేన విస్రంభనం చ, విస్రంభః. స్రంభు విశ్వాసే. దీనిచేత విశ్వసింతురు, విశ్వసించుటయు విస్రంభము. విస్రంభః కేళికలహే విశ్వాసేఽపిచ హింసనే' ఇతి శేషః.

* స్యా ద్భేర్యాం దున్దుభిః పుంసి స్యా దక్షే దున్దుభిః స్త్రియామ్,

దుందుభిశబ్దము భేరికి పేరైనపుడు పు. పాచికలయందలి ఇత్తిగకు పేరైనపుడు స్త్రీ. 'ద్వైతేనాదుందుభిర్భేర్యాం స్త్ర్యక్షేబిందుత్రికద్వయే' అని రభసుఁడు చెప్పినాఁడు గనుక పాచికలకే పేరని కొందఱు. 'దుందు' ఇతి భాషతే దుందుభిః. భాష వ్యక్తాయాం వాచి. 'దుందు' అని పలుకునది. టీ. స. అక్షే యథా—"దుందుభ్యా కిల కింతయా పతితయా యత్ ద్రౌపదీహారితా" ఇతి.

* స్యా న్మహారజనే క్లీబం కుసుమ్భం కరకే పుమాన్. ౧౩౭

కుసుంభశబ్దము కుసుమపువ్వునకు పేరైనపుడు న. కమండలువునకు పేరైనపుడు పు. కుస్యతీతికుసుంభః. కుస శ్లేషణే. కూడియుండునది.

* క్షత్త్రియేఽపిచ నాభి ర్నా-

నాభిశబ్దము క్షత్త్రియునికిని, అపిశబ్దమువలనఁ విజిగీషుఁ డైన రాజునకును పేరైనపుడు పు. ప్రాణ్యంగమునకు పేరైనపుడు ప్స. బండి

కంటి నడిమికిని, ప్రధానమునకును, కస్తూరికిని పేరైనపుడు స్త్రీ. నహ్యత ఇతి నాభిః. ణహ బంధనే. కట్టఁబడునది. "ముఖ్యరాట్ క్షత్త్రియో ర్నాభిః పుంసి ప్రాణ్యంగకే ద్వయోః, చక్రమధ్యే ప్రధానే చ స్త్రియాం కస్తూరికామదే" ఇతి రభసః.

* సురభి ర్గవి చ స్త్రియామ్,

సురభిశబ్దము ఆవునకు పేరగునపుడు స్త్రీ. చకారమువలన వసంత ఋతువునకు పేరైనపుడు పు. మంచి పరిమళము గలిగినదానికిని, మనోహరమైనదానికిని పేరైనపుడు త్రి. కామధేనువునకు పేరైనపుడు స్త్రీ. సుష్ఠు రభత ఇతి సురభిః. రభ రాభస్యే. మిక్కిలి వేగిరపడునది. "సురభి ర్నా జాతిఫలే వసంతే చంపకద్రుమే, సల్లక్యాం స్త్రీ మాతృభేదే మనోజ్ఞేతు విశేష్యవ" దితి శేషః.

* సభా సంసది సభ్యేచ.

సభాశబ్దము ఆస్థానమునకును, సజ్జనునికిని, చకారమువలన సమూహమునకును, శాలకును, ద్యూతమునకును పేరు. సహ భాంత్యస్యామితి సభా. భా దీప్తౌ. దీనియందుఁగూడి ప్రకాశింతురు. లక్షణచేత సభయందుండువానికిని పేరు. "సభా దురోదరేఽపిస్యాత్ సమూహేభాన్వితే త్రి"ష్వితి శేషః.

* త్రి ష్వధ్యక్షేఽపి వల్లభః. ౧౩౮

వల్లభశబ్దము అధ్యక్షునికిని, అపిశబ్దమువలన ప్రియమైనదానికిని పేరు. వల్లతీతివల్లభః త్రి. వల్ల ప్రీతౌ. సౌత్రోఽయం ధాతుః. ప్రియము నుజేయునది. "వల్లభస్తు ప్రధానాశ్వ" ఇతి శేషః.

మాంతములు

* కిరణ ప్రగ్రహౌ రశ్మీ-

రశ్మిశబ్దము కిరణమునకును, పగ్గమునకును పేరు. అశ్నుత ఇతి రశ్మిః. పు. అశూ వ్యాప్తౌ. వ్యాపించునది.

* కపి భేకౌ ప్లవంగమౌ,

ప్లవంగమశబ్దము కోఁతికిని, కప్పకును పేరు. ప్లవేన గచ్ఛతీతి ప్లవంగమః. గమ్లృ గతౌ. దాఁటులచేతఁ బోవునది.

* ఇచ్ఛా మనోభవౌ కామౌ-

కామశబ్దము ఇచ్ఛకును, మన్మథునికి పేరు. మిక్కిలి యనెడు నర్థమున న. కామయతే కామనా చ కామః. కము కాంతౌ. కామింపఁ జేయువాఁడు కామించుటయు, కామము. "కామః కామ్యే త్రిషు స్మృతః, రేతో నికామయోః క్లీబ" మితి శేషః.

* శౌర్యోద్యోగౌ పరాక్రమౌ. ౧౩౯

పరాక్రమశబ్దము సామర్థ్యమునకును, ఉద్యోగమునకును పేరు. పరాక్రమ్యతే అనేనేతి పరాక్రమః. క్రము పాదవిక్షేపే. దీనిచేత మిక్కిలి పరాక్రమింపఁబడును.

* ధర్మాః పుణ్య యమ న్యాయ స్వభా వాచార సోమపాః,

ధర్మశబ్దము పుణ్యమునకును, యమునికిని, నీతికిని, స్వభావమునకును, ఆచారమునకును, సోమయాజికిని పేరు. సోమపాశబ్దము యజ్ఞమునకును పేరని కొందఱు. ధరతీతి ధర్మః. ధృఞ్ ధారణే. ధరించునది. "ధర్మః పుణ్యే యమే న్యాయే స్వభావాచారయోః క్రతౌ, ఉపమాయాం మహింసాయాం కార్ముకే చ నిగద్యత" ఇతి విశ్వప్రకాశః.

* ఉపాయపూర్వ ఆరమ్భ ఉపధాచా ప్యుపక్రమః. ౧౪౦

ఉపక్రమశబ్దము ఉపాయము నెఱిఁగి ప్రారంభించుటకును, అమాత్యాదులఁ బరీక్షించుటకును, అపిశబ్దమువలన నిది మొదలనిచెప్పుటకును పేరు. ఎట్లనిన—'నందోపక్రమణం ద్రోణం' అని. ఉపక్రమణ ముపక్రమః. క్రము పాదవిక్షేపే. ఉపక్రమించుట యుపక్రమము. "ఉపక్రమస్తు ప్రారంభే చికిత్సాయాం చ విక్రమ" ఇతి శేషః.

* వణిక్పథః పురం వేదో నిగమో-

నిగమశబ్దము అంగడిపీథికిని, పట్టణమునకును, వేదమునకును పేరు. నియతం గమ్యత ఇతి నిగమః. గమ్ౢ గతౌ. నియతముగాఁ బొందఁబడునది.

* నాగరో వణిక్,

నైగమా ద్వౌ-

నైగమశబ్దము పట్టణమందున్నవానికిని, వర్తకునికిని, ప్రత్యేకముగాఁగాని, ఏకముగాఁగాని పేరు. నిగమే భవో నైగమః - పట్టణమందును, అంగడియందును నుండువాఁడు నైగముఁడు.

* బలే రామో నీల చారు సితే త్రిషు. ౧౪౧

రామశబ్దము బలభద్రునికి పేరైనపుడు పు. నల్లనిదానికిని, అందమైనదానికిని, తెల్లనిదానికిని పేరైనపుడు త్రి. రమయతీతి రామః. రము క్రీడాయాం. రమింపఁజేయు(నది) వాఁడు.

* శాబ్దాదిపూర్వో బృన్దేఽపి గ్రామః-

గ్రామశబ్దము 'శబ్దము, అనుశబ్దము, మొదలయినశబ్దములు పూర్వమందుఁ గలదై నప్పుడు సమూహమునకుపేరు. ఎట్లనిన—'శబ్దగ్రామః, గుణగ్రామః' అని వరుసగా ఈరెంటికిని 'శబ్దములసమూహము', 'గుణములసమూహము' అని యర్థము. అపిశబ్దమువలన ఊరికిని, స్వరసమూహమునకును పేరు. గ్రస్యతఇతి గ్రామః. గ్రసు అదనే.అనుభవింపఁబడునది.

* క్రాంతౌ చ విక్రమః,

విక్రమశబ్దము ఆక్రమణమునకును, చకారమువలన పరాక్రమమునకును పేరు. విక్రమణం విక్రమః. క్రము పాదవిక్షేపే. విక్రమించుట.

* స్తోమః స్తోత్రేఽధ్వరే బృన్దే-

స్తోమశబ్దము స్తోత్రమునకును, యాగమునకును, గుంపునకును పేరు. స్తూయత ఇతి స్తోమః. ష్టుఞ్ స్తుతౌ. పొగడఁబడునది.

* జిహ్మస్తు కుటిలేఽలసే. ౧౪౨

జిహ్మశబ్దము వంకరయైనదానికిని, మందమైనదానికిని పేరు. జహాతీతి జిహ్మః. ఓ హాక్ త్యాగే. విడువఁబడునది.

* గుల్మా రుక్ స్తమ్బ సేనాశ్చ-

గుల్మశబ్దము వ్యాధిభేదమునకును, పొదకును, సేనాభేదమునకును, చకారమువలన ఉక్కళము మొదలయినదానికిని పేరు.

* జామి స్స్వసృ కులస్త్రియోః,

జామిశబ్దము తోఁడఁబుట్టినయామెకును, కులస్త్రీకిని పేరు. జము అదనే. సొమ్ముఁ దినునది. పా. యామిః. 'ప్రహారే తీతి జామిః. సీ. జము అదనే. సొమ్ముఁ దినునది. పా. యామిః. 'ప్రహారే' అని యకారాదుల సంయమే యామో యామిస్స్వసృకులస్త్రియోః' అని యకారాదుల యందు రభసుఁడు. 'జిహ్మస్తు కుటిలే మందే జామి స్స్వసృ కుల స్త్రియోః' అని జకారాదులయం దజయుఁడు. 'స్యాజ్జామ్యవ్యయ

మాలస్యే' ఇతి శేషః.

* క్షితి క్షాన్త్యోః క్షమా యుక్తేక్షమం శక్తే హితే త్రిషు. ౧౪౩

క్షమాశబ్దము భూమికిని, ఓర్పునకును పేరగునపుడు స్త్రీ. ఉచితమునకు పేరగునపుడు మకారాంతమైన యవ్యయ మని కొందఱు. సమర్థునికిని, హితునికిని పేరగునపుడు త్రి. క్షమతే, క్షామ్యతిశ్చ క్షమా. క్షమూష్ సహనే. ఓర్చునది, ఓర్చువాఁడు, ఓర్చుట.

* త్రిషు శ్యామౌ హరి త్కృష్ణౌ శ్యామా స్యా చ్ఛారిబా నిశా,

శ్యామశబ్దము పచ్చనిదానికిని, నల్లనిదానికిని పేరగునపుడు త్రి. సుగంధపాలకును, రాత్రికిని పేరగునపుడు స్త్రీ. శ్యాయత ఇతి శ్యామః, శ్యామా చ. శ్యైజ్ గతౌ. వ్యాపించునది. 'శ్యామః ప్రయాగ న్యగ్రోధే ఘనే వృద్ధే చ దారకే, అప్రసూతాంగనాయాం స్త్రీ తథా సోమలతౌషధౌ, కృష్ణాప్రియంగ్వో ర్గుంద్రాయాం నీలీ త్రివృతయోరపి, శ్యామం మరీచే లవణ' ఇతి శేషః.

* లలామం పుచ్ఛ పుణ్డ్రాశ్వభూషా ప్రాధాన్య కేతుషు. ౧౪౪

లలామశబ్దము తోఁకకును, తిలకమునకును, అశ్వభూషణమునకును, ప్రాధాన్యమునకును, టెక్కెమునకును పేరు. 'అశ్వభూషా' యను చోట గుఱ్ఱమునకును, భూషణమునకును ప్రత్యేకముగా పేరనియును, లలామశబ్దము నకారాంతము గల దనియును కొందఱు. 'లలామ చ లలామం చ భూషావాలధివాజిషు, చిహ్నప్రభావపుండ్రేషు ప్రధానే ధ్వజశృంగయో' రిత్యజయః 'లలమోఽస్త్రీలలామాపి ప్రభావే పురుషే ధ్వజే, శ్రేష్ఠే భూషాపుచ్ఛశృంగపుండ్ర చిహ్నహయేష్వ' పీతి యాదవప్రకాశః. లలతీతి లలామం. లల విలాసే. ఒప్పునది.

* సూక్ష్మ మధ్యాత్మమపి-

సూక్ష్మశబ్దము పరమాత్మకును, అపిశబ్దమువలన స్వల్పమైనదానికిని పేరు. సూచ్యతఇతి సూక్ష్మం త్రి. సూచింపఁబడునది.

* ఆదౌ ప్రధానే ప్రథమః త్రిషు,

ప్రథమశబ్దము మొదటిదానికిని, శ్రేష్ఠమైనదానికినిపేరు. ప్రథత ఇతి ప్రథమం. ప్రథ ప్రఖ్యానే. ప్రసిద్ధమైనది. ఇదిమొదలు మాంతసమాప్తిపర్యంతము గలశబ్దములు మూఁడులింగములయందు వర్తించును.

* వామౌ వల్గు ప్రతీపౌ ద్వౌ-

వామశబ్దము మనోహరమైనదానికిని, ప్రతికూలమైనదానికిని పేరు. వాయతే వమ్యత ఇతిచ వామః. వా గతిగంధనయోః; టు వము ఉద్గిరణే. పొందఁబడునది; విడువఁబడునదియును గనుక, వామము. "వామః పుంసి హరే క్లీబం ద్రవిణే స్త్రీతు యోషితి, వామీ సృగాలీ బడబా రాసభీ కరభీషుచే"తి శేషః.

* అధమౌ న్యూన కుత్సితౌ. ౧౪౫

అధమశబ్దము తక్కువైనదానికిని, నిందింపఁబడినదానికిని పేరు. అధో భవః అధమః- క్రిందుపడియుండునది.

* జీర్ణం చ పరిభుక్తం చ యాతయామ మిదం ద్వయమ్,

యాతయామశబ్దము చివికినదానికిని, భోగింపఁబడినదానికిని పేరు. యాతాః యామాః కలాంశా అస్య యాతయామం—సారాంశము లేనిది. టీ. స. ప్రహరవాచినా యామశబ్దేన కాలమాత్రం లక్ష్యతే, యాతో యామః కాలోఽస్యేతి యాతయామం.

యాంతములు

* తురంగ గరుడౌ తార్క్ష్యౌ-

తార్క్ష్యశబ్దము గుఱ్ఱమునకును, గరుడునికిని పేరు. తృక్ష స్యాపత్యం పుమాన్ తార్క్ష్యః—తృక్షప్రజాపతి సంతతి తార్క్ష్యము. టీ. స. వేగేన తార్క్ష్యసాదృశ్యా దశ్వోఽపి తార్క్ష్యః. "తార్క్ష్యోఽనూరా వశ్వకర్ణే రథేన తు రసాంజన" ఇతి శేషః.

* నిల యాపచయౌ క్షయౌ. ౧౪౬

క్షయశబ్దము ఇంటికిని, నాశమునకును పేరు. క్షయం త్యస్మిన్ క్షయనం చేతి క్షయః. క్షి నివాసగత్యోః. క్షి క్షయే. దీనియందు నివసింతురు గనుకను, నశించుట గనుకను క్షయము. "క్షయో గతౌ చ హింసాయా" మితి శేషః.

* శ్వశుర్యౌ దేవర స్యాలౌ-

శ్వశుర్యశబ్దము మగనితోఁబుట్టినవానికిని, ఆలితోఁబుట్టినవానికిని పేరు. శ్వశుర స్యాపత్యం శ్వశుర్యః. మామకొడుకు.

* భ్రాతృవ్యౌ భ్రాతృజ ద్విషౌ,

భ్రాతృవ్యశబ్దము తోఁడఁబుట్టినవానికొడుకునకును, శత్రువునకును పేరు. భ్రాతు రపత్యం భ్రాతృవ్యః—తోఁడఁబుట్టినవానికొడుకు భ్రాతృవ్యుఁడు. వీనికి ధననిమిత్తమైన వైరము గలుగును గనుక తత్సామ్యమున శత్రువునందుఁను వర్తించును. టీ. స. 'వ్యన్ సపత్నే' ఇతిసూత్రేణ భ్రాతృశబ్దాత్ ప్రకృతిప్రత్యయసముదాయానపేక్షయా శత్రావభిధేయే వ్యన్ ప్రత్యయే భ్రాతృవ్యశబ్దో నిష్పన్నః. అత్రకశ్చిదాహ—భ్రాతృపుత్రః కదాచి ద్దాయహరత్వేన పితృవ్య మభిభవతి. ఏవమభిభావకత్వసాధర్మ్యాత్ శత్రురపి భ్రాతృవ్య ఇ త్యుచ్యత ఇతి. త దనుపపన్నం. ముఖ్యలాక్షణికయోః స్వరవైలక్షణ్యానుపపత్తేః; లక్షణాసిద్ధేఽర్థే సూత్రారంభ వైయర్థ్యా చ్చేతి.

* పర్జన్యౌ రసద బ్దేన్ద్రౌ-

పర్జన్యశబ్దము ఉఱుముచున్న మేఘమునకును, దేవేంద్రునికిని పేరు. పర్షతీతి పర్జన్యః. పృషు సేచనే. వర్షించును గనుక పర్జన్యుఁడు.

* స్యా దర్యః స్వామి వైశ్యయోః. ౧౪౭

అర్యశబ్దము ప్రభువునకును, వైశ్యునికిని పేరు. అరణీయః అర్యః. ఋ గతౌ. పొందఁదగినవాఁడు.

* తిష్యః పుష్యే కలియుగే

తిష్యశబ్దము పుష్యనక్షత్రమునకును, కలియుగమునకును పేరు. త్వేషతే తిష్యః. త్విష దీప్తౌ. ప్రకాశించునది. "తిష్యా త్వామలకీ స్త్రియా" మితి శేషః.

* పర్యాయోఽవసరే క్రమే,

పర్యాయశబ్దము అవసరమునకును, వరుసకును పేరు. పర్యయనం పర్యాయః. ఇణ్ గతౌ. క్రమముదప్పకవచ్చుట గనుక పర్యాయము. "నిర్యాణే చ ప్రకారే చ పర్యాయ" ఇతి శేషః.

* ప్రత్యయోఽధీన శపథ జ్ఞాన విశ్వాస హేతుషు. ౧౪౮
రన్ధ్రే శబ్దే-

ప్రత్యయశబ్దము అధీనమునకును, శపథమునకును, జ్ఞానమునకును, విశ్వాసమునకును, హేతువునకును, అవకాశమునకును, కృత్తద్ధితలు మొదలైనశబ్దములకును పేరు. అధీనునికి—'రాజప్రత్యయాః ప్రజాః' శపథ

మునకు—'గూఢద్రవ్యాభిశంకాయాం ప్రత్యయ స్తత్ర కీర్తితః' అని స్మృతి. జ్ఞానమునకు—'ప్రత్యక్షః ప్రత్యయః' అని. విశ్వాసమునకు—'న శత్రౌ ప్రత్యయం గచ్ఛేత్', 'మూఢః పరప్రత్యయనేయబుద్ధిః' అని కాళిదాసుఁడు. హేతువునకు 'అపేక్షతే ప్రత్యయ ముత్తమం త్వాం బీజాంకురః ప్రాగుదయా ది వాంభః' అని కాళిదాసుఁడు. అవకాశమునకు 'రిపౌ ప్రత్యయ మాసాద్య ప్రహరేత్' అని. ప్రత్యేతి ప్రతీయతే అనే నేతిచ ప్రత్యయనం చ, ప్రత్యయః. ఇణ్ గతౌ. ఎఱుఁగువాఁడు, దీనిచేత నెఱుఁగఁబడును; ఎఱుఁగుటయు ప్రత్యయము. "ప్రత్యయః పున రాచారే ప్రథనే" ఇతి శేషః.

* అథానుశయో దీర్ఘ ద్వేషానుతాపయోః,

అనుశయశబ్దము దీర్ఘద్వేషమునకును, పశ్చాత్తాపమునకును పేరు. అను శేత ఇ త్యనుశయః. అనుస్యూతమై వచ్చినది, అనుతపించుటయు అనుశయము.

* స్థూలోచ్చయ స్త్వసాకల్యే గజానాం మధ్యమే గతే. ౧౪౯

స్థూలోచ్చయశబ్దము సంపూర్ణము గాకుండుటకును, మిక్కిలి తీవ్రమును మందమునుగాని యేనుఁగులయొక్క గమనమునకును పేరు. స్థూలస్య ప్రధానభాగస్య ఉచ్చయ స్సంగ్రహోఽస్యేతి స్థూలోచ్చయః- ప్రధానభాగముయొక్క సంగ్రహము గలిగినది. "స్థూలోచ్చయో గండోపలో మత" ఇతి శేషః.

* సమయా శ్శపథాచార కాల సిద్ధాన్త సంవిదః,

సమయశబ్దము శపథమునకును, ఆచారమునకును, కాలమునకును, సిద్ధాంతమునకును, జ్ఞానమునకును పేరు. ఇంకను సంకేతమునకు, అవసరమునకు, నియమమునకును పేరు. సమ్యక్ ఈయతే అనేనేతి సమయః. ఇణ్ గతౌ. దీనిచేత నెఱుఁగఁబడును గనుక సమయము. "సంకేతే సమయః ప్రోక్తో నియమేఽవసరేఽపిచ" ఇతి శేషః.

* వ్యసనా న్యశుభం దైవం విపది త్యనయా స్త్రయః. ౧౫౦

అనయశబ్దము ద్యూతము మొదలైనవ్యసనములకును, పూర్వమందుఁ జేసినయశుభకర్మమునకును, ఆపదకును పేరు. న విద్యతే నయోఽత్రేతి; అయో న భవతీతి చ అనయః - నీతి లేనిది; శుభావహావిధి

గానిదియు అనయము.

* అత్యయోఽతిక్రమే కృచ్ఛ్రే దోషే దణ్డేపి-

అత్యయశబ్దము ఉల్లంఘించుటకును, దుఃఖమునకును, దోషమునకును, దండించుటకును, అపిశబ్దమువలన నాశమునకును పేరు. అత్యయనం, అయ మతిక్రాంతశ్చ అత్యయః. ఇణ్ గతౌ. అతిక్రమించుటయు, శుభావహావిధి నతిక్రమించినదియు అత్యయము. "వినాశేఽప్యత్యయః ప్రోక్త" ఇతి శేషః.

* అథాపది,

యుద్ధాయత్యో స్సంపరాయః.

సంపరాయశబ్దము ఆపదకును, యుద్ధమునకును, భవిష్యత్కాలమునకును పేరు. సమంతా త్పరాయం త్యత్రేతి సంపరాయః. ఇణ్ గతౌ. అంతట దీనియందు మృతు లౌదురు. "సంపరాయః స్మృతో యుద్ధే విపదు త్తరకాలయో" రితి త్యజయః. పా. సాంపరాయః.

* పూజ్యస్తు శ్వశురేఽపి చ. ౧౫౧

పూజ్యశబ్దము మామకును, అపిశబ్దమువలన పూజార్హు లయిన పెద్దలకును పేరు. పూజ్యత్వము గలిగినను, "సర్వస్యైవహి దానస్య గ్రహీతా గురు రుచ్యతే, కన్యాయాశ్చైవ విద్యాయాః ప్రదాతా గురురుచ్యతే" అను స్మృతివలన విశేషముగా పూజ్యతముఁడు గనుక ప్రత్యేకముగాఁ జెప్పినాఁడు. పూజనీయః పూజ్యః. పూజ పూజాయాం. పూజింపఁదగినవాఁడు.

* పశ్చాదవస్థాయిబలం సమవాయశ్చ సన్నయౌ,

సన్నయశబ్దము సేనవెనుకనుండు దుముదారిపోఁజునకును, సమూహమునకును, చకారమువలన సంబంధమునకును పేరు. సమ్యక్ నీయత ఇతి సన్నయః. ణీఞ్ ప్రాపణే. లెస్సగాఁ గొనిపోఁబడునది.

* సంఘాతే సన్నివేశే చ సంస్త్యాయః-

సంస్త్యాయశబ్దము సమూహమునకును, ఊరిచుట్టునుండుబయలునకును, ప. అవయవసంస్థానవిశేషమునకును, చకారమువలన గృహమునకును పేరు. సం స్త్యయనం, సంస్త్యాయంత్యస్మిన్నితి చ సంస్త్యాయః-కూడుటయు, దీనియందు కూడియుందురు గనుకను సంస్త్యాయము.

* ప్రయాణ స్త్వమీ. ౧౫౨

విస్రమ్భ యాచ్ఞా ప్రేమాణో-

ప్రణయశబ్దము విస్రంభమునకును, అడుగుటకును, ప్రేమకును పేరు. విస్రంభమనఁగా విశ్వాస మని కొందఱు; పరిచయమని కొందఱు. ప్రకర్షేణనీయతఇతి ప్రణయః.ణీఞ్ ప్రాపణే.ప్రకర్షముచేత పొందఁబడునది.

* విరోధేఽపి సముచ్ఛ్రియః,

సముచ్ఛ్రియశబ్దము వైరమునకును, అపిశబ్దమువలన పొడవునకును పేరు. సముల్లంఘ్య శ్రయణం, ఊర్ధ్వశ్రయణం చ సముచ్ఛ్రియః. శ్రిఞ్ సేవాయాం. ఉల్లంఘించి ఆశ్రయించుటయును, ఊర్ధ్వముగా నాశ్రయించుటయును సముచ్ఛ్రియము. "సముచ్ఛ్రియ స్సాన్ద్రదున్నత్యా మూర్ధ్వాశ్రయణ ఏవచ" ఇతి శేషః.

* విషయో యస్య యో జ్ఞాత స్తత్ర శబ్దాదికేష్వపి. ౧౫౩

విషయశబ్దము ఎవ్వనిచేత నెయ్యది నిత్యము పరిచయము సేయఁబడునో దానికిని, శబ్దస్పర్శరూపరసగంధాదులకును, అపిశబ్దమువలన దేశమునకును పేరు. వి షినోతి బధ్నాతీతి విషయః. షిఞ్ బంధనే. బంధించునది. "విషయస్స్యాదింద్రియార్థే దేశే జనపదేఽపిచ, గోచరే చ ప్రబంధాదే ర్యస్య జ్ఞాతిశ్చ తస్యచ" ఇతి విశ్వప్రకాశః

* నిర్యాసేఽపి కషాయోస్త్రీ-

కషాయశబ్దము కషాయమునకును, అపిశబ్దమువలన ఒగరునకును, అంగరాగమునకును, పరిమళించుదానికిని, కారమునకును పేరు. "రసభేదేచాంగరాగే నిర్యాసేచ విలేపనే, కషాయోఽస్త్రీ త్రిలింగస్తు సురభౌ రూషితేఽపిచ" అని రభసుఁడు. కషతీతి కషాయః. ప్స. కష హింసాయాం. పీడించునది. "కషాయస్తు వరే నస్త్రీ నిర్యాసే రంజకాశ్మని, సురభౌ వపటౌ రాగే భావనాయాం చ విప్లవే" ఇతి కేశవః.

* సభాయాం చ ప్రతిశ్రయః,

ప్రతిశ్రయశబ్దము సభకును, చకారమువలన ఉనికిపట్టునకును, గృహమునకును పేరు. "ప్రతిశ్రయ స్సభాయాం స్యా దాశ్రయే మందిరేఽపిచ" అని యజయుఁడు. ప్రతిశ్రయత ఇతి ప్రతిశ్రయః. శ్రిఞ్ సేవాయాం. ఆశ్రయింపఁబడునది.

* ప్రాయో భూ మ్న్యన్తగమనే.

ప్రాయశబ్దము బాహుళ్యమునకును, మరణార్థమై యాహారను మానియుండుటకును పేరు. ఇది సమాసమునం దుత్తరపదమైనచో సదృశార్థమునకును పేరు. ప్రైతీతి ప్రాయః. ఇణ్ గతౌ. ప్రకృష్టముగాఁ బొందఁబడునది. టీ. స. బాహుళ్యే—ప్రాయేణ ధర్మశీలః అంతగమనం= మరణసంకల్పః. తత్ర-"ప్రాయోపవేశనమతిర్నృపతిర్బభూవ" ఇతి రఘువంశే. సదృశార్థే—మూర్ఖప్రాయః. "ప్రాయో వయసి బాహుళ్యే తుల్యానశనమృత్యుషు" ఇతి వైజయంతీ. "ప్రాయస్స్యాద్భోజనత్యాగ" ఇతి హాలాయుధః.

* మన్యు ర్దైన్యే క్రతౌ క్రుధి. ౧౫౪

మన్యుశబ్దము దైన్యమునకును, యజ్ఞమునకును, కోపమునకును పేరు. మన్యత ఇతి మన్యుః. మన జ్ఞానే. ఎఱుఁగఁబడునది.

* రహ స్యోపస్థయో ర్గుహ్యమ్-

గుహ్యశబ్దము దాఁచఁదగినదానికి పేరగునపుడు త్రి. స్త్రీపురుషుల గుహ్యావయవములకు పేరగునపుడు న. తాఁబేలునకు పేరైనపుడు పు. గూహనీయం గుహ్యం. గుహూ సంవరణే. దాఁచఁదగినది. "గుహ్యో నా కమఠే దంభ" ఇతి శేషః.

* సత్యం శపథ తథ్యయోః,

సత్యశబ్దము ఆనకును, నిజమునకును పేరు. మఱియు, యుగభేద లోకభేదములకును పే రందురు. సతి సత్పురుషే సాధు సత్యం - సత్పురుషునియం దొప్పునది. "సత్య స్తు సప్తమే లోకే సత్సు సాధుని వాచ్యవ" దితి శేషః.

* వీర్యం బలే ప్రభావే చ-

వీర్యశబ్దము సత్తువకును, ద్రవ్యశక్తికిని, చకారమువలన రేతస్సునకును పేరు. వీరయితుం యోగ్యం, వీరస్య స్వభావః కర్మ వావీర్యం. శూర వీర విక్రాంతౌ. విక్రమింప యోగ్యమైనదియు, వీరునియొక్క భావమైనను, కర్మమైనను వీర్యము.

* ద్రవ్యం భవ్యే గుణాశ్రయే. ౧౫౫

ద్రవ్యశబ్దము మంచిపదార్థమునకును, గుణాశ్రయమైన వస్తువు

నకును పేరు. భవ్యుఁ డనఁగా భాగ్యసంపన్నుఁడనియును, యోగ్యుఁ డనియును కొందఱు. ద్రవణీయం ద్రవ్యం. ద్రుగతౌ. పొందఁదగినది. "భవే ద్రవ్యం త్రిషు క్లీబం ద్యుమ్నే జతుని భేషజ" ఇతి శేషః.

* ధిష్ణ్యం స్థానే గృహే భేఽగ్నౌ-

ధిష్ణ్యశబ్దము తావునకు పేరైనపుడు పు. ఇంటికిని, నక్షత్రమునకును పేరైనపుడు న. అగ్నికి పేరైనపుడు పు. ధృష్ణోతీతి ధిష్ణ్యం. ఞి ధృషా ప్రాగల్భ్యే. సమర్థమైయుండునది. "స్థానాగ్న్యోః పుంసి ధిష్ణ్య స్స్యాత్ ధిష్ణ్యం శక్తా" వితి శేషః.

* భాగ్యం కర్మ శుభాశుభమ్,

భాగ్యశబ్దము శుభకర్మమునకును, అశుభకర్మమునకును పేరు. భజనీయం భాగ్యం. భజ సేవాయాం. పొందఁదగినది.

* కశేరు హేమ్నో ర్గాఙ్గేయమ్-

గాంగేయశబ్దము కమ్మరేఁగున (ఒకరకము చేఁప)కును, బంగారమునకును పేరు. కశేరువనఁగా కొందఱు తామర కలువ మొదలయినవాని దుంప యనియును, కొందఱు తృణవిశేషమనియు నందురు. గంగాయాం భవం గాంగేయం - గంగయందుఁబుట్టినది. '...షడాననే, గాంగేయః పుంసి భీష్మే చ గాంగేయం ముక్తకే భవే' దితి శేషః.

* విశల్యా దన్తికాపి చ. ౧౫౬

విశల్యాశబ్దము దంతిచెట్టునకును, అపిశబ్దమువలన పాఁపరచెట్టునకును, తరిగొట్టుచెట్టునకును, నాఁగేటిచాలికూరకును పేరు. విగతం శల్యం యస్యాః విశల్యా - శల్యములేనిది. విశల్యా గతశల్యా స్యాల్లాంగలీ త్రిపుటామృతా, మహౌషధివిశేషోఽపి" ఇతి శేషః.

* వృషాకపాయీ శ్రీ గౌర్యోః-

వృషాకపాయీశబ్దము లక్ష్మికిని, గౌరీదేవికిని పేరు. వృషాకపేః స్త్రీ వృషాకపాయీ. ఈ. సీ. వృషాకపు లనఁగా హరిహరులు. వారి భార్యలు. టీ. స. అగ్నిభార్యాయా మింద్రాణ్యాం చ వృషాకపాయీ శబ్దో వర్తతే.

* అభిఖ్యా నామ శోభయోః,

అభిఖ్యాశబ్దము నామధేయమునకును, కాంతికిని పేరు. అభిఖ్యాయత ఇ త్యభిఖ్యా. ఖ్యా ప్రకథనే. పలుకఁబడునది.

* ఆరమ్భో నిష్కృతి శ్శిక్షా పూజనం సంప్రధారణమ్. ౧౫౭౮
ఉపాయః కర్మ చేష్టాచ చికిత్సా చ నవ క్రియాః,

క్రియాశబ్దము ఉద్యోగమునకును, ప్రాయశ్చిత్తమునకును, శిక్షించుటకును, పూజకును, వ్యవహారమందు నిశ్చయమును బుట్టించునట్టి లిఖితసాక్ష్యాదులకును, ఉపాయమునకును, వ్యాపారమునకును, బుద్ధిపూర్వకవ్యాపారమునకును, చికిత్సకును, చకారమువలన ధాత్వర్థము మొదలైనదానికిని పేరు. ఆరంభమునకు—సర్వాః క్రియా మంత్రమూలా నృపాణాం. నిష్కృతికి—మహాపాతకినాం పుంసాం భవేత్ప్రాణాంతికా క్రియా. శిక్షకు—క్రియా హి ద్రవ్యం వినయతి నాద్రవ్యం. పూజకు—గురవే దత్తాః క్రియాః. సంప్రధారణమునకు—క్రియాంవినా కోహి జానాతికృత్యం.ఉపాయమునకు—సప్తసామాదికాః క్రియాః. కర్మమునకు—పరక్రియా. చేష్టకు—స్తంభేస్యాన్నిష్క్రియో జంతుః ప్రళయే గతచేతనః. చికిత్సకు—పునర్జ్వరే సముత్పన్నే క్రియా పూర్వజ్వరానుగా. క్రియతే కరణం చ క్రియా. డు కృఞ్ కరణే. చేయఁబడునదియు, చేయుటయు క్రియ. "సంస్కారాఖ్యాత ధాత్వర్థరచనాసు క్రియా భవే" దితి శేషః.

* ఛాయా సూర్యప్రియా కాన్తిః ప్రతిబిమ్బ మనాతపః. ౧౫౭౯

ఛాయాశబ్దము సూర్యునిపెండ్లామునకును, కాంతికిని, ప్రతిబింబమునకును, నీడకును పేరు. ఛ్యతి తాపాదికమితి ఛాయా. ఛో చ్ఛేదనే. తాపము మొదలయినదానిని బోమొత్తునది. "ఛాయా స్యా త్పాలనోత్కోచ స చ్ఛోభాకాన్యరీతి"ష్వితి శేషః.

* కక్ష్యా ప్రకోష్ఠే హర్మ్యాదేః కాఞ్చ్యాం మధ్యేభబన్ధనే,

కక్ష్యాశబ్దము మేడలు మొదలయిన రాజగృహములయొక్క అంతరువులకును, మొలనూలునకును, ఏనుఁగు నడుమునఁగట్టెడు మోకునకును పేరు. ఉదా. అంతరువులకు—సప్తకక్ష్యా అతిక్రమ్య. మొలనూలునకు—పరిధానాద్బహిఃకక్ష్యా. ఏనుఁగుమోకునకు — హేమకక్ష్యో గజః. కక్షే భవా కక్ష్యా-కక్షమందుండునది. సీ. కక్షశబ్దేన బాహుమూల

వాచినాసామీప్యాన్మధ్యభాగః, తిరోహితసాదృశ్యాత్ గృహమధ్యస్థానంచ లక్ష్యతే "కక్ష్యా బృహతికాయాం స్యా" దితి శేషః.

* కృత్యా క్రియా దేవతయో స్త్రిషు భేద్యే ధనాదిభిః. ౧౫౮౯

కృత్యాశబ్దము చేయుటకును, దేవతాభేదమునకును పేరగునపుడు సీ. ధనాదులచేత లోఁబఱచుకొనఁదగిన పరరాష్ట్రపు రాజులు మొదలైనవారికి పేరగునపుడు త్రి. కరణం, కరణీయా చ కృత్యా. డు కృఞ్ కరణే. చేయుట, చేయఁదగినదియును కృత్య. "...కృత్యం కార్యే నపుంసకం, హింస్రే గ్రంథ్యే చ్ఛేదనీయే త్రిషుతవ్యాదికే పుమా"నితి శేషః.

* జన్యం స్యా జ్జనవాదేఽపి.

జన్యశబ్దము లోకాపవాదమునకును, అపిశబ్దమువలన యుద్ధమునకును పేరైనపుడు న. పుట్టఁదగినవానికి పేరైనపుడు త్రి. అల్లుని చెలికాండ్రకును, తండ్రికిని పేరైనపుడు పు. "జన్యో నవోఢాభృత్యాదౌ జామాతురపి వత్సలే, జననీయే జనితరి జన్యం కాలీనయుద్ధయోః" అని అజయుఁడు. జననీయః, జాయతే, జనయతీతి చ జన్యః. జన జననే. పుట్టింపఁదగినదియు, పుట్టునదియు, పుట్టించునదియు జన్యము. "జనితవ్యే రణే క్లీబేఽపవాదజనజల్పయోః, అస్త్రీ వరవధూజ్ఞాతి ప్రియతుల్యహితేషు చ జన్యస్త్రిషు జనే సాధౌ జనిత్ర్యాంత్పాదనీయయో" రితి శేషః. "జన్యం హాట్టే పరీవాద" ఇతి ప్రతాపశ్చ.

* జఘన్యోఽన్త్యేఽధమేపిచ,

జఘన్యశబ్దము వెనుకఁబుట్టినవానికిని, అధమునికిని పేరు. అపిశబ్దమువలన తోఁకకు, గోరిసెకు, శిశ్నమునకును పేరు. జఘనే భవో జఘన్యః - నికృష్టమైన దేశమం దుండువాఁడు, ఉండునది. "జఘన్యం శేఫసి క్లీబే" ఇతి శేషః.

* గర్హ్యాధీనౌ చ వక్తవ్యౌ -

వక్తవ్యశబ్దము కుత్సితునికిని, చెప్పినట్టు చేయువానికిని, చకారమువలన పలుకఁదగిన శబ్దములకును పేరు. వక్తుం యోగ్యో వక్తవ్యః. వచ పరిభాషణే. పలుకఁదగినవాఁడు. "వక్తవ్యం శబ్దవార్తికే" ఇతి శేషః.

కల్యౌ సజ్జ నిరామయౌ. ౧౫౯౦

కల్యశబ్దము సంపాదింపఁబడినదానికిని, రోగములేనిదానికిని పేరు.

కల్యత ఇతి కల్యః. కల సంఖ్యానే. ఎన్నఁబడునది గనుక కల్యము. "కలాను సాథా దక్షే చ కల్య" ఇతి శేషః.

* అత్మవా వనపేతోఽర్థ్యా దర్థ్యో -

అర్థ్యశబ్దము ఎఱుక గలవానికిని, అర్థమువలనఁ బాయనిదానికిని పేరు. అర్థనీయః, అర్థా దనపేతశ్చ అర్థ్యః. త్రి. అర్థ ఉపయాచ్ఞాయాం. ప్రార్థింపఁబడువాఁడును, అర్థమువలనఁ బాయనిదియు అర్థ్యము. 'అర్థోఽ విబుధే పుమాన్, క్లీబే శిలాజతు న్యర్థ్యే త్రి'ష్వితి శేషః.

* పుణ్యం తు చార్వపి,

పుణ్యశబ్దము సుందరమైనదానికిని, అపిశబ్దమువలన సుకృతమునకును పేరు. పుణతీతి పుణ్యం. పుణ శుభకర్మణి. శుభమును జేయునది.

* రూప్యం ప్రశస్తే రూపేఽపి.

రూప్యశబ్దము మంచిసౌందర్యము గలవానికి పేరైనపుడు త్రి. అపిశబ్దమువలన ముద్ర గలవెండికిని, బంగారునకును పేరైనపుడు త్రి. ప్రశస్తమాహతం చ రూప మస్యేతి రూప్యం - మంచిరూపమును, ఆహతమైనరూపమును గలదిగనుక రూప్యము.

* వదాన్యో వల్గువాగపి. ౧౬౧

వదాన్యశబ్దము లెస్సగా మాటలాడువానికిని, అపిశబ్దమువలన దాతకును పేరు. వదతీతి వదాన్యః. వద వక్తాయాం వాచి. మంచిమాటలాడువాఁడు.

* న్యాయ్యేఽపి మధ్యమ్.

మధ్యశబ్దము ఉచితమయినదానికిని, అపిశబ్దమువలన నడుమునకును, అవకాశమునకును, అధమునికిని పేరు. "న్యాయ్యావలగ్నయో ర్మధ్య మంతరే చాధమే త్రిషు" అని రభసుఁడు. మన్యత ఇతి మధ్యం. మన జ్ఞానే. తలంపఁబడునది.

* సౌమ్యం తు సున్దరే సోమదైవతే,

సౌమ్యశబ్దము ఒప్పెడువానికిని, సోముఁడు దేవతగాఁ గలహవిస్సూక్తాదులకును పేరు. సోమో దేవతాస్యేతి సౌమ్యం. త్రి. సోముఁడు దేవతగాఁ గలది గనుక సౌమ్యము.

రాంతములు.

* నివహావసరౌ వారౌ-

వారశబ్దము సమూహమునకును, ప్రస్తావమునకును పేరు. వ్రియత ఇతి వారః. వృఞ్ వరణే. వరింపఁబడునది. 'వారస్సూర్యాదిదివసే క్రమే కూపకవృక్షకే, సంభాగే వరణే శీఘ్రే హాలేమద్యస్యభాజన' ఇతి శేషః.

* సంస్తరౌ ప్రస్తరాధ్వరౌ. ౧౬౨

సంస్తరశబ్దము దర్భాదులచేతఁ జేయఁబడిన పాన్పునకును, యజ్ఞమునకును పేరు. సంస్తీర్యతే వస్త్రాదికమత్రేతి; సంస్తీర్యంతే దర్భా అత్రేతి చ సంస్తరః. స్తృఞ్ ఆచ్ఛాదనే. దీనియందు వస్త్రాదులును, దర్భలును పఱచఁబడును గనుక సంస్తరము.

* గురూ గీష్పతి పిత్రాద్యౌ-

గురుశబ్దము బృహస్పతికిని, తండ్రికిని, మంత్రోపదేష్ట మొదలైన పూజ్యులకును, భారమైనవస్తువునకును పేరు. గృణాతి హితముపదిశతీతి గురుః. గౄ శబ్దే. హిత ముపదేశించువాఁడు. టీ. స. ఆద్యశబ్దార్థః కూర్మపురాణే ప్రపంచితః—"ఉపాధ్యాయః పితా జ్యేష్ఠో భ్రాతా చైవ మహీపతిః, మాతుల శ్శ్వశుర స్త్రాతా మాతామహపితామహౌ, వర్ణజ్యేష్ఠః పితృవ్యశ్చ పుమాంసోగురవస్స్మృతాః, మాతా మాతామహీగుర్వీ పితు ర్మాతుశ్చ సోదరాః, శ్వశ్రూః పితామహీ జ్యేష్ఠా భగినీ గురవః స్త్రియ" ఇతి. 'దుర్జరాలఘునోదీర్ఘ సంయుక్తపరయోర్గురుః' ఇతి శేషః.

* ద్వాపరౌ యుగ సంశయౌ,

ద్వాపరశబ్దము మూఁడవయుగమునకును, సందేహమునకును పేరు. ద్వాభ్యాం కృతత్రేతాభ్యాం పరః, ద్వౌ పక్షౌ పరౌ యస్యేతిచ ద్వాపరః - కృతత్రేతాయుగముల రెంటికిని పరమయినదియు, రెండుపక్షములు ముఖ్యముగాఁ గలదియు ద్వాపరము.

* ప్రకారౌ భేదసాదృశ్యే-

ప్రకారశబ్దము విశేషమునకును, పోలికకును పేరు. భేదమునకు—బహుప్రకారా గిః. సాదృశ్యమునకు—విషప్రకార పిశునః. ప్రక్రియ ఇతి ప్రకారః. డుకృఞ్ కరణే. ప్రకటముగాఁ జేయఁబడునది ప్రకారము.

* ఆకారా విఙ్గితాకృతీ. ౧౬౩

ఆకారశబ్దము ఇంగితమునకును, ఆకృతికిని పేరు. ఇంగిత మనఁగా భావసూచక మైనచేష్ట. ఆకృతి యనఁగా వైవర్ణ్యాదిశరీరవికారము. 'ఇంగితము వైవర్ణ్యాదిశరీరవికారము. ఆకృతి సంస్థానము' అని కొందఱు చెప్పుదురు. ఆక్రియత ఇత్యాకారః - చేయఁబడునది.

* కింశారూ ధాన్యశూకేషూ-

కింశారుశబ్దము వరిముంటికిని, అమ్మునకును పేరు. కించిత్ కుత్సితం చ శృణాతీతి కింశారుః. పు. శౄ హింసాయాం. ఇంచుకంత పీడించునది. కుత్సితముగాఁ బీడించునది. 'కింశారుః కంకపక్షిణి' ఇతి శేషః.

* మరూ ధన్వధరాధరౌ,

మరుశబ్దము నిర్జలభూమికిని, పర్వతమునకును పేరు. మరుభూమి యుండుండు పర్వతము పేరని కొందఱు. మ్రియంతేఽస్మిన్నితి మరుః. పు. మృఙ్ ప్రాణత్యాగే. దీనియందు మృతులౌదురు.

* అద్రయో ద్రుమశైలార్కాః-

అద్రిశబ్దము వృక్షమునకును, పర్వతమునకును, సూర్యునికిని పేరు. అద్యతే, అత్తీతిచ అద్రిః. పు. అద భక్షణే. భక్షింపఁబడునది, భక్షించువాఁడును అద్రి. 'నిద్రాముద్రాం ద్రావయన్నంబుజానా మద్రావద్రిశ్శోణయత్యద్రిజాత' మితి రామాభ్యుదయే.

* స్త్రీస్తనాబ్దౌ పయోధరౌ. ౧౬౪

పయోధరశబ్దము స్త్రీలయొక్క స్తనములకును, మేఘమునకును పేరు. పయసో ధరః పయోధరః. ధృ ధారణే. పాలను నీళ్లను ధరించునది. 'భిక్షుభేదే నారికేళే కశేరౌ చ పయోధర' ఇతి శేషః.

* ధ్వాన్తారి దానవా వృత్రాః-

వృత్రశబ్దము చీఁకటికిని, శత్రువునకును, వృత్రాసురునికిని పేరు. వృణోతీతి వృత్రః. వృఞ్ వరణే. ఆవరించునది. 'శైలేచక్రఘనేవృత్ర' ఇతి శేషః. చక్రాకారో మేఘ శ్చక్రఘనః.

* బలి హ స్తాంశవః కరాః,

కరశబ్దము అప్పనమునకును, చేతికిని, కిరణమునకును పేరు. కీర్యతే, కరోతీతి చ కరః. కౄ విక్షేపే; డుకృఞ్ కరణే. ఇయ్యఁబడునది, చేయునదియును కరము. 'శుండాకరకక ర్తృషు కర' ఇతి శేషః.

* ప్రదరా భంగ నారీరు గ్బాణాః -

ప్రదరశబ్దము విఱుచుటకును, స్త్రీల రక్తస్రావాదివ్యాధికిని, అమ్మునకును పేరు. ప్రదారణం, ప్రదీర్యతే అనేనేతి చ ప్రదరః. దౄ విదారణే. వ్రక్కలించుట గనుకను, దీనిచేత వ్రక్కలింపఁబడును గనుకను ప్రదరము. "భీ ర్దారణం దీర్ణః స్వయం చ ప్రదరో నట" ఇతి శేషః.

* అస్రాః కచా అపి. ౧౬౫

అస్రశబ్దము వెండ్రుకలకు పేరైనపుడు పు. అపిశబ్దమువలన నెత్తురునకును, నీళ్లకును పేరయినపుడు న. అస్యంత ఇత్యస్రాః. అసు క్షేపణే. త్రోయఁబడునది. దీర్ఘాదియును గలదు. అస్ర ఆస్రశ్చ.

* అజాతశృఙ్గో గౌః కాలేఽప్యశ్మశ్రు ర్నా చ తూబరః,

తూబరశబ్దము కొమ్ములు రాఁదగినకాలమందు కొమ్ములు రాని యెద్దునకును, మీసాలు రాఁదగుకాలమందు మీసాలు రానిపురుషునికిని పేరు. తన్యతే గోత్వాదిక మనయేతి తూః. శృంగశ్మశ్ర్వాదిలక్షణం. తను విస్తారే. తాం వృణోతీతితూబరః. వృఞ్ వరణే. గోత్వాదికము దీనిచేత విస్తరింపఁబడును గనుక తూః. అనఁగా శృంగశ్మశ్ర్వాది లక్షణము దాని నాచ్ఛాదించును.

* స్వర్ణేఽపి రాః -

రైశబ్దము బంగారునకును, అపిశబ్దమువలన పదార్థమునకును పేరు. రీయత ఇతి రాః. ఐ. పు. రీఙ్ గతి రేషణయోః. పొందఁబడునది.

* పరికరః పర్యఙ్క పరివారయోః. ౧౬౬

పరికరశబ్దము పాన్పునకును, పరివారమునకును పేరు. పరితః కీర్యత ఇతి పరికరః. కౄం విక్షేపే. చుట్టు నిలువఁబడినది. "పరికర స్స్యా దారంభ సమూహయో" రితి శేషః.

* ముక్తాశుద్ధౌ చ తార స్స్యాత్ -

తారశబ్దము ముత్యముల నిర్దోషత్వమునకును, చకారమువలన నక్షత్రమునకును, అత్యుచ్చస్వరమునకును, కనుగ్రుడ్డునకును పేరు. తరంత్యనేనేతి తారః - దీనిచేత తరింతురు. "తారో నామౌక్తికే శుద్ధే గురు సుగ్రీవభార్యయోః, బౌద్ధదేవ్యాం తారకయో స్తారాదౌరూప్యవర్ణ

యోః, తారమత్యుచ్ఛనిధ్యానతరిసంబంధయోస్త్రిషు" ఇతి శేషః.

* శారో వాయౌ స తు త్రిషు,

కర్బురే -

శారశబ్దము వాయువునకు పేరగునపుడు పు. నానావర్ణములు గల దానికి పేరగునపుడు త్రి. శృణాతీతి శారః. శౄ హింసాయాం. హింసించునది.

* అథ ప్రతిజ్ఞాజిసంవిదాపత్సు సంగరః. ౧౬౭

సంగరశబ్దము ప్రతిజ్ఞకును, యుద్ధమునకును, క్రియానిశ్చయమునకును, ఆపదకును పేరు. ప్రతిజ్ఞ—సత్యసంగరః. యుద్ధమునకు—సంగరే మరణం పుణ్యం. క్రియానిశ్చయమునకు—అన్యోన్యం కృత సంగరౌ. ఆపదకు—సంగరే శరణం. సంగరణం, సమ్యగ్గిరతీతిచ సంగరః. గౄ నిగరణే. ప్రతిజ్ఞచేయుటయును, మిక్కిలి పీడించుటయును సంగరము. "విషాపదోః క్రియాకారే సంగరం తు శమీఫల" ఇతి విశ్వప్రకాశః.

* వేదభేదే గుప్తవాదే మన్త్రః -

మంత్రశబ్దము గాయత్ర్యాదివేదమంత్రములకును, రహస్యాలోచనకును పేరు. మన్యత ఇతి మంత్రః. మనజ్ఞానే. విచారింపఁబడునది. "మంత్రో దేవాదిసాధన" ఇతి శేషః.

* మిత్రో రవావపి,

మిత్రశబ్దము సూర్యునికి పేరగునపుడు పు. అపిశబ్దమువలన చెలికానికి పేరగునపుడు న. మేద్యతీతి మిత్రః. ఞి మిదా స్నేహనే. స్నేహించువాఁడు.

* మఖేషు యూపఖణ్డేఽపి స్వరుః-

స్వరుశబ్దము యజ్ఞమునకును, అమ్మునకును, యూపము చెక్కునప్పు డొగసిన చెక్కకును పేరు. మఱియు వజ్రాయుధమునకును పేరు. ఖండ మనుచోట ఖడ్గ మని కొందఱు. స్వరతీతి స్వరుః. పు స్వృశబ్దోపతాపయోః. మ్రోయునది, తపింపఁజేయునదియు స్వరువు. "యూపఖండే సాయకే చ స్వరు రధ్వర వజ్రయో" రితి శేషః.

* గుహ్యేఽప్యవస్కరః. ౧౬౮

అవస్కరశబ్దము గుహ్యప్రదేశమునకును, ఆపిశబ్దమువలన మల

మునకును, కడవ అడుగంటునకును పేరు. అవకీర్యత ఇ త్యవస్కరః. కౄ విక్షేపే. నిషేధింపఁబడునది.

* ఆడమ్బరస్తూర్యరవే గజేన్ద్రాణాం చ గర్జితే,

ఆడంబరశబ్దము వాద్యములమ్రోఁతకును, ఏనుఁగులయొక్క గర్జనమునకును, చకారమువలన సంరంభమునకును పేరు. ఆదమ్యంతే భీరవోఽనేనేత్యాడంబరః. దము ఉపశమే. దీనిచేత పిఱికివాండ్రు నిగ్రహింపఁబడుదురు. 'ఆడంబరోఽస్త్రీ సంరంభ' ఇతి శేషః.

* అభిహారోఽభియోగే చ చౌర్యే సన్నహనేఽపి చ. ౧౬౯

అభిహారశబ్దము అపకారముచేయుటకొఱకెదిరించి యాక్రమించుటకును, మ్రుచ్చిలించుటకును, ఆయత్తపాటునకును పేరు. అభిగమ్య హారణం అభిహారః. హృఞ్ హరణే. ఎదురుగాఁ బోయి హరించుట అభిహారము.

* స్యాజ్జఙ్గమే పరీవారః ఖడ్గకోశే పరిచ్ఛదే,

పరీవారశబ్దము తిరుగుప్రాణికిని, కత్తియొఱకును, పరిజనమునకును పేరు. పరివార్యతే అనేన పరీవారః. వృఞ్ వరణే. దీనిచేత చుట్టఁబడును గనుక పరీవారము.

* విష్టరో విటపీ దర్భముష్టిః పీఠాద్యమాసనమ్. ౧౭౦

విష్టరశబ్దము వృక్షమునకును, దర్భపిడికిలికిని, పీట మొదలైన యాసనములకును పేరు. విస్తీర్యత ఇతి విష్టరః. స్తౄఞ్ ఆచ్ఛాదనే. విస్తరింపఁబడునది గనుక విష్టరము.

* ద్వారి ద్వాఃస్థే ప్రతీహారః ప్రతిహార్యప్యనన్తరే,

ప్రతీహారశబ్దము వాఁకిటికిని, వాఁకిటి కావలివానికిని పేరు. వాఁకిలి కావలివానికి ప్రతీహారీ శబ్దమును పేరగును. ఇది యీకారాంత స్త్రీలింగమని కొందఱు. అప్పుడు వాకిలిగాచునట్టి యొగ్గడికత్తెకును పేరు. ప్రతిహ్రియతే నివార్యతే అత్ర, అనేనేతి చ ప్రతీహారః; ప్రతీహా చ. హృఞ్ హరణే. ప్రవేశము దీనియందును, దీనిచేతను నడ్డగింపఁబడును గనుక ప్రతీహారము, ప్రతీహారియును, 'ప్రతీహారీ తు రాజానం సంభావయతి యాసదా' ఇతి వైజయంతీ. ౧౭౧

* విపులే నకులే విష్ణౌ బభ్రుస్స్యాత్పిఙ్గళే త్రిషు.

బభ్రుశబ్దము ముంగిసకును, విష్ణువునకును పేరైనపుడు. పు. పింగళ వర్ణము గలదానికి పేరైనపుడు. త్రి. విపులే అనుపదము నకులమునకు విశేషణము. 'విశాలనకులే విష్ణౌ బభ్రుర్నా పింగళే త్రిషు' అని రుద్రుఁడు. భ్రియతే బిభర్తీతి చ బభ్రుః. డు భృఞ్ ధారణపోషణయోః. భరింపఁబడునది, భరించువాఁడును గనుక బభ్రువు. 'బభ్రుర్వహ్నౌ విధాతరి, విలాసే మునిభేదే చ భావా ద్దాశాయణీధవే' ఇతి శేషః.

* సారో బలే స్థిరాంశే చ న్యాయ్యే క్లీబం వరే త్రిషు,

సారశబ్దము సత్త్వమునకును, చేవకును పేరైనపుడు. పు. యుక్తమైనదానికి పేరైనపుడు న. శ్రేష్ఠమైనదానికి పేరైనపుడు త్రి. సరతి స్థిరీభవతీతి సారః. సృ గతౌ. స్థిరమైయుండునది.

* దురోదరో ద్యూతకారే పణే ద్యూతే దురోదరమ్. ౧౭౨

దురోదరశబ్దము జూదమాడువానికి పేరైనపుడు పు. పందెమునకును, జూదమునకును పేరైనపుడు న. దుష్ట మాసమంతా దుదరమస్యేతి దురోదరః - అంతట దుష్టమైన యుదరముగలవాఁడు. ఆద్యచ్చు ఉకారము. 'కిం మే దురోదరేణ ప్రయాతు యది గణపతి ర్న తే భీమః' అని యలంకారసర్వస్వమున వక్రోక్త్యలంకారమందుఁ జెప్పినాఁడు. ఆద్యచ్చు అకారమని కొందఱు. 'ఆశ్రిత్య దుర్గం గిరికందరోదరం క్రీడన్తి చాస్మిన్ సతతం దరోదరం' అని గోవర్ధనుఁడు.

* మహారణ్యే దుర్గపథే కాన్తారం పుంనపుంసకమ్,

కాంతారశబ్దము దొడ్డయడవికిని, పోవ శక్యముగాని త్రోవగలదానికిని పేరు. కస్య జలస్య సుఖస్యవా అంతం నాశమృచ్ఛతీతి కాంతారం. పు.న. ఋ గతౌ. జలనాశమునుగాని సుఖనాశమునుగాని పొందునది.

* మత్సరోఽన్యశుభద్వేషే తద్వత్కృపణయోస్త్రిషు. ౧౭౩

మత్సరశబ్దము పరులమేలు చూడఁజాలమికి పేరగునపుడు పు. ఆమత్సరము గలవానికిని, కృపణునికిని పేరగునపుడు త్రి. మదేన సరతీతి మత్సరః. సృ గతౌ. మదముచేత వర్తించును. మాద్యతి పరక్లేశేన హృష్యతీతి మత్సరః. మదీ హర్షగ్లేపనయోః. పరుని దుఃఖముచేత సంతోషించువాఁడు. 'మత్సరా మక్షిక క్రోధా' వితి శేషః.

* దేవాద్వృతే వరశ్శ్రేష్ఠే త్రిషు క్లీబం మనాక్ప్రియే,

వరశబ్దము దేవతలవలనఁ బొందఁబడిన యభీష్టార్థమునకు పేరగునపుడు. పు. శ్రేష్ఠునికి పేరగునపుడు త్రి. ఇంచుకంత ప్రియమైనదానికి పేరగునపుడు న. అవ్యయమును గలదని కొందఱు. వ్రియత ఇతి వరః. వృఞ్ వరణే. వరింపఁబడునది. 'వరో జామాతృ షిద్గయో' రితి శేషః.

* వంశాఙ్కురే కరీరోఽస్త్రీ తరుభేదే ఘటే చ నా. ౧౭౪

కరీరశబ్దము వెదురు మొలకకు పేరగునపుడు పు.న. వెణుతురుచెట్టునకును, కడవకును పేరగునపుడు. పు. కీర్యత ఇతి కరీరః. కౄ విక్షేపే. తోలఁగఁ ద్రోయఁబడునది. 'కరీరీ చిరికాయాం చ దంతభేదే చ దంతినా' మితి శేషః.

* నా చమూజఘనే హస్తసూత్రే ప్రతిసరోఽస్త్రియామ్,

ప్రతిసరశబ్దము సేనవెనుక దిక్కునకు పేరగునపుడు. పు. శుభములయందుఁ గట్టెడు కంకణమునకు పేరగునపుడు పు.న. ప్రతిశ్రియత ఇతి ప్రతిసరః. సృ గతౌ. పొందఁబడునది. 'విభూషణే ప్రతిసరో మాల్యమంత్రవిశేషయో' రితి శేషః.

* యమానిలేన్ద్రచన్ద్రార్క విష్ణు సింహాంశు వాజిషు. ౧౭౫

శుకాహి కపి భేకేషు హరి ర్నా కపిలే త్రిషు,

హరిశబ్దము యమునికిని, వాయువునకును, ఇంద్రునికిని, చంద్రునికిని, సూర్యునికిని, విష్ణువునకును, సింహమునకును, కిరణమునకును, గుఱ్ఱమునకును, చిలుకకును, పామునకును, కోతికిని, కప్పకును పేరైనపుడు పు. కపిలవర్ణముగలదానికి పేరైనపుడు త్రి. కపిలవర్ణ మనఁగా బంగారుచాయ. హరతీతి హరిః. హృఞ్ హరణే. హరించును గనుక హరి.

* శర్కరా కర్పరాంశేఽపి -

శర్కరాశబ్దము పెంచికకును, అపిశబ్దమువలన మొరపనేలకును, చక్కెరకును పేరు. శీర్యత ఇతి శర్కరా. శౄ విశరణే. వ్రక్కలౌనది. 'శర్కరా ఖండవికృతా వుపలా కర్పరాంశయోః, శర్కరాన్విత దేశే చ రుగ్భేదే శకలేఽపి చ' ఇతి విశ్వప్రకాశః. టీ. స. కర్పరో భిన్న ఘటాదేః కపాలం. తథా చ ప్రతాపః—'కర్పరస్తు కపాలే స్యా చ్ఛస్త్ర భేద కటాహయో' రితి.

* యాత్రా స్యాద్యాపనే గతౌ. ౧౭౬

యాత్రాశబ్దము భోజనము మొదలైన వర్తనములకును, గమనమునకును పేరు. భోజనాదివర్తనమునకు — 'శరీరయాత్రా' 'ప్రాణయాత్రా' గమనమునకు—'విజయయాత్రా' అని. యూయతే అనయా, యానం చేతి యాత్రా. యా ప్రాపణే. దీనిచేత కాలము త్రోయఁబడును గనుకను, పోవుట గనుకను యాత్ర. 'యాత్రా దేవార్చనోత్సవ' ఇతి శేషః.

* ఇరా భూవాక్సురాప్సు స్యాత్ -

ఇరాశబ్దము భూమికిని, వాక్కునకును, కల్లునకును, నీళ్లకును పేరు. ఈయత ఇతి ఇరా. ఇణ్ గతౌ. పొందఁబడునది. "ఇరాప్సరస్సు" ఇతి శేషః.

తన్ద్రీ నిద్రా ప్రమీలయోః,

తంద్రీశబ్దము నిద్రకును, ఒడలెఱుఁగకుండుటకును పేరు. తామ్యంత్యనయేతి తన్ద్రీ. పా. తన్ద్రా. స్త్రీ. తము గ్లానౌ. దీనిచేత బడలుదురు. 'తంద్రీ తంద్రా సమార్థకే' ఇతి శేషః.

* ధాత్రీ స్యాదుపమాతాపి క్షితిరప్యామలక్యపి. ౧౭౭

ధాత్రీశబ్దము దాదికిని. భూమికిని, ఉసిరికచెట్టునకును పేరు. దధాతీతి ధాత్రీ. స్త్రీ. డు ధాఞ్ ధారణపోషణయోః. ధరించునది, పోషించునది ధాత్రి. టీ. స. ధయంత్యేనామితి ధాత్రీ. ధే ట్పానే,

* క్షుద్రా వ్యఙ్గా నటీ వేశ్యా సరఘా కణ్టకారికా,

త్రిషు క్రూరేఽధ(నే)మేఽల్పేఽపి క్షుద్రః -

క్షుద్రాశబ్దము అంగహీనురాలికిని, నాట్యమాడుస్త్రీకిని, వేశ్యకును, తేనెటీఁగకును, వాఁకుడుచెట్టునకును పేరైనపుడు స్త్రీ. క్రూరునికిని, అధమునికిని, కొంచెమైనదానికిని, అపిశబ్దమువలన కృపణునికిని పేరైనపుడు త్రి. క్షుద్యత ఇతి క్షుద్రా, క్షుద్రశ్చ. క్షుద క్షోదే. మెదుపఁబడునది గనుక క్షుద్ర, క్షుద్రమును.

* మాత్రా పరిచ్ఛదే. ౧౭౮

అల్పే చ పరిమాణే చ మాత్రం కార్త్స్న్యేఽవధారణే,

మాత్రా శబ్దము పరివారమునకును, కొంచెమునకును. కొలఁదికిని, చకారమువలన అక్షరావయవమునకును పేరైనపుడు స్త్రీ. సకల

మునకును, నిశ్చయమునకును పేరైనపుడు న. ఉదా. పరివారమునకు మహామాత్ర. అల్పమునకు—మాత్రయా పరిలేపనం తాంబూలం చోపయుజ్య. పరిమాణమునకు—మాత్రాశీ నైవ రోగభాక్. సర్వమునకు—జీవమాత్రం న హింస్యాత్. నిశ్చయమునకు—పయో మాత్రం భుఙ్క్తే. మీయతే అనయా మాత్రా, మాత్రం చ. మాఙ్ మానే. దీనిచేత కొలఁది వెట్టఁబడును గనుక మాత్ర, మాత్రమును. "స్త్రియాం మాత్రా భూషణే స్యా ద్వర్ణే వృత్తాంశయో ర్ధనే" ఇతి శేషః.

* ఆలేఖ్యాశ్చర్యయో శ్చిత్రమ్-

చిత్రశబ్దము చిత్తరువునకును, ఆశ్చర్యమునకును పేరు. చిత్రీయత ఇతి చిత్రం. చిత్రఙ్ ఆశ్చర్యే. అద్భుతమైనది. "అథ చిత్రకే, ఖేచిత్రం భావ్యాప్సరస్సు స్త్ర్యాఖుపర్ణీసుపర్ణయోః, గోతుంబా ఏంతికాయాం చ పుంసి స్యా ద్వహ్నిసంజ్ఞక" ఇతి శేషః.

* కళత్రం శ్రోణి భార్యయోః. ౧౭౯

కళత్రశబ్దము పిఱుఁదునకును, పెండ్లామునకును పేరు. కల్యత ఇతి కళత్రం. కల సంఖ్యానే. ఎన్నఁబడునది. "నృపతిప్రభృతీనాం తు దుర్గస్థానం కళత్ర" మితి శేషః.

* యోగ్య భాజనయోః పాత్రమ్-

పాత్రశబ్దము యోగ్యునికి, భోజనపాత్రకును పేరు. మఱియు, నద్యాదులయొక్క రెండుదరులనడిమికిని పేరు. పాతి రక్షతి, పీయతేఽస్మిన్నితి చ పాత్రం. పా రక్షణే; పా పానే. రక్షించుట గనుక, దీనిచేత పానము చేయఁబడును గనుకను పాత్రము. "నాటకాదిప్రవేశార్హే పాత్రం స్యాదా ద్రాజమంత్రిణి" ఇతి శేషః.

* పత్రం వాహన పక్షయోః,

పత్రశబ్దము వాహనమునకును, ఱెక్కలకును పేరు. పతం త్యనేనేతి పత్రం. పత్ ౢ గతౌ. దీనిచేత పోవుదురు గనుక పత్రము.

* నిదేశ గ్రన్థయో శ్శాస్త్రమ్-

శాస్త్రశబ్దము ఆజ్ఞకును, వ్యాకరణాదిగ్రంథములకును పేరు. శాసనం, శిష్యతే అనేనేతి శాస్త్రం. శాసు అనుశిష్టౌ. శిక్షించుటయు, దీనిచేత శిక్షింపఁబడును గనుకను శాస్త్రము.

* శస్త్రమాయుధ లోహయోః. ౧౮౦

శస్త్రశబ్దము ఆయుధమునకును, లోహమునకును పేరు. శస్యతే అనేనేతి శస్త్రం. శసు హింసాయాం. దీనిచేత హింసింపఁబడును.

* స్యాజ్జటాంశుకయో ర్నేత్రమ్-

నేత్రశబ్దము చెట్లువేళ్లకును, వెలిపట్టుచీరకును పేరు. మఱియు, కవ్వపుత్రాటికిని, కంటికిని పేరు. వస్త్రమాత్రమునకు పేరని కొందఱు. నయతి నీయతే అనేనేతి చ నేత్రం. ణీఞ్ ప్రాపణే. పొందించునది గనుక, దీనిచేత పొందఁబడును గనుకను నేత్రము. "నేత్రం పాదపమూలే స్యాత్స్యందనే లోచనేఽపి చ, వస్త్రే మథిగుణే నాడ్యాం నేత్రం నేతరితు త్రి" ష్వితి ప్రతాపః. మథిగుణో=మంథాన స్యాకర్షణరజ్జుః. తథాచ పురాణం-'మంథానం మందరం కృత్వా నేత్రం కృత్వాచ వాసుకి' మితి.

* క్షేత్రం పత్నీ శరీరయోః,

క్షేత్రశబ్దము పెండ్లామునకును, శరీరమునకును పేరు. మఱియు, వరిమడికిని, సిద్ధస్థానమునకును పేరు. క్షీయత ఇతి క్షేత్రం. క్షి నివాస గత్యోః. పొందఁబడునది. 'క్షేత్రం కళత్రే కేదారే సిద్ధస్థాన శరీరయోః, క్షేత్రం గణితశాస్త్రే' చేతి ప్రతాపః.

* ముఖాగ్రే క్రోడ హలయోః పోత్రమ్-

పోత్రశబ్దము పందిమూతికిని, నాఁగేటికొనకును పేరు. పునాత్యనేనేతి పోత్రం. పూఞ్ పవనే. దీనిచేత పవిత్రమౌను.

* గోత్రం తు నామ్ని చ. ౧౮౧

గోత్రశబ్దము నామధేయమునకును, చకారమువలన కులమునకును, బలమునకును పేరైనపుడు న. పర్వతమునకు పేరైనపుడు పు. భూమికిని గోసమూహమునకును పేరైనపుడు స్త్రీ. 'గోత్రస్తు ధరణీధరే, గోత్రా భువి గవాం బృందే' అని అజయుఁడు 'గోత్రస్త్రాతా గవాం త్రిషు' అని శేషము. గూయతే అనేన గా స్త్రాయతే గోసమూహాశ్చేతి గోత్రం, గోత్రః, గోత్రాచ. గుజ్ శబ్దే. త్రైఙ్ పాలనే. దీనిచేత పిలువఁబడును గనుకను, గోవుల రక్షించును గనుకను, గోసమూహము గనుకను గోత్రము, గోత్రయును.

* సత్ర మాచ్ఛాదనే యజ్ఞే సదా దానే వనేఽపి చ,

సత్రశబ్దము కప్పుటకును, యజ్ఞమునకును, సంతతదానమునకును, వనమునకును, అపిశబ్దమువలన దంభమునకును పేరు. సీదం తస్మిన్నితి సత్రం. షద్ విశరణ గత్యవసాదనేషు. దీనియందు పాపములు మొదలయినవి నశించును. టీ. స. ఆచ్ఛాదనశబ్దేన గృహం వివక్షితం. నతు వస్త్రమితి సుబోధినీకారః. 'సత్రం దంభే సాధనే చ సతా మవితరి త్రిషు, క్వచిత్త్వాపేఽథ సద్దేయే సత్రావ్యయ మధీనవ' దితి శేషః.

* అజిరం విషయే కాయేఽపి -

అజిరశబ్దము శబ్దాదివిషయములకును, శరీరమునకును, అపిశబ్దమువలన ముంగిలికిని పేరు. అజన్తి చక్షురాదీ న్యత్రేతి అజిరం. అజ గతిక్షేపణయోః. దీనియందు చక్షురాదీంద్రియములు చరించును.

* అమ్బరం వ్యోమ్ని వాససి. ౧౮౨

అంబరశబ్దము ఆకాశమునకును, వస్త్రమునకును పేరు. అంబత ఇతి అంబరం. అబి శబ్దే. మ్రోయునది. 'అంబరం వ్యసనే వ్యోమ్ని కార్పాసే చ సుగంధిని' ఇతి విశ్వప్రకాశః.

* చక్రం రాష్ట్రేఽపి -

చక్రశబ్దము దేశమునకును, అపిశబ్దమువలన చక్రవాకమునకును, సమూహమునకును, సైన్యమునకును, బండికంటికిని, గ్రామసమూహమునకును, కుమ్మరసానకును, ఆయుధవిశేషమునకును పేరు. 'చక్రః కోకే వ్రజే పుంసి క్లీబం సైన్యరథాంగయోః, గ్రామజాలే కుంభకారభాండే చావర్తరాష్ట్రయోః' రితి ప్రతాపః. చక్రంసైన్యే గ్రామజాలే సంగ్రామే సాధనాంతరే, తైలికీయే కౌంభకారే చావర్తే చాయుధాంతర' ఇతి శేషః. క్రియత ఇతి చక్రం. డు కృఞ్ కరణే. చేయఁబడునది. చకతీతి చక్రం. చక తృప్తౌ. తృప్తిఁజేయునది.

* అక్షరం తు మోక్షేఽపి-

అక్షరశబ్దము మోక్షమునకును, అపిశబ్దమువలన కకారాదివర్ణములకును, పరబ్రహ్మమునకును పేరు. న క్షరతీ త్యక్షరం. క్షర సంచలనే. చెడనిది గనుక అక్షరము. 'వర్ణే బ్రహ్మ ణ్యక్షరం స్యా' దితి శేషః.

క్షీర మప్సు చ

క్షీరశబ్దము నీళ్లకును, చకారమువలన పాలకును పేరు. ఘస్యత

ఇతి క్షీరం. ఘుస్ఌ అదనే. భక్షింపఁబడునది.

* స్వర్ణేఽపి భూరి చన్ద్రౌ ద్వే-

భూరిశబ్దము చంద్రశబ్దమును బంగారుపేళ్లు. అపిశబ్దమువలన భూరిశబ్దము బహుళమునకును, చంద్రశబ్దము చంద్రునికిని, కర్పూరమునకును, కపిల మను గంధద్రవ్యమునకును పేరు. 'ఇందు కర్పూర కాంపిల్యాశ్చంద్రా శ్చంద్రోఽపి హేమని' అని రుద్రుఁడు. భూరిశబ్దము స్వర్ణవాచకమైనపుడు న. బహుళవాచకమైనపుడు త్రి. చంద్రశబ్దము సువర్ణమునకు పేరైనపుడు న. పుంలింగమని కొందఱు. భవతీతి భూరి- అగునది గనుక భూరి. చంద్రయతీతి చంద్రః - ఆహ్లాదమును చేయును గనుక చంద్రము. 'ప్రాజ్యాచ్యుతవిధాతృషు, చంద్రే చ భూరి' రితి శేషః. 'భూరిర్బ్రహ్మాచ్యుతేంద్రేషు భూరి ప్రాజ్ఞసువర్ణయోః' రితి విశ్వప్రకాశః. 'చంద్రశ్శుభ్రాంశుకర్పూరకాంపిల్యేషు పుమాన్ భవే' దితి శేషః.

* ద్వారమాత్రేఽపి గోపురమ్. ౧౮౪

గోపురశబ్దము వాఁకిలికిని, అపిశబ్దమువలనఁ బట్టణపువాఁకిలికిని, తుంగము స్తలకును పేరు. గోప్యత ఇతి గోపురం. గుపూ రక్షణే. రక్షింపఁబడునది.

* గుహాదమ్భౌ గహ్వరే ద్వే-

గహ్వరశబ్దము గుహకును, కపటమునకును పేరు. గాహ్యత ఇతి గహ్వరం. గాహూ విలోడనే. ప్రవేశింపఁబడునది 'గహ్వరంతు గుహా దంభౌ నికుంజే గహనేఽపి చ' ఇతి విశ్వప్రకాశః.

* రహోఽన్తికముపహ్వరే,

ఉపహ్వరశబ్దము ఏకాంతమునకును, సమీపమునకును పేరు. ఉపహూయతేఽస్మిన్ని త్యుపహ్వరం. హ్వేఞ్ స్పర్ధాయాం శబ్దే చ. దీనియందు పిలువఁబడుదురు.

* పురోఽధిక ముపర్యగ్రాణి -

అగ్రశబ్దము ముందరికిని, అధికమునకును, మీఁదికిని పేరు. ప్రధానునికి పేరగునపుడు త్రి. భిక్షాభేదమునకు పేరగునపుడు న. 'గ్రాసప్రమాణం భిక్షాస్యాదగ్రం గ్రాస చతుష్టయం.' ఉదా—ముందరికి అగ్రేసరః. అధికమునకు—సాగ్రంవర్షశతం. మీఁదికి - వృక్షాగ్రం. అగతీత్యగ్రం. అగి గతౌ. ముందరికిఁ బోవునది. 'అగ్ర మాలంబనే ప్రాంతే ప్రథమే ప్రమితాశన' ఇతి శేషః.

* అగారే నగరే పురమ్. ౧౮౪

మన్దిరం చ -

పురశబ్దమును, మందిరశబ్దమును ఇంటికిని, పట్టణమునకును పేళ్లు. పూర్యత ఇతి పురం. పౄ పాలన పూరణయోః. పరిపాలింపఁబడునది గనుక పురము. మందతేఽస్మిన్నితి మందిరం. మది స్తుతి మోద మద స్వప్న కాంతి గతిషు. దీనియందు సంతోషింతురు గనుక మందిరము. "గృహోఽపరిగృహేపురం, దేహే పాటలిపుత్రే చ గుగ్గులౌ కథితః పురః, పురావ్యయం పూర్వకాల" ఇతి. "మందిరో మకరాలయ" ఇతి చ శేషః.

* అథ రాష్ట్రోఽస్త్రీ విషయే స్యా దుపద్రవే,

రాష్ట్రశబ్దము దేశమునకును, ఉపద్రవమునకును పేరు. ఉదా— పరరాష్ట్రభయం. రాజత ఇతి రాష్ట్రం ష్ట్న. రాజృదీప్తౌ. ప్రకాశించునది.

* దరోఽస్త్రియాం భయే శ్వభ్రే -

దరశబ్దము భయమునకును, గుంటకును పేరు. దరణం, దీర్యత ఇతి చ దరః. ష్న. దౄ భయే; దౄ విదారణే. వెఱచుట, త్రవ్వఁబడునదియును దరము. ఈషదర్థమందు దరశబ్ద మవ్యయము. "దరదళిత హరిద్రాపింజరాణ్యంగకాని" "ఈషదర్థే దరాలింగ" మితి శేషః.

* వజ్రోఽస్త్రీ హీరకే పవౌ. ౧౮౫

వజ్రశబ్దము వజ్రమను రత్నమునకును, వజ్రాయుధమునకును పేరు. వజతి ప్రతిబంధరాహిత్యేనేతి వజ్రః. ష్న. వజ గతౌ. అడ్డము లేక పోవునది. "వజ్రం కులిశ శస్త్రయోః, మణివేధే రత్నభేద" ఇతి కేశవస్వామీ. "వజ్రస్త్వామలకే యోగే స్త్రీలింగస్స్యాన్మహౌషధా" వితి శేషః.

* తన్త్రం ప్రధానే సిద్ధాన్తే సూత్రవాయే పరిచ్ఛదే,

తంత్రశబ్దము ప్రధానమునకును, సిద్ధాంతమునకును, నూలిపడుగునకును, పరివారమునకును పేరు. ఉదా. ప్రధానమునకు—'స్వతంత్రః' సిద్ధాంతమునకు—'చతుర్ష పీఠమిదం తంత్రం' సూత్రవాయమునకు—

'తంత్రావాపః' పరివారమునకు—'తంత్రపతిః' అని. తనృత ఇతి తంత్రం. తను విస్తారే. విస్తరింపఁబడునది. "అథ తంత్రం స్యాత్కుటుంబార్థే చ కర్మణి, ఇతికర్తవ్యతాయాం చ సాధారణవిధౌ తథా, శిలాయా మమృతాయాం చ తంత్రవీణాగుణే తనా" వితి శేషః. 'తంత్రం స్వరాష్ట్రచింతా స్యా' దితి వైజయంతీ.

*ఔశీర శ్చామరే దణ్డేఽప్యౌశీరం శయనాసనే. ౧౮౬

ఔశీరశబ్దము చామరమునకును, యష్టికిని పేరైనపుడు పు. అపి శబ్దమువలన వట్టివేళ్లసంబంధమైనదానికి పేరైనపుడు త్రి. శయనమునకును, పీఠమునకును పేరైనపుడు న. శయన మనఁగా నిద్రయని కొందఱు. 'చామరే దండే' అనునపుడు 'చామరదండ' మని సుభూతి. ఉశ్యతే కామ్యత ఇ త్యుశీరం. ఉశీర మేవ ఔశీరం. వశ కాంతౌ. కోరఁబడునది.

* పుష్కరం కరిహస్తాగ్రే వాద్యభాణ్డముఖే జలే,
వ్యోమ్ని ఖడ్గఫలే పద్మే తీర్థౌషధివిశేషయోః. ౧౮౭

పుష్కరశబ్దము ఏనుఁగుతొండముకొనకును, మద్దెల మొదలైన వాద్యముల ముఖమునకును, నీళ్లకును, ఆకాశమునకును, కత్తివాఁదరకును, పద్మమునకును, తీర్థభేదమునకును, ఓషధివిశేషమునకును పేరు. ఉదా. తీర్థభేదమునకు—'పుష్కరం దుష్కరం గంతుం' ఓషధిభేదమునకు—'పుష్కరమూలం' అని. పుష్ణాతీతి పుష్కరం. పుష పుష్టౌ. పోషించునది. "ద్వీపే సర్పే పుష్కర స్స్యా" దితి శేషః.

* అన్తర మవకాశావధి పరిధానాన్తర్ధి భేద తాదర్థ్యే,
ఛిద్రాత్మీయ వినా బహి రవసర మధ్యేఽన్తరాత్మని చ. ౧౮౮

అంతరశబ్దము ఎడమునకును, మర్యాదకును, కట్టుకోకకును, వ్యవధానమునకును, విశేషమునకును, దానికొఱకిది యనునర్థమునకును, రంధ్రమునకును, తనసంబంధమైనదానికిని, అదివెలిగా ననువినార్థమునకును, వెలుపలికిని, అవసరమునకును, మధ్యప్రదేశమునకును, పరమాత్మకును, చకారమువలన అన్యమైనదానికిని పేరు. ఉదా. ఎడమునకు —'మృణాళసూత్రాంతర మప్యలభ్యం.' మర్యాదకు—'మాసాంతరం దేయం'. కట్టుకోకకు—'అంతరే శాటకాః'. వ్యవధానమునకు—'పర్వతాంతరితో దేశః'. విశేషమునకు—'యదంతరంవాయసవైనతేయ

యోః'. తాదర్థ్యమునకు—'ఓదనాంతర స్తండులః' రంధ్రమునకు—'అంతరం లబ్ధ్వా అరేః ప్రహరేత్', 'కుడ్యాంతరే ప్రవిష్టశ్చోరః' తనసంబంధమైనదానికి—'అయ మభ్యంతరో మమ'. దానిఁ బాసి యనునర్థమునకు—'అంతరేణ పురుషకారం న కించి త్సిధ్యతి' వెలుపలికి—'అంతరే చండాలగృహాః'. అవసరమునకు — 'అస్మిన్నంతరే కిమపి మాన్మథ మావిరాసీత్'. మధ్యప్రదేశమునకు—'ఆపయోరంతరేజాతా స్సరిత స్సాగర పర్వతాః'. పరమాత్మకు —'దృష్ట్వాంతరం జ్యోతి రుపరరామ.' అన్యార్థమునకు—'ధాన్యాంతరం వాచ్యాంతరం' అని. అంతం రాతీ త్యంతరం. రా దానే. అంతము నిచ్చునది. "అంతర స్సదృశాన్యయో" రితి శేషః. "అంతరః పరిధానీయే బాహ్యేస్వీయేఽన్తరాత్మని, క్లీబే మధ్యేఽవకాశే చ తాదర్థ్యేఽవసరేఽవధౌ. విశేషే వివరాంతర్ధిష్వవస్థాన వినార్థయో" రితి వైజయంతీ.

* ముస్తేఽపి పిఠరమ్ -

పిఠరశబ్దము తుంగముస్తెలకును, అపిశబ్దమువలన కుండకును, కవ్వపుకోలకును పేరు. పచ్యతే పచత్యస్మిన్నితి, పిఠతీతి చ పిఠరం. డుపచ్ష్ పాకే, పిఠ హింసాయాం. పాకము చేయఁబడును; దీనియందుఁ బాకము చేయుదురు. హింసించునదియును పిఠరము.

* రాజకశేరుణ్యపి నాగరమ్,

నాగరశబ్దము రాజకశేరువునకును, అపిశబ్దమువలన సొంటికిని పేరు. రాజకశేరు వనఁగా భద్రముస్త. తామరదుంప యని కొందఱు. తృణవిశేషమని మఱికొందఱు. నగరేభవం నాగరం - నగరమందుఁ బుట్టినది. "ప్రవీణం కుత్సితం వినా, అసంజ్ఞా నగరే జాతం నాగరం నాగరాయకే, త్రి ష్వథో పౌరతే బంధే నాగర" మితి శేషః.

* శార్వరం త్వన్ధతమసే ఘాతుకే భేద్యలిఙ్గకమ్, ౧౮౯

శార్వరశబ్దము కటికిచీఁకటికి పేరగునపుడు న. చంపుస్వభావము గలవానికి పేరగునపుడు త్రి. భేద్యలింగకశబ్దము ఇది మొదలుకొని రేఫాంతములు ముగియుదనుక ననువర్తించును గనుక ముందుఁ జెప్పఁబడు రేఫాంతశబ్దములు మూఁడులింగములయందును వర్తించును. శర్వర్యాం భవం, శృణాతీతి చ శార్వరం. శౄ హింసాయాం. రాత్రియందుఁ బుట్టు

నది గనుకను, హింసించువాఁడు గనుకను శార్వరము. పా. ఘాతుకే ఘేఽన్యలింగకం. చంపుస్వభావము గలయేనుఁగు.

* గౌరోఽరుణే సితే పీతే -

గౌరశబ్దము ఎఱుపువస్తువునకును, తెలుపువస్తువునకును, పచ్చని వస్తువునకును పేరు. మఱియు, మృగవిశేషమునకును పేరు. గూయత ఇతి గౌరః. గుఙ్ గతౌ. పొందఁబడునది గాని, యెఱుఁగఁబడునది గాని గౌరము.

* ప్రణకార్యప్యరుష్కరః,

అరుష్కరశబ్దము వ్రణముఁ జేయుదానికి పేరు. అపిశబ్దమువలన జీడిచెట్టునకుఁ బేరగునపుడు పు. అరుః కరోతీ త్యరుష్కరః. డు కృఞ్ కరణే. వ్రణమును జేయునది.

* జఠరః కఠినేఽపి స్యాత్ -

జఠరశబ్దము కఠినమయినవస్తువునకు పేరు. అపిశబ్దమువలన కడుపునకు పేరగునపుడు పు. జాయతేఽస్మిన్నితి జఠరః. జనీ ప్రాదుర్భావే. దీనియందు పుట్టును గనుక జఠరము. "కుక్షౌ తు జఠరో న స్త్రీ త్రిషు వృద్ధ కఠోరయోః" రితి రుద్రః.

* అధస్తాదపి చాధరః. ౧౯౦

అధరశబ్దము దిగువ నుండువస్తువునకును, అపిశబ్దమువలన హీనునికిని పేరగునపుడు త్రి. పెదవికి పేరగునపుడు పు. అధరత్వా దధరః. దిగువ నుండును. "నికృష్టేఽప్యధర స్త్రి" ష్వితి శేషః.

* అనాకులేఽపి చైకాగ్రః -

ఏకాగ్రశబ్దము కలఁతలేనివానికిని, అపిశబ్దమువలన సావధానుఁడైనవానికిని పేరు. ఏకమగ్రం చింతనీయమస్యే త్యేకాగ్రః - ఒక్కటే విచారించఁదగినదిగాఁ గలవాఁడు. "ఏకాగ్ర మేకతానేస్యా దేకాగ్రం చాప్యనాకుల" ఇతి విశ్వప్రకాశః.

* వ్యగ్రో వ్యాసక్త ఆకులే,

వ్యగ్రశబ్దము ఒకదానియందు మనస్సు తగిలినవానికిని, వేగిరపడువానికిని పేరు. విశేషేణ వివిధం చాంగతీతి వ్యగ్రః. అగి గతౌ మిక్కిలి గాని, వివిధముగాఁ గాని పోవువాఁడు.

* ఉప ర్యుదీచ్య శ్రేష్ఠే ష్వ ప్యుత్తర స్స్యాత్ -

ఉత్తరశబ్దము మీఁదికిని, ఉత్తరదేశము మొదలయినదానికిని, శ్రేష్ఠునికిని పేరు. అపిశబ్దమువలన ప్రత్యుత్తరమునకును పేరు. ఉదా. మీఁదికి-'ఇత ఉత్తరం.' ఉత్తరదేశమునకు-'ఉత్తరే కుబేరః.' శ్రేష్ఠునికి- 'లోకో త్తరః' అని. అతిశయే నోద్గత ముత్తరం - మిక్కిలి కనిపించునది. "దిశ్యుత్తరా స్త్రియాం పుంసి విరాటతనయేఽపి చ, ఉత్తరం ప్రతి వాక్యే స్యా" దితి శేషః.

* అనుత్తరః. ౧౯౧

ఏషాం విపర్యయే శ్రేష్ఠే-

అనుత్తరశబ్దము మీఁదఁ జెప్పినయర్థముల వ్యత్యాసమునందు వర్తించును. అనఁగా మీఁదుగానిదానికిని, ఉత్తరపుదేశము కానిదానికిని, ఉత్తమము గానిదానికిని, శ్రేష్ఠునికిని పేరు. ఉత్తరో న భవతీతి, న విద్యతే ఉత్తరోఽస్మాదితి చ అనుత్తరః- ఉత్తరముగానిది గనుకను, దీనికంటె నుత్తమమైనది లేదు గనుకను అనుత్తరము.

* దూరానాత్మోత్తమాః పరాః,

పరశబ్దము దవ్వయినదానికిని, తనకంటె నన్యమైనదానికిని, శ్రేష్ఠమైనదానికిని పేరు. శత్రువునకు పేరైనపుడు పు. పూర్యత ఇతి పరః. పౄ పాలన పూరణయోః. పూరింపఁబడునది. "పర శ్శత్రౌ వలింగస్స్యాత్కేవల" ఇతి శేషః.

* స్వాదు ప్రియౌ తు మధురౌ -

మధురశబ్దము తీయనివస్తువునకును, ఇష్టమైనవస్తువునకును పేరు. మధు మాధుర్య మస్యాస్తీతి మధురః - మాధుర్యము గలిగినది.

* క్రూరౌ కఠిన నిర్దయౌ. ౧౯౨

క్రూరశబ్దము కఠినమయినదానికిని, దయలేనివానికిని పేరు. మఱియు, భయంకరమైనదానికిని పేరు. కృణాతీతి క్రూరః. కృఞ్ హింసాయాం. హింసించునది.

* ఉదారో దాతృ మహతోః-

ఉదారశబ్దము దాతకును, దొడ్డవానికిని పేరు. ఉదియర్తీ త్యుదారః - ఔన్నత్యమును బొందువాఁడు. "దక్షిణేఽపి చ, స్యా దుదా

రోఽనుకూలే" తీతి శేషః.

* ఇతర స్త్వన్య నీచయోః,

ఇతరశబ్దము పరునికిని, క్షుద్రునికిని పేరు. ఏతీతి ఇతరః. ఇణ్ గతౌ పోవువాఁడు.

* మన్ద స్వచ్ఛన్దయోః స్వైరః -

స్వైరశబ్దము అలసునికిని, స్వతంత్రునికిని పేరు. స్వేన ఈర్తే గచ్ఛతీతి స్వైరః. ఈర గతౌ. స్వేచ్ఛచేతఁ జరించువాఁడు.

శుభ్ర ముద్దీప్త శుక్లయోః. ౧౯౩

శుభ్రశబ్దము ప్రకాశించువానికిని, తెల్లని వస్తువునకును పేరు. శోభత ఇతి శుభ్రం. శుభ శుంభ శోభార్థే. ప్రకాశించునది. "విజ్ఞేయం శుభ్ర మభ్రక" ఇతి శేషః.

లాంతములు

* చూడా కిరీటం కేశాశ్చ సంయతా మౌళయ స్త్రయః,

మౌళిశబ్దము శిఖకును, కిరీటమునకును, కొప్పునకును పేరు. ఇదిగాక అశోకవృక్షమునకును పేరు. మల్యత ఇతి మౌళిః. మల మల్ల ధారణే. ధరింపఁబడునది. 'త్రయః' అని పుంలింగనిర్దేశము మౌళిశబ్దము పుంలింగ మని సూచించుటకొఱకు. స్త్రీలింగమును గలదు. "కిరీటే మౌళి రస్త్రీ బే చూడా సంయతకేశయోః" అని రభసుఁడు. "కంకేళి పాదపే మౌళి" రితి శేషః.

* ద్రుమప్రభేద మాతఙ్గకాణ్డ పుష్పాణి పీలవః. ౧౯౪

పీలుశబ్దము గోఁగుచెట్టునకును, ఏనుఁగునకును, అమ్మునకును, పువ్వులకును పేరు. పిలతి, పిల్యతే చ పీలుః. పు. పిల గతౌ పోవునదియు, పొందఁబడునదియు పీలువు. "పీలవః పరమాణవ" ఇతి శేషః.

* కృతా న్తానేహసోః కాలః -

కాలశబ్దము యమునికిని, కాలమునకును పేరు. కలయతి ప్రాణిన ఇతి కాలః. కల కిల క్షేపే. ప్రాణులను పోఁ ద్రొబ్బువాఁడు.

* చతుర్థేఽపి యుగే కలిః,

కలిశబ్దము కలియుగమునకును, అపిశబ్దమువలన కలహమునకును పేరు. కల్యన్తేఽస్మిన్నితి కలిః. పు. కల కిల క్షేపే. దీనియందు

ద్రొబ్బఁబడుదురు.

* స్యా త్కురఙ్గేఽపి కమలః -

కమలశబ్దము ఇఱ్ఱికి పేరైనపుడు పు. అపిశబ్దమువలన తామరకును, నీళ్లకును పేరైనపుడు న. మహాలక్ష్మికి పేరైనపుడు స్త్రీ. కామ్యత ఇతి కమలః. కము కాంతౌ. కోరఁబడునది. 'కమలం సలిలే తామ్రే జలజే క్లోమ్ని భేషజే,మృగప్రభేదే కమలః కమలా శ్రీవరస్త్రియో' రితి విశ్వప్రకాశః.

* ప్రావారేఽపి చ కమ్బళః. ౧౯౫

కంబళశబ్దము ఉత్తరీయమునకును, అపిశబ్దమువలన కంబళికిని, గంగడోలునకును, సర్పవిశేషమునకును పేరు. కామ్యత ఇతి కంబళః. కము కాంతౌ. కోరఁబడునది. 'సాస్నాయాం నాగరాజే చ కంబలోఽథ కృమా వపి' ఇతి శేషః. 'కంబళో నాగరాజే స్యా త్సాస్నాప్రావారయోరపి' ఇతి విశ్వప్రకాశః.

* కరోపహారయోః పుంసి బలిః ప్రాణ్యఙ్గజే స్త్రియామ్,

బలిశబ్దము అప్పనమునకును, పూజోపకరణమునకును పేరైనప్పుడు పు. ఒడలితఱులకు పేరైనప్పుడు స్త్రీ. బలిచక్రవర్తికి పేరైనపుడు పు. బలంత్యనేనేతి బలిః. బల ప్రాణనే. దీనిచేత బ్రతుకుదురు. 'బలీ చామరదండేస్త్రీ త్వఙ్కోశే గృహదారుణి, బాణతాతే గంధకే నా నైవేద్య కరయోరపి' ఇతి ప్రతాపః.

* స్థౌల్య సామర్థ్య సైన్యేషు బలం నా కాక సీరిణోః. ౧౯౬

బలశబ్దము బలియుటకును, సత్త్వకును, సేనకును పేరైనపుడు న. కాకికిని, బలభద్రునికిని పేరైనపుడు పు. బలంత్యనేన బలం. బల ప్రాణనే. బలతి చిరం జీవతీతి, బల మస్యాస్తీతి చ బలః-దీనిచేత బ్రతుకుదురు బహుకాలము జీవించును, బలముగలవాఁడును గనుక బలము, బలుఁడును.

* వాతూలః పుంసి వాత్యాయామపి వాతాసహే త్రిషు,

వాతూలశబ్దము వాయుసమూహమునకు పేరైనపుడు పు. గాడ్పును సహింపనివానికి పేరైనపుడు త్రి. కొందఱు గాలిని సహించువానికిని పేరందురు. 'వాతూలో వాతసంఘాతే వాతకే మరుత స్సహే'

అని అజయుఁడు ఉన్మత్తునికిని పేరని స్వామి. వాతసమూహో వాతా సహశ్చ వాతూలః-వాయుసమూహమును, వాయువు నోర్వనివాఁడును వాతూలము, వాతూలుఁడు.

* చేద్యలిఙ్గ శ్శఠే వ్యాళః పుంసి శ్వాపద సర్పయోః. ౧౯౭

వ్యాళశబ్దము దుర్జనునకు పేరైనపుడు త్రి. పులికిని, పామునకును పేరైనపుడు పు. విరుద్ధ మా సమంతా దలతీతి వ్యాళః. అల భూష ణాదౌ. అడ్డగింపఁబడును.

* మలోఽస్త్రీ పాప విట్కిట్టాని -

మలశబ్దము పాపమునకును, విష్ఠకును, కిట్టమునకును పేరు. కిట్ట మనఁగా, 'వసా శుక్లమసృఙ్మజ్జా మూత్ర విట్కర్ణవిణ్ణఖాః, శ్లేష్మాశ్రు దూషికాస్వేదో ద్వాదశైతే మలా నృణాం' అను ద్వాదశమలములు. చిట్టెపుటాయి యని కొందఱు. మల్యత ఇతి మలః. స్న. మల మల్ల ధారణే. ధరింపఁబడునది. 'మలస్తు కృపణే త్రిషు' ఇతి శేషః.

* అస్త్రీ శూలం రుగాయుధమ్,

శూలశబ్దము శూలరోగమునకును, ఆయుధభేదమునకును పేరు. శూలయతీతి శూలం. శూల రుజాయాం. వ్యథ పెట్టునది. రోగభేదే భవే చ్ఛూలం మృత్యోః ప్రావరణాంతరే, యోగభేదే ధ్వజే శూలః శూలా పణ్యస్త్రియాం మతా. శూలం విక్రయణేఽపి స్యా'దితి ప్రతాపః.

* శఙ్కావపి ద్వయోః కీలః -

కీలశబ్దము చీలకును, అపిశబ్దమువలన అగ్నిజ్వాలకును పేరై నపుడు పు. మోఁచేతిపోట్లకు పేరైనప్పుడు సీ. కీల్యత ఇతి కీలః. కీల బంధనే. బంధింపఁబడునది. 'అథ కీలా స్యాత్ ప్రహారే రతిసంభవ' ఇతి శేషః.

* పాళిః స్త్ర్యశ్ర్యఙ్క పఙ్క్తిషు. ౧౯౮

పాళిశబ్దము అంచునకును, అడియాలమునకును, పఙ్క్తికిని పేరు. మఱియు, మీసాలు గలస్త్రీకిని, ప్రస్థమునకును, చెవితమ్మెకును పేరు. 'సశ్మశ్రుయువతిః పాళిః ప్రస్థకర్ణలతాఽపిచ' అని త్రికాండశేషము. అంకమనఁగా ప్రదేశ మని కొందఱు. పాల్యత ఇతి పాళిః. సీ. పాల రక్ష ణే. రక్షింపఁబడునది. 'పాళిః పఙ్క్త్యంకభేదయోః, అస్రే చ కర్ణతా

శాగ్రే పాళిస్స్యా త్ప్రిస్థయూకయోః. సంజాతశ్మశ్రుయోషాయా' మితిప్రతాపః.

* కలా శిల్పే కాలభేదేఽపి-

కలాశబ్దము చిత్తరువు మొదలైనపనులయందలి నేర్పునకును, ఏనూటనలువదిఱెప్పపాట్లు గల కాలమునకును, చకారమువలన చంద్రుని పదియాఱవపాలికిని, మూలద్రవ్యవృద్ధికిని, కళలకును, అవ్యక్తమధుర మయినధ్వనికిని, జీర్ణమైనదానికిని పేరగునపుడు త్రి. కల్యత ఇతికళా. కల సంఖ్యానే. ఎన్నఁబడునది. 'అంశమాత్రే మూలవృద్ధౌ సుషమా విద్యయో స్తథా, తత్తదాగమసిద్ధాసు గురుణి స్త్రీరజస్యపి. కలం శుక్రే వాచ్యలింగ మవ్యక్తమధురధ్వనౌ' ఇతి శేషః.

* ఆళి స్స ఖ్యావళీ అపి,

ఆళిశబ్దము చెలికత్తెకును, పఙ్క్తికిని, అపిశబ్దమువలన కట్టకును పేరు. అలతీ త్యాళిః సీ. అల భూషణాదౌ. అలంకరించును గనుక ఆళి.

* అబ్ధ్యమ్బువికృతౌ వేలా కాలమర్యాదయో రపి. ౧౯౯

వేలాశబ్దము సముద్ర ముప్పొంగుటకును, కాలమునకును, మర్యాదకును పేరు. అపిశబ్దమువలన అనాయాసమరణమునకును, చెల్లెలి కట్టకును, రాజుల భోజనమునకును పేరు. వేలతీతి వేలా. వేల్ఱ చలనే. చలించునది. "వేలా కాలే జలనిధే స్తీరనీరవికారయోః, అక్లిష్టమరణే రాగే సీమ్ని వారి బుధస్త్రియా" మితి ప్రతాపః.

* బహులాః కృత్తికా గావో బహులోఽగ్నౌ సితే త్రిషు,

బహులశబ్దము కృత్తికానక్షత్రమునకు పేరైనపుడు సీ. బహువచ నమువలన నల్లనివస్తువునకును పేరగునపుడు త్రి. గోవునకును, చకారము వలన ఏలకులకును పేరగునపుడు సీ. అగ్నికిని, కృష్ణపక్షమునకును పేరగు నపుడు పు. 'కృత్తికాసు స్త్రియాం భూమ్ని బహులా బహులా గవి, ఏలాయాం చ పుమానగ్నౌ కృష్ణపక్షే సితే త్రిషు' అని రభసుఁడు. అనే బహుత్వాత్, బహూ న్నర్థా లాతీతి చ బహులా. లా దానే. అనే కములైనవి గనుకను, అనేకార్థముల నిచ్చునది గనుకను బహుల.

* లీలా విలాసక్రియయోః-

లీలాశబ్దము స్త్రీలశృంగారచేష్టలకును, క్రియకును పేరు. లీయత

ఇతి లీలా, లీజ్ శ్లేషణే. కూడుకొనియుండునది.

* ఉపలా శర్కరాపి చ. ౨౦౦

ఉపలాశబ్దము మొరపమంటికి పేరైనపుడు స్త్రీ. అపిశబ్దమువలన రత్నమునకును, ఱాతికిని పేరగునపుడు పు. "ఉపలౌ రత్నపాషాణా వుపలా శర్కరాపి చ" అని రుద్రుఁడు. ఉప లాతీత్యుపలా. లా ఆదానే. సమీపమునకు తేఁబడునది.

* శోణితేఽమ్భసి కీలాలమ్-

కీలాలశబ్దము నీళ్లకును, నెత్తురునకును పేరు. కీలా నగ్నిజ్వాలా నలతీతి కీలాలం. అల భూషణ పర్యాప్తి వారణేషు. అగ్నిజ్వాలల నడ్డగించునది. టీ. స. కీల్యతే మాంసే బధ్యతే, అల్యతే త్వచా వార్యత ఇతి కీలాలం - శోణితం. కీల బంధనే, అల భూషణాదౌ.

* మూల మాద్యే శిఫా భయోః,

మూలశబ్దము మొదటికిని, ఊడకును, మూలానక్షత్రమునకును పేరు. మూలతీతి మూల. మూల ప్రతిష్ఠాయాం. నిలుకడ గలిగియుండునది. "మూల మంతిక కుంజయో" రితి శేషః.

* జాలం సమూహ ఆనాయో గవాక్ష క్షారకా వపి. ౨౦౧

జాలశబ్దము సమూహమునకును, వలకును, గవాక్షికిని, పసరు మొగ్గలకును, అపిశబ్దమువలన దంభమునకును పేరైనపుడు న. పొల్ల చెట్టునకు పేరైనపుడు 'జాలీ' అని స్త్రీలింగము. జలతీతి జాలం. జల ఘాన్యే. దట్టమైయుండునది. "పుమాన్ స్నిపద్రుమే జాలో జాలీ కోశాతకీ భవేత్, దంభేంద్రజాలయోః క్లీబ" మితి శేషః.

* శీలం స్వభావే సద్వృత్తే-

శీలశబ్దము స్వభావమునకును, మంచినడతకును పేరు. శీలతీతి శీలం. శీల సమాధౌ. నియతమై యుండునది.

* సస్యే హేతుకృతే ఫలమ్,

ఫలశబ్దము పండునకును, ప్రయోజనమునకును పేరు. మఱియు, బాణాగ్రమునకును, అరిగెకును పేరు. ఫలతీతి ఫలం. ఫల నిష్పత్తౌ. పుట్టునది. "ఫలం జాతిఫలే ముష్టౌ ముక్తాధాన్యకణేషు చ, బాణాగ్ర వార్తత్రిఫలే తక్కోలే ఫలకేఽపి చ" ఇతి శేషః. "ఫలం భావే ధనే

బీజే నిష్పత్తౌ భోగలాభయో" రితి కేశవస్వామీ.

* ఛది ర్నేత్రరుజోః క్లీబం సమూహే పటలం న నా. ౨౦౨

పటలశబ్దము ఇంటికప్పునకును, కండ్లవ్యాధికిని పేరైనపుడు న. సమూహమునకు పేరైనపుడు స్న. స్త్రీలింగమైనపుడు పటలీ అని ఈకారాంతరూపము. పటం విస్తారం లాతీతి పటలం. లా ఆదానే. విస్తారమును బొందునది. 'తిలకే చ పరిచ్ఛదే పటలం' ఇతి శేషః.

* అధస్స్వరూపయోరస్త్రీ తలమ్-

తలశబ్దము క్రిందికిని, స్వరూపమునకును పేరు. ఇదిగాక, అల్లెత్రాటిదెబ్బ తాఁకకుండఁ జేతికిఁ దొడుగుకొను అత్తెమునకును, అఱచేతిదెబ్బలకును పేరు. తలతీతి తలం. తల ప్రతిష్ఠాయాం. నిలిచియుండునది. "అథ తలం ముష్టి చపేటయోః, పృష్ఠే క్లీబం తాళతరా వితస్తౌ చ పుమాన్ భవే" దితి శేషః.

* స్యాచ్చామిషే పలమ్,

పలశబ్దము మాంసమునకును, ౩౨౦ గురిగింజలయెత్తునకును పేరు. పల్యత ఇతి పలం పల గతౌ. పొందఁబడునది.

* ఔర్వానలేఽపి పాతాళమ్ -

పాతాళశబ్దము బడబాగ్నికిని, అపిశబ్దమువలన పాతాళలోకమునకును పేరు. పత త్యస్మిన్నితి పాతాళం. పత్ ౢ గతౌ. దీనియందుఁ బడుదురు.

చేలం వస్త్రేఽధమే త్రిషు. ౨౦౩

చేలశబ్దము వస్త్రమునకు పేరయినపుడు న. అధమునికి పేరయినప్పుడు త్రి. స్త్రీలింగమైనప్పుడు ఈకారాంతము. చిల్యత ఇతి చేలం. చిల వసనే. కట్టుకొనఁబడునది. 'నపుంసి వసనే చేలం గర్హితాధమయోస్త్రిషు' ఇతి రుద్రః.

* కుకూలం శఙ్కుభిః కీర్ణే శ్వభ్రే నాతు తుషానలే,

కుకూలశబ్దము పసులు నాటినగుంటకు పేరగునపుడు న. కుమ్మునకు పేరగునపుడు పు. కుత్సితం కూల మస్యేతి కుకూలం - కుత్సితమైన దరి గలిగినది. టీ. స. దుర్గసమీపే ప్రతిపక్షసేనాసంచారపరిహారాయకృతే తీక్ష్ణలోహాదిశంకునిచితే మహాగర్తే నపుంసకలింగః కుకూలశబ్దః. తుషా

గ్నాతు పుల్లింగః. దుష్ప్రవేశ త్వేన కుత్సితకూలసాదృశ్యాత్ కుకూలః.

* నిర్ణీతే కేవల మితి త్రిలిఙ్గం త్వేకకృత్స్నయోః. ౨౦౪

కేవలశబ్దము నిర్ణయింపఁబడినదానికి పేరగునప్పుడు న. ఇతిశబ్దము వలన మకారాంతమైన యవ్యయమని కొందఱు. ఒకటికిని, అంతటికిని పేరగునపుడు త్రి. ఉదా. నిర్ణీతమునకు—'కేవలం దంతభంగాయ దంతిన శ్శైలతాడనమ్.' ఒక్కటికి—'కేవలోఽయం వ్రజతి.' అంతటికి—'కేవలా భిక్షవః' అని కేవ్యత ఇతి కేవలం. కేవృ సేవనే. ఆశ్రయింపఁబడునది.

* పర్యాప్తి క్షేమ పుణ్యేషు కుశలం శిక్షితే త్రిషు,

కుశలశబ్దము సామర్థ్యమునకును, శుభమునకును, పుణ్యమునకును పేరగునపుడు న. శిక్షింపఁబడినదానికిని పేరగునపుడు త్రి. కుత్సితమమంగళం శ్యతీతి కుశలం. శో తనూకరణే. అశుభమును జెఱుచునది. కుశాన్ లాతీతి కుశలః - కుశలను బుచ్చుకొనువాఁడు. లక్షణచేత నేర్పరిని జెప్పును.

* ప్రవాళ మఙ్కు రేఽప్యస్త్రీ -

ప్రవాళశబ్దము చిగురునకును, అపిశబ్దమువలన పవడమునకును, వీణాదండమునకును పేరు. ప్రవలత ఇతి ప్రవాళం. ప్న. వల సంచలనే. కదలునది. టీ. స. అంకురోఽత్ర నవకిసలయః.

* త్రిషు స్థూలం జడేఽపి చ. ౨౦౫

స్థూలశబ్దము మందబుద్ధి గలవానికిని, చిగురునకును, అపిశబ్దము వలన బలిసినవానికిని పేరు. స్థూలయతీతి స్థూలం. త్రి. స్థూల పరిబృంహణే. వృద్ధిఁబొందునది.

* కరాళో దన్తురే తుంగే -

కరాళశబ్దము ఒడ్డుమిట్టనేలకును, మిట్టపండ్లవానికిని, పొడవైనదానికిని పేరు. కరోతి భయమితి కరాళః. త్రి. డు కృఞ్ కరణే. భయమును జేయునది. 'క శేరుణికరాళం నప్ భీషణే వాచ్యలింగక' ఇతి శేషః.

* చారౌ దక్షే చ పేశలః,

పేశలశబ్దము అందమైనదానికిని, నేర్పరికిని, చకారమువలన కోయిలకును, ముసలమునకును పేరు. పింశతీతి పేశలః. పిశ అవయవే. అవయమై యుండునది. 'పేశలో మృదులే ప్రోక్తో ముసలే కోకిలే

హార' ఇతి శేషః.

* మూర్ఖేఽర్భకేఽపి బాల స్స్యాత్ -

బాలశబ్దము మూర్ఖునికిని, పిన్నవానికిని పేరైనపుడు త్రి. అపిశబ్దమువలన కురువేరునకు పేరైనపుడు న. పుచ్ఛమునకు పేరైనపుడు పు. వలత ఇతి బాలః. వల సంచలనే. చలించువాఁడు. 'బాలోఽజ్ఞే శ్వేభపుచ్ఛయోః, శిశౌ హ్రీబేరకచయో ర్బాలాతు త్రుటియోషితోః. బాలీ భాషాంతరే మేధా' వితి సర్వధరః. త్రుటిః=సూక్ష్మైలా. మేధిః = ఖలే దారు.

* లోల శ్చల సతృష్ణయోః. ౨౦౬

లోలశబ్దము కదలుదానికిని, ఆశ గలవానికిని పేరు. లోలతీతి లోలః. లుల సంచలనే. కదలునది.

వాంతములు.

* దవ దావౌ వనారణ్య వహ్నౌ-

దవ దావశబ్దములు అను అడవికిని, కాఱుచిచ్చునకును పేర్లు. దూయతే అనేనేతి, దునోతీతి చ దవో దావశ్చ. దూఙ్ పరితాపే, టు దు ఉపతాపే. తపింపఁజేయునది గనుక దవము, దావమును.

* జన్మహరౌ భవౌ,

భవశబ్దము పుట్టుటకును, ఈశ్వరునకును పేరు. మఱియు, సంసారమునకును పేరు. భవనం, భవ త్యస్మా త్సర్వమితి చ భవః. భూ సత్తాయాం. పుట్టుట గనుకను, ఇతనివలన పుట్టును గనుకను భవము. సత్తా సంసార కల్యాణ ప్రాప్త్యుపాదాన భస్మసు, భవ' ఇతి శేషః.

* మన్త్రీ సహాయస్సచివౌ-

సచివశబ్దము మంత్రికిని, తోడై యుండువానికిని పేరు. సచతి సమవైతీతి సచివః. షచ సమవాయే. కూడుకొనియుండువాఁడు. టీ. స. బుద్ధిసచివో మంత్రీ. కృష్యాదికర్మ స్వనుగ్రాహక స్సహాయః.

* పతిశాఖినరా ధవాః. ౨౦౭

ధవశబ్దము ఏలికకును, వెనిమిటికిని, చండ్రచెట్టునకును, మనుష్యునికిని పేరు. దూయతే అనేన, ధువతీతి చ ధవః. ధూఞ్ కంపనే. వీనిచేత కంపింపఁజేయఁబడును. కదలునదియును గనుక ధవుఁడు. 'ధవ

స్తు ధూతా స్యా' దితి శేషః.

* అవయ శ్శైల మేషార్కాః-

అవిశబ్దము పర్వతమునకును, గొఱ్ఱెకును, సూర్యునికిని పేరు. అవతీ త్యవిః. పు. అవ రక్షణే. రక్షించును గనుక అవి. 'అవిర్మూషిక కమ్బళే' ఇతి శేషః. ఆఖౌ కంబళే చేత్యర్థః. పుష్పవత్యాం తు విసర్జనీయ ఈకారాంతః ప్రాగుక్తః.

* ఆజ్ఞాహ్వానాధ్వరా హవాః,

హవశబ్దము ఆజ్ఞకును, పిలుచుటకును, యజ్ఞమునకును పేరు. హూయతేఽస్మిన్ హూతిః, హూయంతేఽస్మిన్నాజ్యాదీని చ హవః. హ్వేఞ్ స్పర్ధాయాం శబ్దే చ. హుదానాదనయోః. దీనియం దాజ్యాదులు వేల్వఁబడును గనుక హవము.

* భావస్సత్తా స్వభావాభిప్రాయ చేష్టాత్మజన్మసు. ౨౦౮

భావశబ్దము కలుగుటకును, స్వభావమునకును, అభిప్రాయమునకును, క్రియకును, ఆత్మకును, పుట్టుటకును పేరు. 'జంతుషు' అని పఠించి జంతువునకును పేరని కొందఱు. ఇంకను శృంగార చేష్టలకును, పూజ్యునికిని, శబ్దప్రవృత్తినిమిత్తమునకును పేరు. భవసం, భవతీతి చ భావః. భూ సత్తాయాం. పుట్టుటయు, పుట్టునదియు భావము. 'భావో బుధే విభూతౌ చ యోనౌ లీలాపదార్థయోః, రతివేగే శబ్దప్రవృత్తినిమిత్తే రసబంధిని, వికల్పనాదిషు ప్రాప్తౌ జనన్యపి పుమాన్భవేత్, భావః స్యాత్స్వభవసంబంధే భంభామవతి చ త్రి'ష్వితి శేషః. టీ. స. ద్రవ్యాదీనామస్తిత్వం సత్తా. యథా—'సర్వత్ర సర్వదా భావః కాలాకాశదిగాత్మనాం' సత్తాఖ్యాపరజాతిరపి భావ ఇతి తార్కికాణాం వ్యవహారః. స్వభావో యావద్ద్రవ్యభావీ ధర్మః. యథా—'భావానురక్తవనితాసురతైశ్శపేయం'. అభిప్రాయస్తాత్పర్యం. యథా—'అస్య శ్లోకస్య అయం భావ' ఇతి. చేష్టానామ ధాత్వర్థరూపా క్రియా. యథా—'ధాత్వర్థః కేవలశ్శుద్ధో భావ ఇత్యభిధీయతే' ఆత్మని యథా—'స్వం భావం భావయేద్యోగీ.' జంతుషు యథా—'వనధర్మేషు శక్త్యా కాలభవైర్గద్రివైశ్యైః సర్వభావానుపాలనమితి. అత్రత్యబుధశబ్దస్య భావో విద్వానితి ప్రాగుక్తనాట్యజ్ఞస్యైవ గ్రహణం.'

* స్యాదుత్పాదే ఫలే పుష్పే ప్రసవో గర్భమోచనే,

ప్రసవశబ్దము పుట్టుటకును, ఫలమునకును, పుష్పములకును, ప్రసూతికిని పేరు. ప్రసవనం, ప్రసూయతే చ ప్రసవః. షూఞ్ ప్రాణిప్రసవే. పుట్టుటయు, పుట్టునదియు ప్రసవము. టీ. స.ఉత్పద్యత ఇత్యుత్పాదః. అపత్యం. యథా—'అహో పశూనామపి ప్రసవవాత్సల్య' మితి మురారిః. అయ మనుజ్ఞాయామపి "భగవతః ప్రసవే."

* అవిశ్వాసేఽపహ్నవేఽపి నికృతావపి నిహ్నవః. ౨౦౯

నిహ్నవశబ్దము అవిశ్వాసమునకును, అపలాపించుటకును, తిరస్కరించుటకును, అపిశబ్దమువలన కపటమునకును పేరు. నిహ్నవనం నిహ్నవః. హ్నుఙ్ అపనయే. మోసపుచ్చుట నిహ్నవము.టీ అవిశ్వాసే- 'మమ చిత్తం ముహు 'రేతి నిహ్నవం' అపహ్నవః అపలాపః. యథా— "నిహ్నవే భావితో దద్యా" దితి. నికృతి స్తిరస్కారః. తత్ర—'స్ఫురత్తుషారాంశుమరీచిజాలై ర్వినిహ్నుతా స్ఫాటికసౌధపఙ్క్తి'రితి మాఘః. నికృతిశ్శాఠ్యమితి చంద్రః.

* ఉత్సేకామర్ష యోరిచ్ఛాప్రసవే మహ ఉత్సవః,

ఉత్సవశబ్దము ఉప్పొంగుటకును, కోపమునకును, ఇచ్ఛపుట్టుటకును, పండుగునకును పేరు. ఉత్సవతి సువతి చ ఉత్సవః. షూ ప్రేరణే, షుప్రసవైశ్వర్యయోః. ప్రేరేపించునది, పుట్టునది గనుక ఉత్సవము.

* అనుభావః ప్రభావే చ సతాం చ మతినిశ్చయే. ౨౧౦

అనుభావశబ్దము ప్రభావమునకును, పెద్దలయొక్క బుద్ధినిశ్చయమునకును, చకారమువలన సాత్వికాదిభావముల నెఱింగించునట్టి భ్రూవిక్షేపాదులకును పేరు. అనుభూయతే. ఆనేనే త్యనుభావః. భూ సత్తాయాం. దీనిచే ననుభవింపఁబడును.

* స్యాజ్జన్మ హేతుః ప్రభవః స్థానం చాద్యోపలబ్ధయే,

ప్రభవశబ్దము జన్మమునకు కారణమైనదానికిని, మొదట నెఱుఁగుటకు స్థానమైనదానికిని, చకారమువలన ప్రభవసంవత్సరమునకును పేరు. మొదట నెఱుఁగుటకు స్థానమైన దనఁగా, 'హిమవతో గంగా ప్రభవతి' అనుతావున గంగను మొదట నెఱుఁగుటకు స్థానమైనది హిమవంతము. ప్రభవసం, ప్రభవత్యస్మా దితి చ ప్రభవః. భూసత్తాయాం.

పుట్టుటగనుకను, దీనియందుఁ బుట్టుదురు గనుకను ప్రభవము. టీ. స జన్మహేతుః జన్మకారణం. తత్ర యథా—"క్వ సూర్యప్రభవో వంశ" ఇతి.

* శూద్రాయాం విప్రతనయే శస్త్రే పారశవో మతః. ౨౧౧

పారశవశబ్దము శూద్రవనితయందు బ్రాహ్మణునివలనఁ బుట్టినవానికిని, ఆయుధమునకును పేరు. పరాన్ శృణాతీతి పారశవః - ఒరులఁ బీడించువాఁడు. పరస్త్రియా అపత్యం వా - పరస్త్రీకిఁ బుట్టినవాఁడుగాని, "పుంసి పారశవః పుమాన్, పరస్త్రీతనయే శస్త్రే ద్విజాచ్ఛూద్రాసుతేఽపి చ" ఇతి మేదినీ.

* ధ్రువో భభేదే క్లీబం తునిశ్చితే శాశ్వతే త్రిషు,

ధ్రువశబ్దము ధ్రువుఁడను నక్షత్రమునకు పేరైనపుడు పు. నిశ్చయింపఁబడినదానికి పేరైనపుడు న. నిత్యమైనదానికి పేరైనపుడు త్రి. నిశ్చితమైనదానికెట్లనిన—"ధ్రువం ప్రణాశః ప్రహితస్య పత్రిణః" అని భారవి. నిత్యమునకు —'ధ్రువా విశ్వంభరా ద్యౌశ్చ ధ్రువం సర్వమిదం జగత్' అని. ధ్రువతీతి ధ్రువః. ధ్రువ స్థైర్యే. స్థిరమైయుండునది. "శివే వసౌ వధే రోగే ధ్రువః స్త్రీ గీతి మూర్వయోః, ధ్రువం తు నిశ్చయే తర్కే అవధా" వితి శేషః. శివః=కీలః. వధో=న్యగ్రోధతరుః, యోగో = విష్కంభాదిషు ద్వాదశః. తర్క=ఉత్ప్రేక్షా. స్రుగ్భేదే స్త్రీలింగః ప్రాగుక్తః.

* స్వో జ్ఞాతావాత్మని స్వం త్రిష్వాత్మీయే స్వోఽస్త్రియాం ధనే.

స్వశబ్దము జ్ఞాతికి పేరైనపుడు పు. తాననుటకు పేరైనపుడు న. పుంలింగమని కొందఱు. తనసంబంధమైనదానికి పేరైనపుడు త్రి. ధనమునకు పేరైనపుడు ప్న. ఉదా. జ్ఞాతికి - 'ఉల్మకానీవ మయి తే స్వాః -' ఆత్మకు-'హృది స్వ మవలోకయ'. ఆత్మీయమునకు - 'స్వదారనిరతః' ధనమునకు-'ప్రభూతా స్వా దీయంతే' అని. స్యతి దుఃఖం స్వః. షోఽన్తకర్మణి. దుఃఖమును జెఱుచునది గనుక స్వము. "జ్ఞాత్యాత్మనోః స్వః స్వం స్వోఽర్థః స్వం స్వః స్వాత్మీయమాత్రకే" ఇతి నానార్థరత్నకోశః. లక్ష్మీభృతోఽంభోధితటాధివాసాన్ బహూన్కృతాన్ స్వానివ పశ్యతి స్మ' ఇతి స్వశబ్దస్య ఆత్మవచనత్వే పుంలింగప్రయోగో మాఘకావ్యే.

* స్త్రీకటీవస్త్రబన్ధేఽపి నీవీ పరిపణేఽపి చ,

నీవీశబ్దము కోఁకముడికిని, మూలధనమునకును, అపిశబ్దమువలన

పండెముగట్టిన ద్రవ్యమునకును పేరు. నితరాం వీయత ఇతి నీవీ. వ్యేఞ్ సంవరణే. నియతముగా దాఁచఁబడునది. "నీవీ స్యాద్బంధనాగారే" ఇతి శేషః.

* శివాగౌరీ ఫేరవయోః -

శివాశబ్దము గౌరీదేవికిని, నక్కకును పేరు. మఱియును, కరకచెట్టునకును, ఉసిరికచెట్టునకును పేరు. శివునికిని పేరగునపుడు పు. శ్యతి దుఃఖాదికమితివా శివా. శో తనూకరణే. దుఃఖాదులఁ జెఱుచునది. "మోక్షే భద్రే సుఖే శివం, హీరే యోగాన్తరే వేదే వాలుకే గుగ్గులావపి" ఇతి శేషః.

* ద్వన్ద్వం కలహ యుగ్మయోః. ౨౧౩

ద్వంద్వశబ్దము యుద్ధమునకును, జతకును పేరు. మఱియు మిథునమునకును, రహస్యమునకును పేరు. ద్వయో రిదం, ద్వౌ ద్వౌచ ద్వంద్వం-ఇద్దఱి సంబంధమైనది, రెండును గనుక ద్వంద్వము. టీ.స.కలహే-'బాహుద్వంద్వప్రవృత్తయో' రితి. మిథునే - 'ద్వంద్వాని భావం క్రియయా వివవ్రు' రితి. "ద్వంద్వం రహస్యమర్యాదా యజ్ఞపాత్రప్రయోజన" ఇతి శేషః.

* ద్రవ్యాసు వ్యవసాయేషు సత్త్వ మస్త్రీ తు జన్తుషు,

సత్త్వశబ్దము ద్రవ్యమునకును, ప్రాణమునకును, ఉద్యోగమునకును పేరగునపుడు న. జంతువులకు పేరగునపుడు ప్న. సతో భావస్సత్త్వం - కలిగినవస్తువుయొక్క భావము సత్త్వము. టీ. స. ద్రవ్యే - 'సత్త్వే నివిశతేఽపై'తీతి. అసుషు-'అంతస్సత్త్వ' ఇతి. వ్యవసాయ ఉత్సాహః, తత్ర-'సర్వత్ర సత్త్వసంపన్న'ఇతి. ప్రాణిమాత్రే యథా-సర్వసత్త్వహితే రత' ఇతి. "సత్త్వం గుణే పిశాచాదౌ బలే ద్రవ్యస్వభావయోః, సద్భావే వ్యవసాయే చ చిత్తేప్రాణేషు శబ్ద్యత" ఇతి విశ్వప్రకాశః.

* క్లీబం నపుంసకే షణ్డే వాచ్యలిఙ్గ మవిక్రమే. ౨౧౪

క్లీబశబ్దము నపుంసకునికి పేరగునపుడు న. పరాక్రమహీనునికి పేరగునపుడు త్రి. క్లీబత ఇతి క్లీబం. క్లీబృ అధార్ష్ట్యే. దిట్టతనము లేనివాఁడు.

—శాంతములు—

* ద్వౌ విశౌ వైశ్య మనుజౌ -

విట్ శబ్దము వైశ్యునకును మనుష్యునికిని పేరు. విశతీతి విట్. శ. పు. విశ ప్రవేశనే. ప్రవేశించువాఁడు. టీ. స. మనుజో మనుష్య మాత్రం. తత్ర-'విశాంపతి ర్విష్టరభాజ మారా' దితి రఘువంశే.

* ద్వౌ చా రాభిమరౌ స్పశౌ,

స్పశశబ్దము వేగులవానికిని, యుద్ధమునకును పేరు. ద్రవ్యార్థమై యేనుఁగుతోఁగాని, పులితోఁగాని పోరెడు (జెట్టి) వాఁడని కొందఱు. స్పశతీతి స్పశః. స్పశ బాధన స్పర్శనయోః. బాధించువాఁడు. "స్పశః ప్రణిధి శుద్ధయో" రితి విశ్వప్రకాశః.

* ద్వౌ రాశీ పుఞ్జ మేషాద్యౌ-

రాశిశబ్దము ప్రోగునకును, మేషము వృషభము మొదలైన ద్వాదశరాసులకును పేరు. అశ్నుతఇతి రాశిః. పు. అశూ వ్యాప్తౌ. వ్యాపించునది.

* ద్వౌ వంశౌ కుల మస్కరౌ. ౨౧౫

వంశశబ్దము కులమునకును, వెదురునకును పేరు. వన్యత ఇతి వంశః. వన షణ సంభక్తౌ. ఆశ్రయింపఁబడునది. "పృష్ఠాస్థి గేహోర్ధ్వకాష్ఠే వంశే వేణౌ గణే కుల" ఇతి విశ్వప్రకాశః.

* రహః ప్రకాశౌ వీకాశౌ-

వీకాశశబ్దము ఏకాంతస్థలమునకును, ప్రకాశమునకును పేరు. ప్రకాశమనఁగా స్ఫుటమైనది. "వీకాశో విజనే స్ఫుటే". అని అజయుఁడు. విగతో, విశిష్టశ్చ కాశః ప్రకాశో౽స్యేతి వీకాశః. కాశృ దీప్తౌ. విగతమైనట్టియు శ్రేష్ఠమైనట్టియు ప్రకాశము గలది. పా. నీకాశః.

* నిర్వేశో భృతి భోగయోః,

నిర్వేశశబ్దము కూలికిని, భోగమునకును పేరు. ఉదా. భృతికి - 'ప్రతిగ్రహాజయక్రయనిర్వేశాధిగతైరర్థైః'. భోగమునకును .. 'వస్త్రాన్నపానంనిర్వేశః' అని. నిర్విశ్యత ఇతి నిర్వేశః. విశ ప్రవేశనే. నిర్పూర్వో భోగే. అనుభవింపఁబడునది.

* కృతాన్తే పుంసి కీనాశః క్షుద్ర కర్షకయోస్త్రిషు. ౨౧౬

కీనాశశబ్దము యమునికి పేరగునపుడు పు. దరిద్రునికిని, దున్నువానికిని పేరగునపుడు త్రి. కుత్సితం నాశయతీతి కీనాశః. ణశ అదర్శనే.

కుత్సితమును జెఱుచువాఁడు.

* పదే లక్ష్యే నిమిత్తే౽పదేశ స్స్యాత్-

అపదేశశబ్దము స్థానమునకును, వ్యాజమునకును ప. గుఱికిని, నిమిత్తమునకును పేరు. మఱియు, ప్రసిద్ధికిని పేరు. ఉదా. స్థానమునకు— 'త్యక్తాపదేశో యాతి'. వ్యాజమునకు — 'రక్షాపదేశాన్మునిహోమధేనోః'. నిమిత్తమునకు—"కేనాప్యపదేశేనాగతః'. ప్రసిద్ధికి—'ఔదార్య శౌర్య ధైర్యేషు నిస్సీమవ్యపదేశభాక్' అని. అపదిశ్యత ఇత్యపదేశః. దిశ అతిసర్జనే. విరుద్ధముగా నీయఁబడునది. "ప్రసిద్ధా వపదేశ స్స్యా" దితి శేషః.

* కుశ మప్సుచ,

కుశశబ్దము నీళ్లకును, చకారమువలన దర్భకును పేరు. కౌ శేత ఇతి కుశం. శీఙ్ స్వప్నే. భూమియం దుండునది. "ద్వీపరాజన్యయోః కుశః, ఛందోగస్తోత్ర గణనాశంకా వౌదుంబరే మత" ఇతి శేషః.

* దశా వ స్థానేకవిధాపి-

దశాశబ్దము బాల్యము మొదలైన యవస్థలకును, అపిశబ్దమువలన వత్తికిని, కోకచెఱఁగునకును పేరు. దశ్యతే ఛిద్యత ఇతి దశా. దంశ దశనే. చెఱుపఁబడునది. "దశా ప్రదీపవర్త్యా" వితి శేషః.

* ఆశా తృష్ణాపి చాయతా. ౨౧౭

ఆశాశబ్దము అధికమైన అపేక్షకును, అపిశబ్దమువలన దిక్కునకును పేరు. అశ్నుత ఇత్యాశా. అశూ వ్యాప్తౌ. వ్యాపించునది. ఆశాసన మాశా. ఆఙ్పూర్వ శ్శాసు ఇచ్ఛాయాం. ఇచ్ఛయించుట ఆశ. 'ఆశో వ్యాప్తౌ భుజౌ చ నా" ఇతి శేషః.

* వశా స్త్రీ కరిణీ వన్ధ్యా-

వశాశబ్దము స్త్రీకిని, ఆఁడుయేనుఁగునకును, గొడ్డుటావునకును పేరు. అధికమైనదానికి పేరైనపుడు త్రి.ఉశ్యత ఇతి వశా. వశ కాంతౌ. ఇచ్ఛయింపఁబడునది. "ప్రభుత్వేచ్ఛాయత్తతాసు వశోనా త్రిషుతద్వతి, స్త్రీ గవీసుతయోః స్త్రీస్స్యా" దితి శేషః. సుతా దుహితా. తథా చ వైజయంత్యాం-'వశాకరిణ్యాంవంధ్యాయాం రామాయాం దుహితర్యపి' ఇతి.

* దృగ్ జ్ఞానే జ్ఞాతరి త్రిషు,

దృక్ఛబ్దము జ్ఞానమునకు పేరగునపుడు సీ. ఎఱుఁగువానికి పేరగునపుడు త్రి. ఇదిగాక, నయనమునకును, చూచుటకును పేరగునపుడు సీ. చూచువానికి పేరగునపుడు త్రి. దర్శనం, పశ్యతీతి, దృశ్యతే అనయేతి చ దృక్. శ. చూచుటయు, చూచువాఁడును, దీనిచేత చూడఁబడును గనుకను దృక్కు.

* స్యాత్కర్కశ స్సాహసికః కఠో రామసృణావపి. ౨౧౮

కర్కశశబ్దము సాహసము గలవానికిని, కఠినునకును, పరుసనిదానికిని, అపిశబ్దమువలన దయలేనివానికిని పేరు. కృణాతీతి కర్కశః. త్రి. కౄహింసాయాం. హింసించునది. "కర్కశౌ క్రూరనిర్దయౌ" వితి శేషః. 'కఠోరమసృణావపి' ఇతి కేచిత్.

* ప్రకాశోఽతిప్రసిద్ధేఽపి-

ప్రకాశశబ్దము మిక్కిలి ప్రసిద్ధమైనవానికి పేరగునపుడు త్రి. అపిశబ్దమువలన, ఎండ మొదలయిన వెలుఁగునకును పేరు. ప్రకాశతే, ప్రకాశనం చ ప్రకాశః. కాశృ దీప్తౌ. ప్రకాశించునదియు, ప్రకాశించుటయు, ప్రకాశము. 'ప్రకాశః కాశవా నపి' ఇతి శేషః.

* శిశా వజ్ఞేఽపి బాలిశః,

బాలిశశబ్దము పిన్నవానికిని, ఎఱుక లేనివానికిని, అపిశబ్దమువలన మూర్ఖునికిని పేరు. బలిం శ్యతీతి బలిశః. శో తనూకరణే. బలిశ ఏవ బాలిశః. పూజను జెఱుచువాఁడు బలిశుఁడు; బలిశుఁడే బాలిశుఁడు.

* నృశంస ఖడ్గౌ నిస్త్రింశౌ-

నిస్త్రింశశబ్దము హింసించువానికిని, ఖడ్గమునకును పేరు. నిష్క్రాంత స్త్రింశదంగులీభ్యో నిస్త్రింశః - ముప్పదియంగుళములకంటె ఘనమైనది గనుక నిస్త్రింశము ఖడ్గము. తత్సామ్యమున హింసించువానియందును వర్తించును.

* పాశో బన్ధన శస్త్రయోః. ౨౧౯

పాశశబ్దము బంధనమునకును, ఆయుధమునకును పేరు. బంధనమనఁగా కట్టుటయును, త్రాడును. పశతీతి పాశః. పశ బాధనస్పర్శనయోః. బాధపెట్టునది.

* కోశోఽస్త్రీ కుట్మలే ఖడ్గపిధానేఽర్థౌఘ దివ్యయోః,

కోశశబ్దము మొగ్గకును, కత్తియొరకును, ధనసమూహమునకును, దివ్యప్రమాణభేదమునకును పేరు. 'దివ్యయోః' అనుదానిని 'దీప్యయోః' అని పఠించి ప్రకాశించువానికిని పేరని కొందఱు. కుశతీతి కోశః. పుం. కుశ సంశ్లేషణే. కూడుకొనియుండునది గనుక కోశము. టీ. స. కుట్మలో ముకుళః, తత్ర - "కోశద్వంద్వ మియం దధాతి నళినీ కాదంబ చంచుక్షత" మితి. ఖడ్గపిధానే యథా-'ఉన్ముక్తకంచుకతయేయముదారకాంతి శ్శస్త్రీవ శంబరరిపోరపనీతకోశే'తి. ఖడ్గగ్రహణముపలక్షణం - పిధాయకమాత్రే కోశశబ్దః అన్నమయాదీనాం పంచానామపి బ్రహ్మస్వరూపావరకత్వేన కోశ ప్రసిద్ధిః. అర్థౌఘః కృతాకృతోభయరూప సువర్ణ రజత సముదాయః. తత్ర - 'కోశాగార' మితి. దివ్యం = శపథః - దుర్గాభైరవాద్యాలయ దేవతాస్నానోదకపానరూపః. తత్ర 'విప్రం న పాయయేత్కోశ'మితి. "కోశ శ్శిశ్నే జాతిఫలే తథా శబ్దార్థసంగ్రహే" ఇతి శేషః. శేఫసి యథా-'కుర్వన్ కరికరక్రీడాం శనైః కోశం ప్రవేశయే'దితి రతిరహస్యే. అయం శబ్దః స్త్రీయోనావపి. యథా 'స్త్రీపుంసయోః కోశసామ్యే భావసామ్యం భవేద్ధ్రువ' మితి తత్రైవ ప్రయోగః. అత్ర శబ్దార్థసంగ్రహశబ్దేన పుస్తకమప్యుచ్యతే. తత్ర - 'కోశాంతరే త్వయం పాఠ', ఇతి లిఖంతి వ్యాఖ్యాతారః. 'వైదేశికేషు కోశేషు పాఠభేదాన్నిరీక్ష్యతా' దితి దక్షిణావర్తనాథశ్చ. "కోశవానాచార్య" ఇతి చ. అత్ర కేచిత్ కోశోఽస్త్రీతి శ్లోకార్థం షాంతేషు పఠంతి. వ్యాఖ్యాతృభిః కైశ్చి త్తత్రైవ వ్యాఖ్యాతం. అస్మాభిస్తు కతిపయటీకాకారపద్ధత్యా నానాగ్రంథదర్శనేన లోకవ్యవహారదర్శనేన చ శాంతేష్వేవ లిఖిత మితి.

షాంతములు

* సుర మత్స్యా వనిమిషా-

అనిమిషశబ్దము దేవతలకును, మత్స్యమునకును పేరు. న నిమిషత్యనిమిషః. మిష నిమీలనే. ఱెప్పపాటు లేనిది.

* పురుషా వాత్మ మానవౌ. ౨౨౦

పురుషశబ్దము జీవునికిని, మనుష్యునికిని పేరు. పిపర్తీతి పురుషః. పౄ పాలన పూరణయోః. పాలించువాఁడు.

* కాక ముత్సాల్వ ర్థగా ధ్వాజ్షే -

ధ్వాంక్షశబ్దము కాకికిని, కొక్కెరకును పేరు. ధ్వాంక్షతి మాంసమితి ధ్వాంక్షః. ధ్వాక్షి కాంక్షాయాం. మాంసము నిచ్ఛయించునది. "ధ్వాంక్షో తు బక వాయసా" వి త్యమరమాలా.

* కక్షో చ తృణ వీరుధా,

కక్షశబ్దము తృణమునకును, తీఁగెపొదకును, చకారమువలన నెండినయడవికిని, చంకకును, పాపమునకును పేరు. కష్యతఇతి కక్షః. కష హింసాయాం. హింసింపఁబడునది. "కక్ష పాప పరీధాన పశ్చాద్దంచల పల్లవ" ఇతి శేషః.

* అభీషుః ప్రగ్రహే రశ్మౌ-

అభీషుశబ్దము పగ్గమునకును, కిరణమునకును పేరు. అభి ఇష్యత ఇ త్యభీషుః. పు. ఇషు ఇచ్ఛాయాం. ఇచ్ఛయింపఁబడునది.

* ప్రైషః ప్రేషణ మర్దనే. ౨౨౧

ప్రైషశబ్దము అంపుటకును, పీడించుటకును పేరు. ప్రకృష్ట మేషణం ప్రైషః. ఇష గతౌ. ప్రకృష్టమైనగమనము ప్రైషము.

* పక్షః సహాయేపి-

పక్షశబ్దము సహాయమునకును, అపిశబ్దమువలన శుక్లకృష్ణపక్షములకును, ఱెక్కలకును, సాధ్యమునకును, విరోధమునకును, పార్శ్వమునకును పేరు. పక్ష్యత ఇతి పక్షః. పక్ష పరిగ్రహే. పరిగ్రహింపఁబడునది. "పక్షః పతత్రే కుచయోః పార్శ్వే సఖ్యాన్నృపస్య చ, గజేస్యా చ్చుల్లిరంధ్రే చ బలే సాధ్య విరోధయో" రితి శేషః. "పక్షో మాసార్ధకే పార్శ్వే గ్రహే సాధ్య విరోధయోః, కేశాదేః పరతో బృందే బలే సఖి సహాయయోః, పరతంత్రే ఘుల్లిరంధ్రే దేహాంగే రాజకుంజర"ఇతి విశ్వప్రకాశః.

* ఉష్ణీషం శిరోవేష్ట కిరీటయోః,

ఉష్ణీషశబ్దము తలకుఁ జుట్టు పాగా మొదలయినదానికిని, కిరీటమునకును పేరు. ఉష్ణనివారణార్థ మిష్యతే ఉశ్యత ఇతి వా ఉష్ణీషః. ఇషు ఇచ్ఛాయాం, వశ కాంతౌ. ఉష్ణనివారణార్థమై యిచ్ఛయింపఁబడునది గనుక ఉష్ణీషము.

* శుక్రలే మూషికే శ్రేష్ఠే సుకృతే వృషభే వృషః. ౨౨౨

వృషశబ్దము వీర్యవృద్ధి గలవానికిని, ఎలుకకును, శ్రేష్ఠునికిని, పుణ్యమునకును, ఆఁబోతునకును పేరు. ఉదా:—వీర్యవృద్ధి గలవానికిని-'వృషాస్యః ప్రయోగాః'. ఎలుకకు - 'వృషదంశకః'. శ్రేష్ఠునికిని - 'పురుష వృషః.' పుణ్యమునకు-'వృషోహి భగవాన్ ధర్మః.' వర్షతి, వృష్యతేవా వృషః. వృషు సేచనే. వర్షించునదిగాని, వర్షింపఁబడునదిగాని వృషము. "వృషఃపుంసిచరాశౌ నా కపిశచ్ఛ్వటరూపయోః, శృంగ్యామపి వృషా స్త్రీస్యా ద్ర్వతినామాసనం వృష" ఇతి శేషః.

* ద్యూతేఽక్షే శారిఫలకే ప్యాకర్షః -

ఆకర్షశబ్దము జూదమునకును, పాచికలకును, సారెలుండు పలకకును, అపిశబ్దమువలన ఆకర్షించుటకును పేరు. ఆకర్షతి, ఆకర్షణంచ ఆకర్షః. కృష విలేఖనే. ఆకర్షించునది, ఆకర్షించుటయును ఆకర్షము.

* అథాక్ష మిన్ద్రియే,

నా ద్యూతాఙ్గే కర్షచక్రే వ్యవహారే కలిద్రుమే. ౨౨౩

అక్షశబ్దము ఇంద్రియములకు పేరైనపుడు న. పాచికలకును, ఇరువదిరూకలయెత్తు తూనికగలదానికిని, బండికంటికిని, వ్యవహారమునకును తాండ్రచెట్టునకును పేరైనపుడు పు. అక్ష్ణోతీ త్యక్షః. అక్షూ వ్యాప్తౌ. వ్యాపించునది. 'అక్ష్ణో వ్యాప్తావాత్మనిచ'. ఇతి శేషః.

* కర్షూ ర్వార్తా కరీషాగ్నిః కర్షూః కుల్యాభిధాయినీ,

కర్షూశబ్దము వార్తకును, పిడుకనిప్పునకును పేరైనపుడు పు. నదికి పేరైనపుడు స్త్రీ. వార్తయనఁగా కృషి. కర్షణం, కర్షతి, కృష్యతే చ కర్షూః. కృష విలేఖనే. దున్నుటయును, పీడించునదియును, దున్నఁబడునదియును గనుక కర్షువు.

* పుంభావే తత్క్రియాయాంచ పౌరుషమ్-

పౌరుషశబ్దము మగతనమునకును, పురుషుఁడు చేయు క్రియకును, చకారమువలన మానిసిచేయెత్తుపొడవునకును పేరు. పురుషస్య భావః కర్మచ పౌరుషం-పురుషునియొక్క భావమును క్రియయును పౌరుషము. "పుంస్తేజసితు పౌరుష" మితి శేషః.

* విష మప్సుచ. ౨౨౪

విషశబ్దము నీళ్లకును, చకారమువలన విషమునకును పేరు. వేవే ష్టీతి విషం. విష్ ౢ వ్యాప్తౌ. వ్యాపించునది.

* ఉపాదానేఽప్యామిషం స్యాత్ -

ఆమిషశబ్దము కానుకకును, అపిశబ్దమువలన మాంసమునకును పేరు. ఉపాదాన మనఁగా లంచమని కొందఱు. అమ్యత ఇ త్యామిషం. అమగత్యాదౌ. పొందఁబడునది. టీ. 'ఉపాచ్చారః ప్రదానం దాహారో గ్రాహ్యయనే అపి' ఇతి అభిధానచింతామణౌ. ఉపశబ్దా దుత్తరేషాం చారదానాదిశబ్దానాం పర్యాయత్వాభిధానా దివా ఉదానశబ్దేన ఉపాయన ముచ్యతి ఇతి.

* అపరాధేఽపి కిల్బిషమ్,

కిల్బిషశబ్దము అపరాధమునకును, అపిశబ్దమువలన పాపమునకును పేరు. కిల్యతఇతి కిల్బిషం. కల కిల క్షేపే. ద్రొబ్బఁబడునది. 'కిల్బిషం దురితే రుజి' ఇతి శేషః.

* స్యా ద్వ్రష్టౌ లోకధాత్ర్యంశే వత్సరే వర్ష మస్త్రియామ్. ౨౨౫

వర్షశబ్దము వానకును, భారతవర్షము మొదలయిన భూఖండములకును, సంవత్సరమునకును పేరు. వర్షణం, వర్షత్యాప్యాయయతీతి చ వర్షః. ష్న. వృషు సేచనే. వర్షించుట గనుకను, ఆప్యాయనము చేయునది గనుకను వర్షము. 'వర్షం క్లైబ్యేపుమాన్మేఘు' ఇతి శేషః. 'పున్నపుంసకయోర్వర్షం జంబూద్వీపాబ్దవృష్టి' ష్వితి రుద్రశ్చ.

* ప్రేక్షా నృత్తేక్షణ ప్రజ్ఞాః -

ప్రేక్షాశబ్దము నాట్యమునకును, చూచుటకును, బుద్ధికిని పేరు. పా. నృత్తేక్షణం ప్రజ్ఞా. నృత్తమును జూచుటకును బుద్ధికిని పేరు. ప్రేక్షణం, ప్రేక్ష్యతే అనయేతిచ ప్రేక్షా. ఈక్ష దర్శనాంకనయోః. చూచుటయును, చూడఁబడునదియును ప్రేక్ష.

* భిక్షా సే వార్థనా భృతిః,

భిక్షాశబ్దము సేవించుటకును, యాచించుటకును, కూలికిని పేరు. భిక్షణం భిక్షా. భిక్ష యాచ్ఞాయాం. అడుగుట గనుక భిక్ష. "భిక్షా భిక్షితవస్తుషు" ఇతి శేషః.

* త్విట్శోభాపి -

త్విట్శబ్దము ఒప్పిదమునకును, అపిశబ్దమువలన దీప్తికిని పేరు. త్వేషణం త్విట్. ష. సీ. త్విష దీప్తౌ. ప్రకాశించుట గనుక త్విట్టు. "త్విడ్దీప్తౌ వ్యవసాయే చ జిగీషాయాం గిరిధ్వనా" వితి శేషః.

* త్రిషు పరే-

ఇఁకమీఁద షాంతములన్నియు మూఁడులింగములయందు వర్తించును.

* న్యక్షం కార్త్స్న్యనికృష్టయోః. ౨౨౬

న్యక్షశబ్దము అంతయు ననుటకును, అధమునికిని పేరు. నితరాం నికర్షేణ చ అక్ష్ణోతీతి న్యక్షం. అక్షూ వ్యాప్తౌ. మిక్కిలియును, నికృష్టముగాను వ్యాపించునదిగనుక న్యక్షము.టీ.స. అత్ర కార్త్స్న్యశబ్దస్య ధర్మవచనత్వేఽపి పూర్వవాక్యే న్యక్షశబ్దస్యాపి వాచ్యలిఙ్గవిధానాత్ కృత్స్నరూపే ధర్మిణ్యేవ పర్యవసానం 'న్యక్షః పరశురామే స్యా' దితి శేషః.

* ప్రత్యక్షేఽధికృతేఽధ్యక్షః -

అధ్యక్షశబ్దము సాక్షాత్తుగా నెఱుఁగఁబడుదానికిని, గ్రామాదులకధికారియైనవానికిని పేరు. అక్ష మధికృతః, అధ్యక్ష్ణోతీతి చ అధ్యక్షః. అక్షూ వ్యాప్తౌ. ఇంద్రియములను బొందునది గనుకను, ఉత్కృష్టముగా వ్యాపించునది గనుకను అధ్యక్షము, అధ్యక్షుఁడును.

* రూక్ష స్త్వప్రేమ్ణ్యచిక్కణే,

రూక్షశబ్దము ప్రేమలేనివానికిని, పరుసనిదానికిని పేరు. రూక్షయతీతి రూక్షః. రూక్ష పారుష్యే. పరుసనై యుండును గనుక రూక్షము. 'రూక్షస్స్యాత్పాదపాంతర' ఇతి శేషః.

షాంతములు

* రవి శ్వేతచ్ఛదౌ హంసౌ-

హంసశబ్దము సూర్యునికిని, హంసకును పేరు. మఱియు, లోభములేని రాజునకును, విష్ణువునకును, అంతరాత్మకును, మత్సరము లేనివానికిని, ఉత్తమసన్న్యాసికిని, ఉత్తరపదమైయుండునపుడు శ్రేష్ఠునికిని పేరు. 'నిర్లోభనృపతౌ విష్ణావంతరాత్మన్యమత్సరే, యతిభేదే చ హంసస్స్యా చ్ఛ్రేష్ఠే రాజాదిపూర్వకః' ఇతి. 'హంసో నిర్లోభనృపతౌ శారీర

మరుదంతరే, హయభేదే యోగిభేదే మంత్రభేదే విమత్సరే, పరమా త్మని విష్ణౌ చ శ్రేష్ఠే రాజాదిపూర్వక' ఇతి శేషః. హంతీతి హంసః. హన హింసాగత్యోః. పోవును గనుక హంస.

* సూర్యవహ్నీ విభావసూ. ౨౨౭

విభావసుశబ్దము సూర్యునికిని, అగ్నికిని పేరు. విభైవ వసు ధన మస్యేతి విభావసుః. పు. ప్రభయే ధనముగాఁ గలవాఁడు. 'విభావసు ర్హారభేద' ఇతి శేషః.

* వత్సౌ తర్ణకవర్షౌ ద్వౌ -

వత్సశబ్దము దూడకును, సంవత్సరమునకును పేరు. వసతి, వసత్య స్మిన్నితి చ వత్సః. వస నివాసే. ఉండునది. గనుకను, దీనియం దన్నియు నుండును గనుకను వత్సము.

* సారఙ్గాశ్చ దివౌకసః,

దివౌకశ్శబ్దము చాతకపక్షికిని, చకారమువలన దేవతలకును, పక్షి కిని పేరు. ద్యౌః ఓకః స్థాన మేషామితి దివౌకసః. పా. దివోకసః. స. పు. ఆకాశము స్థానముగాఁ గలది.

* శృఙ్గారాదౌ విషే వీర్యే గుణే రాగే ద్రవే రసః. ౨౨౮

రసశబ్దము శృంగారము మొదలైన నవరసములకును, విషమున కును, వీర్యమునకును, మధురాదిషడ్రసములకును, అనురాగమునకును, ద్రవమునకును పేరు. విష మనఁగా నీళ్లును, విషమును; వీర్యమనఁగా బలిమియును, పాదరసమును; ద్రవ మనఁగా ఆర్ద్రమైనదియును, పులి నీళ్లును. రస్యత ఇతి రసః. రస ఆస్వాదనే. ఆస్వాదింపఁబడునది. 'జలే శరీరధాతౌ చ తిక్తాదౌ పారదే రస' ఇతి త్రికాండశేషః.

* పుంస్యుత్తంసావతంసౌ ద్వౌ కర్ణపూరేఽపి శేఖరే,

ఉత్తంసశబ్దమును అవతంసశబ్దమును, అలంకారార్థమై చెవులకుఁ బెట్టు పువ్వులు సొమ్ములు మొదలైనవానికిని, శిరోభూషణమునకును పేళ్లు. ఉత్తంస్యతే అవతంస్యతే చానేనేతి ఉత్తంసః. అవతంసశ్చ. పు. తసి భూషాయాం. దీనిచేత నలంకరింపఁబడును గనుక ఉత్తంసము, అవ తంసమును. 'శేఖరే కర్ణపూరేఽ స్త్రీ స్యా దుత్తంసోఽవతంసవత్' అని రుద్రుఁడు.

* దేవభేదేఽనలే రశ్మౌ వసూ రత్నే ధనే వసు. ౨౨౯

వసుశబ్దము అష్టవసువులకును, అగ్నికిని, కిరణమునకును పేరైనపుడు పు. రత్నమునకును, ధనమునకును పేరైనపుడు న. వసతీతి వసుః. పు. వస నివాసే. ఉండును గనుక వసువు. టీ. స. కిరణధనయో ర్యథా—'నిరకాసయ ద్రవి మపేతవసుం వియదాలయా దపరదిగ్గణికా' ఇతి మాఘకావ్యే.

* విష్ణౌ చ వేధాః -

వేధశ్శబ్దము విష్ణువునకును, చకారమువలన బ్రహ్మకును, విద్వాం సునకును పేరు. విధతీతి వేధాః. స. పు. విధ విధానే. విధించువాఁడు. "వేధా బుధే" ఇతి శేషః.

* స్త్రీ త్వాశీ ర్హితాశంసాహిదంష్ట్రయోః,

ఆశీశ్శబ్దము హితమైనయర్థము గావలయు ననుటకును, పాము కోఱకును పేరు. ఆశాసనం, ఆశంసతీతి చ ఆశీః. స. స్త్రీ. ఆజ శ్శాసు ఇచ్ఛాయాం. ఇచ్ఛయించుటయు, హింసించునదియు ఆశీస్సు.

* లాలసే ప్రార్థనౌత్సుక్యే -

లాలసశబ్దము అడుగుటకును, ఔత్సుక్యమునకును పేరైనపుడు పు. విషయాసక్తునికి పేరైనపుడు త్రి. ఔత్సుక్య మనఁగా నభీష్టవస్తు వెపుడు దొరకునా యను ననురాగవిశేషము. లాలసనం లాలసః-మిక్కిలి యిచ్ఛయించుట. 'తృష్ణాతిరేకే వాంఛాయా మౌత్సుక్యే లాలసా ద్వయో' రితి రభసః.

* హింసా చౌర్యాదికర్మ చ. ౨౩౦

హింసాశబ్దము దొంగతనమునకును, ఆదిపదముచేత కొట్టుట మొదలయినదానికిని, చకారమువలన చంపుటకును పేరు. హింసనం హింసా. హిసి హింసాయాం. చంపుట గనుక హింస.

* ప్రసూ రశ్వాపి -

ప్రసూశబ్దము ఆఁడుగుఱ్ఱమునకును, అపిశబ్దమువలన తల్లికిని పేరు. ప్రసూయత ఇతి ప్రసూః. స్త్రీ. షూఙ్ ప్రాణిప్రసవే. బిడ్డలఁ గనునది.

* భూద్యావౌ రోదస్యౌ రోదసీ చ తే,

రోదసీశబ్దము భూమికిని, ఆకాశమునకును ప్రత్యేకముగాఁ బేరై

నపుడు ఈకారాంతస్త్రీలింగము. ఒక్కటిగాఁ బేరగునపుడు సకారాంత నపుంసకము. కొందఱు రోదసీ రోదశ్శబ్దములు రెండును భూమికిని, ఆకాశమునకును ఏకముగాను, ప్రత్యేకముగాను జెప్పిందురు. రుదంత్యస్మిన్నితి రోదః, రోదసీ చ. రుదిర్ అశ్రువిమోచనే. దీనియందు దుఃఖపడుదురు గనుక రోదస్సు, రోదసియును.

* జ్వాలాభాసో ర్నపుంస్యర్చిః -

అర్చిశ్శబ్దము అగ్నిజ్వాలకును, కాంతికిని పేరు. అర్చ్యత ఇత్యర్చిః. స. స్త్రీ. అర్చ పూజాయాం. పూజింపఁబడునది.

* జ్యోతి ర్భ ద్యోత దృష్టిషు. ౨౩౧

జ్యోతిశ్శబ్దము నక్షత్రమునకును, తేజస్సునకును, దృష్టికిని పేరు. ద్యోతత ఇతి జ్యోతిః. స. న. ద్యుత దీప్తౌ. ప్రకాశించునది. సూర్యునికిని, అగ్నికిని పేరగునపుడు పుల్లింగమును గలదు. 'జ్యోతి ర్నా భాస్కరేఽగ్నౌ చ క్లీబం ఖద్యోత దృష్టిషు' ఇతి రుద్రః. 'జ్యోతిః ప్రకాశే తారాయాం వేదాంగాంతరనేత్రయో' రిత్యజయశ్చ. 'జ్యోతిః పుంస్యగ్ని సూర్యయోః, చంద్రే చ' ఇతి శేషః.

* పాపాపరాధయో రాగః -

ఆగశ్శబ్దము పాపమునకును, అపరాధమునకును పేరు. అగంత్యనేనేత్యాగః. స. న. అగ కుటిలాయాం గతౌ. డీనిచేత కుటిలముగాఁ జరింతురు.

* ఖగ బాల్యాదినో ర్వయః,

వయశ్శబ్దము పక్షికిని, బాల్యము యౌవనము మొదలయిన వయస్సులకును పేరు. యౌవనమాత్రమునకును పేరని కొందఱు. వీయత ఇతి వయః. స. న. వీ గతిప్రజనకాంత్యసనఖాదనేషు. పొందఁబడునది. టీ. స. యౌవనే యథా—'వయగప్రాదుర్భావం ప్రథయతి పరీహాసఘణితి' రితి.

* తేజః పురీషయో ర్వర్చః -

వర్చశ్శబ్దము తేజస్సునకును, విష్ఠకును పేరు. వర్చతీతి వర్చః. స. న. వర్చదీప్తౌ. ప్రకాశించునది.'వర్చస్తురూపవ'దితి శేషః. రూప ఇవేత్యర్థః.

* మహ స్తూత్సవ తేజసోః. ౨౩౨

మహశ్శబ్దము పండుగునకును, తేజస్సునకును పేరు. మహ్యత ఇతి మహః. స. న. మహ పూజాయాం. పూజింపఁబడునది. ఉత్సవమునకు

పేరగునపుడు అకారాంతపుంలింగముగాఁ జెప్పఁబడెను. 'న ఖలు దూరగతోఽప్యతివర్తతే మహ మసా వితి బంధుతయోదితైః' అని మాఘము.

* రజో గుణోఽపి స్త్రీపుష్పే-

రజశ్శబ్దము రజోగుణమునకును, స్త్రీలబుతువునకును పేరు. చకారమువలన ధూళికిని పేరు. రంజ్యతే అనేనేతి రజః. స. న. రంజరాగే. దీనిచేత నెఱ్ఱఁగాఁ జేయఁబడును.

* రాహౌ ధ్వాన్తే గుణే తమః,

తమశ్శబ్దము రాహువునకును, చీఁకటికిని, తమోగుణమునకును పేరు. తామ్యం త్యనేనేతి తమః. స. న. తము గ్లానౌ. దీనిచేత బడలుదురు. 'క్లీబం తమోగుణే లోకే సైంహికేయాంధకారయోః' అని రభసుఁడు. రాహువునకు పేరైనపుడు పుంలింగమును గలదు. 'స్వర్భానుశ్చ తమో రాహుః సైంహికేయో విధుంతుదః' అని అమరమాలయందు పుంలింగకాండమునందుఁ జెప్పినాఁడు.

* ఛన్దః పద్యేఽభిలాషే చ-

ఛందశ్శబ్దము గాయత్రి మొదలైన ఛందస్సులకును, ఇచ్ఛకును పేరు. చకారమువలన వేదమునకును పేరు. ఛందయతీతి ఛందః. స. న. చది ఆహ్లాదనే. ఆహ్లాదమును జేయునది. అభిలాషకు పేరయినపుడు, అకారాంతమును గలదు. 'ఛందానువృత్తిదుస్సాధాస్సుహృదో విమనీకృతా' ఇతి మాఘకావ్యే. 'ఛందోఽభిలాషే ఛందశ్చ ఉత్సవే చ మహో మహః' ఇతి శబ్దభేదప్రకాశః. ౨౩౩

* తపః కృచ్ఛ్రాదికర్మ చ.

తపశ్శబ్దము సాంతపనము, చాంద్రాయణము మొదలయిన కృచ్ఛ్రములకును, చకారమువలన ధర్మమునకును పేరైనపుడు న. శిశిరర్తువునకును, మాఘమాసమునకును పేరైనపుడు పు. తపంత్యత్రేతి తపః, తపాశ్చ. స. తప సంతాపే. దీనియందు తపింతురు. 'తపో లోకే ధర్మమాత్రే క్లేశే శిశిర మాఘయో' రితి శేషః.

* సహో బలం సహా మార్గో-

సహశ్శబ్దము బలిమికి పేరైనపుడు న. మార్గశీర్షమాసమునకు పేరైనపుడు పు. సహంతే అనేన, అస్మిన్నితి చ సహః, సహాశ్చ.

స. షహ మర్షణే. దీనిచేత, దీనియందును ఓర్తురు గనుక సహస్సు. 'సహో జ్యోతిషి హేమంతే నా హాసవతి వాచ్యవ' దితి శేషః.

* నభః ఖం శ్రావణో నభాః,

నభశ్శబ్దము ఆకాశమునకు పేరైనపుడు న. శ్రావణమాసమునకు పేరగునపుడు పు. శూన్యత్వాత్, మేఘచ్ఛన్నత్వాచ్చ నభాతీతి నభః, నభాశ్చ. స. భా దీప్తౌ. శూన్యమయ్యును, మేఘచ్ఛన్నమయ్యు నుండుట వలన ప్రకాశించనిది. 'నభః క్లీబం జలధరే నా తు ఘ్రాణే పతద్గ్రహే, మృణాళసూత్రవర్షాసు' ఇతి శేషః.

* ఓక స్సద్మాశ్రయ శ్చౌకాః-

ఓకశ్శబ్దము ఇంటికిని, తావునకును, చకారమువలన వేగమునకును పేరు. ఉచ్య త్యస్మిన్ని త్యోకః. స. న. ఉచ సమవాయే. దీనియందు కూడి యుందురు గనుక ఓకస్సు. అకారాంత పుంలింగమును. 'స్యాదోకః పుం స్యదంతక' ఇతి శేషః.

* పయః క్షీరం పయోఽమ్బు చ. ౨౩౪

పయశ్శబ్దము పాలకును, నీళ్లకును పేరు. పీయత ఇతి పయః. స. న. పా పానే. పానము చేయఁబడునది.

* ఓజో దీప్తౌ బలే-

ఓజశ్శబ్దము బలిమికిని, తేజస్సునకును పేరు. ఉబ్జతి వ్యక్తీభవతీ త్యోజః. స. న. ఉబ్జ ఆర్జవే. స్పష్టమై యుండునది. మఱియు జ్యోతి శ్శాస్త్రపరిభాషచేత విషమసంఖ్యకును పేరైనపుడు అకారాంతము.

* స్రోత ఇన్ద్రియే నిమ్నగారయే,

స్రోతశ్శబ్దము చెవులు మొదలయిన యింద్రియద్వారములకును, నదీవేగమునకును పేరు. స్రవతీతి స్రోతః. స్రు ప్రస్రవణే. స్రవించు నది గనుక స్రోతస్సు. టీ. స. ఇంద్రియ మింద్రియస్థానగతం ద్వారం. 'స్రోతోభి స్త్రిదశఇజా మదం క్షరంత' ఇతి భారవిః. రయశబ్దేనాత్ర ప్రవాహః. యథా--తీవ్రస్రోతాః.

* తేజః ప్రభావే దీప్తౌ చ బలే శుక్రే ఽపి-

తేజశ్శబ్దము ప్రభావమునకును, కాంతికిని, బలిమికిని, రేతస్సునకును, అపిశబ్దమువలన తిరస్కారము నోర్వకుండుటకును పేరు. 'అధిక్షే

పావమానాదేః ప్రయుక్తస్య పరేణ యత్, ప్రాణాత్యయేఽప్యవస్థానం తత్తేజ స్సముదాహృతం' అని. తేజయతీతి తేజః. స. న. తిజ నిశాతనే. కృశముగాఁ జేయునది.

* అథ త్రిషు. ౨౩౫

ఇఁకమీఁద వచ్చుసాంతములన్నియుఁ ద్రిలింగములు. వీనిలో బీభత్సశబ్ద మొండు దక్క తక్కినవి స్త్రీలింగమున నీకారాంతములే.

* విద్వా న్విదంశ్చ -

విద్వచ్ఛబ్దము ఎఱుక గలవానికిని, చకారమువలన ఆత్మజ్ఞునకును, విద్వాంసునికిని పేరు. వేత్తీతి విద్వాన్. స. విద జ్ఞానే. ఎఱిఁగినవాఁడు. 'విద్వా నాత్మవిది ప్రాజ్ఞే పండితే చాభిధేయవ' దితి శేషః.

* బీభత్సో హింస్రోఽపి -

బీభత్సశబ్దము హింసించుస్వభావము గలవానికిని, అపిశబ్దము వలన రోఁతగలవానికిని, అర్జునునికిని పేరు. బీభత్సా స్యాస్తీతి బీభత్సః- రోఁతగలవాఁడు గనుక బీభత్సుఁడు. 'పార్థో ఘృణావాన్ బీభత్స' ఇతి శేషః.

* అతిశయే త్వమీ,

ముందరఁ జెప్పఁగలజ్యాయశ్శబ్దము మొదలు ౪ స్వార్థాతిశయ మందు వర్తించును.

* వృద్ధ ప్రశస్యయో ర్జ్యాయాన్ -

జ్యాయశ్శబ్దము మిక్కిలి వృద్ధునికిని, మిక్కిలి శ్రేష్ఠునికిని పేరు. అతిశయేన వృద్ధః ప్రశస్తశ్చ జ్యాయాన్. స. మిక్కిలి వృద్ధుఁడును మిక్కిలి ప్రశస్తమైనవాఁడును.

* కనీయాంస్తు యువాల్పయోః. ౨౩౬

కనీయశ్శబ్దము మిక్కిలి ప్రాయపువానికిని, మిక్కిలి యల్పమైన వానికిని పేరు. అతిశయేన యువా అల్పశ్చ కనీయాన్. స. మిక్కిలి ప్రాయపువాఁడును, మిక్కిలి కొంచెమైనవాఁడును.

* వరీయాం స్తూరు వరయోః-

వరీయశ్శబ్దము మిక్కిలి ఘనమైనవానికిని, మిక్కిలి శ్రేష్ఠునికిని పేరు. అతిశయేన ఉరుః, వరశ్చ వరీయాన్. స. మిక్కిలి అధిక

మైనవాఁడు, శ్రేష్ఠమైనవాఁడును.

* సాధీయాన్ సాధు బాఢయోః,

సాధీయశ్శబ్దము మిక్కిలి మంచివానికిని, మిక్కిలి దృఢమైనవానికిని పేరు. అతిశయేన సాధుః బాఢశ్చ సాధీయాన్. స. మిక్కిలి మంచివాఁడును, మిక్కిలి దృఢమైనవాఁడును గనుక సాధీయస్సు.

హాంతములు

* దళేఽపి బర్హమ్ -

బర్హశబ్దము ఆకునకును, అపిశబ్దమువలన నెమిలిపురికిని పేరు. బర్హతీతి బర్హం. బృహ వృద్ధౌ. వృద్ధిఁ బొందునది. 'బర్హం మయూరపింఛేఽథ ప్రాధాన్యోద్యోతవృద్ధిషు, పరివారే పుమా' నితి శేషః.

* నిర్బన్ధోపరాగార్కాదయో గ్రహాః. ౨౩౭

గ్రహశబ్దము నిర్బంధమునకును, సూర్యచంద్రగ్రహణములకును, సూర్యాదినవగ్రహములకును పేరు. నిర్బంధమనఁగా పట్టుట యని కొందఱు. గృహ్ణాతీతి గ్రహణం, గృహ్యత ఇతి చ గ్రహః. గ్రహ ఉపాదానే. పట్టును గనుకను, పట్టుటగనుకను, పట్టఁబడును గనుకను గ్రహము. "గ్రహోఽనుగ్రహ నిర్బంధ గ్రహణేషు రణోద్యమే, సూర్యాదౌ పూతనాదౌ చ సైంహికేయోపరాగయో" రితి శేషః.

* ద్వార్యాపీడే క్వాథరసే నిర్వ్యూహో నాగదన్తకే,

నిర్వ్యూహశబ్దము వాఁకిలికిని, సిగనుముడిచిన పూలదండకును, కషాయమునకును, కొణిగె మొదలయినదాని కాధారముగా గోడ మొదలయినదానియందు నాఁటిన కొయ్యకును పేరు. చిలకకొయ్యకు పేరని కొందఱు. నిర్యాం త్యస్మాత్, నిర్యాతీతి చ నిర్వ్యూహః. యా ప్రాపణే. దీనివలన పోదురు గనుకను, పోవును గనుకను నిర్వ్యూహము. టీ. స. ద్వారి ప్రతీహారదేశే. ఆపీడశబ్దేన కుడ్యాద్బహిర్నిర్గతం దారు కథ్యత ఇతి క్షీరస్వామి సుబోధినీకారౌ. తదుక్తం విశ్వకర్మణా—'స్థూణాతులాగ్రయోర్లగ్నం ద్విప్రాంతం తిర్యగున్నతమ్, ఆపీడ ఉచ్యతే దారు సోఽర్ధస్యాపీడ్య ధారణాత్' ఇతి. సుభూతిచంద్రస్తు 'శేఖర' ఇతి వ్యాఖ్యాయ. తత్ర రుద్రాభిధాన మాహ—'నిర్వ్యూసే శేఖరే ద్వారి నిర్వ్యూహో నాగదంతక' ఇతి.

* తులాసూత్రేఽశ్వాదిరశ్మౌ ప్రగ్రాహః ప్రగ్రహోఽపి చ. ౨౩౮

ప్రగ్రాహ ప్రగ్రహశబ్దములు ౨ త్రాసు తూనుకోల మొదలైనవాని త్రాటికిని, గుఱ్ఱము మొదలైనవానిఁ గట్టెడు పగ్గము మొదలైనదానికిని పేరు. ప్రగృహ్యతే అనేనేతి ప్రగ్రాహః, ప్రగ్రహశ్చ. గ్రహ ఉపాదానే. దీనిచేత కట్టఁబడును గనుక ప్రగ్రాహము, ప్రగ్రహమును. 'రశ్మౌ బంద్యాం నియమనే భుజే, హరిపాదపహేమ్నోశ్చ ప్రగ్రహ' ఇతి విశ్వప్రకాశః.

* పత్నీ పరిజ నాదాన మూల శాపాః పరిగ్రహాః,

పరిగ్రహశబ్దము పెండ్లామునకును, పరివారమునకును, పుచ్చుకొనుటకును, మొదటికిని, శాపమునకును పేరు. పరిగృహ్యత ఇతి పరిగ్రహః - పరిగ్రహింపఁబడునది.

* దారేష్వపి గృహాః -

గృహశబ్దము పెండ్లామునకును, అపిశబ్దమువలన నింటికిని పేరు. గృహ్యంత ఇతి గృహాః. గ్రహ ఉపాదానే. పుచ్చుకొనఁబడునది. పుంలింగము. నిత్యబహువచనము.

* శ్రోణ్యా మ ప్యారోహో వరస్త్రియాః. ౨౩౯

ఆరోహశబ్దము ఉత్తమస్త్రీయొక్క పిఱుఁదునకును, అపిశబ్దమువలన నేనుఁగుమావటివానికిని, ఎక్కుటకును, నిడుపునకును, పొడవునకును పేరు. ఆరుహ్యతే, ఆరోహతి, ఆరోహణం చ ఆరోహః. రుహ బీజజన్మని ప్రాదుర్భావే. ఎక్కఁబడును గనుకను, ఎక్కును గనుకను, ఎక్కుట గనుకను ఆరోహము. "ఆశ్వాసాదిని, ఆరోహణే ద్రాఘిమని మానే ప్యారోహ ఇష్యత" ఇతి శేషః.

* వ్యూహో బృన్దేఽపి -

వ్యూహశబ్దము సమూహమునకును, అపిశబ్దమువలన పొజుఁదీర్చుటకును పేరు. విశేషేణోహ్యత ఇతి వ్యూహః. ఊహ వితర్కే. విశేషముగా విచారింపఁబడునది. "వ్యూహో నా బలవిన్యాసనిర్మాణనికురుంబయో" రితి రుద్రః.

* అహి ర్వృత్రేఽపి -

అహిశబ్దము వృత్రాసురునికిని, అపిశబ్దమువలన పామునకును

పేరు. హంతీ త్యహిః. పు. హన హింసాగత్యోః. హింసించును గనుక అహి. అంహతి లోకాన్ వ్యాప్నోతీతి అహిః. అహి గతౌ. వృత్రే యథా—"ధృతః ధనుష్షండ మివాహివిద్విష" ఇతి భారవిః. "సర్పే వృత్రాసురేఽప్యహి" రితి రభసః.

* అగ్నీన్ద్వర్కా స్తమోపహాః,

తమోపహాశబ్దము అగ్నికిని, చంద్రునికిని, సూర్యునికిని పేరు. తమో ధ్వాంతమపఘ్నంతీతి తమోపహాః. హన హింసాగత్యోః. చీకటిని బోమొత్తుదురు గనుక తమోపహులు.

* పరిచ్ఛదే నృపార్హేఽర్థే పరిబర్హః -

పరిబర్హశబ్దము పరివారమునకును, రాజయోగ్యమైన శ్వేతచ్ఛత్ర చామరాదివస్తువులకును పేరు. పరిబర్హత ఇతి పరిబర్హః. బర్హ ప్రాధాన్యే. ప్రధానమైయుండునది.

నా నా ర్థా వ్య య ము లు.

* అవ్యయాః పరే. ౨౮౦

ఇఁకముందర లింగాది సంగ్రహ వర్గ దనుకఁ జెప్పఁగలశబ్దము లవ్యయములు. వానిలో నానార్థవర్గ ప్రస్తావమువలన నానార్థములైన యవ్యయములను ముందుఁ జెప్పి, పిమ్మట నేకార్థము లైనయవ్యయములు చెప్పఁబడుచున్నవి.—

* ఆ జీషదర్థేఽభివ్యాప్తౌ సీమార్థే ధాతుయోగజే,

ఆఙ్, అను అవ్యయము ఙకారానుబంధమైన ఆకారము. ఇది ఇంచుక యనునర్థమందును, అభివ్యాప్తియందును, సీమార్థమందును, క్రియాయోగమందుఁ బుట్టిన క్రియార్థద్యోతకత్వమందును వర్తించును. ఉదా. ఈషదర్థమునకు - 'ఆపాండరీభూతముఖచ్ఛవీనాం' అభివ్యాప్తికి- 'ఆకుమారం యశః పాణినేః' అభివ్యాప్తి యనఁగా మేరగాఁ జెప్పునర్థమునకు క్రియాసంబంధము గలుగుట. ఇక్కడ మేరగాఁ జెప్పిన కుమారులును పాణినియొక్క కీర్తి నెఱుంగుదు రని యర్థము. సీమార్థమునకు-'ఓద కాత్ప్రియం పాంథ మనువ్రజేత్' సీమార్థ మనఁగా మేరగాఁ జెప్పిన యర్థమునకు లోనైనదానికే క్రియాసంబంధము గలిగి, మేరగానున్నయర్థము

నకు క్రియాసంబంధము లేకుండుట. ఇక్కడ మేరగాఁ జెప్పినయుదకము దనుకనే బంధువుల నంపఁ బోవలయుఁగాని, ఉదకము దాఁటి పోఁగూడదు గనుక క్రియాసంబధము మేరయైన యుదకమునకు లేదు. ధాతుయోగజమునకు ఆహరతి, ఆదత్తే, ఆక్రామతి:—ఇక్కడ-ఆఙ్ క్రియతోఁ గూడుకొని ధాతువునందుండు ఆహరణమును, ఆదానమును, ఆక్రమణమును సూచించుచున్నది. టీ. ధాతుయోగజే అర్థ ఇతి. ధాతూనా మనేకార్థత్వే సత్యపి అనభివ్యక్తార్థా ఏవ ధాతవః. ఆఙాద్యుపసర్గయోగవశా దవిశేషే వర్తంతే. అతో ధాత్వర్థద్యోతకత్వేన ఉపసర్గాణామపి తదర్థత్వ ముచ్యతే. ఆఙిత్యస్య ఈషదాద్యర్థత్రయస్యాభిధాయకత్వం. ధాతుయోగజార్థస్య తు ద్యోతకత్వమితి వివేకః. ఏవ ముత్తరత్రాపి యథాయథం ద్రష్టవ్యం. ధాతుయోగజ ఇత్యస్య వివరణం శేషకారేణ దర్శితం. యథా—'క్రియోద్గమగ్రహాధర్షా శ్లేష శాపాభికాంక్షణే, అవష్టంభే కాలహృతౌ వుత్కంఠా నికటత్వయోః. స్పర్ధావాపనిషేధేషు వినామే బంధనే వధే, స్నానే సంస్థాసంప్రదాయదర్శనేషు విమర్శనే. విజ్ఞానే జ్ఞాపకే పారతంత్ర్యే త్యాగనియోగయోః, భూషాసంభాషణాలేఖ్యాభిముఖ్యాక్రమణేషు చ. వృత్త్యావృత్తిప్రాపణేషు ప్రతిశ్రవణవిస్తృతౌ, విస్రంభాభివిధోద్యోగే సంభ్రమాభ్యవహారయోః. స్థాన ఆవరణాహ్వానే ఆధాపూజాశ్రమేషు చ, ఉత్కిరణగళానందనేషు సంచయే చాఙ్ ప్రవర్తత' ఇతి.

* ఆ ప్రగృహ్యః స్మృతౌ వాక్యేఽపి-

ఆ అను ప్రగృహ్యసంజ్ఞక మయినయవ్యయము స్మరణమందును, మునుపు చెప్పినవాక్యార్థమును సూచించుటయందును, లేక వాక్యపూరణమందుఁగాని వర్తించును. ఉ. స్మరణమునకు - ఆ ఏవం కిల తత్. వాక్యమునకు - 'ఆ ఏవం మన్యసే - ఆ అద్య స్వాదిష్టం భోజనం లబ్ధ' మితి. ప్రగృహ్యసంజ్ఞమైనందుకు 'ఆ ఏవం' అనుదిక్కున సంధి లేక స్వభావమున నుండుట ప్రయోజనము.

* ఆ స్తు స్యాత్కోపపీడయోః. ౨౮౧

'ఆః' అనునవ్యయము విసర్గముతోఁ గూడిన ఆకారము. ఇది-కోపమందును, పీడయందును వర్తించును. ఉదా. కోపమునకు - 'ఆః రక్ష

స్తిష్ఠ'. పీడకు—'విద్యాం మాతర మాః ప్రదర్శ్య నృపసూర్ భక్షుస్వ. ఆః కష్టం వర్తంతే' అని.

* పాప కుత్సేషదర్థే కు -

కు - ఇది పాపమందును, నిందయందును, ఇంచుక యను నర్థమందును వర్తించును. ఉ. పాపార్థమునకు-'త్యజేత్కుజనసంగతిం' నిందకు-కుభోజనం' ఈషదర్థమునకు—'కోష్ణం కవోష్ణం.'

* ధి జ్నిర్భర్త్సన నిన్దయోః,

ధిక్-ఇది తిరస్కరించుటయందును, దోషము చెప్పుటయందును వర్తించును. ఉ. తిరస్కారమునకు - 'ధిగ్గ్రామం నిష్ఠురాలాపం' నిందకు- 'ధి గిమాం దేహభృతా మసారతామ్'.

* చాన్వాచయ సమాహారేత రేతరసముచ్చయే. ౨౮౨

చ-ఇది అన్వాచయమందును, సమాహారమందును, ఇతరేతరయోగమందును, సముచ్చయమందును వర్తించును. మఱియు, పాదపూరణ, పక్షాంతర, హేతు, నిశ్చయములయందును వర్తించును. అన్వాచయమనఁగా రెండుక్రియలలో నొకటి ప్రధానమై, మఱియొకటి యప్రధానమైయుండుట. ఎట్టులనిన—భిక్షామట గాం చానయ, ఇక్కడ భిక్షాటన మవశ్యమ్ము గనుక ప్రధానము. ఆవును జూచినయెడలఁ దోలుకొనిరమ్ము; లేనియెడల ప్రయత్నమునఁ బోవలదని భావము గనుక గవానయన మప్రధానము. సమాహార మనఁగా-ఒక క్రియలో నవయవము లయిన అర్థములకు ప్రాధాన్యము లేక సముదాయమే ప్రధానమైయుండుట. ఎట్లనిన—ఛత్రోపానహం. అశ్వబలీవర్దం. ఇక్కడ అశ్వబలివర్దాదిసముదాయమునకే ప్రాధాన్యముగాని, అవయవములైన యశ్వాదులకును, బలీవర్దాదులకును ప్రాధాన్యము లేదు. ఇతరేతరయోగ మనఁగా, పరస్పరసాపేక్షములైన యవయవార్థములకు, ఒక క్రియతో సంబంధము గలుగుట. ఎట్టులన—దేవదత్తయజ్ఞదత్తాభ్యామిదం కార్యం. ఇక్కడ దేవదత్తయజ్ఞదత్తులు కూడుకొని కార్యము చేయవలెను గనుక, అవయవార్థములు పరస్పరసాపేక్షములు. సముచ్చయ మనఁగా, పరస్పరనిరపేక్షము లయినయవయవార్థములకు నొక క్రియతో సంబంధము గలుగుట. 'రాజ్ఞో గా రశ్వాః పురుషశ్చ' అని. ఇక్కడ గవాదు లొక

టొకటి నపేక్షించక ప్రత్యేకము సంబంధించును. "చ చేదర్థే నకారే స్యా దవధారణ ఖేదయోః, పాదస్య పూరణే హేతౌ తుల్యయు గ్వినియోగయో" రితి శేషః. యదా చేతి నిపాతస్య ణకార ఇత్సంజ్ఞా, తదా చేదర్థే వర్తత ఇత్యర్థః. తదుక్తం 'చణ్ చేదర్థ' ఇతి.

* స్వ స్త్యాశీః క్షేమ పుణ్యాదౌ—

స్వస్తి—ఇది ఆశీర్వాదమందును, నిరుపద్రవమందును, పుణ్యమునందును, ఆదిశబ్దమువలన శుభాదులయందును వర్తించును. ఉ. ఆశీర్వాదమునకు—'స్వస్తి తేఽస్తు లతయా సహవృక్ష'. నిరుపద్రవమునకు—'స్వస్తి ప్రజాభ్యః', 'భూతానుకంపా తవ చేదియంగౌ రేకా భవేత్స్వస్తిమతీ త్వదంతే'. పుణ్యమునకు—'స్వస్తిమాన్ స్వర్గమశ్నుతే'. శుభమునకు—'స్వస్తివాక్యం తతః కుర్యాత్' 'ప్రాస్థానికం స్వస్త్యయనం ప్రయుజ్య' స్వస్తిశ్రీమ దిత్యాదులును.

* ప్రకర్షే లఙ్ఘనేఽప్యతి,

అతి—ఇది మిక్కిలి యనునర్థమందును, దాఁటు ననునర్థమందును, అపిశబ్దమువలన పూజయందును వర్తించును. ఉ. మిక్కిలి యనుటకు—'అతివృద్ధః' 'అతిశేతే'. గడచుటకు—'అతీతకాలస్త్వహమభ్యుపేతః'' 'అతిః పూజాతిక్రమణాతిదేశవ్యాధియాపనే, ఆరోపణే చ నిర్బంధే వినాశానుజ్ఞయో రపి' ఇతి శేషః. అపిశబ్దాత్ భయకపటయోః.

* స్వి త్ప్రశ్నే చ వితర్కే చ-

స్విత్—ఇది ప్రశ్నయందును, వితర్కమందును వర్తించును. ఉ. ప్రశ్నకు—'కస్స్విదేకాకీ చరతి'. వితర్కమునకు, 'అథ స్విదాసీదుపరి స్విదాసీత్'.

* తు స్యా ద్భేదేఽవధారణే. ౨౮౩

తు—ఇది విశేషమందును, నిశ్చయమందును వర్తించును. మఱియు, హేతుపాదపూరణములయందును వర్తించును. ఉ. విశేషమునకు—'పూజ్యా గాః కపిలా తు పూజ్యతరా'. నిశ్చయమునకు—'వేదా స్తు ప్రమాణం'. పూజకు—'వేదాఢ్యస్తు ద్విజాతీనాం'. హేతువునకు—'దిశస్తు జలదైశ్ఛన్నా భవిత్రీ వృష్టిసంహతిః' పాదపూరణమునకు—'తతస్తు ధర్మరాజం తం', 'త్వార్చే హేత్వోః పాదపూర్త్యా' వితి శేషః.

* సకృత్సహైకవారే స్యాత్ -

సకృత్ — ఇది కూడ ననునర్థమందును, ఒకసారి యనుటయందును వర్తించును. ఉ. కూడ ననుటకు—'దేవదత్తయజ్ఞదత్తౌ సకృద్భుంజాతే'. ఒకసారి యనుటకు—'సకృత్ప్రదీయతే కన్యా' టీ. స. అపిశబ్దాత్సర్వదేత్యర్థే. 'సకృత్తరుణా దేవాః' సర్వదా యువాన ఇత్యర్థః.

* ఆరాద్దూర సమీపయోః,

ఆరాత్ — ఇది దూరమందును, సమీపమందును వర్తించును. ఉ. దూరమునకు—'ఆరాద్గతో దృష్టిపథం వ్యతీతః'. సమీపమునకు—'తమర్చ్యమారాదభివర్తమానం'.

* ప్రతీచ్యాం చరమే పశ్చాత్ -

పశ్చాత్ — ఇది పడమటిదిక్కునందును, వెనుకదిక్కునందును వర్తించును. ఉ. పడమటిదిక్కునకు-'పశ్చాదస్తం గతో రవిః' వెనుకకు-'పశ్చాద్యాతి', శ్రోత్రియేభ్యః పూర్వం దీయతాం పశ్చాదితరేభ్యః'.

* ఉతాప్యర్థ వికల్పయోః. ౨౪౪

ఉత-ఇది అప్యర్థమందును, వికల్పమందును వర్తించును. అప్యర్థమనఁగా దృఢార్థమును, ప్రశ్నయును. ఉ. దృఢార్థమునకు-'ఉత భింద్యాచ్ఛిరసా శిలోచ్చయం'. ప్రశ్నకు—'ఉత దండః పతిష్యతి'. వికల్పమునకు—'ఉత పర్వతో భిద్యేత' 'ఉత తృప్యేద్వజ్రీ' "వితర్కేఽపి భవేదుత, పాదస్య పూరణే ప్రశ్నే" ఇతి శేషః.

* పునస్సహార్థయో శ్శశ్వత్ -

శశ్వత్ -ఇది మఱియు ననునర్థమందును, కూడ ననునర్థమందును వర్తించును. పా. పునస్సదార్థయోః. ఉ. మఱియు ననుటకు-శశ్వత్పశ్యత శబ్దవార్ధిలహరీవిదోల్బణం'. కూడ ననుటకు - 'శశ్వద్భుంజాతే'. సదా యనునర్థమందు-'శాశ్వతం వైరం', 'స్యాచ్ఛశ్వత్సహ సంతతే' ఇతి శేషః.

* సాక్షాత్ప్రత్యక్ష తుల్యయోః,

సాక్షాత్ — ఇది ప్రత్యక్షమందును, సమానమందును వర్తించును. ఉ. ప్రత్యక్షమునకు—'సాక్షాద్దృష్టోఽసి'. సమానమునకు - 'ఏషా సాక్షాల్లక్ష్మీః'.

* ఖేదానుకమ్పా సంతోష విస్మయామన్త్రణే బత. ౨౪౫

బత - ఇది ఖేదమందును, దయయందును, సంతోషమందును, ఆశ్చర్యమందును, పిలుచుటయందును వర్తించును. ఉ. ఖేదమునకు-'అహో బత మహత్కష్టం'. దయకు-'మా రోదీర్బత పుత్ర త్వం'. సంతోషమునకు - 'బత ముక్తాః స్మ కిల్బిషాత్'. ఆశ్చర్యమునకు - 'అహో బతాసి స్పృహణీయవీర్యః' ఆమంత్రణమునకు-'ఏహి బత' 'బత వితరత తోయం తోయవాహా హిమాన్తం.'

* హన్త హర్షేఽనుకమ్పాయాం వాక్యారమ్భవిషాదయోః,

హంత-ఇది సంతోషమందును, దయయందును, వాక్యారంభమందును, దుఃఖపడుటయందును వర్తించును. ఉ. సంతోషమునకు - 'హంత జీవితాస్స్మః', దయకు-'మారోదీర్హన్త పుత్రక', వాక్యారంభమునకు - 'హంత తే కథయిష్యామి', విషాదమునకు-'హంత హతాః పథికగేహిన్యః.'

* ప్రతి ప్రతినిధౌ వీప్సా లక్షణాదౌ ప్రయోగతః. ౨౪౬

ప్రతి-ఇది సదృశార్థమందును, వీప్సయందును, లక్షణమందును, ఆదిశబ్దమువలన ఇత్థంభూతాఖ్యానమందును, భాగమందును, ప్రతిదానమందును వర్తించును. వీప్సయనఁగా, గుణక్రియలచేత నన్నివస్తువులను ప్రత్యేకముగా వ్యాపింప నిచ్ఛయించుట. లక్షణ మనఁగా, చిహ్నము. ఇత్థంభూతాఖ్యాన మనఁగా, ఒకప్రకారమును బొందినవానిఁగాఁ జెప్పుట. ప్రతిదానమనఁగా, నొకటి నిచ్చి మఱియొకటిఁ బుచ్చుకొనుట. ఉ. ప్రతినిధికి - 'అభిమన్యురర్జునాత్ప్రతి'. వీప్సకు - 'వృక్షం వృక్షం ప్రతిసించతి' లక్షణమునకు-'వృక్షం ప్రతి విద్యోతతే విద్యుత్', ఇత్థం భూతాఖ్యానమునకు-'సాధుర్మాతరం ప్రతి'. భాగమునకు - 'యదత్ర మాం ప్రతి స్యాత్ తద్దీయతాం,' ప్రతిదానమునకు-'తిలేభ్యో మాషాన్ ప్రతియచ్ఛతి' టీ. స. ప్రయోగత ఇత్యస్యాయమర్థః. న కేవలం సూత్రద్వయానుసారేణోక్తాః. ఏత ఏవ ప్రతిశబ్దస్యార్థాః. కింతు లోక ప్రయోగానుసారేణ అన్యేఽప్యర్థా లక్షణాదావిత్యాదిశబ్దేన సంగృహీతాః. తే చ శేషకారేణ దర్శితాః—"పరిజ్ఞానే పదప్రాప్తౌ కాలహృత్యాం నివారణే, వ్యలీకావిష్కృతౌ తుష్టౌ సేవాయాం నిష్క్రమేఽపి చ, ప్రోత్సాహే చావినాభావే విఘ్నాఙ్గీకారయోరపి, వ్యావర్తనే వినిమయే పునరావర్తనేఽపి చ, నైఃశరీత్యే వినిద్రత్వే అవేక్షాక్షేపయోరపి, సంతోషస్పర్థా

దృశ్యే స్వీకారాభ్యవహారయోః, ఉత్తరస్తోకయత్నేషు ఉపసర్గః ప్రతి
స్మృత" ఇతి.

* ఇతి హేతు ప్రకరణ ప్రకాశాది సమాప్తిషు,

ఇతి - ఇది కారణమందును, ప్రకరణమందును, ప్రకాశమందును, మొదలనునర్థమందును, ముగియుటయందును వర్తించును. ఉ. కారణమునకు-'హంతీతి పలాయతే'. ప్రకరణ మనఁగా ప్రకారము. దానికి - 'గౌరశ్వో హ స్తీతి జాతిః'. ప్రకాశమునకు-'ఇతి ప్రాణినః'. మొద లనునర్థమునకు-'హేలాలీలేత్యమీ హావాః'. ముగియుటకు-'ఇతి ప్రథమస్సర్గః' కొందఱు 'ఇతి హేతుప్రకరణప్రకర్షాది' యనియును, 'ప్రకరణప్రకారాది' యనియును బఠింతురు. "ఇతి రుక్తార్థనిర్దేశే మత్యేవం నియమేషు చ, వక్ష్యమాణపరామర్శే వివక్షానియమేఽపి చ" ఇతి శేషః.

* ప్రాచ్యాం పురస్తా త్ప్రథమే పురార్థేఽగ్రత ఇత్యపి. ౨౪౭

పురస్తాత్ - ఇది తూర్పుదిక్కునందును, మొద లనునర్థమందును, తొల్లి యనునర్థమందును, ముందర ననునర్థమందును వర్తించును. ఉ. పూర్వదిక్కునకు-'పురస్తాదుదేతి సూర్యః'. మొదటికి - 'పురస్తాత్క్రియతే కర్మ పశ్చాత్సిద్ధ్యతి తత్ఫలం'.తొల్లిటికి-'పురస్తాద్రామోఽభూత్'. ముందరికి - 'పురస్తాత్సేనా నిర్యాతి.'

* యావ త్తావచ్చ సాకల్యేఽవధౌ మానేఽవధారణే,

యావత్, తావత్ -ఈ ౨ ను అంతయు ననునర్థమందును, మేరయందును, పరిమాణమందును, పరిమాణ నిశ్చయమందును వర్తించును. ఉ. సాకల్యమునకు - 'యావ త్కార్యం తావ త్కురు'. మేరకు-'యావత్సస్యం క్షేత్రం తావ త్కంటకివృక్షైః పరివృతం'. పరిమాణమునకు - 'యావద్దత్తం తావద్భుక్తం'. పరిమాణనిశ్చయమునకు - 'యావదమత్రం తావద్బ్రాహ్మణానామంత్రయస్వ'. 'భవిష్యదర్థ సాంతత్యం యావదప్రతియుగ్వదే' దితి శేషః. 'తావచ్ఛబ్దాసహచరితః కేవలో యావచ్ఛబ్దః భవిష్యదర్థం సాంతత్యం చాభిదధాతి'.

* మఙ్గళానన్తరారమ్భ ప్రశ్నకార్త్స్న్యేష్వథో అథ. ౨౪౮

అథో, అథ - ఈ ౨ ను మంగళార్థమందును, తర్వాత ననునర్థమందును, దొరఁకొనుటయందును, ప్రశ్నయందును, అంతయు నను

నర్థమందును వర్తించును. ఉ. మంగళమునకు-'అథవర్ణసమామ్నాయః' అనంతరమునకు -'అథ ప్రజానామధిపః ప్రభాతే.' ఆరంభమునకు-'అథేదానీ మేతన్నిరూప్యతే' ప్రశ్నకు-'అథైకధేనో రపరాధచండాద్గురోః కృశానుప్రతిమాద్బిభేషి'. కార్త్స్న్యమునకు-'అథ చురాదయః కథ్యంతే'. 'అంగీకారేఽధికారే చ సముచ్చయవికల్పయోః, మతాంతరేఽప్యథాథో చ అన్వాదేశే త్వథో' ఇతి శేషః.

* వృథా నిరర్థకావిధ్యోః.

వృథా - ఇది వ్యర్థమనుటయందును, విధిలేక చేయుటయందును వర్తించును. ఉ. నిరర్థకమునకు-'ప్రాసాదశృంగాణి వృథా ధ్యరుక్ష'. విధిలేక చేయుటకు-'ప్రపచ్యతే స నరకే యో వృథాఽఽలభతే పశుమ్'.

* నానానేకోభయార్థయోః,

నానా-ఇది బహుప్రకారమందును, రెంటియందును వర్తించును. ఉ. అనేకార్థమునకు - 'నానాచేష్టైర్జలద లలితై ర్నిర్జితం తం నగేంద్రం'. రెంటికి-'నానాగ్రాం సమిధం త్యజేత్'. టీ. స. నానానేకవినార్థయోః. వినార్థే యథా—'నానా నారీం నిష్ఫలా లోకయాత్రా'. 'వినానేకార్థయోర్నా 'నేతి గణరత్నమహోదధౌ చ.

* ను పృచ్ఛాయాం వికల్పే చ -

ను-ఇది ప్రశ్నయందును, వికల్పమందును వర్తించును. ఉ. ప్రశ్నకు-'కోఽనుధావతి'. వికల్పమునకు-'భీమోను ఫల్గునోను యోద్ధా'. ప్రత్యుక్తావుపమానే చ విషాదోత్ప్రేక్షయో రపి, ను పాదపూరణే జిజ్ఞాసాయాం సముచ్చయ' ఇతి శేషః.

* పశ్చాత్సాదృశ్యయో రను. ౨౪౯

అను-ఇది వెనుక అనునర్థమందును, సాదృశ్యమందును వర్తించును. ఉ. వెనుక అనునర్థమునకు-'త మనుధావతి'. సాదృశ్యమునకు-'మాతర మనుకరోతి'. లక్షణేత్థంభూతాఖ్యాన భాగ వీప్సలయందును వర్తించును. 'అను ర్హీనే లక్షణే చ సహార్థే దైర్ఘ్యానుపూర్వయోః, లక్షణేత్థంభూతాఖ్యాన భాగవీప్సా సమీపయోః. అథోపసర్గో విజ్ఞేయ స్సహపశ్చాద్యయోను చ, అవబోధే చానుమతౌ సాదృశ్యే సాంత్వసేవయోః. ప్రశ్నే చాలోచనాచారే అనుకూల్యే చ మార్గణే, ఆసక్తౌ వా

సుపూర్వ్యం చ సాతత్యేచ్ఛాకారవత్, ప్రోత్సాహే చానుతాపే చ వాసనే చ ప్రసాధనే, అన్వయే చ నియోగే చ' ఇతి శేషః.

* ప్రశ్నావధారణానుజ్ఞానునయామన్త్రణే నను,

నను-ఇది ప్రశ్నయందును, నిశ్చయమందును, అనుమతియందును, ఊరడించుటయందును, సంబోధనమందును వర్తించును. ఉ. ప్రశ్నకు-'నన్వభోజి'. నిశ్చయమునకు - 'నన్వథ గచ్ఛామః'. అనుమతికి-'నన్వాదిశ'. ఊరడించుటకు - 'ననుచండి ప్రసీద మే'. సంబోధనమునకు-'ననుదేవదత్త'. 'ననుక్షేపే మతస్య చ, ప్రత్యుక్తావేషణాయాం చ' ఇతి శేషః.

* గర్హాసముచ్చయప్రశ్నశఙ్కాసంభావనాస్వపి. ౨౪౦

అపి - ఇది నిందయందును, సముచ్చయమునందును, ప్రశ్నయందును, శంకయందును, ఇది యిటుల సంభవించు ననునర్థమందును వర్తించును. ఉ. నిందకు - 'అపి సించేత్పలాండుమ్'. సముచ్చయమునకు-'భీమోఽర్జునోఽపి.' ప్రశ్నకు-'అపి క్రియార్థం సులభం సమిత్కుశమ్.' శంకకు-'అప్యాగచ్ఛేచ్ఛత్రుఘ్నః'. సంభావనకు-'సముద్రమపి లంఘయేత్'.

* ఉపమాయాం వికల్పే వా-

వా-ఇది పోలికయందును, వికల్పమందును వర్తించును. ఉ. పోలికకు - 'ఆశీవిషో వా సంక్రుద్ధః'. వికల్పమునకు - 'యవైర్వ్రీహిభిర్వా యజేత'.

* సామి త్వర్ధే జుగుప్సితే,

సామి-ఇది సగమను నర్థమందును, నిందింపఁబడినదానియందును వర్తించును. ఉ. సగమునకు - 'సామి నిమీలితాక్షి', నిందింపఁబడినదానికి-'సామ్యధ్యయన మనధ్యాయే.'

* అమా సహ సమీపే చ-

అమా-ఇది కూడ ననునర్థమందును, సమీపమందును వర్తించును. ఉ. కూడ ననునర్థమునకు-'అమా సహ వసతోఽస్యాం సూర్యాచంద్రమసావిత్యమావాస్యా'. సమీపమునకు-'అమా సమీపే భవః అమాత్యః.'

* కం వారిణి చ మూర్ధని. ౨౪౧

కం-ఇది నీళ్ళయందును, శిరస్సునందును, చకారమువలన సుఖమునందును వర్తించును. ఉ. నీళ్లకు - 'కంజం పద్మం'. శిరస్సునకు - 'కంధరా'. సుఖమునకు- 'కందర్పః'. "కం సుఖే వ్యోమ్ని" ఇతి శేషః.

* ఇవేత్థమర్థయోరేవమ్-

ఏవం - ఇది పోలికయందును, ఈప్రకార మనుటయందును వర్తించును. ఉ. పోలికకు 'భాను రేవం మునిర్భాతి'. ఈప్రకారమనుటకు 'ఏవంవాదిని దేవర్షౌ'. "ఏవమంగీకృతావపి, నిర్ధారణే చ ప్రకృతపరామర్శోపదేశయోః" ఇతి శేషః.

* నూనం తర్కేఽర్థనిశ్చయే,

నూనం - ఇది ఊహయందును, అర్థనిశ్చయమందును, మఱియు నుత్ప్రేక్షయందును వర్తించును. ఉ. ఊహకు - 'నూన మున్నమతి యజ్వనాంపతిః'. అర్థనిశ్చయమునకు-'క్షుద్రేఽపి నూనం శరణం ప్రపన్నే'. ఉత్ప్రేక్షకు - 'మదనస్యైషవో నూనం యువతీనాం దృశశ్శితాః'.

* తూష్ణీమర్థే సుఖే జోషమ్-

'జోషం' ఇది మౌనమందును, సుఖమందును వర్తించును. ఉ. మౌనమునకు-'ఇతి జోష మవస్థితే మునౌ'. సుఖమునకు-'జోష మాసీత వర్షాసు'.

* కిం పృచ్ఛాయాం జుగుప్సనే. ౨౪౨

కిం-ఇది ప్రశ్నయందును, నిందయందును వర్తించును. ఉ. ప్రశ్నకు-'కిం గతోఽసి.' నిందకు-'కిం రాజా యో న రక్షతి.' "కిమీషదతిశాయిన" ఇతి శేషః.

* నామ ప్రాకాశ్యసంభావ్యక్రోధోపగమకుత్సనే,

నామ - ఇది ఎఱుఁగింపఁదగినయర్థమందును, ఈలాగే సంభవించు ననునర్థమందును, కోపమందును, అంగీకారమందును, నిందయందును వర్తించును. ఉ. ప్రాకాశ్యమునకు - 'హిమాలయో నామ నగాధిరాజః'. సంభావ్యమునకు-'అపీహ సీతా నామ సంభవిష్యతి.' కోపమునకు-'ఆః కంసస్య భయం నామ గోపాన్నాపి సురద్విషః'. అంగీకారమునకు-'అస్తు నామ ధనీ కించిద్దదాతి' నిందకు - 'కో నామాయం ప్రలపతి విభోర్నిర్విశంకం సభాయాం'. "నామాళీకే విస్మయే చ మంత్రణార్థే

ఽథ చింతనే'' ఇతి శేషః.

* అలం భూషణ పర్యాప్తి శక్తి వారణవాచకమ్. ౨౫౩

అలం - ఇది భూషణమందును, పూర్ణ మనునర్థమందును, సమర్థుఁడను నర్థమందును, చాలించు మనునర్థమందును వర్తించును. ఉ. భూషణమునకు-'అలంచకారాస్య వధూ రహస్కరః'. పర్యాప్తికి-'తస్యాలమేషా క్షుధితస్య తృప్త్యై'. శక్తికి-'అలం దశాస్యస్య వధాయ రాఘవః'.చాలించు మనుటకు - 'అలం వివాదేన యథా శ్రుతం త్వయా.'

* హుం వితర్కే పరిప్రశ్నే-

హుం - ఇది ఊహయందును, ప్రశ్నయందును, మఱియు కోపమందును, భర్త్సించుటయందును వర్తించును. ఉ. ఊహకు - 'హుం జలం మృగతృష్ణా'. ప్రశ్నకు - 'హుం దేవదత్తోఽయం' కోపమునకు- 'హుంహన్మి సహసా యుధి శత్రూన్'. భర్త్సనమునకు - 'హుం నిర్లజ్జం'. ''ఆమంత్రణే భర్త్సనే హు'' మిత్యజయః.

* సమయాంతికమధ్యయోః.

సమయా - ఇది సమీపమందును, మధ్యమందును వర్తించును.ఉ. సమీపమునకు - 'గంగాసమయా వారాణసీ'. మధ్యమునకు - 'సమయా శైలయోర్నదీ'.

* పున రప్రథమే భేదే-

పునః - ఇది మఱియు నను నర్థమందును, విశేషమందును వర్తించును. ఉ. మఱియు ననునర్థమునకు-'పున ర్బభాషే తురగస్య రక్షితా' విశేషమునకు-'భ్రాతృషు పున ర్దీర్ఘో భవాన్'.

* నిర్నిశ్చయ నిషేధయోః. ౨౫౪

నిః - ఇది నిశ్చయమందును, ప్రతిషేధమందును వర్తించును. ఉ. నిశ్చయమునకు - 'నిర్ణయః'. ప్రతిషేధమునకు-'నిర్ధనః'. ''సుఖప్రాప్తావభావే చ ప్రాదురర్థే పృథక్కృతౌ, భేదనిగ్రహకార్త్స్న్యేష్వపభోగాదిషు నిరీరిత'' ఇతి శేషః.

* స్యాత్ప్రబంధే చిరాతీతే నికటాగామికే పురా,

పురా-ఇది వాక్యరచనయందును, అనేకకాలమందును, పోయిన కాలమందును, సమీపమందును, రాఁగలదానియందును వర్తించును.

ఉ. వాక్యరచనకు - 'పురాణం'. అనేకకాలమునకు-'పురాతనం'. అతీతమునకు - 'పురాగతః'. సమీపమునకు - 'పురా గచ్ఛతి'. భవిష్యదర్థమునకు- 'ఆలోకే తే నిపతతి పురా సా బలివ్యాకులా వా.' కొందఱు నిరంతర పాఠమందును, పూర్వ మనేకకాలము గడచినదానియందును, ఆసన్న భవిష్యదర్థమందును వర్తించు నని చెప్పుదురు. ఉ. నిరంతరపాఠమునకు-'ఉపాధ్యాయేన పురాఽధీయతే స్మ.' పూర్వమనేకకాలము గడచిన దానికి-'పురాతనం త్వాం పురుషం పురావిదః.' ఆసన్నభవిష్యదర్థమునకు - 'గచ్ఛ శీఘ్రం పురా దేవో వర్షతి.'

* ఊరర్యూరీ చోరరీ చ విస్తారేఽఙ్గీకృతౌ త్రయమ్. ౨౫౫

ఊరరీ, ఊరీ. పా. ఉరీ, ఉరరీ. ఈ 3 ను విస్తారమందును, అంగీకారమందును వర్తించును. ఉ. విస్తారమునకు - ఊరరీకరోతి, ఊరీకరోతి, ఉరరీకరోతి. 'అర్థిషు స్వయ మురీకృతకామ్యః'. అంగీకారమునకు - 'ఆజ్ఞా మురరీకృత్య యాతి'.

* స్వర్గే చ పరలోకే స్వః -

స్వః - ఇది స్వర్గలోకమందును, పరలోకమందును, చకారమువలన జన్మాంతరమందును వర్తించును. ఉ. స్వర్గలోకమునకు - 'స్వర్యాతి నారదః'. జన్మాంతరమునకు - 'స్వర్గతస్య క్రియాః కుర్యాత్ పుత్రః పరమభక్తితః'. 'స్వర్యాతస్య హ్యపుత్రస్య పత్నీ తద్భాగమర్హతి'. మఱియు, 'స్వ రాకాశే శర్మణి చ' సుఖమందును, ఆకాశమందును వర్తించును. ఇతి శేషః.

* వార్తా సంభావ్యయోః కిల,

కిల-ఈపదము సంప్రదాయ(లోకవాడుక) మందును, ఇది సంభవించు నను నర్థమందును, అసత్యమందును వర్తించును. ఉ. సంప్రదాయమునకు - 'జఘాన కంసం కిల వాసుదేవః'. సంభవించు నను నర్థమునకు - 'అర్జునః కిల విజేష్యతే కురూన్'. అసత్యమునకు - 'గోత్రస్ఖలితం కిలాశ్రితం'. 'అలికేఽపి కిల స్మృతః, న్యక్కారేఽనుచితే హేతౌ' ఇతి శేషః.

* నిషేధ వాక్యాలంకార జిజ్ఞాసానునయే ఖలు. ౨౫౬

ఖలు-ఇది ప్రతిషేధమందును, వాక్యాలంకారమందును, ఎఱుఁగ

నిచ్ఛయించుటయందును, ఊరడించుటయందును వర్తించును. ప్రతిషేధమునకు - 'సిద్ధారితేఽర్థే లేఖ్యేన ఖల్వాక్యా ఖలు వాచికం'. వాక్యాలంకారమునకు 'అథ ఖలు భగవాన్'. ఎఱుఁగ నిచ్ఛయించుటకు - 'కిం ఖల్వధీతేపుత్రః.' ఊరడించుటకు-'న ఖలు ముగ్ధసాహసంకార్యమేతత్.'

* సమీపోభయత శ్శీఘ్ర సాకల్యాభిముఖేఽభితః,

అభితః - ఇది సమీపమందును, ఇరుపార్శ్వములయందును, అంతయు ననునర్థమందును, ఎదురుగా ననునర్థమందును వర్తించును. ఉ. సమీపమునకు-'వారాణసీ మభితో భాగీరథీ'. ఇరుపార్శ్వములకు - 'భేజే ఽభితః పాతుకసిద్ధసింధోః'. శీఘ్రమునకు - 'అభిత శ్శత్రు రాయాతి' అంతయు ననునర్థమునకు - 'భుక్త్వా న్న మభితోఽతిథిం'. ఎదురుగా ననుటకు - 'అభితో హింసకో దంతీ మామేవపరిధావతి'.

* నామ ప్రాకాశ్యయోః ప్రాదుః -

ప్రాదుః - ఇది నామధేయమందును, ప్రకాశించుదానియందును వర్తించును. ఉ. నామధేయమునకు - 'విష్ణో ర్దశ ప్రాదుర్భావా.' కొందఱు 'నామ' అను దిక్కున 'జన్మ' అని పాఠమును జెప్పుదురు. అప్పుడు ఉ. 'ప్రాదుర్భూతాని సౌధే తృణాని'. ప్రకాశించుదానికి - 'ప్రాదురాసీ ద్వసుంధరా.'

* మిథోఽన్యోన్యం రహస్యపి. ౨౫౭

మిథః - ఇది తమలోఁ దా మనునర్థమందును, ఏకాంతమందును వర్తించును. ఉ. తమలోఁ దా మనునర్థమునకు-'వాసిష్ఠ కౌండిన్యమైత్రావరుణానా మిథో న వివాహ్యః'. ఏకాంతమునకు - 'మిథ స్త్వదాభాషణలోలుపం మనః', 'మిథః కృతే మన్మథ ఏవ సాక్షి'.

* తిరోఽన్తర్ధౌ తిర్యగర్థే-

తిరః-ఇది కప్పుటయందును, అడ్డముగా ననునర్థమందును వర్తించును. ఉ. కప్పుటకు-'కృష్ణ మేఘ స్తిరోదధే'. అడ్డముగా ననుటకు-'గతం తిరశ్చీన మనూరుసారథేః'.

* హా విషాద శు గార్తిషు,

హా - ఇది వ్యథపడుటయందును, శోకమునందును, పీడయందును వర్తించును. ఉ. విషాదమునకు - 'పుణ్యాంతఃపురమేవ హా ప్రవిశతి

క్రుద్ధో ముని ర్భార్గవః'. శోకమునకు-'హా ప్రియే జనకరాజపుత్రి'. పీడకు-'హాహతోఽస్మి', 'విస్మయే చ జుగుప్సాయాం హా మత' ఇతి శేషః.

* అహహ హే త్యద్భుతే ఖేదే -

అహహ-హా, అహహా - ఇది ఆశ్చర్యమునందును, దుఃఖపడుటయందును వర్తించును. ఉ. ఆశ్చర్యమునకు - 'అహహ మహతాం నిస్సీమాన శ్చరిత్రవిభూతయః'. ఖేదమునకు - 'అహహ కష్ట మపండితతా విధేః'. 'అహహా భిక్షమాణోఽపి క్షుధా సంపీడ్యతే జనః' అని.

* హి హేతా వవధారణే. ౨౫౮

హి - ఇది కారణమందును, అవధారణమందును వర్తించును. ఉ. హేతువునకు-'జానా మ్యగ్ని రిహా స్తీతి మహాన్ ధూమో హి దృశ్యతే'. అవధారణమునకు - 'చంద్రో హి శీతః'. 'పురుషో క్తిః కథం తస్మిన్ బ్రూహి త్వం హి తపోధన'. 'స్ఫుటార్థే హి వినిశ్చితార్థం పాదపూరే ప్రకీర్తిత' ఇతి శేషః.

అవ్యయవర్గము.

* చిరాయ చిరరాత్రాయ చిరస్యాద్యా శ్చిరార్థకాః, ౧

చిరాయ, చిరరాత్రాయ, చిరస్య ఈ 3 అవ్యయములును, ఆద్య శబ్దమువలన 'చిరం, చిరేణ, చిరాత్' అనునివి మొదలైనవియును బహుకాల మనునర్థమందు వర్తించును. ఉ. 'చిరాయ సంతర్ప్య సమిద్భిరగ్నిం' 'చిరరాత్రాయ సంచితం' 'చిరస్య దృష్టేవ మృతోత్థితేవ' 'చిరం న సహతే స్థాతుం పరేభ్యో భేదశంకయా' 'చిరేణ నాభిం ప్రథమోదబింబవః' 'చిరా త్సుతస్పర్శరసజ్ఞతాం యయౌ'.

* ముహుః పునఃపున శ్శశ్వ దభీక్ష్ణ మసకృ త్సమాః.

ముహుః, పునఃపునః, శశ్వత్, అభీక్ష్ణం, అసకృత్ ఈ 5 ను మాటిమాటికి నను నర్థమందు వర్తించును. ఉ. 'అవేక్షమాణం మహతీం ముహుర్ముహుః', 'పునఃపున స్సూతనిషిద్ధచాపలం', 'వనస్య వృత్తి గిమాంశశ్వత్', 'అభీక్ష్ణ మాస్ఫాలయతీవ కుంభం', 'అసకృ దనవ గీతం గీతమాకర్ణయంతః', 'వారంవారం శశ్వదర్థే వారంవారేణ చేష్యత' ఇతి శేషః.

* ప్రాగ్ఝటి త్యఞ్జ సాహ్నాయ ద్రాఙ్మఙ్క్షు సపది ద్రుతే,

ప్రాక్, ఝడితి, పా. ఝటితి, అంజసా, అహ్నాయ, ద్రాక్, మంక్షు, సపది ఈ ౭ ను శీఘ్రముగా ననునర్థమందు వర్తించును. ఉ. 'ప్రాగ్వయో యాతి దేహినాం', 'సుతశత మత్యంతదుర్భరం ఝడితి', 'అంజసాయాతి తురగః', 'అహ్నాయ తావ దరుణేన తమో నిరస్తం', 'ద్రాగ్భవిష్యతి సుఖం తవ ప్రియే', 'మంక్షూదపాది పరితః పటలై రలీనాం', 'వచసస్తస్య సపది క్రియా కేవలముత్తరం'. టీ. స. ఝగితీతి కంఠ్య వర్గతృతీయ మధ్యాక్షరోఽప్యస్తి. తథాచ గణరత్నమహోదధౌ— అహ్నాయ మంక్షు ఝగితి ఝటితి ద్రాక్ ప్రాక్ శైఘ్ర్య ఇతి.

* బలవ త్సుష్ఠు కిముత స్వ త్యతీవ చ నిర్భరే. ౨

బలవత్, సుష్ఠు, కిముత, సు, అతి, అతీవ ఈ ౬ ను మిక్కిలి యనునర్థమందు వర్తించును. ఉ. 'పునర్వశిత్వా ద్బలవ న్నిగృహ్య', 'సుష్ఠు పీతం మయా శృతం', 'కిముతాద్య కృతం కార్యం', 'సువృష్టి స్సస్యవర్ధనీ', 'అతివృష్టిరనావృష్టిః', 'అతీవ శోభతే రాజా'.

* పృథ గ్వినా న్తరే ణర్తే హిరు ఙ్నానా చ వర్జనే,

పృథక్, వినా, అంతరేణ, ఋతే, హిరుక్, నానా ఈ ౬ ను పాయుటయందు వర్తించును. ఉ. 'కించిద్గత్వా పృథక్క్రియా', 'క్షణమప్యుత్సహే తే న మాం వినా', 'అంతరేణ మతం నాస్తి సుఖం సంసారిణాం భువి', 'ఋతే రవేః క్షాళయితుం క్షమేత కః', 'హిరుక్కృగ్ణా మోక్షః', 'నానా విష్ణుం మోక్షదో నాస్తి దేవః'.

* య త్త ద్యత స్తతో హేత్వర్థా -

యత్, తత్, యతః, తతః ఈ ౪ ను కారణమందు వర్తించును. ఉ. 'యద్విద్యాసు ప్రగల్భోఽసి తత్సర్వైరపి పూజ్యసే', 'యతో గంగాంభసి స్నాత స్తతో నిష్కల్మషో నరః'.

* అసాకల్యే తు చి చ్చన. ౩

చిత్, చన ఈ ౨ ను కొంత యనునర్థమందు వర్తించును. ఉ. 'కరోతి కించి దభ్యాస్యాత్', 'అపాత్రే కుశలై ర్దేయం న కించన ధనం సదా.'

* కదాచి జ్జాతు -

కదాచిత్, జాతు ఈ ౨ ను ఒకానొకప్పు డనునర్థమందు వర్తించును. ఉ. 'కదాచి దాసన్నసఖీముఖేన సా', 'నజాతు కామః కామానా ముపభోగేన శామ్యతి'.

* సార్ధం తు సాకం సత్రా సమం సహ,

సార్ధం, సాకం, సత్రా, సమం, సహ ఈ ౫ ను కూడ ననునర్థమందు వర్తించును. ఉ. 'సార్ధముద్ధవసీరిభ్యాం', 'సాకం శక్తిధరేణ తత్రభవతో దేవా ద్భవానీపతేః', 'సత్రాకళత్రేణ సుఖం సమశ్నుతే', 'సమంవధూభి ర్వలభీర్యువానః', 'నిశ్వాసధూమం సహ రత్నభాభిః'.

* ఆనుకూల్యార్థకం ప్రాధ్వమ్ -

ప్రాధ్వ-ఇది అనుకూలత యనునర్థమందు వర్తించును. ఉ. 'సవ్యేతరం ప్రాధ్వ మితః ప్రయుఙ్క్ష్వ'. టీ. స. అత్ర 'ప్రాధ్వం బంధన' ఇతి సూత్రేణ బంధన హేతుక మానుకూల్య మభిప్రేతం. తతశ్చసవ్యేతరం భుజమంగుళీబంధనేనానుకూల్యం కృత్వా ప్రయుఙ్క్ష్వ ఇత్యర్థః.

* వ్యర్థకే తు వృథా ముధా. ౪

వృథా, ముధా ఈ ౨ ను వ్యర్థ మనునర్థమందు వర్తించును. ఉ. 'ప్రయుక్తమప్యస్త్రమితో వృథా స్యాత్', 'తత్ర భ్రమత్యేవ ముధా షడంఘ్రిః'.

* ఆహో ఉతాహో కిముత వికల్పే కిం కి ముత చ,

ఆహో, ఉతాహో, కిముత, కిం, కిము, ఉత ఈ ౬ ను వికల్పమందు వర్తించును. ఉ. 'స్థాణు రయ మాహో పురుషః'. పా. అహో. "ఈశ్వరేఽప్యధికేఽపి స్యా ద్వికల్పే విస్మయే ప్యహో" అని రుద్రుడు. 'ఉతాహో స్వి ద్భవో రాజా నలః పరపురంజయః', 'కిము తత్వం శివో బ్రహ్మా', 'స్థాణు రయంకింపురుషః', 'కిముతేకార్యముతాన్యదీయకార్యం'.

* తు హి చ స్మ హ వై పాదపూరణే -

తు, హి, చ, స్మ, హ, వై ఈ ౬ ను పాదపూరణమందు వర్తించును. ఉ. 'రామస్తు లక్ష్మణం ప్రాహ', 'అహం హి యాస్యే నగరం', 'స చ ప్రాహ చ రాజానం', 'మయా స్మ భుక్తం సహసా', 'రామం హ ప్రాహ లక్ష్మణః', 'తేన వై రాక్షసో హతః.'

* పూజనే స్వతీ. ౫

సు, అతి ఈ ౨ ను పూజార్థమందు వర్తించును. ఉ. 'సుపంథా అతి పంథాశ్చ'.

* దివాఽహ్నీతి -

దివా-ఇది పగటియం దనునర్థమందు వర్తించును. ఉ. 'కేచిద్దివా తథా రాత్రౌ ప్రాణిన స్తుల్యదృష్టయః'.

* అథ దోషా చ నక్తం చ రజనా వితి,

దోషా, నక్తం ఈ ౨ ను రాత్రియం దనునర్థమందు వర్తించును. ఉ. 'చోరా దోషా యయుః పథి', 'నక్త మాపానభూమిషు'.

* తిర్యగర్థే సాచి తిరోఽపి -

సాచి, తిరః ఈ ౨ ను అడ్డముగా ననునర్థమందు వర్తించును. ఉ. 'సాచి లోచనయుగం నమయంతీ', 'తిరోఽంచతి'.

* అథ సంబోధనార్థకాః. ౬

స్యుః ప్యాట్పా డఙ్గ హే హై భోః -

ప్యాట్, పాట్, అంగ, హే, హై, భోః, పా. భో ఈ ౬ ను సంబోధనమునందు వర్తించును. ఉ. 'ప్యాట్పుత్ర పఠ సర్వదా', 'పాట్ప్రియే హ్యేహి మందిరం'. పా.'ఫాట్సఖే ఫలితశ్చూతః', 'త్రాయతామం గవామపి', 'హే వటో భైక్షు మాహర', 'హైవృతకింకంపసే', 'భోస్సప్త ద్వీపవర్తినో రాజానశ్చేతయధ్వం', 'భో రావణో త్తిష్ఠమమాగ్రతో యుధి'.

* సమయా నికషా హిరుక్,

సమయా, నికషా, హిరుక్ ఈ 3 ను సమీపార్థమందు వర్తించును. ఉ. 'సమయా పర్వతం నదీ', 'విలంఘ్య లంకాం నికషా హనిష్యతి', 'పర్వతస్య హిరు జ్నదీ'. కొందఱు 'సమయాంతికమధ్యయోః', 'నికషా త్వంతికే మధ్యే రక్షోవాచి త్వనవ్యయం' అని విశ్వప్రకాశమందు మధ్యవాచకముగాఁ జెప్పఁబడినది గనుకను, సమీపవాచియే యైనచో ముందుఁ జెప్పఁగల 'నికషాంతికే' అను స్థలమందు పౌనరుక్త్యమగును గనుకను ఈ 3 ను మధ్యమునకు పేళ్లందురు.

* అతర్కితే తు సహసా -

సహసా - ఇది విచారించక యనునర్థమందు వర్తించును. 'సహసావిదధీత న క్రియాం'.

* స్యాత్పురః పురతోఽగ్రతః. ౮

పురః, పురతః, అగ్రతః ఈ 3 ను ముందర ననునర్థమందు వర్తించును. 'పురస్సఖీనా మమిమీత లోచనే', 'నాసీరధూళిధవళాః పురతః ప్రయాంతి', 'ప్రత్యర్థినోఽగ్రతో లేఖ్యం'.

* స్వాహా దేవహవిర్దానే శ్రౌష డ్వౌష డ్వష ట్స్వధా,

స్వాహా, శ్రౌషట్, వౌషట్, వషట్, స్వధా అను నీ ౫ ను దేవతలకు హవిస్సు నిచ్చుటయందు వర్తించును. 'అగ్నయే స్వాహా', 'అస్తుశ్రౌషట్', 'శిఖాయై వౌషట్', వషట్కరోతి', 'స్వధాపితృభ్యః'.

* కించి దీష న్మనా గల్పే -

కించిత్, ఈషత్, మనాక్ ఈ 3 ను ఇంచుకంత యనునర్థమందు వర్తించును. 'కించిత్కుంచితమూర్ధజః', 'ఈషదుష్ణం పయః పిబ', 'మనాగనభ్యావృత్త్యా వా'.

* ప్రేత్యాముత్ర భవాన్తరే. ౯

ప్రేత్య, అముత్ర ఈ ౨ ను జన్మాంతరమునందు వర్తించును. 'అన్యో ధనం ప్రేత్య గతస్య భుఙ్క్తే', 'ఇహ వాముత్ర వా కేషాం భవా న్నత్ర ప్రయోజనం'.

* వ ద్వా యథా తథే వైవం సామ్యే -

వత్, వా, యథా, తథా, ఇవ, ఏవం ఈ ౬ ను పోలికయందు వర్తించును. ఉ. 'సోమవత్ప్రియదర్శనః', 'పుష్పైషణైర్లంభితలోచనైర్వా', 'తస్యార్థస్యయథౌషధం', 'యథాచైత్ర స్తథామైత్రః', 'ఇందుః క్షీరనిధావివ', 'అగ్ని రేవం ద్విజో భస్మసాత్కుర్యా దవమానితః'.

* అహో హీ చ విస్మయే,

అహో, హీ ఈ౨ను ఆశ్చర్యమందు వర్తించును. ఉ. 'అహో మే సౌభాగ్యం మమ చ భవభూతేశ్చ భణితౌ', 'హత విధిలసితానాం హీ విచిత్రో విపాకః''

* మౌనే తు తూష్ణీం తూష్ణీకామ్ -

తూష్ణీం, తూష్ణీకాం ఈ ౨ ను మౌనమందు వర్తించును. ఉ. 'మునిస్తూష్ణీ మాస్తే', 'జపన్నాస్తేమునిర్దేవీం తూష్ణీకాం జలమధ్యగః'. తూష్ణీం శబ్దముమీఁద అజ్ఞాతాద్యర్థమందు కాంప్రత్యయము వచ్చినం

దున తూష్ణీకాం శబ్దము అజ్ఞాతాద్యర్థవిశేషవిషయమైన మౌనమును జెప్పును గావున తూష్ణీం శబ్దముకంటె భేదము గలదైనను మౌనమాత్ర సామ్యముచేత పర్యాయముగాఁ జెప్పినాఁడు.

* సద్య స్సపది తత్క్షణే. ౯

సద్యః, సపది ఈ ౨ ను అప్పు డనునర్థమందు వర్తించును. ఉ. 'సద్యః పతతి మాంసేన', 'సపది ప్రదహ త్యతోఽగ్నిః'.

* దిష్ట్యా సముపజోషం చే త్యానన్దే -

దిష్ట్యా, సముపజోషం ఈ ౨ ను సంతోషమందు వర్తించును. ఉ. 'దిష్ట్యా త్వమసి మేధావీ', 'సముపజోషం భవాౝ జయతి'. కొందఱు 'దిష్ట్యా' 'శమ్' 'ఉపజోషం' అని మూఁడనియును, 'శం' అని తాలవ్యమనియును జెప్పుదురు. ఉ. 'శంకర శ్శంకరోతు నః', 'ఉపజోష మిహాస్మహే', 'సుఖే దిష్ట్యోపజోషం శం' అని వైజయంతి.

* అథాన్తరేఽన్తరా,

అన్తరేణ చ మధ్యే స్యుః -

అంతరే, అంతరా, అంతరేణ ఈ 3 ను నడుమ ననుటయందు వర్తించును. ఉ. 'ఆపయో రంతరే జాతాః', 'అంతరా త్వాం చ మాం చ కమండలుః', 'మృణాళసూత్రామల మంతరేణ స్థిత శ్చలచ్చామరయోర్ద్వయం సః'.

* ప్రసహ్య తు హఠార్థకమ్. ౧౦

ప్రసహ్య - ఇది బలాత్కారమందు వర్తించును. ఉ. 'ప్రసహ్య విత్తాని హరంతి చోరాః'.

* యుక్తే ద్వే సాంప్రతం స్థానే -

సాంప్రతం, స్థానే ఈ ౨ ను తగు ననునర్థమందు వర్తించును. ఉ. 'స్వయం ఛేత్తు మసాంప్రతం', 'సంప్రత్యసాంప్రతం వక్తు ముక్తే ముసలపాణినా', 'స్థానే భవా నేకనరాధిప స్సౝ'.

* అభీక్ష్ణం శశ్వ దనారతే,

అభీక్ష్ణం, శశ్వత్ ఈ ౨ ను ఎల్లప్పుడు నను నర్థమందు వర్తించును. ఉ. 'అభీక్ష్ణ ముష్ణైరపి తస్య సోష్మణః', 'శశ్వ ద్యాతి'.

* అభావే న హ్య నో నాఽపి -

నహి, అ, నో, న ఈ ౪ ను లేదనుటయందును, కాదనుటయందును వర్తించును. ఉ. 'నహి స్వాత్మారామం విషయమృగతృష్ణా భ్రమయతి', 'అవిప్ర ఇవ భాషసే', 'నో చక్రీకిం కులాలః', 'నమే కించి న్నదవ్యాతే' అపిశబ్దమువలన 'అ' అనునవ్యయమును అభావమునందు వర్తించును. "నహినో అన మా మాస్మ ప్రతిషేధే ప్రకీర్తితాః" అని త్రికాండశేషము. 'అనోపమా తే బుద్ధిః' అని శృంగారప్రకాశిక.

* మాస్మ మాఽలం చ వారణే. ౧౧

మాస్మ, మా, అలం ఈ 3 ను వద్దనుటయందు వర్తించును. ఉ. 'సాధోత్సంగ ప్రణయవిముఖో మా స్మ భూ రుజ్జయిన్యాః', 'మా భూదాశ్రమపీ డేతి', 'అలం మహీపాల తవ శ్రమేణ.'

* పక్షాంతరే చే ద్యది చ-

చేత్, యది ఈ ౨ ను ఇటువలెనైన అనునర్థమందు వర్తించును. ఉ. 'సత్యం చేత్తపసా చ కిం', 'శుచిమనో యద్యస్తి తీర్థేన కిం'.

* తత్త్వే త్వ ద్ధాఽఞ్జసా ద్వయమ్,

అద్ధా, అఞ్జసా ఈ ౨ ను సత్య మనునర్థమందు వర్తించును. ఉ. 'ఆరాధితోఽద్ధా మను రప్సరోభిః', 'అంజసేతి రురుదుః కచగ్రహైః'.

* ప్రకాశే ప్రాదు రావి స్స్యాత్ -

ప్రాదుః, ఆవిః ఈ ౨ ను ప్రకటమాయె ననునర్థమందు వర్తించును. ఉ. 'ప్రాదు రాసీద్వసుంధరా', 'ఆవిర్బభూవ కుశగర్భముఖం మృగాణాం యూథం.'

* ఓ మేవం పరమం మతే. ౧౨

ఓం, ఏవం, పరమం ఈ 3 ను అంగీకారమందు వర్తించును. ఉ. 'ఓ మిత్యుక్తవతోఽథ శార్జ్గిణ ఇతి', 'ఏవం య దాత్థ భగవౝ' 'తతః పరమ మి త్యుక్త్వా'.

* సమన్తత స్తు పరిత స్సర్వతో విష్వ గిత్యపి,

సమంతతః, పరితః, సర్వతః, విష్వక్ ఈ ౪ ను అంతట ననునర్థమందు వర్తించును. 'ఇత్యపి' అన్నందువలన 'సమంతాత్' అను నవ్యయమును వర్తించును. 'సమంతతో వర్షతి మేఘసంఘః', 'ఆయాంతి పరితః శ్రియః', 'త్వాం సర్వతోగామి చ సాధకంచ', 'విష్వక్తటేషు పతతి

స్ఫుటమంతరిక్షం', 'సమంతా ద్భవ స్సామంతః'.

* అకామానుమతౌ కామమ్ -

కామం - ఇది మనస్సురాక యంగీకరించుటయందు వర్తించును. ఉ. 'కామం నృపాస్సంతు సహస్రశో౽న్యే'. కొందఱు 'అకామానుమతౌ' అని దీర్ఘాదిగాఁ జెప్పి, మిక్కిలి యంగీకరించుటయందు వర్తించునని చెప్పుదురు. "కామం కామాభ్యనుజ్ఞాయాం" అని త్రికాండశేషము.

* అసూయోపగమే౽స్తు చ. ౧౩

అస్తు - ఇది కోపముచేత నంగీకరించుటయందు వర్తించును. చకారమువలన 'భవతు' అనునదియును. ఉ. 'జాన న్నేవ దశాననో౽పహరతే మత్ప్రేయసీ మస్తు వా', 'భవతి భవ త్వసుహృజ్జన స్స కామః'.

* ననుచ స్యా ద్విరోధోక్తౌ -

ననుచ - ఇది ఒకడుపలికినందుకు విరుద్ధముగాఁ బలుకుటయందు వర్తించును. ఉ. 'ననుచాత్ర తుగాగమః కథం భవతి'.

* కచ్చి త్కామప్రవేదనే,

కచ్చిత్ - ఇది ఇష్టార్థప్రశ్నయందు వర్తించును. ఉ. 'కచ్చి జ్జీవతి మే మాతా'.

* నిష్షమం దుష్షమం గర్హ్యే -

నిష్షమం, దుష్షమం ఈ ౨ ను, నిందింపఁదగినదానియందు వర్తించును. ఉ. 'నిష్షమం వక్తి మూర్ఖః', 'దుష్షమం వర్తతే వధూః'.

* యథాస్వం తు యథాయథమ్. ౧౪

యథాస్వం, యథాయథం ఈ ౨ ను తమతమవస్తువు లనుసర్థమందును, తాము తా మనునర్థమందును వర్తించును. ఉ. 'యథాస్వ మాశ్రమై శ్చక్రే', 'యథాయథం పలాయంతః'.

* మృషా మిథ్యా చ వితథే -

మృషా, మిథ్యా ఈ ౨ ను అసత్యమందు వర్తించును. ఉ 'ఉచ్చాఃప్రియసౌందర్యగుణా మృషోద్యాః', 'మిథ్యావాదిని దూతిబాంధవజనస్యాజ్ఞాతపీడాగమే'.

* యథార్థం తు యథాతథమ్,

యథార్థం, యథాతథం ఈ ౨ ను సత్యమందు వర్తించును.

ఉ. 'యథార్థ ముక్త్వా న్నాన్యత్', 'గురు ర్వక్తి యథాతథం'.

* స్యు రేవం తు పున ర్వై వే త్యవధారణవాచకాః. ౧౫

ఏవం, తు, పునః, వా, ఏవ ఈ ౫ ను ఇదియె యనునిశ్చయమందు వర్తించును. ఉ. 'ఏవ మేత ద్యథాప్రాహ విష్ణు స్తు జగతాంపతిః', 'రావణంహి దురాత్మానం భవభిద్రాఘవః పునః', 'వ్యాసో వా సర్వధర్మజ్ఞః', 'త్వమేవ సాక్షాత్కరణీయ ఇత్యతః'. కొందఱు 'స్యు రేవం తు పున ర్వై చ' అని పాఠమును జెప్పి, 'ఏవం, తు, పునః, వై, చ' అనునీ ౫ ను అవధారణమందు వర్తించు నని చెప్పుదురు.

* ప్రా గతీతార్థకమ్-

ప్రాక్ — ఇది పోయినకాలమందు వర్తించును. ఉ. 'ప్రపేదిరే ప్రాక్తనజన్మవిద్యాః.'

* నూన మవశ్యం నిశ్చయే ద్వయమ్,

నూనం, అవశ్యం ఈ ౨ ను నిశ్చయమందు వర్తించును. 'నూనం హంతాస్మి రావణం', 'అవశ్యంయాతారశ్చిరతరముషిత్వాపి విషయాః'.

* సంవ ద్వర్షే -

సంవత్ — ఇది సంవత్సరమందు వర్తించును. ఉ. 'రామః పంచదశే సంవ దయోధ్యాం ప్రవివేశహ'.

* అవరే త్వర్వాక్ -

అర్వాక్ — ఇది మేరగాఁ జెప్పువస్తువునకు క్రిందటిదైనకాలమందును, దేశమందును వర్తించును. ఉ. 'యామా దర్వా జ్నిభుంజీత', 'గ్రామా దర్వా జ్నదీ'.

* ఆమేవమ్ -

ఆమ్, ఏవం ఈ ౨ ను ఒకఁడు చెప్పినదాని నంగీకరించుటయందు వర్తించును. ఉ. 'ఆం కరోమి తవప్రియం', 'ఏవం కుర్మః'. కొందఱు 'ఆమైవం' అని చెప్పి, 'ఆమ' అను నవ్యయము జ్ఞాననిశ్చయమందు వర్తించు నని చెప్పుదురు. "ఆమ జ్ఞానవినిశ్చయే" అని వోపాలితుఁడు.

* స్వయ మాత్మనా. ౧౬

స్వయమ్ — ఇది తనచేత ననునర్థమందు వర్తించును. 'స్వయంకృతప్రసాదస్య'.

* అల్పే నీచైః -

నీచైః—ఇది కొంచెము అను నర్థమందు వర్తించును. ఉ. 'తథాపి నీచై ర్వినయా దదృశ్యత'.

* మహ త్యుచ్చైః -

ఉచ్చైః—ఇది అధికార్థమందు వర్తించును. ఉ. 'శృంగముచ్చైర్గిరే రిదమ్'.

* ప్రాయో భూమ్ని -

ప్రాయః—ఇది తఱుచుగా ననునర్థమందు వర్తించును. 'ప్రాయో నవవధూః కాంతం.'

* అద్రుతే శనైః,

శనైః—ఇది మెల్లగా ననునర్థమందు వర్తించును. ఉ. 'ఆలింగతి శనై శ్శనైః'.

* సనా నిత్యే-

సనా—ఇది నిత్య మనునర్థమందు వర్తించును. ఉ. 'సనాతనః',

* బహి ర్బాహ్యే-

బహిః—ఇది వెలపట ననునర్థమందు వర్తించును. ఉ. 'దాసీ కుంభం బహి ర్గ్రామాత్'.

* స్మాఽతీతే -

స్మ—ఇది కడచె ననునర్థమందు వర్తించును. ఉ. 'సేవతేస్మ శయనం పరాఙ్ముఖీ'.

* అస్త మదర్శనే. ౧౭

అస్తమ్—ఇది కానరాకుండుటయందు వర్తించును. టీ. స. అదర్శనం దర్శనాభావః నాశప్రయుక్తః తిరోభావప్రయుక్తో వా. తత్ర ఉభయత్ర మాంత మస్త మిత్యవ్యయం వర్తతే. యథా-'అస్తంగతో రావణః', 'అస్తంగతో భాస్కర' ఇతి.

* అస్తి సత్వే -

అస్తి—ఇది కల దనునర్థమందు వర్తించును.ఉ.'అస్తిక్షీరా గౌః'.

* రుషోక్తా వు -

ఉ-ఇది కోపముచేత పలుకుటయందు వర్తించును. ఉ. 'ఉ ఆగత

శ్శత్రుః'. పా. రుషోక్తా వూం. 'వృద్ధాస్తేన విచారణీయచరితా స్తిష్ఠంతు హూం వర్తతాం'.

* ఊం ప్రశ్నే-

ఊం-ఇది ప్రశ్నయందు వర్తించును. 'ఆగత శ్శత్రురూం'. టీ. స. పరోదీరితం మనసి కృత్య ప్రకృత ప్రసంగవిశేషజిజ్ఞాసావిష్కరణ మిహ ప్రశ్నశబ్దేన వివక్షితం, తత్ర ఊ మి త్యవ్యయం వర్తతే.

* అనునయే త్వయి,

అయి-ఇది ఊరడించుటయందు వర్తించును. ఉ. 'అయిముగ్ధే'.

* తర్కే ను స్యాత్-

ను - ఇది ఊహయందు వర్తించును. 'అస్త్రైలగహనం ను విదిస్వా నావివేశ జలధిం ను మహీం ను'. కొందఱు 'తర్కేతుస్యాత్' అనుపాఠమందు 'స్యాత్' అనునవ్యయము ఊహయందు వర్తించును అందురు. ఉ. 'స్యాత్కించి న్నోపపద్యతే'.

* ఉషా రాత్రే రవసానే-

ఉషా - ఇది ప్రాతఃకాలమందు వర్తించును. ఉ. 'ఉషా జనాః ప్రతి బుధ్యంతే', 'ఉషా తమో వాయు రుపైతి మందం' పా. ఉషః. 'ఉషా స్యా ద్రజనీశేషే ఉష ఇత్యపి దృశ్యతే' అని రభసుఁడు.

* నమో నతౌ. ౧౮

నమః - ఇది మ్రొక్కుటయందు వర్తించును. ఉ. 'నమోవిష్ణవే'.

* పునరర్థేఽఙ్గ -

అంగ - ఇది మఱియు ననునర్థమందు వర్తించును. ఉ. 'మూర్ఖ స్త్వావమంతవ్యః కి మంగ విద్వాన్'. టీ. స. అత్ర పునరర్థో భేదరూపః.

* నిన్దాయాం దుష్ఠు -

దుష్ఠు - ఇది చెడ్డది యను నర్థమందు వర్తించును. 'దుష్ఠువృత్తి ర్దుర్జన స్స్యాత్'.

* సుష్ఠు ప్రశంసనే,

సుష్ఠు - ఇది మంచిది యనునర్థమందు వర్తించును. 'సుష్ఠుభుక్తం మయా గృహే.'

* ఆ మానుగుణ్యే -

ఆమ - ఇది అనుకూలార్థమందు వర్తించును. ఉ. 'ఆమ వర్తతే'.

* స్మరణేఽయే -

అయే - ఇది స్మరణమందు వర్తించును. ఉ. 'అయే పూర్వం కృతం మయా'.

* ఫడ్విఘ్ననివారణే. ౧౯

ఫట్ - ఇది విఘ్నమును బోఁగొట్టుటయందు వర్తించును. ఉ. 'అస్త్రాయ ఫట్'.

* అఙ్గీకృతౌ స్యా దథకిమ్ -

అథకిం - ఇది అంగీకారమందు వర్తించును. 'దేవదత్త కిం భోక్ష్యసి ? అథకిం'.

* హీనసంబోధనే తు రే,

రే - ఇది హీనుని బిలుచుటయందు వర్తించును. ఉ. 'రేరే పాప మమాంతికా దపసర'. టీ. స. కేచిత్తు 'హీనసంబోధనే త్వరే'. ఇతి పఠిత్వా 'అరే' ఇతి స్వరాదిద్వ్యక్షరంవదన్తి. తత్ర యథా—'రేరే వానరకో భవా నహ మరే త్వత్తూనుహన్తాఽహవే ఇతి', 'ఆమాను గుణ్యే' అనునది మొదలుకొని యీ ౧ శ్లోకము ప్రక్షిప్తమని కొందఱు.

* సాయం సాయే-

సాయం - ఇది సాయంకాలమందు వర్తించును. ఉ. 'సాయంతన మల్లికాసు'.

* ప్రగే ప్రాతః ప్రభాతే -

ప్రగే, ప్రాతః ఈ ౨ ను ప్రాతఃకాలమందు వర్తించును. ఉ. 'ప్రగే నృపాణా మథ తోరణా ద్బహిః', 'ప్రాత స్సంధ్యా ముపాసీత'.

* నికషాన్తికే. ౨౦

నికషా - ఇది సమీపమందు వర్తించును. ఉ. 'విలంఘ్య లంకాం నికషా హనిష్యతి.'

* పరు త్పరా ర్యైషమోఽబ్దే పూర్వే పూర్వతరే యది,

పరుత్, పరారి, ఐషమః ఈ 3 ను వరుసగా పోయినయేఁటి యందును, (అంతకును) మున్నేఁటియందును, నడచునట్టి యేఁటియందును వర్తించును. ఉ. 'పరారి సంచితం విత్తం పరు న్నష్ట మభోగతః, ఐష

మశ్చీయతే యత్నా త్తతః కిం వా భవిష్యతి'.

* అ ద్యాత్రాహ్ని-

అద్య-ఇది జరుగుచున్న పగటియందును, వర్తమానకాలమాత్రము నందును వర్తించును. ఉ. 'నరలోకేఽద్య దుర్లభః.'

* అథ పూర్వేఽహ్నీ త్యాదౌ పూర్వోత్తరాపరాత్. ౨౧

తథాఽధరాన్యాన్యతరేతరా త్పూర్వేద్యురాదయః,

పూర్వోత్తరాపరాత్ = పూర్వోత్తరాపరశబ్దములవలనను, అధరాన్యాన్యతరేతరాత్ = అధరాన్యాన్యతరేతరశబ్దములవలనను గలిగిన, పూర్వేద్యురాదయః = పూర్వేద్యుః, ఉత్తరేద్యుః, అపరేద్యుః, అధరేద్యుః, అన్యేద్యుః, అన్యతరేద్యుః, ఇతరేద్యుః అను నవ్యయములు; పూర్వేఽహ్నీత్యాదౌ = పూర్వేఽహ్ని, ఉత్తరేఽహ్ని, అపరేఽహ్ని, అధరేఽహ్ని, అస్యస్మిన్నహ్ని, అన్యతరస్మిన్నహ్ని, ఇతరస్మిన్నహ్ని అను నర్థములయందు వర్తించును. ఉదా. పూర్వేద్యుః - తొలినాఁటికి పేరు. 'నిమంత్ర యత పూర్వేద్యుః'. ఉత్తరేద్యుః, అపరేద్యుః ఈ ౨ ను మఱునాఁటిపేళ్లు. 'నాందీముఖా దుత్తరేద్యు ర్వివాహః'. 'ఆగతా నపరేద్యుస్తాన్'. అధరేద్యుః- క్రిందటినాఁటికి పేరు. 'అధరేద్యు స్సమాగతాః.' అన్యేద్యుః, ఇతరేద్యుః ఈ ౨ ను మఱియొకనాఁటికి పేళ్లు. 'అన్యేద్యు రాత్మానుచరస్య భావం', 'కష్టదినా దితరేద్యుః ప్రియో ద్రష్టవ్యః' అన్యతరేద్యుః - రెండుదినములలో నొకనాఁటికి పేరు. 'పంచమీ షష్ఠ్యోరన్యతరేద్యుః పితరం ద్రక్ష్యసి.'

* ఉభయద్యు శ్చోభయేద్యుః-

ఉభయద్యుః, ఉభయేద్యుః ఈ ౨ ను రెండుదినము లనునర్థమందు వర్తించును. ఉ. 'ఉభయద్యు రుత్సవః', 'ఉభయేద్యు రుత్సవః'.

* పరే త్వహ్ని పరేద్యవి. ౨౨

పరేద్యవి-ఇది మఱునాఁటికి పేరు. ఉ. 'ద్రష్టాస్మి పరేద్యవిసఖాయం.'

* హ్యోఽతీతే -

హ్యః - ఇది నిన్నటికి పేరు. ఉ. 'హ్య స్సర్వ మభవత్కార్యం'.

* అనాగతేఽహ్ని శ్వః -

శ్వః - ఇది రేపటికి పేరు. ఉ. 'శ్వః కార్య మద్య కుర్వీత'.

* పరశ్వస్తత్పరేఽహని,

పరశ్వః - ఇది ఎల్లుండికి పేరు. ఉ. 'పరశ్వో వా భవిష్యతి'.

* తదా తదానీమ్-

తదా, తదానీం ఈ ౨ ను అప్పు డనునర్థమందు వర్తించును. ఉ. 'తదా చక్షుష్మతాం ప్రీతిః', 'యదా స్యాత్ప్రియయా సంగః తదానీమేవ మే సుఖం'.

* యుగప దేకదా-

యుగపత్, ఏకదా ఈ ౨ను ఒక్కకాలమం దనునర్థమందు వర్తించును. ఉ. 'యుగప ద్వ్యానశే దిశః', 'ఏకదా మిళితా ద్విజాః'.

* సర్వదా సదా. ౨౩

సర్వదా, సదా ఈ ౨ ను ఎల్లప్పుడు ననునర్థమందు వర్తించును. 'సర్వదా సర్వదోఽసీతి యాచతే యాచక స్సదా'.

* ఏతర్హి సంప్రతీదానీ మధునా సాంప్రతం తథా,

ఏతర్హి, సంప్రతి, ఇదానీం, అధునా, సాంప్రతం ఈ ౫ను ఇప్పు డనునర్థమందు వర్తించును. 'భవంత మేతర్హి మనస్వి గర్హితం', 'సంప్రత్యసాంప్రతం వక్తుం', 'ఇదానీ మస్మి సంవృత్తః', 'బలావలేపా దధునాపి పూర్వవత్', 'కోఽన్యస్మిన్ సాంప్రతం లోకే'.

* దిగ్దేశకాలే పూర్వాదౌ ప్రాగుదక్ప్రత్యగాదయః. ౨౪

ప్రాగుదక్ప్రత్యగాదిశబ్దములు పూర్వాది దిగ్దేశకాలములయందు వర్తించును. ప్రాక్ - ఇది పూర్వదిక్కునకును, తూర్పు దేశమునకును, పూర్వకాలమునకును పేరు. ఉదక్ - ఇది ఉత్తరపుదిక్కునకును, ఉత్తరదేశమునకును పేరు. ప్రత్యక్ - ఇది పడమటిదిక్కునకును, పడమటిదేశమునకును పేరు. ఆదిశబ్దమువలన అర్వాక్, అధస్తాత్ అనునివి మొదలయినవి గ్రహింపఁబడును. ఉ. దిక్కునకు - 'ప్రాఙ్ముఖోఽన్నాని భుంజీత' దేశమునకు - 'ప్రాగ్భాగతః పతి దిహేద ముపత్యకాసు'. కాలమునకు - 'ప్రాక్సృష్టేః కేవలాత్మనే'. ఈలాగున నుదగాదిశబ్దములకు నుదాహరణము లూహించుకొనునది. టీ. స. 'దక్షిణోత్తరాభ్యామతసు' జితి సూత్రే దిగ్దేశకాలే ష్విత్యర్థత్రయానువృత్తావపి దక్షిణశబ్దస్య కాలే వృత్త్యసంభవా దుత్తరశబ్దాదే వార్థత్రయవృత్తే రతసుజ్విధి రంగీకృతో

వృత్తికారాదిభిః. ఏవం ప్రకృతేఽపి దిగ్దేశకాల ఇత్యవిశేషే ణోక్తావపి ప్రాక్పదస్యైవార్థత్రయే విధి రుదగాదిశబ్దానాం తు కాలరూపార్థే వృత్త్యసంభవా దర్థద్వయఏవ విధిః.

లింగాదిసంగ్రహవర్గము.

అవ. టీ. స. ఇహహి గ్రంథాదౌ గ్రంథకారః 'సంపూర్ణ ముచ్యతే వర్గై ర్నామలింగానుశాసన' మితి ప్రతిజ్ఞాయ, ఏతదంతేన గ్రంథసందర్భేణ సలింగానాం నామ్నాం శాసనం విధాయ, లింగవిధే రసంపూర్ణతాం మన్వానః, తన్నిరూపణాయ వర్గాంతర మారభతే - గ్రంథకర్త తాను గ్రంథాదియందుఁ జేసిన 'సంపూర్ణ ముచ్యతే వర్గై ర్నామలింగానుశాసనమ్' అను ప్రతిజ్ఞ చొప్పున లింగములతోఁగూడ నామముల కనుశాసనముఁ జేసియు, లింగానుశాసనము సంపూర్ణము కాలేదని తలఁచినవాఁడై ఆలింగానుశాసనముకొఱకు వర్గాంతరమును బ్రారంభించుచున్నాఁడు.—

* సలిఙ్గశాస్త్రై స్సన్నాదికృత్తద్ధితసమాసజైః,
అనుక్తై స్సంగ్రహే లిఙ్గం సంకీర్ణవ దిహోన్నయేత్. ౧

సలింగశాస్త్రైః = పాణిని వరరుచి మొదలైనవారిచేతఁ జెప్పఁబడిన లింగలక్షణములతోఁ గూడినట్టియు, సన్నాదికృత్తద్ధితసమాసజైః = సనాద్యంతధాతువులమీఁద విధింపఁబడిన అప్రత్యయము మొదలైన కృత్ప్రత్యయములవలనను, కేవల ధాతువులమీఁది కృత్ప్రత్యయములవలనను, తద్ధిత ప్రత్యయములవలనను, సమాసములవలననుం బుట్టిన వాక్యములచేతను, అనుక్తైః=పూర్వవర్గములయందుఁ జెప్పఁబడని, 'స్త్రియామీదూద్విరామైకాచ్', 'స్త్రీభావాదావని క్తిన్', 'తత్క్రీడాయాం ప్రహరణం', 'అదంతైర్ద్విగు రేకార్థః'. ఇవి మొదలగువాక్యములచేత, ఇహ సంగ్రహే=ఈలింగాది సంగ్రహవర్గయందు, లింగం=స్త్రీపుంనపుంసకలిఙ్గములను, ఉన్నయేత్ = ఊహించుకొనునది. ఎట్లనిన—సంకీర్ణవత్ = సంకీర్ణవర్గయం దెట్లైలింగునఁ బ్రకృతిప్రత్యయార్థములచేత లింగము

తెలుసుకొనఁబడునో, ఆరీతిగ నిక్కడనుం దెలిసికొనునది. ఇందుకు తాత్పర్యము. లింగాదిసంగ్రహవర్గయందు 'స్త్రియామీదూద్విరామైకాచ్' అనునవి మొదలయిన లింగలక్షణములతోఁ గూడినశబ్దములును, 'చికీర్షా, జిహీర్షా' అనునివి మొదలైన సన్నాది ప్రత్యయాంతములును, 'కృతిః, హృతిః' అనునివి మొదలయిన కత్ప్రిత్యయాంతములఁను, 'దాండా, కాష్ఠా' అనునివి మొదలయిన తద్ధిత ప్రత్యయాంతములును, 'త్రిలోకీ, త్రివేదీ' అనునివి మొదలైన సమాసములవలనఁ బుట్టినశబ్దములును, ఈశబ్దములలో మునుపటివర్గములయందు తలుచుగాఁ జెప్పఁబడనివానికి లింగసంగ్రహము చెప్పఁబడును. ఆలింగసంగ్రహమును 'స్త్రియాం', 'పుంసి', 'క్లీబే' అను ననువాదమాత్రమునఁ దెలిసికొనక ప్రకృతి ప్రత్యయార్థాదు లగులక్షణములవలననే తెలిసికొనఁదగియుండును. ఎట్లనిన— ప్రకృతిచేత నర్థర్చాదిశబ్దములును, ప్రత్యయముచేత కృతిహృత్యాదిశబ్దములును, అర్థమువలన మాతృష్వస్రాదిశబ్దములును, ఆదిశబ్దముచేత న్యాయమువలన క్రియావ్యయవిశేషములును తెలిసికొనఁదగినవి. టీ. అనుక్త మిత్యస్య అయమాశయః. సకలస్య శబ్దస్య ప్రాతిపద్యేన లింగనిర్ణయకరణానుపపత్తేః యత్కించి దుపాధిముఖేనైవ శబ్దజాతం క్రోడీకృత్య లింగనిర్ణయః కర్తవ్యః. సచ పూర్వ మకృత ఏవ సంకీర్ణవర్గే ప్రకృత్యాదిభి రున్నయనమాత్ర ముపక్షిప్తం. అత్ర తూన్నయనోపాయో వివిచ్య దర్శితః. అతః పర్యాయకాండే కృతమపి లింగానుశాసనం అసాకల్యా దనుక్తప్రాయ మే వేతి.

*   లిఙ్గశేషవిధి ర్వ్యాపీ విశేషై ర్య ద్యబాధితః,

అవ. టీ. స. సమనంతరవర్గస్య లింగనిర్ణయార్థత్వే 'పాత్రామత్రే చ భాజన' మిత్యత్ర కేవల నపుంసకలింగత్వ ముక్తం. లింగసంగ్రహేతు 'త్రిషు పాత్రీ'తి త్రిలింగత్వం వక్ష్యతే. తథా 'కువలఫేనిలే' ఇతి కువలశబ్దస్య నపుంసకత్వం ప్రాగుక్తం. అత్రతు త్రిలింగత్వ మభిధాస్యత ఇత్యాదిస్థలేషు విరోధే కస్య ప్రసంగ ఇత్యాకాంక్షాయా మాహ— ఈ సర్గమునందుఁ జెప్పఁబడు లింగలక్షణములకు మునుపటివర్గములయందుఁ జెప్పిన విశేషవిధులతో విరోధము వచ్చినపు డేలక్షణము ప్రవర్తించు ననుశంకను పరిహరించుచున్నాఁడు.

లింగశేషవిధిః — ఈవర్గలయందుఁ జెప్పఁబడు సామాన్యమైన లింగలక్షణము, విశేషైః=ఈశాస్త్రమం దక్కడక్కడఁ జెప్పఁబడిన విశేషవిధులచేత, అబాధితో యది=బాధింపఁబడనిదయిన, వ్యాపీ=ప్రవర్తించును. ఎట్లనిన—ఈవర్గయందు స్వర్గపర్యాయశబ్దములు పుంలింగము లని చెప్పిన లింగలక్షణము 'ద్యోదివౌ ద్వేస్త్రియాం క్లీబేత్రివిష్టపం' అని చెప్పిన విశేషవిధులను విడిచి కడమ దిక్కులయందే ప్రవర్తించును.

స్త్రీ లింగ శే ష ము

*   స్త్రియామ్-

స్త్రియాం అనుపదము 'పుంస్త్వే సఖేదానుచరాః' అను పుంలింగాధికారపర్యంతము అనువర్తించును.

*   ఈదూద్విరామైకాచ్-

ఒక యచ్చుగలిగిన ఈకారాంత ఊకారాంతశబ్దములు, స్త్రీలింగమునందు వర్తించును. శ్రీః, ధీః, భూః, భ్రూః.

*   నయోనిప్రాణినామచ. ౨

యోనిగలిగిన ప్రాణులకు పేరయిన శబ్దములు స్త్రీలింగములు. ఉ. ఇయం, మాతా, స్వసా, దుహితా, యోషిత్, గౌః, సురభిః, కరేణుః.

*   నామ విద్యు న్నిశా వల్లీ వీణా ది గ్భూ నదీ హ్రియామ్,

మెఱపునకును, రాత్రికిని, తీఁగకును, వీణకును, దిక్కునకును, భూమికిని, నదికిని, సిగ్గునకును పేరైనశబ్దములు స్త్రీలింగములు. ఉ. మెఱపునకు-తటిత్, విద్యుత్. రాత్రికి-రాత్రిః, రజనీ. తీఁగకు-వీరుత్, వ్రతిః, వీణకు - విపంచీ, వల్లకీ. దిక్కునకు-దిక్, కకుప్. భూమికి-కుః, క్షితిః, భూమిః, అవనిః. నదికి-సరిత్, త్రిస్రోతాః. సిగ్గునకు-హ్రీః, లజ్జా. 'వ్రీడా' దముం పర్యాయములలో మందాక్షశబ్దము నపుంసకలింగము. 'వ్రీడా దేవ ముదీక్ష్య మాన్యే'. అను కాళిదాసప్రయోగమువలన వ్రీడాశబ్దము పుంలింగమందును గలదు గనుక నీచెప్పినలక్షణమునకు బాధ గలిగినను, 'శేషంతు జ్ఞేయం శిష్టప్రయోగతః' అనిచెప్పఁబోవుచున్నాఁడు గనుక శిష్టప్రయోగానుసారముగ విశేషవిషయము తెలిసికొనునది. వీణాపర్యాయములన్నియు జ్యంతములును, ఆబంతములును; లజ్జాపర్యాయములలో హ్రీశబ్దము ఈకారాంతమైన యేకాచ్చును; కడమ శబ్దములు ఆబంత

ములును గనుక, ముందరఁజెప్పఁగల 'జ్యాబూజంతమ్' అనుదానివలనను, 'స్త్రియామీదూద్విరామైకాచ్' అనుదానివలనను, స్త్రీలింగము సిద్ధమైనను విస్పష్టార్థమై చెప్పినాఁడు. 'కొందఱు వీణాదిగ్భ్వానదీహ్రియాం' అనుదిక్కున 'వాణిదిగ్భ్వానదీహ్రియాం' అని పఠించి వాక్పర్యాయములైన 'చిత్, సంవిత్, ప్రతిపత్' అను శబ్దములును స్త్రీలింగములని చెప్పుదురు.

* అదన్తైర్ద్విగు రేకార్థః-

అకారాంతమైన సమాహారమందలి ద్విగుసమాసము స్త్రీలింగము. 'అకారాంతోత్తరపదో ద్విగుః స్త్రియాం భాష్యతే' అను వార్తికము వలన స్త్రీలింగము. ద్విగుసమాస మనఁగా, సంఖ్యాపూర్వకమైన సమాసము. ఉ. పంచానాం పూలానాం సమాహారః - పంచపూలీ, త్రిలోకీ. (పూలా = గడ్డిమోపు).

* న స పాత్రయుగాదిభిః. 3

సః = ఆద్విగుసమాసము, పాత్రయుగాదిభిః = ఉత్తరపదములైన పాత్రయుగాదిశబ్దములతోఁ గూడినదైన, న = 'పాత్రాదిభ్యః ప్రతిషేధో వక్తవ్యః' అను వార్తికముచేత స్త్రీలింగము కాదు. పంచపాత్రం. చతుర్యుగం. త్రిభువనం.

* తల్ -

'తస్యభావ స్త్వతలౌ' అని భావార్థమందును. 'గ్రామజనబంధుభ్య స్తల్' అని సమూహార్థమందును, 'దేవాత్తల్' అని స్వార్థమందును విహితమైన తల్ప్రత్యయాంత మైనశబ్దము స్త్రీలింగము. ఉ. భావార్థమందు అశ్వతా, పురుషతా. సమూహార్థమందు గ్రామతా, జనతా, బంధుతా, సహాయతా. స్వార్థమందు దేవతా.

* బృన్దే యేనికట్యచ్త్రా -

'పాశాదిభ్యో యః' 'ఖలగోరథాత్' 'ఇనిత్రకట్యచశ్చ' అను సూత్రములచేత సమూహార్థమందు విధింపఁబడిన య, ఇని, కట్యచ్, త్ర అను ప్రత్యయము లంతములుగాఁ గలశబ్దములు స్త్రీలింగములు. ఉ. యప్రత్యయమునకు–పాశానాం సమూహః పాశ్యా, ధూమ్యా, ఖల్యా, వన్యా. ఇని ప్రత్యయమునకు - ఖలానాం సమూహః ఖలినీ. కట్యచ్ప్రత్యయము

నకు-రథానాం సమూహో రథకట్యా. త్రప్రత్యయమునకు - గవాం సమూహో గోత్రా.

* వైర మైథుని కాదివున్,

'ద్వంద్వాద్వున్ వైరమైథునికయోః' అని విరోధార్థమందును, వివాహార్థమందును, ఆదిశబ్దముచేత 'పాదశతస్య సంఖ్యాదే ర్వీప్సాయాం వున్ లోపశ్చ', 'దండవ్యవసర్గయోశ్చ' అను సూత్రములచే వీప్సయందును, దండమందును విధింపఁబడిన వున్ప్రత్యయము అంతముగాఁ గలశబ్దములు స్త్రీలింగములు. వున్ప్రత్యయము 'వుఞ్' ప్రత్యయమున కుపలక్షణము గనుక 'ద్వంద్వమనోజ్ఞాదిభ్యశ్చ', 'గోత్రచరణాచ్ఛ్లాఘాత్యాకారతదవేతేషు' అను సూత్రములచేత విధింపఁబడిన వుఞ్ ప్రత్యయాంతములును, ఒకానొకదిక్కున స్త్రీలింగములు. ఉ. విరోధమునకు-అశ్వమహిషయోర్విరోధః-అశ్వమహిషికా. వివాహమునకు - అత్రిభరద్వాజయోర్వివాహః అత్రిభరద్వాజికా; వసిష్ఠకుశికికా. వీప్సార్థమునకు-ద్వౌ ద్వౌ పాదౌ దదాతి, ద్విపదికాం దదాతి, ద్విశతికాందదాతి. దండమందు-ద్వౌ పాదౌ దండితః ద్విపదికాం దండితః. దానమందు - ద్వౌపాదౌ వ్యవసృజతి ద్విపదికాం వ్యవసృజతి, ద్విశతికాం వ్యవసృజతి. వుఞ్ ప్రత్యయమునకు శిష్యోపాధ్యాయయో ర్భావః శైష్యోపాధ్యాయికా. శ్లాఘాదులకు గారికా, కారికా.

* స్త్రీభావాదా వని క్తిణ్ణ్వుల్ణజ్వుచ్ క్యబ్యుజ ఞిఞ్శాః. 4

స్త్ర్యధికారమందు భావాద్యర్థములయందు విధింపఁబడిన అని, క్తిన్, ణ్వుల్, ణచ్, ణ్వుచ్, క్యప్, యుచ్, అఙ్, అ, ఇఞ్, ని, శ అను ప్రత్యయములు తుదనుగాఁ గలశబ్దములు స్త్రీలింగములు. ఉ. అకరణిః, అజననిః - ఇవి 'ఆక్రోశేన ఞ్యనిః' అనుసూత్రముచేత ఆక్రోశార్థమందు వచ్చిన 'అని' యను ప్రత్యయము. కృతిః, శ్రుతిః-ఇవి 'స్త్రియాం క్తిన్' అనుసూత్రముచేతనైన భావార్థమందలి క్తిన్ప్రత్యయాంతములు. ప్రవాహికా, ప్రచ్ఛర్దికా - ఇవి 'రోగాఖ్యాయాం ణ్వుల్ బహుళమ్' అనుసూత్రముచేతనైన రోగాఖ్యయందలి ణ్వుల్ కారికా, జీవికా-ఇవి 'ధాత్వర్థనిర్దేశేణ్వుల్ వక్తవ్యః' అను వార్తికముచేతనైన ధాత్వర్థమందలి ణ్వుల్. 'అన్యో వ్యాక్రోశనం వ్యావక్రోశీ వ్యాత్యుక్షీ' ఇవి 'కర్తవ్యతీ

హారే ణచ్' అనుసూత్రముచేతనైన కర్మవ్యతిహారమందలి ణచ్. 'భవతః శాయికా', 'భవతః ఆసికా ఇవి 'పర్యాయార్హర్ణోత్పత్తిషు ణ్వుచ్' అను సూత్రముచేతనైన పర్యాయార్థమందలి ణ్వుచ్. భవా నర్హతి ఇక్షుభక్షికాం, పయః పాయికాం-ఇవి అర్హార్థమందలి ణ్వుచ్. ఇక్షుభక్షికాం మే ధారయసి, ఓదనభక్షికాం-ఇవి ఋణార్థమందలి ణ్వుచ్. ఇక్షుభక్షికా మే ఉదపాది, ఓదనభక్షికా - ఇవి ఉత్పత్తియందలి ణ్వుచ్. వ్రజ్యా, ఇజ్యా ఇవి 'వ్రజయజోర్భావే క్యప్' అను సూత్రముచేతనైన భావార్థమందలి క్యప్పు. మండనా, ఆసనా, శ్రంథనా ఇవి 'ణ్యాసశ్రన్థో యుచ్' అనుసూత్రముచేతనైన భావార్థమందలి యుచ్. పదాచ్ఛిదా, మృజా, ఇవి 'షిద్భిదాదిభ్యోఽజ్' అనుసూత్రముచేత భావమందలి అజ్. చికీర్షా, జిహీర్షా- ఇవి 'అప్రత్యయాత్' అనుసూత్రముచేత అప్రత్యయాంతము. 'కాం కారిమకార్షీత్' 'ఇమాంకరి మకార్షం' ఇవి 'విభాషాఖ్యానపరిప్రశ్న యోరిఞ్ చ' అనుసూత్రముచేత ప్రశ్నాఖ్యానమందైన ఇఞ్. జ్యానిః, గ్లానిః, మ్లానిః-ఇవి 'గ్లా మ్లాజ్యాహాభ్యోనిః' అను సూత్రముచేతనైన నిప్రత్యయము. క్రియా, ఇచ్ఛా - ఇవి 'కృఞః శచ ఇచ్ఛా' అనుసూత్రముచేతనైన శప్రత్యయాంతములు.

* ఉణాదిషు నిరూ రీశ్చ -

ఉణాదులయందలి నిప్రత్యయమును, ఊప్రత్యయమును, ఈప్రత్యయమును అంతములుగాఁ గలశబ్దములు స్త్రీలింగములు. ఉ. శ్రేణి- ఇది నిప్రత్యయాంతము. అగ్నిః, వహ్నిః, యోనిః, పార్ష్ణిః ఇవి నిప్రత్యయాంతములైనను దేవతావాచకములు పుంలింగములని ముందరఁ జెప్పుచున్నాఁడు గనుకను, 'యోనిర్ద్వయోః పుమాన్ పార్ష్ణిః' అని పూర్వము చెప్పినాఁడు గనుకను, ఆవిశేషములచేత నిక్కడ చెప్పినందున బాధ గలిగి పుంలింగములు గలవౌను. ఊప్రత్యయమునకు-ఖర్జూః, కండూః, చమూః. ఈప్రత్యయమునకు-తంద్రీః, లక్ష్మీః.

* జ్యాబూజన్తం చలం స్థిరమ్,

జీప్, జీష్, జీన్ అనుప్రత్యయములు అంతములుగాఁ గలిగిన జ్యంతములును, టాప్, డాప్, చాప్ అనుప్రత్యయములు అంతములు

గాఁగలిగిన ఆబంతములును, ఊఙ్ప్రత్యయాంతములును, విశేష్యనిఘ్నములును, నియతలింగము లైనవియును స్త్రీలింగములు. ఉదాహరణములు:—విశేష్యనిఘ్నములకు-పుంసః ఇయం పౌంస్నీ బుద్ధిః, ఔపగవీ. నియంతలింగమునకు – కరిణీ, కర్త్రీ, హర్త్రీ ఇవి 'ఋన్నేభ్యోఙీప్' అను సూత్రముచేత జీబంతములు. దాక్షాయణీ, గౌరీ ఇవి 'షిద్గౌరాదిభ్యశ్చ' అను సూత్రముచేత జీషంతములు. శార్ఙ్గరవీ, బైదీ ఇవి 'శార్ఙ్గరవా ద్యఞోఙీన్' అను సూత్రముచేత జీనంతములు. 'అజా', 'ఏడకా', 'రమా' ఇవి 'అజాద్యతష్టాప్' అనుసూత్రముచేత టాబంతములు. 'సురాజా బహుసీమా - ఇవి 'డా బుభాభ్యా మన్యతరస్యాం' అనుసూత్రముచేత డాబంతములు. కారీషగంధ్యా, వారాహ్యా-ఇవి, 'యఙశ్చాప్' అను సూత్రముచేత చాబంతములు. రంభోరూః ఇది 'ఊరూత్తరపదా దౌపమ్యే' అను సూత్రముచేత ఊఙంతము.

* తత్క్రీడాయాం ప్రహరణం చే న్మాష్టా పాల్లవా ణ దిక్. ౫

తత్ - ఆముష్టిపల్లవాదులు, క్రీడాయాం=ఈక్రీడయందు, ప్రహరణం చేత్ =ఆయుధమాయెనేని, అప్పుడు ఈయర్థమందు 'తదస్యాం ప్రహరణ మితి క్రీడాయాం ణః' అనుసూత్రముచేత విహితమైన ణప్రత్యయమున కుదాహరణము లైనమౌష్టపాల్లవాదిశబ్దములు స్త్రీలింగములు. ముష్టిః ప్రహరణమస్యాం క్రీడాయాం మౌష్టా, పాల్లవా, దిక్ అన్నందువలన దాండాదిశబ్దములు ఉదాహరణములు.

* ఘఞో ఞ స్స్యా క్రియాఽస్యాం చే ద్దాణ్డపాతా హి ఫాల్గునీ,

శ్యైనంపాతా హి మృగయా తైలంపాతా స్వధేతి దిక్. ౬

సా క్రియా=ఆదండపాతాదిక్రియ, అస్యాం చేత్ = ఈఫాల్గునాదులయందు కలిగెనేని అనునర్థమందు, ఘఞః ఞః = ఘఞంతముమీఁద 'ఘఞస్సాస్యాం క్రియేతి ఞః' అనుసూత్రముచేత విహితమైన ఞప్రత్యయమంతముగాఁ గలిగినశబ్దములు స్త్రీలింగములు. ఉదా. 'దండపాతోఽస్యాం ఫాల్గున్యామితి దాండపాతా ఫాల్గునీ, శ్యేనపాతోఽస్యాం మృగయాయామితి శ్యైనంపాతా మృగయా, తిలపాతోఽస్యాం స్వధాయామితి తైలంపాతా స్వధా' అని. దిగ్గ్రహణమువలన మౌసలపాతాదులును.

* స్త్రీ స్యాత్కాచి న్మృణాళ్యాది ర్వివక్షాపచయే యది,

అల్పార్థమందు వివక్ష గలిగినప్పుడు మృణాళీశబ్దము మొదలయిన కొన్నిశబ్దములు స్త్రీలింగములు. అల్పం మృణాళం మృణాళీ. అల్పో ఘటో ఘటీ. ఇటువలెనే శస్త్రీ, విషాణీ, పీఠీ, ఖర్జూరీ అనునివి మొదలైనవి తెలిసికొనునది. 'కొన్ని' అన్నందువలన అల్పో వృక్షో వృక్షకః అనునివి మొదలైనశబ్దములకు లేదు. కొందఱు అపచయ మనఁగా స్త్రీత్వమని, స్త్రీత్వవివక్షయందు మృణాళ్యాదిశబ్దములు స్త్రీలింగము లందురు.

ఈ ప్రకారము పాణిన్యాదులు చెప్పినలక్షణములచేత లింగనిర్ణయమును జెప్పి, ఇంక నామముఖమున కకారాంతాదిక్రమముచే లింగనిర్ణయమును జెప్పుచున్నాఁడు:—

*లఙ్కా శేఫాలికా టీకా ధాతకీ పఞ్జికాఽఽఢకీ. ౭
సిధ్రకా శారికా హిక్కా ప్రాచికోల్కా పిపీలికా,
తిన్దుకీ కణికా భఙ్గీ సురఙ్గా సూచి మాచయః. ౮
పిచ్ఛా వితణ్డా కాకిణ్యశ్చూర్ణి శ్శాణీ ద్రుణీ దరత్,
సాతిః కన్థా కథాఽఽసన్దీ నాభీ రాజసభాఽపిచ. ౯
ఝల్లరీ చర్చరీ పారీ హోరా లట్వాచ సిధ్మలా,
లాక్షా లిక్షాచ గణ్డూషా గృధ్రసీ చమసీ మసీ. ౧౦

లంకాశబ్దము మొదలు మసీశబ్దపర్యంతము ४3 శబ్దములు స్త్రీలింగములు. లంకా = రావణపట్టణము, శేఫాలికా = వావిలి, టీకా = వ్యాఖ్యానగ్రంథము, ధాతకీ–ఆరెమ్రాఁకు,పంచికా = వ్యాఖ్యానగ్రంథవిశేషము, ఆఢకీ=తువరిమన్ను, సిధ్రకా=వృక్షవిశేషము, శారికా=గోరువంక, హిక్కా=వెక్కిళ్లు, ప్రాచికా = అడవియీఁగ, ఉల్కా = కొఱవి; తోఁకచుక్కయును, పిపీలికా=చీమ, తిందుకీ = తుమ్మికిచెట్టు, కణికా = పరిమాణభేదము; వ్రీహిభేదమును, గోధుమపిండి యని కొందఱు. భంగీ= రచనాప్రకారము, సురంగా = కన్నము, సూచిః=సూది, మాచిః = దేశవిశేషము, వీచియని కొందఱు. పిచ్ఛా = గంజి; బూరుగుబంకయును, వితండా=స్వపక్షస్థాపనములేని వాచవిశేషము, కాకిణీ = కర్షమెత్తులో నాలవపాలు, పలములో నాలవపాలని కొందఱు. చూర్ణిః = భాష్యము, శాణీ=సాన, ద్రుణీ=చెవిఁదూఱుపాము, తాఁబే లని కొందఱు. దరత్ = విషముపుట్టుదేశము, చఱియ యని కొందఱు. సాతిః = దానము, తీవ్రవేదన యని కొందఱు. కంథా=బొంత, కథా=చరిత్ర, ఆసందీ = పేమునఁజేసినచెక్కడము ; పెండ్లిపీఁట, శవవాహన మని కొందఱు. నాభి=బొడ్డు, రాజసభా = రాజుకొలువుకూటము, ఝల్లరీ=వాద్యవిశేషము, చర్చరీ = నృత్తవిశేషము, పారీ = పాలుపిదుకు కుండ, పెరుఁగుచిలుకు కుండ యని కొందఱు. హోరా = లగ్నాంశము. లట్వా = ఊరఁబిచ్చుక, సిధ్మలా = పూతిమత్స్యశోషము; సిబ్బెముగలదియును, లాక్షా=లక్క, లిక్షా=పేను, గండూషా=పుక్కిలించుట, గృధ్రసీ = రొంటిలోని వాతవ్యాధి, చమసీ= సోమపానపాత్రము, మసీ=మసి.

పుంలింగశేషము

ముందర నపుంసకే అనువఱకుఁ జెప్పఁబడుశబ్దము పుంలింగములని యెఱుంగవలయును.

* పుంస్త్వే సభేదానుచరా స్సపర్యాయా స్సురాసురాః,

పర్యాయములతోఁ గూడిన సురలపేళ్లును, సురవిశేషములపేళ్లును, సురానుచరుల పేళ్లును, అసురుల పేళ్లును, అసురవిశేషముల పేళ్లును, అసురానుచరులపేళ్లును పుంలింగములు. ఉదాహరణములు:-సురలపేళ్లకు- సురాః, అమరాః, దివౌకసః; సురవిశేషపర్యాయములకు - ఇంద్రః, బిడౌజాః, శక్రః, అగ్నిః, వరుణః, యమః; సురానుచరులకు - హాహాః, హూహూః, మాఠరః, పింగళః, దండః; అసురులకు - అసురాః, పూర్వదేవాః, దానవాః; అసురవిశేషములకు - విరోచనః, బలిః, నముచిః; అసురానుచరులకు-హస్తి, చండః, ముండః. ఈశబ్దములలో విశేషవిధిగలశబ్దములయందు నీవిధి ప్రవర్తించదు. ౧౧

* స్వర్గ యాగాద్రి మేఘాబ్ధి ద్రుకాలాసి శరారయః.
కర గణ్డోష్ఠ దోర్దన్త కణ్ఠ కేశ నఖ స్తనాః,

స్వర్గమునకును, యజ్ఞమునకును, పర్వతమునకును, మేఘమునకును, సముద్రమునకును, వృక్షమునకును, కాలమునకును, ఖడ్గమున

కును, బాణమునకును, శత్రువునకును, హస్తమునకును. ప. అప్పన మునకును. ప. కిరణమునకును, కపోలమునకును, అధరమునకును, బాహువునకును, దంతములకును, కంఠమునకును, కేశములకును, గోళ్ల కును, స్తనములకును పేళ్లైనశబ్దములును సంభవించినచోట తద్విశేష ములకు పేళ్లైనశబ్దములును పుంలింగములు. ఉ. స్వర్గమునకు - నాకః, త్రిదివః; ద్యోదివ్‌శబ్దములు విధ్యంతరముచేత బాధితములు. యజ్ఞము నకు-క్రతుః, సప్తతంతుః; తద్విశేషమునకు-అగ్నిష్టోమః, అతిరాత్రః; పర్వ తమునకు - అద్రిః, పర్వతః, గిరిః; తద్విశేషమునకు - మేరుః, హిమవాన్, సహ్యః; గంధమాదనశబ్దము రూపభేదముచే బాధితము. మేఘమునకు- మేఘః, వారివాహః, స్తనయిత్నుః; అభ్రశబ్దము రూపభేదముచేత బాధి తము. తద్విశేషమునకు - పుష్కలావర్తః; సముద్రమునకు -సముద్రః, అబ్ధిః; తద్విశేషమునకు-క్షీరోదః; వృక్షమునకు - వృక్షః, మహీరుహః; తద్విశేషమునకు-ఆమ్రః, కాలః, తమాలః; హరిచందనశింశుపాదిశబ్దములు రూపభేదముచేత బాధితములు. కాలమునకు - కాలః, దిష్టః; తద్భేద మునకు-క్షణః, ముహూర్తః, మాసః, ప్రతిపత్ పక్షతిశిశిరవర్షాశరదా దులు విశేషవిధిబాధితములు. ఖడ్గమునకు-ఖడ్గః, అసిః, కరవాలః; తద్భేద మునకు - నందకః, చంద్రహాసః; బాణమునకు - బాణః, శరః, సాయకః; ఇషుశబ్దము విశేషవిధిచేత బాధితము. తద్భేదమునకు - క్షురప్రః; శత్రు వునకు-అరిః, శత్రుః, అమిత్రః; హస్తమునకు - హస్తః, కరః, పంచశాఖః; అప్పనమునకు - కరః, బలిః, భాగధేయః; కిరణమునకు - కిరణః, అస్రః, మయూఖః; మరీచిదీధిత్యాదులు విధ్యంతరముచేత బాధితములు. కపోల మునకు-గండః, కపోలః; ఓష్ఠమునకు - ఓష్ఠః, అధరః, దశనవాసశ్శబ్దము విధ్యంతరముచేత బాధితము. బాహువునకు-దోః; భుజబాహుశబ్దములు విశేషవిధిచేత బాధితములు. దంతములకు - దంతాః, దశనాః, రదాః; దంష్ట్రాశబ్దము ఆబంతము గనుక జ్యాబూజంతం అను విధ్యంతరముచేత బాధితము. విషాణశబ్దము నానార్థమందు మూఁడులింగములయందు చెప్పఁబడియున్నది గనుక విధ్యంతరముచేత బాధితము. కంఠమునకు - కంఠః, గళః; కేశములకు-కేశాః, కచాః, చికురః; తద్విశేషమునకు -

కాకపక్షః; జటా సటాశబ్దములు ఆబంతములు గనుక 'జాబూజంతం' అనువిధిచేత బాధితములు. నఖములకు - కరజః, పునర్భవః; స్తనము లకు- స్తనః, కుచః, ఉరోజః.

* అహ్నాహాన్తాః-

అహ్నాంతములును, అహాంతములును నైనశబ్దములును పుంలింగ ములు. ఉ. అహ్నాంతములకు-పూర్వాహ్ణః, అపరాహ్ణః, మధ్యాహ్నః, సాయాహ్నః. అహరతిక్రాంతం అత్యహ్నో భోజనం. 'అహ్నోనిర్గతా రనిహ్నో వేలా' అనుచోట అన్యపదార్థము నపుంసక స్త్రీలింగమైనను పుంలింగమే వచ్చు నని కొందఱు. అహాంతములకు-ఉత్తమాహః, పర మాహః, ద్వయోరహ్నోర్భవః ద్వ్యహః, త్ర్యహః. ఇక్కడ 'రాత్రాహ్నాహాః పుంసి' అను సూత్రముచేత పులింగము.

* క్ష్వేళభేదాః -

విషవిశేషములకు పేళ్లైనశబ్దములు పులింగములు. ఉ.—సౌరా ష్ట్రికః, శౌక్లికేయః, బ్రహ్మపుత్రః, ప్రదీపనః. కాకోలకాలకూటహాలా హలశబ్దములు 'పుంసి' 'క్లీబే' అను విధ్యంతరముచేత బాధితములు.

* రాత్రాన్తాః ప్రాగసఙ్ఖ్యకాః. ౧౨

సంఖ్యాపూర్వపదములు గానిరాత్రాంతశబ్దములు పుంలింగములు. ఉ. పూర్వరాత్రః, అపరరాత్రః, అహోరాత్రః. రాత్రాంతమైన శబ్దము సమాహారమునందు నపుంసక మని కొందఱు. ఉ. అహోరాత్రం. అన్యపదార్థము భిన్నలింగమైనను పుంలింగమే యని కొందఱు. ఉ. అతి క్రాంతో రాత్రి మతిరాత్రః. సంఖ్యాపూర్వపదము లైనరాత్రాంతశబ్ద ములు నపుంసకములు. ఉ. గణరాత్రం, పంచరాత్రం.

* శ్రీవేష్టాద్యాశ్చ నిర్యాసాః-

మానిబంకకు పేళ్లయిన శ్రీవేష్టాదిశబ్దములు పుంలింగములు. ఉ. శ్రీవేష్టః, సర్జరసః, కర్పూరః, యావసః ఇత్యాదులు.

* అసన్నన్తా అబాధితాః,

విధ్యంతరములచేత బాధితములుగాని అసంతములును, అనంత ములును పుంలింగములు. ఉ. అసంతమునకు - అంగిరాః, పురోధాః,

పురూరవాః ఇత్యాదులు. అన్నంతములకు-అథర్వా, సుత్రామా, మాతరిశ్వా ఇత్యాదులు. యశః, పయః, నామ ఇవి మొదలైనవి 'ద్వ్యచ్కమన్' అను విధ్యంతరముచేత బాధితములు.

* కశేరు జతు వస్తూని హిత్వా తు రు విరామకాః. ౧౩

'తు' అనువర్ణమును, 'రు' అనువర్ణమును అంతమందుఁ గల కశేర్వాదివ్యతిరిక్తములైనశబ్దములు పుంలింగములు. ఉ. తు వర్ణాంతమునకు-ధాతుః, సేతుః, హేతుః, ఓతుః ఇవి మొదలైనవి. రువర్ణాంతమునకు - కారుః, వేరుః, త్సరుః ఇవి మొదలైనవి. కశేర్వాదిశబ్దములు ఉపలక్షణములు. మస్తు, వాస్తు, అశ్రు, శ్మశ్రు ఇవి మొదలయినవి నపుంసకములు.

* క ష ణ భ మ రోపాన్తాయ ద్యదన్తా అమీ అథ,
ప థ న య స టోపాన్తాః-

క, ష, ణ, భ, మ, ర, ప, థ, న, య, స, ట, ఈ వర్ణములు ఉపాంతములుగాఁ గలిగిన అదంతశబ్దములు పుంలింగములు. ఉ. అర్కః, స్ఫటికః, పక్షః, రోషః, కోణః, బాణః, గుణః, కుంభః, స్తంభః, గర్భః, వ్యాయామః, గ్రామః, క్రమః, క్షారః, సారః, ధూపః, శాపః, సూపః, అర్థః, శపథః, జనః, స్తనః, కులాయః, తంతువాయః, రసః, దాసః, వటః విటః, ఘటః.

*

గోత్రాఖ్యాశ్చరణాహ్వాయాః. ౧౪

గోత్రాపత్యవాచకములైన శబ్దములును, శాఖాధ్యేతృవాచకములైన శబ్దములును పుంలింగములు. ఉ. గోత్రాంతమునకు - గార్గ్యః, వాత్స్యః, భారద్వాజః, వాసిష్ఠః. శాఖాధ్యేతలకు - కఠః. కలాపః ఇత్యాదులు.

* నామ్న్యకర్తరి భావేచ ఘ జ జ బ్న జ్ణఘా థుచః,

నామ్ని-కర్తృరూపార్థవిషయే తద్వ్యతిరిక్తార్థ విషయేవా సంజ్ఞామాత్రే, అకర్తరి - సంజ్ఞావ్యతిరిక్తార్థత్వేఽపి కర్తృవ్యతిరిక్తకారకమాత్రే, భావే శుద్ధే ధాత్వర్థమాత్రే చ యథాసంభవం ఘఞాదిసప్త ప్రత్యయాంతాః అబాధితాః పుంసి భవంతి. సంజ్ఞయందును, కర్తృవ్యతిరిక్తకారకమునందును, ధాత్వర్థమాత్రమందును, యథాసంభవముగా విధింపఁబడిన ఘఞ్, అచ్, అప్, నఙ్, ణ, ఘ, అథుచ్ ఈ ప్రత్యయములు అంతములుగాఁ గలశబ్దములు పుంలింగములు. ఉ. సంజ్ఞయందు ఘఞ్ ప్రత్యయమునకు - పాదః, రోగః, వేశః. కర్తృవ్యతిరిక్తకారకమందలి ఘఞ్ ప్రత్యయమునకు - ప్రక్రియత ఇతి ప్రాకారః, పచ్యత ఇతి పాకః, రజ్యతే అనేనేతి రాగః, ప్రపతంత్యస్మాదితి ప్రపాతః, ప్రసీదంత్యస్మిన్నితి ప్రాసాదః. భావార్థమందలి ఘఞ్ ప్రత్యయమునకు - త్యాగః, భోగః, యాగః. అచ్ప్రత్యయమునకు - నయః, చయః, జయః. అప్ప్రత్యయమునకు - కరః, గరః, లవః. నఙ్ప్రత్యయమునకు-విఘ్నః, యత్నః, ప్రశ్నః. ణప్రత్యయమునకు-న్యాదః. ఘప్రత్యయమునకు - ఉరశ్ఛదః, దంతచ్ఛదః. అథుచ్ప్రత్యయమునకు - క్షవథుః, వేపథుః, శ్వయథుః ఇవి మొదలైనవి.

*

ల్యుః కర్తరి-

కర్త్రర్థమందు విధింపఁబడిన ల్యుప్రత్యయాంతములైనశబ్దములు పుంలింగములు. ఉ. నందనః, రమణః, దహనః, పవనః ఇవి మొదలయినవి.

*

ఇమని జ్భావే-

భావార్థమందు విధింపఁబడిన ఇమనిచ్ప్రత్యయాంతములయిన శబ్దములు పుంలింగములు. ఉ. ప్రథిమా, మహిమా, గరిమా ఇవి మొదలయినవి. ౧౫

*

కోఘోః కిః ప్రాది తోఽన్యతః.

భావార్థమందు విధింపఁబడిన కప్రత్యయాంతములును, ప్రాద్యుపసర్గములకంటెఁ బరమైనఘుసంజ్ఞికమైన ధాతువుమీఁద విహితమైన కిప్రత్యయాంతశబ్దములును ప్రాదివ్యతిరిక్తమైన శబ్దములకంటెఁ బరమైన ఘుసంజ్ఞికధాతువుమీఁద విధింపబడిన కిప్రత్యయాంతములయిన శబ్దములును పుంలింగములు. ఉ. భావార్థకప్రత్యయమునకు-ఆఖూత్థః, శ్యేనోత్థః, ప్రస్థః, విఘ్నః. ప్రాదిపరఘువునకు-నిధిః, విధిః. ప్రాదివ్యతిరిక్తఘువునకు-వారిధిః, అంబుధిః ఇవి మొదలయినవి.

* ద్వంద్వేఽశ్వబడబౌ వశ్వబడబౌ వసమాహృతే,

అసమాహృతే = సమాహారవ్యతిరిక్తమున, ద్వంద్వే = ద్వంద్వసమాసమున

యోగద్వంద్వమందున్న అశ్వబడబశబ్దములు పుంలింగములు. అశ్వబడబౌ. 'పూర్వవదశ్వబడబౌ' అనుసూత్రమందు ద్వివచనము అవివక్షితమని తెలుపుటకై 'అశ్వబడబాః' అని బహువచనాంతముగా మూలకారుఁడు చెప్పినాఁడు. సమాహారమందు 'అశ్వబడబం' అని నపుంసకము.

* కాన్తస్సూర్యేన్దుపర్యాయపూర్వోఽయఃపూర్వకోఽపిచ. ౧౬

సూర్యేందుపర్యాయపూర్వః = సూర్యపర్యాయ శబ్దములును, ఇందు పర్యాయశబ్దములును పూర్వముగాఁ గలిగినదియు, అయఃపూర్వకః =అయశ్శబ్దము పూర్వముగాఁ గలిగినట్టి, కాంతః = కాంతశబ్దము పుంలింగము. సూర్యకాంతః, రవికాంతః, ఇందుకాంతః, చంద్రకాంతః, అయస్కాంతః ఇత్యాదులు. అపిచ అన్నందున అయఃపర్యాయమైన లోహశబ్దముకంటెఁ బరమైన కాంతశబ్దము పుంలింగమని కొందఱు.

* వటక శ్చానువాకశ్చ రల్లకశ్చ కుడుఙ్గకః,
పుఙ్ఖో న్యూఙ్ఖ స్సముద్గశ్చ విట పట్ట ఘటాః ఖటః. ౧౭
కో ట్టారఘట్ట హట్టాశ్చ పిణ్డ గోణ్డ పిచణ్డవత్,
గడుః కరణ్డో లగుడో వరణ్డశ్చ కిణో ఘుణః. ౧౮
దృతి సీమన్త హరిత రోమ న్థోద్గీథ బుద్బుదాః,
కాసమర్దోఽర్బుదః కున్దః ఫేన స్తూపౌ సయూపకౌ. ౧౯
ఆతపః క్షత్రియే నాభిః కణయ క్షుర కేదరాః,
పూర క్షురప్రచక్రాశ్చ గోల హిఙ్గుల పుద్గలాః. ౨౦
వేతాళి మల్లభల్లాశ్చ పురోడాశోఽపి పట్టసః,
కుల్మాషో రభసశ్చైవ సకటాహః పతద్గ్రహః. ౨౧

వటకశబ్దము మొదలు పతద్గ్రహాంతశబ్దములు పుంలింగములు. వటకః=భక్ష్యవిశేషము, అనువాకః = ఋక్కులయొక్కగాని, యజుస్సులయొక్కగాని సముదాయము, రల్లకః = కంబళవిశేషము; మృగవిశేషమును, కుడుంగకః=పొద, పుంఖః = బాణపుపిడి, న్యూఙ్ఖః=నిరంతరముగా నుచ్చరింపఁబడిన యోఓంకారములు, సముద్గః=సంపుటము, విటః=కాముకుఁడు, పట్టః=లలాటభూషణము, ఘటః=త్రాసు, ఖటః = తృణవిశేషము,

కోట్టః = దుర్గవిశేషము, ఆరఘట్టః = మహాకూపము, హట్టః=అంగడివీథి, పిండః=గ్రాసము, గోండః = దేశవిశేషము, పిచండః=ఉదరము, గడుః=కణితి, కరండః=సంపుటము, లగుడః=దుడ్డుకఱ్ఱ, వరండః=ముఖరోగము, కిణః=పుంటికాయ, ఘుణః=మ్రానుతొలుచు పురుగు, దృతిః=తోలుతిత్తి, సీమంతః=పాపట, హరితః = పక్షివిశేషము, రోమంథః = నెమరుపెట్టుట, ఉద్గీథః=సామప్రణవము, బుద్బుదః=నీరుబుగ్గ, కాసమర్దః=కసింద, అర్బుదః=వ్రణవిశేషము, కుందః=మల్లెచెట్టు, ఫేనః=నురుగు, స్తూపః=మన్ను మొదలయినవానిదిన్నె, యూపః = యజ్ఞమందలి పశువునుగట్టుస్తంభము, ఆతపః=ఎండ, నాభిః = ఒకానొకరాజు, కణయః = కుంతభేదము; శరభేదమని కొందఱు. క్షురః=కత్తి, కేదరః = వృక్షవిశేషము; పశువిశేషమును, పూరః = ప్రవాహము, క్షురప్రః=శరవిశేషము, చక్రః = పుల్లప్రబ్బలి, గోళః = వర్తులాకారమైన మృత్పిండాదులు, ఇంద్రియాధారమైన అవయవవిశేషము, విధవాపుత్రుఁడును, హింగులః = ఇంగిలీకము, పుద్గలః= జైనప్రసిద్ధుఁడైన జీవుఁడు; పరమాణువును, వేతాళః = పిశాచవిశేషము, భూతావిష్టశవమును, మల్లః=జట్టి; భల్లః=ఆయుధవిశేషము, పురోడాశః = పిండిచేతఁ జేసినహోమద్రవ్యము, పట్టసః=ఆయుధవిశేషము, కుల్మాషః= అర్ధపక్వములైన ముద్గగోధూమాదులు, రభసః=త్వర, కటాహః = బహుద్రవ్యాధారమైన మృణ్మయాది భాండవిశేషము, పతద్గ్రహః = తమ్మపడిగ.

నపుంసకలింగశేషము

* నపుంసకేఽన్యత్ -

అన్యత్ = పూర్వోక్తము లయిన స్త్రీలింగపుంలింగములకంటె వేత్రైన యుందరఁ జెప్పఁగలశబ్దములు. నపుంసకే = నపుంసకమందు వర్తించును. పా. తృతీయేఽన్యచ్చ. టీ. స. 'తృతీయేఽన్యచ్చ' యచ్ఛబ్దరూపం 'స్త్రీలింగే పుంలింగేవా వర్తతే' తతోఽన్యత్సర్వం తృతీయే నపుంసకలింగే భవతీత్యర్థః. తదేవవివృణోతి. వజ్ర విమాన బింబమండలాదిశబ్దానాం సత్యపి నపుంసకలింగత్వే తేషాం స్త్రీపుంసయోరపి వృత్తేః తదన్యత్వాభావేన వక్ష్యమాణప్రకరణవిషయత్వం నాస్తి. కింతు కేవలనపుంసకలింగానామేవేతి బోధ్యమ్.

* ఖారణ్య పర్ణశ్వభ్ర హిమోదకమ్,
శీతోష్ణమాంస రుధిర ముఖాక్షి ద్రవిణం బలమ్. ౨౨
ఫల హేమ శుల్బ లోహ సుఖ దుఃఖ శుభాశుభమ్,
జలపుష్పాణి లవణం వ్యఞ్జనాన్యనులేపనమ్. ౨౩
భ యామృత శకృ ద్వస్త్ర చాపాభరణ లాఞ్ఛనమ్,
దార్వౌషధ మృధాపత్య హృద యోదర కాకుదమ్. ౨౪
పత్త్ర నాజిర శృంగార్మ ద్వార బర్హోడు మానసమ్,
ధ్వాన్తం చ -

ఖం, అరణ్యం, పర్ణం, శ్వభ్రం, హిమం, ఉదకం, శీతం, ఉష్ణం, మాంసం, రుధిరం, ముఖం, అక్షి, ద్రవిణం, బలం, ఫలం, హేమం, శుల్బం, లోహం, సుఖం, దుఃఖం, శుభం, అశుభం, జలపుష్పం, లవణం, వ్యంజనం, అనులేపనం, భయం, అమృతం, శకృత్, వస్త్రం, చాపం, ఆభరణం, లాంఛనం, దారు, ఔషధం, మృధం, అపత్యం, హృదయం, ఉదరం, కాకుదం, పత్త్రనం, అజిరం, శృంగం, అర్మ, ద్వారం, బర్హం, ఉడు, మానసం, ధ్వాంతం. ఖం అనఁగా ఆకాశము, ఇంద్రియమును. తక్కినశబ్దముల యర్థము సుబోధ్యము. ఈయాకాశాదులకు పేళ్లయిన శబ్దములును, సంభవించినదిక్కున తద్విశేషవాచకము లైనశబ్దములును, విశేషవిధిచేత బాధింపఁబడనివి నపుంసకములు. భయామృత యనునది మొదలు రెండుశ్లోకములు అధికశ్లోకములని కొందఱు వ్యాఖ్యాతలు వ్యాఖ్యానముఁ జేయరైరి. మఱికొందరు వ్యాఖ్యానముఁ జేసిరి.

* అవ్యక్తలింగస్య భణితౌ యత్ప్రయుజ్యతే. ౨౫

అవ్యక్తలింగస్య=స్త్రీయనిగాని పురుషుఁడనిగాని యెఱుఁగఁబడని వస్తువుయొక్క, భణితౌ = చెప్పుటయందు, యత్ = ఏశబ్దము, ప్రయుజ్యతే=ప్రయోగింపఁబడుచున్నదో, ఆశబ్దము నపుంసకము. ఉ. స్త్రీ వా పుమాన్వా కిం తస్య జాతం తద్బ్రూహి పండిత.

* కోట్యాశ్శతాదిసఙ్ఖ్యాఽన్యా -

కోట్యాః = కోటికంటె, అన్యా = వేఱైన, శతాదిసంఖ్యా=నూఱు మొదలయిన సంఖ్యావాచకశబ్దములు నపుంసకములు. కోటిశబ్దము స్త్రీలింగము.

* వా లక్షా నియుతంచ తత్,

లక్షశబ్దము వికల్పముగా నపుంసకలింగము. పక్షాంతరమందు స్త్రీలింగము. తత్ = ఆలక్ష, నియుతం = నియుత మనంబడును. ఉ. స్త్రీలింగమునకు - 'కియతీ పంచసహస్రీ కియతీ లక్షాఽథకోటిరపి కియతీ, ఔదార్యోన్నతమనసాం రత్నవతీ వసుమతీ కియతీ'.

* ద్వ్యచ్క మసిసుసన్నన్తమ్-

ద్వ్యచ్కం = రెండచ్చులు గలిగిన అస్, ఇస్, ఉస్, అన్ ఈ ప్రత్యయములు అంతములుగాఁ గలిగినశబ్దములు నపుంసకములు. ఉ. అసంతమునకు - యశః, పయః, తేజః, తమః, ఛందః, నభః, వర్చః, వయః, రజః, మహః. ఇసంతమునకు - బర్హిః, సర్పిః, రోచిః, జ్యోతిః. ఉసంతమునకు - యజుః, వపుః, ధనుః. అనంతమునకు - సామ, లోమ, వర్మ ఇత్యాదులు.

* యదనాన్త మకర్తరి. ౨౬

అకర్తరి -- కర్త్రర్థవ్యతిరిక్తములైన కరణాధికరణభావాద్యర్థముల యందు విధింపఁబడిన ల్యుట్ ప్రత్యయము మొదలైన ప్రత్యయములకు నాదేశమైన, అనాన్తం యత్ = అన అనునది అంతముగాఁ గల శబ్దములు నపుంసకములు. ఉ. కరణార్థమునకు - సాధ్యతే అనేనేతి సాధనం. అధికరణార్థమునకు - అధిక్రియతే అస్మిన్నితి అధికరణం. భావార్థమునకు-పచనం ఇత్యాదులు. టీ. స. అత్ర అనశబ్దేన 'యువోరనాకౌ' వితి సూత్రప్రాప్తం ఆదిష్టరూపం వివక్షితం. తేన సునః, అభినః, సంతానః, సమాన ఇత్యాదౌ న ప్రసంగః. అత్ర కర్తృపదం కారకమాత్రోపలక్షకం, సర్వేషామపి కారకాణాం స్వస్వవ్యాపారే కర్తృత్వాత్. తదుక్తం.-"స్వవ్యాపారేషు కర్తృత్వం సర్వేషాముపజాయతే, విక్లిద్యంతి జ్వలంతీతి బిభర్తీతిచ దర్శనాత్." విక్లిద్యంతి తండులాఇత్యత్ర పచనరూపే వ్యాపారే కర్మభూతానాం తండులానాం విక్లిత్తౌ కర్తృత్వం. జ్వలంతి కాష్ఠానీత్యత్ర జ్వలనవ్యాపారే కరణభూతానాం కాష్ఠానాం కర్తృత్వం. బిభర్తిస్థాలీత్యత్ర తండులధారణరూపవ్యాపారే అధికరణాయాః స్థాల్యాః కర్తృత్వం. తతశ్చ, కారకవ్యతిరిక్తేభావమాత్రే విహితానాంతం నపుంసకలింగం భవతీత్యుక్తం. యథా—హరణం, గమనం,

భోజనమిత్యాది. అకర్తరీతి కిం. నందయతీతి నందనః. ముఖసహితయా నాసికయా ఉచ్యతఇతి ముఖనాసికావచనః. రాజభి ర్భుజ్యంతఇతి రాజ భోజనాశ్శాలయః. ఇధ్మః ప్రవ్రశ్చ్యతే అనేనేతి ఇధ్మప్రవ్రశ్చనఃకుఠారః. మాంసంపచ్యతే అత్రేతి మాంసపచనీ. ఇత్యాది కారకార్థానా మనపుంస కత్వమవగంతవ్యం. అకర్తరీత్యస్య భావవచనం అనాంతం నపుంసక మిత్యత్రైవతాత్పర్యాత్. అన్యత్ర చ ఔ దాసీన్యాత్. భావార్థవ్యతిరిక్త వృత్తానాం తస్యాపి క్వచిన్నపుంసకత్వం న నిషిధ్యతే. యథా సాధ్యతే అనేనేతి సాధనమిత్యాదీని.

* త్రాన్తం సలోపధం శిష్టమ్ -

శిష్టం=విశేషవిధిలేని, త్రాంతం = త్ర అనువర్ణము అంతముగాఁ గలశబ్దమును, సలోపధం లకారోపధములతోఁ గూడుకొనియున్న శబ్దములును నపుంసకములు. ఉ. త్రాంతమునకు-పత్రం, పాత్రం, పతత్రం, గోత్రం, గాత్రం; సలోపధమునకు - కులం, ఫలం, ఆవాలం, ఆలవాలం ఇత్యాదులు. కొందఱు సలోపధం అనుదానికి సకారోపధములును నపుంసకము లనిచెప్పి బిసం, సాధ్వసం, సాహసం అని యుదాహరణములు చెప్పుదురు. మఱికొందఱు, త్రాన్తం సనోపధం అనుపాఠమును జెప్పి కేవలత్రాంతములయిన పాత్రకళత్రాదిశబ్దములును, సకారోపధములై త్రాంతములయిన వస్త్రశస్త్రాదిశబ్దములును, నకారోపధములై త్రాంతను లయిన ఆంత్ర తంత్రాది శబ్దములును నపుంసకలింగము లని యర్థము చెప్పుదురు.

* రాత్రం ప్రాక్సంఖ్యయాఽన్వితమ్,

సంఖ్యాపూర్వపదమైన రాత్రశబ్దము నపుంసకలింగము. ఉ. త్రిరాత్రం, పంచరాత్రం.

* పాత్రాద్యదన్తై రేకార్థో ద్విగు ర్లక్ష్యానుసారతః. ౨౭

పాత్రాద్యదంతైః=పాత్రశబ్దము మొదలయిన అకారాంతశబ్దము లుత్తరపదములుగాఁ గల, ఏకార్థః = సమాహారార్థమందు వర్తించిన, ద్విగుః=ద్విగుసమాసము. లక్ష్యానుసారతః = ప్రయోగానుసారమువలన నపుంసకలింగము. ఉ. పంచరాత్రం, చతుర్యుగం, త్రిభువనం. పాత్రాది గణ మాకృతిగణము గనుక, 'లక్ష్యానుసారతః' అని చెప్పినాఁడు.

* ద్వన్ద్వైక త్వావ్యయీభావౌ -

సమాహారార్థమందు వర్తించునట్టి ద్వంద్వసమాసమును, అవ్యయీభావసమాసమును నపుంసకలింగములు. ఉ. సమాహారద్వంద్వము నకు - పాణిపాదం, అశ్వబలీవర్దం, ధవఖదిరపలాశం. అవ్యయీభావము నకు - ఉపకుంభం, యావదమంత్రం.

* పథస్సంఖ్యావ్యయా త్పరః,

సంఖ్యావాచక శబ్దములకును, అవ్యయములకును పరమై కృత సమాసాంతమైన పథశబ్దము, విశేషవిధిబాధితముగానిది నపుంసకలింగము. ఉ. సంఖ్యాపూర్వకమునకు - త్రిపథం, చతుష్పథం; అవ్యయపూర్వకము నకు - విపథం, సుపథం.

* షష్ఠ్యా శ్ఛాయా బహూనాంచే ద్విచ్ఛాయమ్ -

షష్ఠ్యంతమునకు పరమందుండు ఛాయాశబ్ద మంతముగాఁగల తత్పురుషసమాసము ఆఛాయ బహువస్తువులయొక్క సంబంధము గలదైన 'ఛాయాబాహుళ్యే' అనుసూత్రముచేత నపుంసకలింగము. ఉ. వీనాం పక్షిణాం ఛాయా విచ్ఛాయం. ఈలాగుననే శలభచ్ఛాయం ఇత్యాదులు.

* సంహతౌ సభా. ౨౮

శాలార్థాపి పరా రాజా మనుష్యార్థా దరాజకాత్, ౨౯

దాసీసభం నృపసభం రక్షస్సభ మిమా దిశః.

షష్ఠ్యంతమునకు పరమైన సమూహార్థమందు వర్తించునట్టి సభాశబ్దము అంతముగాఁ గలతత్పురుషసమాసమును, షష్ఠ్యంతములైన రాజశబ్దవ్యతిరిక్తములయిన రాజపర్యాయములకును, అమనుష్యార్థము లయిన రక్షః పిశాచాది శబ్దములకును పరమై శాలార్థమును జెప్పెడు సభాశబ్దము అంతముగాఁ గలతత్పురుషసమాసమును. 'సభారాజా మనుష్యపూర్వా, అశాలాచ' అను సూత్రముచేత నపుంసకలింగములు. ఉ. సమూహార్థమందలి సభాశబ్దమునకు - 'దాసీసభం'. రాజశబ్దపర్యాయ పూర్వమైన సభాశబ్దమునకు - 'నృపసభం'. అమనుష్యార్థమునకు - 'రక్షస్సభం. 'ఇమాదిశః' అన్నందువలన 'ఈశ్వరసభం', 'పిశాచసభం' ఇత్యాదులును.

* ఉపజ్ఞోపక్రమా న్తశ్చ తదాదిత్వప్రకాశనే,
కోపజ్ఞ కోపక్రమాది -

ఉపజ్ఞ యనఁగా తనంతట నెఱుఁగఁబడినది. ఉపక్రమ మనఁగా నొకఁడు చెప్పకయే తనచేత నారంభింపఁబడినది. ఈ ఉపజ్ఞోపక్రమశబ్దములు అంతములుగాఁ గలషష్ఠీతత్పురుషసమాసము ఈయర్థములకు మొదటఁ దోఁచునపుడు నపుంసకలింగము. ఉ. కోపజ్ఞం, కోపక్రమం అని కేపజ్ఞాయత ఇ త్యుపజ్ఞా, కస్య బ్రహ్మణః ఉపజ్ఞా కోపజ్ఞం వేదః. తేన ఆదౌ జ్ఞాయత ఇత్యర్థః. ఉపక్రమ్యత ఇత్యుపక్రమః. కస్య బ్రహ్మణః ఉపక్రమః కోపక్రమం సర్గః. తేనాదౌ కృత ఇత్యర్థః. ఆదిశబ్దముచేత, ప్రాచేతసోపజ్ఞం రామాయణం ఇత్యాదులు.

* కన్థోశీనర నామసు. 30

ఉశీనర దేశముయొక్క నామధేయములు విషయములైనప్పుడు కంథాశబ్దము అంతముగాఁ గలషష్ఠీతత్పురుషము నపుంసకలింగము. ఉ. సౌశమీనాం కంథా సౌశమికంథం ఆహ్వారకంథం, ఇత్యాదులు.

* భావే న ణ క చిడ్భ్యోఽన్యే సమూహే భావకర్మణోః,
అద న్తప్రత్యయాః -

నప్రత్యయ ణప్రత్యయ కప్రత్యయ చకారేత్ప్రత్యయములకంటె నన్యములయి ధాత్వర్థమందు విధింపఁబడిన కృత్ప్రత్యయములును, సమూహార్థమందును, భావకర్మార్థములయందును విధింపఁబడిన అకారాంతతద్ధిత ప్రత్యయములును అంతములుగాఁ గలశబ్దములు నపుంసకలింగములు. ఉ. ధాత్వర్థమందలి కృత్ప్రత్యయములకు - త్వయా వ_స్తవ్యం, అసిత 'వ్యం ఇవి 'తవ్య త్తవ్యానీయరః' అనుసూత్రముచేత తవ్యప్రత్యయాంతములు. చేయం, జేయం ఇవి 'అచో యత్' అనుసూత్రముచేత యత్ప్రత్యయాంతములు. బ్రహ్మభూయం, దేవభూయం ఇవి 'భువోభావే' అనుసూత్రముచేత క్యప్ప్రత్యయాంతములు. సాంరావిణం వర్తతే-ఇది 'అభివ్యాప్తౌ భావ ఇనుణ్' అనుసూత్రముచేత ఇనుణ్ ప్రత్యయాంతము. అకారాంతతద్ధితములకు సమూహార్థమందు - భిక్షూణాం సమూహో భైక్షం, గార్భిణం, యౌవతం. ఇవి 'భిక్షాదిభ్యోఽణ్' అనుసూత్రముచేత అణ్ ప్రత్యయాంతములు. భావకర్మార్థములకు - శుక్లస్య భావః కర్మ వా

వా శౌక్ల్యం. బ్రాహ్మణస్య భావః కర్మ వా బ్రాహ్మణ్యం. ఇవి 'గుణవచన బ్రాహ్మణాదిభ్యః కర్మణి చ' అనుసూత్రముచేత ష్యఞ్ ప్రత్యయాంతములు. న ణ క చిత్ప్రత్యయాంతములు నపుంసకలింగములు కావు. ఎట్లనిన—యజ్ఞః, యాచ్ఞా, యత్నః, విశ్నః, ప్రశ్నః, రక్ష్ణః-ఇవి 'యజ యాచ యత విచ్ఛ ప్రచ్ఛ రక్షో నఙ్' అనుసూత్రముచేత నఙ్ప్రత్యయాంతములు. నందనః, ఆసనా, శ్రంథనా-ఇవి 'ణ్యాసశ్రన్థోయుచ్' అనుసూత్రముచేత యుచ్ప్రత్యయాన్తములు.

* పుణ్యసుదినాభ్యాం త్వహః పరః. 31

పుణ్య సుదినశబ్దములకు పరమందుండు కృతసమాసాంత ప్రత్యయమయిన అహశ్శబ్దము 'పుణ్యసుదినాభ్యామహ్నః క్లీబతేష్టా' అను వార్త్తికముచేత నపుంసకలింగము. ఉ. పుణ్యాహం, సుదినాహం, సుదినశబ్దము శోభనవాచకము.

* క్రియావ్యయానాం భేదకా న్యేకత్వేఽపి -

క్రియావిశేషణములును అవ్యయవిశేషణములును నపుంసకలింగములును ఇవి యేకవచనములై యుండును. ఉ. క్రియావిశేషణములకు- మందం పచతి, మృదు పచతి. అవ్యయవిశేషములకు-శ్వశ్శోభనం, శోభనీయం ఇత్యాదులు. ఈ ప్రకారముగా లక్షణముఖమున లింగనిర్ణయము జెప్పి యిపుడు కొన్నిటికి స్వరూపముచేత లింగనిర్ణయమును జెప్పుచున్నాఁడు.

* ఉక్థ తోటకే,
చోచ ము_క్తం గృహ స్థూణం తిరీటం మర్మ యోజనమ్. 32
రాజసూయం వాజపేయం గద్య పద్యే కవేః కృతౌ,
మాణిక్య భాష్య సిన్దూర చీర చీవర పఞ్జరమ్. 33
లోకాయతం హరితాళం విదళం స్థాల బాహ్లికమ్,

ఉక్థశబ్దము మొదలు బాహ్లికశబ్దపర్యంతములయిన శబ్దములు నపుంసకలింగములు. ఉక్థం = సామవిశేషము, తోటకం=వృత్తవిశేషము, చోచం = భుక్తశేషమయిన ఫలాదులు; లవంగమని కొందఱు. ఉ_క్తం= ఏకాక్షరఛందస్సు, పింఛమనుపాఠమున నెమలిపురి యర్థము. గృహస్థూణం=ఇంటికంబము, తిరీటం=చుట్టుట, పా. కిరీటం. మర్మ =' ఆయువు,

యోజనం=నాలుగుక్రోశములు. రాజసూయం, వాజపేయం=యజ్ఞవిశేషములు, కవేః కృతౌ గద్యం, పద్యం=కవియొక్క కృతియందుండెడు గద్యమును, పద్యమును; వరుసగా ఛందోబద్ధముగాని వాక్యరచనయును, ఛందోబద్ధమైన వాక్యరచనయును. కవికృతివ్యతిరిక్తమందుండు గద్యపద్యశబ్దములు మూఁడులింగములయందును వర్తించును. గద్యా వాక్ గద్యోఽర్థః, గద్యంవచనం, పద్యా ధూళిః, పద్యః పంకః, పద్యం రజః అని. మాణిక్యం = రత్నము, భాష్యం = సూత్రవ్యాఖ్యానగ్రంథము, సిందూరం=రాగద్రవ్యవిశేషము, చీరం=నారచీర, చీవరం=మునివస్త్రము, పంజరం=పంజరము, లోకాయతం=చార్వాకశాస్త్రము, హారితాళం=హారిదళము, విదళం = దానిమ్మగింజ; కొందఱు పెసరబేడలు, వెదురుబద్దలు మొదలయినవని చెప్పుదురు. స్థాలం=భోజనపాత్రము, బాహ్లీకం=దేశవిశేషము, కుంకుమపువ్వని కొందఱు.

పుంనపుంసకలింగశేషము

* పుంనపుంసకయోశ్శేషః -

'పుంనపుంసకయోః' అనుపదము స్త్రీపుంసాధికారమువనుకనను వర్తించును. శేషః = పున్నపుంసకవివరణములయందుఁ జెప్పఁబడని అర్ధర్చాదిశబ్దములు, పుంనపుంసకయోః = పుంలింగ నపుంసకలింగములయందు వర్తించును.

* అర్ధర్చ పిణ్యాక కణ్టకాః. ౩౪

మోదక స్తణ్డకష్టఙ్క శ్శాటకః ఖర్వటోఽర్బుదః,

పాతకోద్యోగచరకతమాలామలకా నడః. ౩౫

కుష్ఠం ముణ్డం శీధు పుస్తం క్ష్వేడితం క్షేమ కుట్టిమమ్,

సంగమం శతమానార్శ శమ్బళావ్యయ తాణ్డవమ్. ౩౬

కవికం కన్ద కార్పాసం పారావారం యుగన్ధరమ్,

పూయం ప్రగ్రీవ పాత్రీవే యూషం చమస చిక్కసే. ౩౭

బుచోఽర్ధం అర్ధర్చం = ఋక్కులో సగము. పిణ్యాకః = గానుగపిండి, ఇంగువ మొదలయినవి, కంటకః=ముల్లు, క్షుద్రశత్రువు, రోమాంచము మొదలయినవి. మోదకః=అపూపవిశేషము, తండకః=భూషణవిశేషము. 'దండకః' అని కొందఱిపాఠము. అప్పుడు వృత్తభేదము. టంకః = ఉలి, శాటకః = చిన్నచీర, ఖర్వటః=గ్రామశతమధ్యమందుండు ప్రధానగ్రామము, ఉపగ్రామమని కొందఱు, కంటకావృతగ్రామమని కొందఱు. పా. కర్పటః= ఛిన్నపంచె, కౌపీనమని కొందఱు. అర్బుదః=మాంసము, పక్షి, సంఖ్యావిశేషము, దంతరోగమును. పాతకః = పాపము, ఉద్యోగః=ఉత్సాహము, చరకః=వైద్యగ్రంథము, కూర్చిన రెండకోకలని కొందఱు. తమాలః = చీఁకటిమ్రాను, ఆమలకః = ఉసిరికకాయ, నడః = త్రాలుకసవు, కుష్ఠం = రోగము, చెంగల్వకోష్ఠును, ముండః=కబంధము, శీధుః=మద్యవిశేషము, పుస్తం = వ్రాయుట మొదలయిన క్రియ పుస్తకమును, బుస్తమని కొందఱి పాఠము. అప్పుడు మాంసవిశేషము. క్ష్వేడితం=సింహనాదము, క్షేమం=కుశలము, కుట్టిమం = శిలాదులచేతఁ గట్టఁబడిననేల, సంగమం = కూటమి, శతమానం=పలపరిమితమైనవెండి, తూమెఁడుధాన్యము మొదలైనవని కొందఱు. అర్మ = నేత్రరోగము, నకారాంతము అకారాంతము, శంబళం = సంబళము, అవ్యయం = చాదులు మొదలయినవి, తాండవం = నాట్యము, కవికం = కళ్లెము, కవీయమని కొందఱు. కందః = వేరుదుంప, కార్పాసం=ప్రత్తి, పారం=అవ్వలిదరి, అవారం=ఇవ్వలిదరి, యుగంధరం = రథమునొగ, పర్వతవిశేషమని కొందఱు పూయం=చీము, ప్రగ్రీవం=గవాక్షి, మదనచేతులని కొందఱు. పాత్రీవం = యజ్ఞోపకరణము, యూషం=పెసలు మొదలయినదానికట్టు, చమసం=యజ్ఞపాత్ర, చిక్కసం=యవాదులయొక్క పిష్టము.

* అర్ధర్చాదౌ ఘృతాదీనాం పుంస్త్వం యద్వైదికం ధ్రువమ్,

తన్నోక్త మిహ లోకేఽపి తచ్చే దస్త్యస్తు శేషవత్. ౩౮

అర్ధర్చాదిగణమందు ఘృతక్షీరాదిశబ్దములకుఁ జెప్పఁబడిన పుంలింగము నిశ్చయముగా వేదసిద్ధము. ఇక్కడ లింగనిర్ణయము లౌకికశబ్దములకేకాని వైదికశబ్దములకుఁ గాదు గనుక ఆఘృతక్షీరాదులకు పుంలింగ మిక్కడ చెప్పఁబడలేదు. లోకమందును పుంలింగప్రయోగము గలిగెనేని, 'శేషం తు జ్ఞేయం శిష్టప్రయోగతః' అని ముందరఁ జెప్పుచున్నాఁడు గనుక పూర్వికులైనమహాకవులయొక్క ప్రయోగమువలనఁ దెలిసికొనునది,

స్త్రీపుంలింగశేషము

* స్త్రీపుంసయోః-

'స్త్రీపుంసయోః' అనుపదము స్త్రీనపుంసకాధికారము దనుక నను వర్తించును.

* అపత్యాన్తాః -

"తస్యాపత్యం, అత ఇఞ్, గర్గాదిభ్యో యఞ్" ఇవి మొదలైన సూత్రములచేత నపత్యార్థమందు విధింపఁబడిన అణ్, ఇఞ్, యఞ్ ఇవి మొదలైనప్రత్యయములు అంతములుగాఁ గలశబ్దములు స్త్రీపుంలింగములయందు వర్తించును. ఉ. ఔపగవః, ఔపగవీ - దాక్షిః, దాక్షీ- గార్గ్యః, గార్గీ.

* ద్విచతుష్షట్పదోరగాః,

జాతిభేదాః -

ద్విపద చతుష్పద షట్పదజాతిభేదములఁ జెప్పుశబ్దములును, సర్ప జాతివిశేషవాచకశబ్దములును, స్త్రీలింగపుంలింగములయందు వర్తించును. ఉ. ద్విపదజాతికి - పురుషః, పురుషీ; కుక్కుటః, కుక్కుటీ. చతుష్పద జాతికి - మృగః, మృగీ, అయం గౌః, ఇయం గౌః; అయం కపిః, ఇయం కపిః. షట్పదజాతికి - భ్రమరః, భ్రమరీ. సర్పవాచకములకు - ఉరగః, ఉరగీ; అయమహిః, ఇయమహిః; ద్విపదాదిజాతు లనునిది ఉపలక్షణము గనుక ద్విపదాతులు కాని మత్స్యః, మత్సీ; ద్రూణిః, ద్రూణీ అనునివి మొదలైన జాతివాచకశబ్దములును స్త్రీపుంలింగములు.

* పుమాఖ్యాశ్చ స్త్రీయోగైస్సహ -

పురుషవాచకములైన ప్రష్ఠగోపాలశబ్దములు ఆపురుషసంబంధమువలన 'పుంయోగాదాఖ్యాయాం' అను సూత్రముచేత స్త్రీయందు వర్తించెనేని స్త్రీపుంలింగములు. ఉ. ప్రష్ఠః, ప్రష్ఠీ; గోపాలః, గోపాలీ; గణకః, గణకీ. టీ. స. పుంస ఆచక్షత ఇతి పుమాఖ్యాః. పురోగత్వాది 'గుణవిశిష్టపురుషేష్వేవ ప్రయుక్తత్వా దత్ర పుమాఖ్యాశబ్దేన ప్రష్ఠమహామాత్రగణకాదిశబ్దా ఉచ్యన్తే. స్త్రీతి భిన్నపదం, స్త్రీ కర్త్రీ. యోగైః స్వస్వపురుషసంబంధైః స్వస్వామిభావాదిభిః హేతుభూతైః పుమాఖ్యాం స్వస్వపురుషాఖ్యాం లభతే. పురుషే వర్తమానం ప్రాతిపదికం

తత్సంబద్ధాయాం స్త్రియామపి వర్తత ఇత్యర్థః. తథాచ. ఏకస్యైవ లింగద్వయవర్తిత్వ మిత్యాశయః. యథా— ప్రష్ఠస్య భార్యా ప్రష్ఠీత్యాది. తథాచ జయాదిత్యః 'పుంయోగాద్ధేతోః ప్రాతిపదికం పుంస ఆఖ్యాభూతంస్త్రియాం వర్తత' ఇతి. అస్మిన్వ్యాఖ్యానే సహేతి పద ముత్తరేణ సంబధ్యతే. అన్యస్తు వ్యాచష్ట స్త్రీయోగై రిత్యనంతరస్య సహశబ్దస్య పూర్వేణ సంబంధః. పుమాఖ్యాప్రష్ఠగణకాదిశబ్దాః స్త్రీయోగైస్సహ స్త్రీణాం పుంయోగనిమిత్తకాఖ్యాభిః ప్రష్ఠీత్యాదిభిస్సహ స్త్రీపుంసయోర్వర్తంత ఇతి.

అవ. ఈప్రకారముగా లక్షణముఖమున లింగనిర్ణయమును జెప్పి, ఇఁక నామముఖమున లింగనిర్ణయమును జెప్పుచున్నాఁడు.— ౩౯

మల్లకః.

* యోని ర్వరాటక స్స్వాతి ర్వర్ణకో ఝాటలో మనుః,
మూషా సృపాటీ కర్కన్ధూ ర్యష్టి శ్శాటీ కటీ కుటీ. ౪౦

మల్లశబ్దము మొదలు కుటీశబ్దపర్యంతములైన శబ్దములు స్త్రీపుంలింగములు. మల్లకః, మల్లకా= ప్రమిద, యోనిః; మునియని కొందఱు. అపుడు మునిః=తపస్వి, తపస్విని. వరాటకః, వరాటికా=గవ్వ, తామరదుద్దని కొందఱు. అయం స్వాతిః, ఇయం స్వాతీ=నక్షత్రవిశేషము. వర్ణకః, వర్ణికా=నీలి మొదలయిన వన్నెలు. వల్లకః-అని పాఠము గలదు. అపుడు వల్లకః, వల్లకీ=వీణ. ఝాటలః, ఝాటలీ=మొక్కపుచెట్టు. అయం మనుః, ఇయం మనుః = మనువు, మనువు పెండ్లామును. మూషః, మూషా=బంగారు మొదలైనవి కరగించెడు క్రోవి. సృపాటిః, సృపాటీ= పరిమాణవిశేషము, నదీవిశేషమని కొందఱు. పా. కృపాటిః, కృపాటీ. అయం కర్కంధూః, ఇయం కర్కంధూః = రేఁగుచెట్టు. అయంయష్టిః, ఇయంయష్టిః = కోల. అయం శాటః, ఇయం శాటీ = కోక. కటః, కటీ = మొల. కుటీ=గుడిసె.

* స్త్రీనపుంసకయో ర్భావక్రియయో ష్ష్యఞ్ క్వచిచ్చ వుఞ్,
ఔచిత్య మౌచితీ మైత్ర్యం మైత్రీ వుఞ్ ప్రాగుదాహృతః. ౪౧

'స్త్రీనపుంసకయోః' అనుపదము త్రిలింగాధికారపర్యంతము అనువర్తించును. భావకర్మార్థములయందు 'గుణవచన బ్రాహ్మణాదిభ్యః

కర్మణి చ, వర్ణదృఢాదిభ్యః ష్యఞ్చ' ఇత్యాదిసూత్రములచేత విధింపఁబడిన ష్యఞ్ ప్రత్యయమును, 'ద్వంద్వమనోజ్ఞాదిభ్యశ్చ', గోత్రచరణాచ్ఛ్లాఘాత్యాకారతదవేతేషు' ఇత్యాదిసూత్రములచేత విధింపఁబడిన వుఞ్ ప్రత్యయమును అంతముగాఁ గలశబ్దములు ఒకానొకదిక్కున స్త్రీలింగ నపుంసకలింగములు. ఉ. ష్యఞ్ప్రత్యయాంతమునకు-ఔచిత్యం, ఔచితీ; మైత్ర్యం, మైత్రీ అని. ఇవి దిఙ్మాత్రములు గనుక వైదగ్ధ్యం, వైదగ్ధీ; ఆనుపూర్వ్యం, ఆనుపూర్వీ; త్రైలోక్యం, త్రైలోకీ అనునివి మొదలయినవి తెలిసికొనునది. 'క్వచిచ్చ' అన్నందువలన బ్రాహ్మణ్యం, దార్ఢ్యం, జాడ్యం, శౌక్ల్యం అనునివి మొదలయినదిక్కుల నపుంసకలింగమేకాని స్త్రీలింగము కాదు. వుఞ్ ప్రత్యయాంతమునకు-మనుష్యవర్గాదులయందు చౌరికా, ఆహోపురుషికా, వార్ధకం అని మునుపు చెప్పఁబడెను. ఇక్కడ క్వచిద్గ్రహణమువలన వుఞ్ ప్రత్యయాంతములు కొన్ని స్త్రీలింగములే; కొన్ని నపుంసకలింగములే; కొన్ని స్త్రీనపుంసకలింగములు. ఉ. ఆహోపురుషికా, ఆముష్యపుత్రికికా, శైష్యోపాధ్యాయికా, గార్గికా, కారికా అనునివి మొదలయినవి స్త్రీలింగములే. మానోజ్ఞకం, వార్ధకం, రామణీయకం అనునివి మొదలయినవి నపుంసకములే. చౌరికం, చౌరికా అనునివి మొదలయినవి స్త్రీనపుంసకములు గనుక ప్రయోగమువలనఁ దెలిసికొనునది. టీ. స. ఇహ ష్యఞంత వుఞంత శబ్దమధ్యే కేషాం కేవల స్త్రీలింగత్వం కేషాం నపుంసకలింగత్వం కేషాముభయలింగత్వమితి జిజ్ఞాసాయాం, క్వచిచ్ఛబ్దసంజాతాం శంకాం వారయితుం శేషకార ఆహః—'స్యా దౌచిత్యం మైత్ర్యం శైల్యానుపూర్వ్య వైదగ్ధ్యసామగ్ర్యం, చాతుర్యం వాణిజ్యంపారిఖ్యాత్య మపి సామాచార్యం, వైదుష్యం మౌఖర్యం యాథాకామ్యార్హం త్వసాహిత్యం, స్యాదౌచితీ చ మైత్రీ శైల్యానుపూర్వీ చ వైదగ్ధీ, స్యా త్సామగ్రీ చాతురీస్యాత్ వాణిజ్యా పారిఖ్యాత్యపి, సామాచారీ వైదుషీ చ యాథాకామీ చ మౌఖరీ, ఆర్హంతి సాహితీ చ స్యురితి పంచదశ ష్యఞి, స్త్రీనపుంసకయో రేవం చౌరికా చౌరికం తథా, ధార్తికం ధార్తికా శారపత్రికా శారపత్రకం, కౌలపుత్రికా కౌలపత్రికమేతే స్త్రియాంనపి, ఆహోపౌరుషికా చ స్యాదాహోపురుషికా తథా, ఆముష్యపుత్రికా చా

ధోరూపికా వైశ్యదేవికా, కుమారికా పుత్రికాచ కులికాచ కులాలికా, షండికా చేతి పంచ స్యుః గ్రామశబ్దా త్పరేస్త్రియామ్, పరిశిష్టం మనోజ్ఞాదా నపుంసక మితి స్థితిః".

* షష్ఠ్యన్తప్రాక్పదా స్సేనా ఛాయా శాలా సురా నిశాః,
స్యు ర్వా నృసేనం శ్వనిశం గోశాల మితరే చ దిక్. ౪౨

షష్ఠ్యంతము పూర్వపదముగాఁ గలిగిన సేనా, ఛాయా, శాలా, సురా, నిశాశబ్దములు 'విభాషా సేనా సురా ఛాయా శాలా నిశానాం' అను సూత్రముచేత స్త్రీనపుంసకలింగములు. ఉ. 'నృసేనం' అనునివి మొదలయినవి. నృణాం సేనా నృసేనం. శునాం నిశా శ్వనిశం-కృష్ణచతుర్దశీ. గవాంశాలా గోశాలం. స్యుర్వా అని వాగ్రహణమువలన నృసేనా, శ్వనిశా, గోశాలా అనునివి స్త్రీలింగములు నని తెలిసికొనునది. ఇతరే చ అన్నందువలన వృక్షచ్ఛాయా, వృక్షచ్ఛాయం. యవసురా, యవసురం అని కడమయుదాహరణములు తెలిసికొనునది. దిక్ అన్నందున ఈయుదాహరణములు దిఙ్మాత్రములు గనుక పాండవసేనా, పాండవసేనం అనునివి మొదలయినవి తెలిసికొనునది. టీ. స. శ్వానః కస్యాంచి చ్చతుర్దశ్యాముపవసంతి త చ్ఛ్వనిశ మితి క్వచి త్ప్రసిద్ధిః.

* ఆబన్నన్తోత్తరపదో ద్విగు శ్చాపుంసి నశ్చ లుప్,
త్రిఖట్వం చ త్రిఖట్వీ చ త్రితక్షం చ త్రితక్ష్యపి. ౪౩

ఆబంతమును, అన్నంతమును ఉత్తరపదముగాఁ గలద్విగుసమాసము 'ఆబంతో వా అనానలోశ్చ వా స్త్రియాం' అనువార్తికమువలన స్త్రీ నపుంసకలింగములయందు వర్తించును. అన్నంతముయొక్క నకారమునకు లోపము వచ్చును. 'త్రిఖట్వం' అనునివి మొదలైనవి యుదాహరణములు. తిసృణాం ఖట్వానాం సమాహారః త్రిఖట్వం, త్రిఖట్వీ. త్రయాణాం తక్ష్ణాం సమాహారః త్రితక్షం, త్రితక్షీ.

త్రిలింగశేషము

* త్రిషు పాత్రీ పుటీ పేటీ వాటీ కువల దాడిమా,

పాత్రీశబ్దము మొదలు ౬ శబ్దములు మూఁడులింగములయందు వర్తించును. పాత్రీ, పాత్రః, పాత్రం=భోజనాదిపాత్ర. పుటీ, పుటః, పుటం=దొప్ప. ఆచ్ఛాదన మనిగొందఱు. పేటీ, పేటః, పేటం=పెట్టె. వాటీ,

వాటః, వాటం=చుట్టు నావరణము గలస్థలవిశేషము, పక్షియు. కువలీ, కువలః, కువలం=రేఁగుచెట్టు. దాడిమీ, దాడిమః, దాడిమం=దానిమ్మచెట్టు. కువలదాడిమశబ్దములు నపుంసకము లైనప్పుడు ఫలములఁ జెప్పును.

పరవల్లింగశేషము

* పరలిఙ్గం స్వప్రధానే ద్వన్ద్వే తత్పురుషేఽపి చ. ౪౪

స్వప్రధానే ద్వంద్వే = ఇతరేతరయోగద్వంద్వమందును, తత్పురుషేఽపిచ = తత్పురుషసమాసమందును, పరలింగం='పరవల్లింగం ద్వంద్వతత్పురుషయోః' అనుసూత్రముచేత పరపదమునకు ఏలింగమో ఆ లింగము గలుగును. ఉ. ఇతరేతర యోగద్వంద్వమునకు - కుక్కుటశ్చ మయూరీ చ కుక్కుటమయూర్యౌ, మయూరీతామ్రచూడౌ. తత్పురుష సమాసమునకు-అర్ధం పిప్పల్యాః అర్ధపిప్పలీ, కరకిసలయం, భుజలతా.

వాచ్యలింగశేషము

* అర్థాన్తాః ప్రాద్యలం ప్రాప్తాపన్నపూర్వాః పరోపగాః,

అర్థశబ్దము అంతముగాఁగల సమాసమును, ప్రవరాద్యుపసర్గలును, అలంశబ్దమును, ప్రాప్తశబ్దమును, ఆపన్నశబ్దమును పూర్వముగాఁ గలసమాసములును తత్పురుషసమాసము లైనను, 'అర్థేన నిత్యసమాస స్సర్వలింగతా చ వక్తవ్యా, ద్విగుప్రాప్తాపన్నాలంపూర్వగతి సమాసేషు' అను వార్తికములచేత 'పరవల్లింగం ద్వంద్వతత్పురుషయోః' అను సూత్రముచేత వచ్చినపరలింగమును బాధించి విశేష్య మేలింగము గలదో ఆలింగము గలదౌను. ఉ. అర్థాంతమునకు - బ్రాహ్మణాయాయం బ్రాహ్మణార్థస్సూపః, బ్రాహ్మణార్థా యవాగూః, బ్రాహ్మణార్థం పయః. ప్రాదులకు-అతిక్రాంతః ఖట్వా మతిఖట్వః పురుషః, అతిఖట్వా స్త్రీ, అతి ఖట్వం బ్రాహ్మణకులం; అవకృష్టః కోకిలయా అవకోకిలః పుష్పస్తబకః, అవకోకిలా మంజరీ, అవకోకిలం ఫలం; పరిగ్లానోఽధ్యయనాయ పర్యధ్యయనః మాణవకః, పర్యధ్యయనా వటుసంహతిః, పర్యధ్యయనం కఠబృందం; నిష్క్రాంతః కౌశాంబ్యా నిష్కౌశాంబిః పురుషః, నిష్కౌశాంబీ సేనా, నిష్కౌశాంబి అజావికులం; అలంపూర్వసమాసకు - అలంజీవికాయై అలంజీవికః గ్రామః, అలంజీవికా భూమిః, అలంజీవికం ధనం; ప్రాప్తో జీవికాం ప్రాప్తజీవికః, ఆపన్నో జీవికా మాపన్నజీవికః.

* తద్ధితార్థే ద్విగుః-

'తద్ధితార్థోత్తరపదసమాహారే చ' అను సూత్రముచేత తద్ధితార్థమందు విధింపఁబడిన ద్విగుసమాసము విశేష్యనిఘ్నలింగము. ఉ. పంచసు కాపాలేషు సంస్కృతః పంచకపాలః పురోడాశః, పంచకపాలా యవాగూః, పంచకపాలం హవిః.

* సంఖ్యా సర్వనామ తదన్తకాః. ౪౫

సంఖ్యావాచకము లైనశబ్దములును, సర్వనామశబ్దములును, ఆసంఖ్యాసర్వనామములు అంతముగాఁ గలశబ్దములును విశేష్యనిఘ్నములు. ఉ. సంఖ్యావాచకములకు - ఏకా స్త్రీ; ఏకః పురుషః; ఏకంకులం. చత్వారః పురుషాః; చతస్రః స్త్రియః; చత్వారి బ్రాహ్మణకులాని. బహవః పురుషాః; బహ్వ్యః స్త్రియః; బహూని కులాని. పంచశబ్దము మొదలు అష్టాదశశబ్దపర్యంతమైన సంఖ్యలకు 'షట్సంజ్ఞకాస్త్రిషు' అని ముందర మూఁడులింగములయందును సమానముగాఁ జెప్పుచున్నాఁడు గనుకను ఏకోనవింశతి మొదలుకొని నవతిపర్యంతము 'తాసుచానవతేః స్త్రియః' అని పూర్వము స్త్రీలింగములుగాఁ జెప్పినాఁడు గనుకను, శతాదిసంఖ్యలకు 'కోట్యాశ్శతాదిసంఖ్యాన్యా' అని నపుంసకములుగాఁ జెప్పినాఁడు గనుకను, ఇక్కడ తద్వ్యతిరిక్తమైన సంఖ్య లుదాహరణములు. సర్వనామశబ్దములకు - సర్వః పురుషః, సర్వాస్త్రీ, సర్వం కులం. స పురుషః. సా స్త్రీ, తత్కులం. సంఖ్యాంతములకు - పరమైకః, పరమైకా, పరమైకం. సర్వనామాంతములకు-పరమసర్వః, పరమసర్వా, పరమసర్వం. టీ. స. తత్ర సంఖ్యావాచినాం మధ్యే 'తాసుచానవతేః స్త్రియ' ఇతి వింశత్యాదీనాం స్త్రీలింగత్వ ముక్తం వైశ్యవర్గే. శతాదీనాం తు అత్రైవ వర్గే 'కోట్యాశ్శతాదిసంఖ్యా' న్యేత్యాదినా నపుంసకత్వ ముక్తం. అతోఽత్ర సంఖ్యాశబ్దేన ఏకాద్యాః, అష్టాదశాంతాః, బహుశబ్దాశ్చ గృహ్యంతే. 'షట్సంజ్ఞకా స్త్రిషు సమా' ఇత్యనేన పంచన్నాదీనా మష్టాదశాంతానాం త్రిలింగత్వమాత్ర ముక్తం. అనేన తు 'పరోపగత్వముచ్యత' ఇతి.

* బహువ్రీహి రదిఙ్నామ్నా మున్నేయం త దుదాహృతమ్,

'దిఙ్నామాన్యంతరాళే' అనుసూత్రముచేత దిగ్వాచకశబ్దములకు అంతరాళము వాచ్యమైనప్పుడు చెప్పిన బహువ్రీహిసమాసమును

విడిచిపెట్టి తక్కిన బహువ్రీహిసమాసములు విశేష్యనిఘ్నములు. తదు దాహృతం=దానికి నుదాహరణములు, ఉన్నేయం = ఊహించుకొనఁదగి నది. ఎట్లనిన—ప్రాప్తముదకం యం ప్రాప్తోదకో గ్రామః, ప్రాప్తోదకా నగరీ, ప్రాప్తోదకం నగరం. చిత్రాః పటా యస్య స చిత్రపటః పురుషః, చిత్రపటా స్త్రీ, చిత్రపటం కులం. అపగతా దశా యేషాం తే అపదశాః; పుత్రేణ స హాగత స్సపుత్రకః. అస్తిక్షీరా గౌః. దిఙ్నామశబ్దములకు - ఉత్తరస్యాః పూర్వస్యాశ్చ దిశో ర్యదంతరాళం ఉత్తరపూర్వా. దక్షిణ పూర్వా అని స్త్రీలింగములు.

* గుణ ద్రవ్య క్రియా యోగోపాధయః పరగామినః. ౪౬

గుణమును, ద్రవ్యమును, క్రియయును, ప్రవృత్తినిమిత్తముగాఁ గలశబ్దములు విశేష్యనిఘ్నములు. ఉ. గుణోపాధికి - శుక్లా శాటీ, శుక్లః పటః, శుక్లం వస్త్రం. ద్రవ్యోపాధికి - దండినీ స్త్రీ, దండీ పురుషః, దండి కులం. క్రియోపాధికి - పాచికా స్త్రీ, పాచకం కులం, పాచకః పురుషః.

* కృతః కర్త ర్యసంజ్ఞాయామ్ -

సంజ్ఞావ్యతిరిక్తమైన కర్త్రర్థమందు విహితములైన కృత్ప్రత్యయ ములు అంతములుగాఁ గలశబ్దములు విశేష్యనిఘ్నములు. ఉ. కర్త్రీ, కర్తా, కర్తృ. కుంభకారీ, కుంభకారః, కుంభకారం. సంజ్ఞయందయిన సింహః, వ్యాఘ్రపాదః అని పుంలింగములు.

* కృత్యాః కర్తరి కర్మణి,

కర్త్రర్థమందును, కర్మార్థమందును విహితమైన కృత్ప్రత్యయము అంతముగాఁ గలశబ్దములు విశేష్యనిఘ్నములు. ఉ. కర్త్రర్థమునకు - భవ్య స్తరుః, భవ్యా లతా, భవ్యం ఫలం. వాస్తవ్యః, వాస్తవ్యా. వాస్తవ్యం. కర్మార్థమునకు - వక్తవ్యః, వక్తవ్యా, వక్తవ్యం. భావార్థ మందైన నపుంసకలింగము. స్థాతవ్యం త్వయా.

* అణాద్యన్తా స్తేన రక్తాద్యర్థే నానార్థభేదకాః. ౪౭

"తేన రక్తం రాగాత్" అనునిది మొదలయినసూత్రములచేత రక్తా ద్యర్థములయందు విధింపఁబడిన అణ్ప్రత్యయము. మొదలైన తద్ధిత ప్రత్య యములు అంతములుగాఁ గలశబ్దములు నానార్థములకు విశేషణములై

విశేష్యనిఘ్నములౌను. ఉ. కుసుంభేన రక్తః కౌసుంభః పటః, కౌసుంభీ శాటీ, కౌసుంభం వస్త్రం. లాక్షికా, లాక్షికః, లాక్షికం. ఇంద్రో దేవతా అస్యా ఐంద్రీ ఋక్, ఐంద్రః పురోడాశః; ఐంద్రం హవిః. అసం జ్ఞాయాం అనునది ఇక్కడను సంబంధించును గనుక, సంజ్ఞయందయిన శ్రావణీ పౌర్ణమాసీ; ఉష్ణికా యవాగూః అని నియతలింగములు. కొందఱు నానార్థభేదకాః అనునది ప్రత్యేకమని చెప్పి, నానార్థవాచక శబ్దములు విశేష్యలింగములు. అది యెట్లనిన—'శివో రుద్ర శ్శివా గౌరీ శివం భద్రం' అని యుదాహరింతురు.

అలింగ ప్రకరణము

* షట్సంజ్ఞకా స్త్రిషు సమా యుష్మ దస్మ త్తి ఙవ్యయమ్,

'ష్ణాంతాషట్ -డతి చ' అను సూత్రములచే షకారాంత నకా రాంతములయిన సంఖ్యావాచకశబ్దములకును, డతిప్రత్యయాంతమైన కతి శబ్దమునకును షట్సంజ్ఞ విధింపఁబడెను. ఆ షట్సంజ్ఞకశబ్దములును యుష్మ దస్మచ్ఛబ్దములును తిఙంతములును అవ్యయములును మూఁడులింగముల యందు నొక్కరూపముగలవై యుండును. ఉ. షకారాంతసంఖ్యకు - షట్ స్త్రియః, షడ్ద్రప్సాః, షట్కులాని నకారాంతసంఖ్యకు-పంచ స్త్రియః, పంచ శర్మాః, పంచేంద్రియాణి. యుష్మచ్ఛబ్దమునకు-త్వం పుమాన్, త్వం స్త్రీ, త్వం నపుంసకం. అహం నపుంసకం, అహం పుమాన్, అహం స్త్రీ. తిఙంతములకు - పచతి పుమాన్, పచతి వనితా, పచతి కులం. అవ్యయ ములకు - ఉచ్చైర్గిరిః, ఉచ్చైశ్శాలా, ఉచ్చైర్గృహం. టీ. స. ఇహ హి శబ్దా ద్వివిధాః. అవ్యక్తలింగా వ్యక్తలింగాశ్చేతి. తత్ర వ్యక్తలింగానా మనుశాసనం కృతం. అన్యేషామప్యభిధేయతయా ప్రతిజ్ఞాతాయాః, లింగ శాసనపూర్ణోక్తః వ్యాహతి స్స్యాదితి మన్వానః సంప్రత్యలింగా న్నిరూప యతి. షట్సంజ్ఞకా ఇతి—"షడ్యుష్మదస్మదంతాశ్చ తత్ప్రధానా స్సమా స్త్రిష్వితి శేషః.

* పరం విరోధే-

లింగాదిసంగ్రహవర్గమందుఁ జెప్పినలక్షణములు రెండును అన్య త్ర చరితార్థములైనవి యొకయుదాహరణమునందు ప్రాప్తమైనయెడల అక్కడ పరమైనలక్షణముచేత లింగనిర్ణయము తెలిసికొనునది. అది

యెట్లనిన - అసురపర్యాయములన్నియు పుంలింగము లని పుంలింగశేష మందుఁ జెప్పిన లక్షణము. నైఋతః, రాక్షసః - ఇత్యాదులయందు చరితార్థము. 'ద్వ్యచ్కమపి సుసన్నంతం'అని నపుంసకలింగ శేషమందుఁ జెప్పిన లక్షణము యశః, పయః ఇత్యాదులయందు చరితార్థము. ఈ రెండు లక్షణములును రక్షః అనుదిక్కున ప్రాప్తములైనవి గనుక నిచ్చట 'ద్వ్యచ్కమపి సుసన్నంతం' అను పరలక్షణముచేత నపుంసకలింగ మని తెలిసికొనునది. ఇటులనే 'క ష ణ భ మ రోపాంతాః' అని పుంలింగశేష మందుఁ జెప్పిన లక్షణమును, 'ద్విచతుష్షట్పదోరగాః' అని స్త్రీపుంలింగ శేషమందుఁ జెప్పినలక్షణమును, మానుష భ్రమరశబ్దములయందు ప్రాప్తములు కాఁగాఁ బరమైన స్త్రీపుంలింగ శేషలక్షణముచేతనే లింగనిర్ణయము. మానుషః, మానుషీ; భ్రమరః, భ్రమరీ.

* శేషం తు జ్ఞేయం శిష్టప్రయోగతః. ౨౮

ఈశాస్త్రమందుఁ దెలియఁజేయఁబడని నామలింగనిర్ణయము శిష్టప్రయోగమువలనఁ దెలిసికొనునది. అది యెట్లనిన—ధర్మపరమైన తయప్ప్రత్యయాంతము స్త్రీనపుంసకలింగములయందు వర్తించును. వర్ణానాం చతుష్టయీ, వర్ణానాం చతుష్టయం. ఛందోవాచకమైన గాయత్రీ శబ్దము స్త్రీనపుంసకలింగము. గాయత్రం ఛందః; గాయత్రీ ఛందః; ఇక్ స్తిబంతములు పుంలింగములు. అయం పచిః. అయం పచతిః. ప్రమాణాదిశబ్దములు నియతనపుంసకలింగములు. వేదాః ప్రమాణం, స్మృతయః ప్రమాణం. భూతమియం బ్రాహ్మణీ. విప్రాశిషో భద్రం. టీ. స. శేషం తుజ్ఞేయం శిష్టప్రయోగతః. అయ మర్థః - ఇహాస్మాభి రజ్ఞానా దస్మరణా దత్యంతోపయోగాభావేన గ్రంథగౌరవభయాద్వా య న్నానుశిష్టం తత్సర్వంశిష్టానాం మహాకవీనాం ప్రయోగతః ప్రయోగాలోచనేనసమ్యగవధాతవ్యం. యథా - విష్ణుపర్యాయేషు ముంజకేశాదయ శ్శబ్దా నాభిహితాః, శంభుపర్యాయేషు మహానటాదిశబ్దా నోక్తాః, సముద్రపర్యాయేషు క్షీరోదవాచకః కలశాంబుధిః పరిత్యక్తః,బిందుపర్యాయేషు తంతుర్వశబ్దః న స్మృతః. తథా వృక్షలతాపక్షిధాన్యభేదా బహవో నానుశిష్టాః, అనుశిష్టేష్వపి క్వచిత్క్వచిత్ కేచన పర్యాయా న నిబద్ధాః. తథా కోరకమౌక్తికాది శబ్దానా మనేకలింగానామపి లింగాంతరం నాఖ్యాతం. తథా నానార్థవర్గేఽపి కతిచిదేవ నానార్థవాచకాః శబ్దాః పఠితాః, తేషామపి సర్వేఽర్థా న కథితాః. లింగసంగ్రహేఽపి బహూ వక్తవ్యమస్తి. యథా—ఇత్థంశిష్టా ధాతునిర్దేశే ప్రత్యయద్వయం శాస్త్రే కథితం త దిహ నోక్తం. స్వార్థికప్రత్యయానామపి కేషాంచిత్ ప్రకృతిలింగాతివృత్తిర్దృశ్యతే. యథా—చత్వారో వర్ణా శ్చాతుర్వర్ణ్యం. ఛందసా మణ్ప్రత్యయే - గాయత్రం, త్రైష్టుభం, జాగతం. తథా సమాహారవృత్తేస్తయప్ప్రత్యయాంతస్య స్త్రీనపుంసకోభయలింగత్వం. 'త్రినద్వయం చాతుతథా ప్రవృత్తం', 'జగత్త్రయీ మండనమండితైషా', 'భువనత్రయ' మిత్యాది. తథా వ్యాపనస్త్రైకస్వభావా అపి కేచన అజహల్లింగా ఏవ. యథా—వేదాః ప్రమాణం; స్మృతయః ప్రమాణం; ప్రమాణ మియం బ్రాహ్మణీ. గమనే మంగళం హోమా; మంగళం బ్రాహ్మణాశిషః; విప్రాశిషో భద్రం. ఇత్యాదిక మనేక మిహ బహుజ్ఞైరుదాహర్తవ్యమ్.

* ఇత్యమరసింహకృతౌ నామలిఙ్గానుశాసనే,
తృతీయకాణ్డ స్సామాన్య స్సాఙ్గ ఏవ సమర్థితః.

ఇతి=ఇట్లు, అమరసింహకృతౌ = అమరసింహుని కృతియగు, నామలిఙ్గానుశాసనే = నామలింగానుశాసన మనుకోశమందు, తృతీయః = మూఁడవదగు, సామాన్యకాణ్డః = సామాన్యకాండము, సాఙ్గఏవ = సమగ్రముగానే, సమర్థితః= నెఱవేర్పఁబడెను.

తృతీయకాండము సమాప్తము.

సంస్కృతాంధ్రవ్యాఖ్యానసహితమైన

అ మ ర కో శ ము

సం పూ ర్ణ ము.

శ్రీ ర స్తు.

అ మ ర కో శ

శ బ్దా ను క్ర మ ణి క